TIGHT BINDING BOOK

UNIVERSAL
LIBRARY

OU_206187

UNIVERSAL
LIBRARY

OUP—21—4-69—5,000

Checked 1969

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 510/N 12V Accession No. T 2367

Author

Title

This book should be returned on or before the date last marked below.

ఓ మ్

శ్రీవిచారసాగరము.

హిందుస్థానిభాషలోని

శ్రీనిశ్చలదాసపండితాచార్యకృతమూలగ్రంథమునకు

తెనుగుభాషాంతరీకరణము

శ్రీజనార్దనస్వామిచైతన్యులచే

విరచితము.



(రెండవకూర్పు)

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్ వారిచే

ప్రకటితము.

1940

All Rights Reserved.

ఓం

వాసుదేవపై తన్యగురవేనమః.

చేయుము! ఇప్పుడె చేయుము!!

మనము మనుష్యజాతిప్రాణులుగా నున్నాము; అందు వలన మనకు స్వవిషయమందు విచారము కర్తవ్యముగానున్నది; దానిలో ప్రథమముగ ఈవిచారము—పశుపక్ష్యాదిప్రాణుల కును, మనకును, భేదమేది? పశుపక్ష్యాదులును ఇంటిలో నున్నవి; మనమును ఇంటిలోనున్నాము; అవియు తినుచున్నవి, త్రాగుచున్నవి; మనమును తినుచున్నాము, త్రాగుచున్నాము; వానికిని కొడుకులు, కొమార్తెలు పుట్టుచున్నారు; మనకును పుట్టుచున్నారు; వానికిని కామక్రోధాదులు కనఁబడుచున్నవి; మనకును ఉన్నవి; ఇట్లు విచారము చేయఁగాచేయఁగా ఈభేదము కనఁబడును—వానికి తాము పశుపక్ష్యాదులని తెలియదు,మనకు మనము మనుష్యులనియు, అవి పశుపక్షులనియు తెలియును.

మఱియును ఇంతవిలక్షణత కనఁబడును—ఒక్కొకపశు పక్షి మనుష్యునికన్న శక్తాధికము శక్తముగా నున్నది; అయి నను, అది అశక్తుఁడైన మనుష్యుని స్వాధీనముగా నున్నది; మనుష్యుఁడు ఎంతఅశక్తుఁడుగా నుండినను పశుపక్షికి అధీనుఁడు గాఁడు; ఈప్రకారముగా చూచినట్టయిన మఱియును బహు విధములుగా విలక్షణత కనఁబడును. పునరపి విచారము చేయ వలయును—ఇంతవిలక్షణత యుండుటయందు హేతువేమి?

అపుడు ఇట్లు ఎఱుఁగవచ్చును—వానియందు జ్ఞానముయొక్క న్యూనత, మఱియు మనయందు అధికత గలదు; ఆ జ్ఞానాధిక్యము వలన పశ్వాదులకన్న మనుష్యునకు శ్రేష్ఠత గలదు. విద్యారణ్య స్వాములు చెప్పుచున్నారు—

"యావద్విజ్ఞానసామీప్యం తావచ్ఛ్రేష్ఠ్యం వివర్ధతే" అభిప్రాయము— ఎంతెంత జ్ఞానముయొక్క సామీప్యము గలదో, అంతంత శ్రేష్ఠత్వవృద్ధి యగుచున్నది; ఇపుడు వీజ్ఞానాధిక్యమువలన మనుష్యునకు పశ్వాదులకంటె శ్రేష్ఠత్వమో, ఆ జ్ఞానముయొక్క ఉపయోగము ఏరీతిగా చేయవలయునని మరల విచారము చేయవలయును; దానివలన సిద్ధమగున దేమనఁగా— పశ్వాదులకు అశక్యమైనట్టి, మనకు హితమైనట్టి యోగ్యవిచారమే ఆ జ్ఞానముయొక్క ఉపయోగము.

ఇచ్చట అనేకఆక్షేపములు పుట్టును–సముద్రముయొక్క గంభీరత వెతకుట యోగ్యవిచారమా? దూరమునందుండిన పదార్థము సమీపమున కనఁబడుటకు వెతకుట యోగ్యవిచారమా? పెట్టెలోపలనుంచిన కాకితమును బయిటినుండి చదువుట యోగ్యవిచారమా? బృహస్పతియొక్కగతిని ఐదింటిచేగుణించి, మూడింటిచేభాగించినపుడు శనిగతికి ఎంతగుణ మగును? ఇదే యోగ్యవిచారమా? ఈవిధముగా విచారము చేయుచుపోగా ఇట్లు కనఁబడును—వానిలో ఏదియు యోగ్యవిచారముగాదు.

ఇట్లనినపక్షమందు ఏదియోగ్యవిచార మగుననిన, తనకు అతిశయావశ్యకమైనట్టి ఏవిచారమో, ఏవిచారముచేయనియెడ తనహాని యగునో, అదియే యోగ్యవిచారమని సిద్ధమగును; ఇట్టి

అత్యంతావశ్యకవిచార మేదియనఁగా—జగత్తుయొక్క మాతా పితరుఁడైన, సచ్చిదానందపరమాత్మయొక్క చరణముచూచుట కొఱకు ఏ విచార ముపయోగమగునో, ఆ విచారమే.

ఒకానొకఁడనుచున్నాఁడు— సర్వజనులు పరమాత్మ విషయమందు కామకులైయున్నారు; ఏలాగున ననఁగా—సర్వ పురుషులు దుఃఖనివృత్తిని సుఖప్రాప్తిని కోరుచున్నారు; అదే పరమాత్మయొక్క స్వరూపము; పరమాత్మయందు ఇచ్ఛలేనిపురు షుఁడు ఎవ్వఁడును జగత్తునందు కనఁబడఁడు; కావున ఈవిషయ మందు ఉపదేశము అనావశ్యకము? దానికి సమాధానము— సర్వజనులు పరమాత్మవిషయమందు కామకులై యుండినను, పరమాత్మయొక్క యథార్థస్వరూపము ఎఱుఁగరు; భిన్నుఁడా? అభిన్నుఁడా? ఇదియును ఎఱుఁగరు; అందువలన పరమాత్మ విషయమందు విచారముకర్తవ్యము గలదు. ఇదియునుగాక—

ఏగృహస్థుఁడు ఇల్లు కట్టుకొనియున్నాఁడో, వానికి గజములు, అశ్వములు, రథములు, అలంకారములు, దాసీ దాసాదులు మొదలుకొని చాలపదార్థములఇచ్ఛ గలదు; అయిన, ఏపదార్థములందు తీవ్రేచ్ఛ గలదో, అట్టి బియ్యము ఉప్పు మొద లయిన పదార్థములు మాత్రము శీఘ్రముగ ప్రాప్తమగును; మిగతపదార్థములు కాలాంతరమున ప్రాప్తము లగును; లేక ఎప్పుడును ప్రాప్తము గాకుండును; ఆప్రకారముగా సకలజను లకు పరమాత్మదర్శనేచ్ఛ యుండినను, అది తీవ్రముగ నుండుట లేదు; తీవ్రముగ నుండినపక్షమందు సిద్ధమగును; తీవ్రేచ్ఛగల వారైన బహుజనులకు పరమాత్మదర్శనమైనవిషయమందు పురా ణములలో చాలసంగతులు వినఁబడుచున్నవి.

"అథాతో బ్రహ్మజిజ్ఞాసా"-ఈ ప్రథమసూత్రాభిప్రాయము-బ్రహ్మజ్ఞానవిషయమందు ఉత్కటజిజ్ఞాసగలవాడైన పురుషుఁడే ముక్తుఁడగుచున్నాఁడు; సర్వజనులకు పరమాత్మవిషయమందుండు ఇచ్ఛయొక్కప్రకార మిట్లున్నది—

ఏ యనుచున్నాఁడు— నాకు ఇల్లుకట్టుకొనుట ఒకపెద్ద పని యున్నది; సహస్రప్రయత్నముచేసి, ఒకసారి ఇల్లుకట్టినపుడు నేను విశ్రాంతుఁడగుచున్నాను; తరువాత పరమాత్మునిభజనమునే చేయుచుందును. బీ యనుచున్నాఁడు— నాకొడుకు పెద్దవాఁడయినాఁడు; ఒకసారి వానికి వివాహముచేసిన, నేను విశ్రాంతుఁడగుచున్నాను; తరువాత పరమాత్ముని భజనమునే చేయుచు కూర్చుండెదను. సీ యనుచున్నాఁడు—నాతలమీఁద ఇంకకొంచెము ఋణముగలదు; నేను ఆఋణమును తీర్చుకొనిన, నాకు పరమాత్మునిభజనముదప్ప వేరియు పని లేదు. డీ యనుచున్నాఁడు— నాయుద్యోగము ఇరువదిఏడుసంవత్సరములాయెను; ఇంకమూఁడుసంవత్సరములు గడచిన, నాకు ఇన్నూరురూపాయలు పించినీవచ్చును; తరువాత నాకు పనియేమి? పరమాత్మయే పరమాత్మ, నేనే నేను.

ఈరీతిగా ఒక్కొకమనుష్యుని ఒక్కొకకార్యము అటంకించును; ఆకార్యమును కదాచిత్తుగా పూర్ణమైనపుడు దానివెంటనింకొక్కకార్యము ఉండనే యుండును; ఆకార్యమునుండి విశ్రాంతి ఎపుడు గలుగును? ఒకదినముమాత్రము విశ్రాంతి కనఁబడుచున్నది; అది ఏదిన మనఁగా—ఆదినమందు వీనికొఱకు అనేకజనులకు వీడ్కొలుపని ప్రాప్తమగును; ఆదినముదప్ప వాఁడు ఎప్పటికిని విశ్రాంతుఁడగునది లేదు, భగవద్భజనమును చేయునది

లేదు; దీనివలన జన్మమరణాదిప్రవాహమందు పడిపోయి, నానా ప్రకారములుగా దుఃఖోపభోగమును చేయుచుండును.

ఎవ్వరు సర్వకార్యములయొక్క తిరోధానముచేసి, భగవద్భజనమందు ప్రవృత్తులైయున్నారో, వారు అఖండసచ్చిదానంద బ్రహ్మరూపులయి యుంటున్నారు; కాబట్టి ఇపుడు మనము సర్వకార్యతిరోధానముచేసి, తీవ్రముగా భగవద్భజనమందు ప్రవర్తింపవలయును.

ఆభగవద్భజనమును అనేకవిధములుగా నున్నది; దానిలో ఎవనికి పరమాత్మదర్శనమందు కోరిక యో, వాఁడు ఆత్మవిచారము చేయవలెను; ఎందుకనఁగా— అనన్యబోధముచేతనే పరమాత్మ దర్శనమని వేదమందు చెప్పఁబడినది; దేనియొక్క అన్యతవలన; ఎఱుఁగుటకు యోగ్యతఘటిల్లదో, అది అనన్యబోధమనఁబడియె. అభిప్రాయము—ఎవ్వఁడు పరమాత్మదర్శనము కోరుచున్నాఁడో వానికి తనకన్న భిన్నతచే అనఁగా—పరమాత్మ వేఱె, నేను వేఱె, ఈబుద్ధిచే పరమాత్మను ఎఱుఁగుటకు అధికారము లేదు; వాఁడు తనకన్న అభిన్నబుద్ధిచే చూచినపక్షమందే పరమాత్మదర్శనమగును; కనుక తనస్వరూపముయొక్కవిచారము మొదలు చేయవలసినది; అందువలననే భగవంతుఁడైన శ్రీమచ్ఛంకరాచార్యుఁడు పలుకు చున్నాఁడు—

కోఽహం కథమిదం జాతం కోవా కర్తాస్య విద్యతే,
ఉపాదానం కిమస్తీహ విచారస్సోఽయమాదృశః. 1

అభిప్రాయము— నేనెవఁడు? ఈజగత్తు ఎట్లు పుట్టు చున్నది? దీనికి కర్తఎవఁడు? దీనికి ఉపాదానమేమి? వీనివిచారము చేయవలెను.

ఇతరసర్వవిచారములను విడిచి, మొదట ఈవిచారము మనకు కర్తవ్యముగ నున్నది. ఈవిషయమందు ఒకసాధువను చున్నాడు—"కలకా ఆజ ఔ ఆజకా అబ" రేపుచేయదగిన సాధనము నేడె చేయుము; మఱియు నేడు చేయదగినసాధనము ఇప్పుడెచేయుము. ఉక్తవిచారము మేముచేయకపోయిన, పశువు లోను నాలోను ఏమియును భేదములేదు. ఒకసాధువు ఉక్త విచారహీనుడయిన మనుష్యుని పశువుకన్న ను నీచుడని చెప్పు చున్నాడు—

"పశుకాహోతపహ్నాయ్యా నరకాకఛునహీహోయ,
నరకరనీకరేతో నరకానారాయణహోయ. 1

అభిప్రాయము— పశువుయొక్క మాంసము, రక్తము, చర్మము ఉపయోగించును; మనుష్యశరీరమునం దుండునది ఏ యుపయోగమునకురాదు; అట్లయినను, పూర్వము చెప్పినరీతిగా జ్ఞానాధిక్యమువలన మనుష్యునందు ఇంతపరాక్రమము గలదు– ఎపుడు మనుష్యుడు ఆత్మవిచారముచేయునో, అపుడు తానే పరమాత్ముడగును; ఆత్మవిచారము చేయకపోయిన, పశువు కన్నను నీచుడుగా నున్నాడు; వాడు పశువయ్యెననుట ఎక్కువేమి? అందువలన ఆత్మవిచారము చేయుము! ఇప్పుడె చేయుము!!

ఉపోద్ఘాతము.

న నిరోధో న చోత్పత్తిర్న బద్ధో న చ సాధకః,
న ముముక్షుర్న వై ముక్త ఇత్యేషా పరమార్థతా. 1

సకలపురుషులు దుఃఖనివృత్తిని, సుఖప్రాప్తిని కోరుచున్నారు; వానికొఱకు నానాప్రయత్నములును చేయుచున్నారు; వెక్కుఱలేల! ఒకప్రాతఃకాలమునుండి ఇంకొకప్రాతఃకాలమువఱకు ఇదే ప్రయత్నము; ఐనను "నేను దుఃఖినైయున్నాను" అనునీభ్రాంతిదక్క ఇంకొక్క దుఃఖము లేదు; మఱియు తననాభియందుండుకస్తురిచే సకలవనము సుగంధితమగుచున్నదని ఎఱుఁగక, సుగంధముకొఱకు మృగము వనవనము పరుగెత్తుచున్నది; ఆప్రకారముగ తాను సుఖరూపాత్మ, తనచేతనే విషయమందును సుఖలాభ మగుచున్నది; ఇట్లుండఁగా సుఖము కొఱకు నానాప్రయాసము చేయుచున్నాఁడు; ఇదియొక భ్రాంతియే.

ఈద్వివిధభ్రాంతి నివర్తించుటకొఱకు శ్రీవేదనారాయణుఁడు నడుముకట్టి నిలుచుచున్నాఁడు; అధికారులభేదోపభేదములు కల్పించి, వానివానికిఁదగినది ఉపదేశము కొఱకు కర్మోపాసనాజ్ఞానములని త్రివిధభేదములును, అనేకోపభేదములును

కల్పించి, చిత్రవిచిత్రముగ ఉపదేశప్రకారము నారంభించెను; వానిలో సాక్షాత్తుగాగాని, పరంపరగాగాని, దుఃఖనివృత్తిసుఖప్రాప్త్యుపాయములే వర్ణింపఁబడినవి.

వానిలో — జిజ్ఞాసువైన అత్యంతశ్రేష్ఠాధికారికిఁ దగినవి ఉపనిషత్తులు గలవు; వానివలన సాక్షాత్తుగా దుఃఖనివృత్తిసుఖప్రాప్తిరూపమోక్షము ప్రాప్తమగుచున్నది; ఆయుపనిషత్తుల మీఁద సూత్రభాష్యవార్తికాద్యనేకగ్రంథము లగుచున్నవి; ఆయుపనిషత్తులును, ఆగ్రంథములును గీర్వాణవాణీరూపము లగుటవలన ఆవాణియొక్క అభ్యాసము లేనివానికి వానియొక్క ఉపయోగమవ్వట మహాకష్టమని ఎఱిఁగి, అనేకభాష లెఱిఁగిన వారైన ఆధునికసాధుజనులు పరోపకారబుద్ధిచే ఆధునికభాష లలో వానియొక్క భాషాంతరమును, వానిమీఁద అనేకప్రకార గ్రంథములును రచించుచున్నారు; వానిలో —

ఈ శ్రీవిచారసాగరగ్రంథమునకుఁ కర్త హస్తినాపురసన్నిధిని కిహాడౌలిగ్రామనివాసి శ్రీనిశ్చలదాసపండితాచార్యులుగా నుండెను; ఆధునికసాధువులకన్నను, ఆధునికపండితులకన్నను ఈయాచార్యులు విలక్షణులుగా నున్నారు; ఏలాగున ననఁగా — ఆధునికసాధువులందు ఇంతపండితుఁడు ఎవ్వఁడును లేఁడు మఱియు ఆధునికపండితులందు ఇంతసాధువు ఎవ్వఁడును లేఁడు.

ఈగ్రంథముయొక్క భాషాంతరము అనేకభాషలలో అగుచున్నది; దానివలన దీనియొక్క ఉత్తమత సహజముగా తెలియఁబడును.

ఈగ్రంథముమీఁద నేను ఆంధ్రభాషలో భాషాంతరము చేయనారంభించి, ఏడుసంవత్సరములైనవి;ఇదివఱకు పనినడుచుచు ఇప్పుడిప్పుడు పూర్ణతకనఁబడుచున్నది; దానివలన నాది ఐశ్వర్యమును, బుద్ధియును సహజముగా తెలియఁబడును;ఏలాగుననఁగా-నేను ధనికుఁడైయుండినపక్షమందు కావలసినంతధనముఖర్చుచేసి, బుద్ధిమంతులచే శీఘ్రముగా పూర్తిచేయుదును; నేను బుద్ధిమంతుఁడైయుండినపక్షమందు స్వయముగ శీఘ్రమే పూర్ణము చేయుదును; రెండునుగామివలన ఇంతకాలము వ్యవహారమునడుచుచున్నది; "మూకం కరోతి వాచాలం పంగుంలంఘయతే గిరిమ్. యత్కృపా" అనునీ సజ్జనవచనమును సన్మానించుటకొఱకు పరమాత్మ ఈగ్రంథము నాచేత పూర్ణము చేయించుచున్నాఁడుగాని, నేను అధికారిని గాను.

ఈగ్రంథము అనేకసాధుజనులయొక్కయు, పండితజనులయొక్కయు సాహాయ్యముచేసిద్ధమగుచున్నది; వారిలోను శ్రీచదలవాడ సుందరరామశాస్త్రిగారు ఈగ్రంథరూపమందిరమునకు వరస్తంభముగ నున్నారు; ఆరంభమునుండి ఇదివఱకు వీరియొక్కసాహాయ్యము విజ్ఞానవాదియొక్క విజ్ఞానధారవలె నడిచియే యున్నది.

అహాహా! మామతము ఎంతమంచిది!!

న్యాయాధీశునియొద్దకు వాదివచ్చి, ఉప్పుకారములువేసి, తనఫిర్యాది చక్కగారచించి, నివేదనము చేయుచున్నాడు; వాదియొక్క రసభరితభాషణమునుగురించి మోహితుడగుటవలన నది న్యాయాధీశునకు సర్వథా నిజముగఁ దోఁచుచున్నది; పిదప వాదిని విశేషమాక్షేపింపక సాక్ష్యమడుగక, ప్రతివాదినిపిలువక, వాదితరఫున తీర్పువ్రాయుచున్నాడు; ఆతీర్పు పైకోర్టుకు ఎంత విశ్వసనీయమో, తనమతమునకు విరోధి ఏమతముగలదో, దానియొక్కపూర్తిశోధనముచేయక, తనప్రతివాది ఆచార్యుఁడు ఏమనుచున్నాఁడో, అడుగక, అహాహా మామతము ఎంతమంచిది; అనువారియొక్కభాషణము అంతవిశ్వసనీయముగ నున్నది.

శ్రీమదాచ్యాస వాల్మీకి గౌడపాద శంకర పద్మపాద మధుసూదనాచార్యులు మొదలగువారైన ఆచార్యులయొక్క వేదాంతప్రస్థానత్రయ మనుసరించిన ఏయద్వైతమతముగలదో, ఆమతము అన్నిమతములకు ముఖ్యప్రతివాదిగా నున్నది, "అహాహా! మామతము ఎంతమంచిది!!" అనునట్టి ఆచార్యులు ఆమతముయొక్క మంచిశోధనముచేసి, ఏయేయంశములందు తమమతమునకు విరోధముగలదో, వానియొక్క మంచి విచారముచేసి, యుక్తిప్రమాణములచే ఆమతముయొక్క ఖండనము

చేసినపక్షమందే వారియొక్క అహాహా సార్థకమగును; లేనిపక్ష మందు వారియొక్క అహాహా హుహూహు అన్నియు సుజ్ఞజను లకు ఉపహాస్యద మగుచున్నదిగాని, వేఱొక్క అర్థము లేదు.

ఎవరిమతమందు చావుకువెనుక కాకికుక్కరూపముల ముక్తి చెప్పఁబడినదో, ఎవరిమతమందు చావుకువెనుక దాస దాసానుదాసరూపముక్తి చెప్పఁబడినదో, ఎవరిమతమందు చావుకువెనుక చతుర్భుజపీతాంబరధారిరూపముక్తి చెప్పఁబడి నదో, ఎవరిమతమందు చావుకువెనుక బ్రహ్మరూపముక్తి చెప్పఁ బడినదో, ఆయామతస్థులైనజనులు, ఎవరిమతమందు జీవితదశలో సచ్చిదానందరూపముక్తి చెప్పఁబడినదో, ఆమతమును ముందుగా అనుసరించి,ముందుగా ఆముక్తియొక్క అనుభవముపొంది, దాని యందున్న న్యూనాధికతల విచారముచేసి, తరువాత తమతమ మతమందు ప్రవృత్తులగుట సయుక్తికముగ కనఁబడుచున్నది.

ఎవరిమతమందు "ఆదేశకాలము లనుసరించి ఆయా చార్యుఁడు అట్లు చెప్పుచున్నాఁడు; ఇంకొక్కదేశకాలముల ననుసరించి ఇంకొక్కాచార్యుఁడు అట్లు చెప్పుచున్నాఁడు; ఈదేశ కాలమనుసరించి ఈయాచార్యుఁడు ఇట్లు చెప్పుచున్నాఁడు;గాని, అందఱికి అభిప్రాయ మొకటే" అనువారియొక్కమతము అన్ని ఆచార్యులమతములకంటె వేఱుగానున్నది;ఏలాగున ననఁగా—— ఆయాయాచార్యులమతంబులందు పరస్పరవిరోధము, ఒకని యొక్కమతమందు ఇంకొక్కఁడు దోషములుచూపి, ఆమతము తిరస్కరించి, ఆమతముయొక్కయు, ఆచార్యునియొక్కయు నింద

చేయుచున్నాఁడు; ఈమతమందో, దేశకాలనిమిత్తముచే మత భేదముగాని, అభిప్రాయభేదమొకటనుటచే పరస్పరవిరుద్ధమైనట్టి వారి భాషణములకు సమన్వయము చేయుచున్నారు—

మంచిది! వేర్వేఱెమతముచేయుట బుద్ధికి భూషణముగాని, దూషణముగాదనినను, ఆమతస్థులనడుగుట ఏమనఁగా— ఆదేశకాలమందు ఆత్మ వేఱె, ముక్తి వేఱె, సాధనములు వేఱె, ఇంకొక్కదేశకాలమందు, ఈదేశకాలమందు వేఱా? ఒకటియా? వేర్వేఱనిన, ఆంధ్రదేశముయొక్క ఉపదేశము కలింగదేశమునకు, కలింగదేశముయొక్క ఉపదేశము గుర్జరదేశమునకు, ఉపయోగింపదు; నిన్నటి ఉపదేశము నేఁడు; నేఁడు చేయఁబడినఉపదేశము రేపు, ఉపయోగింపదు. ఆత్మ ఒకఁడె ముక్తి ఒకఁడె అనినపక్షమందు దేశకాలభేదముచే ఆచార్యులభాషణము ముక్తికి ఉపయోగింపదు; ఈవిచారము చేయవలసినది.

[సుభిక్షకాలమనుసరించి ధాన్యము అగ్గువగాచెప్పి, మధుర మధురవచనముతో గ్రాహకుని ఆదరముచేయు, దుర్భిక్షకాలమనుసరించి ధాన్యము ప్రియముగచెప్పి, కర్కశవచనముతో కావలసినదైన తీసికొనుము, లేనిపక్షమందు పొమ్ము,అనువర్తకుని ధాన్యవ్యాపారమువలె ఆచార్యస్వాములవారియొక్క దేశకాలాధీనమగు పరమార్థవ్యాపారము ఈమతమునందు కనఁబడుచున్నది.]

ఎవరిమతమందు కొన్నిఅంశములు పైఁజెప్పఁబడిన వ్యాస వసిష్ఠాద్యాచార్యుల మతానుసారములుగాను, కొన్ని అంశములు

విరుద్ధములుగాను ఉన్నవో, ఆమతస్థులు తమమతమునకు అద్వైతమతమని పేరుపెట్టఁగూడదు; ఎందుకనఁగా—"అహింసా పరమో ధర్మఃి" మొదలగు కొన్ని వేదవచనములయొక్క అంగీకారము చేయఁబడినట్టి జైనమతమునకు ఆస్తికజనులు వైదికమతమనరు

ఎపరిమతమందు— "ఇతరసర్వమతములు దూషితములుగా నున్నవి, అందువలన వానిని విడిచి, నీవు మామతమునందు విశ్వాసముంచుము; అనఁగా నీయుద్ధారమగును" అనుచున్నారో, ఆమతాచార్యులు తమమతమునందు విశ్వాసముంచుటకన్న మునుపు తమమీఁద విశ్వాసముంచునట్లు వర్తనము చేయవలయును; లేనిపక్షమందు వారిమతమునందు బుద్ధిమత్పురుషునికి విశ్వాసము పుట్టదు; ఎట్లనఁగా—ఎప్పుడు ఉమేదవారుఁడు తనసంభావితవిషయమందు ఎవనిసర్టిఫికేటు తీసికొనివచ్చుచున్నాఁడో, అపుడు యజమానుఁడు సర్టిఫికేటువ్రాయువానియొక్క సంభావితత మొదలే స్మరించుచున్నాఁడు.

ఆయాచార్యులకు తమకు విశ్వసనీయముగ వర్తించుట అశక్యముగ కనఁబడినపక్షమందు తమమతమందు వ్రాయఁబడిన వాక్యము మార్చి, "దూషితములైన సర్వమతములును విడువుము, మామతమందు దోషము గలదా లేదా చూడుము" అనునీప్రకారముగ వ్రాయుట సయుక్తికముగ తోఁచుచున్నది.

ఓయిశ్రద్ధావంతుఁడా! ఆమతమందు విద్వాంసులసంఖ్యతక్కువగానున్నది, ఈమతమందు ఎక్కువగానున్నది, ఇంకొక్క

మతమందు దీనికన్న ఎక్కువగా నున్నది; ఏమతమందు విద్వాంసుల యధికతగలదో, ఆమతము యథార్థముగ నుండవలయును; ఎందుకనఁగా అయథార్థమతమందు విద్వాంసులు ప్రవేశము చేయరు; అనునీప్రకారముగ విద్వాంసులాధిక్యమువలన మతము యొక్క యథార్థతాభ్రాంతిని విడుము; ఎందుకనఁగా—నీకు ఎవరెవరు విద్వాంసులని కనఁబడుచున్నారో, వారిలోకొందఱు పరమార్థవిషయమందు అవిద్వాంసులుకూడ నున్నారు.

బి. ఎ., బి. యల్., యమ్. ఎ. ఎంతెంత పెద్దపెద్దవిద్యల యొక్క పరీక్షఇచ్చి, సర్టిఫికేటు సంపాదనము చేయుచున్నారు; రావుసాహేబ్, రావుబాహాదూర్, దివాన్‌బాహాదూర్, అంతెంత పెద్దపెద్దమరాతబలను పొందుచున్నారు; యంత్ర తంత్రసంగీతసాహిత్యకళాకౌశల్యములను సంపాదించుచున్నారు; అంతజనులను అవిద్వాంసు లనవలెనా? అని సంశయము పడవలదు; చూడుము—

ఒకానొకపురుషుఁడు ఆశియాయురోపఆఫ్రికాఅమేరికాలు నాలుగుఖండముల పృథ్వీసంచారము చేయుచున్నాఁడు; ఏదైనపట్టణముయొక్క వార్త అడిగినపుడు సవిస్తరముగ చెప్పుచున్నాఁడు; అయినను, వానిగ్రామమందు వానిఇంటిసమీపమే ఒకతోఁటయున్నది; దానియందు ఏయేచెట్టులు గలవని యడిగిన, చెప్పుటకు సమర్థుఁడుగాఁడు; ఎందుకనఁగా—ఎక్కడెక్కడ బుద్ధియొక్కప్రవాహము నడుచుచున్నదో, అక్కడక్కడ జ్ఞానరూప

ప్రకాశ మగును;మిగతస్థళమందు అజ్ఞానరూప మగుచీఁకటి యుండనేఁచుచున్నది; సమీపదూరముమీఁద తాత్పర్యము లేదు.

సకలపృథ్వి తిరుగుచున్నాఁడు; అందువలన సకలపృథ్వీ వృత్తాంతము తెలియును; సమీపపుతోఁటయందు పోవుప్రసంగము ఎప్పటికిని రాలేదు, పోలేదు; అందువలన దానియొక్క వృత్తాంతము తెలియదు; సకలపృథ్వీవార్త తెలిసినవానికి సమీప వార్త తెలియదేమి ? అనుట అనుచితము; ఆప్రకారముగా ఏయేవిద్యలందు విద్వాంసులు అభ్యాసము చేయుచున్నారో, ఆయావిద్యలందు ఋగ్ప్రకాశము గలిగినను, వారికి బ్రహ్మవిద్య విషయమందు చీఁకటియే.

ఓరివిద్వాంసులారా ! మీరు చాలపరిశ్రమముచేసి, పెద్ద పెద్దవిద్యలను సంపాదించి, వానివలన ధనమానకీర్తులను పొందుచున్నారు; అయిన, సుజ్ఞజనులు ఒకబ్రహ్మవిద్యదక్క సకల విద్యలు అవిద్యయొక్క ఉపభేదములని ఎఱుఁగుచున్నారు; నిర్గంధవృక్షోపవనమునందు చందనతరువు పుట్టినపుడు, తన్నున్న థానముచే నిర్గంధవృక్షములును సుగంధిలము లగుచున్నవి; ఆ ప్రకారముగ ఇతరవిద్యారూప నిర్గంధవృక్షములయొక్క బుద్ధి రూపమగుతోఁటయందు బ్రహ్మవిద్యారూపచందనతరువు పుట్టిన పక్షమందే ఇతరవిద్యారూపవృక్షములు సుగంధిలము లగును; లేకుండిన ?

విషయానుక్రమణిక.

ప్రథమతరంగము

విషయము.			పుట.
వస్తునిర్దేశరూపమంగళము	...	...	1
గ్రంథమహిమ	...	...	24
అనుబంధవర్ణనము	...	...	27
అధికారివర్ణనము	...	...	28
సాధనచతుష్టయము	...	...	31
వివేకవర్ణనము	...	...	31
వైరాగ్యలక్షణము	...	...	33
శమాదిషట్కము	...	...	37
ముముక్షుతాలక్షణము	...	...	50
సాధనసంఖ్య	...	...	51
అంతరంగబహిరంగసాధనములు	...	...	53
వివేకాదికమునకు అంతరంగత	...	...	55
ముఖ్యమైనయంతరంగసాధనము మహావాక్యము, శ్రవణాదుల లక్షణములు	...	...	56
శ్రవణాదులు పరంపరగా జ్ఞానహేతువులు	...	...	69
అవాంతరమహావాక్యములకు పరోక్షాపరోక్షజ్ఞానహేతుత	...		75
వేదాంతైకదేశిమతము, కేవలవాక్యమువలన పరోక్షజ్ఞానము	...		76
ఏకదేశిమతముయొక్క అసమీచీనత	...	...	77

విషయము	పుట.
సంబంధవర్ణనము	83
విషయవర్ణనము	85
ప్రయోజనవర్ణనము	86
ప్రయోజనమందు ప్రథమాక్షేపము—ప్రాప్తప్రాప్తి ఘటిల్లను ...	86
ప్రథమాక్షేపసమాధానదృష్టాంతము	87
ప్రయోజనమందు ద్వితీయాక్షేపము—ఒక్కటే మోక్షమందు భావాభావములు రెండుసిద్ధింపవు?	90
ద్వితీయాక్షేపమున కుత్తరము—మోక్షమందు రెండును సంభవించును.	90

ద్వితీయతరంగము

సకారణమగు జగన్నివృత్తిచ్ఛ ఘటిల్లదు?	97
దుఃఖనివృత్తికొఱకు సాజ్ఞానజగన్నివృత్తీచ్ఛ ఘటిల్లదు? ...	98
బ్రహ్మప్రాప్తిరూపమోక్ష ద్వితీయాంశేచ్ఛయు ఘటిల్లదు? ...	99
అన్యరీతివలన అధికార్యభావము?	100
జీవబ్రహ్మలయైకత గూడదు?	101
సాక్షియొక్క నానాత్వము?	104
మిథ్యాబంధమునకు సామగ్రి లేదు; సత్యబంధనివృత్తి జ్ఞానముచేత ఘటిల్లదు?	110
ఆధ్యాససామగ్రి?	112
బంధాధ్యాసమందు సత్యవస్తుజ్ఞానజన్యసంస్కారమును ప్రమేయదోషమును లేదు?	114
బంధాధ్యాసమునందు ప్రమాత్రాది దోషాసిద్ధి? ...	115
బంధాధిష్ఠానమునకు సామాన్యజ్ఞానము విశేషాజ్ఞానము ఘటిల్లదు?	116
కేవలకర్మవలన మోక్షసిద్ధి ఏకభవికవాదము? ...	117
సంబంధఖండనము?	125

విషయము.			పుట.
25—26-గత పూర్వపక్షమునకు సానువాదసమాధానము—మోక్షము ప్రథమాంశమునందు ఇచ్ఛ పుట్టుట సంగతము	...		127
27—28-గత పూర్వపక్షమునకు సానువాదసమాధానము—ముముక్షువు లేదనుట ఘటిల్లదు	...	...	130
ముముక్షుప్రయోక్క్ర ప్రవృత్తివలన గ్రంథారంభసఫలత	...		133
పురుషపర్మములు పామరవిషయిలక్షణములు	...	...	137
జిజ్ఞాసులక్షణము	...	...	139
ముక్తలక్షణము	...	...	141
గ్రంథమును పాఠకత్రయమునకు ఆ ప్రవృత్తి జిజ్ఞాసువునకు ప్రవృత్తి	...	...	144
29-గత పూర్వపక్షమునకు సానువాదసమాధానము—సాక్షి బ్రహ్మైక్యసిద్ధి	...	...	146
30-గత పూర్వపక్షమునకు సానువాదసమాధానము—జీవబ్రహ్మైక్యసిద్ధి			149
31-గత పూర్వపక్షమునకు సానువాదసమాధానము—కార్యాధ్యాస నిరూపణము	...	...	151
32—33-గత పూర్వపక్షమునకు సానువాదసమాధానము—పూర్వపూర్వ సంస్కారములవలన ఉత్తరోత్తరాధ్యాసము	...		152
34-గత పూర్వపక్షమునకు సానువాదసమాధానము—అధ్యాసములో అనుదోషత్రయానావశ్యకత	...	...	163
35-గత పూర్వపక్షమునకు సానువాదసమాధానము—కార్యాధ్యాస నిరూపణము	...	...	170
36-గత పూర్వపక్షమునకు సానువాదసమాధానము—ఏకదృష్టివాదముయొక్క ఖండనము	...	...	176
37-గత పూర్వపక్షమునకు సానువాదసమాధానము—అధికార్యాద్యను బంధసిద్ధి	...	...	183

విషయము.			పుట.
తృతీయతరంగము			
గ్రంథారంభప్రతిజ్ఞ	...	...	184
శ్రీగురులక్షణము	...	...	184
శిష్యలక్షణము	...	...	198
గురుభక్తిఫలనిరూపణము	...	...	199
జ్ఞానియగుగురువువలన వేదార్థపఠనశ్రవణముయొక్క యోగ్యత.			201
భాషాగ్రంథమువలనను జ్ఞానమగుచున్నది	...	...	201
గురుసేవాకర్తవ్యత	...	...	204
ఆచార్యసేవాప్రకారము	...	...	205
తన్వర్పణము	...	...	206
మనోర్పణము	...	...	206
ధనార్పణము	...	...	207
వచనార్పణము	...	...	207
శిష్యునకు గురువుతో సంబంధవ్యవహారము	...	...	208
భిక్షాన్నవినియోగము	...	...	210
ప్రసంగానుసారప్రార్థనము	...	...	211
పూర్వసుకృతాధికారికి సహజోపదేశము	...	...	211
చతుర్థతరంగము.			
శుభసంతతిరాజకథారంభము	...	...	218
తత్త్వదృష్టియొక్క మోక్షేచ్ఛాసూచకప్రార్థన	...		229
70-గతప్రశ్నోత్తరము—మోక్షేచ్ఛయొక్క భ్రాంతిజన్యతాప్రతిపాదన పూర్వకమైనమహావాక్యోపదేశము	...	...	229
ప్రశ్న—ఆత్మయానందరూపుడైనపుడు విషయసంబంధమువలన ఆనందభానము గాఁగూడదు?	...	...	230

విషయము.	పుట.
72-ప్రశ్నకు ఉత్తరము—ఆంతర్ముఖవృత్తియందు ఆనందభానము విషయమునందు ఆనందము లేదు	231
ప్రశ్న—జ్ఞానికిని అజ్ఞానికివలె విషయేచ్ఛయును విషయముచే సుఖజ్ఞానమును అయినదా లేదా?	233
74-గత ప్రశ్నకు ఉత్తరము—ఆత్మవిముఖులు ఇద్దఱును విషయానందము స్వరూపానందముకన్న ఆభిన్నము	233
ప్రశ్న—జన్మాదిదుఃఖము దేనియందున్నది?	235
76-ప్రశ్నకుత్తరము—జన్మాదిదుఃఖము ఎక్కడను లేదు ...	236
ప్రశ్న—దుఃఖ మెక్కడను లేదేని ప్రత్యక్ష ప్రతీత మెట్లగును?	242
78-గత ప్రశ్నకుత్తరము—ఆత్మాజ్ఞానమువలన సంసారప్రతీతి రజ్జు సర్పదృష్టాంతము	242
ప్రశ్న—రజ్జువునందు సర్పము ఎట్లు భాసమానముగానున్నది?...	243
80-గత ప్రశ్నయొక్క అభిప్రాయము?	243
అసత్ఖ్యాతి	243
ఆత్మఖ్యాతి	244
అన్యథాఖ్యాతి	244
అఖ్యాతిప్రతిపాదనము, పైమూఁడుఖ్యాతులఖండనము ...	246
80—85-గత ప్రశ్నలకుత్తరము—86—90-అఖ్యాతిమతఖండనము	248
అనిర్వచనీయఖ్యాతివేదాంతమతము 87—90... ...	249
భ్రమస్థలమందు సర్పాదికము, తద్ జ్ఞానముసాక్షీభాస్యము ...	251
రజ్జుసర్పము తద్ జ్ఞానము అవిద్యాపరిణామమై చైతన్యవివర్తము	253
విషయమునకును జ్ఞానమునకును భిన్నభిన్నాధిష్ఠానములైనను ఏకాధిష్ఠానజ్ఞానమువలన నివృత్తి	254
శంక—రజ్జుజ్ఞానమువలన సర్పనివృత్తిగానేరదు? ...	255

విషయము.	పుట.
91-గతప్రశ్నకుత్తరము—రజ్జుజ్ఞానమే సర్పాధిష్ఠానజ్ఞానము	255
అన్యశంక—రజ్జుజ్ఞానమువలన సర్పజ్ఞాననివృత్తి ఘటిల్లదు ...	256
93-గతప్రశ్నకుత్తరము—సర్పాభావమువలన సర్పజ్ఞాన నివృత్తి 94—97	257
రజ్జుజ్ఞానసమయమందు సాక్షియొక్కభావము ...	258
సకలత్రిపుటీజ్ఞానమందు సాక్షిజ్ఞానము	359
సర్పము సర్పజ్ఞానము రెండింటికిని అధిష్ఠానము సాక్షి ...	260
ప్రశ్న—జగత్తునకు ఆధారము ఆధిష్ఠానము ఎవ్వఁడు? ...	263
98-గతప్రశ్నకుత్తరము—99—100-జగత్తునకు ఆధారమును ఆధిష్ఠానమును నీవు	263
ఆత్మయొక్కసామాన్యరూపము ఆధారము, విశేషరూపము ఆధిష్ఠానము	264
ప్రశ్న—జగద్ద్రష్ట ఆత్మకన్న భిన్నుఁడనవలయును? ...	265
101-గతప్రశ్నకుత్తరము—102—103 సకలకల్పితపదార్థమునకు ఆధిష్ఠానమే ద్రష్ట	266
మిథ్యాసంసారమునొక్కనివృత్తీచ్ఛ ఘటిల్లదు ...	266
సంసారము దుఃఖహేతువగుటవలన తన్నివృత్త్యుపాయము చూపుఁడు	267
104-గత ప్రశ్నకుత్తరము—జగన్నివృత్త్యుపాయమగు జ్ఞానస్వరూపము 105—106	267
జ్ఞానముచేతనే అజ్ఞాననాశము	268
ప్రశ్న—గురూక్త్యర్థానువాదపూర్వకముగా వక్ష్యమాణశంకా సూచనము?	269
బ్రహ్మస్వరూపము నాస్వరూపము విరుద్ధమగుటచే ఏకతఘటిల్లదు?	269
జీవబ్రహ్మైక్యమువలన కర్తోపాసన ప్రతిపాదకవేదము నిష్ఫలమగును?	270
107-గతప్రశ్నకుత్తరము 110—119 ఆకాశములు నాలుగు మైతన్యములు	272

విషయము.			పుట.
ఘటాకాశవర్ణనము	...	...	272
జలాకాశవర్ణనము	...	...	273
మేఘాకాశవర్ణనము	...	...	274
మహాకాశవర్ణనము	...	...	275
నాలుగునై తన్యములకు ఉపోద్ఘాతము	...	...	275
కూటస్థస్వరూపవర్ణనము	...	...	275
జీవస్వరూపవర్ణనము	...	...	276
ఈశ్వరస్వరూపవర్ణనము	...	...	283
బ్రహ్మస్వరూపవర్ణనము	...	...	286
108-గతప్రశ్నకుత్తరము 120—121 కూటస్థుఁడు ప్రకాశపంతుఁడు ఆభాసుఁడుభోగి	...	...	290
ఆభాసుఁడు కర్మ చేయువాఁడు ఆభాసుఁడు ఫలమిచ్చువాఁడు	...		291
109-గతప్రశ్నకుత్తరము—జీవబ్రహ్మలలక్ష్యార్థమున కభేదము			292
ప్రశ్న—అహంబ్రహ్మ మనుజ్ఞాన మెవ్వనికగును?		...	293
123-గతప్రశ్నకుత్తరము—ఆభాసునిసప్తావస్థల నామములు 124—129	...	...	294
అజ్ఞానావరణముల స్వరూపము	...	...	296
భ్రాంతివర్ణనము	...	...	296
పరోక్షాపరోక్ష ద్వివిధజ్ఞానవర్ణనము	...	...	296
భ్రాంతినాశవర్ణనము	...	...	297
అతిహర్ష నిరూపణము	...	...	298
123-గతప్రశ్నకు గూఢాభిప్రాయము—ఆభాసునకు నేను బ్రహ్మమను జ్ఞానము మిథ్య యగును?	...	...	299
130-గతప్రశ్నకుత్తరము—ముఖ్యసామానాధికరణ్యము, బాధ సామానాధికరణ్యము	...	...	305

విషయము.	పుట.
ప్రశ్న—కూటస్థాభాసులభాసము క్రమముగానా? క్రమరహితముగానా? 307	
132-గత ప్రశ్నకు త్తరము 133—146 ఒకేసమయమునందు	
రెంటియొక్కభానము	307
అజ్ఞానమున కాశ్రయము విషయము చైతన్యము ...	309
భాష్యపదార్థములందు పృత్త్యాభాసునియొక్క ఉపయోగము	310
ఉక్తసంగతియొక్క దృష్టాంతసహిత కథనము ...	312
మతమతాంతరములందు అధికాధిక ప్రమాణాంగీకారము ...	313
ప్రమాణప్రమేయములలక్షణములు	316
స్మృతివిచారపూర్ణత	318
ప్రమ, కారణము, కరణము వీని విచారము	320
చైతన్యచతుష్కము	321
ఆవచ్ఛేదవాదమురీతిగా ప్రమాత, సాక్షి, విశేషణము, ఉపాధి వీనిలక్షణములు	323
ఆభాసవాదమురీతిగా జీవసాక్షులలక్షణములు	326
ఆభాసవాదమయొక్క శ్రేష్ఠత 144—145 ...	328
అంతఃకరణమునందు ద్వితీయప్రకాశము గలుగుటవలన ఆదియె ప్రమాత	329
చతుర్విధచైతన్యస్వరూపము, సాక్షిసాక్షిత్కారము ...	330
ప్రశ్న—147—151 అహంబ్రహ్మాస్మి అనుజ్ఞానము ప్రత్యక్ష మెట్లగును?	332
బ్రహ్మము నేత్రమునకు అవిషయము, రామకృష్ణాదులశరీరములు బ్రహ్మముగావు?	332
బ్రహ్మమునకు త్వగాదీంద్రియములయొక్క అవిషయత? ...	342
బ్రహ్మమునకు కర్ణేంద్రియములయొక్క అవిషయత? ...	344

విషయము.	పుట.
బ్రహ్మజ్ఞానము ప్రత్యక్షముగాదను ఆక్షేపమునకు సమాధి? ...	344
147—151-గతప్రశ్నకు త్తరము 152—153 పరోక్షాపరోక్ష జ్ఞానముల విభాగము	344
బ్రహ్మజ్ఞానము ప్రత్యక్షమగును	347

పంచమతరంగము.

వేదగురువులు సత్యముగనుండసి మిథ్యగానుండసి అద్వైతసిద్ధి ఘటిల్లదు	353
154-గతప్రశ్న కు త్తరము—శంకరమతముయొక్క ప్రామాణ్యము. 155—161	354
భర్తృకథారంభము	356
మిథ్యయొక్క నాశము మిథ్యవలన	382
మృగజలము, తృష పీనియందు సత్తయొక్క భేదము ...	385
సమసత్తగలపదార్థములకు తమలోతమకు సాధకబాధకత ...	385
సత్తాత్రయవిచారము	388
వేదగురు భనదుఃఖములు సమసత్తగలవగుటవలన వేదగురువులచే భవదుఃఖనాశము	390
శుక్తిరజతాదులు, సంసారదుఃఖము వీనిబాధయందు భేదము ఎందువలన?	392
152-గతశంకకు త్తరము—దేనిఅజ్ఞానమువలన దేని ప్రతీతియో, దానిజ్ఞానమువలన దానిబాధ	393
సంసారోత్పత్తికి క్రమమేది?	393
164-గతప్రశ్నకు త్తరము—165—195 క్రమములేక జగద్భానము	393
జగదుత్పత్తియందు ఏకరూపతా ప్రతిపాదకమగు భాష్యకారుని యభిప్రాయము	394
మాయాస్వరూపప్రతిపాదనము	396
అజ్ఞానముయొక్క స్వాశ్రయస్వవిషయత	398

విషయము.			పుట.
వాచస్పతియొక్క మతము	...	...	398
169-గతమతముయొక్క అసమీచీనత	...	...	399
స్వాశ్రయస్వవిషయపక్షముయొక్క అంగీకారము		...	400
ఏకాజ్ఞానపక్షమందు బంధమోక్షవ్యవస్థ	...	...	402
ఈశ్వరస్వరూపము, ద్వివిధకారణలక్షణము	...	...	403
జీవస్వరూపవర్ణనము	...	...	406
ఈశ్వరునియందు విషమదృష్టి, క్రూరత లేవు	...	...	406
జీవునిభోగముసిమిత్తము ఈశ్వరునకు జగదుత్పత్తిచ్ఛ		...	406
సూక్ష్మసృష్టినిరూపణము—177—181 గుణసహితముగ పంచభూతోత్పత్తి	...	...	408
అంతఃకరణోత్పత్తి	...	...	409
ప్రాణపంచకోత్పత్తి	...	...	410
దశేంద్రియములయొక్క ఉత్పత్తి	...	...	412
సూక్ష్మసృష్టిసంపూర్ణత	...	...	412
పంచీకరణము	...	...	413
స్థూలబ్రహ్మాండాదికముయొక్క ఉత్పత్తి	...	...	414
పంచకోశవివేకము. 184—195	...	...	414
విరోచనునిసిద్ధాంతము అన్నమయకోశమే ఆత్మ		...	422
ఇంద్రియాత్మవాదిమతము	...	...	434
హిరణ్యగర్భుని నుపాసించువారియొక్కమతము ప్రాణమే ఆత్మ			434
మనఆత్మవాదిమతము	...	...	435
విజ్ఞానవాదిమతము బుద్ధి ఆత్మ	...	...	436
పూర్వమీమాంసైకదేశిభట్టమతము ఆనందమయకోశము ఆత్మ		...	437
మాధ్యమికబౌద్ధుడైన శూన్యవాదిమతము ఆనందమయకోశము ఆత్మ			438

విషయము.	పుట.
ప్రభాకరనైయాయికులమతము ఆనందమయకోశము ఆత్మ ...	439
ఆచ్ఛాదకమైనజీవపంచకోశన్యాయమున ఈశ్వరుని పంచకోశములు	440
పంచకోశవ్యతిరేకప్రకారము	443
మహావాక్యార్థోపదేశము	446
ప్రశ్న—కర్తృభోక్తయగుఆత్మకు బ్రహ్మముతో ఏకత ఘటిల్లదు	447
196-గత ప్రశ్నకు త్తరము—197—227 అకర్త అభోక్త యగునాత్మకు బ్రహ్మముతో అభేదము	447
జీవన్ముక్తనిశ్చయము; వేదాంతశ్రవణఫలము	448
జ్ఞానియొక్కయు అజ్ఞానియొక్కయు చిహ్నము ...	450
గోప్యతత్త్వోపదేశము	450
లయచింతనము—201—203 సర్వప్రపంచమునకు ఈశ్వరత	455
సకలసూక్ష్మసృష్టియొక్క అపంచీకృతత	457
బ్రహ్మంబునందు సకలపదార్థములయొక్క లయచింతనము ...	457
ధ్యానజ్ఞానాంతర్భేదము, అహంగ్రహధ్యానము ...	460
ప్రణవముయొక్క ఉపాసన	465
నిర్గుణసగుణోపాసనలయొక్క ఫలసహితకథనము ...	466
నిర్గుణప్రణవోపాసనప్రకారము	467
ఓంకారమునకును బ్రహ్మమునకును అభేదము	468
పాదచతుష్టయకథనపూర్వకముగా ఆత్మకు బ్రహ్మముతో విశ్వునితో విరాట్టుతో అభేదము	469
చతుర్దశత్రిపుటి	471
విశ్వవిరాడాకారముల కభేదము	472
విశ్వతైజసులయొక్క పరస్పరవిలక్షణత	473
తైజసహిరణ్యగర్భాకారముల కభేదము	474

విషయము.	పుట.
ప్రాజ్ఞేశ్వరమతకారముల కభేదము	474
విశ్వాదులగు ముగ్గురికి ఏకత తురీయేశ్వరసాత్ముల ఏకత ...	474
ఓంకారమునకు ఆత్మకు బ్రహ్మమునకు మాత్రాపాదములవలన అభేదము.	475
లయచింతనమునకు అనువాదము, ఒక్కొక్కమాత్రారూపమునకు అన్యమాత్రారూపత	476
ఓంకారచింతనమందు పరమహంసాధికారము ...	477
ప్రణవోపాసనచేయువానికి ఫలము	478
బ్రహ్మలోకముయొక్క మార్గక్రమము	479
సాయుజ్యమోక్షవర్ణనము	480
అహంగ్రహోపాసనమువలన బ్రహ్మలోకప్రాప్తి ...	482
ఉత్తరాయణమార్గమువలన అపునరావృత్తి	482
హిరణ్యగర్భలోకవాసికి బ్రహ్మాత్మజ్ఞానమందు హేతుత ...	483
ఓంకారమహావాక్యములందు అర్థమొక్కటె	484
అదృష్టదృష్టికి పురుషార్థసిద్ధి	485
నిర్గుణోపాసనయందు అనధికారికి కర్తవ్యము... ...	485

షష్ఠతరంగము

ఉపోద్ఘాతము	488
తర్కదృష్టియొక్క ప్రథమప్రశ్న—స్వప్నదృష్టాంతముచే జాగ్రత్పదార్థము మిథ్యయనుట సంభవింపదు?	489
ద్వితీయప్రశ్న—స్వప్నము మిథ్యగాదు?	489
229—30-గత ప్రశ్నోత్తరము 31—451 జాగ్రత్పదార్థస్మృతి స్వప్నమందు లేదు	489
స్వప్నమందు లింగశరీరము బాహిరము వెదలి జాగ్రత్పదార్థములను చూడదు	493

విషయము.	పుట.
సిద్ధాంతము—జాగ్రత్స్వప్నములతుల్యత త్రిపుటీసమాజమే స్వప్నమందు ప్రొత్త	496
స్వప్నమందు పదార్థోత్పత్తిశంక!	498
234-గతోక్తశంకకు సమాధానము—స్వప్నమం దుత్పత్త్యంగీకారము యోగ్యము	499
ద్వితీయపక్షమందు ప్రథమశంక—బ్రహ్మజ్ఞానముదప్ప స్వప్ననివృత్తి గాఁగూడదు?	501
అన్యశంక—జాగ్రత్స్వప్నములరెంటికిని ఒకసత్తగావలయును?	502
236-గతోక్తప్రథమశంకకు సమాధానము—నివృత్తిద్వివిధము	502
237-గతోక్తద్వితీయశంకకు సమాధానము—స్థూలదృష్టిచే భిన్నసత్తానిరూపణము	503
దేశకాలప్రతీతియందు అన్యథాఖ్యాత్యంగీకారశంక, మఱియు తత్సమాధానము	510
240-గతశంకాసమాధానమునకు పరిశేషము—జాగ్రత్ప్రపంచము స్వప్నసమానము మిథ్య	515
ఒకజాగ్రత్తయందలి పదార్థము అన్యజాగ్రత్తయం దుండఁగూడదని శంకయు తత్సమాధానమును	517
జాగ్రత్పదార్థములకు కారణకార్యభావము లేదనుటయందు శంక?	519
243-గతశంకకు సమాధానము—స్వప్నమందును కార్యకారణ భావప్రతీతి	521
దృష్టిసృష్టివాదముయొక్క అంగీకారము	522
ప్రశ్న—స్వప్నముపలె స్వల్పకాలస్థాయిసంసారమనిన బహుకాలికబంధము గాఁగూడదు?	525
246-గతప్రశ్నఉత్తరము—అగృధదేవుని స్వప్నప్రతీతి ...	528

విషయము.			పుట.
అగృధదేవుఁడు స్వప్నమందు గురువును సంధించుట	...		532
మిథ్యాచార్యుని మిథ్యాశిష్యునకు మిథ్యాగ్రంథోపదేశమునకు మంగళాచరణము	...	...	532
వస్తునిర్దేశాదిమంగళప్రకారము	...	...	534
వేదాంతశాస్త్రకారుఁడయిన ఆచార్యునకు నమస్కారము	...		535
అగృధదేవునిప్రశ్న—నేనెవ్వఁడను? సంసారమునకు కర్త ఎవ్వఁడు? ముక్తికి హేతువు జ్ఞానమా? కర్మమా? ఉపాసనమా? లేక రెండా? లేక మూఁడా?	...	...	539
252-గత ప్రథమప్రశ్నకుత్తరము—ఆత్మ సంఘాతమునకు సాక్షి			540
ఆత్మ సుఖదుఃఖరహితుఁడు ఒక్కఁడు	...	...	540
సాంఖ్యమతోక్తాత్మమతఖండనము	...	...	541
త్రివిధన్యాయమతఖండనము	...	...	545
ఆబాధితమైనట్టి వేదాంతమతమందు వ్యాపకాత్మ ఒక్కఁడే	...		563
ఆత్మ సద్రూపుఁడు	...	...	566
ఆత్మ చిద్రూపుఁడు	...	...	567
ఆత్మ ఆనందరూపుఁడు	...	...	569
సచ్చిదానందములు పరస్పరభిన్నములుగావు, ఆత్మ బ్రహ్మరూపుఁడు			575
బ్రహ్మరూపుఁడైన ఆత్మ అజన్ముఁడు	...	...	578
ఆత్మ అసంగుఁడు	...	...	581
252-గత ద్వితీయప్రశ్నకుత్తరము—జగత్కర్త ఈశ్వరుఁడు			582
జగత్కర్త ఈశ్వరుఁడు సర్వజ్ఞుఁడు, సర్వశక్తిమంతుఁడు, మఱియు స్వతంత్రుఁడు	...	...	584
ఈశ్వరుఁడు వ్యాపకుఁడు, మఱియు నిత్యుఁడు		...	586
ఈశ్వరునకును, జీవునకును స్వరూపముచేత భేదములేదు		...	588

విషయము.	పుట.
252-గతతృతీయప్రశ్నకుత్తరము—ముక్తికి హేతువు జ్ఞానము	589
కర్మోపాసనలు ముక్తికి హేతువులుగావు	590
కర్మఫలపంచకము	590
ఆక్షేపము—కర్మోపాసనలు జ్ఞానమునకును మోక్షమునకును హేతువు?	595
271-గత ఆక్షేపమునకు సమాధానము—కర్మోపాసనలకును జ్ఞానమునకును పరస్పర విరోధము	598
జ్ఞానమందు కర్మోపాసనాపేక్షలేదు	601
కర్మోపాసనలచేత జ్ఞానరక్షణము గాదు	604
జ్ఞానికి పాపచంచలతయొక్క అభావముపలన కర్మోపాసనలయొక్క అనుపయోగము	605
జ్ఞానిప్రారబ్ధవిలక్షణత, ఉపాసనయందు ఆప్రవృత్తి ...	607
దృఢాపృఢజ్ఞానులకును, ఉత్తమమందజిజ్ఞాసువులకును కర్మోపాసనలం దధికారము లేదు	608
దృఢబోధమునకు కర్మోపాసనలు విరోధులుగావు, మందబోధమునకే విరోధులు	610
ఉక్తార్థము సర్వవేదముయొక్క సారము	614
ఉక్తార్థముయొక్క సంగ్రహము 280—83 ...	615
జ్ఞానసాధనములు	615
జ్ఞానముయొక్క స్వరూపము	617
అన్యప్రకారముగా మోక్షసాధనము జ్ఞానమని కథనము, జ్ఞాన్యజ్ఞాని చిహ్నములు	618
లక్షణాత్రయ నిరూపణము	621
న్యాయమతప్రకారముగ శక్తిలక్షణము—ఈశ్వరేచ్ఛ ...	623
స్వమతప్రకారముగ శక్తిలక్షణము—పదమునందు ఆర్థజ్ఞానసామర్థ్యము	623

విషయము.	పుట.
ప్రశ్న—పదసముదాయముకన్న భిన్నశక్తిలేదు; కనుక ఈశ్వరేచ్ఛయే శక్తిగా కనఁబడుచున్నది?	626
287-గత ప్రశ్నకు త్తరము—అగ్న్యాదులందు దాహశక్తి ప్రతిపాదనము	626
న్యాయమతశక్తి ఖండనము	628
వ్యాకరణమతశక్తిలక్షణము—పదమునందు అర్థజ్ఞానయోగ్యత.	629
వ్యాకరణోక్తశక్తియొక్క ఖండనము	630
భట్టమతరీతిగా శక్తిలక్షణము పదమునకు అర్థముతో భేదాభేద తాదాత్మ్యము	632
భట్టమతశక్తిఖండనము	638
శక్యముయొక్క లక్షణము	646
లక్ష్యార్థముయొక్కయు, లక్షణయొక్కయు స్వరూపము ...	646
లక్షణాత్రయవిచారము	647
తత్త్వమసిమహావాక్యమునందు లక్షణ, తత్పదవాచ్యార్థము ...	653
త్వంపదమునకు వాచ్యార్థము	654
వాచ్యార్థమందు విరోధము, మఱియును లక్షణాపేక్ష ...	654
మహావాక్యమునందు జహత్యసంభవము	657
మహావాక్యమునందు అజహత్యసంభవము	657
మహావాక్యమునందు భాగత్యాగలక్షణాంగీకారము ...	658
జీవేశ్వరులస్వరూపము అనేకవిధము ...	658
ఆభాసమునకును, ప్రతిబింబమునకును భేదము ...	660
అన్యమహావాక్యములందు భాగత్యాగలక్షణాప్రదర్శనము ...	666
ప్రశ్న—రెండుపదములందు లక్షణయంగీకరించుట నిష్ఫలమగును?	668
306-గత ప్రశ్నకు త్తరము—రెండుపదములందు లక్షణ సఫలము	669

విషయము.			పుట.
ఈశవాచకపదమునందు లక్షణాంగీకారము, మఱియు దానికి ఉత్తరము			671
జీవవాచకపదమునందు లక్షణాంగీకారము, దీనికుత్తరము		...	672
రెండుపదములందు లక్షణ, మఱియు ఓత్రప్రోత్తభావము		...	673
ప్రశ్న—సార్థగ్రంథాధ్యయనముచేసినను, ఈవనము దుఃఖహేతువుగా కనఁబడుచున్నది		... ...	676
311-గత ప్రశ్నకుత్తరము—వనవాశమునకు హేతువు మహావాక్యవిచారము, అగృధదేవుని స్వప్నసమాప్తి		...	676
మిథ్యావేదగురువులచే మిథ్యాజగత్తుయొక్క పరిహారము		...	677

సప్తమతరంగము.

జ్ఞానికి వ్యవహారమందు నియమములేదు		...	679
జ్ఞానికి సమాధియందే ప్రవృత్తి యుండవలెనని ఆక్షేపము 315—330			680
సమాధియొక్క అష్టాంగము	...	...	688
యమనియమప్రకారములు	...	...	701
ఆసనప్రకారములు	...	...	701
ప్రాణాయామము	...	...	702
ప్రత్యాహారము, ధారణ, ధ్యానము	...	...	703
సమాధినిరూపణము	...	...	703
సుషుప్తికి నిర్వికల్పసమాధికి భేదము	...	...	705
నిర్వికల్పసమాధిభేదములు	...	...	706
అద్వైతావస్థానసమాధికి, సుషుప్తికి భేదము	...	...	707
నిర్వికల్పసమాధియొక్క నాలుగువిఘ్నములు	...	...	707
లయవిఘ్ననిరూపణము	...	...	708

విషయము.			పుట.
విక్షేపవిఘ్ననిరూపణము	...	...	709
కషాయవిఘ్ననిరూపణము	...	...	709
రసాస్వాదవిఘ్ననిరూపణము	...	...	714
జ్ఞానికి బాహ్యప్రవృత్తిసంభవాక్షేపము, మఱియు దానియొక్క సమాధానము	...	...	716
315—330-గతాక్షేపమునకు సమాధానము—జ్ఞాని నిరంకుశుఁడు, ప్రారబ్ధముచేత వ్యవహారము 331—334	...		716
జ్ఞానికి విదేహమోక్షత్యాగమందు, లేక పరుఁగోకేచ్ఛయందు శంకాసమాధానము	...	...	722
జ్ఞానికి మందప్రారబ్ధముచే జీవన్ముక్తిసుఖవిరోధియయిన ప్రవృత్తి			724
జ్ఞానికి వ్యవహారముయొక్క అనియమము	...	...	733
తత్త్వదృష్టియొక్క దేశాద్యపేక్షారహితమైనట్టి దేహపాతము			735
ఉపాసకునకు దేశకాలాద్యపేక్ష	...	...	736
అదృష్టదృష్టియొక్క దేశకాలాద్యపేక్షసహితదేహపాతము	...		736
తర్కదృష్టియొక్క నిశ్చయము—విద్యాప్రస్థానములైన సర్వశాస్త్రములు బ్రహ్మజ్ఞానహేతువులు	...	...	737
విద్యయొక్క అష్టాదశప్రస్థానములు	...	...	738
నాలుగువేదములకు బ్రహ్మజ్ఞానమందు తాత్పర్యము		...	740
నాలుగుపవేదములకు బ్రహ్మజ్ఞానమందు తాత్పర్యము		...	742
చతుర్దశవేదషడంగములయొక్క ప్రయోజనము		...	744
అష్టాదశపురాణములు, ఉపపురాణములు	...	...	746
న్యాయవైశేషికసూత్రములఫలము	...	...	747
మీమాంసాసంకర్షణకాండములఫలము	...	...	748

విషయము.	పుట.
స్మృత్యాదిగ్రంథములకు కర్తలు, మఱియు ప్రయోజనము ...	751
సాంఖ్యశాస్త్రముయొక్క ఫలము	752
యోగశాస్త్రముయొక్క ఫలము, మఱియు శారీరకముతో అవిరోధము	752
పాంచరాత్రపాశుపతతంత్రములఫలము	753
వామమార్గము	754
నాస్తికమతము	756
సాహిత్యాదికములయొక్క తాత్పర్యపూర్వకమైన తర్కదృష్టిసారగ్రాహి నిశ్చయము	758
తర్కదృష్టికి అన్యవిద్వాంసులతో మేలనము	760
జ్ఞానికి ఇచ్ఛాసంభవముయొక్కయు, సంభవముయొక్కయు అభిప్రాయము	760
శుభసంతతిరాజప్రసంగము	762
రాజుయొక్క ప్రశ్న?	763
విష్ణూపాసకులయుత్తరము	763
శైవపండితుని యుత్తరము	765
గణపత్యుపాసకునియుత్తరము	769
శక్త్యుపాసకునియుత్తరము	771
సూర్యోపాసకునియుత్తరము	774
ఉక్తపంచమతములయొక్కఅనువాదపూర్వకమైన స్మార్తమతము.	776
షట్శాస్త్రములయొక్క పరస్పరవిరుద్ధత	777
రాజుయొక్క సంశయాభివృద్ధి, మఱియు దీనత ...	778
తర్కదృష్టికి రాజుతో మేలనము	786
పురాణమున అన్యనిందకు తాత్పర్యము స్తుత్యస్తుతియందు ...	788

విషయము.	పుట.
పంచదేవతోపాసకులకు సమానఫలప్రాప్తి	789
ఒకపరమాత్మయందు నానానామరూపములు సంభవించును ...	791
సకలపురాణములతాత్పర్యము కారణబ్రహ్మమందుపాదేయత, కార్య బ్రహ్మమందు హేయత	792
మూర్తిప్రతిపాదనమున కల్పిప్రాయము	793
ఉత్తరమీమాంసయొక్క ప్రమాణత, ఆట్లు ఇతరములయొక్క అప్రమాణత	796
ఇతరశాస్త్రములపరిత్యాగమునందు దృష్టాంతము, మఱియు హేతువు	798
అంధగోలాంగూలన్యాయమున కర్థము	799
రాజునకు బ్రహ్మలోకప్రాప్తి	800
పరమాత్మతో అభేదరూపమైన తర్కదృష్టియొక్క విదేహముక్తి.	801
ఈభాష్యగ్రంథముయొక్క రచనాప్రయోజనము ...	804
మంగళాచరణపూర్వకముగా గ్రంథసమాప్తి	805

ఓమ్

శ్రీవిచారసాగరము

ప్రథమతరంగము.

అనుబంధసామాన్యనిరూపణము.

1 వస్తు[1] నిర్దేశరూపమంగళము.[2]

హిందుస్థాని దోహా[3]

జోసుఖనిత్యప్రకాశవిభునామరూపఆధార
మతినలఖై జిహిఁమతిలఖై సోమైశుద్ధఅపార 1
అబ్ధిఅపారస్వరూపమమలహరీవిష్ణుమహేశ
విధిరవిచందావరుణయమశక్తిధనేశగనేశ 2
జాకృపాళుసర్వజ్ఞకోంహియథారతమునిథ్యాన
తాకాహోతఉపాధితైంమోమైమిథ్యాభాన 3

---

1 నిర్గుణబ్రహ్మరూపమయిన పదార్థము. 2 విఘ్నధ్వంసమునకు అనుకూలమయిన వ్యాపారము. 3 ఇది హిందుస్థాని కవిత మూలగ్రంథముయొక్క ఆరంభమందే యున్నది. గొప్పసాధువొక్క వచనముండుటవలన ఇచ్చట మంగళాచరణారంభమునందు వ్రాయుచున్నాను. ఈకవితయొక్క అర్థము మంగళాచరణమునందు సవిస్తరముగనున్నది. సకలగ్రంథమునందును దీనియొక్క అర్థమే ప్రసరించుచున్నది. కావున ఇది యీస్థానంబునందు వ్రాయుట

హ్వాయిజిహిజానై బినజగత మనహుజేపరిసావ
నసై భుజగజగజహింలసైసోహం ఆవేఆప 4
బోధచాహిజాకోంసుకృతభజతరామనిష్కామ
సోమెరోసైఆతమాకాకూంకరూంప్రనాము 5

మంగళాచరణమున కారంభమందు గ్రంథకర్త "సోహమ్" అనుచున్నాఁడు. సోహమ్మనుటచే మహావాక్యముయొక్క అర్థ రూపమును, ప్రత్యక్కును[1] అభిన్నమును అగు పరబ్రహ్మమే తన స్వరూపమని యభిప్రాయమును జూపుచున్నాఁడు. ఇపుడు ఆపర బ్రహ్మమునకు భిన్న భిన్నములయిన విశేషణంబులను వర్ణించు చున్నాఁడు.

ఆబ్రహ్మమేలాగున నున్నది? అది సుఖము[2] నిత్యము[3]; అది నిత్యము ప్రకాశము[4], అది ప్రకాశము వ్యాపకము; అది వ్యాపకము నామరూపాధారము[5], అది నామరూపాధారము స్వయంప్రకాశము; అది స్వయంప్రకాశము శుద్ధము[6]; అది శుద్ధము అపారము.[7]

అయుక్తము కాదు. హిందూస్థానిమాట ఎఱిఁగినవాఁడుగాని ఎఱుఁగనివాఁడు గాని శ్రద్ధావంతుఁడైనపురుషుఁడు ఈసాధుపచనంబును చదువుచున్నాఁడు. 1 అంతర్ముఖవృత్తియొక్క విషయమయిన యేచైతన్యబ్రహ్మము గలదో, దానిని ప్రత్యక్కు, ప్రత్యగాత్మ, అంతరాత్మ అనుచున్నాఁడు. 2 ఆనందము, పరమప్రేమముయొక్క విషయమయినయాత్మ. 3 సత్యస్వరూపము, త్రికాలాబాధ్యము. 4 చిద్రూపము, చైతన్యస్వరూపము, జ్ఞానస్వరూపము. 5 అధిష్ఠానము, ఆధారము, వివర్తోపాదానకారణము. 6 అవిద్యాది దోషరహితము. 7 దేశకాలవస్తువులచేత పారము [అంతము] లేనటువంటిది అపారమని చెప్పఁబడును. ఈయంతము దేశకాలవస్తుభేదముచేత త్రివిధము——

ఏది సర్వస్థలములందు వ్యాపింపక ఏకస్థలమందు మాత్రముండునో, దానికి దేశముచేత అంతము గలదు. ఎట్లనఁగా—ఘటము. బ్రహ్మమో, ఘటముపలె ఏకస్థలమందు మాత్రముండుటగాక సర్వత్ర వ్యాపించి యుండుట వలన బ్రహ్మాంబునకు దేశముచేత అంతములేదు. లేక సర్వదేశము బ్రహ్మాంబునందు మాయచేత కల్పితమగుటవలనను, బ్రహ్మము దానియొక్క యధిష్ఠాన మగుటవలనను బ్రహ్మాంబునకు దేశముచేత అంతములేదు.

దేనికి జన్మముకన్న పూర్వమునందు, నాశముకన్న ఉత్తరమునందు అభావమున్నదో, దానికి కాలముచేత నంతము గలదు. ఎట్లనఁగా—ఘటము. బ్రహ్మమో, ఘటముపలె యుత్పత్తినాశపరతము గాకపోవుటవలన సత్యము; దానికి కాలముచేత నంతము లేదు. లేక సర్వకాలము బ్రహ్మాంబునందు కల్పిత మగుటవలనను, బ్రహ్మము దానియొక్క యధిష్ఠానమగుటవలనను బ్రహ్మాంబునకు కాలముచేత అంతము లేదు.

ఏది దేనితో వేఱుపడుటవలనను, విలక్షణతవలనను భేదముపడు చున్నదో, దానివలన దానికి అంతము కలదు. ఎట్లనఁగా—ఘటమునకు పటముతో భేదము గలదు; అందువలన ఘటమునకు పటముచే అంతము గలదు. బ్రహ్మమో, ఘటపటాదికముపలె నానాప్రకారము కాదు; ఒకటిగ నున్నది; అందువలన బ్రహ్మాంబునకు వస్తువుచేత నంతము గాదు. [రెండు, లేక అనేక వస్తువులందు వేఱుపడుట సంభవించుచున్నది; ఒకేవస్తువునందు సంభవింపదు.] లేక బ్రహ్మమునందు ఘటపటాది సకలవస్తువులు, వానియొక్క భేదములు అన్నియు కల్పితముగ నుండుటవలనను, బ్రహ్మము వానికి అధిష్ఠానమగుట వలనను బ్రహ్మమునకు వస్తువుచేత అంతము లేదు.

మృత్తికయందు కల్పితమైనఘటము తనయధిష్ఠానమైన మృత్తికకు దేశముచేతగాని కాలముచేతగాని లేక వస్తువుచేతగాని యే ప్రకారముచేతను ఎప్పటికిని అంతముచేయంటకు సమర్థము కాదు. ఈస్థానమునందు అత్యంత

భ్రాంతిష్టుఁడైన మూఢునకు కల్పితపదార్థము అధిష్ఠానమునకు అంతము చేయు నట్లు కనఁబడుచున్నది. ఒకమూఢుఁ డనుచున్నాఁడు—రజ్జుస్థానమునందు సర్పము పుట్టి రజ్జువు చనిపోవుచున్నది. మరల రజ్జువు పుట్టి సర్పము చనిపోవు చున్నది. వాని నడుగఁబడెను—అయ్యా ! నీవు చెప్పినప్రకారముగ రజ్జువు చనిపోయి సర్పముపుట్టుచున్నది; మఱియును మొదటిసారిపుట్టిన సర్పముచనిపోయి వెనుక రజ్జువు పుట్టుచున్నది. ఆరజ్జువు మరల అనఁగా రెండవసారి సర్పముపుట్టి చనిపోవుచున్న దా యేమి? అయ్యా! నీవుచెప్పినప్రకారముగా రజ్జువు నిజముగా చనిపోయినపక్షంబునందు ఎపుడు దీపము తెచ్చి రజ్జువు స్పష్టముగా చూచు చున్నాఁడో, అపుడు ఆరజ్జువు మరల ఎందుకు చనిపోలేదు? ఒకసారి స్పష్టముగ రజ్జుజ్ఞానమయినవెనుక సర్పము ఎందుకు పుట్టదు ? సాగాంశము—కల్పిత పదార్థముచేత అధిష్ఠానమునకు అంతము ఘటిల్లదు; ఇది నియమము. భ్రాంతి బలమువలన ఎపుడు కల్పితపదార్థము కనఁబడుచున్నదో, అపుడు ఆపదార్థముచే అధిష్ఠానము మూయఁబడుచున్నది. ఆప్రసంగమునందు బుద్ధిహీనునకు అధిష్ఠా నముయొక్క అంతమయినటుల కనఁబడుచున్నది; గాని నిజముగా కల్పిత పదార్థముచేత అధిష్ఠానమునకు అంతము ఘటిల్లదు. ఆప్రకారముగ బ్రహ్మ రూపాధిష్ఠానమునందు కల్పితమైన దేశకాలఘటపటాది సకలపదార్థములందు ఏదొకపదార్థము అధిష్ఠానమయినబ్రహ్మమును మూయఁచున్నది; గాని అంతము చేయదు. వెక్కులేల బ్రహ్మంబునందు కల్పితమయిన దేశకాలఘటపటాది పదార్థములు, ఫిరంగి, తుపాకి, కత్తి, పెద్దపెద్దసేనాపతులు ఇవన్నియుచేరి ప్రచండయుద్ధముచేసికూడ పరబ్రహ్మమునకు అంతముచేయుటకు సమర్థములు కావు.

ఈరీతిగా బ్రహ్మము దేశకాలవస్తువులందు దేనిచేతను అణచఁబడ కుండుటవలన దానిని అనంతము అపారము వ్యాపకము లేక భూమ యందురు.

బ్రహ్మలక్షణంబులందుండు స్వయంప్రకాశశబ్దముయొక్క విశదార్థ[1] వర్ణనము.

ఆబ్రహ్మమును స్వయంప్రకాశమనుట యేరీతిగా సిద్ధించుచున్నది? బుద్ధి యాబ్రహ్మమును ప్రకాశింపఁజేయునేరదు; కాని ఆబ్రహ్మము బుద్ధిని ప్రకాశింపఁజేయును. ["యన్మనసా నమనుతే యేనాహుర్మనో మతం" ఈశ్రుతియొక్క యర్థము.]

ఇచ్చట నింకొక్కపక్షము గలదు—శబ్దముయొక్క శక్తి వృత్తి[2]వలన మతి ఆబ్రహ్మము నెఱుఁగఁజాలదు; లక్షణా వృత్తివలననే యెఱుఁగఁజాలును. [అందువలననే బ్రహ్మము అనిర్వాచ్యమని[3] శ్రుతియందు ప్రసిద్ధము.]

---

1 స్పష్టార్థమును. 2 శబ్దమునకు అర్థముతో సంబంధము ఏది గలదో, దానిని వృత్తి యనుచున్నాఁడు. ఆవృత్తి శక్తియనియుఁ, లక్షణయనియుఁ ద్వివిధము. ఈసంగతి ముందు ఆఖవతరంగమునందు సవిస్తరముగ చెప్పఁబడును.

3 పదముయొక్కఅర్థము శక్తివృత్తివలన చేయఁబడినపుడు ఆపదము నకు వాచకమని, అర్థమునకు వాచ్యమని పేరు. బ్రహ్మపదముగాని లేక సత్తు చిత్తు ఆనందము విభువు మొదలగు బ్రహ్మపదమునకు పర్యాయపదములందు ఏదొకపదముగాని దానియొక్క యర్థము శక్తివృత్తివలన ఘటిల్లదు; లక్షణా వృత్తివలననే ఘటిల్లును. అందువలన బ్రహ్మమునకు అనిర్వాచ్య మందురు.

కొందఱు అనిర్వాచ్యపదమునకు అనిర్వచనీయమని యర్థము చేయుచున్నారు. గాని ఈయర్థముచేతఁ గూడ ఉక్తార్థమునకు విరోధములేదు. ఏలాగున ననఁగా—సత్తుకన్న విలక్షణ పదార్థమును వ్యవహారమునందు అసత్తు అనుచున్నారు. అసత్తుకన్న విలక్షణ పదార్థమును సత్తనుచున్నారు. సదసద్విలక్షణమగు తృతీయపదార్థము వ్యవహారమునందు అప్రసిద్ధము. ఇట్టి పండిత జనులకేగోచరమయిన తృతీయపదార్థము రజ్జుసర్పాదిక ముండుటవలన దానికి

ఇచ్చట మఱియొక పక్షము గలదు—మలినమతి[1] ఆబ్రహ్మము నెఱుఁగఁజాలదు; శుద్ధమతియే యెఱుఁగఁజాలును. శుద్ధమత[2] యును ఫలవ్యాప్తి[3] వలన నా బ్రహ్మము నెఱుఁగఁజాలదు; వృత్తివ్యాప్తి[4] వలననే యెఱుఁగఁజాలును. వృత్తివ్యాప్తివలన ననిసను ఎట్లు పాత్రముచేత ప్రచ్ఛన్న[5] మయిన వజ్రమణి అంధకారమునందుండి యాపాత్రమును దండముచేత భంగించినపుడు దీపములేకుండినను ఆమణి తన ప్రకాశముచేత తాను ప్రకాశితమగునో, అట్లు బ్రహ్మంబును విషయముచేయఁదగిన శమాదిసాధనసంపన్నమయిన యంతఃకరణముయొక్క "అహం బ్రహ్మాస్మి" అనునీవృత్తివలన బ్రహ్మాకారరూపమైన యజ్ఞానముయొక్క నివృత్తి చేయఁబడినపుడు ఆ బ్రహ్మము అన్యప్రకాశముయొక్క అపేక్ష లేనిదై [ఆవరణభంగ

ఆనిర్వచనీయమని [చెప్పుటకు ఆశక్యమని] పేరు పెట్టుచున్నారు. ఆలాగు పదమునకు శక్తివృత్తివలన నయినయర్థమే ముఖ్యార్థము; ఆయర్థమే వ్యవహారమునందు బహుప్రసిద్ధముగనున్నది. లక్షణావృత్తిచేత ఆర్థమయిననో, ఒకానొకపుడు విశేషప్రసంగానుసార మగుచున్నది. కావున శక్తివృత్తిచేత అశక్యమయినట్టి లక్షణావృత్తివలననే యగునట్టి యర్థముగూడ ఆప్రసిద్ధమగుటవలన అనిర్వచనీయముగనున్నది. గనుక అనిర్వాచ్య, అనిర్వచనీయ యీరెండుశబ్దముల యొక్క యర్థములందు పరస్పర నిరోధము లేదు; రెంటియందను అభిప్రాయమొక్కటే.

1 మలవిక్షేపదోషసహితమయిన బుద్ధి. 2 మలవిక్షేపదోషరహితమయి జ్ఞానసాధనసహితమయిన బుద్ధి. 3 చిదాభాసునిద్వారమున ఎఱుఁగుటను ఫలవ్యాప్తి యందురు. 4 కేవలవృత్తిద్వారమున ఎఱుఁగుటను వృత్తివ్యాప్తి యందురు. 5 ఆచ్ఛాదితము.

ప్రసంగమునందు అహం బ్రహ్మాస్మివృత్తియందు ప్రకాశరూప మైన చిదాభాసము విద్యమానముగ నుండినను దానియొక్క సాహాయ్యమును గ్రహింపకయే] తన ప్రకాశముచే తాను ప్రకాశితముగ నున్నది. దానిని "వృత్తిప్రకాశింపఁజేసినది" అని వ్యవహరింతురు. దానినే వృత్తివ్యాప్తియందురు. అందువలన రజ్జుసర్పసుఖదుఃఖాది జ్ఞానప్రసంగమునందు ఆజ్ఞేయపదార్థముల కన్న వేఱొక్క తత్ప్రకాశకమగు వృత్తిజ్ఞానమును ఉండును. [ఆప్రసంగమునందు అంతఃకరణముయొక్క లేక అవిద్యయొక్క జ్ఞేయాకారమనియు జ్ఞానాకారమనియు ద్వివిధ పరిణామ మగు చున్నది. ఆపరిణామరూప వృత్తిజ్ఞానమును ఆపదార్థములతోడనే వర్తించుచున్నది.] ఆవృత్తిజ్ఞానముచేత కల్పితమైన జడమైన ఉక్త పదార్థమూ యొక్క ప్రకాశమగుచున్నది. అట్లు బ్రహ్మము కల్పితపదార్థమును కాదు; జడపదార్థమును కాదు. త్రికాలా బాధ్యసద్రూపమై స్వయంప్రకాశముగ నున్నది. దానికి వృత్తి ద్వారమున ప్రకాశించుట ఆవశ్యకతయు లేదు. వృత్తిప్రకాశింపఁజేయుటకు సమర్థమును కాదు. [ఎట్లు దీపము అన్యవస్తువును ప్రకాశింపఁజేయునో, లేక ఎట్లు అంతఃకరణముయొక్క ప్రమాణవృత్తి ఘటపటాదిపదార్థములను ప్రకాశింపఁజేయునో, లేక ఎట్లు అంతఃకరణముయొక్క సాక్షిభాస్యవృత్తి సుఖదుఃఖాదులను ప్రకాశింపఁజేయునో, లేక ఎట్లు అవిద్యావృత్తి రజ్జుసర్పాదులను ప్రకాశింపఁజేయునో, అట్లు వృత్తి బ్రహ్మమును ప్రకాశింపఁజేయుటకు సమర్థముకాదు] ఉక్తవృత్తివలన దండము చేత పాత్రభంగమువలె బ్రహ్మమునకు ఆవరణభంగమాత్రమగు చున్నది. దానికే వృత్తివ్యాప్తియని పేరు పెట్టఁబడినది. ఎట్లు

తనసేవకుఁడైన వంటవానికి యజమానుఁడు వినోదముగ "అన్న దాత" అనుచున్నాఁడో, అట్లు సర్వజ్ఞజనులచేత బ్రహ్మజ్ఞానము వృత్తివ్యాప్తివలన నని చెప్పఁబడియున్న ది. లేక బ్రహ్మజ్ఞానము ఫలవ్యాప్తివలన ఘటిల్లదు; అందువలన వృత్తివ్యాప్తివలననని చెప్పఁబడియున్న ది. నిజముగా రజ్జుసర్పసుఖదుఃఖవిషయక వృత్తి వ్యాప్తివలె బ్రహ్మవిషయక వృత్తివ్యాప్తి లేదు. ఉక్తప్రకారముగ బ్రహ్మజ్ఞానము వృత్తివ్యాప్తివలన నని ఎఱుఁగవలెను; గాని ఇచ్చట వృత్తివ్యాప్తిపదమునకు వేఱొక్క యర్థము ఘటిల్లదు.

ఎందువలన బ్రహ్మము తనప్రకాశవిషయంబునందు బుద్ధ్యాదీతర ప్రకాశాపేక్షారహితమై సర్వప్రకాశకమో, అందువలన బ్రహ్మము స్వయంప్రకాశమని సిద్ధించుచున్న ది.

పైనఁజెప్పఁబడిన బ్రహ్మలక్షణంబులకు పదకృతిని [చెప్పఁబడిన వాక్యముయొక్క అర్థముఁజేయునపుడు ఇది యోగ్యమా లేక అయోగ్యమా ఏరీతిగాఁ జెప్పుటవలన యోగ్యమగును. ఏరీతిగాఁ జెప్పుటవలన అయోగ్యమగును. ఇట్టి విచారరూపమయిన పరీక్ష ఏచిగలదో, దానిని] చెప్పుచున్నాఁడు—

సుఖము నిత్యము—ఆబ్రహ్మము "సుఖము" మాత్ర మేయని చెప్పినట్టయిన విషయసుఖమునందును, న్యాయమతమున నంగీకృతమైన ఆత్మనిష్ఠానందగుణమునందును బ్రహ్మలక్షణము నకు నతివ్యాప్తి యగును. తన్నివారణార్థము ఇచ్చట బ్రహ్మలక్షణమునందు సుఖముతోడ నిత్యమని చెప్పఁబడెను. విషయానందము అనిత్యము. మఱియు నైయాయికులును తమచేనంగీకృతమైన ఆత్మయొక్క ఆనందగుణమును అనిత్యమందురు. ఇచ్చ

టనో బ్రహ్మము "సుఖము నిత్యము" అని లక్షణద్వయముచేర్చి చెప్పఁబడియున్నది. అందువలన ఆరెంటియందును [విషయ సుఖమునందును ఆనందగుణమునందును] బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి[1] కాఁజాలదు.

---

1 వాక్యమునందు ఏవస్తువునకు ఏలక్షణము చెప్పఁబడినదో, ఆవస్తువు నందు ఆలక్షణము వర్తించి అన్యవస్తువునందుఁ గూడ ఆలక్షణముయొక్క యునికి అతివ్యాప్తి అనుచున్నారు. ఎట్లనఁగా ఒకఁడు అనుచున్నాఁడు—చక్కెర మధురముగ నున్నది. ఇప్పుడు చూడుము—ఎట్లు చక్కెర మధుర ముగ నున్నదో, అట్లు ద్రాక్షయును, ఖర్జూరమును, ఆమ్రఫలమును మధురముగ నున్నవి. ఈస్థానమునందు చక్కెరయొక్క ఏమాధుర్యలక్షణము గలదో, ఆలక్షణము ద్రాక్షాదులందుఁగూడ వర్తించుచున్నది. అందువలన చక్కెరను కేవల మధురమనుటయందు అతివ్యాప్తిదోషము కలుగును.

అనవస్థావ్యాఘాతాద్యనేకదోషములు శాస్త్రమునందు చెప్పఁబడి యున్నవి. అట్లు అతివ్యాప్తిదోషమును సశాస్త్రముగ నున్నది. ఏభాషణము నందు సశాస్త్రదోషము వచ్చుచున్నదో, ఆభాషణము బాధిత మగుచున్నది. గనుక పండితజనులు దోషమునుభయపడి నిర్దోషభాషణ విషయంబునందు సావధానముగ నున్నారు.

బ్రహ్మమునకు లక్షణము బ్రహ్మంబునందే నివసించుచున్నది. ఎక్కడను పోలేదు; ఎక్కడనురాలేదు. కావున మీఁద మూలగ్రంథంబునందు బ్రహ్మ లక్షణమునకు అతివ్యాప్తి యేది చెప్పఁబడినదో, ఆయతివ్యాప్తి బ్రహ్మలక్షణం బునకు లేదు. ఆదోషము బ్రహ్మలక్షణమునుండి యేశబ్దప్రయోగమున్నదో ఆశబ్దప్రయోగమునకే యని యెఱుఁగవలయును.

ఈదోషమువలన ఏదొక్క పాపము కలుగదు; ఏదొక్క పురుషార్థ హానియును లేదు; అయినను ముముక్షుజనులు శబ్దశబ్దార్థముయొక్క ఉత్తమ విచారముచేసి పరోక్షజ్ఞానము సంపాదింపవలయును; ఇదే అతివ్యాప్తి దోష మనుటయందభిప్రాయము.

నిత్యము ప్రకాశము—ఆబ్రహ్మము "నిత్యము" మాత్రమే యని చెప్పినట్టయిన న్యాయమతమున ఆకాశకాలాదులును, సాంఖ్యమతమున ప్రధానమును నిత్యములని యంగీకరింపఁబడినవి; వానియందు బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి యగును; తత్పరిహారార్థము ఇచ్చట బ్రహ్మలక్షణమునందు నిత్యముతోడ ప్రకాశమని చెప్పఁబడెను. న్యాయసాంఖ్యవాదులు ఆకాశాదులను, ప్రధానమును నిత్యములందురు; కాని అవి ప్రకాశరూపములని యంగీకరింపరు. మఱేమనఁగా—వానిని జడములందురు. ఇచ్చటనో, బ్రహ్మము "నిత్యము ప్రకాశము" అని రెండులక్షణములుచేర్చి చెప్పఁబడియున్నది అందువలన వానియందు [ఆకాశకాలాదులందు, ప్రధానమునందు] బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి కాఁజాలదు.

ప్రకాశము వ్యాపకము—ఆబ్రహ్మము "ప్రకాశము" మాత్రమేయని చెప్పినట్టయిన ప్రకాశములగు సూర్యదీపాదులందును, న్యాయమతమున నంగీకరింపఁబడిన ఆత్మనిష్ఠజ్ఞానగుణమునందును, క్షణికవిజ్ఞానమతమున ఆత్మ విజ్ఞానరూపుఁడనుటయందును బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి యగును. తన్నివారణార్థము ఇచ్చట బ్రహ్మలక్షణమునందు ప్రకాశముతోడ వ్యాపకమని చెప్పఁబడెను. సూర్యదీపాదులు ప్రకాశములుగనుండినను అవి వ్యాపకములు గావు. నైయాయికులు తమచేత నంగీకృతమైన ఆత్మయొక్క జ్ఞానగుణమును, అట్లు విజ్ఞానవాదులుగూడ తమచేనంగీకృతమగు క్షణికవిజ్ఞానరూపాత్మను వ్యాపకుఁ[1] డని చెప్పరు. మఱేమనఁగా—

---

1 దేశకాలవస్తువులచేత అంతము రహితమయినది వ్యాపకము. ఈ సంగతి పూర్వము అపారలక్షణముయొక్క వ్యాఖ్యానమునందు చెప్పియున్నాను.

పరిచ్ఛిన్నుఁ[1] డందురు. ఇచ్చటనో, బ్రహ్మము "ప్రకాశము వ్యాపకము" అని లక్షణద్వయముచేర్చి చెప్పఁబడియున్నది. అందువలన వానియందు [పైనఁజెప్పిన అతివ్యాప్తిస్థలములందు] బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి కాఁజాలదు.

వ్యాపకమునామరూపాధారము—ఆబ్రహ్మము "వ్యాపకము" మాత్రమేయని చెప్పినయెడల న్యాయమతమున ఆకాశకాలాదులను వ్యాపకములని వాడుటయందును, న్యాయప్రాభాకరసాంఖ్యమతములందు ఆత్మను వ్యాపకుఁడని వాడుటయందును, సాంఖ్యమతమునందు ప్రకృతిని వ్యాపకమని వాడుటయందును బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి యగును. తన్నివారణార్థము ఇచ్చట బ్రహ్మలక్షణమునందు వ్యాపకముతోడ నామరూపాధారమని చెప్పఁబడెను. న్యాయమతప్రకారముగ ఆకాశాదులు వ్యాపక[2]ములుగ నుండినను అవి నామరూపాధారములు గావు. మఱియు నైయాయికప్రభృతులమూవురియొక్కమతప్రకారముగ ఆత్మ వ్యాపకుఁడయినను వాఁడు నామరూపాధారుఁడు గాఁడు. అట్లు సాంఖ్యమతప్రకారముగ ప్రకృతి వ్యాపకముగనుండినను అది నామరూపాధారము గాదు. ఇచ్చటనో, బ్రహ్మము "వ్యాపకము నామరూపాధారము" అని రెండులక్షణములుచేర్చి చెప్పఁబడియున్నది. అందువలన వానియందు [పైనఁజెప్పిన అతివ్యాప్తిచోటులందు] బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి కాఁజాలదు.

---

1 దేశకాలవస్తువులందు దేనిచేతను అంతవంతమయినట్టి. 2 ఆకాశాదికమయొక్క వ్యాపకతను ఆపేక్షికవ్యాపకత అనుచున్నారు. ఈసంగతి ముందు చతుర్థతరంగమునందు చెప్పఁబడును.

నామరూపాధారము స్వయంప్రకాశము—ఆబ్రహ్మము "నామరూపాధారము" మాత్రమేయని చెప్పినయెడల ప్రాతిభాసికమగు[1] సర్పాదులకు నామరూపాధారమైన రజ్జ్వాదులందు బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి యగును. తన్నివారణార్థము ఇచ్చట బ్రహ్మలక్షణంబునందు నామరూపాధారము తోడ స్వయంప్రకాశ[2] మని చెప్పఁబడెను. రజ్జ్వాదులు అధిష్ఠానములగుటవలన సర్పాదుల నామరూపములకు ఆధారములుగాని అవి స్వయంప్రకాశములు గావు. ఇచ్చటనో, బ్రహ్మము "నామరూపాధారము స్వయంప్రకాశము" అని లక్షణద్వయము చేర్చి చెప్పబడియున్నది. అందువలన వానియందు [రజ్జ్వాదులందు] బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి కాఁజాలదు.

వేదాంతమతమునకో, కల్పితమగు సర్పాదికమునకు నామరూపాధారము రజ్జ్వాదికోఽహితచైతన్యమే యంగీకరింపఁబడును; కాని రజ్జ్వాదికము గాదు. కాఁబట్టి నామరూపాధారము అను నీయొక్కవిశేషణముచేతనే యేమతమందేని, యేపదార్థమందేని బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి కాఁజాలదు. ఇచ్చట రెండవవిశేషణము అనావశ్యకము. ఇట్లుండఁగా నిచ్చట రజ్జ్వాదికమునకు నామరూపాధారమని చెప్పి స్వయంప్రకాశమను నీద్వితీయవిశేషణము ద్వారమున అతివ్యాప్తి పరిహరింపఁబడినది

---

1 ప్రతీతికాలంబునందు మాత్రమే ఉండు పదార్థము ప్రాతిభాసికము. ఉదాహరణము—రజ్జుసర్పాదికము. 2 ఎవ్వని ప్రకాశింపఁజేయుటయందు వేఱెవ్వఁడును సమర్థుఁడు గాఁడో, మఱియు సర్వప్రకాశకుఁడు ఎవ్వఁడో, వాఁడు స్వయంప్రకాశకుఁడు. ఈసంగతి పూర్వము చెప్పఁబడియున్నది.

స్థూలదృష్టివలననే చేయఁబడియున్నది; [వేదాంతశాస్త్రసంస్కార రహితులగు బహిర్ముఖపురుషులు స్రాతిభాసికమగు సర్పాదికము నకు అధిష్ఠానము రజ్జ్వాదికమని భావింతురు. వారియొక్క దృష్టి వలన నిచ్చట రజ్జ్వాదికమును అధిష్ఠానమని చెప్పి స్వయం ప్రకాశమని రెండవవిశేషణముచే అతివ్యాప్తి పరిహరింపఁబడి నది;] అని యెఱుఁగవలెను.

స్వయంప్రకాశము శుద్ధము—ఆబ్రహ్మము "స్వయం ప్రకాశము" మాత్రమేయని చెప్పినట్టయిన ఒకానొక యుపాసకమత[1]మున బ్రహ్మము స్వయంప్రకాశమని యంగీకరించుట

---

1 ఉపాసకుని యడుగవలెను—అయ్యా! మీరు అవిద్యాదిమలసహిత బ్రహ్మముయొక్క ధ్యానము చేయుచున్నారా? అప్పుడే కొట్టుటకు వచ్చు చున్నాఁడు. ఎందుకనఁగా వానికి అవిద్యాదిమలసహిత మనఁగా నేమి శుద్ధ మనఁగా నేమి తెలియదు. ధ్యానము చేయుట యయిననో, అవిద్యాసహిత బ్రహ్మమే. ఏలాగున ననఁగా—జ్ఞేయబ్రహ్మమనియుఁ, ధ్యేయబ్రహ్మమనియు బ్రహ్మము ద్వివిధము. నిర్గుణబ్రహ్మమునకు జ్ఞేయబ్రహ్మమనియు, సగుణబ్రహ్మ మునకు ధ్యేయబ్రహ్మమనియు పేరు. వానిలో నిర్గుణబ్రహ్మంబునందు ధ్యాన యోగ్యతయే లేదు. అందువలన దానియొక్క ధ్యానము ఎవ్వనికిని, ఏవిధిచేతను ఘటిల్లదు. ఇపుడు ధ్యానము ఘటించుచున్నది సగుణబ్రహ్మము యొక్కయే. ఆసగుణబ్రహ్మమనందును కేవల మాయావిశిష్ట బ్రహ్మము [కారణబ్రహ్మము, ఈశ్వరుఁడు] యొక్క ధ్యానముచేయువాఁడు అధికారి దుర్లభమే. ఎందు కనఁగా—జన్మజన్మాంతరముయొక్క భక్తిబలమువలన ఈశ్వరకృపచేత నే కారణబ్రహ్మముయొక్క చింతన గలుగవలయును; అన్యథా ఘటిల్లదు. ఇపుడు ధ్యానము చేయువారియందు బహుళముగా మూర్త్యాదికముయొక్క అవలంబన ద్వారమున కార్యబ్రహ్మము [కారణబ్రహ్మమైన ఈశ్వరుని అవతారము]

యందు బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి యగును. తత్పరిహారార్థము ఇచ్చట బ్రహ్మలక్షణమునందు స్వయంప్రకాశముతోడ శుద్ధమని చెప్పబడెను. ఆయుపాసకమతమున బ్రహ్మము స్వయంప్రకాశమని యంగీకరింపబడినను అవిద్యాది మలసహితముగ భావింపబడును ఇచ్చటనో, బ్రహ్మము "స్వయంప్రకాశము శుద్ధము" అని విశేషణద్వయము చేర్చి చెప్పబడియున్నది. అందువలన దానియందు [అవిద్యాదిమలసహిత బ్రహ్మంబునందు] బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి కాజాలదు.

శుద్ధము అపారము—ఆ బ్రహ్మము "శుద్ధము" మాత్రమే యని చెప్పినట్టయిన సాంఖ్యమతమున నాత్మ శుద్ధుడని చెప్పుట యందు బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి యగును. తత్పరిహారార్థము ఇచ్చట బ్రహ్మలక్షణమునందు శుద్ధముతోడ అపారమని చెప్పబడెను సాంఖ్యమతమునందు కూడ ఆత్మ శుద్ధుడని భావించి అపారుడనియు భావింతురు. అంతవంతుడని భావింపరు. అయినను అచ్చట అపారుడనుటయందు, ఇచ్చట అపారుడనుట యందు విలక్షణతయున్నది. అదేమనగా—సాంఖ్యమతమున నాత్మ దేశకాలములవలన అంతవంతుడని భావింపకుండినను వస్తువువలన అంతవంతుడని భావింతురు; సర్వప్రకార[1] ములను అపారుడని భావింపరు. ఇచ్చటనో, బ్రహ్మము "శుద్ధము

యొక్క ధ్యానము చేయుచున్నారు. ఇట్లుగానీ అట్లుగానీ బ్రహ్మధ్యానమే మోనిజము. ఉపాసకుడయిననో, ఇంతవిచారము నెఱుగడు. ఉపాసనయో చేయుచున్నాడు. ఈయభిప్రాయమువలన "ఉపాసకమతమున" అని మూలగ్రంథమునందు వ్రాయబడినది. లేకుండిన పాపము ఆయజ్ఞానియుపాసకునకు మతము ఎక్కడ? వాడేమి విచారవంతుడా? 1 దేశము, కాలము, మఱియు వస్తువు ఈమూడింటిచేతను.

అపారము" [సర్వప్రకారములచే అపారము] అని విశేషణ ద్వయము చేర్చి చెప్పఁబడియున్నది. అందువలన వానియందు [వస్తుపరిచ్ఛిన్నాత్మయందు] బ్రహ్మలక్షణమునకు అతివ్యాప్తి కాఁజాలదు.

సుఖము నిత్యము, నిత్యము ప్రకాశము అని ఈప్రకారముగా రెండు రెండు విశేషణములు పైనఁ జెప్పఁబడినవి. వానియందు రెండువిశేషణములయొక్క యేదొక సముదాయము చేతనే అతివ్యాప్తి నివారింపఁబడినను ఎక్కువవిశేషణములు చెప్పుట జిజ్ఞాసువులను ఆవిశేషణములయొక్క బోధయగుటకొఱకే యని తెలియవలెను. లేక ఒకేబ్రహ్మము అనేకలక్షణ సంపన్నమని బోధయగుటకొఱకే యని తెలియవలెను.

పూర్వోక్త విశేషణ[1] యుక్తమైన బ్రహ్మమే నేనుగానున్నాను. ఇదే మంగళాచరణముయొక్క భావార్థము. అందువలననే మంగళాచరణారంభమునందు సోహమ్మని చెప్పఁబడి

---

1 ఇవి విశేషణములు గావు; లక్షణములని తెలియవలెను. ఏలాగున ననఁగా—నిత్యవిశేషణమనియు, అనిత్యవిశేషణమనియు నీప్రకారముగ వైయాకరణమతమున విశేషణములు ద్వివిధమని చెప్పఁబడియున్నది. విశేష్యమునందు [ధర్మ్యియందు] నిరంతరముగ వర్తనము చేయఁదగిన ధర్మమును నిత్యవిశేషణమందురు. [కర్మధారయసమాసమునందు అన్ని నిత్యవిశేషణములయొక్కయే వ్యవహారము జరుగుచున్నది.] విశేష్యమునందు నిరంతరముగ వర్తనముచేయక ఒకానొకప్పుడు వర్తించును, ఒకానొకప్పుడు వర్తింపదు; ఇట్టియేఆగమాపాయి [వచ్చునట్టిపోవునట్టి] ధర్మము గలదో, అది అనిత్యవిశేషణమందురు.

వేదాంతముననో, అనిత్యవిశేషణమునకే విశేషణమందురు. నిత్యవిశేషణమునకు విశేషణమనరు; దానిని లక్షణ మందురు. ఈగ్రంథమునందును, ఇంక

యున్నది. ["ముంగిటిమీఁదనే ఇంటియొక్క పరీక్ష" అనుమాట లోకమునందు ప్రసిద్ధముగ నున్నది. ఆలాగు మంగళాచరణమే గ్రంథముయొక్క విషయము జీవబ్రహ్మైక్యమని చూపుచున్నది.]

ఆక్షేపము— విష్ణుశివాది దేవతాస్మరణరూపమైన మంగళాచరణ ముచితమైయుండఁగా నట్టిదేవతలవిడనాఁడి ఆత్మ [శ్రీన] స్మరణరూపమైన మంగళాచరణము అనుచితము ?

సమాధానము— నాస్వరూపము సముద్రము[1] వలె

కొన్ని వేదాంతగ్రంథములందును లక్షణంబునకును వైయాకరణరీతిగా విశేషణ మందురు. ఉచితమే. అయినను ఎవ్వఁడేని మందబుద్ధిగల పురుషుఁడు ఈయభిప్రాయము నెఱుఁగక ఆవిశేషణమును అనిత్యవిశేషణమనియే యెఱుఁగు చున్నాఁడు. చదువువారు ప్రసంగానుసారముగా నిత్యానిత్యత్రయొక్క విచారముచేయఁదగినది. ఈమంగళాచరణప్రకరణమండయిననో, బ్రహ్మలక్షణంబులకు ఒక్కొక్కచోట విశేషణంబులని వ్రాయఁబడియున్నది. అన్యమైన వేదాంతగ్రంథమునందుకూడ అట్లే వ్రాయఁబడియున్నది.

1 ఎట్లు సముద్రముయొక్క పారము నౌకవలన పొందనగునో, అట్లు స్వస్వరూపముయొక్క పారము పొందుట కాఁజాలదు. గనుక సముద్రోపమ యోగ్యముకాదు. ఏలయన ఉపమ సమానవస్తువునకగును; విషమ వస్తువునకుఁ గానేరదు. అట్లయినను సముద్రముయొక్క పారము నౌకవలన నయినను హస్తపాదాదికాంగములక్రియచేత కాఁజాలదు. ఈప్రకారముగా ఏకదేశియైన సమత్వముచూచి నాస్వరూపమునకు సముద్రోపమ చెప్పఁబడినది. ఇది పూర్ణోపమగాదు; అయినను లఘ్వోపమగానున్నది. ఎట్లు ద్విహస్తద్విపాదుఁడై వివేకబుద్ధితోఁగూడిన మనుష్యప్రాణికి ఒకశూరత్వధర్మమాత్రమును జూచి బుద్ధిహీనమైన చతుష్పాద్పశుప్రాణితో "సింహో దేవదత్తః" అని ఏక

అపారము. అట్టి నాస్వరూప సముద్రమునకు విష్ణువు, మహేశుఁడు, విధి [1] మొదలగు సకలదేవతలు.

దేశియైన సమతోల్వపమా ప్రయోగ మగుచున్నదో, అట్లు నాస్వరూపమునకు సముద్రముతో ఏకదేశియైన సమతోల్వపమ వ్రాయఁబడినది.

1 వేదమతమున విష్ణుశివులు ఈశ్వరకోటియందుండుటవలన వారికి ప్రథమగ్రహణము, బ్రహ్మ జీవకోటియందుండుటవలన వానికి పశ్చాద్గ్రహణము ఇచ్చట చేయఁబడియున్నది. ఆయినను ఈస్థానంబునందు ఇంకవిచారము గూడ చేయఁదగినది. అదేమనఁగా—

వేదంబునందో కానొకచోట బ్రహ్మదేవుని జీవకోటియందు ఏది చెప్పఁబడినదో, అది వాఁడు నిజముగా జీవుఁడను నభిప్రాయముచేతఁ గాదు. వాని ఈశ్వరతకూడ వేదమునందు అనేకమారులు చెప్పఁబడియున్నది. అట్లు శాస్త్రమునందును, పురాణమునందును వాని ఈశ్వరత ప్రసిద్ధముగనున్నది.

వాఁడు శ్రీనారాయణ నాభికమలమున పుట్టుటవలన వానికి జీవుఁడన వలెననఁగా విష్ణువు వికుంఠ జఠరమున, రామ కృష్ణాదులు కౌసల్యా దేవకీజఠర మున పుట్టుచున్నారు; వారినికూడ జీవులనవలయును.

శ్రీయోగవాసిష్ఠమునందు బ్రహ్మవిష్ణుమహేశ్వరులు మువ్వురినిగురించి సాత్వికజీవులనఁబడినది. ఆయినను విష్ణుమహేశుల నీశులని చెప్పి బ్రహ్మదేవుని మాత్రము జీవుఁడనలేదు.

ఇప్పుడు విష్ణుమహేశులు వారు స్వయముగా ఆదిగురువులు. వారికి ఇంకొక్కఁడు గురువు లేఁడు. వారే సకలగురువులయొక్క పరమగురువులు. బ్రహ్మదేవునకుఁగూడ విష్ణువుచేత ననుగ్రహమయినది. బ్రహ్మదేవుఁడు వారివలె ఆదిగురువైనయెడల శిష్యుఁడు గాలేఁడు. ఇట్లనినపక్షమున రామకృష్ణాదులు కూడ వసిష్ఠసాందీపనుల శిష్యులగుచున్నారు. వారినికూడ జీవులనవలయును.

ఈరీతిగాఁ జూచినయెడల బ్రహ్మదేవుని జీవుఁడనుట అయోగ్యము.

ఉపలక్షణ [1] రూపతరంగములు [లహరి, అలలు]
కాఁబట్టి యాత్మస్మరణరూప మంగళమువలన సకలదేవతా స్మరణ

ఆయినను ఒకానొకప్పుడు వేదముచేత చెప్పఁబడియున్నది. దానియందభిప్రాయ మిట్లున్నది—

అజ్ఞానులైన జీవులకొక్కొక్కసారి భ్రాంతిబలమువలన సంశయమును, విపర్యయమును పుట్టుచున్నవి—బ్రహ్మజ్ఞానమువలన సంసారనివృత్తి యగునా? లేదా? మోక్షప్రాప్తియగునా? లేదా? సంసారము అనాదిగానుండఁగా నెట్లు నివృత్తమగును? అఖండానందరూప మోక్షము బ్రహ్మజ్ఞానమువలన నెట్లు కలుగును? నాజీవభావము పోఁగొట్టుశక్తి బ్రహ్మజ్ఞానమునందున్నదా? నేను ప్రయత్నముచేసిన బ్రహ్మజ్ఞానము ప్రాప్తమగునా? నాపంటిఅజ్ఞాని, పాపి జీవుని యుద్ధారమెట్లుకావలెను? కానేకాదు. ఇట్లే జన్మమరణమునందు తిరుగవలెను.

ఈలాటి భ్రాంతియును, అధైర్యమును జీవులందున్నవి. ఆజీవులు ఎఱుఁగవలెను—బ్రహ్మాండాభిమాని యంతపెద్దజీవుఁడు బ్రహ్మదేవుఁడుండఁగా వానియొక్క అంతపెద్దజీవత్వముకూడ బ్రహ్మజ్ఞానముచేత నివృత్తమాయెను. నేనేమి నాజీవత్వమెంత అవశ్యముగ బ్రహ్మజ్ఞానము సంపాదింపవలెను.

అజ్ఞానిజీవునకింత ధైర్యముఁగొఱుకును, ఉత్సాహముఁగొఱుకును కరుణా సాగర వేదముచే నొకానొకప్పుడు బ్రహ్మదేవుని జీవుఁడని చెప్పఁబడినదేకాని వేఱెయభిప్రాయము లేదు. నిజముగానే జీవుఁడని యభిప్రాయ ముండినయెడల వేదమునం దనేకస్థానములందు ఈశ్వరుఁడని చెప్పఁబడినది; దానికి విరోధ మగును.

1 ఉపలక్షణద్వారమున నెఱిఁగినపదార్థమునకు ఉపలక్షితమనిపేరు. ఏపదార్థము ఉండునో, అపుడు ఉపలక్షితమునందేయుండును; ఇతరస్థానమునం దుండదు. ఎపుడు ఉండునో, అపుడు ఉపలక్షితమయొక్క ఏదొక్కదేశమునందుండును; సర్వదేశంబునందుండదు. ఉండునో, అపుడు ఏదొకకాలమునం

రూప మంగళము సిద్ధించుచున్నది. కనుక నాత్మస్మరణమంగళము వీలాగునను అనుచితము గాదు

దుండును. సర్వకాలంబునందుండదు. ఆపదార్థమునకు ఉపలక్షణ మనవలయును. మఱియు ఇతరపదార్థములకన్న వేఱేచేసి ఒకపదార్థమును చూపును; దానికి వ్యావర్తకమందురు. ఉక్తప్రకారముగా ఉపలక్షణముగూడ తనయుపలక్షిత పదార్థమును జూపుచున్నది; అందువలన నది వ్యావర్తకముగనున్నది.

"కాకవద్దేవదత్తగృహమ్" ఈస్థానంబునందు కాకి దేవదత్తుని గృహమునకు ఉపలక్షణముగ నున్నది. ఈవిధముగ బ్రహ్మస్వరూపమునకు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు, గణనాథుడు, సూర్యుడు, దేవి ఈదేవతలు [ఏదేవతలకు బ్రహ్మరూపత వేదశాస్త్రమునందు ప్రతిపాదింపబడినదో, ఆదేవతలు] ఉపలక్షణములు. అందునను పరుణయమకు దేరాది దేవతలు ఉపలక్షణములు గావు.

మూడుము—బ్రహ్మవిష్ణుమహేశాదులుగాని వారి అవతారములు రామకృష్ణాదులుగాని ఆంత సర్వజ్ఞ సర్వశక్తిమానస్వాతంత్ర్యాది లక్షణసంపన్నులైన దేవులు ఉందురో, అపుడు బ్రహ్మంబునందే యుండుదురు. [ప్రకటమగుదురు] జీవజడాది ఇతరస్థానంబునందుండరు. ఉందురో అపుడు నిరాపేక్ష వ్యాపకమైన సకలబ్రహ్మంబునందుండరు; బ్రహ్మమయొక్క ఏదొకదేశమునందుందురు. [అందువలననే ఈశ్వరావతారరూపములైన ఈదేవులుగాని ఆవతారియైన ఈశ్వరుడుగాని వ్యాపకములుగనుండినను సాపేక్షవ్యాపకములుగనున్నారు. శుద్ధబ్రహ్మమువంటి నిరపేక్షవ్యాపకములు గారు.]

వీరు బ్రహ్మంబునందు సర్వదాయుండరు. సృష్టికాలంబునందుగాని సాధుజనరక్షణ కాలంబునందుగాని దుష్టజనభంజన కాలంబునందుగాని యుందురు.

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే. 1. " భ. గీ.

ఆక్షేపము— విష్ణుశివాదిదేవతలు మాయావిశిష్టచైతన్యమగు నీశ్వరస్వరూపసముద్రమునందు తరంగములగుట సంభవించును.

వీరు జడజీవాది పదార్థములకంటె బ్రహ్మస్వరూపమును వేఱే చేసి చూపుచున్నారు, [బ్రహ్మజ్ఞానోపదేశ ప్రసంగమునందు "నేతి నేతి" ఇత్యాది వాక్యములచే వ్యతిరేకద్వారమున శరీరప్రాణాది సకలపదార్థములకన్న వేఱే చేసి కేవలబ్రహ్మస్వరూపమునె చూపుచున్నారు.]

ఈవిధముగ ఉపలక్షణముయొక్క లక్షణమును జూచినయెడల వరుణయమకుబేరాది దేవులు పరబ్రహ్మముయొక్క ఉపలక్షణరూపములు గారు. మఱియును మంగళాచరణమునందు వరుణయమకుబేరాదులయొక్క పేళ్లు వ్రాయుట శిష్టసంప్రదాయమును లేదు.

శ్రీనిశ్చలదాస పండితాచార్యకృత హింమాస్థాని గ్రంథముయొక్క ప్రథమావృత్తియందుఁగూడ వరుణయమకుబేరాది దేవులయొక్కయు పేళ్లు ఉపలక్షణపంక్తియందు వ్రాయఁబడినది. అయినను ఈస్థానంబునందు విచారము చేయఁదగినది. వరుణాదిదేవులు ఉపలక్షణమవుటకు వారేమి ఈశ్వరునియవతారములా? వారు తమతమ శుభకర్మప్రాదుర్భావమువలన దేవభావమును పొందుచున్నారు. నిజముగా వారు జీవులే. యమవరుణాదులచేతఁ గొందఱికి బ్రహ్మజ్ఞానోపదేశము వేదమునందు కనఁబడుచున్నది. దానివలన వారు అజ్ఞాని జీవులు గారు. వారు జీవన్ముక్తవిద్వాంసులే; గాని వారు ఈశ్వరావతారములు గారు. వారిపేళ్లు నాపండితాచార్యుడు ఈశ్వరావతారపంక్తియందు వ్రాయఁడు. ఎవఁడును కాపిసాయిబు లేక కవీశ్వరుఁడు వ్రాయవలెను. దాని మీఁద ఇదివరకు ఆహిందూస్థాని గ్రంథముయొక్క అనేకఆవృత్తులు అనేక భాషలందు భాషాంతరము అగుచున్నవి. అయినను ఆనామములు అట్లే వచ్చుచున్నవి.

కాని తొట్టిసీళ్ళవంటి [1] నీస్వరూపమునందు సంభవింపదు. కనుక ఈశ్వరస్మరణరూప మంగళాచరణము చేయఁదగినది. ఎట్లు వృక్షమూలమును తడుపుటవలన స్కంధాదులకును,

---

బ్రహ్మభిన్నపదార్థమునకు సత్తయేలేదను అర్థమునకు వాచకమైన "సర్వం ఖల్విదం బ్రహ్మ" "పురుష ఏవేదంసర్వమ్" మొదలైన వాక్యరూపముచే నిగమరాజుయొక్క భేరీభాంకారము ఘోషించుచున్నది. జీవన్ముక్తవిద్వాంసులును అధికారులైన శిష్యులకు తమఅనుభవసహితముగా ఆట్లే పలుకుచున్నారు. ఆపరమార్థదృష్టివలన చూచినయెడల జీవజడాది సకలపదార్థములును బ్రహ్మరూపములే. ఈప్రకారముగా సురనరతిర్యగాది ప్రాణిపదార్థములుగాని ఘటపటాది జడపదార్థములుగాని ఆన్నింటియందు సత్తత్వాది బ్రహ్మలక్షణము సహజముగానే వర్తించుచున్నది. గనుక సకలపదార్థములును బ్రహ్మలక్షణములే. ఇపుడు సకలపదార్థములను బ్రహ్మయొక్క ఉపలక్షణములనుటయందు ఎక్కువయేమి? సకలపదార్థములును ఉపలక్షణములయినపిదప వరుణయమకుబేరాదులను ఉపలక్షణములనుటయందు దోషమేమి? ఏమియు లేదు. అయినను ఇచ్చట వ్యవహారసత్తను అంగీకరించి కేవల విద్యోపాధియైతన్యమునకే బ్రహ్మముయొక్క ఉపలక్షణమని చెప్పఁబడినది. అందువలన ఇచ్చట విద్యోపాధియైన ఈశ్వరుఁడుగాని వానియవతారములు బ్రహ్మవిష్ణురామకృష్ణాదులుగాని వారియొక్కయే గ్రహణము చేయవలయును. వారియందు అవిద్యోపాధులైన వరుణాదిదేవులను చేర్చుట అనుచితము గానున్నది.

1 భేదవాది జీవుని ఈశ్వరునికన్న భిన్నమనియెఱిఁగి నీచమని యెఱుఁగుచున్నాఁడు. ఱుచితమే. వానిమతమునకు అదే పెద్దభూషణముగనున్నది; గాని ఒకానొక అద్వైతవాదిగూడ జీవుని శుద్ధమనియెఱిఁగి పరిచ్ఛిన్నమనీ యెఱుఁగుచున్నాఁడు. అభిప్రాయమేమనఁగా—వాఁడు కూటస్థాత్మను జీవపదమునకు లక్ష్యార్థమనియెఱిఁగి ఆకూటస్థుఁడు అంతఃకరణోపహిత చైతన్య

ప్రాణమునకు ఆహారమిచ్చుటవలన నింద్రియములకును తృప్తి యగునో, అట్లు ఈశ్వరమంగళాచరణమువలన సర్వదేవతా మంగళసిద్ధి సంభవించును; నీయొక్క [పరిచ్ఛిన్నమయిన కూటస్థాత్మయొక్క] మంగళమువలన సర్వదేవతామంగళసిద్ధి సంభవింపదు ?

సమాధానము— కృపాళుఁడును, సర్వజ్ఞుఁడును అగునేఈశ్వరుని మునిజనులు మనస్సునందు ధ్యానింతురో, ఆఈశ్వరుఁడు మాయోపాధియగుటవలన రజ్జువునందు సర్పాదులును, స్వప్నమునందు నగరాదులును ఎట్లు కల్పితములో, అట్లే నాస్వరూపమునందు కల్పితముగ నున్నాఁడు అంగువలన నధిష్ఠాన రూపుఁడైన నాయొక్కమంగళమువలన కల్పితుఁడైన ఈశ్వరునియొక్కయు, తదంతర్గతమయిన సకలదేవతలయొక్కయు మంగళము సిద్ధించుచున్నది

ఆక్షేపము— ఈశ్వరుఁడో, వ్యాపకమైన శుద్ధమగు నిర్గుణబ్రహ్మమునందు అధ్యస్తుఁడు [1] గాని పరిచ్ఛిన్నమైన మలినమగు నీస్వరూపమునందు గాఁడు. కావున నిర్గుణబ్రహ్మమంగళమే యుచితము.

సమాధానము— ఎట్లు రజ్జువును తెలియక సర్పప్రతీతి యగునో, అట్లు బ్రహ్మమును తెలియక జగత్ప్రతీతి యగును.

మంగీకరించుటవలన వానికి పరిచ్ఛేదము అంతఃకరణము, మఱియును వాఁడు పరిచ్ఛిన్నుఁడు అని ఎఱుఁగుచున్నాఁడు. ఘటస్థితమయిన ఆకాశము మహదాకాశముతో వేఱే ఎట్లగును ఎఱుఁగఁడు. సామానాధికరణ్యమార్గమే ఎఱుఁగఁడు. ఇదేఒక ఆశ్చర్యముగనున్నది. "తొట్టిసీళ్ల వంటిసీస్వరూపము" అనునీ యాక్షేపము ఉక్త అద్వైతవాదియొక్కయే. 1 కల్పితుఁడు.

మఱియు ఎట్లు రజ్జువును తెలియుటవలన సర్పనివృత్తి యగునో, అట్లు బ్రహ్మమును తెలియుటవలన జగన్నివృత్తి యగును. ఆ యధిష్ఠానరూప శుద్ధబ్రహ్మము నేనుగానె [1] యున్నాను. కాబట్టి నామంగళమే శుద్ధబ్రహ్మమంగళము.

---

1 ఆబ్రహ్మము నేనుగానే యున్నాను. అట్లనక బ్రహ్మమున్నది నేనుఉన్నాను అనీసయెడల భేదవాదిరచితమైన తత్వమస్యర్థ పద్ధతిగా బ్రహ్మమునకు నాకు పరస్పర భేదము సిద్ధించును. పిదప ఆభేదము బ్రహ్మము అంశి, మఱియు నేను అంశము ఈరీతిగా అంశాంశిభావరూపముగానుండనీ లేక ఆభేదము బ్రహ్మము వికారి [కారణము] నేను వికారము [కార్యము] ఈరీతిగా వికారవికారిభావరూపముగానుండనీ లేక ఆభేదము బ్రహ్మము ఉపాస్యము, నేను ఉపాసకుడు ఈరీతిగా ఉపాసకోపాస్యభావరూపముగానుండనీ ఏలాగైనను భేదముసిద్ధించుట యథార్థము. కనుక బ్రహ్మము నేనుగానె యున్నాను. అట్లనుటచేత సర్వథా భేదాభావముయొక్క నిశ్చయముండుట వలన ఏరీతినైనను పరతంత్రత్వమే సిద్ధింపదు. ఎట్లనఁగా చూడుము—

ఆబ్రహ్మము స్వతఃకారణరూపముగాను, ప్రకాశరూపముగాను, ఆధారరూపముగాను ఉన్నది; అందువలన తద్భిన్నమయిన ఏపదార్థము గలదో, అది స్వతఃకార్యరూపముగా, లేక అప్రకాశరూపముగా, లేక ఆధేయరూపముగా నున్నది.

ఆబ్రహ్మభిన్నపదార్థము కార్యరూపముగా ఉన్నదనుచెడ దానియందు కార్యతారూపమగు [కారణాధీనతారూపమైనట్టి] పరతంత్రత ఉన్నది. ఏలయనఁగా కారణములేక కార్యపదార్థసిద్ధియే ఘటిల్లదు.

ఆబ్రహ్మభిన్నపదార్థము ఆప్రకాశరూపముగా ఉన్నదనుచెడ దానియందు అప్రకాశకతారూపమగు [ప్రకాశకాధీనతారూపమైనట్టి] పరతంత్రత ఉన్నది. ఏలయనఁగా ప్రకాశకపదార్థములేక ఆప్రకాశపదార్థమునకు ప్రకాశమే ఘటిల్లదు.

ఆక్షేపము—— నీకు పరంపరగా గురువైన భాగవతోత్త ముఁడైన శ్రీదాదోజీయొక్క సంప్రదాయముగా ఇష్టదేవతయైన శ్రీరామచంద్రుని నమస్కారరూప మంగళమును చేయవలసి యుండెను.

సమాధానము—— ఏ రామచంద్రుని సుకృతిజనులు బ్రహ్మ బోధేచ్ఛవలన నిష్కామముగా భజింతురో, ఆ రాముఁడే నా యాత్మగా నున్నాఁడు. నేనెవ్వనికి నమస్కరింతును? లేక ఏ బ్రహ్మముయొక్క బోధేచ్ఛవలన సుకృతిజనులు రామచంద్రుని భజింతురో, ఆపర బ్రహ్మము నాయాత్మగా నున్నది. [బ్రహ్మము సర్వమునకు నధిష్ఠానమని ప్రసిద్ధము. ఆ బ్రహ్మమే నాయాత్మ యగుటవలన] సర్వమునకును అధిష్ఠాన మగు నేను ఎవనికి నమ స్కరింతును? కల్పితపదార్థమునకా? సత్యపదార్థమయిననో, నాకన్న వేఱె యేదొక్కటియును లేనేలేదు.

2. గ్రంథమహిమ.

సూత్ర [1]

ఆబ్రహ్మభిన్నపదార్థము ఆధేయరూపముగా ఉన్నదనుచెడ దానియందు ఆధేయతారూపమగు [ఆధారాధీనతారూపమైనట్టి] పరతంత్రత ఉన్నది. ఏలయనఁగా ఆధారములేక ఆధేయపదార్థముయొక్క స్థితియే ఘటిల్లదు.

ఎందువలన నేను బ్రహ్మభిన్నపదార్థము కానో, అందువలన నేను ఉక్తత్రివిధ పరతంత్రతారహితుఁడుగా నున్నాను. ఇంతేయభిప్రాయము.

1 స్పష్టాక్షరములు అసందిగ్ధము [నిస్సందేహము] సారము సర్వ శాస్త్రార్థమునందు ప్రవృత్తిగలిగి అన్యగ్రంథములకాధారమై ఎవ్వఁడు చేతను అణఁచఁబడని నిర్దోషమైనట్టి వాక్యమునకు సూత్రమందురు. అట్టి సూత్ర ములు షట్శాస్త్రాద్యనేక గ్రంథములున్నవి. ఆసూత్రసముదాయములందిచ్చట సూత్రశబ్దముచేత వేదవ్యాసరచిత బ్రహ్మసూత్రమునకు గ్రహణము. మఱియు

భాష్య [1] వార్తిక [2] ప్రభృతులగు సంస్కృతగ్రంథములు అనేకములుండినను ఆగ్రంథములచేత సంస్కృతభాషాజ్ఞానము లేనివారికి బోధ కాఁజాలదు; భాషాగ్రంథముచేత కాఁజాలును. కనుక గ్రంథారంభము నిష్ఫలము గాదు. మఱే మనఁగా—సంస్కృతభాషా రహితుల గుఱించి సఫలము.

ఇది వేదసిద్ధాంతరూప జలముచే నిండఁబడి అతి గంభీరమగు శ్రీవిచారసాగరమను [3] గ్రంథము. ఓయి శ్రద్ధావం

ఉపనిషత్తులు గీతాదులైన అన్యగ్రంథములు ప్రభృతిశబ్దముచేత గ్రహింపఁబడుచున్నవి.

1 సూత్రాది మూలగ్రంథమునందుఁగల పదములఁ దీసికొని వానికి పర్యాయరూపములయిన స్వపదములఁజేర్చి మూలగ్రంథపదానుసారమగు పదములచేత స్వపదములయొక్క వివరణము [విశేషవర్ణనము] ఏది గలదో, దానిని భాష్యమందురు. ఇట్టి భాష్యములనేకములు గలవు; వానిలో నిచ్చట శ్రీమద్భగవత్పాదశంకరాచార్యకృత భాష్యమునకు గ్రహణము.

2 మూలగ్రంథముచే ఉక్త [చెప్పఁబడిన] అనుక్త [చెప్పఁబడని] యర్థమును, అధ్యాహారము చేయఁబడిన యర్థమును, విరుద్ధము [స్థూలదృష్టిచే వ్యత్యస్తమని కనఁబడు] యర్థమును వీనియొక్క చింతన [విచారము] గల శ్లోకబద్ధవ్యాఖ్యానమును వార్తికమందురు. అట్టివార్తికములనేకములున్నవి. వానిలో నిచ్చట శ్రీమత్పూజ్యపాదశంకరాచార్యుల శిష్యుఁడైన శ్రీసురేశ్వరాచార్యునిచేత [మండనమిశ్రునిచేత] రచింపఁబడిన వార్తికమునకు గ్రహణము.

3 ప్రతివాది సిద్ధాంతిద్వారమున లేక గురుశిష్య ద్వారమున చేయఁబడిన యేజడమైతన్యాదిక పదార్థములయొక్క వివేచనము గలదో, దానిని విచారమందురు. ఆవిచారముయొక్క నిర్ణితారమే సిద్ధాంతము. కనుక ప్రతి

తుఁడ! ఓయి ధీరుఁడ! [1] సద్గురుసన్నిధికి పోయి, ఈగ్రంథము యొక్క మంచి అధ్యయనముఁజేసి, బ్రహ్మజ్ఞానము సంపాదించి,

---

వాది లేక శిష్యరూపపవనముచేత ప్రేరితుఁడైన యేసిద్ధాంతి లేక గురురూప మేఘము కలదో, తద్ద్వారమున నయిన విచారరూప వృష్టి యందుండిన దేవిషయరూపమైన సిద్ధాంతజలమో, అది సాగరన్యాయమున బిస్తీర్ణమగుట చేత నీగ్రంథమును విచారసాగరమందురు.

దీనియందు పర్ణసమష్టిరూపమైన భూమిగలదు. సిద్ధాంతరూపమైన జలముగలదు. సప్తప్రకరణరూపమైన తరంగములు గలవు. [గ్రంథమును సాగరమనుటచే నధ్యాయము తరంగమనఁబడినది.] ఛందోరూపమైన జలజంతువులు గలవు. కఠినప్రసంగ రూపమైన మకరములు [మొసళ్లు] గలవు. వేదవాక్యరూపమైన ముక్తులు గలవు. [ఆముక్తులందు] శుద్ధస్వరూప నిర్ణయరూపమైన ముత్యములు గలవు. సాధనరూపమైన రత్నచతుర్దశములు [వివేకాదులు 9, శ్రవణాదులు 4, ఓతప్రోతభావము 1 గూడి చతుర్దశములు] గలవు.

ఈసముద్రము నుల్లంఘించుటకు [దాఁటుటకు] జిజ్ఞాసువుయొక్క బుద్ధిరూపమైన నౌక గలదు. అభ్యాసరూపమైన శుభపవనము గలదు. బ్రహ్మనిష్ఠాచార్యుఁడైన కర్ణధారుఁడు [చుక్కాని ధరించువాఁడు] గలఁడు. ఈసముద్రమునకు సంసారరూప కుదేశ సంబంధముగల పూర్వతీరము గలదు. మోక్షరూపసుదేశ సంబంధముగల పరతీరముగలదు.

ఈప్రకారముగా సముద్రోపమాలంకారముచేత భూషితమై మోక్షప్రదమగు నీగ్రంథముయొక్క శ్రద్ధాపూర్వకమగు శ్రవణపఠనముచేయుటను ధీరుఁడైన జిజ్ఞాసువునొఱకు గ్రంథకర్త సూచించుచున్నాఁడు.

1 జీవన్ముక్త విద్వాంసుని జిజ్ఞాసువును గూర్చి ఉపనిషత్తునందు ధీరుఁడని చెప్పఁబడినది. ఇచ్చట బుద్ధిని విషయమునుండి రక్షణము చేయువాఁడైన జిజ్ఞాసువును గూర్చి ధీరుఁడనఁబడియున్నది. ["ధీర" ఇది సంస్కృతపదము.

అవిద్యాది సకలానర్థములను జంపి అఖండానందమును బొందుమా! లెమ్ము!!

భాషాగ్రంథము లనేకములుండినను విచారసాగరము తప్ప ఇతర భాషాగ్రంథములచేత ఆత్మవస్తువునందలి సకల సందేహ నివృత్తి కాఁజాలదు. ఏలయనఁగా—ఎన్నియో భాషాగ్రంథములు[1] కొందఱిచేత శాస్త్రశ్రవణముగాని పఠనముగాని అల్పాల్పముగఁజేసి రచింపఁబడినవి. దానివలన వానియందు కొన్నిచోట్ల శాస్త్రవిరుద్ధార్థమును కొన్నిచోట్ల అపూర్ణార్థమును నివసించుచున్నది ఈగ్రంథమందో వేదాంతప్రక్రియ సమగ్రమై వేదానుసారముగ నున్నది ఎచ్చటను వేదవిరోధము లేదు. ఆత్మజ్ఞానోపయోగపదార్థములయొక్క నిరూపణమును సవిస్తరముగ నున్నది అందువలన ప్రకృతములగు సకలభాషాగ్రంథములకన్న ఉత్తమమైయున్నది.

3 అనుబంధవర్ణనము [2]

దేనిని తెలియక వివేకిపురుషునకు గ్రంథమునందు ప్రవృత్తి

దానియందు "ధీ" "ర" ఇవి రెండు అవయవములు "ధీ" అను నవయవము బుద్ధియనునర్థమును, "ర" అను నవయవము రక్షణమనునర్థమును జూపుచున్నది.]

1 హిందూస్థాని మూలగ్రంథమునందు ఎన్నియో భాషాగ్రంథములందు న్యూనతచూపి ఆగ్రంథములయొక్కయు, వానికర్తలయొక్కయు పేళ్లు వ్రాయఁబడినవి. ఆవశ్యకత లేమివలన నిచ్చట వ్రాయలేదు.

2 నాల్గుకాళ్లులేక ఎట్లు మంచము కూడదో, అట్లు నాల్గు అనుబంధములులేక గ్రంథము సిద్ధింపదు. అందువలన సకలగ్రంథములందును అనుబంధచతుష్టయము ఆవశ్యకముగ నున్నను కొన్ని గ్రంథములందు వ్రాయఁబడి

గలుగదో, దాని ననుబంధ మందురు. అధికారి, సంబంధము, విషయము, ప్రయోజనము ఈనాల్గు తెలియక వివేకిపురుషునకు గ్రంథమునందు ప్రవృత్తి గానేరదు. అందువలన వానిని అనుబంధమందురు. మఱియు నీయనుబంధములు నాల్గుండుటవలన వానియొక్క సముదాయంబును అనుబంధ చతుష్టయమందురు.

4. అధికారివర్ణనము. [1]

అంతఃకరణమునందు మూఁడుదోషములు [2] గలవు. మొదటిది మలము, రెండవది విక్షేపము, మూఁడవది ఆవరణము.

యున్నది; కొన్నిట వ్రాయఁబడలేదు. ఈగ్రంథమునో, రెండుతరంగముల నిండ స్పష్టముగా వ్రాయఁబడియున్నది.

1 ఎట్లు బృహస్పతిసవనయాగమునకు బ్రాహ్మణుఁడు, లేక రాజసూయయాగమునకు క్షత్రియుఁడు అధికారియని వేదంబునఁ జెప్పఁబడినదో అట్లు సాధనచతుష్టయ సంపన్నుఁడు వేదాంతమునకధికారి.

2 స్థూలశరీరమునందు ఎట్లు పిత్తము, వాతము, కఫము ఈమూఁడు రోగములు గలవో, అట్లు సూక్ష్మశరీరమునందును [అంతఃకరణమునందును] మలము, విక్షేపము, ఆవరణము ఈమూఁడుదోషములు గలవు. స్థూలశరీరాశ్రితమైన రోగము ఇంద్రియముద్వారమునఁ దెలియఁబడదు; అది నాడీద్వారమునఁ దెలియవలెను. ఆప్పుడు సూక్ష్మశరీరాశ్రితమైన దోషములు ప్రత్యక్షప్రమాణముచేత నేలాగు తెలియవలెను? అవి అనుమానాది ప్రమాణములచేఁ దెలియవలెను. ఎట్లనఁగా—

1. మలము, [పాపము] జన్మజన్మకృతములయిన శుభాశుభకర్మముల సూక్ష్మసంస్కారములు అంతఃకరణమునందుండును; వానిలో నశుభకర్మసంస్కారముచేఁ బాపోత్పత్తియగును; ఆపాపము అశుద్ధవాసనవలన [విషయాసక్తిరూప చిహ్నమువలనను, నిషిద్ధకర్మప్రవృత్తిరూప చిహ్నమువలనను] తెలియవలెను.

జన్మాంతరపాపమును మలమని, మానసచంచలతను విక్షేపమని

2. ఆత్మయందు లేక వేదాంతవిచారమునందు చిత్త మేకాగ్రముగానేరదు; అనేకపదార్థములందు భ్రమించుచున్నది; దానిచేత విక్షేపముఁ దెలియవలెను.

3. తానెవ్వఁడో, యీసంగతిఁ దెలియకుండుట ఆవరణమని తెలియవలెను.

ఈరీతిగా నంతఃకరణంబునందు మూఁడుదోషములు తెలియవలెను. మఱియు స్థూలశరీరాశ్రిత రోగనివృత్తికొఱకు ధన్వంతర్యాదులచేత చికిత్సాగ్రంథములు చేయఁబడినవి. అట్లె పరమేశ్వరునిచేత నంతఃకరణదోషనివృత్తికొఱకు కర్మము, ఉపాసన, జ్ఞానము అని త్రికాండవేదము నిర్మింపఁబడినది. దానిలో—

1. గంగాస్నానము ఈశ్వరనామోచ్చారణము, భూతదయ, నిష్కామకర్మానుష్ఠానము వీనిలో దేనిచేనైనను మలదోషము నివృత్తమగుచున్నది.

2. ఈశ్వరధ్యానము, అజపాజపము, యోగము, ఈశబుద్ధిచే గురుసేవ, వేదాంతప్రవేశము వీనిలో దేనిచేనైనను విక్షేపదోషము నివృత్తమగుచున్నది.

3. బ్రహ్మాత్మయొక్క యపరోక్షజ్ఞానముచే నావరణదోషము నివృత్తమగుచున్నది.

ఈస్థానంబునం దీరహస్యమున్నది—మలదోషనివృత్తికొఱ కేయనుష్ఠానము చెప్పఁబడినదో, దానిచేత నొక మలదోషము మాత్రము నివృత్తమగుచున్నది. విక్షేపనివృత్తిసాధనముచేత మలము, విక్షేపము ఈరెండుదోషములు నివృత్తము లగుచున్నవి. ఆవరణనివృత్తిసాధనముచే మూఁడును నివృత్తములగుచున్నవి.

మలవిక్షేపదోషములనివృత్తినిగుఱించి చెప్పఁబడిన సకలసాధనములందు విచారపూర్వకముగఁ జూచినట్టయిన నీశ్వరనామోచ్చారణమునందు అద్భుత

[1] స్వరూపాచ్ఛాదనమును ఆవరణమని తెలియవలెను వీనిలో నిష్కామ కర్మమువలన మలదోషము, ఉపాసనవలన విక్షేప దోషము, జ్ఞానమువలన ఆవరణదోషము పరిహరింపఁబడును.

శక్తిఁ గనఁబడుచున్నది. ఏలయన—నామమాహాత్మ్యము నెఱుఁగకయే యీశ్వరనామోచ్చారణముచేత సకలపాపములు నశించుచున్నవి. తెలిసి నిష్ఠాపూర్వకముగ నీశ్వరనామోచ్చారణముచేత సకలమలవిక్షేపములు నివృత్తములై, యంతఃకరణము శుద్ధమై, స్థిరమై, జ్ఞానముదయించి, యీజ్ఞానముచేత మోక్షప్రాప్తి యగుచున్నది. ఈసంగతి శ్రీమద్భాగవతషష్ఠస్కంధంబునందు అజామిళోపాఖ్యాన దృష్టాంతద్వారమున భగవచ్ఛుకాచార్యునిచేత పరిక్షిద్రాజునకు చెప్పఁబడినది.

1 ఇంద్రియములయొక్క, లేక చిత్తముయొక్క చంచలత్వమువలన వినఁబడినయర్థము కొఱవిదయ్యమువలె ఉన్నచోటనే స్థిరముకాఁజాలదు; చంచలమగుచున్నది. [అరణ్యము మొదలగు స్థానములందు ఒక్కొక్కసారి ప్రజ్వలితాగ్ని కనఁబడుచున్నది. ఆయగ్ని ఒకేస్థానమునందు స్థిరముగాఁ గనఁబడదు. క్షణమునందు ఒకస్థానమునందు మఱియు క్షణమునందు ఇంకొక్క స్థానమునందుఁ గనఁబడుచున్నది. దానిని భూతాగ్నియనుచున్నారు. దానివలె]

ఈచంచలత ఆన్నిఅంతఃకరణములందు సమానముగ నుండదు. ఏయంతఃకరణమునందు సత్త్వగుణముయొక్క తమోగుణముయొక్క బలము ఎక్కువగ నుండునో, ఆయంతఃకరణమునందు చంచలత తక్కువగనుండును. మఱియు ఏయంతఃకరణమునందు రజోగుణముయొక్క బలము ఎక్కువగ నుండునో, ఆయంతఃకరణమునందు చంచలత ఎక్కువగనుండును. దీనివలన సిద్ధమగుచున్నది—ఎక్కడెక్కడ చంచలతాధిక్యమో అది రజోగుణమహారాజుయొక్క మాహాత్మ్యమే.

ఏపురుషుఁడు ఈజన్మమున, లేక పూర్వజన్మమున, నిష్కామకర్మము ఉపాసన చేసి తన మలదోషమును విక్షేప దోషమును దూరముచేసెనో, స్వరూపావరణమను ఒకదోషము మాత్రము కలిగియుండునో, మఱియును సాధనచతుష్టయ సంయుక్తుఁడగునో, వాఁడు అధికారి యనఁబడును.

5. సాధనచతుష్టయము

వివేకము, వైరాగ్యము; శమాదిషట్కసంపత్తి, ముముక్షుత ఈనాల్గింటిని సాధనచతుష్టయ మందురు.

6. వివేకనిర్ణనము.

ఆత్మ అవినాశి [1] మఱియు అచలుఁడు [2] గానున్నాఁడు. జగత్తు ఆత్మకన్న వ్యతిరిక్తము [3] అనఁగా— వినాశి, మఱియు చలరూపముగా నున్నది. ఈజ్ఞానమునకు వివేకమని పేరు. ఈ వివేకమే సర్వసాధనములకు మూలముగానున్నది. ఏలయనఁగా- ప్రథమమున వివేకము [4] పొడమెనేని వైరాగ్యము మొదలైన యుత్తరసాధనములు కలుగును. అది గలుగఁదేని యుత్తర

1 నాశరహితుఁడు. 2 క్రియారహితుఁడు. 3 విపరీతస్వభావముగలది. 4 క్షీరనీరములొకటిఁజేసి సమ్ముఖమునం దుంచినట్టయిన హంసపక్షి క్షీర నీరవిభాగ మెట్లుచేయునో, అట్లు అహంకారాదిగాఁగల సమష్టివ్యష్టిరూప సకలప్రపంచమునందు జడమును, చైతన్యమును నీరెండుపదార్థములు గలవు; వానియొక్క విభాగము చేయుటను వివేకమందురు. [ఈవివేకముల్లోపల ఏజడ చైతన్యజ్ఞానమగుచున్నదో, అది సామాన్యపరోక్షజ్ఞాన మగుటవలన విశేష పరోక్షజ్ఞానముయొక్క, మఱియు ఆపరోక్షజ్ఞానముయొక్క ప్రాప్తికొఱకు

సాధనములు కలుగఁజాలవు. [వైరాగ్యాదులు మూఁడు, మఱియు శ్రవణాదులునాల్గు గూడి ఏడుసాధనములును వివేకోత్తరసాధన

వైరాగ్యాద్యుత్తరసాధనములు అవశ్యముగావలయును.] మరుభూమియందు జలసించనములేక ఎట్లు కదళీవృక్షము వృద్ధిగాదో, అట్లు త్రివిధదోష సహితాంతఃకరణమునందు ఈవివేకములేక వైరాగ్యాద్యుత్తర సాధనములు గానేరవు.

ఆక్షేపము—విజిగీషు [అన్యునిజయింప నిచ్ఛగలిగినవాఁడు] పండితుఁడగుఁగూడ ఆత్మ నిత్యుఁడు, ఆత్మకన్న భిన్నమైన దేహాదిప్రపంచమనిత్యము; ఈలాటి భేదజ్ఞానరూపమైన వివేకమగుచున్నది. ఆవివేకము వైరాగ్యాద్యుత్తర సాధనములకు హేతువెట్లుగాదు?

సమాధానము—విజిగీషునకు శాస్త్రాభ్యాసముచేత వివేకము గలిగినను అది నిష్కామకర్మోపాసనారహితమై యశుద్ధమగు నంతఃకరణప్రదేశమునందుదయించుటవలన సారవత్ప్రదేశమునుండి యంత్నాటించి మరుభూమియందునిచిన కదళీవృక్షమున్యాయమున వైరాగ్యాద్యుత్తరసాధనరూపములైన కదళీవృక్షములయొక్క పరంపరకు హేతువుగాఁజాలదు. చిత్రాంగదన్యాయముగా, చిత్రామృతన్యాయముగా, లేక చిత్రాగ్నిన్యాయముగా శబ్దమాత్రమగుటవలన అది వివేకముగాదు; అవివేకమే యగును.

శుద్ధాంతఃకరణదేశమునందుదయించినవివేకము సజలసరసభూమియందు నాటఁబడిన కదళీవృక్షమున్యాయమున వైరాగ్యాద్యుత్తరసాధనరూపములైన వృక్షములయొక్క పరంపరకు హేతువగును. కనుక నిట్టి వివేకము వైరాగ్యమునకు కారణము. ఆవైరాగ్యము షట్సంపత్తికి కారణము.

ఈరీతిగా ఉత్తరోత్తరసాధనములకు పూర్వపూర్వసాధనములు నిమిత్తకారణములు. మఱియు శుద్ధాంతఃకరణమనుభూమి సర్వసాధనములకుపాదానకారణముగా నున్నది. కాఁబట్టి సాధకపురుషునకు చిత్తశుద్ధిపూర్వకముగా వివేకము సంపాదించుట యోగ్యము.

ములు. ఇవి అన్నియును వివేకోద్భవములే. వానియందు వైరాగ్యము సాక్షాద్వివేకోద్భవము. తక్కిన ఆఱు పరంపరగా వివేకోద్భవములు]

7. వైరాగ్యలక్షణము

ఆబ్రహ్మమర్త్యపర్యంతము లోకంబులందుండు భోగసాధనమైన సకలవిషయంబులందుఁగల దుఃఖదోషముల నెఱిఁగి విసిగి కామములువలె త్యాజ్యముగా చూచు మనోవృత్తి వైరాగ్యమనఁబడును.[1]

విపేక్షికములు నాల్గును సర్వకాలము అవశ్యముండవలయును. ఏలయన— ప్రథమసాధనముగల శాస్త్రజ్ఞుడును విషయమందాసక్తిగలవాఁడై కామకర్మంబునందుఁ బ్రవర్తించును; కనుక ద్వితీయసాధనము [వైరాగ్యము] గావలయును. ఈరెండుసాధనములుండినను కొందఱు కోపాగులచేత దహింపఁబడుటవలన మూఁడవసాధనము [శమాదిషట్కము] కావలయును. ఈమూఁడుండినను కొందఱు మోక్షకాంక్షలేక శ్రవణాదికమునందు ప్రవర్తింపరు. అందువలన నాల్గవసాధనము [ముముక్షుత్వ] గావలయును. [ఈస్థానమునందు ముముక్షుత్వశబ్దముచేత తీవ్రముముక్షుత్వమని తెలియవలెను. ఏలయన— మందముముక్షుత్వ సకలసాధకజనులకు సర్వదా కలదు.]

1 భోగత్యాగేచ్ఛ, మఱియు భోగానిచ్ఛ వైరాగ్యలక్షణము. ఈవైరాగ్యము నాల్గువిధములు. మొదటిది యతమానము, రెండవది వ్యతిరేకము, మూడవది ఏకేంద్రియము, నాల్గవది వశీకరము.

(1) యతమానము [మందవివేకము]

(2) వ్యతిరేకము [సత్సంగముచేత దుర్గుణమునువిడుచుట.] నకులము అనగా ముంగిస ఒకవల్లి [దేని ఆశ్రయమువలన నకులము స్వతఃదుర్బలముగనుండినను ఆది సర్పమును జంపుటకు శక్తిఁబొందుచున్నదో, ఆతీగకు నకులవల్లి

యనుచున్నారు.] యొక్క ఆశ్రయముఁజేసికొని సర్వమును జంపుచున్నది. అలాగు సజ్జనుల ఆశ్రయముఁజేసికొని ముముక్షువు స్వతఃతనయందుండిన దుర్గుణమును విడుచుటకు దుర్బలుఁడుగనుండినను వాఁడాదుర్గుణమును విడుచుచున్నాఁడు.

(3) ఏకేంద్రియము [ఇంద్రియనిగ్రహము]

(4) వశీకరము [మనోనిగ్రహము] ఈవశీకరవైరాగ్యము మందము, తీవ్రము, తీవ్రతరము అని త్రివిధము. వానిలో 1 పుత్రధనాదినాశముచేత సంసారమును తిరస్కరించు బుద్ధి మందము. 2 ఈలోకమునందు పుత్రాది సంబంధమువలనఁ గలుగు సుఖము దోషదృష్టిచే నిచ్ఛయింపకుండుట తీవ్రము. 3 పునరావృత్తి యున్నదని యెఱిఁగి సర్వలోకేచ్ఛ లేకుండుట తీవ్రతరము.

ఈప్రకారముగా వైరాగ్యముయొక్క భేదోపభేదములు శాస్త్రంబు నందు వర్ణింపఁబడియున్నవి. వీనిలో జ్ఞానహేతువైన తీవ్రతరవశీకర వైరాగ్యము ఉత్తమము, తీవ్రవశీకరవైరాగ్యము మధ్యమము, మఱియు మందవశీకరవైరాగ్యము కనిష్ఠము.

హిందుస్థాని మూలగ్రంథముమీఁద టిప్పణకర్తయైన శ్రీపీతాంబర పండితుఁడు ఈటిప్పణము వ్రాయలేదు. ఒకానొక వేదాంతగ్రంథమునందు వ్రాయఁబడియున్నది. ఇది మంచిదైయున్నది; సాధకునకు గ్రాహ్యమునై ఉన్నది; గాని దీనియందు వైరాగ్యలక్షణముతోడ శమదమాదిలక్షణములు కూడ మిశ్రముగ నున్నవి; కేవల వైరాగ్యలక్షణము వేఱేచేసి వ్రాయలేదు.

శ్రీమత్పూజ్యపాద శంకరాచార్యునిచేత ఆపరోక్షానుభూతియందు వైరాగ్యముయొక్క లక్షణము ఇట్లు వ్రాయఁబడియున్నది.—

బ్రహ్మాదిస్థావరాన్తేషు వైరాగ్యం విషయేష్వను,
యథైవ కాకవిష్ఠాయాం వైరాగ్యం తద్ధి నిర్మలమ్. 4

ఈఆపరోక్షానుభూతిశ్లోకముమీద వ్యాఖ్యాకారుఁడైన శ్రీవిద్యారణ్యస్వామిచే ఇట్లు వ్రాయఁబడియున్నది—కీదృశం తదైవ్రాగ్యాదిచతుష్టయమిత్యాకాంక్షాయాం తత్సంపాదనమేవ వ్యాచష్టే—''బ్రహ్మవిది'' ఇత్యాదిభ్య ''పక్తవ్యా సా ముముక్షుణా'' ఇత్యన్తేన శ్లోకషట్కాత్మకేన గ్రంథేన. తత్రాదౌ వైరాగ్యస్య లక్షణమాహ—బ్రహ్మవిద్దిష్టావరాన్నేష్వితి. బ్రహ్మవిద్దిష్టావరాన్నేషు సత్యలోకాదిమర్త్యలోకాన్నేషు భోగసాధనేషు అను కర్మజన్యత్వేనానిత్యత్వం లక్షీకృత్యేత్యర్థః. వైరాగ్యం ఇచ్ఛారాహిత్యం. తత్ర దృష్టాంతమాహ—యథైవేతి. యథైవ కాకవిష్ఠాయాం వైరాగ్యమ్ గర్దభాదివిష్ఠాయామపి కదాచిత్ కస్యచిత్ జ్వరశాంత్యర్థం గ్రహణేచ్ఛా భవతి అతః కాకవిష్ఠాయాగ్రహణమ్. ఉపలక్షణమేతద్వాన్త్యాదీనామ్. విషయేష్విచ్ఛానుదయే వైరాగ్యస్య హేతుగర్భితం విశేషణమాహ—తదితి. హి తస్మాద్వైరాగ్యం నిర్మలం రాగాదిమలరహితమ్.

ఈవచనానుసారమే మూలగ్రంథమునందు వైరాగ్యలక్షణము వ్రాయఁబడియున్నది; కనుక ఇఁక ఈవచనముయొక్క యర్థము ఆంధ్రభాషయందు వ్రాయలేదు.

దోషదృష్టియనియు, అపరోక్షమిథ్యాదృష్టియనియు ఈప్రకారముగ వైరాగ్యమునకు ముఖ్యములగు రండుభేదములు. వానియందు సాధకజనులకు కర్తవ్యమైనట్టి దోషదృష్టివైరాగ్యముయొక్క భేదోపభేదములు పైన సవిస్తరముగ వ్రాయఁబడినవి.

ఈదోషదృష్టివైరాగ్యము తాను స్వతః దోషసహితముగ నున్నది. ఏ విషయమునందు ఒకసారి దోషదృష్టి యగుచున్నదో, ఆవిషయమునందే కాలాంతరమున నిర్దోషదృష్టియును అగుచున్నది. చూడుము—స్త్రీవిషయమునందు సంభోగము పూర్తియైనతరువాత ఒక్కొక్క విచారశీలపురుషుఁడు ''ఏమి ఉన్నది ఈవిషయమునందు అన్నిశ్రమములును, దోషములును మాత్రము

నిండియున్నవి" ఈప్రకారముగ ఆవిషయము దోషదృష్టిచే చూచుచున్నాఁడు. వెక్కఁలేల "నేను ఎంతమూర్ఖుఁడను సదోషవిషయమునందు పశువత్తుగా రమించి బలహీనమాత్రము పొందుచున్నాను." అని ఈప్రకారముగ పశ్చాత్తాపమును బొందుచున్నాఁడు. "పునరపి ఈవిషయమునందు ప్రవర్తింపను." అని ఈప్రకారముగ నిశ్చయమును చేయుచున్నాఁడు. అయినను కాలాంతరమున ఈయన్నిసంగతులును మఱచిపోయి ఆవిషయముయొక్క ఉపాసనమే చేయుచున్నాఁడు. ఈరీతిగా దోషదృష్టివైరాగ్యమునందు అల్పశక్తిరూపదోషము సహజముగానె యున్నది. రెండవది నిర్దోషమైనట్టి అపరోక్షమిథ్యాదృష్టివైరాగ్యము ఏది గలదో, అది జీవన్ముక్తవిద్వాంసులందు సహజముగానే నిపసించుచున్నది; అది సాధకునకు సాధకదశఉండు వఱకు ఏవిధిచేతను ప్రాప్తముకానేకాదు; అందువలన దానియొక్క ప్రస్తావమిచ్చట వ్రాయుట ఆనావశ్యకము. ఆయినను ఎట్లు దరిద్రునికి బంగారు డేకసా దొరకిన నపుడు "నావంటి ఐశ్వర్యవంతుఁడు ఎవ్వఁడును లేఁడు; ఇంత ఐశ్వర్యము ఎక్కఁడను లేదు;" అని ఎఱుఁగుచున్నాఁడు. చిన్న ఒక వజ్రమణి ఉండిన నపుడు ఒకమణివుబంగారముచేతను దానియొక్క వెల పూర్తికాదు. వజ్రవైడూర్యాది సహస్రావధి మణిసంపన్నులయినపురుషులు ప్రపంచమునందు ఉన్నారు; అని ఎఱుఁగఁడు. అట్లు ఎవ్వఁడేని అప్రబుద్ధపురుషుఁడు నిర్దోషమయినట్టి ద్వితీయవైరాగ్యము నెఱుఁగక దోషదృష్టివైరాగ్యమునకే నిర్దోషమని దురాగ్రహము చేయుచున్నాఁడు. అందువలన రెండవది అపరోక్షమిథ్యాదృష్టివైరాగ్యముయొక్క దిగ్దర్శనమాత్ర మిచ్చట చేయుచున్నాను.

దోషదృష్టివైరాగ్యమునందు దోషము వర్తించుటవలన ఆది సాధకునకు ఆవశ్యకముకాదని యభిప్రాయముకాదు. దుర్భిక్షకాలమునందును సదన్నము దొరకదు; ఆపుడు సంకటిమ్రాదనే నిర్వాహము చేయవలెను. ఆపుడు సంకటి మంచి అన్నము కాదని ఎఱిఁగి సేవింపక ముందు సదన్నప్రాప్తి ఘటిల్లదు. ఆప్రకార

8. శమాదిషట్కము. [1]

శమము, దమము, శ్రద్ధ, సమాధానము, ఉపరతి, మఱియు తితిక్ష ఈయాఱుసాధనములు గూడి శమాదిషట్కమనఁబడును. వానిలో—

(1) మనస్సును విషయముల నుండి యాకర్షించుట శమమనఁబడును. [2]

ముగ సాధకుఁడు సాధనదశయందు దోషదృష్టివై రాగ్యము సేవించినపక్షమునందు వానికి జీవన్ముక్తిదశయందు నిర్దోషవైరాగ్యము సహజముగానే ప్రాప్తమగుచున్నది. లేకుండిన ఎక్కడ?

1 శమాదిషట్కమునందుండిన ఆఱుసాధనములందు సాధనముయొక్క లక్షణము, అభిప్రాయము మొకటిగనుండినను, వేదాంతముయొక్క తత్త్వార్థములందు వేర్వేఱుగ వ్రాయఁబడినది. ఆయాఱుసాధనములందును ఉపరతిసమాధానములయొక్క లక్షణము వేర్వేఱుగా వ్రాయఁబడియున్నది. చదువువారు సారగ్రాహకరీతిగా అర్థగ్రహణము చేయవలయును.

2 వైరాగ్యముపలన సిద్ధమైనది విషయమునందు దోషదృష్టి ఏదిగలదో, ఆదోషదృష్టిరూపమైన యంకుశముచే విషయచింతారూపమైన ఘోరవనమునందు పరుగెత్తినట్టి మనోరూపమత్తగజమును ఆకర్షించుట శమము. మఱియు శబ్దాదివిషయరూపమార్గమునఁబోవు నింద్రియరూపమయిన ఆశ్వములను శాస్త్రోక్తయుక్తిరూపమయిన కళ్ళెముచేత యాకర్షించుట దమము. ఈశమదమములనుగుఱించి శరీరరూపరథముయొక్క ప్రతిపాదనము ఉపనిషత్తునందిట్లున్నది—

శరీరరూపరథమునకు ఇంద్రియములు ఆశ్వములు; మనము లగాము; బుద్ధి సారథి; చిదాభాసుఁడైనయాత్మ రథికుఁడు. ఎవని బుద్ధియైన సారథి సరిగానుండునో, వాని యింద్రియములైన ఆశ్వములు సన్మార్గమునందుఁబోయి

(2) బాహ్య విషయముల నుండి ఇంద్రియముల నాకర్షించుట దమ మనఁబడును.

(3) వేదవచనమునందును, గురువచనమునందును పరమ విశ్వాసము శ్రద్ధయనఁబడును. [1]

రథికుని స్వర్గదేశంబునందు లేక మోక్షదేశంబునందుఁ జేర్చును. [మోక్షమను నది ఏదొక లోకము గాదు; గాని లోకమనుట యొకయంత్పేక్షాలంకారముగా నున్నది.] ఎవ్వనిసారథి సరిగానుండఁడో, అతని అశ్వములు దుర్మార్గమునందుఁ బోయి రథికుని నరకదేశంబునందు, లేక నీచయోనిదేశంబునందుఁ జేర్చును. అందువలన ముముక్షువైనవాఁడు తనసారథిని బోధించి, అశ్వములను సన్మార్గమునందు వర్తించునట్లు చేయవలెను. ఈవిధముగా శరీరరూపరథముయొక్క వర్ణనము ఉపనిషత్తునందుఁ జేయఁబడియున్నది. ఇక్కడ బుద్ధియైనసారథిని స్వాధీనముచేయుట శమమని చెప్పఁబడును. ఇంద్రియములయిన అశ్వములను స్వాధీనముచేయుట దమమని చెప్పఁబడును.

1 ఎవ్వనికి పెద్దల [మాతాపిత్రాదుల] యందు పూజ్యబుద్ధి యుండునో, వానికి వేదశాస్త్రాచార్యవచనములందు శ్రద్ధ గలుగును. సారాంశము శ్రద్ధయనునది భక్తిరూపమగు ఉత్తమసాధనముగ నున్నది. ఇది సాధకునకు అత్యంతావశ్యకముగ నున్నది. చూడుము—

సర్వసాధనసంపత్తియనునది దధి; దానికి శ్రద్ధయనునది పాత్రము; తత్పాత్రభంగమైనయెడల సర్వసాధనములకు వ్యర్థత గలుగును. లేక సర్వసాధనసంపత్తియనునది పృక్షము; దానికి శ్రద్ధయనునది ఫలము; ఆఫలము యొక్క నాశమాయెనేని సాధనరూపమయిన పృక్షము నిష్ఫలమగును. అందువలన జ్ఞానహేతువైన సకలసాధనములలో శ్రద్ధయనునది ముఖ్యసాధనముగ నున్నది. దానిని దుస్సంగాది నాశకరపదార్థమునుండి రక్షించుట యోగ్యము. "శ్రద్ధావాఁల్లభతే జ్ఞానమ్" భగవద్గీత.

(4) మనస్సును ఏకాగ్రముగా నుంచుట సమాధాన మనఁ బడును. [1]

---

1 ఒకానొకఁడు నిర్గుణబ్రహ్మమునందు చిత్తముయొక్క నివృత్తిని సమాధానలక్షణమని చెప్పుచున్నాఁడు. వానినడుగవలెను—అయ్యా! ఈసమాధానము చేయువాఁడైన అధికారికి మరల శ్రవణాదిసాధనములు కర్తవ్యములున్నవా? లేక ఈసమాధానమునందే కృతార్థుఁడగునా? వేదశాస్త్రములందయినను, నిర్గుణబ్రహ్మమునందు చిత్తముయొక్క నివృత్తి [బాధ] యగుట తత్కాలమున బ్రహ్మసాక్షాత్కారమని చెప్పి అదే కృతార్థతయని చెప్పఁబడియున్నది. జీవన్ముక్తవిద్వాంసులును అట్లే పలుకుచున్నారు. వివేకాదిసాధనచతుష్టయసంపన్నుఁడైన పురుషుఁడు శ్రవణాదిసాధనములకు అధికారియై ఆశ్రవణాదులయొక్క అంతమునందు సాక్షాత్కారమును పొందుచున్నాఁడు. అవివేకాది చతుష్టయమునందే సమాధానము చెప్పఁబడియున్నది. మీరుచెప్పినప్రకారముగ నివేకాదిసాధనములందే అధికారి కృతార్థుఁడగును. వానికి శ్రవణాదిసాధనములయొక్క ఆవశ్యకతయే లేదు. మంచిది! అయినను ఈసిద్ధాంతమునకు ఎక్కడను యుక్తి, ప్రమాణము కనఁబడదు. వేదప్రతిపాద్యశ్రవణాదిసాధనములకు వ్యర్థత్వము నగును.

ఇంకొకఁడు ఆనుచున్నాఁడు—నేను శుద్ధబ్రహ్మంబునందు చిత్తముయొక్క బాధ ఆనను; నేను లయము అనుచున్నాను. వానిని అడుగవలెను—కారణమునందు కార్యముయొక్క లయము శాస్త్రమునందు చెప్పఁబడినది; అధిష్ఠానమునందు లయము చెప్పలేదు; బ్రహ్మమో, ప్రపంచమునకు అధిష్ఠానమని ప్రసిద్ధము; ఆయధిష్ఠానరూపశుద్ధబ్రహ్మంబునందు చిత్తముయొక్క లయము ఎట్లు అగును? కారణమయిన మూలావిద్యయందు క్రమముగా ఏపదార్థమునకుఁగాని లయమగుచున్నది.

సారాంశము—సమాధానముయొక్క లక్షణము ఆట్లు [మీరుచెప్పిన ప్రకారముగ] కాదు. శమదమాదిసాధనముల సాహాయ్యముచే చిత్తమును

సకలపదార్థములనుండి ఆకర్షించి ఏకాగ్రముగ నుంచుటకొఱకు పలుమాఱు ప్రయత్నముచేయుట సమాధానమనఁబడును.

ఒకఁడు ఆక్షేపించుచున్నాఁడు—నీవుచెప్పినప్రకారముగ సాధనచతుష్టయమునకు పూర్వమునందే అంతఃకరణస్థితమయిన విక్షేపదోషనివృత్తికొఱకు చిత్త మేకాగ్రముచేయుటకు ప్రయత్నము చేయఁబడినది ; మరల సమాధాన ప్రసంగమునందును అదేసాధనము ఎట్లు పలుకుచున్నావు? పూర్వసాధనమున కును, ఈసాధనమునకును విలక్షణత ఉండవలెను. లేక ఆయేకాగ్రతయందును, ఈయేకాగ్రతయందును విలక్షణత ఉండవలెను.

సమాధానము—పూర్వసాధనమువలన పూర్వము చిత్తమేకాగ్రమై వెనుక వివేకాదిసాధనములు కలుగుచున్నవి; అయినను ఆవివేకాదిసాధనముల కన్న శ్రవణాదిసాధనములందు విచారకర్తవ్యత అధికముగ నున్నది ; దానికి అంత ఏకాగ్రత చాలదు. [శ్రవణాదిసాధనములయొక్క ఆపేక్షచే చూచిన యెడల వివేకాదిసాధనములందు విచారకర్తవ్యత న్యూనముగ నున్నది; మఱియు వివేకాద్యపేక్షచే శ్రవణాదులందు అది అధికముగ నున్నది. కావున వివేకాదులకు ఆయల్పమయిన ఏకాగ్రత చాలును ; అది శ్రవణాదులకు చాలదు.] అందువలన మరల సమాధానమను ఒకసాధనము చెప్పఁబడియున్నది. ఈవిధముగ పూర్వోత్తరైకాగ్ర్యములందు అల్పకాలస్థిరత బహుకాలస్థిరత ఇంతభేదము; గాని ఆచిత్తైకాగ్ర్యము ఈచిత్తైకాగ్ర్యము వేఱేకాదు. మఱియు పూర్వము వానికి శమదమాదిసాధనములయొక్క సాహాయ్యము లేదు ; అందువలన చిత్తము స్థిరమగుటకొఱకు మూర్త్యాదిసాకారపదార్థము యొక్క ఆశ్రయము చేయవలసినది ; ఇపుడు వానికి శమదమాదిసాహాయ్యమున్నది ; గనుక సాకారపదార్థాశ్రయముయొక్క ఆవశ్యకత లేదు ; ఇంతే ఆసాధనమునందు ఈసాధనమునందు భేదమున్నది.

ఒకఁడనుచున్నాఁడు—పూర్వము సగుణబ్రహ్మచింతనము చేయుచున్నాఁడు. ఇపుడు [సమాధానప్రసంగమునందు] నిర్గుణబ్రహ్మచింతనము

చేయఁచున్నాఁడు. వానిని అడుగఁబడలెను—అయ్యా! శ్రవణముకన్న మొదలు నిర్గుణబ్రహ్మమనఁగా ఏమి తెలియదు; ఎట్లు నిర్గుణబ్రహ్మచింతన చేయుచున్నాఁడు? నిర్గుణబ్రహ్మమయొక్క చింతనయే ఘటిల్లదు; ఇది సిద్ధాంతము. [ఈసంగతి పూర్వము ఉపాసకమత టిప్పణమునందు సవిస్తరముగ చెప్పియున్నాను.]

శ్రీమచ్ఛంగవత్పరివ్రాజకాచార్యునిచేత అపరోక్షానుభూతియందు—

"చిత్తైకాగ్ర్యం తు సల్లక్ష్యే సమాధానమితి స్మృతమ్".

"సదేవ సౌమ్యేత్యాదిశ్రుతిలక్ష్యమయిన బ్రహ్మమునందు చిత్తైకాగ్ర్యము" సమాధానలక్షణమని చెప్పఁబడినది. మఱియు వివేకచూడామణియందు—

"సర్వథా స్థాపనం బుద్ధేః శుద్ధే బ్రహ్మణి సర్వదా,
తత్సమాధానమిత్యుక్తం నతు చిత్తస్య లాలనమ్."

"సర్వప్రకారములచేతను అవిద్యాదిమలరహితమైనట్టి శుద్ధబ్రహ్మంబునందు బుద్ధినినిలుపుట సమాధానము. ఇదిగాక వేఱే ఏదొక్కప్రకారముగ చిత్తమును సంతోషింపఁజేయుట సమాధానము గాదు." ఈ ప్రకారముగ ఈ శ్లోకమునందు వివేకరహితులైన పురుషులకు స్థూలదృష్టిచే అర్థము కనఁబడుచున్నది. ఆయినను కొంచెము విచారద్వారమున చూడుము—శుద్ధబ్రహ్మమునందు బుద్ధినినిలుపుటఏమి? శ్రవణమననపములయినవెనుక నిదిధ్యాసనవంతుఁడు "నేతినేతి" వాక్యార్థముద్వారమున బాహ్యాంతరములైన సకలపదార్థములకన్న బ్రహ్మమును వేఱేయనియెఱిగి బుద్ధిపూర్వకము బ్రహ్మసమ్ముఖముగ వృత్తినినిలుపుటకు ప్రయత్నము చేయుచున్నాఁడు. అట్లేనా? అట్లేయనినపక్షమునందు ఇపుడు వానికి శ్రవణాదికమయొక్క ఆవశ్యకతయే లేదు. ఎందుకనఁగా శ్రవణాదులచే కాఁదగినసిద్ధి వానికి సమాధానమునందే కలుగుచున్నది. ఇపుడు అట్లు

గాక ఉపాసనప్రకారముగ శుద్ధబ్రహ్మముయొక్క చింతనము చేయుచున్నాఁడు. ఇట్లు అనినపక్షమున శుద్ధబ్రహ్మముయొక్క చింతనమే ఘటిల్లదు. ఎందుకనఁగా—శుద్ధబ్రహ్మమునకు జ్ఞేయబ్రహ్మ మనుచున్నాఁడు; జ్ఞేయ బ్రహ్మముయొక్క చింతనము ఘటిల్లదు; అది జ్ఞానగమ్యమే. ఇది ఆచార్య స్వామియొక్కయే సిద్ధాంతము. తనసిద్ధాంతమునకే విరోధమెట్లు పలుకు చున్నాఁడు?

సారాంశము—స్థూలదృష్టిచే కనఁబడునర్థము ఘటిల్లదు. ఆశ్లోకము నందు ఆచార్యస్వామియొక్క అభిప్రాయము ఇట్లు ఎఱుఁగవలెను—సమా ధానసాధకుఁడు మూర్త్యాదిసాకారపదార్థముయొక్క చింతనము చేయఁ గూడదు; సత్యకామసత్యసంకల్ప సర్వజ్ఞ త్వాదీశ్వరధర్మములయొక్క చింతన మును చేయఁగూడదు; అందువలన ''శుద్ధే బ్రహ్మణి'' అనుచున్నాఁడు. ఎందు కనఁగా—సకలాకారమును, కల్పనను వదలినపుడు నిరాకారనిర్వికల్పమై శుద్ధబ్రహ్మమే యున్నది. ఆచార్యస్వామిగూడ ఆదే శుద్ధబ్రహ్మమని ఎఱిఁగి ''శుద్ధే బ్రహ్మణి''అనుచున్నాఁడు. సాధకుఁడేమి అది శుద్ధబ్రహ్మమని ఎఱుఁగు చున్నాఁడా? ఆట్లే ఎఱిఁగినపుడు వానిభాగ్యమునకు తక్కువయేమి? వానికి శ్రవణాదిసాధనము లెందుకు? వాఁడు అది శుద్ధబ్రహ్మమని ఎఱుఁగఁడు; కనుక శుద్ధబ్రహ్మమనందు బుద్ధిని నిలుపుటపలనిఫలము వానికి ప్రాప్తము గాదు; అందువలన ముందు శ్రవణాదులందు ప్రవృత్తుఁడగుచున్నాఁడు.

''సర్వదా'' శబ్దముయొక్కగూడ ''ఎపుడును, కాలముయొక్క అంత రములేనిదై, ఎల్లకాలము, అవ్యవహితము'' ఇట్లు అర్థము చేయఁగూడదు. ఎందుకనఁగా—ఇట్లు అర్థముచేసినపుడు వానికి భోజనగమనాదికమునకును, శ్రవణేచ్ఛ చేయుటకును, గురుసమీపమునకు పోవుటకును కాలము దొరకదు. ఉక్తమయిన భోజనశ్రవణేచ్ఛాది కాలమునువదలి తక్కినకాలమంతయు అని అర్థము చేయుటయందుఁ గూడ పెద్దసంకటమున్నది. ఏలాగుననఁగా—

ఎవనియొక్క యోగము పూర్ణమయినదో, అంత పెద్దపెద్దయోగి [ఆత్మజ్ఞానిదక్క ఇతరయోగి] వానికి యోగానందము ప్రాప్తమగుటవలన ఆదేపరమతత్వమని ఎఱిఁగి శ్రవణాదిసాధనములందు ప్రవృత్తుఁడుగాలేఁడు. ఆట్లే సావరణానందమునందు చిక్కుకొని సంసారనదీప్రవాహమునందు జరుగుచున్నాఁడు. అట్లు ఈసాధకుఁడుగూడ సర్వకాలము ఏకాగ్రచిత్తుఁడగుటవలన ఇతఁడు పెద్దయోగియై యోగానందమునందే కృతార్థత ఎఱుఁగుచున్నాఁడు; శ్రవణాదులందు ప్రవృత్తుఁడు గాలేఁడు. అందువలన "సర్వదా" శబ్దముయొక్క అర్థముగూడ ఎల్లకాలమని చేయఁగూడదు; సాధకుఁడు ఎంతకాలమువరకు ఏకాగ్రచిత్తము చేయుట యుచితమో, అంత అన్ని కాలము అని యర్థము చేయవలెను.

లేక సర్వకాలము చిత్తమేకాగ్రముండుటవలన యోగసంపూర్తి యగుచున్నది; గాని సర్వదా ఏకాగ్రతకొఱకు ప్రయత్నముచేయుటవలన యోగసంపూర్తి గాలేదు; అందువలన సర్వకాలప్రయత్నమని అర్థము చేయవలెను.

లేక దరిద్రుఁడైన ఒకగృహస్థుఁడు తనకొడుకు పెండ్లికొఱకు ఆలోచన చేయుచున్నాఁడు. మనస్సులో అనుచున్నాఁడు—నూఱురూపాయలు ఖర్చు కావలెను. నామిత్రుఁడు ధనికుఁడుగా నున్నాఁడు. వానియొద్దపోయి నూఱు రూపాయలు ఆడిగినపుడు వాఁడు మహాకృపణుఁడుగా నున్నాఁడు. ఐదు రూపాయలు తీసికొనుము; అనుచున్నాఁడు. దానికి ఏమియుక్తి చేయవలెను; పోయి వానికి రెండువేలురూపాయలు పెండ్లిఖర్చని చెప్పవలెను. అనఁగా నూఱురూపాయలు ఇచ్చుచున్నాఁడు. దానియందు వివాహము చేయవలెను. అని ఈప్రకారముగ మనస్సులో నిశ్చయించి అట్లే వర్తనముచేసి పుత్రుని వివాహము చేయుచున్నాఁడు. అట్లు కరుణాసాగరుఁడైన నాఆచార్యస్వామి మనస్సులో అనుచున్నాఁడు—ఈసోమసిసాధకుఁడు కొంచెముకొంచెము

కాలము చిత్తమును స్థిరము చేయుము; అని చెప్పినయెడల కొంచెముకాలము కూడ చేయఁడు; "సర్వదా" అని చెప్పినయెడల కొంచెముకాలము చేయుచున్నాఁడు. చాలు. దానిచేతనే ముందు కల్యాణమును పొందుచున్నాఁడు. ఈకరుణబుద్ధిచే నాస్వామి "సర్వదా" అని చెప్పుచున్నాఁడు.

శ్రీయజ్ఞవారాహ గీతాటీకాకారుఁడు శమదమసమాధానములు మూడింటియొక్కయు పర్యవసానము శ్రవణమునందే చేయుచున్నాఁడు. శమదమసమాధాన సాధకుఁడు ఇంద్రియములును, మనోవృత్తియు శ్రవణ వ్యతిరిక్త అన్యవిషయంబులనుంచి త్రిప్పి శ్రవణమునందే నిలుపవలెను; అని వ్రాయుచున్నాఁడు. వానినడుగవలెను—ఆర్యా! ఆసాధకుఁడు మొదలు సాధనచతుష్టయము సంపాదించి తరువాత శ్రవణమునకు ఆరంభము చేయుచున్నాఁడా? లేక మొదలు శ్రవణమునకు ఆరంభముచేసి తరువాత సాధన చతుష్టయము సంపాదించుచున్నాఁడా? మీరు చెప్పినప్రకారమో, మొదలు శ్రవణము నారంభించి తరువాత శమాదిసాధనమునందు చెప్పఁబడిన అంతఃకరణవృత్తి బాహ్యపదార్థములనుంచి త్రిప్పి తాను పూర్వము ఆరంభించినదే శ్రవణాదికమో, ఆశ్రవణమునందు నిలుపవలయునను. వేదశాస్త్రమునందో, సాధనచతుష్టయము మొదలు సంపాదించి తరువాత శ్రవణమునందు ప్రవృత్తము గావలెను?

శ్రీమత్పరమహంసవిద్యారణ్యస్వామి అపరోక్షానుభూతియొక్క వ్యాఖ్యయందు ఇట్లనుచున్నాఁడు—

"చిత్తైకాగ్ర్యంతు సంలక్ష్యే సమాధానమితి స్మృతమ్. అ. వ."

తు పునః సంలక్ష్యే "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" ఇత్యాదిశ్రుతిలక్ష్యే ప్రత్యగభిన్నే బ్రహ్మణి చిత్తైకాగ్ర్యం తదేకజిజ్ఞాసేత్యర్థః తత్ సమాధానమితి స్మృతమ్.

భావార్థము—సదేవసోమ్యేత్యాదిశ్రుతులయొక్క లక్ష్యార్థమగు ప్రత్యక్కగు అభిన్నమగు ఏబ్రహ్మమో, దానియందు చిత్తముయొక్క ఏకాగ్రత

చేయవలయును. నాస్వామి ఈప్రకారముగ సమాధానముయొక్క లక్షణము చెప్పి కడపట "తదేకజిజ్ఞాసేత్యర్థః" అని చెప్పుచున్నాఁడు. కరుణాసాగరుఁడైన నాస్వామియొక్క సర్వజ్ఞత ఎంతవర్ణించినకూడ తక్కువయే.

"అథాతో బ్రహ్మజిజ్ఞాసా" ఈప్రథమసూత్రముయొక్క అర్థప్రకారముగ బ్రహ్మజ్ఞానముయొక్క ఉత్కటేచ్ఛ [తీవ్రతరమైనట్టిఆశ] ఏది గలదో, దానియందు సమాధానసాధకుఁడు చిత్తైకాగ్ర్యము చేయవలయును; ఇది నాస్వామియొక్క అభిప్రాయము.

సమాధానార్థముయొక్క సకలపక్షములందు ఇది ఆచలపక్షముగ నున్నది. ఇది ఎవ్వనిచేతను చలాయమానముకాదు. ఇదేపక్షము సర్వోత్కృష్టముగ నున్నది.

ఈప్రకారము నాశక్త్యనుసారముగ సమాధానలక్షణమును చెప్పుచున్నాను. దానిమీఁదఁగూడ ఎవఁడేని దుర్గ్రహముచే "ఇట్లుగాదు. శుద్ధబ్రహ్మంబునందే సర్వకాలము చిత్తమును నిలుపుటయే సమాధానము." అని నపుడు వానితోడ వాదముచేయుటకు నాకేమియు శక్తిలేదు. అయినను కడపట "శుద్ధబ్రహ్మంబునందే సర్వకాలము చిత్తైకాగ్ర్యము చేసినఁగూడ "ఆ బ్రహ్మము లేక ఈబ్రహ్మము" అని ఈప్రకారముగ తనకన్న వేఱేయని కల్పించి బ్రహ్మంబునందు సమాధానసాధకుఁడు చిత్తైకాగ్ర్యము చేయుచున్నాఁడు; [ఈప్రకారముగ చిత్తైకాగ్ర్యము చేసినపుడు ఆది శుద్ధబ్రహ్మమని సిద్ధమేకాదు. ఎందుకనఁగా—శుద్ధబ్రహ్మమో, అహంబ్రహ్మాస్మివృత్తికి విషయము; అని ఇదంత, తత్త్వవృత్తికి విషయమేకాదు.] గాని నిదిధ్యాసనవంతునివలె "నేను బ్రహ్మము" అనునీప్రకారముగ బ్రహ్మముతో తనకు అభేదమును నిశ్చయించి శుద్ధబ్రహ్మంబునందు చిత్తైకాగ్ర్యము చేయఁడు"అని నేను నా సదాగ్రహమును విడువనేవిడువను.

(౯) వైరాగ్యముచేత విషయత్యాగము చేసినను మరల ఎప్పుడేని అప్రయత్నముగ విషయప్రాప్తి అయిన యెడల విచార పూర్వకముగా తిరస్కరించుట ఉపరతి యనఁబడును [1]

---

1 వాంతిచేయఁబడిన పదార్థమునందు ఇచ్ఛ గలుగదు ; తిరస్కార బుద్ధి గలుగును. అట్లు వైరాగ్యప్రసంగమునందు స్త్రీధనాది సకలవిషయములను దోషరూపమని యెఱిఁగి పరిత్యాగముచేసినను మరల అప్రయత్నముచేత ప్రాప్తమైన విషయముయొక్క తిరస్కారమువలనఁ గలిగినవిషయేచ్ఛయొక్క యభావమును ఉపరతి యనఁబడును. ఈయుపరతి పునరోభగమునందు ఆదీనతారూపముగా నున్నది. ఇదియె వైరాగ్యమునకు ఫలము [పరిపక్వావస్థ] ఏలాగుననఁగా—పురుషునకు ఇచ్ఛపుట్టినతరువాత అది పూర్ణమగువరకు మనస్సు దీనమగుచున్నది. ఇచ్ఛయొక్క విషయము సంపాదించు ప్రయత్నమునందును మనస్సు దీనమగుచున్నది. వైరాగ్యహీనపురుషునకు విషయమునందు ఆలంబుద్ధి యుండుటవలన తీవ్రమగు ఇచ్ఛయును, తీవ్రమగు ప్రయత్నమును కలుగుచున్నవి. వానివలన వాఁడు ఎప్పటికిని దీనమనస్కుఁడై యున్నాఁడు. వైరాగ్యశీలపురుషుఁడు విషయమునందు తిరస్కారబుద్ధి చేయుచున్నాఁడు ; విషయముకొఱకు ప్రయత్నము చేయఁడు ; అందువలన వానిమనస్సు దీనముగాలేదు. అయినను వైరాగ్యపురుషుఁడు ప్రయత్నముచేయక సహజగతి ప్రాప్తవిషయముయొక్క కదాచిత్తుగా సేవనము చేయుచున్నాఁడు. అందువలన విషయము ప్రాప్తమైనతరువాత అది సేవనము చేయుటకొఱకు ఇచ్ఛ జనించుచున్నది; దానివలన కదాచిత్తుగా మనస్సు దీనమగుచున్నది. ఉపరతి పురుషుఁడు సహజప్రాప్త విషయమునందు కూడ తిరస్కారబుద్ధి చేయుచున్నాఁడు ; గనుక వానికి ప్రాప్తవిషయము సేవించుటయందు కూడ ఇచ్ఛ జనింపదు. ఈరీతిగ వైరాగ్యవంతునికన్న కూడ ఉపరతివంతుని మనస్సునందు

ఆదీనత ఉత్కృష్టముగ నుండుటవలన ఉపరతి వైరాగ్యముయొక్క ఫలమని ఎఱుఁగవలెను.

"విషయేభ్యః పరావృత్తిః పరమోపరతిర్మతా."

ఈఅపరోక్షానుభూతివచనముమీఁద దోషదృష్టిచేవిషయగ్రహణము యొక్క అనిచ్ఛ అని శ్రీవిద్యారణ్యస్వామి అర్థము చెప్పి కడపట "అనయా సర్వకర్మ సంన్యాసో లక్ష్యతే" అని సంన్యాసముయొక్క ఆపేక్ష చూపుచున్నాఁడు. ఇంకఁగొన్ని వేదాంతగ్రంథములందు కూడ సన్యాసాపేక్ష చెప్పఁబడియున్నది. ఈటిప్పణమునందును ఆరంభమునుంచి ఉపరతిలక్షణము ఏది చెప్పఁబడినదో, ఆది సంన్యాసమని పేరుమాత్రము పెట్టలేదు; గాని సంన్యాసార్థవాచకమే యున్నది. "సంన్యస్య శ్రవణం కుర్యాత్" అని శ్రుతివచనము కూడ ఉన్నది. ఈసంన్యాసము శిఖాసూత్రాదిత్యాగరూపము కాదు.

"కామ్యానాం కర్మణాం న్యాసం సంన్యాసం కవయో విదుః."
"అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః,
స సంన్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్న చాక్రియః."

మొదలను భగవదుక్తిప్రకారముగ గృహస్థునకుకూడ ఈసంన్యాసము సాధింపఁబడినదిగ నున్నది. [విస్తారముచే సంన్యాసలక్షణము ముందు చెప్పఁబడును; గనుక ఇచ్చట ఎక్కువ వ్రాయలేదు. తారుణ్యావస్థగలవారు గృహస్థాశ్రములయిన నాజిజ్ఞాసువులు సంన్యాసముయొక్క పేరు విని "ఇదిఏమిపీడ మధ్యమందు" అని భయపడుచున్నారు; వారియొక్క ఆభయముపోఁగొట్టి దిగ్దర్శన మాత్రము చేయుచున్నాను.]

హిందుస్థాని మూలగ్రంథమునందు శ్రీనిశ్చలదాసపండితాచార్యుఁడు తనకవితయందు—

"సాధనసహితకర్మసబత్యాగై లఖవిఖసమవిషయనతైంభాగై,
దృగ్నారీలఖహ్వాజియగ్లానా యహలచ్ఛనడపరామపచ్ఛానా."

(6) శీతోష్ణక్షుత్పిపాసాదులను సహించుట తితిక్ష యనఁ బడును [1]

అని చెప్పుచున్నాఁడు. ఇచ్చట అన్ని విషయములయొక్క తిరస్కారము ఒకసారి చెప్పి మరల స్త్రీతిరస్కారమును చెప్పుచున్నాఁడు. ఇచ్చట పునరుక్తి యున్నది. అందువలన అన్నివిషయములకన్న ఎక్కువ ఇంకవేఱే స్త్రీతిరస్కారసంపాదకమగు టిప్పణము వ్రాయవలెనని కదాచిత్తుగ మనస్సులో వచ్చుచున్నది; అయినను అట్లు కాదు. "విషయేభ్యః పరావృత్తిః" అని వచనము అపరోక్షానుభూతియందుండగ వ్యాఖ్యాకారుఁడైన శ్రీస్వామి "శబ్దాది విషయేభ్యో" అని చెప్పుచున్నాఁడు. అట్లు పండితునిఅభిప్రాయము కూడ స్త్రీ మొదలగు విషయమని యున్నది; ద్విరుక్తి కాదు; గనుక స్త్రీదూషకమగు ఇంకొక్కటిప్పణము వ్రాయలేదు.

సామాన్యబుద్ధిచే చూచినయెడల వైరాగ్యము, శమము, దమము, ఉపరతి, మఱియు సమాధానము ఈఐదింటియందు అర్థము ఒకటిగ కనఁబడుచున్నది. పరస్పరములందు కొంచెముకొంచెము భేదము వర్తించుచున్నది. వైరాగ్యము, ఉపరతి ఈరెంటియందో, భేదము లేశముగ నున్నది. అట్లు శమము, దమము, సమాధానము ఈమూడింటియందును భేదము లేశలేశముగ నున్నది. శాస్త్రకారులబుద్ధి అతిసూక్ష్ముగనుండుటవలన అది సహజము స్పష్టముగ కనఁబడుచున్నది; సామాన్యబుద్ధిగలవానికి కష్టముగ నున్నది.

1 తితిక్షాధర్మమయొక్క విచారము ముత్యములజల్లెడవలె నుండును. ఎట్లనగా—పెద్దవిచిన్నవికూడిన ముత్యములరాసిలో తనకుఁ గావలసిన ప్రమాణముగల ముత్యముల నేరికొనుటకు మొదలు వలసినంతటి ప్రమాణముగల ముత్యములను వానికిఁదగినట్టి ఛిద్రములుగల జల్లెడలో గాలింపవలయును. అప్పుడు చిన్నవన్నియు జారిపోవును. మరల కించిదధికఛిద్రముల జల్లెడలో గాలించినఁ దనకువలసినవియే నిలుచును. ఈన్యాయముగానే చూడుము—శీతోష్ణక్షుత్తృష్ణాదులు సకలప్రాణులకును సంభవించును. ఎప్పుడాతాపము

ఈశమాదిషట్కసంపత్తియందు చెప్పఁబడిన సాధనములు

సంప్రాప్తమగునో, అప్పుడు దానిని సకలజీవులు సహింతురు; అందువలన తితిక్షాధర్మము అందరికి సహజముగానే సిద్ధము. మఱియుఁ నెట్లు ఆహారనిద్రా భయమైథునాది సహజధర్మములు ఎవ్వరిచేతను నేర్పవలసినది లేదో, అట్లు తితిక్షాధర్మమును నేర్పవలసినది లేదు. వేదముచేతనో, తితిక్షాధర్మముయొక్క విధానము చేయఁబడియున్నది; గనుక తితిక్షాధర్మలక్షణము ఇట్లు నియమింప వచ్చును—సకలప్రాణులు శీతోష్ణాది తాపములు సంప్రాప్తములైనప్పుడు వలదు వలదనుచు హాహాకారముతో సహింతురు; అట్లు సహించుటను తితిక్ష యనఁ గూడదు. మఱియుఁ నెవ్వఁడేని రాక్షసస్వభావముగల మనుష్యుఁడు కావలయు నని యనేకప్రకారములుగా తనచేతనే తనశరీరమునకు బాధ జేసికొనును; అదియుం తితిక్ష గాదు. అట్లుగాక దైవగతివలన ప్రాప్తమైన శీతోష్ణాది తాపములను మనస్సునందు ఖేదముపొందక సహించుట తితిక్ష యనవలయును.

శ్రీమత్పరివ్రాజకాచార్యుని చేత వివేకచూడామణియందు తితిక్షాలక్షణము ఇట్లు వ్రాయఁబడియున్నది.—

"సహనం సర్వదుఃఖానాం అప్రతీకారపూర్వకమ్,
చింతావిలాపరహితం సా తితిక్షా నిగద్యతే."

ఈయభిప్రాయానుసారమే మీఁద వ్రాయఁబడియున్నది. శీతము ఉష్ణము; క్షుధ, తృష మొదలగు రెండురెండు దుఃఖములయొక్క సముదాయరూపద్వంద్వము ఏది గలదో, ఆద్వంద్వదుఃఖముయొక్క సహించుటయే తితిక్ష యనవలయును; జ్వరము, కాసము మొదలగు ఒక్కొక్క దుఃఖముయొక్క సహించుట తితిక్ష కాదు. అని కొందఱు దురాగ్రహము చేయుచున్నారు. విచారవంతునియొద్ద కూడ ఒక్కొక్క అస్వస్థమైనట్టి అవిచారము వర్తించుచున్నది; దానియొక్క ఉదాహరణము ఉక్తదురాగ్రహము. ఈదురాగ్రహముయొక్క నిరాకరణము "సహనం సర్వదుఃఖానామ్" ఈ స్వామివచనమునందు సహజముగానే యగుచున్నది.

ఆఱును జేరి యొకటే సాధనము [1] అనఁబడును. ఈరీతిగాఁ జూచి నపుడు సాధనములు తొమ్మిది గావు; నాల్గే యగుచున్నవి. వివేకి జనులు ప్రాచీనకాలమునుండి సాధనములు నాల్గేయనుచున్నారు.

9. ముముక్షుతాలక్షణము

అనర్థనివృత్తి, మఱియు పరమానందప్రాప్తి ఈ రెండును గూడి మోక్షస్వరూప మనఁబడును. తదిచ్ఛను ముముక్షుత [2]

---

1 ఎట్లు ఆద్దమునకు పారదము మొదలగు పదార్థము బూయనియెడల నేత్రవృత్తి బయిటికిఁ బోవునో, మఱియుఁ బూసినయెడలఁ బోదో, అట్లు అంతఃకరణమునుండి యింద్రియవృత్తి బయిటికిఁ బోవు ప్రసంగమునందు నింద్రియవృత్తియొక్క నిరోధము చేయనియెడల వృత్తి బయిటికి విషయము వరకుఁ బోవును; నిరోధము జేసినయెడలఁ బోదు. ఆఇంద్రియవృత్తినిరోధమునకు దమమని పేరు. ఆదమము లేక మనోవృత్తి నిరోధరూపమగు శమము సిద్ధింపదు. మఱియు కళ్లెముబిగింపని యశ్వము న్యాయమున శమము లేక దమము సిద్ధింపదు. ఈరీతిగా శమదమములకుఁ బరస్పరాపేక్ష గలదు. అట్లే షట్కసంపత్త్యంశర్గతమైన పూర్వోత్తరమగు రెండురెండు సాధనములకుఁ బరస్పరాపేక్షఁ గలదు. [ఆవశ్యకత లేదని ఎఱిఁగి పరస్పరాపేక్షయొక్క విస్తారము ఇచ్చట జేయలేదు.] అనేకసుపర్ణమణులుగూడి యొకమాలయగునటుల శమాదిసాధనములు ఆఱును గూడి యొకసాధనమగును; అందువలన దానిని శమాది షట్కమందురు.

2 క్షుధానివృత్తము అన్నాపేక్షయు తృషానివృత్తము జలాపేక్షయుఁ గలుగు న్యాయమున ముముక్షుత సకల సాధనములకు మొదలే కలుగుచున్నది. ఏలయన ప్రయోజనములేక మందుఁడైనను ఏకార్యంబునందు ప్రవర్తింపఁడు. అయిన నాముముక్షుత సకలసాధనములకన్న మొదలు మందమైయుండును. మరియు నెంతెంత వివేకాదిసాధనము లొక్కొక్కటి సిద్ధించునో,

యనవలయును ఈముముక్షుత తీవ్రమందాది భేదముచేత త్రివిధముగ నున్నది.

10. సాధనసంఖ్య

వివేకాదులు నాల్గు, శ్రవణ మనన నిదిధ్యాసనములని

ఆంతంత తీవ్రమగును. ఆతీవ్రముముక్షుతయే శ్రవణాదికమునందుఁ బ్రవర్తింపఁజేయును.

"అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అనునీ ప్రథమసూత్రమయొక్క యభిప్రాయము జిజ్ఞాస యనగా—బ్రహ్మజ్ఞానమునం దుత్కంఠచెచ్చ. ఎట్లు వైద్యశాస్త్రమునందుఁ జెప్పఁబడిన 1 శాకభుక్, 2 మితభుక్, 3 అశాకభుక్ అని యీప్రకారముగా తుథ త్రివిధము. వానిలో—

(1) శాకభుక్కనఁగా—వ్యంజన బాహుళ్యముండియు నొకొక్కదానియం దొకొక్కదోష మారోపించి యన్నిటినిదాఁకియుఁ దాఁకనట్లు భుజించుట.

(2) మితభుక్కనఁగా—వేళకు మితముగా భుజించుట. [అధికమారగించిన జీర్ణముగామిచే మితాహారము గలిగియుండుట.]

(3) అశాకభుక్కనఁగా—భస్మకరోగమున జఠరాగ్ని అత్యంత ప్రదీప్తమగుటవలన నేమితినుదును నేమితినుదునను నిట్టియిచ్ఛ యెల్లప్పుడును ఉండుట. పక్వాపక్వముల భక్షించియు తత్కాలమున జీర్ణమై యెల్లప్పుడు తుథాతురుఁడై యుండుట.

ఈరీతిగా తీవ్రత్వమధ్యత్వమందత్వభేదములచేత త్రివిధమైన తుథాన్యాయమున ముముక్షుతయుఁ ద్రివిధముగా నున్నది. దానిలో నెంతెంత తీవ్రతాధిక్యముండునో, అంతంత యుత్తమము. ఆయుత్తమముముక్షుతమే శీఘ్రముగా బ్రహ్మప్రాప్తికి హేతువగును; మఱియు తదితర ముముక్షుతయు శక్త్యనుసారముగ దీర్ఘకాలమున హేతువగును.

మూఁడు, మఱియు తత్త్వంపదార్థశోధనము [1] ఒకటి యిన్నియుఁ జేరి జ్ఞానసాధనములు ఎనిమిదిగానున్నవి. ఇందువలన వానిని వివేకాద్యష్టకమందురు. [2]

---

1 చైతన్యజడములయొక్క కారణకార్యభావము, అధిష్ఠానాధ్యస్తభావము, ద్రష్ట్రదృశ్యభావము, మఱియు సాక్షిసాక్ష్యభావము అను నీప్రకారముగ సంబంధములు శాస్త్రమునందుఁ జెప్పఁబడినవి. [వ్యాపకమైన శుద్ధచైతన్యమునందయిననో, ఒకఅధిష్ఠానాధ్యస్తభావముదప్ప వేఱొక్క సంబంధము సంభవింపదు. ఉపాధిస్థచైతన్యమునందు అధిష్ఠానాధ్యస్తభావమును, ద్రష్ట్రదృశ్యభావమును, సాక్షిసాక్ష్యభావమును ఈమూఁడు సంబంధములు సంభవించుచున్నవి; గాని కారణకార్యభావసంబంధము సంభవింపదు. విశిష్టచైతన్యమునందు కారణకార్యభావసంబంధము సంభవించుచున్నది; గాని ఇంకొక్కసంబంధము సంభవింపదు.] వీనిని శాస్త్రోక్తమైన యనేక ప్రక్రియలచేత విచారించి క్షీరనీర విభాగన్యాయమున లేక నవనీతతక్రవిభాగన్యాయమున ఏచైతన్యజడవిభాగము చేయఁబడుచున్నదో, దానిని పదార్థశోధనమందురు.

వేదాంతశాస్త్రోక్త సర్వప్రక్రియలకు ఈయర్థమందే తాత్పర్యము. మఱియు ఈయర్థమే మహావాక్యములయొక్క ఆర్థబోధమునం దుపయోగించును; కావున ఉక్తపదార్థశోధనమును ముముక్షువు ఆవశ్యముగా చేయవలయును.

2 యోగవాసిష్ఠము మొదలగు కొన్ని వేదాంతగ్రంథములందు మనోనాశము, వాసనాక్షయము అని ఈరెండుసాధనములు అధికముచెప్పి సాధనసంఖ్య పదియని చెప్పఁబడియున్నది. గాని ఈరెండుసాధనములు జీవన్ముక్తినిమిత్తము చెప్పలేదు; ఇవి జీవన్ముక్తిసుఖనిమిత్తము చెప్పఁబడియున్నవి. జీవన్ముక్తికొఱకయిననో, ఇచ్చట చెప్పఁబడిన వివేకాద్యష్టకము చాలు.

11. అంతరంగబహిరంగసాధనములు [1]

ఈవివేకాదష్టకము అంతరంగ సాధన మనఁబడును. మఱియు యజ్ఞాదికర్మము బహిరంగ సాధన మనఁబడును. ఇందు లో జిజ్ఞాసువైనవాఁడు బహిరంగసాధనములను త్యజించి [2] యంతరంగసాధనములను అవలంబింపవలయును.

---

1 ఎట్లు ధనుర్ముక్తబాణము లక్ష్యసమీపము తగిలిన అంతరంగ మందురో, అట్లు జ్ఞానసన్నిధి చేరునట్టి వివేకాద్యష్ట సాధనములు అంతరంగ మనఁబడును. మఱియు ఎట్లు ధనుర్ముక్తబాణము లక్ష్యమునకు దూరమున తగిలిన బహిరంగమందురో, అట్లు జ్ఞానమునకు దూరమైన యజ్ఞకర్మము, మూర్త్యుపాసన ఇవి బహిరంగసాధనమనఁబడును. లేక ధనుర్ముక్తబాణముఁబో బాణము అంతరంగమనియు, ధనుస్సు బహిరంగమనియు తెలియవలెను.

2 మూలగ్రంథమునందు బహిరంగసాధనములను త్యజించి యంతరంగసాధనముల నవలంబింపవలయును; అని ఏది చెప్పఁబడియున్నదో, అది కేవల జిజ్ఞాసువునకే చెప్పఁబడియున్నది; అని తెలియవలెను; సర్వపురుషులకు చెప్పఁబడియున్నది; అని తెలియఁగూడదు. ఎందుకనఁగా—

కూపమునఁబడిన పురుషుఁడు మొదిలు పృథ్వీమూలాశ్రయము నవలంబించును; వెనుక దయాళువైన యొకపురుషుఁడు రజ్జువును విడిచెనేని అప్పుడు దానిని పట్టుకొని పూర్వావలంబత్యాగము చేయును; అట్లుగాక రజ్జ్వాశ్రయమునకుమున్ను పూర్వాశ్రయత్యాగము చేయునేని ఉభయతోభ్రష్టుఁడై కూపమున మునుఁగును. అట్లు జన్మమరణమను జలముచే నిండిన సంసారమను కూపమునందుఁబడిన పామరజీవుఁడు సత్సంగాదుల మాహాత్మ్యముచే కర్మోపాసనాది బహిరంగసాధనమునందు ప్రవృత్తుఁడగును; అనంతరము దయాళుఁడైన ఈశ్వరునియొక్క కృపవలన వివేకాదిసాధనముల నాచరించును. ఆపురుషుఁడు వివేకాద్యంతరంగసాధనప్రాప్తియైన పిదప కర్మాదిబహిరంగసాధనము

ఏసాధనమునకు శ్రవణమునందు లేక జ్ఞానమునందు ప్రత్యక్షఫలము గలుగునో, దానికి అంతరంగ మనిపేరు. వివేకాది చతుష్టయమునకు శ్రవణమునందుపయోగము. ఏలయనఁగా—వివేకాదికము లేక బహిర్ముఖజనులకు శ్రవణము కాఁజాలదు. శ్రవణాది త్రయమునకు జ్ఞానమునందుపయోగము. ఏలయనఁగా—శ్రవణాదికము లేక ఆత్మజ్ఞానము గల్గుగదు. అట్లే తత్పదార్థము, త్వంపదార్థము లెలియక అభేదజ్ఞానము గలుగదు. అందువలన నీవివేకాదష్టకమును అంతరంగసాధన మందురు.

దేనిచే జ్ఞానమునందు, లేక శ్రవణమునందు ప్రత్యక్ష ఫలము కలుగదో, అయినను అంతఃకరణశుద్ధిరూప ఫలము మాత్రము గలుగునో, దానిని బహిరంగసాధన మందురు. ఇట్టిది యజ్ఞాదికర్మము యజ్ఞాదికర్మము సంసారసాధనమగుటవలన దానిచే నంతఃకరణశుద్ధి సంభవింప కుండినను అది సకాముఁడైన పురుషునకు సంసారహేతువగును; నిష్కాముఁడైన పురుషునకు అంతఃకరణశుద్ధికి హేతువగును. ఈరీతిగా నిష్కామ పురుషునకు అంతఃకరణశుద్ధిద్వారమున జ్ఞానమునకు హేతువగుటవలన దానిని బహిరంగ మందురు. [1]మఱియు దానియవేక్షచేత వివేకా

యొక్క త్యాగము చేసినయెడల ఉచితము; అంతరంగసాధనప్రాప్తిలేక బహిరంగసాధనత్యాగము చేయఁనేని అప్పుడాజీవుఁడు ఉభయభ్రష్టుఁడై సంసారకూపమున మునిఁగిపోవును.

1 ఒకరసాయనవేత్త తనశిష్యుని సమీపమునఁ గూర్చుండఁబెట్టుకొని ప్రగలితతామ్రమునందు పల్లీరసమును విడిచి రసాయనముచేసి చూపెను; తరువాత అతఁడు తీర్థయాత్రయందు అనేకవర్షములు సంచరించుచుండెను; పెనుక నతనిశిష్యుఁడు రసాయనము చేయనారంభించెను; అప్పుడు రసాయనము

దికములను అంతరంగమందురు. బహిరంగమని దూరమునకు పేరు. అంతరంగమని సమీపమునకు పేరు. యజ్ఞాదికర్మమును, తత్సాధనమగు స్త్రీధనాదికమును పరిత్యజించినవాఁడు జ్ఞానాధికారి యగును. ఈరీతిగా జ్ఞానాధికారియందు యజ్ఞాదులు సంభవింపనందున నవి దూరమనియు వివేకాదులు సంభవించుటవలన నవి సమీపమనియు చెప్పబడియున్నవి.

12. వివేకాదికమునకు అంతరంగత.

మీఁదఁ జెప్పఁబడిన ప్రకారముగ జ్ఞానాధికారియందు వివేకాద్యష్టకము సమీపముగానుండినను ఆయష్టవిధసాధనంబులందు రెండుతరగతులుండుటవలన ఇంతభేదము కలుగుచున్నది- వివేకాదులనాల్గింటియొక్క అపేక్షచేత శ్రవణాదికము అంతరంగముగాను, శ్రవణాదులనాల్గింటియొక్క అపేక్షచేత వివేకాదికము బహిరంగముగాను ఉన్నది.

వివేకాదికమునకు శ్రవణంబునందు ప్రత్యక్షఫలము. మఱియును జిజ్ఞాసువ్యసను ఎట్లు శ్రవణాదికము ఉపాదేయమో,

---

కాలేదు. గురువు మరలివచ్చెను; ఆతఁడాసర్వవృత్తాంతమును విని ఇట్లను చున్నాఁడు—ఈపల్లీరసమే తామ్రమునందు చేయఁబడఁచి సరిగా వేయుటవలన రసాయనము గానేరదు; దరిద్రతయగును; చేయి త్రిప్పి వేసినయెడల రసాయనసిద్ధియై దారిద్ర్య నివృత్తమగును; అవిధముగ గురువుచెప్పినవెనుక శిష్యుఁడట్లుచేసెను; వెంటనే రసాయనసిద్ధి గలిగెను; అట్లు శాస్త్రరూపుఁడైన గురువుచేత జీవునకు చిత్తశుద్ధిరూప రసాయన సిద్ధికొఱకు ఏకర్మ బోధింపఁబడినదో, దానిని సకాముఁడై చేసినయెడల చిత్తశుద్ధిరూపమగు రసాయనసిద్ధి గాఁజాలదు; అయితే సంసారవృద్ధి గలుగును; అదేకర్మము నిష్కాముఁడై చేసినయెడల చిత్తశుద్ధియై క్రమముగా సంసారనివృత్తి గల్గును.

[గ్రాహ్యమో] అట్లు వివేకాదికమును జిజ్ఞాసువునకు ఉపాదేయము; యజ్ఞాదికము ఎట్లు హేయమో, [త్యాజ్యమో] అట్లు వివేకాదికము హేయముకాదు. అట్లే యజ్ఞాదికాపేక్ష చేతను వివేకాదికము అంతరంగముగనున్నది. కావున వివేకాదికము అంతరంగ మనఁబడును.[1] అన్యగ్రంథకారులును దానిని అంతరంగమందురు. ఆవివేకాదిచతుష్టయమే శ్రవణాది చతుష్టయాపేక్ష చేత ఇచ్చట బహిరంగమనఁబడుచున్నది. [శ్రవణాదుల యొక్క అపేక్ష చేత వివేకాదులను బహిరంగ మనుటవలన అంతరంగమనుదానితో విరోధము సంభవింపదు.]

ఈవిధముగ వివేకాదిచతుష్టయంబునకు అపేక్షాభేదముచే అంతరంగమనియు, బహిరంగమనియు అనుట ఘటిల్లుచున్నది.

13. ముఖ్యమైన యంతరంగసాధనము మహావాక్యము, శ్రవణాదులలక్షణములు.

విచారమువలన చూచినట్టయిన జ్ఞానమునకు ముఖ్యమైన అంతరంగసాధనము తత్త్వమస్యాదిమహావాక్యమే యగును. శ్రవణాదికముగాదు. ఏలయనఁగా—

---

1 వివేకాది చతుస్సాధనరహితుఁడైన బహిర్ముఖపురుషునకు వేదాంతశాస్త్రముయొక్క ఆదరసహితశ్రవణము గాఁజాలదు; అవి సాధనసహితునకు గాఁజాలును; ఈరీతిగా శ్రవణమునందు వివేకానులకుఁ బ్రయోజనము; అట్లు శ్రవణాదిరహితునకు దృఢజ్ఞానము గానేరదు; శ్రవణాదిసహితునకు గాఁజాలును; ఈరీతిగా జ్ఞానమునందు శ్రవణాదికముయొక్క ఉపయోగము; అందువలన సంపూర్ణవివేకాద్యష్టకమును అంతరంగ మనవలయును.

(1) యుక్తిబలన వేదాంతవాక్యముయొక్క తాత్పర్య నిశ్చయంబునకు శ్రవణమందురు. 1

---

1 "పర్వతో వహ్నిమాన్ ధూమాత్" ఈస్థానమునందు ధూమమును జూచి పర్వతమునిందఁ గన్నియున్నదని నిశ్చయము అగుచున్నది. [ఈసంగతి ముందు అనుమానప్రమాణవిచారమునందు చెప్పఁబడును.] అందువలన ఆధూమమును అగ్నియొక్క లింగమనుచున్నారు. అలాగు వేదాంతమునకు సత్తామాత్రమైన అద్వితీయబ్రహ్మంబునందే తాత్పర్యము దానిని నిశ్చయించుటకు షడ్లింగములు గలవు. ఇచ్చట యుక్తిశబ్దముచేత వానికి గ్రహణము. ఆషడ్లింగములు—

(1) ఉపక్రమోపసంహారములయొక్క ఏకరూపత అనఁగా—ప్రకరణారంభమునందు ఏయర్థము చెప్పఁబడినదో, ఆయర్థమే ప్రకరణాంతమునందు చెప్పుట. ఈలక్షణానుసారమే ఉపనిషత్తులందు—

"సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" "ఏకమేవాద్వితీయం బ్రహ్మ"

మొదలగు శ్రుతులచే సృష్టికిపూర్వము ఈజగత్తు నామరూపరహితమై సత్తామాత్రమై ద్వితీయరహితమైనట్టి ఒక బ్రహ్మరూపమై యున్నది. అని ఈప్రకారముగ ఆరంభమునందు బ్రహ్మముయొక్క సత్తామాత్రత, అద్వితీయత ప్రతిపాదించి—

"ఐతదాత్మ్యమిదంసర్వంతత్సత్యంసఆత్మా" "సర్వంఖల్విదం బ్రహ్మ"

మొదలగు శ్రుతులచే ఈప్రతీయమానమైనట్టి సమస్తజగత్తు పూర్వమునందు చెప్పఁబడిన ఆసత్తామాత్రబ్రహ్మరూపమే యున్నది. ఆదే సత్యము అని ఈప్రకారముగ అంతమునందు కూడ సత్తామాత్రమైన బ్రహ్మము ప్రతిపాదింపఁబడినది; దీనివలన సత్తామాత్రమై ఆద్వితీయమైన బ్రహ్మముయొక్క ప్రతిపాదనమునందు ఉపనిషత్తులయొక్క తాత్పర్యము తెలియఁబడుచున్నది; గనుక ఉపక్రమోపసంహారముల యొక్క ఏకరూపత వేదాంతవాక్యతాత్పర్యముయొక్క లింగమని చెప్పఁబడియున్నది. ఇది ప్రథమలింగము.

(2) అభ్యాసము అనఁగా—ఎట్లు ఉపాసకుఁడు "భగవద్దర్శనము కావలెను" అనునీయొక అభిలాష మనస్సునందు దృఢముగ నుంచుకొని అనేక స్తోత్రములను, పూజానమస్కారాదులను, భగవన్నామోచ్చారణమును పలుమాఱు చేయుచున్నాఁడో. అట్లు ఒకేయర్థము వేర్వేఱె అనేకప్రకారములచే పలుమాఱు చెప్పుట, వినుట. ఈలక్షణానుసారమే ఛాందోగ్యోపనిషత్తునందు శ్వేతకేతువను పుత్రునిగుఱించి ఉద్దాలకుఁడను పిత వేర్వేఱె ప్రకారముగ జగత్కర్తయైన ఈశ్వరునియొక్క వర్ణనముజేసి "వాఁడు నీవు" ఈయర్థబోధకమైనట్టి "తత్త్వమసి" అనువాక్యము తొమ్మిదిమాఱులు చెప్పుచున్నాఁడు. ఈవిధముగ అభ్యాసమునందు గూడ సత్తామాత్రమైన అద్వితీయబ్రహ్మంబునందు వేదాంతములయొక్క తాత్పర్యముండుటవలన అభ్యాసమును ఒకలింగమని చెప్పఁబడియున్నది. ఇది ద్వితీయలింగము.

(3) అపూర్వత యనఁగా సామాన్యతఃసకలపదార్థముల వ్యవస్థయొక్క సామాన్యపద్ధతి ఏది గలదో, ఆపద్ధతిగాక వ్యవస్థయందు ఏదొక్క విశేషపద్ధతి ఎక్కడ కనఁబడుచున్నదో, అక్కడ అపూర్వత అనుచున్నారు. ఆప్రసిద్ధార్థమునకు అపూర్వమందురు; ఈరీతిగా అపూర్వత, ఆశ్చర్యకారకత, ఆద్భుతత ఈమూఁడుశబ్దములందు అభిప్రాయము ఒకటిగ నున్నది. ఈలక్షణానుసారముగ అపూర్వత లక్షణమునందు బ్రహ్మభిన్నసకలపదార్థములకన్న విశేషత ఉపనిషత్తులందు చెప్పఁబడియున్నది—

"అత్రమానకిలసతోన్యనసిద్ధాలస"

బ్రహ్మభిన్నములైన సకలపదార్థములందు కొన్నిపదార్థములయొక్క జ్ఞానము రెండుప్రమాణములచే కొన్నిటియొక్క జ్ఞానము అనేకప్రమాణములచే నగుచున్నది. [ప్రత్యక్షానుమానాది ప్రమాణములు ఆఱుఉన్నవి; వాని సంగతి ముందు చెప్పఁబడును.] సత్తామాత్రమైన అద్వితీయబ్రహ్మము అట్లు కాదు; దానియొక్క జ్ఞానము ఒక ఉపనిషద్రూపశబ్దప్రమాణము దప్ప వేఱే

ఏప్రమాణముచేతను ఘటిల్లదు; [బ్రహ్మజ్ఞానమును గుఱించి శబ్దప్రమాణము ముఖ్యము, మనస్సు సహకారి; మఱియుం మనస్సు ముఖ్యప్రమాణము, శబ్దము సహకారి; అని ఈప్రకారముగ వేదాంతశాస్త్రమునందు రెండుపక్షములు చెప్పఁబడినను ప్రథమపక్షముననుసరించి ఇచ్చట వ్రాయఁబడియున్నది.] ఈప్రకారముగ సకలపదార్థములకన్న విశేషతారూపమయిన అపూర్వత బ్రహ్మంబునందు వర్తించుచున్నది.

ఇదిగాక బ్రహ్మభిన్నములైన సకలలౌకికపదార్థములు అప్రకాశరూపములుగ నున్నవి; ఆయప్రకాశపదార్థములందును అంతఃకరణము, అవిద్య మొదలగు కొన్నిపదార్థములు పరప్రకాశములుగ నున్నవి; అయినను ఆయప్రకాశపదార్థంబులందును, పరప్రకాశ పదార్థంబులందును బ్రహ్మంబుపంటి స్వయంప్రకాశపదార్థము ఒకటికూడ లేదు; ఈప్రకారముగ బ్రహ్మంబునందు అలౌకికతారూపమైన అపూర్వత వర్తించుచున్నది.

ఈవిధముగ అపూర్వతచేతఁ గూడ సత్తామాత్రాద్వితీయబ్రహ్మమునందు వేదాంతవాక్యముయొక్క తాత్పర్యము తెలియఁబడలన అపూర్వత ఒకలింగమని చెప్పఁబడియున్నది. ఇది తృతీయలింగము.

(4) ఫలమనఁగా—ఉపయోగము, ప్రయోజనము. ఈలక్షణాను సారమే ఉపనిషత్తులందు జ్ఞానమునకు మోక్షఫలమని చెప్పఁబడియున్నది.

"తస్య తావదేవ యావన్న విమోక్ష్యేథ సంపత్స్యే"

మొదలగు వాక్యములచే అద్వైతబ్రహ్మజ్ఞానమునకు ముక్తిరూపఫలము చెప్పఁబడియున్నది. ఈవిధముగ ఫలవర్ణనమునందు గూడ వేదాంతవాక్యముయొక్క తాత్పర్యము సత్తామాత్రాద్వితీయబ్రహ్మంబునందుండుటవలన ఫలమును ఒకలింగమని చెప్పఁబడియున్నది. ఇది చతుర్థలింగము.

(5) అర్థవాదము అనఁగా—ఏభాషణమునకు స్వార్థముమీఁద తాత్పర్యము లేదో, వేఱొక్క యర్థముమీఁద తాత్పర్యమున్నదో, అట్టిభాషణము.

ఎట్లనగా ఒకతల్లి తనపుత్త్రునకు ఆనుచున్నది—గోపాలుఁడు ఎంత ఉత్తముఁడు; ప్రాతఃకాలమున లేచి విద్యాలయమునకు పోవుచున్నాఁడు; తనపాఠము చక్కఁగా చదువుచున్నాఁడు; ఎవ్వనితోడను కలహము చేయఁడు; నీవు వేళకుసరిగా విద్యాలయమునకు పోవు; విద్యాభ్యాసమును చేయవు; చూడుము-ఈభాషణమునందు గోపాలుని స్తుతియును, తనపుత్త్రుని నిందయును స్పష్టముగ కనఁబడుచున్నది; అయిననను గోపాలుని స్తుతిమీఁద తల్లిభాషణమునకు తాత్పర్యము లేదు. తనపుత్త్రుని నిందమీఁదను తాత్పర్యము లేదు. తల్లిభాషణముయొక్క తాత్పర్యము తనపుత్త్రుఁడు మంచివిద్యాభ్యాసము చేయవలయు ననుదానిమీఁద నున్నది. ఈలక్షణానుసారముగ ఉపనిషత్తులందు—

"యేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మతమవిజ్ఞాతం విజ్ఞాతమ్"

ఏవస్తువు వినుటవలన వినఁబడని వస్తువు వినఁబడుచున్నదో, ఏవస్తువు యొక్క మననమువలన మననము చేయఁబడని వస్తువుయొక్క మననమగుచున్నదో, యేవస్తువు నెఱుఁగుటవలన నెఱుఁగఁబడని వస్తువు యెఱుఁగఁబడుచున్నదో, ఇత్యాద్యర్థవాచకమైన శ్రుతివాక్యములచేత సత్తామాత్రాద్వితీయమైన బ్రహ్మంబునందు వేదాంతవాక్యముయొక్క తాత్పర్యముండుటవలన అర్థవాదమును ఒకలింగమని చెప్పఁబడియున్నది. ఇది పంచమలింగము.

(6) ఉపపత్తి యనఁగా—ఉపపన్నత సిద్ధమగుటకొఱకు అనుకూలదృష్టాంతపూర్వకముగా ఉపపన్నపదార్థముయొక్క కథనము. ఈలక్షణానుసారముగ ఉపనిషత్తులందు—

"వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్"

మొదలగు శ్రుతులచే మృద్వికారమునకు ఘటమని పేరుపెట్టుట వాక్యయొక్క ప్రలాపముగ నున్నది. మృత్తికాజ్ఞానముచే బాధితమగుటవలన ఆధ్యాసవికారరూపమైన ఆఘటము మిథ్యగా నున్నది. మఱియు విపర్తోపాదానకారణమైనట్టి మృత్తిక అబాధిత మగుటవలన సత్యముగ నున్నది.

(2) జీవబ్రహ్మల అభేదమునకు సాధకములైన, భేదమునకు బాధకములైన, యుక్తులచేత అద్వితీయబ్రహ్మచింతనంబును మననమందురు. [1]

అట్లు నామరూపాత్మక జగత్తును అధ్యాసవికారరూపమగుటవలనను బ్రహ్మజ్ఞానముచే బాధితమగుటవలనను అది వాచారంభణమాత్రమై మిథ్యగా నున్నది. మఱియు విపర్తోపాదానకారణరూపమైన బ్రహ్మము త్రికాలాబాధితమగుటవలన సత్యముగ నున్నది. ఈప్రకారముగ అనుకూలదృష్టాంతములచే సత్తామాత్రాద్వితీయబ్రహ్మంబునందు వేదాంతవాక్యముయొక్క తాత్పర్యము తెలియుటవలన ఉపపత్తియు ఒకలింగమని చెప్పఁబడియున్నది. ఇది యీఅవలింగము.

ఈషడ్లింగములచేత సత్తామాత్రమగు నద్వితీయబ్రహ్మంబునందు వేదాంతవాక్యములకు తాత్పర్యనిశ్చయము ఏది యగునో, దానిని శ్రవణమందురు. మఱియు వేదాంతశాస్త్రాభ్యాసము దీనికి సాధనమగుటవలన దానిని కూడ శ్రవణమందురు. వానియందు యుక్తిసహితముగ తాత్పర్యనిశ్చయము శ్రవణశబ్దమునకు ముఖ్యార్థము. అట్లుగాక కేవల వేదాంతశాస్త్రము చదువుట, లేక వినుట శ్రవణశబ్దమునకు గౌణార్థమని ఎఱుఁగవలెను.

1 మననముయొక్క విశేషవిచారము—

జీవబ్రహ్మలయొక్క యభేదమునకు సాధకమైన యుక్తులు—

(1) జీవుఁడు బ్రహ్మముకన్న అభిన్నుఁడు. సచ్చిదానందుఁడగుటవలన. ఈశ్వరచైతన్యన్యాయమున ఎవ్వఁడు సచ్చిదానందుఁడు గాఁడో వాఁడు బ్రహ్మముకన్న అభిన్నుఁడు గాఁడు. మఱేమనఁగా—భిన్నుఁడు. ఎట్లనఁగా ఘటము. [ఘటము సచ్చిదానందముకాదు. అది బ్రహ్మముకన్న భిన్నము.] ఎందువలన జీవుఁడు ఘటమువలె అసదాదిరూపుఁడు గాఁడో, అందువలన బ్రహ్మముకన్న భిన్నుఁడు గాఁడు. మఱేమనఁగా—అభిన్నుఁడు. ఇచ్చట

(3) అనాత్మాకారవృత్తియొక్క పరిత్యాగముచేసి వ్యవ

జీవుఁడు పక్షము. జీవబ్రహ్మభేదము సాధ్యము. సచ్చిదానందత హేతువు. ఈశ్వరచైతన్యమును, ఘటమును ఉదాహరణము. [పక్షము, సాధ్యము, హేతువు, ఉదాహరణము ఇవి అనుమానప్రమాణముయొక్క అవయవములు. వీని విశదార్థము ముందు తెలియఁగలదు.] ఇవి మొదలయిన యనుమానప్రమాణయుక్తులు గలవు.

అభిప్రాయము—బ్రహ్మము సచ్చిదానందము; ఈశ్వరుఁడును సచ్చిదానందుఁడు; అందువలన బ్రహ్మముతో ఈశ్వరుఁడు అభిన్నుఁడు. మఱియు ఘటము అసద్రూపము [సత్తాహీనము] అచిద్రూపము[జడము] దుఃఖరూపము. అందువలన బ్రహ్మముతో ఘటము భిన్నము. ఈసంగతి వ్యవహారమునందు ప్రసిద్ధముగ నున్నది. జీవుఁడో, ఘటమువలె అసదాది లక్షణవంతుండు కాఁడు; ఈశ్వరునివలె సచ్చిదానందుఁడుగా నున్నాఁడు; అందువలన వాఁడును ఈశ్వరునివలె బ్రహ్మముతో అభిన్నుఁడే యుండవలెను; అని అనుమానప్రమాణముచేత సిద్ధమగుచున్నది.

(2) ఎట్లు ఘటమలోపాధులను విడుచుటచే ఘటాకాశమఠాకాశముల యొక్క యభేదము గలదో, అట్లు బుద్ధిమాయోపాధులను విడుచుటచే జీవబ్రహ్మల కభేదము గలదు. మఱియు ఘటాకాశము, జలాకాశము, మేఘాకాశను, మహాకాశము ఈనాలుగు ఆకాశములందురు; వానిలో జలాకాశ మేఘాకాశములకుఁ బరస్పరాభేదము లేకున్నను ఘటాకాశ మహాకాశములకు అభేదమగును; భేదమనుట నామమాత్రమే. అట్లు కూటస్థుఁడు, జీవుఁడు, ఈశ్వరుఁడు, బ్రహ్మము ఈనాలుగు చైతన్యములందురు; వానిలో జీవునకు, ఈశ్వరునకు పరస్పరాభేదము లేకున్నను వీరికి యధిష్ఠానమై లక్ష్యార్థమగు కూటస్థునకు, బ్రహ్మకు అభేదమే యగును; భేదమనుట నామమాత్రమే. ఇత్యాది దృష్టాంతరూపమైన యంపమాన ప్రమాణయుక్తులు గలవు.

థానరహితముగా బ్రహ్మాకారవృత్తియొక్క స్థితిని నిదిధ్యాసన

(3) "నేహ నానాస్తి కించన" ఇత్యాది శ్రుతులందు భేదనిషేధము చెప్పఁబడియున్నది, ఆనిషేధము వాస్తవమయిన యభేదముండిననే సంభవించును; లేనియెడల సంభవింపదు; అందువలన భేదనిషేధానుపపత్తియొక్క జ్ఞానరూపమగు ఆర్థాపత్తి ప్రమాణమున జీవబ్రహ్మలయొక్క యభేదము సిద్ధించుచున్నది. ఇత్యాది ఆర్థాపత్తిప్రమాణ యుక్తులు గలవు.

ఇవన్నియు అభేదసాధకయుక్తులు.

జీవబ్రహ్మలయొక్క భేదమునకు బాధకమయిన యుక్తులు—

(1) జీవబ్రహ్మల భేదము మిథ్య. ఔపాధిక మగుట వలన.ఘటాకాశ మహాకాశముల భేదన్యాయమున. ఏది మిథ్య గాదో, ఆది ఔపాధికమును గాదు; ఎట్లు ఘటపటములకు ఏభేదము గలదో, [వ్యవహారదశయందే భేదము గనఁబడుచున్నదో] ఆది ఔపాధికము గామివలన మిథ్యగాదు. [వ్యావహారిక సత్యము] ఎందువలన నాజీవబ్రహ్మల భేదము ఇట్లు గాదో, [నిరుపాధికము గాదో, యనఁగా ఔపాధిక మో] అందువలన మిథ్యగాదని యనఁగూడదు; అది మిథ్యయే. ఇచ్చట భేదము పక్షము. మిథ్యాత్వము సాధ్యము. ఔపాధికత హేతువు. ఆకాశద్వయభేదమును, ఘటపటముల భేదమును ఉదాహరణము. ఇత్యాది అనుమానప్రమాణయుక్తులు గలవు.

అభిప్రాయము—ఘటపటాది పదార్థములు నిరుపాధికములుగ నున్నవి; వానియొక్క పరస్పర భేదమును వ్యావహారికసత్యమందురు. ఘటాకాశమునకు ఉపాధి ఘటమున్నది; అందువలన ఘటాకాశమహాకాశముల భేదము ఘటపట భేదమువలె సత్యము కాదు; ఆది మిథ్యగా నున్నది. ఆట్లు జీవునకు ఉపాధి అంతఃకరణమున్నది; అందువలన వానియొక్క బ్రహ్మముతో భేదము ఏది గలదో, అది ఘటపట భేదమువలె సత్యము కాదు; ఘటాకాశమహాకాశ భేదము వలె మిథ్యగా నున్నది; అని అనుమానప్రమాణముచేత సిద్ధమగుచున్నది.

మందురు. నిదిథ్యాసనముయొక్క పరిపాకావస్థనే సమాధి

(2) ఎట్లు బింబప్రతిబింబముల భేదము మిథ్యయో, అట్లు జీవబ్రహ్మల భేదము మిథ్య. మఱియు నెట్లు అనేక ఘటాకాశముల పరస్పరభేదము మిథ్యయో, అట్లు అనేక జీవుల పరస్పరభేదము మిథ్య. మఱియు నెట్లు స్వప్న జీవులకు స్వప్నఘటాదులకు భేదము మిథ్యయో, అట్లు జీవునకు జడమునకు భేదము మిథ్య. మఱియు నెట్లు రజ్జువునకు కల్పితసర్పమునకు భేదము మిథ్యయో, లేక సాక్షియైన చైతన్య స్వప్నప్రపంచభేదము మిథ్యయో, అట్లు జడ మగు జగత్తునకు చైతన్యమగు ఈశ్వరునకు భేదము మిథ్య. మఱియు నెట్లు రజ్జువునందు కల్పితమైన సర్పదండాదుల పరస్పరభేదము మిథ్యయో, లేక స్వప్నపదార్థముల పరస్పరభేదము మిథ్యయో, అట్లు జడపదార్థముల పరస్పర భేదము మిథ్య. ఇత్యాది ఉపమానప్రమాణయుక్తులు గలవు.

(3) మహావాక్యములందుఁ జెప్పఁబడిన జీవబ్రహ్మల కభేదమేది గలదో, అది ప్రతీయమానభేదమయొక్క మిథ్యాత్వము లేక ఘటిల్లదు; కావున జీవబ్రహ్మల భేదము మిథ్యయను కల్పన గలుగుచున్నది. ఇత్యాది అర్థాపత్తి ప్రమాణయుక్తులు గలవు.

(4) ఎట్లు జాగ్రత్స్వప్నములందు భేదబోధకమయిన యుపాధి యుండుటవలన జీవబ్రహ్మల భేదము తోఁచునో, అదే సుషుప్తియందు ఆ యుపాధి లేమివలన భేదముదోఁపదు; అందువలన జీవబ్రహ్మలకు పారమార్థిక భేదము లేదని నిశ్చితమగుచున్నది. ఇత్యాదిఅనుపలబ్ధి ప్రమాణయుక్తులు గలవు.

ఈస్థానమునందు విచారము చేయవలసినది. అదేమనఁగా—జాగ్ర త్స్వప్నసుషుప్తులందు స్థూలసూక్ష్మకారణశరీరములున్నవి; ఆవే ఉపాధులా? కావు. [ఇవి కూడ ఉపాధులే అయినను ఇచ్చట ఈఉపాధులను గుఱించి చెప్పలేదు.] ఇచ్చట భేదబోధకోపాధి యని చెప్పఁబడియున్నది, భేదబోధ

యందురు. ఇందువలన సమాధి నిదిధ్యాసనమునందు అంతర్భూత ముగా నున్నది; అది పృథక్సాధనముఁగాదు [1]

కత యయిననో, జాగ్రత్తగా బుద్ధియందు లేక కేవలావిద్యయందు స్వప్న ములో నిద్రాదోషసహితావిద్యయందు ఉన్నది. ఇంక ఏదొక్క ఉపాధి యందుండదు. సుషుప్తియందయిననో, ఉపాధి కారణావిద్య యున్నది; గాని దానియందు భేదబోధక యోగ్యత లేదు. ఒకానొకఁడనుచున్నాఁడు—సుషుప్తియందు ఉపాధియే లేదు. వాని నడుగవలయును—అయ్యా! నీమత ప్రకారముగ సుషుప్తియందు ఉపాధియే లేదు; కావున సుషుప్తి అనఁగా నిరు పాధికబ్రహ్మమే; మంచిది; ఇపుడు ఆసుషుప్తి రూపబ్రహ్మముయొక్క అను భవమయినతరువాత శ్రవణమననాది సాధనము చేయవలెనా? వద్దా? సుషుప్తి బ్రహ్మానుభవముచేతనే కృతార్థుఁడగునా? సారాంశము—సుషుప్తి యందు ఉపాధి యున్నది; గాని దానియందు భేదబోధకత లేదు.

ఇవన్నియుం భేదబాధకయుక్తులు.

1 నిదిధ్యాసనముయొక్క విశేషవిచారము—

సాక్షాత్కారమునందు ఆనాత్మాకారవృత్తి పరిత్యాగపూర్వకముగ ఆంతరాయరహితమయిన బ్రహ్మాకారవృత్తియొక్క స్థితి నమ్రశాఖాన్యాయ మున అప్రయత్నముగానే యగును. మఱియుం నిదిధ్యాసనపంతునకు ఆస్థితి చేయిపట్టి యాకర్షించి పంచినశాఖవలె ప్రయత్నమువలన నగును. ఆకర్షణ ప్రయత్నపరిత్యాగముచేసిన యెడల శాఖ సరళమేసరళము. అట్లు నిదిధ్యాసన పంతునకు ప్రయత్నత్యాగము చేసిన ఉత్కస్థితి యుండదు. పూర్వవత్తుగా బహిర్ముఖవృత్తియే యగును. [కుక్కతోక వంకరను జూచి ఒకఁడు ఆది సరళ మగుటకొఱకు ప్రయత్నము చేయుచున్నాఁడు—ఒక గొట్టము తెచ్చి దానియందు ఆతోక గట్టిగా దూర్చి పదిరెండుసంవత్సరములు అట్లే యుంచు చున్నాఁడు; తరువాత గొట్టముతీసి చూచుచున్నాఁడు; ఆనఁగా ఏమి వంక

రయేపంకర.] మఱియును సాక్షాత్కారవంతునకు వ్యవహారకాలమునందు ఆస్థితియొక్క యభావమువలన పశ్చాత్తాపముఁ గాఁజాలును ; ఆట్లు నిదిధ్యాసనవంతునకుఁ గాఁజాలదు. [నిదిధ్యాసనాంతమునందు బ్రహ్మావరణభంగమై నిరావరణబ్రహ్మము ప్రకటనమగుచున్నది; అదే సాక్షాత్కారము, ఈలాగు సాక్షాత్కారవంతుఁడు అద్భుతమైనట్టి నిరావరణబ్రహ్మానందమును పొందుచున్నాఁడు; అందువలన వ్యవహారకాలమునందు ఆయానందమును స్మరించి ఎందుకు ఈసహస్రావధిదుఃఖరూపమగు వ్యవహారమునందు పచ్చుచున్నాను; అని వానికి పశ్చాత్తాపము అగుచున్నది].

"యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా,
యత్ర చైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి.
సుఖమాత్యంతికం యత్తద్ బుద్ధిగ్రాహ్యమతీన్ద్రియమ్,
వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః.
యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః,
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే." భ.గీ.

[శ్రీభగవంతుఁడు అర్జునునిగుఱించి సాక్షాత్కారవంతుని లక్షణము చెప్పుచున్నాఁడు.]

భావార్థము—యోగమార్గముచేత నిరుద్ధమయినట్టి చిత్తము ఎచ్చట విశ్రాంతమగుచున్నదో, జ్ఞానానందరూపుఁడైన యాత్మనుజూచి ఎచ్చట సాధకుఁడు [ఇపుడే జీవన్ముక్తి పొందినవాఁడు విద్వాంసుఁడు] హర్షనిర్భరుఁడగుచున్నాఁడో, అచ్చట సుఖము అత్యంతముగ నున్నది. ఆసుఖము ఎట్లున్నది అనఁగా అది ఇంద్రియములకు గోచరముకాతగినది కాదు; అది సామాన్యబుద్ధికి గోచరము కాతగినది కాదు; అది శ్రవణాదిసాధనములచే పరిశుద్ధమై విక్షేపరహితమైన విశేషబుద్ధికే గోచరము కాతగినదిగా నున్నది. ఎప్పుడు

గాదు. అయినను బుద్ధిదోషములైన అసంభావనావిపరీతభావన

ఆసుఖమును ఎఱుఁగుచున్నాఁడో, అపుడు వాఁడు ఆసుఖమునుండి చలనము పొందఁడు. ఆయాత్మసుఖము ప్రాప్తమైన వెనుక ఆయాత్మసుఖమునన్ను అధికమని ఏదొక్క లాభమును తలంపఁడు; ఆయాత్మసుఖమునందుండఁగ ఎంత పెద్దదుఃఖము ప్రాప్తమైనను ఆసుఖస్థానమునుండి చలనము పొందఁడు. [పృథ్వీకదంశముగాని ఆగ్నిస్పర్శముగాని శస్త్రాఘాతముగాని లేక వీనికన్న పెద్ద ఒకదుఃఖముగాని లేక ప్రపంచమునందు ఎన్నిదుఃఖములున్నవో, ఆయన్ని దుఃఖములయొక్క సమష్టిరూపమైనట్టి ఒక మహాదుఃఖముగాని ప్రాప్తమయినను ధీరుఁడైన సాక్షాత్కారవంతుఁడు ఒకసారి ప్రాప్తమైన ఆయాత్మానందస్థానమును విడఁడు.]

[శిష్టేశ్వరుఁడును మహానుభావుఁడు మహారాష్ట్రభాషయందు సాక్షాత్కారవంతుని లక్షణము చెప్పుచున్నాఁడు.]

"జై సేంరోడకేంధ్రోర పావే సుఖాడీక బిఢార,
మగటాకిలేంచిశేరీర ఉరోంనేది."

భావార్థము—రోగాదులచే అత్యంతదుర్బలమైన ఆవు ఆయాసముగా తిరుగుచుతిరుగుచు ఒక విశ్రాంతిస్థానమునుజూచి ఆస్థానమునందు ఒకసారి పడుచున్నది. తరువాత ఆయావును కావలసినంత తిట్టుము కొట్టుము; ఆస్థానమునుంచి లేచుచున్నదాఏమి? లేదదు. అట్లు త్రివిధతాపముచే తప్తుఁడైన జిజ్ఞాసువు జన్మమరణరూపభవారణ్యమునందు తిరుగుచుతిరుగుచు ఆత్మరూపసుఖస్థానమునందు ఒకసారి పడినపుడు ఎంతదుఃఖము ప్రాప్తమైనను ఆస్థానము వీడఁడు.

ఈభగవదుక్తిప్రకారముగ విద్వదుక్తిప్రకారముగ నిదిధ్యాసనవంతునకు ఇదివరకు ఆయానందము ప్రాప్తమే లేదు; వానికి ఎందుకు పశ్చాత్తాపమగును? ఇది ఇరువురకు పరస్పరభేదము. [భేదము, అసత్యభాషణము, తస్క-

లకు నాశకముగా నున్నది. [సంశయమును అసంభావన, విపర్యయమును విపరీతభావన యందుగు.]

రుఁడు, ఈముగ్గురు స్వఘాతభయముచే బహుళముగ ఏకాకిగా ఉండరు; పరివారసహితముగానే ఉందురు.]

హిందుస్థాని మూలగ్రంథమునందు పైనచెప్పిన ప్రకారముగ ఇది ఇరువురియందు భేదము; ఈఆర్థముయొక్క వాచకమగు వాక్యము వ్రాయఁబడియున్నది; ఇదియొక భాషణమునందలి ప్రౌఢతగానున్నది. ఎట్లనఁగా—

ఒకానొకఁడనుచున్నాఁడు—నేను నేఁడె రాజును, యువరాజును ఒకేచోట చూచుచున్నాను. వస్త్రాలంకారాదికమును, ఐశ్వర్యమును ఇద్దఱికి సమానముగానే యున్నవి. రాజుమాత్రము కొంచెము పెద్దవాఁడుగ కనఁబడుచున్నాఁడు; పుత్రుఁడు కొంచెము చిన్నవాఁడుగ కనఁబడుచున్నాఁడు. ఈస్థానమునందు చూడుము—చెప్పవాని భాషణనుమీఁద భేదము స్వల్పముగానే కనఁబడుచున్నది; అయినను విచారపూర్వకముగ చూచినయెడల రాజు అన్నిప్రకారములను స్వతంత్రుఁడు; రాజపుత్రుఁడు అన్నిప్రకారములను పరతంత్రుఁడు; ఇదియొక పెద్దభేదమున్నది. ఇంక చిన్నచిన్న భేదములును అనేకములున్నవి.

అట్లు సాక్షాత్కార నిదిధ్యాసనవంతులిరువురియందు సాక్షాత్కారవంతునకు బ్రహ్మాకారవృత్తియొక్క స్థితి ఏది గలదో, ఆస్థితి నిదిధ్యాసనవంతునకు ప్రాప్తమే లేదు. బాహ్యాంతరసకలవ్యాపారమును వదలి వానియొక్క వృత్తి అంతర్ముఖమయినను ఎదివరకు సాక్షాత్కారము లేదో, అదివరకు ఆవృత్తి బ్రహ్మభావనారూపముగ నుండును; గాని బ్రహ్మాకారము కాదు; ఇదియొక పెద్దభేదముండనేయున్నది. సాక్షాత్కారవంతుఁడు ముక్తుఁడు; గనుక ఈశరీరము వదలిన మరల జన్మమునకు రాఁడు; నిదిధ్యాసనవంతుఁడు బద్ధుఁడు; గనుక వచ్చును; ఇదియొక పెద్దభేదముండనేయున్నది. ఈరెండు పెద్దపెద్ద భేదముల మధ్యమున ఇంక చిన్నచిన్న భేదములు అనేకములున్నవి. అందు

14. శ్రవణాదులు పరంపరగా జ్ఞానహేతువులు.

శ్రవణముపలన ప్రమాణాసంభావన, మననముపలన

వలన మూలగ్రంథమున ఒక భేదమని ఏది చెప్పఁబడినదో, దానియొక్క అర్థము ఏకభేదోపలక్షితములయిన అనేకభేదములని చేయవలయును. అట్లు ఈగ్రంథమునందుగాని ఇంక వేదాంతగ్రంథమునందుగాని నిదిధ్యాసనపంతునకు బ్రహ్మాకారవృత్తి ఏది చెప్పఁబడినదో, అది ఔపచారకమని ఎఱుఁగవలెను.

త్రిపుటీభావ సహితమైన సవికల్పసమాధియే నిదిధ్యాసనము; దాని యొక్క పరిపక్వావస్థను సమాధి యందురు; అందువలన నిచ్చట సమాధి శబ్దముచేత త్రిపుటీభావ రహితమైన నిర్వికల్పసమాధి యని యెఱుఁగవలెను. ఈనిర్వికల్పసమాధి బాహ్యమనియు, అంతరమనియు ద్వివిధము—మూర్త్యాది బాహ్యావలంబనముయొక్క చింతనముపలన నేది యగునో, అది బాహ్యము. మఱియు సర్వాంతర్గతమైన అద్వైతబ్రహ్మముయొక్క చింతనముపలన నేది యగునో, అది ఆంతరము. ఆయాంతరనిర్వికల్పసమాధియు అసాక్షాత్కార సాక్షాత్కారభేదముపలన ద్వివిధము. వానిలో—

(1) విచారపూర్వకముగా నద్వైతబ్రహ్మచింతనముద్వారమున ఏకత్వ నిశ్చయసహితముగ నున్నను పరోక్షభావసహితము ఏదిగలదో, అది యసాక్షాత్కారరూపము.

(2) గురుముఖమున ప్రాప్తమైన అర్థసహితమయిన మహావాక్యము యొక్క శ్రవణమననాది విచారపూర్వకముగా బ్రహ్మైక్యరూపాపరోక్ష జ్ఞానము ఏదిగలదో, అది సాక్షాత్కారరూపము. [కొందఱు అపరోక్షభావనా సహితమైన సమాధిని సాక్షాత్కారరూపాంతరనిర్వికల్పసమాధి యందురు. ఈసంగతి వేదమునకును, యుక్తికిని, జీవన్ముక్తునియొక్క అనుభవమునకును విరుద్ధముగ నున్నది. చూడుము—ఎదివరకు బ్రహ్మముయొక్క యపరోక్ష జ్ఞానము కలుగదో, అదివరకు బ్రహ్మభావనచేయుట యావశ్యకముగనున్నది.

ప్రమేయాసంభావన, మతీయు నిదిధ్యాసనమువలన విపరీత బ్రహ్మాపరోక్షజ్ఞాన సమయమునందు బ్రహ్మభావన ఆక్కరలేదు; ఆప్రసంగము నందు భావనకు ఆవకాశమును లేదు. ఇంకచూడుము—అపరోక్షజ్ఞానమునకే సాక్షాత్కారమని పేరు; ఆసాక్షాత్కారరూపమయిన సమాధియందు భావన యొక్క పేరుహూడ సంభవింపదు.]

వీనిలో ఆసాక్షాత్కారరూప నిర్వికల్పసమాధి గూడ సాక్షాత్కార రూపసమాధికి సాధనమగుటవలన దానికిని నిదిధ్యాసనమునందు అంతర్భావము గలదు; అదిగూడ పృథక్సాధనము కాదు; అప్పుడు సవికల్పసమాధి వేటెసాధన మెట్లగును? కానేకాదు.

ఈవిధముగా నొక సాక్షాత్కారరూపమైన సమాధిదప్ప ఇతరములైన సకలసమాధులకును నిదిధ్యాసనమునందు అంతర్భావమగుటవలన ఆయితరసమా ధులు పరంపరాక్రమముగ సాక్షాత్కార సమాధియొక్క సాధనములని సిద్ధ మగుచున్నది; అట్టిది ఆసమాధి ఎంతసమర్థముండవలెను; ఈప్రకారముగ జిజ్ఞాసువులు ఆశ్చర్యము పడుచున్నారు; వారు ఎఱుఁగుటకొఱకు ఆసాక్షా త్కారరూపమైన నిర్వికల్పసమాధియొక్క మాహాత్మ్యము కొంచెము వర్ణించు చున్నాఁడు—

సాక్షాత్కారరూపమైన నిర్వికల్పసమాధి ఏదిగలదో, దానియందు ఎట్లు ఒకసారి అంతఃకరణముయొక్క బహిర్ముఖవృత్తిచే ఘటావరణభంగమైన వెనుక ఘటావరణభంగముకొఱకు మరల ఆవృత్తియొక్క ప్రయోజనములేదో, అట్లు శ్రవణాదిసాధనసంపన్నమైన అంతఃకరణముయొక్క అహం బ్రహ్మాస్మి యనునీ చరమవృత్తివలన [వెదురునకు లేక కదళికి ఫలమయినతరువాత మరల ఫలము పుట్టదు. ఫలము పక్వమవుట ఆవృక్షములయొక్క నాశమే యగు చున్నది. అలాటి ఏవృత్తిచే బ్రహ్మావరణభంగమై సాక్షాత్కారమగుచున్నదో, ఆవృత్తిని చరమవృత్తి లేక అంత్యవృత్తి యనుచున్నారు. సుజ్ఞజనులు ఆ

వృత్తికి భవాబ్ధిసీమ అనుచున్నారు. ఆవృత్తివంటి పవిత్రపదార్థమును, స్తుత్య పదార్థమును ప్రపంచమునందు ఇంకొక్కటికూడ లేదు. ఆవృత్తియొక్క ఆనుష్ఠానము చేయువాఁడు మరల సంసారముఖమును చూడఁడు. ఆవృత్తిచేత] ఒకసారి బ్రహ్మావరణమైన యజ్ఞానము భంగమైనవెనుక బ్రహ్మావరణభంగము కొఱకు మరల వృత్తినిరోధప్రయోజనము లేదు.

ఈష్ఠానమునందు కొందఱు గ్రంథకారులు న్యాయపద్ధతిననుసరించి ఒకక్షణమునందు అహంబ్రహ్మాస్మివృత్తిచే సాక్షాత్కారరూప నిర్వికల్పసమాధియొక్క ఉదయమగుచున్నది; రెండవక్షణమునందు దానికి స్థితియై ఆవరణనాశారంభమగుచున్నది; తృతీయక్షణమునందు ఆవరణనాశము పూర్ణమై దానివలన జీవన్ముక్తి ప్రాప్తమగుచున్నది. [వారిమతప్రకారముగ జీవన్ముక్తికిఁగూడ ఉత్పత్తిస్థితి ఉండవలెనేమో వానికిఁగూడ వేర్వేఱె క్షణములు కావలెనేమో వెక్కలేల దండముచేత ఘటభంగమునకుఁ గూడ అనేక క్షణములు అంగీకరించుచున్నారు.] ఈప్రకారముగ క్షణములయొక్క లెక్క వ్రాయుచున్నారు. అయినను ఇది తర్కశాస్త్రమునియొక్క ప్రలాపమాత్రమేగాని దీనియందు ఏయుక్తియు లేదు; ఏప్రమాణమును లేదు. వేదమునకును, జీవన్ముక్త విద్వాంసుని యనుభవమునకును విరుద్ధముగ నున్నది.

జలపూరితఘటముమీఁద ఉచ్చస్థానమునుంచి పెద్దరాయి ఒకసారి పడినపుడు ఒకేక్షణమునందు ఘటము శతధా చూర్ణమై నీళ్లు పారిపోయి భూమి ఆర్ద్రమగుచున్నది. ఈసంగతి చెప్పవానికి చెప్పటకు మూఁడుక్షణములు కావలెను. కాని ఘటభంగము, జలప్రసారణము, భూమ్యార్ద్రత ఈమూఁడు వ్యవహారములును ఒకేక్షణమునందు అగుచున్నవి. అచ్చట మూఁడువ్యవహారములకొఱకు మూఁడుక్షణములయొక్క ఆవశ్యకత లేదు. అట్లు అహంబ్రహ్మాస్మి యను నీచరమవృత్తియొక్క పర్యవసానమునందుదయించిన సాక్షాత్కారరూపమైన నిర్వికల్పసమాధియొక్క ఉదయము, స్థితి, కారణాజ్ఞానరూపమైన ఆవరణముయొక్క భంగము [అత్యంతనివృత్తి] అజ్ఞానకార్యమైన సకలప్రపం

చముయొక్క అత్యంతనివృత్తి, బ్రహ్మసాక్షాత్కారము, జీవన్ముక్తి ఈయన్ని వ్యవహారములు ఒకేక్షణమునందు కలుగుచున్నవి. వానికి అనేకక్షణముల యొక్క ఆవశ్యకతయే లేదు.

కొన్ని వేదాంతగ్రంథములందు ఉక్తప్రకారముగ ఆవరణభంగమయి నను సప్తమభూమిక [శుభేచ్ఛ, సువిచారణ మొదలగు జ్ఞానభూమికలు ఏడు అని చెప్పఁబడినది. వానిలో తుర్యగయను సప్తమభూమిక] వరకు వృత్తినిరోధము ఏది చెప్పఁబడినదో, ఆది వాసనాక్షయము, మనోనాశము [మనస్సు యొక్క స్థూలీభావనివృత్తి] ద్వారమున జీవన్ముక్తియొక్క విలక్షణానందము నకు [వ్యవహారదశయందు దోషసహితమై, దుఃఖసహితమగు విషయానందము కలుగును. ఆయానందమునకన్న వేఱయిన బ్రహ్మానందమునకు లేక గ్రంథాంతరమునందు విద్యానందము, యోగానందము మొదలయిన అనేకానందములు చెప్పఁబడినవి. ఆయన్నింటికన్న వేఱయిన అట్టి బ్రహ్మానందమునకు] హేతువు గాని ఆవరణభంగముకొఱకు హేతువు కాదు. ఈరీతిగా ఒక సాక్షాత్కార రూపమైన నిర్వికల్పసమాధిదప్ప ఇతర సకలసమాధులకు నిదిధ్యాసనమునందు ఆంతర్భావమే. దీనియందు వియోక్షేపము ఘటిల్లదు.

సమాధియొక్క భేదోపభేదములు వేదాంతముయొక్క అనేకగ్రంథము లందు వేర్వేఱు అనేకప్రకారములుగ వ్రాయఁబడియున్నవి. కొన్నింటి యందు సవికల్పనిర్వికల్పములని రెండు భేదములే వ్రాయఁబడియున్నవి; కొన్నింటియందు నాల్గు, కొన్నింటియందు ఆఱు, కొన్నింటియందు యెనిమిది వ్రాయఁబడి యున్నవి. భేదోపభేదములు ఎన్నిఉండని సాక్షాత్కారమునకన్న పూర్వము సమాధిశబ్దముయొక్క ముఖ్యార్థమే సిద్ధము కాదు. ఎందుకనఁగా—బ్రహ్మాకారవృత్తియే సమాధిశబ్దముయొక్క ముఖ్యార్థము; బ్రహ్మాకారవృత్తియో, సాక్షాత్కారమునకన్న మొదలు ఘటిల్లదు. ఈసంగతి ఇపుడే నిదిధ్యాసనవిశేష విచారమునందు చెప్పుచువచ్చుచున్నాను. సాక్షాత్కారమయినతరువాత జీవన్ముక్త్యవస్థయందు అన్ని సమాధిశబ్దములకు మంచి సార్థకత యగుచున్నది.

భావనదూరమగుచున్నది. ఈప్రకారముగా శ్రవణాదిత్రయము సంశయాదిత్రయ [1] మునకు నాశకముగనున్నది.

---

1 సంశయము, అసంభావన, విపరీతభావన ఇవి భ్రమజ్ఞానముయొక్క మూఁడు రూపములు. వీనిలో—

(1) ఒకేధర్మ్మిమీఁద రెండుధర్మ్మలయొక్క ఆరోపము సంశయమనఁబడినది. లేక కోటిద్వయ [రెండుపక్షములు] విషయకజ్ఞానము సంశయమనఁబడినది. ఎట్లనఁగా—ఇదేమి రజ్జువా? సర్పమా?

(2) సంభవనీయ వస్తువుమీఁద అసంభావ్యజ్ఞానము అసంభావన యనఁబడినది. ఎట్లనఁగా—రూపవంతులై గుణవంతులైన తల్లితండ్రులయొక్క కురూపదుర్గుణయుక్తుఁడైన కుమారునిజాచి కర్మ్మబలముచే చిత్రవిచిత్రసంతతి యగుటకు సంభవముండినను అతల్లితండ్రులకు ఈకుమారుఁడు ఎట్లు పుట్టును? ఇతఁడు వారియొక్క కుమారుఁడు కాఁడు; అనుట.

(3) ఒకేధర్మ్మిమీఁద వేఱొకయొక ధర్మ్మియొక్క విశ్చయము విపరీతభావన యనఁబడినది. ఎట్లనఁగా—శుక్తియుండఁగా రజతమని నిశ్చయము.

ఈప్రకారముగ భ్రమస్థానమునందు సంశయాదిత్రయము కొన్ని వేదాంతగ్రంథములందు చెప్పఁబడియున్నది. ఇంక కొన్ని గ్రంథములందును, ఈగ్రంథముయొక్క మూలమయిన హిందుస్థాని గ్రంథమునందును సంశయము అసంభావన ఈరెంటియొక్క ఏకీభావము చెప్పఁబడియున్నది. వేర్వేఱె రూపములుచేసి చెప్పలేదు.

ఈసంశయాదిత్రయవిచారముయొక్క విస్తరము ప్రసంగమునుజూచి ముందు వ్రాయఁబడును.

వేదాంతవాక్య[1]ములు అద్వితీయబ్రహ్మప్రతిపాదకములా? లేక యన్యార్థప్రతిపాదకములా? ఇట్టి సందేహము ప్రమాణ[2]మునందగుచున్నది; అది ప్రమాణాసంభావన. జీవబ్రహ్మలయభేదము సత్యమా? లేక భేదము సత్యమా? ఇట్టి [3]సందేహము ప్రమేయమునందు కలుగుచున్నది; అది ప్రమేయాసంభావన. మఱియు దేహాదికము సత్యము; జీవబ్రహ్మలభేదము సత్యము; ఇట్టిజ్ఞానమును విపరీతభావన యందురు

ఈరీతిగా శ్రవణాదిత్రయము అసంభావనా విపరీతభావనలకు నాశకరము; అసంభావనావిపరీతభావనలు జ్ఞానమునకు

---

1 వేదముల యంతర్భాగమైన ఏయుపనిషత్తులు గలవో, వానిని వేదాంతమందురు. లేక వేదములయొక్క యంతమనఁగా నిర్ణయము దేని యందు గలదో, అట్టి సూత్రభాష్యరూపమైన యుత్తరమీమాంసాశాస్త్రమును వేదాంతమందురు. తద్వాక్యము అనఁగా పదసముదాయము.

2 ప్రమాజ్ఞానమునకు ఏకరణము గలదో, దానిని ప్రమాణమందురు. ఇచ్చట వేదప్రతిపాదితమైన మోక్షాదిపదార్థములయొక్క యథార్థానుభవరూపమయిన శాబ్దిప్రమ ఏది గలదో, తత్కరణమైన ఏయుపనిషద్రూప శబ్దము గలదో, అది ప్రమాణశబ్దమునకర్థము. తత్స్వరూపమున నుక్తప్రకారమైన నేసంశయము గలుగునో, అదియె ప్రమాణగతసంశయము. విచారించి చూచినట్టయిన శాస్త్రమునందు ఎన్ని ప్రమేయగతసంశయభేదములు చెప్పబడురో, అన్నియుఁ బ్రమాణగతసంశయభేదములని సిద్ధించును.

3 "ఇట్టి" అనఁగా—ఇది మొదలుకొని యనేకాకారములుగలవి ప్రమేయగతసంశయములు. లేక ఉపనిషద్రూపమయిన శబ్దప్రమాణముచేత నెఱుఁగ యోగ్యమయిన లేక ఆప్రమాణముచేత పుట్టిన శాబ్దిప్రమచేత నెఱుఁగయోగ్యమైన మోక్షాదికపదార్థములు ఏవిగలవో, వానిని ఇచ్చట ప్రమేయమందురు; కనుక వానియందు గలుగు సంశయములు.

ప్రతిబంధకములు; గనుక జ్ఞానప్రతిబంధకనాశనద్వారమున శ్రవణాదికము జ్ఞానమునకు హేతువందురు; గాని సాక్షాద్ధేతువు[1] గాదు. కనుక శ్రవణాదిత్రయమునకు పరంపరగా జ్ఞానహేతుత్వము చెప్పఁబడియున్నది.

15 అవాంతరమహావాక్యములకు పరోక్షాపరోక్షజ్ఞానహేతుత.

జ్ఞానమునకు సాక్షాత్సాధనము శ్రోత్రసంబంధమయిన వేదాంతవాక్యమే. ఆవేదాంతవాక్యము రెండువిధములుగానున్నది. మొదటిది అవాంతరవాక్యము, రెండవది మహావాక్యము. [పరమాత్మయొక్క, లేక జీవునియొక్క స్వరూపము బోధించునట్టి వాక్యము అవాంతరవాక్యము; మఱియు జీవపరమాత్మలయొక్క ఏకత్వము బోధించునట్టి వాక్యము మహావాక్యము.] అవాంతరవాక్యమువలన పరోక్షజ్ఞానము, మఱియు మహావాక్యమువలన అపరోక్షజ్ఞానము కలుగుచున్నది. ["బ్రహ్మమున్నది" అనునీ జ్ఞానము పరోక్షజ్ఞానమని "నేను బ్రహ్మము" అనునీజ్ఞానము అపరోక్షజ్ఞానమని ఎఱుఁగవలయును.]

"త్వం బ్రహ్మ" అని ఆచార్యులు చెప్పినవాక్యమునకు శ్రోత్రముతో సంబంధమయినక్షణమే "అహం బ్రహ్మ" అను అపరోక్షజ్ఞానము శ్రోతకగుచున్నది; శ్రోత్రముతో వాక్యసం

---

1 నేత్రములందుఁ బూయఁబడిన యంజనము నేత్రరోగనివృత్తిద్వారమున సూర్యదర్శనమునకు సాధనము గాని సాక్షాత్సాధనము గాదు; సాక్షాత్సాధనము నేత్రము. అట్లు శ్రవణాదులు జ్ఞానప్రతిబంధకమయిన దోషనివృత్తిద్వారమున జ్ఞానమునకు సాధనములుగాని సాక్షాత్సాధనములు గావు; సాక్షాత్సాధనము శ్రోత్రసంబంధమయిన మహావాక్యము.

బంధము లేనియప్పుడు ఆజ్ఞానము పొడమదు. అందువలన శ్రోత్రసంబంధముగల వాక్యము జ్ఞానమునకు హేతువుగా నున్నది. దానిలో— అవాంతరవాక్యము పరోక్షజ్ఞానమునకు, మహావాక్యము అపరోక్షజ్ఞానమునకు హేతువు. [మహావాక్యమువలన సర్వథా అపరోక్షజ్ఞానమే యగును; ఎప్పటికిని పరోక్షజ్ఞానము గానేరదు]

16. వేదాంతైకదేశిమతము కేవలవాక్యమువలన పరోక్షజ్ఞానము.

శ్రవణము, మననము, నిదిధ్యాసనము ఈమూఁడు సాధనములతోఁగూడిన మహావాక్యమువలన అపరోక్షజ్ఞాన మగును; కేవలవాక్యమువలన పరోక్షజ్ఞానమగును; గాని అపరోక్షజ్ఞానము గానేరదు. అనునది ఏకదేశియొక్క మతము ఆస్వమతమును స్థాపించుటకొఱకు ఏకదేశి [1] ఈసంగతి చెప్పును.—

"కేవలవాక్యమువలన అపరోక్షజ్ఞానము సంభవించిన యెడల శ్రవణాదిసాధనములు వ్యర్థములవును. వీలాగుననఁగా- సిద్ధాంతమందు కేవలవాక్యమువలన అపరోక్షజ్ఞానము, శ్రవణాదికమువలన అసంభావనాదికముయొక్క నాశము అగునని చెప్పఁబడినది; అయినను ఏవస్తువుయొక్క అపరోక్షజ్ఞానమగునో, దానియందు అసంభావన, లేక విపరీతభావన ఎవ్వరికిని గానేరదు; గనుక అపరోక్షజ్ఞానవాదియొక్క సిద్ధాంతమందు తత్త్వమస్యాది మహావాక్యమువలన అపరోక్షజ్ఞానమయిన వెనుక అసంభావ

---

1 సిద్ధాంతముయొక్క ఏకదేశమునాశ్రయించి స్వయముగా విశేషార్థనిరూపణము చేసియందుఁ జేయఁబడినదో, అట్టి పంచదశ్యాది వేదాంతగ్రంథముల కర్తలగు నాచార్యుల నిచ్చట ఏకదేశి యందురు.

నాదులు సంభవింపవు; కావున శ్రవణాదులు వ్యర్థములగును. మామతమందో కేవలవాక్యమువలన పరోక్షజ్ఞానము, శ్రవణాది సహితవాక్యమువలన అపరోక్షజ్ఞానము గలుగుననుటచేత శ్రవణాదులు వ్యర్థము [1] గానేరవు"

[అనేకగ్రంథకారులు [2] ఇట్లే తలఁచియున్నారు; అయినను ఈమతము సమీచీనము గాదు.]

17. ఏకదేశిమతముయొక్క అసమీచీనత.

[ప్రథమాంశముయొక్క అసమీచీనత.]

శబ్దమునకిది స్వభావము—ఏవస్తువు వ్యవహితమగునో, శబ్దమువలన దానియొక్క జ్ఞానము పరోక్షమే యగును; ఏలాగైనను అపరోక్షము గానేరదు. ఎట్లనఁగా—శాస్త్రరూపమైన శబ్దమువలన వ్యవహితస్వర్గముయొక్క, ఇంద్రాదిదేవతలయొక్క

---

1 ఓసిమైత్రేయీ! ఆత్మను చూడవలెను. శ్రవణము చేయవలెను. మననము చేయవలెను. మఱియు నిదిధ్యాసనము చేయవలెను. "ఆత్మావా అరే ద్రష్టవ్య శ్శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః" ఇత్యాదులయిన శ్రుతుల చేత ప్రతిపాదితమయిన ఆత్మదర్శనసాధనమగు శ్రవణాదికము విఫలమగుటకు యోగ్యముకాదు; మఱేమనఁగా—సఫలమగుటకే యోగ్యము. కేవలమహావాక్యముచే నపరోక్షజ్ఞానాంగీకారమువలన శ్రుత్యుక్తమగు శ్రవణాదిసాధనములు నివర్తనీయదోషాభావమువలన రోగాభావానంతరము ఔషధసేవన న్యాయమున నిష్ఫలమగును. ఇది ఏకదేశియొక్క యభిప్రాయము.

2 మందబోధగలవానికి శ్రవణాదిసాధనమునందు నాలస్యబుద్ధి యగునను నభిప్రాయమున నిచ్చట ఉక్తమతము సంక్షేప శారీరకాచార్యులకన్న భిన్నులగు ననేకగ్రంథకర్తలదిగా నున్నది.

జ్ఞానము పరోక్షమే యగును. మఱియు ఏవస్తువు అవ్యవహిత మగునో, శబ్దమువలన దానియొక్క జ్ఞానము ప్రసంగానుసారము పరోక్షముగాని యపరోక్షముగాని యగును.

ఎచ్చట శబ్దము అవ్యవహితవస్తువును అస్తిరూపమున బోధించునో, అచ్చట అవ్యవహితవస్తువిషయమందును పరోక్ష జ్ఞానమగును. ఎట్లనఁగా— "దశమపురుషుఁడున్నాఁడు" ఈరీతి గా అస్తిరూపముచేత బోధింపఁబడిన అవ్యవహితదశమునివిషయ మందును పరోక్షజ్ఞానమగును.

ఎచ్చట అవ్యవహితవస్తువును అహంతా, త్వత్తా, ఇదంతా అన్యతమ రూపముచేత శబ్దము బోధించునో, అచ్చట అవ్యవ హితవస్తువు [1] యొక్క అపరోక్షజ్ఞానమే యగును; పరోక్ష జ్ఞానము గానేరదు. ఎట్లనఁగా—"దశమఁడవు నీవున్నావు [2]" ఈరీతిగా శబ్దముచే అవ్యవహితుఁడైన ఏదశమఁడు బోధింపఁ బడెనో, వానియొక్క జ్ఞానము అపరోక్షమగుచున్నది.

---

1 దేశకృతము లేక కాలకృతము అగు ఆంతరాయమును వ్యవధాన మందురు; వ్యవధానముగలదానిని వ్యవహితమందురు; ఏది వ్యవహితముగాదో, దానిని అవ్యవహిత మందురు.

2 ఇచ్చట ఈప్రసంగము గలదు—ఒకానొకప్పుడు పదుగురు గూడి ప్రవాసము పోదమని నిశ్చయించి ప్రయాణమునకు వలసిన సామగ్రి యెల్లఁ గూర్చుకొని పరదేశమునకు పోవువారము; అప్రమత్తులై యుండవలయునని నిర్ధారించుకొని బయలుదేఱి కొంతదవ్వరిగిరి. మార్గమున జలపూరితమయిన ప్రవాహమును జూచి సంభారాదికమును బదిలపఱచుకొని అప్రమత్తులై దాఁటి యావలదరిచేరి వచ్చినవారిని దెచ్చినసంభారమును గణించుకొని గణించిన వాఁడు తన్నువదలి ఇతరులలెక్కఁ బెట్టఁగా యెవ్వఁడోయొకఁడు నదీప్రవాహ

ఆప్రకారముగా బ్రహ్మము సర్వమునకు ఆత్మయగుట వలన అత్యంతావ్యవహితముగా నున్నది. అవాంతరవాక్యము అస్తిరూపమువలన దానిని బోధించుచున్నది; ఆప్రసంగమందు అవ్యవహితబ్రహ్మమయొక్కయు పరోక్షజ్ఞానమగును. మఱియు

మందుఁ గొట్టికొనిపోయెనని దుఃఖపడి తొమ్మండ్రుదక్క పదియవవాఁడు పోయెనేయని పదుగురును విలపించిరి.

ఇట్లుండ నాయూక్రందనధ్వని విని యధ్వనీనులగు జనులుగూడి యేమేమని విచారించిరి. అప్పుడు వారు దమవృత్తాంతముఁ దెలుపఁగా విన్నవారిలో మేధావియొకఁడు మీరూఱకుండుఁడు; దుఃఖపడవలదు దశముఁడున్నాఁడని చెప్పెను; ఏడీవీడి యనిరి; చూపుదును; ఒక్కవరుసన నిలువుఁడనినిల్పి యొక్కబెత్తముఁదీసికొని వరుసగా నొకొక్కనిశిరమున తాడనముఁ జేయుచుఁజేయుచు నొకటి రెండు లెక్కపెట్ట నారంభించెను.

ఆట్లు తొమ్మిది లెక్కపెట్టి వెంటనే పదియవవానిశిరమున గట్టిగా గొట్టి నీవే దశముఁడసి చెప్పి చూపెను. అప్పుడాదశముఁడు బోనాను నేను దశముఁడను అని గట్టిగా దుముకుచున్నాఁడు.

ఈకథయందు చూడుఁడు—ఎప్పుడు వానికి నజ్ఞానరూపమయిన ద్వివిధావరణము గలిగెనో, అప్పుడు దశమపురుషుఁడు స్వయముగా సాక్షాత్తుగానుండియు లేఁడనియెఱిగి విలపించెను. మఱియు ఎప్పుడా ప్తపురుషుఁడు [యథార్థవక్త] వచ్చి దశముఁడున్నవాఁడను నవాంతరవాక్యముఁ జెప్పెనో, అప్పుడావాక్యము విని వానికి దశముఁ డెచ్చటనో యున్నాఁడను పరోక్షజ్ఞానము గలిగెను. తరువాత దశముఁడెచ్చటనున్నవాఁడని యడిగినవెనుక ఆప్తపురుషుఁడు దశముఁడు నీవేయను మహావాక్యముఁ జెప్పినవెనుక దశముఁడు నేనను అపరోక్షజ్ఞానము పుట్టెను. ఆజ్ఞానమువలన అజ్ఞానకృతావరణమును రోదనాదివిక్షేపమును నాశమై హర్షరూపతృప్తి గలిగెను.

"దశమ్యసి నీవు" ఈవాక్యన్యాయమున శ్రోతయొక్క ఆత్మ రూపముచేత బ్రహ్మమును మహావాక్యము బోధించుచున్నది; ఆప్రసంగమందు మహావాక్యముచే గలుగు అన్యవహిత బ్రహ్మము యొక్క జ్ఞానము పరోక్షముగా నేరదు; మఱేమనఁగా—ఆప్రసంగమునందు జ్ఞానము అపరోక్షమే యగును.

ఆట్లు ఇక్కడ జీవుఁడు [జీవశబ్దమునకు లక్ష్యార్థమగు కూటస్థుఁడు] స్థూలశరీరసహితమయిన యష్టపురిని, మఱియుం నవమపురుషుఁడైన చిదాభాసుని జేరి సంసారరూపమయిన మృగజలనదియందుఁ బ్రవేశించి దాని యొక్క మనుష్యరూపమయిన తీరమునకువచ్చి ఒకానొకప్పుడు [జిజ్ఞాసాకాలమునందు] విచారముఁ జేయుచును; ఆప్పుడు తనకన్న భిన్నులయి ఆనవపురుషులను దెలియఁను; మీఁదట వీనిని దెలిసినవాఁడైన యాజీవుఁడు తననిజరూప బ్రహ్మమును ఎఱుఁగఁడు. ఇదే ఆజ్ఞానావస్థ. దానివలన బ్రహ్మము లేదని బ్రహ్మము దెలియదని ద్వివిధమయిన యావరణమును, దానివలన అర్థాధ్యాస జ్ఞానాధ్యాసరూపమయిన విక్షేపమును [శోకమును] కలుగును. వెనుక బ్రహ్మము ఉన్నదని గురువు అవాంతరవాక్యముఁ జెప్పెను. దానిని విని బ్రహ్మము ఉన్నదని పరోక్షజ్ఞానమాయెను. వెనుక బ్రహ్మము ఎద్ది? ఇట్టి ప్రశ్నఁ జేసిన వెనుక గురువు నీవే బ్రహ్మము; ఆను మహావాక్యమును జెప్పెను. దానిని విని నేను బ్రహ్మము ఆను అపరోక్షజ్ఞానమాయెను. దానివలన ఆజ్ఞానకృతావరణమును, ద్వివిధాధ్యాసరూపవిక్షేపమును బాధితమై అత్యంతానందరూపమయిన నిరంకుశతృప్తి గలిగెను.

ఇచ్చట ఈరహస్యమున్నది—మనస్సుచేతను, నేత్రముచేతను ప్రత్యక్ష మగుటకు యోగ్యమయిన స్థూలసూక్ష్మసంఘాతరూపమయొక్క యపరోక్ష జ్ఞానము వానికి మనోనేత్రరూపమయిన సామగ్రియుండియుఁ గాలేదు; మఱియుం దశమఁడు నీవను వాక్యమువలన నపరోక్షజ్ఞానమాయెను.

[ద్వితీయాంశముయొక్క అసమీచీనత.]

మఱియు ఏకదేశి యిట్లు చెప్పుచున్నాఁడు— "ఏవస్తువు యొక్క యపరోక్షజ్ఞానమగునో, దానియందు అసంభావనావిపరీతభావనలు సంభవింపవు; గనుక శ్రవణాదికము విఫలమగును." ఈశంక ఘటిల్లదు. ఏలయన— ఎట్లు రాజునకు నేత్రమువలన భర్గ్భవు [1] యొక్క యపరోక్షజ్ఞానమయినను విపరీతభావన లేకపోలేదో, అట్లు మహావాక్యమువలన బ్రహ్మముయొక్క యపరోక్షజ్ఞానమయినను, ఎవనిబుద్ధియందు అసంభావనాది దోషముండునో, వానియొక్క ఆదోషసహితమైన సకలంకజ్ఞానము వానికి ఫలమునను హేతువుగానేరదు; అందువలన దోషనివృత్తి

ఇచ్చట దశముని యపరోక్షబోధరూపమయిన ప్రమాజ్ఞానమునకు కరణము నీవు దశముఁడను శబ్దమునుటవలన ఆశబ్దము ప్రమాణము; దానికి మనస్సును, నేత్రమును సహకారిగా నున్నవి. అట్లు బ్రహ్మముయొక్క యపరోక్షబోధరూపమయిన ప్రమాజ్ఞానమునకు కరణము తత్త్వమసియను మహావాక్యరూపమయిన శబ్దమునుటవలన ఆశబ్దము ప్రమాణము; దానికి సంస్కృతమయిన [శ్రవణాదిసాధనసంపన్నమయిన] మనస్సు సహకారిగానున్నది.

ఇచ్చట బ్రహ్మపరోక్షజ్ఞానమునకు హేతువునందు శబ్దప్రమాణమునకు ప్రాధాన్యము; మఱిసాధన సంస్కృతమనస్సుయొక్క సాహాయ్యము; అని ఒకపక్షము. ఆట్లే సంస్కృతమనస్సునకు ప్రాధాన్యము; మఱియు శబ్దప్రమాణముయొక్క సాహాయ్యము; అని రెండవపక్షము. ఈవిధముగా రెండుపక్షములును వేదాంతమునందు చెప్పఁబడియున్నవి. వానిలో ప్రథమపక్షమే యుత్తమము. ఈసంగతి ముందు చెప్పఁబడును.

1 భర్గ్భవను మాత్రయొక్క సవిస్తరవృత్తాంతము అయిదవతరంగమునఁ జెప్పఁబడును.

నిమిత్తము వాఁడు శ్రవణాదికము చేయనీ; ఎవని బుద్ధియందు దోషము లేదో, వాఁడు చేయకపోనీ.

ఈరీతిగా జ్ఞానమునకు సాధనమేమో, కేవలమహావాక్యమే [1] శ్రవణాదిసాధనసహితమహావాక్యము గాదు. అయినను శ్రవణాదికము జ్ఞానమునకు ప్రతిబంధకమైన దోషమునకు నాశకమగుటచేత శ్రవణాదికమును జ్ఞానహేతువని చెప్పుదురు.

శ్రవణాదికమునకు హేతువు వివేకాదికమగుటచేత వివేకాదికము కూడ జ్ఞానసాధనమందురు. మఱియు వివేకాదిచతుస్సాధన [2] సంయుక్తుఁడైన పురుషుఁడు అధికారి [3] యందురు.

---

1 దృఢబోధగలవానికి శ్రవణాదులందు కర్తవ్యబుద్ధి యుండునంచును నభిప్రాయమున కేవల వాక్యమువలన నపరోక్షజ్ఞానముఁ జెప్పు సిద్ధాంతుల మతమునను సరించి ఇచ్చట సమాధానము చెప్పఁబడియున్నది.

2 జ్ఞానముకన్న పూర్వము సగుణ బ్రహ్మసాక్షాత్కారముపరకు ఎవ్వఁడు ఉపాసనఁ జేసియుండునో, వానిని కృతోపాసనుఁడని చెప్పుదురు. తద్భిన్నుని అకృతోపాసనుఁడని యందురు. వీరిలో కృతోపాసనునందు వైరాగ్యాదిసాధనములు తీవ్రముగా నుండుటవలన ప్రసిద్ధముగాఁ గనఁబడినను; అకృతోపాసనునందుండిన సాధనములు మందమగుటవలన నవి ప్రసిద్ధముగాఁ గనఁబడవు; గుప్తముగానుండును. అయితే వస్త్రమయొక్క ఒకయంచును పట్టినయెడల సకలవస్త్రమును బట్టినట్లె యగును; అట్లు చతుస్సాధనములందు నొకసాధనమయొక్క నిశ్చయమయినపిదప మిగత సర్వసాధనములు దాని యందే యుండునని తెలియవలెను. ఏలయన వస్త్రమునకు అంచునకు పరస్పరాపేక్ష గలయట్లు వివేకాది సర్వసాధనములకు పరస్పరాపేక్ష గలదు.

సారాంశము—శ్రద్ధాళువు, వ్యసని [జ్ఞానమునందాసక్తిగలవాఁడు] తీవ్రబుద్ధిమంతుఁడయిన పురుషునకు బోధయగును. ఇది యభిప్రాయము.

3 వాఁడు గ్రంథవిచారమునకు, విచారమూలకమయిన ఆత్మజ్ఞానమునకు, మఱియు నాత్మజ్ఞానమూలకమయిన మోక్షమునకు నధికారియగును.

18. సంబంధవర్ణనము

గ్రంథమునకు, విషయమునకు ప్రతిపాదకప్రతిపాద్యభావసంబంధము గలదు. గ్రంథము ప్రతిపాదకము, విషయము ప్రతిపాద్యము. [ప్రతిపాదనము చేయునది ప్రతిపాదకము, ప్రతిపాదనము చేయుటకు యోగ్యమయినది ప్రతిపాద్యము.]

మోక్షమునకు అధికారి ఎవఁడు? అని ప్రశ్నము చేసినపుడు ఎవఁడు బద్ధుఁడో, వాఁడు మోక్షాధికారియని ఉత్తరము వచ్చుచున్నది! బద్ధుఁడెవఁడు? అని ప్రశ్నము చేసినపుడు నేను బద్ధుఁడని ఎఱిఁగినవాఁడు బద్ధుఁడని ఉత్తరము వచ్చుచున్నది. ఈయభిప్రాయముపలన నే సాంఖ్యశాస్త్రమునందు పశుపక్ష్యాదిప్రాణులు సహజముక్తులని చెప్పఁబడియున్నది. [సహజముక్తమనునిది ఒక వినోదవచనముగ నున్నది.] అత్యంతమూఢులై ప్రమత్తులయిన మనుష్యులకును పశ్చాత్తులందే యంతర్భావముగ నున్నది; వారందఱిక్రి సామాన్యతః మనుష్యప్రాణులందఱును మేము బద్ధులని ఎఱుఁగుచున్నారు; వారందఱును మోక్షమునకు అధికారులుగానున్నారు. అయినను వారికి మోక్షము చాల దూరముగ నున్నది; మఱియు సాధనసంపన్నపురుషునకు అది చాలసమీపమునుగ నున్నది. కనుక పెద్దాంతమునందు వాఁడే మోక్షాధికారియని చెప్పఁబడియున్నది.

"వృక్షమును నాటించినవాఁడు ఫలాధికారి" అని ఒక సామాన్యవచనమునకు మోహితుఁడై నేను ఫలాధికారి అని ఎఱిఁగి జలసించనాది ప్రయత్నము విడిచినపక్షమున వృక్షము ఎండిపోయి ఫలాధికారముకూడ దానితోడనే ఎండుచున్నది; ఆన్యాయమున సామాన్యతః మనుష్యప్రాణులు మోక్షాధికారియని వచనమునసే మోహితుఁడై నేను మోక్షాధికారియని ఎఱిఁగి సాధనచింత విడచినయెడల ఆయధికారము ఆయుష్యముతోడనే నశించుచున్నది. నరదేహము పోయినపిదప అన్యజన్మమునందు అధికారము యొక్క పేరుకూడ ఉండదు.

అధికారికిని, ఫలమునకు ప్రాపకప్రాప్యభావసంబంధము గలదు. అధికారి ప్రాపకుఁడు, ఫలము ప్రాప్యము [దేనికి ప్రాప్తమగునో, అది ప్రాపకము, ఏది ప్రాప్తమగునో, అది ప్రాప్యము.]

అధికారికి, విచారమునకు కర్తృకర్తవ్యభావసంబంధము గలదు. అధికారి కర్త, విచారము కర్తవ్యము. [చేయువాఁడు కర్త, చేయతగ్గది కర్తవ్యము.]

గ్రంథమునకు, జ్ఞానమునకు జనకజన్యభావసంబంధము గలదు. విచారద్వారమున గ్రంథము జ్ఞానమునకు జనకము, జ్ఞానము జన్యము. [ఉత్పత్తిచేయునది జనకము, ఉత్పన్నమగునది జన్యము]

ఇవి [1] మొదలయిన ఇతరసంబంధ [2] ములను దెలియవలయును.

---

1 ఇచ్చట "ఇవి" శబ్దముచేత శ్రవణాదిసాధనముయొక్క, మఱియు మోక్షముయొక్క సాధ్యసాధనభావము; ఇత్యాది సంబంధములు తెలియవలయును.

2 జలమునందు సిగచనయోగ్యత యుండునట్లు పరస్పరోపయోగయోగ్యతగల పదార్థద్వయముయొక్క సంబంధము గలుగును. నిరుపయోగి పదార్థములకు సంబంధము గలుగదు. ఏలయన యోగ్యతలేక సంబంధము సంభవింపదు. ఇట్టిజ్ఞానరూపమయిన ఆర్థాపత్తిప్రమాణముద్వారమున ఆయా పదార్థముయొక్క యోగ్యతాకల్పన కలుగుచున్నది; దానివలన ఆకల్పనారూపమయిన అర్థాపత్తిప్రమ యగుచున్నది; ఈహేతువువలన శాస్త్రమునందు సంబంధరూపానుబంధముయొక్క వ్యవహారము వ్రాయఁబడినది; అన్యప్రయోజనము లేదు.

ఉక్తటిప్పణము ప్రకారాంతరముచేత వ్రాయుచున్నాను—

19. విషయవర్ణనము.

జీవబ్రహ్మలయొక్క యేకత యీగ్రంథమునకు విషయము. ఏది ప్రతిపాదింపఁబడునో, దానిని విషయమందురు. ఈగ్రంథమునందు జీవబ్రహ్మలయేకత ప్రతిపాదింపఁబడుచున్నది; కాఁబట్టి ఆయేకత ఈగ్రంథమునకు విషయము. ఆయేకతను సర్వవేదవచనములు ప్రతిపాదించుచున్నవి; అందువలన జీవబ్రహ్మలకు భేదము చెప్పువాఁడు శత్రుఁడు[1] వేదవిరోధి అని తెలియవలెను.

ఏవస్తువునకు దేనితోఁడ ఉపయోగము గలదో, ఆవస్తువునకు దానితో సంబంధము గలదు. ఉదాహరణము—శుక్లాలదండాదులకు ఘటవిషయమందు ఉపయోగము కలదు; అందువలన వీనికి ఘటముతో సంబంధము గలదు.

ఏవస్తువునకు దేనిచేత నుపయోగము లేదో, ఆవస్తువునకు దానితో సంబంధము లేదు. ఉదాహరణము—నేత్రముయొక్క యుపయోగము వాయువునకు, ఆకాశమునకు లేదు. అందువలన వానికి నేత్రముతో సంబంధము లేదు. వాయువుయొక్కయు, ఆకాశముయొక్కయు జ్ఞానము నేత్రము చేతఁ గలుగదు. [వాయువుయొక్క జ్ఞానము త్వగింద్రియముచేతను, ఆకాశముయొక్క జ్ఞానము మనస్సుచేతను గలుగును.] అందువలన ఆరంటికిని నేత్రముయొక్క ఉపయోగమును లేదు; సంబంధమును లేదు.

ఈరీతిగా గ్రంథముయొక్క యుపయోగము బ్రహ్మజ్ఞానమందు లేనియెడల బ్రహ్మప్రాప్తియందు గ్రంథముయొక్క సంబంధము గాకుండవలసి యుండెను; గ్రంథముయొక్క యుపయోగమో, బ్రహ్మప్రాప్తియందున్నది; గనుక వానికి పరస్పరసంబంధము వ్రాయఁబడినది.

---

82. ప్రియమైన మాటలాడి వినుక దుఃఖాపత్తి గలుగఁజేయువాఁడు శత్రుఁడు. [వంచకుడు, మోసగాఁడు] అనఁబడును.

20. ప్రయోజనవర్ణనము.

ప్రపంచకారణ మజ్ఞానము, తత్కార్యము ప్రపంచము జన్మమరణరూపమైన దుఃఖమునకు హేతువుగా నున్నవి; గనుక నివి యనర్థమని చెప్పఁబడును. ఆయనర్థముయొక్క నివృత్తియు, పరమానందప్రాప్తియు మోక్షమని చెప్పఁబడుచున్నది; అదే యీగ్రంథమునకు పరమప్రయోజనము. మఱియు అవాంతర ప్రయోజనము జ్ఞానము.

దేనియందు సకలపురుషులకు అభిలాష గలదో, దానిని పరమప్రయోజనమందురు. దానినే పురుషార్థమనియు చెప్పుదురు ఆయభిలాష దుఃఖనివృత్తియందును, సుఖప్రాప్తియందును సకలపురుషులకు నుండును; అదియే మోక్షస్వరూపము; అందువలన పరమప్రయోజనము మోక్షమే యగును; జ్ఞానము గానేరదు. ఏలయన జ్ఞానము సుఖప్రాప్తికి, దుఃఖనివృత్తికి సాధనమాత్రము గాని అది సుఖప్రాప్తిదుఃఖనివృత్తిరూపము గాదు.

ఏవస్తువువలన పరమప్రయోజనముయొక్క ప్రాప్తి గలుగునో, దానిని అవాంతరప్రయోజనమందురు; ఇట్టిది జ్ఞానము. ఏలయన గ్రంథముచేత జ్ఞానముద్వారమున ముక్తిరూపమైన పరమ ప్రయోజనముయొక్క ప్రాప్తి యగుచున్నది.

21. ప్రయోజనమందు ప్రథమాక్షేపము ప్రాప్తప్రాప్తి ఘటిల్లదు.

ఒకానొకఁడనుచున్నాఁడు- పూర్వము అనర్థనివృత్తియు, పరమానందప్రాప్తియు గ్రంథప్రయోజనమని చెప్పఁబడినది; అది

ఘటిల్లదు. ఏలయన— సర్వవేదములు [1] జీవుని పరమానంద స్వరూపుఁడని వర్ణించుచున్నవి; నీవును అంగీకరించెదవు; మఱియు ఏవస్తువు అప్రాప్తమో, తత్సంప్రాప్తి యగును; సదాప్రాప్తవస్తువు యొక్క ప్రాప్తి యెప్పటికిని ఘటిల్లదు; అందువలన సదాపరమానందస్వరూపుఁడైన యాత్మకు పరమానందప్రాప్తి యనునది సర్వ విధములను అసంభవము ?

22. ప్రథమాజ్ఞోపసమాధానదృష్టాంతము [2].

ఒకానొకఁడు చేత కంకణముండియు పోయెనని భ్రమపుట్టి యేడ్చుచుండెను. అప్పుడొకసుజనుని బోధవలన తనకంకణము తనయొద్దనే యున్నదను జ్ఞానము జనించెను అందుపైన వాని నింకొక్కఁడు మీపోయినకంకణము లభించినదా? యని యడి గెను. అవును; నాకంకణము నాకు లభించెనని చెప్పెను.

ఈరీతిగా సదాకరస్థకంకణమయొక్క ప్రాప్తి సిద్ధమగును. అట్లు పరమానందస్వరూపుఁడైన యాత్మవిషయంబునందు అవిద్యాబలమున నిట్టి భ్రాంతియగును— ఆత్మ పరమానందస్వరూపుఁడు గాఁడు, పరమానందస్వరూపము బ్రహ్మము. ఆ బ్రహ్మము నకు, నాకు వియోగమయినది; ఉపాసించి ఆ బ్రహ్మమును నేను పొందుదునుగాక ఇట్టిభ్రాంతి యనేకమూర్ఖప్రాణులకు నగుచునే

---

1 "ప్రజ్ఞానమానందం బ్రహ్మ" ప్రజ్ఞానస్వరూపుఁడైన జీవుఁడు; వాఁడు ఆనందరూపుఁడైన బ్రహ్మము. ఇది మొదలుకొని చతుర్వేదముల వాక్యములు జీవుని స్వభావసిద్ధముగ ఆనందరూపుఁడని చెప్పును.

2 వాదిప్రతివాదులిద్దఱికి సమ్మతమయిన యేయర్థము గలదో, అది దృష్టాంతమనఁబడును. అదే యుదాహరణము, న్యాయము. దృష్టాంతముచేత సిద్ధమయిన యర్థము దార్ష్టాంతికము; దానిని సిద్ధాంతమనియు నందురు.

యుండును; ఇట్లే యనేకపండితులును చెప్పియున్నారు; అయినను వారు మూర్ఖులే యగుదురు. ఏలయన ఎవ్వడు జీవబ్రహ్మలకు వియోగమంగీకరించునో, వాడు మూర్ఖుడే యగును.

అట్టిపురుషునకు ఉత్తమసంస్కారమువలన నొకానొకప్పుడు బ్రహ్మజ్ఞానాచార్యులవలన వేదాంతశ్రవణప్రాప్తి యగునో, అప్పుడు విన్నయర్థము నిశ్చయము చేసుకొని వచించును— నాకు పరమానందము గ్రంథమువలన, ఆచార్యకృపవలన లభించుచున్నది.

అభిప్రాయమేమనఁగా— మొదటినుండి యాత్మ పరమానందస్వరూపుఁడుగానే యున్నాఁడు; అయినను నాయాత్మ పరమానందస్వరూపుఁడు అని యెఱుఁగనైతి; అందువలన అప్రాప్తమునలెనే అయినది యని చెప్పుచుంటిని; ఇప్పుడు ఆచార్యుల ద్వారమున గ్రంథశ్రవణమువలన పరమానందజ్ఞానము బుద్ధియందు పొడమినది; అందువలన పరమానందము ప్రాప్తమైనది; యని చెప్పుచున్నాను

ఈప్రకారముగా ప్రాప్తముయొక్కప్రాప్తి ఘటిల్లుటవలన పరమానందప్రాప్తిరూపమగు గ్రంథముయొక్క ప్రయోజనము సంభవించుచున్నది.

ఎట్లు ప్రాప్తముయొక్క ప్రాప్తి గ్రంథప్రయోజనముగా సంభవించెనో, అట్లే నిత్యనివృత్తముయొక్కనివృత్తియు ప్రయోజనముగా సంభవించుచున్నది. ఎట్లు రజ్జువునందు సర్పము నిత్యనివృత్తముగా నుండినను అది రజ్జుజ్ఞానమువలన నివృత్తమగునో, అట్లు ఆత్మయందు సంసారము నిత్యనివృత్తమయినను తన్నివృత్తి యాత్మజ్ఞానమువలన గలుగును; కాఁబట్టి నిత్యనివృత్తము

యొక్క [1] నివృత్తియు, నిత్యప్రాప్తముయొక్క [2] ప్రాప్తియు గ్రంథముయొక్క ప్రయోజనముగా సిద్ధమయ్యెను.

1 వర్తమానకాలమందు వ్యావహారికమయిన లేక ప్రాతిభాసికమయిన ప్రపంచముయొక్క సద్భావప్రతీతియైనను పారమార్థికసత్తాదృష్టివలనను, నిషేధముఖశ్రుతివలనను, జీవన్ముక్తవిద్వాంసుని యనుభవమువలనను ప్రపంచముయొక్క కాలత్రయసిద్ధమయిన అభావమున్నది; అదె దానికి [ప్రపంచమునకు] నిత్యనివృత్తి. దానినే విషయరూపనివృత్తి యనియుఁ జెప్పుదురు. ఈ నిత్యనివృత్తిగల యీప్రపంచము గలదో, దానియొక్క శ్రుతివలనను, యుక్తివలనను, తత్త్వజ్ఞానము [నేను బ్రహ్మము అని చరమవృత్తిరూపజ్ఞానము] వలనను త్రికాలాభావరూపనిశ్చయము ఏది యగునో, అదియే నివృత్తముయొక్క నివృత్తి. [ఈ ప్రకారముగ ప్రపంచముయొక్క అత్యంతాభావమండినను సకలజీవులకు భ్రాంతికాలమునందు ప్రపంచము సత్యమని కనఁబడుచున్నది. ఎవనికి బ్రహ్మజ్ఞానము లభింపదో, అతనికి ముముక్షువునకుఁ గూడ ప్రపంచము సత్యమని కనఁబడుచున్నది. బ్రహ్మజ్ఞానము లభించినపుడు వానికి త్రికాలాభావరూపమగు నిశ్చయమగుచున్నది; దానివలన ఇచ్చట చెప్పఁబడిన ప్రకారము నిత్యనివృత్తముయొక్కనివృత్తి సిద్ధించుచున్నది.]

2 స్వగృహమునందు నిక్షిప్తమయిన ద్రవ్యభాండము అజ్ఞానమువలన అప్రాప్తమైనట్లుండి వెనుక అంజనాది సాధనమువలన దానియొక్క స్థలనిశ్చయమగుచున్నది; అది నిత్యప్రాప్తముయొక్క ప్రాప్తి. అట్లు పరమానందస్వరూపమైన బ్రహ్మము జీవునియొక్క యాత్మయగుటవలన పరమానందము నిత్యప్రాప్తమయినను వానికి అజ్ఞానమువలన అప్రాప్తమైనట్లు కనఁబడుచున్నది. పిదప వానికి తత్త్వజ్ఞానముచేత [అహం బ్రహ్మాస్మి అనునీచరమవృత్తికి తత్త్వజ్ఞానమందురు] నేనే పరమానందరూపబ్రహ్మను; ఇట్టి నిశ్చయమగుచున్నది; ఆదియే నిత్యప్రాప్తముయొక్క ప్రాప్తి.

23. ప్రయోజనమందు ద్వితీయాక్షేపము—
ఒక్కటే మోక్షమందు భావాభావములు
రెండుసిద్ధింపవు ?

ఒకఁడనుచున్నాఁడు— సకారణజగన్నివృత్తి, మఱియు పరమానందప్రాప్తి గ్రంథముయొక్క ప్రయోజనమని మున్ను చెప్పఁబడినది; అది సంభవింపదు. ఏలయన—నివృత్తిపేరు ధ్వంసము ధ్వంసము, నాశము ఈ రెండు పర్యాయశబ్దములు; ఆనాశము అభావరూపము; గనుక మోక్షమునందు అభావరూపత, భావరూపత రెండును ప్రతీతమగును [అనర్థనివృత్తియనునది అభావరూపము, పరమానందప్రాప్తియనునది భావరూపము] ఈ రెండును ఒక్కపదార్థమునందు ఘటిల్లవు ఏలయన— ఈ రెండు పదార్థములు తమలోతాము విరుద్ధములు; ఏవి విరుద్ధధర్మములు గలవో, అవి యేకకాలమున నొకేవస్తువునందు ప్రకాశాంధకారములవలె ఉండవు అందువలన నవి గ్రంథప్రయోజనముగా సంభవింపవు ?

24. ద్వితీయాక్షేపమునకు త్తరము మోక్షమందు రెండును సంభవించును.

సకారణమగుజగన్నివృత్తి అధిష్ఠానమైన బ్రహ్మరూపము. వేఱుగాదు ఎట్లనఁగా—సర్పనివృత్తి అధిష్ఠానమైన రజ్జురూపము. సకలమైన కల్పితవస్తునివృత్తి అధిష్ఠానరూపమగును[1] పృథక్కుగాదు; ఇది భాష్యకారుల సిద్ధాంతము. అందువలన

---

1 కల్పితానర్థనివృత్తియందు పక్షములురెండు—

(1) కల్పితముయొక్కనివృత్తి జ్ఞాతృత్వధర్మముచేత నుపలక్షితమయిన యధిష్ఠానరూపము. ఇది ఒకపక్షము—

నీస్థానమునందు అనగ్ననివృత్తి బ్రహ్మరూపముగానున్నది. ఏలా

దేనియందు జ్ఞానముండునో, దానియందే జ్ఞాతృత్వధర్మము ఉండును; స్వయముగ జ్ఞానహీన పదార్థమునందుండదు. బ్రహ్మభిన్నమైన మాయయు, మాయాకార్యములయిన భూతభౌతికపదార్థములును అవి యన్నియు జడమునఁగా జ్ఞానహీనమగుటవలన వానియందు జ్ఞాతృత్వము సంభవింపదు. అది జ్ఞానరూపమయిన బ్రహ్మపదార్థమునందే సంభవించును. కనుక సర్వస్థానమునందు అధిష్ఠానము చైతన్యము. [బ్రహ్మము] దానియందు—

అంతఃకరణవిశిష్టమైన ప్రమాతృ చైతన్యంబునందును, మాయావిశిష్ట మైన ఈశ్వరచైతన్యంబునందును జ్ఞాతృత్వధర్మము కనఁబడుచున్నది; అయినను విశిష్టచైతన్యంబునందు అధిష్ఠానత్వము సంభవింపదు. [ఈసంగతి ముందు చెప్పఁబడును.] ఈవిధముగా సర్వత్రయధిష్ఠానము శుద్ధచైతన్యమే.

ఈరీతిగా శుద్ధచైతన్యము యధిష్ఠానముండినను ఏస్థానంబునందు ఆధిష్ఠానము నిరుపాధికచైతన్యముండునో, ఆస్థానంబునందు ఆశుద్ధచైతన్యంబు నందును జ్ఞాతృత్వము సంభవింపదు; అది ఔపాధికచైతన్యంబునందుండును.

ఆయౌపాధిక చైతన్యంబునందును ఘటపటాది, రజ్జుశుక్త్యాద్యుపాధిస్థ చైతన్యంబునందు సంభవింపదు; అది మాయోపాధిస్థ చైతన్యంబునను, లేక అంతఃకరణోపాధిస్థ చైతన్యంబునందు, లేక అవిద్యోపాధిస్థ చైతన్యంబునం దుండును.

ఆ కుపాధిత్రయంబునందును మాయోపాధిగాని అంతఃకరణోపాధిగాని ఈరెండుఉపాధులందు సత్త్వగుణప్రాధాన్యముండుటవలన తదుపాధిస్థచైతన్యంబు నందు రజ్జుసర్పాది, శుక్తిరజతాది భ్రాంతిజ్ఞానము జనింపదు; పరిశేషమగు అవిద్యోపాధిస్థ చైతన్యంబునందు జనించును.

ఈప్రకారముగఁ జూచినట్టయిన జ్ఞాతృత్వము చైతన్యమునకు ఏక దేశమునందుండుటవలన అది చైతన్యమయియొక్క యుపలక్షణముగ నున్నది.

గుణనఁగా— సకలానర్థములయొక్క అధిష్ఠానము బ్రహ్మము;

[ఉపలక్షణవిచారము పూర్వము మంగళాచరణముయొక్క టిప్పణమునందు వ్రాయఁబడినది] ఆందువలన చైతన్యము ఉపలక్షితముగ నున్నది. ఆచైతన్యమే యధిష్ఠానమగుటవలన ఆచైతన్యరూపాధిష్ఠానము జ్ఞాతృత్వధర్మముచేత నుపలక్షితమని చెప్పఁబడియున్నది.

ఈస్థానంబునందు జ్ఞాతృత్వధర్మముచేత నుపలక్షితమను నీవాక్య మంతయు నధిష్ఠానముయొక్క విశేషణముగనున్నది. అయినను ఇది స్వరూప భూతవిశేషణమగుటవలన నిది యధిష్ఠానముయొక్క లక్షణమని ఎఱుఁగవలెను. మఱియు నీస్థానంబునందు ఆధిష్ఠానము ఆవిద్యోపహితమైన సాక్షిచైతన్యమని యెఱుఁగవలెను.

(2) కల్పితముయొక్కనివృత్తి యధిష్ఠానముకన్న భిన్నమై యనిర్వచనీయము. ఇది రెండవపక్షము.

వీనియందు ప్రథమపక్షము భాష్యకారునిది; మఱియు రెండవపక్షము వాచస్పత్యకారునిది. వానియందు—

(i) ప్రథమపక్షమందు "పురుషుఁడు స్థాణువు" ఈవాక్యమునందు పురుషునియొక్క యభావరూపము స్థాణువుగా నున్నది; ఇది బాధసామానాధికరణ్యముద్వారమున నర్థమగును. అట్లు విధిముఖము చేత సమస్తజగత్తుయొక్క బ్రహ్మరూపతాప్రతిపాదకమయిన "సర్వం ఖల్విదం బ్రహ్మ" ఈశ్రుతివాక్యముయొక్క అభిప్రాయముగూడ ఈప్రతీయమాన సమస్తజగత్తుయొక్క యభావరూపము బ్రహ్మమునని యగుచున్నది. ఇట్లు సర్వము, మఱియు బ్రహ్మము ఈసామానవిభక్తి [రెంటికిని ఒక ప్రథమావిభక్తి] కలిగిన రెండుపదములకు బాధసామానాధికరణ్యరూపమయిన సంబంధముద్వారమున నర్థమగును; ఆందువలన కల్పితానర్థముయొక్క నివృత్తియనగా పరమార్థసత్తవలన అత్యంతాభావము బ్రహ్మరూపమగుటవలన మోక్షమందు భావరూపతయొక్కయు, అభావరూపతయొక్కయు అభావముచేత ద్వైతాపత్తిశంక ఘటిల్లదు.

ఆ బ్రహ్మము భావరూపము; ఆకల్పితమైన అనర్థనివృత్తి ఉ క్త

(ii) ద్వితీయపక్షమందు "పురుషుఁడు స్థాణువు" ఈవాక్యమునకర్థము పురుషాభావరూపవిశేషణముచే విశిష్టము స్థాణువు. "సర్వం ఖల్విదం బ్రహ్మ" ఈశ్రుతివాక్యమునకును ఈయర్థము—ఈప్రతీయమానమయిన సర్వజగత్తు యొక్క యభావముగలది బ్రహ్మము. మఱియు ఈస్థాణుబునందు బ్రహ్మము యొక్క విశేషణరూపమయిన యేయభావముగలదో, అది అనిర్వచనీయముగ నున్నది. ఏపస్తుననిర్వచనీయమగునో, అది నిజమయిన యధిష్ఠానముకన్న భిన్నముగాదు. ఆధిష్ఠానరూపమేయగును.

ఈరీతిగా ద్వితీయపక్షస్థనివృత్తియు ఆధిష్ఠానముకన్న భిన్నము గాదు; అధిష్ఠానరూపమే యగును; అందువలన మోక్షమునందు ద్వైతాపత్తిశంక ఘటిల్లదు.

పైఁజెప్పిన రెండుపక్షములందు ప్రథమపక్షమునందు లాఘవము, ద్వితీయపక్షమునందు గౌరవము గలదు; అందువలన ప్రథమపక్షము శ్రేష్ఠము. రెండుప్రకారములను మోక్షమునందు ద్వైతాపత్తిశంక ఘటిల్లదు.

ఉక్తవిషయము ఇంకొక్క ప్రకారముగా చెప్పుచున్నాను—

సర్పము రజ్జువునందుఁ దోఁచుటవలన రజ్జువు సర్పమునకు అధిష్ఠానమని చెప్పఁబడును, మందాంధకారమునందు సర్పభ్రమ యుండును. వెలుఁగు అయిన తోడనే రజ్జువని తెలియఁబడును. ఆక్షణమునందే సర్పనివృత్తి యగును. ఆసర్ప నివృత్తి, మఱియు రజ్జుజ్ఞానము ఒకేక్షణమునందు కలుగుటవలన సర్పనివృత్తి యధిష్ఠానరజ్జురూపముగా సిద్ధించును. ఆన్యాయమున అనర్థనివృత్తి యధిష్ఠాన మైన బ్రహ్మరూపమని తెలియవలెను.

చూడుము—ఎదివఱకు అజ్ఞానరూపమైన మందాంధకారముండునో, అదివఱకు బ్రహ్మరూపాధిష్ఠానమునందు జన్మమరణాద్యనర్థము కాన్పించు చున్నది; మఱియు ఎన్నఁడు శ్రవణాదిసాధనములవలన తత్త్వజ్ఞానము జని

ప్రకారముగా భావరూపమగుటవలన గ్రంథముయొక్క ప్రయోజనము ఘటిల్లుచున్నది

చునో, అప్పుడు ఆతత్త్వజ్ఞానరూపప్రకాశముచే అధ్యాసరూపానర్థము నివృత్తమై అధిష్ఠానరూపబ్రహ్మమే కనబడుచున్నది. [అనుభవమగుచున్నది] అప్పుడు ఆయధ్యాసరూపమైన అనర్థముయొక్క నివృత్తి మఱియు నధిష్ఠానరూపమైన బ్రహ్మముయొక్క ప్రతీతి రెండును ఒకేక్షణమునందు కలుగుటవలన ఆయనర్థనివృత్తి బ్రహ్మరూపమని సిద్ధించుచున్నది.

[సచ్చిదానందరూపమైన శుద్ధబ్రహ్మంబునందు స్వరూపభూతమైన ఏజ్ఞానము వర్తించుచున్నదో, దానికి బ్రహ్మప్రకాశ మనుచున్నారు; మఱియు అహం బ్రహ్మాస్మి అను చరమవృత్తిరూపమైన తత్త్వజ్ఞానమునకును బ్రహ్మప్రకాశమనుచున్నారు; వీనిలో ప్రథమబ్రహ్మప్రకాశమునందు అనర్థనివృత్తి యోగ్యత లేదు. [ఈసంగతి ముందు చెప్పబడును] ద్వితీయప్రకాశమునందు అనర్థనివృత్తియోగ్యత యున్నది. ఇట్లుండఁగా దీనియొక్క యభిప్రాయము ఎఱుఁగక మందబుద్ధిపురుషుఁడు ప్రథమప్రకాశమేలనే అనర్థనివృత్తి యని ఎఱుఁగుచున్నాఁడు. అందువలన ఆయనర్థనివృత్తి ఇచ్చట ఎప్పుడు శ్రవణాదిసాధనమువలన తత్త్వజ్ఞానముజనించునో, అప్పుడు ఆతత్త్వజ్ఞానరూప ప్రకాశముచే అని స్పష్టముగా వ్రాయఁబడెను. ఏదైనను వేదాంతగ్రంథము చదువునపుడు నూతనుఁడైన అధికారిపురుషుఁడు ఈసంగతియొక్క స్మరణము ఉంచవలయును.]

అయ్యా! ఇప్పుడు నీకు అజ్ఞానరూపమయిన గాఢాంధకారము లేదు; మందాంధకారమే యున్నది. ఏలాగుననఁగా—సుషుప్తియందు గాఢాంధకారమున్నది; అప్పుడు నీకు జగత్తు కనబడదు; అట్లు ఇప్పుడును గాఢాంధకారముండిన యెడల ఇప్పుడుకూడ జగత్తు కనబడకుండవలసియుండెను; అట్లు కాదు; ఇప్పుడు జగత్తు కనబడుచున్నది; దానివలన ఇప్పుడు నీకు

ఈ ప్ర కా రము గా ఈ అనుబంధ సా మా న్య నిరూపణా మ ధేయమగు విచా రా బ్ధి యొక్క ప్రథమతరంగము ఏ జిజ్ఞాసువై న పురుషుఁడు శ్ర ద్ధా పూ ర్వ కముగా శ్ర వణము, పఠనము చేయు చున్నా ఁడో, వానియందు దీనదయాళుఁడగు శ్రీగురునాథుఁడు కరుణ చేయుచున్నా ఁడు.

అజ్ఞానరూపమైన మందాంధకా రమే యున్నదని తెలియుము. మఱియు గాఢాంధకా రముండుటకు నీకు వెలుతురు చేయుటకు అశక్యముగ నుండును; ఇప్పుడు మందాంధకా రముండుటవలన వెలుతురు చేయుటయందుగూడ నీవు సమర్థుఁడవుగా నున్నావు ; ఎందుకు వీడ్చుచు కూర్చున్నావు? లెమ్ము ! క్వ రగా జ్ఞానదీపము ఉజ్జ్వలితము చేయుము. లెమ్ము !!

ఇది శ్రీమదనుబంధసామాన్యనిరూపణనామధేయమగు
ప్రథమతరంగము సంపూర్ణము.

ఓమ్

శ్రీవిచారసాగరము

ద్వితీయతరంగము.

అనుబంధవిశేషనిరూపణము [1]

అధికారిఖండనము.

25. సకారణమగు జగన్నివృత్తిచ్ఛ ఘటిల్లదు?

చతుస్సాధనసంయుక్తుడైన వానిని అధికారి యందురు; చతుస్సాధనములందు ముముక్షుత గణింపఁబడినది; [మోక్షేచ్ఛకు ముముక్షుత యని పేరు] సకారణమగు జగన్నివృత్తి, బ్రహ్మ

1 ఒకపురుషుఁడు ఇల్లుకట్టుటకు ప్రారంభించును; వాని నొకప్రతిపక్షి ఆటంకించును; అప్పుడు వాఁడు రాజుతోఁ జెప్పుకొని న్యాయము పొంది నిశ్శంకుఁడై మరల ప్రారంభము చేయును. అట్లు గ్రంథకారుఁడు ప్రథమతరంగమునందు అనుబంధచతుష్టయముయొక్క సామాన్యనిరూపణము చేసెను; వానిని ద్వితీయతరంగముయొక్క పూర్వార్ధమున పూర్వపక్షి ఆటంకించును. అప్పుడు గ్రంథకారుఁడు శ్రుతిరూపరాజునొద్ద, యుక్తిరూపమంత్రియొద్ద జెప్పుకొని తద్బలమున నిశ్శంకుఁడై మరల యనుబంధనిరూపణము చేయుట కారంభించును. ఈరీతిగా ఈతరంగమునందు పూర్వోక్తానుబంధముయొక్క నిరూపణమే విశేషముగా నున్నది.

ప్రాప్తి చేరి మోక్షమందురు. వానియందు సకారణజగన్నివృత్తి రూపమైన మోక్షప్రథమాంశమును ఎవ్వరును ఇచ్చింపరు. ఈ సంగతి పూర్వపక్షీ ప్రతిపాదించుచున్నాడు—

26. దుఃఖనివృత్తికొఱకు సాజ్ఞానజగన్ని వృత్తీచ్ఛ ఘటిల్లదు?

మూలావిద్యాసహితమైన జగన్నివృత్తీచ్ఛను వివేకిపురుషుఁడు చేయఁడు; మఱేమనఁగా— త్రివిధమైన యేదుఃఖము [1] గలదో, తన్నాశమును వివేకిపురుషుఁడు ఇచ్ఛించును. దానికీ యభిప్రాయము— దుఃఖము మూఁడువిధములుగలది— మొదటిది ఆధ్యాత్మికము, రెండవది ఆధిభౌతికము, మూఁడవది ఆధిదైవికము. వీనిలో—

(1) రోగక్షుధాదికమువలన నైన దుఃఖము ఆధ్యాత్మికము [2]

(2) చోరవ్యాఘ్రసర్పాదికమువలన నైన దుఃఖము ఆధిభౌతికము [3]

---

1 విపురుషుఁడును భిక్షుకులకు జడిసి అన్నత్యాగేచ్ఛ చేయఁడు; పేలకు భయపడి శిఖాత్యాగేచ్ఛ చేయఁడు; పశుపక్ష్యాదిభయమువలన క్షేత్రత్యాగేచ్ఛ చేయఁడు. అట్లు వివేకియైన పురుషుఁడును త్రివిధదుఃఖభయమున సకారణజగన్నివృత్తి నిచ్ఛింపఁడు; మఱేమనఁగా— త్రివిధదుఃఖనాశమునే యిచ్ఛించును. ఇది సాంఖ్యమతానుసారి శంకగా నున్నది.

2 ఆత్మను ఆశ్రయించి యుండునట్టి స్థూలసూక్ష్మశరీరాదికమును ఆధ్యాత్మమందురు; దానివలనఁ పుట్టినదుఃఖము ఆధ్యాత్మికము.

3 స్వసంఘాతముకన్న భిన్నమై జ్ఞానేంద్రియములకు విషయమయిన దానిని ఆధిభూత మందురు; దానివలన పుట్టిన దుఃఖమును ఆధిభౌతికమందురు.

(3) యక్షరాక్షసప్రేతగ్రహాశీతవాతాతపములవలన నైన దుఃఖము ఆధిదైవికము [1]

ఈప్రకారమైన త్రివిధదుఃఖమును నాశము చేయుటకు ప్రతిపురుషుఁడు నిచ్ఛించును ఆదుఃఖభిన్నమైన పదార్థముయొక్క నాశమును ఏపురుషుఁడును ఇచ్ఛింపఁడు అందువలన అజ్ఞాన సహితజగన్నివృత్తిచ్ఛ యెవ్వరికిని ఘటిల్లదు?

సిద్ధాంతి యిట్లనును—"అజ్ఞానసహితసకలజగన్నివృత్తి గాక కేవలదుఃఖనివృత్తి గాఁజాలదు; గనుక దుఃఖనివృత్తికోరిన వారు సకలపురుషులు దుఃఖనివృత్తినిమిత్తము అజ్ఞానసహిత జగన్నివృత్తిని కోరెదరు" ఆమాట ఘటిల్లదు. ఏలయన—

ఆయుర్వేదోక్తౌషధముచేత రోగజన్యదుఃఖనివృత్తి యగును; భోజనమువలన క్షుధాజన్యదుఃఖనివృత్తి యగును; ఈరీతిగా ఆయా ఉపాయముచేత సర్వదుఃఖనివృత్తి యగును. ఈప్రకారముగా సాజ్ఞానజగన్నివృత్తిలేకయు దుఃఖనివృత్తి ఘటిల్లును ఇట్లు దుఃఖనివృత్త్యర్థము సాజ్ఞానజగన్నివృత్తియొక్క ఇచ్ఛ యెప్పుడును ఘటిల్లదు?

27. బ్రహ్మప్రాప్తిరూపమోక్షద్వితీయాంశేచ్ఛయు ఘటిల్లదు?

ఏవస్తువుయొక్క అనుభవమగునో, తత్ప్రాప్తీచ్ఛ గలుగును; అనుభవము గలుగదో, తదవ్యస్తుప్రాప్తీచ్ఛ గలుగదు. ఎట్లనఁగా— అన్యదేశములయందలి యనంతపదార్థములు అజ్ఞా

1 స్వసంఘాతమునన్న భిన్నమై జ్ఞానేంద్రియములకు ఆవిషయమైన దానిని ఆధిదైవమందురు ; దానివలన పుట్టినదుఃఖమును ఆధిదైవికమందురు.

తములుండినను తత్ప్రాప్తిచ్ఛ యేపురుషునకు నెప్పటికిని పొడ మదు [1]

ఇచ్చట అధికారియైన పురుషునకు బ్రహ్మజ్ఞానము లేమి వలన వానికి బ్రహ్మప్రాప్తిచ్ఛ గలుగదు; ఎవనికి బ్రహ్మజ్ఞానము గలదో, వాఁడధికారియే గాఁడు; మఱేమనఁగా— వాఁడు ముక్తుఁడు; వానికి బ్రహ్మప్రాప్తిచ్ఛ ఘటిల్లదు. ఉక్తప్రకారముగా వేదాంతశ్రవణముకన్న మున్ను తెలియఁబడని యేబ్రహ్మము గలదో, తత్ప్రాప్తిచ్ఛ యెవరికిని ఘటిల్లదు?

ఈరీతిగా సాజ్ఞానజగన్నివృత్తిరూపమై బ్రహ్మప్రాప్తిరూప మైన మోక్షమం దిచ్ఛ యెవనికిని ఘటిల్లదు. కాఁబట్టి ముముక్షువు ఎవ్వఁడునుగాఁడు?

28. అన్యరీతివలన అధికార్యభావము?

సర్వపురుషులు విషయసుఖమును ఇచ్ఛించుచున్నారు. మఱియు నెవ్వఁడేని సకల విషయత్యాగముచేసి తపస్సునందు ఆరూఢుఁడగునో, వాఁడును పరలోకముయొక్క ఉత్తమభోగ ములనిచ్ఛించి నానావిధక్లేశములను సహించును.

ఈరీతిగా ఈలోకముయొక్క, లేక పరలోకముయొక్క విషయసుఖమునె యందఱును అభిలషింతురు ఆవిషయసుఖము మోక్షమునందు లేదు; జగత్తునందుండును; గనుక మోక్ష మార్గమును ఏపురుషుఁడు నిచ్ఛింపఁడు; అని సిద్ధించును.

---

1 పూర్వానుభూతమైన వస్తువుయొక్క ఇచ్ఛ జనించును; బ్రహ్మ రూపాధిష్ఠానముయొక్క జ్ఞానమువలన కారణసహితజగన్నివృత్తియొక్క ఆనుభవము పూర్వమెన్నఁడును చేయలేదు; గనుక సకారణజగన్నివృత్తిచ్ఛ ఎవ్వరికిని ఘటిల్లదు. ఇది పూర్వపక్షియొక్క శంకను బలపఱచునట్టి ఆక్షేపము.

మఱియు సకలపురుషులకు విషయసుఖేచ్ఛ కలుగును; దానివలన వైరాగ్యశమదమాదులును ఎవరికిని ఘటిల్లవు; కాఁబట్టి సాధనచతుష్టయసహితుఁడయిన యధికారియొక్క అభావమగుటవలన గ్రంథారంభము నిష్ఫలము?

విషయఖండనము.

---

29. జీవబ్రహ్మలయేకత గూడదు?

జీవబ్రహ్మలయేకత గ్రంథవిషయమని సిద్ధాంతి చెప్పెను; అది ఘటిల్లదు. ఏలయన— బ్రహ్మమో, అవిద్య[1] అస్మిత[2]

---

1 ఏది విచారము చేసినవెనుక యుండుటలేదో, విచారము లేనప్పుడు మాత్రముండునో, దానిని అవిద్య యందురు. ఆయవిద్య మూల, తూల యను భేదములచేత రెండువిధములు గలది. వీనిలో—

(1) ఏది శుద్ధచైతన్యము నాచ్ఛాదించునో; అది మూలావిద్య యనఁబడును. (2) ఏది ఘటాద్యుపాధిగల చైతన్యమునాచ్ఛాదించునో, అది తూలావిద్య యనఁబడును.

వీనిలో మూలావిద్యయు కారణకార్యభేదములవలన రెండువిధములుగానున్నది—

(1) ఆవరణవిక్షేపశక్తులుగల అనాదిభావరూప మేది గలదో, అది కారణరూపము. (2) ఒక్కదానియందు అన్యబుద్ధిరూపమైన దేది గలదో, అది కార్యరూపము. ఈకార్యరూపమూలావిద్యయు నాలుగువిధములుగానున్నది—

(i) అనాత్మయైన దేహాదికమునందు ఆత్మబుద్ధి.

(ii) అనిత్యమైన ఆకాశాదికమునందు నిత్యబుద్ధి.

(iii) దుఃఖరూపమైన ధనాదికమునందు సుఖబుద్ధి.

(iv) అశుచియైన స్త్రీపుత్రముఖచుంబనాదులందు శుచిబుద్ధి.

ఇచ్చట పంచక్లేశముల ప్రసంగమునందు ఉక్త చతుర్విధములయిన కార్యరూపావిద్యయొక్క గ్రహణము గలదు.

2 బుద్ధియొక్కయు, ఆత్మయొక్కయు ఏకతాప్రతీతి అస్మిత

రాగము [1] ద్వేషము [2] అభినివేశము [3] ఈపంచక్లేశములు లేనిది, విభువు [వ్యాపకము] ఒక్కటి, సజాతీయాదిభేదరహితము [4] జీవునియందు సర్వక్లేశములుగలవు; జీవుఁడు పరిచ్ఛిన్నుఁడు; మఱియుననేకుఁడు. ఏలయనఁగా—— ఎన్నిశరీరములు గలవో,

---

యందురు. దానినే సామాన్యాహంకారమనియు అందురు. సకలాహంతలు, సకల మమతలు దీనియందే అంతర్భూతములగును.

1 అనుకూలతయొక్క జ్ఞానమువలన జన్యమైన యేబుద్ధివృత్తి గలదో, ఆది రాగమనఁబడును.

2 ప్రతికూలతయొక్క జ్ఞానమువలన జన్యమైన యేబుద్ధివృత్తి గలదో, ఆది ద్వేషమనఁబడును.

3 మరణభయమువలన శరీరరక్షణమునందు ఏయాగ్రహము గలదో, ఆది అభినివేశమనఁబడును. మరణసంబంధమయిన చింతలన్నియు దీనియందే అంతర్భూతములని యెఱుఁగవలయును.

4 భేదత్రయవిచారము——

"వృక్షస్య స్వగతో భేదః పత్రపుష్పఫలాదితః,
వృక్షాంతరాత్సజాతీయో విజాతీయశ్శిలాదితః." ప. ద.

భావార్థము——పత్రపుష్పఫలములు వృక్షముయొక్క స్వగతభేదము; అన్యవృక్షములు ఆవృక్షముయొక్క సజాతీయభేదము; కొలు, మన్ను మొదలగునవి విజాతీయభేదము. ఈవిధముగా వృక్షాదిపదార్థములందు మూఁడు భేదములు వర్తించుచున్నవి. అట్లు బ్రహ్మమునందు మూఁడుభేదములు వర్తించుటకు సంభవము లేదు. పెక్కులేల ఒకటికూడ సంభవింపదు. చూడుము——

(1) సర్వము ఒకటే బ్రహ్మస్వరూపమై ఉండుటవలన సజాతీయమగు అన్యబ్రహ్మము లేనందువలన బ్రహ్మము సజాతీయభేదరహితము.

అన్ని జీవులు గలరు. సర్వశరీరములందు నొకజీవుఁడయినపక్షమందు నొకశరీరమున సుఖదుఃఖమగుటవలన సర్వశరీరములందు సుఖదుఃఖము గలుగవలసియుండును; అట్లు గలుగదు; అందువలన నానాగా నున్నాఁడు. మఱియు నానాగా నుండుటవలన సజాతీయాది భేదరహితుఁడు.

మఱియు వేదాంతి చెప్పెను—"సుఖదుఃఖము మొదలుగొని యంతఃకరణధర్మములు; ఆయంతఃకరణమనేకమగుటవలన ఒకటి సుఖదుఃఖ మయినంతట అన్నియు సుఖదుఃఖులు గాఁజాలవు. సాక్షియో, సుఖదుఃఖరహితుఁడు; ఏకుఁడు; సర్వక్లేశరహితుఁడు; వానికి బ్రహ్మముతో ఏకత [1] ఘటిల్లును." ఆమాటయు ఘటిల్లదు. ఏలయన—

---

(2) బ్రహ్మముకన్న అన్యముగాఁ దోఁచు ప్రపంచము విజాతీయమనవలయును; ఆప్రపంచము సత్యముగాదు; రజ్జుసర్పమువలె మిథ్యగా నున్నది; ఏది మిథ్యయో, అది అధిష్ఠానముకన్న వేఱుగాదు; గనుక బ్రహ్మము విజాతీయభేదరహితము.

(3) ఘటపటాదికమువలె ఏది అవయవము గలదియో, అది స్వగతభేదము గలదిగా నుండును; బ్రహ్మమో, నిరవయవమై యున్నది. చక్కెరయొక్కశ్వేతమృదుమధురలక్షణములవలె సచ్చిదానందములు బ్రహ్మమునకు లక్షణములుగాని అవయవములు గావు; గనుక బ్రహ్మము స్వగతభేదరహితము.

ఈరీతిగా బ్రహ్మము త్రివిధభేదరహితముగా నున్నది.

1 జీవబ్రహ్మైక్యవిషయమునందు శంకాసమాధానములు—

(1) ఆక్షేపము—సర్వశరీరములందును ఒకఁడేయాత్మ యుండిన యెడల బ్రహ్మమునకు ఆత్మకు ఏకత్వము చెప్పవచ్చును; అనేకశరీరములందు ఆత్మ యనేకముగా నుండుటవలన ఏకత్వము చెప్పఁగూడదు?

30. సాక్షియొక్కనానాత్వము.

కర్తయు, భోక్తయు నయిన యేజీవుఁడు గలఁడో,

సమాధానము—ఆత్మ అనేకమనుటకు ఏప్రమాణము లేదు. ఇంద్రియములచేత అజ్ఞానులకుఁ దోఁచుభేదము శరీరమును పొందినదిగా ఉన్నదేగాని ఆత్మను పొందలేదు. ఏలయన—ఆత్మయో, శ్రుతిదప్ప అన్య ప్రమాణములచేత నెఱుఁగఁదగినవాఁడు గాఁడు; శ్రుతియో, ఆత్మ ఒకఁడని చెప్పుచున్నది? కాఁబట్టి అనేకశరీరములందుండు ఆత్మ వేఱువేఱు గాఁడు; అనేకఘటములందుండు ఆకాశము ఏకముగా నుండునట్లు అనేకశరీరములందుండు ఆత్మ ఒక్కఁడే; వానికి బ్రహ్మమునకు ఏకత చెప్పవచ్చును.

(2) ఆక్షేపము—ఆత్మ అనేకమనుటయందు ప్రమాణము లేదని చెప్పినది సరిగాదు. ఏలయన—అనేకమనుటకు అనేకప్రమాణములు గలవు? చూడుము—

(i) నేను నేను అను భేదముండుటఱుకు ఆత్మ యనేకమనుట ప్రత్యక్షమే; ప్రతిదేహమునందు నేను బ్రాహ్మణుఁడను, నేను శూద్రుఁడను అని భేదము ప్రసిద్ధముగా నున్నది. ఇది ప్రత్యక్షప్రమాణము.

(ii) ఆత్మ వేఱువేఱు గానియెడల నీవు నేనను వ్యవహారము సిద్ధింపదు. వ్యవహారముండుటవలన భేదము నంగీకరింపవలయును. ఇది యర్థాపత్తి ప్రమాణము.

(iii) ఘటములు వేర్వేఱయి కనఁబడునట్లు శరీరములు వేఱువేఱుగా కనఁబడుటవలనను, ప్రతిశరీరమునందు నేనను ప్రతీతి యుండుటవలనను ఆత్మ అనేకమనుటయందు ఉపమానప్రమాణము.

(iv) శ్రుతులందును, పురాణములందును దేవగంధర్వమనుష్యదానవ యక్షరాక్షసాదులు మొదలగు భేదములు వర్ణింపఁబడినవి. ఇది ఆత్మ యనేక మనుటయందు శబ్దప్రమాణము.

వానికన్న భిన్నుఁడైన సాక్షి వంధ్యాపుత్రసమానుఁడుగా నున్నాఁడు. ఒకానొకప్పుడు సాక్షిని సంగీకరింతుమేని వాఁడును

(v) ఆత్మ యొక్కఁడైనయెడల ఒక్కని సుఖదుఃఖములు అందఱికిని కావలయును; ఒక్కఁడు జ్ఞానియైన అందఱు జ్ఞానులు గావలయును; అప్పుడు విధినిషేధశాస్త్రములు వ్యర్థములగును. ఇది ఆత్మ యనేకమనుట యందు అనుమానప్రమాణము.

2 సమాధానము—

(i) నేను నేనను భేదము దోఁచుటవలన ఆత్మ యనేకమనుట సిద్ధింపదు. ఏలయన—నేను బాలుఁడను, నేనుతరుణుఁడను, నేను వృద్ధుఁడను అని చెప్పుటయందు శిశుత్వము మొదలగు అవస్థారూపమైన విశేషణభేదములు సిద్ధించుచున్నవి; గాని ఆత్మభేదములు సిద్ధింపవు; నేననుశబ్దముయొక్క యర్థమైన ఒకఁడేయాత్మ సకలావస్థలందున్నాఁడని సిద్ధించినది. మఱియు భిన్నభిన్నమైన యవస్థలందు ఆత్మ భిన్నభిన్నుఁడని చెప్పినట్టయిన బాల్యాద్యవస్థలందు చేసినవ్యవహారముయొక్క స్మృతి వృద్ధావస్థయందు గాకుండవలసి యుండెను. ఈరీతిగా అనేకస్థానములందు నేను నేను అనుటవలన ఆత్మ యనేక మనుటయందు ప్రత్యక్షప్రమాణము సిద్ధింపదు.

(ii) ఒకటేశరీరమునందు అవయవభేదములవలన తల, కాలు మొదలయిన వ్యవహారము సిద్ధించుచున్నది; ఈవ్యవహార సిద్ధినిమిత్తము శరీరములు అనేకములు సిద్ధింపవు. అట్లు నీవు నేను వ్యవహారసిద్ధి కొఱకును ఆత్మ అనేకములు సిద్ధింపవు. ఈరీతిగా అర్థాపత్తి ప్రమాణము సిద్ధింపదు.

(iii) ప్రతిశరీరమునందు రూపభేదమగుటవలనను, ఆప్రతిశరీరమునందు నేను నేనను భావము ఏర్పడుటవలనను నానాకారములుగల నానాఘటముల వలె నుపమానప్రమాణముచేత ఆత్మ నానాయనుట ఘటిల్లదు. ఏలయన—స్థూలసూక్ష్మ కారణశరీరములయొక్క రూపములు [లక్షణములు] వేర్వేఱుగా నుండినను వానియందు స్థితుఁడైన నేనుశబ్దార్థమైన ఆత్మయందు భేదము ఘటిల్లదు. ఈప్రకారముగా నుపమానప్రమాణము సిద్ధింపదు.

నొకఁడుగా సిద్ధింపఁడు; వాఁడును నానా యని యంగీకరింప వలసివచ్చును. ఏలయన ఇది వేదాంతసిద్ధాంతము—అంతఃకరణ ముసు, సుఖదుఃఖాది తద్ధర్మములును ఇవి ఇంద్రియములకును, అంతఃకరణమునకును విషయములు గావు; మఱేమనఁగా—ఇవి సాక్షివిషయములు. చూడుము—

(iv) నానాశరీరములందును ఉండునట్టివై తన్యము ఒకటిగానుండుటవలన శ్రుతిపురాణములందు చెప్పిన దేవగంధర్వాదిభేదము ఆత్మను పొందినది గాదు. ఆత్మోపాధియైన దేహమును పొందినదిగా నుండును. ఈరీతిగా శ్రుతిప్రమాణము [శబ్దప్రమాణము] సిద్ధింపదు.

(v) సుఖదుఃఖములు ప్రారబ్ధముననుసరించి యుండును; ప్రతిశరీరమునందు కర్మభేదమువలన ఆసుఖదుఃఖాదులు విచిత్రముగాఁ గనఁబడును; మఱియుం చిదాభాససహితాంతఃకరణరూపమైన భోక్తృభేదమువలన సుఖదుఃఖములు భేదపడును; ఆసుఖదుఃఖభేదమువలన ఆత్మయందు భేదము ఘటిల్లదు. ఆత్మ ఎల్లప్పుడును సకలము నెఱుంగువాఁడైనను ఆయాబుద్ధినిననుసరించియే ఎఱుఁగును; దేహభేదమువలన బుద్ధియందు భేదమగుచున్నది; దీనివలన జ్ఞానము భేదపడుచున్నది. ఏలయన—బుద్ధివృత్తికి సంబంధపడుపస్తువే ప్రకాశించును; వేఱేమియుం ప్రకాశింపదు. ఎట్లనఁగా—శబ్దమునిచ్చు ఆకాశము అంతట వ్యాపించి యుండినను మృదంగాదికముతో ఆకాశము సంబంధపడినను కరాభిఘాతముచేతనే దానియందు శబ్దము గలుగును [ప్రకటమగును] మిగతచోటులందు గలుగదు. ఈరీతిగా ఆత్మయొక్కఁడై, పూర్ణుఁడై యుండినను ఎప్పుడు ఏచోట బుద్ధివృత్తికి పదార్థమునకు సంబంధము గలుగునో, అప్పుడు ఆచోట జ్ఞానోదయమగును; మిగతచోటులఁ గలుగదు. ఆ బుద్ధివృత్తి యనేకమై యుండుటవలన ఒకఁడు సర్వజ్ఞుఁడైనప్పుడు అందఱికి సర్వజ్ఞత్వము సిద్ధింపదు. ఆ తక్కిన అల్పజ్ఞులనుగుఱించి ప్రవృత్తికి కారణమగు విధినిషేధశాస్త్రములు వ్యర్థములు గావు. ఈరీతిగా అనుమానప్రమాణము సిద్ధింపదు.

పైఁజెప్పిన ఆక్షేపములు సిద్ధింపమివలన జీవబ్రహ్మైక్యము సిద్ధించును.

ఇంద్రియములయిననో, పంచీకృతభూతములను, తత్కార్యములను ఎఱుఁగును. వానిలో నిన్ని భేదములు గలవు—నేత్రేంద్రియము రూపనంతమయిన వస్తువులొక్క రూప[1]మును, తదాశ్రయమును రెంటిని ఎఱుఁగును. ఎట్లనఁగా—నీల పీతాదికమయిన ఘటముయొక్క రూపము, మఱియు తదాశ్రయమయిన కంబుగ్రీవాది లక్షణమయిన ఘటమును నేత్రేంద్రియము విషయములు చేయును. త్వగింద్రియమును స్పర్శ[2]మును, తదాశ్రయమును రెంటిని విషయము చేయును. రసన, ఘ్రాణము, శ్రవణము ఈమూఁడునో, రసగంధశబ్ద[3] మాత్రములను విషయము చేయును; తత్తదాశ్రయములను విష

---

1 ఇచ్చట రూపశబ్దముచేత రూపమునకు ఆశ్రయమై వ్యాపక [అధికదేశవృత్తి] మగు రూపత్వజాతికిని, రూపత్వమునకు వ్యాప్య [అంతర్గత' న్యూనదేశవృత్తి] ములగు శుక్లనీలతాది సప్తజాతులకును గ్రహణము గలదు.

2 ఇచ్చట స్పర్శశబ్దముచేత స్పర్శమునకాశ్రయమై వ్యాపకమగు స్పర్శత్వజాతికిని, స్పర్శత్వమునకు వ్యాప్యములగు కాఠిన్యకోమలత్వాది చతుర్జాతులకును గ్రహణము గలదు.

3 ఇచ్చట రసము, గంధము, శబ్దము వీనిచేత క్రమముగా రసత్వ గంధత్వశబ్దత్వమను మూఁడు జాతులకును, మఱియుఁ రసత్వమునకు వ్యాప్యములగు మధురత్వాది షడ్జాతులకును, మఱియు గంధత్వమునకు వ్యాప్యములగు సుగంధత్వదుర్గంధత్వములను రెండుజాతులకును, మఱియు శబ్దమునకు వ్యాప్యములగు తారత్వమందత్వరూపములగు రెండుజాతులకును గ్రహణము గలదు. [ఇచ్చట 1, 2, 3 టిప్పణమునందు వివిచారము వ్రాయఁబడినదో, అది ఇచ్చట విశేషముగ సూక్ష్మవిచారమయొక్క ఆవశ్యకత లేదని ఎఱిఁగి సామాన్యతః స్థూలవిచారమే వ్రాయఁబడినది; విశేషముగ సూక్ష్మవిచారము ప్రసంగమును జూచి ముందు వ్రాయఁబడును.]

యముచేయవు. గనుక నీమూటివలన అంతఃకరణజ్ఞానము ఘటిల్లదు. మఱియు నేత్రత్వక్కులచేతను అంతఃకరణజ్ఞానము ఘటిల్లదు. ఏలయన పంచీకృతభూతము, మఱియు తత్కార్యము ఏది రూపవంతము, లేక స్పర్శవంతమయిన పదార్థమగునో, అది నేత్రత్వక్కులకు విషయమగును; అంతఃకరణమో, అపంచీకృత భూతముల కార్యమగుటవలన నేత్రత్వక్కులకు విషయము గాదు. ఈకారణమువలననే అపంచీకృతభూతకార్యమయిన నేత్రేంద్రియమును నేత్రమునకు విషయము గాదు.

మఱియు బాహ్యవస్తువులు ఇంద్రియములకు విషయములు; అంతఃకరణమో, ఇంద్రియాపేక్షచేత ఆంతరము; అందువలన అది ఇంద్రియములకు విషయము గాదు.

మఱియు అంతఃకరణవృత్తికిని అంతఃకరణము విషయము [1] గాదు. ఏలయన—అంతఃకరణము తనవృత్తికి ఆశ్రయముగ

---

1 ఎట్లు గృహమధ్యమొక్క మధ్యభాగము అంధకారమునకు ఆశ్రయమగునో, మఱియు విషయమునై యుండునో, మఱియు ఎట్లు చైతన్యము అజ్ఞానమునకు ఆశ్రయమగునో, విషయమునై యుండునో, అట్లు అంతఃకరణము వృత్తికి ఆశ్రయముగా నున్నది; అందువలన నది వృత్తికి విషయము గా పలయును; అయినను దీనిలో ఈరహస్యము గలదు—గృహమధ్యమందు అంధకారాదిన్యాయమున ఎక్కడ ఆశ్రయాశ్రితములకు భేదము గలదో, అక్కడ ఒక్కటేవస్తువు ఆశ్రయము, మఱియు విషయముగా నున్నది. ఎచ్చట అగ్ని దాహన్యాయమున ఆశ్రయాశ్రితములకు భేదము లేదో, అచ్చట ఆశ్రయము, మఱియు విషయము ఒకటిగానేరదు. ఎందువలన అంతఃకరణమునకు వృత్తికిని భేదము లేదో, అందువలన అంతఃకరణము వృత్తికి ఆశ్రయముగాని విషయము గాదు.

నున్న ది. ఎట్లు అగ్ని దాహకత్వమున కాశ్రయముగనుండి అది దాహకత్వమునకు విషయముగాదో, అగ్నికన్న భిన్నమయిన కాష్టాదిపదార్థము దాహకత్వమునకు విషయమగునో, అట్లే అంతఃకరణముకన్న భిన్నమయిన వస్తువే అంతఃకరణాశ్రితవృత్తికి విషయమగును; అంతఃకరణము గాదు.

అట్లై అంతఃకరణముయొక్క సుఖాదిధర్మమును అంతఃకరణవృత్తికి విషయము గాదు ఏలయన—ఆవృత్తి అంతఃకరణమును విషయము చేయునేని తద్ధర్మమును విషయముచేయును; ఆవృత్తి అంతఃకరణమునకు సమ్ముఖముగానే పోదు; కాఁబట్టి అంతఃకరణమును, తద్ధర్మమును విషయము చేయదు.

ఇది నియమము—ఏది వృత్తియొక్క ఆశ్రయముకన్న కొంచెము దూరవస్తుపగునో, అది వృత్తికి విషయమగును; అత్యంతసమీపవస్తువు వృత్తికి విషయము గాఁజాలదు. ఎట్లు నేత్రవృత్తికి ఆశ్రయమైన నేత్రమునకు దానికి అత్యంతసమీప మయినయంజనమును నేత్రవృత్తి [1] విషయము చేయదో,

---

1 నేత్రేంద్రియము తనకన్న దూరస్థితమైన అన్యమగు సర్వరూప వద్వస్తువును ప్రకాశింపచేయుంను; అయినను మందత్వపటుత్వధర్మసహితమగు తన్ను ప్రకాశింపచేయనేరదు. మఱియు నేత్రదేశస్థితమగు అంతఃకరణము ఉక్తధర్మసహితనేత్రమును ప్రకాశింపచేయును. అట్లు అంతఃకరణమును తన కన్న భిన్నమగు సర్వజడవస్తువును ప్రకాశము చేయంను; అయినను సుఖాది ధర్మసహితమగు తన్ను తానే ప్రకాశింపచేయనేరదు; మఱేమనఁగా—సాభాసమగు నంతఃకరణమందారూఢుఁడైన యేసాక్షిగలఁడో, వాఁడు ధర్మ సహితాంతఃకరణమును ప్రకాశింపచేయును. కాఁబట్టి సాభాసాంతఃకరణము అపేక్షిక స్వయంప్రకాశముగా నున్నది; నిరపేక్షస్వయంప్రకాశము గాదు.

అట్లు అంతఃకరణవృత్తికి ఆశ్రయమయిన అంతఃకరణమును మఱియు దానికి అత్యంతసమీపమయిన సుఖదుఃఖాదిధర్మములను అంతఃకరణవృత్తి విషయము చేయదు.

ఈరీతిగా సధర్మాంతఃకరణమునకు అంతఃకరణమువలన, లేక దానివృత్తివలన, లేక ఇంద్రియమువలన భానము ఘటిల్లదు; మఱేమనఁగా—అది సాక్షివిషయము.

ఆసాక్షి యొకఁడేయని నంగీకరించినట్టయిన ఎట్లు ఏకాంతఃకరణమునందలి సుఖదుఃఖములకు సాక్షిచేత భానమగునో, అట్లె సర్వముయొక్క సుఖదుఃఖభానమును ఆసాక్షిచేఁ గావలసి యుండును; అదియో, ఘటిల్లదు; అందువలన సాక్షి నానాగా వలయును. మఱియు నానాసాక్ష్యంగీకారమువలన దోషమును లేదు ఏలయన—ఏసాక్షి కుపాధి ఏయంతఃకరణమో, ఆసాక్షి వలన ఆయంతఃకరణధర్మముయొక్క భానము గలుగును; గనుక సర్వముయొక్క సుఖదుఃఖభానము గలుగదు. ఈరీతిగా సిద్ధమై నయే నానాసాక్షులు గలరో, ఆనానాసాక్షులకు ఏకబ్రహ్మము తోడ ఏకత ఘటిల్లదు.

ప్రయోజనఖండనము.

---

31. మిథ్యాబంధమునకు సామగ్రి లేదు; సత్య బంధనివృత్తి జ్ఞానముచేత ఘటిల్లదు ?

అహంకారమాదిగా నేది యనాత్మవస్తువు గలదో,

మఱియు సాక్షి తనప్రకాశమందు అన్యప్రకాశమును ఆపేక్షింపక సర్వప్రకాశకుఁడుగా నున్నాఁడు ; కనుక వాఁడు నిరపేక్షస్వయంప్రకాశకుఁడుగా నున్నాఁడు.

దానిని బంధమందురు ఆబంధము అధ్యాసరూప [1] మైనట్టయిన జ్ఞానముచేత నివృత్తమగును; అధ్యాసరూపము గాదేని

1 స్వకీయము అభావముయొక్క అధికరణమందు ఏఆవభాసము [విషయము, మఱియు తద్ జ్ఞానము] గలదో, దానిని అధ్యాసమందురు. ఎట్లనఁగా కల్పితసర్పముయొక్క వ్యావహారికము, లేక పారమార్థికమయిన అభావముయొక్క అధికరణము [ఆశ్రయము] అయిన రజ్జువునందు ప్రాతిభాసిక మగు సర్పముయొక్క అవభాసము [సర్పము, మఱియు తద్ జ్ఞానము] ఏది గలదో, అది అధ్యాసమనఁబడును. లేక అధిష్ఠానముకన్న విషమసత్తగల ఏయవభాసము గలదో, దానిని అధ్యాసమందురు. ఎట్లనఁగా వ్యావహారికసత్తగల రజ్జురూపాధిష్ఠానముకన్న విషమ [విపరీతము, లేక వ్యత్యస్తము] సత్తగల యేయవభాసము గలదో, దానిని అధ్యాసమందురు. ఇచ్చట వ్యావహారికసత్త గల రజ్జుస్థానమునందు ప్రాతిభాసికసత్తగల సర్పము మఱియు తద్ జ్ఞానము నుండుటవలన ఈయవభాసమును విషమసత్తగలిగియే యున్నది.

అర్థాధ్యాసము, జ్ఞానాధ్యాసము అను భేదమువలన అధ్యాసము రెండు విధములు. వానిలో—

(1) భ్రాంతిజ్ఞానవిషయమైన యేసర్పాది మిథ్యావస్తువు గలదో, అది అర్థాధ్యాసమనఁబడును.

(2) భ్రాంతిజ్ఞాన [మిథ్యావస్తువుయొక్క మిథ్యాజ్ఞానము] మేది గలదో, అది జ్ఞానాధ్యాసమనఁబడును.

వీనిలో జ్ఞానాధ్యాసము పరోక్షాపరోక్ష భేదమువలన రెండువిధములుగా నున్నది. మఱియును అర్థాధ్యాసము మొదటిది కేవల సంబంధాధ్యాసము, రెండవది సంబంధసహిత సంబంధ్యధ్యాసము, మూఁడవది కేవల ధర్మాధ్యాసము, నాలుగవది ధర్మసహితధర్మ్యధ్యాసము, ఆయిదవది అన్యోన్యాధ్యాసము, ఆఱవది అన్యతరాధ్యాసము ఈ భేదములవలన ఆఱువిధములు

జ్ఞానముచేత నివృత్తము గానేరదు. ఏలయన—జ్ఞానమునకిది స్వభావము—ఎప్పుడు ఏవస్తువుయొక్క జ్ఞానమువుచున్నదో, అప్పుడు ఆవస్తుజ్ఞానము ఆవస్తువునందుఁగల అధ్యాసమును, అజ్ఞానమును దూరము చేయును. ఎట్లనఁగా—రజ్జుజ్ఞానము రజ్జువునందుఁగల సర్పాధ్యాసమును, రజ్జుజ్ఞానమును దూరము చేయును. [భ్రాంతిజ్ఞానవిషయమయిన దేమిథ్యావస్తువు గలదో, అది భ్రాంతిజ్ఞానమునుచేరి అధ్యాసము] ఏవస్తువు మిథ్యగాదో, మఱేమనఁగా—సత్యమో, దాని నివృత్తి జ్ఞానముచేత కాఁజాలదు. అట్లు ఆత్మయందు అహంకారము మొదలుగాఁగల బంధము అధ్యాసరూపమయినప్పుడు జ్ఞానముచేత నివృత్త మగును; ఆత్మయందో, మిథ్యాబంధముయొక్క సామగ్రి లేనే లేదు; బంధమో, ప్రతీతమయి యున్నది; ఇట్లు "బంధము మిథ్యగాదు; మఱేమనఁగా—సత్యమే. ఆసత్యబంధముయొక్క నివృత్తి జ్ఞానముచేతనఁ గావలయునను ఆశ నిష్ఫలము?

32. అధ్యాససామగ్రి.[1]

మొదటిది సత్యవస్తుజ్ఞానజన్యసంస్కారము, రెండవది ప్రమాతృదోషము, మూఁడవది ప్రమాణదోషము, నాలుగవది ప్రమేయదోషము అయిదవది అధిష్ఠానసామాన్యరూపజ్ఞానము

గలదిగా నున్నది. లేక సంసర్గాధ్యాసము, స్వరూపాధ్యాసము ఈభేదమువలన అర్థాధ్యాసము రెండువిధములుగలదిగా నున్నది. అధ్యాసముయొక్క సవిస్తర విచారము ప్రసంగమునుజూచి ముందు వ్రాయఁబడును.

1 కారణసముదాయమును సామగ్రి యందురు. ఇంధనములు, చుల్లి మొదలయినవి పాకసామగ్రి అయినట్లు.

ఆఱవది అధిష్ఠానవిశేషరూపాజ్ఞానము ఇవి యన్నియు అధ్యాస సామగ్రి అనవలయును. చూడుము—

(1) శుక్తియందు రజతముయొక్క, లేక రజ్జువునందు సర్ప ముయొక్క ఏయధ్యాసమయినదో, ఆయధ్యాసము ఏపురుషునిచేత పూర్వకాలమందు సత్యరజతము, లేక సత్యసర్పము చూడఁబడెనో, వానికి అగును; ఎవఁడు చూడలేదో, వానికిఁ గానేరదు, కావున సత్యవస్తు జ్ఞానజన్యసంస్కారము అధ్యాసమునకు హేతువు.

(2—3) ప్రమాతయందుండు లోభభయాదిదోషము లును, నేత్రాదిప్రమాణమందుండు పిత్తకామలాది దోషములును అధ్యాసమునకు హేతువు.

(4) శుక్తియందు సర్పముయొక్క, రజ్జువునందు రజతము యొక్క అధ్యాసము గానేరదు; కావున ప్రమేయ [1] దోషము అధ్యాసమునకు హేతువు.

(5—6) శుక్తియొక్క "ఇదం" రూపముచేత సామాన్య జ్ఞానము కలిగి శుక్తికి నీలపృష్ఠత్రికోణాకృతులు గల వను విశేషజ్ఞానము లేకపోవునప్పుడు అధ్యాస

---

1 ప్రమాజ్ఞానమునకు విషయమైన దానిని ప్రమేయమందురు. కల్పితమైన సర్పరజతాదికమునకు అధిష్ఠానమగు రజ్జుశుక్త్యాదికము ప్రమాజ్ఞాన మునకు విషయముగా నున్నది; అందువలన నది ప్రమేయమనఁబడును; వీని యందు సర్పాదికముయొక్క సాదృశ్యము ఏది గలదో, అది ప్రమేయదోష మనఁబడును. ఎట్లనఁగా—రజ్జువునందు భూమిస్పర్శిత్వము, దీర్ఘత్వము, త్రివలయాకారత్వము వీనిచే సర్పముయొక్క సాదృశ్యము గలదు; మఱియు శుక్తియందు చాకచక్యరూపము రజతముయొక్క సాదృశ్యము గలదు.

మగును; ఉక్తములైన జ్ఞానాజ్ఞానములు లేనపుడు గానేరదు; కావున అధిష్ఠానసామాన్యరూపము[1] యొక్కజ్ఞానమును, విశేషరూపము [2] యొక్క అజ్ఞానమును అధ్యాసమునకు హేతువు.

ఇదంతయు అధ్యాససామగ్రి; వీనిలో ఒకపదార్థము లేదేని అధ్యాసము గానేరదు. ఎట్లనఁగా—కులాలదండచక్ర మృత్తికలు గూడి ఘటమునకు సామగ్రి; వీనిలో నొక్కటి లేదేని ఘటము గానేరదు

[కొందఱు గ్రంథకారులు అయిదవది, ఆఱవది ఈ రెండు దోషములను ఒకేదోషమని గణించి దోషసంఖ్య అయిదని వ్రాయుచున్నారు. విరోధము లేదు.]

33. బంధాధ్యాసమందు సత్యవస్తుజ్ఞాన జన్యసంస్కారమును ప్రమేయ దోషమును లేదు.

బంధ మెప్పటికిని సత్యముండునేని, అప్పుడు తద్జ్ఞాన సంస్కారమువలన ఆత్మయందు మిథ్యాబంధము ప్రతీతమగును. సిద్ధాంతమందో, ఆత్మకన్న భిన్నమైన యేవస్తువును సత్యము

---

1 ఏది భ్రాంతికాలమునందును తోఁచునో, ఏది లేక భ్రాంతి గలుగ నేరదో, దానికి సామాన్యాంశమని, ఆధారమని పేరు. ఉదాహరణము—ఆయం, ఇదం [ఇతఁడు ఇది] మొదలయినవి.

2 ఏది భ్రాంతికాలమునందుఁ దోఁపదో, ఏది తోఁచుటవలన భ్రాంతి నివృత్తి యగునో, అది విశేషాంశమనియు, అధిష్ఠానమనియు చెప్పఁబడును. ఉదాహరణము—రజ్జువు, శుక్తి మొదలయినవి.

గాదు. ఈరీతిగా సత్యబంధజ్ఞానజన్యసంస్కారాభావమువలన ఆత్మయందు బంధమయొక్క అధ్యాసము ఘటిల్లదు?

అట్లే ఆత్మకును, బంధమునకును పరస్పరసాదృశ్యమును లేదు; వ్యత్యస్తమయి తమఃప్రకాశన్యాయమున విపరీతస్వభావమే యుండును. చూడుము—ఆత్మ "ప్రత్యక్కు" బంధము "పరాక్కు" ఆత్మ "విషయి" బంధము "విషయము"

ప్రత్యక్కునందు పరాక్కునకును, పరాక్కునందు ప్రత్యక్కునకును అధ్యాసము గానేరదు ఎట్లనఁగా—పుత్రాద్యపేక్షచేత దేహము ప్రత్యక్కు; దానియందు పుత్రాదులకు, పుత్రాదులందు దేహమునకు అధ్యాసము గానేరదు. విషయమునందు విషయినిని, విషయియందు విషయమునకును అధ్యాసము గానేరదు. ఎట్లనఁగా—ఘటాదికమందు దీపమునకును, దీపమందు ఘటాదులకును అధ్యాసము గానేరదు?

34. బంధాధ్యాసమునందు ప్రమాత్రాది దోషాసిద్ధి?

అట్లే ప్రమాతృదోషమును, ప్రమాణదోషమును సంభవింపదు. ఏలయన—ప్రమాతృప్రమాణము మొదలుకొని సకల ప్రపంచము అధ్యాసరూపము; అదియె బంధము; ఇది వేదాంతమయొక్క సిద్ధాంతము. ఈరీతిగా బంధాధ్యాసమునకన్న పూర్వమునందు[1] ప్రమాతృప్రమాణములయొక్క స్వరూపమే అసిద్ధము; వానిదోషము నసిద్ధము; కాఁబట్టి బంధాధ్యాసము ఘటిల్లదు?

---

1 బ్రహ్మచైతన్యమునకన్న భిన్నమయిన అజ్ఞానము, మఱియు తత్కార్యమయిన స్థూలసూక్ష్మప్రపంచము ఏది గలదో, అది సర్వము చైతన్యమునందు అధ్యస్తముగా నున్నది. అంతఃకరణరూపమైన ప్రమాతయు,

35. బంధాధిష్ఠానమునకు సామాన్యజ్ఞానము, విశేషాజ్ఞానము ఘటిల్లదు?

అట్లు అధిష్ఠానముయొక్క విశేషరూపాజ్ఞానమును ఘటిల్లదు; ఏలయన—బంధమున కధిష్ఠానమైన యే బ్రహ్మము గలదో, అది స్వయంప్రకాశరూపముగా నున్నది. ఆస్వయంప్రకాశ బ్రహ్మంబునందు సూర్యునియందు తమోన్యాయమున అజ్ఞానము ఘటిల్లదు. ఎట్లు ప్రకాశమానుఁడైన సూర్యునితో తమస్సునకు విరోధము గలదో, అట్లు చేతనప్రకాశమునకు, తమోరూపమైన యజ్ఞానమునకు పరస్పరవిరోధము గలదు.

అధిష్ఠానాశ్రితాజ్ఞానము అంగీకరింపఁబడునేని బంధాధ్యాసము ఘటిల్లదు. ఏలయన—అత్యంతాజ్ఞాతమందు అత్యంతజ్ఞాతమందు అధ్యాసము గానేరదు; మఱేమనఁగా—సామాన్యరూపముచేత జ్ఞాతమయి విశేషరూపముచేత అజ్ఞాతమయిన వస్తువునందగును. బ్రహ్మమో, సామాన్యవిశేషభావము లేనిది నిర్విశేషము; ఇది సిద్ధాంతము; ఈవిధముగ సామాన్యరూపముచేత జ్ఞాతము, విశేషరూపముచేత అజ్ఞాతము బ్రహ్మము గానేరదు; అందువలన దానియందు అధ్యాసము ఘటిల్లదు?

ఒకానొకప్పుడు అధ్యాసలోభమువలన బ్రహ్మమునందు సామాన్యవిశేషభావములను అంగీకరించినయెడల మీసిద్ధాంతమునకు హాని యగుచున్నది?

ఇంద్రియరూపమైన ప్రమాణమును దీనిలో నంతర్గతముగా నున్నది, కనుక నిదియు నధ్యస్తమే; ఈకారణమువలన ప్రమాతృప్రమాణములు అధ్యాసము కన్న పూర్వము సిద్ధింపవు; ఇట్లు ఉపనిషత్తులయొక్క నిర్ణీతార్థరూపమగు సిద్ధాంతము.

ఈరీతిగా బ్రహ్మమునందు బంధము అధ్యాసరూపము; అనునీ మాట ఘటిల్లదు; బంధము సత్యము. ఆసత్యబంధము జ్ఞానమువలన నివర్తింపదు. కనుక జ్ఞానముద్వారమున మోక్ష రూపమైన ప్రయోజనము ప్రతిపాదించు సిద్ధాంతమతము సమీచీనము గాదు?

36. కేవలకర్మవలన మోక్షసిద్ధి ఏకభవికవాదము.

"కేవలకర్మమువలన మోక్షమయినది" అనునీమాట ఏకభవికవాదమురీతిగా పూర్వపక్షి ప్రతిపాదించుచున్నాడు—

సత్యబంధమునొక్క— నివృత్తి జ్ఞానముచేత నగునని యంగీకరించుట యుక్తముగాదు; మఱేమనఁగా—అయుక్తమే. కావున ఏపురుషుడు ముక్తుఁడౌటనాశించునో, వాఁడు నిరంతరము కర్మము చేయవలయును. దీనికిది అభిప్రాయము— కర్మము ద్వివిధము; మొదటిది విహితము, రెండవది నిషిద్ధము. వానియొక్క లక్షణములు—

(1) పురుషుని ప్రవృత్తి నిమిత్తము వేదముచేత బోధించినది విహితము.

(2) పురుషుని నివృత్తినిమిత్తము వేదముచేత బోధించినది నిషిద్ధము.

స్వభావసిద్ధమైన క్రియ కర్మము గాదు [1] ఏలయన— ఏది వేదముచే ప్రవృత్తినిమిత్తము, లేక నివృత్తినిమిత్తము

1 దేనికి వేదమునందు విధానము, లేక నిషేధము చెప్పలేదో, అట్టి యేరాగద్వేషరహితమై స్వాభావికమయిన గమనశ్వాసాది క్రియ గలదో, దానిని ఉదాసీనక్రియ యందురు.

బోధింపఁబడినదో, దానిని కర్మమందురు. ఉదాసీనక్రియ కర్మము గాదు. కనుక కర్మము ద్వివిధముగాని త్రివిధముగాదు.

వానిలో విహితకర్మము నాలుగుప్రకారములు—మొదటిది నిత్యము, రెండవది నైమిత్తికము, మూఁడవది కామ్యము, నాలుగవది ప్రాయశ్చిత్తము—

(1) దేనిని చేయనందువలన పాపము సంభవించునో, మఱియు చేసినపుడు పుణ్యము లేదో, పాపమును లేదో, మఱియు ఏది నిత్యము విధింపఁబడినదో, దానిని నిత్యకర్మమందురు. ఉదాహరణము—స్నానసంధ్యాదికములు.

(2) దేనిని చేయనందువలన పాపము సంభవించునో, మఱియు చేసినపుడు పుణ్యపాపములు లేవో, మఱియు ఏది నిత్యము విధింపఁబడదో, అయినను ఏదోక్కనిమిత్తముబట్టి విధింపఁబడినదో, దానిని నైమిత్తికకర్మమందురు. ఉదాహరణము—గ్రహణము, శ్రౌద్ధము, అట్లు అవస్థావృద్ధుఁడు[1] జాతివృద్ధుఁడు, ఆశ్రమవృద్ధుఁడు, ధర్మవృద్ధుఁడు, విద్యావృద్ధుఁడు[2] జ్ఞానవృద్ధుఁడు[3] వారిలో అన్యతమపురుషునియొక్క ఆగమనము వలన ఉత్థానరూపమైన కర్మము.

---

1 అవస్థావృద్ధుని [వయోవృద్ధుని] కన్న జాతివృద్ధుఁడు [వర్ణవృద్ధుఁడు] ఉత్తముఁడు. కేవలవర్ణవృద్ధునికన్న అవస్థావృద్ధత్వసహితవర్ణవృద్ధుఁడు మేలు. ఈరీతిగా ఉత్తరోత్తరవృద్ధులు ఒకరికన్న నొకరు ఉత్తములని దెలియవలయును.

2 శాస్త్రజ్ఞ, పరోక్షజ్ఞాని.

3 అపరోక్షజ్ఞాని.

(3) ఫలనిమి త్తము విధింపఁబడిన కర్మమును కామ్యకర్మ మందురు. ఉదాహరణము— వృష్టికామునకు కారీరయాగము[1] స్వర్గకామునకు అగ్నిహోత్రసోమయాగాదులు.

(4) పాపనాశనిమి త్తము విధింపఁబడిన కర్మమును ప్రాయశ్చి త్తమందురు. ఉదాహరణము— యతికి ప్రమాదముచేత[2] సంభవించిన ద్రవ్యగ్రహణజన్యపాపముయొక్క నాశముకొఱకు ద్రవ్యత్యాగము, దినత్రయోపవాసము.

ఈరీతిగా నాలుగుప్రకారములుగా విహితము, మఱియు నిషిద్ధమొకటి చేరి కర్మము అయిదుప్రకారములుగా నున్నది.

{ కర్మముయొక్క యైదుప్రకారములందు ముము ఱువుయొక్క వర్తనము. }

మోక్షేచ్ఛగలవాఁడు కామ్యము, నిషిద్ధము ఈరెండు

---

1 స్వదేశమునందు వృష్టిగోరువాఁడు రాజు తనప్రజలపలన ధన విభాగరూపమైన పన్ను గ్రహణముచేసి యేయాగమొనర్చునో, దానిని కారీరయాగ మందురు.

2 ఏది అవశ్యము చేయంటకు యోగ్యమో, దేనిని చేయుటకు వేద శాస్త్రవిధియు గలదో, దేనిని చేయుటకు ఇచ్ఛయు గలదో అట్టి క్రియను విస్మృతివలన చేయకుండుట ప్రమాదమందురు. లేక ఏది చేయంటకు యోగ్యము గాదో, దేనిని చేయంటకు శాస్త్రవిధియు గాదో, మఱేమనఁగా— నిషేధమున్నదో, దేనిని చేయుటకిచ్ఛయు లేదో, అట్టి క్రియను విస్మృతివలన చేయుటను ప్రమాదమందురు. ఉదాహరణము—యతికి ద్రవ్యగ్రహణము చేయకుండుట శాస్త్రమునందు విహితమయినది, గ్రహించుట నిషేధమున్నది; అట్లే పరిగ్రహపలయందును ఇచ్ఛయు గలదు; అట్లయినను విస్మృతివలన యతికి ఏద్రవ్యగ్రహణము ఘటిల్లినదో, ఆది ప్రమాదమందురు.

కర్మములను త్యజింపవలయును. ఏలయన— కామ్యకర్మము వలన ఉత్తమలోకమునకు పోవును; నిషిద్ధకర్మమువలన నీచ లోకమునకు పోవును.

మఱియును మోక్షేచ్ఛు నిత్యకర్మము నిత్యము, అట్లు నైమిత్తికకర్మము నిమిత్తము గలుగునప్పుడు చేయవలయును. ఏలయన— నిత్యనైమిత్తికకర్మములు చేయకుండిన పాపమగును; తత్పాపమువలన నీచయోనిలోఁ బడును.

మఱియును మోక్షేచ్ఛు ఎప్పుడేని ఒకానొకప్పుడు ప్రమాదముచేత నిషిద్ధకర్మమును చేసెనేని తద్దోషపరిహారార్థము ప్రాయశ్చిత్తకర్మము చేయవలయును. ఎప్పుడేని నిషిద్ధకర్మము చేయలేదన్నను జన్మాంతరపాపనివృత్తికొఱకు ప్రాయశ్చిత్త కర్మము చేయవలయును. ఏలయన ప్రాయశ్చిత్తము రెండు ప్రకారములుగలది— మొదటిది అసాధారణము రెండవది సాధారణము. వీనిలో—

(1) ఏది విశేషపాపనివృత్తికొఱకు శాస్త్రమునందు విధింపఁబడినదో, అది అసాధారణమందురు. ఇట్లు ముందు చెప్పఁ బడినది యతికి దినత్రయోపవాసము.

(2) సర్వపాపనివృత్తినిమిత్తము శాస్త్రము దేనిని విధించునో, దానిని సాధారణమందురు. అట్లు గంగాస్నానము, ఈశ్వరనామోచ్చారణము మొదలగునవి.

ఈరీతిగా రెండువిధములు ప్రాయశ్చిత్తకర్మము. ఎప్పుడు పాపము జ్ఞాతమగునో, అప్పుడు తన్నివృత్త్యర్థము అసాధారణ ప్రాయశ్చిత్తము, మఱియు అజ్ఞాతమయిన జన్మాంతరపాప

నివృత్త్యర్థము సాధారణప్రాయశ్చిత్తము చేయవలయును. [జన్మాంతరముయొక్క పాప మిట్టిదని తెలియదు; గనుక అది అజ్ఞాతము.]

యద్యపి గంగాస్నానము, భగవన్నామోచ్చారణము మొదలగు ఏసాధారణప్రాయశ్చిత్తములు గలవో, అవి కేవల ప్రాయశ్చిత్తరూపములు గావు; మఱేమనఁగా—కామ్యరూప ములును, ప్రాయశ్చిత్తరూపములుగా నున్నవి. ఏలయన గంగా స్నానముచేతను, ఈశ్వరనామోచ్చారణాదికముచేతను పాప నివృత్తియై యుత్తమలోక ప్రాప్తియు చెప్పఁబడినది; ఎట్లు అశ్వమేధము బ్రహ్మహత్యాదోషనాశకమో, మఱియు స్వర్గ దాయకమో, అట్లు గంగాస్నానాదికమును పాపనాశకము, మఱియు ఉత్తమలోకదాయకముగ నున్నవి. ఆయుత్తమ లోక మేమో, ముముక్షువునకు వాంఛితము గాదు; తథాపి అవి ఎవ్వనికి ఉత్తమలోకవాంఛ గలదో, వానికి నుత్తములోకము నిచ్చును; ఎవ్వనికి వాంఛ లేదో, వానికి కేవలపాపనాశకముగా నుండును. ఎట్లనఁగా—వేదాంతమతమునందు సంపూర్ణకర్మము సకాముఁడైన వానికి సంసారహేతువు; మఱియును నిష్కామ పురుషునకు అంతఃకరణశుద్ధిద్వారమున మోక్షహేతువుగా నున్నది. ఈరీతిగా జన్మాంతరముయొక్క సంపూర్ణపాపనాశము జ్ఞానములేకయు గలుగును. జ్ఞానము అనావశ్యకము.

అట్లు జన్మాంతరకామ్యకర్మమును ముముక్షువునకు వంధ్యా సమానము; ఫలహేతువు గాదు. ఏలయన—ఎట్లు కర్తానుష్ఠాన కాలమునందు పురుషేచ్ఛ ఫలహేతువని వేదాంతమతమునందు

అంగీకరించినారో, అట్లు [1] కర్మసిద్ధ్యనంతరమును పురుషేచ్ఛ ఫలమునకు హేతువుగానున్నది. ఆపురుషేచ్ఛయేమో, ఎప్పుడు పురుషుఁడు ముముక్షువగునో,అప్పుడే దూరమగును;కనుక జన్మాంతర కామ్యకర్మమును వానికి ఫలహేతువు గాదు. ఎట్లనఁగా—ఏపురుషుఁడేని ధనప్రాప్తికొఱకు ధనవంతుని ఆరాధనము చేసినను ఆయారాధనానంతరమును ధనేచ్ఛ దూరమైనప్పుడు వానికి ధనప్రాప్తి గానేరదు.

వర్తమానజన్మమునందు కామ్యనిషిద్ధములు చేయలేదు; చేసియుండునెడల ఊర్ధ్వలోకమునకు లేక అధోలోకమునకు పోవలసియుండును; జన్మాంతరముయొక్క ప్రారబ్ధమయిన కామ్యనిషిద్ధములు భోగమువలన నశించును; నిత్యనైమిత్తికములు చేయనందువలన నేపాపమగుచుండెనో, అది వీనిని చేయుటవలన గాదు; జన్మాంతరసంచితమయిన నేనిషిద్ధమో, దానినాశము సాధారణప్రాయశ్చిత్తమువలన నగును; జన్మాంతర సంచితమయిన కామ్యకర్మము ఇచ్ఛాభావమువలన ఫలమునియ్యదు; అందువలన ముముక్షువు నిత్యనైమిత్తిక సాధారణప్రాయశ్చిత్తకర్మములను చేయవలయును; మఱియు వర్తమాన జన్మమునందు జ్ఞాతనిషిద్ధకర్మమైనపుడు అసాధారణప్రాయశ్చిత్తము చేయవలయును?

లేక నిత్యనైమిత్తికములనే చేయవలయును; ప్రాయశ్చిత్తము [2] చేయనక్కరలేదు. ఏలయన—ఎట్లు జ్ఞానవంతుని

---

1 "ఆట్లు" మొదలయిన వాక్యముయొక్క యభిప్రాయము—నేను ఏకభవికవాది యిట్టి మాసిద్ధాంతమందు.

2 సాధారణప్రాయశ్చిత్తమును, అసాధారణప్రాయశ్చిత్తమును చేయుటయందు శ్రమాధిక్యమును చూచునేని ముముక్షువునకు తనమతము

సంచితకర్మనాశము వేదాంతమతమునందు అంగీకరించినారో, అట్లు నిషిద్ధకామ్యములు త్యాగముచేసి నిత్యనైమిత్తికకర్మము నందు ప్రవర్తకుఁడైన ముముక్షువునకు సకలసంచితకర్మనాశము తానే యగును?

లేక [1] సంచితమైన కామ్యమును, నిషిద్ధమును అవన్నియుఁ గూడి యొకేజన్మము నారంభించును; గనుక ముముక్షువునకు ఇంకొక్కజన్మమగును?

లేక [2] యోగికాయవ్యూహన్యాయమున ఏకకాలమునందు సకలసంచితము అనంతశరీరములనారంభించును; దేనివలన ముముక్షువు ఉత్తరజన్మమునందు సకలసంచితఫలోపభోగమును చేయును?

లేక [3] నిత్యనైమిత్తికములయొక్క అనుష్ఠానమువలన

నందు రుచి పుట్టదు; అనుసీయభిప్రాయముపలన ఏకభవికవాది ప్రాయశ్చిత్తము లేకయె సులభమయిన వేఱేయొక ప్రకారమును చూపుచున్నాఁడు.

1 జ్ఞానవంతుని సంచితనాశమువలె ముముక్షువుని సంచితనాశము గానియెడల తత్ఫలోపభోగముకొఱకు అనేకజన్మములు కావలెనని ముముక్షువు భయపడుననితలచి, వాది ఒకేజన్మము చూపును.

2 అనంతవిలక్షణజన్మములకు కారణమగు అనంతకర్మములయొక్క ఫలము ననుభవించుట ఒకజన్మమునందు సంభవింపదు; ఈశంకను పరిహరించుట కొఱకు వాది అన్యపక్షమును చెప్పుచున్నాఁడు—"ఒకేజన్మమనందే అనేక శరీరములు కావచ్చును."

3 యోగికాయ [శరీరము] వ్యూహ [సమూహ] న్యాయమున ఒకే కాలమునందు అనంతశరీరమయినప్పుడు అనంతజన్మమునందు ఉపభోగింపఁదగినది అనంతప్రకారమగు సుఖము ననుభవించునట్లు అనంతప్రకారములగు

వ్వక్లేశమగునో, అది జన్మాంతరసంచితనిషిద్ధకర్మఫలము; కనుక ఆసంచితనిషిద్ధమును ఇంకొక్క జన్మము నారంభింపదు; మఱియు సంచితకామ్యమైనది యొకజన్మమును లేక యేకకాలమున అనంత శరీరములను ఆరంభించును; ఆయుత్తరజన్మమునందు ముముక్షువునకు దుఃఖలేశమును గలుగదు; కేవలసుఖోపభోగమే యగును. ఏలయన సంచితవిహితకర్మముచేత శరీరమయినది; సంచితమైన నిషిద్ధమో, నిత్యనైమిత్తికానుష్ఠానక్లేశమువలన పూర్వజన్మ మందే భుక్తమై నశించును. ఈరీతిగా ప్రాయశ్చిత్తము లేకయు

దుఃఖభోగములును ఒకేజన్మమునందు కావచ్చును. ఈభయముపలన ముముక్షువునకు నామతమునందు ప్రవృత్తిగానేరదు. అనుసీయభిప్రాయముపలన ఏకభవికవాది ఉత్తరజన్మమునందు ముముక్షువునకు దుఃఖలేశమును ఘటిల్లదు; కేవలసుఖభోగమునే పొందును. ఇట్టియన్యపక్షము ప్రతిపాదించుచున్నాఁడు. అది క్రింద వ్రాయఁబడినది.

అజ్ఞానియొక్క కర్మభోగవ్యవస్థ—

" నాభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి,
అవశ్యమేవం భోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్."స్మృ.

భావార్థము—శతాపధికల్పకాలము పోయినను ఉపభోగము చేయక కర్మనివృత్తి ఘటిల్లదు. జన్మజన్మమునందు చేయఁబడిన శుభాశుభకర్మములు ఎన్ని గలవో, ఆయన్నింటియొక్క ఫలము అవశ్యముగా ఉపభోగింపవలయును.

భోగములేకనే కర్మమునొక్క నాశమును చెప్పినప్పుడు ఉక్తమైన శాస్త్రవచనమునకు విరోధముగా నుండును; తన్నివారణార్థము ఏకభవికవాది అన్యపక్షమును చెప్పినాఁడు—"కర్మానుష్ఠానక్లేశోపభోగమునందు నిషిద్ధకర్మ ఫలోపభోగము ఘటిల్లిపోయినది."

కేవల నిత్యనైమిత్తికకర్మానుష్ఠానమువలననే మోక్షము గలుగును? [ఈమతమును శాస్త్రమునందు ఏకభవికవాదమందురు;[1]]

కాఁబట్టి జ్ఞానద్వారమున బంధనివృత్తియను గ్రంథము యొక్క ప్రయోజనము ఘటిల్లదు. ఏవస్తువు ఏదిలేక వేఱొక్క దానిచేతఁ గాదో, ఆవస్తువు దానికి ప్రయోజనము ఘటిల్లును. చూడుము—రూపజ్ఞానము నేత్రములేక వేఱొక్కదానిచేత గాదు; గనుక ఆరూపజ్ఞానము నేత్రమునకు ప్రయోజనముగ నున్నది; బంధనివృత్తియో, గ్రంథములేక కర్మముచేతఁ గూడ అగును; కావున నది గ్రంథమునకు ప్రయోజనము గాదు. [గ్రంథముచే జ్ఞానము ఘటిల్లినను ఒకజ్ఞానముచేతనే మోక్షము ఘటిల్లదు; అది కర్మముచేతఁగూడ ఘటిల్లుచున్నది; అందువలన గ్రంథముచేత జ్ఞానముద్వారమున మోక్షమని పూర్వము సిద్ధాంతి అనుచున్నాఁడు; అసిద్ధాంతియొక్క వచనము ఘటిల్లదు; అని ఉక్తభాషణమునందు ఏకభవికవాది తన యభిప్రాయమును చూపుచున్నాఁడు.]

---

37. సంబంధఖండనము.

ఇదివఱకు చెప్పఁబడిన ప్రకారముగ అధికారి మొదలయినవి అనుబంధములు మూఁడును సంభవింపవు; కావున వాని యొక్క పరస్పరసంబంధముగూడ సంభవింపదు. ఏలాగున ననఁగా—విషయాభావమువలన గ్రంథమునకు, విషయమునకు ప్రతిపాదకప్రతిపాద్యభావసంబంధము లేదు. అధికార్యభావము

---

1 ఒకేజన్మముయొక్క లేక మోక్షసాధనమైన యొకేకర్మముయొక్క వాదము [కథనము] ఇది ఏకభవికవాదశబ్దమునకు అర్థము.

వలనను, ఫలాభావమువలనను వానియొక్క ప్రాపకప్రాప్యభావ సంబంధమును లేదు. అధికార్యభావమువలన వానికి విచార ముతో కర్తృకర్తవ్యభావసంబంధము సంభవింపదు. జ్ఞానము నిష్ఫలమగుటవలన గ్రంథమునకు, జ్ఞానమునకు జనకజన్యభావ సంబంధము ఘటిల్లదు? [ఇపుడు ప్రయోజనఖండనప్రకరణము నందు చెప్పినప్రకారముగఁ జూచినయెడల జ్ఞానమునందు మోక్ష రూప ఫలోత్పత్తిసామర్థ్యము లేమివలన అది నిష్ఫలమనఁగా నిరుపయోగముగ నున్నది; అయినను ఆజ్ఞానము నిష్ఫలమని ఎఱుఁగక దానియందు మోక్షోత్పత్తిసామర్థ్యము కల్పించి సిద్ధాంతి దానికి గ్రంథముతో సంబంధము చెప్పుచున్నాఁడు; నిష్ఫలమని ఎఱిఁగినపక్షమున సిద్ధాంతి అట్లు చెప్పఁడు; ఈయభి ప్రాయమున పూర్వపక్షి గ్రంథమునకును, జ్ఞానమునకును జనక జన్యభావసంబంధము సంభవింపదని చెప్పుచున్నాఁడు.]

మఱియును పూర్వము చెప్పినప్రకారముగ జ్ఞానము నిరు పయోగమగుటవలన దానియొక్క సంబంధమును నిరుపయోగ ముగ నున్నది; దానివలన ఏసిద్ధియు సంభవింపదు? [కదాచిత్తుగా నిష్ఫలమైన జ్ఞానమునకుఁగూడ సిద్ధాంతి సంబంధము చెప్పఁబోవు నేమొ! అని సంశయముువలన పూర్వపక్షి ఆసంబంధమే నిరుప యోగమని చెప్పుచున్నాఁడు.]

ఇంకచూడుము—పుత్రవతీపుత్రుఁడు భావరూపపదార్థ మగుటవలన వానియొక్క జన్యత సిద్ధమగుచున్నది; మఱియు వానికి మాతాపితృలతో జనకజన్యభావసంబంధమును సిద్ధమగు చున్నది; వంధ్యాపుత్రుఁడు అభావపదార్థమగుటవలన వాని యొక్క జన్యతయు సంభవింపదు; జనకజన్యసంబంధమును సంభ

వింపదు. అట్లు సిద్ధాంతమందో, జీవబ్రహ్మైక్యనిశ్చయమునకు జ్ఞానమని పేరు పెట్టుచున్నారు; ఆజీవబ్రహ్మైక్యము వీరీతిగాను సిద్ధింపదు. [ఈసంగతి విషయఖండనమునందు మొదలే ప్రతిపాదితమైనది.] ఇపుడు జీవబ్రహ్మైక్యనిశ్చయ మెక్కడవచ్చును? జ్ఞానమెట్లు సంభవించును? జ్ఞానమే వంధ్యాపుత్రునివలె అభావరూపముగ నున్నది; ఆజ్ఞానమనెడి అభావమునకు గ్రంథముతో జనకజన్యభావసంబంధమనుట సర్వదా అసంభవనీయముగ నున్నది?

ఈరీతిగా అధికార్యాద్యనుబంధములయొక్క అభావము వలన గ్రంథారంభము ఉపపన్నముగాదు?

అధికారిమండనము.

38. 25, 26 గతపూర్వపక్షమునకు సానువాద సమాధానము. మోక్షము ప్రథమాంశమునందు ఇచ్ఛ పుట్టుట సంగతము —పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము

కేవలదుఃఖనివృత్తి సకలపురుషులు గోరుటవలనను, ఆదుఃఖములు తమతమఉపాయముచేత నివృత్తమగుటవలనను సకారణమగు జగన్నివృత్తీచ్ఛ ఎవ్వఁడును చేయఁడు?

ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.

మూలమనఁగా జగత్కారణమైన అజ్ఞానము మఱియు తత్కార్యమైన జగత్తు వానియొక్క నాశములేక త్రివిధదుఃఖములయొక్క నాశము ఇతరోపాయములచేత కాఁజాలదు;

మూలావిద్యానాశమువలన సర్వదుఃఖములును, దుఃఖకారణము లయిన రోగాదులును, రోగాదులకు ఆశ్రయమయిన దేహాదులును నశించును; గనుక త్రివిధదుఃఖనివృత్త్యర్థము సకారణజగన్నివృత్తిరూపమయిన మోక్షప్రథమాంశమును సకలపురుషులు నిచ్ఛింతురు.

తాత్పర్యమేమనఁగా—ఎవ్వఁడు సకలౌషధోపాయము చేయుటయందు సమర్థుఁడో, వానికిని దుఃఖము నియమముచేత నశింపదు; కొందఱికి నశించును; కొందఱికి నశింపదు; మఱియు నెవ్వనికి దుఃఖనివృత్తి యగునో, వానికిని మరల దుఃఖోత్పత్తి యగును. ఈరీతిగా ఔషధాదికోపాయమువలన దుఃఖము యొక్క అత్యంతనివృత్తి గానేరదు. ఏనివృత్తికి వెనుక పునరుత్పత్తి గానేరదో, దానిని అత్యంతనివృత్తి యందురు; ఇట్టి అత్యంతనివృత్తి యైననో, ఔషధాదికోపాయములవలనఁ గానేరదు;దుఃఖసాధననాశమైనయెడల సకలదుఃఖములయొక్క అత్యంతనివృత్తి నియమముచేత నగును; అందువలన త్రివిధదుఃఖనివృత్తినిమిత్తము దుఃఖసాధననివృత్తీచ్ఛయును [1] సర్వులకుఁ గలదు.

---

1 కఫకారకపదార్థత్యాగములేక కఫరోగనివృత్తి గానేరదని ఎఱిఁగి కఫనివృత్తీచ్ఛువు "నేను వైద్యునిద్వారమున తెలిసికొని కఫకారకపదార్థత్యాగము చేయందును" ఇట్లు కఫనివృత్తీచ్ఛువు కఫసాధననివృత్తిగోరుచున్నాఁడు. అట్లు దుఃఖసాధననివృత్తి లేక దుఃఖనివృత్తి గానేరదని ఎఱిఁగి దుఃఖనివృత్తీచ్ఛువు "నేను శాస్త్రగురుద్వారమున తెలిసికొని దుఃఖసాధనత్యాగము చేయుదును" అని ముముక్షువు దుఃఖసాధననివృత్తీచ్ఛ చేయుచున్నాఁడు.

ఆదుఃఖసాధనము అజ్ఞానము మఱియు తత్కార్యమయిన ప్రపంచము. ఈసంగతి ఛాందోగ్యోపనిషత్తులో భూమవిద్య యందు ప్రసిద్ధము. అచ్చట ఈప్రసంగముగలదు—

ఒకానొకప్పుడు భగవంతుఁడైన శ్రీసనత్కుమారుని యొద్దకు వేదశాస్త్రజ్ఞుఁడైన నారదుఁడు పోయెను; అపుడు నారదుఁడు ప్రార్థించును—ఓభగవంతుఁడా! ఎవఁడు ఆత్మజ్ఞానియో, వానికి శోకము లేదు; నేనో, శోకసహితుఁడను; కనుక నేను అజ్ఞానిని. నాకిట్లుపదేశింపుఁడు; నాయజ్ఞానము దూరముగానీ. అపుడు సనత్కుమారుఁ డనుచున్నాఁడు—ఓనారదుఁడా! ఆర్యా! భూమ శోకరహితము, సుఖరూపము; మఱియు భూమకన్న భిన్నమైన సకలము తుచ్ఛము, దుఃఖసాధనము. [భూమయనఁగా బ్రహ్మము]

ఈరీతిగా బ్రహ్మముకన్న భిన్నమైన ఏవస్తువు గలదో, అది సకలమును దుఃఖసాధనమందురు; అజ్ఞానము, మఱియు తత్కార్యమైన ప్రపంచము బ్రహ్మముకన్న భిన్నము; కావున దుఃఖసాధనము; తన్నివృత్తియైనయెడ సకలదుఃఖములయొక్క అత్యంతనివృత్తి నియమముచేత నగును; అందువలన సకలదుఃఖనివృత్తినిమిత్తము సాజ్ఞాన జగన్నివృత్తిరూపమయిన మోక్షము యొక్క ప్రథమాంశమునందు ఇచ్ఛపుట్టుట[1] సంగతము.

---

1 ఇచ్చట ఈశంక యున్నది—ఏవస్తువు పూర్వమందనుభూతమైనదో, తత్పై ఇచ్ఛ గలుగును; ఇది నియమము. బ్రహ్మరూపాధిష్ఠానజ్ఞానము వలన అజ్ఞానసహిత ప్రపంచనివృత్త్యనుభవము ముముక్షువునకుపూర్వము ఏకాలమందును ఘటిల్లలేదు; కావున వానికి అజ్ఞానసహిత ప్రపంచనివృత్తీచ్ఛ ఘటిల్లదు? దీనికి సమాధానము—అనుభూతమైన వస్తువుయొక్క ఇచ్ఛ గలు

39. 27, 28 గతపూర్వపక్షమునకు సానువాద సమాధానము. ముముక్షువు లేదనుట ఘటిల్లదు.

[పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

ఏవస్తువుయొక్క అనుభవమయినదో, తత్ప్రీచ్ఛ యగును; బ్రహ్మానుభవము ఎప్పటికిని చేయఁబడలేదు; అందు వలన బ్రహ్మప్రాప్తిరూపమయిన మోక్షముయొక్క ద్వితీయాం శమునందిచ్ఛ[1] ఎవ్వనికిని గలుగదు?

గును; అనునిట్టినియమములేదు; మఱేమనఁగా—అనుభూతసజాతీయముయొక్క ఇచ్ఛగలుగునని నియమముగలదు. ఎపుడు అనుభూతమైనవస్తువుయొక్క ఇచ్ఛ గలుగునో, అప్పుడు భుక్తభోజనమందును పునరపేక్ష గలుగవలయును గదా? ఆది గలుగదు; మఱేమనఁగా—తత్సజాతీయము, తత్తుల్యము, లేక తద్విలక్షణ మైన అన్యభోజనమునందు ఇచ్ఛగలుగును.

ఆప్రకారముగా ఎట్లు కల్పితసర్పాదికమునకు అధిష్ఠానము రజ్జ్వాదిక మున్నదో, అట్లు కల్పితమైనసాక్షాత్ప్రపంచమునకు అధిష్ఠానము బ్రహ్మమున్నది; కాఁబట్టి రజ్జ్వాదికము, బ్రహ్మము అధిష్ఠానత్వముచేత పరస్పరసజాతీయములు; అట్లు సర్పాదికనివృత్తియు, సాక్షాత్ప్రపంచనివృత్తియు పరస్పరసజాతీయము లుగానున్నవి. ఎందువలన రజ్జ్వాదికజ్ఞానముచేత సర్పాదికనివృత్తి అనుభూ తమో, అందువలన దీనికి సజాతీయమగు బ్రహ్మజ్ఞానమువలన సాక్షాత్ప్రపంచ నివృత్తి ఆది పూర్వానుభూతము గాకుండినను దానియొక్క ఇచ్ఛ ముముక్షు వునకు ఘటిల్లినది.

1 పూర్వపక్షి అనినప్రకారముగా అనుభూతమైన వస్తువుయొక్కయే ఇచ్ఛ గలుగవలయునేని అప్పుడు అనుభూతమైన రోగజన్యదుఃఖము యొక్కయు, తత్సాధనమయిన రోగాదిప్రతికూలవస్తువుయొక్కయు ఇచ్ఛ

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.

సుఖానుభవము చేయని పురుషుఁడు ఒకఁడుకూడ లేఁడు; సర్వపురుషులు సుఖానుభవము చేసియున్నారు; గనుక సుఖేచ్ఛ అందఱికిఁ గలదు; మఱియు బ్రహ్మము నిత్యసుఖరూప మని సచ్ఛాస్త్రమునందు వినియున్నారు; అందువలన వివేకియైన పురుషుఁడు సుఖస్వరూపమయిన బ్రహ్మమును పొందఁగోరును.

{మఱియును పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.}

సర్వపురుషులు ఏ విషయజన్యసుఖము నిచ్ఛింతురో, ఆ విషయజన్యసుఖము మోక్షమునందు లభింపదు; ఆసుఖము జగత్తునందు లభించును. కనుక మోక్షేచ్ఛగలవాఁడైన యధికారి యొక్క అభావమువలన గ్రంథారంభము నిష్ఫలము?

ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.

వానిని [పూర్వపక్షిని] ఇట్లడుగవలయును—ఎవ్వఁడును ముముక్షువు గాఁడా? లేక ముముక్షువుగా నుండినను వానికి గ్రంథమునందు ప్రవృత్తి కాదా? [ఈయా మోక్షపద్వయములో

సర్వులకుఁ గలుగవలసినదేగదా! అది గలుగదు, అనుభూతమైన సుఖమునందు, సుఖసాధనమునందు, ఆట్టి అనుభూతమైన అనుకూలవస్తువునందు, మఱియు తత్సజాతీయవస్తువునందు మాత్రము ఇచ్ఛ గలుగును. అని నియమము.

ఎందువలన బుద్ధియందు బ్రహ్మానందముయొక్క ప్రతిబింబసుఖానుభవము ఎల్లవారును చేసియున్నారో, మఱియు తత్సజాతీయమగు బింబభూత సుఖరూపబ్రహ్మమును శాస్త్రమునందు విన్నారో, అందువలన సుఖరూపబ్రహ్మప్రాప్తీచ్ఛ ఎల్లవారికిని ఘటిల్లినది.

ప్రథమాక్షేపముయొక్క సమాధానము ఈయంకమందు వ్రాసి రెండవదాని సమాధానము ముందు నలుబదియవఅంకమందు వ్రాయఁబడినది.]

ముముక్షువు లేఁడనుమాట యుక్తముగాదు;వీలయన—సర్వపురుషులు సర్వదుఃఖములనాశమును, నిత్యసుఖప్రాప్తిని గోరుదురు; అదియే దుఃఖనాశము, మఱియు సుఖప్రాప్తిరూప మగు మోక్షముగా నున్నది; కాఁబట్టి సర్వపురుషులు ముముక్షువులుగా నున్నారు.

మఱియును పూర్వపక్షీయొక్క పూర్వభాషణమునకు అనువాదము.

సర్వపురుషులు విషయజన్యసుఖమునే గోరుదురు. అందువలన అధికారి ఎవ్వఁడును లేఁడు?

ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.

ఆమాట ఘటిల్లదు; మఱేమనఁగా—సర్వపురుషులు సుఖమాత్రమునే గోరుదురు. ఆసుఖము విషయముపలనఁగానీ, లేక విషయము లేక గానీ, కేవలవిషయజన్యసుఖమునే కోఱిన పక్షమునందు సుషుప్తిసుఖేచ్ఛ గాకుండవలసియుండెను; ఏలయన సుషుప్తిసుఖము విషయజన్యముగాదు. విచారపూర్వకముగాఁ జూచినట్టయిన విషయసుఖవిపరీతమైన ఆత్మసుఖమునే గోరుదురు. ఎందుకనఁగా—సర్వపురుషులకు న్యూనాధికమగు విషయసుఖము ప్రాప్తమైయుండును; అయినను ఇట్టి ఇచ్ఛ యెల్ల ప్పుడుగలదు—"మాకిట్టిసుఖము కావలయును;ఆసుఖముయొక్క నాశము ఎప్పటికిని గాఁకూడదు." అట్టి సుఖమో, అదె ఆత్మస్వరూపమయిన మోక్షము.

ఈరీతిగాఁ జూచినయెడల సర్వపురుషులును ముముక్షువులుగా నుండఁగా "ఎవ్వఁడును ముముక్షువుగాఁడు" అనునీ పూర్వపక్షి చెప్పినమాట సరికాదు.

40. ముముక్షువుయొక్క ప్రవృత్తివలన గ్రంథారంభసఫలత.

పూర్వము ముప్పదితొమ్మిదవఅంకమునందు పూర్వపక్షికి సమాధానము చెప్పుప్రసంగమునందు సిద్ధాంతి పూర్వపక్షికి రెండుఆక్షేపములు కల్పించుచున్నాఁడు; వానిలో ప్రథమాక్షేపముయొక్క సమాధానవ్యవస్థ పూర్వాంకమునందే పూర్ణమగుచున్నది; ఇపుడు "ముముక్షువుగా నుండినను వానికి గ్రంథమునందు ప్రవృత్తి కాదా?" అనునీ ద్వితీయాక్షేపముయొక్క సమాధానవ్యవస్థ ఈఅంకమునందు వ్రాయఁబడియున్నది —

వాని నిట్లడుగవలయును—[సిద్ధాంతి అనుచున్నాఁడు,- "ముముక్షువుగా నుండినను వానికి గ్రంథమునందు ప్రవృత్తి కాదు." అనునీ ప్రకారముగ పూర్వపక్షి అనిన పక్షమునందు వానిని క్రిందవ్రాసిన ప్రకారముగ అడుగవలెను] గ్రంథము మోక్షసాధనము గానందున గ్రంథమునందు ప్రవృత్తి గలుగదా? లేక గ్రంథముకన్న నితరమై మోక్షహేతువైన ఇంకొక్కసాధనమునందు ప్రవృత్తి యగుటవలన గ్రంథమునందు ప్రవృత్తి గానేరదా? లేక ఏశమాదికములవలన గ్రంథమునందు నధికారియగునందురో, అట్టి శమాదులుగల అధికారి ఎవఁడును లేనందున తనయందు అధికారము లేదని తెలియుటవలన ఎవ్వానికిని గ్రంథమునందు ప్రవృత్తి గానేరదా?

ఇందులో—గ్రంథము మోక్షమునకు సాధనము గాదు; అనునీ మాట ఘటిల్లదు. ఏలయన—మోక్షము జ్ఞానమువలన నియమముచేత నగును; ఇది వేదముయొక్క సిద్ధాంతము. ఆజ్ఞానము శ్రవణమువలన నగును. ఆశ్రవణము[1] రెండువిధ ములు—మొదటిది వేదాంతవాక్యశ్రోత్రసంయోగరూపము, రెండవది వేదాంతవాక్యవిచారరూపము. వీనియందు జ్ఞానము నకు సాక్షాద్ధేతువు ప్రథమశ్రవణము; రెండవది కాదు. ఏల యనఁగా- శబ్దజన్యజ్ఞానమునందు శ్రోత్రేంద్రియముతోడ శబ్దము యొక్క సంయోగమే అంతటను హేతువు; కావున వేదాంత వాక్యశ్రోత్రసంయోగరూపమైన ప్రథమశ్రవణము బ్రహ్మజ్ఞాన మునకు హేతువని ఎఱుఁగవలెను. దానియందు అవాంతర వాక్యశ్రవణము పరోక్షజ్ఞానమునకు, మఱియు మహావాక్య శ్రవణము అపరోక్షజ్ఞానమునకు హేతువుగా నున్నది. [ఈసం గతి యసంభావనాదుల స్వరూపముతో ప్రథమ తరంగము నందు ప్రతిపాదితమైనది.] ఎవనికి జ్ఞానమైన వెనుకఁగూడ అసంభావనావిపరీతభావనలు గలుగునో, వాఁడు శ్రవణాదిసాధన ములు చేయవలయును వానిలో వేదాంతవాక్యవిచారరూపమైన ద్వితీయశ్రవణమువలన మననానిదిధ్యాసనద్వారమున క్రమముగా ప్రమాణాసంభావనయు, ప్రమేయాసంభావనయు, విపరీతభావ నయు నివృత్తములగును. ఈరీతిగా ప్రథమశ్రవణము జ్ఞానము ద్వారమున మోక్షమునకు సాక్షాద్ధేతువు; మఱియు ద్వితీయ శ్రవణము అసంభావనాది దోషనివృత్తిద్వారమున మోక్షము

---

1 అంగాంగిభేదమువలన శ్రవణము రెండువిధములు గలది. వీనిలో ప్రథమశ్రవణము ద్వితీయశ్రవణమునకు ఉపకారకమగుటవలన దానిని అంగ మందురు. ద్వితీయశ్రవణము ఉపకార్యమగుటవలన దానిని అంగియందురు.

నకు పరంపరగాఁ హేతువు. ఉపనిషత్తునకు వేదాంతమని పేరు; అది ఈగ్రంథముకన్న భిన్నమైనను తత్సమానార్థకములయిన భాషావాక్యములు ఈగ్రంథమునందుఁ గలవు; వానియొక్క శ్రవణమువలనను జ్ఞానమగును[1] ఈరీతిగా జ్ఞానముద్వారమున గ్రంథము మోక్షమునకు హేతువుగా నున్నది.

మఱియు విచారరూపము [మననరూపము] గూడ ఈగ్రంథమగుటవలన అసంభావనాది దోషనివృత్తిద్వారమునఁ గూడ మోక్షమునకు హేతువగును.

ఈప్రకారముగా గ్రంథమునందు జ్ఞానహేతుశక్తి ఇంతయుండఁగా "గ్రంథమువలన మోక్షము గానేరదు." అనుట హఠమాత్రముగాని ఇంకరహస్యము లేదు.

{ మఱియును పూర్వపక్షీయొక్క పూర్వభాషణమునకు అనువాదము. }

గ్రంథమువలన మోక్షము గలుగునట్లయినను అన్యసాధనముచేతఁగూడ మోక్షము సిద్ధించును; గావున గ్రంథారంభము నిష్ఫలము?

ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.

వాని నిట్లడుగవలయును—దేనివలన మోక్షమగునో అట్టిది ఆ యన్యసాధనము ఏది యున్నది? అతఁ డిట్లుచెప్పును—

---

1 భాషాగ్రంథమువలనను జ్ఞానమగునను సంగతి తృతీయతరంగమునందు వ్రాయఁబడును.

"ఉపనిషత్తులు[1] సూత్రభాష్యాదికములయిన సంస్కృతగ్రంథములు జీవబ్రహ్మైక్యప్రతిపాదకములైనవి యనేకములున్నవి; వానివలననే జ్ఞానద్వారమున మోక్షము కాఁగలదు; వానికన్న భిన్నమైన ఈగ్రంథమునకు నధికారి లేమివలన ఈగ్రంథము నిష్ఫలము?" ఇది వాస్తవమే; అట్లయినను తదర్థగ్రహణము నందు ఎవ్వనిబుద్ధి సమర్థము గాదో, అట్టి ముముక్షువునకు వానివలన జ్ఞానము గానేరదు; కాఁబట్టి ఆముముక్షువునకు ఈగ్రంథమునందు ప్రవృత్తి యగును.

మతీయును పూర్వపక్షీయొక్క పూర్వభాషణమునకు అనువాదము.

గ్రంథమువలన మోక్షము అగును; మతీయు ముముక్షువేమో, ఉన్నాఁడు; అయినను వివేకవైరాగ్యాదిసాధనసంపన్నుఁడైన యధికారి దుర్లభుఁడు; అందువలన తనయందు అధికారాభావము తెలిసికొనినవాఁడైన ముముక్షువుండినను వాఁడు ఈగ్రంథమునందు ప్రవృత్తి చేయఁడు?

ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.

వాని నిట్లడుగవలయును—అనేకులు అధికారులు లేరా? లేక ఎవ్వఁడును లేఁడా? అతఁడిట్లుచెప్పెను—"అనేకులు లేరు" దానిని నేను అంగీకరింతును; మతీయు అతఁడిట్లుచెప్పెను—

---

1 ఉపనిషత్తులనేకములుగలవు. వీనిలో ఈశము, కేనము, కఠము, ప్రశ్నము, ముండకము, మాండూక్యము, తైత్తిరీయము, ఐతరేయము, ఛాందోగ్యము, బృహదారణ్యము ఈదశోపనిషత్తులు ముఖ్యములు. వీనిపైన శ్రీశంకరాచార్యస్వామికృతభాష్యము గలదు. వీనిలో కొన్ని ఉపనిషత్తులకు హిందూస్థానిలో భాషాంతరమయినది.

"ఎవ్వఁడును లేఁడు" ఈమాట ఘటిల్లదు; వీలయిన ప్రథమ తరంగమునందు ప్రతిపాదింపఁబడిన ప్రకారముగా అంతఃకరణము నందు మూఁడుదోషములు గలవు—మొదటిది మలము, రెండవది విక్షేపము, మూఁడవది ఆవరణము. ఎవని అంతఃకరణము నందు మూఁడు దోషములు గలవో, వాఁడు అధికారియుఁ గాఁడు; అయినను ఈజన్మంబునందుఁ గాని పూర్వజన్మంబు నందుఁ గాని శుభకర్మోపాసనానుష్ఠానమువలన ఎవ్వని మల విక్షేపములు నశించినవో, మఱియు ఒకయావరణదోషము మాత్రము ఎవని అంతఃకరణమునందున్నదో, వాఁడు జ్ఞానము నకు మోక్ష్యుఁడైన అధికారిగ [1] నున్నాఁడు; వానికి గ్రంథము నందు ప్రవృత్తి గలుగును.

41. పురుషవర్గములు పామరవిషయిలక్షణములు.

పూర్వపక్షియొక్క— పూర్వభాషణమునకు అనువాదము.

సర్వపురుషులకు విషయసుఖమునందు అలంబుద్ధి గలదు; కనుక నిత్యసుఖమును ఎవ్వఁడు ఇచ్ఛింపఁడు?

---

1 కృతోపాసనుఁడు, మఱియుఁ అకృతోపాసనుఁడను భేదమువలన అధికారులు రెండువిధములుగా నున్నారు. వీరిలో—నిర్గుణబ్రహ్మజ్ఞానమునకు పూర్వము సగుణబ్రహ్మోపాసనము సాక్షాత్కారమువఱకు విపురుషుఁడు చేసెనో, వానిని కృతోపాసనుఁ డందురు. వానియందు శాస్త్రోక్తసాధనము సకలపరిపూర్ణముగా నుండును. ఎవనికి జ్ఞానమునకన్న పూర్వము సగుణోపాసన అపూర్ణముగా నున్నదో, వానిని అకృతోపాసనుఁ డందురు. వానియందు సకలసాధనములు పూర్ణముగా నుండవు; మఱియేమనఁగా—కొంత పూర్ణముగాను, కొంత అపూర్ణముగాను ఉండును; అందువలన జ్ఞానముత్పన్నమైనవెనుక వానికి

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఆమాట ఘటిల్లదు; ఏలయనఁగా పురుషులు నాలుగు ప్రకారములుగా నున్నారు— మొదటిది పామరుఁడు, రెండవది విషయి, మూఁడవది జిజ్ఞాసువు, నాల్గవది ముక్తుఁడు. వీనిలో—

(1) ఈలోకమునందలి విహితభోగమునందును, నిషిద్ధభోగమునందును, ఆసక్తుఁడయి శాస్త్రసంస్కారరహితుఁడైన పురుషుఁడు పామరుఁ డనఁబడును.[1]

(2) శాస్త్రానుసారముగా విషయములను భోగించుచు ఈలోకమునొయొక్క లేక పరలోకమునొయొక్క విషయభోగనిమిత్తము ఎవ్వఁడు కర్మమునాచరించునో, వాఁడు విషయి అనఁబడును.[2]

విపరీతభావన పుట్టుచున్నది; తన్నివారణార్థము వానికి మరల మరల నిదిధ్యాసనము చేయఁదగినది.

1 ఉత్తమమధ్యమకనిష్ఠభేదములవలన పామరులు మూఁడువిధములుగా నున్నారు. వానిలో—

(1) ఎవ్వఁడు శాస్త్రవేత్తఆయ్యును ఈలోకమునొయొక్క భోగమునందు ఆసక్తుఁడో, వాఁడు ఉత్తముఁడు.

(2) ఎవ్వఁడు శాస్త్రవేత్తగాక ఆన్యముఖమున వినఁబడిన శాస్త్రార్థమునందు విశ్వాసములేక ఈలోకభోగమునం దాసక్తుఁడో, వాఁడు మధ్యముఁడు.

(3) ఎవ్వఁడు శాస్త్రసంస్కారమేలేక యీలోకభోగమునందాసక్తుఁడో, వాఁడు కనిష్ఠుఁడు.

2 ఉత్తమమధ్యమ కనిష్ఠభేదములవలన విషయి మూఁడు ప్రకారములుగా నుండును. వానిలో—

(3—4) జిజ్ఞాసుముక్తులయొక్క లక్షణములు ముందు చెప్పఁబడును.

42. జిజ్ఞాసులక్షణము.

ఏపురుషునకు ఉత్తమసంస్కారమువలన సచ్ఛాస్త్రశ్రవణము ఘటిల్లునో, వానికి ఇట్టి వివేకము గలుగును—

విషయసుఖము అనిత్యము; ఎప్పుడు విషయసుఖము ప్రాప్తమగునో, అపుడు తత్పూర్వము తదిచ్ఛాది దుఃఖము అవశ్యముగా నుండును; పరిణామమునందును రోగాదిదుఃఖము కలుగును; వర్తమానకాలమునందును నాశభయమువలన దుఃఖహేతువే యగును. ఈరీతిగా విషయసుఖము దుఃఖముచేత గ్రస్తమగుటవలన నది దుఃఖరూపమే.

ఆదుఃఖముయొక్క నివృత్తి లౌకికోపాయమువలనఁ గానేరదు; ఏలయనఁగా— ఎవ్వఁడు లౌకికోపాయము చేయువాఁడున్నాఁడో, వానికిని సకలదుఃఖనివృత్తి యగుటలేదు; కొంచెము దుఃఖము నివృత్తమైనను దానికి పునరుత్పత్తి యగును; ఎదివఱకు శరీరమున్నదో, అదివఱకు దుఃఖనివృత్తి సంభవింపదు; ఎందుకనఁగా—ఏది శరీరమో, అది సకలము పుణ్యపాపముల వలనఁ గలిగియుండును. వీనిలో—

---

(1) ఎవ్వఁడు వైకుంఠముయొక్క లేక బ్రహ్మలోకాదికముయొక్క ఇచ్ఛచేత కామ్యోపాసనమునందు ప్రవృత్తుఁడయినాఁడో, వాఁడు ఉత్తముఁడు.

(2) ఎవ్వఁడు స్వర్గేచ్ఛవలన సకామకర్మమునందు ప్రవృత్తుఁడయినాఁడో, వాఁడు మధ్యముఁడు.

(3) ఎవ్వఁడు ఈలోకమునందలి రాజ్యాదిభోగేచ్ఛచేత పుణ్యకర్మమునందు ప్రవృత్తుఁడయినాఁడో, వాఁడు కనిష్ఠుఁడు.

మనుష్యశరీరమో, మిశ్రకర్మఫలమని ప్రసిద్ధము;మఱియు దేవశరీరమును మిశ్రకర్మఫలమే; కేవలపుణ్యఫలముచేత దేవ శరీర మగుననుపపత్తిమునందు తనకన్న నధికమైన అన్యదేవతా విభూతిఁజూచి యీదేవునకు సంతాపము వీది గలుగునో, అది కలుగకుండవలెనుగదా? సర్వదేవతలస్వామియైన యింద్రునకును అనేకదైత్యదానవులవలన ననేకప్రకారమైన దుఃఖము గలుగు నట్లు పురాణమునందు చెప్పఁబడినది. ఈరీతిగా దేవశరీరమును మిశ్రకర్మఫలమే.

[కర్త్రాధికారము [1] కేవలమనుష్యశరీరమునందుఁ గలదు; ఇతరమునందు లేదు; కనుక దేవశరీరమునందు చేసిన శుభాశుభ కర్మములఫలము దేవునకు ఉత్తరశరీరమునందు కలుగదు; అని అభిప్రాయమున "దేవతలు పాపరహితులు" అని శ్రుతియందు చెప్పఁబడినది; గాని దేవతలకు పూర్వకృతమైన శుభాశుభము ఉత్తరశరీరారంభము చేయదు; ఈయభిప్రాయము లేదు; వానికి పూర్వకృతమైన ఉభయ కర్మములవలన దేవశరీరము ప్రాప్త మైనది.]

---

1 వీనిలో ఇన్ని భేదములు గలవు—పరమేశ్వరునియొక్కభక్తి, దయ, సత్యము, జ్ఞానము మొదలయిన శుభగుణములందు మనుష్యమాత్రునకు అధికారముగలదు. వర్ణాశ్రమములకర్మములందు వర్ణాశ్రమములుగల మనుష్యునకు యథాయోగ్యమధికారము గలదు. అందువలన దేవతిర్యక్పశుపక్షులకు క్రమముగా సర్వజ్ఞత, మఱియు అజ్ఞత యను హేతువులవలన క్రమముగా జ్ఞాని బాలకన్యాయమున వర్తమానశరీరమునందు చేసిన శుభాశుభకర్మము అన్య జన్మమునందు ఫలహేతువు గానేరదు. ఇది శాస్త్రమర్యాద.

మఱియు తిర్యక్పశూపహ్వాదికశరీరమును మిశ్రకర్మ ఫలముగానే యున్నది. ఏలాగున ననఁగా—ఏది వీనికి పరతంత్ర తాది ప్రసిద్ధమైన దుఃఖము గలదో, అది వాని పాపఫలము; మఱియు నేది మైథునాది సుఖము గలదో, అది పుణ్యఫలము.

[ఉదరముచేత గమనము చేయుదానిని తిర్యక్కందురు; పక్షులచేత గమనము చేయుదానిని పక్షియందురు; చతుష్పాదములచేత గమనము చేయుదానిని పశువందురు. ఒకానొక చోట పశుపక్షులను తిర్యక్కులందురు.]

ఈరీతిగా సర్వశరీరములు పుణ్యపాపకార్యములుగా నున్నవి. ఏయొకశరీరము న్యూనపాపముచేతను, అధికపుణ్యము చేతను రచితమైనదో, అట్టిదే దేవశరీరము. ఈయభిప్రాయమున శాస్త్రమునందు కేవలపుణ్యఫలము దేవశరీరమందురు. దానిలో విరోధము లేదు ఎట్లనఁగా—బ్రాహ్మణగృహములు అనేకములున్నదానిని బ్రాహ్మణగ్రామమందురు. తిర్యక్పశుపక్షిశరీరములు అధికపాపముచేతను, న్యూనపుణ్యముచేతను రచితములైనవి. ఉత్తమమనుష్యుఁడు దేవసమానుఁడుగాను నీచమనుష్యుఁడు సర్పసమానుఁడుగా నుండును

ఈరీతిగా సర్వశరీరములు పుణ్యపాపరచితములుగా నున్నవి; పాపఫలము దుఃఖము; అందువలన శరీరముండువఱకు దుఃఖనివృత్తి గానేరదు.

ఆశరీరము ధర్మాధర్మములయొక్క ఫలమగుటవలన తన్ని వృత్తిగాక శరీరనివృత్తి గానేరదు; ఏలయన—వర్తమాన శరీర నివృత్తి యైనను పుణ్యపాపములవలన అన్యశరీరము లగును.

ఆపుణ్యపాపములు రాగద్వేషోద్భవములగుటవలన తన్ని వృత్తిగాక పుణ్యపాపములు నివృత్తములు గావు; ఎందువలన ననఁగా—వర్తమానపుణ్యపాపములయొక్క నివృత్తి భోగము చేత నైనను రాగద్వేషములచేత పునరపి పుణ్యపాపములు సంభవించును.

ఆరాగద్వేషములు అనుకూలప్రతికూల జ్ఞానోద్భవములగుటవలన అనుకూలప్రతికూల జ్ఞానములనివృత్తిగాక రాగద్వేషములనివృత్తి గానేరదు; ఏలయన—వర్తమానరాగద్వేష నివృత్తి యైనను అనుకూలప్రతికూలజ్ఞానముచేత పునరుత్పత్తి యగును.

ఆయనుకూలప్రతికూలజ్ఞానము భేదజ్ఞానజన్యమగుటవలన [1] తన్నివృత్తిగాక అనుకూలప్రతికూల జ్ఞాననివృత్తి గానేరదు; ఏలయన— వర్తమానానుకూలప్రతికూలజ్ఞాన నివృత్తి యయినను భేదజ్ఞానముచేత పునరుత్పత్తి యగును.

ఆభేదజ్ఞానము అవిద్యాజన్యము.ఏలయనఁగా—సంపూర్ణప్రపంచము, మఱియు తద్జ్ఞానము స్వరూపముయొక్క అజ్ఞాన

---

1 ఆజ్ఞానరూపమై మూలనివృత్తియయిన జ్ఞానికి ఆజ్ఞానకార్యమగు జీవేశ్వరులభేదము, మఱియుం తదంతర్గతావశేష భేదచతుష్కము వాస్తవముగా ప్రతీతముగాదు; మఱేమనఁగా—కల్పితముగా ప్రతీతమగును ; అట్లే అనుకూలప్రతికూలజ్ఞానము, రాగద్వేషాదులు, పంచక్లేశములు, మఱియుం శుభాశుభక్రియలు బాధితానువృత్తిచేత దగ్ధధాన్యన్యాయమున ప్రతీతములగును; కాఁబట్టి తత్ఫలమగు భావిజన్మమును సుఖదుఃఖములును వానికిఁ గానేరవు.

కాలమం దుండును; ఇది సంపూర్ణవేదశాస్త్రముయొక్క భేరీ భాంకారముగ నున్నది.

ఈరీతిగా సంపూర్ణదుఃఖహేతువు స్వరూపాజ్ఞానమే. ఆస్వరూపాజ్ఞానము స్వరూపజ్ఞానముగాక నివృత్తముగానేరదు. వీలయన—ఎపుడు వీవస్తువుయొక్క అజ్ఞానమగునో, అపుడు ఆవస్తువుయొక్క జ్ఞానమువలన ఆయజ్ఞానము దూరమగును. ఎట్లు రజ్జువుయొక్క అజ్ఞానము రజ్జుజ్ఞానమువలన దూరమగునో, అట్లు స్వరూపాజ్ఞానముకూడ స్వరూపజ్ఞానముచేత దూరమగును. ఈరీతిగా స్వరూపజ్ఞానమే స్వరూపాజ్ఞాననివృత్తిద్వారమున దుఃఖనివృత్తికి హేతువు

మఱియు స్వరూపజ్ఞానమువలన బ్రహ్మప్రాప్తి యగును; ఆబ్రహ్మము నిత్యము, ఆనందస్వరూపము, దుఃఖసంబంధరహితముగా నున్నది. ఈరీతిగా దుఃఖనివృత్తికిని పరమానందప్రాప్తికిని హేతువు స్వరూపజ్ఞానమే, కాఁబట్టి స్వరూపము తెలియుట ఆవశ్యకము; ఇట్లు ఎవనికి వివేకము పొడమినదో, వానిని [1]జిజ్ఞాసువందురు.

---

1 ఉత్తమమధ్యమకనిష్ఠభేదమువలన జిజ్ఞాసువు మూఁడువిధములు—

(1) తీవ్రజిజ్ఞాసావంతుఁడయి చతుస్సాధనములచేత లేక మందబోధచేత సంపన్నుఁడయిన వాఁడు ఉత్తముఁడు.

(2) మందజిజ్ఞాసావంతుఁడయి వేదాంతశ్రవణమునందు ప్రవృత్తుఁడయినవాఁడు మధ్యముఁడు.

(3) మందజిజ్ఞాసావంతుఁడయి నిష్కామకర్మోపాసనయందు, లేక వివేకాదిసాధనములందు ప్రవృత్తుఁడైన వాఁడు కనిష్ఠుఁడు.

43. ముక్తలక్షణము.

సూలసూక్ష్మ కారణశరీరములకన్న భిన్నమైన తనస్వరూపము సాక్షాత్పర బ్రహ్మముగా నున్నది; ఈ ప్రకారముగా అహం బుద్ధిచే పర బ్రహ్మస్వరూపమునొయొక్క అపరోక్షజ్ఞానము ఎవనికైనదో, వానిని ముక్తుఁడందురు.

44 గ్రంథమందు పామరాదిత్రయమునకు అప్రవృత్తి జిజ్ఞాసువునకు ప్రవృత్తి.

ఉక్తరీతిగా నాలుగుప్రకారములుగ పురుషులుందురు; వారియందు పామరునకును, విషయికిని విషయసుఖమునందు అలంబుద్ధి గలదు. అందువలన వారు గ్రంథంబునందు ప్రవర్తింపరు.

ఒకానొకప్పుడు ఒకానొకవిషయికి పరమసుఖేచ్ఛ గలిగినను అతఁడు దానికేది యుపాయము గాదో, దానియం దుపాయబుద్ధి కల్పించుకొని అన్యమార్గమునందు ప్రవర్తించును.ఎందు కనఁగా—పరమసుఖోపాయముయొక్క జ్ఞానమైననో, సత్సంగము వలనను, సచ్ఛాస్త్రమువలనను గలుగును; అది వానికి ప్రాప్తింపదు; కావున వానికి సుఖప్రాప్తినిమిత్తము గ్రంథమునందు ప్రవృత్తి కాఁజాలదు. అట్లు దుఃఖనివృత్తినిమిత్తమును వానికి అన్యోపాయములందు ప్రవృత్తి గలదు; కాఁబట్టి వానికి గ్రంథమునందు ప్రవృత్తి గలుగదు.

ముక్తునకేమో, ప్రవృత్తి కలుగనేకలుగదు; ఏలయన—ఎవఁడు జ్ఞానవంతుఁడో, వానిని ముక్తుఁడందురు; ఆజ్ఞాని

కృతకృత్యుఁడు[1] వానికేదియు కర్తవ్యము లేదు [ఈసంగతి ముందు[2] చెప్పఁబడును] మఱియు లీలచేత ముక్తుఁడు ప్రవృత్తుఁడైనను వానికి గ్రంథప్రవృత్తివలన వినోదముదప్ప వేఱ్ఱియోజనమును సిద్ధింపదు; కనుక ముక్తునినిమిత్తమును గ్రంథము లేదు.

పరిశేషమై జిజ్ఞాసువైన పురుషునకు విషయసుఖమునందు అలంబుద్ధి లేదు; ఎందుకనఁగా— వాఁడు పరమసుఖేచ్ఛయందాసక్తుఁడు, సమూలదుఃఖమును తిరస్కరించిన వాఁడుగానున్నాఁడు; ఆపరమసుఖప్రాప్తియు, సమూలదుఃఖనివృత్తియు జ్ఞానమువలననేగాక ఇతరోపాయముచేతఁ గానేరదని వానికి సత్సంగమువలన వివేకము కలుగును; వానికి గ్రంథంబునందు ప్రవృత్తి ఘటిల్లును.

ఈరీతిగా మోక్షేచ్ఛగలవాఁడు అధికారికలఁడనుట సిద్ధమగుచున్నది; గనుక గ్రంథారంభము సఫలము.

---

1 కృతకృత్యుఁడు—అజ్ఞానదశయందు ఈలోకవ్యవహారముకొఱకు వ్యవసాయాదులు, పరలోకనిమిత్తము సకామకర్మోపాసనలు, చిత్తశుద్ధ్యేకాగ్రతలనిమిత్తము నిష్కామకర్మోపాసనలు, వేదాంతశ్రవణముకొఱకు వివేకాది సాధనములు, ఆపరోక్షజ్ఞానముకొఱకు గురూపదేశము, సంశయాదులనివృత్తికొఱకు శ్రవణాదులు, తత్పదార్థమునందుండిన పరోక్షభ్రాంతి, మఱియు త్వంపదార్థమునందుండిన పరిచ్ఛిన్నభ్రాంతి నివర్తించుటకొఱకును, దృఢాపరోక్షజ్ఞానముకొఱకును ఓతప్రోతభావము [పలుమాఱు అన్వయవ్యతిరేకము] వీనిని చేయుట [సంపాదించుట] అది ఆయాయధికారికి కర్తవ్యముగ నున్నది; కావున ఆది చేసినవాఁడు కృతకృత్యుఁడు.

2 ఈసంగతి ముందు పంచమతరంగమునందు వ్రాయఁబడును.

విషయమండనము.

45. 29 గత పూర్వపక్షమునకు సానువాద సమాధానము సాక్షిబ్రహ్మైక్యసిద్ధి.

[పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

జీవుఁడు రాగాదిక్లేశసహితుఁడు, బ్రహ్మము క్లేశరహితము; గనుక జీవబ్రహ్మల యేకతయైన గ్రంథముయొక్క విషయము సంభవింపదు ?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఈమాట సత్యమైనను రాగద్వేషరహితుఁడైన ఏసాక్షి గలఁడో, వానికిని బ్రహ్మమునకును ఏకత ఘటిల్లును.

[మఱియును పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

కర్తృభోక్తృలకన్న భిన్నుఁడైన సాక్షి వంధ్యాపుత్రుని వలె అసత్తుగా నున్నాఁడు ?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

సద్రూపుఁడైన సాక్షిని అసత్తనుట సంభవింపదు; ఏలయన— కర్త భోక్త యయిన సంసారియొక్క విశేష్యభాగమునకు సాక్షియనిపేరు; ఆసాక్షియొక్క నిషేధము చేసినయెడల సంసారియొక్క విశేష్యభాగమునకు నిషేధమగుటవలన సంసారియొక్కయు నిషేధమగును.[1]

---

1 ఒక్కటే అంతఃకరణము వివేకిదృష్టివలన చైతన్యమునకు ఉపాధిగాను అవివేకిదృష్టివలన ఆది చైతన్యమునకు విశేషణముగానున్నది; అందువలన ఒక్కటే చైతన్యము వివేకికి సాక్షిరూపముగా, అవివేకికి జీవరూపముగాఁ గనఁ

ఒకేచైతన్యంబునందు సాక్షిభావమునకు అంతఃకరణము ఉపాధిగా నున్నది; మఱియు కర్తృభోక్తృభావమునకు విశేషణముగా నున్నది. ఉపాధిమంతుని ఉపహితుఁడందురు; విశేషణసహితుని విశిష్టుఁడందురు. ఏవస్తువు ఎంతదేశమునందు తాను ఉండునో, అంతదేశమునందుండు వస్తువును తనకన్న భిన్నముచేసి చూపించి తాను పృథక్కుగా నుండును; దానిని ఉపాధియని చెప్పుదురు ఎట్లనఁగా— నైయాయికమతమున కర్ణగోలకవృత్తియయిన ఆకాశమును శ్రోత్రమందురు. ఆస్థానమునందు ఆకర్ణగోలకము శ్రోత్రమునకు ఉపాధిగా నున్నది. ఏలయన— ఆకర్ణగోలకము ఎంతదేశమునందు తానుండునో, అంతదేశమునందుండు ఆకాశమును శ్రోత్రరూపముచేత చూపించి తాను పృథక్కుగా నుండును. అట్లు అంతఃకరణమును ఎంతదేశమునందు తానుండునో, అంతదేశమునందు స్థితమైన చైతన్యమును సాక్షిసంజ్ఞచేత చూపించి తాను పృథక్కుగా నుండును. అందువలన అంతఃకరణము సాక్షికి ఉపాధిగా నున్నది. దీనివలన నీయర్థము [1] సిద్ధమైనది— అంతఃకరణమునందు వర్తించునట్టి ఏచైతన్యమాత్రము గలదో, దానిని సాక్షి యందురు.

బడుచున్నది. ఈసంగతి బాలబోధాది గ్రంథములందు సవిస్తరముగ వ్రాయఁబడియున్నది.

1 ఇచ్చట సాక్షిలక్షణముయొక్క పదకృతి [పరీక్ష] గలదు— అంతఃకరణమో, తానె యున్నది; అయినను ఆది తనయందు వృత్తిగలది [వర్తనముగలది] గాదు. చైతన్యమాత్రమో, బ్రహ్మమున్నది; అది అంతఃకరణవృత్తిగాదు. [బ్రహ్మము వ్యాపకమగుటవలన అది కేవలమంతఃకరణమునందు వర్తనము చేయతగినదికాదు] అందువలన చెప్పబడిన సాక్షిలక్షణము నిర్దోషము.

తనతోఁ గూడియున్న వస్తువును ఏది తెలుపునో, దానిని విశేషణమందురు. ఎట్లనఁగా— "కుండలవంతుఁడైన పురుషుఁడు వచ్చియున్నాఁడు." ఈస్థానంబునందు కుండలము విశేషణము; ఏలయన— తనతో సహితుఁడైన పురుషుని ఆగమనము కుండలము తెలుపుచున్నది. "నీలరూపముగల ఘటమును నేను చూచుచున్నాను" ఈస్థానంబునందును నీలరూపము ఘటమునకు విశేషణముగ నున్నది.

అట్లు అంతఃకరణమును కర్తయు, భోక్తయు నైన జీవచైతన్యమునకు విశేషణముగా నున్నది. ఏలయన— ఆయంతఃకరణము తనతో సహితమయిన చైతన్యమును కర్తృభోక్తృరూపముచేత తెలుపుచున్నది దీనివలన ఈయర్థము సిద్ధమగుచున్నది—అంతఃకరణమునందు వర్తించు చైతన్యమును, అంతఃకరణమును జేర్చి సంసారి యందురు. [ఈయర్థము విస్తారముగా ముందు[1] చెప్పఁబడును.]

రాగద్వేషాదిక్లేశములు సంసారియందుఁ గలవు; సాక్షియందు లేవు సంసారికిని విశేషణమైన యేయంతఃకరణము గలదో, దానియందుఁ[2] గలవు; విశేష్యమైన చైతన్యమందు లేవు. ఏలయన— సంసారియందు విశేష్యమైన వీచైతన్యభాగము గలదో, దానికి సాక్షికి భేదము లేదు. [ఒక్కటేచైతన్యము అంతఃకరణముతోఁగూడి సంసారి యనఁబడును; అంతఃకరణముతోఁ గూడక సాక్షి యనఁబడును.]

1 ఈసంగతి నాలుగవతరంగమునందును, ఆఱవతరంగమునందును వ్రాయఁబడును.

2 దేనికి విశేషణము ఆశ్రితమగునో, దానిని విశేష్యభాగమందురు.

కరణభాగము త్యజించి కేవలచైతన్యభాగము సాక్షియనఁ బడును.] కనుక విశేష్యభాగమందు క్లేశము సంగీకరించినట్టయిన సాక్షియందును అంగీకరింపవలసివచ్చును; సాక్షియో, సర్వక్లేశ రహితుఁడని వేదముయొక్క సిద్ధాంతము.

ఈరీతిగా క్లేశము సంసారియొక్క విశేషణభాగమైన అంతఃకరణమునందే గలదు; ఈయభిప్రాయమువలననే కొన్ని గ్రంథాంతరములందు రాగద్వేషములు బుద్ధియొక్క ధర్మమని చెప్పఁబడియున్నది; జీవుని ధర్మమని చెప్పలేదు.

ఈరీతిగా అంతఃకరణవిశిష్టమునకు బ్రహ్మముతో ఏకత ఘటిల్లదు; అయినను అంతఃకరణోపహితమైన సాక్షికి బ్రహ్మముతో ఏకత ఘటిల్లినది.

46. 30 గతపూర్వపక్షమునకు సానువాద సమాధానము. జీవబ్రహ్మైక్యసిద్ధి.

[పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

సాక్షి నానాగా నున్నాఁడు; బ్రహ్మమో, ఒకటి; కనుక నానాసాక్షికిని ఒక బ్రహ్మముతో ఏకత ఘటిల్లదు; వ్యాపకమైన ఒక బ్రహ్మముతో సాక్షికి అభేద మంగీకరించినపుడు సాక్షియును సర్వశరీరవ్యాపకుఁడు ఒక్కఁడే యగును; అపుడు ఆయొకేసాక్షికి సర్వశరీరములయొక్క సుఖదుఃఖభానము గావలసియుండె?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఈఆక్షేపము ఘటిల్లదు; ఏలయన— సాక్షి నానాగా నున్నను, పరిచ్ఛిన్నుఁడుగానున్నను వ్యాపకబ్రహ్మముకన్న భిన్నుఁడు గాఁడు; మఱేమనఁగా— బ్రహ్మరూపుఁడే యగును.

ఎట్లనఁగా—ఘటాకాశము నానాగానున్నను, పరిచ్ఛిన్నముగా నున్నను మహాకాశముకన్న భిన్నము గాదు; మఱేమనఁగా—మహాకాశరూపమే యగును.

[మఱియును పూర్వపక్షియొక్క పూర్వ భాషణమునకు అనువాదము.]

సుఖదుఃఖాదికము అంతఃకరణవృత్తికి విషయము గాదు?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఈ పూర్వపక్షియొక్క వచనము అసంగతము. ఏలయన-సుఖదుఃఖాదికము సాక్షిభాస్యముగా నున్నను, ఆసాక్షి నానాగా నున్నను ఎప్పుడు అంతఃకరణముయొక్క పరిణామము సుఖ దుఃఖాదివిషయరూపమగునో, అపుడు దానితోడనే అంతఃకర ణముయొక్క జ్ఞానరూపపరిణామమైన వృత్తి సుఖదుఃఖాదికమును విషయము చేయునది యగును; ఆవృత్తియం దారూఢుడైన సాక్షి దానికి ప్రకాశకుఁడుగా నుండును. ఈయభిప్రాయమున గ్రంథకారునిచేత సుఖాదికము సాక్షికి విషయమని చెప్పఁ బడినది; అయినను వృత్తిరహితుఁడైన కేవలసాక్షికి విషయము గాదు.

ఈస్థానమం దీరహస్యము గలదు—ఆకాశంబునందు ఘటాకాశమను పేరు, మఱియు జలానయనరూపమైన కార్యము ఏది ప్రతీతమగునో, అది ఘటోపాధిదృష్టివలన ప్రతీతమగును; ఆదృష్టిగాక ఆపేరు, మఱియు ఆకార్యము ప్రతీతము గానేరదు; మఱేమనఁగా— ఆకాశము మాత్రము ప్రతీతమగును; కనుక ఘటాకాశము మహాకాశరూపముగా నున్నది. అట్లు చైతన్య

మందు సాక్షియనునామము [1] మఱియు ధర్మసహితాంతఃకర
ణముయొక్క ప్రకాశరూపమైన కార్యము అంతఃకరణోపాధి
దృష్టివలన ప్రతీతమగును; ఆదృష్టిగాక సాక్షియనునామమును,
ప్రకాశరూపకార్యమును ప్రతీతము గానేరదు; మఱేమనఁగా—
చైతన్యమాత్రము బ్రహ్మమే ప్రతీతమగును; గనుక సాక్షి
బ్రహ్మరూపము. ఈ అభిప్రాయముచేతనే సాక్షి యొక్కఁడని
చెప్పఁబడియున్నది. ఆసాక్షి జీవపదమునకు లక్ష్యము. [ఈసంగతి
ముందు [2] ప్రతిపాదింపఁబడును.]

ఈరీతిగా జీవబ్రహ్మలయేకత గ్రంథముయొక్క విష
యము ఘటిల్లినది.

ప్రయోజనమండనము.

47. 31 గత పూర్వపక్షమునకు సానువాద సమాధానము. కార్యాధ్యాస [3] నిరూపణము.

---

1 తెల్లనికాకితమునందు మసిబూసి తన్మధ్యమునందు శ్వేతాక్షరరచ
నము చేయుదురు; అయక్షరములకును, తెల్లనికాకితమునకును ఎట్లు కథనమాత్ర
భేదముగలదో, వాస్తవభేదములేదో, అట్లు సాక్షికిని, శుద్ధచైతన్యమునకును
భేదము కథనమాత్రము గలదు. ఎట్లు కజ్జలరూపోపాధి దృష్టిలేక అక్షరనామ
మేమియులేదో, వట్టి తెల్లనికాకితమే యున్నదో, అట్లు అంతఃకరణరూప
మయిన ఉపాధిదృష్టిలేక సాక్షీపేరు లేదు; వట్టి శుద్ధచైతన్యమే గలదు.

2 ఈసంగతి నాలుగవతరంగమునందును, ఆఱవతరంగమునందును
వ్రాయఁబడును.

3 అజ్ఞానకృతమైన స్థూలసూక్ష్మప్రపంచముయొక్క భ్రమ మేది
గలదో, అది కార్యాధ్యాస మనఁబడును.

[పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

బంధము సత్యమగుటవలన తన్నివృత్తి జ్ఞానమువలనఁ గానేరదు; మిథ్యావస్తువుయొక్క నివృత్తి జ్ఞానమువలన అగును; ఆత్మయందు మిథ్యాబంధముయొక్క సామగ్రి లేదు; గనుక బంధము సత్యము; తన్నివృత్తి జ్ఞానమువలనఁ గానేరదు ?

(ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఈమాట ఘటిల్లదు. ఏలయన— బంధము మిథ్యయే; దానియొక్క నివృత్తి జ్ఞానమువలననే అగును.

48. 32—33 గతపూర్వపక్షమునకు సాను వాదసమాధానము పూర్వపూర్వసంస్కారమువలన ఉత్తరోత్తరాధ్యాసము.

[పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

ఎట్లు సత్యసర్వజ్ఞానము సంస్కారద్వారమున సర్వాధ్యాసమునకు హేతువగునో, అట్లు సత్యబంధముండినయెడల సత్యబంధముయొక్క జ్ఞాన మగుచుండెను; జ్ఞానముండినయెడల అజ్ఞానమునకు సంస్కారముండవలెను; సిద్ధాంతమందైననో, అనాత్మవస్తువేదియు సత్యము గాదు; గనుక సత్యవస్తుజ్ఞానజన్య సంస్కారమైన ఏఅధ్యాససామగ్రి గలదో, దానియొక్క అభావ మగుటవలన బంధము అధ్యాసరూపము గాదు; బంధము సత్యమే ?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఈశంక ఘటిల్లదు; ఏలయన—అధ్యాసమునందు సంస్కారద్వారమున సత్యవస్తుజ్ఞానము హేతువు గాదు; మఱే

మనఁగా—వస్తుజ్ఞానమాత్రము హేతువుగా నున్నది; ఆవస్తువు సత్యముగానీ, లేక మిథ్యగానీ. సత్యవస్తువయొక్కయొ జ్ఞానము అధ్యాసమునకు హేతువైనపక్షమునందు ఏపురుషుఁడు సత్యమైన చూతవృక్షము చూడలేదో, ఐంద్రజాలికకల్పితమైన మిథ్యాచూతవృక్షము మాత్రము పలుమాఱు జూచి ఐంద్రజాలికునిచేత ఇది చూతవృక్షమని తెలుపఁబడెనో, ఆపురుషునకు నీపవృక్షమును చూచినపుడు చూతవృక్షముయొక్క అధ్యాసమగును; అది గాకుండవలసియుండె; ఏలయన—సత్యమయిన చూతవృక్షజ్ఞానము వానికి లేదు.

మారీతిగానైననో, ఐంద్రజాలికునిచేత మిథ్యాచూత వృక్షముఁ జూచుటచే దానియొక్క జ్ఞానము గలదు; దానిచేత అధ్యాసము ఘటిల్లనచ్చును; కనుక సిద్ధమైనది—సజాతీయవస్తు జ్ఞానజన్యసంస్కారమునూడ అధ్యాసమునకు హేతువగును. ఆ సంస్కారజనకమైన జ్ఞానము, మఱియు దానివిషయము సత్యము గానీ; లేక మిథ్యగానీ.

"సంస్కారద్వారమున జ్ఞానము హేతువు, మఱియు జ్ఞానజన్యసంస్కారము హేతువు" అనునీ వాక్యద్వయమునందు అర్థభేదము లేదు; ఒక్కటే యర్థము. ఏలయన—"సంస్కార ద్వారమున జ్ఞానము హేతువు" అను వాక్యమున కర్థము—జ్ఞానము సంస్కారమునకు హేతువు; ఆ సంస్కారము అధ్యాసమునకు హేతువు. ఈరీతిగా సంస్కారద్వారమున జ్ఞానమునకు హేతుత్వము చెప్పుటవలనను జ్ఞానజన్యసంస్కారమునకు అధ్యాసమునందు హేతుత సిద్ధమైనది.

మఱియు పూర్వపక్షియో, వస్తుజ్ఞానమునకే అధ్యాసము నందు హేతుత్వము చెప్పెను; అది ఘటిల్లదు. ఏలయన ఇది నియమము—ఏది హేతువగునో, అది కార్యముకన్న అవ్యవహితపూర్వకాలమునందుండవలెను. ఎట్లు ఘటమునకు హేతువు దండము; అది ఘటముకన్న అవ్యవహిత పూర్వకాలమునందున్నదో, అట్లు అధ్యాసమునకు హేతువైన ఏ జ్ఞానము అంగీకరింపఁబడునో, అదియు అధ్యాసముకన్న అవ్యవహితపూర్వకాలమునందు నుండవలెనుగదా! అది ఘటిల్లదు.

ఘటిల్లినయెడ ఏపురుషునకు సర్పజ్ఞానమైనదో, వానికి ఆ జ్ఞానముకన్న నెలవెనుక రజ్జువునందు సర్పాధ్యాసమయినది; అది గాకుండవలసియుండె; ఏలయన—ఏది రజ్జువునందు సర్పాధ్యాసమునకు హేతువైన సర్పజ్ఞానమో, తన్నాశమయినది; ఆజ్ఞానము అవ్యవహితపూర్వకాలమునందు లేదు; పూర్వకాలమునందుండినను అవ్యవహితపూర్వకాలమునందు లేదు; [అంతరరహితమునకు అవ్యవహితమని పేరు; అంతరసహితమునకు వ్యవహితమని పేరు]

సిద్ధాంతి అనుచున్నాఁడు—ఉక్తసిద్ధాంతమును విని పూర్వపక్షి ఒకానొకప్పుడు ఇట్లు చెప్పును—కార్యమునకన్న పూర్వకాలమునందు హేతువుండవలెను; ఆకాలము వ్యవహితము గానీ; అవ్యవహితము గానీ అవ్యవహితపూర్వకాలవర్తియే హేతువని యంగీకరించినపుడు విహితకర్మము స్వర్గప్రాప్తికి హేతువు, మఱియు నిషిద్ధకర్మము నరకప్రాప్తికి హేతువు ఈశాస్త్రవచనము అప్రమాణమగును; ఏలయన—కాయికవాచికమానసికమైన క్రియకు పేరు కర్మము; ఆక్రియయో,

అనుష్ఠానకాలానంతరము నశించును; స్వర్గనరకములో, కాలాంతరమున ప్రాప్తములగును; స్వర్గనరక ప్రాప్తికి అవ్యవహితపూర్వకాలమునందు విహితనిషిద్ధకర్మములు లేవు; ఎట్లు వ్యవహితపూర్వకాలముయొక్క శుభాశుభకర్మములు స్వర్గనరకప్రాప్తికి హేతువులుగా నున్నవో, అట్లు వ్యవహితపూర్వకాలమునందుఁ గలిగిన సర్వజ్ఞానమును రజ్జువునందు సర్పాధ్యాసమునకు హేతువుగా నుండవలెను? [ఉక్తాక్షేపమును, క్రిందవ్రాసిన సమాధానమును రెండును సిద్ధాంతిచేత కల్పితమని ఎఱుఁగవలెను.]

ఉక్తమైన పూర్వపక్షయొక్క వచనము ఘటిల్లదు. ఏలయన—ఎట్లు నష్టజ్ఞానమువలన లేక నష్టకర్మమువలన అధ్యాసము మఱియు స్వర్గనరకములయొక్క ప్రాప్తి అంగీకరింపఁబడినదో, అట్లు మృతకులాలునిచేతను నష్టదండాదులచేతను ఘటోత్పత్తి యంగీకరింపనలసివచ్చును. ఏలయన—ఎట్లు సర్పాధ్యాసమునన్న, స్వర్గనరకప్రాప్తికన్న వ్యవహితపూర్వకాలమునందు సర్వజ్ఞానము, శుభాశుభకర్మములు గలవో, అట్లు ఘటముకన్న వ్యవహితపూర్వకాలమునందు మృతకులాలుఁడును, నష్టదండాదులును గలవు; వీనిచేతను ఘటోత్పత్తి కావలెను; అది గానేరదు దానివలన సిద్ధమయిన దేమనఁగా—వ్యవహితపూర్వకాలమునందు ఏవస్తువును హేతువు గాదు; మఱేమనఁగా—అవ్యవహితపూర్వకాలస్థితవస్తువే హేతువగును.

శుభాశుభకర్మములును కాలాంతరభావియగు స్వర్గనరకప్రాప్తికి హేతువు గావు; మఱేమనఁగా—శుభాశుభకర్మములు తమకన్న అవ్యవహితోత్తరకాలమునందు ధర్మాధర్మములయొక్క ఉత్పత్తి చేయును; ఆధర్మాధర్మములు అంతఃకరణమునందుండును;

వీనివలన కాలాంతరమునందు స్వర్గనరకప్రాప్తి యగును, తదనంతరము ధర్మాధర్మములయొక్క నాశమగును. ఈయభిప్రాయము వలననే శాస్త్రమునందు శుభాశుభకర్మములు అపూర్వద్వారమున ఫలహేతువని చెప్పుదురు; సాక్షాద్ధేతువని చెప్పరు.

[అపూర్వమనఁగా ధర్మాధర్మములు వీనినే యదృష్టమందురు; వీనినే పుణ్యపాపము లందురు. కొందఱు ధర్మాధర్మజనకములైన ఏశుభాశుభక్రియలు గలవో, వానినికూడ ధర్మాధర్మము లందురు. ఎట్లనఁగా—శుభక్రియాకర్తను కొందఱు ధర్మాత్ముఁడందురు. మఱియు అశుభక్రియాకర్తను అధర్మాత్ముఁడు లేక దురాత్ముఁడందురు. ఆ శుభాశుభక్రియలపేరు ధర్మాధర్మములు గావు; ఆక్రియలలో, ధర్మాధర్మములకు జనకముగానున్నవి; ఆ క్రియలుగూడ ధర్మాధర్మము లందురు. ఎట్లనఁగా ఆయుర్వర్ధనమైన ఘృతమునకు వైద్యశాస్త్రమునందు ఆయువందురు]

ఈరీతిగా అన్యవహితపూర్వకాలమునందే హేతువు సిద్ధమైనది.

రజ్జువునందు సర్పాధ్యాసమునకన్న అవ్యవహితపూర్వకాలమునందు సర్పజ్ఞానము లేదు; గనుక ఆసర్పజ్ఞానము రజ్జువునందు సర్పాధ్యాసమునకు హేతువు గాదు; సర్పాధ్యాసమునకు అవ్యవహితపూర్వకాలమునందు సర్పజ్ఞానజన్యసంస్కారమాత్రమున్నది; కావున ఆసర్పజ్ఞానజన్యసంస్కారమే సర్పాధ్యాసమునకు హేతువుగా నున్నది. అట్లు శుక్తియందును రజతాధ్యాసమునకు హేతువు రజతజ్ఞానజన్యసంస్కారముగానే యున్నది ఈరీతిగా సకలస్థానంబులందును వస్తుజ్ఞానజన్యసంస్కా-

రమే అధ్యాసమునకు హేతువుగాను, వస్తుజ్ఞానము సంస్కార మునకు హేతువుగా నున్నది. ఎట్లు శుభాశుభకర్మజన్యధర్మా ధర్మములు అంతఃకరణమునందుఁ గలవో, అట్లు వస్తుజ్ఞానజన్య సంస్కారమును అంతఃకరణమునందుఁ గలదు. ఏపురుషునకు పూర్వము సర్పజ్ఞానము గాలేదో, ఇతరవస్తుజ్ఞాన జన్యసంస్కార ము మాత్రము గలదో, వానికి రజ్జువునందు సర్పాధ్యాసము గానేరదు.

ఏవస్తువుయొక్క అధ్యాసమయినదో, తత్సజాతీయవస్తు జ్ఞానజన్యసంస్కారము అధ్యాసమునకు హేతువుగా నుండును; విజాతీయవస్తుజ్ఞానజన్యసంస్కారము హేతువు గాదు. సర్పము నకు సజాతీయము సర్పము; వేఱు గాదు; కావున ఎవ్వానికి పూర్వము సర్పజ్ఞానము లేదో, కాని అన్యవస్తుజ్ఞానము మా త్రము గలదో, వానికి సజాతీయవస్తుజ్ఞానజన్యసంస్కారము లేనందున రజ్జువునందు సర్పాధ్యాసము గానేరదు. [సూక్ష్మావస్థకు సంస్కారమనిపేరు] ఈరీతిగా అధ్యాసముకన్న మొదలు సజా తీయవస్తుజ్ఞానజన్యసంస్కారము మాత్రము ఉండవలెను; ఆ వస్తువు సత్యముగానీ; మిథ్యగానీ.

ఆసంస్కారమైననో, బంధాధ్యాసమునందు ఘటిల్లినది. ఏలయన—ఏది అహంకారము మొదలుగొని అనాత్మవస్తువు మఱియు తద్జ్ఞానము గలదో, దానినె బంధమందురు. ఆ యనాత్మవస్తువు రజ్జుసర్పన్యాయమున ఎప్పుడు ప్రతీతమగునో, అప్పుడే యున్నది; ఎప్పుడు ప్రతీతము గాదో, అప్పుడు లేదు; ఇది మా వేదసమ్మతమయిన సిద్ధాంతము. ఈకారణముననె ఎచ్చట ఏ పదార్థమునకును ప్రతీతి గాదో, అట్టి సుషుప్తియందు

సర్వప్రపంచాభావమే ప్రతిపాదింపఁబడినది. ఈమతమునకు శాస్త్రమునందు [1] దృష్టిసృష్టివాదమందురు [ఈయర్థమును[2] ముందు ప్రతిపాదించుచున్నాము]

ఈరీతిగా అనంతమైన అహంకారాదికమును, తద్జ్ఞానమును ఒకేకాలంబునందు ఉత్పన్నమైనది; మఱియు ఒకేకాలంబునందు లీనమైనది. ఎప్పుడు అహంకారాదికమయొక్క ప్రతీతియగునో, అప్పుడే దాని ఉత్పత్తి యగును; ప్రతీతియొక్క లయమైనప్పుడు దాని లయమగును; కావున అహంకారాదికవిషయమును, తద్జ్ఞానమును చేర్చి అధ్యాసమందురు. [ఈమాట ముందు ప్రతిపాదించుచున్నాము]

యద్యపి అహంకారము సాక్షిభాస్యము; గనుక తత్ప్రతీతియును సాక్షిరూపముగా నున్నది. దానికి ఉత్పత్తి, లయమను వ్యవహారము ఘటిల్లదనుట వాస్తవమే; తథాపి సాక్షి అహంకారమును వృత్త్యవేక్షవలన ప్రకాశింపఁజేయును; సాక్షాత్తుగాదు; తద్వృత్తికి ఉత్పత్తి, లయమగుటవలన అహంకారాదులకును ఉత్పత్తి, లయము చెప్పఁబడినది. ఈరీతిగా ఉత్తరోత్తరాహంకారాదులయొక్కయు, తద్జ్ఞానమయొక్కయు ఉత్పత్తిహేతువు పూర్వపూర్వమయిన మిథ్యాహంకారాదుల యొక్క జ్ఞానజన్యసంస్కారము ఘటిల్లినది.

---

1 దృష్టి [అవిద్యావృత్తిరూపజ్ఞానము] యొక్క సమసమయమునందు సృష్టి [పదార్థోత్పత్తి] తద్వాదము [కథనము] ఏపక్షమునందు చేయఁబడినదో, ఆపక్షమును శాస్త్రమునందు దృష్టిసృష్టివాదమందురు.

2 ఈఅర్థము ఆఱవతరంగమునందు వ్రాయఁబడును.

[మఱియును పూర్వపక్షియొక్క
పూర్వభాషణమునకు అనువాదము]

ఉత్తరోత్తరాహంకారాదికమయొక్క అధ్యాసమందైననో, పూర్వపూర్వాధ్యాసమయొక్క సంస్కారము హేతువు ఘటిల్లినను అన్నిటికి ప్రథమమందుండిన ఏ అహంకారము, మఱియు తద్ జ్ఞానము గలవో, వానియొక్క హేతువు సంస్కారము ఘటిల్లదు. ఏలయన—ప్రథమాహంకారమునన్న పూర్వము మఱియొక అహంకారముండెనేని అప్పుడు తద్ జ్ఞాన జన్యసంస్కారము ప్రథమాహంకారమునకు హేతువగును; ప్రథమాహంకారమునన్న పూర్వము వేఱొక అహంకార ముండనే లేదు; అట్లె సర్వవస్తువులయొక్క ప్రథమాధ్యాసము నకు హేతువు సంస్కారము ఘటిల్లదు?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఈశంకయు సిద్ధాంతముయొక్క అజ్ఞానమువలన అయి నది; ఏలయన ఇది వేదాంతముయొక్క సిద్ధాంతము—బ్రహ్మము, ఈశ్వరుడు, జీవుడు, అవిద్య, భేదము, మఱియు సంబంధము ఈ యాఱుపదార్థములు స్వరూపముచేత అనాదులుగా నున్నవి.

ఏవస్తువునకు [1] ఉత్పత్తి లేదో, దానిని స్వరూపము చేత అనాది యందురు; అహంకారాదికమునకో, శ్రుతులందు

1 బ్రహ్మేశ్వరాదులు ఆఱుపదార్థములయొక్క యనాదిత్వము—
(1) బ్రహ్మము అవిద్యకు[మూలప్రకృతికి] అధిష్ఠానమగుటవలన దానికి అవిద్యవలన ఉత్పత్తి లేదు. మఱియు ఈశ్వరజీవాదులనాల్గింటి యొక్క సిద్ధియో, బ్రహ్మము లేకకాదు; గనుక ఈనాలుగుపదార్థ ములచేతను బ్రహ్మమయొక్క యుత్పత్తి గానేరదు; కాఁబట్టి బ్రహ్మము అనాది.

ఉత్పత్తి చెప్పఁబడియున్నది; కావున అహంకారాదికము స్వరూపముచే ననాదిగాదని చెప్పఁదగియున్నను ప్రవాహరూపము

---

(2) బ్రహ్మము నిర్వికారమగుటవలన వానిచేత అవిద్యోత్పత్తి సంభవింపదు; ఈశ్వరాదుల నాల్గింటియొక్క సిద్ధియో, అవిద్యాసిద్ధికి అధీనముగా నున్నది; కనుక వీనిచేతను అవిద్యయొక్క యుత్పత్తి సంభవింపదు; కాఁబట్టి అవిద్యయు అనాది.

(3—4) కేవలబ్రహ్మమువలన లేక కేవలమాయవలన లేక ఈరెంటియొక్క భేదమువలన లేక స్వసిద్ధియొక్క యధీనమైనదే భేదముగలదో, [జీవేశ్వరులు తాము పుట్టినతరువాత ఆజీవేశ్వరులందు ఏపరస్పర భేదముగలదో] దానివలన జీవేశ్వరులయొక్క ఉత్పత్తి సంభవింపదు; అవిద్యాన్యైక్యసంబంధమువలన [ఈసంబంధము భేదాభేదములకన్న విలక్షణమగుటవలన దీనిని తాదాత్మ్యసంబంధమందురు. ఈసంబంధముయొక్క విశేషవర్ణనము ముందు చేయఁబడును.] జీవేశ్వరులసిద్ధి సంభవించినది; ఈసంబంధము తానును అనాదియగుటవలన జీవేశ్వరులు అనాదులు.

(5) బ్రహ్మము, మఱియు అవిద్య అనాదియగుటవలన వీనికి తాదాత్మ్యసంబంధమును అనాదిగానున్నది; అందువలన బ్రహ్మావిద్యలచేత సంబంధోత్పత్తియనఁగూడదు; ఈశ్వరాదిత్రయముయొక్క సిద్ధియో, బ్రహ్మవిద్యాసంబంధసిద్ధికి అధీనముగానున్నది; కనుక ఈశ్వరాదిత్రయమువలనను సంబంధముయొక్క యుత్పత్తి సంభవింపదు; కాఁబట్టి సంబంధమును అనాదిగా నున్నది.

వృక్షము స్వయముగ అచలమగుటవలన ఎవ్వనితో సంబంధము చేయుటకు ఎక్కడను పోదు; అయినను పక్షియొక్క క్రియవలన వృక్షపక్షిసంబంధము కలుగుచున్నది. అట్లు బ్రహ్మము స్వయముగా అసంగపదార్థమగుటవలనను

వలన సకలవస్తువులును అనాదులే. అనాదికాలమునుండి ఇది

ఆక్రియమగుటవలనను ఎవ్వనితో సంబంధము చేసుకొంటకు ఆ బ్రహ్మము స్వయముగ ప్రవర్తింపదు; అందువలన ఎవ్వనితో దానియొక్క సంబంధము సంభవింపదు; అటువలన అవిద్యాస్వభావ వమువలన బ్రహ్మవిద్యాసంబంధము చెప్పఁబడియున్నది. ఎట్లు జ్యోతిశ్శాస్త్రమునందు గ్రహమైత్రిప్రకరణములో ఒక గ్రహము ఇంకొక గ్రహముతో మిత్రత్వము ఎఱుఁగుచున్నది; అయినను ఆగ్రహము దీనితో మిత్రత్వము ఎఱుఁగదు. అలాగు అవిద్య తాను బ్రహ్మముతో సంబంధము ఎఱుఁగుచున్నది; గాని బ్రహ్మము అవిద్యతో సంబంధము ఎఱుఁగదు. ఈప్రకారముగ ఉపదేశ చండాంశులైన వేదాంతశాస్త్రకారులచేత బ్రహ్మవిద్యలయొక్క సంబంధము కల్పితముగ చెప్పఁబడియున్నది. ఉక్తసంబంధము చేత అసంగమైన బ్రహ్మమయొక్క అసంగత్వమునకు లేశ మాత్రముకూడ హానిలేదు. ఈవిధముగా చెప్పఁబడిన బ్రహ్మ విద్యాసంబంధ సంగతియొక్క స్మరణము జిజ్ఞాసువులు తమ మనస్సునందు సర్వకాలముగ నుంచవలయును.

(6) భేదమయొక్క విచారము ఇట్లున్నది—బ్రహ్మవిద్యాదులగు అయిదువస్తువులకు ఎట్లు అన్యవస్తువుల చేత ఉత్పత్తి ఘటిల్లదో, అట్లు తమలో తమచేతను ఉత్పత్తి ఘటిల్లదు; తమవలన తామే ఉత్పన్న మనినపుడు ఆత్మాశ్రయదోష మగును; కనుక తమవలన తమకే యుత్పత్తి యనఁగూడదు. ఎందువలన నివి ఆయిదింటికి ఉత్పత్తి లేదో, అందువలన వానియందుండిన పరస్పరభేదమయొక్కయు ఉత్పత్తి ఘటిల్లదు; అందువలన ఆఱవదియయిన భేదమును అనాదిగా నున్నది.

ఈరీతిగా నీయాఱుపదార్థములయొక్క యుత్పత్తి లేదు; అందువలన నివి ఆఱును స్వరూపముచేతనే అనాదిగా నున్నవి. వీనిలో ఒక బ్రహ్మము త్రికాలాబాధ్యమగుటవలన అనాదిఅనంతముగాను, అవిద్యాదికములగు అయిదు జ్ఞానముచేత బాధితములగుచున్నవి. కనుక అవి అనాదిసాంతములుగానున్నవి.

వఱకు ఘటము లేదను ప్రసంగము ఎప్పుడును గలుగలేదు; కాఁబట్టి ఘటముయొక్క ప్రవాహము అనాదిగా నున్నది. ఈరీతిగానే సకలవస్తువుల ప్రవాహము అనాదిగానున్నది. ప్రలయకాలమందును సుషుప్తివలెనె సర్వవస్తువులుసంస్కారరూపములై మాయయందుండును; ఈప్రకారముగా ప్రపంచముయొక్క ప్రవాహము అనాది యగుటవలన ప్రపంచమును అనాది[1] యందురు.

ఉక్తప్రకారముగా ఎవ్వనికి సిద్ధాంతజ్ఞానము లేదో, వానికే "ప్రథమాధ్యాసమునకు హేతువు సంస్కారము ఘటిల్లదు." అనునీ ఆక్షేపము జనించుచున్నది; సిద్ధాంతమందయిననో, అహంకారాదికవస్తువులయొక్క అధ్యాసము సర్వముకన్న ప్రథమమని చెప్పఁబడలేదు; మతేమనఁగా—దానికన్న పూర్వపూర్వాధ్యాసమునలన సంపూర్ణమయిన ఉత్తరోత్తరాధ్యాసము ఘటిల్లుచున్నదని చెప్పఁబడియున్నది.

ఈరీతిగా పూర్వపూర్వసజాతీయవస్తుజ్ఞానజన్యసంస్కారమువలన అహంకారాదికబంధముయొక్క అధ్యాసము ఘటిల్లినది.

---

1 ప్రపంచము అనాది; కాఁబట్టి బహుకాలస్థాయి అగుటవలన సత్యమగునా? ఈశంకకు సమాధానము—రజ్జువునందు సర్పభ్రాంతిగలుగును; సాక్షియందు స్వప్నమగును; ఆది గడియ, జాము, నాలుగుజాముల పర్యంతము ఉండినను దానిలో ఏపదార్థములు ప్రతీతమగునో, అవి పూర్వసిద్ధముగా అనాదిసిద్ధముగా ప్రతీతమగును; అట్లయినను రజ్జువుయొక్క మఱియు జాగ్రత్తయొక్క జ్ఞానమైన వానికి త్రికాలాభావనిశ్చయరూపమైన బాధయగును; అందువలన అవి మిథ్యగా నున్నవి. అట్లు ప్రపంచమును ఆరోపదశయందు అనాదిసిద్ధముగాఁ దోఁచుచున్నది; అయినను అధిష్ఠానజ్ఞానమైనవానికి త్రికాలాభావనిశ్చయరూపమైన బాధయగును; కాఁబట్టి ప్రపంచము మిథ్య. దానిని ప్రవాహరూపముగా అనాదియని, సాంతమని యందురు.

49. 34. గత పూర్వపక్షమునకు సానువాద సమాధానము. అధ్యాసముకొఱకు దోషత్రయానావశ్యకత.

[పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము]

త్రివిధదోషములు [ప్రమాతృదోషము, ప్రమాణ దోషము, ప్రమేయదోషము] అధ్యాసమునకు హేతువులుగా నున్నవి; బంధాధ్యాసమందో, ఏదోషమును ఘటిల్లదు; గనుక బంధము అధ్యాసరూపము గాదు; మఱేమనఁగా—సత్యము?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఆశంక ఘటిల్లదు; ఏలయన—దోషము లేక అధ్యాసము గానేరదను పక్షమందు అధ్యాసమునకు హేతువు దోషము సిద్ధించుచుండెను; వినీత, తురి, తంతు, వేమ ఇవి పటమునకు హేతువులు; వీనిలో ఏదైనను ఒకటిగూడదేని పటము గానేరదు; అట్లు ప్రమాత్రాదిదోషము అధ్యాసమునకు హేతువు గాదు. ఏలాగున ననఁగా—

[ప్రమేయదోషము లేకయే అధ్యాససిద్ధి.]

సాదృశ్యదోషము లేకయే ఆత్మయందు జాతియొక్క అధ్యాసము గలదు. బ్రాహ్మణత్వము మొదలుకొని ఏజాతులు గలవో, అవి స్థూలశరీరముయొక్క ధర్మము గాని ఆత్మయొక్క లేక సూక్ష్మశరీరముయొక్క ధర్మము గాదు. ఏలయన—అన్య శరీరప్రాప్తియైనప్పుడు ఆత్మయు, సూక్ష్మశరీరమును పూర్వమైన స్థూలశరీరమందున్న వే యుత్తరమయిన స్థూలశరీరమందు ఉండును; మఱియు జాతిమాత్రము అన్యమగును. ఈనియమము లేదు—"పూర్వమయిన స్థూలశరీరస్థితజాతియే ఉత్తరమయిన

స్థూలశరీరమం దుండును" ఆ జాతి ఆత్మయొక్క లేక సూక్ష్మశరీరమునొక్క ధర్మమగుచుండెనేని ఉత్తరశరీరమందు అన్యజాతిగాఁగూడదుగదా! అట్లగుటవలన జాతి ఆత్మయొక్క లేక సూక్ష్మశరీరమునొక్క ధర్మమని సిద్ధింపదు; మఱేమనఁగా— స్థూలశరీరధర్మమనియే సిద్ధించినది.

నేను ద్విజాతిని. ఈరీతిగా బ్రాహ్మణత్వము, క్షత్రియత్వము, వైశ్యత్వములను ఈ మూఁడుజాతులయొక్క జ్ఞానము ఆత్మయందు కలుగుచున్నది; ఇదే ఆత్మయందు జాతియొక్క అధ్యాసముగా నున్నది ఆత్మతోడనో, జాతికి సాదృశ్యము లేదు. చూడుము—

ఆత్మ వ్యాపకుఁడు, జాతి పరిచ్ఛిన్నము. ఆత్మ ప్రత్యక్కు, జాతి పరాక్కు. ఆత్మ విషయి, జాతి విషయము. ఈరీతిగా ఆత్మయందు సర్వథా విరోధియయిన జాతియొక్క అధ్యాసము గలుగుచున్నది.

ఎట్లు ఆత్మయందు సాదృశ్యము లేకయు జాతియొక్క అధ్యాసమగునో, అట్లు ఆత్మయందు సాదృశ్యము లేకయే అహంకారాదికబంధమునొక్క అధ్యాసము ఘటిల్లుచున్నది.

ఇంతేగాదు— శంఖంబునందు [1] పీతతయొక్క, ఖండ

---

1 న్యాయమతమునందు నిత్యము, ఏకము, మఱియు అనేకధర్ములందు [వ్యక్తులందు] అనుగతమగు ధర్మమును జాతి యందురు; దానికిని, ఆత్మకును సాదృశ్యరూపమైన ప్రమేయదోషము ఘటిల్లుచున్నది; దానిచే ఆత్మయందు జాతియొక్క అధ్యాసమగుచున్నది. ఈరీతిగా ప్రమేయదోషము అధ్యాసమునకు హేతువుగా నున్నది. ఈశంకను మనస్సునందుంచుకొని శంఖమునందు పీతతాధ్యాసమను వేఱుదృష్టాంతము ఇయ్యఁబడినది.

శర్కరయందు [1] చేదుయొక్క అధ్యాసముగూడ సాదృశ్య దోషము లేకయు కలుగుచున్నది.

---

1 శంఖమునందు పీతతయొక్క అధ్యాసము లేదు; మఱేమనఁగా—కామలరోగయుక్తమైన నేత్రమునందుండు పీతవర్ణము శంఖమునందు సంక్రమించుచున్నది; కనుక శంఖము పసుపువర్ణముగలది యగును?

సమాధానము—ఘటమునకు పూయఁబడిన సువర్ణము స్వర్ణకారునకు, మఱియు అన్యపురుషునకు అగపడుచున్నది; శంఖముయొక్క పీతవర్ణమైనచో, తనకే అగపడుచున్నది; గాని ఇతరునకుఁ గనఁబడదు; అందువలన ఆవర్ణము నేత్రమునందుండి వెడలి శంఖమునందు సంక్రమింపలేదు; మఱేమనఁగా—కేవలభ్రమరూపమే.

ఆకాశమునందు ఎగురుచున్న పక్షి యెవని నేత్రసమీపమున పోయినదో, వానికి దూరదేశమువఱకు నగపడుచున్నది; అన్యునకుఁ గనఁబడదు. అట్లు ఈపీతవర్ణమును ఎవ్వని కంటినుండి బయలువెడలి శంఖమువఱకు పోయినదో, వానికే అగపడును; గాని ఇతరునకుఁ గనఁబడదు; అందువలన నాపీతవర్ణము సత్యముగా నున్నది?

సమాధానము—ఆకాశమునందు ఎగురుచున్న పక్షి యెవ్వని దృష్టిసమీపమున పోయినదో, ఆపురుషుఁడు అంగుళీనిర్దేశముచేత చూపించునేని అన్యపురుషునకు అగపడును. అట్లు శంఖముయొక్క పీతవర్ణము అంగుళీనిర్దేశమువలనను అన్యునకు అగపడదు; అందువలన నది సత్యము గాదు; మఱేమనఁగా—భ్రమరూపమే.

ఈరీతిగా శంఖమునందు పీతతాధ్యాసము సాదృశ్యదోషము లేకయు అయినది. ఆట్లయినను ఈదృష్టాంతము ఉక్తశంకాసమాధానరూపమైన వివాదమువలన సిద్ధించుచున్నది; ప్రత్యక్షసిద్ధవస్తువునందు వివాదము లేదు. ఈశంక మనస్సునందుంచుకొని ఖండశర్కరయందు కటుతాధ్యాసము అను మూఁడవ దృష్టాంతము చెప్పఁబడుచున్నది.

ఈప్రకారముగాఁ జూచినయెడల దోషము [ప్రమేయ దోషము] అధ్యాసమునకు హేతువుగాదు.

[ప్రమాతృప్రమాణములదోషము లేకయే అధ్యాససిద్ధి.]

ప్రమాతృదోషమును అధ్యాసహేతువు గాదు. ఏల యన— లోభరహితుఁడై వైరాగ్యవంతుఁడైన పురుషునకును శుక్తియందు రజతాధ్యాసము కలుగుచున్నది.

ప్రమాణదోషమును అధ్యాసహేతువు గాదు. ఏల యన— సకలపురుషులకు రూపరహితమయిన ఏయాకాశము గలదో, అది నీలరూపముగా, కటాహాకారముగా, పటకుటీరాకారముగా ప్రతీతమగుచున్నది.

ఆకాశమునందు నీలాదికమయియొక్క ఏ అధ్యాసము గలదో, దానియందు ఒక ప్రమాణదోషాభావము మాత్రము [1] గలదని గాదు; మఱేమనఁగా— సకల దోషములయొక్క అభావము గలదు. [సాదృశ్యమును లేదు; ప్రమాతృదోషమును లేదు] ఎట్లు సర్వదోషాభావముండినను ఆకాశమునందు నీలాదికమయియొక్క అధ్యాసమయినదో, అట్లు ఆత్మయందును బంధాధ్యాసము దోషము లేకయు ఘటిల్లఁగలదు.

---

1 ఆకాశమునందు ఏ నీలాద్యధ్యాసము గలదో, దానియందు సర్వపురుషలనేత్రమునందు తిమిరాదిదోషాభావమువలన ప్రమాణదోషమయొక్క అభావమున్నది; నీలాదికమునకును, ఆకాశమునకును సాదృశ్యమును లేదు; కనుక ప్రమేయదోషమయొక్కయు అభావమున్నది. ఆకాశమయొక్క నీలవర్ణమునందును, ఆకాశమువంటి కటాహమునందును, ఆకాశమువంటి కుటీరమునందును లోభము ఎవ్వనికి లేదు; కాఁబట్టి ప్రమాతృదోషమయొక్కయు అభావము గలదు.

ఈరీతిగా [1] దోషము అధ్యాసమునకు హేతువుగాదు; గనుక బంధాధ్యాసమునందు దోషాపేక్ష లేదు.

---

1 దోషము అధ్యాసమునకు హేతువు కాదనుటయందు అభిప్రాయమేమనఁగా—సర్వదోషములుండినచే అధ్యాసమగునను నియమము లేదు; మఱేమనఁగా—ఒకానొక దోషము విద్యమానముండినను అధ్యాసమగును.

యద్యపి పైఁజెప్పిన ఆకాశమునందు నీలతాదికముయొక్క అధ్యాసమునందు సర్వదోషములయొక్క అభావము ప్రతిపాదింపఁబడినది; దానివలన ఏదోషమును అధ్యాసమునకు హేతువు గాదని కనఁబడుచున్నది; తథాపి ఎచ్చట ఏదోషమును లేదో, ఆచ్చట అవిద్యారూపమైన ఒక్కదోషముండనే యున్నది; సర్వథా దోషాభావమగునేని అధ్యాసమే గానేరదు.

ఈయభిప్రాయమునసె పూజ్యచరణ శ్రీమధుసూదనస్వాములవారు అద్వైతబ్రహ్మసిద్ధి యనుగ్రంథమునందు దోషజన్యత భ్రమయొక్క లక్షణ మని అనేకయుక్తిప్రయుక్తులచే చెప్పియున్నారు.

ఇచ్చట సర్వదోషాభావమువలన అధ్యాససిద్ధినిరూపణము ఏది చేయఁబడినదో, అది ప్రౌఢివాదమని ఎఱుఁగవలెను. [ప్రౌఢియనఁగా ఆత్మోత్కృష్టత, దానివలననే వాదము అనఁగా కథనము; అది ప్రౌఢివాదశబ్దమునకు అర్థము.]

దీనిలో ఒకానొకఁడు ద్వైతవాది వ్యతిరేకానుమానప్రమాణము ద్వారమున ఈశంకఁ గలిగించుచున్నాఁడు—

వివాదవిషయమైన జగత్తు మిథ్యగాదు. అధిష్ఠానముతో సమానసత్తగలదోషముచేత అజన్యమగుటవలన. ఏది అధిష్ఠానముతో సమానసత్తగల దోషముచేత అజన్యమో, అది మిథ్యగాదు. ఏది అధిష్ఠానముతో సమానసత్తగలదోషముచేత అజన్యము గాదో, మఱేమనఁగా—జన్యమో, అది మిథ్యగాదనుట ఘటిల్లదు; మఱేమనఁగా—అది మిథ్యయె. ఎట్లనఁగా—రజ్జుసర్పాదిక

ములు. ఈవ్యతిరేకానుమానముచేత చూచినట్టయిన జగత్తుయొక్క అధ్యాసము సంభవింపదు. జగత్తు సత్యమనియే సిద్ధమగుచున్నది?

ఈద్వైతవాదిశంక ఘటిల్లదు. ఏలయన—వ్యావహారికరజ్జ్వాదికము కల్పితసర్పాదికమునకు అధిష్ఠానమగుచున్నయెడల మీదృష్టాంతముచేత ఉక్తానుమానముయొక్క సిద్ధియగును; విచారముచే చూచినయెడల సర్పాదికమునకు అధిష్ఠానము రజ్జ్వాదికము గాదు; మఱేమనఁగా—రజ్జ్వాదికోపహితచైతన్యము, లేక వృత్త్యుపహితచైతన్యముగా నున్నది. [ఈసంగతి వాల్గపతరంగమునందు చెప్పఁబడును.] ఆచైతన్యమునకు పరమార్థసత్త యగుటవలన తత్సామానసత్తగల దోషముయొక్క అభావము దృష్టాంతమునందున్నది; మీదృష్టాంతముసరికాదు. లేక ముఖ్యసిద్ధాంతము [దృష్టిసృష్టివాదము] నందయిననో, సర్వకార్యములకు ప్రాతిభాసికసత్తయగుటవలన దృష్టాంతమైన, రజ్జుసర్పాదికము, మఱియుం దార్ష్టాంతికమైన జగత్తు వీనికి పరస్పరవిలక్షణతాభావమగుటవలన ఒక్కటే చైతన్యము రజ్జుసర్పాదికమునకును, ఘటాదికమునకును అధిష్ఠానముగా నున్నది. ఈరీతిగా ముఖ్యసిద్ధాంతదృష్టిచే చూచినయెడల అధిష్ఠానమునకు సమానసత్తగలదోషముయొక్క ఆభావమే కనఁబడుచున్నది; అందువలన సర్పాధ్యాసమునకును, అధిష్ఠానముకన్న విషమసత్తదోషముచేత జన్యతయున్నదే యున్నది.

మఱియుం ఎట్లు దృష్టాంతమైన రజ్జుసర్పాదికము అధిష్ఠానముకన్న విషమసత్తగల దోషముచేత జన్యమో, అట్లు దార్ష్టాంతికమైన జగత్తుకూడ తన అధిష్ఠానముకన్న విషమసత్తగలదోషముచే జన్యముగా నున్నది. నీచెప్పిన హేతుదృష్టాంతమాత్రము సరికాదు.

ఈరీతిగా హేతుదృష్టాంతములయొక్క అభావమువలన ఉక్తవ్యతిరేకానుమానముయొక్క సిద్ధియే ఘటిల్లదు; కాఁబట్టి ప్రపంచము సత్యముఁ గాదు; మఱేమనఁగా—మిథ్యగానే యున్నది.

ఈగ్రంథమునందును ఇంకవేదాంతగ్రంథములందును "అధ్యాసమునకు అనేకదోషములయొక్క ఆపేక్ష లేదు; ఒకానొకదోషముచాలు." అను నీ ప్రకారముగ అనేకయుక్తులచే అనేకమాఱులు చెప్పఁబడియున్నది; అయినను జగత్సత్యత్వాగ్రహులైన భేదవాదిజనులకు జగత్తు సత్యమసి కనఁబడుచున్నది; గాని ఆయుక్తులు మిథ్యలని కనఁబడుచున్నది. ఉచితమే. జగత్సత్యత్వము ప్రతిపాదించుట వారియొక్క ప్రతిజ్ఞయే యున్నది; ఆప్రతిజ్ఞాసిద్ధికొఱకు వటతరువుయొక్క తోలు నింబతరువునకు, నింబతరువుయొక్క తోలు వట తరువునకు అంటించుట వారికి ఆవశ్యకముగానే యున్నది; తదనుసారముగ వారు అధ్యాసస్థానమునందు ప్రమాత్రాద్యనేకదోషములు అడుగుచున్నారు. దానియందు ఆశ్చర్యములేదు. అయినను కొందఱు అద్వైతవాది అనువారుఁ గూడ ఎక్కువదోషములు కోరుచున్నారు; వారందఱియొక్క సమాధానార్థము సంక్షేపశారీరకాచార్యులమొదలగు సర్వజ్ఞజనులచే అనేకదోషములను చెప్పఁబడియున్నవి. ఆదోషములు—

(1) అంతఃకరణదేశగతమైన అజ్ఞానముయొక్క విక్షేపశక్తియందు ఉండునట్టి శుభాశుభకర్మముయొక్క సంస్కారరూపమైన యదృష్టమే ప్రమాణదోషము.

(2) చైతన్యమునందు అన్యప్రమాతయొక్క ఆభాసమువలన తనస్వరూపమె ప్రమాతగా నున్నది; దానియందుండు అవిద్యయే ప్రమాతృదోషము.

(3) చైతన్యమునందు నిరపేక్షవ్యాపకత గలదు; ప్రపంచమునందు సాపేక్షవ్యాపకత యున్నది. చైతన్యమునందు పారమార్థిక వస్తుత గలదు; ప్రపంచమునందు అనిర్వచనీయవస్తుత యున్నది. ఇట్లు వ్యాపకతావస్తుతాలక్షణమువలన చైతన్యమునందు ప్రపంచముయొక్క సాదృశ్యము గలదు; అది ప్రమేయదోషము.

ఈరీతిగా సంక్షేపశారీరకాది గ్రంథములందు అధ్యాసమునకు కారణరూపమైన దోషములు ప్రతిపాదితములైనవి.

50. 35 గత పూర్వపక్షమునకు సానువాద సమాధానము. కార్యాధ్యాస [1] నిరూపణము.

[పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

విశేషరూపముచేత అజ్ఞాతవస్తువునందు అధ్యాసమగును; ఆత్మయో, స్వయంప్రకాశుఁడు; వానియందు ప్రకాశమునందు తమస్సువలె అజ్ఞానము ఘటిల్లదు. ఎట్లు అత్యంతప్రకాశస్థిత మయిన రజ్జువునందు సర్పాధ్యాసము గానేరదో, అట్లు స్వయం ప్రకాశుఁడైన ఆత్మయందు బంధాధ్యాసము సంభవింపదు.

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఆశంకయు ఘటిల్లదు. ఏలయన—ఆత్మ ప్రకాశరూపుఁడైనను ఆత్మయొక్క స్వరూపప్రకాశము అజ్ఞానమునకు విరోధిగాదు; అది విరోధి యగునేని సుషుప్తియందు ప్రకాశరూపుఁడైన ఆత్మయందు అజ్ఞానము గాకుండవలెను

---

1 ప్రపంచమునకు కారణమైన ఏ అధిష్ఠాన విశేషరూపాజ్ఞానము గలదో, దాని యధ్యాసమునే కారణాధ్యాసమందురు. యద్యపి ప్రపంచాధ్యాసమునకు కారణము అజ్ఞానము; అజ్ఞానమునకు కారణము వేఱేలేదు; గనుక అజ్ఞానాధ్యాసము ఘటిల్లదు; తథాపి దీపన్యాయమున, మఱియుం సాంఖ్యాభిమతమైన స్వప్రకాశాత్మన్యాయమున, మఱియుఁ నైయాయికాభిమతమైన భేదన్యాయమున ఆ యజ్ఞానము స్వపరనిర్వాహకముగానున్నది; కాఁబట్టి తదధ్యాసము ఘటిల్లినది. తదధ్యాసమునందు అన్యకారణాపేక్ష లేదు.

గాఢనిద్రనుండి జాగ్రత్తనొందిన పురుషునకు ఇట్లు జ్ఞాన మైనది—"నేనుసుఖముగా నిదురించియుంటిని; ఏమియునెఱుఁగ నైతిని" ఈజ్ఞానమునకు విషయము సుఖము, మఱియు అజ్ఞా నము; సుషుప్త్యనంతరము ఆసుఖముయొక్కయు, అజ్ఞానము యొక్కయు జ్ఞానము ఏది గలదో, అది ప్రత్యక్షరూపము గాదు. ఏలయన—ఏజ్ఞానమునకు విషయము సమ్ముఖమైనదో, దానిని ప్రత్యక్షజ్ఞానమనఁబడును; జాగ్రదవస్థయందో, ఉక్త జ్ఞానముయొక్క విషయమైన సుఖమును, అజ్ఞానమును సమ్ముఖ ముగా నుండవు; కాఁబట్టి జాగ్రత్తునందు తద్జ్ఞానము ప్రత్యక్ష రూపము గాదు; మఱేమనఁగా—అది స్మృతిరూపముగా నున్నది. స్మృతియో, అజ్ఞాతవస్తువునకు కలుగదు; అది జ్ఞాతవస్తు వునకే కలుగును. ఈరీతిగాఁ జూచినయెడల సుషుప్తినుండి లేచిన పురుషుఁడు జాగ్రదవస్థయందు ఏసుఖాజ్ఞానములయొక్క సంగతి చెప్పుచున్నాఁడో, ఆసుఖాజ్ఞానములయొక్క ప్రత్యక్షానుభవము వాఁడు పూర్వము సుషుప్తియందు చేయుచున్నాఁడు; అని సిద్ధ మగుచున్నది.

మఱియు సుషుప్తియందు వానికి సుఖాజ్ఞానములయొక్క ఏయనుభవమయినదో, ఆ యనుభవము ఇంద్రియముచేతను సంభవింపదు; అంతఃకరణముచేతను సంభవింపదు. ఎందుకనఁగా—సుషుప్తియందు ఇంద్రియములయొక్కయు, అంతఃకరణము యొక్కయు అభావము శ్రుతిప్రసిద్ధముగ నున్నది. "సుషుప్తి కాలే సకలే విలీనే తమోభిభూతస్సుఖరూపమేతి." కైవల్యోపని షత్తు. ఇపుడు చూడుము—ఆపురుషునకు సుషుప్తియందు ప్రత్య

మొనుభవరూపజ్ఞానము ఏది కలిగినదో, అజ్ఞానము ఎక్కడనుంచి రావలెను? ఆ జ్ఞానము ఆత్మస్వరూపమనియే ఎఱుఁగవలయును.

ఈరీతిగా సుషుప్తియందు ఆత్మ ప్రకాశరూపుఁడుగా నున్నాఁడు; ఆప్రకాశరూపుఁడైన ఆత్మవలన స్వరూపసుఖము యొక్కయు, అజ్ఞానముయొక్కయు ప్రతీతి అయినది; ఆత్మ యొక్క స్వరూపప్రకాశము అజ్ఞానమునకు విరోధియగునెడల సుషుప్తియందు అజ్ఞానముయొక్క ప్రతీతి గాకుండవలయును; ప్రతీతియో, కలుగుచున్నది; దానివలన సిద్ధమైన దేమనఁగా—ఆత్మస్వయంప్రకాశరూపుఁడుగా నుండినను వాని స్వరూపప్రకాశము[1] అజ్ఞానమునకు విరోధిగాదు; వ్యత్యస్తముగా అజ్ఞానమునకు సాధకముగా నున్నది. [ఆత్మ సాధకముండుటవలననే సత్తాహీనమైనట్టి ఏ అజ్ఞానమో; దానికి అజ్ఞానమున్నది; అని ప్రయోగమగుచున్నది.]

ఈయభిప్రాయమువలననే వేదాంతశాస్త్రంబునందుఁ జెప్పఁబడియున్నది—సామాన్యచైతన్యము అజ్ఞానమునకు విరోధిగాదు; విశేషచైతన్యమే విరోధిగా నున్నది. [వ్యాపకమైన

---

1 అంధకారము ఆకాశాదికమగు పాలుగుభూతములయొక్క గుణములయిన శబ్దస్పర్శరసగంధములయొక్క ఆవరణము చేయదు; మఱేమనఁగా—తేజోగుణమైన రూపమునకే ఆవరణము చేయుచున్నది. దానివలన సిద్ధమయినది—అంధకారము సామాన్యతేజస్సుయొక్క ఆశ్రితమై యుండగా దానినే విషయము చేయుచున్నది. అసామాన్య తేజము అంధకారమునకు విరోధిగాదు. అట్లు అజ్ఞానమును సామాన్యప్రకాశరూపమైన సామాన్యచైతన్యమున కాశ్రితమై యుండఁగా దానినే విషయము చేయుచున్నది; అసామాన్యచైతన్యము అజ్ఞానమునకు విరోధిగాదు.

చైతన్యమునే సామాన్యచైతన్యమందురు; వృత్తియందుండు చైతన్యమునే విశేషచైతన్యమందురు.] కాష్ఠమునందుండు సామాన్యాగ్ని అంధకారమునకు విరోధిగాదు; మంథనమువలన ప్రకటితమైన అగ్ని వర్తియందు స్థితమై అంధకారమునకు విరోధియగును. అట్లు వ్యాపకమైన సామాన్యచైతన్యము అజ్ఞానమునకు విరోధి కాదు; అయితే వేదాంతవిచారమువలన వీయంతఃకరణవృత్తి బ్రహ్మాకారమగునో, దానియందుండిన విశేషచైతన్యము [1] విరోధిగా నున్నది.

వృత్తిసహితచైతన్యము అజ్ఞానమునకు విరోధి అని ప్రథమపక్షము, చైతన్యసహితవృత్తి విరోధి అని ద్వితీయపక్షము; వీనిలో ప్రథమపక్షమునందు అజ్ఞాననాశమునకు హేతువు చైతన్యము, మఱియు వృత్తి సాహాయ్యము; మఱియు ద్వితీయపక్షమునందు వృత్తిహేతువు, చైతన్యము సాహాయ్యముగా నున్నది ఈరెండుపక్షములును అవచ్ఛేదవాదియొక్క మార్గము ఆభాసవాదమందైననో, సామాన్యచైతన్యన్యాయమున విశేషచైతన్యమును అజ్ఞానమునకు విరోధి గాదు; మఱేమనఁగా—వృత్తిసహితాభాసము, లేక ఆభాససహితవృత్తి అజ్ఞానమునకు విరోధిగా నున్నది.

ఈరీతిగా స్వయంప్రకాశరూపమగు సామాన్యచైతన్యము అజ్ఞానమునకు విరోధి గాదు. కాఁబట్టి చైతన్యమున

1 అవచ్ఛేదవాదమునందు వృత్తిసహితచైతన్యమును లేక చైతన్యసహితవృత్తిని విశేషచైతన్యమందురు. అది అజ్ఞానమునకు విరోధిగా నున్నది. ఈరెండుపక్షములందును వృత్తికే ఆవరణభంగముయొక్క హేతుతయగుట వలన ఉత్తరపక్షము శ్రేష్ఠము.

కాశ్రితమైన [1] ఏ అజ్ఞానముగలదో, ఆయజ్ఞానముచేత ఆవృతుఁడైన ఆత్మయందు బంధాధ్యాసము ఘటిల్లినది.

[మఱియు పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము]

సామాన్యరూపముచేత జ్ఞాతమై విశేషరూపముచేత అజ్ఞాతమైన వస్తువునందు అధ్యాసమగును; ఆత్మయందైనచో, సామాన్యవిశేషభావములు లేవు; అందువలన ఆ నిర్విశేషుఁడైన ఆత్మ జ్ఞాతుఁడగుట, మఱియు అజ్ఞాతుఁడగుట ఘటిల్లదు; కనుక వానియందు అధ్యాసము సంభవింపదు?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఆమాట ఘటిల్లదు. ఏలయన— "ఆత్మయున్నాఁడు" అనునీ ప్రతీతి సర్వులకుఁ గలదు. [ఆత్మయనుట తనస్వరూపమునకు పేరు.] "నేను లేను" అనునీప్రతీతి ఎవ్వరికినిలేదు. ఈరీతిగా సర్వులకు సద్రూపముచేత ఆత్మ జ్ఞాతుఁడుగా నున్నాఁడు. "చైతన్యానందవ్యాపకనిత్యశుద్ధనిత్యముక్తరూపుఁడైన ఆత్మయున్న వాఁడు" అనునీప్రతీతి సర్వులకులేదు. కావున చైతన్యా

---

1 సూర్యునందు అంధకారన్యాయమున స్వప్రకాశాత్మయందు అజ్ఞానము సంభవింపదు; అను పూర్వపక్షము ఘటిల్లదు. ఏలయన—సూర్యాదికజ్యోతులు మహాతేజముయొక్క విశేషరూపములె గాని సామాన్యరూపములు గావు; ఆత్మయొక్కస్వరూపమో, సామాన్యప్రకాశము గనుక అది అజ్ఞానమునకు విరోధి గాదు. ఈరీతిగా దృష్టాంతము సూర్యుఁడు, మఱియు దార్ష్టాంతికము చైతన్యము వీనియందు విషమత యుండుటవలన ఉక్తశంకకు అవకాశము లేదు.

నందాదిరూపములచేత ఆత్మ అజ్ఞాతుఁడుగా నున్నాఁడు. ఈ మాట అనుభవసిద్ధమే. ఆయనుభవసిద్ధమయిన మాట యుక్తి వలన దూరము గా లేదు.

ఈరీతిగా సర్వులకు ప్రతీతమయిన ఏ ఆత్మయొక్క సద్రూపము గలదో, అది సామాన్యరూపము; మఱియు కేవల జ్ఞానికి ప్రతీతమయిన ఏ చైతన్యానందాదికరూపముగలదో, అది విశేషరూపము. [అధికకాలమునందు, అధికదేశమునందు ప్రతీత మయినది సామాన్యరూపము. మఱియు న్యూనకాలమునందు, న్యూనదేశమునందు ప్రతీతమయినది విశేషరూపము.]

యద్యపి ఆత్మయొక్క స్వరూపమగుటవలన చైతన్యా నందాదికముగూడ సద్రూపన్యాయమున సర్వత్ర వ్యాపకముగా నున్నది; ఇట్లుండఁగా సద్రూపాపేక్షవలన చైతన్యానందాదికము నకు న్యూనదేశమునందు, చైతన్యానందాద్యపేక్షవలన సద్రూప మునకు అధికదేశమునందు ప్రతీతి గలదని చెప్పుట ఘటిల్లదు; కాఁబట్టి సద్రూపము ఆత్మకు సామాన్యరూపమనియు, చైతన్యా నందాదికము విశేషరూపమనియు నిట్లు చెప్పుటయే ఘటిల్లదు; తథాపి సద్రూపముయొక్క ప్రతీతి సర్వులకు అవిద్యాకాల మందును గలుగును; అట్లు చైతన్యానందాదిరూపప్రతీతి సర్వు లకు అవిద్యాకాలమందుఁ గాదు; కేవలజ్ఞానికే విద్యాకాల మందు అగును; అవిద్యాకాలమందు చైతన్యానందాది లక్ష ణములుండినను ప్రతీతములు గావు; కనుక లేనట్లున్నవి; ఈయభి ప్రాయమువలన చైతన్యానందాదికము న్యూనకాలవృత్తి యనియు, సద్రూపము అధికకాలవృత్తియనియు చెప్పఁబడి యున్నది.

నీవు చెప్పినరీతిగా సామాన్యవిశేషభావములు లేమియు గలదు; అయితే పూర్వోక్తవిధమున అల్పకాలమునందు, అధిక కాలమునందు ప్రతీతమగుటవలన సామాన్యవిశేషభావమువలె నున్నది; ఈకారణమువలన ఆత్మయొక్క సద్రూపము సామాన్యాంశమందురు; మఱియు చైతన్యానందాదికము విశేషాంశమందురు. ఉక్తప్రకారముగా సామాన్యవిశేషభావము కల్పించుటయందు "ఆత్మ నిర్విశేషుఁడు" అను నీ సిద్ధాంతమునకు హానియు లేదు. ఏలయన—ఆత్మయందు సామాన్యవిశేషభావము నంగీకరించినపుడు ఆత్మ నిర్విశేషుఁడను నీసిద్ధాంతమునకు భంగమగును; ఆ సామాన్యవిశేషభావము ఆత్మయందు అంగీకరింపలేదు; మఱేమనఁగా—అవిద్యాబలమువలన సామాన్యవిశేషన్యాయమున ప్రతీతమయినది; ఈయభిప్రాయమునలన సామాన్యవిశేషభావము చెప్పఁబడియున్నది.

ఈరీతిగా సద్రూపముచేత జ్ఞాతుఁడు, మఱియు చైతన్యానందాదిరూపముచేత అజ్ఞాతుఁడైన ఆత్మయందు బంధముయొక్క అధ్యాసము ఘటిల్లినది. ఆ అధ్యాసరూపమయిన బంధముయొక్క నివృత్తి జ్ఞానమువలనఁ గలుగును. అందువలన గ్రంథముయొక్క ప్రయోజనము సంభవించినది.

51. 36 గతపూర్వపక్షమునకు సానువాదసమాధానము. ఏకభవికవాదముయొక్క ఖండనము.

[పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

నిషిద్ధకామ్యకర్మములవలన క్రమముగా ఉత్తమలోకముయొక్కయు, నీచలోకముయొక్కయు ప్రాప్తి యగుచున్నది;

అది వాని త్యాగమువలనఁ గానేరదు; నిత్యనైమిత్తికము చేయ నందువలన ఏ పాపమగునో, అది వాని చేయుటవలన కలుగదు; ఈ జన్మమందు లేక అన్యజన్మమందు చేసిన పాపము సాధారణా సాధారణప్రాయశ్చిత్తములవలన నశించును; పూర్వజన్మమునందు చేసిన కామ్యకర్మమునొక్క ఫలము ఇచ్ఛాభావమువలనఁ గానే రదు; ఈరీతిగా ముముక్షువునకు నిత్యనైమిత్తికప్రాయశ్చిత్తకర్తృ చరణముచేత జ్ఞానము లేకయు జన్మాభావరూపమైన మోక్షము కలుగును?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఈవార్త ఘటిల్లదు. ఏలయన—నిత్యనైమిత్తికకర్మముల వలనను స్వర్గాదికఫలము భాష్యకారునిచేత అనేకయుక్తిప్రమా ణముగా ప్రతిపాదింపఁబడినది; కనుక నిత్యనైమిత్తికములచే ఉత్తమలోకము ప్రాప్తమగును; గాని జన్మాభావము ఘటిల్లదు. మఱియు నిత్యనైమిత్తికములకు ఫలమంగీకరింపక పోయినయెడ కర్మబోధకమయిన వేదము నిష్ఫలమగును.

మఱియు నిత్యనైమిత్తికములు చేయమివలన ఏ పాప మగునో, ఆ పాపమునొక్క అనుత్పత్తియే తత్కర్తృచరణ ఫలము; అని వీది చెప్పుచున్నాఁడో, అదియు ఘటిల్లదు. ఏల యన—నిత్యనైమిత్తికములు చేయకుండుట అభావరూపము గాను పాపము భావరూపముగాను ఉన్నది; అభావమువలన భావోత్పత్తి కలుగదు; కాఁబట్టి కర్తృభావమువలన భావరూప మగు పాపమగునను వాక్యప్రయోగమును ఘటిల్లదు. కర్తృ చరణాభావమువలన పాపము నంగీకరించినయెడల "నాసతోవిద్య తే భావో నాభావో విద్యతే సతః" అనునీ ద్వితీయాధ్యాయము

నందు చెప్పఁబడిన భగవదుక్తికి విరోధమగును. ఈరీతిగా నిత్యనైమిత్తికకర్మాచరణమునకు పాపానుత్పత్తి ఫలము లేదు; పాపానుత్పత్తియైననో, కర్మాచరణము లేకయు సిద్ధమై యున్నది; కాఁబట్టి నిత్యనైమిత్తికమునకు ఫలము స్వర్గాదికమని అంగీకరింపకుండినపుడు కర్మము నిష్ఫలమగును; మఱియు దానివలన కర్మప్రతిపాదకమైన వేదము నిష్ఫలమగును.

మఱియు పూర్వపక్షి చెప్పినప్రకారముగా జన్మాంతరకామ్యకర్మఫలము ఇచ్ఛాభావమువలనఁ గానేరదను వార్తయు ఘటిల్లదు. ఏలయన కర్మరూపమైన బీజమువలన రెండంకురములు ఉద్భవించును—మొదటిది వాసన, రెండవది అదృష్టము. వీనిలో—

(1) శుభకర్మమువలన శుభవాసన, మఱియు ధర్మము ఈ రెండంకురములు ఉద్భవించును.

(2) అశుభకర్మమువలన అశుభవాసన, మఱియు అధర్మము ఈ రెండంకురములు ఉద్భవించును.

శుభము, మఱియు అశుభము ఈ రెండు వాసనారూపాంకురమునకు ఉపభేదములు; ధర్మము, మఱియు అధర్మము ఈ రెండు అదృష్టరూపాంకురమునకు ఉపభేదములు. శుభవాసనవలన శుభకర్మంబునందు ప్రవృత్తి, మఱియు ధర్మము వలన సుఖోపభోగము కలుగుచున్నది. అట్లు అశుభవాసనవలన అశుభకర్మంబునందు ప్రవృత్తి, మఱియు అధర్మమువలన దుఃఖభోగము కలుగుచున్నది.

ఉక్తమైన ద్వివిధాంకురములందు వాసనారూపాంకురము ఉపాయమువలన నశించును; అదృష్టరూపాంకురమైననో, ఫలో

త్పత్తిచేయక ఏప్రకారమువలనను నశింపదు. ఇది శాస్త్రము యొక్క నిర్ణయము.

ఆ శుభాశుభవాసనలయొక్క నాశము క్రమముగా దుస్సంగసత్సంగములచేత నగును; మఱియు శాస్త్రమునందు ఏ పురుషకారము చెప్పఁబడినదో, దానివలనను ప్రవృత్తికి హేతువైన వాసనయొక్క నాశము కలుగును. కనుక పురుషకారమును నిష్ఫలముగాదు; సఫలమే. భోగమునకు హేతువైన అదృష్టరూపాంకురముయొక్క నాశము ఫలోపభోగములేక ఏయుపాయముచేతను ఎప్పటికిని గానేరదు.

ఈరీతిగా అజ్ఞానికి ఫలభోగములేక కర్మనివృత్తి ఘటిల్లదు. జ్ఞానికైననో, భోగములేకయు కర్మనివృత్తి ఘటిల్లుచున్నది. ఏలయన—కర్త, కర్మము మఱియు ఫలము ఇవి పరమార్థమువలన లేవు; మఱేమనఁగా—అవిద్యాకల్పితములుగానున్నవి; ఆయవిద్యకు జ్ఞానము విరోధి యగుటవలన అవిద్యాకల్పితమైన కర్తాదికముయొక్క నాశము జ్ఞానమువలన వానికి కలుగుచున్నది. ఎట్లు స్వప్నమందు నిద్రాదోషమువలన ప్రతీతమైన పదార్థములు జాగ్రదవస్థయందు నిద్రానివృత్తివలన నశించునో, అట్లు అవిద్యారూపమైన నిద్రవలన ప్రతీతమైన కర్తృకర్మఫలములు జ్ఞానదశారూపమైన జాగ్రదవస్థయందు అవిద్యానివృత్తివలన నశించును; ముముక్షువునందు జ్ఞానాభావముండుటవలన వానికి కర్తాదికములు నశింపవు.

ఇచ్ఛాభావమువలన కర్మఫలభోగముగానియెడల ఈశ్వరసంకల్పము మిథ్యయగును; ఏలయన—ఫలభోగముచేఁ దప్ప అజ్ఞానికి కర్మనివృత్తి గాఁగూడదు. ఇది ఈశ్వరసంకల్పము. ఇది

తప్పుపట్టుమున ఈశ్వరసంకల్పము మిథ్యయగును; ఈశ్వరుఁడు సత్యసంకల్పుఁడు, ఈమాట శాస్త్రమందు ప్రసిద్ధము; కాఁబట్టి ఇచ్ఛాభావముచే ముముక్షువునకు పూర్వకృతమైన కామ్యకర్మ ముయొక్క ఫలము గాదనుమాట విరుద్ధము. మఱియు ఇచ్ఛాభావమువలన కర్మఫలము గాదనుపట్టుమున అశుభకర్మముయొక్క ఫలము ఎవ్వనికిని గాఁగూడదు. ఏలయన—అశుభకర్మముయొక్క ఫలము దుఃఖము; తదిచ్ఛ ఎవ్వనికిని లేదు.

ఈరీతిగా జ్ఞానమునఁదప్ప కర్మఫలాభావము ఏలాగైనను ఘటిల్లదు.

[మఱియును పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

ఎట్లు కర్మానుష్ఠానకాలమునందు ఇచ్ఛారహితుఁడైన పురుషునకు కర్మఫలము వేదాంతమతమునందు అంగీకరింపలేదో, అట్లు అనుష్ఠానమైనతరువాతను ఇచ్ఛాభావమయినట్టయిన కర్మఫలము గలుగదు?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఈమాటయు వేదాంతమతము తెలియనందువలన చెప్పఁబడినది. ఏలయన—కర్మమేది గలదో, అది ఇచ్ఛాసహితముగా చేయనీ, లేక ఇచ్ఛారహితముగా చేయనీ, ఫలభోగము అవశ్యముగ ఇచ్చుచున్నది. అయినను దీనియందింతభేదముగలదు—ఇచ్ఛారహితకర్మమువలన ఫలభోగమై అంతఃకరణశుద్ధి యగుచున్నది. మఱియు ఇచ్ఛాసహితకర్మముచేత కేవలభోగమేమో, అగుచున్నది; గాని అంతఃకరణశుద్ధి గానేరదు.

మఱియు ఎవ్వనికి ఇచ్ఛారహితకర్మమువలన అంతఃకరణ శుద్ధియై శ్రవణమువలన జ్ఞానము సిద్ధించినదో, వానికిమాత్రము కర్మఫలము గానేరదు; మఱియు ఎవనికి ఇచ్ఛలేక కర్మము చేయఁ బడినను శ్రవణాభావమువలనను, లేక అన్యమైన ఒకనిమిత్తము వలనను జ్ఞానము గలుగదో, వానికి ఇచ్ఛారహితకర్మము యొక్కయు ఫలభోగము దూరముగానేరదు. ఇదియే వేదాంతముయొక్క సిద్ధాంతము. [మృత్యువిచ్చు విషస్వభావమైనట్లు ఫలమిచ్చు కర్మస్వభావము; అది సకామముగానీ, నిష్కామముగానీ.]

ఈరీతిగా జ్ఞానసంపాదనములేక కర్మఫలభోగము ఎవ్వనికిని ఎప్పుడును [1] దూరము గానేరదు.

[మఱియును పూర్వపక్షీయొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

ప్రాయశ్చిత్తమువలన సంపూర్ణమైన అశుభకర్మముయొక్క నాశమగును ?

---

1 భోగము, ప్రాయశ్చిత్తము, జ్ఞానము ఈమూఁడింటివలన కర్మ నివృత్తి యగును; ఇవిదప్ప కర్మనివృత్తికి చతుర్థకారణము లేదు. దీనిలో— ప్రారబ్ధకర్మనివృత్తి భోగమువలనను, క్రియమాణకర్మము [ఆగామికర్మము] యొక్క నివృత్తి ప్రాయశ్చిత్తమువలనను, జ్ఞానమువలనను అగును. మఱియు సంచితకర్మముయొక్క కించిన్నివృత్తి సాధారణప్రాయశ్చిత్తమువలన, సంపూర్ణ నివృత్తి జ్ఞానమువలన నగును.

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఆమాటయు ఘటిల్లదు. ఏలయన—అనంతజన్మముల యొక్క ఏ అనంతాశుభకర్మములు గలవో, వానికి ఒకేజన్మము నందు ప్రాయశ్చిత్తము ఘటిల్లదు. మఱియు గంగాస్నానము, ఈశ్వరనామోచ్చారణము మొదలగు సర్వపాపనాశకమగు ఏ సాధారణప్రాయశ్చిత్తము గలదో, అదియు జ్ఞానమునకే సాధనమగుటవలన సర్వపాపనాశకమందురు. ఈరీతిగా చూచినట్టయిన జ్ఞానమువలననే సర్వపాపములు నాశమగును.

[మఱియును పూర్వపక్షీయొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

నిత్యనైమిత్తికకర్మానుష్ఠానమువలన ఏ క్లేశమగునో, అది పూర్వసంచితమైన నిషిద్ధకర్మయొక్క ఫలము; అందువలన ఆసంచితనిషిద్ధకర్మయొక్క ఫలము మరలఁ గానేరదు?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఆమాటయు ఘటిల్లదు. ఏలయన— అనంతప్రకారములైన ఏ అనంతసంచితనిషిద్ధకర్మములు గలవో, తత్ఫలమును అనంతప్రకారమయిన దుఃఖముగా నుండవలయును; కేవలకర్మానుష్ఠానక్లేశోపభోగముచేత దాని సంపూర్ణత ఘటిల్లదు.

[మఱియును పూర్వపక్షీయొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

సంపూర్ణసంచితకామ్యకర్మమువలన ఒక్కటే జన్మము అగును?

[ఉక్తపూర్వపక్షమునకు సమాధానము.]

ఆమాటయు ఘటిల్లదు. ఏలయన—సంచితకామ్యకర్మము అనంతము; దానియొక్క భోగము ఒకేజన్మమునందు ఒకేశరీరము చేత ఘటిల్లదు. మఱియు ఒకపురుషునకు ఒకేకాలమునందు నానాశరీరములవలన భోగము ఏది చెప్పఁబడినదో, అదియో, సిద్ధయోగికిఁదప్ప ఇతరులకు ఘటిల్లదు. సిద్ధయోగికైననో, ఇతర సంపూర్ణసామర్థ్యము గలదు; అయితే జ్ఞానముగాక మోక్షము గానేరదు; ఇది వేదముయొక్క సిద్ధాంతము. ఈరీతిగా కామ్య నిషిద్ధకర్మత్యాగముచేసి, కేవలనిత్యనైమిత్తికకర్మము నాచరించిన వాఁడైన అజ్ఞానికి నిత్యనైమిత్తికముయొక్క ఫలోపభోగము కొఱకు అనంతశరీరములగును; గాని మోక్షము గానేరదు.

ఈప్రకారముగా జ్ఞానముద్వారమున బంధనివృత్తి గ్రంథముయొక్క ప్రయోజనము ఘటిల్లినది. ఎట్లు స్వప్నము నందు ప్రతీతమైన మిథ్యాపదార్థముయొక్క నివృత్తి జాగ్రత్తు లేక సంభవింపదో, అట్లు బంధముగూడ అవిద్యచే మిథ్యాప్రతీత మగుటవలన దానియొక్క నివృత్తియు జ్ఞానరూపమయిన జాగ్ర త్తులేక ఘటిల్లదు.

సంబంధమండనము.

52. 37 గత పూర్వపక్షమునకు సానువాద సమాధానము. అధికార్యాద్యనుబంధసిద్ధి.

ఈరీతిగా గ్రంథమునకు అధికారి, విషయము, ప్రయో జనము సిద్ధించినవి; అధికార్యాదికముయొక్క సిద్ధివలన సంబంధ మును సిద్ధించినది; గనుక గ్రంథారంభము ఉపపన్నము.

ఈప్రకారముగా వర్ణింపఁబడిన ఈయనుబంధవిశేషనిరూపణనామధేయమగు విచారాబ్ధియొక్క ద్వితీయతరంగమును ఎవ్వఁడు జిజ్ఞాసువైన పురుషుఁడు శ్రవణము, లేక పఠనము చేయునో, వానియందు కృపానిధానమగు సద్గురునాథుఁడు కరుణ చేయుచున్నాఁడు.

ఇది అనుబంధవిశేషనామధేయమగు ద్వితీయతరంగము సంపూర్ణము.



ఓమ్

శ్రీవిచారసాగరము

తృతీయతరంగము.

గురుశిష్యలక్షణము మఱియును గురుభక్తిఫలనిరూపణము.

53. గ్రంథారంభప్రతిజ్ఞ.

నాలుగు అనుబంధములతోఁగూడిన ఈగ్రంథమును జ్ఞానవంతుఁడగు గురువువలన ఏపురుషుఁడు చదువునో, లేక ఏకాగ్రచిత్తమున వినునో, ఆపురుషుఁడు మోక్షపథ[1] మైన బ్రహ్మజ్ఞానమును పొందును.

54. శ్రీగురులక్షణము.

వేదముయొక్క అర్థమును ఉత్తమప్రకారమున ఎవఁడు తెలిసికొనునో, వానిని ఆచార్యుఁడందురు. ఇట్లు చెప్పుటవలన అధీతవేదుఁడు ఆచార్యుఁడనఁబడును. మఱియు జీవబ్రహ్మల యొక్క ఏకతను నిశ్చయమువలన ఎవ్వఁడు తెలిసికొనునో, వానిని ఆచార్యుఁడందురు. ఇట్లు చెప్పుటచేత ఆత్మజ్ఞానంబునందు స్థితిగలవాఁడు ఆచార్యుఁడనఁబడును.

---

1 మోక్షహేతువైన పరోక్షబ్రహ్మజ్ఞానమును, అపరోక్షబ్రహ్మజ్ఞానమును లభించును.

అధీతవేదుఁడై జ్ఞానంబునందు ఎవనికి నిష్ఠలేదో, వాఁడు ఆచార్యుఁడు గాఁడు. మఱియును ఎవఁడు జ్ఞాననిష్ఠుఁడై యధీతి గాఁడో, వాఁడు తానేమో, ముక్తుఁడగుఁ గాని, శిష్యునకు ఉపదేశము చేయుటకు అసమర్థుఁడగుటవలన ఆచార్యుఁడు గాఁడు. ఎవ్వని చిత్తమునందు సంశయములు లేవో, అట్టి ఉత్తమజిజ్ఞాసువునకు ఉపదేశము చేయుటకు వాఁడు సమర్థుఁడగును; గాని సర్వులకు ఉపదేశము చేయుటకు యోగ్యుఁడు గాఁడు. [సర్వజిజ్ఞాసువులయొక్క సందేహోపశమనయుక్తిరూప శక్తి వానికి లేదు; కనుక వాఁడు ఆచార్యుఁడు గాఁజాలఁడు.] పరిశేషముచే అధీతవేదుఁడై బ్రహ్మజ్ఞానంబునందు నిష్ఠుఁడైన వానిని ఆచార్యుఁడనవలయును.

మఱియును శిష్యునిబుద్ధియందు తోఁచిన పంచభేదములను[1] నానాయుక్తులచే దూరముచేయుటకు సమర్థుఁడైనవానిని ఆచార్యుఁడనవలయును. ఆపంచభేదములు—

---

1 పంచభేదములఖండనమునకు ఈయుక్తులున్నవి—

(1) జీవేశుల భేదము కల్పితము. అవిద్యామాయారూపోపాధులచే కృతమగుటవలన. ఘటాకాశమఠాకాశముల భేదన్యాయమున.

(2) జీవజీవుల పరస్పరభేదము కల్పితము. సాభాసాంతఃకరణరూపోపాధికృతమగుటవలన. నానాజలాకాశముల భేదన్యాయమున.

(3) జీవజడముల భేదము కల్పితము. సాభాసాంతఃకరణనిరాభాసనామరూపాత్మకములైన ఉపాధులచే కృతమగుటవలన. స్వప్నగతమైన చరాచరభేదన్యాయమున.

(4) ఈశజడముల భేదము కల్పితము. సాభాసమాయానిరాభాసనామరూపాత్మకములైన ఉపాధులచే కృతమగుటవలన. సాక్షి స్వప్నప్రపంచభేదన్యాయమున.

మొదటిది జీవేశులభేదము, రెండవది జీవులపరస్పర భేదము, మూఁడవది జీవజడములభేదము, నాల్గవది ఈశజడ ములభేదము, ఐదవది జడములపరస్పరభేదము ఇవి పంచప్రకార భేదములు.

ఏది భేదమో, అది భయమునకు హేతువు; అందువలన భేదముయొక్క నిరాకరణము అవశ్యముగ చేయఁదగినది; కాఁబట్టి భేదనిరాకరణము చేసి, అద్వయామలమగు [1][2] బ్రహ్మమును చూపించును [ఆత్మరూపముచేత సాక్షాత్కారము చేయును.] మఱియు సర్వసంసారమును మిథ్యారూపముచే ఉపదేశము చేయును; అట్టి యద్భుతోపదేశము చేయువాఁడు ఆచార్యుఁడనవలయును. [3]

ఈప్రకారముగా ఆచార్యలక్షణము శాస్త్రంబునందు చెప్పఁబడియున్నది. ఈలక్షణములేక కేవలము తాను ముండ

---

(5) జడజడములపరస్పరభేదము కల్పితము. నామరూపాత్మకమైన ఉపాధికృతమగుటవలన. రజ్జువునందు కల్పితసర్పదండాదుల భేదమున్యాయమున.

ఈరీతిగా పంచభేదఖండనమునందు పంచప్రకారములయిన అనుమాన ప్రమాణయుక్తులు ఇచ్చట వ్రాయఁబడియున్నవి. భేదధిక్కారాది గ్రంథము లందు అనేకప్రకారములయిన యుక్తులు చెప్పఁబడియున్నవి. విస్తారభయ ముచే ఇచ్చట వ్రాయలేదు.

1 ద్వైతరహితము.

2 అవిద్యాదిమలరహితము.

3 మార్గము తెలియనివానికి మార్గము చూపువానివలె బ్రహ్మస్వరూ పము తెలియనివానికి బ్రహ్మజ్ఞానోపదేశము చేయఁదగినవాఁడు గురువనవల యును.

నముచేసికొని, శిష్యుని శిఖాచ్ఛేదనము మాత్రము చేయువానిని, లేక వేఱేయేదో సాంప్రదాయికమైన చిహ్నమాత్రమువలన అంకితము చేయువానిని ఆచార్యుఁడనఁగూడదు. [1]

---

1 ఒకనాఁడు పరమమిత్రులయిన ఏ బీ సీ డీ ఈ యఫ్ జీ హెచ్ అనువారు విహారార్థము పట్టణమువదలి బయలుదేఱి కొంతదవ్వరిగి నిర్జనప్రదేశమగు నొకమైదానమును గనిరి. కని, ఆచ్ఛోట ఆసీనులై ఒండొరుల స్థితిగతులు విచారించుచు క్షేమసమాచారము, ధనము, ఉద్యోగము, భూమి, వివాహము మొదలగు తమతమ వ్యవహారవార్తలు పరస్పరము నివేదింపఁ దొడఁగిరి. అంతట వారిలో శ్రద్ధావంతుఁడొకఁడు పురస్సరుఁడై ఇట్లనెను—

అయ్యలారా! ఈశరీరము క్షణభంగురము. ఏమిధనము, ఏమిఉద్యోగము, ఏమిభూమి, ఏమిఆలుబిడ్డలు ఎంతఆర్జించినను తనతోడ వచ్చునదెద్దియు లేదు. ప్రాతఃకాలమునుండి చేసినదిచేయుట, తినినదితినుట దీనియందే ఆయుష్యమంతయుఁ గడిచిపోయి ఒకదినము యమధర్మజడ్జీసాహెబువారంటు వచ్చినపుడు తోడనే పోవుట; ఇంతయేగదా! ఈక్షణభంగురసంసారమందు ఎల్లపనులును విడిచి, సర్వదా భగవద్భజనమే చేయుట ఉచితము.

అనుడు విని, మఱియొకఁడు ఇట్లనెను—

ఏమయ్యా! భజనము, పూజనము ఏమియున్నది దానియందు? భజనము చేసిచేసి, తలపగిలినను గురువుదక్క మార్గమే లేదు. చతుర్వేదషట్శాస్త్రసంపన్నుఁడైన విద్వాంసుఁడుండినను గురువుదక్క గతియే లేదు. [అని చెప్పి, ఉక్తవచనమునకు అనుకూలమయినట్టి ఒకపద్యమును పాడుచున్నాఁడు.]

ఈమాటవిన్నతోడనే ఏ ముందువచ్చి అనుచున్నాఁడు—

ఆహాహా! గురువనఁగా నాగురువే సుమా. నాకెంత సుగమమార్గమును జూపుచున్నాఁడు—రెండుఅంగుష్ఠముల చేత రెండుకన్నులు గట్టిగా అదుము

వలెను; మొదట కొంతకాలముపరకు చీఁకటియే కనఁబడుచున్నది; తరువాత ఆచీఁకటియందే ఒకసూర్యుఁడు ఉదయమగుచున్నాఁడు; ఎంతసుందర సూర్యుఁడు! ఎంతతేజము! అయినను ఆకాశమందు నిత్యోదితసూర్యునివంటి వాఁడు గాఁడు. ఆకాశసూర్యుని ప్రకాశమందు తాపమున్నది; ఆసూర్యుఁడు ఎంతశీతలుఁడు! పెక్కులేల చంద్రునికంటె శీతలుఁడు; ఆసూర్యుని ఉదయము కాఁగా మనస్సే తడియగుచున్నది. ఓరీ!

ఈప్రకారముగా ఏ యొక్క భాషణము విని, బీ వానిని ధిక్కరించి తనగురువుయొక్క సంగతి చెప్పనారంభించెను—

తప్పతప్పు; పరమాత్మ అట్లు కాఁడు. అయ్యా! నాగురువు నాకు సాక్షాత్తు పరమాత్మయొక్క దర్శనము చేయించుచున్నాఁడు ఆహాహా! పరమాత్మరూపమేమి చెప్పటకు వచ్చుచున్నదా? వేదమునకుఁగూడ అగమ్యము. మొదట పద్మాసనము వేసికొని, నాసాగ్రమునే దృష్టి యించి, కూర్చుండవలెను; ఒకటిరెండు దినములయిన తరువాత ఒకసారి ఝుగ్ అగుచున్నది. నక్షత్రపతనమేమో, విద్యుత్పతనమేమో ఏమి చెప్పటకు శక్యమేకాదు. ఈవిధముగా నొకసారి దర్శనమిచ్చి, పరమాత్మ తత్కాలము గుప్తమగుచున్నాఁడు; ఎంతపరమాత్మ అయ్యా! చెప్పటకుసాధ్యమా! ఆహాహా!

ఈప్రకారముగ బీ యొక్క భాషణము విని, సీ పరిహసించుచు, ఇట్లు పలుకఁదొడఁగెను—

ఔనౌను పరమాత్మ ఒకసారిప్రకటమై మరల గుప్తమగుచున్నాఁడు; ఓహో! నీకుభయపడి గుప్తమగుచున్నాఁడుకాఁబోలు? అట్లు కాదయ్యా! పరమాత్మయొక్క రూపము అట్లు కాదు. భగవద్గీతయందుఁగూడ చెప్పఁబడియున్నది—పరమాత్మయొక్క రూపము ఆశ్చర్యకారకముగా నున్నది. ఏమి చేయవలెను—ముక్కుయొక్క రంధ్రములు రెండు, కండ్లయొక్కగంధ్రములు రెండు చెవులరంధ్రములు రెండు ఈయాఱురంధ్రములు రెండుచేతులయొక్క పదివ్రేళ్లచేత నొకసారి గట్టిగా నదిమి కడపట ముఖముకూడ మూయవలెను;

ఈప్రకారముగ అనుదినము అనుష్ఠానము చేయఁగాచేయఁగా ఏమిచమత్కార మయ్యా! ఎంతెంతసుందరసుందరవాద్యములు, ఎంతెంత సుందరసుందరదీపములు, ఎంతెంత సుందరసుందర మతాపి, చంద్రజ్యోతులు చూడనుచూడను, వినను వినను మనస్సుఆశ్చర్యపడుచున్నది. అహాహా! నాగురువు కృపచేసి, ఆశ్చర్య రూపపరమాత్మయొక్క దర్శనము నాకు చేయించు చున్నాఁడు. ఆపరమాత్మ ఏమి గుప్తమగుచున్నాఁడా? ఎప్పుడు చూతుమో, అప్పుడే సిద్ధము. పెక్కులేల స్వప్నమందుఁగూడ ఒక్కొక్కసారి దర్శనము ఇచ్చుచున్నాఁడు; ఆహాహా! పరమాత్మఅనఁగా అతఁడే పరమాత్మ, గురుపనఁగా అతఁడే గురువు.

ఈప్రకారము స్వానుభవము నివేదించి సీ యూరకుండెను. వెంటనే డీ ఇట్లనియె—

ఏమిపలుకుచున్నారయ్యా! మీకు పరమాత్మ పరమాత్మఅని ఎంతభ్రాంతి అగుచున్నది? పరమాత్మ అట్లుకాఁడు. వేదశాస్త్రములందు చెప్పఁబడియున్నది- సకలపదార్థములకన్న ఆత్మ విపరీతముగా నున్నాఁడు. మొదలే తనదృష్టి విపరీతముచేసి, విపరీతపరమాత్మను జూడవలెను; మీరు సకలపదార్థములను జూచునట్లే సమానదృష్టిచేతనే పరమాత్మను జూచుచున్నారు మీకు పరమాత్మ ఎట్లు కనఁబడును? ఎప్పుడును కనఁబడఁడు. మీరు భ్రాంతివలన ఏదో ఒక్కొక్కపదార్థమునకు పరమాత్మయను పేరు పెట్టుచున్నారు; కాని పరమాత్మ అట్లు కాఁడు; పరమాత్మ అనఁగా ఒకదివ్యమూర్తికముగా నున్నది. ఆముత్తెము ఎట్లు ఉన్నదనఁగా—దానిప్రకాశముముందు తొమ్మిదిలక్షలచంద్రజ్యోతులయొక్క ప్రకాశము తుచ్ఛముగ నున్నది. ఆపరమాత్మయొక్క దర్శనముకొఱకు ఏమి చేయవలెను—కంటియొక్క గ్రుడ్లు మొదలు కంటిమూలమునకు లేవలెను; తరువాత ఆ గ్రుడ్లు త్రిప్పవలెను.

ఈప్రకారముగ అనేకదినములు అభ్యాసముఁ జేయఁజేయ నొకదినము ఆ ముత్తెము ప్రకటమగుచున్నది. ఏమిచెప్పవలెను! ఆ ముత్తెముయొక్క

స్వరూపము ! చెప్పుటకు ఎవ్వడును సమర్థుడు గాడు ; ఆముత్తెము చూచు వాడు ప్రపంచమందు ఎవ్వడును లేడు. ఆముత్తెము ఒక నాగురువునకే లభించినది. వానికృపవలన నేనును ఒకసారి చూచుచున్నాను. ఏమిచెప్ప వలెను ! ఆముత్తెముయొక్క స్వరూపము ఆహాహా !

ఈప్రకారము డీ తనశక్త్యనుసారముగ ముత్తెముయొక్క వర్ణనము చేసి, పిమ్మట ఆముత్తెముయొక్క స్వరూపవర్ణనము చేయునట్టి ఒకగీతమును పాడనారంభించెను.

డీ యొక్క పాట సంపూర్ణమైనవెనుక ఈ ఇట్లనియె—

అయ్యా ! పరమాత్మ అట్లు కాడు. మొదలే అనేకజన్మసుకృతముండె నేని పరమాత్మ దర్శనమిచ్చుచున్నాడు. అయ్యా ! పరమాత్మసమ్ముఖమున వచ్చిన భయముచేత ప్రాణములు విడుచుచున్నారు ; సుకృతబలమునచే పర మాత్మను చూచుటకు ధైర్యమగుచున్నది. ఏమిచేయవలెను—మూడవజాముననే గ్రామమునుండి బ్రయలుదేఱి, దూరమున నొకవిస్తీర్ణమైనట్టి స్థానమందు సూర్యుని చూచుచు నిలుపవలెను ; ఈప్రకారముగ పెక్కుదివసములు అభ్యాసము జేయఁగఁజేయఁగా ఒకసారి విరాట్పురుషుడు ప్రకటమగుచున్నాడు. భూమినుండి సూర్యమండలమువఱకు ఒకేపురుషుడు సమ్ముఖమున నిలుచుచున్నాడు. ఏమయ్యా ! వానిని చూచుటకు ధైర్యమగునా ? నాగురువు నిర్భయముగా జూచుచున్నాడు ; నాకేమో ధైర్యములేదు. నాగురువు సన్నిధిని ఉండినప్పుడు నేను ధైర్యముచేసి కొంచెముకొంచెము చూచుచున్నాను ; నాగురువువంటి పుణ్యపురుషుడే వానిని చూచుచున్నాడు ; ఇతరునకు సాధ్యముగాడు.

ఈప్రకారముగా ఐదుగురియొక్క పలుకులను విని, యఫ్ఖిన్నముఖముచేత భాషణము నారంభించెను—

నాగురువువంటి భాగ్యవంతుడు ఎవ్వడును లేడు ; వానికి ప్రతిదినము పరమాత్మదర్శనమగుచున్నది. ప్రాతఃస్నానము, సంధ్యావందనాదికము

చేసి, కన్నులుమూసి, ధ్యానములో కూర్చున్నాఁడు. చతుర్భుజపీతాంబరధారి పరమాత్మ ప్రకటమై "వరంబ్రూహి" అనుచున్నాఁడు; వానికి నమస్కారము చేసి, కండ్లు తెఱచుచున్నాఁడు. నాకుఁగూడ "సంచింతయేద్భగవతశ్చరణారవిందమ్" ఇక్కడనుండి సమగ్రధ్యానము చెప్పుచున్నాఁడు; అయినను నావంటి పాపి ఎవ్వఁడును లేఁడు; నాకు ధ్యానపూర్తి ఘటిల్లదు. కండ్లుమూసి ధ్యానము చేసికొనుచు కూర్చున్నపుడు ఒకసారి చరణము కనఁబడుచున్నది; మరల చరణము గుప్తమై మోకాలు కనఁబడుచున్నది; అదిగుప్తమై చేయి కనఁబడుచున్నది; అదిగుప్తమై ముఖము కనఁబడుచున్నది; ముఖముగుప్తమై చీఁకటి కనఁబడుచున్నది; ఒక్కొక్కసారి ఏమియుతోఁచదు. ఈసంగతి ఒక నాఁడు నాగురువుతో చెప్పితిని; అంతట నాగురువనుచున్నాఁడు—మంచిది ఏమియు చింతలేదు; ఎందువలన నీవు నాశిష్యుఁడవగుచున్నావో, అందువలన పరమాత్మ నీకు దర్శనమియ్యఁగలఁడు; నేను చెప్పినప్రకారముగ నిత్యశఃధ్యానము చేయుము; ఈలాగు చెప్పి; నాపేరు తనశిష్యపంక్తియందు వ్రాసి, తరువాత నాశరీరము నాల్గయిదుస్థానములందు కాల్చి, అనుచున్నాఁడు—ఈచివ్వములుచూచి, యమదూతలు నీదగ్గఱకురారు; నిన్నుఁజూచి, పాఱిపోవుదురు; అని చెప్పుచున్నాఁడు. ఇప్పుడు నాకు యమదూతల భయము లేదు; గాని పరమాత్మయొక్క దర్శనము ఇదివఱకుఁ గాలేదని మాత్రము విచారపడియెదను.

ఈప్రకారముగా యఫ్ యొక్క భాషణము విని "నేతీతీతథా వస్తి నాలికాధస్కికాతథా, కపాలభాతిమై తాని షట్కర్మాణి ప్రచాలయేత్." మొదలయిన యోగశాస్త్రవచనపూర్వకముగ జీ తనగురుమాహాత్మ్యము వర్ణించుటకు నారంభించెను—

నాగురువుయొక్క మాహాత్మ్యము ఏమనవలెనయ్యా! నలుబది నలుబది అడుగుల పాగా నోటిచేత మ్రింగి, అపానద్వారముచే బయటికి తెచ్చుచున్నాఁడు. అపానద్వారముచే మ్రింగి, ముఖముచే లాగుచున్నాఁడు.

తొట్రెడుతొట్రెడునీళ్లు మూత్రేంద్రియముచేత్రాగి, ముక్కుచేబయట విడుచుచున్నాడు; చెవిచేత గ్రహించి, ముఖముచే గ్రక్కుచున్నాడు. నాగురువు యొక్క చరిత్రము విచిత్రముగా నున్నది. ఒకదినము గురువు నాకను చున్నాడు—ఈనేతీథ్థాతియొక్క అభ్యాసము నీవు కొంచెము చేయవలెను; రక్తమాంసమలమూత్రాదులచేత శరీరము మలినముగా నున్నది; అది పవిత్రముగాక ఏదీక యోగాచరణను నడవదు: శ్రద్ధావంతుడగు పురుషుడు ఒక్కొక్కసాధనముకొఱకు మూడుమూడుసారులు చనిపోవుచున్నాడు; కాని ఒక్కొక్కసాధనము సంపాదించుచున్నాడు. నీవుగూడ ఇప్పుడు ప్రారంభము చేయవలెను; ఈప్రకారము నాగురువుయొక్క భాషణము విని, నేను పరుగెత్తి పచ్చుచున్నాను; ఇప్పుడు నాకు గురువనఁగా భయమే తోఁచుచున్నది.

అందఱియొక్క భాషణము సంపూర్తియైనను హెచ్ ఒకశబ్దమైన రింపక ఊరకుండెను; ఏమియం భాషణముచేయఁడు; దానివలన వాఁడు నుచ్చ గుర్వాశ్రయము చేయలేదేమో, అని అందఱికి సంశయము పుట్టుచున్నది; అందువలన అందఱును వానిని అడుగుచున్నారు—ఏమయ్యా! నీకు గురువు లేఁడేమి? ఉన్నపక్షమందు నీకు గురువు ఏమిచెప్పినాఁడు? చెప్పుమా! అంతట హెచ్ ఇట్లు చెప్పసమకట్టెను—

అయ్యా! నాకు గురువున్నాఁడు; నాగురువు అట్లుఇట్లు కాఁడు; పెద్దమహానుభావుఁడుగా నున్నాఁడు. వాఁడె నాకు బ్రహ్మజ్ఞానముయొక్క పూర్ణోపదేశము చేయుచున్నాఁడు. వెక్కలేల నన్ను సాక్షాద్బ్రహ్మరూపమే చేయుచున్నాఁడు. అయినను గుర్వాజ్ఞ ఇట్లున్నది—"నీవు నీఅనుభవము ఎవ్వనికి చెప్పఁగూడదు; చెప్పినపక్షమున గురుద్రోహివై దానివలన అఖండ నరకవాసము ఉపభోగించువాఁడవు." అని చెప్పినందువలన ఆ నరకవాసము నకు భయపడి నేను నాఅనుభవము ఎవ్వనితోఁ జెప్పను.

ఈప్రకారముగ ఏ బీ సీ డీ మొదలగు ఎనమండ్రును తమతమగురువుల యొక్క మాహాత్మ్యము చెప్పుచున్నారు. అయినను ఈయెనమండ్రుగురువులందు ఒకఁడుగూడ గురుపదమునకు వాచ్యుఁడుగాఁడు.

హెచ్ యొక్కగురువు ఆద్వైతబ్రహ్మజ్ఞాని యగునేమో ఆని సంశయముపుట్టుచున్నది; కాని అట్లుకాదు. మొదలే హెచ్ చెప్పుచున్నాఁడు—నన్ను బ్రహ్మరూపమే చేయుచున్నాఁడు; ఇప్పుడు గురుద్రోహముపలన బ్రహ్మమునకే అఖండనరకవాసమగుచున్నదావిమి? బ్రహ్మమే నరకమునకు భయపడుచున్నదావిమి? అదేమియుఁ ఘటిల్లదు. దానివలన సిద్ధమగుచున్నదేమనఁగా—హెచ్ యొక్కగురువుకూడ పూర్వముచెప్పిన వీడుగురివలెబ్రహ్మమన్నపేరుమీఁద ఒకానొక ఆయోగ్యమయినట్టి ఉపదేశము చేసి, తన ఉపదేశము జనులందు ప్రకటమైనపుడు తనకు అపకీర్తి అగుచున్నదని ఎఱిఁగి, శిష్యునకు గురుద్రోహనరకవాసాది భయముఁ జూపెను.

యద్యపి "గుహ్యాద్గుహ్యతరం" అనునీప్రకారముగ వేదాంతశాస్త్రము యొక్క విశేషణము శాస్త్రంబునందు అనేకచోట్ల చెప్పఁబడియున్నది. నవమాధ్యాయమునందు భగవంతుఁడును స్వముఖముచే "గుహ్యాద్గుహ్యతరం శాస్త్రమ్" అని స్పష్టముగపలికెను; దానివలన వేదాంతశాస్త్రము ఎవ్వనికి చెప్పఁగూడదని స్థూలదృష్టిచే కనఁబడుచున్నది; తథాపి దానియందు అభిప్రాయము వేఱుగానున్నది—వేదాంతశాస్త్రము అత్యంత పవిత్రమగుటవలనను, అత్యంత సూక్ష్మార్థవాచకమగుటవలనను అది వివేకవైరాగ్యాదిసాధనము లేనివాఁడైన అనధికారిపురుషునకు బోధయగుటకు అశక్యమై గూఢముగ నున్నది. ఈయభిప్రాయమున "గుహ్యాద్గుహ్యతరం శాస్త్ర"మని చెప్పఁబడియున్నది; గాని ఎవ్వనికి చెప్పఁగూడదు, చెప్పుట ఒకనిషిద్ధకర్మమై దానివలన పాపమగుచున్నది;అని యభిప్రాయము లేదు.

"ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన" ఇది భగవదుక్తియే యున్నది: దీనియొక్క అభిప్రాయము శ్రద్ధాహీనుఁడైన, తపోహీనుఁడైన పురు

షునకు చెప్పఁగూడదని యున్నది; గాని ఎవ్వనికిని చెప్పఁగూడదని యభిప్రాయము లేదు.

ఒకానొకఁడనుచున్నాఁడు—హెచ్ యొక్క గురువు బ్రహ్మసాక్షాత్కారరూపమైన తనఅనుభవము ఎవ్వనికి చెప్పఁగూడదని చెప్పుచున్నాఁడు; గాని వేదాంతశాస్త్రము ఎవ్వనికిని చెప్పఁగూడదని చెప్పలేదు?

దానికి సమాధానము— ఒకనికి ఒకరూపాయి ఇచ్చి ఇచ్చువాఁడు చెప్పుచున్నాఁడు—ఈరూపాయి మంచిది; ఎవ్వనికి చూపవద్దు. ఇట్లనినపుడు రూపాయితీసుకొనువానికి తత్కాలము సంశయము పుట్టుచున్నది—ఇది టక్కరిరూపాయిగా నుండవలెను; అందుపలననే ఎవ్వనికి చూపగూడదని చెప్పుచున్నాఁడేమో? ఎవ్వనికైన శీఘ్రముగ చూపవలయును. తీసుకొన్నవాని యొక్క మనోవృత్తి తత్కాలమగుచున్నది. ఐదురూపాయలకు ఒకపదార్థము అంగడియందు తీసుకోవలెననఁగా నాల్గు అంగట్లు చూచి, నాల్గుజనులకు చూపి, తీసుకొనుచున్నారు; ఇట్లు జనులందు వ్యవహారము జరుగుచున్నది; ఒకరూపాయి టక్కరిదొరికినపుడు, లేక మూఁడురూపాయలయొక్క పదార్థము ఐదురూపాయలకు దొరికినపుడు హాని కొంచెముకొంచెము ఉన్నది; బ్రహ్మసాక్షాత్కారసమయమందు బ్రహ్మభిన్నమైన ఒకానొక పదార్థమును జూచి, అదే బ్రహ్మమని నిశ్చయించినయెడల పూర్ణహానిగానున్నది. ఎప్పుడు హెచ్ యొక్క గురువు ఇదే బ్రహ్మము; జన్మాంతరభక్తిబలముపలన నీకు దర్శనమగుచున్నది; ఈబ్రహ్మానుభవము నీవు ఎవ్వనికిని చెప్పఁగూడదు; ఆని ఎచ్చునకు చెప్పుచున్నాఁడో, అపుడే హెచ్ యొక్క మనస్సునందు అనేక సంశయములు పుట్టుచున్నవి. ఇట్లుండఁగా తన అపకీర్త్యుపహాసాది భయమున మోసగాఁడు వానికి గురుద్రోహానరకవాసాది భయము చూపుచున్నాఁడు. అంత మోసగాఁడు తాను మునిఁగి శిష్యుని ముంచువాఁడు అయినగాని వేదశాస్త్రసారముగ గురుపదమునకు వాచ్యార్థుఁడు గాఁడు.

తన బ్రహ్మానుభవము ఎవ్వనికేని చెప్పుట దోషమనినపుడు బ్రహ్మమునకే దోషమగుచున్నది. ఎందుకనఁగా—"బ్రహ్మవిద్బ్రహ్మైవ భవతి" అని శ్రుతివచనమే యున్నది. కావున అనుభవము చెప్పుటవలన దోషములేదు; చెప్పనిపక్షమందు పెద్దహానిమాత్రమున్నది. అది ఏ బీ సీ డీ సంగతిచే స్పష్టముగకనఁబడుచున్నది. తర్కదృష్టిఅనుశిష్యుఁడు తనఅనుభవము అనేక సాధుజనులకు చెప్పుచున్నాఁడు; ఈసంగతి షష్ఠతరంగమునఁదు చెప్పఁబడును. భగవదుక్తిసారము శ్రద్ధాహీనమూర్ఖనాస్తికజనులకు మాత్రము చెప్పఁగూడదు. ఎందుకనఁగా—పిత్తరోగికి మధురమైనట్టి చక్కెర చేదుగఁ గనఁబడుచున్నది; అట్లు దుర్జనులకు అత్యంతస్తుత్యమైన సచ్చిదానందబ్రహ్మానుభవము ఉపహాస్యాస్పదముగఁ గనఁబడుచున్నది.

ఏ బీ సీ డీ గురువులయొక్క ఉపదేశప్రకారమునన్న ఇంకను చిత్రవిచిత్రములుగ అనేక ప్రకారములుగల ఉపదేశముచేయు మూర్ఖజనులు దాము కృతార్థులని ఎఱుఁగుచున్నారు; వారిశిష్యులు గూడ కృతార్థులని ఎఱుఁగుచున్నారు. ఎవఁడైన కృపాళుఁడగు పురుషుఁడు ఇట్టిమూర్ఖగురువుల యొక్క చరిత్రమని పెద్దగ్రంథము వ్రాసినయెడల బనులకు మహోపకారమగుచున్నది. ఏలాగుననఁగా—సముద్రమునందు మునుఁగుచు తేలుచుండెడివాఁడు తనకంఠమునకు పెద్దతాయి కట్టినపుడు తత్కాలమే మునుఁగుచున్నాఁడు. ఆప్రకారముగా ఈమూర్ఖగురు [ఎక్కువబరువుగల బంగారు, ఇనుము, తాయి మొదలగు పదార్థములను గురువనుచున్నారు.] రూపమైన పెద్దతాయి కంఠమునకుఁ గట్టినయెడల భవసముద్రమునందు మొదలే మునుకలుపెట్టుచుండెడి శిష్యుఁడు తత్కాలను మునుఁగుచున్నాఁడు. ఎట్లు తాయి తాను మునిఁగి, స్వాశ్రితమును ముంచుచున్నదో, అట్లు ఈ గురువులు తాము మునిఁగి, శిష్యులను ముంచువారై యున్నారు. వారియొక్క సవిస్తరమగు చరిత్రము ప్రకటమైనపక్షమునందు జనులు వాని ఉపదేశవిషయమునందు జాగ్రత్తఁగలవారు కాఁగలరుగదా!

పైఁజెప్పిన గురువులయొక్క ఉపదేశము వేదబాహ్యమనియు, అది త్యాజ్యమనియు అభిప్రాయము లేదు; అది వేదానుసారముగాను, గ్రాహ్యముగాను ఉన్నది. అయినను ఆట్టి ఉపదేశము చేయువానియందు ఇచ్చట మూల గ్రంథమునందు చెప్పఁబడిన ప్రకారముగ గురుశబ్దప్రయోగము ఘటిల్లదు.

ఉక్తగురూపదేశము యోగశాస్త్రానుసారముగాను, ఉపాసనాప్రకారముగాను ఉన్నది; అందువలన నది అంతఃకరణదేశస్థితమైన మలవిక్షేపదోషములనివృత్తికి హేతువుగా నున్నది; మలవిక్షేపదోషములయొక్క నివృత్తియైనపుడు పురుషుఁడు వివేకాదిసాధనమునకు అధికారి యగుచున్నాఁడు; దానివలన శ్రవణాదిసాధనమునకు అధికారియై దానివలన ముక్తిరూపమగు పరమపురుషార్థమును పొందుచున్నాఁడు; ఈలాటి ఈయుపదేశము పరంపరగా శ్రేయస్కరముగా నున్నది; అందువలన ఈయుపదేశము జనులకు సర్వథా గ్రాహ్యముగానే యున్నది; అయినను దానియందు త్యాజ్యమను అంశము వెఱుగా నున్నది; చూడుము—

ఈయుపదేశము చేయువారు గురువులు తాము అధ్యసించిన ధ్యానమునందు ఏపదార్థము ప్రకటమగుచున్నదో, అదే పరమాత్మయని ఎఱుఁగుచున్నారు; ఆదే పెద్దదోషముగా నున్నది. ఆపరమాత్మయొక్క దర్శనముచేత మేము కతార్థులము, ఇప్పుడు మాకు సాధనమేమియు కర్తవ్యము లేదు; అని ఈప్రకారముగ ఏది ఎఱుఁగుచున్నారో, అది స్పష్టముగ భవసముద్రమునందు మునుఁగుట యైయున్నది. ఈప్రకారముగ తాము స్వతఃమునుఁగువారై తాఁగాక ద్రవ్యలోభముచేతఁగాని, శిష్యలోభముచేతఁగాని దీనజనులకు ఉపదేశరూపమగు ఆశ్రయమిచ్చి వారియొక్క కంఠాభరణస్థానమునందు కూర్చుండి, తమతోడనే జనులను ముంచుచున్నారు; ఇది అద్భుతమైనట్టి మహాపరాధముగనున్నది. మఱియు తాము స్వతఃమునుఁగువారు తాఁగాక వారి ఉపదేశము గ్రహించి, జనులు తాము కృతార్థులని ఎఱుఁగుచున్నారు. వారి బుద్ధిరూపమయిన కండ్లుకప్పి వారిని స్పష్టముగ

55. శిష్యలక్షణము.

ఏసాధనమువలన గ్రంథంబునందు అధికారము గలుగునో, ఆసాధనమే శిష్యుని లక్షణమని [1] తెలియవలయును. దీనిని పూర్వము అధికారిలక్షణంబునందు చెప్పినారము. ఇది

అంధులుగఁ జేయునట్టి అవిచారరూపధూమము ఎక్కడనుండి వచ్చుచున్నదని మహాశ్చర్యమగుచున్నది.

ఈచెప్పఁబడిన ఏ బీ సీ డీ గురువులయొక్క చరిత్రమును స్మరించి, గురువిషయమునందు జాగ్రత్తగా నుండవలెనని శ్రద్ధావంతులైన అధికారిజనులను గ్రంథకర్త ప్రార్థించుచున్నాఁడు. అట్లు—

"శబ్దబ్రహ్మణి నిష్ణాతో పరం బ్రహ్మాధిగచ్ఛతి."

—అమృతబిందూపనిషత్తు.

శబ్దబ్రహ్మమనందనఁగా బ్రహ్మవిషయకపరోక్షజ్ఞానమునందు నిష్ణాతుఁడనఁగా ప్రవీణుఁడెవ్వఁడో, వాఁడు పరబ్రహ్మమును పొందుచున్నాఁడు; అని ఉక్తశ్రుతివచనమునకు అర్థమగుచున్నది. దీనివలన పరోక్షజ్ఞానమునందు ప్రవీణత లేనివాఁడు పరబ్రహ్మమును పొందఁడు; అని అర్థము వ్యతిరేకానుమానము రీతిగా సిద్ధమగుచున్నది. మఱియు ఈయర్థమే ఏ బీ సీ డీ సంగతియందు స్పష్టముగ కనఁబడుచున్నది. చూడుము—

బ్రహ్మవిషయకమైన జిజ్ఞాస యుండినను వారియొక్క గురువులకును, వారికిని పరోక్షజ్ఞానప్రవీణత లేమివలన మూఢులు, మోసకారులగు తమ తమగురువులను విశ్వసించి; భవసముద్రమునందు మునుఁగుచున్నారు.

అందువలన మొదలె ఉత్కృష్టమైనట్టి పరోక్షజ్ఞానము సంపాదింప వలయునని సభాగ్యులైన బ్రహ్మజిజ్ఞాసువులను గ్రంథకర్త మరలమరల ప్రార్థించుచున్నాఁడు.

1 వివేకాదిసాధనసహితుఁడైన అధికారిలక్షణము ప్రథమతరంగమందు చెప్పఁబడినది.

గాక గురుసేవాచరణాది శిష్యలక్షణము ఇపుడే ముందువచ్చు ప్రకరణములందు చెప్పఁబడును.

56. గురుభక్తిఫలనిరూపణము.

గురువునందు ఈశ్వరునికన్న అధికభక్తి [1] చేయవలయును. ఏలయన—సకలశాస్త్రప్రవీణుఁడైన పురుషుఁడును గురూపదేశము లేక జ్ఞానలాభమును పొందఁజాలఁడు.

వేదరూపమైన సముద్రము, గురువు లేక లవణసమానము క్షీరముగలదిగా నుండును. ఎట్లు క్షీరసముద్రముయొక్క జలము ద్రావినపుడు క్షీరతానుభవమై క్లేశ ప్రాప్తి యగునో, అట్లు గురువు లేక ఎవ్వఁడు వేదార్థవిచారము చేయునో, వాఁడు భేదరూపమగు క్షీరత ననుభవించి జన్మమరణరూపమగు ఖేదమును పొందును.

ఈకారణమువలననే భేదవాదిజనులు వేదవిచారమేమో, చేసియున్నారు; గాని గురుద్వారమున చేయలేదు; కనుక భేదమునందు నిశ్చయము చేసికొని జన్మమరణరూపమగు ఖేదమును పొందుదురు; వారికి ముక్తిరూపమగు పరమానందముయొక్క లాభము కలుగనేరదు.

యద్యపి భేదవాదులును వేదమును తమతమ గురువుల యొద్దనే పఠించి విచారముచేసిరి; విచారపూర్వకవ్యాఖ్యానమును చేసిరి; తథాపి వారెవరియొద్ద వేదము చదివిరో, వారు గురువులు కారు. ఏలయన— ఎవ్వఁడు జీవబ్రహ్మలయేకతనుప

---

1 ప్రేమసహితనిష్కపటబుద్ధిచే సేవ చేయుట ఇచ్చట భక్తిశబ్దము నందు అభిప్రాయము.

దేశించునో, వాఁడే గురువు. [ఈసంగతి పూర్వప్రసంగముననే చెప్పినారము.] భేదవాదిపాఠకులెవ్వరో, వారు జీవబ్రహ్మల భేదము నుపదేశించువారలైరి; కాఁబట్టి ఆర్హతునియందువలె వారియందు గురుశబ్దము ప్రయోగింపఁబడినది. ఎట్లు ఆర్హతుని శిష్యుఁడు ఆర్హతుని గురువనినను ఆర్హతుఁడు[1] గురుశబ్దమునకు వాచ్యుఁడుగాఁడో, అట్లు భేదవాదియొక్క శిష్యుఁడయినవాఁడు తనపాఠకుని గురువనినను వాఁడు గురువుగాఁడు.[2]

ఈరీతిగా భేదవాదిపురుషులు గురుద్వారమున విచారము చేయలేదు. అందువలననే భేదమునం దభినివేశము చేసి కొని జన్మమరణరూపమైన క్లేశమును పొందుదురు. అట్లు మఱియు నెవ్వఁడు పూర్వోక్తలక్షణయుక్తుఁడైన గురువుచేతఁ గాక తానే వేదార్థవిచారము చేయునో, లేక భేదవాదులతోఁ గూడి విచారముచేయునో, వాఁడును భేదరూపమౌరతననుభవించి జన్మమరణరూపమైనక్లేశమును అనుభవించును.

ఏపురుషుఁడు బ్రహ్మవిద్గురుముఖద్వారమున వేదార్థము విని, విచారము చేయునో, వానికి వేదము అమృతముకన్న అధికానందహేతువగును. ఎట్లు సముద్రజలము స్వభావతః మౌరమయ్యును మేఘద్వారమున మధురమగునో, అట్లు వేదార్థమును బ్రహ్మజ్ఞానియగు గురువువలన ఆనందమునకు హేతువగును.

---

1 జైనులగురువు.

2 గురుశబ్దముయొక్క అర్థము గాఁడు. అనఁగా శ్రోత్రియబ్రహ్మనిష్ఠపురుషుఁడే గురువని శాస్త్రంబునందు చెప్పఁబడియున్నది; భేదవాదిపాఠకుఁడు అట్లు గాఁడు; అందువలన వాఁడు గురువు గాఁడు.

57. జ్ఞానియగుగురువువలన వేదార్థపఠనశ్రవణముయొక్క యోగ్యత

గురుద్వారమున వేదార్థముయొక్క విచారము చేయుట వలన ముక్తిరూపఫలప్రాప్తి యగుననుటచే ఆగురువు జ్ఞానిగా నుండవలెనా? లేక అజ్ఞానిగానుండవలెనా? ఈవిశేషము చెప్పలేదు; చెప్పుట అవశ్యము గాదు; అట్లయినను "జ్ఞానహీనుఁడు గురువగుట లేదు" ఇది మొదలే చెప్పితిమి; ఆ మొదటచెప్పిన సంగతియే ఇపుడు దృష్టాంతపూర్వకముగా చెప్పుచున్నాము—

అజ్ఞానియైనవాఁడు చర్మపాత్రసమానముగాను ఘట సమానముగాను ఉన్నాఁడు చర్మపాత్రవలన, లేక ఘటమువలన గ్రహణముచేసిన సముద్రజలము ఎట్లువిలక్షణమైన మాధుర్యము నకు హేతువు గాదో, అట్లు అజ్ఞానియైన భేదవాదిద్వారమున గ్రహణముచేసిన వేదరూపసముద్రముయొక్క అర్థరూపజలము అద్భుతానంద హేతువు గాఁజాలదు. అందువలన చర్మపాత్ర సమానుఁడు, లేక ఘటసమానుఁడైన అజ్ఞానిపాఠకుని త్యజించి మేఘసమానుఁడైన జ్ఞానిగురువువలన వేదార్థము విచారింప వలయును.

58 భాషాగ్రంథమువలనను [1] జ్ఞానమగుచున్నది.

జ్ఞానవంతునియొద్ద వేదము విచారింపవలెను; ఇట్లనుట వలన ఈశంక పొడముచున్నది. వేదశ్రుతిద్వారమున జీవబ్రహ్మల

---

1 భాషాగ్రంథమువలన జ్ఞానము గానేరదు. ఇట్లెవ్వఁడేని ఆగ్రహించినపుడు వాని నడుగవలయును—1 భాషాగ్రంథము వేదానుసారము గానందువలన దానిచేత జ్ఞానముగానేరదా? లేక 2 ఆది భాషారూపముగా నున్నందువల

స్వరూపవిచారము చేయుటవలన జ్ఞానమగును; అన్యసంస్కృత గ్రంథములవలన, లేక హిందూస్థానిమహారాష్ట్రాంధ్రములు మొదలగు భాషాగ్రంథములవలన జ్ఞానము గానేరదు; కాఁబట్టి ఆ యన్యభాషాగ్రంథములు నిష్ఫలములగును?

ననా? లేక 3 ఆ భాషాగ్రంథము అవతారశరీరునిచేత రచితముగానందువల ననా? లేక 4 ఆ భాషాగ్రంథము ఆశుద్ధముగా నుండుటవలననా? వీనిలో—

(1) వేదానుసారము గాదనునది మొదటిపక్షము అంగీకరించినప్పుడు వేదపాఠానుసారము గాదా? లేక అర్థానుసారము గాదా? పాఠానుసారము గాదని చెప్పినప్పుడు అన్యసంస్కృతగ్రంథములును పాఠానుసారములు గావు; వానిచేతను జ్ఞానము గాఁగూడదు. అర్థానుసారము గాదనిచెప్పినపుడు ఆదియుం ఘటిల్లదు. ఏలయన—ఎట్లు సంస్కృతగ్రంథములు అర్థానుసారములో, అట్లు ప్రాకృతగ్రంథములును అర్థానుసారములుగా నున్నవి; గనుక ఎట్లు ఆయుర్వేదానుసారములగు అన్యసంస్కృతప్రాకృతగ్రంథములవలన ఔషధాదికమయొక్క జ్ఞానమగునో, అట్లు వేదార్థానుసారములగు సంస్కృతప్రాకృతగ్రంథములచేతను బ్రహ్మజ్ఞానమగును; ఇది సిద్ధము.

(2) భాషాగ్రంథము భాషారూపమగుటవలన దానిచే జ్ఞానము గానేరదు; అట్లనినప్పుడు ఎట్లు సంస్కృతగ్రంథము దేవభాషారూపమో, అట్లు ప్రాకృతగ్రంథము నరభాషారూపముగా నున్నది. భాషయనుట రెంటియందు తుల్యము.

(3) భాషాగ్రంథము అవతారరచితము గామివలన దానిచేత జ్ఞానము గానేరదు; అని యిట్లు చెప్పినప్పుడు సంస్కృతగ్రంథమును అవతారరచితము గాకపోయినను దానివలన జ్ఞానమగుచున్నది.

ఈశంకకు సమాధానము—"బ్రహ్మవేత్త అయిన పురుషుడు బ్రహ్మరూపుడు" అనునీ సంగతి శ్రుతియందు ప్రసిద్ధముగా నున్నది; కనుక తద్వచనము వేదరూపము; అది అన్యభాషారూపముగానీ, లేక సంస్కృతభాషారూపముగానీ, సర్వప్రకారముగా భేదభ్రమను ఛేదించుచున్నది.

వేదవచనముచేతఁగాక జ్ఞానము కానేరదు; ఈనియమము లేదు. ఎట్లు ఆయుర్వేదమందు చెప్పఁబడిన రోగము, తన్నిదానము, ఔషధము వీనియొక్క సంపూర్ణజ్ఞానము అన్యసంస్కృతగ్రంథములవలన, లేక ఫార్సి, యింగ్లీషు మొదలైన భాషలయందలి గ్రంథములవలన నగుచున్నదో, అట్లు సర్వమునకు ఆత్మయయిన బ్రహ్మముయొక్క జ్ఞానమును అన్యభాషాగ్రంథముల

అట్లు భాషాగ్రంథము ఆపతారరచితము గాకపోయినను దాని చేతను జ్ఞానమగును.

(4) భాషాగ్రంథము అశుద్ధమని చెప్పినప్పుడు ఎట్లు సంస్కృతగ్రంథనియమముచేత ప్రాకృతగ్రంథ మశుద్ధమో, అట్లు ప్రాకృతనియమముచేత సంస్కృతగ్రంథ మశుద్ధము; అశుద్ధత రెంటియందు సమము.

ఈరీతిగా భాషాగ్రంథమువలన జ్ఞానము గానేరదు; అనుట వాతమాత్రము. ఈయభిప్రాయముచేతనే నానక, దాదూజి, ఏకనాథస్వామి, వామనపండితుడు మొదలగు మహాత్ములు ప్రాకృతవాణిలో, గ్రంథములు రచించినారు; అవి అన్నియు సంస్కృతాభ్యాసరహితునకు కల్యాణకారకముగనున్నవి; మఱియు అవి ఎట్లు కల్యాణకారకమో, అట్లు ఆధునిక బ్రహ్మవేత్తలు చేసినవియు, చేయుచున్నవియు, చేయబోవునవియు ప్రాకృతగ్రంథములు సంస్కృతాభ్యాసరహితునకు జ్ఞానద్వారమున కల్యాణహేతువులుగా నున్నవి.

వలన నగుచున్నది. అది ఘటిల్లదనినయెడ సర్వజ్ఞులైన మునుల చేత స్మృతిపురాణేతిహాసాది గ్రంథములందు బ్రహ్మవిద్యాప్రకరణము చెప్పఁబడియున్నది; వేదములేక జ్ఞానముఁ గాదేని అప్పుడు ఆసంపూర్ణప్రకరణము నిష్ఫలమగును. సర్వజ్ఞవచనము నిష్ఫలమనుట ఘటిల్లదు; కనుక ఇట్లు ఎఱుఁగవలెను— ఆత్మస్వరూపప్రతిపాదకమైన వాక్యమువలన జ్ఞానమగును; అది వేద వాక్యముగానీ, లేక ఇతరవాక్యము గానీ.

ఈరీతిగా భాషాగ్రంథముచేతను జ్ఞానమగునను సంగతి సిద్ధించినది.

59. గురుసేవాకర్తవ్యత.

ఏ బ్రహ్మవేత్తయొక్క వచనము వేదసమానముగానున్నదో, ఆ బ్రహ్మవేత్తయగు ఆచార్యుని జిజ్ఞాసువు సేవింపవలయును. ఏలయన— సేవవలన ఎప్పుడు ఆచార్యుఁడు ప్రసన్నుఁడగునో, అప్పుడు జిజ్ఞాసువు తనస్వరూపముఁ దెలియును. ఇట్లనుటవలన ఇది సూచింపఁబడినది— ఆచార్యునిసేవ యనునది ఈశ్వరసేవకన్న అధికము.

చూడుము— ఈశ్వరునిసేవయో, అదృష్టఫలమునకు హేతువు; ఆచార్యసేవ అదృష్టఫలమునకును, దృష్టఫలమునకును హేతువుగా నున్నది. ఏది ధర్మాధర్మోత్పత్తిద్వారమున ఫలమునకు హేతువగునో, దానిని అదృష్టఫలహేతువందురు. మఱియు ఏది ధర్మాధర్మోత్పత్తిలేకయే సాక్షాత్ఫలమునకు హేతువగునో, దానిని దృష్టఫలహేతువందురు.

ఈశ్వరునిసేవ ధర్మోత్పత్తిద్వారమున అంతఃకరణశుద్ధిరూపమైన ఫలమునకు హేతువగుటవలన నది అదృష్టఫలమునకు

హేతువుగా నున్నది. ఆచార్యసేవయో, ధర్మాపేక్ష లేకయు ఆచార్యుని ప్రసన్నతాద్వారమున నుపదేశరూపఫలమునకు హేతువగుటవలన దృష్టఫలమునకు హేతువుగా నున్నది. మఱియు ధర్మోత్పత్తిద్వారమున అంతఃకరణశుద్ధిరూపమైన ఫలమునకు హేతువగుటవలన అదృష్టఫలమునకును హేతువుగా నున్నది.

ఈరీతిగా ఆచార్యసేవ ఈశ్వరసేవకన్న నుత్తమము; కాఁబట్టి జిజ్ఞాసువు సర్వప్రకారములను బ్రహ్మవేత్తయయిన ఆచార్యుని సేవ చేయవలయును.

60 ఆచార్యసేవాప్రకారము.

గురువు సమ్ముఖప్రాప్తుఁడైనప్పుడు దండమువలె సాష్టాంగ ప్రణామము [1] చేయవలయును. పావనమైన [2] పాదసరోజము యొక్క [3] రజస్సును [4] ఉత్తమాంగమందు [5] ధరింపవలయును. మఱియు తనుమనోధనవచనార్పణము చేయవలయును. ఇవి మొదలైనవి ఆచార్యసేవ యందుఁగు.

---

1 "ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా, పద్భ్యాం కరాభ్యాం జానుభ్యాం ప్రణామోఽష్టాంగ ఉచ్యతే." హృదయము, శిరము, దృష్టి, మనస్సు, వాక్కు, పదము, కరము, జానువు ఈఅష్టాంగములచే చేసిన నమస్కారమును సాష్టాంగమందురు. ఇది ఒకప్రకారము. మఱియు పాదములు 2, చేతులు 2, జానువులు 2, హృదయము 1, శిరము 1, ఈ అష్టాంగములచే చేసిన నమస్కారమునకు సాష్టాంగమందురు. ఇది రెండవప్రకారము.

2 పవిత్రము. 3 కమలము.

4 ధూళి. 5 మస్తకము.

61. తన్వర్పణము.

గురువుయొక్క ఆశ్రమమునందు [1]సమ్మార్జనాది సకల కర్మములు చేయవలయును. మఱియు గురువునకు చరణసంవాహనాది శుశ్రూష [2] చేయవలయును; దీనిని తన్వర్పణమందురు.

62. మనోర్పణము.

గురువునందు సాక్షాత్ శ్రీరామభావన [3] ఉంచుకొని, పూజాదికము చేయవలయును. గురువునందు దోషదృష్టిస్వప్నమందును ఉంచఁగూడదు. మఱేమనఁగా—సదా పూజ్యబుద్ధియే యుంచవలయును; దీనిని మనోర్పణమందురు.

---

1 మఱాంతర్గతము. 2 సేవ.

3 రామునియందు అనఁగా పరమేశ్వరునియందు ఉంచిన ప్రేమతో సమానమైన ప్రేమ [భక్తి] నుంచవలయును. అభిప్రాయము— గురువును పరమేశ్వరరూపమనియెంచి భక్తిచేయవలయును. ఎవ్వఁడు ఇట్లు చేయుచున్నాఁడో, వానికి గురువుచెప్పిన అర్థముయొక్క [జీవబ్రహ్మైక్యార్థముయొక్క] ప్రకాశమగుచున్నది. ఈయర్థమునకు వాచకమైన శ్రుతి—

"యస్య దేవే పరా భక్తి ర్యథా దేవే తథా గురౌ,
తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః." 1

శ్రీగురువందు ఎల్లప్పుడు ఈశ్వరభావన ఉంచుట ప్రకారము ఇట్లున్నది—

గురువెప్పుడు శిష్యునిపై వాత్సల్యము చేయునో, అప్పుడు విష్ణురూపుఁడని భావింపవలయును. గురువెప్పుడు క్రోధముచేయునో, అప్పుడు శివరూపుఁడని భావింపవలయును. గురువెప్పుడు రాజసవ్యవహారమునందు తత్పరుఁడగునో, అప్పుడు బ్రహ్మరూపుఁడని భావింపవలయును. గురువెప్పుడు శాంతుఁడుగానుండునో, అప్పుడు గంగారూపుఁడని భావింపవలయును. మఱియు గురు

63. ధనార్పణము.

భార్య మొదలుకొని ప్రీహి [ధాన్యము] పర్యంతమయిన సమస్తసముదాయమును ధనమందురు. ఇవన్నియు విడిచి, త్యాగియైన గురువును శరణుపొందవలయును. దీనిని ధనార్పణమందురు. ఇది యొక ప్రకారమైన ధనార్పణమే. ఏలయన— గురువు స్వతఃత్యాగియగుటవలన నంగీకారము చేయఁడు; ఆగురుప్రాప్తి కొఱకు ధనత్యాగము చేసినాఁడుగనుక నట్టియే త్యాగము గలదో, అదియు గురువునకే అర్పణమందురు. గృహస్థు గురువైనపక్షమందు సకలము అతని స్వాధీనము చేయవలయును. దీనికి ప్రకారాంతరమగు ధనార్పణమని పేరు.

ఈవిషయమునందు ఒకానొకఁడు శంకించుచున్నాఁడు— బ్రహ్మవిద్యాచార్యుఁడు గృహస్థుగానేరఁడు? ఈశంక ఘటిల్లదు. ఏలయన— యాజ్ఞవల్క్యద్వాలకాది బ్రహ్మవిద్యాచార్యులు గృహస్థులైనట్లు వేదమునఁ దెలియఁబడుచున్నది.

64. వచనార్పణము.

ప్రసంగము చూచికొని స్తుతిచేయుట, మఱియు వారం వారము మాటలవలన తనదీనతను దోపఁజేయుట ఇది వచనార్పణము [1] అనఁబడును.

వెప్పుడు వచనరూపమయిన కిరణములచేత భ్రమాంధకారమును దూరము చేయునో, అప్పుడు సూర్యరూపుఁడని భావింపవలయును. ఈరీతిగా బ్రహ్మవేత్తయగు గురువునందు శిష్యుఁ డెప్పటికిని ఈశ్వరభావనయే ఉంచవలయును. స్వప్నమందును దోషదృష్టి లేఁగూడదు.

1 వివేకచూడామణియను గ్రంథమునందు జగద్గురు శ్రీశంకరాచార్యుఁడు శ్రీగురుసమ్ముఖమున శిష్యునిప్రార్థన పలుకుచున్నాఁడు—

65. శిష్యునకు గురువుతో సంబంధవ్యవహారము.

ఏపురుషుఁడు తనకల్యాణము [హితము] నిచ్ఛించుచున్నాఁడో, వాఁడు పూర్వరీతిగా తనుమనోధనార్పణముచేసి,

స్వామిన్నమస్తే నతలోకబంధో
కారుణ్యసింధో పతితం భవాబ్ధౌ,
మాముద్ధరాత్మీయకటాక్షదృష్ట్యా
బుజ్జ్వాతికారుణ్యసుధాభివృష్ట్యా. 37

భావార్థము— ఓస్వామీ! నీకొఱకు నమస్కారము. నీవు కరుణాసముద్రుఁడవు. నీవు శరణాగతజనులయొక్క బంధువుఁడవు. నేనో, సంసారమను మహాసముద్రమునందు పడియున్నాను; నీవాత్సల్యధర్మముచే నన్నుద్ధరింపుమా! కరుణామృతముచే నిండఁబడిన నీకటాక్షరూపమేఘమునుయొక్క వృష్టిచేసి త్రివిధతాపములచేఁ దప్తుఁడనైన నాకు శాంతము చేయుమా!

దుర్వారసంసారదవాగ్నితప్తం
దోధూయమానం దురదృష్టవాతైః,
భీతం ప్రపన్నం పరిపాహి మృత్యోః
శరణ్యమన్యం యదహన్నజానే. 38

భావార్థము— నాదుష్కర్మమను వాయువుచే ప్రజ్వలితమై దుర్నివారమైన సంసారమను దావాగ్నియందు చిక్కుకొని కాలుచున్నాను. మిక్కిలి భయపడియున్నాను. నీవుదక్క నాకెవ్వఁడును దిక్కులేదు. నిన్ను శరణుఁబొందితిని. ఓస్వామి! నన్ను మృత్యుభయమునుండి రక్షింపుమా!

శాంతా మహాంతో నివసంతి సంతో
వసంతవల్లోకహితం చరంతః,
తీర్ణా స్వయం భీమభవార్ణవం జనాన్
అహేతునాన్యానపి తారయంతః. 39

తాను బహుకాలము గురువుండుచోట లేక తత్సమీపమున వాసము చేయవలయును. మఱియు తాను భిక్షొన్నమువలన జీవనము [ప్రాణధారణము] చేయవలయును.

భావార్థము— అరణ్యముచేత తనకు ఏదొకలాభము లేకుండినను కేవలవనహితార్థముగానే ఎట్లు వసంతఋతువు అరణ్యమునందు సంచరించుచున్నదో, అట్లు సకలవిషయములనుండి నివృత్తులైనను కేవలలోకహితార్థముగానే నీవంటిసత్పురుషులు భూమియందు సంచరించుచుండుదురు. తాము భయంకరమైన ఈసంసార మహాసముద్రమును స్వయముగా తరించినవారై యేవిధమయిన కారణములేకయె ఇతరుల నుద్ధరింపఁజేయుటకై కనిపెట్టి యుండుదురు.

అయం స్వభావః స్వత ఏవ యత్పర
శ్రమాపనోదప్రవణం మహాత్మనాం,
సుధాంశురేష స్వయమర్కకర్కశ
ప్రభాభితప్తామవతి క్షితిం కిల. 40

భావార్థము— ఇతరులకు ఆపదకలిగినపుడు వారు ప్రార్థింపకుండ తమంతనె వారియాపదలను బోఁగొట్టి రక్షించుట తమవంటి మహాత్ములస్వభావముగానే యున్నది. ఇదిగో చంద్రుఁడు సూర్యకిరణాభితప్తమైన భూమిని తానైయే చల్లనికిరణములచేఁ దాపమునుదీర్చి కాపాడుచున్నాఁడుగదా!

బ్రహ్మానందరసానుభూతికలితైః పూతైః సుశీతైః సితైః [యు,
యుష్మద్వాక్కలశోజ్ఝితైః శ్రుతిసుఖైర్వాక్యామృతైః సేచ
నస్తప్తం భవతాపదావదహనజ్వాలాభిరేనం ప్రభో
ధన్యాస్తే భవదీక్షణక్షణగతేః పాత్రీకృతాః స్వీకృతాః. 41

66. భిక్షాన్న వినియోగము.

భిక్షాన్నమును శిష్యుఁడు దెచ్చి, తాను భుజింపక గురువు నెదుట నుంచవలయును. ఉనిచినవెనుక సోదరపూరణమునకు గురువును దానిని యాచింపఁగూడదు. ఒకేదినమందు గ్రామమున రెండవమాఱు భిక్షింపఁగూడదు; మఱేమనఁగా—గురువే కృపచేసి, ఇచ్చిన భుజింపవలయును. శిష్యునిపరీక్షకొఱకు గురువు ఈయఁడేని అప్పుడును రెండవదినమే భైక్షము ఆచరింప వలయును.

భావార్థము—ఓమహాపురుషుఁడా! సంసారతాపమను దావానలము యొక్క జ్వాలలు నన్ను చుట్టిముట్టి మిక్కిలి దహించుచున్నవి. నీవు నాయందు కృపయుంచి, పరిశుద్ధములును మిక్కిలి చల్లనివియు బ్రహ్మానందరసానుభవజనితములును అగు నీవాక్కనెడు కలశమునుండి పడునట్టి వాక్యామృతధారచేఁ దడిపి, నాతాపము శమింపుమా! ఏకటాక్షముయొక్కనీడలో క్షణము నిలిచినచో ఎట్టివారును ధన్యులగుదురో, అట్టి నీకృపాకటాక్షముయొక్క నీడయందు నాకును గొంచెము స్థలము నిమ్మా!

కథం తరేయం భవసింధుమేతం ?
కో వా గతిర్మే? కతరోస్త్యుపాయః?
జానే న కించిత్ కృపయావ మాం ప్రభో
సంసారదుఃఖక్షతిమాతనుష్వ. 42

భావార్థము— ఓస్వామీ! ఈసంసారసముద్రము ఎట్లు దాటఁజాలనే? నాకెద్దిగతి? దీనిదాటుట కేమియుపాయము? నాకుఁ గొంచెమయినను తెలియదు. నీవే నన్నుఁ గరుణించి రక్షింపవలెను.

ఈప్రకారముగా వివేకవైరాగ్యాది సాధనసంపన్నుఁడైన జిజ్ఞాసువు సద్గురువుయొక్క ప్రార్థన చేయుచున్నాఁడు. ఇదే వచనార్పణముయొక్క మూర్ధమని ఎఱుఁగవలెను.

67. ప్రసంగానుసారప్రార్థనము.

ఈ ప్రకారము వ్యవహరించుచు గురువునవకాశమెఱిగి, గురువు ప్రసన్నముఖుఁడై తనకు అభిముఖుఁడైనప్పుడు హస్తములుమోడ్చి, గురుస్తవముచేసి, వినతిఁజేసి, "ఓభగవంతుఁడా! నేనడుగఁగోరుచున్నాను" అనవలయును. తరువాత గురువు ఆజ్ఞాపించినయెడల ప్రశ్నము చేయవలయును. [ఈప్రకరణము వచనార్పణమునకు అంతర్గతమనియే ఎఱుఁగవలెను.]

68. పూర్వసుకృతాధికారికి సహజోపదేశము.

ఎప్పుడేని జన్మాంతరముయొక్క ఉత్తమకర్మమువలన గురువు కృపచేసి, శిష్యునకు తన్నర్పణాది సేవలేకయే ఉపదేశము చేయునేని అప్పుడు విశుద్ధుఁడైన అధికారికి కల్యాణమగును. ఏలయన— గురుసేవవలన రెండుఫలములు గలవు— మొదటిది గురువుయొక్కప్రసన్నత, రెండవది అంతఃకరణశుద్ధి. ఈ రెండుఫలములును వానికి సిద్ధించినవే.

"తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా,
ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః. భ. గీ."

భావార్థము— నమస్కారముచేతను, ప్రశ్నచేతను, సేవచేతను నీవు ఆబ్రహ్మజ్ఞానము నెఱుఁగుము. తత్త్వజ్ఞులు నీకు బ్రహ్మజ్ఞానము ఉపదేశింతురు. ఈప్రకారముగా శ్రీభగవంతుఁడు అర్జునునిగుఱించి చెప్పుచున్నాఁడు.

అభిప్రాయమేమనఁగా— సజ్జనులచే బ్రహ్మజ్ఞానము సంపాదించుటకు నమస్కారము మొదలగు మూఁడు సాధనములున్నవి. [ఇచ్చట చెప్పఁబడిన తనుమనోధనార్పణాది సకలసాధన

ములు వీనియందే అంతర్భూతముగ నున్నవి.] వానియందు జన్మాంతరభక్తిబలము అధికముగా నుండినపుడు ఒకనమస్కారముచేతనే బ్రహ్మజ్ఞానము ప్రాప్తమగును; సాధారణభక్తిబలముండినపుడు రెండుసాధనములచే కనిష్ఠభక్తిబలముండినపుడు మూఁడుసాధనములచే ప్రాప్తమగును. కొందఱికి ఒకసాధనముచేతనే తత్త్వజ్ఞానము ప్రాప్తమగుచున్నదను సంగతి పురాణమందు వినఁబడుచున్నది; అదియు ఇచ్చట చెప్పినప్రకారముగ జన్మాంతరభక్తిబలముచేతనే సభాగ్యజిజ్ఞాసువులకే ప్రాప్తమగుచున్నది; కాని అందఱికిని కాదు.

సోమరి శఠుఁడైన జిజ్ఞాసువేషధారిపురుషుఁడు అవిద్యాబలముచేత నేనును జన్మాంతరసుకృతిగా నున్నాను; నాకును సహజముగానే బ్రహ్మజ్ఞానము ప్రాప్తమగుచున్నదని ఎఱుఁగుచున్నాఁడు; వాఁడు పథికజామాతలన్యాయమున ఖేదమును బొందుచున్నాఁడు; పథికజామాతలసంగతి ఇట్లున్నది.—

ఒకపరదేశిపథికుఁడు తిరుగుచుతిరుగుచు, ఒకగ్రామసన్నిధికి వచ్చి, ఊరిబయట నొకచెట్టుక్రింద కూర్చుండెను; పిదప తద్గ్రామనివాసియగు ఒకశ్రీమద్గృహస్థుని అల్లుఁడు చాలదినములకు ఆ గ్రామమునకు వచ్చి, ఆ పథికునియెదుట మానుమానుల గుడియొద్ద కూర్చుండెను; వాఁడు వచ్చినవార్త గ్రామమందు వినఁబడఁగానే వానిమామ పదుగురు సంభావితజనులను వెంటఁ దీసికొని, వచ్చిచేరెను; అత్తయును పదుగురు అమ్మలక్కలను కూర్చుకొని, వచ్చినది; వచ్చి, ఇంటికి వచ్చుటకొఱకు ప్రార్థింప సాగిరి; అపుడు అల్లుఁడు అనేకహేతువులు చూపి, రానని

చెప్పెను; అందఱును ఆగ్రహము చేసిచేసి, ఎట్టకేలకు వాని నొకబండియందు కూర్చుండఁజేసి, గ్రామమునకుఁ దీసికొనిపోయిరి.

ఈచరిత్రమంతయు పథికుఁడు దూరమునఁ జూచి, తన మనస్సులో అనుచున్నాఁడు—ఆహా! ఈగ్రామమందు సంప్రదాయము ఎంతబాగుగా నున్నది; ఎవఁడేని పరదేశిపురుషుఁడు వచ్చిన వానిని సత్కారముతో ఇంటికిఁ దీసికొనిపోవుదురు; నేను చెట్టుక్రింద కూర్చుండుటవలన నన్ను ఎవ్వఁడును జూడలేదు; ఎవ్వఁడును పిలువలేదు; అని యెఱిఁగి, ప్రసిద్ధమైన హానుమానులగుడికిఁ జేరెను. చేరి, ఎవ్వఁడైనవచ్చును, నన్ను పిలుచును, సమారంభముతోడఁ దీసికొనిపోవును; అని మార్గప్రతీక్ష చేసికొనుచు కూర్చుండెను; అర్ధరాత్రమువఱకు ఎవ్వఁడును రాలేదు; జఠరాగ్ని ప్రదీప్తమాయెను; అపుడు గ్రామమందు భిక్షమెత్తుటకు పోయెను; అందఱును తలుపులుమూసి పండుకొనిరి; తలుపుతట్టుటకు ప్రారంభించెను; పరదేశిని దొంగయని ఎఱిఁగి, జనులు కొట్టికొట్టి, ప్రాతఃకాలమువఱకుఁ గట్టియుంచిరి. ఈకథవలనఁ జూడుము—

జన్మాంతరభక్తిమత్పురుషుఁడు పరమాత్మకు జామాతవలె ప్రియుఁడుగాను, భక్తిహీనపురుషుఁడు పథికునివలె ఉదాసీనుఁడుగాను ఉండును; ఆప్రియపాత్రుఁడైన సద్భక్తునకు అగునట్లు నాకును సహజముగా ఉపదేశమగుచున్నదని శఠుఁడు ఎఱుఁగుట అవిద్యయొక్క మాహాత్మ్యమే.

కొందఱు జిజ్ఞాసువులు దుర్ఘటసేవచే ఆచార్యుని ప్రసన్నునిఁ జేసి, బ్రహ్మజ్ఞానము లభించినారని సంగతులు పురాణమునందు ప్రసిద్ధముగ నున్నవి.

సారాంశము—ఎవ్వని కడుపునందు ఆఁకలి కలుగునో, వాఁడు సహస్రకార్యములుచేసి, ఉదరశాంతి చేయును; ఎవ్వనికి ఆఁకలి లేదో, వానికి పాత్రముమీఁద వడ్డించినఅన్నముకూడ భక్షించుట అశక్యమే. [ఈసంగతి అనుభవసిద్ధము.] అట్లు ఎవ్వనికి బ్రహ్మజ్ఞానవిషయమందు ఆఁకలి ఉన్నదో, వాఁడు ఎన్ని ఉపాయములచేతనైనను ఆచార్యుని ప్రసన్నుఁ జేసి, బ్రహ్మజ్ఞానము సంపాదించును; ఎవ్వనికి ఆఁకలిలేదో, వానికి ఒక నమస్కారము చేయుటకూడ కష్టమే.

ఈప్రకారముగా విచారాబ్ధియొక్క ఈతృతీయతరంగమునందు చెప్పినట్టి గురుశిష్యలక్షణములు తెలిసికొని, యెవఁడు గురువునకు శరణాగతుఁడగుచున్నాఁడో, అతఁడు శ్రీగురుకృపవలన అత్యంతదుఃఖరూపమైన భవసముద్రమును దాఁటి పరమానందసామ్రాజ్యమును బొంది కృతార్థుఁడగుచున్నాఁడు.

ఇది శ్రీగురుశిష్యలక్షణము, గురుభక్తిఫలప్రకారనిరూపణమను
తృతీయతరంగము సంపూర్ణము.

యేమి ? అట్లై అత్యుచ్చ్రియములైన శిఖరములుగల మహామేరు మందరాదికథరాధరములెల్ల నొకటిగారాశిపోసిన నాపాపము యొక్క కూటములాయేమి? నేనిదివఱకు చేసినదేమి?

శిశుత్వమెల్ల ఆటయందు గడిచిపోయె; యౌవనము వచ్చినంత వయఃప్రాదుర్భావరూపమయిన భూతావేశమున ఇది గ్రాహ్యము, ఇది త్యాజ్యము, అనువివేకమువదలి కామాంధుఁడనై నిరంతరము వ్యవసాయి హాలికపశువువలె దినములు గడిపితిని. ద్విపాత్పశువైన నేను ఇట్లే ఇదివఱకు ప్రవర్తించితిని; అనేక ప్రకారముల విషయోపభోగము చేసితిని; అనేక స్త్రీలతో రమించితిని; ఇంత యేల నే నుపభోగింపనివిషయమే లేదు; నేనాచరింపని పాపమే లేదు; ఎట్లనఁగా—వాయసము భుజింపని పదార్థము లేదు.

పదంపడి త్రిభువనమల్లులైన యష్టరాష్ట్రసాది శత్రువుల రూపుమాపి, వసుధ నిష్కంటకముగా సామ్రాజ్యవైభవమును భవించితిని; నాపరాక్రమము విని సకలవీరులు చకితులగుదురు; నాఐశ్వర్యము చూచి ఇంద్రుఁడును సిగ్గుపడును; మఱియు నాయశము దశదిశలందు నిండెను; అయినను విచారదృష్టిచే చూచినయెడల ఇదంతయు అహంకారద్వారమున జన్మమృత్యువునకు, మఱియు అధర్మద్వారమున నరకమునకు సాధనముగానున్నది.

ఇట్టి నింద్యసాధనములందు, మఱియు; ఱుణికవైభవమందు రమమాణుఁడై చదివినమూఢుఁడనైనట్టి నాకు ధిక్కారము

డని. నేనెవ్వఁడను? ఈవిభవ మెవ్వనిది? ఈవిచారము నేను చేయలేదు; సకలైశ్వర్యమునకుప్రభువు షడ్గుణైశ్వర్యసంపన్నుఁడైన పరమాత్మయేయున్నాఁడు; ఇది నేనెఱుఁగను; నాజ్ఞానమునకును, నావైభవమునకును ధిక్కారముండని.

ఓనారాయణా! నిన్ను మనఃపూర్తిగా ఉపాసన చేయలేదు; నీచరణారవిందప్రాప్తికొఱకు సుకృతజనులు సర్వము విడిచి, అరణ్యమందుండి, యోగాచరణము, తపశ్చరణము చేయుదురు; అట్టినీగుణములను వాక్కుతో నేనెన్నఁడు పాడనైతిని; నీప్రాప్తికొఱకు ముముక్షుజనులు సాధనచతుష్టయసంపన్నులై శ్రీగురుచరణము శరణము పొందుదురు; అట్టి విద్యానిధివి, కరుణాసాగరుఁడవు, సర్వజ్ఞుఁడవు అనాదిగురువైన నిన్ను మనస్సునందునిలిపి స్నేహభావముచేత యెన్నఁడును స్మరణము చేయనైతి; కేవలము భూభారముగా నుంటిని; అట్టి దుర్బుద్ధిగలపామరుఁడైన నాకు ధిక్కారముండని.

ఓసర్వేశ్వరుఁడా! నిన్ను భజనము చేయనివాఁడెవఁడున్నాఁడు? పశువు చేయలేదందమా? యనినగజేంద్రుఁడు పశువుగాఁడా? వాఁడును నిన్ను భజించి నీచరణలాభము పొందెను. పక్షిచేయలేదందమా? గరుడుఁడు పక్షిగాఁడా? వాఁడును నిన్ను భజించి నీవాహనము గాలేదా? ప్రసిద్ధదురాత్ముఁడైన సర్పరాజును నిన్ను భజించి నీకు శయ్యయైయున్నాఁడు. సారాంశము—సకలాధమాధముఁడను, పాపశిరోమణిని, మనుష్య

పశువులలో నికృష్టుఁడనైన నేను ఒక్కఁడే భగవద్భజనవిముఖుఁడను; అట్టి నాకు ధిక్కారముండని.

ఓపరమేశ్వరా! నావంటిపాపి లేఁడు. ఓదేవుఁడా! నాయపరాధములన్ని స్మరించుకొన్న ఇట్టి యనుతాపకాలమందును నీనామోచ్చారణము చేయుటకు నాకు సిగ్గవుచున్నది; పాపిని! అపరాధిని! క్షమింపుము; దేవుఁడా!

[రాజసభావృత్తాంతము.]

ఈప్రకారముగా రాజు మనస్సులో అనుతాపముంచుకొని, నిశ్చయము చేసుకొనెను; ఏమనఁగా—రాజ్యము పుత్రులకొప్పగించి, తాను భగవత్ప్రీతికొఱకు అరణ్యమునకు పోవలయును. తరువాత మంత్రినిపిలువనంపి, తనమనస్సులోని సకలార్థమును నివేదించెను. తరువాత రాజుయొక్క అభీష్టసిద్ధికొఱకు ప్రతినిధి సకలమంత్రులయొక్కయు, సకలపండితులయొక్కయు సభగూర్చి, రాజపుత్రులను పిలుచుకొనివచ్చి, వారితో రాజు నెదుట రాజుపరముగా తానే మాటలాడుట కారంభించెను.

మీరో, సకలగుణసంపన్నులగు సుపుత్రులరు; తండ్రి సద్గతికొఱకు ప్రయత్నముచేయుట సత్పుత్రులకు కర్తవ్యము; అట్లె పితృధనవిభాగము తనజీవితకాలములో తండ్రిచేయఁడేని ముందు కలహమునకు కారణమగును; ఇదియనుగాక నేను ఇదివఱకు చాలదినములు రాజ్యము చేసితిని; ఇపుడు వార్ధక్యము సంభవించెను; అయినను ఇదివఱకు భగవత్ప్రీతికొఱకు ధర్మానుష్ఠానము నాకు ఎప్పుడును ఘటిల్లలేదు.

నేనెవ్వఁడను, ఎచ్చటనుండివచ్చితిని, ఎచ్చటికిపోదును, ఇట్టివిచారము నేను చేయలేదు. ఈసంసారమనిన కేవలదుఃఖ సముద్రము; అందుకే ఇదిమొదలుగా గృహాదిమమతాది పరిత్యాగము చేసి, తపోవనమునందు భగవద్భక్తిచే కాలక్షేపము చేయవలెను; ఇట్టిది నామనోరథము మీరు సుపుత్రులు గనుక పరిపూర్తి చేయవలెను; అందువలన సకలవిద్యారాజనీతిప్రవీణులగు ఇట్టి ముద్దురుసుపుత్రులు ముల్లోకములరాజ్యము నిర్వహింపవలెను.

ఈప్రకారముగా ప్రతినిధిచెప్పినవెనుక రాజపుత్రులేమి చెప్పుదురని వినుటకొఱకు రాజు మొదలు సకలజనులమనోవృత్తి శ్రోత్రద్వారమున కుతూహలపడెను; అయినను ఆసమయమందు రాజపుత్రులముఖకమలములు మ్లానములాయెను; నేత్రముల నుండి అశ్రుధారలు దొరిగెను; ఏ ఉత్తరమీక స్తబ్ధులై నిలువఁబడిరి. ఇదిచూచి, అందరికిట్లుతోఁచెను—ఏమి తండ్రివైరాగ్యావస్థచూచి, వియోగమగునని సత్పుత్రులకు దుఃఖమైనదాయేమి?

యోగ్యమే— పితృభక్తులైనవారికి పితృవియోగము సహించుట దుర్భరము. ఇప్పుడు వీరిని ఎక్కువగా అడుగరాదు; ఇంకొక్కసారి సభచేసి, నాలుగు సమాధానపుమాటలు చెప్పి, వీరిమనస్సును వశము చేయవలయును. ఈప్రకారముగా సభాసదులును రాజును విచారముఁ జేసికొని, సభచాలించిరి. సకలపండితులు తమతమయిండ్లకు పోయిరి; రాజునులేచి, స్నానమునకు పోయెను.

[రాజపుత్రులపరస్పరసంవాదము.]

ఈప్రసంగమందు ముగ్గురురాజకుమారులు ఏకాంతస్థల మునకు పోయి, పరస్పరము తమలోతాము విచారము చేసిరి; అందులో పెద్దవాఁడైన తత్త్వదృష్టి ఇట్లనియె—బాలులారా! తండ్రి యుండని, తల్లి యుండని మఱియు ఎవ్వరేని యుండని, తనకుతానే ప్రియుఁడు. [నవా అరే పుత్రాణాం కామాయ పుత్రాః ప్రియా భవన్తి ఆత్మనస్తు కామాయ పుత్రాః ప్రియా భవన్తి. బృహదారణ్యకోపనిషత్తు] చూడుఁడు—మనతండ్రి కర తలమందలి స్ఫోటమువలె ఇదివరకు మనల లాలించి తుదకు తన సుఖముకొఱకు మనలను రాజ్యభారరూపభవగర్తమందు పడఁ ద్రోసి, తానుమాత్రము తప్పించుకొని, నిర్బోధమైన తపోవనము నకుపోయి, సచ్చిదానందుఁడైన భగవంతుని చింతనము చేయుచు కూర్చుండవలయుననుచున్నాఁడు.

ఆత్మకల్యాణహర్షోత్కర్షముచేత తనప్రాణముకన్న ఎక్కు వగా కాపాడిన ప్రియపుత్రులను తనచేతితోనే భవసముద్రమున నెట్లు పడఁద్రోయుదునని విచారలేశమును చేయఁడు గదా! చూడుఁడు—అన్యపదార్థమువలన దుఃఖమగునేని వానినుండి మనలరక్షించుటను మనోధైర్యమున నుండునట్టి మనలను ఆ మన తండ్రియే తనచేతితోనే తానే దుఃఖజాలమున తగిల్చి, తాను సుఖసాధనమందు ప్రవృత్తుఁడు గావలయుననుచున్నాఁడు. కృష్ణ! కృష్ణ! నారాయణా! దీనినుండి తప్పించుటకు నీవుదక్క వేఱే యెవ్వఁడు గలఁడు? తమ్ములారా! ఇపుడేమిచేయవలెను! ఏమియుఁ దోఁపదు.

ఇంతచెప్పి, స్తబ్ధుఁడై నిలిచెను. ఇంతలో మధ్యముఁడైన అదృష్టదృష్టి పురస్సరుఁడై చెప్పనారంభించెను—

సోదరులారా! చూడుఁడు— సకలప్రాణులు తమతమ అదృష్టకర్మముచేత బద్ధులు. "సుఖస్య దుఃఖస్య న కోఽపి దాతా" "మాతా పితా వా తనయస్సఖా వా న కర్మబన్ధాత్పరిమోచయంతి" ఇత్యాది శాస్త్రోక్తులున్నవి. నాకిదితోఁచుచున్నది— మనలను తండ్రి దుగఖసముద్రమున ముంచుచున్నాఁడనునది భ్రాంతిమాత్రము. ఏలయన—మనమెట్లు స్వస్వకర్మబద్ధులమో, మనతండ్రియు నట్లే స్వకర్మబద్ధుఁడు.దీనిలో నింతియ భేదము— ఇప్పుడు తండ్రియొక్క అశుభకర్మభోగాస్తమయకాలము, మఱియు, శుభకర్మభోగోదయకాలము వచ్చినది; అట్లె మనశుభకర్మభోగాస్తమయకాలము, మఱియు అశుభకర్మభోగోదయకాలము వచ్చినది. ఉండని. ప్రారబ్ధకర్మముయొక్క నివృత్తి భోగములేక కాదు; ఇది దైవసంకల్పము; దానియెదుట ఎవ్వనిదేమి జరుగును?

ఇంతలో తర్కదృష్టియనువాఁడు కనిష్ఠుఁడు పురస్సరుఁడై నిలచి యిట్లనెను— జ్యేష్ఠులారా! నాకిట్లు తోఁచుచున్నది—

ఇప్పుడిట్లు విచారముచేయుచు నూరకుండుట అనుచితము. ఏలయన— ప్రొద్దుపొడిచినతోడనే సభగూర్చి, మనలను జనకుఁడు పిలిపించును. అటుపోయినవెనుక సభలో పలువురు పలువిధముల నుపదేశవాక్యములచేత మనమనమును శైవసముచేసి కొన సమకట్టుదురు. వారిమాటల నాదరింపమేని, ప్రత్యక్షముగ నీతి దొలఁగినజాడగాన్పించును.

ఒకటైన మనమంగీకరింపమేని, తండ్రి మనల నప్పుడు చెఱ నుంచుటకన్న కొఱంతయేమి చేయును? అంగీకరింతుమా అప్పుడ గృహస్థులై ముగ్గురు ముల్లోకములనడచుమార్గమునే యవలం బింపవలెను; మఱేయు, వేర్వేఱయి భువనముల ఆధిపత్యము వహింపవలయును. ఇది భువనత్రయమార్గము గాదు; మఱే మనఁగా— కాలత్రయాబాధితమైన దుర్గతిమార్గమే.

ఏలయన— సర్వకాలము రాజ్యభారభరణమందు మఱేయు విషయోపభోగమందు నిమగ్నులై యుందుము. దానిలో సాధుమానసరాజహంస మగు పరమాత్మయొక్క చింత నము ఎంతదవ్వుననో, యుండును; మఱేయు విషయపంకమందుఁ బురుగులను బోలినమనలఁ బామరవిషయజనులసంగతియను కాకగృధ్రములు సారెకు ముక్కునఁ బొడుచుచుండును.

అప్పుడు ఒకరినొకరు చూచి, పరస్పరము విచారమువలన త్రివిధతాపముల విశ్రాంతియగునాయని డాఱడిలియుండుట యొక్కింతైన యొనగూడదు గదా! ఏలయన— మనముండు చోటులు వేర్వేఱయి బహుదూరమునసుండుటవలన కాలాంతర మందేని పరస్పరదర్శనమగుటయే ఘటిల్లదు. అందువలన అన్న లారా! నాకిపు డొకటియే యుక్తి తోఁచుచున్నది; అదే మనఁగా— ఇప్పుడు చాలవిచారముచేయక "యః పలాయతే స జీవతి" అను జంబుకమంత్రము నవలంబింపవలయును.

ఈప్రకారముగ కనిష్ఠునిమాట విన్నతోడనె జ్యేష్ఠు లిర్వురకు ఇంత ఆనందమాయెను— మరణోన్ముఖుఁ డైనవానికి అమృతలాభమైనంత. అంతట వారనిరి— తమ్ముఁడా! నీవు మాకు తమ్ముఁడవుగావు. అనఁగా మమ్ముల ననాథల సంరక్షించుట

కొఱకు అనాదిగురుడై సర్వజ్ఞుడైన పరమాత్మవు; వాడే నీ రూపముగా యవతరించెను. అందువలననే ఇట్టి యమృతము వంటి ఉపాయమును వెదకితివి. ఇట్లని వారిరువురు పరమహర్ష వివశులై వానిని కౌగిలించుకొని, అనేకప్రకారముల స్తుతి చేయ నారంభించిరి.

రాజపుత్రులశుభప్రయాణము.

తరువాత అత్యంతనికటబంధువులగువారు ముగ్గురు తమలోతాము మిత్రభావవర్తనమునఁగూడి మిత్రాభావ [సూర్యాస్తము] వర్తనమును నెదురుచూచుచుండిరి. సూర్యాస్తమయ మెప్పుడగును; రాత్రి యెప్పుడువచ్చును; దేహళీఘటోల్లంఘన మెప్పుడుచేయుదము; నగరము వెడలి యెప్పుడుపోదము; ఈచింతతోడ నాదినమెల్ల నొకయుగముగాఁ గడపిరి.

రాత్రి అయినతోడనే సకలసుహృజ్జనసంబంధము విడిచి, సకలవిషయోపభోగములను విషసమానమనివిడిచి, సకలైశ్వర్య పదార్థములను వాంతియని విడిచి, సర్వాంగము భస్మోద్ధూళనము చేసికొని, ఒకొక్కఁడొకొక్కకౌపీనము ధరించి, చంకలో నొక కృష్ణాజినమునిమిడ్చి, చేతనొకకమండలువుఁ బూని, ఏకభావముతో, భగవన్నామసంకీర్తనము చేయుచుచేయుచు, ఉదీచిని గుఱించి, బయలుదేఱి, వెడలిపోయిరి.

వారు దారినడచుచు పరమాత్మయెవఁడు? నేనెవఁడు? ఈవిచారము చెప్పువాఁడెవఁడు? ఈభవసాగరము తరించుటెట్లు? పరమాత్మచరణసందర్శన మెప్పుడగును? ముక్తిసూక్తులపాడుట యెప్పుడు? అని ఇట్లు ఉత్కటజిజ్ఞాసావృత్తిప్రవాహమధ్యమున

చింతనము చేయుచుచేయుచు, క్షుత్తృషాశీతోష్ణతాపముల సహించుచు, శ్రీముక్తిపురీవారాణసీక్షేత్రమును చేరినవెనుక—

[రాజపుత్రులకు శ్రీగురుదర్శనము.]

భగవత్పాదాబ్జసంభూత నిర్ధూతసకలదురితయగు భాగీరథియందు స్నానముచేసి, విశ్వాధిష్ఠానుఁడు, విశ్వరూపుఁడగు విశ్వనాథుని దర్శనము చేసికొని, పంచక్రోశీప్రదక్షిణము చేసి, క్షేత్రవాసులగు సాధుసజ్జనులను దర్శనము చెయుచుచేయుచుఁ, దిరుగుచు, అచ్చట అత్యంతసుశోభితమైన [1] ఉపవనమందు ఒక వటవృక్షముక్రింద దోషరహితుఁడై [2] ఏకాగ్రచిత్తుఁడై అనేక శిష్యసంయుతుఁడై భస్మోద్ధూళితసర్వాంగుఁడు భద్రముద్రా ధారియై [3] భవతాపవిమోచకమగు వేదాంతశాస్త్రోపదేశము చేయుచుండిన నొకమహాపురుషుని అవలోకించిరి.

వారి కథఁ డిట్లనుపడెను— కైలాసగిరియందు సనకాది మునిజనులకు భద్రాసనాసీనుఁడై ఉపదేశముచేయు ప్రమథ నాయకుఁడో, యనునట్లు; లేక ద్వారావతిలో ఉద్ధవాక్రూరా

---

1 తరువులయొక్క ఘనత వనములశోభ, శాఖలయొక్క ఘనత తరువులశోభ, పల్లవములయొక్క ఘనత శాఖలశోభ ఈత్రివిధప్రకారములైన ఘనతలతో యుక్తమగుటవలన అత్యంతశోభితము.

2 చౌర్యము, జారత్వము, హింస ఈమూఁడు శరీరదోషములు. నింద, అసత్యము, కఠోరత, వాచాలత ఈనాలుగు వాణీదోషములు. తృష్ణ, చింత, బుద్ధిమందత ఈమూఁడు మనస్సుదోషములు. ఇట్టి నృసింహతాపనీయోపనిషదుక్తములైన దశదోషములచే రహితులై.

3 హస్తగతాంగుష్ఠతర్జనీసంయోగమువలన భద్రముద్ర కలుగును; దీనిని లంపాముద్ర, తర్కముద్ర, జ్ఞానముద్రయుఁ నందురు.

దులకు ఉపదేశము చేయు శ్రీకృష్ణపరమాత్ముఁడా యనునట్లు. వెనుక ఆ రాజపుత్రులు సాష్టాంగప్రణామము చేసి, వారిఆశ్ర మమునకుఁ బోయి, మనోభావమురీతిగా సేవలు సలుపుచుండిరి.

[శ్రీగురుప్రసన్నత.]

ఈప్రకారముగా ఆఱునెలలైనవెనుక ఒకనాఁడు కృపా సింధువు సద్గురుమూర్తి ప్రసన్నముఖుఁడై వారిని విచారించెను- బాలకులారా! మీరెవ్వరు? మీరేమిగోరివచ్చితిరి? మీసకల వృత్తాంతము మాకుఁదెలుపుఁడు. ఇట్లు సద్గురుముఖచంద్రనిర్గతా మృతరూపభాషణము శ్రవణముచేసి, ముగ్గురు సాష్టాంగప్రణా మము లొనర్చి, గుర్వాజ్ఞానుసారము ఎదుటఁ గూర్చుండిరి. జ్యేష్ఠుఁడు తత్వదృష్టి పురస్సరుఁడై సమిత్పాణియై విన్నవించెను-

[శిష్యునియొక్క శరణాగతిపూర్వకసంభాషణము.]

ఓభగవంతుఁడా! మేముముగ్గురు అన్నదమ్ములము శుభ సంతతిమహారాజుకుమారులము. భగవద్దర్శనాపేక్షచేత శ్రీచరణ ములనాశ్రయించి యున్నాము. మేమో, సంసారతాపముచేత తప్తులము; స్వామివచనము భవానలోపశాంతిచేయునని ఎఱిఁగి, సేవాతత్పరులమయి యున్నవారము. ఇపుడు మాకు కల్యాణ మగు మార్గమునకు దర్శకము భగవత్పాదాబ్జములే.

ఈప్రకారముగ వారి సవినయసంభాషణము విని కృపా నిధానమగు శ్రీగురునాథుఁడు అమృతవాక్కులతో భాషించెను-

[ఉత్తరసంవాదమునకు ఉపోద్ఘాతము.]

ఈచతుర్థతరంగము మొదలుకొని బ్రహ్మవిచారమేది గలదో, అది గురుశిష్యసంవాదరూపముగా నుండును; ఆసంవా దమునకు సంవాదకులు ఈ గురుశిష్యులేయని తెలియవలెను.

శ్రీగురువు ప్రసన్నముఖముచే తనతో భాషణము చేయు సమయముఁ జూచి, తనభాగ్యోదయమని ఎఱిఁగి, దీనతాపూర్వక ముగ అగ్రజుఁడైన తత్వదృష్టి భవబంధవిమోచకమయినట్టి ప్రశ్నచేయుట కారంభించెను—

70. తత్వదృష్టియొక్క మోక్షేచ్ఛాసూచకప్రార్థన.

ఓభగవంతుఁడా! మీరు కృపానిధానులు. సదాశివు నితో సమానులు. సర్వజ్ఞులు. ఓభగవంతుఁడా! నేను జననమర ణాదికమగు ఏ దుఃఖరూపసంసారము గలదో, దానికి భయపడి యున్నాను; అందువలన కరుణచేసి, తన్నివృత్త్యుపాయమును జెప్పుఁడు.

ఓగురుఁడా! మేము కర్మోపాసనానుష్ఠానము చాల చేసియు దానివలన మాకు వాంఛితఫలమేమో, గాలేదు; వ్యర్థస్తముగా సంసారబంధము "యథా పంకేన పంకాంభఃసురయా వా సురాకృతమ్" [1]ఈన్యాయమున అధికమే యగు చున్నది; అందువలన కృపచేసి, మీరు వేఱే ఉపాయమును జూపుఁడు; అదిచేసి, నేను కృతార్థుఁడనగుదును.

71. 70 గతప్రశ్నకు ఉత్తరము—మోక్షేచ్ఛ యొక్క భ్రాంతిజన్యతాప్రతిపాదనపూర్వక మయిన మహావాక్యోపదేశము.

దుఃఖనివృత్తిని, పరమానందప్రాప్తిని మోక్షమందురు; తత్కామన శిష్యుని హృదయమునందు చూచి, తత్సాధనమైన

1 చరణమునకు కొంచెముబురద తగిలినపుడు ఎక్కువబురదచే తుడుచుట, లేక కొంచెముకల్లుచేత తడిసినఘటము ఎక్కువకల్లుచే కడుగుట.

వేదో క్తజ్ఞానమును చెప్పనారంభించెను. యద్యపి జ్ఞానస్వరూపము అనేకశాస్త్రములందు భిన్నభిన్నప్రకారములుగా వర్ణించి యున్నారు; తథాపి జీవబ్రహ్మలభేదమును దూరముచేయునట్టి ఏ జ్ఞానము గలదో, అదియే వేదమందు మోక్షసాధనమని చెప్పఁబడినది; దానినే ఇచ్చట గురువు శిష్యునికి చెప్పుచున్నాఁడు.

ఓశిష్యుఁడా! జన్మమరణాది సంసారనివృత్తికొఱకును, పరమానందప్రాప్తికొఱకును ఏ ఇచ్ఛ నీకు పుట్టినదో, తదుత్పత్తి భ్రాంతివలన అయినది; ఇట్లు నీవెఱుఁగుము ఏలయన— నీవు స్వతః పరమానందస్వరూపుఁడవు; కనుక తత్ప్రాప్తీచ్ఛ పుటిల్లదు; ఏవస్తువు అప్రాప్తమో, తత్ప్రాప్తీచ్ఛ జనించును; నీస్వరూపము సదాప్రాప్తము; తత్ప్రాప్తీచ్ఛ భ్రాంతిగాక ఎప్పటికిని పుటిల్లదు. మఱియు జన్మము మొదలగు సంసారము ఎప్పుడైనను నీయందు కలుగుపక్షమున తన్నివృత్తీచ్ఛ పుటిల్లును; ఆ సంసారలేశమును నీయందు లేదు; ఇట్టి ఈ అనుత్పన్నదుఃఖనివృత్తియందును ఇచ్ఛ భ్రాంతిలేక పుటిల్లదు. ఓశిష్యుఁడా! జన్మమరణరహితమైన యేచైతన్యరూపబ్రహ్మము గలదో, అది నీవుగానున్నావు; కాఁబట్టి నీవు నీహృదయమందు జన్మాదిభేదమును తెలియకుము.

72. ప్రశ్న—ఆత్మయానందరూపుఁడైనపుడు విషయసంబంధమువలన ఆనందభానము గాఁగూడదు?

ఓభగవంతుఁడా! నాయాత్మ ఆనందస్వరూపుఁడైనప్పుడు విషయసంబంధమువలన ఆనందభానము నాయందుఁ గాకుండ

వలనేగదా! అదియో, అగుచున్నది; కాబట్టి ఆత్మ ఆనంద రూపుడు గాడు?

73. 72 ప్రశ్నకు ఉత్తరము—అంతర్ముఖ వృత్తియందు ఆనందభానము. విషయము నందు ఆనందము లేదు.

ఓశిష్యుడా! ఆత్మతో విముఖమైన బుద్ధి ఎవ్వనికిఁ గలదో, అట్టి పురుషునకు విషయేచ్ఛ యగును; [ఈస్థానమందు భోగసాధనము ఏది గలదో, దానిని విషయమందురు; గనుక విషయశబ్దముచే స్త్రీధనపుత్రాదికముయొక్కయు గ్రహణము చేయవలయును.] ఆవిషయేచ్ఛవలన బుద్ధి చంచలమగును; ఆచంచలబుద్ధియందు ఆత్మస్వరూపానందముయొక్క ఆభాసము [ప్రతిబింబము] గానేరదు; ఎప్పుడు ఇచ్ఛయొక్క విషయము ప్రాప్తమగునో, అపుడు బుద్ధి క్షణమాత్రము శాంతమై అంతర్ముఖవృత్తియగును; ఆయంతర్ముఖవృత్తియందు ఆత్మస్వరూపానందముయొక్క ప్రతిబింబమగును; ఆప్రతిబింబానుభవమువలన పురుషునకు వక్ష్యమాణరీతిగా భ్రాంతి యగును; "నాకు విషయము వలన ఆనందలాభమయినది" అయినను యథార్థముగా విషయమందు ఆనందముండదు.

విషయమందు ఆనందముండినయెడ ఒకవిషయముచే తృప్తుడైన పురుషునకు ఆ విషయము సమీపమున నుండఁగా ఎప్పుడు వేఱువిషయమునందు ఇచ్ఛ యగునో, అప్పుడు వానికి ప్రథమవిషయమువలనను ఆనందము గావలసెఁగదా! అదియో, గావ్యటలేదు. మారీతిగానో, ద్వితీయవిషయేచ్ఛాకాలమందు స్వరూపానందముయొక్క భానము ఘటిల్లదు. ఏలయన—

అప్పుడు అన్యవిషయేచ్ఛచే బుద్ధి చంచలమగును; దానియందు ప్రతిబింబము ఘటిల్లదు. [స్పష్టముగా కనఁబడదు]

లేక విషయమునందే ఆనందము నంగీకరించినయెడ ప్రియ పుత్రుని లేక ఎవనినైన అత్యంతప్రియుని ఆకస్మికముగా బహు కాలానంతరము చూచినపుడు చూచినతోడనే మొదట ఏ ఆనందమగునో, ఆయానందము సర్వకాలము నుండవలసియుండును. ఏలయన—ఆనందమునకు హేతువైన ఏపురుషుఁడు గలఁడో, వాఁడు వానికి సమీపముగా నున్నాఁడు. అయినను ఆయానంద మెల్లప్పుడు నుండుట లేదు; మారీతిగానైననో, మొదట మాత్రమె ఆనందము ఘటిల్లును; సర్వదా ఘటిల్లదు. ఏలయన—ఒకసారి ప్రియపురుషుని చూచి, వృత్తి శాంతమగును; మరల వృత్తి వేఱుపదార్థమునై పోవుటవలన చంచలమగును; దానియందు ప్రతిబింబము గానేరదు; ఈరీతిగా విషయమునందు ఆనందము లేదు.

లేక విషయమునందే ఆనందము నంగీకరించినయెడ సమాధి కాలమందు ఏ యోగానందభానమగునో, అది గాకుండవలసి యుండెను. ఏలయన—సమాధియందు ఏవిషయముయొక్క సంబంధము లేదు. [1]

లేక విషయమందే ఆనందము నంగీకరించినయెడ సుషుప్తి యందు [2] ఆనందముయొక్క భానము గాకుండవలసియుండెను; ఏలయన— సుషుప్తియందును ఏ విషయసంబంధము లేదు.

---

1 సమాధియందు విషయము లేదు ; ఈసంగతి ఆఱవతరంగమునందు సవిూపముగ తెలియఁబడును.

2 సమాధిదృష్టాంతము సర్వులకు అనుభవవిషయము గాకపోవుటచేత అరుచి పుట్టుటవలన అన్యమయిన సుషుప్తిదృష్టాంతమును చెప్పుచున్నాఁడు.

ఈరీతిగా విషయమునందు ఆనందము లేనే లేదు; మఱే మనఁగా—సకలస్థానములందు ఏ ఆనందము ప్రతీత మగునో, అది ఆత్మస్వరూపానందమే; వేఱుగాదు. ఇందుకొఱకు వేదము నందు వ్రాయఁబడినది—ఆత్మస్వరూపానందముచేతనే సకలానందవంతుఁడై నాఁడు.

74 ప్రశ్న—జ్ఞానికిని అజ్ఞానికివలె విషయేచ్ఛయును విషయముచే సుఖజ్ఞానమును అయినదా లేదా?

ఓభగవంతుఁడా! మీరు విషయసంబంధమువలన ఏ ఆత్మానందమునొక్క భానమును పూర్వము చెప్పితిరో, అది అజ్ఞానిపురుషున కగును; జ్ఞానికిఁ గాదు. ఏలయన—ఆత్మకన్న విముఖమైనబుద్ధి ఎవ్వనిదో, యని ప్రస్తాపించితిరి; ఆత్మకన్న విముఖబుద్ధి అజ్ఞానికిఁ గలుగును; జ్ఞానికిఁ గానేరదు; కాఁబట్టి మీరు ఇప్పుడు జ్ఞానియొక్క విచారము చెప్పుఁడు; జ్ఞానవంతునకు విషయేచ్ఛయును, తత్సంబంధమువలన ఆత్మానందభానమును అగుచున్నదా లేదా?

75. 74--గతప్రశ్నకుత్తరము—ఆత్మవిముఖులు ఇద్దఱును విషయానందము స్వరూపానందముకన్న అభిన్నము.

ఓశిష్యుఁడా! పూర్వము ఎవని నేనువిముఖుఁడని అంటినో, వాఁడు కేవలము అజ్ఞాని గాఁడు; జ్ఞానవంతుఁడును వ్యవహార మందెప్పుడు [1] వచ్చుచున్నాఁడో, అప్పుడు వాఁడు తత్వమును

---

1 ఎప్పుడు జాగ్రదాకారవృత్తి యగునో, అప్పుడు స్వప్నాకారము గానేరదు; ఎప్పుడు స్వప్నాకారవృత్తి యగునో, అప్పుడు జాగ్రదాకారము

మఱచిపోవును; అప్పుడు జ్ఞాని గూడ ఆత్మవిముఖుఁ డగును. మఱియు జ్ఞానవంతునిబుద్ధి సదా ఆత్మాకారముగా నుండెడుపక్షమున వానికి భోజనాదివ్యవహారములు సంభవింపవు; కనుక వ్యవహారకాలమందు జ్ఞాని గూడ అజ్ఞానివలె ఆత్మవిముఖుఁ డగును.

ఈరీతిగా ఆత్మవిముఖబుద్ధి ఇద్దఱికి ఘటిల్లుచున్నది; అయినను ఇద్దఱిలో అజ్ఞానియొక్క బుద్ధి సదా ఆత్మవిముఖముగా నుండును; జ్ఞానిబుద్ధి ఒకానొకప్పుడు [వ్యవహారకాలమందు] ఆత్మవిముఖముగా నుండును. అప్పుడు జ్ఞానికిని విషయేచ్ఛ మఱియు విషయసంబంధమువలన ఆత్మస్వరూపానందభానము

గానేరదు. అట్లు జ్ఞానవంతుని బుద్ధియును ఎప్పుడు ఆత్మాకారమగునో, అప్పుడు అనాత్మాకారము గానేరదు; ఎప్పుడు అనాత్మాకారమగునో, అప్పుడు ఆత్మాకారము గానేరదు.

ఏకాంతఃకరణమునందు ఏకకాలమునందు భిన్నభిన్నవిషయాకారములై సామాన్యవిశేషరూపములైన రెండువృత్తులు కలిగినను రెండువిశేషవృత్తులు కలుగవు. అందువలన అన్యవ్యవహారమునందు సంలగ్నుఁడైన పురుషునకు ఎట్లు పెట్టెలో మనస్ఫూర్తిగా నుంచినద్రవ్యముయొక్క విస్మృతి కలిగి వ్యవహారసమాప్తి అయినపిదప తద్ధనస్మృతి కలుగునో, అట్లు జ్ఞానవంతుని బుద్ధియును వ్యవహారమునందు విశేషసంలగ్నమయినప్పుడు వానికి తత్త్వముయొక్క విస్మరణము కలుగుచున్నది; పునరపి వ్యవహారమునుండి విశ్రాంతి పొందినప్పుడు పూర్వమువలె తత్త్వముయొక్క స్మరణమగుచున్నది. అందువలనే భగవంతుఁడైన భాష్యకారుఁడు శారీరకభాష్యప్రథమాధ్యాయ ప్రథమపాదమునందు చెప్పియున్నాఁడు—వ్యవహారమునందు జ్ఞానవంతుఁడును పతితువలె వ్యవహరించుచున్నాఁడు.

అజ్ఞానికివలెఁ గలుగును; ఆ ఆనందభానమందు ఇద్దఱికియొక్క పద్ధతి సమానముగా నున్నది

అయినను పరస్పరమందు ఇట్టి భేదమున్నది—ఎప్పుడు విషయసంబంధమువలన ఆనందభానమగునో, అప్పుడు జ్ఞాని ఈరీతినెఱుఁగును—ఈ ఆనందము నాస్వరూపముకన్న భిన్నముగాదు; నాప్రతిబింబమే యగును; కనుక జ్ఞానికి విషయభోగమందును సమాధి [1] గలదు. అజ్ఞానికో తనస్వరూపానందమని [2]తెలియదు; మఱేమనఁగా—ఆయానందము విషయమువలన ప్రాప్తమైనదని భ్రాంతియగును

76 ప్రశ్న—జన్మాదిదుఃఖము దేనియందున్నది?

ఓభగవంతుఁడా! మీరు చెప్పితిరి—"నీవు పరమానందస్వరూపుఁడవు" దానిని నేను బాగుగానె గ్రహించితిని; మఱియు మీరు చెప్పితిరి "జన్మమరణాదిసంసారదుఃఖము నీయందు లేదు; కాఁబట్టి తన్నివృత్తి ఘటిల్లదు." దానియందు నాకు సందేహమున్నది—జన్మాదిదుఃఖము నాయందు లేనియెడ దేనియందున్నది; నాకన్న భిన్నమైన దాని ఆశ్రయము మీరు కృపచేసి, చూపవలయును; అనఁగా దానియందు సకలసంసారదుఃఖము నెఱిఁగి, నేను నాయందు అంగీకరింపకుందును.

---

1 ఇక్కడ ఏసమాధిని చెప్పినాఁడో, అది స్వరూపానుసంధానమైన సమాధిగుణముయొక్క సమతాలేశముచే "సింహోదేవదత్తః" ఈవాక్యన్యాయమున ఏకదేశి మాత్రముగా నున్నది.

2 ఆత్మ ఆనందరూపుఁడు; ఈఅర్థము ఆఱవతరంగమునందు విస్తరముగ చెప్పఁబడును.

77. 76 ప్రశ్నకు త్తరము——జన్మాదిదుఃఖము ఎక్కడను లేదు.

ఓశిష్యుఁడా! ఈసంసారదుఃఖమే[1] లేదు; నాయందును లేదు; నీయందును లేదు; ఇంకెవ్వరియందును లేదు. ఇట్టి పదార్థముయొక్క స్థానము నేమని యడుగుచున్నావు? ఏపదార్థమున్నదో, దానికి స్థానము సంభవించును; లేనిపదార్థమునకు స్థాన మెక్కడనుండును?

పరమార్థముచే అసిద్ధమై అధిష్ఠానాజ్ఞానమువలన ఏమిథ్యా పదార్థము ప్రతీతమగునో, ఆ పదార్థమునకును, తద్ జ్ఞానమునకును అధ్యాసమందురు. [అధ్యాసమందు దోషావేశోపవిచారము పూర్వము ద్వితీయతరంగమునందు చెప్పినారము]

[అధ్యాసవిచారము.]

అధిష్ఠానముకన్న విషమసత్తగల అవభాసమును అధ్యాసమందురు. ఇది ఒకలక్షణము. మఱియు తన అభావముయొక్క అధికరణమందు ఏ అవభాసము గలదో, దానిని అధ్యాసమందురు. ఇదిఒకలక్షణము. ఈప్రకారముగా శాస్త్రంబునందు అధ్యాసము రెండులక్షణములచే చెప్పఁబడియున్నది. భ్రాంతిజ్ఞానముయొక్క విషయమైన మిథ్యావస్తువు మఱియు భ్రాంతిజ్ఞానము ఈరెండుపదార్థములు అధ్యాసమునందు వర్తించు

1 ఎట్లు రజ్జువునందు వ్యావహారికసత్తాదృష్టిచే కల్పితసర్పముయొక్క అత్యంతాభావము గలదో, అట్లు బ్రహ్మంబునందు పరమార్థసత్తాదృష్టిచే కల్పిత జగత్తుయొక్క అత్యంతాభావము గలదు; ఆదియే సంసారదుఃఖముయొక్క నిత్యనివృత్తి.

చున్నవి; కనుక ఈ రెండుపదార్థములు చేరి అథ్యాసమనఁబడును. [అథ్యాసమునే వివర్తమనుచున్నారు.]

భ్రాంతిజ్ఞానముయొక్క విషయమైన మిథ్యావస్తువు, మఱియు భ్రాంతిజ్ఞానము ఈ రెండుచేరి, అథ్యాసమనఁబడును. ఇది అథ్యాసముయొక్క సామాన్యలక్షణము చెప్పఁబడినది. మఱియు ఉక్తమైన రెండుపదార్థములందు కేవలము మిథ్యావస్తువు అర్థాథ్యాసమని, కేవలము భ్రాంతిజ్ఞానము, జ్ఞానాథ్యాసమని చెప్పఁబడినది. వానిలో—

అర్థాథ్యాసము, స్వరూపాథ్యాసము, సంసర్గాథ్యాసము అనుభేదములచే ద్వివిధము—

ఏపదార్థముయొక్క స్వరూపము అనిర్వచనీయము పుట్టుచున్నదో, దానిని స్వరూపాథ్యాసమందురు. ఎట్లనఁగా—శుక్తియందు రజతము స్వరూపతః అనిర్వచనీయము పుట్టుచున్నది; అట్లు ఆత్మయందు అహంకారాదన్యాత్మపదార్థములు స్వరూపతః అనిర్వచనీయములు పుట్టుచున్నవి; అవి అన్నియు స్వరూపాథ్యాసములు.

ఏపదార్థముయొక్క స్వరూపము పూర్వసిద్ధమే ఉన్నది; [అది పారమార్థికము గానీ, లేక వ్యావహారికముగానీ] అయినను ఆపదార్థముయొక్క సంబంధమాత్రము అనిర్వచనీయము పుట్టుచున్నది; దానిని సంసర్గాథ్యాసమందురు. ఎట్లనఁగా—ముఖమును, దర్పణమును రెండుపదార్థములు పూర్వసిద్ధమై వ్యావహారికములుగా నున్నవి; ఆ రెండుపదార్థములయొక్క పరస్పరసంబంధమును లేదు; ఇట్లుండఁగా దర్పణమునందు ముఖముయొక్క ప్రతిబింబరూపసంబంధము ప్రతీతమగు.

చున్నది; ఆ సంబంధము అనిర్వచనీయముగ పుట్టుచున్నది. అట్లు "లోహితః స్ఫటికః" ఈస్థానమునందు రక్తపుష్పము, మఱియు స్ఫటికము ఈ రెండుపదార్థములు పూర్వసిద్ధమై వ్యావహారికములుగా నున్నవి; ఆ రెండుపదార్థములకు పరస్పరసంబంధము లేదు; ఇట్లుండఁగా పుష్పముయొక్క లోహితత స్ఫటికమునందు ప్రతీతమగుచున్నది; ఆ స్ఫటికమునందు పుష్పముయొక్క లోహితతాసంబంధము అనిర్వచనీయము పుట్టుచున్నది. అట్లు చైతన్యము పారమార్థికపదార్థము, అహంకారము వ్యావహారిక పదార్థము ఈ రెండుపదార్థములయొక్క పరస్పరసంబంధము లేదు; చైతన్యమునకు అహంకారమునందు అధ్యాసము లేదు; ఇట్లుండఁగా చైతన్యముయొక్క ఆత్మతారూపమైన తాదాత్మ్య సంబంధము అహంకారమునందు ప్రతీతమగుచున్నది; ఆ చైతన్య సంబంధమైన ఆత్మత అహంకారమునందు అనిర్వచనీయముగ పుట్టుచున్నది; అవి అన్నియు సంసర్గాధ్యాసములు.

అధ్యాసభేదములైన యే స్వరూపాధ్యాసము, సంసర్గాధ్యాసము గలవో, ఆ రెంటియందు ఆఱు భేదములు గలవు— మొదటిది కేవలసంబంధాధ్యాసము, రెండవది సంబంధసహాసంబంధ్యధ్యాసము, మూఁడవది కేవలధర్మాధ్యాసము, నాల్గవది ధర్మసహధర్మ్యధ్యాసము, ఐదవది అన్యోన్యాధ్యాసము, ఆఱవది అన్యతరాధ్యాసము—

(1) అనాత్మయందు ఆత్మయొక్క అధ్యాసమైనపుడు అనాత్మయందు ఆత్మయొక్క కేవలసంబంధాధ్యాసమే యగుచున్నది. దానియొక్క ఉదాహరణములు

ఇప్పుడు సంసర్గాధ్యాసలక్షణమునందు చెప్పఁబడి యున్నవి.

(2) ఆత్మయందు అనాత్మయొక్క సంబంధమును, స్వరూపమును రెండును అధ్యస్తమగుచున్నవి. ఎట్లనఁగా— బ్రహ్మాత్మ స్వయముగా అసంగపదార్థముండుటవలన వానిలో ఏ అనాత్మపదార్థముయొక్కయు సంబంధము ఘటిల్లదు; దానివలన ఏ అనాత్మపదార్థమును ఆత్మయొక్క సంబంధియనుట ఘటిల్లదు; అయినను గ్రహామైత్రీన్యాయమున [గ్రహామైత్రీవిచారము పూర్వము చెప్పఁబడియున్నది.] వ్యవహారమందు మూలావిద్యయొక్క బ్రహ్మరూపాత్మతో తాదాత్మ్యసంబంధమును, అవిద్యాసంబంధియని చెప్పఁబడినది; ఆ అవిద్యయొక్క తాదాత్మ్యసంబంధమును, సంబంధియైన అవిద్యయును బ్రహ్మాత్మయందు అధ్యస్తముగ నున్నవి. ఇది సంబంధసహసంబంధ్యధ్యాసము.

(3) స్థూలదేహవృత్తి గౌరతాదిధర్ములకును, మఱియు ఇంద్రియవృత్తి దర్శనాదిధర్ములకును ఆత్మయందు అధ్యాసమగుచున్నవి; వాని స్వరూపమునకు అధ్యాసము గానేరదు; ఈవిధముగా ఆత్మయందు దేహేంద్రియాదులైన అనాత్మపదార్థములకు కేవలధర్మాధ్యాసమే యగుచున్నది.

(4) సధర్మాంతఃకరణమునకు అనఁగా అంతఃకరణవృత్తి కర్తృతాదిధర్ములు, మఱియు స్వరూపతః అంతఃకరణము ఈరెంటిని ఆత్మయందు అధ్యాసమేది

గలదో, అని ధర్మసహితధర్మియొక్క అధ్యాసమని ఎఱుఁగవలెను.

(5) లోహాగ్నిన్యాయమున ఆత్మయందు అనాత్మకు, మఱియు అనాత్మయందు ఆత్మకు ఏ అధ్యాసమగుచున్నదో, దానిని అన్యోన్యాధ్యాసమందురు.

(6) రెంటియందు ఒకదానియొక్క అధ్యాసమునకు అన్యతరాధ్యాసమందురు. అనాత్మయైన అహంకారాదులందు ఆత్మయొక్క స్వరూపము అధ్యస్తము కానేరదు; ఆత్మయందు మాత్రము అహంకారాద్యనాత్మపదార్థములయొక్క స్వరూపము అధ్యస్తమగుచున్నది; దీనినే అన్యతరాధ్యాసమని ఎఱుఁగవలెను.

ఈప్రకారముగా అర్థాధ్యాసాంతర్గతములైన ఆఱు అధ్యాసములయొక్క స్వరూపము వేఱువేఱుగా ఎఱుఁగవలెను.

జ్ఞానముచే బాధయగుటకు యోగ్యమైన వస్తువు అధిష్ఠానమునందు స్వరూపముచే అధ్యస్తమగుచున్నది; దేహాదులైన అనాత్మపదార్థములకు అధిష్ఠానముచే బాధయగుచున్నది; కనుక దేహాదులైన అనాత్మపదార్థములకు ఎప్పటికిని ఆత్మయందు స్వరూపాధ్యాసమే యున్నది.

జ్ఞానముచే బాధయగుటకు అయోగ్యవస్తువుయొక్క స్వరూపము అధ్యస్తము గానేరదు; మఱేమనఁగా—దానియొక్క సంబంధము మాత్రము అధ్యస్తమగుచున్నది; కనుక అనాత్మయందు ఆత్మయొక్క సంసర్గాధ్యాసమున్నది దానిని సంబంధాధ్యాసమనుచున్నారు.

కేవలధర్మాధ్యాసము, ధర్మసహితధర్మియొక్క అధ్యాసము, అన్యతరాధ్యాసము ఇవి మూఁడును స్వరూపాధ్యాసములో అంతర్భూతములుగ నున్నవి. కేవలసంబంధాధ్యాసము సంసర్గాధ్యాసమే యగును. సంబంధసహితసంబంధియొక్క అధ్యాసము సంసర్గాధ్యాససహితస్వరూపాధ్యాసముగ నున్నది. అన్యోన్యాధ్యాసమునందు సంసర్గాధ్యాసము, స్వరూపాధ్యాసము ఈ రెంటియొక్క లక్షణములున్నవి; అందువలన అదియును ఆ రెంటిలో అంతర్భూతముగ నున్నది.

వేదాంతశాస్త్రమునందు అన్యోన్యాధ్యాసముయొక్క విచారము పలుమారు వచ్చుచున్నది—అనాత్మయొక్క ధర్మములు ఆత్మయందు, మఱియు ఆత్మయొక్క ధర్మములు అనాత్మయందు ప్రతీతమగుట అన్యోన్యాధ్యాసమని చెప్పఁబడినది. దుఃఖము, ద్వైతము ఇవి అనాత్మయైన అంతఃకరణముయొక్క ధర్మములుగా నున్నవి; ఇవి ఆత్మయొక్క ఆనందము, మఱియు అద్వైతము వీనియందు స్వరూపముచే అధ్యస్తమై వీనిని మాయుచున్నవి; మఱియు సత్తు, చిత్తు ఇవి ఆత్మధర్మములు [ఆత్మలక్షణములు] గ నున్నవి; ఇవి అనాత్మయొక్క అసత్తాజడతలయందు సంబంధముద్వారమున అధ్యస్తములై వానిని మాయుచున్నవి; ఇదియే అన్యోన్యాధ్యాసముయొక్క లక్షణమని ఎఱుఁగవలెను.

[ఈ అధ్యాసవిచారము వేదాంతసాంప్రదాయికమతానుసారము సంక్షిప్తముగ చెప్పఁబడినది. అధ్యాసప్రకరణమునందు ఇతరమతస్థజనులయొక్కయు, స్వమతస్థజనులయొక్కయు అనేకప్రకారములుగ వివాదము నడుచుచున్నది; పెక్కులేల!

అభ్యాసవిచారముచే పెద్ద పెద్దగ్రంథములు నిండియున్నవి; వృత్తి ప్రభాకరమునందు కొంచెమువిచారము చూపఁబడియున్నది. అభ్యాసవిచారము గహనముగ నున్నది. శ్రద్ధావంతుఁడైన అధికారికి అంతపాండిత్యము ఆవశ్యకము గాదు; కనుక ఇచ్చట కొంచెము విచారము వ్రాయఁబడినది.

78. ప్రశ్న—దుఃఖమెక్కడను లేదేని ప్రత్యక్ష ప్రతీత మెట్లగును?

ఓభగవంతుఁడా! జన్మమరణాదిసంసారదుఃఖము ఎక్కడను లేనిపక్షమందు ప్రత్యక్షప్రతీతమెట్లగును? ఏవస్తువు లేనే లేదో, అది ప్రతీతమే గానేరదు. ఎట్లు వంధ్యాపుత్రుఁడు, శశశృంగము, ఆకాశపుష్పము లేమిచేత ప్రతీతము గానేరదో, అట్లు సంసారదుఃఖమును లేదేని ప్రతీతము గాకుండవలసెఁగదా? అదియో, ప్రతీతమగుచున్నది; కాఁబట్టి "జన్మాదిసంసారదుఃఖము లేదు" అనుమాట ఘటిల్లదు?

79. 78—గతప్రశ్నకుత్తరము—ఆత్మాజ్ఞానమువలన సంసారప్రతీతి రజ్జుసర్పదృష్టాంతము.

ఓశిష్యుఁడా! జన్మాదిజగత్తు పరమార్థముగా లేదు; అయినను ఆత్మ బ్రహ్మస్వరూపమని తెలియని ఏయజ్ఞానము గలదో, దానిచే మిథ్యాప్రతీత మగుచున్నది. ఎట్లు స్వప్నపదార్థము, ఆకాశమందునీలత, రజ్జువునందుసర్పము పరమార్థముగా లేకయు మిథ్యాప్రతీతమగునో, అట్లు జన్మాదిజగత్తు పరమార్థముగా లేకయు మిథ్యాప్రతీత మగుచున్నది.

80. ప్రశ్న—రజ్జువునందుసర్పము ఎట్లుభాసమానముగానున్నది?

ఎట్లు రజ్జువునందు సర్పము మిథ్యయే గనఁబడునో, అట్లు ఆత్మయందు భవదుఃఖము మిథ్య యనవలయును. ఇట్లు శ్రీగురు వులచే చెప్పఁబడినది; అచ్చట దృష్టాంతజ్ఞానములేక వార్తాంతిక జ్ఞానము గానేరదు; కనుక రజ్జువునందు సర్పము ఎట్లు ప్రతీత మగునని తత్త్వదృష్టి దృష్టాంతమందు ప్రశ్న చేయుచున్నాఁడు.

81. 80—గత ప్రశ్నయొక్కయభిప్రాయము.

ఎచ్చట రజ్జువునందు సర్పము, శుక్తియందు రజతము మొదలైన భ్రమలు కలుగునో, అచ్చట నాలుగుమతములు వినుచున్నాను—శూన్యవాది[1] అసత్ఖ్యాతియని, విజ్ఞానవాది ఆత్మఖ్యాతియని, నైయాయికుఁడు, మఱియు వైశేషికుఁడు అన్యథాఖ్యాతియని, సాంఖ్యుఁడు, మఱియు ప్రభాకరుఁడు అఖ్యాతియని అనుచున్నారు.

82. అసత్ఖ్యాతి.

శూన్యవాదియభిప్రాయము—రజ్జుదేశమందు సర్పము అత్యంతాసత్తగును; అట్లు అన్యదేశమందును అత్యంతాసత్తుగానున్నది ఈవిధముగ అత్యంతాసత్సర్పప్రతీతి రజ్జువునందగును; దీనిని అసత్ఖ్యాతి యందురు. [అత్యంతాసత్సర్పముయొక్క ఖ్యాతి యనఁగా భానము, మఱియు కథనము.]

---

1 అసత్ఖ్యాత్యాది సకలఖ్యాతులయొక్క విశేషకథనము వృత్తిరత్నావళీవృత్తిప్రభాకరములందు చెప్పఁబడినది.

83. ఆత్మఖ్యాతి.

విజ్ఞానవాదియభిప్రాయము— రజ్జుదేశమునందును, అన్య దేశమునందును బుద్ధికి బాహ్యమున నెచ్చటను సర్పము లేదు. ఏలయన—సకలపదార్థములు బుద్ధికన్న భిన్నములు కావు; మఱేమనఁగా— సర్వపదార్థములయొక్క ఆకారమును బుద్ధియే ధరించుచున్నది; ఆ బుద్ధి క్షణికవిజ్ఞానరూపముగా నున్నది. క్షణక్షణమందు నాశోత్పత్తులుగల యే విజ్ఞానము గలదో, అది యే సర్పరూపముగా ప్రతీతమైనది; దీనిని ఆత్మఖ్యాతి యందురు. [ఆత్మయనఁగా క్షణికవిజ్ఞానరూపబుద్ధి; దానియొక్క సర్పరూప ముచేత ఖ్యాతియనఁగా భానము, మఱేయు కథనము.]

84. అన్యథాఖ్యాతి.

నైయాయికవైశేషికుల అభిప్రాయము—పుట్ట మొదలగు స్థలములందు సత్యసర్పము గలదు; దానిని నేత్రములతో చూతుము; మఱేయు నేత్రములందు పిత్తతిమిరాదిదోషములు గలవు; వానిబలమువలన సమ్ముఖరజ్జుదేశమునందు సర్పము ప్రతీతమైనది. సత్యసర్పముయొక్కయు, నేత్రముయొక్కయు, మధ్యభాగమందు భిత్త్యాదికమైన అంతరాయము గలదు; అట్లయినను దోషసహితనేత్రమువలన అంతరాయమున్నను సర్పము గనఁబడును.

దీనిని ఒకానొకఁడు శంకించుచున్నాఁడు—దోషము వలన సామర్థ్యము తగ్గును; గాని పోచ్చదుగదా! ఎట్లు జఠరాగ్ని పాచనసామర్థ్యము వాతకఫాదిదోషమువలన తగ్గుచున్నదో, అట్లు నేత్రమందును పిత్తతిమిరాదిదోషమువలన సామర్థ్యము తగ్గవలయునుగదా! దోషసహితనేత్రమువలన పుట్ట

మొదలగు చోటులందుండు సర్పముయొక్క జ్ఞానము చెప్పఁబడి నది; అచ్చట శుద్ధనేత్రములచేతనో, దూరదేశస్థితసర్పము యొక్క ప్రత్యక్షజ్ఞానము గాఁజాలదు; మీరీతిగానైననో, దోష సహితనేత్రముచేతనే దూరస్థపదార్థజ్ఞానమగుచున్నది; దానిచే దోషమువలన నేత్రసామర్థ్యము అధికమైనది; అయినను ఇట్లు అంగీకరించుటయందు ఏ దృష్టాంతమును కనఁబడలేదు?

ఆ శంక ఘటిల్లదు. ఏలయన—ఎవ్వనికి పిత్తదోషము వలన భస్మకరోగము జనించెనో, వానికి చతుర్గుణాహారము చేసియు తృప్తిగానేరదు; ఎట్లు పిత్తదోషమువలన జఠరాగ్ని యందు పాచనసామర్థ్యము అధికమైనదో, అట్లు నేత్రము నందును పిత్తతిమిరాదిదోషమువలన దూరదేశస్థితసర్పము యొక్క సమీపదర్శకమగు శక్తి పుట్టుచున్నది.

ఈరీతిగా పుట్టమొదలయిన దేశములందుండు సర్పము యొక్క [1] అన్యథా అనఁగా అన్యప్రకారమువలన సమ్ముఖమైన రజ్జుదేశమునందు ఖ్యాతియనఁగా భానము, మఱియు కథనము.

చింతామణికారుఁడు [2] [ఒక క్రొత్తనైయాయికుఁడు] వీనిమతము—దోషసహితమగు నేత్రమువలన పుట్టయందుండు

---

1 ఇది ప్రాచీనమతము, ఈమతమునందు అన్యదేశస్థితవస్తువుయొక్క అన్యదేశస్థితానుభవమే భ్రాంతియనఁబడినది; గాని అర్థాధ్యాసజ్ఞానాధ్యాస రూపమగు భ్రాంతి యనఁబడలేదు.

2 ఈచింతామణియను గ్రంథకర్త క్రొత్తనైయాయికుఁడు; వాని మతమున ఒకవస్తువుయొక్క అన్యరూపముచేత ప్రతీతిరూపమగు జ్ఞానాధ్యాస మును భ్రాంతియందురు.

సర్పముయొక్క జ్ఞానమగునప్పుడు మధ్యమందుండు [1] నితర పదార్థములయొక్కయు భానము గావలయును; అదియో, అగుట లేదు; కనుక నేత్రముచేత దూరదేశస్థితవస్తువుయొక్క జ్ఞానము గానేరదు; మత్రేమనఁగా—సదోషనేత్రమువలన రజ్జువు యొక్క రజ్జురూపజ్ఞానము కలుగక సర్పరూపజ్ఞాన మగుచున్నది; కాఁబట్టి రజ్జువుయొక్క అన్యథా అనఁగా—వేఱుప్రకారమున [సర్పరూపముచేత] ఖ్యాతియనఁగా భానము, మఱియు కథనము దానిని అన్యథాఖ్యాతి యనవలయును.

85. అఖ్యాతిప్రతిపాదనము, పైమూఁడు ఖ్యాతులఖండనము.

అఖ్యాతివాదియభిప్రాయము—అసత్తుయొక్క ప్రతీతి యగుపఱుమునందు వంధ్యాపుత్రునియొక్కయు, శశవిషాణము యొక్కయు ప్రతీతి గావలయును; అదియో, అగుట లేదు; అందు వలన అసత్ఖ్యాతి అసంగతము. ఋణికవిజ్ఞానముయొక్క ఆకారము సర్వాధికమైనప్పుడు ఋణమాత్రమునకన్న అధికకాలము ప్రతీతి లేకుండవలయుఁగదా! అదియో, యఁగుచున్నది; కనుక ఆత్మఖ్యాతి అసంగతము. అన్యథాఖ్యాతియొక్క ప్రథమ రీతియో, చింతామణిమతముచేత దూషితము; అట్లు చింతామణి యొక్క రీతివలనను అన్యథాఖ్యాతి అసంగతము. ఏలయన—జ్ఞేయానుసారముగా జ్ఞానమగును; రజ్జువుజ్ఞేయము, మఱియు సర్పజ్ఞానము ఇట్లు చెప్పుట అత్యంతవిరుద్ధము.

---

1 ఎపుడు దోషబలముచే ఆపణమందుండు రజతము శుక్తిదేశమునందు భాసిల్లునో, అపుడు దోషబలముచే ఆపణముయొక్కయు, దానియందుండు సకలపదార్థములయొక్కయు ప్రతీతి గావలయుఁగదా! అదియో, యగుట లేదు.

అందువలన ఆ అన్ని ప్రకారములను వదలి, ఈరీతి అంగీకరించుట యోగ్యము—ఎచ్చట రజ్జువునందు సర్పభ్రమ కలుగునో, అచ్చట రజ్జువుతో నేత్రముయొక్క తనవృత్తిద్వారమున సంబంధమై ఇదంరూపముచే రజ్జువుయొక్క సామాన్యజ్ఞాన మగును; మఱియు పూర్వదృష్టమైన సర్పముయొక్క స్మృతి యగును. "ఈసర్పమున్నది" ఇందులో రెండుజ్ఞానములున్నవి— "ఈ" అంశమో, రజ్జువుయొక్క సామాన్యప్రత్యక్షజ్ఞానము, "సర్పమున్నది" ఇది సర్పముయొక్క స్మృతిజ్ఞానము.

ఈరీతిగా "ఈసర్పమున్నది" ఇచ్చట రెండుజ్ఞానములు గలవు; అయినను భయరూపదోషము ప్రమాతయందు, తిమిర దోషము ప్రమాణమందుఁ గలదు; వానిబలమువలన పురుషునకు ఇట్టి వివేకము కలుగదు—"నాకు రెండుజ్ఞానములైనవి; వీనిలో- 'ఈ' అంశము రజ్జువుయొక్క సామాన్యమైన ప్రత్యక్షజ్ఞానము, మఱియు 'సర్పమున్నది' అని పూర్వముచూచిన సర్పముయొక్క స్మృతిజ్ఞానము."

ఉక్తప్రకారముగ రెండుజ్ఞానములయొక్క అవివేకమును [వివేకాభావమును] సాంఖ్యప్రభాకరులు భ్రమయందురు.

ఈరీతిగా సకలభ్రమస్థానములందు ఉక్తచతుర్మతములు చెప్పుచున్నవి; వీనిలో— నిజమైనమతమును మీరు ఆజ్ఞాపింపుఁడు; దానిని నేనంగీకరింతును. [ఎనుబదవ అంకెనుండి ఇది వఱకు శిష్యుని పూర్వపక్షము.]

86. 80—85 గతప్రశ్నలకు త్తరము 86—90 అఖ్యాతిమతఖండనము.

ఓశిష్యుఁడా! పైచెప్పిన నాలుగుఖ్యాతులకన్న ఇంకొక్కటి భ్రమస్థానమునందు అయిదవదైన అనిర్వచనీయఖ్యాతి గలదు; దీనిని నీవెఱుఁగవలెను; మఱియు నీవుచెప్పిన నాలుగు మతములు యుక్తిహీనములని తెలియవలెను. ఎట్లు ఉత్తరోత్తర మతనిరూపణమందు పూర్వపూర్వములైన మూఁడుమతములు అసంగతములని సిద్ధమగుచున్నదో, అట్లు నాలుగవదియగు అఖ్యాతిమతమును అసంగతము.

ఏలయన—"ఈసర్పమున్నది" అనుజ్ఞానమందు మొదలు "ఈ" అంశముననో, రజ్జువుయొక్క సామాన్యజ్ఞానము ప్రత్యక్షము, మఱియు "సర్పమున్నది" అనునీఅంశము పూర్వదృష్టసర్పముయొక్క స్మృతిజ్ఞానము; ఇది అఖ్యాతివాదిమతము. అచ్చట పూర్వదృష్టసర్పముయొక్క స్మరణము అంగీకరింపఁబడెను; మఱియు సమ్ముఖరజ్జువునందు సర్పజ్ఞానమును అంగీకరింపఁబడెను; అప్పుడు సమ్ముఖరజ్జువును జూచి, భయమై వెనుకకు పరుగెత్తుట ఘటిల్లగూడదు కదా? అదియో ఘటిల్లినది; దానివలన సిద్ధమయినదేమనఁగా—సమ్ముఖరజ్జుదేశమందే సర్పప్రతీతి అయినది; పూర్వదృష్టసర్పస్మృతి గాదు.

లేక రజ్జువుయొక్క విశేషరూపమువలన యథార్థజ్ఞానానంతరము ఇట్లు బాధయగును—"నాకు రజ్జువునందు సర్పప్రతీతి మిథ్యయే యైనది" ఆ బాధవలనను రజ్జువునందు సర్పప్రతీతి సిద్ధమయియున్నది; పూర్వదృష్టసర్పస్మృతిగాదు.

మఱియు "ఈసర్పమున్నది" యనుస్థానమందును జ్ఞానము ఒకటే ప్రతీతమైనది; రెండుగాఁదు. ఒకేకాలమునందు అంతఃకరణమువలన స్మృతిరూపము, మఱియు ప్రత్యక్షరూపము రెండు జ్ఞానములు అగుటయే లేదు.

ఈరీతిగా అఖ్యాతిమతమును అసంగతమే.

87. అనిర్వచనీయఖ్యాతి వేదాంతమతము. 87—90

వేదాంతసిద్ధాంతమందు అనిర్వచనీయఖ్యాతి యంగీకరింపఁబడినది; అదియీరీతిగా నున్నది—అంతఃకరణవృత్తి నేత్రాదీంద్రియద్వారమున బయలువెడలి, ఘటాదివిషయాకారమును పొందినపుడు దానివలన విషయావరణభంగమై తత్ప్రతీతి యగుచున్నది; అచ్చట ప్రకాశమును [ఆలోకము అనఁగా దీప సూర్యాదిప్రకాశము] సాహాయ్యముగా నున్నది. ఏలయన—ప్రకాశములేక ఏపదార్థముయొక్క ప్రతీతి గానేరదు.

ఎప్పుడు రజ్జువునందు సర్పభ్రమయగునో, అప్పుడు అంతఃకరణవృత్తి నేత్రద్వారమున బయలువెడలియు, దానికి రజ్జువుతో సంబంధమయ్యును తిమిరాది [1] దోషప్రతిబంధమువలన

---

1 ఇచ్చట తిమిరశబ్దముచే మందాంధకారగ్రహణము. ఏలయన—స్పష్టప్రకాశమునందు రజ్జ్వాదికాధిష్ఠానముయొక్క విశేషరూపజ్ఞానము కాఁజాలదు; గాఢాంధకారమునందు అధిష్ఠానముయొక్క సామాన్యరూపజ్ఞానము కాఁజాలదు; మఱియు ఇవిలేక అధ్యాసము కానేరదు; మందాంధకారమునందో, విశేషరూపజ్ఞానము, సామాన్యరూపజ్ఞానము ఈరెండును ఘటిల్లుచున్నవి;గనుక నేత్రవిషయగతమైన అధ్యాసమునందు మందాంధకారాపేక్షయగుటవలన తద్గ్రహణముగలదు. మఱియు ఆదిశబ్దముచేత నేత్రముయొక్క మందతాదిరోగములగ్రహణము గలదు.

ఆ వృత్తిచే రజ్జ్వావరణభంగము గాలేదు; కనుక వృత్తియొక్క స్వరూపము రజ్జ్వాకారము గాలేదు. [రజ్జుసామాన్యాంశము వఱకు మాత్రము ఆవరణభంగమయినది; సంపూర్ణమగు రజ్జ్వావరణభంగము గాలేదు.] ఈరీతిగా వృత్తియొక్క సంబంధమైనను ఎప్పుడు రజ్జువుయొక్క పూర్ణావరణభంగము గాలేదో, అప్పుడు రజ్జుచైతన్యమందుండు అవిద్యయందు క్షోభమయి, ఆ అవిద్య సర్పాకారపరిణామమును పొందుచున్నది;

ఆ అవిద్యాకార్యమైన సర్పము సత్తయినపక్షంబునందు రజ్జుజ్ఞానమువలన తద్బాధ గాఁగూడదు గదా! అదియో, అగుచున్నది; కనుక సత్తుగాదు. అసత్తయినపక్షంబునందు వంధ్యాపుత్రన్యాయమున తత్ప్రతీతి గాఁగూడదు గదా! అదియో, అగుచున్నది; కనుక అసత్తునుగాదు. మఱేమనఁగా—సత్తుకన్నను [1]అసత్తుకన్నను విలక్షణముగ నున్నది. సదసద్విలక్షణమునే అనిర్వచనీయమందురు.

---

1 ఇచ్చట ఈశంకగలదు—సదసద్విలక్షణమని ఒకపదార్థము కల్పించి దానిని అనిర్వచనీయమనుట సరికాదు; ఎందుకనఁగా—ఆపదార్థముయొక్క సిద్ధియే ఘటిల్లదు. చూడుము—సత్తుకన్నవిలక్షణము అసత్తు, దానిని అసత్తుకన్న విలక్షణమని చెప్పుట విరుద్ధము; మఱియు అసత్తుకన్నవిలక్షణము సత్తు, దానిని సత్తుకన్న విలక్షణమని చెప్పుట విరుద్ధము; సదసత్తులకన్న భిన్నమైన మూఁడవపదార్థముయొక్క అభావమగుటచే అనిర్వచనీయ శబ్దార్థముయొక్క యుపలబ్ధియె లేదు.

సమాధానము—త్రికాలాబాధితపదార్థమును సత్తందురు; దానికన్న విలక్షణమని చెప్పుటవలన బాధయోగ్యమైన పదార్థమయొక్క గ్రహణము గలదు; సత్తాహీనమగు [అస్తిత్వశూన్యమైనట్టి] వంధ్యాపుత్రాదిపదార్థములను

శుక్త్యాదిస్థానంబునందు రజతాదికమును ఈరీతిగానే అని ర్వచనీయోత్పన్నమైనది. ఆ యనిర్వచనీయముయొక్క ఖ్యాతి యనఁగా ప్రతీతి, మఱియు కథనము; దానిని అనిర్వచనీయ ఖ్యాతి యందురు.

88. భ్రమస్థలమందు సర్పాదికము, తద్‌జ్ఞానము సాక్షిభాస్యము.

ఎట్లు సర్పము అవిద్యాపరిణామమో, అట్లు తద్‌జ్ఞాన రూపవృత్తియు అవిద్యాపరిణామమే; అంతఃకరణపరిణామము గాదు. ఏలయన—ఎట్లు రజ్జుజ్ఞానమువలన సర్పమునకు బాధయగునో, అట్లు తద్‌జ్ఞానమునకును బాధయగును; అంతఃకరణవృత్తి రూపజ్ఞానమైనపక్షమందు దానికి బాధకలిగియుండదు; బాధయగుటవలన ఆజ్ఞానమును సర్పన్యాయమున అవిద్యాకార్యమగు సదసద్విలక్షణముగా నున్నది.

అయినను రజ్జూపహితచైతన్యమందుండు తమోగుణప్రధానమయిన అవిద్యాంశముయొక్క పరిణామము సర్పముగాను, సాక్షిచైతన్యమందుండు అవిద్యయొక్క సత్త్వగుణపరిణామము సర్పజ్ఞానముగాను ఉన్నది. ఏకాలమందు రజ్జుచైతన్యస్థితమైన అవిద్యయొక్క సర్పాకారపరిణామమగునో, ఆకాలమందే సాక్షి

ఆసత్తందురు; దానికన్న విలక్షణమని చెప్పటవలన సత్తావత్పదార్థముయొక్క గ్రహణము గలదు; ఈరీతిగాఁ బూర్వోక్తయెడల బాధయోగ్యమై సత్తావంతమగు అనిర్వచనీయమను తృతీయపదార్థము సహజముగానే గోచరమగుచున్నది. అట్లు పదార్థము దృష్టాంతస్థానమునందు రజ్జుసర్పాదికము, మఱియు దార్ష్టాంతికస్థానమునందు ప్రపంచము సిద్ధమై యున్నవి. తదుపలబ్ధి [ప్రతీతి] వేదాంతనిపుణులైన పండితులకగును; వివేకహీనులకు మాత్రము కానేరదు.

నాశ్రయించిన అవిద్యయొక్క సర్వజ్ఞానాకారపరిణామమగును. ఏలయన— రజ్జ్వాశ్రితమైన అవిద్యయందు క్షోభమున కేనిమిత్తమో, ఆనిమిత్తమువలననే సాక్ష్యాశ్రితమైన అవిద్యయందు క్షోభమగుచున్నది; కాఁబట్టి భ్రమస్థలమందు సర్పాదివిషయమును, తద్జ్ఞానమును ఏకకాలమునందే ఉత్పన్నమగుచున్నవి; మఱియు రజ్జ్వాద్యధిష్ఠానజ్ఞానముపలన ఏకకాలమునందే లీనమగుచున్నవి.

ఈరీతిగా సర్పాదిభ్రమస్థలమునందు బాహ్యావిద్యాంశము సర్పాదివిషయమునకు ఉపాదానకారణముగాను, ఆంతరావిద్యాంశము సర్పజ్ఞానమునకు ఉపాదానకారణముగాను ఉన్నది.

స్వప్నమందైననో, సాక్ష్యాశ్రితమైన అవిద్యయొక్క తమోగుణాంశము విషయరూపపరిణామమును పొందును; మఱియు ఆ యవిద్యయొక్కయే సత్వగుణాంశము జ్ఞానరూప పరిణామమును పొందును. ఈరీతిగా స్వప్నమందు ఆంతరావిద్యయే విషయము, మఱియు జ్ఞానము ఈరెంటికిని ఉపాదానకారణముగా నున్నది.

అందువలననే బాహ్యరజ్జుసర్పాదికములును, అంతరస్వప్నపదార్థములును [1] సాక్షిభాస్యములని చెప్పఁబడినది.

---

1 అవిద్యావృత్తిద్వారమున లేక యంతఃకరణవృత్తిద్వారమున సాక్షి దేనిప్రకాశము చేయఁనో, లేక ప్రమాణవృత్తిద్వారమున ప్రమాత దేనిప్రకాశము చేయదో, ఆపదార్థమును తద్జ్ఞానమును సాక్షిభాస్యమందురు. ఇచ్చట రజ్జుసర్పాదిజ్ఞానప్రసంగమగుటవలన అవిద్యావృత్తియపేక్ష గలదు; మఱియుం ఎచ్చట సుఖదుఃఖజ్ఞానము కలుగునో, అచ్చట అంతఃకరణవృత్తియపేక్ష గలదు.

89. రజ్జుసర్పము తద్ జ్ఞానము అవిద్యా పరిణామమై చైతన్యవివర్తము.

రజ్జ్వాదికమునందు అనిర్వచనీయమైన సర్పాదికమును, తద్ జ్ఞానమును భ్రమ యందురు. అథ్యాసమనియు అందురు. ఆభ్రమ అవిద్యయొక్క పరిణామముగాను, చైతన్యముయొక్క వివర్తముగాను ఉన్నది; ఉపాదానముతో సమానస్వభావమయి అన్యథాస్వరూపముగలది పరిణామమనఁబడును; అధిష్ఠానము కన్న విపరీతస్వభావమై, అన్యథాస్వరూపముగలది వివర్తమనఁ బడును.

ఎట్లు ఉపాదానకారణమైన అవిద్య అనిర్వచనీయమో, అట్లు సర్పమును, తద్ జ్ఞానమును అనిర్వచనీయము; కనుక ఇవి రెండును అవిద్యతో సమానస్వభావముగలవి; మఱియు సర్పమును, తద్ జ్ఞానమును అవిద్యకన్న అన్యప్రకారములగు ఆకారములు [అన్యథాస్వరూపములు] గలవి; అందువలన నివి రెండును అవిద్యయొక్క పరిణామములుగా నున్నవి.

అట్లు రజ్జ్వవచ్ఛిన్నాధిష్ఠాన [1] చైతన్యము సద్రూపము; సర్పమును, తద్ జ్ఞానమును సత్తుకన్న విలక్షణములు; కనుక ఇవి రెండును అధిష్ఠానచైతన్యముకన్న విపరీతస్వభావముగలవి; మఱియు సర్పమును, తద్ జ్ఞానమును చైతన్యముకన్న అన్యప్రకారములగు ఆకారములు [అన్యథాస్వరూపములు] గలవి;

] రజ్జ్వవచ్ఛిన్నచైతన్యము [అవచ్ఛిన్నస్థానమునందు ఉపహిత మనియు, విశిష్టమనియు అర్థమగుచున్నది; ప్రసంగానుసారముగా తెలియ వలెను.]

అందువలన నివి రెండును చైతన్యముయొక్క వివర్తములుగా నున్నవి.

90. విషయమునకును జ్ఞానమునకును
భిన్నభిన్నాధిష్ఠానములైనను
ఏకాధిష్ఠానజ్ఞానమువలన నివృత్తి.

మిథ్యాసర్పముయొక్క అధిష్ఠానము రజ్జూపహితచైతన్యముగాని, రజ్జువు గాదు ఏలయన—సర్పముపలె రజ్జువును కల్పితమే; ఒకకల్పితవస్తువు అన్యకల్పితముయొక్క అధిష్ఠానమగుట ఘటిల్లదు; ఈరీతిగా రజ్జూపహితచైతన్యమే అధిష్ఠానము; రజ్జువు గాదు.

రజ్జువిశిష్టమునకు అధిష్ఠానత్వము చెప్పినయెడల రజ్జువు, మఱియు చైతన్యము రెండును అధిష్ఠానములగును; అచ్చట రజ్జుభాగమందో, అధిష్ఠానత్వము బాధితము; గనుక అధిష్ఠానము రజ్జూపహితచైతన్యమే గాని, రజ్జువిశిష్టచైతన్యము గాదు.

అట్లు సర్పజ్ఞానముయొక్క అధిష్ఠానము వృత్త్యుపహితమైన సాక్షిచైతన్యమేగాని, వృత్తివిశిష్టచైతన్యము గాదు.

ఈరీతిగా భ్రమస్థానమందు విషయముయొక్కయు, తద్జ్ఞానముయొక్కయు ఉపాధిభేదమువలన అధిష్ఠానము భిన్నభిన్నముగాని, ఏకము గాదు. మఱియు ఎట్లు విశేషరూపముచే రజ్జ్వజ్ఞానము అవిద్యయందు క్షోభద్వారమున విషయము, జ్ఞానము ఈరెంటియొక్క ఉత్పత్తియందు నిమిత్తమగునో, అట్లు విశేషరూపముచే రజ్జుజ్ఞానమును విషయము, జ్ఞానము ఈరెంటియొక్క నివృత్తియందు నిమిత్తమగుచున్నది.

91. శంక—రజ్జుజ్ఞానమువలన సర్పనివృత్తి గానేరదు?

ఇచ్చట ఈశంక కలుగుచున్నది—రజ్జుజ్ఞానమువలన సర్ప నివృత్తి ఘటిల్లదు. ఏలయనఁగా—మిథ్యావస్తువునకేది అధిష్ఠాన మగునో, తద్‌జ్ఞానమువలన మిథ్యావస్తువుయొక్క నివృత్తి యగును; ఇది అద్వైతసిద్ధాంతము; ఇచ్చటనో, మిథ్యాసర్పమున కధిష్ఠానము రజ్జూపహితచైతన్యముగాని, రజ్జువు గాదు; ఆ రజ్జు జ్ఞానముచేత సర్పనివృత్తి ఎట్లగును?

92. 91—గతప్రశ్నకు త్తరము—రజ్జుజ్ఞానమే సర్పాధిష్ఠానజ్ఞానము.

ఎచ్చట రజ్జ్వాదిజడపదార్థములయొక్క అంతఃకరణవృత్తి రూపమైన జ్ఞానమగునో, అచ్చట ఆవరణభంగము వృత్తికి ప్రయోజనము; ఆయావరణము తాను అజ్ఞానమయొక్క శక్తి యగుటవలన జడమునకు ఆశ్రితము గాదు; అయినను జడా ధిష్ఠానచైతన్యమున కాశ్రితముగా నున్నది; కాఁబట్టి రజ్జు సమానాకారాంతఃకరణవృత్తివలన రజ్జ్వవచ్ఛిన్నచైతన్యము యొక్కయు, ఆవరణభంగమైనది; మఱియు ఆ వృత్తియందున్న చిదాభాసమువలన రజ్జువుయొక్క ప్రకాశమయినది; రజ్జ్వవ చ్ఛిన్నచైతన్యమో, స్వయంప్రకాశము; దానియందు ఆభాసము యొక్క ఉపయోగము లేదు. [ఈసంగతి ముందుచెప్పఁబడును.]

ఈరీతిగా చిదాభాససహితమయిన అంతఃకరణముయొక్క వృత్తిరూపజ్ఞానమందు ఏ వృత్తిభాగము గలదో, దానియొక్క ఆవరణభంగరూపమైన ఫలము చైతన్యమందయినది. మఱియు చిదాభాసభాగముయొక్క ప్రకాశరూపఫలము రజ్జువునందగు

చున్నది; కనుక సాభాసవృత్తిజ్ఞానమునకు కేవలము జడరజ్జువు మాత్రము విషయము గాదు. మఱేమనఁగా—సాధిష్ఠానచైతన్య మైన రజ్జువుగా నున్నది; ఇందుకొఱకే సిద్ధాంతమునందు వ్రాయఁ బడినది—"అంతఃకరణజన్యసకలవృత్తిజ్ఞానము బ్రహ్మమును విషయము చేయుచున్నది."

ఈరీతిగా రజ్జుజ్ఞానప్రసంగమందు నిరావరణమైన సర్పాధిష్ఠానమగు రజ్జ్వవచ్ఛిన్నచైతన్యముయొక్కయు, నిజప్రకాశమువలన జ్ఞానమగుచున్నది; కాఁబట్టి రజ్జుజ్ఞానమే సర్పాధిష్ఠాన జ్ఞానముగ నున్నది; దానిచేత సర్పనివృత్తి సంభవించినది.

93. అన్యశంక—రజ్జుజ్ఞానమువలన సర్పజ్ఞాననివృత్తి ఘటిల్లదు?

పైఁజెప్పినరీతిగా సర్పనివృత్తి రజ్జుజ్ఞానమువలన సంభవించినది; అట్లయినను రజ్జుజ్ఞానముచే సర్పజ్ఞాననివృత్తి సంభవింపదు. ఏలయన—సర్పమునకధిష్ఠానము రజ్జ్వవచ్ఛిన్నచైతన్యము, మఱియు సర్పజ్ఞానమునకధిష్ఠానము సాక్షిచైతన్యము; పూర్వోక్తప్రకారమునఁనో, రజ్జుజ్ఞానమువలన రజ్జ్వవచ్ఛిన్నచైతన్యముయొక్క భానమయినది; సాక్షిచైతన్యముయొక్క భానము గాలేదు; కనుక రజ్జుజ్ఞానమయినవెనుకను సర్పజ్ఞానాధిష్ఠానమైన సాక్షిచైతన్యము అజ్ఞాతముగ నున్నది; ఆయజ్ఞాతాధిష్ఠానమందు కల్పితజ్ఞాననివృత్తి గానేరదు; అది జ్ఞాతాధిష్ఠానమందే గావలయును; ఈరీతిగా రజ్జుజ్ఞానమువలన సర్పజ్ఞాననివృత్తి ఘటిల్లదు?

94. 93—గత ప్రశ్నకు త్తరము—సర్వాభావమువలన సర్వజ్ఞాననివృత్తి. 94—97

జ్ఞానము విషయాధీనమగుటవలన విషయమైన ఏ సర్వము గలదో, తన్ని వృత్తి అయినతోడనే విషయాభావమువలన సర్వజ్ఞానము తానే సహజముగా నివృత్తమగుచున్నది. [వంట పాయ్యికధీనమగుటవలన పాయ్యి తీసికొనిపోయినవెనుక వంట అయినదాయని అడుగుటయే ఘటిల్లదు.]

మఱియు పూర్వపక్షి ఇట్లు చెప్పెను—"కల్పితముయొక్క నివృత్తి అధిష్ఠానజ్ఞానములేక గానేరదు; సర్వజ్ఞానమును కల్పితము; దానికి అధిష్ఠానము సాక్షిచైతన్యము; దానిజ్ఞానములేక కల్పితమైన సర్వజ్ఞాననివృత్తి ఘటిల్లదు?" ఈభాషణమునకు సమాధానము—

నివృత్తి రెండువిధములుగా నున్నది. మొదటిది అత్యంత నివృత్తి, రెండవది లయనివృత్తి వానిలో—

(1) కారణసహిత కార్యముయొక్క నివృత్తి అత్యంత నివృత్తి యనఁబడును.

(2) కారణమందు కార్యముయొక్క లయమగుట లయ నివృత్తి యనఁబడును.

సకలకల్పితవస్తువులకు కారణము అధిష్ఠానాశ్రితమైన అజ్ఞానము; ఆ అజ్ఞానసహితమగు కల్పిత కార్యనివృత్తి యయిననో; అధిష్ఠానజ్ఞానమువలననే యగుచున్నది; మఱియు కారణమందు కార్యముయొక్క లయరూపమైన నివృత్తి అధిష్ఠానజ్ఞానము లేకయు అగుచున్నది.

సుషుప్తియందు, మఱియు ప్రలయమందు అధిష్ఠాన జ్ఞానము లేకయు సర్వపదార్థములయొక్క లయము అజ్ఞానమం దగుచున్నది; అచ్చట ఆ సర్వపదార్థలయమందు నిమిత్తము భోగ మునకు సమ్ముఖమైన ప్రారబ్ధకర్మముయొక్క అభావముగ నున్నది; అట్లు అధిష్ఠానమైన సాక్షియొక్క జ్ఞానము లేకయు సర్పజ్ఞానము యొక్క లయమగుచున్నది; అచ్చట ఆసర్పజ్ఞానలయమందు నిమిత్తము సర్పజ్ఞానమునకు విషయమైన ఏ సర్పము గలదో, దానియొక్క అభావముగ నున్నది.

ఈరీతిగా సర్పనివృత్తి రజ్జుజ్ఞానమువలన మఱియు, సర్ప జ్ఞాననివృత్తి సర్పాభావమువలన నగుచున్నది. ఇది లయరూప నివృత్తియని ఎఱుఁగవలెను.]

95. రజ్జుజ్ఞానసమయమందు సాక్షియొక్కభానము.

ఓయి శిష్యుఁడా! సర్పజ్ఞాననివృత్తివిషయమునందు ఇంకొక్కపఱము చెప్పుచున్నాను—

సర్పము, మఱియు, తద్జ్ఞానము ఈరెంటికి నివృత్తి రజ్జు జ్ఞానమువలననే అగును. ఎట్లనఁగా—ఎప్పుడు రజ్జువుయొక్క ప్రత్యక్షజ్ఞానమగునో, అప్పుడు అంతఃకరణవృత్తి నేత్రద్వార మున బయలువెడలి రజ్జుదేశమందు ప్రాప్తమగును; మఱియు ఆవృత్తి రజ్జుసమానాకారమగును; దానివలన రజ్జువుయొక్క ప్రత్యక్షజ్ఞానకాలమందు వృత్త్యుపహితచైతన్యమును, రజ్జూ పహితచైతన్యమును రెండును ఒకటియగుచున్నవి. వీనికి భేదము ఉండదు. ఎందుకనఁగా—

చైతన్యమునకు స్వరూపమువలన భేదము ఎచ్చటను లేదు; అయినను ఉపాధిభేదమువలన భేదప్రతీతి యగుచున్నది;

వృత్త్యుపహితచైతన్యముయొక్కయు, రజ్జూపహితచైతన్యము యొక్కయు భేదకోపాధులు వృత్తిరజ్జువులుగా నున్నవి; ఆవృత్తి రజ్జువులు ఎప్పుడు భిన్నభిన్నప్రదేశములందుండునో, అప్పుడు ఉపాధిగలచైతన్యముయొక్క భేదము ప్రతీతమగును. ఎప్పుడు రెండుఉపాధులు ఏకదేశమందు వచ్చునో, అప్పుడు ఉపాధిగల చైతన్యముయొక్క భేదము ఘటిల్లదు. [ఈసంగతి వేదాంతపరిభాషాదిగ్రంథములందు విస్తరముగ వ్రాయఁబడియున్నది.]

ఈరీతిగా ఎచ్చట వృత్త్యుపహితరజ్జూపహితములగు రెండుచైతన్యములు ఏకరూపమగునో, అచ్చట సాక్షిచైతన్యమే వృత్త్యుపహితచైతన్యముగ నున్నది. ఏలయన— అంతఃకరణమందును, తద్వృత్తియందును నుండు ప్రకాశకమైన చైతన్యమాత్రమును సాక్షియందురు; రజ్జుజ్ఞానమునఁబలన రజ్జూపహితచైతన్యముయొక్కయు భానమగుచున్నది; పైఁజెప్పినరీతిగా రజ్జుజ్ఞానకాలమందు వృత్త్యుపహితమైన సాక్షిచైతన్యము రజ్జూపహితచైతన్యముతో అభిన్నముగానే యున్నది. అందువలన రజ్జుజ్ఞానముచే సాక్షిజ్ఞానము సంభవించినది.

ఈప్రకారముగా రజ్జుజ్ఞానసమయమందు సర్పజ్ఞానమునకు అధిష్ఠానమైన సాక్షియొక్క భానమగుటవలన దానిచేత కల్పితమయిన సర్పజ్ఞానముయొక్క నివృత్తి సంభవించినది.

96. సకలత్రిపుటీజ్ఞానమందు సాక్షిజ్ఞానము.

ఓశిష్యుఁడా! సర్పజ్ఞాననివృత్తివిషయమునందు ఇంకొక్కపఱుము చెప్పుచున్నాను—

కూటస్థదీపమందు విద్యారణ్యస్వాములవారు ఈప్రక్రియ చెప్పియున్నారు—ఆభాససహితాంతఃకరణవృత్తి ఇంద్రియద్వార

మున బయలువెడలి ఘటాదివిషయమును ప్రకాశింపఁజేయు చున్నది; మఱియు ఘటాదివిషయము, సాభాసవృత్తిరూపమైన ఘటజ్ఞానము, సాభాసాంతఃకరణరూపమైన జ్ఞాత ఈమూడింటిని సాక్షి ప్రకాశింపఁజేయుచున్నది.

"అయంఘటఃఁ" ఈరీతిగా సాభాసవృత్తివలన ఘట మాత్రమునొక్క ప్రకాశమైనది; మఱియు "ఘటమహంజానామి" అనునీరీతిగా అహంశబ్దమునకు అర్థము ప్రమాతృ రూపుఁడైన జ్ఞాత, ప్రమేయరూపమైన జ్ఞేయము ఘటము, ప్రమాణవృత్తిరూపమైన దానిజ్ఞానము ఈత్రిపుటియొక్క ప్రకాశము సాక్ష్యద్వారమున అగుచున్నది.

ఈప్రకారముగా సర్వత్రిపుటులయొక్క ప్రకాశకుఁడగు సాక్షి; ఆసాక్షి తాను అజ్ఞాతుఁడైనపక్షమందు త్రిపుటి జ్ఞానము సాక్షివలన ఘటిల్లదు; గనుక సర్వత్రిపుటులజ్ఞానమందు సాక్షియొక్కజ్ఞానము అవశ్యముగానేయున్నది; ఆ సాక్షిజ్ఞానము వలన సర్వజ్ఞానముయొక్క నివృత్తి సంభవించినది.

ఈప్రథమపక్షమునందు సర్వముయొక్కయు, తద్జ్ఞాన ముయొక్కయు అధిష్ఠానము భిన్నభిన్నములుగా ప్రతిపాదింపఁబడినది. ఈపక్షమునందు కొన్నిశంకలును, సమాధానములును ప్రదర్శింపఁబడినవి. ఈపక్షమునందు ఇంకను శంకాసమాధాన రూపమైన వివాదము బహుళముగా నున్నది; అందువలన రెండవపక్షము చెప్పుచున్నాము.

97. సర్వము, సర్వజ్ఞానము రెండింటికిని అధిష్ఠానము సాక్షి.

సర్వముయొక్కయు, దానిజ్ఞానముయొక్కయు అధిష్ఠా

నము ఒక టే. ఈపక్షమునందు బాహ్యమయిన రజ్జుచైతన్యము సర్పముయొక్క యు, తద్ జ్ఞానముయొక్క యు అధిష్ఠానమగుట ఘటిల్లదు. ఏలయన—ఎన్నిజ్ఞానములగుచున్నవో, అవన్నియు ప్రమాతకు లేక సాక్షికి ఆశ్రితములుగా నున్నవి. బాహ్యరజ్జు చైతన్యాశ్రితమగు జ్ఞానము ఘటిల్లదు. అట్లు సర్పముయొక్క యు, సర్పజ్ఞానముయొక్క యు అధిష్ఠానము అంతఃకరణోపహిత మయిన సాక్షిచైతన్యము నంగీకరించినయెడ శరీరములో అంతఃకరణదేశమందు సర్పప్రతీతి గావలయును; రజ్జుదేశమందుఁ గాఁ గూడదు; మఱియు అంతరుత్పన్నమైన సర్పమునకు మాయా బలమువలన బహిఃప్రతీతి నంగీకరించినయెడ ఆత్మఖ్యాతిమతము సిద్ధమగును; ఈరీతిగా రజ్జూపహితచైతన్యము జ్ఞానాధిష్ఠానమగుట ఘటిల్లదు; మఱియు అంతఃకరణోపహితచైతన్యము సర్పాధిష్ఠాన మగుట ఘటిల్లదు; కాఁబట్టి సర్పముయొక్క యు, తద్ జ్ఞానము యొక్క యు అధిష్ఠానము ఒకటియనుట ఘటిల్లదు?

అట్లయినను రజ్జువునకు సమీపప్రాప్తమైన అంతఃకరణము యొక్క ఇదమాకారవృత్తియందుండు ఏచైతన్యము గలదో, తదాశ్రితమయిన అవిద్య సర్పాకారముగాను, జ్ఞానాకారము గాను పరిణామమును పొందుచున్నది. అచ్చట ఆయవిద్య యొక్క తమోగుణాంశము సర్పమునకు ఉపాదానకారణము గాను, సత్త్వగుణాంశము సర్పజ్ఞానమునకు ఉపాదానకారణము గాను ఉన్నది; మఱియు రెంటికిని అధిష్ఠానము వృత్త్యుపహిత చైతన్యమైన ఒకసాక్షిగానే యున్నాఁడు. ఏలాగుననఁగా—ఎంత అంతఃకరణముయొక్క స్వరూపమున్నదో, అంతే సాక్షి స్వరూపముగా నున్నది; శరీరమునకు అంతస్థితమగు అంతఃకర

ణమే వృత్తిస్వరూపపరిణామమును పొందును; అందువలన వృత్త్యుపహితచైతన్యమును సాక్షిగానున్నాడు; ఆ ఒకడే సాక్షి జ్ఞానమునకు ఆశ్రయముగ నున్నాడు.

మఱియు ఎప్పుడు రజ్జుసాక్షాత్కారమగునో, అప్పుడు రజ్జుచైతన్యమును, వృత్తిచైతన్యమును రెండు నొకటిగానే యగుచున్నవి; అందువలన రజ్జుజ్ఞానముచేత సర్పముయొక్కయు, తద్ జ్ఞానముయొక్కయు నివృత్తి ఘటిల్లినది.

ఎచ్చట ఒకరజ్జువునందు పదుగురికి సర్పము, దండము, మాల, జలధార, పృథ్వీలేఖ, ఈరీతిగా భిన్నభిన్న ప్రతీతి యగునో, లేక అందఱికిని సర్పప్రతీతి యగునో, అచ్చట ఏ పురుషునకు రజ్జుసాక్షాత్కారమైనదో, వానివృత్తిచైతన్యమందు కల్పితాధ్యాసనివృత్తి యగుచున్నది. ఎవనికి రజ్జుజ్ఞానము లేదో, వానికి అధ్యాసనివృత్తి కాజాలదు; దానివలన వృత్తిచైతన్యమే కల్పితమునకు అధిష్ఠానమని సిద్ధించుచున్నది; రజ్జ్వాదివిషయచైతన్యము గాదు.

రజ్జుచైతన్యమునే సర్పదండాదికమునకు అధిష్ఠానమని అంగీకరించినయెడల పదుగురికి వేఱువేఱుగా ప్రతీతములైనదశ పదార్థములు ఒక్కొక్కరికిని ప్రతీతములు గావలయును గదా! అట్లు గావుట లేదు; మారీతిగానైననో, ఎవని వృత్తిచైతన్యమునందు ఏపదార్థము కల్పితమగునో, ఆపదార్థము వానికే ప్రతీతమగును; అన్యునకుఁ గాదు.

ఈవిధముగా బాహ్యసర్పాదికమయొక్కయు, తద్ జ్ఞానముయొక్కయు నధిష్ఠానము వృత్త్యుపహితమైన సాక్షిగానున్నాడు; మఱియు స్వప్నపదార్థముయొక్కయు, తద్ జ్ఞానము

యొక్కయు అధిష్ఠానము అంతఃకరణోపహితసాక్షిగానే యున్నాఁడు.

ఈరీతిగా సదసత్తులకన్న విలక్షణమగు అనిర్వచనీయావిద్యాపరిణామమైన అనిర్వచనీయసర్వాదికముయొక్క ప్రతీతి, మఱియు కథనము, దానిని అనిర్వచనీయఖ్యాతి యందుగు.

98. ప్రశ్న—జగత్తునకు ఆధారము, అధిష్ఠానము ఎవ్వఁడు?

ఓభగవంతుఁడా! ఈమిథ్యాజగత్తునకు ఆధారము ఎవ్వఁడు? మఱియు అధిష్ఠానము ఎవ్వఁడు?

99. 93—గత ప్రశ్నకు త్తరము—99—100 జగత్తునకు ఆధారమును అధిష్ఠానమును నీవు.

ఓశిష్యుఁడా! నీనిజరూపముయొక్క అనఁగా బ్రహ్మరూపముయొక్క అజ్ఞానమువలన మిథ్యాజగత్తు ప్రతీతమగుచున్నది; అందువలన జగత్తునకు ఆధారమును, అధిష్ఠానమును నీవుగానున్నావు. ఎట్లనఁగా— రజ్జ్వజ్ఞానమువలన ప్రతీతమైన ఏ మిథ్యాభుజంగము గలదో, ఆభుజంగమునకు ఆధారమును, అధిష్ఠానమును రజ్జువుగా నున్నది.

[యద్యపి మిథ్యాసర్పాధిష్ఠానము ముఖ్యద్వితీయపక్షమునందు వృత్త్యుపహితచైతన్యము, మఱియు ప్రథమపక్షమునందు రజ్జూపహితచైతన్యము; ఏపక్షమందైనను రజ్జువధిష్ఠానముగాదు; తథాపి ప్రథమపక్షస్థచైతన్యమునందు అధిష్ఠానోపాధి రజ్జువగుట వలన స్థూలదృష్టిచే రజ్జువధిష్ఠానమని చెప్పఁబడినది.]

100. ఆత్మయొక్క సామాన్యరూపము ఆథారము, విశేషరూపము అధిష్ఠానము.

ఈస్థానంబునందు ఈరహస్యమున్నది— రజ్జువునకు రెండురూపములున్నవి— మొదటిది సామాన్యరూపము, రెండవది విశేషరూపము. "ఇదం" ఇది సామాన్యరూపము, "రజ్జువు" ఇది విశేషరూపము.

(1) "ఈసర్పమున్నది" అనుచోట మిథ్యాసర్పముతో అభిన్నమై భ్రాంతికాలమందును ఏది ప్రతీతమైనదో, మఱియు దేని ప్రతీతి లేనియెడల భ్రాంతియు ఘటిల్లదో, ఇట్టి ఏ ఇదంరూపము గలదో, అది సామాన్యరూపము.

(2) భ్రాంతికాలమందు దేని ప్రతీతి గానేరదో, దేని ప్రతీతి యగుటవలన భ్రాంతి దూరమగుచున్నదో, ఇట్టి ఏ రజ్జురూపము గలదో, అది విశేషరూపము.

అట్లు ఆత్మకును రెండురూపము లున్నవి— మొదటిది సామాన్యరూపము, రెండవది విశేషరూపము. వానిలో— సద్రూపము సామాన్యము, మఱియు అసంగకూటస్థనిత్యముక్తాది విశేషరూపము. ఏలాగుననగా—

(1) "స్థూలసూక్ష్మసంఘాతమున్నది" ఇచ్చట స్థూలసూక్ష్మసంఘాతభ్రాంతిసమయమందును మిథ్యాసంఘాతముతో అభిన్నమై "ఉన్నది" యనుసద్రూపము ప్రతీతమగుచున్నది; గనుక సద్రూపము ఆత్మకు సామాన్యరూపము.

(2) స్థూలసూక్ష్మ సంఘాతభ్రాంతిసమయమందు ఆత్మయొక్క అసంగాది రూపముయొక్క ప్రతీతి గానేరదు; అసంగాద్యాత్మరూపము ప్రతీతమైనప్పుడు సంఘాతభ్రాంతి దూరమగుచున్నది; గనుక అసంగాది ఆత్మకు విశేషరూపము.

సకలభ్రాంతిస్థానంబునందు సామాన్యరూపము ఆధారము, మఱియు విశేషరూపము అధిష్ఠానము అని చెప్పఁబడును. ఎట్లు సర్పమునకాశ్రయమైన రజ్జువుయొక్క సామాన్యమైన ఇదంరూపము సర్పమునకాధారమై, రజ్జువనువిశేషరూపము సర్పమునకధిష్ఠానమో, అట్లు మిథ్యాప్రపంచమునకాశ్రయమైన ఆత్మయొక్క సామాన్యమైనసద్రూపము ప్రపంచమున కాధారమై అసంగాదివిశేషరూపము ప్రపంచమున కధిష్ఠానముగా నున్నది.

ఈరీతిగా భ్రమస్థలములందు ఆధారమునకును అధిష్ఠానమునకును కించిద్భేదము సర్వజ్ఞాత్మనామకుఁడైన ముని [1] చేత ప్రతిపాదింపఁబడుచున్నది.

101. ప్రశ్న—జగద్ధ్రిష్ట ఆత్మకన్న భిన్నుఁడనవలయును?

ఓభగవంతుఁడా! జగత్తునకు ఆధారమును, అధిష్ఠానమును ఆత్మయగుటవలన జగద్ధ్రిష్ట ఆత్మకన్న భిన్నుఁడనవలయును. ఎట్లనఁగా—సర్పమునకు ఆధారము, అధిష్ఠానమగు రజ్జువుకన్న భిన్నపురుషుఁడు సర్పద్రష్టగా నున్నాఁడు?

---

1 సంక్షేపశారీరకర్త శ్రీశంకరులశిష్యుఁడు.

102. 101—గతప్రశ్నకు త్తరము—102—103
సకలకల్పితపదార్థమునకు అధిష్ఠానమే ద్రష్ట.

ఓశిష్యుఁడా! ఎచ్చట జడపదార్థము అధిష్ఠానమగునో, అచ్చట అధిష్ఠానముకన్న భిన్నుఁడు ద్రష్ట యగును; ఎచ్చట చైతన్యమధిష్ఠానమగునో, అచ్చట అధిష్ఠానమే ద్రష్ట యగును; భిన్నముగాదు. ఎట్లనఁగా—సర్పరజతాదికముయొక్క అధిష్ఠాన మగు రజ్జుశుక్త్యాది జడములుగా నున్నవి; అచ్చట అధిష్ఠానము కన్న భిన్నుఁడైన పురుషుఁడు దాని ద్రష్టగా నున్నాఁడు; మఱియు స్వప్నపదార్థమునకు అధిష్ఠానమగు సాక్షిచైతన్యమే స్వప్నపదార్థమునకు ద్రష్టగా నున్నది.

ఈశంకయు, సమాధానమును స్థూలదృష్టివలన రజ్జువు సర్పాధిష్ఠానమనుట నంగీకరించి చెప్పఁబడినది; ముఖ్యసిద్ధాంత మందైననో, సర్పమునకు అధిష్ఠానము సాక్షిచైతన్యము; అదియే ద్రష్ట.

ఈరీతిగా సకలకల్పితపదార్థమునకు అధిష్ఠానమె ద్రష్టగా నున్నది; దీనిలో శంకాసమాధానములు ఘటిల్లవు.

103. మిథ్యాసంసారముయొక్క
నివృత్తీచ్ఛఘటిల్లదు.

ఓశిష్యుఁడా! ఈరీతిగా నీయందు సంసారదుఃఖము భ్రాంతివలన ప్రతీతమగుచున్నది; అందువలన నది మిథ్యగా నున్నది; ఆ మిథ్యయొక్క నివృత్తీచ్ఛ ఘటిల్లదు. ఎట్లనఁగా—ఐంద్రజాలికునిచేత మంత్రబలమువలన మిథ్యాశత్రువు చూపఁబడినను వానిని కొట్టుటయందు పురుషుఁడు ఉద్యోగము చేయఁడు.

104 సంసారము దుఃఖహేతువగుట వలన తన్ని వృత్త్యుపాయము చూపుఁడు?

ఓభగవంతుఁడా! మీరుచెప్పితిరి—"సంసారము నీయందు మిథ్యారూపముగా నున్నది; సత్యరూపముగా లేదు" అది యథార్థమైనను ఓభగవంతుఁడా! ఏయుపాయముచేత ఆ మిథ్యారూపసంసారము నాయందు కనఁబడకపోవునో, ఆయుపాయమును మీరు తెలుపుఁడు?

మఱియు మీరుచెప్పితిరి—"మిథ్యయొక్క నివృత్తి కొఱకు సాధనావేక్ష కలుగదు." ఆమాటయు యథార్థమే. అయిన ఓభగవంతుఁడా! ఎవ్వనికి మిథ్యాపదార్థముగూడ దుఃఖహేతువగునో, వానికి ఆ మిథ్యాపదార్థమును సాధనముచే దూరముచేయుట ఆవశ్యకము. ఎట్లు ఏపురుషునకు ప్రతిదినము కలిగెడు భయానకస్వప్నములు మిథ్యయైనను వానిని దూరముచేయుటకొఱకు వాఁడు జపదానాది నానాసాధనానుష్ఠానములు చేయుచున్నాఁడో, అట్లు ఈసంసారము మిథ్యయైనను నాకు జన్మాదిదుఃఖహేతువై ప్రతీతమగుటవలన దాని నివృత్తిని నేను గోరుచున్నాను; మీరు కృపచేసి, ఉపాయము చూపుఁడు?

105. 104-గతప్రశ్నకు ఉత్తరము—జగన్నివృత్త్యుపాయము జ్ఞానస్వరూపము. 105—106

ఓశిష్యుఁడా! నీవు దేని నడిగితివో, అట్టి సంసారదుఃఖనివృత్తియొక్క సాధనమును మేము నీకు మొదలే చెప్పితిమి, దానియందు నీవు దృఢనిశ్చయము చేసికొనుము; అప్పుడు నీయందు సంసారదుఃఖముండదు.

ఇప్పుడు పూర్వమందు చెప్పినమాటయే మఱల అను వాదము చేయుచున్నాఁడు—

ఓశిష్యుఁడా! నీస్వరూపము తెలియనందువలన సంసార రూపమైన ఖేదము ప్రతీతమగుచున్నది; ఆఖేదము నీస్వరూపము తెలియుటవలన నశించుచున్నది; ఏవస్తువు దేని అజ్ఞానమువలన ప్రతీతమగునో, ఆవస్తువు తద్‌జ్ఞానమువలన నశించును; ఇది నియమము. ఎట్లు రజ్జ్వజ్ఞానమువలన ప్రతీతమైన సర్పము రజ్జు జ్ఞానమువలన నశించుచున్నదో, అట్లు ఆత్మాజ్ఞానమువలన ప్రతీత మైన సంసారదుఃఖము ఆత్మజ్ఞానమువలన నశించును.

ఆయాత్మజ్ఞానమును మేము పూర్వమే చెప్పినారము— జగత్తు నాయందు త్రికాలములందును లేదు; ఏలయనఁగా— జగత్తు మిథ్యగా నున్నది; మిథ్యావస్తువు అధిష్ఠానమునకు హాని చేయదు. ఎట్లు మరీచికాజలము పృథ్విని ఆర్ద్రముచేయదో, అట్లు జగత్తు ప్రతీతమైనను అది మిథ్యయగుటవలన నాకు హాని చేయుటకు సమర్థము గాదు. నేను సచ్చిదానందబ్రహ్మస్వరూపుఁడను ఇట్టి యే నిశ్చయము గలదో దానినే జ్ఞానమందురు; అదియే మోక్షసాధనము; ఇంక ఏదియు మోక్షసాధనముగాదు; ఆ జ్ఞానము నీకు మేము మొదలే ఉపదేశించితిమి.

106. జ్ఞానముచేతనే అజ్ఞాననాశము.

ఓశిష్యుఁడా! జగత్తుయొక్క నిదానము అనఁగా ఉపాదానకారణము తమము అనఁగా అజ్ఞానము; ఆ అజ్ఞానము యొక్క నాశమువలన జగత్తుయొక్క నాశము ఏప్రయత్నము లేకయు తనకుతానే యగును ఏలయన—ఉపాదానముయొక్క నాశమైనవెనుక కార్యము ఉండదు; ఆ అజ్ఞాననాశము కేవల

జ్ఞానమువలననే యగుచున్నది; కర్మోపాసనములవలనఁ గానేరదు; ఏలాగుననఁగా—అజ్ఞానమునకు విరోధి జ్ఞానము; కర్మోపాసనలు గావు.

గృహమధ్యమున ఏ అంధకారము గలదో, అది ఏక్రియవలనను దూరము గాదు; కేవల ప్రకాశమువలననే దూరమగును; అట్లు అజ్ఞానరూపమైన అంధకారము జ్ఞానరూపప్రకాశమువలననే దూరమగును; ఇంక ఏ సాధనమువలనను గాదు.

107. ప్రశ్న—గురూక్తార్థానువాదపూర్వక ముగా వక్ష్యమాణశంకాసూచనము ?

ఓభగవంతుఁడా! మీరుచెప్పితిరి— "జగత్తుయొక్క కారణము అజ్ఞానము; తన్నాశము జ్ఞానమువలన అగును" ఆమాట నేను తెలిసికొంటిని; జ్ఞానస్వరూపము మీరు చెప్పితిరి—"జగత్తుమిథ్య, జీవుఁడు ఆనందస్వరూపుఁడు, వాఁడు బ్రహ్మమునకన్న భిన్నుఁడు గాఁడు; ఇట్టి నిశ్చయమునకు పేరు జ్ఞానము" దానియందు జగత్తుమిథ్య, జీవుఁడు ఆనందస్వరూపుఁడు ఈమాట నేను తెలిసికొంటిని; అయినను జీవుఁడును, బ్రహ్మము నొక్కటియె; ఈసంగతి నేనెఱుఁగను. ఏలయన—జీవబ్రహ్మలభేదమును కలిగించునట్టి శంక నాహృదయమునందు స్ఫురించుచున్నది ?

108. బ్రహ్మస్వరూపము నాస్వరూపము విరుద్ధమగుటచే ఏకతఘటిల్లదు ?

ఓభగవంతుఁడా! నేను పుణ్యపాపములకర్తను; వీనిఫలమైన జన్మమరణసుఖదుఃఖాదులభోక్తను; నానాప్రకారమైన

జగత్తు నాయందు ప్రతీతమగుచున్నది; జగత్కారణమగు అజ్ఞాన మును దూరము చేయుటకొఱకు జ్ఞానమును నేను గోరు చున్నాను; బ్రహ్మమందో, పుణ్యము లేదు, పాపము లేదు, జన్మము లేదు, మృత్యువు లేదు, సుఖము లేదు, దుఃఖము లేదు; అట్లు ఇంక ఏ క్లేశమును బ్రహ్మమందు లేదు. మఱియు వానికి జ్ఞానేచ్ఛయు లేదు; ఈప్రకారముగా బ్రహ్మస్వరూపము, నా స్వరూపము పరస్పరవిరుద్ధములగుటవలన రెంటికి ఏకత ఘటిల్లదు. నాయందుఁగూడ జన్మాదిసంసారము పరమార్థమువలన లేకపోయినను భ్రాంతిబలమువలన మిథ్యాజన్మాదిసంసారము నాకు ప్రతీతమగుచున్నది; అది బ్రహ్మమునకు లేదు; ఈభేదము వలన బ్రహ్మమునకు, నాకు ఏకత[1] ఘటిల్లదు ?

109. జీవబ్రహ్మైక్యమువలన కర్మోపాసన ప్రతిపాదకవేదము నిష్ఫలమగును ?

ఓగురుఁడా! నాకింకొక్క సంశయమున్నది. దానివలన జీవబ్రహ్మలయేకతయొక్క నిశ్చయము దూరమగుచున్నది; వేదమునందు [2] నేను ఇట్లు చూచినాఁడను— బుద్ధిరూపమైన ఒక వృక్షమున రెండుపక్షులు గలవు; అవి రెండు సమానములు; వానిలో మొదటిది కర్మఫలమునకు భోక్త, మఱియు రెండవది శుద్ధము, భోగరహితము, అసంగమునై ఆ భోగించుదానికి ప్రకాశకముగ నున్నది. వానియందు భోగించునట్టిజీవుఁడును, భోగరహితుఁడైన పరమాత్మయును సిద్ధించుచున్నారు. అందు వలన ఆ రెంటికి ఏకత ఘటిల్లదు ?

---

1 ఇది ప్రమేయగతసంశయస్వరూపము.

2 ద్వాసుపర్ణాసయుజాసఖాయాఇత్యాదిశ్రుతియందు.

మఱియు వేదమునందు కర్మోపాసనలు బహువిధములుగా చెప్పఁబడియున్నవి; అవి అంతయు జీవబ్రహ్మలఏకతయందు నిష్ఫలమగును; ఏలాగుననఁగా—

తాము జీవబ్రహ్మైక్యము ఏది చెప్పుచున్నారో, అందు బ్రహ్మమునందు జీవస్వరూపమున కంతర్భావమా ? లేక జీవుని యందు బ్రహ్మస్వరూపమున కంతర్భావమా ?

బ్రహ్మమందు జీవస్వరూపమునకంతర్భావమనినయెడల జీవుఁడే బ్రహ్మరూపుఁడగుటవలన అధికారియొక్క అభావమగును; దానివలన కర్మోపాసనవిధి నిష్ఫలమగును. ఇఁక జీవునియందు బ్రహ్మమున కంతర్భావమనినయెడల బ్రహ్మము జీవరూప మగుట వలన ఎవనిని ఉపాసింపవలెనో, ఆయుపాస్యమైన బ్రహ్మమునకు అభావమగును;దానివలన ఉపాసనావిధి నిష్ఫలమగును. మఱియు కర్మఫలప్రదాతయగు పరమాత్మయొక్క అభావమగుటవలన కర్మమును నిష్ఫలమగును.

పూర్వమీమాంసకుఁడు చెప్పుచున్నాఁడు— "కర్మమే ఈశ్వరుఁడు; దానిచేతనె ఫలమగును" ఆమాట సమీచీనము గాదు. చూడుము— కర్మము జడము; దానికి ఫలమిచ్చుసామర్థ్యము లేదు. కాఁబట్టి కర్మఫలమిచ్చువాఁడు ఈశ్వరుఁడే. [బ్రహ్మమే] యని సిద్ధమగుచున్నది.

ఈరీతిగా జీవ [1] బ్రహ్మలయేకత ఘటిల్లదు ?

---

1 ఇది ప్రమాణగతసంశయస్వరూపము.

110. 107 గత ప్రశ్న కుత్తరము—110—119 ఆకాశములు నాలుగుచైతన్యములు.

ఓశిష్యుఁడా! నీశంకకు సమాధానము ఏరీతివలన నగునో, ఆవిచారము నేను చెప్పుచున్నాను; వినుము— ఎట్లుఘటాకాశము, జలాకాశము, మేఘాకాశము, మహాకాశము ఈప్రకారముచే ఒకటేయాకాశంబునందు నాలుగుభేదములు గలవో, అట్లు కూటస్థుఁడు, జీవుఁడు, ఈశ్వరుఁడు, బ్రహ్మము ఈరీతిచే ఒకటేచైతన్యంబునందు నాలుగుభేదములు గలవు. ఓశిష్యుఁడా! ఎప్పుడు వీనిస్వరూపములను నీవు మంచిప్రకారమున తెలిసికొందువో, అప్పుడు నీశంకకు నీవే సమాధానము చేసికొందువు. దానిచే నీకు సంశయరహితజ్ఞానమై జన్మమరణాదిదుఃఖములనాశమగును వీని స్వరూపములను నేను వర్ణించెదను; వినుము—

111. ఘటాకాశవర్ణనము.

ఓశిష్యుఁడా! జలముచే నిండినఘటమునకు ఎంత ఆకాశము అవకాశమిచ్చునో, అంత ఆకాశమును పండితజనులు ఘటాకాశ [1] మందురు.

---

1 ఇచ్చట ఈశంకయున్నది—"ఘటముకన్న బాహ్యమైన ఆకాశము మహాకాశము, దానికన్న ఘటాంతరమైన ఆకాశము ఘటాకాశము." అనునీ ఘటాకాశలక్షణము సుగమము; దానిని విడిచి "జలపూరితఘటమునకు ఎంతఆకాశము అవకాశము నిచ్చునో, అంతఆకాశము ఘటాకాశము" అనునీ లక్షణము చేయుట యేమిప్రయోజనము?

దీనికిది సమాధానము—ఘటాకాశముయొక్క పూర్వోక్తలక్షణము చేసినయెడల ఘటమునకు చేనియందు స్థితి గలదో, అట్టి ఏకపాలాకాశము

112. జలాకాశవర్ణనము.

ఓశిష్యుఁడా! జలముచే నిండినఘటమునందు నక్షత్రాది సహితమైన ఆకాశప్రతిబింబము, [1] మఱియు ఘటాకాశము రెండును గూడి జలాకాశమందురు.

దీనియందొకానొకఁడు శంకించుచున్నాఁడు—ఆకాశము యొక్క ప్రతిబింబము గాదు. కేవల నక్షత్రాదికముయొక్కయే ప్రతిబింబమగును. ఏలయన—ఆకాశమో, రూపరహితము; ప్రతిబింబమో, రూపవంతమగు పదార్థమునకే గలుగును?

దానికి సమాధానము—ఆకాశప్రతిబింబము గాని యెడల మోకాలిబంటిజలమందు మనుష్యపరిమాణమైన గంభీరతయొక్క ప్రతీతి గాఁగూడదుగదా? అదియో, అగుచున్నది; కనుక ఆకాశమునకు ప్రతిబింబము నంగీకరించుట యోగ్యము.

మఱియు నొకానొకఁడు దురాగ్రహముచే చెప్పుచున్నాఁడు—రూపరహిత [2] పదార్థముయొక్క ప్రతిబింబమగుట ఎప్పటికిని లేనేలేదు?

గలదో, ఆది పంచమాకాశమని సిద్ధమగును; శాస్త్రమునందో, ఆకాశములు నాల్గువిధములఁగా చెప్పఁబడినవి; కాఁబట్టి ఇచ్చట చెప్పఁబడిన రెండవలక్షణము ఉచితము.

1 జలములేక ప్రతిబింబము గానేరదు; గనుక ఇచ్చట ఆకాశము యొక్క ప్రతిబింబము చెప్పుటవలన ఘటస్థితమైన జలసహితప్రతిబింబము యొక్క గ్రహణము గలదు.

2 గుణము గుణమును ఆశ్రయించుట లేదు. మఱేమనఁగా—ఆది ఆకాశాదిద్రవ్యముయొక్క ఆశ్రితముగా నున్నది. ఈనియమమువలన నీల

అదియు నియమము గాదు. ఏలయన—రూపరహిత మైన శబ్దముయొక్క ప్రతిధ్వనిరూపమగు ప్రతిబింబమగు చున్నది. ఆప్రకారమున రూపరహితాకాశముయొక్కయు ప్రతి బింబము ఘటిల్లుచున్నది

113. మేఘాకాశవర్ణనము.

మేఘమునకు ఎంత ఆకాశము అవకాశమిచ్చుచున్నదో, అంత ఆకాశము; మఱియు మేఘజలమందుండిన ఆకాశప్రతిబిం బము అవి రెండునుగూడి మేఘాకాశమందురు.

దానియందు శంక కలుగుచున్నది—మేఘమెో, ఆకాశ మందున్నది. దానిలో జలమును, ఆకాశప్రతిబింబమును చూడ కయే ఎట్లు ఎఱుఁగనగును?

దానికి సమాధానము—మేఘము జలవృష్టినిచేయును. గనుక మేఘమందు జలమున్నదని అనుమాన మగుచున్నది; మఱియు ఎచ్చట జలమున్నదో, అచ్చట ఆకాశప్రతిబింబము గాక యుండుట లేదు; ఈరీతిగా మేఘమునందు జలమును, ఆకాశప్రతిబింబమును అనుమాన ప్రమాణము ద్వారమున సిద్ధ మగుచున్నవి.

పీతాది రూపమనఁగా వర్ణము ఏది గలదో, అది రూపమనఁబడు గుణముచేత [విశేషణముచేత] అనాశ్రితమగుటవలన రూపరహితముగా నున్నది. ఆభి ప్రాయమేమనఁగా—రూపమునకు వేఱొకరూపము లేదు. ఆట్టి ఆ రూప రహితమైన నీలపీతాదివర్ణముయొక్క ప్రతిబింబము దర్పణాది స్వచ్ఛోపాధి యందు ఘటిల్లినది. తన్న్యాయమున రూపరహితాకాశముయొక్కయం, రూప రహితమై తన్యముయొక్కయు ప్రతిబింబము ఘటిల్లినది.

114. మహాకాశవర్ణనము.

బాహ్యాంతరమై [1] ఏకరసమై వ్యాపకమైన ఏ ఆకాశముయొక్క స్వరూపము గలదో, దానిని పండితజనులు మహాకాశమందురు.

115. నాలుగుచైతన్యములకు ఉపోద్ఘాతము.

ఓశిష్యుఁడా! నాలుగు ప్రకారముల ఆకాశము చెప్పితిమి; ఇప్పుడు దేని శ్రవణమువలన నీకు జ్ఞానము లభించునో, ఆనాలుగుచైతన్యముల [2] లక్షణములను చెప్పుచున్నాము శ్రవణము చేయుము

116. కూటస్థస్వరూపవర్ణనము.

బుద్ధియొక్క లేక వ్యష్టిజ్ఞానముయొక్క అధిష్ఠానమైన చైతన్యమునకు కూటస్థుఁడని పేరు; ఏపటుంబునందు బుద్ధిసహితచైతన్యము జీవుఁడో, ఆపటుంబునందు బుద్ధికధిష్ఠానము కూటస్థుఁడు; ఏపటుంబునందు వ్యష్టిజ్ఞానసహితచైతన్యము జీవుఁడో, ఆపటుంబునందు వ్యష్టిజ్ఞానమున కధిష్ఠానము కూటస్థుఁడు.

---

1 బ్రహ్మాండముయొక్క ఆంతరము, బాహ్యము.

2 ఆనానులైన ఆఱుపదార్థములందు మూఁడుచైతన్యములు చెప్పఁబడియున్నవి. అట్లు కొన్ని గ్రంథములందును జీవుఁడు, ఈశ్వరుఁడు, బ్రహ్మము అను మూఁడుచైతన్యములని చెప్పఁబడినది; కూటస్థచైతన్యమును విడుచుటవలన ఏదోషము లేదు. ఏలయన—కూటస్థునకు బ్రహ్మమునకు నామమాత్రమే భేదముకాక వేఱేమి భేదము లేదు. ఇదియునుగాక విద్యారణ్యస్వాములు దృగ్దృశ్యవివేకమను గ్రంథమునందు కూటస్థుఁడు పారమార్థికజీవుఁడని, జాగ్రత్తునందుండు అంతఃకరణస్థితమైన ప్రతిబింబము వ్యావహారికజీవుఁడని, స్వప్నమందుండు ప్రతిబింబము ప్రాతిభాసికజీవుఁడని చెప్పుచున్నారు.

ఈస్థానమునందు ఇది సిద్ధాంతము—జీవత్వమునకు ఏ విశేషణము గలదో, దాని అధిష్ఠానమునకు పేరు కూటస్థుఁడు. ఆ కూటస్థుఁడు అజన్యుఁడు; అనఁగా ఉత్పత్తిరహితుఁడు. దీని అభిప్రాయము—ఎట్లు బ్రహ్మముకన్న భిన్నమయిన చిదాభాసుఁడు ఉత్పన్నుఁడగుచున్నాఁడో, అట్లు ఈకూటస్థుఁడు ఉత్పన్నుఁడు [1] గాఁడు. వాఁడు బ్రహ్మరూపుఁడే యున్నాఁడు. ఎట్లనఁగా—ఘటాకాశము మహాకాశముకన్న భిన్నముగాదు. అది మహాకాశరూపమే.

అట్లు ఘటాకాశసమానమయిన ఏ కూటస్థుఁడో, వాఁడే జీవపదమునకు లక్ష్యార్థము. వానినే ప్రత్యక్కందురు; వానినే నిజరూపమందురు; వానినే జీవసాక్షియందురు.

117. జీవస్వరూపవర్ణనము.

నానాకామకర్మరూప [2] జలసహితమైన ఏ బుద్ధిరూప ఘటము గలదో, దానియందుండు చైతన్యప్రతిబింబమును

---

1 చంద్రుఁడెప్పుడునుండినను పక్షములచేత తిథులచేత వృద్ధిక్షయములను పొందుచున్నాఁడు. వృక్షమెల్లప్పుడు ఉండినను దానిఫలము జన్మాది షడ్వికారరూపపరిణామమును పొందుచున్నది. వీనివలె దేహాదులకు జన్మాది షడ్వికారరూపపరిణామములు గలుగుచున్నవి. అట్లు కూటస్థుఁడును పరిణామమును పొందినయెడల కూటస్థుఁడును దేహాదికమువలె జడమగును; మఱియుం వికారియగును. కనుక కూటస్థునకు పరిణామము చెప్పఁగూడదు.

2 కామకర్మరూపజలసహితమైన బుద్ధిరూపఘటమునందు చైతన్యము యొక్క ప్రతిబింబము గలదు. ఈరీతి దుర్గమమని, స్థూలదేహరూపఘటమునందు నఖశిఖాంతము నిండిన బుద్ధిరూపజలమునందు చైతన్యప్రతిబింబము గలదు. ఈరీతి సుగమమని కనఁబడుచున్నది.

విద్వజ్జనులు జీవుఁడందురు; అదే కేవలచైతన్యప్రతిబింబమును జీవుఁడనరు; ఎట్లు కేవలాకాశప్రతిబింబమును జలాకాశమనరో, ఘటాకాశసహితమైన ఆకాశప్రతిబింబమునుజలాకాశమందురో, అట్లు సబింబము అనఁగా బింబమైన కూటస్థునితోఁగూడిన చైతన్యప్రతిబింబమును జీవుఁడందురు. [1] [అంతఃకరణము, చిదాభాసుఁడు, కూటస్థుఁడు ఈసముదాయమునకు పేరు జీవుఁడు.]

---

1 ఆంతఃకరణము [బుద్ధి] అధిష్ఠానచైతన్యము, ఆంతఃకరణమునందుండు ప్రతిబింబచైతన్యము [చిదాభాసుఁడు] ఈమూఁడునుగూడి జీవుఁడని చెప్పఁబడును; ఎందుకనఁగా—

(1) కేవలాంతఃకరణము మాత్రము జీవుఁడని చెప్పినపక్షమందు ఘటమునకును జీవత్వము చెప్పవలసివచ్చును. ఘటము స్వచ్ఛమైయుండనందువలన దానికి చెప్పఁగూడదనిన స్వచ్ఛమైన దర్పణమునకు జీవత్వము చెప్పవలసివచ్చును. దర్పణము బాహ్యమగుటవలన దానికి చెప్పఁగూడదనిన ఆంతరములైన ఇంద్రియములకు చెప్పవలసివచ్చును. ఇంద్రియములకన్నను అంతఃకరణము ఆంతరమగుటవలన దానికి చెప్పవలయునని అంతఃకరణమునకును ఆంతరమైన అజ్ఞానమునకు చెప్పవలసివచ్చును. అట్లై జీవత్వయోగ్యపదార్థములు అనేకమగుటవలన అంతఃకరణమునకు జీవత్వము చెప్పఁగూడదు; అట్లై జీవుఁడు చైతన్యమగుటవలన అచేతనమైన అంతఃకరణమునకు జీవత్వము చెప్పఁగూడదు. [జీవుఁడు చైతన్యమని ప్రసిద్ధముగానే యున్నది; జీవుఁడు అచేతనమని ఎవ్వఁడును అంగీకరింపఁడు.]

(2) కేవలప్రతిబింబమునకు జీవత్వము చెప్పుట సరికాదు. ఏలయన— అంతఃకరణములేక ప్రతిబింబము గలుగదు.

(3) ఆధిష్ఠానచైతన్యమునకు జీవత్వము చెప్పుట సరికాదు ఏలయన— ఆ చైతన్యము నిర్వికారముగ నున్నది; దానికి వికారరూపమయిన జీవత్వము ఘటిల్లదు.

(4) అంతఃకరణము, ప్రతిబింబము గూడినది జీవుఁడని చెప్పెదు పక్షమునందు రెండును కల్పితములగుటవలన జీవునకు నిత్యత్వాభావమగుటవలన ముక్తికి అధికారి ఎవ్వఁడు నుండఁడు. మఱియు భాగత్యాగలక్షణ సంభవింపక సకలవాచ్యార్థమును విడచునట్టి జహల్లక్షణ సంభవించును; అది ఆచార్యరీతికి విరుద్ధము. మఱియు అధిష్ఠానమునకు అన్యముగాకయే అధిష్ఠానమును ఆచ్ఛాదించినది ఆరోప్యమని యెంచఁబడును ; అధిష్ఠానమును అన్యమై ఆరోప్యము దోఁపదు; ఈ అనుభవము చేతను బింబమునువిడిచి ప్రతిబింబము దోఁపదు.

(5) ఆధిష్ఠానచైతన్యము, ప్రతిబింబచైతన్యము గూడి జీవుఁడని చెప్పిన యెడల ఉపాధిగ్రహణములేక రెండును కేవలచైతన్యమాత్రము నిర్వికారమగుటవలన వానికి కర్తృత్వభోక్తృత్వాది వికార లక్షణమైన జీవత్వము చెప్పఁగూడదు. [ఉపాధిలేక ప్రతిబింబమే ఘటిల్లదు.]

(6) ఆధిష్ఠానచైతన్యము, అంతఃకరణము గూడి జీవుఁడని చెప్పినట్లయిన దర్పణము, దర్పణాధిష్ఠానము గూడి జీవుఁడు గావలయును; వీనికయినను జీవత్వములేదు. ఎట్లు దర్పణము, దర్పణాధిష్ఠానము ఈరెంటియందు భోగమునకు ఆశ్రయమేదియు సిద్ధింపదో, అట్లు ప్రతిబింబముగాక అంతఃకరణము, అంతఃకరణాధిష్ఠానము ఈరెంటియందుకూడ భోగమునకు ఆశ్రయము ఏదియు సిద్ధింపదు. అందువలన జీవత్వసిద్ధికొఱకు మూఁడవదయిన అంతఃకరణమందు ప్రతిబింబమును అంగీకరింపవలయును.

పూర్వము సబింబచిదాభాసుఁడు [1] జీవుఁడని చెప్పఁబడినది; దానివలన నిది అర్థము కనఁబడుచున్నది—బుద్ధియందలి ఏ ప్రతిబింబము గలదో, అది కూటస్థునిది; బాహ్యమైన బ్రహ్మచైతన్యముది గాదు. ఏలయనఁగా—దేనికి ప్రతిబింబమగునో, దానిని బింబమందురు; జపాకుసుమము [దాసానిపుష్పము] పైనుంచిన స్ఫటికంబునందు పుష్పముయొక్క శోణకాంతి ప్రసరించును; అది పుష్పప్రతిబింబము; అట్లు కూటస్థాశ్రితబుద్ధియందు కూటస్థునిచ్ఛాయ [2] ప్రసరించును; అది కూటస్థుని ప్రతిబింబము. [ఎట్లు స్ఫటికము అత్యంతోజ్జ్వలమగుటవలన ప్రతిబింబమునకు యోగ్యమో, అట్లు సత్వగుణకార్యమైన బుద్ధియును శుద్ధమగుటవలన ప్రతిబింబమునకు యోగ్యము.]

లేక బ్రహ్మచైతన్యముయొక్క ప్రతిబింబమనుటయు సంభవించినది. చూడుము—మహాకాశమునకు ఘటజలమందు ప్రతిబింబమగును; అంతరాకాశమునకుఁ గాదు. ఏలయన—ఎంత గంభీరత జలమందు ప్రతీతమగునో, అంతగంభీరత ఘటాంతరా

ఈయిరు ప్రకారములచేతను జీవుఁడనుట సంభవింపదు; గనుక పూర్వోక్తములు మూఁడును చేరి, జీవుఁడనుటయే ఉచితము. అపుడు చెప్పిన మూటిలో—కూటస్థునకు సంసారము సంభవింపనందున ప్రతిబింబోపాధి సహితుఁడైన జీవుఁడే సంసారియని యంగీకరింపఁదగినదిగా నున్నది.

1 పటలక్షణము లేక పటమువలెఁ గనఁబడునది పటాభాసమనునట్లు చైతన్యలక్షణము లేక చైతన్యమువలె నగపడునది చిదాభాసమని ఎంచఁబడును.

2 జలభరితమైన ఘటముయొక్క బాహ్యప్రదేశమునందు ప్రకటమైన చెమరుచుట న్యాయమున.

కాశమునందు లేదు; దానివలన సిద్ధమయినది—ఆ అధికగంభీరత బాహ్యాకాశముయొక్క యే ప్రతిబింబము. ఈవిధముగా బుద్ధిరూపఘటమునందు బుద్ధిఘటమునకన్న బాహ్యమయిన ఏ బ్రహ్మచైతన్యము గలదో, దానియొక్క ప్రతిబింబము సంభవించినది.

ఇచ్చట ఇట్లు శంకింపనగును—వ్యాపకచైతన్యముయొక్క ప్రతిబింబము ఘటిల్లదు? ఆశంక ఆకాశదృష్టాంతమునను దూరమయినది. ఏలయన—ఎట్లు చైతన్యము వ్యాపకమో, అట్లు ఆకాశమును వ్యాపకమే.

మఱియు నిట్లు శంకగలుగును— రూపవంతమగు పదార్థమునకు ప్రతిబింబము రూపవంతమగు పదార్థమునందు సంభవించును; నీరూపపదార్థమునకు నీరూపపదార్థమునందు ప్రతిబింబము సంభవింపదు? అదియు నియమము లేదు. ఏలయన— రూపరహితాకాశమునందు రూపరహితశబ్దముయొక్క ప్రతిబింబము పూర్వమే చెప్పియున్నాము.

ఈరీతిగా బుద్ధి, బుద్ధియందలి ఆభాసుడు, మఱియు బుద్ధ్యధిష్ఠానమగు చైతన్యము ఈమూడింటికి వేరు జీవుడు. ఆజీవుడు త్వంపదమునకు వాచ్యుడుగా నున్నాడు; దానియందు బుద్ధిసహితచిదాభాసత్యాగము చేసినపుడు ఏ కేవలకూటస్థుడు శేషించునో, వానిని త్వంపదమునకు లక్ష్యమందురు. అట్లె అహంశబ్దమునకు వాచ్యుడు జీవుడు, మఱియు లక్ష్యుడు కేవలకూటస్థుడుగా నున్నాడు.

బుద్ధిసహితచిదాభాసుడు, మఱియు కూటస్థుడు గూడి జీవుడనినను, పుణ్యము, పాపము, మఱియు పుణ్యపాపఫలమైన

సుఖదుఃఖములు, మఱియు ఏతల్లోకలోకాంతరములందు గమనాగమనములు ఇవియాదిగా సకలములును జీవత్వధర్మములు సాభాసబుద్ధియందున్నవి; కూటస్థునియందు లేవు.

కేవలభ్రాంతివలన జీవత్వధర్మములు కూటస్థునియందు ప్రతీతమగుచున్నవి; ఆభ్రాంతిజన్యప్రతీతియును బుద్ధిసహితాభాసునకగుచున్నది; కూటస్థునకుఁ గానేరదు ఏలయన—కూటమనఁగా కమ్మరిదాగిలి, దానివలె నిర్వికారరూపముగా నుండువానిని కూటస్థుఁడందురు; లేక కూటమనఁగా మిథ్యయైన బుద్ధిసహిత చిదాభాసుఁడు; వానియందు అసంగరూపముగా నుండువానిని కూటస్థుఁడందురు; కాఁబట్టి కూటస్థునియందు భ్రాంత్యాదికము ఘటిల్లదు; మఱేమనఁగా—భ్రాంత్యాదికము బుద్ధిసహితమయిన చిదాభాసునియందే ఘటిల్లుచున్నది.

అత్యంతవిచారమున చూచినట్టయిన పుణ్యపాపాదిధర్మములు కేవలబుద్ధియందున్నవి; ఆభాసునియందును లేవు; బుద్ధిసంయోగమువలన ఆభాసునియందు ప్రతీతమగుచున్నవి. చూడుము—జలసహితమైన ఘటము పొరలును, ఏటిపాలగును, సరిగానుండును, పోవును, వచ్చును; ఇట్లుండఁగా తత్సంబంధమువలన వ్యోమాభాసము సంపూర్ణక్రియలను చేయుచున్నట్లు కనఁబడును; అయినను అది స్వతంత్రముగా ఏమియు చేయదు. అట్లు కామకర్మరూపమైన జలమువలన పూరితమయిన బుద్ధిరూపఘటము పుణ్యపాపాది సంపూర్ణవికారమును ధరించుచుండఁగా తత్సంబంధమువలన చిదాభాసుఁడు ధరించినట్లు కనఁబడును. కూటస్థుఁడో, సర్వవికారరహితుఁడుగా నున్నాఁడు. ఎట్లు జలపూరితఘటసంబంధి సకలవికారరహితముగా ఘటాకాశ

మున్నదో, తన్నాశ్యయమున కూటస్థుఁడు బుద్ధిగూపఘటసంబంధి సకలవికారరహితుఁడుగా నున్నాఁడు; అని తెలియవలెను.

ఈరీతిగా జీవత్వముయొక్క సకలధర్మములు చిదాభాసుని యందు స్థూలదృష్టివలన కనఁబడుచున్నవి; కూటస్థునియందో, కేవలభ్రాంతివలన [1] ప్రతీతమగుచున్నవి [కూటస్థునియందు జీవత్వధర్మము చూచుటకన్న గొప్పభ్రాంతి ఎక్కడను లేదు. చిదాభాసునియందు జీవత్వధర్మము కనఁబడుటకు సామాన్య భ్రాంతి చాలు.]

[అన్యప్రకారముచే జీవస్వరూపము.]

పైన ఏ జీవస్వరూపము వర్ణింపఁబడెనో, దానియందు ప్రాజ్ఞునియొక్క హాని యగును. ఏలయన—సుషుప్త్యభిమాని యగు జీవునిపేరు ప్రాజ్ఞుఁడు; ఆసుషుప్తియందు బుద్ధికి అభావ మగుచున్నది; దానివలన అచ్చట ఆబుద్ధియందు ఆభాసము ఘటిల్లదు; అపుడు ప్రాజ్ఞస్వరూప ప్రతిపాదకమైన శాస్త్రమునకు విరోధమగును; ఇందుకొఱకు జీవునిస్వరూపము వేఱుప్రకార మున ప్రతిపాదించుచున్నాము—

---

1 ఎట్లు లోహకటాహమునందలి కాచినతైలమునందు ఆకాశప్రతి బింబమగును; ఆచ్చట అగ్నితాపము తైలమునకే అగుచున్నది; తద్గతమైన ఆకాశప్రతిబింబమునకు కానేరదు; అప్పుడు తైలపూరితకటాహస్థితమైన ప్రతిబింబముయొక్క అధిష్ఠానరూపమైన బింబాకాశమునకు ఎచ్చటనుండి యగును? అట్లు పుణ్యపాపాదిరూపమైనసంసారము కేవలబుద్ధియందున్నది; ఆభాసునందును లేదు; అప్పుడు వీనియధిష్ఠానమైన కూటస్థునియందు ఎచ్చట నుండియగును? కూటస్థునియందు ప్రతీతియగుట కేవలభ్రాంతియే.

అజ్ఞానాంశమునకు వేరు వ్యష్ట్యజ్ఞానము, సంపూర్ణాజ్ఞానమునకు వేరు సమష్ట్యజ్ఞానము; ఆ అజ్ఞానాంశమందుండు చిదాభాసుడు మఱియు అజ్ఞానాంశాధిష్ఠానమైన కూటస్థుడు ఈ రెంటికిని వేరు జీవుడు; ఈపక్షమందు ప్రాజ్ఞాభావము గానేరదు. ఏలయన—సుషుప్తియందు అజ్ఞానమున్నది; అదియే జాగ్రత్తయందు ప్రతిబింబసహితబుద్ధిరూపమును పొందుచున్నది; ఆ చిదాభాససహితబుద్ధియందు పుణ్యపాపాదిసంసారము ప్రతీతమగుచున్నది ఈయభిప్రాయముచేతనే శాస్త్రంబునందు జీవుని యుపాధి బుద్ధియని వర్ణింపబడినది; విచారదృష్టిచేతనో, జీవుని యుపాధి అజ్ఞానముగా నున్నది

118. ఈశ్వరస్వరూపవర్ణనము.

మాయయందుండు [1] చిదాభాసుడు, మాయాధిష్ఠాన చైతన్యము ఈ రెండును గూడి ఈశ్వరుడందురు. ఆయీశ్వరుడు

---

1 మాయయందుండు బుద్ధివాసనయందుఁ గలుగు చైతన్యప్రతిబింబము ఈశ్వరుడని శ్రీవిద్యారణ్యస్వాములు చెప్పియున్నారు. ఈశ్వరుడు మేఘాకాశముతో సమానమనుటయందు మేఘమునకు సమానము మాయ, మేఘజలసమానము బుద్ధివాసన, ఆ బుద్ధివాసనారూపజలమునందుండు ఆకాశప్రతిబింబసమానము చైతన్యప్రతిబింబము దానిని ఈశ్వరుఁడని చెప్పుటవలన ఏదోషము లేదు. ఏలయన—మాయారూపాజ్ఞానమే ఈశ్వరభావమునకు ఉపాధియైనను బుద్ధివాసన ఆయజ్ఞానమునందు అంతర్గతమై ఉన్నది. సర్వజ్ఞత్వమునకు కారణము అజ్ఞానముయొక్క సత్త్వగుణము. ఆసత్త్వగుణమే జ్ఞానరూపమైన బుద్ధికిని ఉపాదానకారణమగుటవలన సుషుప్తిరూపమయిన ప్రళయమునందు ఈశ్వరునిబుద్ధి సత్త్వగుణద్వారమున పరమోపాదానమైన అజ్ఞానమునందు లయమై ఉపాదానరూపమయ్యేయుండున్నది. ఉపాదానరూపమై

మేఘాకాశముతోసమానుఁడు; ఆయీశ్వరుఁ డంతర్యామి; ఏలయన—సర్వముయొక్క అంతరమును ప్రేరణ చేయుచున్నాఁడు. ఆయీశ్వరుఁడు సదాముక్తుఁడు; ఏలయనఁగా—వానికి తన స్వరూపమందు ఆవరణము లేమివలన జననమరణాదిబంధప్రతీతి లేదు ఆయీశ్వరుఁడు సర్వజ్ఞుఁడు; [సర్వపదార్థముల నెఱిఁగిన వాఁడు] ఏలయనఁగా—ఈశ్వరవిశేషణమైనమాయయందు శుద్ధ సత్త్వగుణమున్నది.

తమోగుణరజోగుణములచే తగ్గునట్టి సత్త్వగుణము శుద్ధసత్త్వము గాదు; మఱేమనఁగా—రజోగుణతమోగుణములను దమించునట్టి సత్త్వగుణము [1] శుద్ధసత్త్వమనఁబడును సత్త్వగుణమువలన జ్ఞానోత్పత్తి యగును; గనుక సత్త్వగుణము ప్రకాశస్వభావము గలదిగా నున్నది; ఇట్టి సత్త్వగుణవంతమగు మాయయందుండు చిదాభాసునకు స్వరూపమునందు, లేక అన్యపదార్థములందు ఆవరణము సంభవింపదు; అందువలన వాఁడు నిత్యముక్తుఁడు, వాఁడు సర్వజ్ఞుఁడు. [స్వరూపమునందు ఆవరణము లేమివలన నిత్యముక్తుఁడు, ఇతరపదార్థములందు ఆవరణము లేమివలన సర్వజ్ఞుఁడు]

యుండునదే సూక్ష్మసంస్కార మనఁబడును; ఈసంస్కారమే వాసన యనఁబడును. ఈవిధముగా అజ్ఞానమందుండు సత్త్వాంశమునకు అన్యమైన వాసన లేమివలన బుద్ధివాసనాశబ్దమువలన అజ్ఞానమందుండు సత్త్వాంశమే గ్రహింపఁదగినది.

1 ఎట్లు బ్రాహ్మణుఁడైన ఒకరాజు క్షత్రియశూద్రజాతివారైన ఇద్దఱు మంత్రులచేత తాను ఆడఁగిపోఁడో, మఱేమనఁగా—వారినిద్దఱిని తానడఁచునో, అట్లు రజోగుణతమోగుణములచేత అడఁగిపోక ఈరెంటిని తాను అడఁచునట్టి ఏసత్త్వగుణము గలదో, అది శుద్ధసత్త్వగుణమనఁబడును.

అధిష్ఠానమైనచైతన్యమో, జీవునియందును, ఈశుని యందును బంధమోక్షభేదరహితముగాను, ఆకాశన్యాయమున ఏకరసముగాను ఉన్నది అయినను ఆభాసాంశమందు బంధ మోక్షములు ఉన్నవి; అవి ఆభాసునకు భ్రాంతిబలముచే అధి ష్ఠానమందు ప్రతీతము లగుచున్నవి. వీనియందు ఇంత భేద మున్నది—ఏచిదాభాసునియందు ఆవరణమున్నదో, వాని యందు బంధమున్నది. మఱియు నెవనియందావరణము లేదో, వానియందు మోక్షమున్నది.

ఈశ్వరునియందు ఆవరణము లేమివలన ఈశ్వరసంబంధి చిదాభాసుఁడు నిత్యముక్తుఁడు, జీవునియందు ఆవరణముండుట వలన జీవసంబంధిచిదాభాసుఁడు బద్ధుఁడు ఏలయన— ఏ అవి ద్యాంశమందుండు చైతన్యాభాసుని జీవుఁడందురో, ఆ అవిద్యకు ఆవరణస్వభావము గలదు యదప్యపి మూయ, అజ్ఞానము, అవిద్య ఇవి పేళ్లు ఒకేవస్తువునకు ఉన్నవి; తథాపి శుద్ధసత్త్వగుణము యొక్క ప్రధానతవలన మాయ యందురు; మలినసత్త్వగుణ ప్రధానతవలన అజ్ఞానము, లేక అవిద్యయందురు.

రజోగుణతమోగుణములచేత ప్రతిబద్ధమైన సత్త్వగుణ మును [1] మలినసత్త్వగుణ మందురు; అందువలన తమోగుణ రజోగుణము అధికమగుటవలన అవిద్యయందు ఏ జీవరూపా భాసాంశము గలదో, దానికి అవిద్య స్వరూపావరణము చేయు చున్నది

1 ఎట్లు శూద్రజాతివారైన ఇద్దఱు రాజపుత్రులచేత బ్రాహ్మణజాతి వాఁడు ఒకఁడు మంత్రి అడఁగిపోవునో, ఆట్లు రజోగుణతమోగుణములచేత అడఁగిన సత్వగుణమును మలినసత్వగుణ మనఁబడును.

ఈప్రకారముగా జీవునియందు బంధమున్నది; ఈశునియందు లేదు.

అధిష్ఠానచైతన్యసహితమైన మాయయందు ఏ ఆభాసరూపుడైన ఈశ్వరుడుగలడో, వాడు "తత్" పదమునకు వాచ్యుడు; మఱియు కేవలాధిష్ఠానచైతన్యము "తత్" పదమునకు లక్ష్యము.

ఆయీశ్వరుడే జగదుత్పత్తిపాలనసంహారములకు కర్తగానున్నాడు ఇట్లు సకలశాస్త్రంబునందు చెప్పబడియున్నది; దానికభిప్రాయమేమనగా— ఈశ్వరసంబంధిచైతన్యాంశము ఆకాశన్యాయమున అసంగము; ఆభాసుడు జగదుత్పత్త్యాదికమునకు కర్తగానున్నాడు. వాడే సర్వజ్ఞుడు, వాడే భక్తజనులమీద అనుగ్రహము చేయువాడు; మఱియును ఏ ఐశ్వర్యమున్నదో, అది కేవలాభాసునియందే యున్నది. చైతన్యాంశము సదా ఏకరసము, అసంగము దానియందు సత్తాస్ఫూర్తిమాత్రముదప్ప వేఱే ఐశ్వర్యము లేనేలేదు.

119. బ్రహ్మస్వరూపవర్ణనము.

బ్రహ్మాండమునకు అంతరమందు, బాహిరమందు మహాకాశన్యాయమున ఏ పరిపూర్ణచైతన్యమున్నదో, దానిని బ్రహ్మమందురు. ఆబ్రహ్మము సమీపము గాదు; దూరమును గాదు. ఏలయనగా—ఏవస్తువు తనకన్న భిన్నమగునో, మఱియు, దేశరూపోపాధిమంతమగునో, దానిని సమీపము, లేక దూర మనవలయును; బ్రహ్మమో, తనకన్న భిన్నము గాదు; మఱియు సర్వమునకు ఆత్మయగుటవలన దేశాదిసకలోపాధిరహితముగనున్నది. అందువలన దానిని సమీపము, లేక దూరము అనుట ఘటిల్లదు.

బ్రహ్మశబ్దమునకు వాచ్యము సోపాధికము. ఏలయన—వ్యాపకవస్తువునకు పేరు బ్రహ్మము; ఆ వ్యాపకత రెండువిధములుగా నున్నది—మొదటిది ఆపేక్షికవ్యాపకత, రెండవది నిరపేక్ష వ్యాపకత—

(1) ఏవస్తువు కొన్నిపదార్థములయొక్క అపేక్షవలన వ్యాపకమగునో, మఱియు కొన్నిటియొక్క అపేక్షవలన పరిచ్ఛిన్నమగునో; దానియందు ఆపేక్షికవ్యాపకత చెప్పఁబడినది. ఎట్లనఁగా—పృథివ్యాదులయొక్క అపేక్షవలన మాయ వ్యాపకము; మఱియు చైతన్యాపేక్షవలన పరిచ్ఛిన్నముగ నున్నది.

(2) ఏవస్తువు సర్వాపేక్షచేత వ్యాపకమగునో, దానియందు నిరపేక్షవ్యాపకత చెప్పఁబడినది. చైతన్యముతో సమానము లేక చైతన్యమునకన్న అధికము ఇతరపదార్థము వ్యాపకము లేదు; మఱేమనఁగా—చైతన్యమే సర్వమునకన్న అధికవ్యాపకముగ నున్నది.

ఇట్టి రెండుప్రకారముల వ్యాపకతతోఁగూడిన ఏవస్తువున్నదో, అది బ్రహ్మపదమునకు వాచ్యము; ఆ రెండుప్రకారముల వ్యాపకత మాయావిశిష్టచైతన్యమందున్నది. ఏలయన—విశిష్టమందు ఏ మాయాంశమున్నదో, దానియందు సాపేక్షవ్యాపకత, మఱియు చైతన్యాంశమందు నిరపేక్షవ్యాపకత యున్నది.

యద్యపి మాయ చైతన్యమునకు [1] ఏకదేశమందున్నది; ఆ మాయావిశిష్టచైతన్యమునకన్న శుద్ధచైతన్యముయొక్క వ్యాప

1 ఘటమును పుట్టించునట్టి శక్తి సకలమృత్తికయందును లేదు; ఏక

కత అధికము; అందువలన శుద్ధచైతన్యమందే నిరవేక్షవ్యాపకత సిద్ధమగుచున్నది; మాయావిశిష్టమందు లేదు; తథాపి ఆమాయావిశిష్టచైతన్యము పరమార్థదృష్టినలన శుద్ధచైతన్యమునకన్న భిన్నముగాదు. అది శుద్ధరూపమే; ఈయభిప్రాయమువలన మాయావిశిష్టమందుండు చైతన్యాంశమందు నిరవేక్షవ్యాపకత చెప్పఁబడినది. [ఉక్తాభిప్రాయముదక్క ప్రకారాంతరమున అర్థము చేసి, మాయావిశిష్టమందుండు చైతన్యాంశమునందు నిరవేక్షవ్యాపకత అనుట ఉపహాసాస్పదముగ నున్నది.]

ఈవిధముగా మాయావిశిష్టచైతన్యము బ్రహ్మపదమునకు వాచ్యము, మఱియు శుద్ధచైతన్యము బ్రహ్మపదమునకు లక్ష్యముగ నున్నది.

ఉక్తప్రకారముగాఁ జూచినయెడల ఈశ్వరశబ్దము, మఱియు బ్రహ్మశబ్దము ఈరెంటికిని సమానముగానె అర్థప్రతీతి యగుచున్నది; భిన్నార్థప్రతీతి గానేరదు మఱియు పురాణమునందు పలుమాఱు ఈయభిప్రాయమువలననె ఈశ్వరస్థానంబునందు బ్రహ్మశబ్దవ్యవహారము చేయఁబడినది; అట్లయినను బ్రహ్మశబ్దమునకు ఇది స్వభావము—అది అధికస్థానంబునందు లక్ష్యార్థమును, న్యూనస్థానంబునందు వాచ్యార్థమును బోధించుచున్నది; ఈశ్వరశబ్దమున కిది స్వభావము—అది అధికస్థానంబునందు వాచ్యార్థ

దేశమందు [బిగటమంటియందు] మాత్రము గలదు. దీనివలె మాయయుం బ్రహ్మంబునందు సర్వత్రవ్యాపింపక ఏకదేశమునందున్నది.

[ఆ ఏకదేశస్థితమయిన మాయాచక్రంబునందే ఒక ఈశ్వరుఁడును, అనేకజీవులును, ఘటపటాదిసకలప్రపంచమును ఆన్నియుం వర్తించుచున్నవి; ఆని ఎఱుఁగవలెను.]

మును, న్యూనస్థానంబునందు లక్ష్యార్థమును బోధించుచున్నది. ఈభేదమువలన వాచ్యార్థలక్ష్యార్థన్యూనాధికబోధదృష్టిచే బ్రహ్మశబ్దార్థము ఈశ్వరశబ్దార్థమునన్న భిన్నముగా చెప్పఁబడినది. ఇది కేవలశబ్దమాహాత్మ్యమే. 1.

---

1 సంగ్రామమునందు విజయియై లంకాపట్టణమువఁదలి సముద్రమును దాటి శ్రీరామేశ్వరమునకు వచ్చినవెనుక ఒకనాఁడు భగవంతుఁడైన శ్రీరామచంద్రుఁడు ఏకాకిగా విహారార్థము సముద్రతటమునఁ దిరుగుచుఁ దిరుగుచు సముద్రజలముమీఁద రచితమైన సేతుబంధనమునుఁ జూచి, విస్మయావిష్టుఁడై తనమనస్సులో ఆనుచున్నాఁడు—ఆహాహా! నా నామమాహాత్మ్యము ఎంత ఉండవలయును! స్వభావముగ జలమునందు మునుగునట్టి రాళ్లు జలముమీఁద తేలుచున్నవి; నా నామమాహాత్మ్యము ఇంత ఉండినపుడు నాహస్తమాహాత్మ్యము ఎంతఉండవలెను? నానామముకన్నను ఎక్కువగా ఉండవలెను; నామమాహాత్మ్యముచే రాళ్లు తేలి జలములో సంలగ్నముగ నున్నవి; హస్తమాహాత్మ్యముచే నీళ్లపైన పదిబారలు ఉండవలెనేమొ ప్రత్యక్షానుభవము చూడవలెనని మనస్సులో నిశ్చయించి, ఒకచిన్నరాయి చేతితో తీసికొని, సముద్రమునందు విడిచెను; విడుచుట ఆ రాయి తక్కాలము మునుగుచున్నది; అపుడు పరమలజ్జితుఁడై ఈచరిత్రము ఎవ్వఁడేని చూచుచున్నాఁడేమోయని తనచుట్టునలువంకలను జూచెను; చూడగా ఆంజనేయుఁడు వెనుకనే యున్నాఁడు. అప్పుడు శ్రీరాముఁడు ఖిన్నముఖముచే ఆంజనేయుని ఇట్లడిగెను—అయ్యా! ఆంజనేయా! ఇప్పుడు ఏచరిత్రము నీవు చూచితివో, అది ఎవ్వనికైన చెప్పెదవాయేమి? అంతట ఆంజనేయుఁడనుచున్నాఁడు—ఔనౌను నేను చెప్పెదను? మరల శ్రీరాముఁడు అడుగుచున్నాఁడు—ఏమని చెప్పెదవు? ఆంజనేయుఁడనుచున్నాఁడు—శ్రీరాముని, చేతితో వేయఁబడిన రాయి మునుగుచున్నది. శ్రీరాముఁడు దీనముఖముచే ప్రార్థించుచున్నాఁడు; అయ్యా! అట్లు చెప్పినట్టయిన నాకు అపకీర్తి యగును; అపుడు బుద్ధిమద్వ

120. 103 గతప్రశ్నకు త్తరము—120—121
కూటస్థుఁడు ప్రకాశవంతుఁడు ఆభాసుఁడుభోగి.

ఓశిష్యుఁడా! ఇపుడు నాల్గువిధములుగా చైతన్యము

రిష్టుఁడైన ఆంజనేయుఁడు శ్రీరాముని దీనముద్రఁజూచి పరమభక్తితో అనుచున్నాఁడు—

ఓరామభద్రా! నీకపకీర్తిగాక నీవువిడిచినవానికి అపకీర్తి యగునట్టి ప్రకారముగ ప్రసిద్ధము చేసెదను; శ్రీరాముఁ డడుగుచున్నాఁడు—ఎట్లు? ఆంజనేయుఁ డనుచున్నాఁడు—నాశ్రీరాముఁడు తనచేతితో ఎవ్వని విడుచుచున్నాఁడో, వాఁడు సముద్రమునందు మునుగుచున్నాఁడు.

తనభక్తజనులను, తనశత్రుజనులను పరమాత్మ ఉద్ధరించుచున్నాఁడను నీసంగతి పురాణమునందు ప్రసిద్ధముగ నున్నది; గాని, ఉదాసీనజనులను ఉద్ధరించుచున్నాఁ డనువార్త మాత్రము ఎక్కఁడను వినఁబడలేదు; దానివలన తెలియఁబడినదేమనఁగా—ఉదాసీనుని మాత్రము పరమాత్మ చేతితో విడుచుచున్నాఁడు; వాఁడు భవసముద్రమునందు మునుఁగుచున్నాఁడు. [ఆశీర్వాదనిమిత్తముచే భక్తునితో హస్తసంబంధము, మఱియుఁ దాడననిమిత్తముచే శత్రువుతో హస్తసంబంధము కలుగుచున్నది; ఉదాసీనునితో ఏప్రకారముచేతను హస్తసంబంధము సంభవింపదు; కనుక పరమాత్మయొక్క హస్తము తాయివిడిచినట్లు ఉదాసీనుని విడుచునట్లు ఉన్నది; వాఁడు క్షీరసముద్రమున తాయిపలె భవసముద్రమున మునుఁగుచున్నాఁడు.

ఈయాంజనేయుని బుద్ధిచాతుర్యముఁజూచి, శ్రీరాముఁడు హర్షనిర్భరుఁడై ఆంజనేయుని స్తుతిచేయ నారంభించెను.

సారాంశము—అర్థము ఒకటిగా నుండినను శబ్దమాహాత్మ్యముచే అభిప్రాయము వేఱుగా కనఁబడుచున్నది; మాయావిశిష్టచైతన్యమను అర్థము ఒక్కటిగా నుండినను బ్రహ్మశబ్దమాహాత్మ్యముచే, ఈశ్వరశబ్దమాహాత్మ్యముచే చెప్పినప్రకారముగ అభిప్రాయము వేర్వేఱుగ కనఁబడుచున్నది.

ఏది చెప్పఁబడినదో, వానిలో జీవస్వరూపమందు ఏ మిథ్యాభాసాంశము గలదో, అదే పుణ్యపాపములకు కర్త, మఱియు వాని ఫలమగు సుఖదుఃఖములకు భోక్తగా నున్నది; కూటస్థుఁడైన చైతన్యము కేవలశివరూపముగానే యున్నది; అందుఁబట్టి "బుద్ధిరూపవృక్షమునందు పక్షులు రెండు గలవు; మొదటిది పరమాత్మ, రెండవది జీవుఁడు." అనునీ ప్రకారముగ నీవు ఏ ఆక్షేపము చేసితివో, దానికి ఉత్తరము ఇట్లు ఎఱుఁగుము—ఈస్థానమందు పరమాత్మయొక్కయు, జీవునియొక్కయు గ్రహణము చేయఁగూడదు; మఱేమనఁగా—కూటస్థునియొక్కయు, ఆభాసునియొక్కయు గ్రహణము చేయవలయును; వానిలో కూటస్థుఁడు ప్రకాశవంతుఁడు; ఆభాసుఁడు భోగి.

121. ఆభాసుఁడు కర్మ చేయువాఁడు
ఆభాసుఁడుఫలమిచ్చువాఁడు.

జీవునిస్వరూపమందు ఏ ఆభాసాంశముగలదో, అదే కర్మమునకు కర్త, అదే తత్ఫలమునకు భోక్తగా నున్నది; మఱియు ఈశ్వరునిస్వరూపమందు ఏ ఆభాసాంశము గలదో, అదే కర్మఫలమునకు దాతగా నున్నది. దేహళీదీపన్యాయమున [కడప మీఁదనుంచినదీపము అంతర్బహిర్దేశములందు ప్రకాశించును; ఆదృష్టాంతముగా] ఆభాసుఁడే కర్త, ఆభాసుఁడే దాత. అనఁగా—రెంటికిని చైతన్యాంశమందైననో, కర్తృత్వ దాతృత్వ భోక్తృత్వరూప యోగ్యత ఏమియు లేదు. [జీవస్థచైతన్యమందు కర్తృత్వ భోక్తృత్వయోగ్యత లేదు; ఈశ్వరస్థచైతన్యమందు దాతృత్వయోగ్యత లేదు.]

ఆయాచైతన్యమునందు ఎవఁడు కర్తృత్వభోక్తృత్వ దాతృత్వ మంగీకరించునో, వాఁడు మూర్ఖుఁడు. ఏలయన—భిన్న భిన్న యోగ్యత అయినప్పుడు ఉభయచైతన్యమునందు పరస్పర భేదము సిద్ధమగును. చైతన్యమో, రెంటియందును అసంగము, ఏకరూపము. చైతన్యమందు భేదము ఎచ్చటను లేదు; ఇట్లుండఁగా ఎవ్వఁడు జీవచైతన్యముతో ఈశ్వరచైతన్యమునకు, లేక ఈశ్వరచైతన్యముతో జీవచైతన్యమునకు భేద మంగీకరించునో, వాఁడు కుజనుఁడు. వాఁడే నిందనీయుఁడుగా నున్నాఁడు.

ఇట్లు చెప్పుటచే నీవుచేసిన ఇంకొక-ప్రశ్నకును ఉత్తరము అగుచున్నది. ఆ ప్రశ్న యేమనఁగా—"జీవేశ్వరులకు ఏకత అంగీకరించుటవలన కర్మోపాసనాప్రతిపాదకమైన వేదము నిష్ఫలమగును?" పైజెప్పినరీతిగా జీవేశ్వరులకు చైతన్యభాగ మందు అభేదముండినను ఆభాసభాగమందు పరస్పరభేదముండుట వలన రెండుప్రకారములమాటయు సిద్ధమగుచున్నది.

122. 109 గతప్రశ్నకుత్తరము—జీవబ్రహ్మల లక్ష్యార్థమున కభేదము.

ఓశిష్యుఁడా! నీవుచేసిన ఇంకొకప్రశ్న యేమనఁగా—"ఒకవృక్షముమీఁద రెండుపక్షులున్నవి; మొదటిది భోగి, రెండవది అసంగము. ఇట్టి ఆ జీవబ్రహ్మలయేకత ఘటిల్లదు?" దానికి సమాధాన మేమనఁగా—ఈస్థానమందు జీవబ్రహ్మల గ్రహణము చేయఁగూడదు; మఱేమనఁగా—కూటస్థాభాసుల యొక్క గ్రహణము చేయవలయును. అదే తమలోతాము ఘటాకాశము, ఆకాశప్రతిబింబము న్యాయమున పరస్పరభిన్న ములుగా నున్నవి.

నీవుచెప్పిన రెండవప్రశ్నయేమనఁగా—"జీవుఁడు కర్మోపాసన చేయువాఁడు, మఱియు పరమాత్మ ఫలమిచ్చువాఁడు; వీరికి ఏకత ఘటిల్లదు?" దానికి చెప్పిన యుత్తరమేమనఁగా—కర్మచేయువాఁడు జీవుఁడుగాఁడు, మఱియు ఫలమిచ్చువాఁడు ఈశ్వరుఁడుగాఁడు; కర్త, దాత యైననో, వారియందుండిన ఆభాసాంశములుగా నున్నవి; చైతన్యాంశములందు ఘటాకాశ మహాకాశన్యాయమున కర్తృత్వముయొక్కయు, దాతృత్వము యొక్కయు, పరస్పరభేదముయొక్కయు లేశమును లేదు.

ఓశిష్యుఁడా! ఉక్తప్రకారముగా జీవబ్రహ్మలయేకత ఘటిల్లినది; కనుక ఓవివేకచూడామణీ! "అహం బ్రహ్మాస్మి" అని నీవెఱుఁగుము; దానిలో "అహం" శబ్దమునకు లక్ష్యార్థము ఘటాకాశముతో సమానమైన కూటస్థుఁడని ఎఱుఁగుము; మఱియు "బ్రహ్మ" శబ్దమునకు లక్ష్యార్థము మహాకాశముతోసమానమైన వ్యాపకచైతన్యమని ఎఱుఁగుము. అహం శబ్దముయొక్కయు, బ్రహ్మశబ్దముయొక్కయు వాచ్యార్థమందు పరస్పరాభేదము లేమియుగలదు; అయినను లక్ష్యార్థమందు అభేదముగలదు.

ఓశిష్యుఁడా! ఎదివఱకు నీవు "అహం బ్రహ్మాస్మి" అని ఎఱుఁగవో, అదివఱకు నీవు నిన్నె దీనుఁడని ఎంచుకొందువు, దుఃఖి యనుకొందువు; మఱియు పరమాత్మను నీకన్న భిన్నముగా తెలియుదువేని వాఁడు నీకు భయహేతువగును; కాఁబట్టి నేను బ్రహ్మకన్న భిన్నుఁడగాను బ్రహ్మముగానే యున్నాను అని ఎఱుఁగుము.

123. ప్రశ్న—అహంబ్రహ్మ మనుజ్ఞానమెవ్వనికగును?

ఓభగవంతుఁడా! నీవు కృపచేసి, తెలుపుము—అహం

బ్రహ్మాస్మి అనుజ్ఞాన మెవ్వనికగును? ఈస్థానమందు శిష్యుని చిత్త మున ఈయూహాభిప్రాయము గలదు—

నేను బ్రహ్మము; ఇట్టి జ్ఞానము కూటస్థునకగునా? లేక బుద్ధి సహితాభాసునకగునా? కూటస్థునికి చెప్పినయెడల కూటస్థుడు వికారియగును; మఱియు బుద్ధిసహితాభాసునకు చెప్పినయెడల వానికి నేను బ్రహ్మము అనునిట్టి జ్ఞానము భ్రాంతిరూపమగును. ఏలయన—మీరు పూర్వము అనియుంటిరి—కూటస్థునకును, బ్రహ్మమునకును ఏకత యున్నది; ఆభాసుఁడుమాత్రము భిన్నుఁడు; కాఁబట్టి బ్రహ్మమునన్న భిన్నుఁడైన ఏ ఆభాసుఁడు గలడో, వానియొక్క అహంబ్రహ్మరూపజ్ఞాన మేదిగలదో, అది భ్రాంతిరూపమగును.ఎట్లనఁగా—రజ్జువునన్న భిన్నమైన సర్పము నకు తానురజ్జురూపమనుజ్ఞానము భ్రాంతిరూపమగును.మఱియు ఒకానొకప్పుడు "అహంబ్రహ్మాస్మి" అను భ్రాంతిరూపజ్ఞానమును మీరు అంగీకరించినయెడల ఈభ్రాంతిరూపజ్ఞానమువలన జగన్ని వృత్తి గానేరదు; అది యథార్థజ్ఞానమువలనఁ గావలయును; ఎట్లనఁగా— రజ్జువుయొక్క యథార్థజ్ఞానమువలన మిథ్యా సర్పముయొక్క నివృత్తి యగుచున్నది.

124. 123 గతప్రశ్నకుత్తరము—ఆభాసుని సప్తావస్థలనామములు. 124—129

ఓశిష్యుఁడా! ఆభాసునకు సప్తావస్థలున్నవి—మొదటిది అజ్ఞానము, రెండవది ఆవరణము, మూఁడవది భ్రాంతి, నాలుగవది పరోక్షజ్ఞానము, ఐదవది అపరోక్షజ్ఞానము, ఆఱవది శోకనాశము, ఏడవది అతిహర్షము ఈసప్తావస్థలందు ఏ అవస్థయు

కూటస్థునిది గాదు; "అహంబ్రహ్మాస్మి" అనుజ్ఞానమును ఈవడింటి లోనె[1] గలదు.

---

1 దశమునికథయందు సప్తావస్థలను చూడుము—

(1) దశముఁడు తన్నువిడిచి, తక్కిన తొమ్మండ్రను గణించి, తాను దశముఁడని యెఱుఁగకుండుట అజ్ఞానము.

(2) దశముఁడు లేఁడు; దశముఁడు కనఁబడఁడు; అనునది రెండు ప్రకారములుగలది ఆవరణము.

(3) దశముఁడు చచ్చెనని యెంచి, రోదనముచేయుట శోకము. ఇదియే భ్రాంతి, లేక విక్షేపము.

(4) దశముఁడు చావలేదు; ఉన్నాఁడు; అని ఆప్తుని వచనముపలన దశముఁ డున్నాఁడని తెలియుట పరోక్షజ్ఞానము.

(5) నీవే దశముఁడని ఆప్తునిచే చెప్పఁబడినపుడు తాను దశముఁడని ఎఱుఁగుట అపరోక్షజ్ఞానము.

(6) నేను దశముఁడని తెలిసినవెనుక రోదనము నిలుపుట భ్రాంతి నాశము.

(7) తాను దశముఁడని ఎఱుఁగుటపలన అయినసంతోషము అతి హర్షము.

ఈరీతిగా దృష్టాంతమునందు చెప్పఁబడిన దశముని సప్తావస్థలు చిదాభాసవిషయమై మూలగ్రంథమునందు చెప్పఁబడినవి; ఆచ్ఛట చెప్పినదానికి ఇచ్చట వివరము చేయఁబడినది. కూటస్థుఁడు అసంగుఁడై, నిర్వికారుఁడై యుండుటపలన ఈ అన్ని అవస్థలు చిదాభాసునకు చెప్పఁబడినవి. ఈసప్తావస్థలందు అజ్ఞానావరణవిక్షేపములు ఈమూఁడు వానికి బంధమునకు కారణములు గాని, మిగిలినవాల్గు మోక్షమునకు కారణములని తెలియవలెను.

125. అజ్ఞానావరణముల స్వరూపము.

ఓశిష్యుఁడా! "నేను బ్రహ్మమును ఎఱుఁగను" అను వ్యవహారమునకు హేతువు అజ్ఞానము. "బ్రహ్మము లేదు, మఱేమియు భాసించుట లేదు." అనువ్యవహారమునకు హేతువు ఆవరణము. ఏలయన—అజ్ఞానశక్తి రెండువిధములుగ నున్నది—మొదటిది అసత్త్వాపాదకము, రెండవది అభానాపాదకము. ఈరెంటికిని ఆవరణమందురు [వస్తువు లేదు; ఇట్టి ప్రతీతిగలిగించునట్టిశక్తి అసత్త్వాపాదకము; మఱేమియు వస్తువుయొక్క భానము లేదు; ఇట్టి ప్రతీతి చేయించుశక్తి అభానాపాదకము.]

126. భ్రాంతివర్ణనము.

జన్మము మొదలుకొని ఏ సంసారము గలదో, దానికి నిజస్వరూపమందు అనఁగా కూటస్థునియందు ఏ ప్రతీతి గలదో, అది వేదంబునందు భ్రాంతి[1] యని చెప్పఁబడినది; దానినే శోకమందురు.

127. పరోక్షాపరోక్ష ద్వివిధజ్ఞానవర్ణనము.

"బ్రహ్మము లేదు" అను ఆవరణాంశమును "బ్రహ్మమున్నది" అనునిట్టి పరోక్షజ్ఞానము నశింపఁ జేయును. ఏలయన—

---

1 దేహము, ప్రాణము, ఇంద్రియములు, అంతఃకరణసహితచిదాభాసము, మఱేమియు వీనియొక్క జన్మాదికమయిన కేవలధర్మములయొక్క, లేక ధర్మసహితధర్మియొక్క, లేక సంబంధసహితసంబంధియొక్క అత్మయందు స్వవిషయసహితప్రతీతి ఏది గలదో, అట్లె అత్మసంబంధియైన తాదాత్మ్య సంబంధమయొక్క, లేక సత్తత్వాదిధర్మసంబంధమయొక్క అనాత్మయందు స్వవిషయసహితప్రతీతి ఏది గలదో, దానిని అధ్యాసమందురు. దానినే భ్రాంతి, విక్షేపము, మఱేమియు శోకము అని యందురు.

"సత్యజ్ఞానానందరూపమగు [1] బ్రహ్మమున్నది" అనునిట్టి జ్ఞానమునకు వేరు పరోక్షజ్ఞానము; అది "బ్రహ్మము లేదు" ఇట్టి ప్రతీతికి విరోధిగా నున్నది; ఇతరమునకుఁ గాదు.

"నేను బ్రహ్మము" ఇట్టి ఏ అపరోక్షజ్ఞానము గలదో అది సకలావిద్యాజాలమునకు విరోధిగా నున్నది; అందువలన "నేను బ్రహ్మమునెఱుఁగను" ఇది అజ్ఞానము; "బ్రహ్మము లేదు; భానము గాదు" ఇది ఆవరణము. "నేను బ్రహ్మముగాను మఱేమనఁగా—పుణ్యపాపములకర్తయు, సుఖదుఃఖములకు భోక్తయు నగుజీవుఁడను" ఇది భ్రాంతి యింతటి ఏ అవిద్యాజాలము గలదో, దానిని నశింపఁజేయుచున్నది.

128. భ్రాంతినాశవర్ణనము.

నాయందు జన్మమరణములు లేవు, సుఖదుఃఖములయొక్కలేశమును లేదు; సంసారధర్మమేదియు నాయందు లేదు. ఏలయన—అజన్యుఁడను అనఁగా జన్మరహితుఁడైన ఏ కూటస్థుఁడు గలఁడో, [2] వాఁడే నేను. ఓశిష్యుఁడా! ఈరీతిగా చేయఁబడిన

---

1 ఛాందోగ్యోపనిషత్తులో భూమవిద్యాప్రసంగమునందు నారదులను గూర్చి శ్రీసనత్కుమారులు చెప్పియున్నారు—"ఏదిభూమయో [పరిపూర్ణమో] అది సుఖరూపము. అల్ప [పరిచ్ఛిన్న] మందు సుఖము లేదు." ఈరీతిగా మహాప్రమాణముచేత సిద్ధమయినది—ఏది ఆనంతరూపమో, అది భూమయనఁబడును; మఱియు ఏది భూమయో, అది ఆనందరూపమని తెలియఁబడెను. [ప్రథమతరంగమయొక్క పదియవటిప్పణమునందు బ్రహ్మము ఆనందరూపమని విస్తరముగ ప్రతిపాదింపఁబడియున్నది.]

2 కూటస్థనియందు జన్మనిషేధమనుటచే సకలానర్థముల నిషేధము తెలియఁబడెను. ఏలయనఁగా—జన్మప్రతీతికి ఆనంతరమే సకలానర్థముల ప్రతీతి కలుగుచున్నది.

సర్వానర్థనిమేధమే భ్రాంతినాశముయొక్క స్వరూపముగ నున్నది; దానినే శోకనాశమనియందురు.

129. అతిహర్ష నిరూపణము.

ఓశిష్యుఁడా! ఎప్పుడు నీకు "నేను అద్వయబ్రహ్మరూపుఁడను" అను నీస్వరూపముయొక్క సంశయరహితమైన జ్ఞానమగునో, అప్పుడు నీకు కలిగెడు ఏ మోదమగునో, దానినే అతిహర్షమని [1] తెలిసికొనుము.

---

1 ఈహర్ష మునకు శ్రీవిద్యారణ్యస్వాములు నిరంకుశతృప్తి యను చున్నారు. వితృప్తికి పిదప ఇచ్ఛ జనింపదో, దానికి నిరంకుశతృప్తి అనవలయును. విషయానందము ప్రాప్తమయినను ఆది న్యూనమగుటవలనను, అనిత్యమగుటవలనను దానియందు పలుమారు ఇచ్ఛ అగుటవలన దానిచేత అయినట్టి తృప్తి సాంకుశముగా నున్నది. బ్రహ్మానందముకన్న శ్రేష్ఠమయిన ఇంకొక్క ఆనందము లేమివలనను, అది నిత్యమగుటవలనను దానిచేత అయినట్టితృప్తి నిరంకుశముగా నున్నది. శ్రీపంచదశితృప్తిదీపమునందు బ్రహ్మానందము పొందిన వాఁడైన విద్వాంసుఁ డనుచున్నాఁడు—

కృతకృత్యతయా తృప్తిః ప్రాప్తప్రాప్యతయా పునః,
తృప్యన్నేవం స్వమనసా మన్యతేసౌనిరంతరమ్ 291

భావార్థము—ఈజ్ఞాని పూర్వోక్తప్రకారము కృతకృత్యత్వముచేత తృప్తిని పొందినవాఁడగుచు, ఇంకఁ జెప్పఁబోయెడి ప్రకారము ప్రాప్తప్రాప్యత్వముచేత తృప్తుఁడగుచు, తనమనస్సుచేత సర్వదా ఈ క్రింద చెప్పఁబోయెడి ప్రకారముగాఁ దలఁచుచున్నాఁడు—

ధన్యోహం ధన్యోహం నిత్యం స్వాత్మానమంజసా వేద్మి,
ధన్యోహం ధన్యోహం బ్రహ్మానందో విభాతి మే స్పష్టమ్.

130. 123 గతప్రశ్నకు గూఢాభిప్రాయము-ఆభాసునకు నేను బ్రహ్మమను జ్ఞానము మిథ్య యగును?

అహంబ్రహ్మమను జ్ఞాన మెవ్వని కగును? అని ప్రశ్నము నూటయిరువదిమూఁడవ యంకమునందు శిష్యుఁడు చేయు

భావార్థము—ఆ జ్ఞాని తనమనస్సుచేత నేమితలఁచునో చెప్పము?

ఉత్తరము—సర్వదా నాయొక్క నిజరూపమగు దేశకాలాద్యన వచ్ఛిన్నప్రత్యగాత్మను సాక్షాత్తుగా నెఱిఁగితిని; అందువలన నేను కృతార్థుఁడైతిని; అని జ్ఞాని తలఁచుచున్నాఁడు. ఇది ఆత్మలాభనిమిత్తకమగు తృప్తి యగును. మఱియు బ్రహ్మస్వరూపమగు ఆనందము నాకు స్పష్టముగా స్ఫురించుచున్నది; అందువలన నేనుకృతార్థుఁడైతిని, నేను కృతార్థుఁడైతిని; అని జ్ఞాని తలఁచుచున్నాఁడు. ఇది ఆత్మజ్ఞానఫలలాభనిమిత్తకమగు తృప్తియగునని తెలియ వలెను.

అవతారిక—ఇట్లు జ్ఞానికి ఇష్టప్రాప్తియందు తృప్తిని తెలిపి, అనిష్టము నివర్తించుటచేగూడ తృప్తిని బొందుచున్నాఁడని ఇప్పుడు చెప్పటకు ఆరంభించుచున్నాఁడు—

ధన్యోహం ధన్యోహం దుఃఖం సాంసారికం నవీక్షేద్య,
ధన్యోహంధన్యోహం స్వస్యాజ్ఞానంపలాయితంక్వాపి.293

భావార్థము—మఱియు ఇప్పుడు దుఃఖస్వరూపమగు సంసారమును నేను జూచుచున్నవాఁడనుగాను; అందుచేత నేను కృతార్థుఁడైతిని, నేను కృతార్థుఁడైతిని; దుఃఖము తోఁపమికి కారణమేమనఁగా—నాయొక్క అనేకకర్మవాసనాసమూహముగల అజ్ఞానము నశించెను; అందుచే నేనుకృతార్థుఁడైతిని; నేనుకృతార్థుఁడైతిని; అని జ్ఞాని తలఁచుచున్నాఁడు.

అవతారిక—ఇప్పుడు అజ్ఞాననివృత్తిఫలంబును, కృతకృత్యత్వంబును, ప్రాప్తప్రాప్యత్వంబును జూపుచున్నాఁడు—

చున్నాఁడు; ఆప్రశ్నయొక్క అభిప్రాయము కొంచెముగా ఆయంకమందే వ్రాసి, దానియొక్క ఉత్తరము ఇదివఱకు వ్రాయఁ

ధన్యోఽహం ధన్యోఽహ్యం కర్తవ్యం మే న విద్యతే కించిత్
ధన్యోఽహం ధన్యోఽహం ప్రాప్తవ్యం సర్వమద్య సంపన్నమ్.

భావార్థము—మఱియు నాకు నేయఁదగిన కర్మోపాసనాదికము కొంచెమైనను లేనందున నేనుకృతార్థుఁడైతిని; నేనుకృతార్థుఁడైతిని; మఱియు పొందఁదగిన ఫలవర్గమంతయు ఇపుడు నాచే పొందఁబడినట్లాయెను; కనుక నేనుకృతార్థుఁడైతిని; నేనుకృతార్థుఁడైతిని; అని జ్ఞాని తలఁచుచున్నాఁడు.

ఆవతారిక—ఇపుడు కృతకృత్యత్వాదికముచేఁ గలిగిన తృప్తికి నిరతిశయత్వమును జెప్పుచు ఈతృప్తికి మఱియొకటి ఉపమ చెప్పఁదగినది కనఁబడమివలన తృప్తియే సర్వదా స్ఫురించుచున్నదని చూపుచున్నాఁడు—

ధన్యోఽహం ధన్యోఽహం తృప్తైర్హే కోపమా భవేల్లోకే,
ధన్యోఽహం ధన్యోఽహం ధన్యో ధన్యః పునఃపునర్ధన్యః 295

భావార్థము—మఱియు నాయొక్క తృప్తికి సమానమైన వస్తువెద్దియు లోకమందు లేదు; అందువలన నాతృప్తికి ఉపమ దొరకదు; ఇంత నిరుపమ తృప్తిచే నేనుకృతార్థుఁడైతిని; నేనుకృతార్థుఁడైతిని. ఈతృప్తికంటె మఱి యొకతృప్తి కనఁబడమిచేత నేనుకృతార్థుఁడైతిని; నేనుకృతార్థుఁడైతిని; అని జ్ఞాని తలఁచుచున్నాఁడు.

ఆవతారిక—ఈచెప్పఁబడిన సర్వశుభములకును కారణభూతమగు పుణ్యరాశిపరిణామమును స్మరించి, సంతోషించుచున్నాఁడని ఇపుడు చెప్పుటకు ఆరంభించుచున్నాఁడు—

అహో పుణ్యమహో పుణ్యం ఫలితం ఫలితం దృఢమ్,
అస్య పుణ్యస్య సంపత్తే రహోవయమహో వయమ్. 296

బడినది; ఇపుడు ఆప్రశ్నయొక్క పరిశేషమైన గూఢాభిప్రాయము ఈయంకమునందు వ్రాయుచున్నాను. శిష్యుడనుచున్నాడు-

---

భావార్థము—అహో! మాపుణ్యము దృఢముగా ఫలించెను; అహో! మాపుణ్యము దృఢముగా ఫలించెను. ఓహో! మేమే! ఓహో! మేమని ఆశ్చర్యముగా జ్ఞాని తలచుచు, సంతోషించుచున్నాడు.

అవతారిక—ఇపుడు బ్రహ్మజ్ఞానసాధనమగు వేదాంతశాస్త్రంబును ఆశాస్త్రము నుపదేశించినట్టి ఆచార్యుని స్మరించి, సంతోషించుచు, మరల శాస్త్రజన్యజ్ఞానంబును, తత్సుఖములను దలంచి, సంతోషించుచున్నాడు—

అహో శాస్త్రమహో శాస్త్ర మహో గురురహో గురుః,
అహో జ్ఞానమహోజ్ఞానమహో సుఖమహో సుఖమ్.

భావార్థము—వేదాంతశాస్త్రము ఓహో! ఎంతమనోహరము! వేదాంతశాస్త్రము ఓహో! ఎంతమనోహరము! ఓహో! మాగురువెంత వాడు! ఓహో! మాగురువెంతవాడు! ఓహో! ఆద్వైతాత్మతత్త్వజ్ఞాన మెంతమంచిది! అని ఇట్లు జ్ఞాని ఆశ్చర్యముగా దలచుచు, సంతోషించుచున్నాడని తెలియవలెను.

"ఆదరాద్విరుక్తిః" "విస్మయాద్విరుక్తిః" అనునీప్రకారముగ శాస్త్రంబునందు రెండుస్థలములందు ద్విరుక్తి చెప్పబడినది; కాని ఈరెండుద్విరుక్తులందు పరస్పరము మహదంతరము వర్తించుచున్నది. చూడుము—ఆదరస్థలమునందు ద్విరుక్తి చెప్పవానియొక్క బుద్ధి స్థిరముగా నుండుటవలన ఆది ప్రమాణాశ్రితముగ నున్నది. దానివలన ఆదరస్థలమునందు సర్వదా ప్రమాతృజ్ఞానమే కలుగుచున్నది; విస్మయస్థలము అట్లుకాదు. విస్మయస్థలమునందు సర్వజ్ఞునిబుద్ధిగూడ స్థిరముగ నుండదు. చూడుము—గోకులవాసిజనులయొక్క భాగ్యమునుజూచి, సర్వజ్ఞుడైన బ్రహ్మదేవుడు విస్మయావిష్టుడై నిస్త్రపముగ నర్తనము చేయుచున్నాడనుసంగతి శ్రీమద్భాగవతమునందు ప్రసిద్ధముగ నున్నది—

ఓభగవంతుఁడా! మీరు పూర్వము చెప్పితిరి—"కూట స్థుఁడును, బ్రహ్మమును ఇద్దఱునొక్కటియె; ఆభాసుఁడు బ్రహ్మము

అహోభాగ్యమహో భాగ్యం నందగోపవ్రజౌకసామ్,
యన్మిత్రం పరమానందం పూర్ణం బ్రహ్మసనాతనమ్. 1

సారాంశము—విస్మయస్థలమునందు బుద్ధి స్థిరముగామిపలన నది ప్రమాణాశ్రితముగ నుండదు; అందుపలన విస్మయస్థలమునందు సర్వదా సాక్షి భాస్యజ్ఞానమే కలుగుచున్నది.

మఱియును ఆదరస్థలమునందు సామాన్యాదర ముండినపుడు చేయుము, చేయుము, ఇత్యాదిప్రకారముగ ద్విరుక్తియగుచున్నదని, ఆత్యంతాదరప్రసంగమునందు చేయుము, చేయుము, చేయుము, ఇత్యాదిప్రకారముగ త్రిరుక్తియగుచున్నదని నియమము గలదు; విస్మయస్థలమందో, ఉక్తియొక్క ఆవృత్తిసంఖ్యకు నియమము కలుగదు.

జీవన్ముక్తవిద్వాంసునకు సంసారదశయందు ఎప్పుడును అనుభవము లేనటువంటిది, ఎప్పుడును వినఁబడనటువంటిది ఆగు ఉత్తమోత్తమబ్రహ్మానందము ననుభవించుటవలన, జన్మకైదికి ఆకస్మాత్తుగ సింహాసనముమీఁద కూర్చుండఁబెట్టి, రాజ్యాభిషేకముచేసినట్లు పరమవిస్మయమగుచున్నది. వాఁడు విస్మయావిష్టుఁడై, ద్విరుక్త్యాదికముయొక్క విచారముపదలి, లౌకికలజ్జనుపదలి, తన అనుభవానుసారముగ కావలసినట్లు బడబడ [వాక్కుయొక్క ప్రలాపము] చేయుచున్నాఁడు. ఇంకొక్క సర్వజ్ఞుఁడు ఆ ప్రలాపమునకై విద్వానందమని పేరు పెట్టుచున్నాఁడు. ఈ ప్రలాపముమీదనే నిరంకుశతృప్తి తెలియఁబడుచున్నది.

వ్యవహారవిద్వాంసులనుగుఱించి, గ్రంథకర్త అనుచున్నాఁడు—ఒక అద్భుతమైన తమాషావచ్చినపుడు రెండురూపాయలు టిక్కెటువెలచేసినను, తాము దరిద్రులుగానుండినను ఆ టిక్కెటుతీసుకొని, తమాషాచమత్కారము

కన్న భిన్నుఁడు;" ఆబ్రహ్మముకన్న భిన్నుఁడైన ఆభాసునకు "నేను బ్రహ్మము" అను బ్రహ్మరూపజ్ఞానము ఘటిల్లదు. నాయధిష్ఠానమగు కూటస్థుఁడు బ్రహ్మరూపుఁడు అనుజ్ఞానము ఆభాసున కయినయెడల అది యథార్థమగును; అయినను నేను బ్రహ్మమను జ్ఞానము ఆభాసునకు అయినయెడల యథార్థముగాదు. ఏల యన—అహం అను తనస్వరూపమునకు పేరు [భాషా భేదముచే నేను అనుచున్నారు] ఆయాభాసునియొక్క స్వరూపము మిథ్య; అందువలననే బ్రహ్మభిన్నమైనది; ఇట్లు బ్రహ్మముకన్న భిన్నుఁడైన ఆభాసునకు నేను బ్రహ్మమని జ్ఞానమయినయెడల ఆ జ్ఞానము [1]మిథ్యయగును. ఎట్లనఁగా— రజ్జువుకన్న భిన్నమైన సర్పము

చూచుజనులు, ఏ చమత్కారముఁజూచి, జీవన్ముక్తవిద్వాంసుఁడు నిర్లజ్జ విస్మయావిష్టుఁడై ధన్యోహం, ధన్యోహం అనుచు నర్తనము చేయుచున్నాఁడో, ఆచమత్కారము చూచుటకు శ్రోరరు; ఇదే నాకు ఒకవిస్మయము గనఁబడుచున్నది.

శ్రీతుకారామాఖ్యసాధువు మహారాష్ట్రమాటలో అనుచున్నాఁడు—

సుఖపాతాంఅణుపాడెం, దుఃఖపర్వతాఏవఢేం. 1

త్యాచిచాడమూఢజనా, పూర్ణసుఖా తెంపాహేనా. 2

భావార్థము—అణువంతసుఖము, పర్వతమంతదుఃఖము గలది ఏ విషయసుఖమో, దానియొక్క ఆసక్తి మూఢజనులకగును; గాని, నిరంకుశ తృప్తి చేయునట్టిది ఏ పూర్ణసుఖము అనఁగా బ్రహ్మసుఖము గలదో, దాని యందు వారు అలక్ష్యము చేయుచున్నారు.

1 ఇచ్చట ప్రశ్నకర్తయగు శిష్యునిగూర్చి ప్రతిప్రశ్న—బ్రహ్మజ్ఞానస్వరూపము మిథ్యాసంసారాంతర్గతమైన మిథ్యాచిదాభాసాశ్రితమగుట వలన మిథ్యగా నున్నది; కనుక ఈ మిథ్యాజ్ఞానమువలన మృగజలముచేత తృషా

నకు నేనురజ్జువను జ్ఞానము మిథ్యయనఁగా భ్రాంతిరూపమగును. ఈరీతిగా "నేనుబ్రహ్మము" అనుజ్ఞానము ఆభాసునకు అయిన యెడల ఆబ్రహ్మజ్ఞానము భ్రాంతిరూపమే యగును; యథార్థము కాదు.

నివృత్తివలె సంసారనివృత్తి ఎట్లగును; అట్లంటిరేని ? లేక తత్త్వజ్ఞానవిషయమైన ఏజీవబ్రహ్మైక్యము గలదో, అది సర్వదాజ్ఞైక్యమువలె మిథ్యగా నున్నది. కనుక ఈ మిథ్యావిషయముయొక్క జ్ఞానమును మిథ్యయే; ఆ మిథ్యాజ్ఞానము వలన సంసారనివృత్తి ఎట్లగును; అట్లందురేని?

వీనిలో—జ్ఞానస్వరూపము మిథ్య; ఈమాట నేనును అంగీకరించుచున్నాను; అయినను ఆ మిథ్యాజ్ఞానమువలన సంసారనివృత్తి ఘటిల్లుచున్నది. ఏలయన—"యత్రౌనురూపో హి బలిః" ఎంత దయ్యమో, అంత దానికి బలి ఈయవలెను; ఈసంగతి లోకప్రసిద్ధముగానే యున్నది; ఆప్రకారముగా ఎట్లు సంసారము మిథ్యయో, అట్లు తన్నివృత్త్యర్థము జ్ఞానమును మిథ్యయే గావలయును. లేక "సమానసత్తగలపదార్థములు తమతమయందు సాధకబాధకములుగా నున్నవి" ఈనియమముచేతను మిథ్యాజ్ఞానమువలననే మిథ్యాసంసారనివృత్తి సంభవించుచున్నది. మృగజలము, మఱియుఁ తృష సమసత్తగాదు; కనుక ప్రాతిభాసికమైన మృగజలమువలన వ్యావహారికమయిన తృషానివృత్తి సంభవింపదు. [ఈసంగతి పంచమతరంగమందు చెప్పఁబడును.]

మఱియు జీవబ్రహ్మైక్యజ్ఞానముయొక్క విషయము మిథ్య; కనుక దానిజ్ఞానమును మిథ్యయే. ఈద్వితీయపక్షము నీవుగ్రహించినయెడల ఆ పక్షము ఘటిల్లదు; ఈసంగతి మూలగ్రంథముయొక్క 131 అంకమందు ప్రతిపాదించినారము.

131. 130 గతప్రశ్నకుత్తరము—ముఖ్యసామానాధికరణ్యము, బౌధసామానాధికరణ్యము.

ఓశిష్యుఁడా! యద్యపి "నేను బ్రహ్మము" అనునిట్టి జ్ఞానము బుద్ధిసహితాభాసునకగును; కూటస్థునకుఁ గాదు. తథాపి ఆయాభాసుఁడు ఈకూటస్థుఁడును, తనస్వరూపమును రెంటిని చేర్చి తనఆత్మయని ఎఱుఁగును; నేను శబ్దమువలన ఆయాత్మయొక్క గ్రహణమగును; ఇదియే అహంశబ్దమునకు అర్థము.

ఆయహంశబ్దమునందు భాసమానుఁడైన ఏ కూటస్థుఁడు గలఁడో, వానికి బ్రహ్మముతో సదా అభేదము గలదు. కాఁబట్టి కూటస్థునకు బ్రహ్మముతో ముఖ్య [1] సామానాధికరణ్యము శాస్త్రమునందు చెప్పఁబడినది.

---

1 సమానవిభక్తియొక్క బలముచేత సమానమనఁగా ఏకము అధికరణమనఁగా ఆర్థరూపాశ్రయము వేనికిఁ గలవో, అట్టి ఏ రెండుశబ్దములు గలవో, వానిని సమానాధికరణమందురు; ఈరెండుశబ్దములయొక్క ఏ పరస్పరసంబంధము గలదో, అది సామానాధికరణ్యము [ఏకార్థత్వము] అనఁబడును.

ఉక్తసామానాధికరణ్యరూపసంబంధము జీవేశ్వరులయొక్క ఏకతాబోధకమయిన ఏకవిభక్తిగలపదములచేతఁ గూడిన నాలుగువేదములయొక్క నాలుగుమహావాక్యములందు, మఱియు అన్యములైన లౌకికవైదికవాక్యములందు తెలియవలయును. వీనిలో—

(1) ఏకసత్త, ఏకస్వరూపముగల పగుటవలన వాస్తవభేదరహితములైన రెండు అర్థములబోధకమైన వాక్యగతములగు రెండుపదములకు ఏకవిభక్తిబలముచేత ముఖ్యసామానాధికరణ్యము చెప్పఁబడి

[ఏవస్తువునకు ఏవస్తువుతో సదా అభేదమగునో, ఆవస్తువు నకు ఆవస్తువుతో ముఖ్యసామానాధికరణ్య మందురు. ఎట్లనఁగా-సదా పరస్పరాభేదమగుటవలన ఘటాకాశమునకు మహాకాశము తో ముఖ్యసామానాధికరణ్యము చెప్పఁబడినది]

నేనునుశబ్దమునందు భాసమానుఁడైన ఏ ఆభాసుఁడు గలఁడో, వానికి బ్రహ్మముతో తనస్వరూపమయొక్క బాధ చేసి, అభేదమగును. కాఁబట్టి శాస్త్రమునందు ఆభాసునకు బ్రహ్మ ముతోడ బాధసామానాధికరణ్యము చెప్పఁబడినది.

యున్నది.ఎట్లనఁగా—"ఘటాకాశము మహాకాశముగా నున్నది" ఈ వాక్యాంతర్గతమైన ఘటాకాశపదమునకు, మఱియు మహా కాశపదమునకు ఆట్లె "కూటస్థుఁడు బ్రహ్మముగా నున్నాఁడు" ఈ వాక్యాంతర్గతమైన కూటస్థపదమునకు, మఱియు బ్రహ్మపద మునకు ముఖ్యసామానాధికరణ్యము గలదు.

(2) భిన్నసత్తగల రెండుపదార్థములయొక్క ఏకవిధశక్తిబలముచేత ఏకతాబోధకమైన వాక్యగతపదద్వయమునకు బాధసామానాధి కరణ్యము చెప్పఁబడియున్నది. ఎట్లనఁగా—"పురుషుఁడు స్థాణు వుగా నున్నాఁడు" ఈవాక్యాంతర్గతమైన పురుషపదమునకును, స్థాణుపదమునకును ఆట్లె "జగత్తు బ్రహ్మముగా నున్నది" ఈ వాక్యాంతర్గతమైన జగత్పదమునకును, బ్రహ్మపదమునకును ఆట్లె ప్రతిబింబము బింబముగా నున్నది" ఈవాక్యాంతర్గతమైన బింబపదమునకును, ప్రతిబింబపదమునకును బాధసామానాధికర ణ్యము గలదు.

ఈసామానాధికరణ్యవిచారము జీవబ్రహ్మైక్యవిచారమునందును, జగ ద్బ్రహ్మైక్యవిచారమందును చాలఁగుపకారకముగ నున్నది; అందువలన ఇది జిజ్ఞాసువునకు అత్యంతగ్రాహ్యముగ నున్నది.

[ఏవస్తువునకు తనస్వరూపబాధచే ఏవస్తువుతో అభేదమగునో, ఆవస్తువునకు దానితో బాధసామానాధికరణ్య మందురు. ఎట్లనఁగా— ముఖప్రతిబింబమునకు ముఖముతో తనస్వరూపముయొక్క బాధచే అభేదమగును; లేక స్థాణునందు పురుషభ్రమప్రసంగమున స్థాణుజ్ఞానానంతరము "పురుషుఁడు స్థాణువు" ఈరీతిగా పురుషునకు స్థాణువుతో తనస్వరూపము యొక్క బాధచే అభేదమగును; కనుక వీనికి పరస్పరబాధసామానాధికరణ్యము చెప్పఁబడినది.]

ఓశిష్యుఁడా! ఈప్రకారముచే అహంశబ్దమునందు భాసమానుఁడైన కూటస్థునికి బ్రహ్మముతో ముఖ్యాభేదము; మఱియు ఆభాసునికి బ్రహ్మముతో తనస్వరూపబాధపూర్వకముగా అభేదమున్నది.

132. ప్రశ్న—కూటస్థాభాసులభానము క్రమముగానా? క్రమరహితముగానా?

ఓభగవంతుఁడా! మీరు చెప్పితిరి— "అహంవృత్తియందు కూటస్థుఁడు, మఱియు ఆభాసుఁడు ఈరెంటియొక్క భానమగుచున్నది" దానియందు నాకొక్క సంశయమున్నది; అదేమనఁగా— అహంవృత్తియందు ఆరెంటియొక్క భానము క్రమముగా నగునా? క్రమము లేక యగునా? [భిన్నభిన్నకాలమందగునా? లేక ఏకకాలమందగునా?]

133. 132 గతప్రశ్నకుత్తరము—133—146 ఒకేసమయమునందు రెంటియొక్కభానము.

ఓశిష్యుఁడా! అహంవృత్తియందు సాక్షియొక్కయు,

ఆభాసునియొక్కయు [1] భానము ఒకేకాలమందు అగుచున్నది వానిలో—అంతఃకరణసహితుఁడైన ఆభాసుఁడు చైతన్యరూపుఁడైన సాక్షియొక్క విషయమగుటవలన సాక్షికి భానమగును; సాక్షియో, సాభాసాంతఃకరణవృత్తికి విషయముగాదు. ఇట్టి ఆసాక్షియొక్కభానము స్వయంప్రకాశమునే యగుచున్నది.

బాహ్యములయిన ఘటాదిపదార్థములందు భానము యొక్క ప్రకారము ఇట్టిదిగా నున్నది—ఎప్పుడు ఇంద్రియము ఘటముతో సంయోగము పొందునో, అప్పుడు అంతఃకరణవృత్తి ఇంద్రియద్వారమున బయలువెడలి ఘటముతో సమానాకారమును పొందును ఎట్లనఁగా—మూషయందు [2] పడిన ప్రగలిత తామ్రరసము ఎట్లు మూషాకారమగునో, అట్లు ఘటమును పొందిన యంతఃకరణవృత్తియు ఘటాకారమగును. ఆవృత్తి ఆభాససహితముగానే యున్నది. ఏలయన—వృత్తి అంతఃకరణముయొక్క పరిణామము; అంతఃకరణము సత్త్వగుణకార్యమగుటవలన స్వచ్ఛము; కనుక దానియందు చైతన్యముయొక్క ఆభాసమగును. అట్లు అంతఃకరణకార్యమైన వృత్తి స్వచ్ఛమగుటవలన దానియందు చైతన్యాభాసమగును. లేక ఏయేవృత్తి ఉద్భవించునో, ఆయావృత్తి సాభాసాంతఃకరణముచేతనే ఉద్భవించును; కనుక వృత్తియందు ఆభాసము సహజముగానే యున్నది.

---

1 ఆభాసశబ్దముచే అంతఃకరణసహితాభాసునియొక్కయు అంతఃకరణశబ్దముచే సాభాసాంతఃకరణముయొక్కయు గ్రహణము ప్రసంగాను సారముగా చేయవలెను.

2 మూషయనఁగా లోహరచితము, లేక మృత్తికారచితము అయిన అచ్చు.

134. అజ్ఞానమునకాశ్రయము విషయము, చైతన్యము.

విషయమైనఘటము అది తమోగుణకార్యమగుటవలన స్వరూపముచే జడము; దానియందు అజ్ఞానము, మఱియు తదావరణము కలదనువిషయమునందు సందేహము పుట్టుచున్నది. అదేమనఁగా— అజ్ఞానమును, ఆవరణమును విచారదృష్టిచే చూచినట్టయిన చైతన్యమం దున్నవి; ఘటమందు లేవు. ఏలయన—అజ్ఞానము చైతన్యమునకాశ్రితమై చైతన్యమును విషయము చేయుచున్నది; ఇది వేదాంతసిద్ధాంతము.

ఆభాసునిసప్తావస్థలు చెప్పెడు ప్రసంగమునందు అజ్ఞానమునకాశ్రయము అంతఃకరణసహితాభాసుఁడని యేది చెప్పఁబడెనో, అది ఆభాసుఁడు అజ్ఞానమునకు అభిమాని యని అభిప్రాయముచే చెప్పఁబడినది.

యద్యపి "నేను అజ్ఞానిని" ఇట్టి అభిమానము అంతఃకరణసహితాభాసున కగుటవలన అతఁడు అజ్ఞానమున కాశ్రయమని సప్తావస్థల ప్రసంగమునందు చెప్పఁబడెను; తథాపి ముఖ్యాశ్రయము [1] చైతన్యముగా నున్నది; ఆభాసుఁడుగాఁడు, ఏలయన సాభాసాంతఃకరణము అజ్ఞానముయొక్క కార్యము; ఏది దేనికార్యమగునో, అది దానికి ఆశ్రయము గాఁజాలదు. కాఁబట్టి

---

1 ఎట్లు ధనమునకు ముఖ్యాశ్రయము కోశముగా [పెట్టెమొదలయిన ధనము పెట్టుకొనుతావు] నుండునో, మఱియు నేను ధనవంతుఁడను ఇట్టి ధనాభిమానిరూపమయిన ఆశ్రయము పురుషుఁడుగా నున్నాఁడో, అట్లు అజ్ఞానమునకు ముఖ్యాశ్రయము. చైతన్యము, మఱియు అభిమానిరూపాశ్రయము సాభాసాంతఃకరణముగ నున్నది.

చైతన్యమే అజ్ఞానమునకు అధిష్ఠానరూపమయిన ముఖ్యాశ్రయముగ నున్నది. మఱియు ఆ చైతన్యమునే అజ్ఞానము విషయము చేయుచున్నది

స్వరూపావరణము చేయుటయే అజ్ఞానముయొక్క విషయముచేయుట; ఆ అజ్ఞానకృతావరణము జడవస్తువునందు ఘటిల్లదు. ఏలయన— పైఁజెప్పినప్రకారముగా జడవస్తువు స్వరూపముచే ఆవృతము; దానిలో నూతనావరణముచే ఏయుపయోగము లేదు; కనుక అజ్ఞానమునకాశ్రయమును, విషయమును ఒకటేచైతన్యముగా నున్నది. ఎట్లనఁగా— గృహమధ్యస్థితమైన అంధకారము గృహమధ్యమును ఆవరించుచున్నది.

ఈరీతిగా ఘటమునందు అజ్ఞానము, మఱియు తదావరణము ఘటిల్లదు? [ఈ ఆక్షేపము ఉత్తరమునకు అంతర్గతమేయున్నది; దీనిసమాధానము ఉత్తరాంకమునందు వ్రాయఁబడును.

135. బాహ్యపదార్థములందు వృత్త్యాభాసునియొక్క ఉపయోగము.

పూర్వాంకమందలి ఆక్షేపమునకు సమాధానము— ఎట్లు చైతన్యమునకన్న భిన్నమై సదసద్విలక్షణమైన అజ్ఞానము చైతన్యమునాశ్రయము చేసికొని, చైతన్యమునే ఆచ్ఛాదించునో, అట్లు ఘటస్వరూపమునకన్న భిన్నమైన అజ్ఞానము యద్యపి ఘటమును ఆశ్రయించుట, లేక ఆచ్ఛాదించుట ఘటిల్లదు; తథాపి ఆయజ్ఞానముచేతనే ఘటాదికములు ప్రకాశరహితజడస్వరూపములై రచింపఁబడినవి; అందువలన ఎల్లప్పుడును అంధునివలె ఆవృతములుగా నున్నవి. ఆఘటాదులయొక్క ఆవృతస్వభావము

అజ్ఞానముచేతనే చేయఁబడినది ఏలాగుననఁగా—తమోగుణ ప్రధానమైన అజ్ఞానమునలన భూతోత్పత్తిద్వారమున ఘటాదికములు ఉత్పన్నములైనవి; ఆ తమోగుణము ఆవరణస్వభావము గలదగుటనలన ఘటాదులు ప్రకాశరహితములైనవి; ఈరీతిగా అంధకారరూపమైన అజ్ఞానకృతావరణము ఘటాదికమునందు స్వభావసిద్ధముగా నున్నది. మఱియు ఘటాదులయొక్క అధిష్ఠానచైతన్యాశ్రితమైన అజ్ఞానము చైతన్యాచ్ఛాదనప్రసంగమునందు చైతన్యము నాచ్ఛాదించి, స్వభావముచే ఆవృతమైన ఘటాదులనుగూడ ఆచ్ఛాదించుచున్నది స్వభావముచే ఆవృతమైన పదార్థావరణమందు ఏప్రయోజనము లేకపోయినను ఆవరణకర్త ప్రయోజనాపేక్షలేకయు నిరావరణపదార్థన్యాయమున సావరణపదార్థముఁగూడ ఆవరించుచున్నది. ఈసంగతి లోకమందు ప్రసిద్ధమే.

[వ్యవసాయభూమిమీఁదను, కూపతటాకాదిజలాశయమందును పర్జన్యవృష్టికి ఉపయోగము గలదు; ఇంటిమీఁదను, అంగడిమీఁదను వృష్టికి ఉపయోగములేదు; వ్యర్థస్థముగ అపకారము మాత్రము గలదు; ఇట్లుండఁగా మేఘరాజు వృష్టి అంతటను చేయుచున్నాఁడు]

ఈప్రకారముగా అజ్ఞానావృతఘటమునందు ప్రాప్తమైన ఏ సాభాసాంతఃకరణమునయొక్క ఘటాకారవృత్తి గలదో, దానియందుండు వృత్తిభాగము ఘటమునయొక్క ఆవరణమును భంగించుచున్నది; మఱియు ఆభాసభాగము తత్ప్రకాశము చేయుచున్నది

ఈరీతిగా బాహ్యపదార్థములందు వృత్త్యాభాసముల రెంటికి నుపయోగము గలదు.

136. ఉక్తసంగతియొక్క దృష్టాంతసహిత కథనము.

అంధకారమందు మృత్పాత్రము, లేక లోహపాత్రము ఒకబొనచే మూయఁబడినది; అచ్చట దండముచే బొనను పగులఁగొట్టినను వెనుక దీపము లేక ఆ నిరావరణమైన లోహపాత్రము యొక్క ప్రకాశము గానేరదు; మఱేమనఁగా—దీపముచేతనే ప్రకాశమగుచున్నది. అట్లు వృత్తి అజ్ఞానావృతమైన ఘటము యొక్క ఆవరణభంగము చేసినను, చిదాభాసుఁడు లేక ఘటము యొక్క ప్రకాశము గానేరదు. ఏలయన—ఘటము స్వరూపముచే జడము, వృత్తియును జడమే; ఆవరణభంగమూత్రము వృత్తియొక్క ప్రయోజనముగాని, దానివలన ప్రకాశము గానేరదు; కనుక ఘటప్రకాశకుఁడు ఆభాసుఁడె.

నేత్రమునకు ఏది విషయమో,[1] దానియొక్క ప్రత్యక్ష జ్ఞానమునకు ఈరీతి చెప్పఁబడెను; మఱియు శ్రవణాదికములకు ఏది విషయమో, తత్సంబంధిత్యక్షజ్ఞానమునకును ఈరీతియే ఎఱుఁగవలెను.

వృత్తి, మఱియు ఘటము రెండు నొకస్థలమం దుండుట వలన ఘటముయొక్క జ్ఞానము ప్రత్యక్షమందురు. ఇదిగాక వృత్తి ఘటదేశమునొందక అంతరమునందే ఘటాకారమగుట

---

1 రూపజ్ఞానప్రసంగమందు నేత్రవృత్తి బాహిరము పోయినది; అట్లు శబ్దజ్ఞానప్రసంగమందును శ్రోత్రవృత్తి బాహిరము పోయినది; కనుక నేత్రశ్రోత్రములజ్ఞానము ఒకటేరీతిగా నున్నది; అయినను ఆవశేషమయిన త్వక్కుఘ్రాణము రసన ఈమూఁడుఇంద్రియములయొక్క జ్ఞానరీతి కొంచెము విలక్షణముగా నున్నది. వీనియొక్క విశేషవిచారము ఈతరంగమునందే ముందు వ్రాయఁబడును.

వలన నేజ్ఞానమగునో, అది పరోక్షమందురు. "ఈఘటమున్నది" ఇట్టిది అపరోక్షజ్ఞానమయొక్క ఆకారము [శబ్దవ్యవహారము] మఱియు "ఘటమున్నది" లేక "ఆఘటమున్నది" ఇట్టిది పరోక్ష జ్ఞానమయొక్క ఆకారము.

యద్యపి స్మృతిజ్ఞానమును పరోక్షమే; తథాపి స్మృతి జ్ఞానము సంస్కారజన్యము, మఱియు అనుమిత్యాదికమైన, పరోక్షజ్ఞానము ప్రమాణజన్యము; రెంటియందు ఇంతభేదము గలదు.

137. మతమతాంతరములందు అధికాధిక ప్రమాణాంగీకారము.

ఓశిష్యుఁడా! ఇప్పుడు ప్రమాణప్రసంగము వచ్చినది; అందువలన మేము ప్రమాణనిరూపణము చేయుచున్నాము, వినుము—మొదటిది ప్రత్యక్షము, రెండవది అనుమానము; మూఁడవది శబ్దము, నాల్గవది ఉపమానము, ఐదవది అర్థాపత్తి, ఆఱవది అనుపలబ్ధి ఈయాఱు ప్రమాణములుగానున్నవి

వీనిలో—చార్వాకుఁడు [నాస్తికశిరోమణివిరోచనుఁడు] [1]ఒక ప్రత్యక్ష ప్రమాణమునే యంగీకరించును; అన్యప్రమాణముల నంగీకరింపఁడు.

---

1 ఎవనిమతమందు ఆకాశాది పంచభూతముల అంగీకారము గలదో, అట్టి దేవాత్మవాదిని లోకాయతికుఁడందురు. ఎవనిమతమందు ఆకాశముదప్ప నాల్గుభూతములయొక్క అంగీకారము గలదో, అట్టి దేవాత్మవాదిని చార్వాకుఁడందురు.

వైశేషికశాస్త్రకర్తయగు కణాద [కణభుక్] మునియు, సుగత [1] మతానుసారులును రెండవదగు అనుమానప్రమాణమును అంగీకరింతురు దానియందు హేతువేమనఁగా—అభుక్త భోజనమందు తృప్తికి హేతుత ప్రత్యక్షప్రమాణముచేత సిద్ధముగాదు; భుక్తభోజనమందు అనుభూతమైన తృప్తియొక్క ఏ హేతుతగలదో, ఆ హేతుత అభుక్తభోజనమందు అనుమాన ప్రమాణమువలన తెలిసి, తృప్తర్థికి భోజనమందు ప్రవృత్తి యగుచున్నది; ఒక్కొప్రత్యక్షప్రమాణముచే నిర్వాహము గానేరదు; అని తెలిసి, కణాదాదులు ప్రత్యక్షానుమానముల రెండుప్రమాణములను అంగీకరించుచున్నారు.

సాంఖ్యశాస్త్రకర్తయగు కపిలమని మూఁడవదైన శబ్ద ప్రమాణమును అంగీకరించెను; దానియందు హేతువేమనఁగా-ప్రత్యక్షము, అనుమానము ఈ రెండుప్రమాణములనే అంగీకరించినయెడల దేశాంతరమందు ఎవనితండ్రి చనిపోయెనో, వానితో నొకయథార్థవక్త "నీతండ్రిచనిపోయెను" అని చెప్పినపుడు వానికి పితృమరణనిశ్చయము గాఁగూడదుగదా! ఏలయన—దేశాంతరమందుండు పితృమరణజ్ఞానము పూర్వోక్తమైన రెండుప్రమాణములనలన ఘటిల్లదు; కనుక కపిలమతానుసారులు ప్రత్యక్షము మొదలు శబ్దమువఱకు మూఁడుప్రమాణములను అంగీకరించుచున్నారు.

న్యాయశాస్త్రకర్తయగు గౌతమమని ఉపమానమను నాలుగవప్రమాణమును అంగీకరించెను. దానియందు హేతువేమనఁగా—ఏపురుషునిచేత గవయము [2] చూడఁబడలేదో,

---

1 సుగతమతమునందు అనేకబౌద్ధమతముల సమావేశము గలదు.

2 పశువిశేషము, హిందూస్థానిమాటలో రోజ యందురు. [అడవిఆవు]

వనవాసిపురుషునిచేతమాత్రము ఆవువలెనే గవయముండునని వినెనో, ఆపురుషుఁడు అరణ్యములో పోవుచుండఁగా గవయమును జూచినపుడు వానికి వనవాసిపురుషుఁడు చెప్పినవాక్యార్థముయొక్క స్మరణమగును; ఆస్మృత్యనంతరము ఈపశువు గవయము, ఇట్టిజ్ఞానమగుచున్నది; ప్రత్యక్షాదిమూఁడుప్రమాణములనే యంగీకరించినయెడల అట్టిజ్ఞానము గాఁగూడదుగదా! అని విచారముచేసి, న్యాయమతానుసారులు ఇట్టి విలక్షణజ్ఞానమునకు హేతువగు నాలుగవదైన ఉపమానప్రమాణమును అంగీకరించుచున్నారు

పూర్వమీమాంసైకదేశి ప్రభాకరమతానుసారులు ఐదవదైన అర్థాపత్తిప్రమాణమును అంగీకరించుచున్నారు. దానియందు హేతువేమనఁగా— దినమందు భోజనము చేయని పురుషుని స్థూలత్వమును జూచి, ఈపురుషుఁడు రాత్రియందు భుజించుచున్నాఁడని జ్ఞానమగుచున్నది; అచ్చట రాత్రిభోజనము లేక దినాభోజియందు స్థూలత ఘటిల్లదు; కనుక స్థూలత రాత్రిభోజనమునకు సంపాదకముగాను, రాత్రిభోజనము సంపాద్యముగాను ఉన్నది; సంపాద్యమైన రాత్రిభోజనజ్ఞానమునకు హేతువు ఏస్థూలత్వజ్ఞానము గలదో, దానిని అర్థాపత్తిప్రమాణమందురు; పూర్వోక్తములగు నాలుగుప్రమాణముల చేత ఇట్టిజ్ఞానము ఘటిల్లదని తెలిసి, ప్రభాకరమతానుసారులు ఐదవదైన అర్థాపత్తిప్రమాణమును అంగీకరించిరి.

పూర్వమీమాంసకభట్టమతానుసారులు ఆఱవదైన అనుపలబ్ధిప్రమాణమును అంగీకరించుచున్నాఁడు; మఱియు వేదాంతశాస్త్రంబునందును ఈషట్ప్రమాణములయొక్క అంగీకారము

చేయఁబడినది. గృహాదికమందు ఘటాదుల అభావముయొక్క జ్ఞానమగుచున్నది; అచ్చట ఏపదార్థముయొక్క ప్రతీతిగాదో, తదభావముయొక్క జ్ఞానమగుచున్నది. ఘటముయొక్క అప్రతీతి ఏదిగలదో, దానివలన ఘటాభావముయొక్క నిశ్చయమగును; ఇట్లు పదార్థాభావనిశ్చయమునకు హేతువయిన పదార్థము యొక్క ఏయప్రతీతి గలదో, దానిని అనుపలబ్ధిప్రమాణ మందురు. ఇట్టి జ్ఞానము పూర్వోక్తమైన ఐదుప్రమాణములచేతఁ గాదనియెఱిఁగి, భట్టాచార్యాదులు ఆఱవదైన అనుపలబ్ధిప్రమాణమును అంగీకరించుచున్నారు.

కొన్ని వేదాంతగ్రంథములందు ఒకవితిహ్యము, ఒకక్రమము అని రెండుప్రమాణములు అధికముగా గణించి, అష్టవిధ ప్రమాణములని వ్రాయఁబడినది. ఇతరభాషలందును అష్టవిధ ప్రమాణములు ప్రసిద్ధముగ నున్నవి; కన్నడమాటలో కొన్ని గ్రంథములందు యెనిమిది, కొన్నిటిలో పదిరెండు, కొన్నిటిలో పదునాఱు ప్రమాణములు వ్రాయఁబడియున్నవి. ఎంతెంత అధికాధికప్రమాణములయొక్క అంగీకారమో, అంతంత తన గ్రంథమునకు అధికాధికయథార్థత వచ్చుచున్నదని ఎఱిఁగుచున్నాఁడేమో! ఎన్ని ప్రమాణములు వ్రాసినను వానిలక్షణములు పైఁజెప్పిన షట్ప్రమాణాంతర్గతమే యున్నవి; అందువలన భగవంతుఁడైన భాష్యకారునిచేతఁగూడ ప్రమాణసంఖ్యావిషయమునందు ఎవ్వనితో వివాదము చేయఁబడలేదు.

138. ప్రమాణప్రమేయముల లక్షణములు.

ప్రమాజ్ఞానమునకేది కరణము గలదో, దానిని ప్రమాణమందురు. స్మృతికన్న భిన్నమై అబాధితమైన అర్థమును విషయము

చేయునట్టి యేజ్ఞానము గలదో, దానిని ప్రమ యందురు. స్మృతి జ్ఞానము ప్రమగాదు. ఏలయన— ప్రమాజ్ఞానము ప్రమాత నాశ్రయించినది. స్మృతిజ్ఞానము ప్రమాతనాశ్రయించినదిగాదు; మఱేమనఁగా—అది సాక్షినాశ్రయించినదిగా నున్నది. మఱియు భ్రాంతిజ్ఞానమును సంశయజ్ఞానమును సాక్షిని ఆశ్రయించినవిగా నున్నవి. అందువలన వానినికూడ ప్రమ యనఁగూడదు

స్మృత్యాదిజ్ఞానత్రయము అవిద్యావృత్తిరూపముగ నున్నది; అంతఃకరణవృత్తిరూపము గాదు; కనుక ప్రమాతనాశ్ర యించినది గాదు; మఱేమనఁగా— సాక్షినాశ్రయించినదిగా నున్నది. అంతఃకరణవృత్తిరూపజ్ఞానము ఏది గలదో, అది ప్రమాతనాశ్రయించినదిగా నున్నది; దానినే ప్రమయందురు.

ఉక్తమయిన స్మృత్యాదిజ్ఞానత్రయమందు భ్రాంతిసంశయ జ్ఞానములు ప్రమగావను విషయమందు ఎవ్వానికిని వివాదము లేదు; స్మృతిజ్ఞానవిషయమందు మాత్రము వివాదముగా నున్నది. అయినను విచారదృష్టివలన చూచినయెడల భ్రాంతి సంశయములవలె స్మృతిజ్ఞానముగూడ అంతఃకరణవృత్తిరూపము గామివలన ప్రమాత్రాశ్రితము గాదు; కనుక అది ప్రమగాదు.

కాఁబట్టి ప్రమాలక్షణమందు స్మృతికన్న భిన్నమని చెప్ప వలయును. స్మృతిజ్ఞానముగూడ అబాధితార్థమును విషయము చేయునట్టిది యగును; అయినను స్మృతిజ్ఞానము స్మృతికన్న భిన్నము గాదు కావున అబాధితార్థమును విషయముచేయు నట్టిదై స్మృతికన్నభిన్నమైన జ్ఞానమునే ప్రమ[1] యనవలయును. ఈప్రమాలక్షణమందు ఏదోషమును లేదు.

---

1 "యథార్థానుభవము ప్రమ" ఈప్రమాలక్షణమును స్మృతికన్న భిన్నమే. "యథార్థజ్ఞానము ప్రమ" ఈప్రమాలక్షణములో స్మృతివిష

[ఇచ్చట ప్రమాణముయొక్కయు, ప్రమయొక్కయు విచారము విస్తరభయముచే అతిసంక్షిప్తముగ వ్రాయఁబడినది; కనుక అధికజిజ్ఞాస అయినపుడు, వేదాంతపరిభాషావృత్తిప్రభాకరాదిగ్రంథములందు చూడవలెను]

139. స్మృతివిచారపూర్ణత.

ఒకరు స్మృతిజ్ఞానమును ప్రమారూపమని అంగీకరించియున్నారు; వారిమతప్రకారముగా ప్రమాలక్షణమందు స్మృతికన్న భిన్నమనఁగూడదు; మఱేమనఁగా—అబాధితార్థమును విషయముచేయు జ్ఞానమునే ప్రమయని చెప్పవలయును. భ్రాంతిజ్ఞాన మేది గలదో, అది అబాధితార్థమును విషయము చేయదు; బాధితార్థమునే విషయము చేయుచున్నది; కనుక దానియందు ప్రమాలక్షణము లేదు.

ఎవనిమతములో స్మృతిజ్ఞానమందు ప్రమావ్యవహారము గలదో, వానిమతమందు స్మృతిజ్ఞానమును అంతఃకరణవృత్తియందురు; అవిద్యావృత్తి అనరు. మఱియు సాక్ష్యాశ్రితమనియు అనరు చానిని ప్రమాతాశ్రితమనియే యందురు. ఏలయన—ఎవరిమతమందును అంతఃకరణవృత్తికి ఆశ్రయము ప్రమాతయె యగును. సాక్షి గాఁడు.

ఈరీతిగా స్మృతిజ్ఞానము ఎవ్వనిమతమందు అంతఃకరణవృత్తిరూపమో, తన్మతమునందు ప్రమారూపమగును, ఎవనిమతమందు అవిద్యావృత్తిరూపమో, తన్మతమునందు ప్రమారూపము గాదు భ్రాంతిజ్ఞానము, సంశయజ్ఞానము ఈ రెండును

యమునందు ప్రమావ్యభిచారము గలదు. [ఈలక్షణములో స్మృతిజ్ఞానమునందు ప్రమాలక్షణము ఒకప్పుడు ఉండును; ఒకప్పుడు ఉండదు.]

సర్వమతములందును అవిద్యావృత్తి యగుటవలన సాక్షికి ఆశ్రిత మని యనుచున్నారు. వానిలో ఎవ్వరికిని వివాదము లేదు.

విచారముచేఁ జూచినయెడల స్మృతిజ్ఞానముగూడ అవిద్యావృత్తిగాను, సాక్ష్యాశ్రితముగాను ఉన్నది; ప్రమా రూపముగాదు. ఏలయన—వేదాంతసంప్రదాయవేత్తలగు ఆచార్యులు ప్రమాజ్ఞానము షట్ప్రకారమని చెప్పియున్నారు; ఆషట్ప్రకారములందును స్మృతిజ్ఞానము లేదు. మధుసూదన స్వాములవారిచేతఁగూడ స్మృతిజ్ఞానము సాక్ష్యాశ్రితమని చెప్పఁ బడియున్నది; కనుక అది ప్రమ [1] గాదు;

---

1 ఇచ్చట ఈవివేకము గలదు—భ్రమరూపానుభవముయొక్క సంస్కారజన్యమయిన స్మృతి ఏది గలదో, అది బాధితార్థమును విషయము చేయునట్టిదే యగుటవలన అయథార్థముగా నున్నది; కనుక నది అవిద్యా వృత్తియే; అంతఃకరణవృత్తి గాదు. మఱియునది సాక్ష్యాశ్రితముగ నున్నది; ప్రమాత్రాశ్రితము గాదు. యథార్థానుభవముయొక్క సంస్కారజన్యస్మృతి జ్ఞానము ఏది గలదో, అది అబాధితార్థమును విషయము చేయఁనట్టిది యగుటవలన యథార్థముగా నున్నది; కనుక అది అంతఃకరణవృత్తియే; అవిద్యావృత్తిగాదు; మఱియుఁ నది ప్రమాత్రాశ్రితముగ నున్నది; సాక్ష్యాశ్రితము గాదు. ఈలక్షణప్రకారము చూచినట్టయిన యథార్థాను భవముయొక్క సంస్కారజన్యస్మృతిజ్ఞానమందు ప్రమాలక్షణమే స్పష్టముగా కనఁబడుచున్నది; అయినను స్మృతిజ్ఞానమందు ప్రాచీనాచార్యులు ప్రమావ్యవ హారము చెప్పలేదు; అందువలన రెండుప్రకారములయుఁ స్మృతి అప్రమ యనఁబడును. వీనిలో అయథార్థస్మృతి అయథార్థాప్రమ; మఱియుఁ యథార్థ స్మృతి యథార్థాప్రమ ఇంతభేదము గలదు.

140. ప్రమ, కారణము, కరణము వీని విచారము.

ప్రత్యక్షము, అనుమితి, శాబ్ది, ఉపమితి, అర్థాపత్తి, అనుపలబ్ధి అని ప్రమ ఆఱువిధములుగా నున్నది. పూర్వము చెప్పిన ప్రత్యక్షాది షట్ప్రమాణములు క్రమముగా వీనికి కరణములుగా నున్నవి. ఎట్లనఁగా—ప్రత్యక్ష ప్రమయొక్క కరణము ప్రత్యక్ష ప్రమాణము. ఈవిధముగా ఆయా ప్రమయొక్క కరణము ఆయా ప్రమాణ మనఁబడును.

అసాధారణ కారణమును కరణ [1] మందురు. ఏది సర్వ కార్యములకు కారణమగునో, దానిని సాధారణ కారణమందురు.

---

1 కేవలము అసాధారణ కారణమును కరణమని చెప్పినట్టయిన ఎచ్చట రెండు అసాధారణ కారణములుండునో, అచ్చట ఏకారణము కరణమగునో, ఆది నిశ్చయము గానేరదు; కనుక రెండుకారణములలో ఒకటిని వ్యాపార రూపమని అంగీకరించి, అవశేషమయిన రెండవదైన వ్యాపారవంతమగు అసాధారణ కారణమును కరణమని చెప్పవలయును.

ఏకారణము కార్యమును ఇతరద్వారమున ఉత్పన్నము చేయునో, దానిని వ్యాపారవంతమగు కారణమందురు; అదియే కరణము. ఎట్లనఁగా—కపాలద్వయము సంయోగద్వారమున ఘటమునకు వ్యాపారవంతమగు కారణముగా నున్నది; అదియే కరణము.

ఏకారణము కార్యమును ఇతరద్వారమున ఉత్పన్నము చేయదో, సాక్షాత్తు తానే యుత్పన్నము చేయునో, అది కేవలకారణముగాని కరణము గాదు. ఎట్లనఁగా—కపాలద్వయసంయోగము ఘటమును సాక్షాత్తుగా నుత్పత్తి చేయును; ఆ సంయోగము ఘటమునకు కేవలకారణముగాని కరణముగాదు.

ఉక్తకరణలక్షణము ప్రత్యక్షము, అనుమానము, శబ్దము ఈ మూఁడు ప్రమాణములందు ఘటిల్లుచున్నది; అయినను ఉపమానము, అర్థాపత్తి, అనుప

అట్టివి ధర్మాధర్మములు మొదలయినవి. ఏది సర్వకార్యములకు కారణముగాదో, అయినను కొన్ని విశేషకార్యములకు మాత్రము కారణమగునో, దానిని అసాధారణకారణమందురు. ఎట్లనఁగా—చక్రదండాదులు. ఆచక్రదండాదులు ఘటాదులకు అసాధారణకారణమగుటవలన వానిని ఘటాదులకు కరణ మందురు.

అట్లు ప్రత్యక్షప్రమకు ఈశ్వరుఁడు, ఈశ్వరేచ్ఛ మొద లగునవి [1] సాధారణకారణములుగా నున్నవి ఏలయన— ఈశ్వరాదులులేక ఏకార్యమును ఘటిల్లదు. నేత్రములు మొదలుకొని ఏ యింద్రియములు గలవో, అవి ప్రత్యక్ష ప్రమకు అసాధారణకారణములుగా నున్నవి; అవి ప్రత్యక్ష ప్రమకు కరణములగుచున్నవి; కాఁబట్టి ఆ నేత్రాదీంద్రియ ములను ప్రత్యక్షప్రమాణ మందురు.

141. చైతన్యచతుష్కము.

యద్యపి వేదాంతసిద్ధాంతమునందు ఇంద్రియములకు

లబ్ధి ఈ మూఁడుప్రమాణములు ఉపమిత్యాదిప్రమలకు నిర్వ్యాపారకారణములగుటవలన వీనిలో ఉక్తకరణలక్షణమునకు అవ్యాప్తి యగును; కాఁబట్టి వ్యాపారముకన్న భిన్నమైన అసాధారణకారణము కరణమని చెప్పఁబడినది. ఈ కరణలక్షణము నిర్దోషము; ఏలయన—కొన్నిచోట్ల వ్యాపారమున్నది; కొన్నిచోట్ల వ్యాపారము లేదు; రెండుస్థానములందును "వ్యాపారముకన్న భిన్నత" కరణలక్షణము ఘటిల్లుచున్నది.

1 ఇచ్చట "మొదలు" శబ్దముచేత ఈశ్వరజ్ఞానము, ఈశ్వరప్రయత్నము, కాలము, దేశము, అదృష్టము, ప్రాగభావము, ప్రతిబంధకాభావము అను వీడింటియొక్క గ్రహణము చేసి, పైఁజెప్పిన ఈశ్వరుఁడు, ఈశ్వరేచ్ఛ ఇవి రెండును జేరి, తొమ్మిది సాధారణకారణములు అని ఎఱుఁగవలెను.

ప్రమాజ్ఞానముయొక్క కారణత ఘటిల్లదు. ఏలాగుననగా— చైతన్యమునకు నాల్గుభేదము లున్నవి— మొదటిది ప్రమాతృ చైతన్యము, రెండవది ప్రమాణచైతన్యము, మూఁడవది ప్రమితి చైతన్యము, [ప్రమాచైతన్యము] నాల్గవది ప్రమేయచైతన్యము. [విషయచైతన్యము] ఈరీతిగా చైతన్యమునకువేగ ప్రమయనఁ బడును; ఆ చైతన్యము నిత్యము; ఇంద్రియజన్యము గాదు; కనుక ఇంద్రియములు దానికి కారణములుగావు: తథాపిప్రమా చైతన్యమునందు ప్రమావ్యవహారసంపాదకమైన వృత్తియును ప్రమయందురు; దానికి ఇంద్రియములు కరణములుగా నున్నవి నాలుగుచైతన్యముల లక్షణములు ఇట్లున్నవి—

(1) దేహమందున్న అంతఃకరణముచేత అవచ్ఛిన్నచైతన్య మైన ప్రమాతను ప్రమాతృచైతన్యమందురు.

(2) అంతఃకరణము నేత్రాదీంద్రియద్వారమున బయలు వెడలి, ఎంతదూరము ఘటాదివిషయముండునో, అంతదూరము పరిణామమును పొందును; పిమ్మట విషయములయిన ఘటాదులతోఁ గూడి ఘటాదుల యొక్క ఆకార మెంతయగునో, అంత ఆకారమును పొందును. ఎట్లు పీనాహా [తొట్టి] మందు నింపఁబడిన జలము ఛిద్రద్వారమున వెడలి, దీర్ఘకుల్యయై ఆరామముయొక్క కేదారమును బొంది, కేదారము వంటి యాకారమును పొందునో, అట్లు శరీరరూప మైన పీనాహమందు నింపఁబడిన అంతఃకరణమయిన జలము ఇంద్రియరూపచ్ఛిద్రమువలన వెడలి, ఘటాది విషయరూపమగు కేదారమును పొందును. అచ్చట

శరీరము మొదలుకొని ఘటాదివిషయమువఱకు ఏ అంతఃకరణముయొక్క కుల్యాసమదీర్ఘ పరిణామమగునో, దానిని ప్రమాణవృత్తి యందురు; ఆ ప్రమాణవృత్తిచేత అవచ్ఛిన్నమైన ఏచైతన్యము గలదో, దానిని ప్రమాణచైతన్య మందురు.

(3) తదనంతరము అంతఃకరణరూపజలముయొక్క ఘటాదివిషయరూపకేదారాకారమైన ఏ పరిణామమగునో, దానిని ప్రమావృత్తియందురు. దానిచేత అవచ్ఛిన్నమైన ఏ చైతన్యము గలదో, దానిని ప్రమాచైతన్య మందురు.

(4) జ్ఞానవిషయమైన కేదారరూపఘటాదికమును ప్రమేయ [విషయ] మందురు; దానిచేత అవచ్ఛిన్నమగు చైతన్యమును ప్రమేయచైతన్యము, లేక విషయచైతన్యము అందురు.

ఇది వేదార్థము నెఱిఁగినవారలైన ఆచార్యులయొక్క పరిభాషగానున్నది.

142. అవచ్ఛేదవాదమురీతిగా ప్రమాత, సాక్షి, విశేషణము, ఉపాధి వీని లక్షణములు.

పైఁజెప్పఁబడిన చైతన్యలక్షణములందు ఇన్ని భేదములున్నవి—ఎవఁడు అవచ్ఛేదవాదము సంగీకరించునో, వాని మతమందు అంతఃకరణవిశిష్టచైతన్యమే ప్రమాతగాను, అదియే కర్తయు, భోక్తయుఁగా నున్నది. మఱియు అంతఃకరణోపహిత చైతన్యమే సాక్షిగాను, అది అకర్తయు, అభోక్తయుఁగా

నున్నది. ఒకటే అంతఃకరణము ప్రమాతకు విశేషణముగాను, సాక్షికి ఉపాధిగాను ఉన్నది. చూడుము—

ఇతరపదార్థములకన్న భిన్నముచేసి, వస్తువుయొక్క స్వరూపమును ఏది చూపుచున్నదో, దానిని వ్యావర్తక మందురు. దానినే అవచ్ఛేదకమును, పరిచ్ఛేదకమును అందురు. మఱియు ఇతరపదార్థములకన్న భిన్నముచేసి దేనిని చూపు చున్నదో, దానిని వ్యావర్త్యమందురు దానినే అవచ్ఛేద్య మనియు, పరిచ్ఛేద్యమనియు అందురు.

స్వరూపమందు దేని ప్రవేశము గలదో, ఇట్టియే వ్యావర్తకవస్తువు గలదో, దానిని విశేషణమందురు. మఱియు ఆవిశేషణము ఇతరపదార్థములకన్న భిన్నముచేసి, దేనిని చూపు చున్నదో, దానిని విశేష్యమందురు. ఎట్లనఁగా—

"నీలఘటమున్నది" ఈస్థానంబునందు నీలత ఘటమందు ప్రవేశించి, శ్వేతపీతాదిఘటములకంటె భిన్నముచేసి, నీలవర్ణ ఘటమును చూపుచున్నది; కనుక ఆనీలత ఘటమునకు విశేషణ ముగా నున్నది మఱియు శ్వేతపీతాదిఘటములకంటె భిన్నత చేత తెలియఁబడునట్టిఘటము విశేష్యముగా నున్నది;

"దండిపురుషుఁడున్నాఁడు" ఈస్థానంబునందును దండము పురుషునియొక్క విశేషణముగా నున్నది.

ఆప్రకారముగా "అంతఃకరణవిశిష్టమైన ఏ చైతన్యము గలదో, అది ప్రమాతగా నున్నది." ఈస్థానంబునందు ప్రమాతృ స్వరూపమునందు అంతఃకరణము ప్రవేశించి, ప్రమేయాదిచైతన్య ములకంటె భిన్నముచేసి, ప్రమాతయొక్క స్వరూపమును చూపు చున్నది; కనుక ఆయంతఃకరణము వ్యావర్తకముగాను, ప్రమా

తకు విశేషణముగాను ఉన్నది. మఱియు ప్రమేయాదిచైతన్య ములకంటె భిన్నతచేత తెలియఁబడునట్టి ప్రమాతృచైతన్యము వ్యావర్త్యముగాను విశేష్యముగాను ఉన్నది.

ఏవస్తువు స్వరూపమందు ప్రవేశము చేయకయే వ్యావర్తకముగా నుండునో, దానిని ఉపాధి యందురు. మఱియు ఆయుపాధిద్వారమున భిన్నతచేత ఏది చూపఁబడెనో, దానిని ఉపహితమందురు. ఎట్లనఁగా—

న్యాయమతమందు కర్ణశష్కుల్యవచ్ఛిన్నమయిన ఏయాకాశము గలదో, దానిని శ్రోత్రమందురు. ఈస్థానంబునందు కర్ణశష్కులి శ్రోత్రవృత్త్యాకాశముయొక్క స్వరూపమందు ప్రవేశము చేయకయే జలాకాశాదులకంటె భిన్నముచేసి, శ్రోత్రాకాశమును చూపుచున్నది; కనుక ఆకర్ణశష్కులి శ్రోత్రమునకు ఉపాధిగా నున్నది. మఱియు జలాకాశాదులకంటె భిన్నతచేత తెలియఁబడినట్టి శ్రోత్రవృత్త్యాకాశము ఉపహితముగా ఉన్నది.

"ఘటాకాశమున్నది" ఈస్థానమందును ఘటము ఆకాశమునకు ఉపాధిగానున్నది.

ఆప్రకారముగా "అంతఃకరణోపహిత చైతన్యము సాక్షిగా నున్నది" ఈస్థానంబునందు అంతఃకరణము సాక్షిస్వరూపమందు ప్రవేశము చేయకయే ప్రమేయాదిచైతన్యములకంటె భిన్నముచేసి, సాక్షిస్వరూపమును చూపుచున్నది; కనుక ఆయంతఃకరణము సాక్షికి ఉపాధిగా నున్నది. మఱియు ప్రమేయాదిచైతన్యములకంటె భిన్నతచేత తెలియఁబడునట్టి సాక్షిచైతన్యము ఉపహితముగా నున్నది.

ఈరీతిగా ఒక్కటేయంతఃకరణము సాక్షికి ఉపాధిగాను, ప్రమాతకు విశేషణముగాను ఉన్నది. కాబట్టి అంతఃకరణోపహితచైతన్యము సాక్షిగాను, అంతఃకరణ విశిష్టచైతన్యము ప్రమాతగాను ఉన్నది. [ఉపాధిగలదానిని ఉపహితమని, విశేషణము గలదానిని విశిష్టమని యందురు.] ఆయంతఃకరణవిశిష్టచైతన్యమైన ప్రమాతయే కర్త, భోక్త, సుఖి, దుఃఖి, సంసారియగు జీవుఁడుగా నున్నాఁడు. ఇది అవచ్ఛేదవాదముయొక్క మార్గమని ఎఱుఁగవలెను.

143. ఆభాసవాదముఱీతిగా జీవసాక్షులలక్షణములు.

ఆభాసవాదమందు సాభాసాంతఃకరణము జీవునికి విశేషణముగాను, సాభాసాంతఃకరణము సాక్షికుపాధిగాను ఉన్నది; కనుక సాభాసాంతఃకరణవిశిష్టచైతన్యము జీవుఁడుగాను, సాభాసాంతఃకరణోపహితచైతన్యము సాక్షిగాను ఉన్నది.

యద్యపి రెండుపక్షములందు విశేషణసహితచైతన్యమే జీవుఁడుగానున్నది; ఆ జీవుఁడే సంసారిగానున్నాఁడు; విశేష్యభాగమైన చైతన్యమునందు జననమరణాది సంసారముయొక్క సంభవము లేదు; తథాపి విశేషణమాత్రవృత్తి ఏ సంసారము గలదో, ఆ సంసారము విశిష్టచైతన్యమునందు ప్రతీతమగుచున్నది.

కొన్నిస్థలములందు విశేషణధర్మమునకు విశిష్టమందు, కొన్నిస్థలములందు విశేష్యధర్మమునకు విశిష్టమందు, కొన్నిస్థలములందు విశేషణవిశేష్యముల రెంటిధర్మములకును విశిష్టమందు వ్యవహారమగుచున్నది. ఉదాహరణములు—

(1) "దండముచే ఘటాకాశముయొక్క నాశమగును." ఈ స్థానంబునందు విశేషణమైన ఘటమునకు దండముచే

నాశమగును; విశేష్యమైన ఆకాశమునకు దండముచే నాశము ఘటిల్లదు; అయినను విశిష్టమయినఘటా కాశమునందు నాశవ్యవహారమగుచున్నది.

(2) "కుండలవంతుఁడైన పురుషుఁడు నిద్రించుచున్నాఁడు." ఈస్థానంబునందు కుండలము విశేషణము, పురుషుఁడువిశేష్యము; విశేషణమయిన కుండలమందు నిద్రించుట ఘటిల్లదు; విశేష్యుఁడైన పురుషునియందే నిద్రించుట ఘటిల్లును; అయినను కుండలవంతుఁడైన పురుషుఁడు నిద్రించుచున్నాఁడని విశిష్టమందు నిద్రా వ్యవహారమగుచున్నది.

(3) "శస్త్రియైన పురుషుఁడు యుద్ధమునకు పోయెను." ఈస్థానంబునందు విశేషణమయిన శస్త్రము, విశేష్యమైన పురుషుఁడు రెండును యుద్ధమునకు పోయినవి; కనుక రెంటియొక్క ధర్మములకు విశిష్టమందు వ్యవహారమగుచున్నది.

ఈస్థానమందు అవచ్ఛేదవాదమురీతిగా అంతఃకరణము విశేషణముగాను, ఆభాసవాదమురీతిగా సాభాసాంతఃకరణము విశేషణముగాను, రెండుపక్షములందును చైతన్యము విశేష్యముగాను ఉన్నది. దానియందు జన్మాదిసంసారము ఘటిల్లదు. మఱే మనఁగా—విశేషణమైన ఏయంతఃకరణము లేక సాభాసాంతఃకరణము గలదో, దానిధర్మమైన జన్మాదిసంసారమునకు విశిష్ట[1]

1 అవివేకిజనులచే భ్రాంతిబలమువలన అంతఃకరణరూపమయిన యే విశేషణము గలదో, తద్ధర్మమైన సంసారముయొక్క ప్రతీతికథనరూపవ్యవహారము విశిష్టచైతన్యమందు చేయఁబడుచున్నది.

చైతన్యమందు వ్యవహారమగుచున్నది. [ప్రతీతి, మఱియు కథనము కూడి వ్యవహారమనఁబడును.]

ఈరీతిగా ఆభాసవాదమునకును, అవచ్ఛేదవాదమునకును పరస్పరభేదముండినను రెండుమతములందును విశేషణధర్మమయిన సంసారముయొక్క వ్యవహారము విశిష్టమందే యగుచున్నది.

144. ఆభాసవాదముయొక్క శ్రేష్ఠత. 144—145

ఆభాసవాదమందు అంతఃకరణము ఆభాససహితము, అవచ్ఛేదవాదమందు అంతఃకరణము ఆభాసరహితము; ఈ రెండు పక్షములందు ఆభాసవాదము శ్రేష్ఠము. ఏలయన—బ్రహ్మసూత్రభాష్యాదిగ్రంథములందు భాష్యకారుఁడు ఆభాసవాదమునంగీకరించియున్నాఁడు.

మఱియు అవచ్ఛేదవాదమందు విద్యారణ్యస్వామి దోషమును చెప్పియున్నాఁడు; ఏమనఁగా—ఆభాసరహితాంతఃకరణవిశిష్టచైతన్యమును ప్రమాతయనినపుడు ఘటవిశిష్టచైతన్యమును ప్రమాతగావలయును. ఏలయన—ఎట్లు అంతఃకరణము భూతములయొక్క కార్యమో, అట్లు ఘటమును భూతముల కార్యము; మఱియు ఎట్లు అంతఃకరణము చైతన్యమునకు అవచ్ఛేదకమో, అట్లు ఘటమును చైతన్యమునకు అవచ్ఛేదకము; కాఁబట్టి అంతఃకరణవిశిష్టన్యాయమున ఘటవిశిష్టమును ప్రమాతగావలయును

అంతఃకరణమందు ఆభాసమును అంగీకరించుటవలన పైదోషము కలుగదు. ఏలాగుననఁగా—అంతఃకరణము భూతముల సత్త్వగుణకార్యమగుటవలన స్వచ్ఛము; శరీరఘటాదులు

భూతముల తమోగుణకార్యమగుటవలన స్వచ్ఛముగాదు; ఏది స్వచ్ఛపదార్థమో, అదియే ఆభాసమునకు యోగ్యము; మలిన పదార్థము యోగ్యముగాదు. ఎట్లు కాచము, మూఁకుడు రెండును పృథ్వికార్యములు, వానియందు కాచము స్వచ్ఛ మగుటవలన దానిలో ముఖాభాసము గలుగును మూఁకుడు మలినమగుటవలన ఆభాసము కలుగదు; అట్లు అంతఃకరణము స్వచ్ఛమగుటవలన దానియందు చైతన్యాభాసమగును; ఘటశరీ రాదులు మలినమగుటవలన వానిలో చైతన్యాభాసము గానేరదు.

145. అంతఃకరణమునందు ద్వితీయప్రకాశము గలుగుటవలన అదియొప్రమాత.

పూర్వోక్తరీతిగా అంతఃకరణమందు ద్వివిధప్రకాశము గలదు. మొదటిది వ్యాపకచైతన్యమయొక్క, రెండవది ఆభా సమయొక్క; శరీరఘటాదులందు వ్యాపకచైతన్యమయొక్క ప్రకాశము ఒకటే గలదు; రెండవది ఆభాసమయొక్క ప్రకా శము లేదు; కావున ద్వివిధప్రకాశసహితమయిన అంతఃకరణ విశిష్టచైతన్యమునే ప్రమాతయందురు; ఏకప్రకాశసహితమైన శరీరఘటాదివిశిష్టచైతన్యమును ప్రమాతయనరు.

ఎవరిమతమున అంతఃకరణమందు ఆభాసము లేదో, వారి మతమందు ఘటాదిన్యాయమున అంతఃకరణమందును ఆభాసుని యొక్క రెండవప్రకాశము లేదు; వ్యాపకచైతన్యమయొక్క ప్రకాశము ఒకటిమాత్రము గలదు; అదే వ్యాపకచైతన్య ప్రకాశము ఘటాదులందును గలదు; కాఁబట్టి అంతఃకరణవిశిష్ట

న్యాయమున ఘటవిశిష్టము, లేక శరీరవిశిష్టము, లేక భిత్తివిశిష్టము అయిన చైతన్యము గూడ ప్రమాత గావలయును.

ఆభాసవాదమందో, అంతఃకరణమునందు ఆభాసము యొక్క ద్వితీయ ప్రకాశము గలదు; అందువలన అవచ్ఛేదవాదముకన్న ఆభాసవాదము శ్రేష్ఠముగ [1] నున్నది.

146. చతుర్విధచైతన్యస్వరూపము, సాక్షిసాక్ష్యాకారము.

మొదటిది అంతఃకరణవిశిష్టచైతన్యమును, లేక సాభాసాంతఃకరణవిశిష్టచైతన్యమును ప్రమాతృచైతన్యమందురు. రెండవది ఘటాదిప్రమేయావచ్ఛిన్నచైతన్యమును ప్రమేయచైతన్యమందురు. మూడవది కేవల వృత్తివిశిష్టచైతన్యమును, లేక సాభాసవృత్తివిశిష్టచైతన్యమును ప్రమాణచైతన్యమందురు. నాలుగవది ఘటాదివిషయాకారవృత్తియందు ఆరూఢచైతన్యమును ప్రమాచైతన్యమందురు.

ప్రమాచైతన్యమునకు సాధనమైన ఇంద్రియమును ప్రమాణమందురు. యద్యపి చైతన్యము స్వరూపముచేనిత్యము; దానియందు ఇంద్రియజన్యత్వాభావమువలన ప్రమాచైతన్యమునకు సాధనము ఇంద్రియమనఁగూడదు; తథాపి నిరుపాధికచైత

---

1 ఆభాసవాదమందు ఆభాసముయొక్క కల్పన అధికముగ నున్నది; అవచ్ఛేదవాదమందు లేదు; కనుక ఆభాసవాదమందు గౌరవము, [విస్తారము] అవచ్ఛేదవాదమందు లాఘవము [సంకోచము] ఉన్నది; అట్లయినను మంద బుద్ధిగల జిజ్ఞాసుబుద్ధియందు ఆభాసవాదముయొక్క ఆరోపము భాగుగా నిలుచుచున్నది; ఈయభిప్రాయమువలన ఇచట ఆభాసవాదముయొక్క స్తుతి చేసినాఁడు. భాష్యకారాదులకును ఇదియే అభిప్రాయము.

న్యమందు ప్రమావ్యవహారము ఘటిల్లదు; మఱేమనఁగా— విషయాకారవృత్త్యుపహితచైతన్యమందు ఘటిల్లినది. కనుక చైతన్యమునందు ప్రమావ్యవహారప్రవృత్తికొఱకు విషయాకారవృత్తి ఉపాధిగా నున్నది; ఆయుపాధియైనవృత్తి ఇంద్రియజన్యమగుటవలన తదుపహితమైన ప్రమాచైతన్యము ఇంద్రియజన్యమని చెప్పఁబడును; ఆలాగు ఇంద్రియము ప్రమకు సాధనమని చెప్పఁబడినది.

అట్లయినను అంతఃకరణముయొక్క పరిణామము సమగ్రమును ప్రమ యనఁగూడదు; మఱేమనఁగా—శరీరమునుంచి ఘటాదివిషయమువరకు అంతఃకరణపరిణామము ప్రమాణమనఁబడును; అదే పరిణామము విషయముతోఁ గూడి తదాకారమైనపుడు ఎంతపరిణామము విషయాకారమగునో, అంతపరిణామమే ప్రమయనఁబడును. కాఁబట్టి ప్రమాప్రమాణములందు పరస్పరభేదము అల్పముగానే యున్నది; అధికము లేదు.

ఈరీతిగా బాహ్యపదార్థప్రత్యక్షజ్ఞాన ప్రసంగమందు అంతఃకరణము ఇంద్రియద్వారమున బయలువెడలి, ఘటాది విషయసమానాకారమును ధరించుచున్నది.

శరీరాంతస్థితుఁడైన వీయాత్మగలఁడో, తత్ప్రత్యక్షజ్ఞాన ప్రసంగమందు అంతఃకరణవృత్తి వెలుపలకుపోక, శరీరమునకు లోపలనే ఆత్మాకార మగుచున్నది. ఆయాత్మాకారవృత్తివలన ఆత్మాశ్రితమైన ఆవరణము దూరమై, ఆవృత్తియందు ఆత్మ స్వతఃప్రకాశరూపముగా ప్రకటమగుచున్నాఁడు. ఈకారణమువలన వృత్తికి విషయము ఆత్మయని చెప్పఁబడుచున్నది; అయినను

వృత్తియందు ఏ చిదాభాసమైన ఫలము గలదో, తద్విషయము ఆత్మ గాఁడు.

ఈరీతిగా సాక్షియైనఆత్మ స్వయంప్రకాశరూపముగా భాసమానుఁడగుచున్నాఁడు; అని సిద్ధమయినది.

147. ప్రశ్న—147—151 అహంబ్రహ్మాస్మి అనుజ్ఞానము ప్రత్యక్షమెట్లగును?

బ్రహ్మాపరోక్షజ్ఞానమువలన సకలావిద్యాజాలనాశమగునని, అది పరోక్షజ్ఞానముచేఁ గాదని పూర్వము చెప్పఁబడినది; దానియందు శంక కలుగుచున్నది. అదేమనఁగా—బ్రహ్మజ్ఞానము ప్రత్యక్షమగుట ఘటిల్లదు ఏలయన—ఇంద్రియజన్యజ్ఞానము ప్రత్యక్షము; బ్రహ్మజ్ఞానమో, ఇంద్రియజన్యముగాదు. ఏలాగుననఁగా—

148. బ్రహ్మము నేత్రమునకు అవిషయము, రామకృష్ణాదులశరీరములు బ్రహ్మముగావు?

నేత్రేంద్రియమువలన నీలపీతాదిరూపముయొక్కయు, రూపవంతమగు ఘటాదిపదార్థముయొక్కయు జ్ఞానమగుచున్నది; బ్రహ్మమో, అటువంటిది కాదు; కనుక బ్రహ్మవిషయకమగు నేత్రేంద్రియజన్యజ్ఞానము సంభవింపదు. రామకృష్ణాదులయొక్క మనుష్యాకారమూర్తులు రూపవంతములైనను ఆమూర్తులు మాయారచితములగుటవలన మిథ్యగా నున్నవి; ఆ మూర్తులు బ్రహ్మము గావు. పురాణమందు రామకృష్ణాదులకు ఏ బ్రహ్మ

రూపత చెప్పఁబడినదో, అది రామకృష్ణాదుల [1] శరీరరూప మూర్తులు బ్రహ్మరూపమను నభిప్రాయముచే చెప్పఁబడలేదు;

---

1 నామమయొక్క ఉచ్చారము పలుమారు కాఁగూడదను నభిప్రాయముచే సర్వనామమయొక్క ఉపయోగము వ్యాకరణశాస్త్రమునందు చెప్పఁబడినది. ఈస్థానంబునందు నిచారయోగ్యమైన ప్రశ్నములు ఇట్లున్నవి—

(1) నామమయొక్క ఉచ్చారము పలుమారు ఎందుకు కాఁగూడదు?

(2) వ్యాకరణాచార్యులు నాస్తికులా?

వానియందు ప్రథమప్రశ్నయొక్క సమాధానమేమనఁగా—బ్రహ్మ భిన్నపదార్థములును వానినామములును అన్నియు అవిద్యాకల్పితమై మిథ్యగా నున్నవి. ఆమిథ్యాపదార్థములయొక్క మిథ్యానామములు పలుమారు ఉచ్చరించుట అవిద్యాపృద్ధికి హేతువుమాత్రమగును; కాని దానియందు ఏదొక్క లాభము కనఁబడదు. ఈయభిప్రాయమున అవిద్యాకల్పితపదార్థముల నామోచ్చారమందలి అసహ్యదృష్టిచే సర్వనామమయొక్క ఉపయోగము వ్యాకరణశాస్త్రమందు చెప్పఁబడినది. కాని, వైతన్యేత్యాది బ్రహ్మబోధకనామములు రామకృష్ణనారాయణాది ఈశ్వరవాచకనామములు. వీనియొక్క ఉచ్చారము పలుమారు కాఁగూడదని వ్యాకరణాచార్యుల అభిప్రాయము కానేరదు. ఎందుకనఁగా—బ్రహ్మనామోచ్చారముచేతను, ఈశ్వరనామోచ్చారముచేతను సకలపాపములనాశనమై, అంతఃకరణశుద్ధియై దానివలన పురుషుఁడు అధికారియై, బ్రహ్మజ్ఞానము సంపాదించి, భవసముద్రము నుల్లంఘించుచున్నాఁడనుసంగతి వేదమందును, శాస్త్రమందును, పురాణమందును ప్రసిద్ధముగ నున్నది.

అన్ని నామములయొక్క ఉచ్చారము పలుమారు చేయఁగూడదను నభిప్రాయముచేతనే వ్యాకరణమునందు సర్వనామమయొక్క ఉపయోగము చెప్పఁబడినది; ఆ నామములు అవిద్యాకల్పితపదార్థములయొక్కగానీ, లేక

మతేమనఁగా—రామకృష్ణాదులశరీరముల కధిష్ఠానము బ్రహ్మ మను నభిప్రాయముచే చెప్పఁబడియున్నది.

విద్యాకల్పితపదార్థములయొక్కఁగానీ; అని ఈప్రకారముగ ఎవ్వఁడేని దురాగ్రహము చేసినపుడు "వ్యాకరణాచార్యులు నాస్తికులా?" అనునీ ద్వితీయ ప్రశ్నయొక్క విచారము చేయవలెను.

పాణినిమొదలగు కరుణాసాగరులై, సర్వజ్ఞులైన ఆచార్యులచే, వేదశాస్త్రముయొక్క అర్థము సెలఁగి, అజ్ఞానిజనులు భవసాగరము దాఁటవలెనని కరుణాబుద్ధిచే శబ్దశాస్త్రము నిర్మింపఁబడినది; వారేమి నాస్తికులా? వారేమి ఈశ్వరనామమాహాత్మ్యము సెఱుఁగనివారా? వారేమి జనులహితము కోరనివారా? ఈశ్వరనామములోఁగాభిప్రాయము ఏల కలిగియుండురు? అట్లుకాదు. అందుపలన వారియభిప్రాయము అట్లుకాదు. అనఁగా భగవన్నామోచ్చారముదక్క అవిద్యాకల్పితములైన సకలపదార్థములయొక్క నామోచ్చారము పలుమారు కాఁగూడదనియే వారియభిప్రాయము.

పదార్థముయొక్క బోధ నామముచే ఎట్లగునో, సర్వనామముచేతను అట్లే యగును; పదార్థబోధమునందు భేదములేదు; ఈవిధముగాఁ జూచినట్టి యిన నామసర్వనామోచ్చారములందు ఫలవిషయకమగు భేదము కనఁబడదు; ఇట్లుండఁగా అవిద్యాకల్పితపదార్థనామమనియుఁ, విద్యాకల్పితపదార్థనామమనియు నామములందు రెండుతరగతులుచేసి, ఒకతరగతికొఱకుమాత్రమే సర్వనామోపయోగము, రెండవతరగతికొఱకు లేదు; అనుట సరికాదు? ఇట్లు ఆక్షేపము ఎవ్వఁడేని చేసినపుడు దానికి సమాధానము—

ఒకనికి తనశత్రువుయొక్క పేరు ఉచ్చరించుటచే మనస్సులో మహాతాపమగుచున్నది. వాఁడు ఆశత్రువుయొక్క సంగతి ఎవ్వనికైన చెప్పినపుడు అతఁడు, ఇతఁడు, దుర్జనుఁడు ఇత్యాది సంజ్ఞారూపముచే, ఆసహ్యబుద్ధిచే వాని నామముయొక్క సందిగ్ధోచ్చారము చేయుచున్నాఁడు. అపుడు వానికి స్పష్ట

ఈవిషయమం దిట్టిశంక గలుగును—సర్వశరీరములకు అధిష్ఠానము బ్రహ్మమే; కనుక అధిష్ఠానాభిప్రాయముచే రామ

నామోచ్చారతాపమునన్న అల్పతాపమగుచున్నది. [నామసర్వనామఫలము లందు ఇంకను విలక్షణత సిద్ధమగుచున్నది.] ఈప్రకారముగ నామోచ్చారమునొక్క-ఫలము సర్వనామోచ్చారమునందు ఘటిల్లదు. కనుక అవిద్యాకల్పితములగు విద్యాకల్పితనులగు పదార్థములయొక్క- నామములందు రెండుతరగతులుచేసి, ఒకతరగతికొఱకు సర్వనామోపయోగముచూపి, రెండవతరగతికొఱకు లేదనుట ఉచితమే.

ఉక్తవిచారపూర్వకముగ జూచినట్టయిన ఆసహ్యమై, మిథ్యయైన ఆవిద్యాకల్పితపదార్థములయొక్క- నామోచ్చారము పలుమారు కాగూడదను నభిప్రాయముచేతనే కరుణాసాగరులై, సర్వజ్ఞులైన వ్యాకరణాచార్యులచే సర్వనామోపయోగము చెప్పఁబడియున్నది. కాని పవిత్రమై, ప్రియమైన భగవన్నామోచ్చారముయొక్క- సంక్షేపముకొఱకు సర్వనామోపయోగము చెప్పఁబడలేదని సిద్ధమగుచున్నది.

ఇచ్చట మూలగ్రంథముల బ్రహ్మజ్ఞానము ప్రత్యక్షము గానేరదను ప్రకరణమునందు అత్యంతపవిత్రప్రియములైన రామకృష్ణాదులపేళ్లు పెక్కుతడవలు వచ్చుచున్నవి. ఆయాస్థానంబునందు సర్వనామోపయోగము చేసినపుడు నారామకృష్ణనామములయొక్క- గోపము బహుధా యగుచున్నది; జనులయొక్క- అంతఃకరణశుద్ధికొఱకును, నామానసాహ్లాదముకొఱకును పలుమారు రామకృష్ణనామకీర్తనమునొక్క- అత్యంతావశ్యకత యున్నది. కావున నీప్రకరణమునందు ఎక్కడను సర్వనామోపయోగము చేయక, ఇంకను ఏవిధముగానైనను రామకృష్ణనామములయొక్క- సంక్షేపము చేయక నారామకృష్ణనామములు అట్లే ఉంచుచున్నాను. రామకృష్ణ! రామకృష్ణ! రామకృష్ణ! రామకృష్ణ! రామకృష్ణ! రామకృష్ణ! రామకృష్ణ! రామకృష్ణ! రామకృష్ణ!

కృష్ణాదులకు బ్రహ్మరూపత చెప్పినపక్షమందు సర్వశరీరములకును అధిష్ఠానము బ్రహ్మమగుటవలన మనుష్యపశూపహ్యాది సమస్త శరీరములు బ్రహ్మరూపమే; వీనితోసమానులే రామకృష్ణాదులగుదురు; కాఁబట్టి రామకృష్ణాదులకు అధిష్ఠానము బ్రహ్మమను నభిప్రాయమున బ్రహ్మరూపత యుక్తముగాదు; మఱేమనఁగా— రామకృష్ణాదులకు ఇతరజీవులకన్న విశేషరూపతాసిద్ధికొఱకే రామకృష్ణాదులశరీరములు బ్రహ్మమని యంగీకరించుట యోగ్యమను నభిప్రాయముచే రామకృష్ణాదులకు బ్రహ్మరూపత చెప్పఁబడియున్నది?

ఈమాటఘటిల్లదు. ఏలయన—శరీరబాధచేసి, రామకృష్ణాదులశరీరములను బ్రహ్మరూపమని యంగీకరించినయెడల సర్వశరీరములబాధచే సర్వశరీరములును బ్రహ్మరూపములే. మఱియు బాధచేయ కుండిననో, అన్యశరీరముల న్యాయమున హస్తపాదాద్యవయవ సహితములయి, రూపవత్సక్రియములయిన రామకృష్ణాదులశరీరములకు నిరవయవనీరూపనిష్క్రియమగు బ్రహ్మముతోడ అభేదము ఘటిల్లదు; కనుక రామకృష్ణాదులశరీరములు బ్రహ్మముగావు.

అయినను రామకృష్ణాదులశరీరములకు, ఇతరశరీరములకు ఇంతభేదముగలదు—జీవులశరీరములు పుణ్యపాపములకధీనములు భూతకార్యములు; మఱియు జీవులకు దేహాద్యనాత్మపదార్థములందు అవిద్యాబలమువలన అహమ్మమాభ్యాసము గలదు; ఆచార్యోపదేశమువలన దానికి నివృత్తియగును; రామకృష్ణాదుల శరీరములు పుణ్యపాపములరచితములు గావు; భూతకార్యములును గావు; మఱేమనఁగా—సృష్టియొక్క ఆదియందు ప్రాణుల

కర్మము భోగమునిచ్చుటకొఱకై సమ్ముఖమైనప్పుడు ఆప్తకాముఁడైన ఈశ్వరునియందు ప్రాణులకర్మానుసారము "నేను జగదుత్పత్తి చేయవలయును" ఇట్టి సంకల్పమగును; ఆ సంకల్పమువలన జగదుత్పత్తి యగుచున్నది; సృష్ట్యనంతరము "నేను జగత్పాలనము చేయవలయును" ఇట్టి సంకల్పమగును; ఆ సంకల్పమువలన జగత్పాలనమగుచున్నది; [కర్మానుసారముగా సుఖదుఃఖభోగమునిచ్చుట పాలనమందురు] ఆపాలనసంకల్పమందు ఉపాసక పురుషుల ఉపాసనాబలమువలన, మఱియు దుష్టజనుల దుష్కృత బలమువలన ఈశ్వరున కిట్టిసంకల్పమగుచున్నది—"రామకృష్ణాదినామసహితమూర్తులు సర్వులకు ప్రతీతము కావలయును" ఆ ఈశ్వరసంకల్పమువలన విశేషనామరూపరహితమైన ఈశ్వరునియందు రామకృష్ణాది నామములుగల శ్యామసుందర పీతాంబర ధారిరూపములగు విగ్రహములు ఉత్పత్తి యగును. ఆవిగ్రహములు జీవునిశరీరమువలె కర్మాధీనములు గావు.

యద్యపి రామకృష్ణాదులవిగ్రహములచే సాధ్వసాధుపురుషులకు క్రమముగా సుఖదుఃఖము లగుచున్నవి; వీది దేనిసుఖదుఃఖములకు హేతువో, అది దానిపుణ్యపాపములచేత రచితము; అందువలన పుణ్యపాపాధీనమందురు. ఈరీతిగా అవతారశరీరములు సాధుపురుషులకు సుఖహేతు వగుటవలన వీరిపుణ్యసముదాయముచేత, అసురాదులగు అసాధుపురుషులకు దుఃఖహేతువగుటవలన వీరి పాపసముదాయముచేత రచితమని చెప్పవలెను; కాఁబట్టి అవతారశరీరములు పుణ్యపాపముల కధీనములు గావనుట సంభవింపదు; తథాపి జీవునిచేత పూర్వశరీరమందు కృతమైన పుణ్యపాపకర్మములయొక్క ఫలము ఉత్తరజన్మము

నందు వానికి సుఖదుఃఖరూపముచేత ప్రాప్తమగును; అచ్చట శరీరాభిమానియైన జీవునియొక్క యుత్తరశరీరము పూర్వశరీర కృత పుణ్యపాపాధీనమని చెప్పుదురు; అట్లు రామకృష్ణాదుల శరీరములు సాధ్వసాధుపురుషుల పుణ్యపాపములకు అధీనము లయినను, వారికి సుఖదుఃఖహేతువులైనను రామకృష్ణాదుల యొక్క స్వపుణ్యపాపములచేత రచితమైనవి గావు. మఱియు రామకృష్ణాదులకు తమశరీరములచేత సుఖదుఃఖోపభోగమును కలుగదు; కనుక రామకృష్ణాదులశరీరములు తమపుణ్యపాప ముల కధీనము గావనుట సంభవించినది.

మఱియును రామకృష్ణాదిశరీరములు పంచీకృతభూతపరి ణామమును గావు మఱెమనఁగా—చైతన్యాశ్రితమాయ యొక్క సాత్త్వికోత్పరిణామములుగ నున్నవి. అవి పంచీకృతభూత పరిణామ మనినయెడల కృష్ణశరీరమందు రజ్జుబంధనాద్యశక్యత శాస్త్రమందుచెప్పుట అసంగతమగును.

యద్యపి పంచభూతరచితమైన సిద్ధయోగిశరీరమందును బంధనాదికము గానేరదు. తథాపి యోగిశరీరమందు ప్రథమ బంధనాదికముయొక్క సంభవము గలదు; తరువాత యోగా భ్యాసరూపపురుషార్థమువలన బంధనాదియోగ్యతయొక్క నాశ మగుచున్నది; రామకృష్ణాదులశరీరములందు యోగిన్యాయమున ఏదోకపురుషార్థమువలన బంధనాదులయొక్క అభావము సంభ వింపదు; మఱెమనఁగా—రామకృష్ణాదులశరీరములు సహజము గానే బంధనాదులకు యోగ్యములు గావు; అందువలన భూత పరిణామములుగావు.

మాండూక్యభాష్యటీకయందు ఆనందగిరిచేత రామకృష్ణా

దులశరీరములు భూతములపరిణామమని చెప్పఁబడినది; అది స్థూలదృష్టినలన ఇతరశరీరములతో సమానముగా ప్రతీతమగు నను నభిప్రాయముచే చెప్పఁబడియున్నది. పూజ్యచరణశంకరాచార్యునిచే గీతాభాష్యమునందు ఇట్లు చెప్పఁబడినది—"జీవుల ననుగ్రహించుటకొఱకు శరీరధారిన్యాయమున మాయాబలము వలన పరమాత్మ కృష్ణరూపుఁడుగా ప్రతీతుఁడయ్యెను; వాఁడు జన్మాదిరహితుఁడుగా నున్నాఁడు; వానియొక్క జన్మము వసుదేవునిద్వారమున దేవకీజఠరమందు మాయచేతనే ప్రతీతమైనది." ఈరీతిగా భాష్యకారునిచేత కృష్ణశరీరము మాయాకార్యమని చెప్పఁబడినది

జీవునకు దేహాదికమునందు ఆత్మభ్రాంతి కలదు; అది రామకృష్ణాదులకు లేదు. ఏలయన—జీవునియొక్క ఉపాధి అవిద్య, మలినసత్త్వగుణముగలదిగాను, రామకృష్ణాదులయొక్క ఉపాధి మాయ, శుద్ధసత్త్వగుణము గలదిగాను ఉన్నది; అందు వలన జీవునకు అవిద్యాకృతభ్రాంతి గలదు; రామకృష్ణాదులకు మాయాకృతసర్వజ్ఞత గలదు.

జీవునకు అజ్ఞానకృతావరణనాశముకొఱకును, భ్రాంతి నాశముకొఱకును ఆచార్యద్వారమున మహావాక్యోపదేశ జన్యజ్ఞానాపేక్ష కలుగును; అట్లు రామకృష్ణాదులకు ఆవరణము లేదు, భ్రాంతియు లేదు; కనుక ఉపదేశజన్యజ్ఞానాపేక్షయు లేదు.

జీవునకు అంతఃకరణవృత్తిరూపజ్ఞానన్యాయమున ఈశ్వరునకు మాయావృత్తిరూపమైన ఆత్మజ్ఞానము ఉపదేశములేకయు గలదు; అయినను అజ్ఞానమువలన ఈశ్వరునకు ఆవరణభంగము చేయుట, లేక ఆత్మప్రకాశముచేయుట ఏ ప్రయోజనము సిద్ధిం

పదు. జీవునకు ఘటాదిజ్ఞానప్రసంగమునందు అంతఃకరణవృత్తి ద్వారమున ఘటాదివిషయముయొక్క ఆవరణభంగమును, తత్ప్రకాశమును అగును; మఱియు ఆత్మజ్ఞానప్రసంగమందు అహంబ్రహ్మాస్మి అను అంతఃకరణవృత్తివలన ఆత్మయొక్క ఆవరణ భంగమగును; ఆత్మ స్వయంప్రకాశుఁడగుటవలన వృత్తిచే తత్ప్రకాశముమాత్రము ఘటిల్లదు; ఈప్రకారముగా జీవునకు ఒకఆత్మప్రకాశమును వదలి, తక్కిన సకలప్రయోజనసిద్ధి వృత్తి జ్ఞానమువలన నగుచున్నది. ఈశ్వరునిఆత్మ నిరావరణస్వయం ప్రకాశుఁడగుటవలన మాయావృత్తిరూపమయిన "అహం బ్రహ్మాస్మి" అను ఈశ్వరజ్ఞానమునకు ఆవరణభంగాది ఏప్రయో జనము ఘటిల్లదు ఎట్లు జీవన్ముక్తవిద్వాంసునకు నిరావరణుఁడైన ఆత్మను విషయముచేయునట్టి అహంబ్రహ్మాస్మిరూపమైన అంతఃకరణవృత్తి, ఆవరణభంగాది ప్రయోజనరహితముగా నున్నదో అట్లు ఈశ్వరునకును ఆవరణభంగాది ప్రయోజనరహితమగు మాయావృత్తిరూపమయిన అహంబ్రహ్మాస్మి అనుజ్ఞానము ఉప దేశాదికము లేకయుఁ గలదు.

ఈరీతిగా రామకృష్ణాదులకు జీవులకన్న విలక్షణత, మఱియు ఈశ్వరత గలదు. అట్లయినను రామకృష్ణాదులశరీర ములు మాయారచితములుగా నున్నవి; అవి బ్రహ్మముగావు. నేత్రేంద్రియము రూపమును, తదాశ్రయమగుపదార్థమును విషయము చేయును; [1] ఆప్రకారముగ మాయారచితములైన

---

1 నేత్రవృత్తి తనగోలకమును విడిచి, బాహిరముపోయి, రూపవత్పదార్థజ్ఞానము చేయును; శ్రోత్రవృత్తియును తనగోలకమును విడిచి, బాహిరముపోయి, శబ్దజ్ఞానముచేయును; త్వక్కు, రసన, ఘ్రాణము ఇవి

హస్తపాదాద్యవయవసహితములగు, రూపసహితములగు అవతారశరీరములను విషయము చేసినను, నిరాకారరూపరహితమగు బ్రహ్మమును నేత్రేంద్రియము విషయము చేయదు?

మూఁడు తమగోలకములను విడిచి. బాహిరము పోవు; మఱేమనఁగా—శరీరక్రియ చేతఁగాని, విషయక్రియ చేతఁగాని గోలకపర్యంతము ప్రాప్తమయిన స్పర్శము, రసము, గంధము వానిలో ఏ విషయము గలదో, దానిజ్ఞానమును ఆయాయింద్రియము చేయుచున్నది. ఆయావిషయజ్ఞానప్రసంగమందు అంతఃకరణవృత్తి ఆయాయింద్రియముపరకుపచ్చి, ఆయాయింద్రియద్వారమున ఆయావిషయమునొక్క ఆవరణభంగము చేయుచున్నది; మఱియు చిదాభాసుఁడు ఆయావిషయమునొక్క ప్రకాశము చేయుచున్నాఁడు.

ఈరీతిగా నేత్రశ్రోత్రములవృత్తి బాహిరము పోవుచున్నది; మఱియు త్వగాదులవృత్తి బాహిరముపోదు; వీనిలో ఇంత పరస్పరవిలక్షణత గలదు.

ఘ్రాణేంద్రియమునొక్క విషయమైన ఏగంధముగలదో, దాని ఆశ్రయమైన ఏపుష్పాదిపదార్థము గలదో, అది నాసికకంటె దూరమైనను గంధజ్ఞానము ఘటిల్లినది; ఆప్రసంగమందు పుష్పాదికమునొక్క సూక్ష్మపరమాణువులు ఘ్రాణేంద్రియపర్యంతము ప్రాప్తమగునని తెలియవలెను.

విద్యమానకాలమునఁ గొన్నిమతములలో, ఘ్రాణమాదిగాఁగల మూఁడు ఇంద్రియములపలెనే నేత్రేంద్రియవృత్తియు, శ్రోత్రేంద్రియవృత్తియు బాహిరముపోవు; తమతమస్థానంబులందే యుండఁగా నేత్రేంద్రియశ్రోత్రేంద్రియముల చేత విషయజ్ఞానమగుచున్నది.

రూపవత్పదార్థమునన్న వ్యత్యస్తమగు దాని ప్రతిబింబము నేత్రేంద్రియమునొక్క బహిఃప్రదేశమునందగుచున్నది; మరల దానియొక్క సమానప్రతిబింబము అంతఃప్రదేశమునందగుచున్నది; ఈపరంపరగా రూపవత్పదార్థమునొక్క జ్ఞానము అంతఃకరణమునకు అగుచున్నది.

149. బ్రహ్మమునకు త్వగాదీంద్రియముల యొక్క అవిషయత?

అట్లు త్వగింద్రియము స్పర్శమును, స్పర్శాశ్రయమును విషయము చేయును; బ్రహ్మమో, స్పర్శముగాదు; స్పర్శాశ్రయ

శబ్దము పుట్టఁగానే తచ్ఛబ్దదేశస్థితవాయువునకు ఆశబ్దముయొక్క ఆఘాతమయి ఆవాయువుయొక్క ప్రతిసారణమగుచున్నది; తద్వాయుసన్నిహితవాయువునకు పూర్వవాయువుయొక్క ఆఘాతమగుచున్నది; ఈవిధముగ వాయువుయొక్క ప్రతిసారణము చేసిచేసి, శబ్దము శ్రోత్రేంద్రియమువరకు పొందుచున్నది. లేక శబ్దము పుట్టినవెంటనే దానియొక్క ప్రతిధ్వని సన్నిహితవాయువునందు అగుచున్నది; ఈవిధముగ ప్రతిధ్వనిపరంపరచేత శబ్దము శ్రోత్రేంద్రియమువరకు పొందుచున్నది.

ఈమార్గమునందు దోషముండనీ, లేకపోనీ దీనియందు దూషణభూషణము వ్రాయుట, ఆవశ్యకతలేమివలన నిచ్చట వ్రాయలేదు; "బ్రహ్మజ్ఞానము ఇంద్రియజన్యముగాదు" అనునీ అర్థముమీఁద వేదాంతముయొక్క ఆంతరంగతాత్పర్యము, మఱియు "ఎపుడు ఏవిషయముయొక్క జ్ఞానమగుచున్నదో, అపుడు అంతఃకరణవృత్తిచేత ఆవిషయముయొక్క ఆవరణభంగమై చిదాభాసునిచేత ఆవిషయముయొక్క ప్రకాశమగుచున్నది." అనునీ ఆర్థముమీఁద బహిరంగతాత్పర్యము; ఉక్తమైనరెండుఆర్థములమీఁదదక్క ఇంద్రియజ్ఞానవ్యవస్థయందు వేదాంతముయొక్క తాత్పర్యము ఇంకొక్కఆర్థమీఁదలేదు. ఉక్తతాత్పర్యమునకు సాధకమయినట్టి ఇంద్రియజ్ఞానవ్యవస్థ వేదాంతమునందు చెప్పఁబడియున్నది. ఉక్తతాత్పర్యసాధకతదప్ప ఇంద్రియజ్ఞానవ్యవస్థయొక్క ప్రయోజనమేమియులేదు; అట్లయినను వేదాంతమందు ఏ ఇంద్రియజ్ఞానపద్ధతి చెప్పఁబడినదో, ఆది సర్వథా నిర్దోషముగనున్నది.

అన్యమతానుసారి ఒకానొకఁడు అనుచున్నాఁడు—వేదాంతమునందు

మును గాదు; ఈఁబట్టి బ్రహ్మము త్వగింద్రియమునకు విషయముగాదు?

చెప్పఁబడిన ఇంద్రియజ్ఞానవ్యవస్థ మిథ్యగా నున్నది. వానిని ఆడుగవలెను— ఆయ్యా! ఇంద్రియములు సత్యమై వానిజ్ఞానవ్యవస్థమాత్రము మిథ్యయా? లేక ఇంద్రియములును మిథ్య, జ్ఞానవ్యవస్థయును మిథ్యయా?

వాఁడు ఇంద్రియములును మిథ్య, జ్ఞానవ్యవస్థయును మిథ్య; అనినపక్షమందు ఈమాట నేనును అంగీకరించుచున్నాను; ఎందుకనఁగా— బ్రహ్మభిన్నములగు సకలపదార్థములును మిథ్య; ఇదే వేదాంతముయొక్క అభిప్రాయము.

ఇట్లుగాక ఇంద్రియములు సత్యము; ఇంద్రియజ్ఞానవ్యవస్థమాత్రము మిథ్య; అనినపుడు ఆమాట ఘటిల్లదు. ఎందుకనఁగా—ఒక బ్రహ్మజ్ఞానముదక్క ఇంకనే జ్ఞానము చేతను ఏది బాధితము గాదో, అది వ్యావహారికసత్యమందురు; శరీరేంద్రియాదిజగత్తు బ్రహ్మజ్ఞానముదక్క ఏజ్ఞానము చేతను బాధితముగాదు; అందువలన దానిని వ్యావహారికసత్యమందురు ; అట్లు వేదాంతవిచారమును బ్రహ్మజ్ఞానముదక్క ఇంకొక్కజ్ఞానము చేత బాధితముగాదు ; అందువలన దానినిగూడ వ్యావహారికసత్యమందురు ; ఇట్లుండఁగా నింద్రియాదిజగత్తు మాత్రము సత్యము, వేదాంతవిచారము మిథ్య; అనుట విచారశీలపురుషునకు హాస్యజనకముగ నున్నది.

ఇపుడు అట్లు కాదు; ఒక బ్రహ్మజ్ఞానము చేత మాత్రము బాధితమైన దానికి వ్యావహారికసత్యమనవలయును; వేదాంతవిచారమో, అన్యవిచారము చేతఁగూడ బాధితమగుచున్నది; అందువలన అది సత్యముకాదు; మిథ్యయే. ఇట్లనినపక్షమందు ఆమాట ఘటిల్లదు. ఎందుకనఁగా— వేదాంతవిచారము శ్రుతిబలమును, యుక్తిబలమును, సర్వజ్ఞజనులయొక్క అనుభవబలమును అబాధితముగ నున్నది. [బ్రహ్మము నిరపేక్షబాధితము, వేదాంతవిచారము సాపేక్షబాధితము.]

అట్లు రసనమువలన రసముయొక్క, ఘ్రాణమువలన గంధముయొక్క, శ్రోత్రమువలన శబ్దముయొక్క జ్ఞానమగును; బ్రహ్మమో, రసగంధశబ్దములకన్న విలక్షణముగ నున్నది; అందువలన బ్రహ్మము రసనాదులకు విషయము గాదు?

150. బ్రహ్మమునకు కర్మేంద్రియములయొక్క అవిషయత?

కర్మేంద్రియములు జ్ఞానమునకు సాధనములుగావు; అవి వచనాదిక్రియకే సాధనములుగ నున్నవి; కనుక వానిచేత ఘటపటజ్ఞానముగూడఁ గానేరదు; వానికి బ్రహ్మజ్ఞాన మెట్లగును? [కా నేరదని అభిప్రాయము.]

151. బ్రహ్మజ్ఞానము ప్రత్యక్షముగాదను ఆక్షేపమునకు సమాప్తి?

ఉక్తప్రకారముగా ఏ ఇంద్రియమువలనను బ్రహ్మజ్ఞానము ఘటిల్లదు; మఱియు ఇంద్రియజన్యజ్ఞానమునే ప్రత్యక్ష మనఁగా అపరోక్షమందురు; కాఁబట్టి బ్రహ్మవిషయమునందు అపరోక్షజ్ఞానము ఘటిల్లదు బ్రహ్మజ్ఞానమో, శబ్దముచే ఘటిల్లినది; ఏజ్ఞానము శబ్దముచేసగునో, అది పరోక్షమనవలయును. కనుక శబ్దజన్యమైనట్టి బ్రహ్మజ్ఞానమును పరోక్షమే?

152. 147—151 గతప్రశ్నకుత్తరము 152 153 పరోక్షాపరోక్షజ్ఞానముల విభాగము.

పూర్వపక్షి చెప్పెను—"ఇంద్రియసంబంధములేక ప్రత్యక్ష జ్ఞానము గానేరదు." ఈనియమము లేదు. చూడుము—సుఖదుఃఖములయొక్క జ్ఞానము ఇంద్రియజన్యము కాకపోయినను,

ప్రత్యక్షమగును; కనుక ఇంద్రియజన్యత ప్రత్యక్షజ్ఞానమునకు హేతువగుట నియమములేదు; [1] మఱేమనఁగా—విషయమునకును, వృత్తికిని సంబంధమువలన విషయాకారవృత్తి ఎచ్చట నగునో, అచ్చట ప్రత్యక్షజ్ఞానమందురు.

---

1 విషయచైతన్యమునకు వృత్తిచైతన్యముతో ఆభేదమగుటయే ప్రత్యక్షజ్ఞానమునొక్క లక్షణము. ఆ ఆభేదము కొంతస్థలమందు ఇంద్రియ ద్వారమున, కొంతస్థలమందు శబ్దద్వారమున, కొంతస్థలమందు ఇంద్రియాది వ్యాన్యనిమిత్తములేకయు శరీరాంతరమందు ఉత్పన్నమైన కేవలవృత్తివలన నగుచున్నది; అచ్చటచ్చట ప్రత్యక్షజ్ఞానమని తెలియవలెను.

చైతన్యమునకు స్వరూపముచేత ఎచ్చటను భేదములేదు; మఱే మనఁగా—విషయరూపమైన, వృత్తిరూపమైన యుపాధులచేత చేయఁబడిన భేదముగలదు. ఆయుపాధులు ఎప్పుడు భిన్నభిన్నదేశమందు ఉన్నవో, అప్పుడు ఆయుపాధివంతములగు చైతన్యములయొక్క భేదము చెప్పవలెను; ఎప్పుడు వృత్తి విషయాకారమగునో, అప్పుడు రెండు ఉపాధులు ఏకదేశమందుండును; అందువలన ఆయుపాధివంతములైన విషయ చైతన్యమునకును, వృత్తిచైతన్యమునకును ఆభేదము చెప్పఁబడినది; ఆయభేదమే ప్రత్యక్షజ్ఞానమందురు. దానినే అపరోక్షజ్ఞానమును, సాక్షాత్కారమును అందురు.

ఈ ప్రత్యక్షజ్ఞానలక్షణము ఇంద్రియజన్యమైన ఘాట్యాదుల ప్రత్యక్షజ్ఞానమందు, మఱియు మహావాక్యజన్యమైన బ్రహ్మమొక్క ప్రత్యక్షజ్ఞానమందు మఱియు వ్యాన్యనిమిత్తములేక అంతర్దేశమునందుత్పన్నములయిన సుఖదుఃఖముల ప్రత్యక్షజ్ఞానమందు, మఱియు మాయావృత్తిరూపమైన ఈశ్వరజ్ఞానమందు, మఱియు అవిద్యావృత్తిరూపమైన రజ్జుసర్పాది భ్రాంతిజ్ఞానమందు అనుగతముగా నున్నది.

ఆవిషయముతోడ వృత్తికి సంబంధము కొన్ని స్థలములందు ఇంద్రియద్వారమున; కొన్ని స్థలములందు శబ్దద్వారమున అగుచున్నది. ఉదాహరణము—ఎప్పుడు "దశేముఁడు నీవున్నావు" అను నీ శబ్దముచే అంతఃకరణవృత్తికి దశేముఁడైనతనకు సంబంధమగుటవలన వృత్తి దశేమాకారమగునో, అపుడు శబ్దజన్యమైన దశేమునిజ్ఞానమును ప్రత్యక్షమందురు.

అట్లు ఎప్పుడు ప్రమాతయందు సుఖదుఃఖాదు లగునో, మఱియు వీనితో వృత్తికి సంబంధమై వృత్తి సుఖదుఃఖాకారమగునో, అప్పుడు ఆ సుఖదుఃఖాదులజ్ఞానమును ప్రత్యక్షమందురు.

ఇదిగాక పూర్వోత్పన్నసుఖదుఃఖము నష్టమైన వెనుక ఎప్పుడు పురుషునకు స్మరణమగునో, అప్పుడు వృత్తి సుఖదుఃఖాకారమగును; అయినను వృత్తికి పూర్వోత్పన్నసుఖదుఃఖముతో సంబంధము లేదు; అందువలన ఆ జ్ఞానము స్మృతిరూపముగానున్నది; దానిని ప్రత్యక్ష మనరు. మఱేమనఁగా—పరోక్షమందురు.

యద్యపి అంతఃకరణధర్మమైన సుఖదుఃఖములు అంతఃకరణవృత్తికి విషయముగావు; ప్రమాతకును విషయముగావు; కనుక అవి సాక్షిభాస్యములుగా నున్నవి; తథాపి సుఖదుఃఖాకారాంతఃకరణవృత్తివలన సాక్షి సుఖదుఃఖములయొక్క ప్రకాశము చేయును; వృత్తిలేక ప్రకాశము చేయఁడు.

ఏది సాక్షిభాస్యపదార్థముగలదో, దానిని సాక్షి వృత్త్యపేక్షవలననె ప్రకాశింపఁజేయును. ఎట్లనఁగా—శుక్తిరజతము సాక్షిభాస్యము; అచ్చట అవిద్యావృత్త్యపేక్షవలన సాక్షి రజత

మును ప్రకాశింపఁజేయును; అచ్చట అవిద్యావృత్తి సాక్షికి సహాయముగా నున్నది. సుఖదుఃఖములు సాక్షిభాస్యములు; అచ్చట అంతఃకరణవృత్త్యవేక్షచే సాక్షి సుఖదుఃఖములను ప్రకాశింపఁజేయును; అచ్చట అంతఃకరణవృత్తి సాక్షికి సహాయముగా నున్నది. ఈరీతిగా సాక్షిభాస్యజ్ఞానమందు ఆయావృత్తినను సరించి, సాక్షి పదార్థములను ప్రకాశింపఁజేయుచున్నాఁడు.

ఆ వృత్తి ఎచ్చట ఇంద్రియాదిబాహ్యసాధనమువలన నగునో, అచ్చట తద్విషయమును సాక్షిభాస్య మనఁగూడదు; [అది ప్రమాతృవిషయము] సుఖదుఃఖములను విషయముఁజేయు వృత్తియందు బాహ్యేంద్రియాదులు హేతువులు గావు. మఱే మనఁగా—ఎప్పుడు సుఖదుఃఖాదులు ఉత్పన్న ములగునో, అపుడు అన్యసాధనాపేక్ష లేక అంతఃకరణవృత్తి సుఖదుఃఖాకారమగును; ఆవృత్తియందారూఢుఁడైనసాక్షి సుఖదుఃఖములను ప్రకాశింపఁజేయును; కనుక సుఖదుఃఖములు సాక్షిభాస్యము లందురు.

సాక్షిభాస్యజ్ఞానము పరోక్షాపరోక్షముల రెండువిధముల నగును; ఎచ్చట విషయమునకు "ఆ, అది, వాఁడు" అను సర్వనామప్రయోగ మగునో, అచ్చట జ్ఞానము పరోక్షమగును; మఱియు ఎచ్చట విషయమునకు "ఈ, ఇది, నేను, నీవు" అను సర్వనామప్రయోగమగునో, అచ్చట జ్ఞానము అపరోక్షమగును. సుఖదుఃఖములు సన్నిహితముగా నుండుటవలన "ఈ" అను ప్రయోగమగును; కనుక సుఖదుఃఖములజ్ఞానము అపరోక్షము.

153 బ్రహ్మజ్ఞానము ప్రత్యక్షమగును.

బాహ్యమైన ఘటాదికముతో అంతఃకరణవృత్తికి సంబంధము నేత్రాదీంద్రియద్వారమున నగును; కనుక ఘటాదికము

ప్రత్యక్షము; సుఖదుఃఖాదులజ్ఞానప్రసంగమందు వృత్తి వెలుపలికి పోవకయే అంతఃకరణములోపల సుఖదుఃఖాదులతో సంబంధము పొందును; కనుక సుఖదుఃఖాదులజ్ఞానముగూడ ప్రత్యక్షము; నీవు దశమఁడని శబ్దప్రేరితమైన దశమునిజ్ఞానమును ప్రత్యక్షము. ఆప్రకారముగా బ్రహ్మాకారమగునట్టి [1] అంతఃకరణవృత్తి వెలుపలికిపోవక శరీరాంతరమందే బ్రహ్మముతో సంబంధము పొందును; ఆబ్రహ్మజ్ఞానమును సుఖదుఃఖజ్ఞానమువలె ప్రత్యక్షముగానే యగును.

అయినను సుఖదుఃఖాకారవృత్తియందు బాహ్యసాధనాపేక్ష లేమివలన ఆ జ్ఞానము సాక్షిభాస్యమందురు; అట్లు బ్రహ్మజ్ఞానము సాక్షిభాస్యముగాదు; [2] ఏలయనఁగా బ్రహ్మాకార

---

1 చఱువుమీఁద అంగుళి ఉంచినపుడు ఆ స్వల్పావరణముచే ఆచ్ఛాదితమై బ్రహ్మాండవర్తియగు సూర్యప్రకాశమగుపడదు; ఆ యంగులియొక్క తిరస్కారమైనపుడు అనాయాసముగ సూర్యప్రకాశమగుపడును. అట్లు సాక్షియైన ఆత్మయొక్క ఉపాధియగు సంతఃకరణము ఆత్మను ఆచ్ఛాదించుటవలన ఆ యల్పావరణముచే సర్వత్ర పరిపూర్ణబ్రహ్మము కనఁబడదు; ఆయావరణము యొక్క భంగమైనపుడు అనాయాసముగ బ్రహ్మము కనఁబడుచున్నది. మఱియు, నపుడే గృహగతాకాశముయొక్క అసంగతాదిజ్ఞానముచే మహాకాశముయొక్క అసంగతాదిజ్ఞానన్యాయమున సర్వత్ర పరిపూర్ణబ్రహ్మమనఱు అంతఃకరణస్థితమైన యాత్మతో ఆభేదము తెలియఁబడుచున్నది.

2 ఎట్లు బ్రహ్మము సాక్షిభాస్యము గాదో, అట్లు బ్రహ్మము ప్రమాత యొక్క విషయమునుగాదు. [బ్రహ్మమో, అన్యదీపాపేక్షారహితమై కేవలనేత్రమయొక్క విషయమైన దీపమువలె "అహంబ్రహ్మాస్మి" ఈయాకారముగల కేవలాంతఃకరణవృత్తికే విషయముగా నున్నది. అట్లయినను

వృత్తియందు గురుముఖద్వారమున వేదవచనముయొక్క శ్రోత్ర సంబంధరూపమగు బాహ్యసాధనము కావలసియున్నది.

ఈరీతిగా ఎచ్చట విషయముతో వృత్తికి సంబంధమగునో, అచ్చట ప్రత్యక్షజ్ఞానము చెప్పఁబడినది; "అహం బ్రహ్మాస్మి" అను వృత్తికి విషయమైన బ్రహ్మముతో సంబంధము గలదు. కాఁబట్టి బ్రహ్మజ్ఞానము ప్రత్యక్షమే.

ఎచ్చట ధూమముఁజూచి, అగ్నిజ్ఞానమగునో, అచ్చట ధూమజ్ఞానము ప్రత్యక్షముగాని, అగ్నిజ్ఞానము ప్రత్యక్షముగాదు. ఏలయన—నేత్రద్వారమున అంతఃకరణవృత్తికి ధూమముతో సంబంధము గలదు; కనుక ధూమజ్ఞానము ప్రత్యక్షము. అగ్నిజ్ఞానప్రసంగమందో, అనుమానమువలన అంతఃకరణవృత్తి అగ్నియొక్క ఆకారమును ధరించెను; కాని, అగ్నికిని, వృత్తికిని సంబంధము లేదు. కనుక అగ్నిజ్ఞానము ప్రత్యక్షముగాదు.

తదృష్టిస్థితుఁడైన చిదాభాసునికి విషయముగాదు. కనుక బ్రహ్మము ప్రమాతృభాస్యముగాదు.] మఱేమనఁగా—తనప్రకాశమందు అన్యప్రకాశముయొక్క ఆపేక్ష లేనిదై సర్వమునకు ప్రకాశకమై స్వయంప్రకాశముగానున్నది.

అవృత్తియును, వస్త్రమలమును సఖ్యాకారమువలె బ్రహ్మముయొక్క ఆవరణమును బోఁగొట్టుచున్నది; అదియే వృత్తివిషయమని చెప్పినమాటకు అర్థము; వేఱుప్రకారముగా బ్రహ్మమును విషయముచేయుంట వృత్తికి ఘటిల్లదు. మఱియు "అహం బ్రహ్మాస్మి" అనునట్టి వృత్తిరూపమైన తత్త్వజ్ఞానమును బాహ్యసాధనాపేక్ష లేకయే సాక్షి ప్రకాశింపఁజేయుచున్నాఁడు; అందువలన ఆ తత్త్వజ్ఞానము సాక్షిభాస్యముగా నున్నది.

ఈ ప్రకారముగా ఎచ్చట వృత్తికి విషయముతో సంబంధ మగునో, అచ్చట ప్రత్యక్షజ్ఞానము, మఱియు ఎచ్చట వృత్తికి విషయముతో సంబంధములేదో, విషయము బాహ్యమై దూర మగునో, లేక భూతమగునో, లేక భవిష్యత్తగునో, అందువలన అనుమానాదిప్రమాణమువలన, లేక అస్తితాదిబోధకశబ్దము వలన విషయాకారవృత్తి అంతరమందగునో, అచ్చట ఆజ్ఞానము పరోక్షమగును.

ఈరీతిగా అన్నియు జ్ఞానసంప్రదాయములఁ జూచినట్ట యిన ఇంద్రియజన్యజ్ఞానమే ప్రత్యక్షమగునను నియమములేదు; ఎట్లు సుఖదుఃఖములజ్ఞానము ఇంద్రియజన్యముగాకున్నను, ప్రత్యక్షమగునో, ఎట్లు దశమపురుషునిజ్ఞానము శబ్దజన్యముగా నున్నను, ప్రత్యక్షమగునో, అట్లు గురుముఖద్వారమున శ్రవ ణముచేసిన ఏ మహావాక్యరూపవేదశబ్దము గలదో, దానివలన ఉత్పన్నమయిన బ్రహ్మజ్ఞానము ప్రత్యక్షమనుట సిద్ధించినది.

[ఉత్తమాధికారికి గ్రంథకర్తయొక్కప్రార్థన.]

దానశూరుఁడైన కర్ణమహారాజు, వాఁడు నిజముగా కుంతి పుత్రుఁడైయుండఁగా అజ్ఞానమువలన జనులు వానిని రాధా పుత్రుఁడనిరి; జనులమాటవిని, వాఁడును నేను రాధాపుత్రుఁ డనెను; ఒకసారి శ్రీసూర్యనారాయణుఁడు, నీవు నావీర్యముచే కుంతిజఠరమందు పుట్టితివని చెప్పెను; అప్పుడు వాఁడు నేను కుంతిపుత్రుఁడనెను. వాఁడు ఎదివరకు నేను రాధాపుత్రుఁడనె

నో, ఆదివరకు నేను నీచకులస్థుఁడనని ఎఱిఁగి, ఖిన్నమనస్కుఁడై యుండెను; ఎప్పటినుండి నేను కుంతిపుత్రుఁడనెనో, అప్పటినుండి నేను సత్కులస్థుఁడనని ఎఱిఁగి, ప్రసన్నచిత్తుఁడై యుండెను. రాధాపుత్రుఁడనుటవిడిచి కుంతిపుత్రుఁడనుటయందు వానికి ఆయాసమేమి? ఏమియు లేదు. చూడుము—

నేను రాధాపుత్రుఁడనుకాలమందు వానికి ఏ శరీర ప్రాణాదిసంఘాతము గలదో, ఆసంఘాతమే యుత్తరకాలమందును గలదు; మార్పు ఏమియు కాలేదు. ఇట్లుండఁగా వాఁడు, నేను కుంతిపుత్రుఁడ ననుటచే మహానందమునుఁ బొందును.

అయ్యా! నేను బ్రాహ్మణుఁడను, నేను శూద్రుఁడను అని యెందుకు అనుచున్నావు? నేను బ్రాహ్మణుఁడ ననువరకు భిక్షుచింత యుండనేయున్నది; నేను శూద్రుఁడ ననువరకు పరిచర్యచింత యుండనేయున్నది; నేను బ్రహ్మమనుమా! దానియందు నీకు ఆయాసమేమి చెప్పుమా! ఇప్పుడు "నేను బ్రాహ్మణుఁడున్నాను", "నేను శూద్రుఁడున్నాను" అనుచున్నావు; "నేను బ్రహ్మమున్నాను" అనుము; నేను బ్రాహ్మణుఁడున్నాననుటయందు, లేక నేను శూద్రుఁడున్నాననుటయందు, "ఉన్నాను" అనుస్థితి ఏదిగలదో, అది ఇపుడు నేను బ్రహ్మమున్నాననుటయందుఁగూడ సిద్ధమైయున్నది; దానియందు మార్పుచేయవలసినపని ఏమియులేదు; ఇట్లుండఁగా నేను బ్రహ్మమున్నాననుటయందు నీకు ఆయాసమేమి? ఏమియులేదు; సహస్రతాపములందు ఎందుకు కాలహరణము చేయుచున్నావు? నేను బ్రహ్మమున్నాను అని, తత్కాలము పర

మానందమును బొందితి, ధన్యోహం ధన్యోహమ్మనుచు, నర్తనము చేయుమా! అనుము!

ఈప్రకారముగా ఈతరంగమందు తత్త్వదృష్టికి అహం బ్రహ్మాస్మి అనువృత్తివలన నిరావరణమగు బ్రహ్మజ్ఞానమైనది. ఇట్టి ఈవిచారాబ్ధియొక్క చతుర్థతరంగము ఎవడు జిజ్ఞాసువై నపురుషుడు శ్రద్ధాపూర్వకముగా శ్రవణము లేక పఠనము చేయునో, వానికి శ్రీగురువనుగ్రహమువలన ఆత్మసాక్షాత్కార మగును.

ఇది శ్రీ ఉత్తమాధికార్యుపదేశనిరూపణమను చతుర్థతరంగము సంపూర్ణము.

ఓమ్

శ్రీవిచారసాగరము

పంచమతరంగము.

మధ్యమాధికార్యుపదేశనిరూపణము.

154. వేదగురువులు సత్యముగనుండనీ,
మిథ్యగానుండనీ అద్వైతసిద్ధి ఘటిల్లదు?

పూర్వతరంగమునందు చెప్పఁబడినది—"గురుముఖద్వారమున శ్రవణముచేసిన ఏ వేదాంతవాక్యముగలదో, దానిచేత బ్రహ్మసాక్షాత్కారమగును." ఆమాటవిని, అదృష్టదృష్టినామకుఁడైన ద్వితీయశిష్యుఁడు ఆక్షేపము చేయుచున్నాఁడు—

వేదగురువులు సత్యమనినపక్షమందు అద్వైతహానియగును; మిథ్యయనినపక్షమందు పురుషార్థప్రాప్తి ఘటిల్లదు; రెండువిధములచేతను వేదగురువులవలన అద్వైతసిద్ధి ఘటిల్లదు. ఈహేతువువలననె ప్రబుద్ధులైన మధ్వాదులచే అశుద్ధమైనట్టి శంకరమతముయొక్క త్యాగము చేయఁబడినట్లు కనఁబడుచున్నది?

155. 154 గత ప్రశ్న కు త్తరము—శంకరమతము యొక్క ప్రామాణ్యము. 155—161

అదృష్టదృష్టియొక్క భాషణమువిని, సర్వజ్ఞుడైన శ్రీగురు మూర్తి పలికెను—ఓశిష్యుడా! శంకరమతమే ప్రమాణము; మధ్వాదుల భేదమతము అప్రమాణము. చూడుము—

వ్యాసభగవానునిచే పురాణమందు [1] చెప్పబడినది—"ఎప్పుడు కలియుగమునందు వేదార్థమును నానాప్రకారములచే ప్రతిపాదింతురో, అప్పుడు శ్రీశంకరుడు శంకరనామధారకుడై అవతారమును గ్రహించి, బదరీనాథమూర్తిని దేవనదిలోనుండి యుద్ధరించి, స్వస్థానమందు స్థాపించును; మఱియు జైనబౌద్ధమతములయొక్క ఖండనముచేసి, వేదముయొక్క యథార్థవ్యాఖ్యానము చేయును" అను వ్యాసవచనమువలన శ్రీశంకరమతమే ప్రమాణము; మధ్వాదుల భేదమతము అప్రమాణము.

యద్యపి ఉపనిషత్తులు, గీత, బ్రహ్మసూత్రములు ఈప్రస్థానత్రయమునకు మధ్వాదులచే బలవంతముగా అర్థము నాకర్షించి యాకర్షించి, స్వస్వమతానుసారముగ వ్యాఖ్యానము చేయఁబడియున్నది; తథాపి వ్యాసవచనమువలన శ్రీశంకరకృత వ్యాఖ్యానమే యథార్థముగా నున్నది.

ఆదికవియైన సర్వజ్ఞవాల్మీకిమహర్షిచే ఉత్తరరామాయణ వాసిష్ఠనామధేయగ్రంథము చేయఁబడినది; అచ్చట అద్వైతమతమందు ప్రధానమైన దృష్టిసృష్టివాదమే అనేకేతిహాసరూపముగా ప్రతిపాదింపఁబడినది; ఈవిధముగా వాల్మీకివచనాను

1 వాయుమూర్త్యాది పురాణములందు.

సారమైన అద్వైతమతమే ప్రమాణము; వాల్మీకివచనమునకు విరుద్ధమైన భేదమతము అప్రమాణముగా నున్నది.

ఈరీతిగా సర్వజ్ఞమహర్షివచనవిరోధమువలన ఎట్లు భేదమతము అప్రమాణమో, అట్లు యుక్తివలనను భేదమతము అప్రమాణముగా నున్నది. ఇది ఖండనాదిగ్రంథములందు శ్రీహర్షాదులచే[1] ప్రతిపాదింపఁబడినది. ఆయుక్తులు కఠినములగుట వలన ఇచ్చట వ్రాయఁబడలేదు. మఱియు మునివచనవిరోధము వలన భేదమతమునందు జైనమతమునందువలె అప్రామాణ్యనిశ్చయమైనవెనుక ఆస్తికుఁడైనఅధికారికి యుక్తిచేత ఖండనమునందు అపేక్ష లేదు.

అట్లు వేదవచనముచేతను భేదమతము విరుద్ధముగా నున్నది; కఠోపనిషత్తునందు శ్రీయమధర్మరాజు నాచికేతుఁడను రాజపుత్రునిగుఱించి పలికెను—

"మృత్యోస్స మృత్యుమాప్నోతి యఇహ నానేవ పశ్యతి[2]." "ద్వితీయాద్వై భయం: భవతి[3]." "అన్యోసావన్యోహమస్మీతి నసవేద యథాపశురేవ స దేవానామ్[4]."

---

1 శ్రీసరస్వతియొక్క కృపాపాత్రుఁడైన శ్రీహర్షమిశ్రాచార్యునిచేత ఖండనఖండఖాద్య నామకగ్రంథమందు భేదమతముయొక్క ఖండనము అనేకయుక్తిప్రకారముగా చేయఁబడినది.

2 మృత్యువుచేత మృత్యువును పొందుచున్నాఁడు; ఎవ్వఁడు ఒకపరమాత్మయందు నానాత్వము చూచుచున్నాఁడో, వాఁడు.

3 ఎచ్చట ద్వితీయబుద్ధి ఉన్నదో, అచ్చట భయము ఉండనే యుండును.

4 జ్ఞేయము, లేక ధ్యేయము అయిన పరమాత్మను తనకన్న భిన్నత్వము చేత ఎవ్వఁడు ఎఱుఁగునో, వాఁడు దేవపశువు. [ఎప్పుడు యజ్ఞభూతాదులను

ఓశిష్యుఁడా! ఈప్రకారముగా భేదవచనము సర్వథా త్యాజ్యముగా నున్నది. అందువలన ఎన్నఁడైనను భేదవచనమును వినియుందువేని, దానిని ధిక్కారపూర్వకముగా విస్మరించుకొమ్ము. ఏలయన— అది ఎదివరకు నీఅంతఃకరణమందుండునో, అదివరకు నీకు అద్వైతబోధ సఫలముగానేరదు; దానిదృష్టాంతముకొఱకు ఒకకథ చెప్పుచున్నాను వినుము—

156. భర్ఝకథారంభము.

ఒకానొకరాజునొద్ద భర్ఝవనుపేరుగల అత్యంతప్రియుఁడైన మంత్రి సకలగుణసంపన్నుఁడు; శౌర్యధైర్యగాంభీర్యాదార్యాదిసద్గుణవిరాజమానుఁడుండెను. వానియందు ఒకదుష్టస్వభావముండుటవలన చిన్నవారిని, పెద్దవారిని సకలరాజపురుషులను తుచ్ఛముగాఁజూచుచు, సర్వుల ననేకవిధముల పీడించుచు, గోడుగుడుపుచుండెను. అతఁడు రాజునకు ప్రియుఁడగుటవలన వాని నిగ్రహించువారును, తమ్ము రక్షించువారును లేరైరి. ఇట్లుండఁగా అధికృతులైనసర్వులు నొక్కటిగాఁగూడి, వానినడంచుటకు ఉపాయాన్వేషణము సర్వదా చేయుచుండిరి.

క్షుద్రదేవతలకు బలియిచ్చుటకొఱకు పశువును దీసుకొని పోదురో, అప్పుడు ఆపశువును అభ్యంగస్నానము చేయించి, దానికి మృష్టపక్వాన్నము దినిపించి, దానిమెడలో మాలవేసి, దానిలలాటమున కుంకుమ అంటించి, మంగళవాద్యసమారంభముచే తీసుకొనిపోదురు. ఆసమారంభముచూచి, ఆపశువు ఇట్లు ఎఱుఁగును— ఈదినము నాకు పెండ్లియున్నది. అయిన నామూఢపశువు ఇట్లు ఎఱుఁగదు— ఈదినము నాకంఠచ్ఛేదనము కాఁగలదు. ఇట్టి యేమూఢపశువు గలదో, దానిని దేవపశువు అందురు.]

ఒకనాఁడు రాజపురుషులందరు నొకచోట నాలోచించి, తాము బయటపడక ఇతరముఖమున రాజ్యమందు క్షోభ [బంది పోటులు మొదలగునవి] గలిగించిరి. ఆ క్షోభవర్తమానము విని, రాజు సర్వరాజపురుషులను బిలిపించి, ఆజ్ఞాపించెను—మీరు పోయి, క్షోభ మాన్పి, క్షోభగలిగించినవారిని పట్టుకొనిరండు. ఆ రాజాజ్ఞవిని, మొదలే ఆలోచించి సిద్ధులైన రాజపురుషులు విన్నవించిరి—ఓరాజా! రాజ్యకార్యసంబంధములైన చిన్నగొప్ప విచారమందు ఎవరినడుగకయే భర్తృవభిప్రాయముచేతనె సర్వ కార్యము లగుచున్నవి; రాజ్యభారవిషయమందు మేమందరు జీవప్రేతులైతిమి; ఇట్టిమరణప్రసంగమందుమాత్రము మమ్ముల నాజ్ఞాపించుచున్నావేమి? భర్తృవు శూరుఁడుగాఁడా? చేతులకు గాజులుతొడిగి[1] యున్నాఁడా?

ఆమాటవిని, రాజు నిశ్చేష్టుఁడాయెను; అయినను భర్తృవు సమీపముననే కూర్చుండెను; అతఁడామాట విని, తత్కాలము లేచి, రాజునెదుట నిలచి, సాంజలిబద్ధుఁడై విన్న వించెను—ఓరాజా! నేను ఇచ్చట నుండగా ఈ కించిత్కార్యము కొఱకు ఇతరులను ఆజ్ఞాపించు ప్రయోజనమేమి? నాకు ఆజ్ఞా పించిన నేనిప్పుడె పోయి, సకలక్షోభములు మాన్పి, కృతాగసులఁ [అపరాధుల] బట్టితెచ్చెదను. భర్తృవు ప్రార్థనవిని, రాజు సంతో షముచే సన్మానించెను. తరువాత భర్తృవు తననేననుగూర్చుకొని, క్షోభను మానుపుటకు పోయెను.

తరువాత కొన్నిదినములకు సర్వరాజపురుషులు నొక చోటఁగూడి, భర్తృవు చనిపోయెనని అబద్ధపువర్తమానము

1 స్త్రీయాయేమి?

రాజునకు నివేదించిరి. అదివిని, భర్ఛ్నువు పరమప్రియుఁడగుట వలన రాజు బహుళముగా శోకించెను. రాజుతోఁగూడ తామును శోకించిరి. తరువాత రాజును అనేకప్రకారములుగా సమాధానపఱచి, తమలోనొక్కరుని ప్రతినిధిగా నియమింపఁ జేసిరి. అయినను సర్వులకు ఎంతభయమున్నదనఁగా—భర్ఛ్నువునకు రాజదర్శనమయినట్టయిన వాఁడు ఒకక్షణమందే మమ్ముల సమూలనాశము చేయును.

పిమ్మట ఒకనాఁడు రాజు సభలోనుండఁగా ఆ రాజపురుషులు తమలోతాము మాటలాడుకొనుటకు ప్రారంభించిరి—ఏమండీ! భర్ఛ్నువు ఎంతఉత్తమపురుషుఁడుగానుండె; అయినను జన్మాంతరపాపముండెనేమో! అతని కేమిదుర్గతి వచ్చెను! హారి హారి! అదివిని, రాజడిగెను—ఏమిది? వారిలో నొకఁడనెను—భర్ఛ్నువు బ్రహ్మరాక్షసుఁడై, సర్వాంగవిభూతిచర్చితుఁడై అరణ్యమందు సంచరించుచున్నాఁడు. ఎవ్వఁడేని అగుపడిన మధుర మధురభాషణములతో వానిని చేరంబిలచి; వచ్చినవాని నట్టే మ్రింగివేయును.

ఇంకొకఁడనెను—ఏమిచెప్పవలెను! మొన్న మొన్న మామామ గ్రామమునుండి వచ్చుచు, అచ్చట ఒకచెట్టుక్రింద భర్ఛ్నువును జూచి, పాఱి పాఱుచు నిల్లునేరె; వాఁడిదివరకు జ్వరితుఁడై యున్నాఁడు.

మూఁడవవాఁడనెను—భర్ఛ్నువు నాస్వప్నములో ఒకటి రెండుమారులు వచ్చెను; ఆస్మృతిచే ఇదివరకు నాకు భయకంప మగుచున్నది.

ఈప్రకారముగా అనేకజనులచే అనేకదుర్భాషణములు

వినివిని, అవి సత్యమని యెంచి, రాజునకు భర్తృవిషయమందు ప్రేతత్వబుద్ధి స్థిరమాయెను.

అచ్చట భర్తృవు శత్రుసంహారముచేసి, అత్యంతహర్ష ముతో కృతాగసుల పట్టుకొని, రాజదర్శనమునకు వచ్చుచుండెను; అప్పు డందఱుఁగూడి, ద్వారపాలకుని లోఁబఱచుకొని, రాజు నొద్దకు భర్తృవునకు ప్రవేశములేనట్లుగా కట్టుబఱిచిరి; దర్శన ప్రతిబంధముమాత్రముగాక భర్తృవు బ్రతికివచ్చినవృత్తాంతము రాజునకు తెలియకుండునట్లు దిట్టముచేసిరి. భర్తృవు రాజదర్శన ప్రయత్నమెల్లయుఁజేసె; పత్రికలు వ్రాసె; సర్వము నిష్ఫల మాయెను. పిమ్మట భర్తృవనుకొనెను—ఇదంతయు ఈరాజపురు షుల కృత్రిమముగాక వేఱుగాదు. తుదకు భర్తృవు పరితపించు చుండెను.

[భర్తృవుయొక్క అనుతప్తకాలమందలి విచారము.]

ఇట్టి అనుతాపకాలమందు భర్తృవు తనమనస్సులో అను చున్నాఁడు—హా! హా! నేనెంతమూర్ఖుఁడను చూడు—నేటి వరకు ఇట్టి మూర్ఖరాజును సేవించుచుంటిని; దానికన్న ఈశ్వర సేవచేసియుందునేని, నాకన్న భాగ్యవంతుఁడు ఎవఁడు ఉండఁడు. ఎవరికొఱకు మూర్ఖసేవాంగీకారము చేయుదునో, ఆ స్త్రీపుత్రాది కము త్యాజ్యమే; శరీరపోషణార్థమనిన, ఈశరీరము మనకు సాక్షాచ్ఛత్రువు; ఇదివరకు దీనిసంగతివలన అనేకదుఃఖోపభోగ ములు చేసితిని; ఈదుష్టశరీరమునకు ఎంతెంత పోషణాద్యుప కారము చేయుదుమో, అంతంత దేహాభిమానద్వారమున దుఃఖదాయకమగును; ఎట్లనఁగా—కృష్ణసర్పమునకు ఎంతెంత పాలు ద్రావింతుమో, అంతంత విషమును గ్రక్కును.

ఇట్టి ఈ దుష్టశరీరముయొక్క తర్పణవిధి వదలి, నే నెప్పుడు మహారణ్యమును తోటగాను, పర్వతగుహను మేడ గాను, పత్రఫలాదులను పక్వాన్నముగాను ఎఱిగి, అర చేతిపాత్రచే నదిలోనీళ్లుత్రాగి, శిలాశయ్యపైన పండుకొందునో, అప్పుడు నాకెంతసుఖమగును! ఆహాహా! రాజు మొదలు బ్రహ్మ దేవునివరకు ఏసుఖమున్నదో, ఆసుఖమంతయు నాసుఖమునకేల సమానమగును!

[సుఖనిర్ణయము.]

చూడుమఱి! ఆరోగ్యబలవంతతరుణుఁడై, సకలవిద్యా ప్రవీణుఁడై, సార్వభౌమచక్రవర్తియైన రాజునకే సుఖము అగునో, దానికన్న మనుష్యగంధర్వుఁడు [1] దేవగంధర్వుఁడు [2] పితరుఁడు [3] అజానదేవుఁడు [4] కర్మదేవుఁడు [5] ముఖ్య

---

1 ఈకల్పమునందు మనుష్యుఁడై, పుణ్యవిశేషముచేత గంధర్వపద మును పొందినవాఁడు మనుష్యగంధర్వుఁడు.

2 పూర్వకల్పమునందు చేసిన పుణ్యవిశేషముచేత ఈకల్పారంభమందు గంధర్వభావమును పొందినవాఁడు దేవగంధర్వుఁడు.

3 కర్మలోకమునందు బహుకాలపర్యంతము పసించు అగ్నిష్వాత్తమొద లైనవారు పితరులు.

4 పూర్వకల్పమందు చేసిన పుణ్యవిశేషముచేత ఈకల్పప్రారంభమందు దేవభావమును పొందినవారు అజానదేవతలు;

5 ఈకల్పమునందు అశ్వమేధాదికర్మములనుజేసి; అధికైశ్వర్య మును పొంది, అజానదేవతలచేత సేవచేయించుకొనువారు కర్మదేవతలు.

దేవుఁడు [1] ఇంద్రుఁడు, బృహస్పతి, ప్రజాపతి, బ్రహ్మదేవుఁడు వీరికు త్తరో త్తరము ఒకొక్కరికి శతాధికముగా సుఖమున్నది; ఈ ప్రమాణమువలన చక్రవర్తిభూపతికన్న సహస్రపరార్ధము బ్రహ్మదేవునకు సుఖమున్నది. అట్టి ఆ బ్రహ్మదేవునిసుఖమునకు నిష్కాముఁడై, ఏకాంతవాసియైన పురుషునిసుఖము నెదుట లెక్కయే లేదు; అట్లు తైత్తిరీయోపనిషత్తులో చెప్పఁబడి యున్నది

ఆహాహా! ఏసుఖమున్నదో, అది అసంగైకాంతవాసము నందే యున్నది; స్త్రీధనపుత్రాదులందు సుఖములేదు; కేవల దుఃఖమే యున్నది. ఎట్లు ధనాశచేత యాచకజనులు ధనికగర్వ భమును అశ్వమందురో, అట్లు స్త్రీలోలులై కామాంధకవులు అనేకవిధములుగా ఉత్తమో త్తమోపమలు చెప్పుచు స్త్రీలను భూషింతురు; అట్లయినను విచారశీలుఁడు ఇట్టి నింద్యస్థానమందు

---

1 యముఁడు, అగ్ని, వాయువు, సూర్యుఁడు, చంద్రుఁడు, ఇంద్రుఁడు, రుద్రుఁడు మొదలయినవారు ముఖ్యదేవతలు. కొందరు యముఁడుమొదలుకొని బ్రహ్మపర్యంతము ముఖ్యదేవతలని చెప్పుదురు. కొందరు అష్టవసువులు, ద్వాదశాదిత్యులు, ఏకాదశరుద్రులు గూడి ముఖ్యదేవతలని చెప్పుదురు. మఱికొందరు ఇంద్రియాభిమానిదేవతలను ముఖ్యదేవతలందురు.

+ "శ్రోత్రియస్య చాకామహతస్య" ఇది తైత్తిరీయోపనిషద్గతమైన ఆనందవల్లియొక్క వచనమున్నది. అచ్చట శ్రోత్రియశబ్దమునకు బ్రహ్మనిష్ఠార్థము చెప్పఁబడియున్నది; కనుక ఇచ్చట "ఏకాంతవాసి" శబ్దమునకును బ్రహ్మనిష్ఠార్థము చెప్పవలయును. [అద్వైతభావన లేకుండినపక్షమందు ఏకాంతవాసమే ఘటిల్లదు; ఆయద్వైతభావనయే ఇచ్చట బ్రహ్మనిష్ఠార్థరూపమని ఎఱుఁగవలెను.]

ఎప్పుడు మోహితుఁడుగాఁడు; నావంటిమూర్ఖపశువుమా త్రము మోహితుఁడై తననాశమును తెచ్చుకొనును.

[కామాంధ [1] కవికృతకామినిస్తోత్రము.]

చూడుచూడు! ఒకకామాంధుఁడు అనుచున్నాఁడు— కదళీస్తంభములవలె ఊరువులున్నవిదేనికి, శుండాదండము [2] వలె హస్తములున్నవిదేనికి, సింహము [3] వంటి నడుమున్నది దేనికి, కనకకలశములవలె కుచములున్నవిదేనికి, కంబువు [4] వలె కంఠమున్నదిదేనికి, పికము [5] వంటి స్వరమున్నదిదేనికి, చంద్రునివలె ముఖము, కుందకుట్మముల [6] వలె దంతములు, విద్రుమము [7] వలె అధరోష్ఠము, చంపకకుసుమమువలె నాసిక, మృగమీనములవలె నయనములు, ధనుస్సువంటి కనుబొమలు, ఖంజకీటము [8] వంటివర్ణము; హంసగతిగజగతి యున్నదిదేనికి. ఈప్రకారముగా ఒకకామాంధుఁడు తన ప్రేమరంగమునందు స్త్రీయొక్క సౌందర్య వైభవమును వర్ణించెను; [9] వాని ప్రక్కనే ఇంకొక్క కామాంధుఁడుండెను; వాని కావర్ణనము స్త్రీసౌందర్యముముందర ఏమియు లెక్కకురాలేదు; అతఁడు ప్రథమకామాంధునితో అనుచున్నాఁడు—

---

1 మదనుఁడు సంచారము చేయుటవలన ఎవ్వనిబుద్ధి భ్రష్టమగు చున్నదో, వాఁడు కామాంధుఁడు.

2 ఏనుఁగుతొండమువలె. 3 పశువిశేషము. 4 శంఖము. 5 పక్షి విశేషము. 6 పుష్పవిశేషము. 7 ప్రవాళము. పగడము. 8 పక్షివిశేషము.

9 హిందూస్థానిదోహా— "నయనపరమృగమీనబారో బదనపర చంద్రమా భోయాపరధనకధారిబారో బరనపరఖంజరీ 1"

ఓరీమూర్ఖుఁడా! నీకు స్త్రీవైభవమే తెలియదు; నీవేమి సుందరికి మృగలోచనయందువా? మీనలోచనయందువా? ఓరి! సుందరీనయనములు ఎట్లున్నవి? వానిమీఁద మృగమీనములు చుట్టివైచుము కనుబొమలు ధనుస్సువలెనున్నవంటివి? వానిపై ధనుర్ధరులను చుట్టివైచుము. వదనమేమిచంద్రుఁడా? చంద్రుని దృష్టితీసివేయుము. ఇట్టి సౌందర్యశాలినైన కామినిని నింద్య నింద్యపదార్థములతో పోల్చి, నిందచేయుచున్నావేమి? అను మాటలువిని, ప్రథమకామాంధుఁడనుచున్నాఁడు—

ఓరీ! నారీవదనము చంద్రునివంటిదనిన దానిలో నింద ఏమి! స్తుతియేగదా! ఎట్లు చంద్రుని జూచిన మనస్సునకు ఆహ్లాద మగునో, అట్లు నారీవదనమునుజూచిన ఆహ్లాదమగును ఆహ్లాదాంశ మున నారీముఖమునకు చంద్రదృష్టాంతము యోగ్యమే. ఇట్లి ద్దరు వాదించుచుండఁగా తృతీయకామాంధుఁడు ఆమార్గముగా వచ్చెను; వాని కాభాషణము సరిపడక వాఁడనెను—

ఓరివెఱ్ఱివాఁడా! కామినివదనమునకు చంద్రోపమ చెప్పు వాఁడు నీవు చంద్రునిఅవగుణము ఎఱుఁగుదువా? ఓరి! వాఁడు సర్వదా అపూర్ణుఁడు, నెలకొకనాఁడే సంపూర్ణుఁడై యుండును; అప్పుడు వానిని గ్రసించుటకు కేతువు సిద్ధముగానే యుండును; వానిముఖము మీఁద ఎల్లప్పుడు కళంక ముండనేయున్నది; చూడుము—వాఁడు ఎంతనిర్దయుఁడు! పతివిరహితస్త్రీ, లేక స్త్రీవిరహితపతి వారే స్వయముగా విరహాగ్నితో కాలుచుండఁగా ఈదుష్టుఁడు వారిప్రాణములు తీయుటకు సిద్ధపడును. ఓరి! వీఁడు పాపి, వీనిముఖము చూడఁగూడదు; అందుకే భాద్రపదశుక్ల చతుర్థినాఁడు వానిముఖమును ఎవ్వఁడు చూడఁడు; ఇట్టి సకల

దోషసహితుఁడైన చంద్రునితో ఉపమ, దోషరహితమైన స్త్రీ ముఖమునకుఁ జెప్పుదువావీమి? నీకు సహస్రజన్మములకును స్త్రీ దర్శనమే కాఁగూడదు. ఇట్లు తృతీయకామాంధుఁడు కోప ముతో భాషింపఁగా వానిని ప్రథమకామాంధుఁడు వినయ ముతో అనుచున్నాఁడు—

ఔను, సోదరుఁడా! నీవన్నదంతయు నిజము; చంద్రుఁడో, సర్వప్రకారములను దూషితుఁడే; భామినివదనమో, సర్వప్రకా రములను నిర్దోషము; కనుక భామినివదనమునకు చంద్రోపమ యోగ్యముగాదు; అయినను చంద్రుని అమృతకరుఁ డందురు; వానియొద్ద అమృతమున్నది; ఇది ఉత్తమగుణముకాదా? ఇట్లిద్దరు భాషించుచుండఁగా నాల్గవకామాంధుఁడు దూరమున నుండి వినెను; వాఁడీమాట సహింపక ఇట్లనియె—

ఓరిమూర్ఖుఁడా! నీవేమి నిజమనుకొంటివా? చంద్రుని యొద్ద అమృతమున్నదా? నిజముగానుండిన చంద్రునికేల క్షయ రోగముండును? ఓరి! ఎట్లు మూఢవేదాంతులు మోక్షమును అమృతమందురో, అట్లు కర్మవాదులు చంద్రుని అమృతకరుఁ డందురు ఓరి! మోక్షమమృతముగానుండిన జీవన్ముక్తవిద్వాం సుఁడు నీళ్లునీళ్లు అని ఏల ప్రాణము విడుచును? ఓరిపిచ్చి వాఁడా! బిచ్చగాఁడు తనకొడుకునకు రాజని పేరుపెట్టఁగానె ఆదరిద్రుఁడు రాజగునావీమి? అట్లె కర్మవేదాంతజనులచే పేరుఁ బెట్టఁబడిన ఆ క్షయరోగచంద్రుఁడును, శూన్యరూపమోక్ష మును అమృతమగునావీమి? సర్వులకు ప్రత్యక్షానుభవమైన సంగతి నారియొక్క అధరోష్ఠమందుమాత్రము అమృతము నిస్సంశయముగా నున్నది. చూడుమఱి! మనస్సునకును, శరీర

మునకును ఎంతతాపముగానీ, స్త్రీముఖచుంబనముచేయఁగానె సకలసంతాపశాంతియై, అప్పుడే అజరామరకాయమగును.

[సుజ్ఞకవికృతనారీశరీరవర్ణనము.]

ఈరీతిగా కామాంధులైనకవులు ఒకరికన్నొకరు ఉత్తమోత్తమోపమలు చెప్పుచు, నారికి సౌందర్యమును తెచ్చుటకు చూచుచున్నారు; అయినను అచ్చట ఉన్నదివేమి? శ్రీభర్తృహరి చెప్పెను—

స్తనౌ మాంసగ్రంథీ కనకకలశావిత్యుపమితౌ
ముఖం శ్లేష్మాగారం తదపి చ శశాంకేన తులితమ్,
స్రవన్మూత్రక్లిన్నం కరివరశిరస్పర్ధి జఘనమ్
మహాన్నింద్యం రూపం కవిజనవిశేషైర్గురుకృతమ్. 1
చర్మఖండం దివ్యా భిన్నమపానోద్గారధూపితమ్,
యే రమంతి నరాస్తత్ర కృమితుల్యాః కథన్న తే. 2
స్రవన్మాంసాస్రదుర్గంధం లోమలూతావితానితమ్,
నారీగుహ్యం విమూఢాత్మా వరమిత్యభినందతి [1] 3

చూడుమఱి! ఈప్రకారముగా సుజ్ఞజనులచే నింద్యమైన నారీశరీరమునందు రమమాణుఁడైన కామాంధునకును, నాకును ధిక్కారముండని.

[అంగనావేషో [2] పూర్వకముగా అలంకారలక్షణము.]

చూడుఁడు! ఏపదార్థము సహజముగానె సుందరమో,

---

1 ఈ మూఁడుశ్లోకములయొక్క అర్థము సులభమగుటవలనను, బీభత్సమగుటవలనను వ్రాయఁబడలేదు.

2 ఇచ్ఛ.

చానికి బాహ్యాలంకారముతో పనిలేదు; నారికి ఎంతఅలంకారముచేసినను అంతయు తక్కువే. దానిచేత సిద్ధమైనదేమి? నారియనునది చాలకురూపిణియే. ఏలయన—అలంకారమున కిది స్వభావము—అది ఏస్థానమందుండునో, ఆస్థానముయొక్క కురూపత్వమును ఆచ్ఛాదించి, తనసౌందర్యప్రభావము లోకదృష్టియందు నిండించును; దానివలన కురూపపదార్థము సుందరమువలె కనఁబడును. కనుక కురూపమనుష్యునకే అలంకారోపయోగము గలదు; సుందరమనుష్యునకు లేదు; పర్యవస్తుగ వానిసౌందర్యమునకు అలంకారము ఆచ్ఛాదకమగును. చూడు! షడ్గుణైశ్వర్యసంపన్నుఁడైన పరమాత్మయొక్క సౌందర్యవర్ణన ప్రసంగమునందు ఒకఉత్ప్రేక్షారూపమైన కథ ఇట్లున్నది—

[జగద్గురుకృతమైన అలంకారోద్ధారము.]

ఒకానొకపుడు త్రైలోక్యసుందరుఁడైన కామునితండ్రి యగు భగవంతుఁడైన విష్ణువు సింహాసనాసీనుఁడైయుండఁగా, సకలాలంకారములు సమ్ముఖమందు నిలిచి, శరణాగతులై ప్రార్థించిరి—ఓభగవంతుఁడా! నీవు కరుణాసాగరుఁడవు; నీవు మాయందు కృపయుంచి, ఇట్టి ఉత్తమజన్మము నిచ్చితివి. అదేమనఁగా— మాసహవాసముచే కురూపపదార్థములన్నియు సురూపములుగ కనఁబడుచున్నవి; దూషితపదార్థములన్నియు భూషితములుగ కనఁబడుచున్నవి; ఈవిధముగ సకలకురూపదూషితపదార్థములను ఉద్ధరించువార మేమయితిమి; అయినను ఓభగవంతుఁడా! మమ్ములను శోభితముచేసి, మమ్ముల నుద్ధరించువారలెవ్వరిని సృజింపవైతివి; దాసానుదాసులమీఁద ఇంత నిర్దయ చేయవచ్చునా? మేము అనాథులము; మమ్ములనుద్ధరించు

టకు నాథుఁడు నీవుతప్ప వేఱులేఁడు. ఈరీతిగా చరణకమల శరణుపొందిన అలంకారముల ప్రార్థనవిని, భక్తకార్యకల్పద్రుముఁడై సర్వజ్ఞుఁడైన భగవంతుఁడు వారిమనోగతార్థము నెఱిఁగి, ఆశీర్వదించి, ఇట్లనియె—

ఓపరోపకారులైన అలంకారములారా! మీరు ధన్యులు—

పరోపకారాయ ఫలంతి వృక్షాః పరోపకారాయ వహంతి నద్యః,
పరోపకారాయ దుహంతి గావః పరోపకారాయ సతాం శరీరమ్.

ఓయలంకారములారా! మీరుసాధులరు. చూడుఁడు—పరోపకారముకొఱకు మీరు శరీరమును ఋణముచేసికొందురు; ఇప్పుడు మీరు మీయుద్యోగవిషయమునందు చింత చేయవలదు; నేనె మిమ్ముల సత్యంతశోభితముచేసి, ఉద్ధరించుచున్నాను. ఇట్లని; పరమాత్ముఁడు నూపురకింకిణీకటకకేయూరాదులైన ఒక్కొక్క—యలంకారమును తన దేదీప్యమానాత్యంతసుందరమైన శరీరమందు ధారణము చేయసాగెను. ఆప్రసంగమందు ఎప్పుడెప్పుడు ఏయేయలంకారమును ఏయేస్థానమందు ధరించుటకు ప్రారంభించెనో, అప్పుడప్పుడు ఆయాయలంకారముక్రిందఁబడి భగవంతునిసుందరాంగము ఆచ్ఛాదితమగుటకును, వానిప్రక్క—లనుండు పరమాత్మునిసుందరాంగము తానె ఆయలంకారమునకు అలంకారమగుటకును ఆరంభించెను; దానిచేత ఆయాయలంకారము అత్యంతశోభితముగా అగుపడెను. ఈరీతిగా జగద్గురువైనపరమాత్మచేత అలంకారములయొక్క ఉద్ధారము చేయఁబడెను—

[స్త్రీలజ్జించుటకు హేతువు.]

సారాంశము—అలంకారమో, కేవలము కురూపత్వాచ్ఛాదకపదార్థము; స్త్రీయో, ఎప్పటికిని అలంకారముచేనిండియు,

అలంకారేచ్ఛతో నిండియున్న ది. తల్లి, తండ్రి, మామ, మగఁడు, కొడుకు మొదలైనవారలకు అలంకారమునకై స్త్రీచే సదా బాధకలుగును; ఈసంగతి ఎల్లరు నెఱిఁగినదే. స్త్రీసహజముగానె సుందరియైన దానికి అలంకారస్పృహ యుండదు. [ఎట్లు అలంకారము కురూపత్వాచ్ఛాదకమో, అట్లు సుగంధము దుర్గంధాచ్ఛాదకము; స్త్రీకి ఎట్లు అలంకారాపేక్ష యున్నదో, అట్లు పుష్పచందనాదిపరిమళాపేక్ష యున్నది; అలంకారాపేక్షచే స్త్రీ ఎట్లు కురూపిణియని సిద్ధమగునో, అట్లు సుగంధాపేక్షచే దుర్గంధి యని సిద్ధమగును; అందువలన సుగంధనిరూపణము పృథక్కుగా చేయలేదు.]

చూడు—ఎప్పుడు పురుషుఁడు ప్రేమచేత స్త్రీయొక్క సమీపసమీపమునకు పోవునో, అప్పు డది సిగ్గుచేత వెనుకవెనుకకు జరుగును; అంగమును సంకోచించును; పలుమారు వస్త్రముచే నాచ్ఛాదించుకొనును;ఎట్లయినను తప్పించుకొనఁజూచును; దీపమునార్పును; దీని అభిప్రాయమేమి?

స్త్రీ మనస్సులో అనుకొనును—"నేను అత్యంతకురూపిణిని, దుర్గంధముచే నిండియున్నాను; కురూపత్వము, దుర్గంధత్వము ఇవియే నాకుఁగల ఐశ్వర్యము; వీని నెదివరకు పతిగనుఁగొనఁడో, అదివరకె నాకు సత్కారము గలదు; అదివరకె మగనిశిరముపై మిరియాలునూరుటకు[1] నాకధికారము చెల్లును; ఒకవేళ దుర్లక్షణసహితమగు నాస్థితిని మగఁడెఱిఁగెనా నాకు కుక్క కున్నంతయు సన్మానము జరుగదు; నాముఖమును మగఁడు

1 శిరముపై మిరియాలు నూరుట అనఁగా ఎక్కువ ఆయాసము కలుగఁజేయుట.

చూడఁడు; విసిగి, దేశాంతరమున్నైన పోవును; లేక సన్యాసి యైన అగును. నాకు జగత్తులో అపకీర్తి దెచ్చును; పిదప కుక్క యైన నాసమీపమునకు రాదు; అంతట నేనెవరితలమీఁద మిరియాలు నూరుదును! నాతలమీఁదనె అందరు నూరుదురు." ఈభయము అహోరాత్రము స్త్రీమనస్సులో నుండనేయుండును.

ఆప్రసంగమందు పతి ఇట్లనుకొనును—ఆహాహా! నా భార్య ఎంతసుందరి! వస్త్రాలంకారములచే సర్వాంగమాచ్ఛాదిత ముగ నుండఁగానె అస్పష్టముగా శరీరప్రదేశముయొక్క అం శాంశము నాభాగ్యోదయమందు దర్శనమయినపుడు నాకెంత ఆహ్లాదమాయెను! ఆహా! ఇదే యిట్లుండఁగా వస్త్రాదిరహితముగ నిరావరణసౌష్ఠవాకారమైనపుడు! నాకెంత ఆనందమగును!! ఆహాహా నాభార్య ఎంతసౌందర్యవతి! అయిన నాభార్య కృపణ ముగా నున్నది. తనసమగ్రసౌందర్యము నాకు స్పష్టముగా చూపదు; ఏరీతిగానైనను మనస్సు వశపఱచుకొని, ఎప్పుడు దానిసమగ్రసౌందర్యమును స్పష్టముగా చూడఁగలను! ఈరీతిగా మూఢుఁడైనపతి అహోరాత్రము మనస్సులో చింతించును.

[దుర్గుణదర్శనపూర్వకముగా నారీత్యాగముయొక్కసూచన.]

ఇట్టి సౌందర్యశాలినైన నారియందు గుణము ఏరీతిగా నుండును; చూడు—ఎప్పుడు బ్రహ్మదేవుఁడు నారీమూర్తిని సృజించుటకు ప్రారంభించునో, అప్పుడు సామగ్రియొక్క అనుకూలతవలన కొన్ని దినములు విధాతృకార్యము విష్ణితమగును. ఇట్టి ఆస్త్రీమూర్తికొఱకు సామగ్రి ఏమికావలయుననఁగా—

అనృతం సాహసం మాయా మూర్ఖత్వమతిలోభతా,
అశౌచత్వం నిర్దయత్వం స్త్రియాం దోషాస్స్వభావజాఃl

ఈయేడుదోషములు నారీరూపకార్యమునకు ఉపాదాన సామగ్రి; వీనిలో ఒకదోషము తక్కువైన నారీరూపకార్యము ఘటిల్లదు. కనుక ఈయేడుదోషములు జన్మారభ్యముగా నుండుట వలన స్వభావసిద్ధములుగా నున్నవి. జన్మముతరువాత స్వసంపాదితదోషములు ప్రత్యేకముగా దానియొక్క పరాక్రమముననుసరించి న్యూనాధికములుగా నుండును. ఎట్లనఁగా—పిత్రార్జిత ద్రవ్యము సహస్రసంఖ్య దొరకినపిమ్మట పరాక్రమవంతుఁడగు పుత్రుఁడు లక్షసంఖ్యచేయును; న్యూనపరాక్రమవంతుఁడు సహస్రమును రెండుసహస్రములు చేయును.

ఈప్రకారముగ స్త్రీ కేవలదుర్గుణఖనియే. కనుక వేదమందు తత్త్యాగము మూఁడుమారులు [బహిరంగసాధనత్యాగ ప్రసంగమందు, వైరాగ్యప్రసంగమందు, ఉపరతిప్రసంగమందు] చెప్పఁబడియున్నది. వ్యవహారమందు సాధారణపుమాటకొఱకు ఒకసారి, అవశ్యప్రసంగమునఁదు రెండుసారులు, అత్యంతావశ్యప్రసంగమునందు మూఁడుసారులు ఉచ్చారణమగుచున్నది. అట్లు వేదముచే ముమ్మారు చెప్పఁబడుటవలన స్త్రీత్యాగము అత్యంతావశ్యకమని వేదముయొక్క అభిప్రాయము గనఁబడుచున్నది

కృపాళులైనఋషులు వివాహకాలమందు "సావధాన సావధాన" అని గట్టిగాచెప్పి, జనులను హెచ్చరించుచున్నారు. అయినను రామదాసస్వామివంటి విచారశీలుఁడుమాత్రము అట్టి ప్రసంగమునుండి తప్పించుకొనును; స్వాములకథ ఇట్లున్నది—

సజ్జనగడలోనుండిన రామదాసస్వామి వివాహమునకు నిలచియుండఁగా అంతరపటము పట్టినపుడు బ్రాహ్మణులు "అతి

సుముహూర్తసావధాన అతిసులగ్న సావధాన" అని అఱచిరి; అప్పుడు స్వామి తన సమీపముననున్న యొకబ్రాహ్మణుని అడిగెను—"సావధాన సావధాన" అనుచున్నారు; ఇదియేమి? అపుడు బ్రాహ్మణుఁడనెను—ఇప్పుడు రాక్షసి నీమెడమీఁద పడుచున్నది; కనుక నీవు సావధానుఁడవైయుండుము; ఏదైన నుపాయముండిన చేయుము. అని కృపామతిచే సర్వజ్ఞముని జనులు నిన్ను హెచ్చరించుచున్నారు. ఈబ్రాహ్మణునివచనము చెవినిఁబడఁగానే స్వామి పాఱిపోయెను; వాఁడు మరల వివాహము చేయలేదు

మూఢజనులైననో, ఎంతఅఱచినను వినరు; హెచ్చరిక పడరు. ఒకవేళ సావధానులైయే లగ్నప్రసంగమున మూత్రము కొంచెము చతురముగా ప్రవర్తించెదరు కాఁబోలు. దీనియం దిట్టియుత్ప్రేక్ష గలదు.

మొదలు మంగళసూత్రరూపమున గళమందు పాశము వేసెదరు. ఈరాక్షసి ఒకపాశమునకు చిక్కుపడదని మాలారూప ముస అనేకపాశములు, వానికిని నిలువదని ఎఱఁగి, తోడాలరూప మున పాదములకు బేడీలు, వడ్డాణరూపమున నడుమునకు బంధము, బులాకిరూపమున ముక్కుత్రాడు వేయుచున్నారు. మఱియు కంకణముచే హస్తములను, బొబ్బులపురులచే బొబ్బువులను, అక్షెల్లె కర్ణములను, హస్తపాదాంగుళములను భూషణ రూపముచే బంధనము చేయుచున్నారు. ఇట్లు వర్తించుటవలన వివాహప్రసంగమునందు చతురులని కనఁబడుచున్నది. అయిన కాలాంతరమందు మెల్లమెల్లఁగా చాతుర్యసావధానత్వము సర్వముపోయి, కేవలమూఢులై, తామె స్త్రీకి అధీనులగుదురు.

మంచిది, ఇట్టి అపవిత్ర రాక్షసికి మోహితుఁడగుటకు అచట ఏమియున్నది? సుఖమా? పురుషార్థమా? దుఃఖాధర్మములుదప్ప ఏమియు లేదు.

[యువతీసంగదుఃఖవర్ణనము]

కురూపిణియు, కర్కశయు నగు భార్యఁగలపతి అనుచున్నాఁడు—ఓదేవుఁడా! ఈదయ్యము నాకేపాపముచే నిచ్చితివి? దీనిభాషణముచూతమా వాయసీరుతముతోజతము; వినినయంతనే తలనొప్పి ఎత్తును; రూపముచూచిన ఓకిరింత వచ్చును; ఎక్కడపోయిన వెంటనే వచ్చును; ఏదైనచెప్పఁబోయిన కొట్టవచ్చును; చెప్పకుండిన మనస్సంపూర్తిగా దుర్దశ చేయును; ఇపుడు వైరాగ్యము లేక దానిత్యాగము పాపహేతువు. దానిసంగతికన్న చావుమేలు. ఇప్పుడేమిచేయుదును! ఎట్లుచేయుదును! ఎక్కడపోదును! ఇట్లు చింతచే పతి నిత్యదుఃఖితుఁడుగా నుండును.

ఇప్పుడు కురూపకర్కశస్త్రీదుర్గుణము ఇట్టిదనవలయుననిన సుందరీమధురభాషిణిదుఃఖము దీనికన్న అధికము—అది స్వయముగా వ్యభిచారాదిదుర్గుణవంతురాలుగానుండిన దానిదుఃఖము జగత్ప్రసిద్ధమే. అది సుందరి, సద్గుణవంతురాలుగా నుండిన దాని సౌందర్యమునుజూచి, ఇతరులూరకుందురావేమి? అనేకయుక్తుల చేత దానిని వ్యభిచారిణిగాఁ జేయుదురు.

దానిలో అత్యంతసుశీలయైన అది ఎప్పటికిని చెడదు; అట్లయినను దానిదుఃఖము వేఱుగానున్నది. దానిని జూచి, అనేకపురుషులకు సకామబుద్ధి ఉత్పన్నమగును; దానిచే అనేకక్లేశోపభోగమగును; సీతాహరణము, దమయంతీవియోగము, ద్రౌపదీ

మానభంగము ఇత్యాది పురాణోక్తకథలు మనస్సులోవచ్చినట్ట యిన సుగుణసుందరీస్త్రీక్లేశము తెలియనగును;

[యువతీసంగమువలన ధననాశము.]

దేవభక్తుఁడు దేవపూజ ఒకదినము విడిచినను విడుచును; ఒకఉపచారము తప్పిననుతప్పును; అయిన స్త్రీభక్తుఁడు స్త్రీపూజ తప్పుటలేదు; సంక్షేపించుటలేదు. తండ్రిశ్రాద్ధము నిలచిననిలు వనీ, భార్యాలంకారమందు న్యూనతచేయఁడు. ఈరీతిగా స్త్రీ ప్రీతికొఱకు మృష్టమృష్టపదార్థములందును, వస్త్రాలంకారాదు లందును ధననాశము ప్రసిద్ధమే.

[యువతీసంగతివలన స్వాతంత్ర్యనాశము, బుద్ధినాశము, ధర్మనాశము.]

యువతీరూపియైన కాఁపురి స్నేహరూపనాసారజ్జువును పతిరూపవృషభముముక్కునఁదగిల్చి తనఇచ్ఛనచ్చినట్లు త్రిప్పును. పంజరపుచిలుకవలె నేర్పఁబడినట్లు పురుషుఁడు మాటలాడును. ఎట్లు మయూరము నటించి, మయూరీమనోరంజనము చేయునో, అట్లు పతిరూపమయూరము చిత్రవిచిత్రవేషములు ధరించి, కాంతామనోరంజనము చేయును.

ఎపుడు కామాంధులగుదురో, అపుడు ఇద్దఱు వికలులై అమంగళనగ్నరూపమును ధరించి, నటింతురు. అపుడు ఆస్త్రీ స్వీయగానీ, పరకీయగానీ, వేశ్యగానీ, చండాలిగానీ దానిఎంగిలి అధరామృతమని నాకుటకు వెనుకఁదీయఁడు.

ఈరీతిగా స్త్రీసంగతి ధర్మనాశద్వారమున కేవల నరక దాత్రిగా నుండును.

[స్త్రీసంగతివలన వీర్యనాశము.]

నానావిధభోజనమువలన వీర్యము పుట్టును. ఆవీర్యరూప బింద్వాధీనముగా సకలజీవనబిందువులున్నవి; ఎప్పుడు మనస్సు మలమందు నివాసము చేయునో, అప్పుడు తమోగుణప్రభావము వలన ఉదాసపురుషుఁడుగూడ శోకముచేయును; ఎప్పుడు మనస్సు రుధిరమందు నివాసముచేయునో, అప్పుడు రజోగుణప్రభావము వలన అనేకవిధకల్పనాచింతలు చేయును. ఎప్పుడు మనస్సు బిందువునందు నివాసము చేయునో, అప్పుడు సత్త్వగుణప్రభావము వలన సకలశోకచాంచల్యనాశమై తన్ను బలవంతుఁడనుకొని, శుభకర్మమునందు ప్రసన్నుఁడై యుండును.

బింద్వాధిక్యమువలన సుందరకాంతి యగును ఎన్నినికి బిందునాశములేదో, వానికి వలీపలిత [1|2] రోగములు పుట్టవు. యోగి, ఖేచరీముద్రచే [3] ఏ బిందువుయొక్క రక్షణముచేయునో, ఏ బిందువుయొక్క ఆధిక్యమువలన యోగి అష్టమహాసిద్ధుల కధికారి యగునో, ఆయుత్తమోత్తమమైన బిందువును ఆకర్షణశక్తివలన స్త్రీ తనయందు బలముచే ఆకర్షించుకొనును. ఎట్లు గానుఁగ చెఱుకుయొక్కరసమును పిండుకొనియు పిప్పినివిడునదో, అట్లు స్త్రీ భుజరూపపాశముచే కట్టుకొని, తనగుహ్యాంగరూప ఘటము నిండినను మగనిని విడువదు.

1, 2 ఏరోగముచేత శరీరముయొక్క చర్మము ముడతలు పడునో, దానిని వలి, దేనిచేత రోమము శ్వేతమగునో, దానిని పలితమందురు.

3 లంబికాయోగస్థితికిని కొందరు ఖేచరీముద్ర యందురు. కొన నాలుకను తాలురంధ్రములోనికి చేర్చుటను లంబికాయోగమందురు. ఈ యోగముకొఱకు నాలుక పృష్ఠమూలమందు కొంచెము కత్తిరించుట ప్రాప్తమగును.

[స్త్రీయొక్కకఠోరత, పరాక్రమము. 1]

దానియొక్కకామళాంతిలో న్యూనత యయ్యెనేని రసము లేనిపిప్పిని కాల్చివేయునట్లు శబ్దరూపవహ్నిచే పతిని కాల్చి

1 ఒకయింటిలో ఆలుమగలకలహమైమె మగఁడు భార్యను తిట్టికొట్టి, నాసొమ్మంతయు ఇచ్చి పొమ్మనెను. ఆది తనమీఁదనుండిన సొమ్మంతయుఁ ఒలిచి పారవైచెను. తరువాత మగఁడు నాచీర ఇమ్మనెను. వెంటనే చీరవిచ్చి, వాని తలపైన పారవైచి, బైటికి నడిచెను. కలహము చేసిచేసి, ఆఁకలి ఎక్కువగుట వలన ఆట్లె దిగంబరముగా అన్నముకొఱకు గ్రామమంతయుఁ దిరిగెను. రాత్రి యగుటచే నందరు పండుకొనిరి. పిమ్మటనది శ్మశానమార్గమవలంబించెను. శ్మశానములో ప్రేతమొకటి కాలుచుండెను. ఆప్రేతముదగ్గరపడిన పిండి ప్రేతసంబంధమైన పెంకుయందలి నీళ్లతో కలిపి, రొట్టెచేసి, ప్రేతాగ్నిమీఁద కాల్చుకొని, ఆచ్చటనున్న కాలభైరవునిగుడిలో ప్రవేశించి ఆచ్చటిదీపములోనినూనె రొట్టె మీఁదవేసికొని, తినసాగెను. ఇదంతయుఁజూచి, ఆఁడుదానిపరాక్రమమునకు నివ్వెఱపడి, భైరవుఁడు తనచేయి ముఖముమీఁద ఉంచుకొనెను.

ఉదయమగుడు గ్రామస్థులు మగనికి బహుప్రకారముల బోధించిరి— ఆఁడుది ఏదోయొకయపరాధము చేసినను, మగవాఁడు క్షమింపవలెను. నీవు ఇట్లుపంపుట యోగ్యముకాదు. కోపముచే భావియందుపడిన, నీమీఁద చార్జి పచ్చును. పిమ్మట మగఁడు, అత్తమామలు, గ్రామస్థులు కోధముచేయుచు తిరిగి తిరిగి, భైరవునిగుడికి పోఁగా ఆక్కడ దిగంబరముగా పండుకొన్నది. ఆశ్చర్యపడి దానినిలేపి, సొమ్ముచీరయిచ్చి, పలుతెరంగుల బోధించి. ఇంటికి తీసికొనిపోయిరి.

అందరు గుడికి వచ్చినపుడు పాషాణమూర్తిచేయి ముఖముమీఁద చూచి, దేవునికి కోపమువచ్చినది. ఏమికీడు మూఁడునోయని భయపడి, ఇప్పుడేమిచేయవలెనని, చింతించుచుండిరి. అప్పుడాసావాసురాలు వేయిరూపాయ

వేయును [నీకు ఒక స్త్రీని సమాధానముపఱచుటకు సామర్థ్యము లేనియెడల వివాహ మెందుకుచేసికొంటివి? ఇత్యాది దుర్భాషణ రూపమైన యగ్నిచేత మనస్సును దహింపఁజేయును.] ముక్కు-త్రిప్పును; కనులు త్రిప్పును; మెటికెలు విఱుచును. సారాంశము కోటివజ్రసంఘాతముకన్న స్త్రీహృదయము చాలకఠోరము. [దీనినిగుఱించి, సుజ్ఞానినిజనులు ఘోషించి పలుకుదురు; ఎవ్వరు వినరు.]

అది తిరస్కరించి, ఎంతెంతవెనుకకు జరుగునో, ఈద్విపాద పశువు అంతంత సన్నిధిఁబోవ ప్రయత్నించును. అది ఎంతెంత ధిక్కరించునో, అంతంత తనభాగ్యోదయమనుకొనును.

ఈయవస్థ మూర్ఖుఁడగు నవిద్వాంసునకు మాత్ర మెగాదు; వేదశాస్త్రసంపన్నుఁడై, సభావిజయుఁడైన పండితుఁడుగూడ స్త్రీ సమ్ముఖమున నుండినపుడు ఉక్తియుక్తులన్నియు మఱచి, ఐంద్ర జాలికునిగోతివలె అది ఆడించునట్లు ఆడును. ఒకానొకప్పుడు శ్రుతిస్మృతిస్మరణమయినట్టియైన క్షణమాత్రము ఖేదమును బొందితి, త్యాగేచ్ఛ చేయును; అప్పుడది యూరకుండునాయేమి! భృకుటీరూపధనుస్సు వక్రించి, విషదిగ్ధకటాక్షశరములఁ గ్రుమ్మరించి, పతిరూపమృగమును విద్ధించును.

లిచ్చిన నేను చేయియెప్పటివలె చేసెదనని చెప్పెను. అందరు చందావేసికొని, ఇచ్చిరి. పిమ్మట జనులందఱిని వెంటఁబెట్టుకొని గుడికి పోయి, చీరవిచ్చి, వెండ్రుకలు ముఖముపైఁబఱచుకొని, భైరవుఁడును భయపడునట్లు పెద్దపెట్టున ఆఱచెను—ఏమి? చేయి క్రిందపంచుచున్నావా? లేక దగ్గఱకు రానా? అప్పుడు భైరవుఁడు భయముచే చేయి క్రిందికి పంచెను. స్త్రీపరాక్రమమునకిదియొక నిదర్శనము.

స్త్రీయెదుట తద్జ్ఞుఁడైన విద్వాంసుని దీగతి; అవిద్వాంసునిగతి ఏమిచెప్పవలెను? ఇట్టి స్త్రీమోహితపురుషుఁడు భవదుఃఖమునుండి ఎన్నఁడు తొలగును? ఎన్నఁడును తొలగఁడు.

ఆహా! స్త్రీసంగతివలన ఇదివరకు ఎవ్వనికైన హితమైనదా యేమి? ఎవ్వనికిని కాలేదు. సంగతియో, దూరముగానుండనీ; పరాక్రమశాలులైన సుందోపసుందులు, భస్మాసురుఁడు, రావణుఁడు, దుర్యోధనుఁడు మొదలగువారు కేవల స్త్రీవాంఛవలననే సమూలనాశమును బొందిరి. కనుక కురూపిణిగానీ, సుందరిగానీ, స్వీయగానీ, పరకీయగానీ, లేక వేశ్యగానీ స్త్రీ సర్వప్రకారములను త్యాజ్యమే.

[పుత్రదుఃఖవర్ణనము.]

పుత్త్రుఁడులేనిచో నొకదుఃఖము, పుట్టిన నొకదుఃఖము, చచ్చిన నొకదుఃఖము, బ్రతికిన నొకదుఃఖము. సారాంశము—భావస్థానమందుండనీ, అభావస్థానమందుండనీ పుత్త్రుఁడు దుఃఖహేతువే. చూడు! గర్భధారణమైనపుడు ఈగర్భమునిలుచునాపడునా? నిలచిన ఇదేమి పుత్త్రుఁడా, పుత్త్రికయా? ఇట్లు చింతచేయుచుచేయుచు తొమ్మిదినెలలునిండిన సూతికచింత, నిర్విఘ్నప్రసవచింత, ఆఱవదినమునరకు షష్ఠిచింత, విషమస్థానవృత్తిగ్రహచింత, తల్లికి పాలులేనిచో ధాత్రిచింత, శిశువు స్తనపానముచేయకుండిన చింత, దంతోద్గమనచింత, ఔషధమునూరుచింత.

తాను కర్మనిష్ఠబ్రాహ్మణుఁడుగానీ, గొప్పదీక్షితుఁడుగానీ పుత్త్రునికొఱకు తనకులధర్మమును విడిచి, దృష్టితీయించుటకొఱకును, మంత్రోపచారముకొఱకును హీనజాతులను ప్రార్థనా

పూర్వకముగ ఇంటికిఁదెచ్చుట, ఎల్లమ్మ గొల్లమ్మ హైసోబా మొద లగు క్షుద్ర దేవతలను బూజించుట, ధానకునిచే [1] డక్కలను గొట్టించుట, పశుపక్ష్యాదుల బలియిచ్చుట, అభక్ష్యపదార్థమును భక్షించుట మొదలైన అధర్మములు చేయుచున్నాఁడు.

దానినుండి బ్రతికిన బడికిపోవుచింత, బడిలోనెవ్వరొకొట్టిన చింత, ఎవ్వరినొకొట్టినచింత; మందబుద్ధియై విద్వాంసుఁడుగాక యుండినచింత, విద్వాంసుఁడై వ్యవహారదక్షుఁడుగాకుండినచింత, ద్యూతము మద్యపానము స్త్రీలోలత మొదలైన దుర్వ్యసనచింత.

ఈప్రకారముగా అనంతానర్థములచే రక్షణముచేయఁగా చేయఁగా ఒకానొకప్పుడు లోకాంతరగతుఁడైన ఆదుఃఖము మృతపుత్రునకే తెలియును; జీవత్పుత్రాపుత్రకుల తర్కములోనె రాదు. ఎట్లనఁగా—ప్రసూతిదుఃఖము వంధ్యాతర్కమందె రాదు.

ఒకవేళ సర్వదుఃఖములుగడచి, తారుణ్యమువరకుబ్రతికిన అప్పుడు ఆదుఃఖము వేఱుగానెయున్నది—ఎవరు ఆజన్మదుఃఖము ననుభవించి, లాలనపాలనముచేసిరో, వారికి తృషయైన నీళ్ళిచ్చుటయే కష్టము అత్తమామలు తిట్టుదురని రాత్రిచెప్పిన భార్య మాటవిని, సుపుత్రుఁడైనచో తల్లితండ్రులముఖము చూడకయే అల్లేలేచిపోవును. కుపుత్రుఁడైన ప్రాతఃకాలమున లేచి, తలి

---

1 ధానకుఁడు ఆనఁగా కుమ్మరవాఁడు, వేఁటకాఁడు; దయ్యము ప్రకటమగుటకొఱకు డమరకమును వాయించువాఁడు. గర్భిణిస్త్రీ చచ్చినచెనుక దానికడుపునందు ఏ గర్భము గలదో, తచ్చర్మముచేత సిద్ధమైన డమరకము వాయించునపుడు దయ్యము ప్రకటమగుచున్నది; ఆ డమరకమునకు డాంక మనుచున్నారు. ఈసంగతి మహారాష్ట్రదేశమందు ప్రసిద్ధము.

దండ్రులను తిట్టికొట్టి, ధనధాన్యములఁ దీసికొని, వేఱొకచోటికి పోయియుండును. తలిదండ్రులు తుదచేత చచ్చినను మరల ముఖమును జూడఁడు.

ఒకానొకఁడు ఇట్లుడుగును—తలిదండ్రులను సేవించు నట్టి సద్గుణసంపన్నుఁడైన సుపుత్త్రుఁడు ఎవ్వఁడైననుండఁడా ఏమి? ఉండును; ఉండిన వానిదుఃఖము ఎల్లరిదుఃఖముకన్న అధికము. చూడు—జీవవంతుఁడుగానుండిన క్షణభంగురసంసారానుభవ మగుటవలన తలిదండ్రులకు వానిమరణవిషయమందు సామాన్య చింత ఉండనేయుండును. ఏదేని గ్రామాంతరమునకుఁబోయిన వచ్చువరకు వియోగదుఃఖము సహింపదు; రోగముతోపడిన అన్నపానాదులు రుచింపవు; స్వప్నమందు వానిప్రేతమే ఎదురగును; రోగమందే పరలోకవాసియైన వానిదుఃఖము వర్ణించుటకు సహస్రముఖుఁడైన శేషుఁడును సమర్థుఁడుగాఁడు దాని దృష్టాంతముకొఱకు శ్రీమద్రామాయణమునందు అత్యంతసుపుత్త్రుఁడైన శ్రవణునిమరణకథ జ్ఞాపకమునకుఁ దెచ్చుకొన్నఁ జాలును. ఈప్రకారముగా విచారముచేతఁ జూచినట్టయిన కుపుత్త్రుఁడుగానీ, సుపుత్త్రుఁడుగానీ, లేక అత్యంతసుపుత్త్రుఁడుగానీ పుత్త్రుఁడో సదా దుఃఖరూపుఁడే.

అట్టి పుత్త్రకథవిని, యొకఁడాక్షేపించెను—పుత్త్రుఁడు దుఃఖదాతయనిన కన్యవలన దుఃఖమేమియు లేదుగదా? వాఁడిట్లు తెలియవలయును— పుత్త్రికాతాపము పుత్త్రతాపముకన్న దళాధికముగా నున్నది; దానియందు తలిదండ్రులకు సర్వత్రానుభవ ముండనేయున్నది. "పుత్త్రాద్దశగుణా కన్యా" అని పురాణవచనమున్నది. దానిస్పష్టతకొఱకు జగద్గురువైన శ్రీకృష్ణపరమా

త్తుఁడు పోడశసహస్రస్త్రీలకు ప్రత్యేకముగా ఒక్కొక్కలేకు పదుగురుపుత్త్రులను, ఒకకన్యను ఇచ్చెను. ఈరీతిగాఁ జూచిన కన్య యొద్ద లేక పుత్త్రునియొద్ద సుఖేచ్ఛఁగలవానిని మూర్ఖశిరోమణి యనవలయును.

[ధనదుఃఖవర్ణనము.]

విద్యారణ్యస్వాములు చెప్పియున్నారు—

"అర్థానామార్జనే క్లేశ స్తథైవ పరిపాలనే,
నాశే దుఃఖం వ్యయే దుఃఖమ్ ధిగర్థాక్ లేశకారిణః." 1

శ్రీమద్భాగవతైకాదశస్కంధమున కదర్యవ్యాఖ్యాన మందు చెప్పఁబడియున్నది— పంచదశానర్థములచే ఒకయర్థము ప్రాప్తమగును; [1] దానిసంపాదనముకొఱకును, రక్షణముకొఱకును అనేకకష్టములు, అధర్మములు చేయవలసివచ్చును; పోయినయెడల ఏడ్చుచుఁ గూర్చుండవలసివచ్చును; ఇట్టి సర్వానర్థములకు కారణమైనది ధనము.

[భర్చ్ఛవుయొక్క అరణ్యగమనము.]

ఈప్రకారముగా భర్చ్ఛవు మనస్సులో విచారించి, స్త్రీధనపుత్త్రాదిత్యాగము చేసి, కౌపీనము ధరించి, సర్వాంగము భస్మము

1 ధనమునందు పంచదశానర్థములు ఇట్లున్నవి—

(1) ధనప్రాప్తికొఱకు— i చౌర్యము ii హింస iii అనృతభాషణము iv దంభము v లోభము vi క్రోధము.

(2) ప్రాప్తధనమందు— i గర్వము ii అభిమానము iii స్నేహత్యాగము iv ద్వేషము v అవిశ్వాసము vi అసూయ vii స్త్రీవ్యసనము viii మద్యపానము ix జూదము.

చక్కొని, ఏకాంతవనమునకు పోయి, ఒకవృక్షముక్రింద భగవద్ధ్యానము చేయుచుఁగూర్చుండెను.

[రాజునకు భర్తృదర్శనము.]

తరువాత కొన్నిదినములకు రాజు మృగయావినోదమున అరణ్యమున సంచరించుచుండఁగా ఒకవృక్షముక్రింద విభూతి చర్చితుఁడై, ధ్యాననిష్ఠోపవిష్టుఁడైన భర్తృహరిని స్వనేత్రముల తోనె అవలోకించెను; ఇంతలో భర్తృహరి ప్రేతయైనాఁడను పూర్వశ్రుతకల్పితకథాస్మృతియై, "వీఁడు ప్రేతుఁడు; నన్నిపుడు భక్షించును" అనుకొని, రాజు పలాయనముచేసెను.

[పూర్వసంగతి గురూపదేశము.]

ఏమిఆశ్చర్యము? వంచక [1] జనులప్రతారణశక్తియేమని చెప్పనగును! వంచకజనులమాట విశ్వసించి, ఇంద్రియజన్యజ్ఞానమైన రాజు బ్రతికియున్న భర్తృహరిని భూతమనుకొని పలాయనముచేసెను ఈరీతిగా భేదవాదిపామరజనులమీఁద విశ్వాసముంచి, వారిమాటలు సత్యములని తలంచుజనులు అద్వైతమగు సచ్చిదానందసుఖమును అంతరించుకొని, జన్మమరణరూపమగు దుఃఖములను ఉపభోగింతురు.

అందువలన ఓశిష్యుఁడా! ఇట్టి భేదవాదిజనులసంగమే చేయకుము; దుర్దైవమువలన నెప్పుడేని సంభవించిన వారిమాట వినకుము; ఒకానొకప్పుడు చెవులందుపడిన, ఎట్లు అజ్ఞానమువలన విషముతిన్న వాఁడు తత్ప్రతీకారమౌషధము తీసికొని ప్రక్రియ వేయునో, అట్లు ధిక్కారపూర్వకముగా వారిమాటలత్యజింపుము.

1 శఠుఁడు, మోసగాఁడు.

ఎదివరకు భేదవచనసంస్కారము అంతఃకరణమందుండునో, అది వరకు అద్వైతబ్రహ్మజ్ఞాన మగుటయేలేదు. ఈప్రకారముగా భేదవచనయోగ్యతి, జైనవచనయోగ్యతకన్న నీచముగానున్నది; కనుక భేదవచనము పరిత్యజించినవానికే సద్గురుకృపవలన మహావాక్యార్థజన్యబ్రహ్మజ్ఞానము ప్రాప్తమగును; ఇతరునకుఁగాదు.

ఈస్థానమందు ఎవ్వఁడేని ఆక్షేపించును—"మహావాక్యమునకు గురుముఖమున శ్రోత్రసంబంధమయినయెడల తత్కాలమందే బ్రహ్మజ్ఞానము తానే యగును." అనునీసంగతి పూర్వము ద్వితీయతరంగమందు ప్రతిపాదింపఁబడినది; ఇచ్చట భేదవచనసంస్కారరహితపురుషునకే బ్రహ్మజ్ఞానమగును; ఇతరునకుఁగాదని చెప్పితిరి; దానివలన రెండువచనములందు పరస్పరవిరోధ మగుపడుచున్నది; లేక పూర్వోక్తి బాధితముగా నగుపడుచున్నది?

దానికి సమాధానము—భేదవచనసంస్కారసహితపురుషునకు మహావాక్యమువలన బ్రహ్మజ్ఞానమైనను అది దృఢాపరోక్షజ్ఞానము గామివలన వానికి భర్తృదృష్టరాజునకువలె మరల అసంభావనావిపరీతభావనలు పుట్టును; భేదసంస్కారరహితపురుషునకుమహావాక్యముచేత దృఢాపరోక్షజ్ఞానమగును; కనుక అట్టి దృఢజ్ఞానమైనవానికి అసంభావనాదులు పుట్టవు. ఈ విధముగ రెండువచనములకు పరస్పరవిరోధములేదు; ఏవచనమును బాధితముగాదు. నిరర్థకమును గాదు. మతేమనఁగా—రెండువచనములును పరస్పరావిరోధములు, అబాధితములు, సార్థకములుగా నున్నవి.

[157. మిథ్యయొక్కనాశము మిథ్యవలన.]

ఓశిష్యుఁడా! నీవు అడిగితివి—వేదగురువులు మిథ్య

యనిన వారిచే భవదుఃఖముయొక్క ఛేదము ఎట్లగును? ఓయి! మిథ్యాభవదుఃఖముయొక్క నాశము మిథ్యావేదగురువులచేతనె కావలయును; సత్యవేదగురువులవలన కాజాలదు. దీనికి దృష్టాంతము ఒకకథ చెప్పెదను వినుము—

స్వర్గమందు సురేంద్రునివలె భూమండలమునందు సకలైశ్వర్యసంపన్నుఁడు, అత్యంతపరాక్రమవంతుఁడు అయిన ఒక రాజుండెను అత్యున్నతమును, అతిసుందరమును అగు వాని గృహముచుట్టు భీమపరాక్రములైన కావలివారు కాచుచుందురు. అందువలన రాజాజ్ఞలేక ఒకపక్షియైన లోపల ప్రవేశించుటకు అసాధ్యమై యుండెను. ఇట్టినగరిలో, హంసతూలికాతల్పముపై రాజు నిజకాంతాసహితుఁడై శయనించి యుండెను.

అప్పుడు స్వప్నములో రాజుయొక్క పాదమును ఒకజంబుకము గట్టిగా కఱచి పట్టుకొనెను. ఎవ్వరైనవచ్చి; జంబుకమును చంపుఁడోయని రాజు ఘోషించెను; అయిన నెవ్వరును రాలేదు. అప్పుడు రాజు దానిశిరముపై తానె యొకకట్టె పట్టుకొని, గట్టిగా కొట్టెను. దానివలన జంబుకముమాత్రము చచ్చెనుగాని దాని కాటువలన గాయమై రక్తము కాఱుచుండెను. అప్పుడు రాజు కుంటుచుకుంటుచు దానిమాన్పుకొనుటకు ఒకవైద్యునియొద్దకు పోయెను. వైద్యుఁడు ఒకకాని ఇచ్చిన మందిత్తుననెను. అయినను రాజునొద్ద కానిలేకపోయెను. దానికై ఇల్లిల్లుభిక్షమెత్తుచు పోయెను. అయిన వానికెవ్వరును ఇయ్యరైరి అంతట రాజు వైద్యునే ధర్మార్థముగా మందియ్యరాయని బహుప్రకారముల యాచించెనుగాని వాఁడు వానిని ధిక్కరించెను.

పిమ్మట రాజు ఆశాభంగుఁడై తనలో తా ననుకొనెను—

మాతాపిత్రులుగాని, దారాపుత్రులుగాని అందఱును తమ కుప యుక్తమైనవే ఆప్తులు. స్వార్థసాధనముగాకున్న ఎవరికెవరు? అందులో అన్యుఁడైన ఈ వైద్యుఁడు స్వార్థసాధనముగాక దాక్షిణ్యమేల కలిగియుండును? తనకర్మమును తానె యుప భోగింపవలెను. అని విచారించి, దుఃఖించుచు పోయెను. మార్గ ములో నొకచైరాగి, దీనుఁడైనరాజును గని కరుణించి, యొకఆకు పసరు ఆ గాయమునకు పూసెను; వెంటనే గాయము మానెను.

ఇంతలో రాజు మేలుకొనెను. కనుదెఱచిచూడ జంబు కము లేదు, దండము లేదు, గాయము లేదు, చైరాగిలేఁడు, మందు లేదు, తాను తనసుందరతల్పముమీఁద శయనించియుండెను.

ఓశిష్యుఁడా! చూడుము—స్వప్నమందు ఎప్పుడు రాజు సమీపము మిథ్యాజంబుకము పొందెనో, అప్పుడు ఆ జంబు కము సత్యయోధునివలన అడ్డగింపఁబడలేదు; దానినికొట్టుటకు సత్యశస్త్రసహితసత్యయోధులు వచ్చుటకొఱకు రాజు అఱచెను; ఎవఁడును సత్యయోధుఁడువచ్చి, సత్యశస్త్రముచేత దానిని కొట్ట లేదు; రాజు ఒకమిథ్యాదండముచేతనే దానిని కొట్టెను; రాజు నకు కలయందు కల్లగాయమైనపుడు సత్యమైన వీవ్రణవైద్యుఁ డేని దానిని మానుపలేదు; రాజే మిథ్యావ్రణవైద్యునొద్దకు పోయెను; వాఁడొకకానియడిగెను; సత్యమగు అనంతకోశముండి నను రాజునకు ఒకకానియును చిక్కలేదు. తుదకు భిక్షమెత్తి నను ఒకకాని దొరకలేదు; అపుడు రాజున కొకమిథ్యామని మిథ్యౌషధ మిచ్చెను; దానిచే గాయము మానెను.

ఇటువంటి స్వప్నము అందఱికిని అనుభవసిద్ధమే. జాగ్రత్స్వ ప్నార్థము స్వప్నమందు ఎవ్వరికిని యెన్నఁడేని ఉపయుక్తము

గాదు. అట్లు మిథ్యయైన సంసారదుఃఖముయొక్క నాశము మిథ్యావేదగురువులవలన అగుచున్నది; సత్యవేదాపేక్ష లేదు, సత్యగుర్వపేక్షయు లేదు. [యత్రొనురూపో హి బలిః]

158. మృగజలము, తృష వీనియందు సత్తయొక్క భేదము.

వేదగురువులు మిథ్యయని యంగీకరించి, వారివలన సంసారదుఃఖముయొక్క నాశము అంగీకరించినపిమ్మటి మృగజలమువలన తృషానాశము గావలయును? అని శంక శిష్యుని చేత చేయబడినది. దానికి శ్రీగురువు సమాధానము చెప్పనారంభించెను—

ఓశిష్యుఁడా! మృగజలమువలన నీరువట్టు శమింపకున్నను మిథ్యావేదగురువులవలన మిథ్యాభవదుఃఖనాశము ఘటిల్లును; ఈస్థానమందు నీదృష్టాంతము యోగ్యము గాదు; విషమముగానున్నది. ఏలాగుననఁగా—మృగజలము, తృష వీనిసత్తయందు భేదమున్నది; అట్లు వేదగురువులు, సంసారదుఃఖము వీనిలో సత్తాభేదము లేదు.

159. సమసత్తగల[1] పదార్థములకు తమలోతమకు సాధకబాధకత.

భవదుఃఖమునకును, వేదగురువులకును సమసత్తయనఁగా ఏకసత్త అగుటవలన వేదగురుద్వారమున భవదుఃఖముయొక్క

1 ఇచ్చట ఈశంక యున్నది—సమసత్తగలపదార్థములే తమలోతాము సాధకబాధకములుగా నుండును; ఈనియమములేదు; విషమసత్తగల పదార్థములను కొన్నికొన్నిస్థలములందు సాధకబాధకములుగా నుండును. ఏలయన—సర్వత్రారోపము [అధ్యాసము] యొక్క సత్త అధిష్ఠానముకన్న విష

ఛేదమగును. దేనికి దేనితో సమసత్తగలదో, దానికి దానిచేత సాధకబాధకతలు ఘటిల్లును. ఎట్లనఁగా—మృత్తికకును, ఘటము

మముగా నున్నది. తత్సాధకత [కారణత] ఆధిష్ఠానమందున్నది. ఎట్లనఁగా—కల్పితరజతముయొక్క ఆధిష్ఠానమైనశుక్తికి వ్యావహారికసత్తగలదు; మఱియు రజతమునకు ప్రాతిభాసికసత్త గలదు; ఈ ప్రాతిభాసికసత్తగల రజతముయొక్క సాధకత శుక్తియందున్నది. లేక జగత్తునకు అధిష్ఠానము బ్రహ్మము; దానికి పరమార్థ సత్తగలదు; జగత్తునకు వ్యావహారికసత్తగలదు; ఈవ్యవహారసత్తగల జగత్తుయొక్కసాధకత బ్రహ్మమందున్నది; ఇచ్చట విషమసత్తగలదియు సాధకమగును; మఱియు అంతఃకరణవృత్తిరూపమగు శుక్తియొక్క యథార్థ జ్ఞానమువలన జ్ఞానసహితరజతముయొక్క బాధయగును; అచ్చట జ్ఞానసహిత రజతమునకు ప్రాతిభాసికసత్తగలదు; శుక్తిజ్ఞానమునకు వ్యవహారసత్తగలదు; ఇట్లు విషమసత్తగలదియు బాధకమగును. కనుక ఉక్తనియమము అసంగతము?

దానికిది సమాధానము—కేవలశుక్తి, లేక బ్రహ్మము క్రమముగా రజతముయొక్క, లేక జగత్తుయొక్క కల్పితాధిష్ఠానము గాదు; మఱే మనఁగా—తూలావిద్యాసహితమైన శుక్తి, లేక మూలావిద్యాసహితమైన బ్రహ్మచైతన్యము అధిష్ఠానమగుచున్నది. కొన్నిస్థలములందు విశేషణధర్మమునకు విశిష్టమందు వ్యవహారమగును; ఈనియమము చేత ప్రాతిభాసికతూలావిద్యా సహితమైన శుక్తి, లేక శుక్త్యవచ్ఛిన్న [విశిష్ట] చైతన్యమును ప్రాతిభాసిక మందురు; వ్యావహారికమూలావిద్యావచ్ఛిన్న [విశిష్ట] బ్రహ్మచైతన్యమును వ్యావహారికమందురు. [ఇచ్చట అవిద్య ఉపాధిగాని, విశేషణము గాదు; అట్లయినను అవివేకిజనులదృష్టిచేత విశేషణముపలె ప్రతీతమగుటవలన విశేషణ మందురు. మఱియు ఆవిశేషణముచేత విశిష్టచైతన్యమందురు.] ఆ అవిద్యా ధర్మమైన ప్రాతిభాసికతకును, మఱియు వ్యావహారికతకును తమతమవిశేష్య [ఆశ్రయ] మైన శుక్తియందు మఱియు బ్రహ్మమందు వ్యవహారమగుచున్నది; కనుక ఇచ్చట విషమసత్తగలది సాధకము గాదు; సమసత్తగలదియె సాధక ముగా నున్నది.

నకును సమసత్తగలదు; కనుక మృత్తిక ఘటమునకు సాధకము. అగ్నికిని, కాష్ఠమునకును సమసత్తగలదు; కనుక అగ్నికాష్ఠమునకు బాధకము. [సాధకమనఁగా కారణము; బాధకమనఁగా నాశ

పంచపాదికాకారులరీతిగా తూలావిద్య మూలావిద్యకన్న భిన్నము గాను; గనుక తన్నివృత్తి శుక్తిజ్ఞానమువలనఁ గాదు; బ్రహ్మజ్ఞానమువలననే అగును; అయినను వ్యావహారికాంశగకరణవృత్తిరూపమైన శుక్తియొక్క యథార్థజ్ఞానమువలన శుక్తినిష్ఠతూలావిద్యయొక్కయు తిరస్కారమగును; కనుక దానికార్యమైన జ్ఞానసహితరజతముయొక్కయు తిరస్కారమగును; కాఁబట్టి ఇచ్చట నిషమసత్తగలది బాధకము గాదు.

ఈసమాధానము ప్రసంగానుసారముగ నున్నది. విచారదృష్టిచేత చూచినట్టయిన అధిష్ఠానరూపసాధకమో, విషమసత్తగలదియే యగును; సమసత్తగలది గాదు. ఇది ఒకనియమము. మఱియు మిథ్యాజ్ఞానముగూడ మిథ్యావస్తువునకు బాధకమగును; ఇది ఒకనియమము. అధిష్ఠానజ్ఞానరూపబాధకమందు నియమములేదు; అది కొన్నిస్థలములందు విషమసత్తగలది యగును; కొన్ని స్థలములందు సమసత్తగలదియగును. చూడుఁ—

(1) శుక్తిరజతమునకు బాధకము శుక్తిజ్ఞానము; స్వప్నజగత్తునకు బాధకము జాగ్రజ్ఞానము; ఇచ్చట విషమసత్తగలదు.

(2) వ్యావహారికమైన జగత్తునకు బాధకము పృత్తిరూపబ్రహ్మజ్ఞానము; ఇచ్చట సమసత్తగలదు.

ఆందువలన ఇచ్చట చెప్పిననియమము ఏది గలదో, [సమసత్తయందు సాధకతబాధకత; ఈనియమము] అది అధిష్ఠానరూపసాధకపదార్థమును, జ్ఞానరూపబాధకపదార్థమును [అధిష్ఠానవివర్తములపదార్థములను] విడిచి, అవశేషమైన సకల [ఆరంభమును, పరిణామమును] పదార్థములను విషయము చేయునది మాత్రమని తెలియవలెను.

కము.] మృగజలమునకును, తృషకును సమసత్త లేదు; కాఁబట్టి మృగజలము తృషకు బాధకము గాదు.

ఈస్థానమం దీరహస్యము గలదు— చైతన్యమందు పరమార్థసత్త యొకటియే గలదు. మఱియు చైతన్యభిన్నమైన సకల మిథ్యాపదార్థములందు ద్వివిధసత్త గలదు— మొదటిది వ్యావహారికము, రెండవది ప్రాతిభాసికము.

160. సత్త్రయవిచారము.

ఏ పదార్థమునకు బ్రహ్మజ్ఞానములేక బాధ గానేరదో, బ్రహ్మజ్ఞానమువల్లనే బాధయగునో, ఆపదార్థమందు వ్యవహారసత్త చెప్పఁబడియున్నది; ఆ వ్యవహారసత్త ఈశ్వరసృష్టియందుఁ గలదు; ఏలయన— దేహేంద్రియాదిప్రపంచరూపమైన ఏ యీశ్వరసృష్టి గలదో, దానికి బ్రహ్మజ్ఞానములేక బాధ గానేరదు; బ్రహ్మజ్ఞానముచేతనే బాధ యగును. [ఈశ్వరసృష్ట పదార్థములకు బ్రహ్మజ్ఞానములేక నాశమయినను బ్రహ్మజ్ఞానము లేక బాధ గానేరదు.]

బాధయనఁగా అపరోక్షమిథ్యానిశ్చయము; ఆనిశ్చయము ఈశ్వరసృష్టపదార్థములందు బ్రహ్మజ్ఞానముకన్న మొదలు ఎవరికిని గాఁజాలదు; బ్రహ్మజ్ఞానానంతరమే గాఁజాలును; కనుక మూలావిద్యాకార్యమైన ఈశ్వరసృష్ట జాగ్రత్పదార్థములు వీవి గలవో, వానియందు వ్యవహారసత్తగలదు. [జన్మమరణబంధమోక్షాది వ్యవహారము చేయునట్టి సత్తయనఁగా అస్తిత్వము వీది గలదో, అది వ్యవహారసత్త]

బ్రహ్మజ్ఞానములేకయు దేనికి బాధయగునో, ఆపదార్థమందలిసత్తను ప్రాతిభాసికమందురు. ఎట్లనఁగా— బ్రహ్మజ్ఞానము

లేకయు శుక్తిరజ్జ్వాదులజ్ఞానమువలన రజతసర్పాదులయొక్క బాధయగును; కనుక వీనియందు ప్రాతిభాసికసత్త యున్నది. [ప్రాతిభాసికమనఁగా ప్రతీతిమాత్రము సత్తయనఁగా అస్తిత్వము] ఈతూలావిద్యా [1] కార్యమైన రజతాదిపదార్థములకు

1 ఘటాదిజడపదార్థోపహితమైతన్యమును ఆచ్ఛాదనము చేయుచు నైన అవిద్యనే తూలావిద్యయందురు. దానిని ఆవస్థాజ్ఞానము, లేక అంశాది దోషము గల అవిద్యయని చెప్పుదురు. ఆ తూలావిద్య అంశభేదమువలన నానాగా నున్నది; మఱియు భిన్నభిన్ననానాపదార్థముల ఆవరణము చేయు చున్నది. యద్ఘటాదిపదార్థాకారము అంతఃకరణవృత్తి యగునో, తత్పదార్థాచ్ఛాదకమైన తూలావిద్యయొక్క అంశము సత్తమగును. ఎప్పుడు వృత్తి అన్యదేశమందు పోవునో, అప్పుడు ఆచ్ఛట మరల ఆయవిద్యాంశము ఉత్పన్నమగును. ఈతూలావిద్యానాశముకొఱకు బ్రహ్మజ్ఞానాపేక్ష లేదు; ఆది ప్రాతిభాసికసత్తగలదగుటవలన ఘటాదికముయొక్క జ్ఞానమువలన తన్నాశమగుచున్నది.

పద్మపాదాచార్యులనెను—మూలావిద్యయే తూలావిద్య; భిన్నము గాదు. వీరిమతమందు లోకసమూహాముయొక్క మధ్యమందు పిడుగుపడుట చేత సర్వలోకము వెనుకకు జరుగును; మరల నొకటిగా చేరును. అట్లు ఏపదార్థాకారము అంతఃకరణవృత్తి యగునో, తత్పదార్థాకారమైన అవిద్య దానిచేత తిరోహితమగును [వెనుకఁబడును.] మఱియు నెప్పుడు వృత్తి అన్యదేశమందు పోవునో, అప్పుడు ఆయవిద్య మరల అచ్చట చేరును. ఆ మూలావిద్య బ్రహ్మజ్ఞానములేక నాశము గానేరదు; అయిన స్వప్నపదార్థము, మఱియు కల్పితసర్పాదిపదార్థము అవిద్యానాశములేకయు విరోధిపదార్థమయొక్క జ్ఞానమువలన మూలావిద్యయందు లయరూపనాశమును పొందును.

ఇది ప్రసంగానుసారముగా తూలావిద్యావర్ణనము చెప్పఁబడినది.

ప్రతీతికాలమందుమాత్రము అస్తిత్వ మగుటవలన వీనిసత్తను ప్రాతిభాసిక మందురు.

దేనికి మూఁడుకాలములందును బాధకానేరదో, దాని సత్తను పారమార్థిక మందురు. చైతన్యముయొక్క బాధ ఎప్పుడును ఏరీతిచేతను గానేరదు; కనుక చైతన్యమందు పరమార్థ సత్తగలదు. [రజ్జుసర్పాదులకును, స్వప్నపదార్థములకును ప్రాతిభాసికసత్త; ఈశ్వరసృష్టపదార్థములకు వ్యవహారసత్త; ఒక్క చైతన్యమునకుమాత్రము పరమార్థసత్త]

161. వేదగురు భవదుఃఖములు సమసత్తగల
వగుటవలన వేదగురువులచే భవదుఃఖనాశము

ఉక్తప్రకారముగా వేదగురువులును, సంసారదుఃఖమును ఏకమైన వ్యవహారసత్తగలవగుటవలన సమసత్తగలవిగా నున్నవి; అందువలన మిథ్యావేదగురువులచే [1] మిథ్యాభవదుఃఖనాశము ఘటిల్లినది. ఈతృప్పిపాసలు ప్రాణధర్మమై, ప్రాణమునకును, తద్ధర్మ

---

1 యద్యపి మిథ్యావేదగురువులవలన మిథ్యాభవదుఃఖనాశము సంభవించినది. మఱియు ఇట్లంగీకరించుటవలన సిద్ధాంతమునకు హానియులేదు. తథాపి వేదగురురూపమైన ఇష్టపదార్థమును మిథ్యయనిచెప్పుట అయోగ్యము. మఱియు జగత్సత్యత్వవాదులయొక్క ఉపహాసమునకు విషయమగును; మంద బుద్ధి జిజ్ఞాసువులకు విచిత్తతకును కారణమగును; కనుక మిథ్యోక్తి ఖండనము చేసినను సిద్ధాంతభంగము గానట్లు అన్యోక్తి చెప్పుచున్నాము—

వేదగురువులను మిథ్యయనువారలను అడుగపలయును—శిష్యునిదృష్టి చేత వేదగురువులు మిథ్యయా? లేక గురుదృష్టివలననా? శిష్యదృష్టివలననని చెప్పినపుడు ఆశిష్యుడు జ్ఞానియా? అజ్ఞానియా?

ములకును బ్రహ్మజ్ఞానము లేక బాధగామివలన వానిలో వ్యవహారసత్త గలదు; మృగజలమునకు బ్రహ్మజ్ఞానము లేకయు మరు

జ్ఞానియనిన వానికి శిష్యత్వము సంభవింపదు; యద్యపి ఉపదేష్ట గుర్వాపేక్షవలన సర్వజ్ఞానులకు శిష్యత్వము గలదు; తథాపి వానికి జ్ఞానాధికారమగుటవలన శిక్షకు యోగ్యమైన శిష్యత్వము గాదు.

ఆ శిష్యుఁడు అజ్ఞానియనినప్పుడు వానికి మిథ్యయని ఎఱుఁగఁబడిన వేదగురువులందు శ్రద్ధాపూర్వకముగ ప్రవృత్త్యసంభవమువలన బోధప్రాప్తి దుష్కరము. లేక అజ్ఞానిపురుషునకు వేదాంతశ్రవణముకన్న మొదలు ఏ జగత్పదార్థమందు మిథ్యాత్వబుద్ధి సంభవింపదు. ఈరీతిగా శిష్యునిదృష్టివలన వేదగురువులు మిథ్యయనుట సంభవింపదు.

గురుదృష్టివలన వేదగురువులు మిథ్యయనినప్పుడు ఆగురువు జ్ఞానియా? లేక అజ్ఞానియా?

అజ్ఞానియనినప్పుడు వానిని గురువనుట విరుద్ధము. యద్యపి ఎందఱో, అజ్ఞానపురుషులును జగత్తునందు మూర్ఖులదృష్టివలన గురువులనిపించుకొందురు; తథాపి వేదవేత్తలగు విద్వాంసులదృష్టివలన వారు గురుశబ్దమునకు విషయము గారు. ఈసంగతి తృతీయతరంగమందు స్పష్టముగా నిరూపింపఁబడినది. ఆయజ్ఞానపురుషదృష్టివలననో, వేదగురువులు మిథ్యయనుట సంభవింపదు; మఱేమనఁగా—వేదగురువులును, జగత్తును సత్యమని వాని నిశ్చయము.

గురువు జ్ఞానియనుచెడ ఆ జ్ఞానికి వేదగురువులును, సకలజగత్తును బ్రహ్మముకన్న భిన్నముగా ప్రతీతమైనదా? లేక అభిన్నముగా ప్రతీతమైనదా?

ప్రథమపక్షముచెప్పిన, ఆ భేదవాదిని జ్ఞానియనుట, లేక గురువనుట అయుక్తము. రెండవపక్షముచెప్పిన సకలజగత్తును, తన్నును పరమార్థసత్తారూపమైన బ్రహ్మముగా ఎఱుఁగునట్టి అద్వైతవాదిగురువుయొక్క దృష్టివలన వేదగురువులు మిథ్యయనుట ఘటిల్లదు. మఱేమనఁగా—బ్రహ్మరూపమనుట ఘటిల్లును.

భూమిజ్ఞానముచే బాధయగుటవలన దానిలో ప్రాతిభాసికసత్త గలదు. ఈరీతిగా తృషకును, మృగజలమునకును సమసత్తగలు గమిచే మృగజలమువలన తృషానాశము గానేరదు.

ఈప్రకారముగా దార్ష్టాంతికమందు బాధకమైన వేదగురువులు, బాధ్యమైన సంసారదుఃఖము వీనికి ఏకసత్తగలదు; దృష్టాంతమందు మృగజలమునకును, తృషకును సత్తలో భేదము గలదు; కాఁబట్టి నీదృష్టాంతము విషమ మనఁబడియె; దార్ష్టాంతికమునకు సమానముగాదు.

162. శుక్తిరజతాదులు, సంసారదుఃఖము వీని
బాధయందు భేదము ఎందువలన?

ఓప్రభువా! తామో, బ్రహ్మముకన్న భిన్నమైన సకలమును మిథ్యయనుచున్నారు; ఈమిథ్యాపదార్థములందు శుక్తిరజతాదులకు బ్రహ్మజ్ఞానముకన్నమున్నె, సంసారదుఃఖమునకు బ్రహ్మజ్ఞానానంతరము బాధచెప్పుచున్నారు; ఈభేదము ఏహేతువువలన ఉంచుచున్నారు?

అందువలన వేదగురువులను మిథ్యయనువాఁడు అజ్ఞుఁడును గాఁడు; తద్జ్ఞుఁడును గాఁడు; మఱేమనఁగా—అర్థదగ్ధకాష్ఠమువలె వేదాంతశ్రవణమననము చేయువాఁడైన అర్ధప్రబుద్ధపురుషుఁడు, లేక బాహ్యావ్యవహారరతుఁడైన బహిర్ముఖజ్ఞానిగా నున్నాఁడు.

ఈరీతిగా వేదగురువులు సత్యమను పక్షము అద్వైతహానిలేకయు యుక్తిసహితముగా నున్నది.

163. 152 గతశంకకు త్తరము—దేనిఅజ్ఞానమువలన దేనిప్రతీతియో, దానిజ్ఞానము వలన దానిబాధ.

ఓశిష్యుఁడా! యద్యపి బ్రహ్మముకన్న భిన్నమైనసకలము అవిద్యాకార్యమగుటవలన మిథ్య; దానిలో అణుమాత్రమైనను తథ్యము లేదు; తథాపి దేనియజ్ఞానమువలన ఏది పుట్టుచున్నదో, దానిజ్ఞానమువలన తద్బాధ యగును. శుక్తిరజ్జ్వాదులయొక్క అజ్ఞానమువలన రజతసర్పాదులు పుట్టుచున్నవి; తద్బాధ శుక్తి రజ్జ్వాదిజ్ఞానమువలన నగును. బ్రహ్మమయొక్క అజ్ఞానముచే జన్మమరణాదిసంసారదుఃఖము పుట్టుచున్నది. తద్బాధ బ్రహ్మ జ్ఞానమువలన నగుచున్నది.

164. సంసారోత్పత్తికి క్రమమేది?

ఓభగవంతుఁడా! బ్రహ్మముయొక్క అజ్ఞానమువలన సంసారోత్పత్తి చెప్పితిరి; ఆసంసారోత్పత్తికి క్రమము ఎట్లున్నది?

165. 164 గతప్రశ్నకు త్తరము—165 195 క్రమములేక జగద్బాధము

ఓశిష్యుఁడా! మిథ్యయైనస్వప్నము ఎట్లు క్రమము లేకయే భాసిల్లునో, అట్లు మిథ్యయైనజగత్తు క్రమము లేకయే భాసించుచున్నది; దానియందు క్రమమడుగుటయేమి? ఓశిష్యుఁడా! ఎవ్వఁడు జగత్తునకు క్రమమడుగునో, వాఁడు వంధ్యాపుత్త్రునివస్త్రము మృగజలమందు తడిపి పిండవలెను.

అనేకోపనిషత్తులలో జగదుత్పత్తి అనేకప్రకారములుగా చెప్పఁబడి యున్నది—ఛాందోగ్యమునందు సద్రూపపరమాత్మ

వలన అగ్ని జలపృథ్వీక్రమముగా ఉత్పత్తి చెప్పఁబడియున్నది. తైత్తిరీయమందు ఆకాశవాయ్వగ్ని జలపృథ్వీక్రమమున ఉత్పత్తి చెప్పఁబడియున్నది. మఱియు నెచ్చటనో, సర్వమును పరమేశ్వరుఁడు ఉత్పత్తిచేసినట్లు చెప్పఁబడియున్నది. ఇట్లు అనేకప్రకారములుగా జగదుత్పత్తి చెప్పుటయందు వేదముయొక్క అభిప్రాయము—జగత్తు మిథ్య. జగత్తోకసత్యపదార్థమయినపుడు తదుత్పత్తిని వేదము అనేకప్రకారములుగా చెప్పదు.

అనేకప్రకారములుగా జగదుత్పత్తి చెప్పుటవలన ఇట్లు సిద్ధించుచున్నది— జగదుత్పత్తి ప్రతిపాదనమందు వేదముయొక్క అభిప్రాయము లేదు. అయినను జగన్మిథ్యాద్వైతబ్రహ్మబోధకొఱకు ఏరీతిగానో, మిథ్యాజగత్తుయొక్క ఆరోపము వేదముచేత చెప్పఁబడినది. ఎట్లు వినోదనిమిత్తము ఎగిరించుటకు చేయఁబడిన దారుహస్తియొక్క పుచ్ఛము వంకరయైనప్పుడు చక్కఁచేయుటకొఱకు ఎవ్వఁడు ప్రయత్నము చేయఁడో, అట్లు ప్రపంచనిషేధద్వారమున అద్వైతబోధకొఱకు చెప్పఁబడిన ప్రపంచారోపమునందు వేదము ఉత్పత్తిక్రమమును ఏకరూపముచే చెప్పుటయందు ప్రయత్నము చేయదు.

166. జగదుత్పత్తియందు ఏకరూపతాప్రతిపాదకమగు భాష్యకారుని యభిప్రాయము

బ్రహ్మసూత్రభాష్యకారులు ద్వితీయాధ్యాయమందు ఉత్పత్తిప్రతిపాదకమైన శ్రుతివచనములయొక్క విరోధము దూరముచేసి, ఒకరూపముచే [తైత్తిరీయశ్రుత్యనుసారము] సకలోపనిషత్తులయొక్క అభిప్రాయము ఏదిచెప్పిరో, అది మంద బుద్ధిజిజ్ఞాసువులనిమిత్తము; ఏలాగుననఁగా—ఏమందబుద్ధిజిజ్ఞా

సువు ఉత్పత్తివాక్యములయొక్క పూర్వోక్తాభిప్రాయము నెఱుఁగఁడో, వాఁడు ఉపనిషత్తులందు నానాప్రకారములుగా జగదుత్పత్తికథనము చూచి, తనలోతాను ఉపనిషత్తులకు విరోధము గలదను భ్రాంతిపొందును; తత్పరిహారార్థము సర్వోపనిషత్తులందు ఏకరూపముచే జగదుత్పత్తిప్రతిపాదనప్రకారము చెప్పఁబడినది

మఱియు బుద్ధిమాంద్యాదిదోషమునలన ఎవనికి బ్రహ్మవిచారముచే యథార్థజ్ఞానము గానేరదో, వాఁడు ఉత్పత్తిక్రమముకన్న విపరీతక్రమముచే లయచింతనముచేయవలయునను అభిప్రాయముచే క్రమసహితముగా జగదుత్పత్తి చెప్పఁబడియున్నది. ఆలయచింతనముచే అద్వైతబ్రహ్మంబునందు మంద బుద్ధికి స్థితి కలుగును.

ఆ లయచింతనప్రకారము పంచీకరణమందు వార్తికకారులైన సురేశ్వరాచార్యులు చెప్పియున్నారు. ఈగ్రంథమో, ముఖ్యముగా ఉత్తమజిజ్ఞాసువుల [1] నిమిత్తము; కనుక ఉత్పత్తిలయప్రకారము ఇచ్చట విశేషించి వ్రాయలేదు. ఆ ఉత్పత్తిలయప్రకారమో, సాగరరూపము ; కనుక దానిలో లేశమాత్రము ఇచ్చట చూపుచున్నాము.

శుద్ధబ్రహ్మమునలన జగదుత్పత్తి గాలేదు. ఏలయన— శుద్ధబ్రహ్మము అసంగము, అక్రియము; దానియందు జగదు

---

1 దృష్టిసృష్టివాదమురీతిగా బ్రహ్మమునందు ప్రపంచారోపముచేసి, మరల అపవాదపూర్వకముగా పంచమభూమికయందు ఆరూఢుఁడగుటకు యోగ్యుఁడై, ఉత్తమసంస్కారవంతుఁడైన ఏ జిజ్ఞాసువు గలఁడో, వానినిచ్చట ఉత్తమజిజ్ఞాసువందురు.

త్పత్తియోగ్యత లేదు. అందువలన మాయావిశిష్టుఁడయిన [1] ఈశ్వరునిచే జగదుత్పత్తి చెప్పవలయును. ఆమాయయొక్కయు, ఈశ్వరునియొక్కయు స్వరూపము ప్రతిపాదించుచున్నాము—

167. మాయాస్వరూపప్రతిపాదనము.

మాయ, జీవేశ్వరభేదరహితమైన శుద్ధచైతన్యమును ఆశ్రయించుకొని, యుండును. ఆ మాయ అనాది అనఁగా ఉత్పత్తిరహితము. ప్రపంచమువలన మాయోత్పత్తియనిన యెడల, పుత్రునివలన తండ్రియొక్క ఉత్పత్తి కావలయును; అది ఘటిల్లదు. ఎందుకనఁగా—పుత్రుఁడు తండ్రియొక్క కార్యము; అట్లు ప్రపంచమును మాయాకార్య మగుటవలన ప్రపంచమువలన మాయోత్పత్తి యనఁగూడదు.

అపుడు చైతన్యమువలననే మాయోత్పత్తి యంగీకరింప వలసివచ్చును; ఆచైతన్యము త్రివిధము; అందు జీవభావమును,

---

1 యద్యపి జగత్తుయొక్క వివర్తోపాదానమగు ఆధిష్ఠానము మాయోపహితచైతన్యముగా నున్నది; మాయావిశిష్టము గాదు; తథాపి మాయావిశిష్టమును వివర్తోపాదానమని అంగీకరించి, దానివలన జగదుత్పత్తి యనుట అవివేకిపురుషులయొక్క దృష్ట్యనుసారముగా నున్నది. వివేకిపురుషలదృష్టివలననో, జగత్తుయొక్క పరిణామ్యుపాదానత, లేక వివర్తోపాదానత మాయావిశిష్టచైతన్యమందులేదు; మఱేమనిన జగత్తుయొక్క పరిణామ్యుపాదానత కేవలమాయయందు, మఱియు వివర్తోపాదానత మాయోపహితచైతన్యమందు ఉన్నది. అవివేకిజనులకు రెండుధర్ములును మాయావిశిష్టచైతన్యమందు భ్రాంతిచేత ప్రతీతమగుచున్నవి. శాస్త్రకారునిచే ఇచ్చట అవివేకిజనుల దృష్టియొక్క అనువాదము మాత్రము చేయఁబడినది.

ఈశ్వరభావమును బిననో, మాయాకార్యమగుటవలన మాయయొక్కసిద్ధిలేక జీవేశ్వరులస్వరూపమే అసిద్ధము; కనుక వారివలన మాయోత్పత్తి అనఁగూడదు. శుద్ధచైతన్యమో, నిర్వికారము; దానివలన మాయోత్పత్తి అంగీకరించినయెడ, చైతన్యము వికారియగును. మఱియు శుద్ధచైతన్యమువలన ఉత్పత్తి యంగీకరించినయెడ, మోక్షదశయందు మాయ పునరుత్పన్నమగును; దానివలనమోక్షమసిద్ధమై, మోక్షసాధనములు నిష్ఫలమగును.

ఈరీతిగా మాయ ఉత్పత్తిరహితము. అందువలన అనాది.

మఱియు నామాయ ఏకము [రెండవమాయ లేమివలన] సాంతము [జ్ఞానముచే అంతవంత మగుటవలన] మఱియు నామాయ సదసద్విలక్షణము—దేనికి త్రికాలమందు బాధ లేదో, దానిని సత్తందురు; ఇట్టిది చైతన్యము; మాయ జ్ఞానముచే బాధితమగుటవలన సత్తుకన్నవిలక్షణము. దేనియొక్క ప్రతీతి త్రికాలమందును గాదో, అట్టి శశశృంగవంధ్యాపుత్త్రాదులను అసత్తందురు. బ్రహ్మజ్ఞానముకన్న మొదలు కార్యసహిత మాయ ప్రతీతమగుటవలన అసత్తుకన్నను విలక్షణము; ఏలాగున ననఁగా—జాగ్రత్తయందు "నేనజ్ఞానిని; బ్రహ్మమునెఱుఁగను" ఈరీతిగా మాయ ప్రతీత మగుచున్నది. స్వప్నమందు ఏనానాపదార్థములు ప్రతీతములగునో, వీని కుపాదాన కారణము మాయ. మఱియు సుషుప్త్యనంతరము ఏమియు నెఱుఁగనను స్మృతి గలదు; ఆ స్మృతియొక్క విషయమైనమాయ సుషుప్తియందుఁ గలదు. ఈప్రకారముగా మూఁడవస్థల యందును

మాయయొక్క ప్రతీతి యగుచున్నది; కనుక మాయ అసత్తు కన్న విలక్షణము.

సదసద్విలక్షణమైన మాయయొక్క కార్యమును సదసద్విలక్షణముగా నున్నది. [సదసద్విలక్షణమునే అద్వైతమతమందు మిథ్యయనియు, అనిర్వచనీయమనియు అందురు.] అందువలననే మాయచేతను, తత్కార్యముచేతను ద్వైతసిద్ధి గానేరదు. ఎట్లు చైతన్యము సద్రూపమో, అట్లు మాయ, మఱియు తత్కార్యము సద్రూపమయినయెడల ద్వైతసిద్ధి యగును; అవియో, మిథ్య; మిథ్యాపదార్థముచే ద్వైతము గానేరదు ఎట్లనఁగా—స్వప్నపదార్థములును, శుక్తిరజతాదులును మిథ్యయగుటవలన వానిచేత ద్వైతసిద్ధి గానేరదు

168 అజ్ఞానమయొక్క స్వాశ్రయస్వవిషయత

ఆ మాయ జీవేశ్వరవిభాగరహితమైన శుద్ధబ్రహ్మము నాశ్రయించి, శుద్ధబ్రహ్మమునే ఆచ్ఛాదించుచున్నది. ఎట్లనఁగా—గృహము నాశ్రయించిన అంధకారము గృహమునే ఆచ్ఛాదించుచున్నది ఈపఱిమును స్వాశ్రయస్వవిషయపఱిమందురు. [స్వఅనఁగా శుద్ధబ్రహ్మము అదే ఆశ్రయము, మఱియు స్వ అనఁగా శుద్ధబ్రహ్మము అదే విషయము.] సంక్షేపశారీరకము, వివరణము, వేదాంతముక్తావళి, అద్వైతసిద్ధి, అద్వైతదీపిక ఇత్యాదిగ్రంథకారులచే స్వాశ్రయస్వవిషయాజ్ఞానమే అంగీకరింపఁబడినది.

169. వాచస్పతియొక్క మతము.

వాచస్పతియొక్కమతము ఇట్లున్నది—అజ్ఞానము జీవున కాశ్రితమై, బ్రహ్మమును విషయము చేయును. "నేనజ్ఞానిని;

బ్రహ్మమునెఱుఁగను." అనునీప్రతీతివలన నేననుశబ్దమునకర్థము జీవుఁడు, అజ్ఞానినని చెప్పుటవలన వాఁడు అజ్ఞానమునకు ఆశ్రయమని భానమగును; బ్రహ్మమును ఎఱుఁగనని చెప్పుటవలన అజ్ఞానమునకు విషయము బ్రహ్మము కనఁబడును. ఈరీతిగా అజ్ఞానము జీవున కాశ్రితమై, బ్రహ్మమును విషయము చేయును.

ఆ యజ్ఞానము ఒకటికాదు; అనంతము. ఒకటే యజ్ఞానము నంగీకరించినపక్షమున ఒకజీవునిజ్ఞానమువలన ఆ ఒక్కయజ్ఞానము నివృత్తమైనవెనుక ఇతరజీవులకు అజ్ఞానముగాని, తత్కార్యమైనసంసారముగాని ప్రతీతము గాఁగూడదు మఱియు నేటివరకు ఎవనికిని జ్ఞానముగాలేదనినపక్షమందు ముందును ఎవనికి జ్ఞానము గలుగనేరదు; దానివలన శ్రవణాదిసాధనములు నిష్ఫలమగును; కనుక ఇట్లనరాదును—అనంతజీవుల కాశ్రితమైన అజ్ఞానములు అనంతములు; అనంతజీవులచే అనంతాజ్ఞానకల్పితులైన ఈశ్వరులు అనంతులు; బ్రహ్మాండములనంతములు. ఏ జీవునికి జ్ఞానమగునో, వానియొక్క అజ్ఞానము; ఈశ్వరుఁడు, బ్రహ్మాండము వీనియొక్కనివృత్తి యగును; ఎవనికి జ్ఞానము గలుగదో, వానికి బంధముండనేయుండును.

ఇది వాచస్పతిమతము; ఇది సమీచీనముగాదు.

170. 169 గతమతముయొక్క అసమీచీనత.

"ఈశ్వరుఁడు జీవునియొక్క అజ్ఞానమువలన కల్పితుఁడు." అనుమాట శ్రుతిస్మృతిపురాణములకు విరుద్ధము; ఈశ్వరుఁడనంతుఁడు, ప్రత్యేకజీవునకు వేఱువేఱేసృష్టి యనుటయు విరుద్ధము; ఈరీతిగా నానాజ్ఞానము అంగీకరించుట అసంగతము. మఱియు నానాఅజ్ఞానము అంగీకరించి, ఈశ్వరుని, సృష్టిని ఒకటిగా

నంగీకరించుట ఘటిల్లదు; ఏలయన—జీవుఁడు, ఈశ్వరుఁడు, ప్రపంచము అజ్ఞానకల్పితములు; అనంతాజ్ఞానములు అంగీకరించుటవలన ఒక్కొక్క-జీవునిన్యాయమున ఒక్కొక్క-యజ్ఞానముచే కల్పితమైన ఈశ్వరులును, ప్రపంచములును అనంతములుగా నుండవలెను. అందువలననె వాచస్పతి అనంతేశ్వరులను, అనంత సృష్టులను చెప్పెను. ఈరీతిగా అనంతాజ్ఞానమతము అసంగతము; మత్తేమనఁగా—ఏకాజ్ఞానమతమే [1] సమీచీనము.

171. స్వాశ్రయస్వవిషయపక్షముయొక్క-అంగీకారము.

ఆ యొకయజ్ఞానము జీవాశ్రితముగాదు; అది శుద్ధ

---

1 దీనికిది యభిప్రాయము—అంశిరూపాంధకారమొకటైనను దాని అంశరూపములైన నానాంధకారములు ప్రతిగృహమందుఁ గలవు. ఏగృహమందు దీపమున్నదో, తద్గృహమందుండిన అంశరూపమయిన అంధకారము యొక్క- నాశమగును;అట్లు అంశియజ్ఞానము ఒకటి; దాని అంశరూపములయిన నానాయజ్ఞానములు నానాంతఃకరణదేశగతసాక్షిచైతన్యమందు ఉన్నవి; ఏయంతఃకరణదేశమందు జ్ఞానమగునో, ఆయంతఃకరణదేశమందుండిన యజ్ఞానాంశముయొక్క- నాశమగును; అవశేషమైన అజ్ఞానాంశములు ఉండనే యుండును; కనుక ఒకపురుషునికి జ్ఞానమగుటవలన సర్వులకు అజ్ఞాననివృత్తి గానేరదు.

ఈరీతిగా ఒకయజ్ఞానముయొక్క- అంగీకారము చేయుటవలన బంధమోక్షవ్యవస్థ ఘటిల్లును. మఱియు జీవునియజ్ఞానమువలన కల్పితులయిన ఈశ్వరులు అనంతులు, జీవులందు సృష్టిభేదము అను శ్రుతిస్మృతిపురాణవిరుద్ధమైన పక్షముయొక్క- అంగీకారమును ఘటిల్లదు; కాఁబట్టి ఏకాజ్ఞానపక్షము సమీచీనము.

బ్రహ్మాశ్రితమే. ఏలయన—జీవభావము అజ్ఞానముయొక్క కార్యము; ఆయజ్ఞానము స్వతంత్రముగా నెప్పుడును ఉండదు; ఈరీతిగా నిరాశ్రయమైన అజ్ఞానముచేతనో, జీవభావము ఘటిల్లదు. మొదలు దేనినేని అజ్ఞానమాశ్రయించినవెనుక అజ్ఞాన కార్యమగు జీవభావమగును; జీవభావమువలె ఈశ్వరభావమును అజ్ఞానకార్యమే; తదాశ్రితము అజ్ఞానమెట్లగును? అది శుద్ధ బ్రహ్మాశ్రితమే.

ఈరీతిగా అనాదియైనచైతన్యము, మఱియు అనాదియైన అజ్ఞానము వీనిసంబంధమును అనాదిగా నున్నది. ఆ యనాది సంబంధమువలన జీవభావమును, ఈశ్వరభావమును అనాదిగా నున్నవి. అయినను జీవేశ్వరభావములు అజ్ఞానాధీనము లగుట వలన వానిని అజ్ఞానకార్యములందురు. "నేనజ్ఞానిని" ఈరీతిగా జీవునకాశ్రితమైనట్టి అజ్ఞానముయొక్కప్రతీతి అయినను జీవునకు "నేనజ్ఞానిని" అను నభిమానమగుచున్నదిగాని, శుద్ధబ్రహ్మము నాశ్రయించిన ఏ యజ్ఞానముగలదో, తత్కార్యమగుటవలన జీవుఁడు ఆ యజ్ఞానమునకు అధిష్ఠానరూపాశ్రయుఁడగుట ఘటిల్లదు. శుద్ధబ్రహ్మమే అధిష్ఠానరూపాశ్రయము.

శుద్ధబ్రహ్మాశ్రితమైన ఏ యజ్ఞానము [1] గలదో, ఆయజ్ఞానము మొదలు బ్రహ్మము నాచ్ఛాదించును; పిమ్మట "నేనజ్ఞానిని"

---

1 "నేను అజ్ఞానిని" అనునీ అనుభవమువలన వాచస్పతిచేత అజ్ఞానమునకాశ్రయము జీవుఁడని చెప్పఁబడినది; అది సుగమరీతిగా ముముక్షుబుద్ధికి బోధయగుటకొఱకే చెప్పఁబడినది; కాని దానియందు వాచస్పతియొక్క గూఢాభిప్రాయము ఇట్లున్నది—నేనుశబ్దమునకు వాచ్యుఁడయిన జీవుఁడు [అంతఃకరణవిశిష్టచైతన్యము] గలఁడో, వానియొక్క విశేష్యభాగమయిన

ఈరీతిగా అజ్ఞానాభిమానమైన ఆశ్రయము జీవుఁడగును. ఈ ప్రకారముగా అజ్ఞానము స్వాశ్రయమై, స్వవిషయముగా నున్నది.

172. ఏకాజ్ఞానపక్షమందు బంధమోక్షవ్యవస్థ

యద్యపి ఆ యజ్ఞానమొక్కటియై జ్ఞానమువలన నివృత్తమగును; తథాపి ఎవ్వని అంతఃకరణమందు జ్ఞానమగునో, వాని అంతఃకరణావచ్ఛిన్నచైతన్యమందుండునట్టి అజ్ఞానాంశముయొక్క నివృత్తియగును. వాఁడే ముక్తుఁడగును. ఏయంతఃకరణమందు జ్ఞానము గాలేదో, ఆయంతఃకరణమందు అజ్ఞానము ఉండనే యుండును; అచ్చట బంధముండును. ఈరీతిగా ఏకాజ్ఞానపక్షమందు బంధమోక్షవ్యవహారము ఘటిల్లినది

వాచస్పతిరీతివలన నానా అజ్ఞానవాదమందు బుద్ధియొక్క ప్రవేశమయినయెడల ఇదియును అద్వైతజ్ఞానముయొక్క ఉపాయమే; తత్ఖండనమందు ఏయాగ్రహములేదు. ఏరీతిగానో,[1] జిజ్ఞాసువునకు అద్వైతబోధమగునట్టి బుద్ధియొక్కస్థితి చేయవలయును.

సాక్షిచైతన్యము బ్రహ్మముగా నున్నది; అదియే అజ్ఞానమునకాశ్రయము; దానియొక్క [విశేష్యమయొక్క] వ్యవహారము విశిష్టమందగుచున్నది.

1 ఇచ్చట నైష్కర్మ్యసిద్ధికారునివచనము ఇట్లున్నది—

యయా యయా భవేత్పుంసామ్ వ్యుత్పత్తిఃప్రత్యగాత్మని,
సా సైవ ప్రక్రియేహ స్యాత్ సాధ్వీ సా చ వ్యవస్థితిః. 1

భావార్థము—పురుషునకు ఏయే ప్రక్రియచేత ప్రత్యగాత్మయందు బోధయగునో, ఆయా ప్రక్రియ ఇచ్చట [వేదాంతసిద్ధాంతమందు] శ్రేష్ఠము, అదియే వ్యవస్థగానున్నది. [అభిప్రాయమేమనఁగా దానియందు ఖండనమండనావశ్యకత లేదు.]

శుద్ధబ్రహ్మాశ్రితమైనమాయను అవిద్య, లేక అజ్ఞాన మందురు అచింత్యశక్తిగలదైనను యుక్తిచే సంహరింపఁబడుట వలన మాయ యందురు. విద్యవలన నశించుటవలన అవిద్య యందురు. స్వరూపాచ్ఛాదనము చేయుటవలన అజ్ఞానమందురు. ఏ చైతన్యమునాశ్రయించి, అజ్ఞానము గలదో, ఆచైతన్యము సామాన్యమనఁబడును; ఆ చైతన్యము తద్విరోధిగాదు; మఱే మనఁగా—ఆసామాన్యచైతన్యము సత్తాస్ఫూర్తినిచ్చుటవలన అజ్ఞానమునకు సాధకముగా నున్నది; విశేషచైతన్యము మాత్రము దానికి విరోధిగా నున్నది. [నృత్తాన్యరూఢచైతన్యమును, లేక చైతన్యసహితవృత్తిని విశేషచైతన్య మందురు.]

173. ఈశ్వరస్వరూపము, ద్వివిధకారణలక్షణము.

శుద్ధసత్త్వగుణసహితమైన మాయ, మాయాధిష్ఠాన మైనచైతన్యము, మాయయందలి చైతన్యముయొక్క ఆభాసము ఇవన్నియుఁగూడి ఈశ్వరుఁడందురు. ఆయీశ్వరుఁడు సర్వజ్ఞుఁడు; వాఁడే జగత్తునకు కారణముగా నున్నాఁడు-

కారణము ద్వివిధము—మొదటిది ఉపాదానము [1] రెండవది నిమిత్తము [2]—

---

1 కార్యముయొక్క ఉత్పత్తి, స్థితి, లయము ఈమూఁడింటికి ఏది కారణమో, ఆది ఉపాదానకారణము. ఇదియును ఉపాదానకారణముయొక్క లక్షణాంతరముగ నున్నది.

2 కార్యోత్పత్తికి మాత్రము ఏది కారణమో, ఆది నిమిత్తకారణము. ఇదియును నిమిత్తకారణముయొక్క లక్షణాంతరముగ నున్నది; ఈ నిమిత్తకారణము అనేకప్రకారములుగా నున్నది.

(1) దేనికి కార్యముయొక్క స్వరూపమందు ప్రవేశమగునో, ఏదిలేక కార్యముయొక్క స్థితి ఘటిల్లదో, దానిని ఉపాదానకారణమందురు ఎట్లనఁగా—ఘటస్వరూపమందు మృత్తిక ప్రవేశము గలదు; మృత్తిక లేక ఘటస్థితి గానేరదు; కనుక ఘటమునకు ఉపాదాన కారణము మృత్తిక.

(2) దేనికి కార్యస్వరూపమందు ప్రవేశము లేదో, ఏది తాను కార్యమునన్న భిన్నముగానుండి, కార్యమును చేయునో, దేనినాశమువలన కార్యము చెడదో, దానిని నిమిత్తకారణ మందురు ఎట్లనఁగా—ఘట స్వరూపమందు కులాలదండచక్రాదులకు ప్రవేశము లేదు; అవి ఘటముప్రక్కనుండి, ఘటోత్పత్తి చేయును; ఘటమైనవెనుక వానినాశమయినను ఘటము చెడదు; కనుక కులాలదండాదులు ఘటమునకు నిమిత్తకారణము.

జగత్తునకు ఉపాదానము, మఱియు నిమిత్తము ఈరెండు ప్రకారములచేతను ఈశ్వరుఁడే కారణము. ఎట్లనఁగా—ఒకటే ఊర్ణనాభి [1] జాలమునకు ఉపాదానము, మఱియు నిమిత్తము.

ఒకానొకఁ డిట్లు శంకించును—ఊర్ణనాభియొక్క జడశరీరము జాలమునకు ఉపాదానకారణము; దానిశరీరమందలి చైతన్యభాగము నిమిత్తకారణము. ఒకయీశ్వరుని నిమిత్త కారణమును, ఉపాదానకారణమును అని అంగీకరించుటకు ఏదృష్టాంతమును లేదు?

---

1 లూత, సాలెపురుగు.

దీనికి సమాధానము—ఊర్ణనాభివలె [1] ఈశ్వరశరీరమైన జడమాయ జగత్తునకు ఉపాదానకారణము; చైతన్యభాగము నిమిత్తకారణము. ఈరీతిగా ఒకఁడేయీశ్వరుఁడు జగత్తునకు ఉపాదానకారణమును, నిమిత్తకారణమునుగానున్నాఁడు. అందులో ఊర్ణనాభిదృష్టాంతము యోగ్యము; ముఖ్యదృష్టాంతమో, స్వప్నము. [2]

ఎప్పుడు జీవునియొక్కకర్మము ఫలమునిచ్చుటకు సమ్ముఖముగాదో, అప్పుడు ప్రలయమగును; మఱియు నెప్పుడు

---

1 ఎట్లు ఊర్ణనాభియొక్కశరీరము జాలమునకు ఉపాదానకారణమో, మఱియు అంతఃకరణసహితచైతన్యభాగము నిమిత్తకారణమో, ఆట్లు తమఃప్రధానప్రకృతిలైనమాయ జగత్తునకు ఉపాదానకారణము, మఱియు శుద్ధసత్త్వప్రధానమాయాసహితచైతన్యభాగము నిమిత్తకారణముగానున్నది. కేవలచైతన్యభాగమందు కారణతలేదు; ఇది అభిప్రాయము.

2 న్యాయమతమునందు ఘటముతో ఈశ్వరునియొక్క సంయోగమందు ఈశ్వరుని అభిన్ననిమిత్తోపాదానకారణమందురు; మఱియు జీవాత్మగత జ్ఞానాదిగుణమందు జీవాత్మను అభిన్ననిమిత్తోపాదానకారణమందురు. శ్రీమద్భాగవతమునందు ఎప్పుడు బ్రహ్మదేవుఁడు వత్సవత్సపాలకుల హరణము చేసెనో, అప్పుడు శ్రీకృష్ణపరమాత్ముఁడు వత్సవత్సపాలాది సర్వరూపములను తానే ధరించెను; అచ్చట శ్రీకృష్ణపరమాత్ముఁడు వానియొక్క అభిన్ననిమిత్తోపాదానకారణమైయుండెను. మఱియు ఒకచిత్రకారుఁడు నఖరూపలేఖనిచేత స్వశరీరముపై చిత్తరువు వ్రాయుచున్నాఁడు; అచిత్రమునకు అచిత్రకారుఁడు అభిన్ననిమిత్తోపాదానకారణముగా నున్నాఁడు; మఱియు సాక్షిచైతన్యము స్వప్నప్రపంచమునకు అభిన్ననిమిత్తోపాదానకారణముగా నున్నది; ఆట్లు ఈశ్వరుఁడు జగత్తునకు అభిన్ననిమిత్తోపాదానకారణముగా నున్నాఁడు.

ఫలమునిచ్చుటకు సమ్ముఖమగునో, అప్పుడు సృష్టియగును. ఈ రీతిగా సృష్టి జీవునికర్మాధీనముగా నున్నది.

174. జీవస్వరూపవర్ణనము.

మలినసత్త్వగుణసహితమైన అజ్ఞానాంశమందు చైతన్యాభాసము, అజ్ఞానము, తదధిష్ఠానకూటస్థుడు ఇవన్నియుఁగూడి జీవుఁడనఁబడును. ఆజీవుఁడు శుభాశుభకర్మములకు కర్త; మఱియు తత్ఫలమైన సుఖదుఃఖములకు భోక్త.

175. ఈశ్వరునియందు విషమదృష్టి, క్రూరత లేవు.

జీవకర్మానుసారము ఉత్తమాధమభోగములకొఱకు ఈశ్వరుఁడు సృష్టిని రచించినాఁడు; అందువలన ఈశ్వరునియందు విషమదృష్టి, క్రూరత లేవు.

యొకఁడిట్లనును—సర్వమునకన్న ప్రథమము ఏ సృష్టిగలదో, ఆసృష్టికన్నమున్ను కర్మము లేదు. ఇట్లుండఁగా ప్రథమసృష్టియందు ఉత్తమాధమశరీరములు, భోగములు రచించినాఁడు; కాఁబట్టి ఈశ్వరుఁడు విషమదృష్టిగా నున్నాఁడు? ఈమాట ఘటిల్లదు; ఏలయన—సంసారము అనాది; ఉత్తరోత్తరసృష్టియందు పూర్వపూర్వసృష్టియొక్క కర్మము హేతువు; సర్వమునకన్న మొదట సృష్టియనునది ఘటిల్లదు; కనుక ఈశ్వరునియందు ఏదోషము లేదు.

176. జీవునిభోగమునిమిత్తము ఈశ్వరునకు జగదుత్పత్తిచ్ఛ.

ఎప్పుడు జీవునికర్మము భోగమునిచ్చుటయందు ఉదాసీనమగునో, అప్పుడు ప్రలయమగును; ప్రలయమందు సర్వపదార్థ

ములయొక్క సంస్కారములు మాయయందుండును; అపుడు అవశేషమయిన జీవకర్మముగూడ సూక్ష్మమయి, మాయయందుండును; ఎప్పుడాకర్మము భోగమునిచ్చుటకు సమ్ముఖమగునో, అప్పుడు ఈశ్వరునకు ఈయిచ్ఛ [1] యగును—జీవుని భోగముకొఱకు జగత్తును సృజింపవలయును.

---

1 ఇచ్ఛట ఈశంక యున్నది—దుఃఖముయొక్కయం, దుఃఖసాధనముయొక్కయం నివృత్తినిమిత్తము, లేక సుఖముయొక్కయం, సుఖసాధనముయొక్కయం ప్రాప్తినిమిత్తము ఇచ్ఛ యగును; అన్యవస్తువుయొక్క ఇచ్ఛగానేరదు; ఇదినియమము. ఈశ్వరునకు దుఃఖముయొక్కయం, దుఃఖసాధనము యొక్కయం అభావముగలదు; కనుక ఈశ్వరునకు తన్నివృత్తీచ్ఛ ఘటిల్లదు. ఎందువలన ఈశ్వరుఁడు పూర్ణకాముఁడుగా నున్నాఁడో, అందువలన వానికి సుఖేచ్ఛయు, సుఖసాధనేచ్ఛయు ఘటిల్లదు?

దానిమీఁద ఒకానొకఁడిట్లనును—"బాలకునకు వినోదముపలె ఈశ్వరునకు జగద్రచనారూపమైన వినోదేచ్ఛ నిర్నిమిత్తమే అగును." ఈమాటయు ఘటిల్లదు; ఏలయన—ఎట్లు బాలకునకు చిత్తాహ్లాదనిమిత్తము ఇచ్ఛయగునో, అట్లు సచ్చిదానందరూపుఁడై, పూర్ణకాముఁడైన ఈశ్వరునకు ఆహ్లాదరూప సుఖప్రాప్తీచ్ఛ ఘటిల్లదు?

సమాధానము—ఎట్లు కల్పవృక్షము అన్యపురుషులయొక్క సంకల్పరూపనిమిత్తమువలన స్వస్వభావమునే వాంఛితఫలము నిచ్చుచున్నదో, అట్లు ఈశ్వరుఁడు ఫలము నిచ్చుటకొఱకు సమ్ముఖమయిన జీవుని అదృష్టరూపనిమిత్తమువలన స్వస్వభావమునేతనే ఇచ్ఛాజ్ఞానప్రయత్నములు చేయును. ఆ ఈశ్వరేచ్ఛాధికమయొక్క ఒక్కొక్కవృత్తి సృష్ట్యారంభకాలమందు పుట్టుచున్నది; మఱియు ప్రళయమువరకు నిలుచుచున్నది; కనుక అది నిత్యమందురు. మఱియు నావృత్తి భూతభవిష్యద్వర్తమానకాలగతములైన సకలపదార్థ

177 సూక్ష్మసృష్టినిరూపణము-177-181 గుణసహితముగ పంచభూతోత్పత్తి.

ఆ ఈశ్వరేచ్ఛవలన మాయ తమోగుణ [1] ప్రధాన మగుచున్నది; ఆ తమోగుణప్రధానమాయవలన నభస్సు, వాయువు, తేజస్సు, జలము, భూమి ఈపంచభూతములు రచింపఁబడినవి. ఈభూతములందు క్రమముగా శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము ఇవి అయిదునుగుణములు కలవు. ఈయైదుగుణములందు ప్రత్యేకముగా ఒక్కొక్కగుణము స్వాభావికము [స్వతఃసిద్ధము]; మఱియు ఒకటిపలననొకటి

ములను విషయము చేయుచున్నది; కనుక సార్వకాలము సృష్టి, లేక ప్రలయము, లేక శీతము, లేక ఉష్ణము, లేక వృష్టి కలుగదు; సమయానుసారముగానే కలుగుచున్నది.

1 స్వపతియొక్క శుక్రరూపబీజమును ధరించి, పుత్రరూపగర్భమును ధరించిన గర్భవతిస్త్రీ ప్రసవమునకుమునుపు సంతతిలాభమైన నిమిత్తమువలన ప్రసన్నముగా నుండును; కనుక సత్త్వగుణప్రధానమువలె ఉండును. వెనుక ప్రసవకాలమందు వేదనారూపనిమిత్తముచే ప్రసన్నతయొక్క తిరోధానమై శూన్యచిత్తురాలగుటవలన తమోగుణప్రధానమువలె నుండును.

లేక పూర్వము శ్వేతవర్ణముగల అభ్రము, వర్షాకాలమందు శ్యామవర్ణమగును; అట్లు సృష్టికన్న మొదలు బ్రహ్మముయొక్క ప్రతిబింబరూపమయిన జగద్బీజమును ధరించునట్టిది, మఱియు అనంతజీవులను ధరించినట్టిది, గర్భవతియగు శుద్ధసత్త్వప్రధానమాయయున్నది; ఆమాయ సృష్ట్యారంభకాలమందు శుద్ధసత్త్వప్రధానమయిన తనస్వరూపముయొక్క తిరోధానముచేసి, సృష్టియోగ్యమైన తమోగుణప్రధానమగు ప్రకృతిరూపమును ధరించుచున్నది.

ఉత్పన్నమగుటవలన కారణగుణమును కార్యమందు వచ్చును; ఈగుణమును ఆనుషంగిక మందురు. ఈప్రకారముగఁ జూచి నపుడు ఆకాశమందు ఒకటి, వాయువునందు రెండు, తేజస్సునందు మూఁడు, జలమునందు నాల్గు, పృథ్వియందు అయిదు గుణములున్నవి చూడు—

(1) ఆకాశమందు ప్రతిధ్వనిరూపశబ్దము.

(2) వాయువునందు బీశిబీశిశబ్దము, శీతోష్ణమృదుకఠోర తలకన్న విలక్షణమైన స్పర్శము.

(3) తేజస్సునందు భుగుభుగుశబ్దము, ఉష్ణస్పర్శము, ప్రభా రూపము

(4) జలమునందు బులుబులుశబ్దము, శీతస్పర్శము, శుక్ల రూపము, మధురరసము.

(5) పృథ్వియందు కటకటశబ్దము, ఉష్ణశీతములకన్న విల క్షణమైన కఠినస్పర్శము, శ్వేతపీతాదిసప్తవిధరూపము, మధురామ్లాదిషడ్విధరసము, సుగంధదుర్గంధరూప మైన ద్వివిధగంధము.

ఈవిధముగా భూతములందు గుణములున్నవి. సర్వభూత ములకు మూలకారణము ఈశ్వరుఁడు; వానియందు మాయ, మఱియు చైతన్యము అని రెండుభాగములు గలవు; అందువలన మిథ్యాత్వము మాయది, సత్తాస్ఫూర్తి చైతన్యముది; ఈ రెం డును సర్వభూతములందు పరిపూర్ణముగా నిండియున్నవి.

178. అంతఃకరణోత్పత్తి.

పంచభూతములయొక్క సత్త్వగుణాంశములుచేరి అంతఃక రణము పుట్టుచున్నది. అంతఃకరణము జ్ఞానమునకు హేతువు;

జ్ఞానోత్పత్తి సత్త్వగుణముచేతనని అంగీకరింపఁబడినది; కనుక అంతఃకరణము భూతములసత్త్వగుణకార్యమని సిద్ధించినది. పంచ భూతముల కార్యములైన పంచజ్ఞానేంద్రియములకు సాహాయ్య మగుటవలన పంచభూతముల మిశ్రసత్త్వగుణమువలన అంతఃకరణోత్పత్తి చెప్పఁబడినది దేహములోపలస్థితమై, జ్ఞానమునకు సాధనము [కరణము] అగుటవలన దానిని అంతఃకరణమందురు. మఱియు భూతముల సత్త్వగుణకార్యమగుటవలన దీనిని సత్త్వ మనియు అందురు.

అంతఃకరణముయొక్క పరిణామము [కార్యము] ఏది గలదో, అది వృత్తియందురు. ఆవృత్తి నాలుగువిధములుగలది—

(1) పదార్థములయొక్క మేలుకీడులస్వరూపమును నిశ్చయము చేయువృత్తిని బుద్ధియందురు.

(2) సంకల్పవికల్పవృత్తిని మనస్సందురు.

(3) చింతనవృత్తిని చిత్తమందురు.

(4) అహమ్మను నభిమానవృత్తిని అహంకారమందురు.

179. ప్రాణపంచకోత్పత్తి.

పంచభూతములయొక్క మిశ్రరజోగుణాంశమువలన ప్రాణోత్పత్తి అగుచున్నది. ఆప్రాణము క్రియాభేదమువలన, స్థానభేదమువలన అయిదుప్రకారములు గలది—

(1) దేనికి హృదయముస్థానమో, తృట్పిపాసలు కర్మమో, దానిని ప్రాణమందురు.

(2) దేనికి గుదముస్థానమో, మలమూత్రాద్యోనయనము కర్మమో, దానిని అపానమందురు.

(3) దేనికి నాభిస్థానమో, భుక్తపీతాన్నజలముల సమీకరణము కర్మమో, దానిని సమానమందురు.

(4) దేనికి కంఠమున్థానమో, శ్వాసోచ్ఛ్వాసములు కర్మమో, దానిని ఉదానమందురు.

(5) దేనికి సర్వశరీరము స్థానమో, రసమేలనము కర్మమో దానిని వ్యానమందురు.

మఱియు నొక్కొక్కచోట నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయము ఈపంచకమును ఉపప్రాణములని ఎక్కువగా చెప్పఁబడియున్నది; ఉద్గారము, నిమేషోన్మేషములు, క్షుతము, జృంభణము, మృతశరీరము నుబ్బించుట ఇవి క్రమముగా వీని క్రియలని చెప్పఁబడియున్నది; పంచభూతముల పృథక్పృథగ్రజోగుణమువలన ఒక్కొక్కదానియొక్క ఉత్పత్తి చెప్పఁబడియున్నది; మఱియు పైఁజెప్పిన పంచప్రాణములకును పృథగంశము వలన ఉత్పత్తి చెప్పఁబడియున్నది; అయినను అద్వైతసిద్ధాంతమందు ఈప్రక్రియలేదు. చూడుఁ—విద్యారణ్యస్వామిచేత, అల్లే వార్తికకారునిచేత సూక్ష్మశరీరమందును, పంచకోశములందును నాగకూర్మాదులయొక్క గ్రహణము చేయలేదు. వారు ప్రాణాదులయొక్క ఉత్పత్తి మిశ్రరజోగుణాంశములచేనని చెప్పియున్నారు.

ప్రాణము వికేపరూపము; మఱియు వికేపస్వభావము రజోగుణమందుఁ గలదు; కనుక భూతముల రజోగుణాంశము వలన ప్రాణోత్పత్తి చెప్పియున్నారు.

180. దశేంద్రియములయొక్క ఉత్పత్తి.

ఒక్కొక్కభూతముయొక్క పృథక్పృథక్సత్త్వగుణాంశమువలన పంచజ్ఞానేంద్రియములు, రజోగుణాంశమువలన పంచకర్మేంద్రియములు రచింపఁబడినవి. చూడుము—

(1) ఆకాశముయొక్క సత్త్వగుణాంశమువలన శ్రోత్రము, రజోగుణాంశమువలన వాక్కు.

(2) వాయువుయొక్క సత్త్వగుణాంశమువలన త్వక్కు, రజోగుణాంశమువలన చేయి.

(3) తేజస్సుయొక్క సత్త్వగుణాంశమువలన నేత్రము, రజోగుణాంశమువలన పాదము.

(4) జలముయొక్క సత్త్వగుణాంశమువలన రసన, రజోగుణాంశమువలన ఉపస్థము.

(5) పృథ్వియొక్క సత్త్వగుణాంశమువలన ఘ్రాణము, రజోగుణాంశమువలన గుదము.

జ్ఞానము సత్త్వగుణముచే, క్రియ రజోగుణముచే అగుటవలన భూతములసత్త్వగుణాంశమువలన జ్ఞానేంద్రియములు, రజోగుణాంశమువలన కర్మేంద్రియములు పుట్టినవని చెప్పఁబడినది.

181. సూక్ష్మసృష్టిసంపూర్ణత.

అపంచీకృతభూతములు, మఱియు వీనికార్యములయిన అంతఃకరణము, పంచప్రాణములు, పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు ఇవి యిరువదియొకటితత్త్వములుగూడి సూక్ష్మసృష్టి యనఁబడును.

సూక్ష్మసృష్టియొక్కజ్ఞానము జ్ఞానేంద్రియములవలనఁగానేరదు. నేత్రనాసికాదిగోలకములు ఇంద్రియములయొక్క

విషయములైనను ఆ గోలకములయందున్న యింద్రియములేవి గలవో, అవి వీయింద్రియములకును విషయము గానేరవు.

సూక్ష్మసృష్టియొక్క ఉత్పత్తియైనపిదప ఈశ్వరేచ్ఛవలన స్థూలసృష్టికొఱకు భూతములయొక్క పంచీకరణమైనది—

182 పంచీకరణము.

పంచభూతములుచేర్చి వీకభూతముచేయుటకు వేరు పంచీకరణము. దేనియొక్క పంచీకరణము చేయఁబడినదో, దానిని శాస్త్రమందు పంచీకృతమందురు.

పంచీకరణము రెండువిధములుగా చెప్పఁబడినది. వీనిలో—

	ఆకాశము.	వాయువు.	తేజస్సు.	జలము.	పృథ్వి.	
ప్రథమ ప్రకారము:	$\frac{1}{2}$ +	$\frac{1}{8}$ +	$\frac{1}{8}$ +	$\frac{1}{8}$ +	$\frac{1}{8}$	=1ఆకాశం.
	$\frac{21}{25}$ +	$\frac{1}{25}$ +	$\frac{1}{25}$ +	$\frac{1}{25}$ +	$\frac{1}{25}$	=1 „ [1]
ద్వితీయ ప్రకారము:						

ఈ ప్రకారముగా అవశేషములైన నాలుగుభూతముల యందును తెలియవలెను. [నానాగ్రంథములందు భూతములవివ

---

1 పంచీకరణముయొక్క ప్రథమరీతివలన సర్వభూతములయందు అర్ధార్ధభాగము తమదితమదిగాను, అర్ధభాగము మిగత నాల్గుభూతములదిగాను ఉన్నది; కనుక అన్యభూతములయొక్క నాల్గుభాగములచేత తన అర్ధభాగము తిరోధానమగుటవలన ఆకాశాది ప్రత్యేకభూతముయొక్క పృథక్పృథగ్భావము గాఁగూడదుగదా? ఆది అగుచున్నది; కనుక ఉక్తపంచీకరణముయొక్క రీతి అసంభావ్యము; ఇట్టిశంక కొన్నిముముక్షువులయొక్క చిత్తమందగును; తన్నివారణార్థము ఇచ్చట ప్రకారాంతరమును చెప్పఁబడినది.

రము నానాప్రకారముగ వ్రాయఁబడినను పంచీకరణప్రకార ములు ఈరెంటికన్న ఎక్కువగా వ్రాయఁబడలేదు.]

183. స్థూలబ్రహ్మాండాదికముయొక్క ఉత్పత్తి.

పంచీకృతభూతములవలన ఇంద్రియములయొక్క విషయమైన స్థూలబ్రహ్మాండము అయినది. ఆ బ్రహ్మాండములోపల భూర్లోకము, భువర్లోకము, స్వర్లోకము, మహర్లోకము, జనలోకము, తపోలోకము, సత్యలోకము; ఈయేడు ఊర్ధ్వలోకములైనవి. మఱియు అతలము, వితలము, సుతలము, పాతాలము, రసాతలము, తలాతలము, మహాతలము ఈయేడు అధోలోకములైనవి.

ఈచతుర్దశలోకములందు జీవులకు భోగయోగ్యములగు అన్నాదులును, భోగస్థానమైన దేవమనుష్యపశ్వాది స్థూలశరీరములును అయినవి. ఈప్రకారము సంక్షేపముగా సృష్టినిరూపణము చేసినారము. మాయాకార్యమైన ఒకపదార్థముయొక్క విస్తారనిరూపణము చేయుటకు కోటిబ్రహ్మల ఆయువు కలిగినను పూర్ణముగానేరదు. ఈసంగతి వాల్మీకిఋషిచేత అనేకేతిహాసదృష్టాంతములవలన యోగవాసిష్ఠమునందు నిరూపింపఁబడినది.

184. పంచకోశవివేకము. 184—195

పైఁజెప్పిన మాయయందును, తత్కార్యమందును మూఁడుశరీరములు, పంచకోశములు ఉన్నవి. శుద్ధసత్త్వగుణసహితమైనమాయ ఈశ్వరునకు కారణశరీరము. మలినసత్త్వగుణసహితావిద్యాంశము జీవునకు కారణశరీరము. ఉత్తరశరీరముల కారంభకమైన పంచసూక్ష్మభూతములు, మనోబుద్ధిచిత్తా

హంకారములు, పంచప్రాణములు, పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు గూడి జీవునియొక్క సూక్ష్మశరీరము. సర్వజీవులయొక్క సూక్ష్మశరీరములుగూడి ఈశ్వరుని సూక్ష్మశరీరము. సంపూర్ణస్థూలబ్రహ్మాండము ఈశ్వరుని స్థూలశరీరము. జీవునిస్థూలశరీరము ప్రసిద్ధము.

ఈమూఁడుశరీరములందు పంచకోశము లున్నవి. కారణశరీరము, ఆనందమయకోశము; విజ్ఞానమయము, మనోమయము, ప్రాణమయము ఈమూఁడుకోశములు సూక్ష్మశరీరమందున్నవి. [పంచజ్ఞానేంద్రియములును, బుద్ధియు విజ్ఞానమయకోశము; పంచజ్ఞానేంద్రియములును, మనస్సును మనోమయకోశము; పంచకర్మేంద్రియములును, పంచప్రాణములును ప్రాణమయకోశము] స్థూలశరీరమును అన్నమయకోశమందురు. ఈరీతిగా మూఁడుశరీరములందు పంచకోశములున్నవి

ఈశ్వరుని [1] శరీరమందు ఈశ్వరకోశములు, జీవశరీర

---

1 సమష్ట్యజ్ఞానరూపమాయ ఈశ్వరునకు కారణశరీరము, అదే ఈశ్వరునకు ఆనందమయకోశము. మఱియు జీవుని సూక్ష్మశరీరముయొక్క సమష్టియైన హిరణ్యగర్భుఁడు ఈశ్వరునియొక్క సూక్ష్మశరీరము, దానిలో విజ్ఞానమయమనోమయప్రాణమయములు ఈశ్వరునకు మూఁడుకోశములుగా నున్నవి. వానిలో—దిక్కాలురు, వాయువు, సూర్యుఁడు, వరుణుఁడు, అశ్వినీకుమారులు ఈయయిదు ఈశ్వరునకు జ్ఞానేంద్రియములు, ఇవన్నియు మఱియు సమష్టిబుద్ధియైన మహత్తత్వరూపము ఈశ్వరుని విజ్ఞానమయకోశము. లేక ఉక్త దేవతారూపేంద్రియములు, మఱియు సర్వబుద్ధులయొక్క అభిమానియైన బ్రహ్మ ఆను ఈశ్వరునిబుద్ధి చేరి, ఈశ్వరుని విజ్ఞానమయకోశము. ఉక్త దేవతారూపపంచజ్ఞానేంద్రియములు, మఱియు సమష్టిమనస్సు గూడి, ఈశ్వరుని మనోమయకోశము. లేక సర్వులమనస్సులకు అభిమానియైన చంద్రుఁడు,

మందు [1] జీవకోశములు ఉన్నవి. [కోశమనఁగా ఒర, ధన భాండాగారము, కోశకారమనుపురుగునిల్లు.] ఒరమొదలైన వానివలె పంచకోశములు ఆత్మస్వరూపమును ఆచ్ఛాదించు చున్నది; కాబట్టి అన్నమయాదులకు కోశమనిపేరు.

అనేకమందమతిపురుషులు పంచకోశములందు ఏయనాత్మ పదార్థములు గలవో, వానిలో ఒకపదార్థమును ఆత్మయని

మఱియు ఉక్తజ్ఞానేంద్రియములు గూడి, ఈశ్వరుని మనోమయకోశము. అగ్ని, ఇంద్రుఁడు, ఉపేంద్రుఁడు, ప్రజాపతి, యముఁడు, ఈశ్వరునకు కర్మేంద్రియములైన ఈయయిదును, మఱియు సమష్టిప్రాణము ఈశ్వరునకు ప్రాణమయకోశము. లేక ఉక్తదేవతారూపకర్మేంద్రియములు, మఱియు ప్రాణాభిమానియైనదేవత వాయువు, లేక సూత్రాత్మ గూడి, ఈశ్వరుని ప్రాణ మయకోశము. మఱియు సమష్టిస్థూలసృష్టిరూపవిరాట్టు ఈశ్వరుని స్థూలశరీ రము, అదియే ఈశ్వరుని అన్నమయకోశము.

జీవునిశరీరములందు జీవునికోశములున్నవి; మఱియు అవి జీవుని నిజ రూపమైన ప్రత్యగాత్మను ఆచ్ఛాదించుచున్నవి; అట్లు ఈశ్వరునిశరీరములందు ఈశ్వరుని కోశములున్నవి; ఆకోశములు ఈశ్వరునిదృష్టివలన నిజరూపబ్రహ్మ మును ఆచ్ఛాదించినవిగాకున్నను, జీవునిదృష్టివలన బ్రహ్మమును ఆచ్ఛాదించి నట్లు కనఁబడుచున్నది; కనుక జీవుని వ్యష్టిపంచకోశములకన్న భిన్నమైన ప్రత్యగాత్మయొక్క వివేచనము జీవునకు ఎట్లు చేయఁదగినదిగా నున్నదో, అట్లు సమష్టిపంచకోశములకన్న భిన్నమైన బ్రహ్మమయొక్క వివేచనమును జీవునకే చేయఁదగినదిగా నున్నది. ఈశ్వరునకు ఆవరణాభావమువలన ఏది యును చేయఁదగినదిలేదు. [ఎవనికడుపునందు నొప్పియో, వానికే ఔష ధోపచారప్రయత్నము.]

1 జీవశరీరములవర్ణనము—

స్థూలసూక్ష్మకారణములకు, పీరమైనపోషులకు భేదమనియు, పరిణామములకు భేదమనియు చేపారు. రోమము, చర్మము, నరము, మాంసము, అస్థి, కొవ్వు ఈపంచకము సంఘాతముచే పృథ్వ్యంశముగా అనుపదమువలన స్థూలదేహమని చేపారు. ఈపంచకము మనుజ జీవులయందే చేర్పడుచున్నది. అజీర్ణములు పృథ్వీవికారమని సంది వివరింపబడినది.

మూలభూత పృథ్వీ మలు	పీచిలాంశములు మనుజ జీవులందు మిళితమున్నవో, అవి చెప్పబడినవి.					
	పృథ్వీ	జలము	తేజస్సు	వాయువు	ఆకాశము	
పృథ్వీ	అస్థి	మాంసము	నరము	చర్మము	రోమము	
జలము	రక్తము	మూత్రము	మూత్రము	చెమట	జొల్లి	
తేజస్సు	అలస్యము	కాంతి	ఆకలి	ప్రేమ	నిద్ర	
వాయువు	ఆకుంచనము	చలనము	చలనము	చురుగుదనము	ఐసరిల్లుట	
ఆకాశము	భయము లేక కటి పదేశము	మోహము	క్రోధము	కామము	క్రోధము	
		ఉదరము	హృదయము	కంఠము	శిరము	

అంగీకరించి, ముఖ్యసాక్షియైన ఆత్మస్వరూపమునందు విముఖులుగా నున్నారు.

పైశ్లోకమునందు పృథ్వ్యాదిముఖ్యతత్త్వమందు పృథ్వ్యంశము ఎముక, జలాంశము, మాంసము, తేజోంశము నరము, వాయ్వంశము చర్మము, ఆకాశాంశము రోమము దీనివలెనే మిగిలినభూతములయందును తెలియవలసినది. పైచెప్పిన యిరువదియైదుతత్త్వములందు క్రిందవ్రాయుప్రకారముగ పంచభూతలక్షణములని తెలియవలెను.

ఆకాశమునందు—

(1) భయమగునపుడు పృథ్వివలెనే శరీరము జడమగుటవలన భయము పృథ్వ్యంశమని ఎఱుఁగవలెను.

(2) పుత్రాదులందు మోహము కలుగునపుడు నేత్రమందు జలము ప్రసరించుటవలన మోహము జలాంశమని ఎఱుఁగవలెను.

(3) అగ్నివలెనే దహించుటవలన క్రోధము తేజోంశమని ఎఱుఁగవలెను.

(4) కామనారూపవ్యాపారము వాయువువలెనే చలించుటవలన కామము వాయ్వంశమని ఎఱుఁగవలెను.

(5) శోకము కలుగునపుడు ఆకాశమువలె దేహము శూన్యమైయుండుటవలన శోకము ఆకాశసంబంధముఖ్యాంశమని ఎఱుఁగవలెను.

వాయువునందు—

(1) పృథ్వివలె సంకోచముపడుటవలన సంకోచము పృథ్వ్యంశమని ఎఱుఁగవలెను.

(2) జలమువలె చలించుటవలన చలనము జలాంశమని ఎఱుఁగవలెను.

(3) తేజస్సువలె ఎండించుటవలన పలనము తేజోంశమని ఎఱుఁగవలెను.

(4) వాయువు పారునటులనుండుటవలన పరుగిడుట వాయుసంబంధ ముఖ్యాంశమని ఎఱుఁగవలెను.

(5) ఆకాశమువలె విస్తరిల్లుటవలన ప్రసరణము ఆకాశాంశమని ఎఱుఁగవలెను.

తేజస్సునందు—

(1) ఆలస్యము పృథ్వివలె జడస్వభావమగుటవలన ఆలస్యము పృథ్వ్యంశమని ఎఱుఁగవలెను.

(2) మాలిన్యము పోగొట్టి కాంతినిచ్చుట జలధర్మమగుటవలన కాంతి జలాంశమని ఎఱుఁగవలెను.

(3) తేజమువలె భుజించినదానిని పచనముచేయుటవలన ఆకలి తేజస్సంబంధముఖ్యాంశమని ఎఱుఁగవలెను.

(4) ఆర్ద్రవస్త్రమును శుష్కించుట వాయుధర్మమగుటవలన కంఠము శుష్కించుటచే దప్పిక వాయ్వ్యంశమని ఎఱుఁగవలెను.

(5) నిద్రవచ్చునపుడు ఆకాశమువలె శరీరము శూన్యమగుటవలన నిద్ర ఆకాశాంశమని ఎఱుఁగవలెను.

జలమునందు—

(1) పృథ్వి కొన్నిప్రదేశములందు ఆరక్తవర్ణముగా నుండుటవలన రక్తము పృథ్వ్యంశమని ఎఱుఁగవలెను.

(2) శ్వేతమై సస్యోత్పత్తికి కారణమైన జలమువలె శ్వేతమై గర్భ హేతుశుక్లము జలసంబంధముఖ్యాంశమని ఎఱుఁగవలెను.

(3) తేజస్సువలె నుష్ణమైయుండుటవలన మూత్రము తేజోంశమని ఎఱుఁగవలెను.

(4) వ్యజన మొదలగువానివ్యాపారశ్రమముచేకలుగు వాయువువలె వ్యాపారశ్రమచే కలుగునట్టిచెమట వాయ్వంశమని ఎఱుఁగవలెను.

(5) ఆకాశమువలె పైకిక్రిందికిపోవుటవలన జొల్లు ఆకాశాంశమని ఎఱుఁగవలెను.

పృథ్వియందు—

(1) పృథ్వి కఠినముగానుండుటవలన అస్థి పృథ్వీసంబంధముఖ్యాంశమని ఎఱుఁగవలెను.

(2) జలమువలె లేమయుండుటవలన మాంసము జలాంశమని ఎఱుఁగవలెను.

(3) నరముచే జ్వరపరీక్షకలుగుటవలన నరము తేజోంశమని ఎఱుఁగవలెను.

(4) శీతోష్ణస్పర్శజ్ఞానమగుటచే చర్మము వాయ్వంశమని ఎఱుఁగవలెను.

(5) రోమమును తీసినయెడల శూన్యరూపమైన ఆకాశమువలె దుఃఖశూన్యముగానుండుటవలన రోమము ఆకాశాంశమని ఎఱుఁగవలెను.

మనుపుచెప్పిన భయము మొదలగునవి సూక్ష్మదేహముయొక్క ముఖ్యధర్మములుగా నున్నవి; జలపూర్ణఘటముయొక్క బహిఃప్రదేశమందలి అంతస్థితజలముయొక్క శీతలత్వము అగుపడుటవలె అవి స్థూలశరీరమందు అగుపడుటవలన స్థూలదేహముయొక్క సామాన్యధర్మములుగా నున్నవి; అందువలన స్థూలదేహముయొక్క తత్త్వములందు చేర్పబడినవి.

ఈయిరువదియైదు తత్త్వములసముదాయమునకు స్థూలదేహమని పేరు. నామము, జాతి, ఆశ్రమము, వర్ణము [రంగు] ఆకారము, జననము, మరణము మొదలైనవి స్థూలదేహముయొక్క ధర్మములు.

"అన్నమయంహిసోమ్యమనఆపఃప్రాణఃతేజోవాక్". శ్రుతి.

ఇత్యాది శ్రుత్యనుసారముగ భుజింపఁబడు అన్నమయొక్క స్థూలభాగమువలన అమేధ్యము, మధ్యభాగముచే మాంసము, సూక్ష్మభాగముచే

మనస్సు కలుగుచున్నవి. త్రాగినజలముయొక్క స్థూలభాగముచే మూత్రము, మధ్యభాగముచే రక్తము, సూక్ష్మభాగముచే ప్రాణము కలుగుచున్నవి. భుజింపఁబడు తేజఃపదార్థముల స్థూలభాగమువలన ఎముక, మధ్యభాగమువలన మెదడు, సూక్ష్మభాగమువలన వచనము కలుగుచున్నవి. తల్లియొక్క రక్తముచే రక్తము, మాంసము, చర్మము కలుగుచున్నవి; జనకునివీర్యముచే ఎముక, నరము, క్రొవ్వు, వీర్యము కలుగుచున్నవి.

స్థూలశరీరము చతుర్విధములు—మొదటిది జరాయుజము, రెండవది అండజము, మూఁడవది స్వేదజము, నాల్గవది ఉద్భిజ్జము—

(1) గర్భమునుండికలఁగు మనుష్యులు. మృగములు జరాయుజములు.

(2) గ్రుడ్డునందు ఉత్పత్తియగు పక్షి, సర్పము మొదలగునవి అండజములు.

(3) చెమటవలనపుట్టు పేను, పురుగు మొదలగునవి స్వేదజములు.

(4) బీజములచే భూమినిచీల్చి పెరుఁగు వృక్షములు మొదలగునవి ఉద్భిజ్జములు.

సూక్ష్మశరీరము—ఐదుప్రాణములు, ఐదుకర్మేంద్రియములు, ఐదు జ్ఞానేంద్రియములు, ఒకమనస్సు, ఒకబుద్ధి ఇట్టి ఆపంచీకృతభూతముల పదునేడుతత్త్వములుగూడి ఆయినది. కొందఱు ఈపదునేడుతత్త్వములందు ఒక బుద్ధిని విడిచి, ఆవశేషములగు పోడశకలాత్మకలింగశరీరమందురు. మఱికొందఱు అంతఃకరణచతుష్టయసహితముగా పందొమ్మిదితత్త్వములని యెంచుచున్నారు. మఱికొందఱు అంతఃకరణపంచకమంగీకరించి, ఇరువదితత్త్వములు ఎంచుచున్నారు. అయినను విరోధములేదు. శుభాశుభక్రియలను చేయునది, సుఖదుఃఖములను అనుభవించునది, ఇహలోకమునకువచ్చునది, పరలోకమునకుపోవునది, రాగద్వేషాదులు, శమదమాదులు, అంధమందాదులు ఇవన్నియుం సూక్ష్మశరీరముయొక్క ధర్మములు. స్థూలశరీరముకన్న సూక్ష్ముముగా కనిపించుటవలన సూక్ష్మశరీరమని చెప్పఁబడినది; శబ్దాదివిషయములను తెలియుటవలనను,

185. విరోచనుని [1] సిద్ధాంతము
అన్నమయకోశమే ఆత్మ.

కొందఱుపామరులు విరోచనమతానుసారులు స్థూలశరీర రూపమగు అన్నమయకోశమును ఆత్మయందురు. మఱియు

ఆత్మలక్షణము తెలియుటవలనను లింగశరీరమనియు లింగదేహమనియు పేరు కలిగినది. ఇది బ్రహ్మనిచారముచే జీర్ణమగుటవలనను, తత్త్వజ్ఞానముచే దగ్ధమగుటవలనను శరీరమనియు, దేహమనియు పేరు పొందుచున్నది.

కారణశరీరము—స్థూలలింగదేహములకు అజ్ఞానము కారణమగుటవలన అది కారణశరీరమని, కారణదేహమని చెప్పఁబడుచున్నది. [అజ్ఞానముయొక్క స్వరూపము మనుచె చతుర్థతరంగమందును, ఈతరంగమందును చెప్పఁబడినది.] తత్త్వజ్ఞానముచే దహింపఁబడుటవలన కారణమైన అజ్ఞానమునకు దేహమనిపేరు. మఱియు బ్రహ్మవిచారముచే జీర్ణమగుటవలన దానికే శరీరమనిపేరు.

1 విరోచనాదులమతముల ఖండనము.

దేహాత్మవాదియైన విరోచనమతఖండనము—

(1) నేను చూచుచున్నాను, నేను వినుచున్నాను, నేను మాటలాడుచున్నాను; అనెడు దానియందు ఇంద్రియము నేననుటకు విషయముగా నున్నది; కనుక స్థూలదేహము ఆత్మకాదు.

(2) నాదేహమనుటవలన దానియందు మమకారము అగపడుచున్నది. దానివలన నాదేహమనుట అహంకారమునకు విషయము కాఁజాలదు; కనుక దేహము ఆత్మకాదు.

(3) స్త్రీమొదలైనవానికన్న దేహమునందు అధికప్రీతిచూచుటలు దేహముకంటె ఇంద్రియములందు అధికప్రీతి కనఁబడుచున్నది;

ఈయుక్తి చెప్పుచున్నారు—దేనియందు అహంబుద్ధి యగునో, దానిని ఆత్మ యనవలయును; ఆయహంబుద్ధి స్థూలశరీరమం దగును. "నేను మనుష్యుఁడను, నేను బ్రాహ్మణుఁడను" అను

అందువలన స్థూలదేహమునందే అధికప్రీతియనుట సరికాదు; కనుక దేహము ఆత్మకాదు.

(4) స్థూలశరీరమునకు జననమరణాదులున్నవి. కనుక జన్మమునకు పూర్వమందును, మరణమునకు అనంతరమందును శరీరములేదు. అయినను ఆత్మయున్నాఁడు. పూర్వోత్తరమందు ఆత్మలేఁడనిన యెడల కృతనాశాకృతాభ్యాగమదోషము [చేసినశుభాశుభకర్మమునకు ఫలములేక నిరర్థకత, మఱియు శుభాశుభము చేయకనే సుఖదుఃఖాదులపొందుట] సంభవించును; కాఁబట్టి దేహము ఆత్మకాదు.

(5) దేహమును అలంకరించుట, పోషించుట మొదలైన భోగములే పురుషార్థమని చెప్పినది సరికాదు. ఎందుకనఁగా—సకలపురుషులకు ఇష్టవిషయమైనది పురుషార్థమందురు; సుఖప్రాప్తియందును, దుఃఖనివృత్తియందును అందఱికిని ఇష్టమగుటవలన ఆదియే పురుషార్థము. అది మోక్షమునందున్నది; భోగములందుండదు; భోగములందైననో, దోషములు, దుఃఖములు పరిపూర్ణముగా నిండియున్నవి; కనుక ఆభోగములు పురుషార్థము కాదు.

(6) దేహమే ఆత్మయైనచో మరణానంతరము దేహము దహింపఁబడుటవలన మోక్షమునకు ఆస్పదమే లేదు; కనుక దేహమే ఆత్మయనుట అత్యంతానుచితముగ నున్నది.

(7) అనుమానము, శబ్దము మొదలగు ప్రమాణములు అందఱికి వ్యవహారగ్రాహ్యమగుటవలన ఒక ప్రత్యక్షముదప్ప ఇంక ప్రమాణములు గావనిచెప్పినది కేవలహఠవాదము.

ప్రతీతి అందఱికిని అగును; మనుష్యత్వమును, బ్రాహ్మణత్వ మును స్థూలశరీరమందే యున్నది; ఈవిధముగా అహంబుద్ధి విషయమగుటచే స్థూలశరీరమే ఆత్మ.

ఈమతమునందు ప్రలాపముమాత్రము అధికముగా నున్నది. రహస్య మేమియుంలేదు; దానిఖండనమును అనావశ్యకము.

చార్వాకమతఖండనము—

పైఁజెప్పిన విరోచనమతమువలె ఇంకొక్కనాస్తికమతము చార్వాక మతముగానున్నది. చార్వాకుఁడనుచున్నాఁడు—ఒకఆకాశముదప్ప వాయ్వాది నాల్గుజడములైన భూతములే ఆత్మ. ఇందుపైన ఎవ్వరైన ఆక్షేపింతురు—దేహమందు చైతన్యవ్యవహారము అనుభవమునకు వచ్చుచున్నది; అది ఎక్కడ నుండి వచ్చినది?

దానికి సమాధానము చెప్పుచున్నాఁడు—తమలపాకులు, పోకలు, సున్నము మొదలయినవి త్రయోదశపదార్థముల మిశ్రణముచేత ఒకతాంబూల మగుచున్నది; ఆత్రయోదశపదార్థములందు ఆరక్తవర్ణముగల పదార్థము ఏదియం లేదు; అయినను ఆ సకలపదార్థములమిశ్రణముచేత ఆరక్తవర్ణము ఉద్భవించుచున్నది; ఆప్రకారముగా భూతకార్యమైన నానాజడపదార్థముల మిశ్రణముచేత స్థూలశరీరమగుటవలన దీనిలో చైతన్యము ప్రతీతమగుచున్నది; ఆచైతన్యము సకలపదార్థముల మిశ్రణముచేత అయినదగుటవలన నాల్గుభూత ములకన్న భిన్నమైన చైతన్యమనుట లేనేలేదు.

ఆ మూర్ఖుఁడు ఇట్టివిచారము చేయఁడు; ఏమనఁగా—ఎట్లు దేహము భూతకార్యమైన నానాపదార్థముల మిశ్రణముచేత అగుచున్నదో; అట్లు ఘటపటాదులును భూతకార్యమైన నానాపదార్థముల మిశ్రణముచేత అగు చున్నవి; వానియందు చైతన్యము ఎందుకు కనఁబడదు? లేక ఏదేహమందు భూతకార్యమైన నానాపదార్థముల సంయోగముచేత చైతన్యముద్భవించినదో,

లేక దేనియందు ముఖ్యప్రీతి యగునో, అదియే ఆత్మ యనవలయును; స్త్రీపుత్రధనాదులు స్థూలశరీరమునకు ఉపకారకము లైనయెడల వానియందు ప్రీతియగును; శరీరమునకు ఉప

అదేహమందును సుషుప్తి, మూర్ఛ లేక మృత్యుకాలమందు చైతన్యము ఎందుకు కనఁబడదు ?

ఇంద్రియాత్మవాదిమతఖండనము—

(1) ఏపదార్థము లేకపోవుటవలన శరీరముండుటలేదో, దానిని ఆత్మ యని చెప్పవలయును ; నేత్రాదీంద్రియములులేకయుండినను శరీర మున్నది; కనుక ఇంద్రియము ఆత్మకాదు ;

(2) నేను చూచుచున్నాను, నేను ఆనుచున్నాను ; ఈరీతిగా నేను నేననుటచేత ఇంద్రియము కరణమని సిద్ధమగును ; ఇచ్చట నేత్రవంతుఁడగు నేను చూచుచున్నానను నభిప్రాయము ; గాని నేను నేత్రరూపమని అభిప్రాయము కాదు ; అందువలన నేనను శబ్దముయొక్క విషయము ఇంద్రియముకన్న భిన్నమే సిద్ధమగుచున్నది. మఱియు "నాదృష్టి మందమైనది" అనుటచేత ఇంద్రియము మమత్వమునకు విషయమగుట సిద్ధమగుచున్నది ; అహంకారమునకు విషయము సిద్ధము కాదు; కనుక ఇంద్రియము ఆత్మకాదు.

(3) ఎవ్వఁడు ఎవ్వని చూచుచున్నాఁడో, వాఁడు వానికన్న భిన్నుఁడుగా నుండవలెను ; ఘటద్రష్ట ఘటమునకన్న భిన్నుఁడగుచున్నాఁడు. ఆన్యాయమున ఇంద్రియముయొక్క మందతీవ్రతాదిగుణమును చూచినవాఁడే ఆత్మ; వాఁడు ఇంద్రియముకన్న భిన్నుఁడని సిద్ధము.

(4) మనస్సు వ్యాకులమైనప్పుడు ఏదియుం నేత్రమునకు కనఁబడదు ;

కారకము గానియెడల ప్రీతి గానేరదు. దేనినిమిత్తము అన్య పదార్థములందు ప్రీతియగునో, అట్టి స్థూలశరీరమందే ముఖ్య ప్రీతి గలదు; అందువలన స్థూలశరీరమే ఆత్మ.

శ్రోత్రమునకు వినఁబడదు; కనుక ఇంద్రియము జడము; అది ఆత్మకాదు.

(5) హతమఁచేత ఇంద్రియము చైతన్యమనినయెడల వానినిట్లు అడుగవలయును—ఒక్కొక్కఇంద్రియము చైతన్యమా? లేక సకలేంద్రియములుకూడి చైతన్యమా? లేక ప్రత్యేకప్రత్యేకేంద్రియమును సకలేంద్రియములును చైతన్యమా?

ప్రథమపక్షము సంభవింపదు; ఏయింద్రియము చైతన్యమనియనుచున్నావో, ఆయింద్రియము లేకపోయినను జ్ఞానము, మఱియు జీవుఁడు ప్రతీతులగుచున్నారు. కనుక ఇంద్రియము చైతన్యమనుట ఘటిల్లదు. ద్వితీయపక్షమందు ఒకయింద్రియము నష్టమైనప్పుడు సముదాయమునకు హాని కలుగుటవలన చైతన్యము, జీవుఁడు ఎవ్వరు నుండగూడదుఁగదా? అనుభవమందో, అట్లు కనఁబడదు; కాఁబట్టి సముదాయము చైతన్యము కాదు. తృతీయపక్షముకూడ యోగ్యముకాదు; ఏలయన—ఇంద్రియము ప్రత్యేకప్రత్యేకమంతయు ఆత్మయయినపుడు ఒకశరీరమందు పదియాత్మలగుచున్నవి; మఱియు ఒక్కొక్క ఆత్మయొక్కఇచ్ఛ పృథక్కుపృథక్కగుటవలన ఒకకదళీవృక్షముమీఁద పదియేనుఁగులు పడినపిమ్మట ఆ కదళీవృక్షము నశించునట్లుగా శరీరనాశము గావలెను? ఈప్రకారముగా ఇంద్రియము అచేతన మగుటవలన ఏరీతిచేతనైనను అది ఆత్మకాదు.

దానికి వస్త్రభూషణాంజనమజ్జననానావిధభోజనశృంగార పోషణాదికమే పరమపురుషార్థము; మరణమే మోక్షము; ప్రత్యక్షమే ప్రమాణము; ఇది అసురస్వామియైన విరోచనుని సిద్ధాంతము.

---

(6) శ్రుతియందుచెప్పఁబడిన ఇంద్రియసంవాదము ఇంద్రియాభిమాని దేవతను ఉద్దేశించినదగుటవలన అసంవాదముచే ఇంద్రియము చైతన్యమనుట సంభవింపదు.

ఈరీతిగా ఇంద్రియమాత్మయని చెప్పువారిమతము సరికాదు.

ప్రాణాత్మవాదిమతఖండనము—

(1) బాహ్యవాయువువలె ప్రాణమును వాయువుగా నుండుటవలన ప్రాణము ఆత్మకాదు.

(2) ప్రాణము ప్రతీతముకానపుడు మరణము సిద్ధించుట నియమము గాదు—వృక్షమునందు ప్రాణము ప్రతీతముగాకున్నను అది సజీవముగ నున్నది. అట్లు మూర్ఛాసమయమున ప్రాణము ప్రతీతముకానపుడు మృతినొందెనని చెప్పరు. ఈవిధముగా జీవన మరణములప్రతీతియో, కేవలము ప్రాణప్రతీత్యధీనమనుట ఘటిల్లదు; కనుక ప్రాణము ఆత్మకాదు.

(3) నిద్రచేయునపుడు ప్రాణము జాగ్రత్తయుండినను మిత్రుఁడు వచ్చిన ఆదరముచేయదు; దొంగ వస్తువును తీసుకొనిపోయిన అడ్డపడదు; ఇట్లు ప్రాణము జడము; ఆది ఆత్మకాదు.

(4) ప్రాణము వెలుపలపోవుటవలననే దేహము మృతమనుట అసంగతము; ఎందుకనఁగా—జఠరాగ్ని బయటికిపోవుటవలనను మరణమగును; ఇట్లు ప్రాణము ఆత్మకాదు.

(5) శ్రుతియందు ప్రాణమును శ్రేష్ఠముగా చెప్పినది ప్రాణోపాసనయందు ప్రవృత్తి కలుగునిమిత్తము; లేక సకలేంద్రియములకంటె

ప్రాణము శ్రేష్ఠము; ఈయభిప్రాయమువలన చెప్పఁబడినది; గాని అందఱికంటె ప్రాణము శ్రేష్ఠము; గనుక ప్రాణమే ఆత్మయను నభిప్రాయమువలన చెప్పలేదు.

(6) శ్రుతియందు ప్రాణమయాది కోశములను ఆత్మయని చెప్పుటకు తాత్పర్యము స్థూలారుంధతీన్యాయమున ఆధిష్ఠానమయిన ప్రత్యగభిన్నాత్మను ఎఱుఁగపలెను; ఇదిగాక ప్రాణమే ఆత్మయను నభిప్రాయము కాదు.

(7) శ్రుతియందు ప్రాణేంద్రియకలహము ఉల్లేఖరూపముగాను, తదభిమానిదేవతనుద్దేశించినదిగాను ఉన్నది. ప్రాణము చైతన్యము; అదియే ఆత్మ; ఈయభిప్రాయము లేదు.

ప్రాణేంద్రియముల కలహము ఇట్లున్నది—

ఒకనాఁడు ప్రాణేంద్రియములకు తమలోతమకు ఇట్టివివాదము కలిగెను—మనయందు శ్రేష్ఠుఁడెవ్వఁడు? అప్పుడు సర్వులుగూడి తమస్వామియైన ప్రజాపతికడకుపోయి, ప్రార్థించిరి—ఓభగవంతుఁడా! మాలో శ్రేష్ఠుఁడెవ్వఁడో? మీరు కృపచేసి నిర్ణయింపుడు. అపుడు ప్రజాపతి పలికెను—మీరందఱు నొకశరీరమందు ప్రవేశింపుఁడు; వెనుక ఒక్కొక్కఁడుగా బయలువెడలుఁడు; ఎవఁడు బయలువెడలుటవలన శరీరము ఆమంగళమై పడునో, మఱియు మరణవ్యవహారము జరుగునో, వాఁడు మీలో శ్రేష్ఠుఁడని ఎఱుఁగుఁడు.

ఈప్రకారముగా ప్రజాపత్యాజ్ఞవిని, అందఱు నొకశరీరమందు ప్రవేశించిరి; పిమ్మట ఒక్కొక్కఁడుగా బయలువెడలుటకు ప్రారంభించిరి;

ఎప్పుడు నేత్రేంద్రియము బయటపోయెనో, అపుడు జనులు

అంధుఁడనుటకు ప్రారంభించిరి; కాని, మృతుఁడనరు. పిమ్మట శ్రవణేంద్రియముపోవుటవలన బధిరుఁడనసాగిరి.

ఈరీతిగా ఏయేయింద్రియము బయటపోయెనో, దానిదాని అభావసూచకమైన ఒక్కొక్కనామముమాత్రము ప్రాప్తించినది; ఆయాయింద్రియముయొక్క వ్యవహారముతప్ప నితరములగు సర్వవ్యవహారములును జరిగెను; శరీరము అమంగళము కాలేదు; చచ్చెనని ఎవ్వరును భీస్సరైరి; పిమ్మట ప్రాణము వెడలిపోయెను; తోడనే శరీరము అమంగళమై భయంకరముగా భూమిమీఁద వ్రాలెను; అప్పుడు చచ్చినాఁడని ఏడ్చిరి. అప్పుడు ఇంద్రియములు తెలిసికొనెను—మాలో ప్రాణుఁడే శ్రేష్ఠుఁడు; వాఁడే మాస్వామి.

(8) క్షుధవలన నాప్రాణము పోవుచున్నది; భోజనముపలన నాప్రాణము తృప్తమగుచున్నది; ఈవిధముగా ప్రాణము మమకారమునకు విషయమగుటవలనను అహంకారమునకు విషయముగామివలనను ప్రాణము ఆత్మకాదు.

(9) శ్వాసోచ్ఛ్వాసవ్యవహారప్రసంగమునందు తనప్రాణము బయటపోవుటయుఁ, లోపలవచ్చుటయుఁ అనుభవసిద్ధమగుటవలన ప్రాణమును తెలుసుకొనుఆత్మ ప్రాణముకన్న అన్యుఁడుగా నున్నాఁడు.

ఈరీతిగా ప్రాణాత్మవాదిమతము సమీచీనముగాదు.

మనఆత్మవాదిమతఖండనము—

(1) బాడిస, ఉలి, పీటివలె మనస్సు కరణముగా నుండుటవలన అది ఆత్మకాదు.

(2) సుషుప్తియందు మనస్సులేకయుండినను సామాన్యచైతన్యమున్నది; మనస్సులేనియెడ చైతన్యములేదనుట సిద్ధింపదు; కనుక వ్యభిచారియైనమనస్సు ఆత్మకాదు.

(3) నామనస్సు అన్యస్థలమందు పోయియుండెనియు, ఇప్పుడు వచ్చె ననియు చెప్పుటవలన మనస్సు మమకారమునకు విషయమగుటయే గాక అహంకారమునకు విషయముకాదు; గనుక మనస్సు ఆత్మ కాదు.

(4) మనస్సుయొక్క స్థిరత్వమును అస్థిరత్వమును తెలియునది ఆత్మ మనస్సుకన్న అన్యుడుగానున్నాడు.

(5) ఆభాసముతో కూడియుండుటవలన మనస్సు కర్తభోక్తగానున్నది; తానుమాత్రము కర్తభోక్తగాదు. కనుక మనస్సు జడమే, అది ఆత్మకాదు.

"మనఏవ మనుష్యాణామ్ కారణం బంధమోక్షయోః,
బంధాయవిషయాసక్తమ్ ముక్త్యైర్నిర్విషయం స్మృతమ్" శ్రు.

వాక్యార్థము—మనుష్యునకు బంధమోక్షములకు కారణము మనస్సే; విషయాసక్తమైనమనస్సు బంధమునకు విషయవాసనా రహితమైనమనస్సు మోక్షమునకు హేతువుగా నున్నది. దానికి అభిప్రాయము—బంధమోక్షముల అధ్యాసములకు హేతువు మనస్సుగాని, మనస్సు ఆత్మయని అభిప్రాయము గాదు.

లేక విషయాసక్తమనస్సు మలినమగుటవలన పాపోత్పత్తిద్వార మున బంధమునకు హేతువు; మఱియు విషయవాసనారహిత మయినమనస్సు శుద్ధమగుటవలన జ్ఞానద్వారమున మోక్షమునకు హేతువు; అని వైవచనమునకు అభిప్రాయముగాని మనస్సుఆత్మ యని అభిప్రాయము గాదు.

మనోమయకోశమే ఆత్మ; యని చెప్పుశ్రుతియొక్క తాత్పర్యము స్థూలారుంధతీన్యాయమున అధిష్ఠానమయిన ప్రత్యగభిన్నపర మాత్మను తెలుపునిమిత్తముగాని, మనస్సుఆత్మ; యనునది కాదు. ఈరీతిగా మనఆత్మవాదిమతము సమీచీనముగాదు.

విజ్ఞానవాదిమతఖండనము.

(1) రూపాదివిజ్ఞానమునకు నేత్రాదీంద్రియములు సాధనముగా నుండు నటుల నిశ్చయరూపజ్ఞానమునకు బుద్ధి సాధనముగా నున్నది ; ఆ బుద్ధి ఇంద్రియమువలె స్వయముగ జడమై ఆత్మప్రకాశమును లీసికొని, ఘటపటాదిపదార్థనిశ్చయము చేయుచున్నది; భాస్య భాసకభేదముండుటవలన స్వచ్ఛమైనబుద్ధికి భాసకుడైనఆత్మ అన్యుడుగా నున్నాడు. దీపాదిప్రకాశము ఘటాదులందుచేరి, ఆయాకారము ధరించి, మిశ్రభావముచే ప్రకాశించినను వాస్తవముగా అన్యముగా నుండునట్లు జ్ఞానస్వరూపుడైనఆత్మ బుద్ధి వృత్తితోఁగూడి, దానియాకారమునుధరించి ప్రకాశించినను, మఱియు ఆ ప్రసంగమందు ఆత్మబుద్ధులకు మిశ్రభావము ప్రతీతమైనను, ఆత్మ అన్యుడుగా నున్నాడు.

(2) అపంచీకృతభూతకార్యమయిన యంతఃకరణము నిశ్చయవృత్తివలన బుద్ధియనియుం, సంకల్పవికల్పవృత్తివలన మనస్సనియుం చెప్పఁబడుచున్నది; బుద్ధికార్యమైయుండుటవలన దేహేంద్రియ మనస్సులపలె ఆనాత్మగా నున్నది.

(3) కఠవల్ల్యుపనిషత్తునందు ఆత్మ రథికుఁడుగాను; శరీరము రథముగాను బుద్ధిసారథిగాను చెప్పఁబడినది; రథికునికన్న సారథి అన్యుఁడగుట, వలన సారథియగు బుద్ధి ఆత్మకాదు.

(4) నాబుద్ధి మందమయినది; నాబుద్ధి తీక్ష్ణమైనది ; అనుటయందు బుద్ధి మమకారమునకు విషయముగాఁ గనఁబడుచున్నది ; గాని అహంకారమునకు విషయముగా కనఁబడదు ; గనుక బుద్ధి ఆత్మకాదు.

ఆత్మ క్షణికరూపమని చెప్పుటయుం సరికాదు ; ఎందుకనఁగా— ఆత్మక్షణికమైనచో, పూర్వసంవత్సరమునందు అస్పిచ్చినవాఁడు

ఈసంవత్సరమునందు అడుగగూడదుగదా ; మఱియుం ప్రథమ క్షణమునందు భుజించినవాఁడు ద్వితీయక్షణమునందు లేనందున భోజనానంతరము నేనుతృప్తిఁబొందితినని చెప్పఁగూడదు. అట్లు అడుగుటవలనను, చెప్పుటవలనను ఆత్మ క్షణికరూపమనుట సిద్ధిం పదు. మఱియుం ఆత్మ క్షణికరూపమైనచో, మోక్షసాధనములు వ్యర్థమగును.

ఈరీతిగా విజ్ఞానవాదిమతము అసంగతము.

ఆత్మ జడచైతన్యమను భట్టమతముయొక్క— ఖండనము.

అంధకారము, ప్రకాశము ఒకచోట చేరునటుల ఒకేఆత్మయందు జడ చైతన్యములు చేరవు; రెండంశములందు ఒకటి గోచరము, ఒకటి అగోచరము అనుటసరికాదు. దండమును పురుషుని ఒకచోట చూచినయెడల ఒకదండము మాత్రము వచ్చుచున్నదను జ్ఞానము కలుగదు ; మఱేమనఁగా—దండసహిత పురుషుఁడు వచ్చుచున్నాఁడని జ్ఞానము కలుగుచున్నది. ఈరీతిగా ఒకపదా ర్థమునందు ఒకయంశము జ్ఞాతము, ఒకయంశము అజ్ఞాతమనుట ఘటిల్లదు. [విశేషణసహితపురుషునియందు ఘటిల్లదు; ఆది విశేషణరహితాత్మయందు ఎట్లు ఘటిల్లవలెను ?]

వాతమునే సంగీకరించినయెడల వానిని అడుగవలెను—రెంటికి సమ వాయసంబంధమా? తాదాత్మ్యసంబంధమా ? విషయవిషయిభావసంబంధమా ?

ప్రథమపక్షమందు రెండుద్రవ్యములందె సమవాయసంబంధమగుట వలన ఆత్మ ద్రవ్యమువలె అనిత్యమగును. రెండవపక్షమందు చిజ్జడాంశములు ఒకేస్వరూపమందుండుటవలన చిత్తు జడమగుచున్నది; జడము చిత్తగుచున్నది. తృతీయపక్షమందు రెండంశములును అనాత్మయగుచున్నవి.

తృతియందు ఆత్మవిజ్ఞానఘనమని చెప్పినందుకు ఒకభాగము జడమనుట విరుద్ధము. సుషుప్తినుండి మేలుకొన్నవానిస్మరణమో, ఆత్మయొక్క— జడత్వ

మును విషయము చేయలేదు; అయినను సుషుప్తియందుండుజ్ఞానాంశమును విషయము చేయుచున్నది.

ఈరీతిగా భట్టమతము అసంగతము.

శూన్యవాదిమతఖండనము.

అంతయు శూన్యము; శూన్యమే పరమతత్త్వము; అని చెప్పువాఁడైన మాధ్యమికబౌద్ధుని యభిప్రాయమేమనఁగా—సుషుప్తియందుండు ఆజ్ఞాన రూపానందమయకోశమే ఆత్మ; వానినిట్లు అడుగవలెను—శూన్యము సాక్షీ సహితముగా నున్నదా? లేక సాక్షీరహితముగా నున్నదా? లేక శూన్యము స్వయంప్రకాశమనుచున్నాఁడా?

సాక్షీయున్నయెడల శూన్యమునకు అన్యమైన సాక్షీయే ఆత్మ. సాక్షి రహితమైనచో, శూన్యము అసిద్ధము. ఏలయనఁగా—అనుభవములేక ఏ పదార్థముండుట లేదు; ఇది నియమము. శూన్యము స్వయంప్రకాశమని చెప్పిన యెడల, మన బ్రహ్మమునకు మఱియొక పేరు గలుగుచున్నది; గాని, శూన్యము లేకపోవును.

"అసద్వా ఇదమగ్ర ఆసీత్" అను శ్రుతికి అసత్తుండెనని యర్థముచెప్పఁ గూడదు; సదసత్తులకు విరోధమగుటవలన సద్రూపమైన అధిష్ఠానచైతన్యము నందు నామరూపాత్మకప్రపంచనిషేధము ఈశ్రుతియొక్క యభిప్రాయము.

ఈరీతిగా శూన్యవాదిమతము అసంగతము.

ప్రాభాకరన్యాయమతఖండనము—

సుషుప్తియందు జ్ఞానము లేకయుండుటవలన ఆత్మ జడమనుట సరి కాదు; ఎందుకనఁగా—"నేను సుఖముగా నిద్రచేసితిని; ఏదియు తెలియ లేదు" అను స్వానుభవము నిద్రనుండిలేచినపురుషుఁడు చెప్పుచున్నాఁడు; ఆత్మ జడమైనచో, సుషుప్తియందుండు ఆనందమునొక్క స్మరణము గలుగ గూడదుగదా? అనికలుగుటవలన ఆత్మ జడముకాదని సహజముగానే సిద్ధమగు చున్నది.

ఈరీతిగా ప్రాభాకరన్యాయమతములు అసంగతములు.

వేదాంతబాహ్యమతములు ఎన్నియున్నవి? అని ఎవఁడేని అడిగినప్పుడు

186. ఇంద్రియాత్మవాదిమతము.

కొందఱు ఇట్లు చెప్పుదురు—స్థూలశరీర మాత్మగాదు. మఱేమనఁగా—స్థూలశరీరమందు ఎవఁడుండుటవలన జీవితవ్యవహారము, ఎవఁడు లేకుండుటవలన మరణవ్యవహారము అగునో, వాఁడే ఆత్మ; వాఁడు స్థూలశరీరముకన్న భిన్నుఁడు. జీవితమరణములు ఇంద్రియాధీనములు, ఎంతకాలము శరీరమం దింద్రియముండునో, అంతకాలము జీవితమందురు; ఎప్పుడు ఒకయింద్రియమైన నుండదో, అపుడు మరణమందురు. "నేను చూచుచున్నాను, నేను వినుచున్నాను" అను నీఅహంబుద్ధి ఇంద్రియములం దగును; కాఁబట్టి ఇంద్రియములే ఆత్మ.

187. హిరణ్యగర్భుని నుపాసించువారి యొక్కమతము ప్రాణమే ఆత్మ.

హిరణ్యగర్భోపాసకులు ప్రాణమును ఆత్మయందురు. వానిలో నీయుక్తి చెప్పుదురు—మృత్యుకాలమందు ఎపుడు మూర్ఛయగునో, అప్పుడు పుత్త్రాదులు ప్రాణశేషముండినవఱకు జీవితవంతుఁడందురు, ప్రాణశేషము లేకుండిన మృతుఁడందురు, లేకశరీరమందు నేత్రేంద్రియము లేకుండిన అంధుఁడందురు; శ్రోత్రము లేకుండిన బధిరుఁడందురు; వాక్కులేకుండిన మూకుఁడందురు. ఇట్లు ఏయేయింద్రియము లేకపోవునో, తద్వ్యాపారము లేకున్నను ఇతరేంద్రియములవ్యాపారము జరుగును; శరీరమును సుందరముగ కనఁబడును; ప్రాణము లేకుండిన తత్క్షాలము ప్రేతరూపామంగళమై, భయంకరమై శరీరము పడుచున్నది.

సంఖ్యచెప్పుట అశక్యముగ నున్నది. వానియొక్క ఖండనము భేదధిక్కారాదిగ్రంథములందు విస్తరముగ చేయఁబడినది. ఇచ్చటనో, దిగ్దర్శనమాత్రము.

"నేను చూచుచున్నాను, నేను వినుచున్నాను"ఈప్రతీతి వలన ఇంద్రియములకన్న భిన్నుఁడై యాత్మసిద్ధించును. ఏలయన—"నేత్రరూపమగునేను చూచుచున్నాను; శ్రవణరూపమగునేను వినుచున్నాను" అనునిట్టి ప్రతీతియైనపక్షమందు ఇంద్రియములు ఆత్మయనుట సిద్ధించును. "నేత్రవంతుఁడైన నేను చూచుచున్నాను; శ్రోత్రవంతుఁడైన నేను వినుచున్నాను;" అనునిట్టిప్రతీతి యగుచున్నది; కాఁబట్టి ఇంద్రియములకన్న ఆత్మ భిన్నుఁడే యని సిద్ధించినది.

సుషుప్తియందు సర్వేంద్రియములయొక్క అభావము గలదు; అయినను ప్రాణముండుటవలన జీవితవ్యవహార మగుచున్నది. అట్లు జీవనమరణములును ఇంద్రియాధీనములుగావు; మఱేమనఁగా—స్థూలశరీరమునకును, ప్రాణమునకును వియోగము మరణమందురు; ఈరీతిగా జీవనమరణములును ప్రాణాధీనములే.

శ్రుతియందు ప్రాణేంద్రియముల కలహము చెప్పఁబడినది; దానివలనను ప్రాణమే ఆత్మయని సిద్ధమగుచున్నది.

188 మనఆత్మవాదిమతము.

మనఆత్మవాది ఇట్లనెను—ప్రాణము జడము, గనుక ఘటన్యాయమున అనాత్మగా నున్నది. బంధమోక్షములు మనస్సునకు అధీనములు; చూడు—విషయాసక్తమనస్సు బంధమునకు హేతువు; నిర్విషయమనస్సు మోక్షమునకు హేతువు. మనస్సంబంధమువలననే ఇంద్రియములు జ్ఞానమునకు హేతువు; మనస్సంయోగము లేనియెడల ఇంద్రియములచే జ్ఞానము గానే

రదు; కాఁబట్టి సర్వవ్యవహారములకు హేతువు మనస్సు; అదియే ఆత్మ.

189. విజ్ఞానవాదిమతము బుద్ధి ఆత్మ.

క్షణికవిజ్ఞానవాది ఇట్లనెను—మనోవ్యాపారము బుద్ధి కథీనము; బుద్ధియొక్క పరిణామమే మనస్సయినది; క్షణికవిజ్ఞాన రూపమైన బుద్ధియే ఆత్మ; మనస్సు గాదు.

దీనియభిప్రాయము—సంపూర్ణపదార్థములు విజ్ఞానకార్యములు; ఆవిజ్ఞానము ప్రకాశరూపము; ప్రతిక్షణమందు ఆ విజ్ఞానమునొక్క ఉత్పత్తినాశములగును; పూర్వవిజ్ఞానముతో సమానమయిన అన్యవిజ్ఞానముయొక్క ఉత్పత్తి, పూర్వవిజ్ఞానము యొక్క నాశమును అగుచున్నది; అట్లు తృతీయవిజ్ఞానోత్పత్తియు, ద్వితీయవిజ్ఞాననాశమును అగుచున్నది; ఈరీతిగా నదీప్రవాహన్యాయమున విజ్ఞానమునొక్క ధార సర్వకాలము నడుచుచున్నది.

ఆవిజ్ఞానధార రెండువిధములు—మొదటిది ఆలయవిజ్ఞానధార అదియే బుద్ధియనఁబడును; రెండవది ప్రవృత్తివిజ్ఞానధార అదియే మనస్సనఁబడును. "అహం, అహం" అను అహంకారవృత్తిరూపమయిన విజ్ఞానధారకు ఆలయవిజ్ఞానధార యందురు; "ఈఘటమున్నది, ఈశరీరమున్నది" అనునిట్టి ఇదంతావృత్తిరూపమయిన విజ్ఞానధారకు ప్రవృత్తివిజ్ఞానధార యందురు; మఱియు ఆలయవిజ్ఞానధారచేత ప్రవృత్తివిజ్ఞానధారయొక్క ఉత్పత్తియగుచున్నది; కాఁబట్టి మనస్సునకు కారణమైన ఏ బుద్ధిగలదో, అదియే ఆత్మయని చెప్పుచున్నాఁడు.

ఆలయవిజ్ఞానథారయందు ప్రవృత్తివిజ్ఞానథారయొక్క బాధచింతనమువలన నిర్విశేషమైన క్షణికవిజ్ఞానథారయొక్క స్థితియే వానిమతమందు మోక్షమందురు.

ఈరీతిగా విజ్ఞానవాది బుద్ధినే క్షణికరూపము, మఱియు స్వయంప్రకాశరూపము అని కల్పనచేసి, దానిని ఆత్మయని ఎఱుఁగుచున్నాఁడు.

190. పూర్వమీమాంసైకదేశిభట్టమతము ఆనందమయకోశము ఆత్మ.

పూర్వమీమాంసావార్తికకారుఁడైన భట్టాచార్యుఁడు ఇట్లనెను—విద్యున్న్యాయమున ఆత్మ క్షణికరూపవంతుఁడు గాఁడు; మఱేమనఁగా—ఆత్మ స్థిరస్వరూపుఁడై జడచైతన్య రూపుఁడు.

దానికిది అభిప్రాయము—సుషుప్తినుండి జాగ్రత్తనొందిన పురుషుఁడు ఇట్లనును—"నేను జడుఁడనై నిద్రించితిని" అను నీ స్మృతివలన ఆత్మ జడరూపుఁడని సిద్ధించినది ఈస్మృతి జాగ్రదవస్థయందఁగుచున్నది; అజ్ఞాతపదార్థముయొక్క స్మృతియో, గానేరదు; ఆత్మస్వరూపమునకన్న భిన్నమైన సుషుప్తియందు జ్ఞానమునకు వేఱొక్కసాధనమేమియు లేదు; కాఁబట్టి స్మృతిహేతువైన సుషుప్తియందు ఏజ్ఞానమున్నదో, అది ఆత్మస్వరూపమేయున్నది ఈరీతిగా ఖద్యోతన్యాయమున ఆత్మ ప్రకాశాప్రకాశరూపుఁడుగా నున్నాఁడు. [జ్ఞానరూపుఁడగుటవలన ప్రకాశరూపుఁడు, మఱియు జడరూపుఁడగుటవలన అప్రకాశరూపుఁడు.]

ఇట్టిప్రకాశాప్రకాశరూపము ఆనందమయకోశము; ఏలయన—సుషుప్తియందు చైతన్యాభాససహితమైన అజ్ఞానమునకు

ఆనందమయకోశమందురు; అచ్చట ఆభాసుఁడు ప్రకాశరూపుఁడు; అజ్ఞానము అప్రకాశరూపము; ఈరీతిగా భట్టమతమందు ఆనందమయకోశమే ఆత్మయని ఎఱుఁగుచున్నాఁడు.

191. మాధ్యమికబౌద్ధుఁడైన శూన్యవాదిమతము ఆనందమయకోశము ఆత్మ.

శూన్యవాదియగుబౌద్ధుఁడిట్లనెను—నిరంశుఁడైన యొకయాత్మనే ప్రకాశరూపుఁడనుట, అప్రకాశరూపుఁడనుట సరికాదు; ఖద్యోతమనుకీటకమునందు ఏకాంశము ప్రకాశరూపము, ఏకాంశము అప్రకాశరూపము ఉండునట్లు అంశరహితాత్మయందు ఉభయరూపముచెప్పుట అయుక్తము; కాఁబట్టి ఉభయరూపసిద్ధికొఱకు ఆత్మను అంశసహితుఁడని చెప్పవలసివచ్చును; అంశవంతము లగుఘటాదులు ఉత్పత్తినాశములు గలవి; అట్లు ఆత్మయు అంశసహితుఁడని చెప్పుటవలన ఉత్పత్తినాశములు గలవాఁడుగా అంగీకరింపవలసివచ్చును; ఏది ఉత్పత్తినాశములుగల పదార్థమగునో, అది ఉత్పత్తికన్నపూర్వము,నాశమున కనంతరము అసత్తగును; మఱియు ఏదిఆద్యంతములందు అసత్తగునో, అది మధ్యమందుమాత్రము సత్తుగానేరదు. మఱేమనఁగా—అసత్తే యగును; అందువలన ఆత్మ అసద్రూపుఁడు. అట్లు ఆత్మకన్నభిన్నమైన సంపూర్ణపదార్థములును ఉత్పత్తినాశములుగల వగుటవలన అసద్రూపములుగా నున్నవి.

ఈరీతిగా ఆత్మయు, అనాత్మయు సమగ్రవస్తువులును అసద్రూపములగుటవలన శూన్యమే పరమతత్త్వము.

ఇది శూన్యవాదిబౌద్ధునిమతము. వాఁడును అజ్ఞానరూపానందమయకోశమును ప్రతిపాదించుచున్నాఁడు; ఏలయన—అజ్ఞానము మూఁడురూపములచేత ప్రతీతమగును—

(1) అద్వైతశాస్త్రసంస్కారరహితుఁడైన మూఢునికి జగద్రూపపరిణామప్రాప్తమైన అజ్ఞానము సత్యరూపముచే ప్రతీతమగును.

(2) అద్వైతశాస్త్రసుసారి యుక్తినిపుణుఁడైన పండితునకు సదసద్వ్యలక్షణరూపముచే ప్రతీతమగును. [సదసద్వ్యలక్షణమును అనిర్వచనీయమందురు.]

(3) జ్ఞాననిష్ఠుఁడైన జీవన్ముక్తవిద్వాంసునకు తుచ్ఛరూపముగా ప్రతీతమగును [తుచ్ఛము, అసత్తు, శూన్యము ఈమూఁడు ఏకార్థవాచకములైన పర్యాయశబ్దములు]

ఈరీతిగా జీవన్ముక్తవిద్వాంసునకు తుచ్ఛరూపముగా ప్రతీతమైనట్టి అజ్ఞానమందు మోహితుఁడైన శూన్యవాది పరమపురుషార్థము నెఱుఁగఁడు. మఱేమనఁగా—తుచ్ఛరూపమయిన ఆనందమయకోశమును ఆత్మయనిఎఱిఁగి, అదే పరమపురుషార్థమని చెప్పుచున్నాఁడు.

192. ప్రభాకరనైయాయికులమతము ఆనందమయకోశము ఆత్మ.

పూర్వమీమాంసైకదేశిప్రభాకరుఁడు, మఱియు నైయాయికుఁడు ఇట్లనెను—ఆత్మ శూన్యరూపుఁడు గాఁడు. ఎవఁడు ఆత్మను శూన్యరూపముగా నంగీకరించునో, వాని నిట్లడుగవలయును—శూన్యరూపమును నీవు అనుభవించితివా? లేదా?

వాఁడిట్లు చెప్పును—శూన్యరూపముయొక్క అనుభవము చేయలేదు; అట్లనినపక్షమందు శూన్యము లేదని సిద్ధమగును. మఱియు శూన్యముయొక్క అనుభవము చేసితిని; అని చెప్పెనేని, ఆ పక్షమందు ఎవ్వఁడు శూన్యానుభవము చేసినాఁడో, వాఁడే ఆత్మ. ఆయాత్మ శూన్యముకన్న విలక్షణమని సిద్ధించినది.

ఆ యాత్మయందు మనస్సంయోగమువలన జ్ఞానము కలుగుచున్నది; ఆజ్ఞానగుణమువలన ఆత్మ చైతన్య మనఁబడుచున్నది; అయినను స్వరూపముచే ఆత్మ జడమే; వానియందు సుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్నధర్మాధర్మగుణములున్నవి.

ఈమతమందును ఆనందమయకోశమే ఆత్మగా నున్నది; మఱియును విజ్ఞానమయకోశమందు ఏ బుద్ధి గలదో, దానిని ఆత్మయొక్క జ్ఞానగుణమందురు. ఆనందమయకోశమందు చైతన్యము గూఢము; వివేకహీనునకు ప్రతీతముగానేరదు; కనుక ప్రాభాకర నైయాయికులు సుషుప్తియందు ఆత్మను జ్ఞానహీనుఁడని తెలిసికొని, స్వరూపముచేతనే జడమందురు. ఆత్మయందు స్వరూపభూతమయిన నిత్యజ్ఞానము అంగీకరింపరు; అనిత్యజ్ఞానమునే అంగీకరింతురు. వేదాంతసిద్ధాంతమందైననో, ఆ యనిత్యజ్ఞానము అంతఃకరణవృత్తియైన బుద్ధిరూపముగా నున్నది.

193. ఆచ్ఛాదకమైనజీవపంచకోశన్యాయమున ఈశ్వరుని పంచకోశములు.

జ్ఞానమునకన్న భిన్నమైన ఘటాదిజడవస్తువులు ఏవి గలవో, అవి అనిత్యములు. అట్లు ఆత్మయు జ్ఞానస్వరూపుఁడుగాఁడేని ఘటాదులన్యాయమున జడమగుటవలన అనిత్యమగును ఆత్మ అనిత్యమైనప్పుడు మోక్షసాధనములు నిష్ఫలము లగును.

ఈరీతిగా వేదాంతవాక్యములందు విశ్వాసహీనులైన అనేకబహిర్ముఖపురుషులు పంచకోశములందు ఏదో ఒకపదార్థమును ఆత్మగా అంగీకరించి, ముఖ్యాత్మస్వరూపమైన సాక్షిని ఎఱుఁగకున్నారు. ఈరీతిగా అన్నమయాదులు ఆత్మను ఆచ్ఛాదించుటవలన వానిని కోశమని చెప్పుదురు.

ఎట్లు జీవుని వ్యష్టిపంచకోశములు జీవునియొక్క యథార్థస్వరూపమైనసాక్షిని [1] ఆచ్ఛాదించునో, అట్లు ఈశ్వరుని యొక్క సమష్టిపంచకోశములు ఈశ్వరునియొక్క యథార్థస్వరూపమైన ఈశ్వరసాక్షిని ఆచ్ఛాదించుచున్నవి. ఏలాగున ననఁగా—ఈశ్వరునియొక్క యథార్థస్వరూపమైననో, తత్పదలక్ష్యార్థమగు శుద్ధచైతన్యము; దానినివిడిచి కొందఱు మాయారూపానందమయకోశవిశిష్టమై తత్పదవాచ్యమైన ఏయంతర్యామిగలఁడో వానిని పరమతత్త్వమందురు.

కొందఱిచేత హిరణ్యగర్భవైశ్వానరబ్రహ్మవిష్ణు మహేశగణేశదేవీసూర్యులు, మొదలు అశ్వత్థకుద్దాలకార్కవంశపర్యం

---

1 ఆత్మకు సత్తు, చిత్తు, ఆనందము, అద్వైతము ఈనాల్గు విశేషణములు; [లక్షణములు] ఆహంకారదేహాదులకు అసత్తు అచిత్తు [జడము]దుఃఖము, ద్వైతము ఇవినాల్గు విశేషణములు; వీనియందు ఆత్మయొక్క సచ్చిద్రూప విశేషణములు దేహాదుల అసజ్జడరూపములను ఆవరించుచున్నవి; కనుక దేహాదులు సచ్చిద్రూపములవలె ప్రతీతమగుచున్నవి. దేహాదుల దుఃఖద్వైతరూపవిశేషణములు ఆత్మయొక్క ఆనందాద్వయరూపములను ఆవరించుచున్నవి; కనుక ఆత్మ దుఃఖిగాను, ద్వైతముగాను ప్రతీతమగుచున్నాఁడు. ఈవిధముగా ఆత్మను పంచకోశములకును పరస్పరము అధ్యాసముగలదు; కాఁబట్టి ముముక్షువైన వాఁడు పంచకోశవివేకము అవశ్యముగా చేయవలెను.

తములైన పదార్థములందు పరమాత్మభ్రాంతి చేయఁబడినది. సకలపదార్థములందు లక్ష్యభాగము పరమాత్మకన్న భిన్నము గానిదయినను, ఆయాయుపాధితోఁ గూడినదానిని పరమాత్మగా నంగీకరించుట అది భ్రాంతియే.

ఈరీతిగా పంచకోశములవలన ఆవృతమయిన ఏ జీవేశ్వరుల పరమార్థస్వరూపము గలదో, దానికి విముఖులయి, దేహాదికమునందు ఆత్మభ్రాంతి చేసికొని, పుణ్యపాపకర్మములు చేయుదురు. మఱియు అంతర్యామిమొదలు వంశముపర్యంతము ఈశ్వరరూపమని అంగీకరించి, ఆరాధనముచేసి, సుఖమును గోరుదురు.

వారు ఎక్కిట్టి ఉపాధియొక్క ఆరాధనము చేయుదురో, తదనుసారముగా ఫలమును పొందుదురు; ఏలయన—కారణసూక్ష్మస్థూలసకలప్రపంచము ఈశ్వరునియొక్క మూఁడుశరీరములకు అంతర్భూతములు; దానిలో ఉపాసనానుసారము ఫలమును లభించుచున్నది; గాని, బ్రహ్మజ్ఞానములేక మోక్షముగానేరదు. అట్లు పంచకోశవివేకములేక బ్రహ్మజ్ఞానము ఘటిల్లదు; కాఁబట్టి మోక్షేచ్ఛకల్గినవాఁడు వివేకమువలన జీవేశ్వరులస్వరూపమును పంచకోశములకన్న వేఱె చేయవలయును.

ఉదాహరణము— ముంజమును [1] ఇషీకయు కూడియున్నవి. ఎట్లు వీనిని వేఱు వేఱుచేసి, ఇషీక తీసికొందురో, అట్లు వివేకమువలన జీవేశ్వరులస్వరూపమును పంచకోశములకన్న వేఱుగా తెలియవలెను.

---

1 ముంజనామకతృణవిశేషముయొక్క— లంబపర్ణములందు గుప్తమైన ఇషీక యనఁగా పుల్ల.

194 పంచకోశవ్యతిరేక [1] ప్రకారము.

స్వప్నావస్థయందు స్థూలదేహముయొక్క భానముగాదు; ఆత్మ ద్రష్టృరూపమై భాసిల్లును. అట్లు సుషుప్తియందుసూక్ష్మ

---

1 పంచకోశవివేచనముకొఱకు శరీరత్రయావస్థాత్రయవివేచనము—

స్థూలదేహవివేచనము—

స్థూలదేహముయొక్క ఉత్పత్తికి పూర్వమందును, మరణమునకు ఉత్తరమందును ఒకటేయాత్మ యుండుటవలన ఘటముకన్న ఆకాశము భిన్నముగాను, ఆవ్యభిచారిగాను ఉండునట్లు ఆత్మ స్థూలదేహముకన్న భిన్నముగాను, ఆవ్యభిచారిగాను ఉన్నాఁడు. ఘటముపలె ఉత్పత్తికి పూర్వమందు, మరణమునకు ఉత్తరమందు లేనందువలనను, అనేకములుగా నుండుటవలనను ఆత్మకన్న దేహము అన్యముగాను వ్యభిచారిగాను ఉన్నది.

[ఏది సర్వదేశమందును, సర్వకాలమందును ఉన్నదో, అది అవ్యభిచారి యనఁబడును.] ఆత్మ సర్వశరీరములందు, ఒకటే యుండుటవలనను, సర్వావస్థలయందును, త్రికాలములందును బాధింపఁబడకుండుటవలన అవ్యభిచారిగానున్నాఁడు.

[ఏది కొంతదేశమందు, కొంతకాలమందు ఉన్నదో, అది వ్యభిచారి యనఁబడును.] ఘటముపలె దేహము పరిచ్ఛిన్నమై తుచ్ఛమై యుండుటవలన వ్యభిచారిగా నున్నది.

ఈరీతిగా ఆత్మయు, దేహమును క్రమముగా అవ్యభిచారిగాను, వ్యభిచారిగాను ఉండుటవలన రెంటికి భేదము సిద్ధించుచున్నది; కాఁబట్టి నేను దేహము కాను; దేహము నాదికాదు; ఆయిన పంచీకృతపంచభూతములది; నేను స్థూలదేహము కానందున స్థూలదేహమునకు చెప్పిననామము, జాతి ఆశ్రమము, రంగు, ఆకారము మొదలైనధర్మములు నేనుకాను; ఆవి నావికావు; వీటిని చూచినవాఁడు నేను వీనికి అన్యుఁడుగా నున్నాను.

శరీరముయొక్క భానముగాదు; ఆత్మ సుఖస్వయంప్రకాశరూప ముచే భాసిల్లును. [నేను సుఖముగా పరుండియుంటినని స్మృతి జాగ్రత్తయందగుటవలన సుషుప్తియందు సుఖప్రకాశాత్మ సిద్ధ

సూక్ష్మదేహావివేచనము—

మరణము, మూర్ఛ, సుషుప్తి, ప్రళయము, బ్రహ్మజ్ఞానము ఈయయి దవస్థలందు లింగదేహమునకు లయమగుటవలన ఇది వ్యభిచారిగా, మిథ్యగా నున్నది. ఆత్మ సర్వకాలములందును, సర్వావస్థలందును విద్యమానుఁడై యుండుటవలన అవ్యభిచారిగా, సద్రూపుఁడుగా నున్నాఁడు. ఆత్మ సద్రూపుఁడగుట వలన లింగదేహముకాఁడు; లింగదేహము ఆత్మకాదు; ఆది ఆపంచీకృతపంచ మహాభూతముల కార్యముగా నున్నది.

నేను లింగదేహము కానందున కర్తృత్వము, భోక్తృత్వము మొద లైన లింగదేహములధర్మములు నేనుకాను; అవి నావికావు; వీనిని తెలిసిన వాఁడను; వీనికి అన్యుఁడుగా నున్నాను.

కారణదేహము అజ్ఞానరూపము; ఇది నేనుకాను; అవి నాదికాదు; కాఁబట్టి కారణదేహముయొక్క ఆవరణవిక్షేపములు నేనుకాను; అవి నావి కావు; వీనినన్నిటిని చూచువాఁడను నేను వీనికి పృథక్కుగా నున్నాను.

స్వప్నసుషుప్తులకన్న భిన్నమైన జాగ్రదవస్థావివేచనము—

స్వప్నము, సుషుప్తి ఈరెండవస్థలకు భిన్నమై ఇంద్రియజన్యజ్ఞానము నకును, దానిసంస్కారమునకును ఆధారముగానుండుకాలము జాగ్రదవస్థయనఁ బడును. దీనియందు పదునాలుగుత్రిపుటులచే వ్యవహారము కలుగుచున్నది. ఈయవస్థయొక్కసామగ్రి ఏవియనఁగా—జీవునకు నేత్రము స్థానము, [శరీర మంతయుం జీవుఁడువ్యాపించినను, నేత్రము ముఖ్యస్థానము.] క్రియాశక్తి, వైఖరీ వాణి, భోగము స్థూలము, రజోగుణము, అభిమానియొక్క నామము విశ్వుఁడు. జాగ్రత్తయందు స్వప్నసుషుప్తులు లేవు; స్వప్నసుషుప్తులందు జాగ్రత్త లేదు;

మగును.] మఱియు ఆయాత్మ నిర్వికల్పసమాధియందు నిరావరణముగా భాసిల్లును. అచ్చట అజ్ఞానరూపకారణశరీరము భాసిల్లదు. ఈరీతిగా మూఁడుశరీరములు వ్యభిచారులు; అవి ఒకయవస్థ

వీనికి సాక్షీభూతుఁడైనఆత్మ మూఁడవస్థలందు ఉన్నాఁడు; కనుక ఆత్మ జాగ్రదవస్థకన్న భిన్నుఁడుగా నున్నాఁడు.

జాగ్రత్సుషుప్తులకన్న భిన్నమైన స్వప్నావస్థావివేచనము—

ఇంద్రియములసాహాయ్యము లేక హితనాడియందుండు జాగ్రత్తయొక్క సంస్కారముచే విషయములు తెలియఁబడునది స్వప్నావస్థయనఁబడును. ఈయవస్థయందు సామగ్రి ఏమనఁగా—కంఠస్థానము, జ్ఞానశక్తి, మధ్యమవాణి, భోగము సూక్ష్మము, సత్త్వగుణము, నామము తైజసుఁడు. జాగ్రత్సుషుప్తులందు స్వప్నములేదు, స్వప్నమందు జాగ్రత్సుషుప్తులులేవు; ఆత్మ మూఁడవస్థలందును సాక్షిగానుండుటవలన ఆత్మ స్వప్నముకన్న వేఱుగానున్నాఁడు.

జాగ్రత్స్వప్నములకన్నభిన్నమైన సుషుప్త్యవస్థావివేచనము—

ఏయవస్థయందు కేవలసుఖము, అజ్ఞానము ఉన్నదో, ఆది సుషుప్త్యవస్థయనఁబడును. దీనిసామగ్రి ఏవియనఁగా—హృదయస్థానము, ద్రవ్యశక్తి, [క్రియారూపమగు, జ్ఞానరూపమగు వ్యవహారములులేకయే కేవలాజ్ఞానరూపద్రవ్యము.] పశ్యంతీవాణి, ఆనందభోగము, తమోగుణము, నామము ప్రాజ్ఞుఁడు. జాగ్రత్స్వప్నములందు సుషుప్తిలేదు; సుషుప్తియందు జాగ్రత్స్వప్నములులేవు; ఆత్మ మూఁడవస్థలకు సాక్షిగానుండుటవలన సుషుప్తికన్న భిన్నుఁడుగా నున్నాఁడు.

[కొందఱు జాగ్రత్తయందు సత్త్వగుణముజ్ఞానశక్తియని, స్వప్నమందు రజోగుణము క్రియాశక్తియని చెప్పుచున్నారు. పూర్వము చెప్పినరీతిగా క్రమరహితసృష్టియందు నియమమెక్కడవచ్చును?]

యందలివి రెండవయవస్థయందు భాసిల్లవు; ఆత్మ సర్వావస్థలందు భాసిల్లుటవలన అవ్యభిచారిగా నున్నాఁడు. ఈవివేకమువలన మూఁడుశరీరములకన్న ఆత్మను వేఱని తెలియవలెను.

స్థూలశరీరము అన్నమయకోశము; కారణశరీరము ఆనందమయకోశము; సూక్ష్మశరీరము ప్రాణమయమనోమయ విజ్ఞానమయకోశములు. అందువలన శరీరత్రయవివేకమువలన పంచకోశములవివేకము కలుగును. ఎట్లు జీవునిస్వరూపము వ్యష్టి పంచకోశములకన్న వేఱుగా నున్నదో, అట్లు ఈశ్వరుని స్వరూపము సమష్టిపంచకోశములకన్న వేఱుగా నున్నది.

[చతుర్థతరంగమందు చతుర్విధాకాశదృష్టాంతమువలన జీవేశ్వరుల లక్ష్యస్వరూపములయొక్క వివేకము విస్తరముగా చేయఁబడియున్నది. మఱియు ఉత్తరతరంగములో అస్తిభాతి ప్రియరూపనిరూపణమునందు, అట్లే ఇప్పుడు మహావాక్యార్థ నిరూపణమందు ఆత్మయొక్క పరమార్థస్వరూపప్రతిపాదనము నందు చేయుటయున్నది; కాఁబట్టి ఇచ్చట ఆత్మవివేకము సంక్షేపముగా చెప్పఁబడినది.]

195. మహావాక్యార్థోపదేశము.

పంచకోశములకన్న ఆత్మను వేఱని తెలియుటవలనను కృతకృత్యుఁడుగాఁడు; జీవబ్రహ్మలయొక్క అభేదనిశ్చయము కొఱకు మరల విచారము చేయవలసినది; కాఁబట్టి కర్తవ్యాభావ రూపమైన కృతకృత్యతాసిద్ధికొఱకు మహావాక్యార్థోపదేశము చేయుచున్నాము—

ఓశిష్యుఁడా! పంచకోశములకన్న ఆత్మను భిన్నుఁడని యించి, ఆయాత్మ బ్రహ్మరూపుఁడని ఎఱుఁగుము.

196. ప్రశ్న—కర్తభోక్తయగుఆత్మకు బ్రహ్మముతో ఏకత ఘటిల్లదు?

ఓభగవంతుఁడా! ఆత్మయో, పుణ్యపాపములకు కర్త; మఱియు వానిఫలమైన స్వర్గనరకజన్మమృత్యుసుఖదుఃఖములకు భోక్త; వానికి అకర్త, అభోక్తయగు బ్రహ్మముతో ఏకత ఘటిల్లదు?

197. 196 గతప్రశ్నకుత్తరము—197—227 అకర్త అభోక్తయగుయాత్మకు బ్రహ్మముతో అభేదము.

ఓశిష్యుఁడా! ఆబ్రహ్మరూపుఁడైన ఆత్మకన్న భిన్నముగా చూడఁబడిన ఘటపటాదులు, మఱియు శాస్త్రమువలనవినఁబడిన స్వర్గనరకములు, పుణ్యపాపములు ఏవి గలవో, అవి సంపూర్ణము భ్రమముగా తెలియుము; ఆ భ్రమరూపమగు మిథ్యావస్తువులచే సత్యరూపాధిష్ఠానము చెడదు. ఎట్లనఁగా—స్వప్నమందు భిక్షమెత్తుటవలన భూపతి దరిద్రుఁడు గాఁడు. మిథ్యామృగజలమువలన మరుభూమి ఆర్ద్రము గాదు; మిథ్యాసర్పము వలన రజ్జువు విషసంయుక్తము గాదు.

ఈరీతిగా అసంగాత్మయైన నీవు శుభాశుభములయిన సంపూర్ణక్రియలకును కర్తగానుండినను, అకర్త యనవలయును; ఏలాగుననఁగా—పరమార్థమువలన కర్త గావు. అట్టి నీస్వరూపము ఆశ్చర్యరూపముగాను, ఉపమారహితముగాను ఉన్నది. అభిప్రాయము—బ్రహ్మముకన్న అభిన్నమయిన నీస్వరూపమందు స్థూలసూక్ష్మశరీరములు, మఱియు వీని శుభాశుభ

క్రియలు, మఱియు తత్ఫలమయిన జన్మమరణస్వర్గనరకాదులు సంపూర్ణములును అవిద్యవలన కల్పితములుగా నున్నవి.

ఆ కల్పితసామగ్రివలన నీబ్రహ్మభావము చెడదు; అందువలన జ్ఞానమునకు పూర్వముకూడ ఆత్మ బ్రహ్మస్వరూపుడుగానే ఉన్నాడు; వానియందు త్రికాలమందును శరీరముల యొక్కయు, తద్ధర్మములయొక్కయు, సంబంధము లేదు; మఱే మనఁగా—ఆత్మ నిత్యముక్తుడు. వానికి బ్రహ్మముతో ఎప్పుడును భేదము లేదు. [బ్రహ్మముతో భేదము లేమివలన త్రికాలమందును ఆత్మ జననమరణాదిదుఃఖరహితుఁడుగానే యున్నాఁడు.]

198. జీవన్ముక్తనిశ్చయము; వేదాంతశ్రవణఫలము

ఒకానొకఁ డిట్లనును—ఆత్మ ఎప్పుడును నిత్యముక్త బ్రహ్మస్వరూపుఁడయినపక్షమందు శ్రవణాదిజ్ఞానసాధనములు నిష్ఫలములగును? తత్సమాధానము—జీవన్ముక్తవిద్వాంసుని యొక్క దృష్టియందు అజ్ఞానము, మఱియు తత్కార్యము తుచ్ఛము. ఆ జీవన్ముక్తవిద్వాంసుని నిశ్చయమును చూపుచున్నాము—

ఓశిష్యుఁడా! ఈప్రపంచము ఖపుష్పమువంటిది; [త్రికాలాభావరూపము] గనుక తత్కర్త ఈశ్వరుఁడును లేఁడు. సాక్షి విషయమైన అజ్ఞానాదికము సాక్ష్యమందురు; ఆసాక్ష్యము నుండ లేదు; కనుక సాక్షియు లేఁడు. అట్లు దృశ్యముయొక్క ప్రకాశకము దృక్కు [ద్రష్ట] అందురు; అప్రకాశ్యమైన దేహాదికము దృశ్యమందురు; ఆ దృశ్యము లేదు; కనుక తత్ప్రకాశకుఁడైన దృక్కును లేఁడు.

యద్యపి కేవలకూటస్థచైతన్యమును సాక్షి, మఱియు ద్రష్ట యందురు; తన్నిషేధము ఘటిల్లదు. తథాపి సాక్ష్యము యొక్క అపేక్షవలన సాక్షినామము, మఱియు దృశ్యము యొక్క అపేక్షవలన ద్రష్టృనామము; ఆ సాక్ష్యముయొక్కయు దృశ్యముయొక్కయు అభావమున్నది; అందువలన సాక్షిద్రష్టృ నామములయొక్క నిషేధము చేయఁబడినది;సాక్షిద్రష్టృస్వరూప మైన చైతన్యముయొక్క నిషేధము చేయఁబడలేదు.

బంధముండినయెడ బంధనివృత్తిరూపమైన మోక్ష మగును; బంధము లేదేని, మోక్షమును లేదు అజ్ఞానమున్న యెడ జ్ఞానమువలన తన్నాశమగును; అజ్ఞానము లేదేని, జ్ఞానమును లేదు. [సద్రూపమైన చైతన్యమునకు అసద్రూపపదార్థాపేక్షచే అనేకనామములు బోధముకొఱకు భావింపఁబడినవి]

ఇట్లు తెలిసికొని, కర్తవ్యబుద్ధి త్యజింపుము. [నాకిది చేయుటకు యోగ్యము; నాకది చేయుటకుయోగ్యము; ఇట్టిబుద్ధి వీడి గలదో, తత్త్యాగము చేయుము.] వీలయన—ఈలోకము, లేక పరలోకము తుచ్ఛము; దీనికొఱకు వీడియు కర్తవ్యము లేదు; ఆత్మయందు బంధము లేదు; కనుక మోక్షనిమిత్తమును వీకర్తవ్యము లేదు; ఈరీతిగా ఆత్మను నిత్యముక్త బ్రహ్మరూప మని ఎఱిఁగి, ఎప్పుడు నిశ్చలుఁడవగుదువో, [సమస్తకర్తవ్యా భావము చేయుదువో] అప్పుడు నిశ్చలాక్రియబ్రహ్మస్వరూప మైన విదేహమోక్షమును పొందుదువు.

దీనికిదియభిప్రాయము—ఆత్మజ్ఞానమునకన్న పూర్వమును నిత్యముక్తబ్రహ్మస్వరూపుఁడుగానే యున్నాఁడు; అట్లయినను, జ్ఞానమునకు మున్ను ఆత్మను కర్తభోక్తయని యంగీకరించి,

దుఃఖనివృత్తికొఱకును, సుఖప్రాప్తికొఱకును అనేకసాధనములు చేయును; దానివలన క్లేశప్రాప్తి యగును; మఱియు ఎప్పుడు ఉత్తమాచార్యులు లభింతురో, అప్పుడు వేదాంతవాక్యోపదేశము చేతురు; దీని శ్రవణమువలన ఇట్టి జ్ఞానమగును— నేను కర్తను భోక్తను గాను; నేను బ్రహ్మస్వరూపుఁడను; నాకు కొంచెమైనను కర్తవ్యము లేదు. ఇట్లు తెలియుటయే శ్రవణాదికమునకు ఫలము; బ్రహ్మప్రాప్తి శ్రవణాదికమునకు ఫలముగాదు; ఏలయన— బ్రహ్మమో, తనస్వరూపము; అదియో, నిత్యప్రాప్తమె.

199. జ్ఞానియొక్కయు అజ్ఞానియొక్కయు చిహ్నము.

ఏదైనను కర్తవ్యమని అంగీకరించుట అజ్ఞానియొక్క చిహ్నము. కర్తవ్యబుద్ధ్యభావముండుట మఱియు భవితవ్యతాభావముండుట [అన్యరూపముకావలెనను ఇచ్ఛ లేకుండుట] జ్ఞానియొక్కచిహ్నము.

200. సోపాధితత్త్వోపదేశము.

ఒక్కటియయి అఖండము, అసంగము, అజన్యము, అరూపమగు బ్రహ్మంబునందు మూలాజ్ఞానము లేదు; తూలాజ్ఞానము లేదు; స్థూలసూక్ష్ములు లేవు; వ్యష్టిసమష్టులు లేవు; సూత్రవిరాట్టులు లేరు; ప్రాజ్ఞతైజసవిశ్వులు లేరు; భోగము లేదు; యోగము లేదు; బంధము లేదు; మోక్షము లేదు; మఱి యేదియును అణుమాత్రము లేదు. ఇట్టి స్వయంజ్యోతిఃపూర్ణమయిన బ్రహ్మంబునందు జాగ్రతాద్యవస్థలు, మఱియు వానిలో ప్రతీయమానమగు ప్రపంచము అదియంతయు బుద్ధివిలాసముగా [వినోదముగా] నున్నది. నిద్రాస్థానమందు తానొకఁడె యుండి

నను, బాహ్యపదార్థములేకయే స్వప్నమందు చిత్రవిచిత్రపదార్థములును, వానిజ్ఞానమును అగుచున్నది. మఱియు సుషుప్తియందోయనిన, బాహ్యపదార్థమేదియులేదు; ఆంతరపదార్థమేదియులేదు; ఇంద్రియసహితబుద్ధియును లేదు; ఆత్మ ఏకరసముగా నుండుటవలన భేదభయాదులయిన భిన్నపదార్థములు ఏవియు లేవు. ఇట్లుండఁగా తదుత్తరమైన జాగ్రత్కాలమందు బుద్ధియును, నానాపదార్థములును కనఁబడుచున్నవి; అవిఏమి? బుద్ధిప్రకాశకుఁడైన ఆత్మయే.

ఈప్రకారముగా ఎవ్వనికి ఆత్మానుభవజ్ఞానమయి అజ్ఞానాంధకారనాశమగునో, వానికి బాహ్యాంతరవ్యాపకమైనట్టి అసంగైకరసబ్రహ్మరూపానుభవజ్ఞానమగును. వాఁడె జీవన్ముక్తుఁడు. ఆజీవన్ముక్తవిద్వాంసుఁడు ఇట్లు ఎఱుఁగును—జగత్తు పూర్వము లేదు; ఇప్పుడు లేదు; ముందును లేదు. జగత్తనుట కేవలమనోరథమాత్రమే. దానియొక్క ప్రవృత్తివలన నాకేమి హానియులేదు; నివృత్తివలన నాకేమిలాభమును లేదు; నేను సర్వత్ర పరిపూర్ణసముద్రుఁడుగా నున్నాను. ఎట్లనఁగా—తరంగములప్రవృత్తివలన సముద్రమునకు ఏమిహానియు లేదు; నివృత్తివలన నేమిలాభమును లేదు.

ఈప్రకారమెఱిఁగినజ్ఞానియో, అంతయుఁజూచి, ఏమియు చూడఁడు. అంతయు విని, ఏమియు వినఁడు; అన్ని ఇంద్రియములచే క్రియచేసియు, భోగముచేసియు ఏమియు చేయఁడు; ఏమియు నుపభోగింపఁడు.[1]

---

1 ఇచ్చట శ్రీభగవద్గీతయొక్క పంచమాధ్యాయమందు 7, 8, 9 శ్లోకములు—

దీనియభిప్రాయమేమనఁగా—ఇంద్రియములు తమతమ విషయములలో వర్తించుచున్నవి; ఆఇంద్రియములు నేనుగానను;

"యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియఃి,
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే." 7

భావార్థము—కర్మయోగముచేత, లేక జ్ఞానయోగముచేత యుక్తుఁడు దానిచే శుద్ధుఁడు; [రాగద్వేషాదిరహితమనస్సుగలవాఁడు] దానిచే జితేంద్రియుఁడు; [విషయమునుండి విముఖీకృతేంద్రియములుగలవాఁడు;] దానిచే విజితాత్మ; [జయింపఁబడిన బాహ్యవాసనారూపస్వభావముగలవాఁడు] దానిచే ఆబ్రహ్మస్తంబపర్యంతము సర్వభూతములును ఆత్మస్వరూపముగా భావించినవాఁడు; ఇట్టిసర్వాత్మభావమును పొందినవాఁడైన ఏబ్రహ్మవిత్తుఁడుగలఁడో, వాఁడు కర్మమువలన లిప్తుఁడుగాఁడు; అనఁగా—కర్మమందు అకర్మతాదృష్టివలన కర్మసంబంధమును పొందఁడు; అపుడు ఆ కర్మము శరీరనిర్వాహకముగానీ, లౌకికముగానీ, వైదికముగానీ.

నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్,
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్గచ్ఛన్స్వపన్శ్వసన్.
ప్రలపన్ విసృజన్ గృహ్ణన్ నున్మిషన్ నిమిషన్నపి,
ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్. 9

భావార్థము—పూర్వశ్లోకోక్తమైన యోగయుక్తాది పంచలక్షణములచే సంపన్నుఁడైన విద్వాంసుఁడు చూచుచు, వినుచు, తాకుచు, ఆఘ్రాణించుచు, భుజించుచు, నడుచుచు, నిద్రించుచు, శ్వాసోచ్ఛ్వాసముచేయుచు, మాటలాడుచు, మలమూత్రములత్యాగముచేయుచు, గ్రహించుచు, మఱియు నిమేషోన్మేషములుచేయుచు, ఇంద్రియార్థమందు ఇంద్రియములు వర్తించుచున్నవని పృత్తిని ధరించి, నేను ద్రష్టను, శ్రోతను మొదలగువాఁడనుకాను; ఆయాక్రియలకు సాక్షీయగుటవలన నిష్క్రియరూపముగా డీరకున్నాను;

మఱియు ఇంద్రియములు నావిగావు; ఇంద్రియములకు, నాకు ఏవిధమైన సంబంధము లేదు; కనుక ఆయింద్రియములు విషయ

ఇట్లు భావించును. [ఉక్తవ్యాపారమందు "నేనునాది" అనుభావన విద్వాంసునకు గానేరదు.]

ఇచ్చట ఈరహస్యముగలదు—దేనివలన జ్ఞానికి నేను అక్రియుఁడను నిట్టి నిశ్చయమగునో, దానివలన జ్ఞాని వాస్తవముగా ఏక్రియను చేయఁడు. ప్రారబ్ధబలమువలన ఇంద్రియాదులచే దర్శనాదివ్యాపారమగును; అయినను ఆయావ్యాపారఫలభోగమందు ఏ ఆసక్తిరూపరాగము గలదో, ఆ రాగము ఇంద్రియములచే గానేరదు. [ఇంద్రియములు దర్శనాదిక్రియామాత్రమువలననే కృతార్థములగును] ఆ రాగము ఆత్మచేతను గానేరదు. [ఆత్మ, సర్వసాధారణనిర్వికారప్రకాశకతవలననే కృతార్థుఁడగును] మిగిలినది విషయములగుణదోషవిచారమగునట్టి మనస్సు, దానికి అనుకూలజ్ఞానమువలన రాగమగునన వలయుననఁగా జ్ఞానియొక్క అంతఃకరణము శాంతము; దానియందు రాగజనకయోగ్యత లేదు; ఈవార్త "రాగము అబోధమునకు లింగము" ఇత్యాది సంగతులు చిత్సుఖవాక్యమునందు స్పష్టముగా చెప్పఁబడియున్నవి.

యద్యపి సర్వత్ర రాగాభావమైనవెనుక భోజనాదిశరీరయాత్రకు హేతువైన వ్యాపారమందును ప్రవృత్త్యభావముపలన జ్ఞానికి ప్రారబ్ధభోగము ఘటిల్లదు; ఈశ్వరసంకల్పవిషయమైనట్టి ప్రారబ్ధభోగముయొక్క అభావము జ్ఞానికిని సంభవింపదు; తథాపి విచారముచే దుర్నివారమైనట్టి రోగాదికముపలె ప్రారబ్ధజనితరాగము జ్ఞానికిని కలుగును. [అహంకారముయొక్కయు, చిదాత్మయొక్కయు భ్రమజన్యతాదాత్మ్యము ఏది గలదో, దానియభావముపలన ఆరాగము అదృఢమనఁగా ఆభాసరూపముగ కలుగును.] ఆయదృఢరాగము దగ్ధబీజమువలె నిష్ఫలమగుటవలన దేహనిర్వాహమునకు మాత్రము హేతువుగా నున్నది; వ్యసనోత్పాదకమైన సిద్ధభోగమునకు హేతువుగాదు.

త్యాగముచేయనీ, లేక ఉపభోగముచేయనీ నాకు లేశమును అంటదు; ఏలయన—నేనో, అసంగాలిప్తకూటస్థసాక్షిగా నున్నాను; ఇట్టిది జీవన్ముక్తవిద్వాంసుని నిశ్చయము.

లేక జ్ఞానికి విషయములందు సత్యతాభ్రాంత్యభావముపలనను, మిథ్యాత్వ బుద్ధిజన్యదృఢవైరాగ్యసద్భావముపలనను దృఢరాగము గానేరదు. ఈయర్థము ముందు షష్ఠతరంగమందు చెప్పఁబడును.

లేక పగ్గముమీఁదనాఁడు దొమ్మరిచిత్తము అగ్రదేశమందు సంలగ్నమైనట్లుగా, లేక పరస్పరవార్తాలాపముచేయుచు నీరు తెచ్చు అమ్మలతలమీఁద జలభాండమునపై సంలగ్నచిత్తముపలె జ్ఞానియొక్క అంతఃకరణము సామాన్యముగా విషయములందు ప్రవృత్తమైనను విశేషముగా స్వరూపమందు సంలగ్నమగుటవలనను, వానిసాభాసేంద్రియములు ప్రారబ్ధఫలభూతమైన దర్శనాదిక్రియచేతనే కృతార్థమగుటవలనను జ్ఞానికి విషయభోగమందు దృఢరాగము సంభవింపదు.

యద్యపి ప్రారబ్ధముగలజ్ఞానియొక్క మనోరూపగజము విషయాటవియందు కించిద్విక్షేపమును పొందును; వివేకరూప [విషయములందు దోషదృష్టిలేక మిథ్యాత్వదృష్టిరూపమైన] సింహము జాగ్రత్తగానుండుటపలన ఆ మనోరూపగజము శీఘ్రముగా విక్షేపమును వదలి, శాంతమగును.

జ్ఞానియొక్కచిత్తమందు దృఢరాగము లేకపోయినను, భోగహేతువైన ప్రారబ్ధముండుటవలన ఆ జ్ఞాని కాకాక్షీన్యాయమున, లేక గంగామగ్నార్ధకాయన్యాయమున ముఖ్యతచే స్వరూపసుఖమందు రమించుచుండఁగా ఆముఖ్యతచే క్లేశమునుపొంది, తీవ్రప్రారబ్ధఫలమును నుపభోగించి, శిథిలప్రారబ్ధఫలమును, నిషిద్ధవిషయమును ప్రయత్నముగా విడుచుచున్నాఁడు.

"జ్ఞానియైన పురుషుఁడు యంపతి నుపభోగించియం, నిత్యసన్న్యసి" అను గ్రంథాంతరవచనమున్నది; దానియభిప్రాయము—త్యాగియైనజ్ఞాని

201. లయచింతనము 201—203 సర్వప్రపంచమునకు ఈశ్వరత.

ఈరీతిగా గోప్యతత్త్వోపదేశము చేయఁబడినను, శిష్యుని ముఖము ప్రసన్నముగామిని జూచి, శ్రీగురు విట్లు తలఁచెను—

కైననో, స్త్రీసంగతి ఘటిల్లదు. వానికి ఉపభోగప్రసంగము ఎక్కడవచ్చును? ఇట్లుండఁగా ఎవ్వఁడేని త్యాగియైనను స్త్రీభోగమందు ప్రవృత్తుఁడగునో, వాఁడు వాంతాశి [వమనభక్షకుఁడు] వానిని త్యాగి అనఁగూడదు; ఎందు కనఁగా వాఁడు త్యాగివేషధారి నటుఁడుగా నున్నాఁడు. ఇప్పుడు గృహస్థ జ్ఞానికి స్త్రీభోగప్రాప్తియయినను, ఘృతభక్షణాభ్యాసికి తైలభక్షణన్యాయమున శాస్త్రమర్యాదవలన ఋతుకాలమందు వాఁడు పరిణీతస్త్రీసంగము చేయుచున్నాఁడు; గాని, అదియు విషయాసక్తివలన చేయఁడు. ఒకానొకగృహస్థుఁడు విషయాసక్తుఁడుండినపుడు వాఁడు వేదాంతవార్తానిపుణుఁడై యుండినను, వానికి జ్ఞానియనఁగూడదు; ఎందుకనఁగా రాగరూపమైన అజ్ఞాని చిహ్నము వానికిఁ గలదు. [ఇచ్చట స్త్రీవిషయవిచారము ఏది చెప్పఁబడినదో, అది సకలవిషయవిచారమునకును, రాగవిచారము ద్వేషవిచారమునకును ఉపలక్షణమని తెలియవలెను.]

కొన్నిగ్రంథములందు ఈయర్థము వ్రాయఁబడియున్నది; గాని, ఇచ్చట విచారము చేయఁదగినది—ప్రారబ్ధభోగము దుర్నివారమనుట, మరల దాని యందు తీవ్రశిథిలములను రెండుతరగతులు చేసి, తీవ్రమునుమాత్రము ఉపభోగించును, శిథిలమును విడుచును, అనుట ఒకచమత్కారముగ కనఁబడుచున్నది. భగవంతుఁడైన భావ్యకారుఁడు, జ్ఞాని వ్యవహారమందు వచ్చినపుడు పశువత్తుగా వర్తించుచున్నాఁడని చెప్పుచున్నాఁడు; పైఁజెప్పిన తీవ్రశిథిల ప్రారబ్ధముయొక్కయు, రాగవిరాగములయొక్కయు విచారవ్యవస్థ పశువుచేత నగునా? కర్తవ్యబుద్ధిలేనివాఁడైన విద్వాంసుఁడు శిథిలప్రారబ్ధమును, నిషిద్ధవిషయమును విడుచుప్రయత్నము చేయుచున్నాఁడా?

శిష్యుఁడు కృతార్థుఁడుగాలేఁడు. కృతార్థుఁడయినయొడల వాని [1] ముఖము ప్రసన్నమయియుండును. పిమ్మట శ్రీగురువు స్థూల రీతిగా ఉపదేశముచేయుటకు లయచింతనవిధిని [2] పలుకనారంభించెను—

ఎట్లు మృత్తికాకార్యముయొక్క బాహ్యాంతరమందు మృత్తికయుండుటవలన మృత్తికయొక్క సర్వకార్యమును మృత్తికాస్వరూపమో, తరంగబుద్బుదఫేనాదులు జలకార్యమగుటవలన జలస్వరూపమో, అట్లు దేనికేది కార్యమో, అది దానికారణస్వరూపముకన్న భిన్నముగాదు; మఱేమనఁగా—కారణస్వరూపము. అట్లే సకలప్రపంచమునకు మూలకారణము ఈశ్వరుఁడు; కనుక కార్యమైన సకలప్రపంచము ఈశ్వరుని కన్న వేఱుగాదు; మఱేమనఁగా—ఈశ్వరస్వరూపము. ఆయీశ్వరుఁడు నేనుగా నున్నాను.

ఈరీతిగా లయచింతనము నీవు అవలంబింపుము.

---

1 వాంఛితపదార్థప్రాప్తివలన చిత్తచాంచల్యహేతువయిన ఇచ్ఛారూపవృత్తియొక్క శాశ్వరూపనిమిత్తమువలన స్థిరదర్పణమునందువలె ఆంతర్ముఖోదితమైన సాత్త్వికవృత్తియందు స్వరూపానందముయొక్క ప్రతిబింబమగును. ఆ యానందానుభవముచేత ముఖము ప్రసన్నమగును. శిష్యునకు జ్ఞానద్వారమున వాంఛితమైన అవిద్యానివృత్తిపరమానందప్రాప్తిరూపమోక్షము ఏది గలదో, అది సిద్ధముగాలేదు; కనుక ఇచ్ఛానివృత్తిగామివలన ఆప్రతిబింబానందాభావమువలన ముఖము ప్రసన్నముగాలేదు. అప్రసన్నతారూపలింగమువలన ఇష్టవస్తువుయొక్క ఆప్రాప్తిరూపమైన ఆకృతార్థతయొక్క అనుమానమగుచున్నది.

2 కార్యమును కారణరూపమని ఎఱిఁగి, ఏచింతనముగలదో, దానిని లయచింతనమనఁబడును.

202 సకలసూక్ష్మసృష్టియొక్క అపంచీకృతత.

సకలస్థూలబ్రహ్మాండము పంచీకృతభూతములకార్యము; అచ్చట వేది పృథ్వీకార్యమో, అది పృథ్వీరూపము; జలకార్యము జలస్వరూపము; ఈరీతిగా వేది వేభూతముయొక్క కార్యమగునో, అది దానియొక్క స్వరూపము. ఈవిధముగా సకలస్థూలబ్రహ్మాండము పంచీకృతభూతస్వరూపముగా నున్నది. అట్లే పంచీకృతభూతములును, అపంచీకృతభూతముల కార్యమగుటవలన అపంచీకృతభూతస్వరూపములుగా నున్నవి; భిన్నములుగావు.

అంతఃకరణాదికమైన సూక్ష్మసృష్టియును అపంచీకృతభూతకార్యమగుటవలన అపంచీకృతభూతస్వరూపముగా నున్నది. దానియందు అంతఃకరణము సకలభూతముల సత్త్వగుణకార్యమగుటవలన సత్త్వగుణస్వరూపము. ప్రాణములు రజోగుణకార్యమగుటవలన రజోగుణస్వరూపములు. అట్లు జ్ఞానేంద్రియములు పృథక్పృథగ్భూతములయొక్క సత్త్వగుణకార్యమగుటవలన ఆయాభూతములయొక్క సత్త్వగుణస్వరూపములు. అట్లే కర్మేంద్రియములు రజోగుణకార్యమగుటవలన ఆయాభూతములయొక్క రజోగుణస్వరూపములు.

ఈరీతిగా సకలసూక్ష్మసృష్టి అపంచీకృతభూతస్వరూపమని తెలియవలెను.

203. బ్రహ్మాండనందు సకలపదార్థములయొక్క లయచింతనము.

ఈచింతనము చేసి, అపంచీకృతభూతములయొక్కయు లయచింతనము చేయవలయును—పృథ్వీ జలకార్యమగుటవలన

జలస్వరూపము. అట్లె జలము, తేజస్సు, వాయువు తమతమ కారణపరంపరవలన ఆకాశస్వరూపములుగాను, ఆయాకాశ మును, తమోగుణప్రధానప్రకృతికార్యమగుటవలన ప్రకృతి స్వరూపముగాను ఉన్నది. ఆప్రకృతి మాయయొక్క అవస్థా విశేషమగుటవలన మాయారూపముగా నున్నది. ఏలయన— ఒకటేవస్తువునకు ప్రధానము, ప్రకృతి, మాయ, అవిద్య, అజ్ఞానము, శక్తి యని పేరు—

(1) సర్వకార్యములు తనయందు లయము చేసికొని, ప్రలయమందుండు ఉదాసీనస్వరూపమును ప్రధాన మందురు.

(2) సృష్టికి ఉపాదానయోగ్యమయిన తమోగుణప్రధాన స్వరూపమును [1] ప్రకృతి యందురు.

(3) ఎట్లు దేశకాలాదిసామగ్రిలేక దుర్ఘటపదార్థమును ఇంద్రజాలము పుట్టించునో, [లోకములో ఇంద్ర జాలమును మాయయందురు] అట్లు అసంగాద్వితీయ బ్రహ్మంబునందు దుర్ఘటములైన ఇచ్ఛాదులను పుట్టించుటవలన మాయ యందురు.

(4) స్వరూపము నాచ్ఛాదించుటవలన అజ్ఞానమందురు.

---

1 "ప్ర, కృతి" అనఁగా దేనిప్రకర్షముచే సర్వజగత్తు చేయఁబడునో; ఇట్టియేది సృష్టికి ఉపాదానకారణమయిన శక్తిగలదో, ఆది ప్రకృతి. లేక "ప్ర" అనఁగా సత్త్వగుణము, "కృ" రజోగుణము, వీని గూడిన "తి" తమోగుణము ఇట్టి యే తమోగుణప్రధానశక్తిగలదో, ఆది ప్రకృతి యనఁబడును.

(5) బ్రహ్మవిద్యవలన నశించును; కాఁబట్టి అవిద్య యందురు.

(6) ఎప్పుడును స్వతంత్రముగా నుండదు; చైతన్యాశ్రితమై యుండును; అందువలన శక్తి[1] యందురు.

ఈరీతిగా ప్రకృత్యాదులు ప్రథానమునకే యుపభేదములు; కనుక నవి ప్రథానరూపములుగా నున్నవి. ఆప్రథానము బ్రహ్మచైతన్యముయొక్క శక్తిగా నున్నది. ఎట్లు పురుషునియందు సామర్థ్యరూపమైనశక్తి పురుషునికన్న భిన్నము గాదో, అట్లు చైతన్యమందు ప్రథానరూపమైనశక్తి చైతన్యముకన్న భిన్నము గాదు; మఱేమనఁగా—చైతన్యస్వరూపముగానె యున్నది.

ఈప్రకారముగా సకలానాత్మపదార్థములకు బ్రహ్మంబునందు లయచింతనము చేసికొని, ఆయద్వయబ్రహ్మము నేనని చింతనము చేయవలయును.

---

1 బ్రహ్మశక్తి బ్రహ్మముకన్న భిన్నమనిన, అద్వైతశ్రుతికి విరోధమగును; అభిన్నమనిన, అది బ్రహ్మరూపమగుటవలన బ్రహ్మముకన్న భిన్నము ఇంకొక్కశక్తి యనుట వ్యర్థమగును. కనుక శక్తికి బ్రహ్మముతో భేదాభేదములు రెండును చెప్పవలసివచ్చును; భేదాభేదములో, పరస్పరవిరుద్ధములగుటవలన తమఃప్రకాశములవలె ఏకాశ్రయమందుండదు; కాఁబట్టి శక్తికి బ్రహ్మముతో రజ్జుసర్పసంబంధమువలె కల్పితభేదమై వాస్తవాభేదరూపమైన [అనిర్వచనీయమైన] తాదాత్మ్యసంబంధము సిద్ధమగును. ఏప్రమాణముచేతను భిన్నప్రతీతియొక్క అభావము దోఁచుటవలన ఆశక్తి బ్రహ్మముకన్న భిన్నము గాదు. మఱేమనఁగా—ఎట్లు కల్పితసర్పము పరమార్థముచే రజ్జురూపమగునో, అట్లు శక్తియును పరమార్థముచే బ్రహ్మరూపముగా నున్నది.

204 ధ్యానజ్ఞానాంతర్భేదము, అహంగ్రహధ్యానము

ఎవనికి మహావాక్యవిచారము చేసియు, బుద్ధిమాంద్యాదులందు [1] ఏదోకప్రతిబంధమువలన అపరోక్షజ్ఞానము గానేరదో, వానికి ఇచ్చట లయచింతనరూపధ్యానము చెప్పఁబడినది.

ధ్యానమునకును, జ్ఞానమునకును ఇట్టిభేదము గలదు—జ్ఞానమో, [2] ప్రమాణప్రమేయములకధీనము; విధివిశ్వాసాదుల

---

1 ఇచ్చట "ఆది" శబ్దముచే బుద్ధిమాంద్యసహావర్తియైన విషయాసక్తి, కుతర్కము, విపర్యయదురాగ్రహము ఈత్రివిధమైన వర్తమానప్రతిబంధకములయొక్క, మఱియు ధనపుత్రాదిప్రియవస్తునాశమయినవెనుకను తదనుసంధాన [ఆవిస్మరణ] రూపమయిన భూతప్రతిబంధకముయొక్క, మఱియు బ్రహ్మాదిలోకేచ్ఛ, లేక జన్మాంతరహేతువయి శేషప్రారబ్ధరూపమయిన భవిష్యత్ప్రతిబంధకముయొక్క గ్రహణము చేయవలయును. [ఈప్రతిబంధకనిరూపణము పంచదశీలో ధ్యానదీపమందు, పదార్థమంజూషయందు చేయఁబడుచున్నది.]

2 ఇచ్చట ఈరహస్యము గలదు—భ్రాంతిజ్ఞానము, స్మృతిజ్ఞానము, ప్రమాజ్ఞానము ఈభేదములవలన జ్ఞానము త్రివిధము. వీనిలో—

భ్రాంతిజ్ఞానము కేవలవస్తువునకు [భ్రమరూపవిషయమునకు] అధీనముగానున్నది. స్మృతిజ్ఞానమో, తనవిషయముతో సదృశవస్తుజ్ఞానము చేత, లేక తత్సంబంధమైన విషయజ్ఞానము చేత, లేక తనవిషయము [పూర్వదృష్టవస్తువు] యొక్క చింతనము చేత ఉదయమయిన పూర్వదృష్టవస్తువుయొక్క మనోమయాకారమునకు అధీనముగానున్నది. మఱియు ప్రమాజ్ఞానాంతర్గతమయిన సుఖాదికముయొక్క జ్ఞానమైననో, న్యాయమతమందు, వాచస్పతిమతమందు మనోరూపప్రమాణమునకు, మఱియు సుఖాదిరూపప్రమేయమునకు అధీనముగానున్నది. అయిన వేదాంతమందు మనస్సునకు ప్రమాణతయొక్క అనంగీకా

కధీనముగాదు. ధ్యానమో, విధి, పురుషేచ్ఛ, విశ్వాసము, హఠము వీనికి అధీనముగా నున్నది. ఎట్లనఁగా—

రమువలన సుఖాదికముయొక్క జ్ఞానము కేవలజ్ఞేయమైన సుఖాదివస్తువునకు ఆధీనముగా నున్నది.

మఱియుం తదితరమయిన ఏప్రమాజ్ఞానము కలదో, ఆది ప్రత్యక్షాను మానాదిప్రమాణముయొక్కయుఁ, ప్రమేయరూపవస్తువుయొక్కయుఁ ఏసంబంధము కలదో, దానికధీనముగా నున్నది. వీనిలో—శబ్దప్రమాణజన్యమగు బ్రహ్మజ్ఞానరూపమయిన ఏ శాబ్దిప్రమ గలదో, అది మహావాక్యరూపశబ్ద ప్రమాణముయొక్క, మఱియుం ప్రత్యగభిన్నబ్రహ్మరూపప్రమేయముయొక్క లక్షణావృత్తిరూపమయిన ఏపరంపరాసంబంధముగలదో, తద్జ్ఞానమునకు ఆధీనముగా నున్నది. మఱియుఁ ఇతరమైన లౌకికపదార్థముయొక్క శాబ్ది ప్రమారూపమయిన ఏజ్ఞానము గలదో, అది కొన్నిచోట్ల శక్తివృత్తిరూప సంబంధజ్ఞానమునకు ఆధీనముగాను, కొన్నిచోట్ల లక్షణావృత్తిరూపసంబంధ జ్ఞానమునకు ఆధీనముగాను ఉన్నది.

ఈరీతిగా కొంతజ్ఞానము జ్ఞేయరూపవస్తుమాత్రాధీనము, కొంతజ్ఞానము ప్రమాణప్రమేయరూపవస్తుసంబంధాధీనము, లేక తత్సంబంధజ్ఞానమునకు ఆధీనము.

భ్రమప్రమాసాధారణజ్ఞానముయొక్క విషయమును జ్ఞేయమందురు; వానిలో కేవలప్రమాజ్ఞానముయొక్క విషయమును ప్రమేయమందురు; దానిలో జ్ఞేయత్వమును గలదు; అయినను జ్ఞేయపదార్థమునందు నియమముచే ప్రమేయత్వము గలుగదు. అనఁగా కొన్నిచోట్లఁ గలుగును; కొన్నిచోట్లఁ గలుగదు.

ఇచ్చట వస్తుశబ్దముచేత ఈశ్వరరచితపదార్థము, లేక మనోమయపదార్థము, [పరోక్షజ్ఞానముయొక్కవిషయమగు] లేక భ్రమరూపపదార్థము,

ప్రత్యక్షజ్ఞానమందు [1] ప్రమాణము నేత్రము; ప్రమేయము ఘటాదికము; అచ్చట నేత్రమునకును ఘటమునకును సంబంధమైనప్పుడె పురుషేచ్ఛలేకయు ఘటముయొక్క ప్రత్యక్షజ్ఞానమగును. చూడు—భాద్రపదశుద్ధచతుర్థినాడు చంద్రదర్శనముయొక్క నిషేధము గలదు; విధిలేదు; మఱియు పురుషునకు "నాకు నేడు చంద్రదర్శనము గాఁగూడదు." అని ఇచ్ఛయుఁ గలదు; అయినను ఏరీతిగానో, నేత్రరూపప్రమాణమునకు

లేక ఉక్తపదార్థములతోడ వృత్తియొక్క సంబంధము, వీనియొక్క గ్రహణముగలదు. ఆవృత్తిసంబంధము సాక్షాత్తుగానీ, లేక ప్రమాణద్వారమునగానీ.

ఈరీతిగా జ్ఞానము విధ్యాదికములకు ఆధీనము గాదు; మఱియు ధ్యానము వస్తువుయొక్క ఆధీనముగాదు; మఱేమనఁగా—కర్త్రాదులకు ఆధీనముగ నున్నది. ధ్యానము మనస్సుయొక్క వృత్తిరూపము, ఆవృత్తి పురుషుని ఇచ్ఛాధీనముగ నున్నది; వస్త్వధీనముగాదు; కాఁబట్టి ధ్యానము మానసజ్ఞానముగాదు; మఱేమనఁగా—మానసక్రియారూపముగ నున్నది.

1 బ్రహ్మముయొక్క ప్రత్యక్షజ్ఞానప్రసంగమందు ప్రత్యగభిన్నబ్రహ్మము ప్రమేయము, మహావాక్యమే ప్రమాణము; ప్రమాతయైనశిష్యుఁడు ప్రమాణమైన మహావాక్యమును గురుముఖద్వారమున శ్రవణముచేయుటవలన ఆప్రమాణముచే ప్రమేయమయిన బ్రహ్మమును విషయముచేసి, సాక్షాత్కారజ్ఞానమును పొందుచున్నాఁడు; దానియందు విధిమొదలయిన వానియొక్క అపేక్ష లేదు. మహావాక్యరూపప్రమాణములేక కేవలము జిజ్ఞాసువుయొక్క ఇచ్ఛవలననైనను, శ్రవణమువలననైనను, గురువునందు విశ్వాసమునైనను జ్ఞానోదయము కలుగదు. మఱియు ఉపాసనమయిననో, విధిమొదలయిన వానిని అపేక్షించుచున్నది; విధ్యాదికములేక ఉపాసన గానేరదు. జ్ఞానోపాసనలయందు పరస్పరము ఇంతభేదము గలదు.

ప్రమేయమైన చంద్రునితో సంబంధమయినట్టయిన చంద్రుని యొక్క ప్రత్యక్షజ్ఞానము అవశ్యముగా నగుచున్నది ఈరీతిగా జ్ఞానము ప్రమాణప్రమేయములకధీనముగా నున్నది. విధీచ్ఛాదుల కధీనము కాదు.

సాలగ్రామము విష్ణురూపముగా నున్నది; ఇట్లు ధ్యానము చేసినవానికి ఉత్తమఫలప్రాప్తి యగును; ఇచ్చట శాస్త్రప్రమాణమువలననైననో, విష్ణువు చతుర్భుజమూర్తి శంఖచక్రగదాపద్మలక్ష్మీసహితుఁడని యెఱుఁగఁబడును;మఱియు నేత్ర ప్రమాణమువలన సాలగ్రామము శిలగా నెఱుఁగఁబడును. అట్లయినను విధివిశ్వాసాదికమువలన సాలగ్రామము విష్ణువని ధ్యానమగుచున్నది.

ఆధ్యానము నానాప్రకారములు— కొన్నిస్థలములందు అన్యరూపముచే అన్యవస్తువును ధ్యానింతురు. ఎట్లనఁగా— సాలగ్రామమును విష్ణురూపముగా ధ్యానింతురు. దీనిని ప్రతీక ధ్యానమందురు. మఱియు కొన్నిస్థలములందు వైకుంఠలోకవాసియైన విష్ణువును శంఖచక్రాదిసహితముగ చతుర్భుజమూర్తి రూపముగా ధ్యానింతురు. దానిని ధ్యేయానుసారధ్యాన మందురు. అచ్చట అన్యరూపముచేత అన్యముయొక్క ధ్యానము లేదు; ఏలయన— వైకుంఠవాసియగు విష్ణుస్వరూపమో, ప్రత్యక్షముగా లేదు; కేవలశాస్త్రమువలన తెలియఁదగినది; శాస్త్రముచేతనో, శంఖచక్రాదిసహితముగా విష్ణుస్వరూపము చెప్పఁబడియున్నది.

విధివిశ్వాసేచ్ఛాహేతువులులేక ధ్యానము గానేరదు. చూడుము—

(1) ఇచ్చట "ఈరీతిగా ఉపాసన చేయవలయును." ఇట్టి పురుషుని ప్రేరేపించు వేదవచనరూపమగు విధి కావలెను.

(2) తద్వచనమందలి శ్రద్ధారూపమగు విశ్వాసము కావలెను.

(3) అంతఃకరణముయొక్క కామనారూపమయిన రజోగుణవృత్తిరూపముగు ఇచ్ఛ కావలెను.

(4) ధ్యానమందు వృత్తిస్థిరము చేయునట్టి ఆగ్రహరూపమగు హఠము కావలెను. [నిరంతరము ధ్యేయాకారమైన చిత్తవృత్తిని ధ్యానమందురు; వృత్తియందు విక్షేపము కలుగునపుడు హఠముచే చిత్తవృత్తి స్థిరము చేయవలసినది; కావున ధ్యానమునందు హఠాపేక్షగలదు. జ్ఞానరూపాంతఃకరణవృత్తివలన తత్ఫలము ఆవరణభంగమైనవెనుక వృత్తిస్థితియొక్క ఆవశ్యకత లేదు; కావున జ్ఞానమందు హఠాపేక్ష లేదు.]

ఇవి నాల్గు హేతువులు ధ్యానమునందుఁ గలవు; జ్ఞానమునందు లేవు.

వైకుంఠవాసి చతుర్భుజవిష్ణుధ్యాననాయమున "నేను బ్రహ్మము" ఈధ్యానమును ధ్యేయానుసారముగా నున్నది; ప్రతీకముగాదు. అయినను ఇది అహంగ్రహధ్యానముగా నున్నది. [ధ్యేయస్వరూపమునకు తనస్వరూపముతో అభేదచింతనమును అహంగ్రహధ్యాన మందురు] ఏపురుషునకు బుద్ధిమాంద్యాది దోషప్రతిబంధమువలన అపరోక్షజ్ఞానము గానే

రదో, వాఁడు వేదాజ్ఞానుసారవిధియందు విశ్వాసముంచి, హాత ముచే నిరంతరము "నేను బ్రహ్మము" అను వృత్తిస్థితిరూపముగా అహంగ్రహధ్యానము చేసినయెడ [1] వానికిని జ్ఞానద్వారమున మోక్షప్రాప్తి యగును.

205. ప్రణవముయొక్క ఉపాసన.

మఱియొకతీరున అహంగ్రహోపాసన చెప్పుచున్నాము— ఓశిష్యుఁడ! ప్రణవరూపముయొక్క యనఁగా ఓంకారస్వరూపముయొక్క అహంగ్రహధ్యానము మాండూక్యప్రశ్నాది శ్రుత్యనుసారముగ సురేశ్వరాచార్యులచేత చెప్పఁబడియున్నది; అది నీవు చేయుము తత్సంక్షేపప్రకారమిట్లున్నది—"ప్రణవాక్షరము బ్రహ్మస్వరూపము; ఆప్రణవరూపబ్రహ్మము నేను."

---

1 ఎట్లు సంవాదిభ్రాంతిచేత ప్రవృత్తుఁడైనపురుషునకు యథార్థజ్ఞాన ద్వారమున ఇష్టవస్తువుయొక్క లాభమగునో, అట్లు "నేను బ్రహ్మము" అను నీవృత్తియొక్క స్థితిరూపమయిన అహంగ్రహధ్యానము చేయువానికిని జ్ఞాన ద్వారమున మోక్షప్రాప్తియగును. యద్యపి ఇచ్చట ధ్యానవిషయమయిన ఏ బ్రహ్మముగలదో, అది పరమార్థరూపముగాదు; మనఃకల్పితమగుటచే భ్రమ రూపము; కనుక దానిని విషయముచేయునట్టి వృత్తిరూపజ్ఞానమును భ్రాంతి జ్ఞానమేయగును; యదార్థజ్ఞానముగాదు; తథాపి మణిప్రభయందు మణిబుద్ధి రూపమగు సంవాదిభ్రాంతిచేసుకొని, దానియొద్దకుఁ బోగెత్తుపురుషునకు మణి జ్ఞానముద్వారమున మణిప్రాప్తివలె ఉక్తమగుధ్యానద్వారమున బ్రహ్మజ్ఞానమయి, మోక్షప్రాప్తియగును. సంవాదిభ్రమవర్ణనము పంచదశిధ్యానదీపారంభమందు వ్రాయఁబడినది.

"దీపప్రభామణిభ్రాంతిర్విసంవాదిభ్రమో మతః,
మణిప్రభామణిభ్రాంతిస్సంవాదిభ్రమ ఉచ్యతే. 1"

ఈరీతిగా ఋణమాత్రము అంతరాయరహితముగ వృత్తిని ధరింపుము దీనికిసమానము అన్యధ్యానము లేదు. ఈ ధ్యానముయొక్క విశేషప్రకారము సురేశ్వరకృతపంచీకరణ చతుర్థపాదమందు స్పష్టముగ చెప్పఁబడినది.

206. నిర్గుణసగుణోపాసనలయొక్క ఫలసహితకథనము.

ప్రణవోపాసన అనేకోపనిషత్తులందుండినను, మాండూక్యమునందు [1] విశేషముగా నున్నది. తదాఖ్యానమందు భాష్యకారులచేతను, ఆనందగిరిచేతను తద్రీతి స్పష్టముగా వ్రాయఁబడియున్నది. ఆ రీతియే వార్తికకారునిచేత పంచీకరణమందు వ్రాయఁబడియున్నది. అట్లయినను తద్గ్రంథవిచారమందు ఎవనిబుద్ధి సమర్థముగాదో, వానికొఱకు ఆయుపాసనప్రకారము మేము వ్రాయుచున్నాము—

రెండుప్రకారములచేత ప్రణవచింతనము ఉపనిషత్తులందు చెప్పఁబడియున్నది— మొదటిది పరబ్రహ్మరూపమున, రెండవది అపరబ్రహ్మరూపమున [నిర్గుణబ్రహ్మమును పరబ్రహ్మమందురు; సగుణబ్రహ్మమును అపరబ్రహ్మమందురు] పరబ్రహ్మరూపమున ప్రణవచింతనము చేయువానికి మోక్షప్రాప్తియగును; అపరబ్రహ్మరూపమున చేయువానికి బ్రహ్మలోకప్రాప్తియగును.

ఈరీతిగా నిర్గుణసగుణభేదమువలన ప్రణవోపాసన ద్వివిధము.

---

1 ఇచ్చట "మాండూక్య" శబ్దముచేత గౌడపాదాచార్యకృత మాండూక్యోపనిషత్కారికలకును గ్రహణము గలదు.

207. నిర్గుణప్రణవోపాసనప్రకారము.

ఎవనికి బ్రహ్మలోకకామన ఉండునో, వానికి నిర్గుణోపాసన చేసియు, కామనారూపప్రతిబంధకమువలన మోక్షహేతు జ్ఞానము గానేరదు; కనుక మోక్షము గానేరదు; బ్రహ్మలోకము ప్రాప్తమగును.

అచ్చట హిరణ్యగర్భునితోసమానముగా భోగములనుప భోగించి, తరువాత జ్ఞానద్వారమున మోక్షము పొందును. ఎవ్వనికి బ్రహ్మలోకకామన లేదో, వానికి ఈలోకమందే జ్ఞాన మయి మోక్షమగును. ఈరీతిగా సగుణోపాసనాఫలము నిర్గుణోపాసనాఫలమునందు అంతర్భూతముగా నున్నది; కాఁబట్టి నిర్గుణోపాసనప్రకారము చెప్పుచున్నాము—

కారణకార్యరూపమైన ఏప్రపంచము గలదో, అది ఓంకారరూప మగుటవలన సర్వస్వరూపము ఓంకారము. సర్వ పదార్థములందు నామము, రూపము ఇవి రెండుభాగములు; అచ్చట రూపభాగము నామభాగమున్న వేఱుగాదు; ఏల యన—పదార్థముయొక్క రూపము అనఁగా ఆకారము నామ నిరూపణద్వారమున గ్రహణమును, లేక త్యాగమును పొం దును; నామమెఱుఁగక కేవలాకారమువలన వ్యవహారసిద్ధి కానే రదు; కనుక నామమేసారము. ఘటనాశానంతరము మృత్తిక శేష ముగా నుండును; అచ్చట ఘటము మృత్తికకన్న వేఱుగాదు. అట్లు పదార్థాకారము నశించినవెనుక శేషించిన నామముకన్న ఆకారము వేఱుగాదు; మఱేమనఁగా—నామరూపముగానే యున్నది.

లేక ఎట్లు ఘటశరావాదికములు [1] పరస్పరవ్యభిచారు లగుటవలన మిథ్యయో, మఱియు వీనియందనుగతమైన మృత్తిక [2] సత్యమో, అట్లు ఘటాకారములు అనేకములుండినను, అవి పరస్పరవ్యభిచారు లగుటవలన మిథ్య; సర్వాకారములందుండు నట్టి ఘటమను పేరు ఒకటి సత్యము [3] ఆ సత్యనామముకంటె మిథ్యయైన ఆకారములు వేఱుగావు; అవి నామస్వరూపములే.

ఈరీతిగా సర్వపదార్థముల ఆకారము తనతననామముకన్న వేఱుగాదు; మఱియాసకలనామములు ఓంకారముకన్న భిన్నములుగావు. వీలయన—వాచకశబ్దమును నామమందురు; లౌకికవైదికసకలశబ్దములు ఓంకారమువలన ఉత్పన్నములయిన వని శ్రుతియందు ప్రసిద్ధము. కార్యమో, కారణస్వరూపముగా నుండును; కనుక ఓంకారకార్యమైనట్టి వాచకశబ్దరూపములైన నామములు అన్నియు ఓంకారస్వరూపములుగా నున్నవి. పూర్వము చెప్పినరీతిగా ఆకారము నామస్వరూపము; సర్వనామములు ఓంకారస్వరూపము; కనుక సర్వపదార్థములును ఓంకారరూపములుగా నున్నవి.

208. ఓంకారమునకును బ్రహ్మమునకును అభేదము.

ఎట్లు సర్వస్వరూపము ఓంకారమో, అట్లు సర్వస్వరూ

---

1 ఇండ మొదలైనవి.

2 ఘటశరావాదికములయొక్క ఆపేక్షవలన మృత్తిక చిరకాలస్థాయియగుటవలన దీనిని ఆపేక్షికసత్యమందురు.

3 ఘటాపేక్షవలన "ఘటము" అను రెండక్షరములుగల పేరు బహుకాలస్థాయిగానున్నది. ఎట్లు జీవతలు మృత్యుగ్రస్తులైనను బహుకాలస్థాయులగుటచే అమరులనఁబడుదురో, అట్లు ఘటనామమును సత్యము [నిత్యము] అనఁబడును.

పము బ్రహ్మము; కనుక ఓంకారము బ్రహ్మరూపము. లేక ఓంకారము బ్రహ్మమునకు వాచకము; బ్రహ్మము వాచ్యము; వాచ్య వాచకములకు అభేద మగుటవలసను, ఓంకారము బ్రహ్మరూపముగా నున్నది. విచారదృష్టివలననో, ఓమ్ అక్షరము బ్రహ్మంబునందు అధ్యస్తము; బ్రహ్మము దీనికి అధిష్ఠానము; అధ్యస్తము యొక్క స్వరూపము అధిష్ఠానమునకన్న వేఱుగాదు; కాఁబట్టి ఓంకారము బ్రహ్మరూపమని ఎఱిఁగి, చింతనము చేయవలయును.

209. పాదచతుష్టయ [1] కథనపూర్వకముగా ఆత్మకు బ్రహ్మముతో విశ్వానితో విరాట్టుతో అభేదము.

ఆ బ్రహ్మరూపమైన ఓంకారమునకు ఆత్మతో అభేదచింతనము చేయవలెను; ఏలయన—ఆత్మకు బ్రహ్మముతో ముఖ్యాభేదము—బ్రహ్మమునకు నాలుగుపాదములు ఎట్లున్నవో, అట్లు ఆత్మకును నాలుగుపాదము లున్నవి. విరాట్టు, హిరణ్యగర్భుఁడు, అంతర్యామి, [ఈశ్వరుఁడు] తత్పదలక్ష్యమైన ఈశ్వరసాక్షి [మాయోపహితచైతన్యము] ఈనాలుగుపాదములు బ్రహ్మవిగాను, విశ్వుఁడు, తైజసుఁడు, ప్రాజ్ఞుఁడు, త్వంపదలక్ష్యమైన జీవసాక్షి [తురీయుఁడు] ఈనాలుగుపాదములు ఆత్మవిగాను ఉన్నవి.

సమష్టి స్థూలప్రపంచసహితచైతన్యమును విరాట్టందురు. వ్యష్టిస్థూలాభిమానిని విశ్వుఁడందురు. విరాట్టుయొక్క,

1 ఇచ్చట "పాద" శబ్దము ధాన్యముయొక్క పాదముపలె విభాగరూపార్థమును బోధించును; గోవుపాదముపలె అవయవ [అంగ] రూపార్థ బోధకము గాదు.

విశ్వానియొక్కయు ఉపాధి స్థూలమగుటవలన విశ్వుఁడు విరాడ్రూపముగా నున్నాఁడు; ఆ విరాడ్రూపవిశ్వునకు ఏడు అంగములున్నవి—

1 స్వర్గలోకము మూర్ధము, 2 సూర్యుఁడు నేత్రము, 3 వాయువు ప్రాణము, 4 ఆకాశము కంఠమున కధోభాగము, 5 సముద్రాదిజలము మూత్రస్థానము, 6 పృథ్వీ పాదము, 7 హోమాగ్ని ముఖము.

[యద్యపి మాండూక్యమందు స్వర్గాదికములు విరాడంగములని చెప్పబడియున్నవి; విశ్వాంగములని చెప్పలేదు; తథాపి ఆ విరాట్టునకు, విశ్వునకు అభేదమగుటవలన ఆ యంగములు ఇచ్చట విశ్వునకును చెప్పఁబడియున్నవి].

అట్లు విరాట్టయినవిశ్వునకు పందొమ్మిదిముఖములు గలవు—పంచప్రాణములు, పంచకర్మేంద్రియములు, పంచజ్ఞానేంద్రియములు, అంతఃకరణచతుష్టయము ఈ పందొమ్మిది ముఖన్యాయమున భోగసాధనమగుటవలన వానిని ముఖములందురు. ఈపందొమ్మిదిముఖములచే స్థూలశబ్దాదివిషయములను బాహ్యవృత్తిద్వారమున జాగ్రదవస్థయందు భోగముచేయును; కనుక విరాడ్రూపవిశ్వుఁడు స్థూలమునకు భోక్త, మఱియు [1] బాహ్యవృత్తియందురు. జాగ్రదవస్థగలవాఁడనియు అందురు. [2]

---

1 బహిఃప్రజ్ఞ.

2 బహుశబ్దసంగ్రహమైన టిప్పణము.

సకలజీవులకు కర్మానుసారముగా ఫలమును ఇచ్చుటవలన ఈశ్వరుఁడని పేరు; సకలసూక్ష్మశరీరమందు నేననునట్టి అభిమానియైనచైతన్యమునకు పేరు హిరణ్యగర్భుఁడు. సకలప్రాణులశరీరమందు "నేను నేను" అనెడి అభిమానమును

210. చతుర్దశ త్రిపుటి.

ప్రాణాదికములయిన పందొమ్మిది భోగసాధనములందు పంచ ప్రాణములనువిడిచి, అవశేషమైన ఇంద్రియాంతఃకరణాదులయిన చతుర్దశముఖములు తమతమవిషయములయొక్కయు, తమతమదేవతలయొక్కయు సాహాయ్యము గోరుచున్నవి. దేవతావిషయసాహాయ్యములేక కేవలముఖములచేత భోగముగానేరదు. మూడుపదార్థములసముదాయమును త్రిపుటియందురు. ఆ త్రిపుటి—

అధ్యాత్మము	అధిభూతము	అధిదైవతము
1 శ్రోత్రేంద్రియము	శబ్దము	దిగ్దేవత
2 త్వగింద్రియము	స్పర్శము	వాయువు
3 నేత్రేంద్రియము	రూపము	సూర్యుడు
4 రసనేంద్రియము	రసము	వరుణుడు
5 ఘ్రాణేంద్రియము	గంధము	అశ్విదేవతలు లేకపృథ్వి

ధరించుటవలన ఈశ్వరుని వైశ్వానరుడని చెప్పుదురు. ఈవైశ్వానరుడు అనేకవిధములుగా ప్రతీతుడగుటవలన వానిని విరాట్టు అని చెప్పుదురు.

ప్ర+అజ్ఞ=ప్రాజ్ఞ సుషుప్తియందు స్వప్రకాశమైన ఆత్మానందము అజ్ఞానవృత్తి కూడియుండుటవలన సుషుప్త్యభిమానియైన జీవునికి ప్రాజ్ఞుడని పేరు.

తేజశ్శబ్ద వాచ్యమైన అంతఃకరణముతోను, ప్రాణేంద్రియములతోను గూడియుండు స్వప్నాభిమానియైన జీవునికి తైజసుడని పేరు.

సూక్ష్మదేహమయొక్క అభిమానమును విడనాడక స్థూలదేహమందు "నేను నేను" అనెడి అభిమానమును స్వీకరించుటవలన జాగ్రదభిమానియయిన జీవునికి విశ్వుడని పేరు.

6 వాగింద్రియము	వచనము [1]	అగ్ని
7 హస్తేంద్రియము	దానపరిగ్రహములు-ఇంద్రుఁడు [మనుఁడు	
8 పాదేంద్రియము	గమనము	ఉపేంద్రుఁడు లేక వా
9 ఉపస్థేంద్రియము	గ్రామ్యధర్మము	ప్రజాపతి
10 గుదేంద్రియము	మలోత్సర్గము	యముఁడు లేక నిర్ఋతి
11 మనస్సు	మననవిషయము	చంద్రుఁడు
12 బుద్ధి	బోద్ధవ్యవి॥	బృహస్పతి లేక బ్రహ్మ
13 చిత్తము	చింతనవి॥	క్షేత్రజ్ఞుఁడు లేక సాక్షి [2]
14 అహంకారము	అహంకారవిషయము	రుద్రుఁడు

ఈచతుర్దశ త్రిపుటులును పంచ ప్రాణములునుకూడి పందొమ్మిది విరాడ్రూపవిశ్వునకు ముఖములు.

211. విశ్వవిరాడంకారములకభేదము.

విరాడ్విశ్వాభేదమువలె ఓంకారముయొక్క ప్రథమమాత్రయైన అకారమునకును విరాడ్రూపవిశ్వునకును అభేదము

---

1 వచనక్రియయొక్క విషయమును వక్తవ్యమందురు. ఆది వచనక్రియాద్వారమున వాగింద్రియమునకు అధిభూతముగా నున్నది. ఆప్రకారముగా ఏయే ఇంద్రియములకు, ఏయేవిషయము గలదో, ఆయావిషయము ఆయాయింద్రియములకు తమతమక్రియాద్వారమున అధిభూతముగా నున్నది. ఒక్కొక్కచోట వచనాదిక్రియను అధిభూతమందురు; అది స్థూలదృష్టిజనుల బోధార్థమే.

2 సాక్షిచైతన్యము చిత్తమునకు ఆశ్రయమగుటవలన దానిని చిత్తమునకు అధిదైవతమందురు. అందువలననే కొందఱు ఆచార్యులు చింతనరూప స్మృతిజ్ఞానము సాక్షికాశ్రితమందురు. కొన్నిచోట్ల చిత్తమును వసుదేవుఁడందురు; మఱియు చిత్తమును అధిదైవతము వాసుదేవుఁడందురు.

గలదు; ఏలయన—బ్రహ్మముయొక్క నాల్గుపాదములలో ప్రథమపాదము విరాట్టు, ఆత్మయొక్క నాలుగుపాదములలో ప్రథమపాదము విశ్వుఁడు; అట్లు ఓంకారముయొక్క మాత్రా రూపములయిన నాలుగుపాదములందు ప్రథమపాదము అకారము. ఈప్రకారముగా ప్రథమత మూఁడింటియందు సమాన ధర్మ మగుటవలన విశ్వవిరాడకారములకు అభేదచింతనము చేయ వలయును.

212. విశ్వతైజసులయొక్క పరస్పరవిలక్షణత.

ఏసప్తాంగములు, పందొమ్మిదిముఖములు విశ్వునకుచెప్పి తిమో, అవి తైజసునకును గలవని తెలియవలెను; అయిన ఇన్ని భేదములు గలవు—విశ్వునియొక్క అంగముఖములు ఈశ్వర రచితములు, బాహ్యములు; తైజసునియొక్క అంగముఖంబులు జీవరచితములు; [మనోమయములు] విశ్వునియొక్క భోగము స్థూలము, తైజసునిభోగము సూక్ష్మము

యద్యపి భోగమనఁగా సుఖదుఃఖములయొక్క జ్ఞానము; కాఁబట్టి దానియందు స్థూలసూక్ష్మతలు ఘటిల్లవు; తథాపి బాహ్యమైన శబ్దాదివిషయసంబంధమువలన ఏ సుఖదుఃఖముల సాక్షాత్కారము గలదో, దానిని స్థూలమందురు; మానసికమైన శబ్దాదులసంబంధమువలన ఏ భోగమగునో దానిని సూక్ష్మ మందురు.

అట్లు విశ్వునిబుద్ధి బాహిరముపోవును; తైజసునిబుద్ధి పోదు; ఈకారణమువలన విశ్వుఁడు స్థూలమునకు భోక్తయని బహిఃప్రజ్ఞుఁడని, తైజసుఁడు సూక్ష్మమునకుభోక్తయని అంతఃప్రజ్ఞుఁడని శ్రుతియందు చెప్పఁబడినది.

213. తైజసహిరణ్యగర్భోకారముల కభేదము.

పూర్వపద్ధతిగా తైజసుఁడు హిరణ్యగర్భుఁడు, ఉకారము ఈమూఁడింటిని ఏకరూపమని తెలియుము; ఏలయన—ఆత్మ యొక్క ద్వితీయపాదము తైజసుఁడు; బ్రహ్మమునకు ద్వితీయ పాదము హిరణ్యగర్భుఁడు ఓంకారమునకు ద్వితీయపాదము ఉకారము ద్వితీయత మూఁడింటియందు సమానధర్మముగా నున్నది

214 ప్రాజ్ఞేశ్వరమకారములకు అభేదము. [1]

ప్రాజ్ఞుఁడు, ఈశ్వరుఁడు, మకారము ఈ మూఁడును ఏక రూపమని యెఱుంగుము; ఏలయన—ప్రాజ్ఞుఁడు ఆత్మకు తృతీ యపాదము; ఈశ్వరుఁడు బ్రహ్మమునకు తృతీయపాదము; మ కారము ఓంకారమునకు తృతీయపాదము; తృతీయత మూఁడింటి యందు సమానధర్మముగా నున్నది.

215. విశ్వాదులగు ముగ్గురికి ఏకత తురీయేశ్వరసాక్షుల ఏకత.

విశ్వాదిత్రయమునందు భేదప్రతీతి ఏది యగునో, అది ఉపాధిదృష్టివలన నగును. ఏలయన—విశ్వునకు స్థూలసూక్ష్మ

---

1 ఎట్లు పిష్టము జలముతో కలిపి ముద్దచేసిన ఏకరూపమగునో, వృష్టియొక్క అనంతబిందువులు తటాకమందు ఏకరూపమగునో, అట్లు జాగ్రత్స్వప్నజ్ఞానము సుషుప్తియందు ఏకావిద్యారూపమగును. ఆ యవిద్య యందుండు అధిష్ఠానకూటస్థసహితముగా చైతన్యప్రతిబింబరూప ప్రాజ్ఞనామము గల జీవుఁడు "ప్రజ్ఞానఘనుఁడు" అనఁబడినది. విశ్వతైజసులభోగమునకువలె ప్రాజ్ఞనిభోగమునకు తిరుగులేదు—చిత్ప్రతిబింబసహితావిద్య అధ్యాత్మము, అజ్ఞానావృతమగు ఆత్మానందము అధిభూతము, ఈశ్వరుఁడు అధిదైవతము.

జ్ఞానములను మూఁడు ఉపాధులు; తైజసునకు సూక్ష్మజ్ఞాన ములను రెండు ఉపాధులు; ప్రాజ్ఞునకు అజ్ఞానము ఒక్కటే యుపాధి గలదు. ఈరీతిగా ఉపాధులన్యూనాధికతలవలన ముగ్గురికి భేదము కనఁబడుచున్నది; పరమార్థదృష్టినలన భేదము లేదు.

ఈమూఁడింటియందు అనుగతమైన చైతన్యము పర మార్థమువలన మూఁడు ఉపాధులయొక్క సంబంధము లేక యున్నది. ఈమూఁడుపాధులయొక్క అధిష్ఠానమయిన తురీయ చైతన్యము, బహిఃప్రజ్ఞము గాదు; అంతఃప్రజ్ఞము గాదు; ప్రజ్ఞానఘనము గాదు; జ్ఞానేంద్రియములకుఁగాని, కర్మేంద్రియ ములకుఁగాని, శబ్దమునకుఁగాని, లేక బుద్ధికిఁగాని విషయము గాదు. అట్టిదే తురీయముగలదో, చానిని పరమాత్మయొక్క చతుర్థపాదమైన ఈశ్వరసాక్షి శుద్ధబ్రహ్మరూపమని ఎఱుఁగుము.

216. ఓంకారమునకు ఆత్మకు బ్రహ్మమునకు మాత్రాపాదములవలన అభేదము.

పూర్వోక్తరీతిగా రెండుప్రకారములచే ఆత్మస్వరూ పము చెప్పినారము; మొదటిది పరమార్థరూపము; రెండవది అపరమార్థరూపము; వీనిలో విశ్వాదిమూఁడుపాదములు అపర మార్థరూపములు; నాల్గవదైన తురీయపాదము పరమార్థ రూపము.

ఎట్లు ఆత్మకు రెండురూపములున్నవో, అట్లు ఓంకార మునకును రెండురూపము లున్నవి. వానిలో అకారాదిమకా రాంత త్రిమాత్రారూపమైన వర్ణము అపరమార్థరూపము; మఱియు త్రిమాత్రలందు వ్యాపకమయి అస్తిభాతిప్రియరూప

మయిన అధిష్ఠానచైతన్యము పరమార్థరూపము. ఓంకారము యొక్క పరమార్థరూపమునకు శ్రుతియందు అమాత్ర మందురు. [మాత్రావిభాగరహితము అమాత్ర మనఁబడును.] ఈరీతిగా రెండురూపములుగల ఓంకారమునకు రెండురూపములుగల ఆత్మతో అభేద మెఱుఁగుము

ప్రథమపాదమగుటవలన సమష్టివ్యష్టి స్థూలసృష్టిసహిత మగు విరాడ్విశ్వాకారములకు అభేదము నెఱుఁగవలయును. ద్వితీయపాదమగుటవలన సమష్టివ్యష్టి సూక్ష్మసృష్టిసహితమగు హిరణ్యగర్భతైజసాకారములకు అభేదము నెఱుఁగవలయును. తృతీయపాద మగుటవలన సమష్టివ్యష్టి కారణోపాధిసహితేశ్వర ప్రాజ్ఞమకారములకు అభేదము నెఱుఁగవలయును. చతుర్థ పాదమగుటవలన సాక్షితురీయామాత్రలకు అభేదము నెఱుఁగ వలయును.

217. లయచింతనమునకు అనువాదము ఒక్కొక్క మాత్రారూపమునకు అన్యమాత్రారూపత.

విరాడ్విశ్వమైన అకారము హిరణ్యగర్భతైజసమయిన ఉకారముకన్న భిన్నముగాదని తెలిసి; ఆ హిరణ్యగర్భతైజస రూపోకారముయొక్క లయము ఈశ్వర ప్రాజ్ఞరూపమకార మందు చేయవలయును. అట్లు ఆ ఈశ్వర ప్రాజ్ఞరూపమకారము యొక్క లయము ఈశసాక్షితురీయరూపమైన అమాత్రయందు చేయవలయును. ఏలయన—స్థూలమునకుసూక్ష్మమందు, సూక్ష్మ మునకు కారణమందు లయములు అగుచున్నవి. ఆ కారణము,

శుద్ధచైతన్యమందు కల్పితము; ఏది దేనియందు కల్పితమో, అది దానియొక్క స్వరూపముగానే యున్నది; వేఱుగాదు.

ఈరీతిగా సర్వకల్పితాధిష్ఠానమై పరమార్థరూపచతుర్థ పాదమైన ఈశసాక్షితురీయామాత్రచైతన్యమందు సమష్టి వ్యష్టులు, స్థూలసూక్ష్మకారణప్రపంచములు, ఈశ్వరహిరణ్య గర్భవిరాట్టులు, ప్రాజ్ఞతైజసవిశ్వులు, అకారోకారమకారములు, సర్వములును కల్పితము లగుటవలన లయము పొందుచున్నవి. ఇట్టి యే అమాత్రరూపశుద్ధచైతన్యము గలదో, అది నేను; ఇట్లు ఏకాగ్రచిత్తమువలన చింతనము చేయవలయును.

స్థావరజంగమరూపమై, నిత్యముక్తాసంగపరబ్రహ్మమైన ఓంకారముయొక్క పరమార్థస్వరూపము ఏదిగలదో, అది నేనుగా నున్నాను; ఇట్లు చింతనము చేయుటవలన జ్ఞానోదయ మగుచున్నది; కాబట్టి ఈ ఓంకారముయొక్క నిర్గుణోపాసన జ్ఞానద్వారమున ముక్తిరూపఫలము నిచ్చునట్టిదిగా నున్నది; ఇది ఇతరమైన సకలోపాసనలకన్న ఉత్తమము.

218. ఓంకారచింతనమందు పరమహంసాధికారము.

పూర్వరీతిగా ఓంకారస్వరూపము నెఱిగినవాడెవ్వడో, వాడు ముని; ఎఱుగనివాడు ముని గాడు. ఏలయన— మననము చేయువాడే ముని యనవలయును. ఇచ్చట ఓంకార చింతనము మననరూపముగా నున్నది; కాబట్టి ఎవనికి ఓంకార చింతనరూపమననము లేదో, వాడు ముని గాడు. ఇది మాండూక్యోపనిషద్ధతినిబట్టి ఓంకారచింతనము సంక్షేపముగా చెప్పబడినది. మఱియును నృసింహతాపనీయాద్యుపనిషత్తులందు ఇది అన్యప్రకారముగా వర్ణింపబడినది.

ఓంకారచింతనము పరమహంసునియొక్క గోప్యధనము గా నున్నది. బహిర్ముఖపురుషునకు దీనియం దధికారము లేదు; అత్యంతాంతర్ముఖునకు అధికారముగలదు. గృహస్థునకు అధికారము లేదు; ధనపుత్రస్త్రీసంగాదిరహితుఁడైన పరమహంసునికే యధికారము.

219. ప్రణవోపాసనచేయువానికి ఫలము.

పూర్వప్రకారముగా ఓంకారమును బ్రహ్మరూపముచే ధ్యానముచేయుటవలన జ్ఞానద్వారమున మోక్షమగును; అయిన ఏ పురుషుఁడు ఈలోకభోగములందు, లేక బ్రహ్మలోకభోగములందు కామన కలుగుటవలన తీవ్రవైరాగ్యము లేకున్నను, హఠముచే కామనను అణఁచి, ధనపుత్రాదికమును త్యజించి,పరమహంసగురూపదేశమువలన ఓంకారరూప బ్రహ్మధ్యానము చేయునో, వానికి భోగకామనజ్ఞానమందు ప్రతిబంధక మగుటవలన జ్ఞానము గలుగదు; ధ్యానముచేయుచుండి శరీరత్యాగానంతరము అన్యశరీరము పొందును.

ఎవఁడు ఈ లోకభోగకామన నణఁచి, ధ్యానమందు నిమగ్నుఁడగునో, వానికి ఈలోకమందు అత్యంతవిభూతిగల పవిత్రసత్కులమందు జన్మమగును. అచ్చట పూర్వకామనానుసారముగ సకలభోగములు ప్రాప్తము లగును. మఱియు పూర్వజన్మకృతధ్యానసంస్కారముచే పునరపి విచారమందు లేక ధ్యానమందు ప్రవృత్తియగును. తదనంతరము జ్ఞానమై మోక్షమగును.

ఎవ్వఁడు బ్రహ్మలోకభోగకామనను అణఁచి, ఓంకారరూపబ్రహ్మధ్యానమందు నిమగ్నుఁడగునో, వాఁడు శరీర

త్యాగానంతరము బ్రహ్మలోకమునకు పోవును. అచ్చట మను ష్యులకు, పితరులకు, దేవతలకు దుర్లభమయిన ఏ స్వతంత్రతా నందము గలదో, దానిని ఉభోగించును. ఎన్ని సత్వసంకల్పాది కములయిన హిరణ్యగర్భుని విభూతులున్నవో, అవి సకలము వానికి ప్రాప్త మగును.

220. బ్రహ్మలోకముయొక్క మార్గ[1] క్రమము.

ఏమూర్ధమువలన బ్రహ్మలోకమునకు పోదురో, ఆ మార్గముయొక్క క్రమమిది— ఏ పురుషుడు బ్రహ్మోపాసన యందు తత్పరుడగునో, వాని మరణసమయమందు ఇంద్రి యాంతఃకరణాదులన్నియు మూర్ఛితము లగును; ఎచ్చటికిపోవు టకు సమర్థములు[2] గావు. మఱియు లింగశరీరమును తీసి కొనిపోవు యమభటులును వానిదగ్గఱకు రారు; అట్లయినను అగ్న్యభిమానిదేవత మరణసమయమందు స్థూలశరీరమునుండి వానిని వెడలించి, తనలోకమునకు తీసికొనిపోవును.

ఆయగ్ని లోకమునుండి క్రమముగానే దినాభిమాని దేవత, శుక్లపక్షాభిమానిదేవత, ఉత్తరాయణాభిమానిదేవత, సంవత్సరాభిమానిదేవత, దేవలోకాభిమానిదేవత, వాయు

---

1 ఈమూర్ధముయొక్క క్రమము శుక్లయజుర్వేదములో ఈశావాస్యోపనిషదంతమందు వ్రాయఁబడినది.

2 మరణసమయమందు స్థూలలింగశరీరముల పరస్పరవియోగమువలన ఉపాసకునియొక్క ఇంద్రియాంతఃకరణములు అన్యప్రాణులవలె మూర్ఛితము లగును; అందువలన స్వయముగా ఎచటనుపోను సమర్థములుగావు. మఱియు క్రియాశక్తిగలప్రాణములు జ్ఞానహీనములగుటచే ఇచ్ఛాభావమువలన వానికి గమనము సంభవింపదు.

దేవత, సూర్యదేవత, చంద్రదేవత, విద్యుద్దేవత, తనతనలోక మునకు తీసికొనిపోవును.

విద్యుల్లోకమందో, హిరణ్యగర్భజ్ఞుచే దివ్యరూపుడై, హిరణ్యగర్భలోకవాసియై, హిరణ్యగర్భసమానపురుషుడు ప్రణవోపాసకున కెదురువచ్చును. ఆపురుషుడు విద్యుల్లోకము నుండి వరుణలోకమునకు తీసికొనిపోవును. విద్యుద్దేవత తోడ వచ్చును ఈక్రమముగా వరుణలోకమునుండి ఇంద్రలోకము నకు ఇంద్రలోకమునుండి ప్రజాపతిలోకమునకు తీసికొనిపోవును.

అక్కడనుండి ముందటికి వీరిద్దఱితోఁగూడ ప్రజాపతి, బ్రహ్మలోకమునకు పోవుటకు సమర్థుడు గాడు; అందువలన ఆ దివ్యపురుషునితోడ ఆయుపాసకుఁడు బ్రహ్మలోకమును పొందును.

ఆ బ్రహ్మలోకమున కధిపతి హిరణ్యగర్భుడు; సూక్ష్మ సమష్టియొక్క అభిమానిచైతన్యము హిరణ్యగర్భుఁ డందురు; వానినే కార్యబ్రహ్మ మందురు. కార్యబ్రహ్మయొక్క నివాస స్థానమును బ్రహ్మలోకము, లేక సత్యలోకము అందురు.

221. సాయుజ్యమోక్షవర్ణనము.

యద్యపి పూర్వరీతిగా ఓంకారముయొక్క యుపాసన శుద్ధబ్రహ్మరూపముచే చెప్పఁబడినది; అందువలన ఆ యుపాస కునకు శుద్ధబ్రహ్మప్రాప్తి గావలయును; తథాపి శుద్ధబ్రహ్మప్రాప్తి జ్ఞానమువలననే యగును; ఉపాసనవలన కానేరదు; కామనా రూపప్రతిబంధమువలన నెవనికి జ్ఞానము పొడమలేదో, వానికి కార్యబ్రహ్మప్రాప్తిరూపమగు సాయుజ్యమోక్షమగును.

బ్రహ్మలోకమును పొందినయుపాసకునకు హిరణ్యగర్భునితో సమానముగా విభూతి లభించును; సత్యసంకల్పు డగును; ఏయేశరీరము గోరునో, ఆయాశరీరము లభించును; ఏయేభోగమును వాంఛించునో, ఆయాసకలభోగములు సంకల్పమాత్రముచే తత్తాల్కములన లభించును; ఏకసమయమందు సహస్రశరీరములచే వేర్వేఱ భోగింపఁగోరునేని, అపుడు సహస్రశరీరములును తద్భోగమునకు వేర్వేఱ సామగ్రియు నుత్పన్నమగును; ఎక్కు-లేల ఏసంకల్పముచేసిన, అది తత్తాల్కమె సిద్ధమగును; అయినను జగదుత్పత్తిపాలనసంహారములు విడిచి, మిగిలిన సకల విభూతులు ఈశ్వరునితో సమానముగా పొందును. దీనినె [1] సాయుజ్యమోక్ష మందురు.

ఈప్రకారముగా హిరణ్యగర్భునితో సమానుఁడయి, అనేకకాలము సంకల్పసిద్ధదివ్యపదార్థోపభోగముచేసి, ప్రలయకాలమందు ఎపుడు హిరణ్యగర్భలోకనాశమగునో, అపుడు జ్ఞానోదయమయి, ఆ యుపాసకునకు విదేహమోక్షప్రాప్తియగును.

---

1 చతుర్విధముక్తులలో i. రాజుయొక్క రాష్ట్రమునందు ప్రజలవలె ఈశ్వరునిలోకమందు వసించుటకు సాలోక్యముక్తియనిపేరు. ii. రాజుయొక్క సేవకులవలె ఈశ్వరసమీపమందుండుటకు సామీప్యముక్తియనిపేరు. iii. రాజుయొక్క అనుజులవలె ఈశ్వరుని సమానరూపప్రాప్తికి సారూప్యముక్తియనిపేరు. iv. రాజుయొక్క జ్యేష్ఠపుత్రునివలె ఈశ్వరునితో సమానముగా సత్యసంకల్పాదైశ్వర్యప్రాప్తికి సార్ష్టిముక్తియనిపేరు. ఈరీతిగా శాస్త్రంబునందు ఫలరూపమై, శ్రేష్ఠశ్రేష్ఠమగునట్టి చతుర్విధముక్తి చెప్పఁబడియున్నది; వీనిలో ఆంత్యమైనసార్ష్టిముక్తి అత్యంతశ్రేష్ఠము. దీనినే సాయుజ్యమోక్షమనియు అందురు.

222. అహంగ్రహోపాసనమువలన బ్రహ్మలోకప్రాప్తి.

ఎట్లు ప్రణవోపాసనచేయువాఁడు బ్రహ్మలోకద్వారమున మోక్షమును పొందునో, అట్లు ఉపనిషత్తులలో చెప్పిన అన్య మైన బ్రహ్మోపాసన చేయువాఁడు కూడ పూర్వోక్తఫలమును పొందును; అయినను అహంగ్రహోపాసన లేక అన్యోపాసనవలన బ్రహ్మలోకప్రాప్తి గానేరదు. ఈసంగతి సూత్రభాష్యకారులచే చతుర్థాధ్యాయమందు ప్రతిపాదింపఁబడినది.

నర్మదేశ్వరుని శివరూపముగాను, సాలగ్రామమును విష్ణు రూపముగాను, మనస్సును బ్రహ్మరూపముగాను, ఆదిత్యుని బ్రహ్మరూపముగాను ధ్యానించుట చెప్పఁబడినది; అది ప్రతీక ధ్యాన మనఁబడును; అహంగ్రహముగాదు; అందువలన వాని చేత బ్రహ్మలోకప్రాప్తి గానేరదు. సగుణబ్రహ్మమును, లేక నిర్గుణబ్రహ్మమును తనకన్న అభిన్నముగా నెఱింగి, చింతనము చేయుట అహంగ్రహధ్యాన మందురు; దానివలననె బ్రహ్మలోక ప్రాప్తి యగును.

223. ఉత్తరాయణమార్గమువలన అపునరావృత్తి.

పూర్వోక్తమార్గమును ఉత్తరాయణమార్గము, లేక దేవ యానమార్గము అందురు. ఆ దేవమార్గముద్వారమున ఏ యుపా సకుఁడు బ్రహ్మలోకమునకు పోవునో, వాఁడు మరల సంసారము పొందఁడు; జ్ఞానముకలిగి, వానికి విదేహమోక్షప్రాప్తి యగును.

అచ్చట జ్ఞానసాధనమైన గురూపదేశముయొక్క యపేక్ష లేదు; గురూపదేశాది సాధనములేకయు జ్ఞానముగును. ఏలయన బ్రహ్మలోకమందు తమోగుణరజోగుణముల లేశమును లేదు;

కేవలసత్త్వగుణప్రధానముగా ఆలోకమున్నది. తమోగుణము లేనందున జడతాలస్యాదికములు లేవు; రజోగుణము లేనందున కామక్రోధాదివిక్షేపములు లేవు; కేవల సత్త్వగుణ ముండుట వలన సత్త్వగుణకార్యమైన జ్ఞానరూపప్రకాశము ప్రధాన ముగా వర్తించును.

224. హిరణ్యగర్భలోకవాసికి బ్రహ్మోత్త జ్ఞానమందు హేతుత.

ఎప్పుడు పూర్వకాలమందు బ్రహ్మరూపమువలన ఓంకారముయొక్క యుపాసనము చేసెనో, అప్పుడు వాఁడు ఓంకార మాత్రలయొక్క అర్థము ఈరీతిగా నెఱుఁగును—స్థూలోపాధి సహితచైతన్యము విరాడ్విశ్వాకారములకు వాచ్యము, సూక్ష్మోపాధిసహితచైతన్యము హిరణ్యగర్భతైజసోకారములకు వాచ్యము, కారణోపాధిసహితచైతన్యము ఈశ్వరప్రాజ్ఞమకారములకు వాచ్యము; ఇట్టి ఏయర్థము వాఁడు పూర్వము చింతనముచేసెనో, దానియొక్క స్మృతి వానికి బ్రహ్మలోకమందగుచున్నది.

మఱియు అచ్చట సత్త్వగుణప్రభావమువలన ఇట్టి వివేచన మగుచున్నది—స్థూలోపాధిదృష్టివలన చైతన్యమందు విరాట్తావిశ్వతలు ప్రతీతములగును. [స్థూలసమష్టిదృష్టివలన విరాట్తత స్థూలవ్యష్టిదృష్టివలన విశ్వత] ఆదృష్టి లేక విరాడ్విశ్వభావములు ప్రతీతములు గానేరవు. అట్లు సమష్టివ్యష్టిరూపమైన సూక్ష్మోపాధిదృష్టి లేక హిరణ్యగర్భతైజసభావములు, అట్లు సమష్టివ్యష్టిరూపమయిన కారణోపాధిదృష్టి లేక ఈశ్వరప్రాజ్ఞ

భావములు ప్రతీతములు గానేరవు; చైతన్యమాత్రమే ప్రతీత మగును.

ఏవస్తువు దేనియందు అన్యదృష్టివలన ప్రతీతమగునో, ఆవస్తువు దానియందు పరమార్థముచేత నుండదు; దేనియొక్క ఏరూపము అన్యదృష్టిలేక ప్రతీతమగునో, అది దానియొక్క పరమార్థరూపము. ఎట్లనఁగా ఒకపురుషునియందు పితృదృష్టి వలన పుత్రత, పితామహాదృష్టివలన పౌత్రత ప్రతీతమగును;ఆది పరమార్థరూపముగాదు; అన్యదృష్టిలేక ప్రతీతమగు పురుష పిండమే పరమార్థరూపము.

ఆప్రకారముగా స్థూలసూక్ష్మకారణోపాధిదృష్టివలన ప్రతీతమయిన విరాడ్విశ్వాదిరూపములు మిథ్య; మఱియు నుపాధిదృష్టిలేక ప్రతీతమయిన ఏచైతన్యమాత్రము గలదో, అదియే సత్యము; సకలభేదములును ఉపాధిదృష్టివలన కనఁబడు చున్నవి; ఉపాధిదృష్టిలేకుండిన ఆ చైతన్యమో, సకలభేదరహిత ముగా నున్నది.

ఇట్లు ఓంకారలక్ష్యమైన సకలభేదరహితాసంగనిత్యము క్త మగు స్వయంప్రకాశ పరబ్రహ్మరూపాత్మ ఉపాసకునకు అచ్చట భాసమానుఁడగుటవలన హిరణ్యగర్భలోకవాసియగు ప్రణవో పాసకునకు మరల సంసారము గానేరదు; జ్ఞానద్వారమున మోక్షమే యగును.

225. ఓంకారమహావాక్యములందు అర్థమొక్కటె.

యద్యపి మహావాక్యవివేకములేక జ్ఞానము గానేరదు; కనుక ప్రణవోపాసకునకును జ్ఞానము గాఁగూడదు; తథాపి

ఓంకారవివేకమే మహావాక్యవివేకమగుటవలన వానికి జ్ఞానమగు చున్నది. ఆ వివేకప్రకారము—

స్థూలోపాధిసహితచైతన్యము అకారమునకు వాచ్యము; స్థూలోపాధినివిడిచి, చైతన్యమాత్రము అకారమునకులక్ష్యము. సూక్ష్మకారణోపాధి సహితచైతన్యము ఉకారమకారములకు వాచ్యము; ఆయాయుపాధులను విడిచి, చైతన్యమాత్రము ఉకారమకారములకు లక్ష్యము. నామరూపసకలోపాధిసహిత చైతన్యము ఓంకారమునకు వాచ్యము; సకలోపాధిరహిత చైతన్యము ఓంకారమునకు లక్ష్యము.

ఈవిధముగా ఓంకారమందును, మహావాక్యమందును అర్థమొక్కటె, కనుక ఓంకారవివేకమువలనను అభేదజ్ఞాన మగు చున్నది.

226. అదృష్టదృష్టికి పురుషార్థసిద్ధి.

పూర్వోక్తప్రకారముగా వివేకము ఆచార్యులముఖము వలన విని, అదృష్టదృష్టినామకుఁడయిన మధ్యమశిష్యుఁడు ప్రణవోపాసనయందు ప్రవృత్తుఁడయి, జ్ఞానద్వారమున పరమ పురుషార్థరూపమగు మోక్షమును బొందెను.

227. నిర్గుణోపాసనయందు అనధికారికి కర్తవ్యము. [1]

ఓపురుషుఁడా! పైఁజెప్పిన ప్రణవముయొక్క నిర్గుణరూప ధ్యానము నీచేతఁ గానియెడల, నీవు సగుణరూప ధ్యానము

---

1 ఇచ్చట ఇది యభిప్రాయము—విజిజ్ఞాసువునకు వేదాంతముయొక్క శ్రవణమననరూపవిచారమందు ప్రవృత్తియగునో, వానికి ఆ విచారముదప్ప అన్యసాధనము కర్తవ్యముగాదు. ఒకానొకప్పుడు ఆ విచారశీలపురుషుఁడు విచారముపదలి, అన్యసాధనములందు ప్రవృత్తుఁడైనయెడల; వాఁడు ఆరూఢ

చేయుము. నీకు సగుణోపాసన [1] మును శక్యముగానియెడల నీవు నిష్కామకర్మ [2] ద్వారమున పరమాత్మయొక్క భజనము

పతితుఁడగును;అప్పుడు వానికి కరతలగతమైన లడ్డుపారవై చి, వట్టిచేతినిసాకుట సంభవించును; కనుక ఆ విచారశీలపురుషుఁడు దృఢబోధమగువఱకు విచారమునే చేయవలయును. మఱియు ఎవ్వనికి విచారమందు ప్రవృత్తిగాదో, వాఁడు నిర్గుణోపాసన చేయవలయును. మఱియు ఎవనికి నిర్గుణోపాసనయందు అధికారములేదో, వాఁడు "ఉపవాసముకన్న భైక్షము శ్రేష్ఠము" అనురీతిగా సగుణోపాసనాదికము చేయవలయును.

1 మాయావిశిష్టచైతన్యమైన కారణబ్రహ్మము, లేక వానియుపలక్షణమైన హిరణ్యగర్భవైశ్వానర హరిహరగౌరీగణేశసూర్యులు, మఱియు వీనిఅవతారరూపకార్యబ్రహ్మము, లేక వీనిప్రతిమారూపప్రతినిధి వానిని ఇచ్చట సగుణబ్రహ్మమందురు. ఉపాసనలందు పూర్వపూర్వులు శ్రేష్ఠులు, ఉత్తరోత్తరులు అశ్రేష్ఠులు.

యద్యపి మాయావిశిష్టచైతన్యమైన కారణబ్రహ్మమే ఈశపదమునకు ముఖ్యార్థము;అదే యంతర్యామము; తథాపి "మాయాం తు ప్రకృతిం విద్యాత్ మాయినం తు మహేశ్వరమ్" అను శ్రుతియొక్క అభిప్రాయముచొప్పున మాయావిశిష్టచైతన్యముకన్న భిన్నపదార్థము లేదు. తదనుసారముగ విద్యారణ్యస్వాములు సర్వమతములకు అవిరుద్ధమైన ఈశ్వరునియొక్క నిరూపణము చిత్రదీపమందు చేసియున్నారు; తదనుసారముగ హిరణ్యగర్భాదులు ఈశులని ఇచ్చట చెప్పఁబడినది.

2 ఫలకామనారహితమైన స్వవర్ణాశ్రమకర్మము ఈశ్వరార్పణబుద్ధిచే చేసి, దానితోడ నామసంకీర్తనాదులచే రాముని భజింపుము; లేక నిష్కామకర్మముచేసి, రామార్పణముచేయుము. ఫలకామనారహితమై రామార్థముగా చేయఁబడిన ఏ శుభకర్మము గలదో, అదియు రామప్రసన్నతకు హేతువగుట వలన రామభజనమే.

చేయుము. నీకు నిష్కామకర్మము శక్యముగాదేని, అపుడు నీవు సకామశుభకర్మము చేయుచుండుము. నీకు సకామశుభకర్మమును సాధ్యముగాదేని, అపుడు ఓశఠుఁడా! నీవు వారం వారము పుట్టుము గిట్టుము భళీ! నిన్ను వలదనువాఁడెవ్వఁడు లేఁడు.

ఈవిధముగా అహంగ్రహోపాసనాది ప్రతిపాదకమైన ఈవిచారాబ్ధియొక్క పంచమతరంగమందు ఓంకారార్థమును ఎఱిఁగి, మధ్యమశిష్యుఁడయిన అదృష్టదృష్టియను వాఁడు కృతార్థుఁడాయెను. ఏజిజ్ఞాసువైనపురుషుఁడు శ్రద్ధాపూర్వకముగా ఇట్టి శుభతరంగముయొక్క శ్రవణపఠనము చేయుచున్నాఁడో; వానిపై శ్రీగురుమూర్తి కృపాదృష్టి చేయుచున్నాఁడు.

ఇది శ్రీగురువేదాది వ్యవహారికప్రతిపాదన నామము,

అట్లు మధ్యమాధికారిసాధనవర్ణన నామము అగు పంచమతరంగము.

సంపూర్ణము.



నిష్కామమనఁగానేమి? కామనారహితమగునది నిష్కామమా? మోక్ష కామన నిష్కామమా? మొదలయినవికల్పములు జేసి, నిష్కామశబ్దార్థములందు శాస్త్రకారులయొక్క భవలినభేదతి అనేకప్రకారములుగా జరుగుచున్నది; విస్తారభయముచే ఇచ్చట వ్రాయను; సిద్ధమైన ఒకముఖ్యార్థము మాత్రము చూపుదును—"నిష్కామమైన ఏ మోక్షము గలదో, తత్కామమును నిష్కామమనఁబడును" అనునీ ఒకటే యర్థముదప్ప ఇతరములన్నియుం గౌణార్థములే.

ఓమ్

శ్రీవిచారసాగరము

షష్ఠతరంగము.

గురువేదాదిమిథ్యాత్వనిరూపణము.

228. ఉపోద్ఘాతము.

చతుర్థతరంగమందు ఉత్తమాధికారికిని, పంచమతరంగమందు మధ్యమాధికారికిని ఉపదేశప్రకారము చెప్పితిమి; ఇపుడు ఈతరంగమందు కనిష్ఠాధికారియొక్క ఉపదేశప్రకారము చెప్పుచున్నాము. ఎవనికి శంక విశేషముగా పుట్టుచున్నదో, వాని బుద్ధి తీవ్రమైనను ఆ బుద్ధి, కుతర్కదూషిత మగుటవలన వాఁడు కనిష్ఠాధికారిగా నున్నాఁడు; ఈతరంగము యుక్తిప్రధానమై యుండుటవలన విన్న అర్థములో నెవ్వనికి కుతర్కము పుట్టునో, వానికి ఈతరంగమునందు ఉపయోగము గలదు.

పంచమ తరంగములో ప్రణవోపాసనాప్రకరణమునందును, జగదుత్పత్తి నిరూపణమందును చెప్పఁబడినది—"చైతన్యముకన్న భిన్నమైన అజ్ఞానమును, తత్కార్యమును అనాత్మయందురు; ఆ యనాత్మపదార్థములన్నియు స్వప్నమువలె మిథ్య"

ఈవా ర్తను నిని, అన్నలిద్దఱు ప్రశ్న చేయక మిన్నకుండుటను చూచి, తమ్ముఁడై నతరక్కు దృష్టి ప్రశ్న చేయనారంభించెను—

229. తరక్కు దృష్టియొక్క ప్రథమప్రశ్న—
స్వప్న దృష్టాంతముచే జా గ్ర త్పదార్థము
మిథ్యయనుట సంభవింపదు?

ఓభగవంతుఁడా! నాకిది తో ఁచుచున్న ది; ఏమనఁగా—పూర్వమందు అత్యంతాజ్ఞాతమైన పదార్థముయొక్క జ్ఞానము స్వప్నమందుకా నేరదు; జాగరితమందు దేనియొక్క జ్ఞానమగునో, దానిస్మృతి స్వప్నమందగును; స్మృతిజ్ఞానవిషయమైన జా గ్ర త్ప దార్థము సత్యమగుటవలన దానిస్మృతిజ్ఞానమును సత్య మే; కాఁబట్టి స్వప్న దృష్టాంతముచే జా గ్ర త్పదార్థములను మిథ్య యనుట సంభవింపదు? [1]

230. ద్వితీయ ప్రశ్న—స్వప్న ముమిథ్యగాదు?

అన్యప్ర కారమువలన స్వప్న సత్యత ప్రతిపాదించుచు న్నా ఁడు—స్వప్నావస్థయందు స్థూలశరీరమునువదలి, లింగశరీ రము బయలు దేఱి, సత్యగిరిసముద్రాదులను చూచుచున్న ది?

231. 229—30 గత ప్రశ్నకు త్తరము 31—45
జా గ్ర త్పదార్థస్మృతి స్వప్న మందు లేదు.

పూర్వజ్ఞాతపదార్థములయొక్క జ్ఞానము స్మృతియగును. ఎట్లనఁగా—పూర్వదృష్టగజమునుగుఱించి "ఆగజము" అను

---

1 సైయాయికులు స్వప్నమును జా గ్ర దనుభూతపదార్థ స్మృతిరూప మైన మానసవిపర్యాసమందురు; వానిమతానుసారముగ శిష్యుఁడు ప్రశ్న చేయు చున్నా ఁడు.

నట్టిస్మృతి యగును; "ఈగజము సమ్ముఖమం దున్నది" ఇట్టి జ్ఞానము స్మృతిగాదు; స్వప్నమందో, "ఈగజ మెదుటనున్నది, ఇది పర్వతము, ఇది నది; అనునిట్టి జ్ఞానమగును; కాఁబట్టి అది జాగ్రత్పదార్థస్మృతిగాదు; అది ప్రత్యక్షజ్ఞానమే.

మఱియు నీవు ఇట్లుచెప్పితివి—"జాగ్రత్తయందు ఎఱిఁగిన పదార్థముయొక్క జ్ఞానమే పరంపరగ స్వప్నమునకు హేతువగును; ఏలాగుననఁగా—జాగ్రత్పదార్థజ్ఞానసంస్కారమువలన స్వప్నజ్ఞానోత్పత్తి యగును; సంస్కారజన్యజ్ఞానమే స్మృతి యందురు." ఆశంక ఘటిల్లదు; ఏలయన ప్రత్యక్షజ్ఞానము ద్వివిధము—మొదటిది అభిజ్ఞాప్రత్యక్షము, రెండవది ప్రత్యభిజ్ఞాప్రత్యక్షము—

(1) కేవలేంద్రియసంబంధమువలన పుట్టినజ్ఞానమును అభిజ్ఞాప్రత్యక్షమందురు; ఎట్లనగా "ఇది గజము" అనునిట్టిజ్ఞానము.

(2) పూర్వసంస్కారమువలనను, ఇంద్రియసంబంధమువలనను పుట్టినజ్ఞానమును ప్రత్యభిజ్ఞాప్రత్యక్ష[1] మందురు; ఎట్లనఁగా పూర్వము చూచిన "ఆగజము ఇది" అను నిట్టి జ్ఞానము. [ఈస్థలమునందు పూర్వదృష్టగజ

---

1 ప్రత్యక్షజ్ఞానసామగ్రీసహితమయిన సంస్కారజన్యజ్ఞానమును ప్రత్యభిజ్ఞాప్రత్యక్షమందురు; దానిని "సంస్కారసహితము ఇంద్రియసంబంధమువలన జన్యము" అనిన, ఆ లక్షణము బాహ్యప్రత్యభిజ్ఞాప్రత్యక్షమందో, ఘటిల్లును; అయిన ఆ లక్షణమునకు ఆంతరప్రత్యభిజ్ఞాప్రత్యక్షమందు అవ్యాప్తి యగును; కనుక ప్రథమముచెప్పిన లక్షణమే నిర్దోషము. [బాహ్యాంతరసాధారణము.]

జ్ఞానసంస్కారము, నేత్రవృత్తికి గజముతో సంబంధము ఈ రెండును గలవు]

సంస్కారజన్యజ్ఞానము స్మృతియేయగునని నియమము లేదు; ఒకొక్కచోట అది ప్రత్యభిజ్ఞాప్రత్యక్షము నగును; అయినను, ఇంద్రియసంబంధము లేక కేవల సంస్కారజన్యజ్ఞానము స్మృతియగునని నియమము [1] గలదు.

స్వప్నమందు హస్త్యాదికముయొక్క జ్ఞానము కేవల సంస్కారజన్యము గాదు; నిద్రాదోషసహితావిద్యవలన జన్యముగా నున్నది. హస్త్యాదులవలె స్వప్నమందు కల్పితేంద్రియములును గలవు; కనుక స్వప్నపదార్థజ్ఞానము ఇంద్రియజన్యమను టయు ఘటిల్లినది; యద్యపి స్వప్నపదార్థము సాక్షిభాస్యము; ఇంద్రియజన్యజ్ఞానమునకు విషయము గాదు; తథాపి అవివేకి దృష్టివలన స్వప్నజ్ఞానము ఇంద్రియజన్యమందురు; ఏవిధిచేనయినను స్వప్నపదార్థజ్ఞానము జాగ్రత్పదార్థజ్ఞాన సంస్కారజన్యము గాదు.

---

1 ఇచ్చట ఈవిచారముగలదు—సంస్కారజన్యజ్ఞానమును స్మృతియనిన, ప్రత్యభిజ్ఞాజ్ఞానమును సంస్కారజన్యము, దానియందు స్మృతిలక్షణమునకు అతివ్యాప్తి యగును; తన్నివారణార్థము స్మృతిలక్షణమందు మాత్ర పదముయొక్క నివేశము [ప్రవేశము] చేయవలసియున్నది. సంస్కారమాత్ర జన్యజ్ఞానమునుస్మృతియనిన, సంస్కారమాత్రసామగ్రి అనుభవనాశానంతరము సదావిద్యమానమగుటవలన సదాస్మృతి గావలయును; ఈదోషనివారణార్థము స్మృతిలక్షణమందు ఉద్భూతపదముయొక్క నివేశము చేయవలయును. ఈరీతిగా ఉద్భూతసంస్కారమాత్రజన్యమైన జ్ఞానము స్మృతియనఁబడును. ఈస్మృతిలక్షణము నిర్దోషము.

లేక నిద్రనుండి లేచినపురుషుఁడు ఇట్లనును—"నేను స్వప్నమందు హస్త్యాదికమును చూచితిని" ఆ జ్ఞానము స్మృతి యైన ఎడల జాగ్రత్పురుషుఁడు ఇట్లనవలయును—"నేను స్వప్నమందు హస్త్యాదికముయొక్క స్మరణము చేయుచుంటిని" ఇట్లు స్వాఁడు అనఁడు; కనుక జాగ్రత్పదార్థస్మృతి స్వప్నమందు లేదు.

జాగ్రత్పదార్థజ్ఞానమే స్వప్నమం దగునని నియమము లేదు; జాగ్రదజ్ఞాతపదార్థములయొక్క అనఁగా—పూర్వము ఎప్పుడును చూడనట్టి, వినినట్టి విలక్షణపదార్థజ్ఞానమును ఒకా నొకప్పుడు స్వప్నమం దగును.

మఱియు నిట్లనును—"ఈజన్మమునందలి పదార్థజ్ఞాన సంస్కారమే హేతువని నియమము చెప్పను; జన్మాంతరసంస్కారమును హేతువగును; ఏలయన అనుకూలజ్ఞానమువలన ప్రవృత్తి యగును; బాలకునకు స్తన్యపానమందు ప్రథమప్రవృత్తి ఏది యగునో, అది బాలకునకు స్తన్యపానము నాకు అనుకూలము అను జ్ఞానసంస్కారముచే ఉద్భవించును; ఎట్లు జన్మాంతరజ్ఞాన సంస్కారమువలన బాలకునకు స్మృతియగునో, అట్లు ఈజన్మమందు పదార్థము అజ్ఞాతమయినను, జన్మాంతరపదార్థజ్ఞాన సంస్కారమువలనను, స్వప్నమందు స్మృతి సంభవించుచున్నది."

ఈయాశంక యుక్తముగాదు; ఏలయనఁగా—ఏజన్మము యొక్క జాగ్రత్తునందు సంభవింపనిజ్ఞానమును స్వప్నమందగును; ఎట్లనఁగా—తనశిరశ్ఛేదమును తానే కన్నులతో స్వప్నమందు చూచును; అట్లు తనశిరశ్ఛేదమును తననేత్రముచే జాగ్రత్తయందు ఏజన్మమందును చూచియుండఁడు;

ఇది మొదలుకొని, స్వప్న ము స్మృతిరూపమనుటయొక్క ఖండనమందు అనేకయుక్తులు అనేకగ్రంథకారులు చెప్పి యున్నారు; అయినను, స్వప్న ము స్మృతియనుటను ఖండించుట యందు పూర్వోక్తదూషణము మిగుల ప్రబలము; ఏమనఁగా—స్మృతిజ్ఞానవిషయము సమ్ముఖమందు ప్రతీతముగాదు స్వప్న మందో, హాస్త్యాదికము సమ్ముఖమందు ప్రతీతమగును.

232. స్వప్న మందు లింగశరీరము బాహిరము వెడలి జాగ్రత్పదార్థములను చూడదు.

లింగశరీరము బాహిరము వెడలి, సత్యగిరిసముద్రాదిక మును చూచును; ఈశంకయును ఘటిల్లదు; ఏలయన—స్థూల శరీరమును వెడలినదై, లింగశరీరము వెలుపటికి పోయినపుడు స్థూలశరీరము అమంగళము, భయంకరము గావలయును; ప్రాణరహితప్రేతసమానము గావలయును; స్వప్నావస్థయందు అట్లుగాదు; జాగ్రత్తవలె సుందరమంగళముగానే యుండును.

ఇట్లు చెప్పుదువు—"స్వప్నావస్థయందు ప్రాణము బయి టికిపోదు; అంతఃకరణమును, ఇంద్రియములును పోవును; కనుక స్థూలశరీరము ప్రేతమువలె భయంకరముగా కనఁబడదు; ప్రాణముపోవుటచే ప్రయోజనమును లేదు; ఏలయన ప్రాణమందు జ్ఞానశక్తి లేదు; క్రియాశక్తి గలదు; దానిచే బహిఃపదార్థ జ్ఞానము గానేరదు; ప్రాణమునందువలె కర్మేంద్రియములందును జ్ఞానశక్తి లేదు; కనుక సప్రాణకర్మేంద్రియములు శరీరమం దుండును; దానివలన ప్రేతమువలె శరీరము భయంకరము గాదు; జనులు తీసుకొనిపోయి కాల్చరు; దేనియందు జ్ఞానశక్తి గలదో, అట్టి అంతఃకరణేంద్రియములు మాత్రము బయలువెడలి, సత్య

గిరిసము ద్రాదికములుచూచి, ప్రాణకర్తేంద్రియములయొద్దకు వచ్చి చేరెను?."

ఆయూహాపోహమును ఘటిల్లదు; ఏలయన—స్థూలసూక్ష్మ సముదాయంబునందు సర్వమునకుస్వామి ప్రాణము, ప్రాణము లేని శరీరమును చూచి, తృణమాత్రము నుండనియ్యరు; బాహిరము తీసుకొనిపోయి, దహించివైతురు; తాకిన, స్నానము చేయు దురు; కనుక స్థూలశరీరమునకు సారము ప్రాణము; అట్లు సూక్ష్మ శరీరమందును ప్రధానము [1] ప్రాణము; ఎదివఱకు శరీరమందు ప్రాణముండునో, అదివఱకు సకలేంద్రియ సముదాయముండును; ప్రాణము వెడలిపోయిన సకలము వెడలిపోవును; ఈరీతిగా సూక్ష్మసమాజమునకురాజు [2] ప్రాణము; అది బయలువెడలుటకు మునుపు అంతఃకరణజ్ఞానేంద్రియములు పోవు.

లేక అంతఃకరణజ్ఞానేంద్రియములు సత్త్వగుణకార్య మగుటవలన వానియందు జ్ఞానశక్తి గలదు; ప్రాణము రజోగుణ కార్యమగుటవలన దానియందు క్రియాశక్తి గలదు; దానిబలము వలన మరణసమయమందు లింగశరీరము స్థూలశరీరమువదలి, లోకాంతరమునకు పోవును; ప్రాణబలమువలననే ఇంద్రియ ద్వారమున అంతఃకరణవృత్తి బహిర్ఘటాదుల సమీపమునకు పోవును; ప్రాణసాహాయ్యము లేనియెడ అంతఃకరణాదులకు

---

1 ప్రాణేంద్రియములకలవాటై ప్రాణమునకు శ్రేష్ఠత సిద్ధమాయెను. ఈసంగతి పంచమతరంగమందు వ్రాయఁబడినది.

2 "ఓసౌమ్యుఁడా [ప్రియదర్శనుఁడా]! ప్రాణరూప స్తంభమందు పక్షి వలె నిబద్ధముగానున్నది; ఇట్టిది మనస్సు" అనుసీ శ్రుతిప్రామాణ్యముచేత మనస్సు ప్రాణమునకు అధీనముగా నున్నది.

బహిర్గమనముగూడ సంభవింపదు. ఈకారణమువలననే యోగ శాస్త్రమందు చెప్పఁబడినది—"ప్రాణనిరోధముగాక మనోనిరోధముగాదు; ప్రాణసంచారనిరోధములవలన మనస్సంచారనిరోధములు గలుగును; కనుక మనోనిరోధరూపరాజయోగేచ్ఛ గల్గిన వాఁడు ప్రాణనిరోధరూప హఠయోగానుష్ఠానము చేయవలెను." ఈప్రకారముగ అంతఃకరణగమనము ప్రాణాధీనమగును; అది వెడలక అంతఃకరణజ్ఞానేంద్రియములు బాహిరము వెడలవు. స్వప్నావస్థయందు స్థూలశరీరము ప్రాణసమేతమే ప్రతీతమగును; దానివలన స్వప్నమందు బహిస్థితులైన సత్యగిరిసముద్రాదులయొక్క దర్శనమనుట ఘటిల్లదు.

లేక ఏపురుషుఁడు తనసంబంధిని స్వప్నమందు సంధించి వ్యవహారము చేయునో, వాఁడు జాగ్రత్తయందు సంధించినంతట ఇట్లనవలయును—"మిమ్ములను రాత్రి నేను చూచితిని; మీరు నేను కలిసి, ఈలాటివ్యవహారము చేసితిమి;" ఆ సంబంధియో, ఏమియు చెప్పఁడు; సిద్ధాంతమందో, సంబంధియు, వానితో సంధించుటయు, వ్యవహారమును అన్నియు అంతరమందే కల్పితములు.

లేక బాహిరమువెడలి సత్యపదార్థములను చూచుపక్షమున రాత్రియందు నిద్రపోయినపురుషుఁడు హరిద్వారమందు, మధ్యాహ్నసూర్యుని, హరిద్వారము గంగకుపూర్వమందును, నీలగిరి గంగకుపశ్చిమమందును చూచును; అచ్చట రాత్రియందు మధ్యాహ్నసూర్యుఁడు లేఁడు; గంగకుపూర్వమందు హరిద్వారపురము లేదు; గంగకుపశ్చిమమందు నీలపర్వతమును లేదు;

233. సిద్ధాంతము—జాగ్రత్స్వప్నములతుల్యత త్రిపుటీసమాజమే స్వప్నమందు క్రొత్త.

స్వప్నమందు జాగ్రత్పదార్థస్మృతిగాని, లింగశరీరము యొక్క బహిర్గమనముగాని సంభవింపదు. జాగ్రత్తయందువలె జ్ఞాతృజ్ఞానజ్ఞేయరూపమగు సకలత్రిపుటి స్వప్నములో కంఠస్థిత మగు హితనాడియందు క్రొత్తగా ఉత్పన్నమగును. ఇట్లు సకల ప్రమాణమూర్ధన్యమగు వేదము పలికెను.

ఉపనిషత్తు [1] లందు ఈప్రసంగము గలదు—"జాగ్రత్ప దార్థము స్వప్నమందు ప్రతీతము గాదు రథాశ్వమార్గాది అన్నియు క్రొత్తగా ఉత్పన్నము లగును" ఆప్రకారముగా పర్వత సముద్ర నదీ వనగ్రామ పురీ చంద్రసూర్యాదులు, వాని జ్ఞానసాధనములగు ఇంద్రియాంతఃకరణాదులు ఏవేవి స్వప్నమం

---

1 "న తత్ర రథా న రథయోగా న పంథానో
భవంత్యథ రథాన్ రథయోగాన్ పథస్సృజతే"

అర్థము—అచ్చట [స్వప్నమందు] రథములేదు: అశ్వములులేవు; మార్గము లేదు; అయిన స్వప్నమునకధిష్ఠానమైన సాక్షిచైతన్యముగాను, లేక బ్రహ్మచైతన్యముగాను ఉన్నది. స్వప్నమందే రథము, అశ్వములు, మార్గముకూడ క్రొత్తగ సృజింపఁబడుచున్నది. ఈశ్రుతియందు, స్వప్నకాలమందు రథాది త్రయముచేత ఉపలక్షితమయిన సకలజగత్తుయొక్క నూతనోత్పత్తి చెప్పఁబడి యున్నది.

"సంధ్యేసృష్టిరాహహి" ఈశ్రుతియందును జాగ్రత్సుషుప్తులసంధి యందు సృష్టిచెప్పఁబడినది. ఈశ్రుత్యర్థమువలన పూర్వశ్రుత్యర్థము సుదృఢమగు చున్నది. కాఁబట్టి స్వప్నమందు జాగ్రత్పదార్థస్మృతి, లేక లింగశరీరముచే బాహ్యగిరిసముద్రాదులయొక్క దర్శనము సంభవింపదు.

దగుపడునో, అవంతయు క్రొత్తగా ఉత్పన్నమగును. ఉత్పన్నము గానియెడల వానిప్రత్యక్షజ్ఞానము గాఁగూడదుగదా! ఏలయన—విషయముతో ఇంద్రియసంబంధము, లేక వృత్తిసంబంధము, ప్రత్యక్షజ్ఞానమునకు హేతువు; జాగ్రదింద్రియాదులో, ఆకాలమందు నిశ్చేష్టితములు.

యద్యపి స్వప్నపదార్థము శుక్తిరజతాదికమువలె సాక్షిభాస్యము; స్వప్నజ్ఞానమందు అంతఃకరణేంద్రియములయొక్క ఉపయోగము లేదు, కనుక జ్ఞేయమైనపర్వతాదికముయొక్క ఉత్పత్త్యంగీకారము యోగ్యముగాని, జ్ఞాతృజ్ఞానేంద్రియోత్పత్త్యంగీకారము యోగ్యముగాదు; తథాపి స్వప్నమందు ఎట్లు పర్వతాదికము ప్రతీతమగునో; అట్లు ఇంద్రియాంతఃకరణప్రాణసహితమగు స్థూలశరీరమును ప్రతీతమగును; కనుక ఇంద్రియాదులయొక్కయు ఉత్పత్త్యంగీకారము ఉచితము.

లేక స్వప్నపదార్థములందు నేత్రాదికముయొక్క విషయత భానమగును. వ్యావహారికనేత్రాదులవిషయతయో, స్వప్నమందలి ప్రాతిభాసికపదార్థములందు ఘటిల్లదు. ఏలయన—సమసత్తగలపదార్థములు తమలోతాము సాధకబాధకములు; ఈసంగతి పంచమతరంగమందు వ్రాయఁబడినది; తదను సారముగా వ్యావహారికనేత్రాదికములు శరీరమందుండినను వీనివలన విషమసత్తగల స్వప్నస్థపర్వతాదిపదార్థజ్ఞానము ఘటిల్లదు.

లేక వ్యావహారికములైన ఇంద్రియములు తమతమ గోళకమును వదలి, కార్యముచేయుటయందు సమర్థములుగావు; స్వప్నమందు హస్తపాదవాగ్గోళకములు ఇతరులకు నిశ్చలముగా కనఁ

బడును; పురుషుఁడో, హస్తమందు ద్రవ్యముంచుకొని, అఱచుచు పరుగిడును; దానివలన స్వప్నమందు ఇంద్రియాదుత్పత్తి అవశ్యముగా అంగీకరింపవలయును. అట్లు సుఖదుఃఖములు, వీని జ్ఞానము, తదాశ్రయమైన ప్రమాత స్వప్నమందు ప్రతీత మగును; లేనిపదార్థములయొక్క ప్రతీతియే గాదు; కాఁబట్టి అచ్చట సకలత్రిపుటీసమాజము ఉత్పత్తిగలదిగా అంగీకరింప వలయును.

అనిర్వచనీయఖ్యాతిరీతిగా ఎన్ని భ్రమజ్ఞానములు గలవో, వాని సకలవిషయములు అనిర్వచనీయములై ఉత్పన్నము లగును; విషయములేక ఏ జ్ఞానమును గానేరదు; ఇతరశాస్త్ర మతమందో, అన్యపదార్థముయొక్క అన్యరూపభానమును భ్రమ మందురు; సిద్ధాంతమందో, ఎట్లు పదార్థమగునో, అట్లు జ్ఞాన మగును; అప్పుడు ఆ పదార్థము సత్యముగానీ, మిథ్యగానీ; తదనుసారముగా స్వప్నమందు సకలత్రిపుటీసమాజముయొక్క ఉత్పత్తియే అంగీకరింపవలయును.

234. స్వప్నమందు పదార్థోత్పత్తిశంక ?

పూర్వోక్తసంగతియందు ఈశంక గలుగును—స్వప్న ప్రతీతమయిన పదార్థముయొక్క ఉత్పత్తిని అంగీకరించిన ఎడ, ఎట్లు స్వప్నదృష్టాంతమువలన జాగ్రత్పదార్థము మిథ్యయని చెప్పఁబడినదో అట్లు జాగ్రత్పదార్థమువలె ఉత్పత్తిమంతమగుట వలన స్వప్నపదార్థమును సత్యము గావలయును; స్వప్న ప్రతీత పదార్థోత్పత్తి అంగీకరింపకుండిన ఈ దోషము కలుగదు; ఏల యన—జాగ్రత్పదార్థము ఉత్పన్నమై ప్రతీతమగును; స్వప్న పదార్థము ఉత్పన్నముగాకయే ప్రతీతమగును ?

235. 234—గతోక్తశంకకు సమాధానము స్వప్నమందుత్పత్త్యంగీకారము యోగ్యము.

ఏ వస్తువుయొక్క ఉత్పత్తియందు ఎంత దేశకాలాది సామగ్రి కావలయునో, అంతసామగ్రిలేక ఉత్పన్నమైన పదార్థమును మిథ్యయందురు; అట్లు స్వప్నస్థహస్త్యాదిశోత్పత్తికి కావలసిన దేశకాలాదులు లేవు; దీర్ఘకాలమందు, విస్తీర్ణదేశమందు ఉత్పత్తియోగ్యములైన హస్త్యాదులు క్షణమాత్రకాలమందు, సూక్ష్మమయిన కంతదేశమందు ఉత్పన్నమగుచున్నవి; కనుక అవి మిథ్య.

యద్యపి స్వప్నావస్థయందు దేశకాలాదులును అధికములుగా ప్రతీతములగును తథాపి అన్యపదార్థములవలె ఆయధికదేశకాలాదులును అనిర్వచనీయముగా ఉత్పన్నములగును; ఏలయన—విషయములేక జ్ఞానము కానేరదు; స్వప్నమందైననో, అధికదేశకాలజ్ఞానమగును; వ్యావహారికదేశకాలములు న్యూనములుగా నుండును; అవి హస్త్యాదులకు కారణములు గావు.

మఱియును కారణము మొదలేయుండును; కార్యము వెనుక పుట్టును; స్వప్నమియొక్క దేశకాలాదులును, హస్త్యాదులును ఒకేసమయమందు పుట్టును.

ఇదియునుగాక—మాతాపిత్రాదిగజోత్పత్తిసామగ్రియు స్వప్నమందులేదు. యద్యపి స్వప్నమందు ప్రాణిపదార్థముల యొక్క తల్లిదండ్రులును ప్రతీతులగుదురు; తథాపి ఆ స్వప్నమందలి తల్లిదండ్రులు పుత్రోత్పత్తికి హేతువులుగారు; ఏల

యన—తల్లిదండ్రులును, పుత్త్రుఁడును తోడనే పుట్టుదురు; వానికి కార్యకారణభావము ఘటిల్లదు. ఏ నిద్రాసహితావిద్య వలన స్వప్నపదార్థములు పుట్టునో, ఆ యవిద్యయే వానికి తల్లి దండ్రులుగా నున్నవి. ఏది దోషసహితావిద్యవలన జన్య మగునో, అది శుక్తిరజతమువలె మిథ్యయగును; ఈప్రకార ముగా స్వప్నపదార్థము మిథ్య.

ఆ మిథ్యాపదార్థమునకు ఉపాదానకారణము అంతఃకర ణము, లేక సాక్షిదవిద్యగా నున్నది; ప్రథమపక్షమందు స్వప్న మున కధిష్ఠానము సాక్షిచైతన్యముగాను, ద్వితీయపక్షమందు బ్రహ్మచైతన్యముగాను [1] ఉన్నది. ఈరీతిగా అంతఃకరణము యొక్క, లేక అవిద్యయొక్క పరిణామము, మఱియు చైతన్యము యొక్క వివర్తము ఇట్టిది స్వప్నముగా నున్నది.

---

1 ఇచ్చట కొంతవిశేషవిచారము గలదు—ఆంతఃకరణావచ్ఛిన్న కూటస్థచైతన్యము పారమార్థికజీవుఁడు; మఱియు ఆ కూటస్థచైతన్యమందు కల్పితుఁడై, చిదాభాసరూపుఁడైన వ్యావహారికజీవుఁడు మఱియు ఆ వ్యావ హారికజీవరూపాధిష్ఠానమందు కల్పితుఁడై నిద్రాదోషసహితావిద్యావృతుఁడైన ప్రాతిభాసికజీవుఁడు, ఈభేదములవలన జీవుఁడు మూఁడువిధములుగా నున్నాఁడు. ఏతద్వాదులైన విద్యారణ్యస్వామి మొదలగువారు స్వప్నమునకధిష్ఠానము వ్యావహారికజీవుఁడు, మఱియు జగత్తనుచున్నారు; దీనియందు స్వప్నజీవుని [ద్రష్టయొక్క] అధిష్ఠానము జాగ్రత్తయొక్కజీవుఁడు గాను, జగత్తునకు [దృశ్యమునకు] అధిష్ఠానము జాగ్రత్తయొక్క జగత్తుగాను ఉన్నది. మఱియు స్వప్నాధ్యాసమునకు ఉపాదానము, వ్యావహారికజీవునకు మఱియు జగత్తునకు ఆపరకమైన నిద్రారూపావస్థాజ్ఞానముగ [తూలాజ్ఞానముగ] నున్నది. వ్యావ హారికద్రష్టయు దృశ్యమును జడమగుటవలన వానియందు అధ్యస్తపదార్థ మునకు సత్తాస్ఫూర్తిఇయ్యఁదగినది అధిష్ఠానత సంభవింపదు; కనుక అహం

236. ద్వితీయపక్షమందు ప్రథమశంక—బ్రహ్మజ్ఞానముదప్ప స్వప్ననివృత్తిగాఁగూడదు ?

ఉక్తప్రకారమందు ఇట్టిశంక గలిగినది—అధిష్ఠానజ్ఞానము వలన కల్పితముయొక్క నివృత్తియగును; ద్వితీయపక్షమందు

కారావచ్ఛిన్నచైతన్యము, లేక అహంకారానవచ్ఛిన్నచైతన్యము స్వప్నమున కధిష్ఠానముగా చెప్పఁబడినది: ఇవి రెండుమతములునుసమీచీనములుగా నున్నవి.

వీనియందు ప్రథమమతమంగీకరించిన, అహంకారావచ్ఛిన్న చైతన్యము యొక్క ఆచ్ఛాదకమైన తూలాజ్ఞానమే స్వప్నమునకు ఉపాదానమగుట సంభవించును; జాగ్రత్తయొక్కబోధవలన బ్రహ్మజ్ఞానములేక తన్నివృత్తియుం సంభవించును, మఱియు అవిద్యయందు ప్రతిబింబరూపమైన జీవచైతన్యము, లేక బింబరూపమైన ఈశ్వరచైతన్యము వివరణకారునిరీతిగా వ్యాపకమగుట వలన అది అహంకారానవచ్ఛిన్న చైతన్యముగా నున్నది; దానిని స్వప్నమునకు అధిష్ఠానమనిన, తదాచ్ఛాదకమైన మూలాజ్ఞానమే స్వప్నమునకు ఉపాదానము ఘటిల్లినది; ఈ ద్వితీయపక్షమందు జాగ్రద్బోధవలన స్వప్నముయొక్క బాధరూపనివృత్తి గానేరదు; మఱేమనఁగా—ఉపాదానమందు విలయరూపనివృత్తి యగుచున్నది.

అయినను అహంకారానవచ్ఛిన్నచైతన్యము స్వప్నమునకు అధిష్ఠానమనినను, శరీరాంతర్దేశస్థచైతన్యమే అధిష్ఠానమగును; బాహ్యదేశస్థచైతన్యముగాదు; అవిద్యయందు ప్రతిబింబమైన జీవచైతన్యము, లేక బింబమైన ఈశ్వరచైతన్యము రెండును అహంకారానవచ్ఛిన్నములయి, వ్యాపకములగుట వలన శరీరములోపలఁగూడనున్నవి. వానిలో అంతర్దేశస్థచైతన్యమందే అధిష్ఠానత్వమంగీకరించి, దానికి అంతఃకరణము ఆవచ్ఛేదకమనిన, అహంకారావచ్ఛిన్నమునకు అధిష్ఠానత సిద్ధమగును; మఱియు అంతఃకరణము ఆవచ్ఛేదకమంగీకరింపకుండిన, అహంకారానవచ్ఛిన్నమునకు అధిష్ఠానత సిద్ధమగును.

అహంకారానవచ్ఛిన్నమయినన్, అవిద్యాప్రతిబింబము, బింబము ఇవిరెండును గలవు. మతభేదములవలన రెండింటికిని స్వాప్నాధిష్ఠానత చెప్పఁబడి

స్వప్నమున కధిష్ఠానము బ్రహ్మమగుటవలన బ్రహ్మజ్ఞానము గాక అజ్ఞానికి జాగ్రత్తయందు స్వప్ననివృత్తి గాకుండవలసివచ్చును?

237. అన్యశంక—జాగ్రత్స్వప్నములరెంటికిని ఒకసత్తగావలయును?

ఎట్లు స్వప్నమున కధిష్ఠానము బ్రహ్మము, మఱియు ఉపాదానకారణము అవిద్యగా నున్నదో, అట్లు వేదాంతసిద్ధాంతమందు జాగ్రత్తయొక్క వ్యావహారికపదార్థములకును అధిష్ఠానము బ్రహ్మము, మఱియు ఉపాదానకారణము అవిద్యగా నున్నది; కనుక జాగ్రత్పదార్థములు వ్యావహారికములు, స్వప్నపదార్థములు ప్రాతిభాసికములు అనుభేదము ఉండఁగూడదు గదా! రెండును వ్యావహారికములు గావలయును? లేక రెండును ప్రాతిభాసికములు గావలయును?

238. 236 గతోక్తప్రథమశంకకు సమాధానము నివృత్తిద్వివిధము.

నివృత్తి రెండుప్రకారములగలదని పూర్వము ఖ్యాతి

నది; అట్లయినను, వానిలో అవిద్యయందు ప్రతిబింబరూపమైన జీవచైతన్యమునకు అధిష్ఠానత స్థూలదృష్టిచే కనఁబడినను, ఆ ప్రతిబింబము స్వయముగ కల్పితమగుటవలనవిచారదృష్టిగా దానికి అధిష్ఠానతకు యోగ్యతలేదు; కాఁబట్టి అంతఃకరణోపహితము, లేక అవిద్యోపహితము అగు సాక్షిచైతన్యమే అధిష్ఠానమనుట ఉచితము.

ఇవన్నియు సత్తాత్రయవాదులయొక్క మార్గములుగా నున్నవి; దృష్టిసృష్టివాదమునకో, సకలానాత్మపదార్థములకు ఒకప్రాతిభాసికసత్తయే యగుటవలనజాగ్రత్స్వప్నములరెండింటికికూడ బ్రహ్మచైతన్యమే అధిష్ఠానముగ అంగీకరింపఁబడును;

నిరూపణమందు వ్రాయఁబడినది; తదనుసారముగ కారణసహిత కార్యవినాశరూపమైన స్వప్నముయొక్క అత్యంతనివృత్తియో, జాగ్రత్తయందును బ్రహ్మజ్ఞానముగాక ఘటిల్లదు; అయిన దండ ప్రహారముచే ఘటమునకు మృత్తికయందు లయమగునట్లు స్వప్న హేతువైన నిద్రాదోషము నశించుటవలన, లేక స్వప్నవిరోధి యైన జాగ్రత్తయొక్క ఉత్పత్తివలన అవిద్యయందు స్వప్నము యొక్క లయరూపనివృత్తి బ్రహ్మజ్ఞానముగాకయు సంభవించు చున్నది.

239. 237.—గతోక్తద్వితీయశంకకు సమాధానము స్థూలదృష్టిచే భిన్నసత్తానిరూపణము.

"జాగ్రత్స్వప్నములు రెండు సమానములు గావలయును" అదియును ఘటిల్లదు. ఏలయన—జాగ్రత్పదార్థోత్పత్తియందో, అన్యదోషరహితమైన కేవలానాద్యవిద్యయే ఉపాదానకారణము; స్వప్నపదార్థమందో నిద్రాదోషము అవిద్యకు సాహాయ్యముగ నున్నది; కనుక అన్యదోషరహితావిద్యాజన్యమును వ్యావహారికమందురు; దోషసహితావిద్యాజన్యమును [1] ప్రాతిభాసిక మందురు.

ఈరీతిగా స్వప్నపదార్థమందు జాగ్రత్పదార్థమునన్న విలక్షణతగలదు; అయిన ఈసంపూర్ణప్రతిపాదనము త్రివిధసత్తనంగీకరించి, స్థూలదృష్టిచే చెప్పఁబడినది; విచారదృష్టిచేతనో, త్రివిధసత్త ఘటిల్లదు; జాగ్రత్స్వప్నములయొక్క పరస్పరవిలక్షణతయు ఘటిల్లదు.

---

1 తూలావిద్యాజన్యమైన.

వేదాంతపరిభాషాది గ్రంథములందు పూర్వప్రకారమున వ్యావహారికప్రాతిభాసికపదార్థములయొక్క పరస్పరభేదము చెప్పఁబడినది. వానిలో మూఁడుసత్తల అంగీకారము గలదు. అట్లు విద్యారణ్యస్వామిచేతను మూఁడుసత్తలు అంగీకరింపఁబడినవి. వారిచే ఈ ప్రసంగము వ్రాయఁబడియున్నది— దేహాదికపదార్థములు రెండువిధములు— మొదటిది ఈశ్వరసంకల్పరచితములు అవి బాహ్యములు, రెండవది జీవసంకల్పరచితములు; అవి ఆంతరములు [మనోమయములు.]

ఈరెండింటియందు జీవరచితమైన ఆంతరములు సాక్షిభాస్యములుగాను, ఈశ్వరరచితమయిన బాహ్యములు ప్రమాతృప్రమాణవిషయములుగాను ఉన్నవి. వానిలో ఆంతరమైన మనోమయదేహాదులు జీవునిసుఖదుఃఖములకు హేతువులుగాని, బాహ్యమయిన ఈశ్వరరచితములు జీవుని సుఖదుఃఖములకు హేతువులు గావు. కాఁబట్టి మనోమయపదార్థముల నివృత్తి ముముక్షువునకు అపేక్షితముగాని, బాహ్యపదార్థముల నివృత్తి అపేక్షితము గాదు.

చూడుము— ఇద్దఱుపురుషుల కొడుకులిద్దఱు విద్యాభ్యాసముకొఱకు విదేశమునకు పోయిరి. వీరిలో నొక్కఁడు చనిపోయెను. ఇంకొక్కఁడు విద్య సంపాదించి, విశేషైశ్వర్యము సంపాదించి, సుఖముగా నుండెను. ఆ బ్రతికినవాఁడు తనదేశమునకు ఎవ్వఁడో పోవుచుండఁగా వానితో తనతండ్రికి చెప్పి పంపెను— తాను సుఖముగా సకలైశ్వర్యములతో నున్న వాఁడనియు, తనతోవచ్చినయితరుఁడు మృతినొందెననియు చెప్పి పంపెను. ఆ వంచకపురుషుఁడు యథార్థము చెప్పక వ్యత్యస్త

ముగా చెప్పెను— బ్రతికినవానితండ్రితో కొడుకు చచ్చెనని యు, మృతునితండ్రితో కొడుకు సుఖముగా సంపద్యుక్తుడై యున్న వాడని యు, అల్పదినములలో గజారూఢుడై నీదర్శనముకొఱకు వచ్చునని యు చెప్పెను. అపుడు బ్రతికినవానితండ్రి యేడ్వసాగెను. మృతునితండ్రి హర్షనిర్భరుడాయెను.

ఈకథయందు చూడుము— దేశాంతరమందు ఈశ్వరరచితపుత్త్రుడు జీవించియుండియు, మనోమయపుత్త్రుడు చనిపోయెను; కనుక దుఃఖమాయెను; ఈశ్వరరచితపుత్త్రుడు బ్రతికినను, సుఖముగాలేదు. అట్లు ఇతరుని ఈశ్వరరచితపుత్త్రుడు చనిపోయినను, వానికి దుఃఖము గాలేదు; మనోమయపుత్త్రుడు జీవితవంతుడుగా నుండుటవలన వానికి సుఖమయినది. ఈరీతిగా జీవసృష్టియె సుఖదుఃఖములకు హేతువుగాని, ఈశ్వరసృష్టి సుఖదుఃఖములకు హేతువు గాదు.

ఈప్రకారముగా విద్యారణ్యస్వాములచే సృష్టి రెండు ప్రకారములని చెప్పబడినది. అచ్చట జీవసృష్టి ప్రాతిభాసికము; ఈశ్వరసృష్టి వ్యావహారికము. అట్లు ఇతరగ్రంథకారులచేతను సత్త త్రివిధముగా చెప్పబడినది వానిలో చైతన్యమునకు ఒకటి పరమార్థసత్త, చైతన్యభిన్నమైన జడపదార్థములకు సత్త ద్వివిధము— మొదటిది వ్యావహారికము, రెండవది ప్రాతిభాసికము. ఈశ్వరసంకల్పముచేత ఉత్పన్నమైన కేవలావిద్యాకార్యములగు పంచభూతములు, మఱియు వీనికార్యములు వీనికి వ్యావహారికసత్త గలదు. దోషసహితావిద్యాకార్యమైన స్వప్నపదార్థములకును, శుక్తిరజతాదులకును ప్రాతిభాసికసత్త గలదు. ఈరీతిగా జాగ్రత్పదార్థములకు వ్యావహారికసత్తయును, స్వప్నపదార్థములకు ప్రాతిభాసికసత్తయును తెలియునది.

అట్లయినను విచారదృష్టివలన చూచినట్టయిన సకలానాత్మపదార్థములకును ప్రాతిభాసికసత్త గలదు కాఁబట్టి సత్త ద్వివిధముగానే యున్నది; వానిలో నొకటిచైతన్యమునకు పరమార్థసత్త, చైతన్యభిన్నపదార్థములకు ప్రాతిభాసికసత్త జాగ్రత్స్వప్నపదార్థములందు కించిన్మాత్రమును విలక్షణత సిద్ధింపదు. ఈయుత్తమసిద్ధాంతమును ఇప్పుడే ప్రతిపాదించుచున్నాము—

దేశకాలాది సామగ్రిలేక స్వప్నమునందు హస్తిపర్వతాదికములు పుట్టుటవలన వానిని మిథ్యయందురు అట్లు ఆకాశాది ప్రపంచసృష్టి ఏబ్రహ్మమువలన పుట్టుచున్నదో, ఆబ్రహ్మంబునందు దేశకాలాదులయొక్క లేశమును లేదు. స్వప్నమందు హస్త్యాదులకు యోగ్యమైన దేశకాలాదికము లేకుండినను, అల్పముగానున్నది; ఆకాశాద్యుత్పత్తియందో, అల్పమును లేదు. ఏలయన దేశకాలరహితపరమాత్మవలన సృష్టి చెప్పఁబడినది.

తైత్తిరీయశ్రుతియందును ఆకాశాదికమునకు క్రమముగా సృష్టి చెప్పఁబడినది; గాని, దేశకాలములచే సృష్టి చెప్పఁబడలేదు. భాష్యకారులచేతను దేశకాలములచే సృష్టి చెప్పఁబడలేదు. దానియందు శ్రుతియొక్కయు, భాష్యకారులయొక్కయు అభిప్రాయమేమనఁగా—ఆకాశాది [1] ప్రపంచోత్పత్తి దేశకాలాదిసామగ్రిలేకయు అగును. కనుక ఆది స్వప్నమువలె మిథ్య.

---

1 ఇచ్చట ఈరహస్యము .గలదు—ఇద్దఱు బలశాలులైన పురుషులు శూన్యవనమందు తమతమబలమునుగుర్చించి వాదించి, స్వస్వబలపరీక్షకొఱకు "ఇతరునికొట్టినవాఁడు బలిష్ఠుఁడు" ఇట్టిప్రతిజ్ఞచేసి, ఉభయకోటియుక్తశక్తిని [శక్తియనఁగా రెండుప్రక్కలవాఁడిగలశస్త్రము] మధ్యవెట్టుకొని దాని

యద్యపి మధుసూదనస్వాములు దేశకాలములు సాక్షా దవిద్యాకార్యములని చెప్పియున్నారు. దానివలన ఇట్లు కనఁబడుచున్నది—మాయావిశిష్టపరమాత్మవలన మొదలుమాయా పరిణామములగు దేశకాలములు పుట్టి, తరువాత ఆకాశాది

ఒక్కొక్కటొనను ఒక్కొక్కని హృదయమునకు తాఁకించి, యొక్కొక్కరును ఎదురెదురు నెట్టుకొనుచు చచ్చిరి.

అట్లు బ్రహ్మరూపశూన్యవనంబునందు జాగ్రత్స్వప్నప్రపంచ రూపులు ఇద్దఱు బలిష్ఠులైనవీరులు, తమలోతాము పరస్పరదృష్టాంతములవలన పరస్పరప్రహారము పొందును; కావున దృష్టాంతము శస్త్రరూపముగా నున్నది. "దేశకాలాదిసామగ్రిలేక ఏది పుట్టుచున్నదో, అది మిథ్య" ఇది యిద్దఱికి ప్రతిజ్ఞావాక్యము.

ఎట్లు దేశరూపసామగ్రిపూర్ణముగా నుండఁగానె కాలరూపసామగ్రి న్యూనతవలనఁ బుట్టిన యీకెలపావురాయి, బోకివలనగూపాయి, చర్మమయ మైన పాము ఇత్యాదులైన ఐంద్రజాలికపదార్థములు మిథ్యయందురో, అట్లు హితయనుకంఠనాడీరూపమైన అల్పదేశమందు మఱియును అల్పకాలమందు పుట్టిన ఏ స్వప్నప్రపంచముగలదో, అది మిథ్య; దానిదృష్టాంతమువలన జాగ్రత్ప్రపంచమును మిథ్య ఇట్లు స్వప్నముయొక్క దృష్టాంతమువలన జాగ్ర త్ప్రపంచమునకు ప్రహారమగును. ఆట్లే దేశకాలరూపమగు సామగ్రిలేశరహిత మయిన బ్రహ్మంబునందు జాగ్రత్ప్రపంచము ప్రతీతమగుచున్నది; అందువలన నది మిథ్య; ఈజాగ్రత్ప్రపంచదృష్టాంతమువలన స్వప్నప్రపంచమునకు ప్రహార మగును. యద్యపి తత్తత్కార్యమునకు యోగ్యమైనట్టి దేశకాలములు జాగ్ర త్ప్రపంచమునందు కనఁబడుచున్నవి; తథాపి ఆదేశకాలములు జాగ్రత్ప్రపంచ మునందే అంతర్గతమగుటవలన అధిష్ఠానమగు బ్రహ్మంబునందు చేర్పఁబడినవి కావు.

ప్రపంచోత్పత్తి అగుచున్నది. ఈవిధముగ చూచినపుడు యోగ్య దేశకాలములవలన ఆకాశాదిప్రపంచోత్పత్తి కనఁబడుచున్నది; తథాపి స్వాములయొక్క అభిప్రాయము ఇట్లుగాదు— [దేశకాలములు ప్రథమమగును, ఆకాశాదికము ఉత్తరమగును.]

ఒకానొకఁడిట్లనును—"జాగ్రత్ప్రపంచమునకన్న భిన్నమైన దేశకాలములు ప్రపంచమునకు కారణముగ నున్నవి" వానినిట్లడుగవలయును—ఆ దేశకాలములు బ్రహ్మమునకన్న అభిన్నములా? భిన్నములా? అభిన్నములనిన, బ్రహ్మమునకన్న భిన్నములగు దేశకాలాభావమువలన దేశకాలరహితమైన బ్రహ్మంబునందే ప్రపంచప్రతీతి సిద్ధము. మఱియుం దేశకాలములు బ్రహ్మమునకన్న భిన్నములనిచెప్పిన, వానినడుగవలయును—దేశకాలములు సత్యమా? మిథ్యయా? సత్యమనినపుడు, అద్వైతశ్రుతితో విరోధమగును; మిథ్యయనిన, ఇవియును ప్రపంచముపలె కార్యమగుటవలన వీనికిని కారణములైన దేశకాలములను చెప్పవలయును. ఆ దేశకాలములు తమకు తామే కారణమనిన, ఆత్మాశ్రయదోషమగును; ప్రథమదేశకాలములకు కారణము ద్వితీయము, ద్వితీయమునకు కారణము ప్రథమము; అనిన, అన్యోన్యాశ్రయదోషమగును; ద్వితీయమునకు తృతీయము, తృతీయమునకు చతుర్థము, చతుర్థమునకు పంచమము, ఇట్లు చెప్పుచుపోయిన, అనవస్థాదోషమగును; దానివలన ఏ దేశకాలములును కారణమనుట సిద్ధింపదు.

ఈరీతిగా దేశకాలరహితబ్రహ్మమువలన జాగ్రజ్జగదుత్పత్తి అయినచో; కావున జాగ్రత్ప్రపంచము మిథ్య. లేక జాగ్రత్కాలమందు స్వప్నపదార్థస్మృతి యగును; స్వప్నమందు ప్రాయికముగా జాగ్రత్పదార్థస్మృతి గాదు; అందువలనను జాగ్రత్ప్రపంచము మిథ్య. దానిదృష్టాంతమువలన స్వప్నప్రపంచమును మిథ్య.

మఱియుం ఎప్పుడు జాగ్రత్తయొక్క అభావము గలదో, అపుడు తదంతర్గతమైన సమాధియొక్కయు అభావము గలదు. ఎప్పుడు జాగ్రత్స్వప్నా

వలయన— అతీతకాలమందైనది. ప్రథమము, లేక పూర్వమందురు; భవిష్యత్కాలమందైనది పశ్చిమము, లేక ఉత్తరమందురు; "ఆకాశాద్యుత్పత్తికన్న మొదలు దేశకాలము లుత్పన్నములగును" ఇట్లు చెప్పుటవలన ఆకాశాద్యుత్పత్తికాలముకన్న మొదలు దేశకాలోపహితపరమాత్మ దేశకాలములకు అధిష్ఠానముగా నున్నాడని సిద్ధమగును. దానివలన దేశకాలోత్పత్తియందును మొదలు కాలమయొక్క అపేక్ష యగును. కాలోత్పత్తిలేకయో, పూర్వకాలము అసిద్ధము.

స్వాములయభిప్రాయము ఇట్లు ఎఱుఁగవలెను—ఎట్లు భూతభౌతికప్రపంచము ప్రతీతమగునో, అట్లు దేశకాలములును ప్రతీతములగును; ఆత్మకన్న భిన్నమో, ఏ పదార్థమును సత్యముగాదు; కనుక దేశకాలములును సత్యములుగావు. మఱియు అనుత్పన్నమయొక్క ప్రతీతిగానేరదు; దేశకాలములో, ప్రతీతమయినవి; కాఁబట్టి ఆకాశాదికమువలె దేశకాలములును ఉత్పత్తిగలవియే. ఆ దేశకాలములు మాయాపరిణామముగాను, చైతన్యవివర్తముగాను ఉన్నవి.

ఏది తాను వివర్తమగునో, అది ఇంకదేనికిని కారణముగాదు; కనుక ఆకాశాదిప్రపంచోత్పత్తియందు దేశకాలములకు కారణత ఘటిల్లదు. లేక కారణముమొదటిది, కార్యమువెనుక

భావముగలదో, అప్పుడు రెండవస్థలందు విద్యమానమయిన బుద్ధియొక్క అభావమువలన దానియొక్క విలయరూపమైన సుషుప్తి, మఱియు సుషుప్త్యంతర్గతములగు మరణమూర్ఛలు వీనికిని బ్రహ్మంబునందు అభావము గలదు. ఈరీతిగా బ్రహ్మంబునందు సకలప్రపంచముయొక్క అసిద్ధివలన అజాతవాదమే సిద్ధమగుచున్నది.

టిది ఉండవలయును; పైఁజెప్పినరీతిగా ఆకాశాదిప్రపంచము కన్న దేశకాలములు మొదటివిగావు; అందువలన దేశకాలము లకు కారణత ఘటిల్లదు. మఱేమనఁగా—స్వప్నమందు తలి దండ్రులు, పుత్త్రులువలె దేశకాలసహితాకాశాదిప్రపంచము మాయావిశిష్టపరమాత్మచే ఉత్పన్నమని ఎఱుఁగవలెను.

ఏ పదార్థము ఏ దేశమందు ఏ కాలమందు ఉత్పన్న మగునో, ఆ పదార్థము అన్యదేశమందు అన్యకాలమందు ఉత్ప న్నము గానేరదు; అట్లు సకలపదార్థములు సృష్టికాలమందు ఉత్పన్నము లయినవి; ప్రలయకాలమందుఁ గావు. కనుక దేశ కాలములకు, కారణత ప్రతీతమయినను, ఏ మాయవలన దేశ కాలసహితప్రపంచోత్పత్తి యగునో, ఆ మాయవలననే దేశ కాలములందు కారణత, మఱియు ఇతరప్రపంచమందు కార్యత ప్రతీతమగుచున్నది. వాస్తవముగా ఆకాశాదిప్రపంచమునకు దేశకాలములు కారణములుగావు.

240. దేశ కాలప్రతీతియందు అన్యథాఖ్యాత్యంగీకారశంక, మఱియు తత్సమాధానము.

ఇచ్చట ఇట్టిశంక యగును—సిద్ధాంతమందును అను త్పన్నపదార్థప్రతీతియొక్క అంగీకారము లేదు; అనుత్పన్నము యొక్క ప్రతీతి అంగీకరించిన, అసత్ఖ్యాతియొక్క అంగీకార మగును. మఱియు ఇట్లనుటచే అనుత్పన్నములైన వంధ్యాపుత్త్ర శశవిషాణములయొక్కయు ప్రతీతి గావలయును; అదియో, గానేరదు; కాఁబట్టి దేశకాలములందు కారణత లేకుండినపక్ష మున మాయాబలమువలనను కారణత ప్రతీతము గాఁగూడదు;

అది ప్రతీతమగుచున్నది. దానివలన కనఁబడుచున్న దేమనఁగా— దేశకాలములందు కారణత యుండనేయున్నది?

సిద్ధాంతి ఇట్లనును—"సర్వప్రపంచమునకు కారణము బ్రహ్మము, ఆ బ్రహ్మముయొక్క కారణత దేశకాలములందు ప్రతీత మగుచున్నది; స్వభావముచే దేశకాలములందు కారణత లేదు" ఆ వార్త ఘటిల్లదు; ఏలయన—ఎట్లు దేశకాలములకు అధిష్ఠానము బ్రహ్మమో, అట్లు సర్వప్రపంచమునకును అధిష్ఠానము బ్రహ్మము; కనుక దేశకాలములవలె ప్రపంచమందును కారణతా ప్రతీతి గావలయును; అట్లుండఁగా దేశకాలముల యందుమాత్రము బ్రహ్మముయొక్క కారణతా ప్రతీతి, అన్యమందు తదప్రతీతి, యనుటయందు ఏ హేతువును కనఁబడదు?

లేక అన్యరూపముచే అన్యవస్తుప్రతీతిని అన్యథాఖ్యాతి యందురు; దేశకాలములు కారణములు గావు; కారణముకన్న అన్యము అకారణము; ఆ యకారణముయొక్క అన్యరూపముచే అనఁగా కారణరూపముచే ప్రతీతిని అంగీకరించుటవలన అన్యథాఖ్యాతియొక్క అంగీకారమగును; సిద్ధాంతమందో, అన్యథాఖ్యాత్యంగీకారము లేదు; మఱియు ఈస్థానమందు అన్యథాఖ్యాతిని అంగీకరించినట్టయిన, శుక్తియందు అనిర్వచనీయరజతోత్పత్తి సిద్ధాంతమందు అంగీకరింపఁబడినది నిష్ఫలమగును; ఏలాగుననఁగా—అన్యథాఖ్యాతియందు రెండుమతములు గలవు—

(1) అన్యదేశమందు అన్యదేశస్థిత పదార్థముయొక్క ప్రతీతి, ఎట్లనఁగా—శుక్తిదేశమందు కాంతాకర స్థితరజతప్రతీతి.

(2) అన్యరూపముచే అన్యపదార్థముయొక్క ప్రతీతి. ఎట్లనఁగా—రజతరూపముచే శుక్తియొక్క ప్రతీతి.

ఈరీతిగా సకలభ్రమస్థానంబునందు అన్యథాఖ్యాతిచేత నిర్వాహము సంభవించుచున్నది; కాఁబట్టి అనిర్వచనీయరజతాద్యుత్పత్తికథనము నిష్ఫలమగును?

మఱియు సిద్ధాంతి ఇట్లనును—"జ్ఞానము విషయముతో సమానాకారమగును; అన్యవస్తువుయొక్క అన్యరూపముచేత జ్ఞానము సంభవింపదు; కనుక అనిర్వచనీయోత్పత్తియే యంగీకరించుటయోగ్యము." ఇట్లనినయెడ నేను [పూర్వపక్షి] ఇట్లనుచున్నాను—అనుత్పన్నమైన కారణతయొక్క, లేక బ్రహ్మమందున్న కారణతయొక్క భానము సంభవింపదు; స్వభావముచే దేశకాలములందు కారణతగలదు; తత్కారణతాభానమే దేశకాలమందగుచున్నది; ఇట్లుండుటవలన, ఆకాశాదిప్రపంచమునకు దేశకాలములు కారణములు గావు; అను సిద్ధాంతివచనము అసంగతము?

ఈశంకఘటిల్లదు; ఏలయన—బ్రహ్మముయొక్కయే కారణత దేశకాలములందు ప్రతీతమగుచున్నది; చూడుము—

ఎచ్చట జపాకుసుమసంబంధియైన రక్తత స్ఫటికమందు ప్రతీతమగునో, అచ్చట స్ఫటికమందు అనిర్వచనీయరక్తోత్పత్త్యంగీకారము లేదు; పుష్పముయొక్కరక్తత స్ఫటికమందు ప్రతీతమగుటవలన శ్వేతస్ఫటికము రక్తరూపముగా ప్రతీత మగుచున్నది; ఆ రక్తతయొక్క జ్ఞానమందు అన్యథాఖ్యాతి యంగీకరింపఁబడుచున్నది; అట్లు స్వప్నస్థమిథ్యాపదార్థమందు సత్యతా ప్రతీతిస్థలములో అనిర్వచనీయసత్యత ఆపదార్థమందు ఉత్పన్న

మగుచున్నదనుపక్షమున "మిథ్య, సత్యముగా నున్నది" యను నట్లు వ్యాఘాతదోషము కనఁబడును. మఱియు అనుత్పన్నము యొక్క ప్రతీతియే గానేరదు; కనుక అచ్చట స్వప్నాధిష్ఠాన మైన తన్యముయొక్క సత్యత స్వప్నస్థమిథ్యాపదార్థమందు ప్రతీత మగుచున్నదని చెప్పఁబడినది; ఆ ప్రసంగమందుకూడ సత్యతా జ్ఞానమందుమాత్రము అన్యథాఖ్యాతి అంగీకరింపఁబడినది. అట్లు దేశ కాలములయందు అధిష్ఠానబ్రహ్మముయొక్క కారణతా ప్రతీతియు అన్యథాఖ్యాతివలన అంగీకరింపఁబడినది. ఉక్తస్థానములఁ దప్ప ఇతరస్థానమం దంగీకారము లేదు.

మఱియు పూర్వపక్షి ఇట్లనును—"ఇన్నిస్థానములందు అంగీకరించిన, సకలభ్రమస్థానములందును అన్యథాఖ్యాతినే యంగీకరింపవలయును?" ఆశంక ఘటిల్లదు; ఏలయన—ఉక్త స్థానమం దన్యథాఖ్యాత్యంగీకారమైనను, శుక్తిరజతాదిస్థాన మందు అన్యథాఖ్యాత్యంగీకారము అయోగ్యము

చూడుము—విషయముకన్న విలక్షణమగుజ్ఞానము ఘటిల్లదు; ఎచ్చట స్ఫటికమందు రక్తతాజ్ఞానమగునో, అచ్చట ఆరక్తమైన చాసనిపుష్పమునకు స్ఫటికముతో సంబంధమగుట వలన స్ఫటికసంబంధపుష్పముయొక్కరక్తత స్ఫటికమందు సంక్రమించుచున్నది; ఆ ప్రసంగమందు అంతఃకరణవృత్తియొక్కవిషయము రక్తపుష్పసంబంధియైన స్ఫటికమగుటవలన ఆ పుష్పము యొక్కరక్తత స్ఫటికమందు ప్రతీతమగుచున్నది; అట్లు రజత రూపముచే శుక్తియొక్కజ్ఞానము సంభవింపదు; ఏలయన—శుక్తిదేశమందు అనిర్వచనీయరజతముదప్ప వ్యావహారికమైన రజతాంగీకారము అన్యమతమందును లేదు; మఱేమనఁగా—

కేవలశుక్తి యున్నది; ఆ శుక్తిసంబంధమువలన శుక్తితో సమానాకారమే అంతఃకరణవృత్తి గావలయును; రజతాకారము గాఁగూడదు; కాఁబట్టి ఆస్థానమందు రజతము మఱీయు తద్జ్ఞానము రెండును అనిర్వచనీయములే ఉత్పన్నములగునని యంగీకరింపవలయును; స్ఫటికమందు రక్తతాప్రతీతిచోటనో, వృత్తియొక్కసంబంధము స్ఫటికము, రక్తపుష్పము రెండింటికిని అగును; ఆప్రసంగమందు రక్తపుష్పసంబంధమువలన ఏ రక్తాకారవృత్తి గలదో, ఆ వృత్తికి స్ఫటికముతో సంబంధమగుటవలనను, స్ఫటికమందు రక్తతయొక్క ఛాయయుండుటవలనను పుష్పధర్మమైన రక్తత స్ఫటికమందు ఆ వృత్తికి విషయముగానున్నది.

ఈరీతిగా ఎచ్చట రెండుపదార్థములయొక్క సంబంధము గలదో, అచ్చట ఒకవస్తువుయొక్కధర్మము రెండవవస్తువునందు ప్రతీతమగుట సంభవించును; అచ్చట అన్యథాఖ్యాతి సంభవించును; గాని, ఎచ్చట రెండుపదార్థములయొక్క సంబంధము లేదో, అచ్చట అన్యథాఖ్యాతి సంభవింపదు; అనిర్వచనీయఖ్యాతియే సంభవించును

ఎట్లు పుష్పసంబంధియైన స్ఫటికమందు పుష్పధర్మమైన రక్తత ప్రతీతమగునో, అట్లు స్వప్నస్థహస్తిపర్వతాదులకును అధిష్ఠానచైతన్యముతో సంబంధమగుటవలన చైతన్యధర్మమైన సత్యతయు హస్త్యాదులందు ప్రతీతమగును; అచ్చట అన్యథాఖ్యాతియే సంభవించినది. అట్లు అధిష్ఠానచైతన్యధర్మమైనకారణత అధిష్ఠానచైతన్యసంబంధియైన దేశకాలములందు ప్రతీతి

ప్రసంగమందును అన్యథాఖ్యాతి యంగీకరించుట యోగ్యముగా నున్నది.

241 240—గతశంకాసమాధానమునకు పరిశేషము జాగ్రత్ప్రపంచము స్వప్నసమానము మిథ్య.

పూర్వము ఆశంక చేయఁబడినది—"అన్యథాఖ్యాతివలన సంబంధిధర్మము అన్యమందు ప్రతీతమగునని చెప్పినయెడ అధిష్ఠానచైతన్యసంబంధము సర్వప్రపంచముతో నుండుటవలన చైతన్యముయొక్క కారణత సర్వప్రపంచమందు ప్రతీతము గావలయును?"

ఆశంక ఘటిల్లదు; ఏలయన—స్వప్నమందు రెండుశరీరములు ప్రతీతము లగుచున్నవి—మొదటిది పితృరూపము, రెండవది పుత్రరూపము; ఈ రెండుశరీరములకును స్వాప్నాధిష్ఠానచైతన్యముతో సంబంధము గలదు; అట్లయిన పితృశరీరమందు అధిష్ఠానచైతన్యముయొక్క కారణత ప్రతీతమగును; పుత్రశరీరమందు కారణతప్రతీతము గాదు; మఱేమనఁగా—పితృజన్యుఁడు పుత్రుఁడని కార్యత ప్రతీత మగును. అట్లు అధిష్ఠానచైతన్యముతో సంబంధము సర్వమునకుఁగలిగినను, దేశకాలములందు చైతన్యధర్మమైనకారణత, మఱియు ఇతరపదార్థములందు కార్యత ప్రతీత మగుచున్నది.

లేక అధిష్ఠానచైతన్యము అసంగము; అది దేనికిని పరమార్థముచే కారణము గాదు; మాయాస్థితాభాసము కారణమైనను ఆ యాభాసస్వరూపము మిథ్య; ఏది తాను మిథ్యయగునో; అది రెండవదానికి కారణము గానేరదు; పరమాత్మ

యందు కారణత అయినయెడల ఆకారణతకు దేశకాలములందు భ్రాంతిబలమువలన ప్రతీతిసంభవమగును; పరమాత్మయందో, కారణత లేదు; పరమాత్మ కారణతాదిధర్మరహితుఁడు, అసంగుఁడు; వానియొక్క కారణత దేశకాలములందు ప్రతీత మగుననిచెప్పుట సంభవింపదు; మఱేమనఁగా—మాయాకృత మైన అనిర్వచనీయ దేశకాలములు అనిర్వచనీయకారణతా వంతములగుచున్నవి; పరమార్థముచేతనో, దేశకాలములు కారణములుగావు.

చూడుము—పుత్రహీనుఁడయినవాఁడు స్వప్నమందు పుత్రపౌత్రులనిద్దఱిని చూచుచున్నాఁడు; అచ్చట పుత్రపౌత్ర శరీరములు అనిర్వచనీయములై, పుత్రశరీరమందు పౌత్రశరీరముయొక్క అనిర్వచనీయకారణత యున్నది. అచ్చట పరమార్థముచేత పుత్రశరీరమునకును, పౌత్రశరీరమునకును పరస్పరకారణకార్యభావము లేదు. అట్లు అనిర్వచనీయకారణమైన దేశకాలములును ప్రతీతము లగుచున్నవి; అచ్చటఁగూడ పరమార్థముచేత దేశకాలములకును, ఆకాశాదిప్రపంచమునకును కారణకార్యభావము లేదు.

ఈరీతిగా దేశకాలసామగ్రిలేక జాగ్రత్ప్రపంచముయొక్క ఉత్పత్తి యగును; కనుక స్వప్నప్రపంచమువలె జాగ్రత్ప్రపంచమును మిథ్యగా నున్నది ఎట్లు స్వప్నమునందలి స్త్రీపుత్రాదులు స్వప్నమందే సుఖదుఃఖములకు హేతువులై యుండఁగా జాగ్రత్తయందు వానియొక్క అభావము గలదో, అట్లే జాగ్రత్పదార్థములయొక్కయు స్వప్నమందు అభావముగలదు; కాఁబట్టి రెండును సమానము లే.

242. ఒకజాగ్రత్తయందలి పదార్థము అన్యజాగ్రత్తయం దుండఁగూడదని శంకయు తత్సమాధానమును.

ఒకానొకఁ డిట్లు చెప్పును—జాగ్రత్తనుండి స్వప్నావస్థ కలిగి, మరల జాగ్రత్తయయినప్పుడు మొదటిజాగ్రత్తయందలి పదార్థము రెండవజాగ్రత్తయందు కనఁబడును; అట్లు ప్రథమ స్వప్నముయొక్క పదార్థము రెండవస్వప్నమందు కనఁబడదు; కనుక స్వప్నపదార్థమునకన్న జాగ్రత్పదార్థము విలక్షణము?

ఈ శంకయు సిద్ధాంతమును దెలియని మూఢదృష్టికి అగుచున్నది; ఆ మూర్ఖులయొక్కదృష్టి ఇట్టిది—"సంసారప్రవాహము అనాది, దానిలో జీవునకు జాగ్రత్స్వప్నసుషుప్తులు గలవు; జాగ్రత్కాలమందు స్వప్నసుషుప్తులు నష్టములగును; స్వప్నకాలమందు జాగ్రత్సుషుప్తులు నష్టములగును; సుషుప్తికాలమందు జాగ్రత్స్వప్నములు నష్టములగును. అయిన స్వప్నసుషుప్తులయినప్పుడు జాగ్రత్కాలముయొక్క స్త్రీపుత్రపశుధనాదులు దూరము గానేరవు. మతేమనఁగా—అక్కడే యుండును; వానిజ్ఞానము మాత్రము దూరమగును; మరల జాగ్రత్తయయినప్పుడు ప్రథమజాగ్రత్తయందు స్థితపదార్థములయొక్క జ్ఞానముదయించెను."

ఇది సిద్ధాంతము—సకలపదార్థములు చైతన్యముయొక్క వివర్తములుగాను, అవిద్యకు పరిణామములుగాను ఉన్నవి. కావున శుక్తిరజతమువలె ఏకాలమందు ఏపదార్థము ప్రతీతమగునో, ఆకాలమందే అధిష్ఠానచైతన్యాశ్రితావిద్యకు ద్విధ పరిణామములు అగును. అవిద్యాసంబంధతమోగుణాంశము

విషయరూపపరిణామము, మఱియు అవిద్యాసంబంధ సత్త్వ గుణాంశము జ్ఞానరూపపరిణామము.

యద్యపి చైతన్యమును జ్ఞానమందురు; అందువలన సత్త్వ గుణముయొక్క పరిణామము జ్ఞానమనుట ఘటిల్లదు; తథాపి సకలవ్యాపకచైతన్యము జ్ఞానముగాదు; మఱేమనఁగా—సాభాస వృత్తియందారూఢచైతన్యమును ఇచ్చట జ్ఞానమందురు. ఎందు కనఁగా చైతన్యమందు జ్ఞానవ్యవహారసంపాదకమగు సాత్త్విక వృత్తి గలదు; ఆవృత్తియందు 'జ్ఞానశబ్దముయొక్క ప్రయోగ మగుచున్నది.

లోకమునం దిట్లు చెప్పుదురు—"ఘటముయొక్క జ్ఞానము ఉత్పన్నమయినది; పటముయొక్క జ్ఞానము నష్టమయినది." అచ్చట వృత్త్యారూఢచైతన్యమునకో, ఉత్పత్తినాశములు సంభవింపదు. వృత్తికి ఉత్పత్తినాశములు సంభవించినవి; ఇట్లుండఁగా వ్యవహారమందు జ్ఞానమునకు ఉత్పత్తినాశములు చెప్పఁబడియె. ఈరీతిగా వృత్తియందు జ్ఞానశబ్దముయొక్క ప్రయోగ మగుచున్నది. ఆవృత్తియందు చైతన్యముయొక్క ఆభాసమగును; ఘటాదివిషయమందుఁ గానేరదు.

విషయము, మఱియు వృత్తి రెండును ఒకే అవిద్యయొక్క పరిణామమైనను, ఘటాదివిషయము తమోగుణపరిణామ మగుటవలన దానియందు ఆభాసము గానేరదు. వృత్తి సత్త్వగుణపరిణామమై, స్వచ్ఛమగుటవలన దానియందు ఆభాస మగును. ఈరీతిగా వృత్తికి చైతన్యముయొక్క ఆభాసగ్రహణ యోగ్యతవలన వృత్త్యవచ్ఛిన్నచైతన్యమును జ్ఞానమందురు మఱియు సాక్షియు నందురు; ఘటాదులకు ఆభాసగ్రహణ

యోగ్యత లేమివలన ఘటావచ్ఛిన్నచైతన్యమును జ్ఞానమనరు; సాక్షీయు ననరు.

ఈప్రకారముగా జాగ్రత్పదార్థము, తద్జ్ఞానము రెండును ఒకేకాలమందు ఉత్పన్నములై, ఒకేకాలమందు నష్టములగుచున్నవి; ఇది వేదముయొక్క గూఢసిద్ధాంతము; కావున ఒకజాగ్రత్పదార్థము రెండవజాగ్రత్తయం దున్నదని చెప్పుట ఘటిల్లదు. [1]

243. జాగ్రత్పదార్థములకు కారణకార్య భానము లేకనుటయందు శంక?

ఒకానొకడిట్లు శంకించును—స్వప్నమునుండి జాగ్రత్తుడైన పురుషునకు ఇట్టి ప్రత్యభిజ్ఞ యగును. "ముందుండినపదార్థమేదిగలదో, అదియే ఈపదార్థము." కనుక జాగ్రత్పదార్థమునకును, తద్జ్ఞానమునకును సమకాలోత్పత్తినాశమనుట ఘటిల్లదు; ఆపదార్థము జ్ఞానమునకు పూర్వమునుండి విద్యమానమైయుండును; మఱియు జ్ఞాననాశకాలానంతరమందును ఉండును?

ఈశంకఘటిల్లదు; ఏలయనఁగా—స్వప్నపదార్థము జ్ఞానకాలముతోడనే ఉత్పన్నమైనను ఇట్టి ప్రతీతి యగుచున్నది—"నాజన్మమునకన్న మునుపు ఈగిరిసముద్రాదులు ఉత్పన్నములై

---

1 జాగ్రత్పదార్థములయొక్క "పూర్వజాగ్రత్తయందు ఏ పదార్థము చూచుచున్నానో, ఆ పదార్థము ఇదిగా నున్నది." అనునీయాకారముగల ప్రత్యభిజ్ఞాజ్ఞానము నిద్రనుంచిలేచినపురుషునకుఁ గలుగును. నదీప్రవాహము, దీపశిఖ, తారామండలము, మఱియు వృక్షఫలము వీనియొక్క ప్రత్యభిజ్ఞవలె ఆ జ్ఞానము భ్రమరూపముగా నున్నది. అందులో ముఖ్యదృష్టాంతము స్వప్నము.

ఉండెను." అచ్చుట తత్కాలోత్పన్న పదార్థములందు బహు కాలస్థిరతాభ్రాంతి ఉత్పన్నమగుచున్నది. అచ్చుట వీయవిద్యా చేత గిరిసముద్రాదికములు ఉత్పన్నములాయెనో, ఆయవిద్యవల ననె బహుకాలస్థిరతయు, స్థిరతా ప్రతీతియు అనిర్వచనీయమై ఉత్పన్నమగును. అట్లు జాగ్రత్పదార్థములందును బహుదినస్థిరత సత్యముగా ఉండుటలేదు; మఱేమనఁగా—అవిద్యాబలమువలన మిథ్యయగు బహుకాలస్థిరతయు పదార్థములతోడనే ఉత్పన్న ములై ప్రతీతమగును.

మఱియు నొకఁడిట్లనును—స్వప్నపదార్థము సాక్షా దవిద్యాపరిణామము; జాగ్రత్పదార్థము సాక్షాదవిద్యాపరిణా మముగాదు; ఘటముయొక్క ఉత్పత్తి కులాలదండచక్రాదులచేత నగును; అట్లు సర్వపదార్థములయొక్క ఉత్పత్తియు తమతమ కారణములచేత నగును; సాక్షాదవిద్యచేతఁ గాదు. సాక్షా దవిద్యాపరిణామమైనట్టియన ఆకాశాదిక్రమముచలన పంచభూ తోత్పత్తియు,పంచీకరణమును, దానివలన బ్రహ్మాండోత్పత్తియు శ్రుతియందు చెప్పఁబడినదిసర్వము అసంగతమగును. స్వప్నపదా ర్థములైననో, సాక్షాదవిద్యాపరిణామమగుటవలనను, ఒకఅవిద్యా మాత్రము దానికి ఉపాదానముగాఁ గలుగుటవలనను ఆ పదార్థ ములకును తద్జ్ఞానమునకును ఒకేకాలమందు ఉత్పత్తినాశ ములు సంభవించును. ఈశ్వరసృష్ట జాగ్రత్పదార్థములు భిన్న భిన్న కారణములవలన ఉత్పన్నమగుటచే కార్యముకన్న మొదలు కారణమగును. కారణమందు కార్యముయొక్క లయ మగును. అందువలన ఘటోత్పత్తికన్న మొదలు మఱియు ఘట నాశానంతరము మృత్పిండము ఉండును. ఈరీతిగా కొన్ని

పదార్థము లల్పకాలస్థాయులు; కొన్ని బహుకాలస్థాయులు, కొన్ని కార్యరూపములు, కొన్ని కారణరూపములుగా నున్నవి. అట్లు స్వప్నపదార్థములు గావు?

244. 243—గతశంకకు సమాధానము—స్వప్నమందును కార్యకారణభావప్రతీతి.

ఆశంక ఘటిల్లదు; ఏలయన—జాగ్రత్పదార్థములయందువలె స్వప్నపదార్థములయందును కారణకార్యభావములు ప్రతీతము లగుచున్నవి. ఎట్లనఁగా ఒకానొకనికి స్వప్నమగును—నాగోవునకు వత్సము జనించెను. లేక నాభార్య పుత్త్రుని గనెను. అచ్చట గోస్త్రీలయందు కారణత, బహుకాలస్థాయిత ప్రతీత మగును; మఱియును వత్సపుత్త్రులయందు కార్యత, అల్పకాలస్థాయిత ప్రతీత మగును; విచారముచే చూచినట్టయిన సకలము ఏకకాలమునందే ఉత్పన్నమగుచున్నది; ఏదియు దేనికిని కారణమును గాదు; ఏదియు దేనికిని కార్యమును గాదు; ఒక అవిద్యోపాదానమునలన ఉత్పత్తిమంతమైన అనేకపదార్థములు అనేకప్రకారములుగా, కారణకార్యరూపములుగా అగపడుచున్నవి. అట్లు జాగ్రత్తయందును కొన్నిపదార్థములు అధికకాలస్థాయులై కారణరూపమువలన, మఱియు కొన్ని పదార్థములు న్యూనకాలస్థాయులై కార్యరూపమువలన స్వప్నతుల్యముగా ప్రతీత మగుచున్నవి; ఏదియు దేనికిని కారణమును గాదు; ఏదియు దేనికిని కార్యమును గాదు; మఱేమనఁగా—సకలపదార్థములు సమకాలోత్పన్నములై, సాహాదవిద్యకు కార్యములుగా నున్నవి.

శ్రుతియందు ఎచ్చట క్రమముగా సృజింపఁబడినట్లు చెప్పఁబడినదో, అచ్చట సృష్టిప్రతిపాదనమందు శ్రుతియొక్క యభిప్రాయము లేదు; మఱేమనఁగా—అద్వైతబోధనమందు ఉన్నది. సకలపదార్థములు పరమాత్మవలన పుట్టినవి; కనుక వాని వివర్తములు; ఏది దేనికి వివర్తమగునో, అది దానియొక్క స్వరూపమే యగును; ఈలాగున నామరూపసహితములగు సకలపదార్థములు బ్రహ్మమునకన్న పృథక్కులు గావు ఈయర్థము బోధించుటకొఱకే సృష్టి చెప్పఁబడినది; వేరేమియు ప్రయోజనము లేదు; అచ్చట క్రమపద్ధతికథనము ఏదిగలదో, అది స్థూలదృష్టిపురుషునకు విపరీతక్రమముగా లయచింతననిమిత్తము; ఇంకను శ్రుతియందు ఎచ్చట కార్యకారణభావము పూర్వోత్తరభావము చెప్పఁబడినదో, అదియును లయచింతననిమిత్తమే; దానికిని అద్వైతబోధమందే ప్రయోజనము గలదు; వేఱొక్క ప్రయోజనము లేదు. నిజముగ సృష్టియందు క్రమము లేదు; జాగ్రత్పదార్థములకు పరస్పరకారణకార్యభావము లేదు; పూర్వోత్తరభావమును లేదు.

245. దృష్టిసృష్టివాదముయొక్క అంగీకారము.

సకలపదార్థములు శుక్తిరజతమువలె, లేక స్వప్నపదార్థములవలె అవిద్యాకార్యములు; అవిద్యోపహిత సాక్షివలన వానియొక్క ప్రకాశమగుచున్నది; కనుక సకలపదార్థములు సాక్షిభాస్యములుగా నున్నవి. మఱియు జ్ఞానాకారమగు, జ్ఞేయాకారమగు అవిద్యాపరిణామమై, సమకాలమందుత్పన్నమయి, సమకాలమందే నష్టమగుచున్నవి.

ఈరీతిగా ఎప్పుడు పదార్థముయొక్క ప్రతీతియగునో, అప్పుడే ఆ ప్రతీతివిషయమైన పదార్థము ఉత్పన్నమగును; పూర్వ

కాలమునుండి ఉండదు. దీనిని [1] దృష్టిసృష్టివాదమందురు. ఈ పక్షమందు పదార్థమునకు అజ్ఞాతసత్త ఉండదు; జ్ఞాతసత్తయే యున్నది; అజాతవాదమందు ఇది సిద్ధాంతపక్షము. ఈపక్షమందు రెండుసత్తలు గలవు; మూఁడు సత్తలు లేవు.

ఈ పక్షమందు అనాత్మపదార్థములన్నియు స్వప్నమువలె ప్రాతిభాసికములు. ప్రతీతికాలముకన్న భిన్నకాలమందు అనాత్మపదార్థములకు సత్తలేదు; కనుక మూఁడవదైన వ్యావహారికసత్త లేదు. ఈపక్షమందు సకలానాత్మపదార్థములు సాక్షిభాస్యములు; ప్రమాత్రప్రమాణవిషయమేదియును లేదు. ఏలయన—అంతఃకరణవిశిష్టమైన ప్రమాత, ఇంద్రియము, అక్షి ఘటాదివిషయము సకలత్రిపుటియు, తద్జ్ఞానమును స్వప్నమువలె ఏకకాలమందే ఉత్పన్నమగుచున్నది; వీనికి పరస్పరవిషయవిషయిభావము ఘటిల్లదు.

ఘటాదివిషయము, నేత్రాదీంద్రియము, అంతఃకరణము ఇవి జ్ఞానముకన్న మొదలు ఉండినపక్షమందు నేత్రాదిద్వారమున ప్రమాణజన్యమైన అంతఃకరణవృత్తిరూపజ్ఞానము అగును; ఆ యంతఃకరణేంద్రియవిషయములు మూఁడును జ్ఞానముకన్న పూర్వకాలమం దుండవు; స్వప్నమువలె జ్ఞానసమకాలమందే సకలత్రిపుటి ఉత్పన్నమగుచున్నది; త్రిపుటీజన్యజ్ఞానము ఏదియు లేదు; అట్లయినను జాగ్రద్జ్ఞానమందు స్వప్నజ్ఞానమునందువలె త్రిపుటీజన్యత ప్రతీత మగుచున్నది. ఈప్రకారముగా జాగ్రత్పదార్థములు స్వప్నపదార్థములవలె మిథ్యగానున్నవి.

---

1 దృష్టియనఁగా అవిద్యావృత్తిరూపజ్ఞానము, దానియొక్క సమసమయమందే సృష్టియనఁగా ప్రపంచోత్పత్తి, దానియొక్కకథనము దృష్టిసృష్టివాదము.

లేక జాగ్రత్తయందు ఎన్ని పదార్థములు మిథ్యారూపము చేత, ఎన్ని సత్యరూపము చేత ఎఱుఁగఁబడినవి. ఎన్ని అనాదిపదార్థము లున్నవి; వీనిలో నేవి నష్టములైనవి; మఱేఁగు వానితో సమానము ఏవి ఉత్పన్నములైనవి; ఇట్టి ఏ ప్రపంచథార గలదో, తదుచ్ఛేదము ఎన్నటికిని గానేరదు. ఎవ్వనికి బ్రహ్మజ్ఞానమగునో, వానికి ప్రపంచము ప్రతీతముకాదు; ఇతరులకు ప్రతీతమగును ఆ జ్ఞానమునకు సాధనము వేదగురువులు; వీని వలన పరమసత్యమైన పరబ్రహ్మాముయొక్క ప్రాప్తియగును. ఇట్టిప్రతీతి జాగ్రత్తయందగును. అచ్చట ఏపదార్థమందు మిథ్యాత్వము, దేనియందు నాశము, దేనియందుత్పత్తి, వేదగురువుల వలన పరమపురుషార్థసిద్ధి, ఇవన్నియు అవిద్యాకృతస్వప్నము వలె మిథ్యగా నున్నవి.

యోగవాసిష్ఠమందు ఇట్టి ఇతిహాసములు అనంతములుగ చెప్పఁబడియున్నవి. క్షణమాత్రస్వప్నమందు బహుకాలప్రతీతి వలె జాగ్రత్తయందు స్థాయిపదార్థములయొక్క బహుకాలభోగ ప్రతితి గలుగుచున్నది; కనుక జాగ్రత్పదార్థములకు స్వప్న పదార్థములకన్న కొంచెమైనమ విలక్షణత లేదు. ఆత్మభిన్నమైన సర్వము [1] మిథ్యగా నున్నది.

---

1 ఇది దృష్టిసృష్టివాదముయొక్క సారముగా నున్నది. ఈపక్షమునకు ప్రతిపాదనము బృహదారణ్యముయొక్క వ్యాఖ్యానమందు భాష్యకారులు మఱియు వార్తికకారులు వ్రాసియున్నారు. అట్లే మాండూక్యభాష్యమందు, మఱియు ఆనందగిరికృతమాండూక్యభాష్యటీకయందు, యోగవాసిష్ఠవేదాంతముక్తావల్యాత్మపురాణాదులందును చేయఁబడియున్నది; వేదాంతదీపికవృత్తి ప్రభాకరమను హిందుస్థానిభాషాగ్రంథములందును దీని ప్రతిపాదనము చేయఁబడియున్నది.

246. ప్రశ్న స్వప్నమువలె స్వల్పకాల
స్థాయిసంసారమనిన
బహు కాలికబంధము గాఁగూడదు?

ఓభగవంతుఁడా! ఈశ్వరసృష్టి అనంతకల్పములనుండి అనాదిగా నున్నది; దానిలో జ్ఞాని ముక్తుఁడగును; అజ్ఞానికి బంధమున్నది; సృష్టి స్వప్నసమాన మయినపుడు ఎట్లు స్వప్నము ఒకక్షణము, లేక గడియ, లేక యామము ఉండునో, అట్లు సంసారమును ఒకక్షణము, గడియ, లేక యామము, లేక కించిదధిక కాలముగా నుండవలయును? మఱియు స్వప్నమువలె స్వల్పకాలికసంసార మయినట్టియిన అనాదికాలము [1] యొక్క బంధము గాఁగూడఁదు? మఱియు అట్లయినప్పుడు బంధనివృత్తి మోక్ష

---

1 కాలనిర్ణయము—

(1) తొప్పాట్లు పంచదశ—కాష్ఠ 1

(2) కాష్ఠలు ముప్పది—కల 1

(3) కలలు ముప్పది—ముహూర్తము 1

(4) ముహూర్తములు ముప్పది—అహోరాత్ర దినము 1

(5) దినములు పంచదశ—పక్షము 1

(6) పక్షములు రెండు—మాసము 1

(7) మాసములు రెండు—ఋతువు 1

(8) ఋతువులు మూఁడు—అయనము 1

(9) అయనములు రెండు—సంవత్సరము 1

(10) సంవత్సరములు పదివేలులక్షలు ఇరువై యెనిమిదివేలు—కృతయుగము 1

(11) సం...పదిరెండులక్షలు తొంభై ఆఱువేలు—త్రేతాయుగము 1

ప్రాప్తినిమిత్తము వేదమందు శ్రవణాదిసాధనములు చెప్పఁబడి నవి నిష్ఫలమగును?

యద్యపి పూర్వోక్తసిద్ధాంతమందు బంధమోక్ష [1] వేద

(12) సం...ఎనిమిదిలక్షలు ఆఱువై నాలుగువేలు—ద్వాపరయుగము1

(13) సం...నాలుగులక్షలు ముప్పదిరెండువేలు—కలియుగము 1

(14) సం...నలఁభదిమూఁడులక్షలు ఇరువై వేలు లేక నాలుగుయుగములు—మహాయుగము 1

(15) సం...ముప్పదికోట్లు ఆఱువైయేడులక్షలు ఇరువై వేలు లేక ఇరువైయొకటి మహాయుగములు—మన్వంతరము 1

(16) సం...నాలుగుఆబ్జములు ఇరువైతొమ్మిదికోట్లు నలుభైలక్షలు ఎనభై వేలు లేక తొమ్మన్నూటతొంభైనాలుగు మహాయుగములు చేరి—మన్వంతరములు 14

(17) సం...రెండుకోట్లు యాభైతొమ్మిదిలక్షలు ఇరువై వేలు లేక ఆఱుమహాయుగములు చేరి—సంధులు 2

(18) సం...నాలుగుఆబ్జములు ముప్పదిరెండుకోట్లు లేక వేయి మహాయుగములుచేరి కల్పము అథవా బ్రహ్మయొక్కపగలు 1

(19) సం...ఎనిమిదిఅబ్జములు ఆఱువై నాలుగుకోట్లు—బ్రహ్మదినము1 [అహోరాత్రము]

(20) సం...మూఁడుమహాపద్మములు పదకొండుఖర్వములు నలుభైకోట్లు లేక బ్రహ్మదేవుని మున్నూటఆఱువై దినములు—బ్రహ్మసంవత్సరము 1

(21) సం...మూఁడుజలధులు ఒకశంకు ఒకమహాపద్మము నాలుగుఖర్వములు—బ్రహ్మదేవుని ఆయుష్యము అథవా మహాకల్పము.

1 ఇచ్చట ఈయభిప్రాయము గలదు—ఈదృష్టిసృష్టవాదమందు ఒక జీవుని అంగీకారమగుటవలన అన్యజీవరూపగురువుయొక్క, శిష్యునియొక్క—

గురువుల యంగీకారము లేదు; చైతన్యము నిత్యముక్తము; అవిద్యయొక్క పరిణామమై చైతన్యమందు నానావివర్తములగు చున్నవి; వానివలన ఆత్మగూపమునకు కించిన్మాత్రమును హాని లేదు; ఆత్మ సదా అసంగుఁడు; ఏకరసుఁడు; నేటివరకు ఎవ్వఁడు ముక్తుఁడుగా లేఁడు ముందెవఁడును గాఁడు; మఱేమనఁగా—చైతన్యము నిత్యముక్తము; చైతన్యముతోడ ఏకాలమందును అవిద్యయొక్కగాని, తత్పరిణామములయొక్కగాని సంబంధము లేదు; కావున బంధమోక్షములు, వేదగురువులు, శ్రవణాది సాధనములు, సమాధి వీనియొక్క ప్రతీతియు స్వప్నమువలె అవిద్యాజన్యమగుటవలన మిథ్య; వీనియందు బహుకాలస్థాయితయును అవిద్యాజన్యముగా నున్నది; తథాపి ఈసిద్ధాంతము

యంగీకారము లేదు; స్వప్నగతమయిన ఒకముఖ్యజీవునితో అభిన్నమైన అన్యజీవాభాసమువలె జాగ్రత్తయందును అన్యజీవాభాసము ప్రతీతమగును. ఆట్లే ఆభాసరూపగురువునందు ఆభాసరూపశిష్యుఁడు ఈశ్వరభావపూర్వకముగా భక్తి చేయుచున్నాఁడు; ఆదియును స్వప్నస్థగురుభక్తివలె మిథ్యగా నున్నది.

ఈపక్షమందు జీవేశ్వరాదులగు షట్పదార్థములు స్వరూపముచే అనాదులుగా అంగీకరింపవలయును. వీనిలో ఒక బ్రహ్మమునకు పరమార్థసత్త, మఱియు బ్రహ్మముకన్నభిన్నమయిన ఈశ్వర జీవావిద్యాభేదసంబంధరూపమైన కారణప్రపంచమునకు వ్యవహారికసత్త గలదు. మఱియు ప్రవాహరూపముచే అనాదియైనసకలకార్యప్రపంచమునకు ప్రాతిభాసికసత్త గలదు. కనుక ఉత్తరోత్తరాధ్యాసమునకు కారణము పూర్వపూర్వాధ్యాసజ్ఞానజన్యసంస్కారమునొక్క ఆశ్రయభూతమైన అవిద్య, మఱియు ఈశ్వరుఁడు విద్యమానములగుటవలన శ్రుతికవిజ్ఞానమతముయొక్క లేక అనీశ్వరమతముయొక్క అంగీకారము మొదలగు దోషములును లేవు. ఈయర్థము అద్వైతసిద్ధియందు మధుసూదనస్వాములవారిచే వ్రాయఁబడినది.

నెఱుఁగక పైనవ్రాసిన ప్రశ్నము శిష్యుఁడు స్థూలదృష్టిచే చేసినాఁడు.

247. 246—గత ప్రశ్నకు ఉత్తరము అగృధదేవుని స్వప్న ప్రతీతి.

ఓశిష్యుఁడా! నిద్రాదోషముచలన స్వప్నమందు అథ్యాపనాధ్యయనవేదశాస్త్రపురాణములు, అధ్యయనకర్త, కర్మము, మఱియు వీనిఫలప్రతీతి, అట్లె ఈ సర్వపదార్థములందు సత్యతాభ్రాంతి అయినను, అవి సకలపదార్థములును ఎట్లు మిథ్యయో, అట్లు జాగ్రత్తయొక్క సకలపదార్థములును మిథ్యగా నున్నవి; వీనిలో సత్యతాప్రతీతి భ్రమమాత్రముగానున్నది. నేనుగురువు ప్రతీతుఁ డగుచున్నాను; మఱియు వేదార్థముయొక్క బంధవిమోచకార్థము నుపదేశించుచున్నాను; ఇట్టి నీకు ప్రతీతి వీడి గలదో, అది మిథ్యగా నున్నది ఎట్లు అగృధదేవునకు స్వప్నమందు మిథ్యాప్రతీతివిషయమైన గురువేదాదికములు అనిర్వచనీయముగ పుట్టినవో, అట్లు నీప్రతీతివిషయము నేను మొదలుగొని సకలము అనిర్వచనీయముగా నున్నది. ఆయగృధదేవుని 15 స్వప్నము చెప్పుచున్నాను—

---

15 గృధయనఁగా ఇచ్ఛ, తద్రహితుఁడైన దేవుఁడనఁగా స్వప్రకాశుఁడు; అట్టి ఏశుద్ధచైతన్యమో, అది ఇచ్ఛట అగృధదేవుఁడను పదమునకు గూఢార్థము; వానికి అవిద్యారూపమగు అనాదినిద్రచే కల్పితమైన ఈప్రతీయమానప్రపంచరూపమగు స్వప్నమాయెను. ఆస్వప్నప్రపంచమందు విలక్షణతాభావమువలన జాగ్రదాద్యవస్థాభేదముయొక్క అభావముగలదు; కనుక ఆయొకటేస్వప్నప్రపంచమునకు యద్యపి దృష్టాంతరూపత మఱియుం దార్ష్టాంతికరూపత చెప్పుట ఘటిల్లదు; తథాపి ఆయర్థమును గోప్యముగానుంచి, ఒకటే చైతన్యమందు దృష్టాంతదార్ష్టాంతికభావారోపము చేయఁబడినది.

ఒకడు అగృధదేవుఁడనువాఁడుండెను; అతఁడు అనాది కాలమునుండి నిద్రించుచుండెను; నిద్రలో స్వప్నము గనెను; ఆస్వప్నమందు ఇట్టి ప్రతీతి ఆయెను—నేను చండాలుఁడను, [1] మహాదుఃఖిని, అస్థిమజ్జారుధిరమాంసమేదోవీర్యత్వచారూపములయిన సప్తధాతువులచే నాముఖము నిండియున్నది; మఱియు ఘోరసర్పవ్యాఘ్రద్యుక్తవనమునందు [2] నేను తిరుగుచున్నాను; ఈప్రకారముగా భ్రమించుచు భ్రమించుచు ఆవనమునందు అనంతస్థానములు చూచుచుండెను.

ఎచ్చటనో, [3] నానాప్రకారములైన భయంకరప్రాణులు సమ్ముఖముగా భక్షించుటకు పరుగెత్తివచ్చుచున్నవి; ఎచ్చటనో, చీముర క్తములచే నిండినగుంటలు గలవు; వీనిలోఁబడినప్రాణులు హాహాకారము చేయుచున్నవి; ఎచ్చటనో, లోహమయతప్తస్తంభము లున్నవి; వీనికి కట్టినపురుషులు ఏడ్చుచున్నారు; ఎచ్చటనో, తప్తవాలుకాయుక్తమార్గములయందు నగ్నపాదపురుషులు నడచుచున్నారు; ఈ పురుషులను రాజభటులు లోహదండములచేఁ గొట్టుచున్నారు; ఈరీతిగా నానాప్రకారములైన భయంకరవనములను ఆయగృధదేవుఁడు చూచుచుండెను; ఒకానొకప్పుడు తానును అపరాధముచేసి, ఈదుఃఖములు అనుభవించెను.

కొన్నిచోట్ల [4] దివ్యస్థానములు చూచెను; ఆస్థానము

1 దేహాద్వయమునకు అభిమానియైన జీవుఁడుగా నున్నాను.

2 సంసారమునందు.

3 ఇచ్చటనుంచి నరకమయొక్క వర్ణనము.

4 ఇచ్చటనుంచి స్వర్గలోకమయొక్క వర్ణనము.

లందు ఉత్తమదేవతలు దివ్యభోగము లుపభోగించుచుండిరి; అమృతదర్శనమాత్రముచేతనే వారికి తృప్తిగలిగెను, ఈ తృషాదులు గలుగలేదు; వారిశరీరములు మలమూత్రరహిత ప్రకాశమానములై యుండెను; ఆ దేవతలు ఉత్తమవిమానము లందు సంచరించుచుండిరి; ఆ విమానములు వారి యిచ్ఛాను సారముగ నడుచుచుండెను.

కొన్నిచోట్ల ఊర్వశిమొదలైన అప్సరసలు నృత్యము చేయుచుండిరి; వీరి సంపూర్ణాంగములు దోషరహితములు; సంపూర్ణ స్త్రీగుణ [1] యుక్తములు; కామోత్తేజకసుగంధము వీరి దేహాములనుండి ప్రసరించుచుండెను. కొన్నిచోట్ల వారితో దేవతలు రమించుచుండిరి; ఒకసమయమునందు తానును దేవ భావమును పొంది, వారితో బహుకాలమువరకు రమించు చుండెను; ఒకప్పుడు అప్సరసలతో రమించి రమించి, ఆకస్మిక ముగా [2] రుధిరమలపూరితమైన గోతియందు దిగబడెను.

ఒకచోట ఈసర్వమునకు అధిపతియైన [3] పురుషుఁ డుం డెను; వానియనుచరులు [4] వానియెదుట నిలిచియుండిరి; కొందఱిపురుషులకు [5] ఆయధిపతియు, అనుచరులును సౌమ్య రూపులుగా ప్రతీతులయిరి; కొందఱికి [6] భయంకరరూపులుగా

---

1 కావ్యాలంకారాదిసాహిత్యగ్రంథములందు చెప్పఁబడిన సౌందర్యము మొదలైన ముప్పదిరెండు గుణములచే యుక్తమైనట్టి.

2 పుణ్యాస్తమాయెను; పాపోదయమాయెను.

3 యమధర్మరాజు. 4 యమదూతలు.

5 పుణ్యవంతులకు. 6 పాపిష్ఠజనులకు.

ప్రతీతులయిరి; ఆపురుషుఁడు ఆవనస్థితపురుషులకు కర్మానుసార ఫలము నిచ్చుచున్నాఁడు.

కొన్ని చోటుల [1] బ్రాహ్మణులు వేదధ్వని చేయుచుండిరి. కొన్ని చోట్ల యజ్ఞశాలయందు యజ్ఞకర్మములు చేయుచుండిరి; ఉత్తమోత్తమపవిత్రమైన నదులందు జనులు స్నానము చేయుచుండిరి; కొన్ని చోట్ల జ్ఞానవంతులగు ఆచార్యులు శిష్యులకు బ్రహ్మవిద్యోపదేశము చేయుచుండిరి; శిష్యులు బ్రహ్మవిద్యను పొంది, ఆవనమునుండి బయలువెడలిరి.

ఈరీతిగా స్వప్నమందు అగ్నిధదేవుఁడు క్షణమాత్ర మందు ఆశ్చర్యములగు నానాపదార్థములను ఆవనమున చూచెను; వానికి స్వప్నమం దీప్రతీతి యయినది—నేను అనంత కాలమునుండి ఈవనమునందే యున్నాను; ఈవనమయొక్క ఉచ్ఛేదము ఎన్నఁడునుగాదు;

ఈవనపాలకుఁడు [2] ఒకప్పుడు నాలుగునుఖములతో నానావిధ [3] ములైన బీజములువెడలించి, వనోత్పత్తిచేయును; మఱియొకప్పుడు జలసేచనమువలన [4] పాలనము చేయును; ఇంకొకప్పుడు ఘోరహాసము [5] చేయుచు నోటినుండి నిప్పులు గ్రక్కి, వనదాహము చేయును; వనోత్పత్తితోడనే నాయుత్పత్తి

---

1 ఇచ్చటనుండి మృత్యులోకగతభరతఖండవర్ణనము.

2 బ్రహ్మవిష్ణుశివరూపముల చేత జగదుత్పత్తిస్థితిసంహారములను చేయు ఈశ్వరుఁడు.

3 జీవునియొక్క పరిపక్వాదృష్టరూపమగు బీజము.

4 కర్మానుసారము సుఖదుఃఖానుభవరూపమగు భోగమిచ్చుట.

5 ప్రలయము.

గలుగును; దహనముతోడనే నాదహనమగును; ఈవిధముగా సకలవనము దహించి, ఆవనపాలకుఁ డొక్కఁడే యుండును; వానిశరీరమందు వనబీజము లున్నవి; ఈప్రతీతి స్వప్న వేదము యొక్క శ్రవణమువలన ఆయగృధదేవునకు స్వప్న మందేగలిగెను.

248. అగృధదేవుఁడు స్వప్నమందు గురువును సంధించుట.

అపుడు పలుమాఱు జననమరణములు విని, ఆ యగృధ దేవుఁడు విచారము చేసెను—నేను ఏప్రకారముగా ఈవనము నుండి బయలువెడలిపోదును; లేక వనమువెడలిపోకపోయినను, నాచండాలభావము [1] దూరమై, దేవభావము [2] పొందుదును; ఇందుకొఱకు వేఱ్ఱొమి ఉపాయము దోఁపకున్నది; ఒక బ్రహ్మ విద్యోపదేశాచార్యుఁడు తనశిష్యులను వనమునుండి వెలుపలికి పోఁజేయును; ఈ విచారముచేసి, స్వప్న కాలమందే అగృధ దేవుఁడు ఆ యాచార్యునకు సమిత్పాణియై, విధిపూర్వకముగా శరణుపొందెను; విధిపూర్వక ప్రాప్తుడైన శిష్యుఁడగు అగృధ దేవునకు ఆ మిథ్యాచార్యుఁడు దేవవాణీరూపమగు మిథ్యా గ్రంథోపదేశము చేయనారంభించెను—

249. మిథ్యాచార్యుని మిథ్యాశిష్యునకు మిథ్యా గ్రంథోపదేశమునకు మంగళాచరణము.

ఆ మిథ్యాచార్యుఁడు మిథ్యాశిష్యునకు ఉపదేశము చేయుటకు సంస్కృతగ్రంథముయొక్క [3] మంగళాచరణము

---

1 జీవభావము. 2 బ్రహ్మభావము.

3 ఇచ్చట ఆనేకసంస్కృతగ్రంథములయొక్క గ్రహణము.

చేయనారంభించెను; వీలయన—మంగళము చేయుటవలన గ్రంథ సంపూర్ణతకు ప్రతిబంధకములయిన విఘ్నములు నాశమగును. విఘ్నమనఁగా పాపము, పాపముచేత శుభకార్యముయొక్క సంపూర్ణత గానేరదు. ఆ పాపముయొక్క నాశము మంగళాచరణముచేత అగును. పాపరహితపురుషుఁడును గ్రంథారంభమందు మంగళాచరణము అవశ్యముగా చేయవలయును. మంగళాచరణము చేయఁడేని, గ్రంథకర్తయందు అన్యపురుషునకు నాస్తికభ్రాంతియై, తద్రచితగ్రంథమందు ప్రవృత్తి గలుగదు.

ఆమంగళము త్రివిధము—మొదటిది వస్తునిర్దేశరూపము, రెండవది నమస్కారరూపము, మూఁడవది ఆశీర్వాదరూపము—

(1) సగుణుఁడయిన, లేక నిర్గుణుఁడయిన పరమాత్మ, వస్తువని చెప్పఁబడినది; తత్కీర్తనము వస్తునిర్దేశమనఁబడును.

(2) తననికృష్టతను, గురుదేవాది పూజ్యపదార్థముల యుత్కృష్టతను తెలుపునట్టి మనోవాక్కాయక్రియ నమస్కార మనఁబడును. [1]

---

1 ఉత్తమమధ్యమకనిష్ఠభేదముచే నమస్కారము త్రివిధము; వానిలో మనోనమస్కారము ఉత్తమము, ఆదేబీజము; వాక్కులనమస్కారము మధ్యమము, అదేయంకురము; శారీరనమస్కారము కనిష్ఠము, అదేపృక్షము. నమస్కారముచే దేవగుర్వాదీష్టపదార్థముయొక్క ప్రసన్నతారూపఫలము ప్రాప్తమగును.

తననికృష్టతను, పూజ్యుఁడగువానియుత్కృష్టతను చూపుట నమస్కారమందు రహస్యము గలదు. నమస్కారమువంటి తారకమంత్రము ఇంకొక్కటియులేదు; నమస్కారము సాక్షాచ్ఛత్రువుయొక్క శత్రుభావమును పోగొట్టుచున్నది. నమస్కారముచే సకలార్థసిద్ధియగుచున్నది.

(3) తనయొక్క, లేక శిష్యునియొక్క వాంఛితార్థమును ప్రార్థించుట ఆశీర్వాద మనఁబడును.

గణేశునకును, సరస్వతికిని పురాణమునందు ఈశ్వరత ప్రసిద్ధము; కనుక తచ్చింతనము ఈశ్వరచింతనముగా నున్నది. పురాణమందు విష్ణ్వీశ్వరాదుల జన్మమున్నదేయనిన, ఆ జన్మము జీవునివలె కర్మఫలముగాదు; రామకృష్ణాదులవలె భక్త జనానుగ్రహముకొఱకును, దుష్టజననికృంతనముకొఱకును పరమాత్మయొక్క ఆవిర్భావముగ నున్నది; ఇది వ్యాసభగవానుని పరమాభిప్రాయము.

ఈస్థానమం దీరహస్యముగలదు—పరమార్థదృష్టిచే జీవుఁడును పరమాత్మకన్న భిన్నుఁడుగాఁడు; అయిన ఆత్మయందు జననమరణాదిబంధముయొక్క యథార్థ్యమేది గలదో, అది జీవునియొక్క జీవత్వముగా నున్నది; ఆ జన్మాదిబంధము గణేశాదులకు ఆత్మయందు ప్రతీతము గానేరదు; గనుక గణేశాదులు జీవులుగారు. ఈరీతిగా గణేశాదులకు ఈశ్వరత గలుగుటవలన గ్రంథారంభమందు వారిచింతనము చేయుట యోగ్యము.

నానారూపములవలన ఈశ్వరునియొక్క కథన మేది గలదో, అది సర్వులకు సర్వేశ్వరభావమును ద్యోతనము చేయుటకొఱకై యున్నది; అట్లు ఈశ్వరభక్తి, గురుభక్తి విద్యాప్రాప్తికి ముఖ్యసాధనముగా నున్నవనునర్థమును ద్యోతనము చేయుటకొఱకై యున్నది.

250. వస్తునిర్దేశాదిమంగళప్రకారము.

నిర్గుణవస్తునిర్దేశరూపమంగళము—ఏవిభు ప్రకాశరూపుఁడయిన పరమాత్మ, తనప్రకాశముచే రవిచంద్రాగ్న్యాదులను

ప్రకాశింపఁజేయుచున్నాఁడో, ఆ శుద్ధుఁడయి, ఆనందరూపుఁడయిన సాక్షి, నాబుద్ధియొక్క ప్రకాశకుఁడుగా నున్నాఁడు.

సగుణవస్తునిర్దేశరూపమంగళము—ఎవని నామసంకీర్తనముచే సమూలవిఘ్ననాశమగునో, ఎవ్వనిచింతనము లేక దేవతల ఏకార్యము సిద్ధింపదో, గణపతి అట్టివాఁడుగా నున్నాఁడు.

నమస్కారరూప మంగళము—ఏ పరమాత్మ, నానావతారములను ధరించి, భక్తజనులరక్షణము, అసురజనులనాశనము చేయుచున్నాఁడో, వానిచరణారవిందముకొఱకు నమస్కారము.

ప్రార్థనారూపమంగళము— భవబంధమునకు నాశకుఁడయి, పరమసుఖమునకు దాయకుఁడైన ఏ గురుస్వామి గలఁడో, వాఁడు, ఈగ్రంథముయొక్క శ్రవణపఠనము చేయువానియొక్క సకలసంతాపమును దూరముచేయుఁగాక.

251. వేదాంతశాస్త్రకారుఁడయిన ఆచార్యునకు [1] నమస్కారము.

[హిందుస్థానికవిత.]

వేదవాదవృక్షబన భేదవాదివాయుఆయ,
పకరహాలాయక్రియ కంటకపసారికే. 1

---

1 "ఆచినోతి చ శాస్త్రార్థమ్ ఆచారే స్థాపయత్యపి,
స్వయమాచరతే యస్తాదాచార్యస్తేన కథ్యతే." 1

ఎవఁడు శాస్త్రార్థవిచారము చేయుఁనో, మఱియు లోకులను శాస్త్రోక్తాచారమందు స్థాపించునో, మఱియు తానును శాస్త్రోక్తాచారమందు వర్తించునో, వాఁడు ఆచార్యుఁడనఁబడును. ఈశాస్త్రోక్తలక్షణముచే సంపన్నుఁడు శ్రీవేదవ్యాసుఁడు; కనుక అతఁడు సకలాస్తికజనులకు ఆచార్యుఁడు; తన్మమ

సరలసుబుద్ధిశిష్య కంజపునితోరిగేరి,
సూలనమెఫెరత ఫిరతఫేరిఫారికే. 2
వేఖసుపథికభగవానజాని ఆసుచిత,
అంకమేబతాయథ్యాయ వ్యాసరూపథారికే. 3
సూత్రకో బనాఖిజాల బనకోవిభాకకిహ్న,
కరతప్రనామతాహి నిశ్చలపుకారికే. 4

వాయువు, వనమునందు వ్యాపించి, వృక్షమూలము నాడించి, వానికంటకములను ప్రసరింపఁజేసి, సుందరపుష్పములను తనస్థలములనుండిపెల్లగించి, కంటకములందు భ్రమణము చేయించుచుండఁగా ఆ భ్రమించుపుష్పములను జూచి, సుజ్ఞుఁడైన పథికునిచిత్తమందు విచారము గలుగును—ఈసుందరపుష్పములు ఈస్థానమునకు యోగ్యములుగావు; మఱేమనఁగా—ఉత్తమస్థానమునకు యోగ్యములు; ఈవిచారముచేసి, ఆ పుష్పములను తీసుకొని, మరల విచారముచేసెను; ఏమనఁగా—పవనము ముందును పుష్పములను పెల్లగించి, కంటకములందు భ్రమణము చేయింపఁగూడదు; ఈవిచారముచేసి, సూత్రజాలముచేత కంటకవృక్షములను విభజించి, ఆ జాలముచేత పుష్పములకు కంటకములందు ప్రవేశము గాఁజాలనట్టి పీర్వాటును చేయుచున్నాఁడు.

అట్లు భేదవాదాచార్యుఁడైన వాయువు వేదరూపవనమునందు వాదరూపమైన [అర్థవాదరూపములగు] సకంటకవృక్ష

స్కారరూపమంగళము గ్రంథకారుఁడు చేసియున్నాఁడు. ఇచ్చట గురుశిష్యసంవాదనిమిత్తమున గ్రంథకర్త ఏ మంగళము చేసియున్నాఁడో, ఆది "శాస్త్రమధ్యమందును మంగళము చేయవలయును" ఈవిధ్యనుసారముగ నున్నది. [గ్రంథములయొక్క ఆద్యంతమధ్యములందు మంగళము శిష్టసంప్రదాయము.]

ములయొక్క సకామకర్మరూపకంటకములను ప్రసరింపఁజేసి, సరళుఁడైన [కపటరహితుఁడైన] శుద్ధుఁడైన [రాగాదిదోషరహితుఁడైన] శిష్యరూపపుష్పమును శమాదిరూపమైన స్వస్థానమునుండి పెల్లగించి, సకామకర్మరూపకంటకములందు భ్రమింపఁజేయుటను జూచి, పథికసమానుఁడైన వ్యాపకవిష్ణువు విచారముచేయును— ఈశుద్ధపురుషుఁడు ఈస్థానమునకు యోగ్యుఁడుగాఁడు; నాస్వరూపప్రాప్తికే పాత్రుఁడు; ఈవిచారముచేసి, వ్యాసరూపము ధరించి, ఆ శిష్యుని ఉపదేశరూపమైన తనఅంకమునందు స్థాపించెను. ఎట్లు పురుషుని అంకమందుండు పుష్పములను వాయువు ఎగరించుటకు సమర్థముగాదో, అట్లు బ్రహ్మనిష్ఠాచార్యోపదేశమందుండు పురుషుని భేదవాది చలింపచేయుటకు సమర్థుఁడుగాఁడు.

మఱియును వ్యాసభగవానుఁడు విచారము చేసెను— ముందును భేదవాదిరూపమయిన ఝంఝావాతము ఇతరపురుషరూపపుష్పములను కంటకములందు భ్రమింపఁజేయును; కాఁబట్టి ముందును శిష్యుఁడెవ్వఁడును భ్రమింపనట్టి యుపాయము చేయవలెను; తరువాత వ్యాసభగవానులచేత బ్రహ్మసూత్రరూప జాలముచే వేదవాక్యరూపవృక్షములు విభాగింపఁబడినవి.

సకంటక నిష్కంటకభేదముచే వనమునందు ద్వివిధవృక్షములుగలవు; జాలమువలన పుష్పములకు సకంటకవృక్షములందు ప్రవేశముగాదు, అట్లు వేదమునందు ద్వివిధవాక్యములుగలవు—ఒకటి కర్మమును స్తుతించి, బహిర్ముఖపురుషుని కర్మమందు ప్రవర్తింపఁజేయుచున్నది; ఇంకొక్కటి కర్మఫలమును అనిత్యమని బోధించి, పురుషుని నివర్తిల్లఁజేయుచున్నది.

వేదవ్యాసుఁడు పైఁజెప్పినరీతిగా విభాగముచేసి, సూత్ర ములచే ఈయర్థమును బోధించెను— సర్వవేదవాక్యముల యొక్క తాత్పర్యము నివృత్తియందుఁ గలదు; ప్రవృత్తియందు ఏవాక్యముయొక్కయు తాత్పర్యము లేదు; ప్రవృత్తిబోధక వాక్యముల అభిప్రాయమిది—పురుషుఁడు తనయందు స్వాభావికమగు నిషిద్ధకర్మప్రవృత్తి వీది గలదో, దానినుండి నివృత్తుఁడై, విహితకర్మప్రవృత్తికలిగి, అంతఃకరణశుద్ధియైన తరువాత విహిత కర్మప్రవృత్తినుండియు నివృత్తుఁడై, జ్ఞాననిష్ఠుఁడు గావలయును.

అర్థవాదవాక్యములచేత ఏకర్మఫలబోధనము చేయఁ బడెనో, అదియును గుడజిహ్వాన్యాయమున [1] చేయఁబడినది; వానికిని ఫలమునందు తాత్పర్యము లేదు; ఈయర్థము శ్రీవ్యాస భగవానులచే బ్రహ్మసూత్రద్వారమున ప్రతిపాదింపఁబడి యున్నది. ఎట్లు తంతుజాలము పుష్పములను కంటకములనుండి నిరోధము చేయునో, అట్లు వ్యాసభగవానుల సూత్రములు పురుషులను సకామకర్మమునుండి నిరోధము చేయుచున్నవి.

---

1 బాలకునకు తల్లి జిహ్వామీఁద గుడాంగుళి రాచి, చేదుమందులో మధురరసబుద్ధిని పుట్టించి, చేదుఔషధమును త్రాగించును; దానినిశాస్త్రమందు గుడజిహ్వాన్యాయమందురు. దానివలె శ్రుతిరూపమాత, పామరజీవరూపుఁడగు తనబాలకునకు కర్మఫలస్తుతియుక్తవచనరూపమైన అర్థవాదవాక్యరూపగుడాంగుళిరాచి, కర్మముయొక్క స్వర్గాదికప్రాప్తిరూపమగు ఫలబోధనముచేసి, కర్మమందు ప్రవృత్తిచేయించును. అయిన తల్లికి ఎట్లు బాలకుని రోగనివృత్తియందు తాత్పర్యముగలదో, గుడరుచియందు లేదో, అట్లు శ్రుతిరూపమాతకు పాప నివృత్తిద్వారమున చిత్తశుద్ధియందు తాత్పర్యము గలదు; గాని స్వర్గాదిఫలమందులేదు.

252. అగృధదేవుని ప్రశ్న — నేనెవ్వఁడను? సంసారమునకు కర్త ఎవ్వఁడు? ముక్తికి హేతువు జ్ఞానమా? కర్మమా? ఉపాసనయా? లేక రెండా? లేక మూఁడా?

ఓభగవంతుఁడా! నే నెవ్వఁడను? దేహస్వరూపుఁడనా? దేహముకన్న భిన్నుఁడనా? నేను మనుష్యుఁడను, మఱియు నాశరీరము ఈరెండును నాకు ప్రతీత మగును; దానిచే నాకు సంశయము గలదు; దేహముకన్న భిన్నుఁడనిన, నేను కర్త, భోక్తనా? లేక అకర్త, అభోక్తనా? మీరు అకర్తయనిన, నేను సకలశరీరములందు ఒక్కఁడనా? అనేకుఁడనా? ఇది ప్రథమ ప్రశ్న కభిప్రాయము.

ఈసంసృతియొక్క కర్త ఎవ్వఁడు? దానికిదియభిప్రాయము- ఈసంసారమునకు కర్త ఎవ్వఁడైనఁ గలఁడా? లేక తానుగానైనదా? కర్త గలఁడనిన, జీవుఁడు కర్తనా? లేక ఈశ్వరుఁడు కర్తనా? ఈశ్వరుఁడనిన, ఆయీశ్వరుఁడు ఏకదేశస్థితుఁడా? వ్యాపకుఁడా? వ్యాపకుఁడనిన, వ్యాపకాకాశముకన్న జీవుఁడు భిన్నుఁడైనట్లు ఆ ఈశ్వరునికన్న జీవుఁడు భిన్నుఁడా? అభిన్నుఁడా? ఇది ద్వితీయప్రశ్న కభిప్రాయము

ముక్తికి హేతువు జ్ఞానమా? కర్మమా? ఉపాసనయా? లేక ఈమూఁడా? లేక రెండా? రెండనిన, అవి జ్ఞానకర్మములా? జ్ఞానోపాసనలా? లేక కర్మోపాసనలా? ఇది తృతీయ ప్రశ్న కభిప్రాయము.

253. 252—గత ప్రథమ ప్రశ్నకు త్తరము—ఆత్మ సంఘాతమునకు సాక్షి.

స్వప్నస్థగురువు "నేనెవ్వఁడను" అను ప్రశ్నకు త్తరము చెప్పనారంభించెను—ఓయగృహా! నీవు సచ్చిదానందస్వరూపుఁడవు. ఇట్లు చెప్పుటవలన దేహముకన్న భిన్నుఁడని తెలుపఁబడినది; ఏలయన—దేహము అసద్రూపము, జడరూపము మఱియు దుఃఖరూపము; నీవు కర్తభోక్తగావు; ఏలయిన—ఎవ్వనియందు దుఃఖముగలదో; సుఖాభావము గలదో, వాఁడు దుఃఖనివృత్తి కొఱకును, సుఖప్రాప్తికొఱకును క్రియ చేయును; వానినే కర్త యందురు; నీవు ఆనందస్వరూపుఁడవు; నీయందు దుఃఖమును లేదు; సుఖాభావమును లేదు; కనుక దుఃఖనివృత్తికొఱకును, సుఖప్రాప్తికొఱకును నీవు ఏక్రియకును కర్తగావు;ఎవ్వఁడు కర్త యగునో, వాఁడే భోక్తయగును; ఎందువలన నీవు కర్తగావో, అందువలన నీవు భోక్తయునుగావు; పుణ్యపాపజనకమైన కర్మమునకు కర్తయు, సుఖదుఃఖములకు భోక్తయు స్థూలసూక్ష్మ సంఘాతముగా నున్నది; నీవు గావు; నీవు సంఘాతమునకు సాక్షిగా నున్నావు.

254. ఆత్మ సుఖదుఃఖరహితుఁడు ఒక్కఁడు.

ఆత్మ యొక్కఁడు, నానాగాఁడు—ఆత్మ కర్త, భోక్త యనిన, ఒకఁడు సుఖి, ఒకఁడు దుఃఖి ఈభేదమువలన నానాయగును; అకర్త, అభోక్తయని యంగీకరించుటవలన నానాయని సిద్ధింపదు; ఒక్కఁడేయని సిద్ధమగును.

ఏదికర్త, అదిభోక్త; కనుక ఆత్మ కర్తయై యొక్కఁడనిన, ఒకనిసుఖదుఃఖములవలన సర్వులకు సుఖదుఃఖములు సిద్ధమగును;

అకర్తయని యంగీకరించుటవలన భోక్తయేగాఁడు; దానివలన ఒకఁడేయని సిద్ధమగును.

255. సాంఖ్యమతోక్తాత్మమతఖండనము.

సాంఖ్యమతమందు ఆత్మ కర్తభోక్తయని యంగీకరింపక, నానాయనుచున్నారు; అది అత్యంతవిరుద్ధము; ఏలాగుననఁగా ఇది సాంఖ్యసిద్ధాంతము—

సత్త్వరజస్తమోగుణములయొక్క సమానావస్థకు పేరు ప్రధానము; ఆ ప్రధానము ప్రకృతిగాని, వికృతిగాదు; ప్రకృతి యనఁగా ఉపాదానకారణము, వికృతియనఁగా పరిణామ కార్యము; ఆ ప్రధానము మహత్తత్త్వమునకు ఉపాదానకారణ మగుటవలన ప్రకృతి యగును; అనాదియగుటవలన వికృతిగాదు; మహత్తత్త్వము, అహంకారము, పంచతన్మాత్రలు; ఈ యేడు తత్త్వములు ప్రకృతివికృతులు; [ఉత్తరోత్తరముయొక్క ప్రకృతులు, పూర్వపూర్వముయొక్క వికృతులు;] పంచభూతములు, దశేంద్రియములు, మనస్సు ఈపదునాఱు వికృతులుగాని, ప్రకృతులుగావు; పురుషుఁడో, దేనియొక్క ప్రకృతియుగాఁడు, దేనియొక్క వికృతియుగాఁడు; కనుక అసంగుఁడు. ఈరీతిగా సాంఖ్యమతమందు పంచవింశతితత్త్వములు గలవు

సాంఖ్యమతమందు ఈశ్వరుని అంగీకారము [1] లేదు; స్వతంత్రప్రకృతి జగత్తునకు కారణము; పురుషుని భోగమోక్ష

1 నిరీశ్వరసాంఖ్యసేశ్వరసాంఖ్యభేదముచేత సాంఖ్యమతము ద్వివిధము—కర్దమదేవహూతి పుత్రుఁడయిన భగవదవతారమగు కపిలదేవునిచేత సేశ్వరసాంఖ్యమంగీకరింపఁబడినది; ఇంకొక్క కపిలుఁడున్నాఁడు; వానిచేత

మూల నిమిత్తమును ప్రకృతియే ప్రవర్తించుచున్నది; పురుషుఁడు ప్రవర్తింపఁడు; ప్రకృతియొక్క విషయరూపపరిణామమువలన

నిరీశ్వరసాంఖ్య మంగీకరింపఁబడినది; వానిమతమందు ఈశ్వరుని అంగీకారము లేదు; ప్రధానమును జగత్కారణమని అంగీకరించి, ఆ ప్రధానమే పురుషునకు భోగమోక్షములకు హేతువని యంగీకరింపఁబడినది. అది ఘటిల్లదు—

ఏలయన—ప్రళయకాలమందు సత్త్వాదిగుణములయొక్క సామ్యావస్థను [మిలితావస్థను] ప్రధానమని చెప్పినాఁడు. ఆది ఎప్పుడు సృష్టికాలమందు సామ్యావస్థను విడిచెనో, అప్పుడు జగదుత్పత్తి యగును; ఆ ప్రధానము ఎందువలన తాను స్వతఃజడమో, అందువలన స్వతః సామ్యావస్థాత్యాగమందు సమర్థముగాదు; వానిమతమందు చైతన్యరూపపురుషుఁడో, అసంగుఁడగుటవలన వానికి ప్రధానముతో సంబంధము లేదు; చైతన్యసంబంధములేక జడముచేత కార్యోత్పత్తి గానేరదు. కాఁబట్టి జడమైన ప్రధానముచేత జగదుత్పత్తి ఘటిల్లదు. కనుక మాయావిశిష్టమయిన ఈశ్వరుని అంగీకరించి, వాఁడే జగత్కర్తయనియంగీకరించుట యోగ్యము.

మఱియు సాంఖ్యమతమందు ఆత్మనానాత్వముయొక్క, ప్రకృతినిత్యత్వముయొక్క అంగీకారము అయుక్తము; మఱియు ఆత్మయందు సజాతీయవిజాతీయసంబంధప్రాప్తివలన నానాత్మలకు అసంగత్వకథనమును వ్యాఘాతదోషయుక్తముగా నున్నది.

మఱియును ఒక వ్యాపకాత్మయొక్క అంగీకారముచే, నానాంతఃకరణములచేత భోగాదికముయొక్క అసంకరమునకు వ్యవస్థ యగును; ఆభోగవ్యవస్థకొఱకు నానాత్మాంగీకారము చేయుటవలన ఏమియు ప్రయోజనము గాదు; ఆత్మయొక్క నానాత్వాంగీకారమువలన అద్వైతశ్రుతితో, క్రిందటిపృణములలో చెప్పిన భేదబాధకయుక్తితో విరోధముదప్ప అన్యఫలము దొరకదు.

ఈరీతిగా సాంఖ్యమతము అసంగతము.

పురుషునకుభోగమగుచున్నది; మఱియు వివేకరూపపరిణామము వలన మోక్షమగుచున్నది.

పురుషుఁడు అసంగుఁడగుటవలన వానియందు భోగ మోక్షములు ఘటిల్లవు; జ్ఞానసుఖదుఃఖరాగద్వేషములు మొదలు గొని ఇవి బుద్ధియొక్క పరిణామములు; ఆ బుద్ధికి ఆత్మవిషయ మందు అవివేకముండును, వివేకముగాదు; ఉక్తప్రకారముగా అవివేకసిద్ధభోగము ఆత్మయందుఁ గలదు; దానివలన ఆత్మను భోక్తయందురు; పరమార్థముచే ఆత్మ భోక్తగాదు; మత్తే మనఁగా—బుద్ధియే భోక్త; ఆబుద్ధి ఆత్మకన్న భిన్నము; ఈజ్ఞాన మునకు పేరు వివేకము, తదభావమునకు పేరు అవివేకము; ఈ రీతిగా సాంఖ్యమతమందు ఆత్మ అసంగుఁడు; సుఖాదికములు బుద్ధియొక్కధర్మములు.

ఇట్లనుట, ఆత్మనానాయనుట అత్యంతవిరుద్ధము; ఏల యన—సుఖదుఃఖములు ఆత్మయొక్కధర్మమయినపుడు ప్రతిశరీర మందు సుఖదుఃఖభేద మగుటవలన ఆత్మభేద మగుచుండెను; ఆ మత్ప్రకారముగ సుఖదుఃఖములు ఆత్మధర్మములు గావు, అవి బుద్ధిధర్మములు; కావున సుఖదుఃఖభేదమువలన బుద్ధిభేదము సిద్ధ మగును; కాని, ఆత్మభేదము సిద్ధింపదు. ఎట్లు ఒకటే వ్యాపక మయినఆకాశమందు నానోపాధిధర్మములు ఉపాధియొక్కయు, ఆకాశముయొక్కయు అవివేకమువలన ప్రతీతమగునో, అట్లు ఒకఁడే వ్యాపకుఁడైన ఆత్మయందు నానాబుద్ధియొక్క నానా ధర్మములు అవివేకమువలన ప్రతీతమగుచున్నవి; ఈసంగతి సాంఖ్యమతమందు అంగీకరించుట ఉచితము, ఆత్మను అసంగుఁ డని యంగీకరించి, నానాత్వాంగీకారము అనుచితము.

మఱియు కొన్ని ఆత్మలు ముక్తులు, కొన్ని ఆత్మలు బద్ధులు ఈవిధముగ బంధమోక్షభేదముచే ఆత్మభేదాంగీకారము చేయుటయు ఘటిల్లదు; ఏలయన—బంధమోక్షములు ఆత్మయందంగీకారము చేసినట్టయిన, ఆ బంధమోక్షభేదముచే ఆత్మభేదము సిద్ధమగును; ఆబంధమోక్షములు సాంఖ్యమతమందు అసంగాత్మయందు అంగీకరింపఁబడలేదు; మఱేమనఁగా—బుద్ధియొక్క వివేకావివేకములవలన అంగీకరింపఁబడినవి; ఏవస్తువు అవివేకముచే ప్రతీతమగునో, వివేకముచే దూరమగునో, ఆవస్తువు రజ్జుసర్పమువలె మిథ్య; అట్లు బంధమోక్షములును మిథ్య.

ఈవిధముగా మిథ్యయైన బంధమోక్షములు ఏకాకాశన్యాయమున ఏకాత్మయందు ఘటిల్లవు; మఱియు వీనిభేదము వలన ఆత్మయందుభేదము సిద్ధము గానేరదు. ఈప్రకారముగా సాంఖ్యమతమందు ఆత్మభేదాంగీకారము [1] అసంగతము.

---

1 ఇచ్చట భేదబాధకయుక్తి ఇట్లున్నది—ఏకాత్మయొక్క భేదము అన్యాత్మయందుచెప్పఁ బ్రతివాదిని అడుగవలయును—ఆభేదమేమి భేదరహితాత్మయందున్నదా? భేదసహితాత్మయందున్నదా?

ప్రథమపక్షముచెప్పిన, వ్యాఘాతదోషమగును; ఏలయన—భేదాశ్రయమైన ఆత్మను భేదరహితమని చెప్పెను; మఱియుం వానియందు భేదమున్నదనియుం చెప్పెను; కనుక "నాతండ్రి బాలబ్రహ్మచారిగా నున్నాడు" ఈవాక్యమువలె ఉక్తవచనము వ్యాఘాతదోషయుక్తమగును.

మఱియు ద్వితీయపక్షముచెప్పిన ఈభేదముతోసహితుఁడైన ఆత్మయందు భేదమున్నది యనువానిని ఇట్లడుగవలయును—ఆ భేదము, మఱియు ఈభేదముఏమి పరస్పరము ఒక్కటా? రెండా? ఒక్కటనిచెప్పిన తనతోడఁగూడినఆత్మయందు తానేవర్తిందుటవలన ఆత్మాశ్రయదోషమగును.

256. త్రివిధన్యాయమతఖండనము.

న్యాయమతమందును ఆత్మ భేదాంగీకారము అసంగతము; ఏలయన న్యాయముయొక్క సిద్ధాంతమిది—

సుఖదుఃఖ జ్ఞానేచ్ఛాద్వేషప్రయత్న ధర్మాధర్మసంస్కార సంఖ్యాపరిమాణ పృథక్త్వసంయోగ విభాగములు ఈ చతుర్దశ

మఱియు ఒక భేదముతోఁగూడిన ఒక ఆత్మయున్నాఁడు; ఆ యాత్మ యొక్క విశేషణరూపమైన నూతన భేదము మఱియు ఏ భేదముతోఁగూడిన ఆత్మయున్నాఁడో, ఆ పూర్వభేదము ఈరెండు భేదములు పరస్పరభిన్నములుగా నున్నవి; ఇట్లుచెప్పిన, ఆత్మయొక్క విశేషణరూపమగు ఈనూతనభేదమును భేదరహితాత్మయందుండుటసంభవింపదు. ఆది భేదసహితాత్మయందే చెప్పవలయును. వాదిగూడ భేదసహితాత్మయందే యనెను; కనుక ఆత్మయందు ప్రథమభేదస్థితికొఱకు విశేషణరూపమగు నూతనమైన ద్వితీయభేదము చెప్పవలయును; అట్లు చెప్పిన, మరల ఆద్వితీయభేదస్థితికొఱకు విశేషణరూపమగు ప్రథమభేదమని చెప్పినయెడల పరస్పరస్థిత్యర్థము పరస్పరాపేక్షయగుటవలన అన్యోన్యాశ్రయ దోషమగును.

మఱియు ద్వితీయభేదస్థిత్యర్థము తృతీయభేదమంగీకరించి, ఆతృతీయ భేదస్థిత్యర్థము మరల ప్రథమభేద మంగీకరించిన చక్రక దోషమగును.

మఱియు తృతీయభేదస్థిత్యర్థము చతుర్థము, చతుర్థస్థిత్యర్థము పంచమము ఈరీతిగా ధారాప్రవాహము నడిపించినపుడు అనవస్థాదోషమగును.

కాఁబట్టి ఆత్మను నానాయని యంగీకరించి, ఆత్మలందు పరస్పరభేద మనుట అసంగతము. ఇది భేదబాధకయుక్తి సైయాయికాదిసర్వభేదవాదులకు సమ్మతమైనది; అభిప్రాయమేమనఁగా—ఈయుక్తివైన భేదవాదులలోఁటి నడవదు.

గుణములు జీవాత్మయందుఁ గలవు; సంఖ్యాపరిమాణ సంయోగ విభాగజ్ఞానేచ్ఛాప్రయత్నములు ఈ యెనిమిదిగుణములు ఈశ్వరునియందుఁ గలవు.

వీనియందు ఇన్ని భేదములు గలవు; ఈశ్వరునియొక్క జ్ఞానేచ్ఛాప్రయత్నములు నిత్యములు; జీవునియొక్క మూఁడును అనిత్యములు; ఈశ్వరుఁడు ఒకఁడు, వ్యాపకుఁడు, నిత్యుఁడు; జీవుఁడు నానా, వ్యాపకుఁడు, నిత్యుఁడు; జీవునియొక్కజ్ఞానము అనిత్యము; కనుక ఎప్పుడు జ్ఞానగుణమగునో, అపుడు జీవుఁడు చైతన్యరూపుఁడు; జ్ఞానగుణనాశ మగునేని, జీవుఁడు జడ రూపుఁడు.

జీవేశ్వరులవలె ఆకాశకాలదిఙ్మనస్సులు ఇవి నిత్యములు; అట్లు పృథ్వీజలతేజో వాయువులయొక్క పరమాణువులు నిత్య ములు; [గవాక్షమునుండి ప్రసరించు ఎండలోఁ గనఁబడు రజఃకణము నాఅవభాగమునకు పేరు పరమాణువు] మఱియును జాతిమొదలుకొని కొన్నిపదార్థములు న్యాయమతమందు నిత్య ములు. [వేదవిరుద్ధసిద్ధాంతము చాలవ్రాయుట అయోగ్యము.]

"నేను మనుష్యుఁడను, నేను బ్రాహ్మణుఁడను" అట్టి దేహమందలి ఆత్మభ్రాంతివలన రాగద్వేషములు జనించును; ఆరాగద్వేషములవలన ధర్మాధర్మములకొఱకు ప్రవృత్తియగును; దానివలన శరీరసంబంధముద్వారమున సుఖదుఃఖములగుచున్నవి. ఈరీతిగ న్యాయమతమునందు ఆత్మకు సంసారహేతువు భ్రాంతి జ్ఞానమని చెప్పఁబడియె.

దేహాది సంపూర్ణపదార్థములకన్న ఆత్మ భిన్నుఁడు. అను నిశ్చయమునకువేరు తత్వజ్ఞానము; ఆ తత్వజ్ఞానమువలన [1] "నేను మనుష్యుఁడను, నేను బ్రాహ్మణుఁడను" అను భ్రాంతి

---

1 ఇచ్చట ఈవిచారము గలదు—నైయాయికమతమునందు తత్వజ్ఞానమునకు హేతువు మననమని చెప్పఁబడినది. "ఆత్మ ఇతరపదార్థములకన్న భిన్నుఁడు. ఆత్మయగుటవలన, ఏది ఇతరపదార్థములకన్న భిన్నముగాదో, అది ఆత్మగాదు; ఎట్లనఁగా—ఘటము." ఈవ్యతిరేకానుమానమువలన ఆత్మయందు ఇతరపదార్థముల భేదముయొక్క అనుమితిజ్ఞానమైనది: దానిని మనన మందురు. మఱియు ఇతరపదార్థముల జ్ఞానముఁలేక, ఆత్మయందు ఇతరపదార్థములయొక్క భేదజ్ఞానమనుట సంభవింపదు; ఏలయన—దేనియందు భేదముగునో, అది భేదమునకు ప్రతియోగి యగును; ఆప్రతియోగియొక్క జ్ఞానముఁలేక భేదజ్ఞానము ఘటిల్లదు; ఈరీతిగ ఆత్మయందు ఇతరపదార్థముల భేదముయొక్క అనుమితిరూపమైనమననమునకు ఉపయోగియయిన ఇతరపదార్థములనిరూపణము మననముద్వారమున తత్వజ్ఞానమునకు ఉపయోగిగా నున్నది.

ఇట్లు నైయాయికులు అంగీకరించుచున్నారు; అది సంభవింపదు; ఏలయన—శ్రవణముచేసిన అర్థముయొక్క నిశ్చయమునకు అనుకూలమైన ఏ ప్రమేయగతసందేహనివర్తకయుక్తులు గలవో, వానిచింతనమును వేదమందు మననమందురు? భేదజ్ఞానమువలననో, అనర్థమైనది; చూడుము—"సర్వం ఖల్విదం బ్రహ్మ" ఇత్యాదివాక్యములచేత సకలవేదములకును ఆభేదమందు తాత్పర్యము గలదు; "ద్వితీయాద్వై భయం భవతి" "మృత్యోస్సమృత్యుమాప్నోతి యఇహనానేవపశ్యతి" ఇత్యాదివేదవాక్యములచే భేదజ్ఞానముయొక్క నిందచేయఁబడినది; కనుక సాక్షాత్తుగాఁ గాని, తత్వజ్ఞానముద్వారమునఁ గాని భేదజ్ఞానమునకు పురుషార్థజనకత సంభవింపదు. మఱియు మననపదమువలనను, ఆత్మకన్న ఇతరపదార్థములయొక్క భేదప్రతీతిరూపమైన అర్థము గానేరదు;

దూరమగుచున్నది; భ్రాంతినాశమువలన రాగద్వేషముల యొక్క అభావము, దానివలన ప్రవృత్త్యభావము, దానివలన

చింతనమాత్రమువర్థమగుచున్నది. ఏప్రకారముచేతను ఆత్మకన్న ఇతరపదార్థములభేదము మననశబ్దార్థము సంభవింపదు.

లేక ఇతరపదార్థములయొక్క జ్ఞానమువలననే మోక్షసాధనమైన తత్వజ్ఞానముయొక్క ప్రాప్తి అయినట్టయిన సకలపురుషులకును తత్వజ్ఞానప్రాప్తి గావలయును; లేక ఎవ్వనికిని గాకుండదు. ఏలాగుననగా—ఇతరపదార్థములయొక్క సామాన్యజ్ఞానము, తత్వజ్ఞానమందు అపేక్షితమనిన, అసామాన్యజ్ఞానము సకలపురుషులకుఁ గలదు; దానివలన ఇతరపదార్థజ్ఞానపూర్వకమైన ఇతరపదార్థముల భేదజ్ఞానమువలన సర్వులకు తత్వజ్ఞానము గావలయును. మఱియు సర్వపదార్థములయొక్క అసాధారణధర్మమగు విశేషరూపముచేత ఇతరపదార్థములజ్ఞానము తత్వజ్ఞాన మందపేక్షితమైనట్టయిన సర్వజ్ఞుడైన ఈశ్వరునకు తప్ప సకలపదార్థములయొక్క అసాధారణధర్మజ్ఞానము ఎవనికిని సంభవింపదు.

కాబట్టి నైయాయికమతమందు అంగీకరించిన ఏకాత్మకు అన్యాత్మతో, మఱియు అనాత్మతో భేదజ్ఞానరూపమైన మననము సంభవింపదు.

మఱియు దానివలన [భేదజ్ఞానముచేత] దేహాదికమందు ఆత్మభ్రాంతియొక్క అభావము, దానివలన రాగద్వేషాభావము, దానివలన ధర్మాధర్మనిమిత్తప్రవృత్త్యభావము, దానివలన శరీరసంబంధరూపజన్మాభావము, దానివలన ఇరువదియొకటి దుఃఖములయొక్క నాశరూపమోక్షము నైయాయికానుసారికిఁ గానేరదు. అయిన మహావాక్యరూపమై శ్రుత్యర్థగోచరమైన అభేదజ్ఞానమే కారణసహితానర్థనివృత్తిపూర్వకముగా పరమానందప్రాప్తిరూప మోక్షమునకు హేతువుగా నున్నది.

శరీరసంబంధరూపమయిన జన్మముయొక్క అభావమగుచున్నది; మఱియు భోగమువలన ప్రారబ్ధనాశ మగుచున్నది.

శరీరసంబంధాభావమువలన ఇరువదియొక్క దుఃఖముల నాశమగుచున్నది; ఆ దుఃఖనాశరూపమే న్యాయమతమునందు మోక్షమందురు. శరీరము, మఱియు శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వా ఘ్రాణమనస్సులు ఈ షడింద్రియములు, మఱియు షడింద్రియ ముల షడ్విషయములు, షడ్జ్ఞానములు, మఱియు సుఖదుఃఖ ములు ఇవన్నియుగూడి, ఇరువదియొక్క దుఃఖములని తెలియఁ బడినది; శరీరాదికములు సంబంధద్వారమున, స్వర్గాదిసుఖమును నాశద్వారమున దుఃఖజనకమగుటవలన దుఃఖములందురు.

యద్యపి న్యాయమతమందు శ్రోత్రమనస్సులు నిత్య ములు, వానియొక్క నాశము ఘటిల్లదు; తథాపి ఏరూపముచే శ్రోత్రమనస్సులు దుఃఖహేతువో, ఆరూపముయొక్క నాశ మగుచున్నది; పదార్థజ్ఞానోత్పత్తిద్వారమున శ్రోత్రమనస్సులు దుఃఖహేతువులు, ఆ పదార్థజ్ఞానము మోక్షకాలమందు శ్రోత్ర మనస్సులు చేయవు; ఏలయన కర్ణగోళకమం దుండునాకాశము శ్రోత్రమందురు; ఆ కర్ణగోళకము మోక్షకాలమం దుండదు ఆ కాశరూపమగు శ్రోత్రేంద్రియ ముండియు, గోళకాభావము వలన దానికి జ్ఞానము గానేరదు; మఱియు ఆత్మతో మనస్సం యోగమువలన జ్ఞానమగును; ఆ మనస్సంయోగము ఒకనిక్రియ చేత, లేక ఇద్దఱిక్రియచేత నగును; ఎట్లు పక్షికి వృక్షముతో సంయోగము ఒకపక్షిక్రియవలన, మఱియు రెండుపాత్రేళ్ళకు సంయోగము రెండింటిక్రియవలన నగుచున్నది; అట్లు విభు వైన ఆత్మయందో, క్రియ ఎన్నటికిని ఘటిల్లదు; మనస్సుండి

నను, దానికి మోక్షకాలమందు క్రియ ఘటిల్లదు; ఈలాగు మోక్షకాలమందు దుఃఖహేతువైన శ్రోత్రేంద్రియమనస్సుల యొక్క అభావము అంగీకరింపఁబడినది. 1 | 2

1, 2 న్యాయమతమందు శ్రోత్రమును ఆకాశరూపమని ఎంచి,నిత్యమని అంగీకరించినారు; ఆది ఘటిల్లదు. ఏలయన—శ్రుతియందు తేజఆదులవలన నేత్రాదులకు వలె ఆకాశమువలన శ్రోత్రమునకు ఉత్పత్తి చెప్పఁబడియున్నది; ఉత్పత్తిమంతమగు వస్తువునకు నిత్యత సంభవింపదు.

కర్ణగోళకమందుండు ఆకాశమును న్యాయమతమందు శ్రోత్రమందురు; ఆది ఆయుక్తము; ఏలయన—కర్ణగోళకపృథ్వియైన ఆకాశము విద్యమానముగ నుండుటవలన ఎప్పటికిని శ్రవణముయొక్క మందత, లేక అభావము గాఁగూడదు; అది యయినది; అందువలన పంచీకృతభూతమైన కర్ణగోళకపృథ్వ్యాకాశముకన్న భిన్నమైనట్టి అపంచీకృతభూతాకాశకార్యమగు శ్రోత్రేంద్రియము గలదని సిద్ధమగును; ఉత్పత్తినాశవంతమగుటవలన నది అనిత్యము. ఈమతము సమీచీనము.

లేక దుర్జనతోషతో న్యాయముగా దానిని ఆకాశరూపమని అంగీకరించినను, దానికినిత్యత సంభవింపదు; ఏలయన—"ఆత్మనఆకాశస్సంభూతః" [ఆత్మవలన ఆకాశమాయెను] ఈతైత్తిరీయవాక్యమందు ఆకాశముయొక్క ఉత్పత్తిచెప్పి, అనిత్యతాసూచనము చేయఁబడినది. ఎప్పుడు సంపూర్ణమయిన ఆకాశమునకును అనిత్యత సిద్ధమగునో, అప్పుడు దీనిఏకదేశరూపమయిన శ్రోత్రాకాశము అనిత్యమని ఏమిచెప్పవలయును?

అట్లు న్యాయమతమందు మనస్సునకును నిత్యత చెప్పఁబడినది సంభవింపదు; ఏలయన—మనస్సును పరమాణురూపమని ఎంచి నిత్యమనిన, వాని నడుగవలయును—మనస్సు నిరవయవమా? సావయవమా?

నిరవయవమనిన, దీనియందు అవయవరూపదేశాభావమువలన దీనికి ఆత్మతో సంయోగము సంభవింపదు; కనుక జడుఁడని యంగీకరించిన ఆత్మ

యందు మనస్సంయోగజన్యమయిన జ్ఞానగుణోత్పత్తియొక్క ఆభావమువలన జగదంధత్వాద్యసంగమగును; మఱియు మనస్సును సావయవమనిన, దీనియందు ఘటాదులవలె అనిత్యత నిర్వివాదముగా సిద్ధించును. లేక మనస్సు నిత్యమనిన, సుషుప్తియందు విశేషజ్ఞానజనకమయిన ఏలింగము గలదో, తదభావగమ్యమయిన తన ఉపాదానరూపాజ్ఞానమందు మనస్సునకు లయము గాఁగూడదు; లయమగుటవలనను, మనస్సు అనిత్యమని సిద్ధము.

మఱియు నైయాయికుఁడు చెప్పుచున్నాఁడు—ఆత్మమనస్సంయోగము జ్ఞానమునకు హేతువు; ఆసంయోగము ఒకటియొక్క క్రియవలన లేక రెంటియొక్క క్రియవలన అగును; విభువైనఆత్మయందో, క్రియ ఎప్పుడును గాదు; మఱియు మోక్షకాలమందు, లేక సుషుప్తికాలమందు భోగసమ్ముఖమయిన అదృష్టముయొక్క ఆభావమువలన మనస్సునందును క్రియ గాదు; కనుక ఆత్మతో మనస్సంయోగాభావమువలన సుషుప్త్యాద్యవస్థలందు విశేషమయిన జ్ఞానముగాదు.

ఆవార్తయు సంభవింపదు; ఏలయన—ఏది వ్యాపకవస్తువు గలదో, దానియందు సర్వవస్తువులయొక్క క్రియలేకయు సదాసంయోగము గలదు; ఎట్లు వ్యాపకాకాశముతో క్రియారహితములగు పర్వతవృక్షపాషాణాదికములకు సదాసంయోగము గలదో, అట్లు మోక్షమందు, లేక సుషుప్తియందు క్రియారహితమనస్సునకు విభువైనఆత్మతో సంయోగసిద్ధివలన విశేషజ్ఞానము గావలయును; అది కానేరదు; మామతములో, సుషుప్తియందు మనస్సుయొక్క విలయము చెప్పఁడినది; జాగ్రత్కాలమందు దానియొక్క ఉత్పత్తి స్పష్టముగా తెలియఁబడుచున్నది.

ఈరీతిగా ఉత్పత్తినాశవంతమగుటవలన మనస్సు అనిత్యము; దాని నిత్యతాకథనము, ప్రలాపమాత్రముగా నున్నది.

న్యాయమతైకదేశి త్వక్కుతో మనస్సంయోగము జ్ఞాన మునకు హేతువు, [1] ఆత్మమనస్సంయోగము గాదని చెప్పు చున్నాఁడు. సుషుప్తికాలమందు పురీతతినాడియందు మనస్సు

ఆత్మతో మనస్సంయోగమువలన జ్ఞానమగునెడ సుషుప్తియందు దీని సంయోగాభావమయినవెనుక జాగ్రత్తులో సుఖజ్ఞానములస్మృతియై, దానివలన మూలభూతానుభవము సిద్ధమగుచున్నది; ఆది గాఁగూడదుగదా!

లేక ఆత్మతోడ మనస్సంయోగమువలన జ్ఞానమైనట్టయిన, న్యాయమత మునందు మనస్సును అణురూపముగా అంగీకరించినారు; కనుక తత్సంయోగ జన్యజ్ఞానమును శరీరమయొక్క ఏకదేశమందగును; సకలశరీరమందగుటలేదు; అందువలన సకలశరీరమందైన కంటకవేధయొక్క పీడానుభవము గాఁగూడదు గదా!

మఱియు ఆత్మసంయోగమువలన జ్ఞానముగలమనస్సును వేదాంత మతమువలె సకలశరీరమందుండునదిగా అంగీకరించినను, సకలశరీరమందు పీడ యొక్క ఆసంభవము లేదుగాని, సుషుప్తియందు సుఖమయొక్కయు, అజ్ఞానము యొక్కయు సామాన్యజ్ఞానము గలదు; దానియొక్క అసంభవమగును; కాఁబట్టి ఆత్మతో మనస్సంయోగమువలన జ్ఞానము సిద్ధింపదు; మఱేమనఁగా—ఆత్మ యొక్క స్వరూపభూతమై ఉత్పత్తినాశరహితమై, నిత్యమగు జ్ఞానము అంగీక రించుటయే యోగ్యమని సిద్ధమగును.

1 ఒకానొకఁడు న్యాయైకదేశి, త్వక్కుతో మనస్సంయోగమును జ్ఞానమునకు హేతువని చెప్పినాఁడు; అదియును అసంగతము; ఏలయన—ఎట్లు మనస్సుతో ఆత్మయొక్కసంయోగము జ్ఞానహేతువనుటయందు ఏప్రమాణము లేదో, అట్లు త్వక్కుతోమనస్సంయోగము జ్ఞానహేతువనుటయందును శ్రుత్యాదికమేదియు ప్రమాణము లేదు. ఏప్రమాణములేకయుం స్వకపోల కల్పితార్థము నంగీకరించుట యోగ్యమయినట్టయిన, "నేను మృగజలమందు

ప్రవేశించును, ఆకాలమందు త్వక్కుతో మనస్సంయోగము లేదు; కనుక జ్ఞానము గానేరదు. వానిమతమందు త్వక్సంయోగమగు మనస్సే జ్ఞానముద్వారమున దుఃఖహేతువుగాని, కేవల మనస్సు దుఃఖహేతువుగాదు. మోక్షకాలమందు త్వక్కుయొక్క నాశమగుటవలన దానితోడ మనస్సుయొక్క సంయోగము గలుగదు; ఈలాగె మోక్షకాలమందు మనస్సున్నను, దుఃఖహేతుజ్ఞానజనకమైన త్వక్సంయోగముగల మనస్సుయొక్క అభావము చెప్పఁబడినది.

ఈప్రకారముగా మోక్షకాలమునందు పరమాత్మకన్న భిన్నుఁడై, దుఃఖసంబంధరహితుఁడైన వ్యాపకాత్మ జడరూపముగా [1] నుండును. ఎందుకనఁగా జ్ఞానగుణమువలన ఆత్మ

స్నానముచేసి, ఆకాశపుష్పముకుటముచేసి, శశశృంగధనువుచేసి, వంధ్యాపుత్రుఁడు యుద్ధమందు పోవుచుండఁగా చూచితిని." ఈవచనార్థమును అంగీకరింపఁట యోగ్యమగును.

లేక సుషుప్తియందు త్వక్కుతో మనస్సంయోగాభావమయిన వెనుకను, విద్వాంసులబుద్ధిచేత సుఖముయొక్కయు, అజ్ఞానముయొక్కయు సామాన్యజ్ఞానమగుచున్నది; అది గాఁగూడదు. ఈరీతిగా త్వక్కుతోమనస్సంయోగము జ్ఞానమునకు హేతువు గాదు; ఆత్మయొక్కస్వరూపమే జ్ఞానముగ నున్నది.

1 న్యాయమతమందాత్మను వ్యాపకమని యంగీకరించి, జడమని యంగీకరించిరి; అది శ్రుతికి విరుద్ధము—స్వప్నమందు "ఈపురుషుఁడు స్వయంజ్యోతిగా నున్నాఁడు." అనునీ శ్రుత్యర్థమందు సూర్యాదిజ్యోతులయొక్క అభావమువలన ఆత్మ స్వయంప్రకాశుఁడనుట స్పష్టముగా తెలియుచున్నది; ఏలాగుననఁగా—ఇచ్చట "యవిషయ్యంతర్జ్యోతిఃపురుషః [హృద

యొక్క ప్రకాశమగును. జీవుని సంపూర్ణజ్ఞానము ఇంద్రియ జన్యమగుటవలన అనిత్యము, ఆయింద్రియజన్యజ్ఞానముయొక్క నాశము మోక్షకాలమందగును. ఇది న్యాయమతైకదేశసిద్ధాంతము.

న్యాయమతమందు పూర్వోక్తప్రకారముగా సుఖదుఃఖములు, బంధమోక్షములు ఆత్మకగుచున్నవి; కాఁబట్టి ఆత్మ నానాగాను, వ్యాపకుఁడుగాను ఉన్నాఁడు. సర్వాల్పపదార్థములతో సంయోగమే న్యాయమతమందు వ్యాపకలక్షణము, సజాతీయవిజాతీయస్వగతభేదాభావము వ్యాపకలక్షణము గాదు; [1]న్యాయమతమందు ఆత్మ నిరవయవుఁడగుటవలన స్వగతభేదముయొక్క అభావముండినను, సజాతీయవిజాతీయభేదముల

యమందు స్వయంప్రకాశరూపుఁడయి పురుషుఁడున్నాఁడు]" మఱియు "సత్యజ్ఞానానంతం బ్రహ్మ" ఇత్యాద్యనేక శ్రుతివాక్యములందు వ్యాపకాత్మయొక్క చైతన్యరూపత వినఁబడినది; [దానియందు యుక్తియుంగలదు; ఆది ముందుమూలగ్రంథము 259 అంకమునందు చెప్పఁబడును] కాఁబట్టి "ఆత్మ స్వరూపముచేత జడము;" అను న్యాయముయొక్క వచనము ఆసంగతము.

1 వేదాంతమందు సజాతీయవిజాతీయస్వగతభేదముల అభావము వ్యాపకలక్షణమని చెప్పఁబడినది "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" అనుశ్రీ ఛాందోగ్యషష్ఠాధ్యాయవచనానుసారముగా నున్నది. ఇచ్చట ఏకపదముచే సజాతీయభేదముయొక్క, ఏవపదముచే విజాతీయభేదముయొక్క, అద్వితీయపదముచే స్వగతభేదముయొక్క నిషేధము గలదు.

ఈలక్షణానుసారము దేశకాలవస్తుకృతమయిన అంతముచే రహితమగు వ్యాపకముయొక్క లక్షణమును సిద్ధమగుచున్నది. ఇచ్చట ఏకపదముచే దేశకృతమయిన అంతముయొక్క నిషేధముగలదు; ఏలయనఁగా—ఏవస్తువు

యొక్క అభావము లేదు; మఱేమనఁగా— సజాతీయమైన వేఱొక్క ఆత్మయొక్క, విజాతీయమైన ఘటాదికముయొక్క భేదము ఆత్మయందుఁ గలదు.

దీనియం దొకానొకఁడు శంకించును— న్యాయమతము నందు ఆత్మవలె ఆకాశకాలదిశలును వ్యాపకములు; పరమాణువో, సూక్ష్మము, నిరవయవము; దీనితో సర్వవ్యాపకపదార్థములయొక్క సంయోగము ఘటింపదు. పరమాణువు సావయవముగా నుండినపుడు కొంతదేశమందు ఆత్మయొక్క, కొంతదేశమందు అన్యవ్యాపకపదార్థముయొక్క సంయోగమగును; అతిసూక్ష్మమగు పరమాణువుతో ఒకేదేశమందు సర్వవ్యాపకపదార్థములయొక్క సంయోగమగుననుట ఘటిల్లదు; ఏలయన— ఒకదానియొక్క సంయోగమువలన నిరుద్ధమైన ఏ దేశముగలదో, ఆదేశమం దన్యపదార్థముయొక్క సంయోగము ఘటిల్లదు?

పరిచ్ఛిన్నమో, అది నానా; ఏది వ్యాపకమో, అది నానాగాదు; అది ఆకాశమువలె ఏకముగా నున్నది; ఆత్మ ఎందువలన ఒక్కఁడో, అందువలన పరిచ్ఛిన్నుఁడుగాఁడు; మఱేమనఁగా— వ్యాపకుఁడుగా నున్నాఁడు. మఱియు నిశ్చయవాచకమయిన ఏవపదముచే ఆత్మయొక్క నిరపేక్షవ్యాపకత్వాకథనము వలన ఆత్మయందు కాలకృతమయిన అంతముయొక్క నిషేధము చేయఁబడినది. మఱియు అద్వితీయపదముచే భేదప్రతియోగి [నిరూపకము] యైన అన్యవస్తువుయొక్క నిషేధమువలన ఆత్మయందు వస్తుకృతమయిన అంతముయొక్క నిషేధముచేయఁబడినది. ఈరీతిగా సిద్ధాంతమందు చెప్పఁబడిన ఉభయవిధవ్యాపకలక్షణము శ్రుత్యనుసారముగా నున్నది.

మఱియును న్యాయమతమందు ఆత్మ, నానా వ్యాపకుఁడుగా చెప్పఁబడినది; ఆవార్త అద్వైతశ్రుతికిని, ఇచ్చట చెప్పఁబడిన యుక్తికిని, లోకానుభవమునకును విరుద్ధముగా నున్నది.

నైయాయికుఁ డిట్లనుచున్నాఁడు—ఈశంక ఘటిల్లదు; ఏలయన—సావయవవస్తువుయొక్క సంయోగము అన్యసంయోగమునకు విరోధియగును. ఎట్లనఁగా—పృథ్వియొక్క ఏదేశంబునందు హస్తసంయోగమయినదో, ఆదేశంబునందు పాదసంయోగము గానేరదు; నిరవయవముయొక్క సంయోగము స్థానము నడ్డగింపదు; కావున అది అన్యముయొక్క సంయోగమునకు విరోధిగాదు; ఈసంగతి అనుభవసిద్ధమే. ఎట్లనఁగా— ఘటముయొక్క ఏదేశమందు ఆకాశమునకు సంయోగము గలదో, ఆదేశమందే కాలముయొక్కయు, దిశయొక్కయు సంయోగము గలదు; ఘటముయొక్క ఒకానొకదేశము ఆకాశకాలాదుల నుండి బాహిరమయినపక్షంబునందు ఆదేశమందు ఆకాశకాలాదులయొక్క సంయోగము గాకుండవలసియుండెను; దానికి బాహిరముగు ఏదేశమును లేదు; సర్వపదార్థములయొక్క సర్వదేశములు ఆకాశకాలాదులందే యున్నవి; ఆ సర్వపదార్థముల యొక్క సర్వదేశములందు ఆకాశకాలాదులయొక్క సంయోగము గలదు; ఈరీతిగా పరమాణువునందును ఒకేదేశమునందు నానానిరవయవవిభువులైన పదార్థములయొక్క సంయోగము ఘటిల్లినది; దీనియందు ఏదోషము లేదు ఈవిధముగా ఆత్మ నానాయై, సంపూర్ణవ్యాపకుఁడని సిద్ధమగుచున్నది.

"సర్వవ్యాపకపదార్థములకు చిన్న పెద్దసర్వపదార్థములతో సంయోగము గలదు;" అనునీ న్యాయముయొక్క సిద్ధాంతము సమీచీనము గాదు; ఏలయన—వ్యాపకాత్మ నానాయని అంగీకరించినపుడు, సర్వశరీరములందు సర్వాత్మలయొక్క సంబంధము అంగీకరింపవలసివచ్చును; అట్లు అంగీకరించిన, ఈశరీరము ఈ

యాత్మది అను నిశ్చయము గలుగనేరదు; ఒక్కొక్కాత్మకు సర్వశరీరము లగును; మఱియు ఒక్కొక్కశరీరమునకు సర్వాత్మలు నగుదురు.

నైయాయికుఁ డనును—"ఎవ్వని కర్మమువలన ఏశరీరము పుట్టినదో, ఆ యాత్మది ఆశరీరమని ఎఱుఁగవలయును." ఆమాటయొ, ఘటిల్లదు; ఏలయన— ఏశరీరమందు కర్మము చేయఁబడినదో, ఆకర్మవంతమగు పూర్వశరీరమందును సకలాత్మలకు సంబంధమగుటవలన కర్మముగూడ సర్వాత్మలదగును; ఒకే యాత్మదనుట ఘటిల్లదు.

మఱియు నైయాయికుఁ డిట్లనును—"ఏయాత్మయొక్క మనస్సుతోఁగూడిన ఏశరీరము గలదో, ఆయాత్మది ఆశరీరము" ఆమాటయు ఘటిల్లదు; ఏలయన— శరీరముతోఁబోలె మనస్సుతోఁగూడ, సకలాత్మలకు సంబంధము గలదు; దానిలో ఈ మనస్సు ఈయాత్మది యని నిశ్చయము గానేరదు; సర్వాత్మలకు సర్వమనస్సులగును; అట్లు సర్వేంద్రియములును సర్వాత్మలకగును; బాహిరపదార్థములందు ఇదినాది, ఇదిఇతరులది అనునట్టి వ్యవహారమును శరీరములను గుఱించినదే గలుగును; ఆశరీరమైననో, సర్వాత్మలకు సర్వమగుటవలన బాహ్యపదార్థములును సర్వాత్మలకు సర్వములు గావలయును.

మఱియు నైయాయికుఁడిట్లనును—"ఏయాత్మకు ఏశరీరమందు అహంబుద్ధిమమబుద్ధి యగునో, ఆయాత్మది ఆశరీరమగును; ఆయహంబుద్ధిమమబుద్ధి ఒక్కొక్కటిగా నుండును; సర్వాత్మలయందుండదు; ఒకధర్మము ఒకేధర్మియందుండును; ఈవిధముగా ఒకాత్మయొక్క శరీరము ఒకటిగానుండుటవలన ఏయాత్మది

వేశరీరమగునో, ఆశరీరసంబంధమనస్సు ఇంద్రియములు, మఱియు బాహ్యపదార్థములు ఆయాత్మది;" ఆవార్తయు ఘటిల్లదు; ఏలాగున ననఁగా— అహంబుద్ధి, మమబుద్ధి ఒకేశరీరమందు, ఒకేయాత్మకయినను, న్యాయమతమందు ఈవార్త ఘటిల్లదు; అచ్చట సర్వాత్మలకును ఒకేశరీరమందు అహంబుద్ధి, మమబుద్ధి కావచ్చును; ఏలయన— న్యాయమతమందు బుద్ధిని జ్ఞానమందురు; ఆ జ్ఞానము మనస్సుయొక్కయు, ఆత్మయొక్కయు సంయోగమువలన కలుగును;ఒకమనస్సుతో సంయోగము సర్వాత్మలకుఁ గలదు; కనుక మనస్సంయోగమువలన ఎట్లు ఒకశరీరమందు ఒకాత్మకు అహంబుద్ధి, మమబుద్ధి యగునో, అట్లు ఒకశరీరమందు సర్వాత్మలకును అహంబుద్ధి, మమబుద్ధి కావలయును.

మఱియు నైయాయికుఁ డిట్లనును— "మనస్సుతో సంయోగము సర్వాత్మలకుఁ గలిగినను, ఏయాత్మయందు జ్ఞాన జనకమైన అదృష్టము గలదో, ఆయాత్మకే అహంబుద్ధి, మమబుద్ధి గలుగును, అన్యునకుఁ గలుగదు." ఈవార్తయు ఘటిల్లదు; ఏలయన— వ్యాపకమైన నానాత్మను అంగీకరించిన యెడల, ఒకశరీరముయొక్క శుభాశుభక్రియలవలన ఆశరీరమందుండు సర్వాత్మలయందును అదృష్టముండవలయును; మఱియు ఆయదృష్టమువలన సర్వాత్మలందు అహంబుద్ధి, మమబుద్ధి కలుగవలయును; ఈసంగతి పూర్వమునుండి చెప్పుచువచ్చినారము; కావున వ్యాపకాత్మను నానాయని యంగీకరించిన, ఒకేశరీరమందు సుఖదుఃఖములభోగము సర్వాత్మలకుఁ గావలసియుండెను; అదియో, గాలేదు.

ఈప్రకారముగా ఆత్మ నానా, వ్యాపకుఁడు, కర్త, భోక్త యను న్యాయసిద్ధాంతము సమీచీనము గాదు.

మామతమందైననో, కర్త, భోక్త అంతఃకరణము, ఆ యంతఃకరణము వ్యాపకమును గాదు; అణువును గాదు; మఱే మనఁగా— శరీరముతో సమానాకారముగ నున్నది; దీప ప్రకాశముపలె పెద్దశరీరమును పొందినపుడు, అంతఃకరణము వికసించుచున్నది; చిన్నశరీరమును పొందినపుడు, సంకోచించు చున్నది. [ఈసంగతి సిద్ధాంతబిందువ్యాఖ్యానమందు మధు సూదనస్వాములు ప్రతిపాదించియున్నారు.] ఏయంతఃకరణము నకు ఏశరీరముతో సంబంధము గలదో, ఆయంతఃకరణమునకు ఆ శరీరసంబంధభోగ మగుచున్నది.

అంతఃకరణము వ్యాపకమని యంగీకరించినపుడు సర్వశరీర ములు సర్వాంతఃకరణములకగును; సర్వభోగములును సర్వాంతఃకరణములకగును; ఆయంతఃకరణమో, వ్యాపకము గాదు; అందు వలన ఆ దోషము ఘటిల్లదు; అంతఃకరణము అణువనుటయు ఘటిల్లదు; ఏలాగుననఁగా— ఒకేకాలములో పాదమందును, మస్తకమందును కంటకవేధమైనట్టయిన, రెండుస్థలములందును ఒకేకాలములో పీడ ఏది ప్రతీతమగునో, అది గాకుండవలసి యుండెను; ఏలయన— అంతఃకరణ మణువైనపక్షమందు పీడ ఒకకాలములో ఒకేస్థానమందుండును; ఏస్థానమందుండునో, ఆస్థానమందే పీడ ప్రతీతము గావలయును; ఇతరస్థానమందు ప్రతీతము గాఁగూడదు.

ఈవిధముగా అంతఃకరణము అణువును గాదు; వ్యాపక మును గాదు; మఱేమనఁగా— శరీరముతో సమానాకారముగ

నున్నది. ఈమతమం జేదోషమును లేదు; అణువ్యాపకముల కన్న విలక్షణమైనదానిని మధ్యమపరిమాణ మందురు.

న్యాయమతమందు నవీనుఁడొకఁ డిట్లనును— "ఆత్మ నానా, కర్త, భోక్త అయినను, వ్యాపకుఁడుగాఁడు; కనుక భోగ సంకరము లేదు; అణువుగాఁడు; కావున రెండుస్థానములందు పీడానుభవాసంభవమును లేదు; ఎట్లు వేదాంతమతమునందు అంతఃకరణము మధ్యమపరిమాణమని అంగీకరింతురో; అట్లు ఆత్మయును మధ్యమపరిమాణుఁడుగా నున్నాఁడు; వానియందు పూర్వోక్తచతుర్దశగుణములు గలవు." 1|2

ఈమతమును సమీచీనము గాదు; ఏలయన—ఆత్మను సంకోచవికాసములు గలవాఁడుగా నంగీకరించినయెడల దీప ప్రకాశమువలె ఆత్మ వినాశియగును; అట్లయినపక్షమందు మోక్షప్రతిపాదకశాస్త్రమును, సాధనములును నిష్ఫలము లగును; మఱియు మధ్యమపరిమాణుఁడని అంగీకరించి, సంకోచ వికాసవంతుఁడని అంగీకారము చేయనియెడల ఏశరీరమునకు సమానుఁడుగా ఆత్మను అంగీకరింపవలెనో, అది నిశ్చయము

---

1 ఎట్లు నానాఘటములను వ్యాపకమనుట నిష్ఫలమో, అట్లు దేహ దేహమందు కర్తభోక్తయయిన నానాత్మను వ్యాపకుఁడనుట నిష్ఫలము. లేక నానాంతఃకరణముయొక్క యంగీకారము చేయుటచే భోగాసంకరసిద్ధివలన వ్యాపకాత్మను నానాయనిచెప్పుట నిష్ఫలము.

2 ఇచ్చట ఈరహస్యముగలదు—ఎందువలన శరీరాంతర్గతములగు మనస్సు, ఇంద్రియములు మొదలయిన సకలాల్పపదార్థములతో ఆత్మకు సంయోగముగలదో, అందువలన మధ్యమపరిమాణముగల ఆత్మయందును న్యాయసంప్రదాయోక్తమయిన వ్యాపకలక్షణము సంభవించినది.

గానేరదు; ఏలయన—మనుష్యశరీరసమానుఁడని అంగీకరించిన యెడ, ఎపుడు గజశరీరమును పొందునో, అపుడు సర్వశరీరమందు ఆత్మ యుండదు; కనుక గజమునకు ఏదేశమందాత్మ లేఁడో, ఆదేశమందు పీడ గాఁగూడదు; మఱియు హస్తిశరీరముతో సమానుఁడని అంగీకరించిన, దానికన్న పెద్దశరీరమును పొందినపుడు దానియొక్క ఏకదేశమందు పీడ గాఁగూడదు;

మఱియు దేనికన్న ఇంకొక్క శరీరము అధికములేదో, తాదృశశరీరాకారమని అంగీకరించినట్టయిన, ఇట్లు సర్వముకన్న ఎక్కువయైన విరాట్టుయొక్క శరీరము గలదు; తత్సమానుఁడని అంగీకరింపవలెను; ఇట్లు అంగీకారముచేసినయెడల విరాట్టుశరీరమునకు అంతర్భూతములుగా సర్వశరీరములు గలవు; కాఁబట్టి సర్వాత్మలకు సర్వశరీరములతో సంబంధమగును; ఆపక్షమందు మొదటినుండి చెప్పుచువచ్చినదోషమే ప్రాప్తమగును. మఱియు ఆత్మకు పెద్దశరీరముయొక్క పరిమాణమంగీకరించినపక్షమున గజశరీరమునందుండినఆత్మ పిపీలికాది స్వల్పశరీరమునకు వచ్చినపుడు అవకాశము చాలకపోవును.

మఱియు ఇది నియమము— మధ్యమపరిమాణవస్తువు ఏది గలదో, అది శరీరమువలె అనిత్యము; అట్లు ఆత్మయు మధ్యమపరిమాణుఁడనిన, అనిత్యుఁడగును; అంతఃకరణమునకో, మామతమందు జ్ఞానముచేత నాశము అంగీకరించియున్నాము; కనుక అది అనిత్యమే; దానికి మధ్యమపరిమాణమంగీకరించుటవలన దోషము లేదు.

ఈప్రకారముగా నవీనతార్కికులమతమును సమీచీనముగాదు.

ఒకానొకఁడిట్లనును—"ఆత్మ నానాయుండఁగా అణువు;" ఆవార్తయు ఘటిల్లదు; ఏలయన—ఇందు ఆత్మను కర్త భోక్త యని అంగీకరించిన, అంతఃకరణముయొక్క అణుత్వపక్షమందు ఏదోషము చెప్పినాఁడో, ఆదోష మగును; మఱియు కర్తృత్వ భోక్తృత్వాంగీకారము చేయకుండిన; ఆత్మ నానాత్వాంగీకారము నిష్ఫలమగును; ఒక్కఁడే వ్యాపకుఁడైన ఆత్మ సకలశరీరము లందు అంగీకరించుట యోగ్యము; కర్తృత్వభోక్తృత్వాంగీకారము చేయకుండిన, తనసిద్ధాంతముయొక్క త్యాగమగును; ఏలయన ఇది యణువాది సిద్ధాంతము—జ్ఞానసుఖదుఃఖములు మొదలుకొని పదునాలుగు ఆత్మయొక్కధర్మములు, ఆయాత్మ అణువనియంగీకరించిన, శరీరముయొక్క ఏదేశమందు ఆత్మలేఁడో, ఆదేశము మృతసమానమై యుండవలెను; కాఁబట్టి దానియందు పీడాదికము గాకుండవలసియుండును;

మఱియు నతఁడిట్లు చెప్పును—"ఆత్మ శరీరముయొక్క ఏకదేశమందున్నను, కస్తూరీగంధమువలె వానిజ్ఞానము సకలశరీర మందు వ్యాపకమగును; కనుక సర్వశరీరమందు అనుకూలప్రతి కూలసంబంధమును అనుభవించును;" ఆవార్తయు ఘటిల్లదు;

ఏలయన ఇది నియమము— ఏదేశమునందు గుణి యుండునో, ఆదేశమునందే గుణముండును; బాహిరముగా నుండదు; ఎట్లనఁగా—నీలపీతాదిరూపము ఘటాదులకంటె బాహిరము లేదు; కస్తూరియొక్క సూక్ష్మభాగము ఎంతదేశమునందు వ్యాపించునో, అంతదేశమందే సుగంధము గలదు; కనుక కస్తూరీ దృష్టాంతమును ఘటిల్లదు.

ఎచ్చట శ్రుతియందు ఆత్మ, అణువుకన్న అణువనిచెప్పఁబడినదో, అచ్చట ఆత్మ, దుర్విజ్ఞేయుఁడను అభిప్రాయముచే అట్లు చెప్పఁబడినది; ఎట్లు అత్యంతాణువస్తువయొక్క జ్ఞానము మందదృష్టిగలపురుషునకు గానేరదో, అట్లు బహిర్ముఖపురుషునకు ఆత్మయొక్క జ్ఞానము గానేరదు; ఈయభిప్రాయమున అణువుకన్నఅణువని శ్రుతియందు చెప్పఁబడినది; అయినను అట్లు చెప్పుటయందు ఆత్మఅణువని శ్రుత్యభిప్రాయము లేదు; [1] వేలయన అనేకస్థానములందు వ్యాపకుఁడని శ్రుతి తానే ప్రతిపాదించుచున్నది.

ఈప్రకారముగా ఆత్మ మధ్యమపరిమాణము, లేక అణువు, లేక నానా అనుట సంభవింపదు.

257. అబాధితమైనట్టి వేదాంతమతమందు
వ్యాపకాత్మ ఒక్కఁడే.

పరిశేషముగా [2] వ్యాపకాత్మ ఒకఁడుగా నున్నాఁడు; వానియందు ధర్మాధర్మసుఖదుఃఖములు, బంధమోక్షములు ఎవ్వఁడేని అంగీకరించిన, ఒకనికి సుఖము, ఒకనికి దుఃఖము, ఒకనికిబం

---

1 "అణోరణీయాన్ మహతోమహీయాన్" ఈశ్రుతికిది యర్థము— పృథివికన్న జలము సూక్ష్మము, మఱియు వ్యాపకము; జలముకన్న తేజము, తేజముకన్న వాయువు, వాయువుకన్న ఆకాశము సూక్ష్మము, మఱియు వ్యాపకము. అట్లు ఆకాశముకన్న ఆత్మ సూక్ష్ముఁడు, మఱియు వ్యాపకుఁడు. ఈయర్థము ఉపదేశసాహస్రియందు భగవంతుఁడయిన భాష్యకారుఁడు చెప్పియున్నాఁడు; కాబట్టి ఆత్మ అణువనుట అనుచితము.

2 అనేకార్థములు ప్రాప్తమయినపిమ్మట అన్నిఅర్థములయొక్క నిషేధమై, అవశిష్టమయిన ఏకార్థమును పరిశేషమందురు.

ధము, ఒకనికిమోక్షము ఇట్టి వ్యవహారము గలుగదు; కనుక సుఖదుఃఖాదికములు బుద్ధిధర్మములని చెప్పఁబడినది.

యద్యపి బుద్ధి జడమగుటవలన దానియందును సుఖదుఃఖాదులు ఘటిల్లవు; తథాపి ఆత్మయొక్క ధర్మముగాదను నభిప్రాయముచే బుద్ధియొక్కధర్మమని చెప్పఁబడినది; అయినను బుద్ధిధర్మమే యని అభిప్రాయము గాదు; ఏలయన—బుద్ధియును, సుఖదుఃఖములును ఆత్మయం దధ్యస్తములు; ఏవస్తువు దేనియం దధ్యస్తమగునో, ఆవస్తువు దానియందు పరమార్థముచే నుండదు. ఎట్లు రజ్జువునం దధ్యస్తమైన సర్పము, రజ్జువునందు పరమార్థముచే లేదో, అట్లు బుద్ధియును, సుఖాదులును ఆత్మయం దధ్యస్తమగుటవలన ఆత్మయందు పరమార్థముచే లేవు; మఱియు అధ్యస్తవస్తువు దేనికిని ఆశ్రయము గాదు. ఆకల్పితవస్తువులలో ఇంతభేదముగలదు—అజ్ఞానమో, శుద్ధచైతన్యమందు అధ్యస్తము, అంతఃకరణము అజ్ఞానోపహితచైతన్యమందు అధ్యస్తము, మఱియు ధర్మాధర్మసుఖదుఃఖబంధమోక్షాదులు అంతఃకరణోపహితచైతన్యమందు అధ్యస్తములుగా నున్నవి. ఈవిధముగా ఆత్మయందు సుఖదుఃఖాదధ్యాసముయొక్క అధిష్ఠానత్వమునకు అంతఃకరణము ఉపాధియగుటవలన సుఖదుఃఖాదులు అంతఃకరణముయొక్క [బుద్ధియొక్క] ధర్మములని చెప్పఁబడినది.

అంతఃకరణవిశిష్టమందు ధర్మాదికము అధ్యస్తమనఁగూడదు; అనినయెడల, విశేష్యచైతన్యమువలె విశేషణమైన అంతఃకరణము గూడ అధిష్ఠానమగును; ఆయంతఃకరణము తాను మిథ్య, మిథ్యావస్తువు అధిష్ఠానమగుట ఘటిల్లదు; కనుక ఆత్మ

యందు ధర్మాదధ్యాసమునకు అంతఃకరణము విశేషణము గాదు; ఉపాధిగానే యున్నది.

ఉపాధి కిది స్వభావము—తాను తటస్థమై, యెంతదేశమందు తాను ఉండునో, అంతదేశమందుండు వస్తువును తన కన్నవేఱుగా చూపును; విశేషణమున కిది స్వభావము—ఎంతదేశమందు తాను ఉండునో, అంతదేశమందుండు వస్తువును తన సహితముగా చూపును. ఉపాధిమంతమును ఉపహితమని, విశేషణవంతమును విశిష్టమని యందురు.

ఈవిధముగా ఎంతదేశమందు అంతఃకరణము గలదో, అంతదేశమందుండు చైతన్యమాత్రమందే అధిష్ఠానత గలదు; అంతఃకరణమందు లేదు. ఆ యంతఃకరణము అజ్ఞానోపహిత చైతన్యమందు అధ్యస్తము; విశిష్టమందుఁగాదు.

ఈరీతిగా అధ్యస్తమైన ధర్మాదికమునకు అధిష్ఠానము ఆత్మ, మఱియు అధిష్ఠానత్వమునకు ఉపాధి అంతఃకరణముగానున్నది; కాఁబట్టి ధర్మాదికము బుద్ధియొక్క ధర్మమందురు. తద్ధర్మాదికము అవివేకమువలన అంతఃకరణము, మఱియు ఆత్మ ఈ రెంటియందు ప్రతీత మగుచున్నది; అందువలన అంతఃకరణ విశిష్టుఁడై, ప్రమాత ఎవఁడు గలఁడో, తద్ధర్మమందురు; తద్ధర్మాదికము అంతఃకరణధర్మము గానీ, లేక ప్రమాతృధర్మము గానీ, లేక రజ్జుసర్పస్వప్నపదార్థగంధర్వనగరాదులవలె దేనికిని ధర్మములుగాకపోనీ, సర్వప్రకారములను ఆత్మధర్మము గాదు; ఇది తాత్పర్యము.

ఆత్మయందు అధ్యస్తమైనను, ఆత్మయొక్క ధర్మము గాదు; ఏలయన— ఏ వస్తువు దేనియందు అధ్యస్తమగునో, ఆ వస్తువు

దానియందు పరమార్థముచేత లేదు; కాబట్టి రాగద్వేషములు, ధర్మాధర్మములు, సుఖదుఃఖములు, బంధమోక్షములు వీనిచేత రహితుఁడై, ఒక్కఁడై, వ్యాపకుఁడైన ఆత్మయందు ఏధర్మమును అసంభవము.

258. ఆత్మ సద్రూపుఁడు.

ఆత్మ సత్తుగా నున్నాఁడు; ఏలాగుననఁగా— త్రికాలాబాధ్యపదార్థమును సత్తందురు; సకలపదార్థములయొక్కయు, తన్నివృత్తియొక్కయు అధిష్ఠానము ఆత్మ, వానిని బాధితమని నపుడు, వానినివృత్తి యంగీకరింపవలసివచ్చును; వానికి నివృత్తి గలదన్ననో, వానికిని, తన్నివృత్తికిని అధిష్ఠానము ఇతరము గావలయును; శూన్యమందో, నివృత్తి గానేరదు; ఇంక ఏయధిష్ఠానమందు నివృత్తి యంగీకరించినాఁడో, దానికిని వేఱొక్క అధిష్ఠానము అంగీకరింపవలయును; ఈరీతిగా అనవస్థ యగును

ఆత్మనివృత్త్యంగీకారము ఎవ్వఁడు చేయునో, వానినడుగవలయును— ఆత్మనివృత్త్యనుభవము ఎవఁడైన చేసినాఁడా? లేఁడా?

అనుభవము చేసినాఁడనుమాట ఘటిల్లదు; ఏలయన— ఎవ్వఁడు అనుభవము చేయువాఁడో, వాఁడే ఆత్మ, అందువలన వానికి తనస్వరూపనివృత్త్యనుభవము తనశిరశ్ఛేదనానుభవసమానముగా నున్నది.

మఱియు "ఆత్మయొక్కనివృత్తియో, యగుచున్నది; కాని, అనుభవము ఎవనికిని లేదు;" అనుటయు ఘటిల్లదు; ఏలయన—ఏవస్తువు ఎవ్వఁడును అనుభవింపఁడో, ఆవస్తువు వంధ్యాపుత్రసమానము.

ఈరీతిగా ఆత్మయొక్క నివృత్తియనుట ఏరీతిగాను సిద్ధింపదు; అందువలన ఆత్మ సత్తుగా నున్నాఁడు.

259. ఆత్మ చిద్రూపుఁడు.

ఆత్మ చిత్తుగా [1] నున్నాఁడు; అలుప్తప్రకాశరూపజ్ఞానమును చిత్తందురు; ఆత్మను అప్రకాశరూపుఁడని అంగీకరించినయెడ, అనాత్మ ఘటాది జడవస్తుప్రకాశము ఎన్నటికిని ఘటిల్లదు.

అంతఃకరణేంద్రియములచే ప్రకాశమగుననుట ఘటిల్లదు; ఏలయన— ఎట్లు పరిచ్ఛిన్నమగుటవలన ఘటాదిపదార్థములు కార్యములో, అట్లు అంతఃకరణేంద్రియములును పరిచ్ఛిన్నములగుటవలన కార్యములు, ఏది కార్యమో, అది ఘటాదికమువలె జడము, అట్లు అంతఃకరణేంద్రియములును కార్యములగుటవలన జడములు, వానివలన ఏవస్తువుయొక్కయు ప్రకాశము ఘటిల్లదు.

ఒకానొకఁడిట్లనును—"ఆత్మ ప్రకాశరూపుఁడు గాఁడు; మఱేమనఁగా జడుఁడు; వానియందు జ్ఞానగుణము గలదు; ఆ జ్ఞానగుణముచే ఆత్మయొక్కయు, అనాత్మయొక్కయు ప్రకాశమగుచున్నది." వాని నడుఁగవలయును—ఆత్మయొక్క జ్ఞానగుణము నిత్యమా? అనిత్యమా?

నిత్యమనినట్టయిన, ఆ జ్ఞానము ఆత్మయొక్క స్వరూపముగా సిద్ధమగును; ఏలయన ఇదినియమము— ఏది ఆత్మకన్న

---

1 అలుప్తప్రకాశమును చిత్తందురు; చైతన్యరూపజ్ఞానముయొక్క లోపము కాదు. దీనిప్రతిపాదనమందు ఇదిశ్రుత్యర్థము—"ద్రష్టయొక్క స్వరూపభూతమయిన దృష్టిలోపము కాదు. అవినాశియగుటవలన."

భిన్నమో, అది అనిత్యము; అట్లు జ్ఞానమును ఆత్మకన్న భిన్నమనిన, అది అనిత్యమేయగును; నిత్యమని అంగీకరించి, ఆత్మకన్న భిన్నమనిచెప్పుట ఘటిల్లదు; అనిత్యమనిన, ఘటాదికమువలె జడమగును; కాఁబట్టి జ్ఞానము నిత్యము; మఱియు ఆ నిత్యజ్ఞానము ఆత్మయొక్క స్వరూపమె.

మఱియు జ్ఞానము అనిత్యమని యంగీకరించిన, ఆత్మయందు ఒకానొకప్పుడు ఉండును; ఒకానొకప్పుడు ఉండదు; దానివలన నది ఆత్మకన్న భిన్నమని సిద్ధమగును; నిత్యమనిన, ఆత్మకన్న భిన్నముగానేరదు; ఏలయన— ఏది గుణమో, అది ఆగమాపాయి [1] యగుటవలన గుణియందు ఒకప్పుడు ఉండును; యొకప్పుడు ఉండదు; ఎట్లనఁగా— వస్త్రముయొక్క నీలపీతాది గుణము వస్త్రమునందు ఒకప్పుడు ఉండును; ఒకప్పుడు ఉండదు; జ్ఞానము నిత్యమగుటవలన అట్లు ఆగమాపాయికాదు; గనుక జ్ఞానము ఆత్మయొక్క స్వరూపమె.

మఱియు జ్ఞానము అనిత్యమనిన, ఇంద్రియములచేత, లేక అంతఃకరణముచేత ఉత్పన్నమగునని చెప్పవలయును; అదియో, ఘటిల్లదు; ఏలయన— సుషుప్తియందు ఉక్తప్రకారముగా జ్ఞానజనకమైన ఇంద్రియాదికము లేకున్నను, సుఖముయొక్కయు, అజ్ఞానముయొక్కయు జ్ఞానమగుచున్నది; ఇట్టిదైన జ్ఞానమును అనిత్యమనుట ఘటిల్లదు; కాఁబట్టి జ్ఞానము నిత్యము; జ్ఞానమును విడిచి ఆత్మ యొప్పటికిని ఉండదు; గనుక ఆజ్ఞానము ఆత్మయొక్క స్వరూపమే; ఎట్లనఁగా—ఉష్ణతను విడిచి, అగ్ని యొప్పటికిని ఉండదు; గనుక ఆ ఉష్ణత అగ్నియొక్క స్వరూపమే; ఏది ఆగ

1 ఉత్పత్తినాశములుగలది.

మాపాయియగునో, అది గుణమగును; ఉష్ణతయు, జ్ఞానమును ఆగమాపాయులు గామివలన అవి అగ్నియొక్కయు, ఆత్మ యొక్కయు స్వరూపములుగా నున్నవి.

ఉత్పత్తినాశములు అంతఃకరణవృత్తికగును; జ్ఞానమునకుఁ గావు; ఆత్మస్వరూపభూతమయిన జ్ఞానము వ్యవహారమునకు హేతువు గాదు; జ్ఞానసహితవృత్తి, లేక వృత్తిసహితజ్ఞానము వ్యవహారమునకు హేతువు; ఇది అవచ్ఛేదవాదముయొక్క మార్గము; ఆభాసవాదమందో, ఆభాససహితవృత్తివలన వ్యవహారమగుచున్నది; సాక్షాంశము ఆభాసద్వారమున; లేక సాక్షాద్వృత్తిద్వారమున ఆత్మస్వరూపజ్ఞానముచేతనే సకలవ్యవహారము సిద్ధమగుచున్నది; అన్యప్రకారముచేతఁ గాదు.

ఈరీతిగా సర్వమునకు ప్రకాశకుఁడై, జ్ఞానస్వరూపుఁడై, ఆత్మ యున్నాఁడు; అందువలన ఆత్మ చిత్తుగా నున్నాఁడు.

260 ఆత్మ ఆనందరూపుఁడు.

ఆత్మ ఆనందరూపుఁడుగా నున్నాఁడు; ఆత్మ ఆనందరూపుఁడు గాఁడేని, విషయసంబంధమువలన స్వరూపానందము యొక్క భానమేది గలదో, అది గాకుండవలెను; ఏలయన— విషయమందో, ఆనందము లేదు; ఈసంగతి మొదలే చతుర్థతరంగమందు చెప్పఁబడినది; ఇదియునుగాక విషయమందు ఆనందమున్నపక్షమందు ఒకేవిషయముచేత ఒకపురుషునకువలె ఎల్లరకును సుఖమే గావలయును; అట్లగుటలేదు; ఎట్లనఁగా— అగ్ని

స్పర్శమువలన అగ్నికీటమునకు, సర్పసింహాములను చూచుటవలన సర్పసింహస్త్రీలకు ఆనందమగును; ఇతరునకుఁ [1] గాదు.

సిద్ధాంతప్రకారమందో, ఎప్పుడు అగ్నికీటమునకు అగ్ని స్పర్శేచ్ఛ గలుగునో, అప్పుడు దానికి చంచలమయిన బుద్ధియందు ఆనందభానము గలుగదు; అగ్నిసంబంధమువలన ఋణమాత్రము ఇచ్ఛ దూరమగుటచే బుద్ధి నిశ్చలమగును; ఆ నిశ్చలమైన బుద్ధియందు స్వరూపానందభానము కలుగుచున్నది; ఇతరునకు అగ్నిసంబంధేచ్ఛ లేదు; అన్యపదార్థేచ్ఛ గలదు; ఆ యిచ్ఛ అగ్నిసంబంధమువలన దూరము గానేరదు; కనుక ఇచ్ఛాసహితచంచలబుద్ధియందు అగ్నిసంబంధమువలన వానికి స్వరూపానందభానము గానేరదు.

దానియందు ఈశంక గలుగుచున్నది— ఇచ్ఛారూపాంతఃకరణవృత్తియో, విషయప్రాప్తివలన నశించును; అన్యవృత్తియుత్పత్తికి వీదియు నిమిత్తము లేదు; కనుక అన్యవృత్తియొక్క యుత్పత్తి గాలేదు; అన్యవృత్తిలేక స్వరూపానందభానము గానే

---

1 ఎందువలన ఒకేవిషయముచేత కొందఱికి సుఖమును, కొందఱికి దుఃఖమును గలుగునో, అందువలన విషయము ఇచ్ఛారహితపురుషునకుఁగాని, ఇచ్ఛాసహితపురుషునకుఁగాని నియమముచేత సుఖహేతువు గాదు; ఆయిన విషయము, ఇచ్ఛాసహితపురుషునకు తనప్రాప్తిచేత ఇచ్ఛాతిరస్కారమువలన అంతర్ముఖమైనవృత్తియందు ప్రియమోదప్రమోదములయొక్క పర్యాయరూపమైన ఆత్మస్వరూపానందమయొక్క ప్రతిబింబమునందు నిమిత్తమాత్రమగుచున్నది; కనుక విషయమందలి ఆనందకారణత సవ్యభిచారముగా నున్నది. అచ్చట విషయప్రాప్తివలన, లేక ఏకాంతదేశమయొక్క సేవనమువలన అగుపట్టి ఇచ్ఛాభావము ప్రతిబింబరూపసుఖమునకు నిమిత్తకారణముగా నున్నది; ఆత్మ ఆనందరూపుఁడుగాఁడేని, అంతర్ముఖవృత్తియందయిన ఆనందము గాఁగూడదుగదా!

రదు; ఈరీతిగా స్వరూపానందము సిద్ధింపదు; విషయమందే ఆనందము సిద్ధించును ?

ఆశంక ఘటిల్లదు; ఏలయన— ఇచ్ఛారూపవృత్తియొక్క అభావము గానీ, లేక సద్భావము గానీ, దానియందు ఆనందము ప్రకాశింపదు; ఏలాగుననగా— ఇచ్ఛారూపవృత్తి రాజసము, అభావవృత్తి తామసము, ఆనందప్రకాశమో, సాత్త్వికవృత్తి యందుఁ గావలెను; ప్రాప్తమయిన వాంఛితపదార్థస్వరూపమును విషయము చేయుటకొఱకు ఉత్పన్నమయిన జ్ఞానరూపమగు వృత్తి సాత్త్వికము, ఆ సాత్త్వికవృత్తియందు ఆనందభానము గలుగుచున్నది; యద్యపి ఆ జ్ఞానరూపవృత్తి బహిర్ముఖము, అంతఃకరణోపహితచైతన్యస్వరూపమగు ఆనందముయొక్క గ్రహణము ఆ వృత్తిచేతఁ గానేరదు; తథాపి ఆ వృత్తిచేత విషయోపహిత చైతన్యస్వరూపానందముయొక్క భానము కలుగును; ఆ విషయోపహితచైతన్యము అంతఃకరణోపహితచైతన్యరూపాత్మకన్న భిన్నముగాదు; ఈలాగు విషయమునందు ఆత్మానంద భానము చెప్పఁబడినది. ఆ జ్ఞానరూపవృత్తికి ఆత్మానందప్రాప్తికొఱకు విషయముతో నేత్రాదులయొక్క సంబంధము నిమిత్తకారణముగా నున్నది.

లేక ఆ ప్రసంగమందు జ్ఞానరూపబహిర్ముఖవృత్తికన్న అన్యమయిన అంతర్ముఖవృత్తి [1] యగును; దానియందు అంతఃకరణోపహితచైతన్యస్వరూపానందముయొక్క భానమగును; తద్వృత్త్యుత్పత్తియందు ఇచ్ఛాదులవృత్తియొక్క అభావమే

1 ఏకాగ్రతాయుక్తమైన సాత్త్వికవృత్తిని ప్రసంగానుసారముగ ప్రియవృత్తి, మోదవృత్తి, లేక ప్రమోదవృత్తి యందురు.

నిమిత్తము; ఎట్లు ఏకాంతదేశమందుండు ఇచ్ఛారహితుఁడైన ఉదాసీనపురుషునికి బహిర్ముఖమైన జ్ఞానరూపవృత్తి లేనందున ఆనందభానమగునో, అట్లు వాంఛితవిషయలాభమువలన కలిగినట్టి ఇచ్ఛా వృత్త్యభావరూపనిమిత్తముచేత ఆనందమును గ్రహించునట్టి అంతర్ముఖవృత్తి యగును; ఆ వృత్తిద్వారమున అంతఃకరణోపహితానందముయొక్క గ్రహణమగును; ఆ స్వరూపానంద గ్రహణమును, విషయజ్ఞానమును అత్యంతావ్యవహితములగుటవలన పురుషునకు ఇట్టి భ్రాంతియగును— "నేను విషయమునందు [1] ఆనందము ననుభవించితిని." ప్రథమపక్షముకన్న

---

1 ఎట్లు శ్వానము, ఎముకను కొఱికి, దానిచేత నలగిన తననోటియొక్క ఇగురులనుండి వెడలుర క్తమును నాకి, ఈరుధిరము నాకు ఎముకనుండి వచ్చినదనుకొనునో, అట్లు వాంఛితవిషయప్రాప్తిరూపనిమిత్తమువలన ఇచ్ఛానివృత్తిద్వారమున అంతర్ముఖమయిన వృత్తియందు ప్రతిబింబితస్వరూపానందమును యొక్క అనుభవముచేసి, నేను విషయమందు ఆనందానుభవము చేసితినని అవివేకిపురుషునకు భ్రాంతి యగుచున్నది; ఈభ్రాంతిచేత వాఁడు మఱియును అధికాధికవిషయప్రాప్తికొఱకు ప్రయత్నము చేయుచున్నాఁడు; వివేకపురుషునకు ఉక్తభ్రాంతి లేదు; కనుక వాఁడు నిరుపాధికానందప్రాప్తికొఱకు వేదాంతవిచారాది ప్రయత్నము చేయుచున్నాఁడు.

విషయమునందుఁగూడ ఆనందభానము ఏది గలదో, అవియును స్వరూపానందమె; అట్లయినను శ్వానముయొక్క తలయెముకయందుండు దుగ్ధమువలె నిషిద్ధమగుటవలన ఆ విషయానందము గ్రాహ్యముగాదు; మఱేమనఁగా—అనేకవిఘ్నోపద్రవములకును, అపవిత్రతకును హేతువగుటవలన త్యాజ్యముగా నున్నది. మఱియు విషయాభావపూర్వకముగా వేదాంతవిచారాది సాధనములచేత ఏయానందలాభమగునో, అది సువర్ణపాత్రమందుండు దుగ్ధమువలె గ్రాహ్యముగా నున్నది.

[1] ఈపక్షము ఉత్తమము; ఏలయన—విషయజ్ఞానరూపమైన సాత్త్వికవృత్తివలన అంతఃకరణోపహితానందమునకో, భానము ఘటిల్లదు; అయినను, సాత్త్వికవృత్తిచే విషయోపహితానందము యొక్క భానమగును; ఆయానందమునే ఆత్మానందమని తెలియవలెను; ఇట్లు చెప్పినట్టయిన, మార్గమునందు వృత్తిజ్ఞానరూపమైన వృత్తి ఏది గలదో, అదియు సాత్త్వికమగుటవలన దానిచే నృత్తోపహితచైతన్యానందముయొక్క భానము గావలయును; అట్లు సకలజ్ఞేయపదార్థజ్ఞానమువలన సకలజ్ఞేయోపహితచైతన్యానందముయొక్క భానము గావలయును; అదియో; గానేరదు; కాబట్టి అనాత్మవస్తుజ్ఞానరూపమైన బహిర్ముఖవృత్తివలన జ్ఞేయోపహితచైతన్యానందముయొక్క గ్రహణమనుట అశ్రేష్ఠము.

ఈరీతిగా విషయసంబంధమువలన ఆత్మానందభానమగును; ఆత్మ ఆనందరూపుఁడు గాఁడేని, విషయసంబంధముచే ఆనంద భానము గాకుండవలసియుండెను.

మఱియు ఆత్మసంబంధియయిన వస్తువేది గలదో, దానియందు ప్రేమ యగును, సంబంధియందుకూడ సన్నిహితమయిన దానియందు ఎక్కువప్రేమ గలుగును; ఈవిధముగా బాహ్యబాహ్యపదార్థాపేక్షవలన ఆంతరాంతరపదార్థంబునందు అధిక ప్రేమ గలుగును; పరంపరగా ఆత్మసంబంధులయిన పుత్రమిత్రాదులందు ప్రేమ గలుగును; మిత్రునియపేక్షవలన పుత్రునియందు

---

1 విషయాకారవృత్తివలన విషయోపహిత చైతన్యానందముయొక్క భానమగును; ఈప్రథమపక్షముకన్న అన్యమగు అంతర్ముఖవృత్తియందు అంతఃకరణోపహితచైతన్యానందముయొక్క భానమగునను ద్వితీయపక్షము ఉత్తమము. ఈపక్షమే పూర్వము చతుర్థతరంగమందు చెప్పఁబడినది.

అధికప్రేమ గలదు; పుత్రునికన్ను స్థూలశరీరమునందు, స్థూలము కన్న సూక్ష్మమునందు అధికప్రేమ గలదు; ఉక్తములైన పూర్వ పూర్వముకన్న నుత్తరోత్తరము ఆత్మకు సమీపము; ఆత్మ యొక్క ఆభాసము సూక్ష్మశరీరమునందుఁ గలదు; కనుక ఆభాస ద్వారమున ఆత్మకు సూక్ష్మశరీరముతో సంబంధము గలదు; ఆ సూక్ష్మశరీరమునందు ఎక్కువప్రేమ గలదు; ఇట్లు క్రమముగా పూర్వపూర్వము దూరదూరమగుటవలన న్యూనన్యూనప్రేమ యుండును; ఏయాత్మయొక్క సంబంధమగుటవలన ఇతరపదార్థములందును ప్రేమ గలుగునో, ఆయాత్మయందే ముఖ్యప్రేమ గలదు; ఇతరపదార్థమునందు లేదు; ఇట్లు సిద్ధమగుచున్నది.

ఆ ప్రేమ ఆనందమునందు, మఱియు దుఃఖాభావమునందుఁ గలదు; ఇతరమునందుఁ గాదు; ఇతరపదార్థములందును ఏ ప్రేమ గలదో, అదియును ఆనందనిమిత్తముగాను, దుఃఖాభావనిమిత్తముగాను గలదు; కాఁబట్టి ఆనందమునకన్నను, దుఃఖాభావమునకన్నను భిన్నమయిన దానియందు ప్రేమ గలుగదు; ఈరీతిగా అందఱికిని ప్రేమమునకు విషయమయిన ఏయాత్మ గలఁడో; వాఁడు ఆనందరూపుఁడుగాను, దుఃఖాభావరూపుఁడుగాను ఉన్నాఁడు.

కల్పితముయొక్క అభావము అధిష్ఠానరూపము, ఇది సిద్ధాంతము; ఎట్లు కల్పితసర్పముయొక్క అభావము అధిష్ఠాన రజ్జురూపమగునో, అట్లు కల్పితదుఃఖాదులయొక్క అభావము అధిష్ఠానాత్మరూపముగా నున్నది. ఈరీతిగా ఆత్మ ఆనందరూపుఁడుగా నున్నాఁడు.

న్యాయమతమునందు ఆత్మకు ఆనందగుణ మంగీకరింపఁబడినది సమీచీనము గాదు; ఏలయన—ఆనందగుణము నిత్యమని అంగీకరించిన, అది ఆగమాపాయిగామివలన గుణమని సిద్ధింపదు; అనిత్యత్వపక్షమందు అనుకూలవిషయేంద్రియసంబంధము వలన ఆనందోత్పత్త్యంగీకారము చేయవలసివచ్చును; సుషుప్తియందో, విషయేంద్రియసంబంధము లేకుండినను ఆనందభానమగును; కాఁబట్టి ఆనందము ఆత్మగుణము గాదు; అది ఆత్మయొక్క స్వరూపమే ఈరీతిగా ఆత్మ సచ్చిదానందస్వరూపుఁడుగా నున్నాఁడు.

261. సచ్చిదానందములు [1] పరస్పర భిన్నములు గావు, ఆత్మ బ్రహ్మరూపుఁడు.

ఆ సచ్చిదానందములు పరస్పరభిన్నములు గావు; మఱేమనఁగా—ఏకముగానే యున్నవి; ఆత్మయొక్క గుణములయిన పక్షమందు, పరస్పర భిన్నములగును; అవి ఆత్మయొక్క స్వరూపముగా నున్నవి; కనుక పరస్పరభిన్నములు గావు.

ఒక్కఁడేయాత్మ నివృత్తిరహితుఁడగుటవలన సత్తందురు; జడముకన్న విలక్షణుఁడై, ప్రకాశరూపుఁడగుటవలన చిత్తం

---

1 ఆరక్తము, ఉష్ణము, ప్రకాశము అనుటచేత ఈమూఁడుశబ్దములు వేఱువేఱుగా కనఁబడుచున్నవి; వానిఅర్థములును వేఱువేఱుగా ప్రతీతమగుచున్నవి; అట్లయినను, ఉక్తమైన మూఁడులక్షణములచే సంపన్నమైనట్టి అగ్నియను పదార్థమొక్కటే. ఆప్రకారముగా సత్తు, చిత్తు, ఆనందము ఈమూఁడుశబ్దములు వేఱువేఱుగా కనఁబడుచున్నను, వానియర్థమును వేఱువేఱుగా ప్రతీతమయినను ఉక్తమైన మూఁడులక్షణములచే సంపన్నమైనట్టి బ్రహ్మమను పదార్థమొక్కటే.

చిదానందములకన్న భిన్నమో, జడము, మఱియు దుఃఖము; కావున చిదానందములకంటె సత్పదార్థమును భిన్నమనిన, దానిని జడరూపమని, దుఃఖరూపమని అంగీకరింపవలసివచ్చును; దుఃఖరూపపదార్థమునకో, సత్తయే లేదు; కావున చిదానందములకంటె భిన్నమనిన, సత్పదార్థమును అసద్రూపమని అంగీకరింపవలసివచ్చును.

సదానందములకంటె భిన్నమయిననో, అసత్తు, మఱియు దుఃఖము; కావున సదానందములకంటె చిత్పదార్థమును భిన్నమనిన, దానిని అసత్తు, మఱియు దుఃఖరూపమనవలసివచ్చును. అసద్రూపము, దుఃఖరూపము ఇట్టిది జడపదార్థముగా నున్నది; కావున సదానందములకంటె భిన్నమనిన, చిత్పదార్థమును జడరూపమనవలసివచ్చును.

సచ్చిత్తులకంటె భిన్నము అసత్తు. మఱియు జడము; కాఁబట్టి సచ్చిత్తుల కంటె ఆనందపదార్థము భిన్నమనిన, దానిని అసజ్జడమనవలసివచ్చును; అసజ్జడ పదార్థములు దుఃఖరూపములే; కావున సచ్చిత్తులకంటె భిన్నమనిన, ఆనంద పదార్థమును దుఃఖరూపమనవలసివచ్చును.

ఆ సదసచ్చిదచిత్సుఖాసుఖపదార్థములయిననో, పరస్పరవిరోధులుగా నున్నవి; కాఁబట్టి సత్పదార్థమును అసద్రూపమని, చిత్పదార్థమును జడరూప మని ఆనందపదార్థమును దుఃఖరూపమని అంగీకరించినపక్షమందు, అగ్నిని శీతల మని, మిత్రుని శత్రువని అంగీకరించిన న్యాయమున ఉపహాస్యాస్పదమగును.

ఏలాగుననఁగా—ఆత్యంతోష్ణమైన పదార్థమునకు పేరు అగ్ని, మఱియు ఉష్ణతకు విరుద్ధమైనది శీతలత; ఆట్లు హితచింతనము చేయువానిపేరు మిత్రుఁడు, మఱియు నాశచింతనము చేయువానిపేరు శత్రువు; మిత్రత్వము కన్న విరుద్ధమైనది శత్రుత్వము, కాఁబట్టి అగ్నిని శీతలమని మిత్రుని శత్రువని అనుటకు ఉపహాసముదప్ప ఇంకొక్కటి ఫలము లేనేలేదు.

ఈరీతిగా సత్తు, చిత్తు, మఱియు ఆనందము ఇవి మూఁడు ఒక బ్రహ్మము యొక్క లక్షణములగుటవలనను, వానిని వేఱువేఱుగా అంగీకరించుటయందు ఉపహాసదోషప్రాప్తియగుటవలనను పైఁజెప్పిన మూఁడులక్షణములుగూడి ఒకటే బ్రహ్మస్వరూపముగా అంగీకరింపవలయును.

దుగు; దుఃఖముకన్న విలక్షణుఁడై, ముఖ్యప్రీతికి విషయమగుట వలన ఆనందమందురు; ఎట్లు ఉష్ణప్రకాశరూపమై, యగ్ని యున్నదో, అట్లు సచ్చిదానందరూపుఁడై, యాత్మ యున్నాఁడు.

మఱియు సచ్చిదానందస్వరూపమునె శాస్త్రంబునందు బ్రహ్మమందురు; కనుక ఆత్మ బ్రహ్మరూపుఁడుగా నున్నాఁడు. వ్యాపకపదార్థమునకు బ్రహ్మమనిపేరు; కావున ఆత్మ బ్రహ్మము కన్న భిన్నుఁడైనపక్షమందు, ఆత్మ దేశముచేత అంతవంతుఁడగును; ఎవనికి దేశముచే నంతము గలదో, వానికి కాలము చేతను అంతము గలదు; ఇది నియమము; ఎవనికి కాలముచే నంతమగునో, వానిని అనిత్యమందురు; అట్లు ఆత్మయు బ్రహ్మము కన్న భిన్నుఁడయినయెడల, అనిత్యుఁడగును; పూర్వోక్తప్రకారముగా ఆత్మను అనిత్యుఁడనఁగూడదు; ఈలాగు ఆత్మ బ్రహ్మము కన్న భిన్నుఁడు గాఁడు.

మఱియు ఆత్మకన్న భిన్నము బ్రహ్మమయినపక్షమందు, బ్రహ్మము అనాత్మయగును; అనాత్మయయిన ఘటాదికపదార్థము ఏదిగలదో, అది జడము; అట్లు బ్రహ్మమును అనాత్మయయినపుడు జడమగును; కనుక ఆత్మకన్నభిన్నము బ్రహ్మమును కాదు; బ్రహ్మము, ఆత్మ ఏకరూపముగానే యున్నవి

ఒక్కఁడేచైతన్యము సర్వప్రపంచమునకును, మాయకును అధిష్ఠానమగుటవలన దానిని బ్రహ్మమందురు; అదేచైతన్యము వ్యష్ట్యవిద్యకును; వ్యష్టిదేహాదికమునకును అధిష్ఠానమగుటవలన దానిని ఆత్మయందురు; తత్పదమునకు లక్ష్యము బ్రహ్మము, త్వంపదమునకు లక్ష్యము ఆత్మ; ఈశ్వరసాక్షి తత్పదమునకు లక్ష్యము, జీవసాక్షి త్వంపదమునకు లక్ష్యము; సమష్టిసంఘా

తోపహితచైతన్యము ఈశ్వరసాక్షి, మఱియు వ్యష్టిసంఘాతోపహితచైతన్యము జీవసాక్షి.

యద్యపి జీవునికిని, ఈశ్వరునికిని ఏకత ఘటిల్లదు; తథాపి జీవసాక్షికిని, ఈశసాక్షికిని ఏకత ఘటిల్లును; ఏలయనఁగా— ఇద్దఱికిని ఉపాధిభేదమువలన భేదము గలదు; గాని, స్వరూపమువలన భేదము లేదు; ఎట్లు ఘటాకాశమునకును, మఠాకాశమునకును ఉపాధిభేదమువలన భేదము గలదో, స్వరూపమువలన భేదము లేదో, అట్లు ఆత్మకును, బ్రహ్మమునకును ఉపాధిభేదమువలన భేదము గలదు; స్వరూపమువలన భేదము లేదు; వస్తువో, ఒక్కటే.

262. బ్రహ్మరూపుఁడైన ఆత్మ అజస్ముఁడు.

ఆ బ్రహ్మరూపుఁడైనఆత్మ అజస్ముఁడుగా నున్నాఁడు; చూడుము—

ఆత్మకు జన్మము అంగీకరించిన, మరణమును అంగీకరింపవలయును; అట్లయినయెడల, ఆత్మ అనిత్యుఁడగును; ఆమాట పరలోకవాది ఆస్తికునకు ఇష్టముగాదు; ఏలయన—ఆత్మ ఉత్పత్తినాశవంతుఁడయినయెడల,కృతనాశాకృతాభ్యాగమమను దోషము [కృతకర్మముయొక్క భోగము లేకయే నాశము, మఱియు పూర్వకర్మము లేకయే సుఖదుఃఖములభోగము] ప్రాప్తమగును; అందువలన కర్మవాదిగూడ ఆత్మ కర్తభోక్తయని యంగీకరించినను, జన్మనాశరహితుఁడుగానే యంగీకరింపవలయును.

మఱియు హేతువులేక దేనికిని జన్మము గానేరదు; కావున ఆత్మజన్మము నంగీకరించునెడ, ఆత్మజన్మమునకు హేతువు

చెప్పవలెను; వీది ఆత్మకు జన్మమునకు హేతువో, దానిని ఆత్మ కన్న భిన్నమని చెప్పవలయును; ఆత్మ భిన్నమైన సర్వపదార్థములు ఆత్మయందు కల్పితములు, అవి ఆత్మజన్మమునకు హేతువనుట ఘటిల్లదు; ఏలయన—కల్పితపదార్థము అధిష్ఠానమునకు హేతువుగాదు; ఎట్లనఁగా—రజ్జువునందు కల్పితమైనసర్పము రజ్జువునకు హేతువు గాదు.

ఒకేరజ్జువునందు నానాపురుషులకు సర్పదండమాలాజల ధారాపృథ్వీరేఖాదుల భ్రాంతి యగును; ఆ భ్రాంతియందు రెండంశములు గలవు; ఇదమ్ [ఇది] అను మొదటిది సామాన్యాంశము, రెండవది సర్పాది విశేషాంశము; వీనిలో—సామాన్యాంశము, విశేషాంశమందు వ్యాపకముగా నున్నది.

ఈసర్పమున్నది, ఈదండమున్నది, ఈమాలయున్నది, ఈరీతిగా సర్పాదిసకలవిశేషాంశములందు సామాన్యమయిన ఇదమంశము వ్యాపకముగ నున్నది; ఇదమంశమును భ్రాంతి హేతువైన రజ్జువుయొక్క సామాన్యజ్ఞానమందురు; ఆ సామాన్యాంశము సత్యముగా నున్నది; రజ్జుజ్ఞానానంతరమును ఇదమంశప్రతీతియగుచున్నది; ఎట్లనఁగా—భ్రాంతికాలమందు ఈసర్పమున్నది; ఈరీతిగా సర్పాదులతోఁగూడి ఇదమంశప్రతీతి యగుచున్నది; అట్లు భ్రాంతినివృత్తికి అనంతరమును ఈరజ్జువున్నది; ఈరీతిగా రజ్జువుతోఁ గూడి ఇదమంశప్రతీతి యగుచున్నది: ఆ యిదమంశము మిథ్యయయినట్టయిన సర్పాది ప్రతీతిగామివలె భ్రాంతినివృత్త్యనంతరము దానియొక్క ప్రతీతిగాఁగూడదుగదా!

ఈరీతిగా ఆ సామాన్యమయిన ఇదమంశము సత్యమై, అధిష్ఠానరజ్జురూపముగా నున్నది; మఱియు పరస్పరవ్యభిచారులయిన సర్పాదివిశేషాంశములు కల్పితములుగా నున్నవి.

అట్లు నామము, రూపము, అస్తి, భాతి, ప్రియము గూడి అయిదు అంశములు సకలపదార్థములందుఁ గలవు; వానిలో—"ఘట" అనునీ రెండక్షరములు నామము, కంబుగ్రీవాది రూపము, ఘటమున్నది అస్తి, ఘటము ప్రతీతమయినది భాతి, ఘటము ఉపయోగముగలది ప్రియము; ఈరీతిగా సర్వపదార్థములందు అయిదు అంశములుగలవు; వానియందు అస్తిభాతి ప్రియములు ఈ మూఁడంశములు సకలపదార్థములందు వ్యాపకములుగా నున్నవి; మఱియు నామరూపములైన రెండంశములు వ్యభిచారులుగా నున్నవి [ఏవస్తువు కొన్నిచోట్ల ఉండునో, కొన్నిచోట్లఉండదో, దానిని వ్యభిచారి యందురు]; ఘటమను నామమును, కంబుగ్రీవాదిరూపమును పటమునందు లేదు; పటమునునామము, మఱియు జాలసదృశరూపము ఘటమునందు లేదు; ఈరీతిగా సకలపదార్థములందు నామరూపాంశములు వ్యభిచారులుగాను, అస్తిభాతిప్రియాంశములు అనుగతములుగాను ఉన్నవి.

ఎట్లు సర్పదండాదికమునందు అనుగతమైన ఇదమంశము సత్యమై, అధిష్ఠానరూపమో, అట్లు సర్వపదార్థములందు అనుగతమయిన అస్తిభాతిప్రియాంశములు సత్యములయి, అధిష్ఠానరూపములు; మఱియు ఆ యస్తిభాతిప్రియాంశములు సచ్చిదానందరూపము లగుటవలన ఆత్మస్వరూపములుగా నున్నవి.

ఈరీతిగా సచ్చిదానందరూపుఁడైన ఆత్మయందు సంపూర్ణనామరూపప్రపంచము కల్పితముగా నున్నది; ఆకల్పితపదార్థ

మేవియు ఆత్మజన్మమునకు హేతువగుట ఘటిల్లదు; కాఁబట్టి ఆత్మ అజన్ముఁడు.

ఇదియునుగాక ఏవస్తువునకు జన్మరూపమైన ఒకవికార మగునో, దానికే [1] సత్త, వృద్ధి, పరిణామము, అపక్షయము, వినాశము ఈయయిదు వికారములు నగుచున్నవి; ఆత్మకు జన్మము లేమివలన ఆయయిదు వికారములును అగుటలేదు; ఈరీతిగా ఆత్మ జన్మాదిషడ్వికారరహితుఁడై యున్నాఁడు.

263. ఆత్మ అసంగుఁడు.

ఆత్మ అసంగుఁడుగా నున్నాఁడు; సంగమనఁగా సంబంధము, అది సజాతీయవిజాతీయస్వగతపదార్థములచే నగును; ఎట్లనఁగా ఘటమునకు అన్యఘటముతో సంబంధము సజాతీయము, ఘటమునకు పటముతో సంబంధము విజాతీయము, స్వగతమని అవయవసంబంధమునకు పేరు, కనుక పటమునకు తంతువులతో సంబంధము స్వగతము; వీనిలో ఆత్మయందు ఏసంబంధము సంభవింపదు—

ఆత్మ రెండు, లేక అనేకములయినపక్షమందు ఒకఆత్మకు వేఱొక్కఆత్మతో సజాతీయసంబంధమగును; ఆత్మ యొకఁడు, వానికి సజాతీయసంబంధము ఘటిల్లదు; మఱియు ఆత్మకన్న

1—1 ఘటో జాయతే [ఘటమగుచున్నది] ఈవ్యవహారమునకు హేతువు జన్మము. దీనియనంతరము 2 "ఘటో జాతః" [ఘటముపుట్టెను] ఇదిసత్త. 3 "వర్ధతే" [దేహమునకు బాలత్వమైనది]ఇదివృద్ధి. 4 "విపరిణమతే" [దేహమునకు యౌవనమైనది] ఇది పరిణామము. 5 "అపక్షీయతే" [దేహము వృద్ధమైనది] ఇది యపక్షయము. 6 "నశ్యతి" [దేహము చచ్చినది]ఇది వినాశము. ఇవి ఆఱువికారములు.

అన్యమగునది అనాత్మ, ఆయనాత్మ మృగజలమువలె ఆత్మయందు కల్పితము, ఆ కల్పితముతో సత్యమైనఆత్మకు సంబంధము ఘటిల్లదు; ఎట్లనఁగా—మృగజలముతో పృథ్వికి సంబంధము ఘటిల్లదు; ఘటిల్లినట్టయిన, శుష్కభూమి ఆర్ద్రీము గావలయును; మఱియు ఆత్మకు అవయవము లుండినపుఁడందు, వానికి స్వగత సంబంధమగును; ఆత్మ నిరవయవుఁడు, కనుక స్వగతసంబంధము ఘటిల్లదు; ఈరీతిగా సంబంధత్రయరహితుఁడగుటవలన ఆత్మ అసంగుఁడుగా నున్నాఁడు.

ఓశిష్యుఁడా! ఈరీతిగా సచ్చిదానందబ్రహ్మరూపుఁడై, జన్మాదివికారరహితుఁడై, అసంగుఁడైన ఆత్మ, నీవుగా నున్నావు. ఇది ప్రథమప్రశ్నకు త్తరము.

264. 252 గత ద్వితీయప్రశ్నకు త్తరము— జగత్కర్త ఈశ్వరుఁడు.

జగత్తునకు కర్త ఎవఁడు? దీనికు త్తరము—ఓయగృధ్నుఁడా! విభువనఁగా వ్యాపకమయిన ఏ చైతన్యము గలదో, తదాశ్రితమై, తద్విషయమైనది మాయ అనఁగా సదసద్వీలక్షణమయిన అద్భుతశక్తి రూపాజ్ఞానము, దానివలన జగదుత్పత్తిస్థితిభంగములు అయినవి. అభిప్రాయ మేమనఁగా—మాయాయుక్త చైతన్యమును ఈశ్వరుఁ డందురు; ఆ యీశ్వరుఁడు [1] జగదుత్పత్త్యాదులకు హేతువుగా నున్నాఁడు. ఇట్లుచెప్పుటవలన

---

1 జగత్తుయొక్క కారణము నానావాదులు నానావిధముగా చెప్పుచున్నారు—

(1) అసత్కారణవాదులు జగత్తునకు కారణము లేదని.

(2) కొందఱు అభావమని.

జగత్తునకు ఎవ్వఁడైన కర్తయున్నాఁడా? లేక జగత్తు తానుగా ఐనదా? దీనికి ఉత్తరము చెప్పితిమి. ఇప్పుడు జగత్తునకు కర్త ఈశ్వరుఁడా? లేక జీవుఁడా? దీనికిని ఉత్తరము చెప్పుచున్నాము—

---

(3) కొందఱు శూన్యమని.

(4) నైయాయికులు పరమాణువని.

(5) కొందఱు కాలమని.

(6) చార్వాకులు స్వభావమని.

(7) పూర్వమీమాంసకులు అదృష్టమని.

(8) ప్రత్యక్షవాదులు యదృచ్ఛయని.

(9) ప్రత్యక్షప్రమాణవాదులు పృథివ్యాదిపంచభూతములని.

(10) సాంఖ్యమతస్థులు ప్రకృతి [ప్రధానము] యని.

(11) యోగులు హిరణ్యగర్భాదిరూపుఁడై యసంగపురుషుఁడని.

(12) కొందఱు కాలాదిసంయోగమని.

(13) కొందఱు పరిణామపురుషుఁడై జీవుఁడని;

(14) కొందఱు బ్రహ్మమని.

ఈవిధముగా జగత్కారణము అనేకవాదులు అనేకవిధముగా చెప్పుచున్నారు; వీనిలో ప్రతిమతమందు దోషము పర్తించుచున్నది. ఏప్రకారమనఁగా—

(1) జగత్తునకు కారణము లేకపోయినట్టయిన, ఘటము కారణము లేకయె, పుట్టవలెను; ఇట్లు అకారణమందు ప్రత్యక్షవిరోధ రూపదోషము పర్తించును.

(2) అభావము కారణమనిన, అభావముచే భావములుగుట ప్రత్యక్ష విరోధదోషమే.

265. జగత్కర్త ఈశ్వరుఁడు సర్వజ్ఞుఁడు, సర్వశక్తిమంతుఁడు, మఱియు స్వతంత్రుఁడు.

జగత్తునకుకర్త ఈశ్వరుఁడు; జగత్తు తనకుతానె గాలేదు;

---

(3) శూన్యము కారణమనిన, బీజము లేకయే ధాన్యము పుట్టవచ్చును; ఇట్లు అసంభవరూపదోషమగును.

(4) నిరవయవమయి, జడమయిన పరమాణువులసంయోగము అసంభావ్యము.

(5) కాలము ఎప్పటికిని ఉండినను, సకలకార్యములు ఎప్పటికిని పుట్టనందున కాలమందు అకారణరూపదోషము సంభవించును.

(6) గొడ్రాలునందు వీర్యముండియుఁ, గర్భమును ఉత్పన్నముచేయు స్వభావముకనఁబడనందున స్వభావముకారణమనుట అనుచితము.

(7) అదృష్టము కారణమనిన, అది జడమగుటవలన ఇట్టికారణముచే ఇట్టికార్యము కావలయుఁనను నిశ్చయము లేకపోవును.

(8) యదృచ్ఛ కారణమనిన, పృథివ్యాదిభూతములచే జగదుత్పత్తి అసంభవము.

(9) జడమగు పృథివ్యాదిభూతములే కారణమనిన, అవియుఁ కారణమును అపేక్షించుటచే స్వకారణము కావాలవు.

(10) జడమయిన ప్రకృతి స్వయముగా ప్రవర్తింపచాలదు.

(11) పురుషుఁడు అసంగుఁడగుటచే ఏప్రకారమునను కారణమగుట ఘటిల్లదు.

(12) కాలాదులు జడమగుటచే అవి కారణము కావాలవు.

(13) జీవుఁడు కారణము కావాలఁడనుట పూర్వమందె చెప్పఁబడినది.

(14) నిర్వికారియైనబ్రహ్మము కారణము కాచాలదు.

ఈవిధముగా మైన కనుపరచిన చతుర్దశమతములందు దోషములున్నవి; మాయావిశిష్టబ్రహ్మము కారణమని చెప్పుటయందు ఏదోషమును లేదు.

కర్తలేక జగత్తయినట్టయిన, కులాలుండులేకయు ఘటము పుట్ట వలయును; అట్లనుటచే జగత్తునకు కర్తగలడనుట సిద్ధమగు చున్నది.

ఇపుడు జగత్కర్త సర్వజ్ఞుడైన ఈశ్వరుడని చెప్పు చున్నాము—ఎవడు ఏకార్యమునకు కర్తయగునో, వాడా కార్యమును, తదుపాదానమును తెలిసి, ఆకార్యము చేయును; అట్లు జగత్కర్తయును జగత్తును, తదుపాదానమును తెలిసి,జగత్తు చేయవలెను; ఎట్లు ఘటోపాదానమృత్తికను తెలిసి, ఘటోత్పత్తి చేయువాడైన కులాలుని ఘటసర్వజ్ఞుడనుచున్నారో, అట్లు జగత్తునకు ఉపాదానమైన మాయను తెలిసి, జగదుత్పత్తి చేయు వాడైన ఈశ్వరుని జగత్సర్వజ్ఞుడనుచున్నారు.

మఱియు ఆయీశ్వరుడు సర్వశక్తిమంతుడుగా నున్నాడు; ఏలయన—అల్పశక్తిమంతుడయిన జీవుడు ఈజగ ద్రచన మనస్సుచే చింతింపనైనను శక్తుడుగాడు; కనుక అద్భుత జగత్తునకు కర్తయయినవాడు అద్భుతశక్తిగలవాడుగా నున్నాడు.

మఱియు ఆ యీశ్వరుడు స్వతంత్రుడుగా నున్నాడు; ఏలయన—ఎవడు న్యూనశక్తిగలవాడో, వాడు పరా ధీనుడు, సర్వశక్తిగలవాడు పరాధీనుడు గాడు.

ఈరీతిగా జగత్తునకు కర్త సర్వజ్ఞుడు, సర్వశక్తి మంతుడు, స్వతంత్రుడుగా నున్నాడు; వానినే ఈశ్వరుడం దురు.

అల్పజ్ఞుడు, అల్పశక్తిమంతుడు, పరాధీనుడయిన వానిని జీవుడందురు. అల్పజ్ఞతాదికము జీవునియందును పరమార్థముచే

నుండుట లేదు; అట్లయినను, అవిద్యాకృతమయిన మిథ్యాల్పజ్ఞ తాదికము జీవునియందు ప్రతీతమగుచున్నది; కనుక జీవునియందు చెప్పఁబడినది. అవిద్యాకృతాల్పజ్ఞతాదికమయొక్క భ్రాంతి వీది గలదో, అదియే జీవునియొక్క జీవత్వమనఁబడియె. ఆ యల్పజ్ఞ తాదికమయొక్క భ్రాంతి ఈశ్వరునియందుఁ గలుగదు; మఱే మనఁగా—మాయాకృతసర్వజ్ఞతాదికము గలదు.

ఈరీతిగా జగత్తునకు కర్త జీవుఁడుగాఁడు; ఈశ్వరుఁడుగా నున్నాఁడు.

266. ఈశ్వరుఁడు వ్యాపకుఁడు, మఱియు నిత్యుఁడు.

ఆ యీశ్వరుఁడు ఏకదేశస్థితుఁడు గాఁడు; సర్వత్రవ్యాపకుఁడుగా నున్నాఁడు; వానిని ఏకదేశస్థితుఁడుగా నంగీకరించుట సంభవింపదు; చూడుము—

ఏవస్తువునకు దేశముచే నంతమగునో, దానికి కాలము చేతను నంతమగును; కనుక అనిత్యమగును; ఏది అనిత్యమగునో, అది కర్తచేత జన్యమగును; కనుక ఈశ్వరునకును కర్త నంగీకరింపవలసివచ్చును; ఈశ్వరునకో, కర్త ఘటిల్లఁడు; ఏలయన—తనకుతాను కర్తయనిన, ఆత్మాశ్రయదోషమగును; ఎచ్చట తానె క్రియకు కర్తయగునో, మఱియు తానెక్రియకు కర్మమగునో, అచ్చట ఆత్మాశ్రయదోష మందురు; ఎట్లు కులాలుఁడు ఘటమునకు కర్త, ఘటము కర్మము; అట్లు కర్తృకర్మములు భిన్నభిన్నములుగావలయును; కర్తృకర్మములు ఒక్కటైనపఁడు ఆత్మాశ్రయదోష మగుచున్నది [కార్యమునకు పేరు కర్మము, కార్యవిరోధికిపేరు దోషము; ఆత్మాశ్రయము కార్యమునకు విరోధియగుటవలన అది దోషమని చెప్పఁబడినది.].

కనుక ఈశ్వరునకు కర్తను అన్యుని నంగీకరింపవలయును; ఆ యన్యకర్తయును ప్రథమకర్తవలె కర్తృజన్యుఁడనియే చెప్పవలయును; వానికిని ఇంకొక్కఁడని చెప్పవలయును; ఆ ప్రథముఁడయిన ఈశ్వరుఁడు ద్వితీయకర్తకు కర్తయనిన, అన్యోన్యాశ్రయదోషమగును[పరస్పరాపేక్ష యన్యోన్యాశ్రయమందురు.].

కనుక తృతీయకర్తను అంగీకరింపవలయును; ఆ తృతీయునకు కర్త ద్వితీయుఁడనిన, మరల అన్యోన్యాశ్రయమగును; ప్రథముఁడనిన, చక్రకదోషమగును; ఎట్లు చక్రమయొక్క భ్రమణమగునో, అట్లు ప్రథమకర్త ద్వితీయజన్యుఁడు, ద్వితీయకర్త తృతీయజన్యుఁడు, తృతీయకర్త ప్రథమజన్యుఁడు అను రీతిగా కార్యకారణభావములకు భ్రమణమగును; చక్రకస్థానమందు సర్వమునకును పరస్పరాపేక్ష యగుటవలన వీరియును కర్త సిద్ధముగాలేదు; అన్యోన్యాశ్రయమునందు పరస్పరాపేక్ష యగుటవలన ఒకదానికి సిద్ధిలేక రెండవదానికి సిద్ధి ఘటిల్లదు.

కనుక ఎట్లు కులాలునకు కర్త కులాలుఁడు తాను ఘటిల్లఁడో, మఱేమనఁగా—వానితండ్రి ఘటిల్లునో, అట్లు ప్రథమేశ్వరునికర్తకు అన్యకర్త చెప్పవలయును; మఱియు కులాలుని తండ్రి తనపుత్రునిచేత ఉత్పన్నుఁడుగాఁడు; వేఱెతండ్రిచేత ఉత్పన్నుఁడగును; అట్లు ద్వితీయకర్త ప్రథమకర్తచేత ఉత్పన్నుఁడుగాఁడు; తృతీయకర్తచేనని చెప్పవలయును; ఆ కులాలుని పితామహుఁడును తనతండ్రిచేత ఉత్పన్నుఁడగును; ఈరీతిగా కర్తృధార ఎన్నటికిని తెగదు; ఎచ్చట కర్తృధారయొక్క ఖండనము లేదో; అచ్చట అనవస్థాదోషమగును; ఇట్లనుటవలన ఈకర్త జగత్తును చేసెనను నిర్ణయము గానేరదు.

అనవస్థాప్రసంగమునందు ఎవ్వనినైనను జగత్తునకు కర్త యని నంగీకరించువిషయమున వీయుక్తియు దొరకకుండును; ఇట్లు యుక్తి కుంఠితమగుటకు వినిగమనవిరహదోషమని పేరు.

థారకు ఎచ్చటనేని విశ్రాంతి నంగీకరించిన, ఏకర్తయందు థారయొక్క అంతమంగీకరింపఁబడినదో, వానినే జగత్తునకు కర్త యని అంగీకరించుట యోగ్యమగును; ఈపక్షమందు పైఁజెప్పఁబడిన, సకలకర్తృసముదాయము నిష్ఫల మగును; ఇట్టి పూర్వోక్తనిరర్థకతాసిద్ధికిని ప్రాగ్లోపదోష మందురు.

ఈరీతిగా ఈశ్వరునకు దేశమువలన అంతము అంగీకరించిన, ఉత్పత్త్యంగీకారము చేయవలసివచ్చును; ఉత్పత్తి అంగీకరించిన, పైఁజెప్పిన ఆత్మాశ్రయాది ఆఱుదోషములు ప్రాప్తములగును; కాఁబట్టి ఈశ్వరునకు దేశముచే అంతము అనఁగూడదు; మఱేమనఁగా ఈశ్వరుఁడు వ్యాపకుఁడు, నిత్యుఁడన వలయును.

267. ఈశ్వరునకును, జీవునకును స్వరూపముచేత భేదము లేదు.

ఆ వ్యాపకుఁడైన యీశ్వరునకును, జీవునకును స్వరూపముచే భేదము లేదు; ఉపాధిభేదముచే భేదము గలదు; ఏలాగున ననఁగా—అవచ్ఛేదవాదమందు మాయావిశిష్టచైతన్యమును ఈశ్వరుఁడందురు; అవిద్యావిశిష్టచైతన్యమును జీవుఁడందురు; ఆభాసవాదమందు ఆభాససహిత మాయావిశిష్టచైతన్యమును ఈశ్వరుఁడందురు; ఆభాససహితావిద్యావిశిష్టచైతన్యమును జీవుఁడందురు; ఆభాసవాదమందు ఆభాససహితమాయకును, ఆభాససహితావిద్యకును భేదము గలదు; చైతన్యమునకుఁ

గాదు; అట్లు అవచ్ఛేదవాదమందు అవిద్యకును, మాయకును భేదము గలదు, చైతన్యమునకుఁ గాదు.

అట్లు ప్రతిబింబవాదములో అజ్ఞానమునందు చైతన్య ప్రతిబింబము జీవుఁడు, మఱియు బింబము ఈశ్వరుఁడందురు; ఈపక్షమందు ఉపాధిభేదము లేకపోయినను, ఇద్దఱికిని ఒకే యుపాధి యుండినను, చైతన్యమునకు స్వరూపముచేత భేదము లేదు; ఒక్కటే చైతన్యమునందు జీవత్వము, ఈశ్వరత్వము ఆరోపితముగా నున్నది; ఈసంగతి ముందు మహావాక్యార్థ విచారమందు చెప్పబడును.

ఓశిష్యుఁడా! జగత్తునకు కర్త సర్వజ్ఞుఁడై, సర్వశక్తిమంతుఁడై, స్వతంత్రుఁడైన ఈశ్వరుఁడుగా నున్నాఁడు. ఆ యీశ్వరుఁడు వ్యాపకుఁడు; వానికిని, జీవునకును విశేషణమాత్రముచేతనె భేదము గలదు; స్వరూపముచే భేదము లేదు.

ఈప్రకారముగా ద్వితీయప్రశ్నకు త్తరము చెప్పితిమి

268. 252—గతతృతీయప్రశ్నకు త్తరము— ముక్తికి హేతువు జ్ఞానము.

ఓయగృధ్రుఁడా! మోక్షమునకు సాధనమేమి? ఈప్రశ్నమున కు త్తరము చెప్పుచున్నాము—

ముక్తికిహేతువు కర్మోపాసనలు గావు; జ్ఞానముగానే యున్నది; ఏలయన—ఆత్మయందు బంధము నిత్యమైనట్టయిన, తన్నివృత్తిరూపమైన మోక్షము జ్ఞానముచేతఁ గాకుండును; కర్మోపాసనలచేతఁ గావలయును; ఆ బంధము నిత్యముగాదు; రజ్జుసర్పన్యాయమున మిథ్య; ఆమిథ్యాబంధముయొక్క నివృత్తి

అధిష్ఠానజ్ఞానముచేతనే ఘటిల్లును; కర్మోపాసనలచేత ఘటిల్లదు; ఎట్లు రజ్జ్వజ్ఞానముచేత ప్రతీతమయిన సర్పము ఏక్రియచేతను దూరముగాదో, రజ్జుజ్ఞానముచేతనే దూరమగునో, అట్లు ఆత్మాజ్ఞానమువలన ప్రతీతమైనబంధము ఏక్రియచేతను దూరముగాదు; ఆత్మజ్ఞానముచేతనే దూరమగుచున్నది.

269. కర్మోపాసనలు ముక్తికి హేతువులుగావు.

కృష్ణాదికర్మముయొక్క ఫలము అన్నాదిక మేదిగలదో, అది అనిత్యము, యజ్ఞాదికర్మఫలమయిన స్వర్గాదికమును [1] అనిత్యము; అట్లు మోక్షము కర్మఫలమనిన, మోక్షమును అనిత్యమగును; ఉపాసనాఫలమనినను, మోక్షమనిత్యమగును; ఏలయన ఉపాసనయు మానసకర్మమే.

270 కర్మఫలపంచకము.

కర్మకర్తకు కర్మమువలన పంచవిధముల యుపయోగము గలదు—మొదటిది ఉత్పత్తి, రెండవది నాశము, మూడవది—ప్రాప్తి, నాల్గవది వికారము, అయిదవది సంస్కారము.

---

1 ఎట్లు ఇది పాపాధిక్యముచే రచితమైన లోకము క్షీణమగునో, అట్లు ఆది పుణ్యాధిక్యముచే రచితమైన లోకమును క్షీణమగును. ఈరీతిగా కర్మరచితోత్తమాధమలోకములను అనిత్యమని ఎంచి, వీనివలన బ్రాహ్మణుడు [బ్రహ్మముగావలెనను నిచ్ఛగలవాడు ముముక్షువు] వైరాగ్యమును పొందును. "కృతమైనకర్మముచే అకృతమైన మోక్షము పొందుట లేదు." ఈయర్థముగల శ్రుతిచేత మఱియు "భావన [ఉపాసన] చేత జన్యమయిన ఫలమునుస్థిరమని అంగీకరించుట యోగ్యముగాదు." అను సురేశ్వరాచార్యులవాక్యముపలన కర్మముయొక్క, లేక ఉపాసనయొక్క ఫలము మోక్షము గాదు.

[ఉత్పత్తినాశప్రాప్తులు ప్రసిద్ధములుగా నున్నవి; అన్యరూప ప్రాప్తికిపేరు వికారము.] సంస్కారము ద్వివిధము—మలము యొక్కనివృత్తి, మఱియు గుణముయొక్కఉత్పత్తి; ఈయయిదు ప్రకారములయిన ఉపయోగములు కర్మముచేతఁ గలవు; ఆ యుపయోగములందు ముముక్షువునకు ఏయుపయోగము ఘటిల్లదు. చూడుము—

(1) ఎట్లు కులాలకర్మమువలన కులాలునికి ఘటోత్పత్తి రూపోపయోగ మగునో, అట్లు ముముక్షువునకు కర్మమువలన మోక్షోత్పత్తిరూపోపయోగము గలుగదు; ఏలయన—మోక్షము అనర్థనివృత్తిరూపము, మఱియు పరమానంద ప్రాప్తిరూపము; దానిలో—రజ్జువునందు సర్పనివృత్తిన్యాయమున అనర్థనివృత్తి[1] ఆత్మయందు నిత్యసిద్ధమే; మఱియు ఆత్మ పరమానందస్వరూపుఁడగుటవలన గృహాస్థితనిధిన్యాయమున పరమానందప్రాప్తియును ఆత్మయందు నిత్యసిద్ధము[2]; ఈరీతిగా స్వభావసిద్ధమైన మోక్షముయొక్క ఉత్పత్తి, కర్మమువలన ఘటిల్లదు; ఏవస్తువు పూర్వసిద్ధము గాదో, దానిఉత్పత్తి కర్మముచేత నగును; సిద్ధవస్తువున కుత్పత్తి సంభవింపదు; వేదాంతశ్రవణ

1 ఎట్లు రజ్జువునందు సర్పాభావరూపనివృత్తి నిత్యసిద్ధమో, అట్లు ఆత్మయందు కార్యసహితాజ్ఞానాభావరూపనివృత్తి నిత్యసిద్ధము.

2 ఎట్లు విస్మృతకంఠమణియొక్క ప్రాప్తి, లేక గృహనిక్షిప్తనిధి ప్రాప్తి నిత్యసిద్ధమో, అట్లు నిజరూపమగు పరమానందముయొక్క ప్రాప్తి నిత్యసిద్ధము.

మును ముముక్షువునకు మోక్షోత్పత్తినిమిత్తము చెప్పలేదు; మఱేమనఁగా—"ఆత్మ నిత్యముక్తుఁడు, నాకు కించిన్మాత్రమును కర్తవ్యము లేదు;" అను వార్తను తెలియుటకొఱకే శ్రవణము విధింపఁబడినది; ఇట్లు తెలిసికొనినపుడు కర్తవ్యభ్రాంతి దూరమగుచున్నది; కనుక వేదాంతశ్రవణానంతరమును ఎవ్వనికి కర్తవ్యము ప్రతీతమగునో; వాఁడు తత్త్వము తెలియనివాఁడని [1] తెలియవలెను; ఈకారణము చేతనే నిత్యనివృత్తమైన అనర్థముయొక్క నివృత్తి, మఱియు నిత్యప్రాప్తమైన ఆనందముయొక్క ప్రాప్తి వేదాంతశ్రవణఫలమని శ్రీమత్సురేశ్వరాచార్యుల చేత నైష్కర్మ్యసిద్ధియందు చెప్పఁబడినది.

(2) ఎట్లు ప్రహారకర్తకు దండప్రహారరూపకర్మముచేత ఘటభంగరూపమైన ఉపయోగమగునో; అట్లు ముముక్షువునకు కర్మమువలన ఏపదార్థముయొక్కయు నాశరూపమైన యుపయోగము ఘటిల్లదు; ఏలయన అన్యపదార్థముయొక్క నాశమో, ముముక్షువునకు

---

1 ఇచ్చట ఈస్మృతివచనము గలదు—

జ్ఞానామృతేన తృప్తస్య కృతకృత్యస్య యోగినః,
నైవాస్తి కించిత్కర్తవ్యమస్తిచేన్న స తత్త్వవిత్. 1

దీనియర్థము—జ్ఞానరూపామృతముచేత తృప్తుఁడు, మఱియు అందువలననే కృతకృత్యుఁడు [కృతార్థుఁడు] అయిన యోగి [జ్ఞాని]వానికి మోక్షార్థము, లేక జ్ఞానార్థము కించిత్తును కర్తవ్యము లేదు; మఱియు ఎవ్వనికి కర్తవ్యము గలదో, వాఁడు తత్త్వవేత్తగాఁడు.

వాంఛితము లేదు; బంధనాశమే కర్మోపయోగమని చెప్పవలయును; ఆ బంధము ఆత్మయందు పరమార్థముచేత లేదు; మఱేమనఁగా మిథ్యాప్రతీతమగును; ఆ మిథ్యాప్రతీతబంధముయొక్క నాశము కర్మముచేత ఘటిల్లదు; ఆత్మజ్ఞానముచేతనే ఘటిల్లును.

(3) ఎట్లు గమనరూపకర్మమువలన గ్రామప్రాప్తిరూపోపయోగము పాంథునకు అగునో, అట్లు మోక్షప్రాప్తిరూపోపయోగము కర్మముచేత ముముక్షువునకు ఘటిల్లదు; ఏలయన ఆత్మ నిత్యముక్తుఁడు, వానికి మోక్షప్రాప్తి ఘటిల్లదు; ఎవనికి బంధమయినదో, వానికి మోక్షప్రాప్తి ఘటిల్లును; ఆత్మయందో, బంధముండుట లేదు [పరమార్థముచే లేదు].

(4) ఎట్లు పాకరూపకర్మమువలన అన్నముయొక్క వికారరూపమయిన [1] ఉపయోగము పాచకునకు [2] అగునో, అట్లు ముముక్షువునకు కర్మమువలన వికారరూపోపయోగము ఘటిల్లదు; ఏలయన—ముముక్షువునకు ఏవికారముయొక్క అపేక్షయు లేదు; ఆత్మయందు ప్రథమము బంధమును అంగీకరించి, మోక్షదశయందు చతుర్థ్యాదివిలక్షణరూపప్రాప్తి నంగీకరించినయెడ, ఆ ప్రాప్తిరూపవికారము కర్మోపయోగము ముముక్షువునకు ఘటిల్లును; ఆయన్యరూపప్రాప్తియో, బంధరహితుఁడై, అరూపుఁడైన ఆత్మయందు అంగీకరింపఁబడలేదు.

---

1 పూర్వరూపమును విడిచి, అన్యరూపప్రాప్తిని వికారమందురు.

2 పాచకుఁడు [వంటవాఁడు]

(5) సంస్కారరూపోపయోగమును ముముక్షువునకు కర్మముచేత ఘటిల్లదు; ఏలాగుననఁగా—

(1) ఎట్లు వస్త్రక్షాలనరూపకర్మముచే [1] మలనివృత్తి యను సంస్కారరూపోపయోగము రజకునికి అగునో, అట్లు మలనివృత్తియను సంస్కారరూపోపయోగము ముముక్షువునకు కర్మముచేతఁ గానేరదు; ఏలయన– అన్యముయొక్క మలనివృత్తియో, ముముక్షువునకు వాంఛితము గాదు; ఆత్మమలనివృత్త్యపేక్ష చెప్పవలెను; ఆత్మయో, నిత్యశుద్ధుఁడు, వానియందు మలము లేదు; యద్యపి అంతఃకరణస్థితమైన పాపరూప మలనివృత్తికర్మోపయోగము ఘటిల్లుచున్నది; తథాపి ప్రస్తుతము శుద్ధాంతఃకరణవంతుఁడైన ముముక్షువు యొక్క విచారము చెప్పుచున్నాము; వాని అంతఃకరణమందు పాపము లేదు; అందువలన వానికి పాపనివృత్తిరూపోపయోగము లేదు; మఱియు అజ్ఞానరూపమలము ఆత్మయందుండినను, దానినివృత్తి కర్మముచేతఁ గానేరదు; ఏలయన అజ్ఞానమునకు విరోధి జ్ఞానము, కర్మము గాదు.

(2) ఎట్లు కుసుంభమందు వస్త్రమజ్జన [2] రూపకర్మముచేత వస్త్రమునందు రక్తగుణోత్పత్తి యను సంస్కారరూపోపయోగము వస్త్రకారునికగునో, అట్లు గుణోత్పత్తిరూపసంస్కారమును ముముక్షువునకు కర్మముచేత కానేరదు; ఏలయన—అన్య విషయమందు

1 కడుగుట. 2 ముంచుట.

గుణోత్పత్తి ముముక్షువున కుపయోగింపదు; ఆత్మయందే గుణోత్పత్తిగావలెనని చెప్పవలసివచ్చును; ఆయాత్మ నిర్గుణుఁడు, వానియందు గుణోత్పత్తి ఘటిల్లదు.

ఈవిధముగా కర్మఫలము పంచప్రకారములగును; ఎక్కువ గాదు; ఆ పంచప్రకారఫలమును ముముక్షువునకు కర్మమువలన ఘటిల్లదు; కాఁబట్టి కర్మమును వదలి, జ్ఞానసాధనమయిన శ్రవణాదికమునందే ముముక్షువు ప్రవృత్తుఁడగును; ఉపాసనయు మానసకర్మముగా నున్నది; కనుక దానిఖండనమునందు పృథగ్యుక్తి చెప్పలేదు.

ఈరీతిగా కర్మము, లేక ఉపాసన మోక్షమునకు హేతువు గాదు; మఱేమనఁగా కేవలజ్ఞానమే మోక్షమునకు హేతువు.

271. ఆక్షేపము—కర్మోపాసనలు, జ్ఞానమునకును మోక్షమునకును హేతువు?

ఒకానొకఁడు [1] కర్మోపాసనాసహితజ్ఞానమును మోక్ష హేతువని అంగీకరించి, దానియందు దృష్టాంతములను చెప్పియున్నాఁడు—

ఎట్లు ఆకాశమందు పక్షికి ఒకపక్షముచే గమనము గానేరదో, రెండుపక్షములచేత నగునో, అట్లు ముముక్షురూపపక్షికి మోక్షలోకమందు జ్ఞానరూపమైన ఏకపక్షముచే గమనము గానేరదు; కర్మోపాసనాజ్ఞానములను రెండుపక్షములు గావల

1 భర్తృహరియని ప్రాచీనవృత్తికారుఁడు [బ్రహ్మసూత్రములకు టీక చేసినవాఁడు] సముచ్చయవాది.

యును; ఉపాసనయు మానసకర్మ మగుటవలన ఉపాసనాసహిత కర్మము ఒకపక్షము, మఱియు జ్ఞానము ఒకపక్షము.

వేఱుదృష్టాంతము— సేతుదర్శనమువలన పాపనాశ మగును; ఆ సేతుదర్శనము ప్రత్యక్షరూపమైనను పాపనాశ రూపమయిన తనఫలమునందు ఎట్లు శ్రద్ధాదినియమాపేక్ష గలిగి యున్నదో, అట్లు బ్రహ్మజ్ఞానమును మోక్షరూపఫలోత్పత్తి యందు కర్మోపాసనలయొక్క అపేక్ష గలిగియున్నది.

మఱియును మూడుము— కేవలజ్ఞానముచేత మోక్ష మంగీకరించువాఁడును జ్ఞానమునకు హేతువయిన కర్మోపాసనలు చేయుచున్నాఁడు; ఏలయన— శుద్ధనిశ్చలమయినట్టి అంతఃకరణ మందు జ్ఞానమగును; ఆ యంతఃకరణము శుభకర్మమువలన శుద్ధ మగును; ఉపాసనవలన నిశ్చలమగును.

మఱియు ఎట్లు కర్మోపాసనలు జ్ఞానమునకు హేతువో, అట్లు జ్ఞానఫలమైన మోక్షమునకును హేతువుగా నున్నవి; ఉదాహరణము— జలసేచనము వృక్షోత్పత్తికిని, ఫలోత్పత్తి కిని హేతువగును; వనవృక్షములయందు జలసేచనము లేకయే ఫలమైనను, మూలమందు జలమున్నది; జలసంబంధము లేక వృక్షము ఎండిపోవును; అట్లు కర్మోపాసనలు జ్ఞానోత్పత్తికిని, జ్ఞానఫలమైన మోక్షమునకును హేతువుగా నున్నవి; కాఁబట్టి జ్ఞానవంతుఁడును కర్మోపాసనలు చేయవలయును.

లేక కర్మోపాసనలు జ్ఞానరక్షణమునకు హేతువులుగా నున్నవి; జ్ఞానవంతుఁడు వానిని త్యజించినట్టయిన, ఉత్పన్న మయిన జ్ఞానము జలములేని వృక్షమువలె నష్టమగును; ఏలాగున ననఁగా— శుద్ధాంతఃకరణమందు జ్ఞానమగును; శుభకర్మము

చేయకుండిన, అంతఃకరణమందు పాపమగును; ఉపాసనలత్యాగము వలన అంతఃకరణము చంచల మగును; ఆ మలినమై, చంచల మయిన అంతఃకరణమందు జ్ఞానముండదు; ఎట్లనఁగా—శుష్క భూమియందు ఉత్పన్న మయిన వృక్షము జీవింపఁజాలదు.

జ్ఞానరక్షణహేతువునందు అన్యదృష్టాంతము—సంస్కారముచేత శుద్ధమయిన స్థానమందు వేదపాఠియైన బ్రహ్మచారి నివసించును; ఆ శుద్ధస్థానము ఏనిమిత్తముచేనైనను మరల అపవిత్రమయినట్టయిన, ఆ స్థానమును బ్రహ్మచారి విడుచును; అట్లు కర్మత్యాగముచే మలినమై, ఉపాసనాత్యాగముచే చంచల మయిన అంతఃకరణమందు జ్ఞానముండదు.

ఈరీతిగా కర్మోపాసనాజ్ఞానములు ఈమూఁడును గూడి 1 మోక్షమునకు హేతువులని అంగీకారము చేయనీ, లేక

---

1 యద్యపి వేదమందును గొన్నిచోట్ల జ్ఞానకర్మములయొక్క సముచ్చయము చెప్పఁబడియున్నది; తథాపి సమసముచ్చయము, మఱియు క్రమసముచ్చయము అను భేదముచే సముచ్చయము రెండువిధములు—

(1) జ్ఞానసాధనములయిన శ్రవణాదికమును, కర్మసాధనమయిన అగ్నిహోత్రాదికమును ఏకకాలమందు అనుష్ఠానము చేయుటకు పేరు సమసముచ్చయము.

(2) మొదలు అంతఃకరణశుద్ధికొఱకు చిజ్ఞాసాపర్యంతము కర్మముచేసి, పెనుక కర్మ విధినిపరిత్యజించి, జ్ఞానసాధనమయిన శ్రవణాదిద్వారమున జ్ఞానసంపాదనము చేయుటకు పేరు క్రమసముచ్చయము.

వీనిలో—సమసముచ్చయము త్యాజ్యము, మఱియు క్రమసముచ్చయము గ్రాహ్యము; ఇది వేదమునొక్క తాత్పర్యము; కనుక ఇచ్చట సమసముచ్చయమునకు ఖండనమగును; క్రమసముచ్చయమునకుఁ గాదు.

కర్మోపాసనలు జ్ఞానరక్షణమునకు హేతువై, కేవలజ్ఞానము మోక్షమునకు హేతువని అంగీకారము చేయనీ, ఈ రెండు ప్రకారములచేతను జ్ఞానవంతునకు కర్మోపాసనలు అవశ్యముగ కర్తవ్యమగును. దీనిని సముచ్చయవాద మందురు. ఇది సమీచీనము గాదు—

272. 271—గత ఆక్షేపమునకు సమాధానము—కర్మోపాసనలకును, జ్ఞానమునకును పరస్పరవిరోధము.

ఎవఁడు దేహముకన్న భిన్నుఁడని ఆత్మను ఎఱుఁగఁడో, వానివలన కర్మము గానేరదు, ఏలయన—జన్మాంతరభోగము కొఱకు కర్మము చేయఁబడినది; దేహము అగ్నియందు దగ్ధమగును; దానికి జన్మాంతరభోగము ఘటిల్లదు; ఈరీతిగా శరీరముకంటె ఆత్మ భిన్నుఁడనుజ్ఞానము కర్మహేతువు; ఆశరీర భిన్నాత్మజ్ఞానమును, కర్తృత్వభోక్తృత్వాయుక్తముగానే కర్మమునకు హేతువు.

"నేను పుణ్యపాపములు కలవాఁడను, పుణ్యపాపముల ఫలము నాకగును;" ఇట్లెవ్వఁడు తలంచునో, వాఁడు కర్మకర్తగానున్నాఁడు; జ్ఞానవంతుఁడట్లు తలంపఁడు; మఱేమనఁగా—నేను పుణ్యపాపములచేతను, సుఖదుఃఖములచేతను రహితుఁడై, అసంగబ్రహ్మరూపుఁడైన ఆత్మగా నున్నాను; ఇట్లు వేదాంత విచారముచే వానికి జ్ఞానము కలిగినది; ఆ జ్ఞానము కర్మమునకు హేతువు గాదు; వ్యత్యస్తమై, విరోధిగా నున్నది; కాఁబట్టి జ్ఞానవంతునిచే కర్మము గానేరదు.

అట్లు కర్తృకర్మఫలముల భేదజ్ఞానము కర్మమునకు హేతువు, ఆ కర్తృకర్మఫలభేదప్రతీతియో, జ్ఞానవంతునకుఁ గానేరదు; మత్రేమనఁగా—సంపూర్ణాత్మస్వరూపమే ప్రతీతమగును; కనుక జ్ఞానవంతునిచేత కర్మము గానేరదు.

భాష్యకారులచేఁగూడ అనేకప్రకారములుగా జ్ఞానవంతునందు కర్మాభావము ప్రతిపాదింపఁబడియె. కర్మమునకును, జ్ఞానమునకును ఫలముచేత విరోధము గలదు; చూడుము—కర్మఫలము అనిత్యమైనస్వర్గాదికము, జ్ఞానఫలము నిత్యమైనమోక్షము; అందువలనను జ్ఞానకర్మములసముచ్చయము ఘటిల్లదు.

మఱియు ఆత్మయందు జాత్యాశ్రమావస్థలయొక్క అధ్యాసము కర్మమునకు హేతువుగా నున్నది; ఏలయన—జాత్యాశ్రమావస్థలకు యోగ్యములయిన భిన్నభిన్నకర్మములు వేదమందు చెప్పఁబడినవి; యద్యపి జాత్యాశ్రమాదyవస్థలు దేహధర్మములు, కర్మికి దేహమందు ఆత్మబుద్ధి గలుగదు; మత్రే మనఁగా—ఆత్మ దేహముకన్న భిన్నుఁడయి, కర్తభోక్తయని కర్మపురుషుఁడు తెలిసికొనును; గనుక జాత్యాదుల ప్రతీతి ఆత్మయందు కర్మికిని ఘటిల్లదు; తథాపి దేహముకన్న భిన్నుఁడయిన ఆత్మయొక్క అపరోక్షజ్ఞానము కర్మికి లేదు; శాస్త్రముచే పరోక్షజ్ఞానము గలదు; మఱియు దేహాత్మయొక్క అపరోక్షజ్ఞానమో, స్వతఃసిద్ధముగానే గలదు; ఈరెండునుగూడి కర్మమునకు హేతువులు; దేహభిన్నాత్మయొక్క అపరోక్షజ్ఞానమయిన పక్షమందు, దేహాత్మయొక్క అపరోక్షజ్ఞానమునకు విరోధియగును; పరోక్షజ్ఞానమునకు అపరోక్షజ్ఞానముచేత విరోధము లేదు; గనుక దేహముకన్న భిన్నుఁడయిన కర్తభోక్తయను

జ్ఞానము, మఱియు దేహమందాత్మబుద్ధి ఈ రెండును ఒకనికే [కర్మికే] ఘటిల్లుచున్నవి.

దృష్టాంతము—మూర్తియందు ఈశ్వరజ్ఞానము శాస్త్రముచేత పరోక్షము, స్వభావసిద్ధమయిన పాషాణబుద్ధి అపరోక్షము; వీనికి పరస్పరము విరోధములేదు; కనుక రెండును ఒకనికే యగును; మఱియు ఎవనికి రజ్జువయొక్క అపరోక్షజ్ఞానమగునో, వానికి అపరోక్షసర్పభ్రాంతి దూరమగును; కర్తృభోక్తృరూపముచేత ఆత్మజ్ఞానము భ్రాంతిరూపముగా నున్నది; విద్వాంసునకు భ్రాంతిలేదు; కావున వానికి కర్మంబునందు అధికారము లేదు; దేహమునందు అపరోక్షబుద్ధియయినపుడు దేహధర్మమయిన జాత్యాదికము ప్రతీతమగును; దేహమందాత్మబుద్ధి విద్వాంసునకుఁ గలుగదు; వానికి బ్రహ్మరూపముచే ఆత్మయొక్క అపరోక్షజ్ఞానము గలదు; కాఁబట్టి జాత్యాశ్రమాదిభ్రాంత్యభావమువలనను, విద్వాంసునకు కర్మాధికారము లేదు.

ఉపాసనయైననో, "నేను ఉపాసకుఁడు, దేవుఁడుపాస్యుఁడు" అను నీబుద్ధిచే నగును; విద్వాంసునకు ఉపాస్యోపాసకభావము ప్రతీతము గానేరదు; మత్తేమనఁగా— "నాయొక్క దేహాదిసంఘాతము, దేవునియొక్క దేహాదిసంఘాతము రెండును స్వప్నమువలె కల్పితములు, చైతన్యమొకటి." ఇది విద్వాంసుని నిశ్చయము, ఈజ్ఞానమునకు ఉపాసనతోడ విరోధము గలదు; కనుక విద్వాంసునందు ఉపాసన ఘటిల్లదు.

పక్షిగమనదృష్టాంతమును ఘటిల్లదు; ఏలయన—పక్షికైననో, రెండుపక్షములు ఏకకాలమందున్నవి; వీనికి పరస్పర

విరోధము లేదు; జ్ఞానకర్మోపాసనలకో, పరస్పరవిరోధము గలదు; అందువలన రెంటికి ఏకకాలమందు స్థితి ఘటిల్లదు.

273. జ్ఞానమందు కర్మోపాసనాపేక్ష లేదు.

సేతుదర్శనదృష్టాంతము సరికాదు; ఏలాగుననఁగా—

సేతుదర్శనము దృష్టఫలమునకు హేతువు గాదు; అది అదృష్టఫలమునకు హేతువు; భోజనఫలమైన తృప్తివలె ఫలము ప్రత్యక్షముగ ప్రతీతమైనపుడు అది దృష్టఫల మనఁబడును; సేతుదర్శనమో, పాపనాశరూపమని శాస్త్రముచేత ఎఱుఁగఁబడినది; శాస్త్రముచేత ఎఱుఁగఁబడినది అదృష్టఫలమందురు; ఎట్లనఁగా—యజ్ఞాదికర్మమునకు స్వర్గాదిఫలము.

ఏది అదృష్టఫలమునకు హేతువగునో, అది తనఫలో త్పత్తికొఱకు శాస్త్రబోధితములైన యావత్సామగ్రితో సహితమై, హేతువగును; కేవలము హేతువు గాదు; సేతుదర్శనమును అదృష్టఫలహేతు వగుటవలన అది శాస్త్రబోధితమైన శ్రద్ధా నియమాదిసహితముగా పాపనాశరూపఫలమునకు హేతు వగును; శ్రద్ధానియమాదిరహితముగ హేతువుగానేరదు.

ఈప్రకారముగా సేతుదర్శనము శ్రద్ధానియమాదికమును అపేక్షించుచున్నది; అట్లు బ్రహ్మవిద్య కర్మోపాసనలను అపేక్షిం పదు; ఎందుకనఁగా—

బ్రహ్మవిద్యా ఫలమగుమోక్షము, స్వర్గాదికమువలె లోక విశేషరూపమగు అదృష్టఫలమైనపుడు, మఱియు బ్రహ్మవిద్య కర్మోపాసనాసహితముగా మోక్షహేతువని శాస్త్రముచేత విధింపఁబడినపుడు బ్రహ్మవిద్యయు సేతుదర్శనమువలె కర్మోపాస

నలను అపేక్షించును; బ్రహ్మవిద్యాఫలమగు మోక్షము, అది లోకవిశేషముగాదు, మోక్షహేతువైన బ్రహ్మవిద్య అదృష్టఫలముగాదు; అందువలన నది తనఫలోత్పత్తియందు కర్మోపాసనలను కోరదు.

భ్రాంతివలన బంధము ప్రతీతమయినది; తన్నివృత్తి బ్రహ్మవిద్యకు ఫలము, ఆ భ్రాంతినివృత్తియో, కేవలబ్రహ్మవిద్యచేత నని జ్ఞానికి ప్రత్యక్షము, మఱియు రజ్జుజ్ఞానమువలన సర్పభ్రాంతియొక్కనివృత్తి సర్వులకు ప్రత్యక్షమే.

ఈవిధముగా అధిష్ఠానజ్ఞానము భ్రాంతినివృత్తిరూపమైన దృష్టఫలము గలదిగా నున్నది; దృష్టఫలోత్పత్తి ఏసామగ్రిచే ప్రత్యక్షప్రతీతమగునో, ఆసామగ్రియే దానికి హేతువగును; ఎట్లనఁగా—తురీతంతువేమలచేత పటోత్పత్తి ప్రత్యక్షము; కనుక తురీతంతువేమలు [1] పటమునకు హేతువులు, మఱియు కేవలభోజనముచేత తృప్తిరూపఫలము ప్రత్యక్షము; కనుక కేవలభోజనమే తృప్తికి హేతువు; అట్లు కేవలాధిష్ఠానజ్ఞానము వలన భ్రాంతినివృత్తి ప్రత్యక్షము; కనుక కేవలాధిష్ఠానజ్ఞానము భ్రాంతినివృత్తికి హేతువుగా నున్నది; ఎట్లు రజ్జుజ్ఞానము సర్పభ్రాంతినివృత్తియందు అన్యపదార్థాపేక్ష చేయదో, అట్లు బంధభ్రాంత్యధిష్ఠానరూపాత్మజ్ఞానమును బంధభ్రాంతినివృత్తియందు కర్మోపాసనలయొక్క అపేక్ష చేయదు.

జ్ఞానఫలమైనమోక్షము, స్వర్గమువలె లోకవిశేషరూపమైన అదృష్టమని అంగీకారము చేసినట్టయిన విరోధమగును;

---

1 తురియనఁగా నేతగాని, తంతు [దారము] వేమ [సూత్రమునిండిన కొమ్ము]

వీలయన "జ్ఞానవంతుని ప్రాణము బయటికి పోదు" ఇది వేదము నందు చెప్పఁబడియున్నది. మఱియు మోక్షమును లోకవిశేష మని యంగీకరించినయెడల స్వర్గమువలె మోక్షము అనిత్య మగును.

ఇట్లుండఁగా హఠముచేత మోక్షము లోకవిశేషమని యంగీకరించినను, కేవలజ్ఞానముచేతనే మోక్షలోకప్రాప్తి 1 యగునని అంగీకరించుట యోగ్యమగును; వీలయన—శాస్త్ర ప్రతిపాదితార్థము శాస్త్రానుసారముగానే గ్రహింపవలయును; శాస్త్రము జ్ఞానముచేతనే మోక్షము ప్రాప్తించునని ప్రతిపాదించుచున్నది.

వృక్షదృష్టాంతముగూడ సరికాదు; వీలయన—జలసేచనము వృక్షోత్పత్తియందును, రక్షణమందును హేతువైనను, ఫలోత్పత్తియందు హేతువుగాదు; సృద్ధవృక్షమందు జలసేచనము రక్షణనిమిత్తముగాని, ఫలనిమిత్తము గాదు; జలసేచనముచేత యావనవృక్షమే ఫలించును; కనుక జలసేచనము ఫల హేతువుగాదు; యావనమే ఫలమునకు హేతువు; అట్లు కర్మోపాసనలకును జ్ఞానోత్పత్తియందు ఉపయోగము గలదు; మోక్షమునందులేదు; కాఁబట్టి జ్ఞానోత్పత్తికిపూర్వము కర్మో

1 ఇచ్చట దుర్జనతోషన్యాయమున మోక్షము లోకవిశేషమని అంగీకరించినను, ఆమోక్షము జ్ఞానములేక ప్రాప్తముగాదు; ఈసంగతి సిద్ధాంతి ప్రతిపాదనము చేయుచున్నాఁడు. దుర్జనతోషన్యాయమనఁగా—ఒకఁడు తనదుర్బలశత్రువును కొట్టించుటకు ప్రబలశత్రువును ఆజ్ఞాపించి, వానికి సంతోషముచేయుచున్నాఁడు; తరువాత తాను స్వయముగ ఆప్రబలశత్రువును కొట్టించుచున్నాఁడు. దీనిపేరు దుర్జనతోషన్యాయము.

పాసనలు చేయవలయును; జ్ఞానోత్పత్తికిపూర్వముకూడ ఎవిధఱ కనఁగా—ఎంతవఱకు అంతఃకరణమందు మలవిక్షేపములు గలవో, అంతవఱకే చేయవలయును; శుద్ధనిశ్చలాంతఃకరణము ఎప్పనికైనదో, ఆజిజ్ఞాసువునకు శ్రవణవిరోధియైన కర్మోపాసనల త్యాగము ఉచితము.

[మలము పాపమునకు పేరు, అది అశుభవాసనకు హేతువు; ఎవిధఱకు మలము గలదో, అవిధఱకు అశుభవాసన కలుగుచుండును; ఎప్పుడు అశుభవాసన గలుగదో, అప్పుడు మలముయొక్క అభావనిశ్చయము చేయవలయును; అంతఃకరణముయొక్క చంచలత, మఱియు ఏకాగ్రత అనుభవసిద్ధము.]

274. కర్మోపాసనలచేత జ్ఞానరక్షణము గాదు.

మొదట చెప్పఁబడినది—"ఎట్లు జలసంబంధము గాక పోయినట్టయిన ఉత్పన్నవృక్షము ఎండిపోవునో, అట్లు కర్మోపాసనలు చేయఁడేని, అంతఃకరణము మరల మలినమై, చంచలమగును; ఆ మలినచంచలాంతఃకరణమందు శుష్కభూమియందలి వృక్షమువలె ఉత్పన్నమైనజ్ఞానము నష్టమగును; కనుక జ్ఞానవంతుఁడు కర్మోపాసనలు చేయవలయును." ఈవార్త ఘటిల్లదు—ఇచ్చట పూర్వపక్షిని ఇట్లడుగవలయును—ఆభాససహితమైన, లేక చైతన్యసహితమైన అంతఃకరణముయొక్క "నేను అసంగుఁడను" అను నిట్టివృత్తియే వేదాంతముయొక్క ఫలరూపజ్ఞానము, కర్మోపాసనలు చేయఁడేని, ఆవృత్తిరూపజ్ఞానముయొక్క నాశమగునా? లేక చైతన్యస్వరూపజ్ఞానముయొక్క నాశమగునా?

ఇందుకు ఇట్లనును—"స్వరూపజ్ఞానమో, నిత్యము; దానికి రక్షణనాశములు ఘటిల్లవు; అయినను వేదాంతఫలమయిన బ్రహ్మవిద్యారూపజ్ఞానము ఏది గలదో, దానికి కర్మోపాసనల త్యాగముచే నాశమగును" ఈమాట ఘటిల్లదు; ఏలయన—ఒకతడవ ఉత్పన్నమైన బ్రహ్మాకారవృత్తివలన ఆత్మాశ్రితాజ్ఞానమయొక్క నాశమయినవెనుక మరల ఆ వృత్తిరక్షణముచేనుపయోగము లేదు; మఱియు ఆ వృత్తియొక్క రక్షణమును కర్మోపాసనలచే ఘటిల్లదు; ఏలాగుననఁగా—ఎప్పుడు కర్మోపాసనానుష్ఠానము చేయునో, అప్పుడు కర్మోపాసనాసామగ్రియొక్క వృత్తిరూపజ్ఞానమే యగును; బ్రహ్మాకారజ్ఞానము గానేరదు; రెండవవృత్తిఅయినపుడు ప్రథమవృత్తి యుండదు; కనుక కర్మోపాసనలు జ్ఞానోత్పత్తికి పరంపరగా హేతువులగును; మఱియు ఉత్పన్నమైన బ్రహ్మజ్ఞానవృత్తికి విరోధియగును; కాఁబట్టి కర్మోపాసనలవలన జ్ఞానరక్షణము ఘటిల్లదు.

275. జ్ఞానికి పాపచంచలతయొక్క అభావము వలన కర్మోపాసనలయొక్క అనుపయోగము.

మఱియు పూర్వము చెప్పెను—"జ్ఞానవంతునకు కర్మత్యాగమువలన పాపమగును" ఆ వార్తఘటిల్లదు; ఏలయన శుభకర్మత్యాగము పాపహేతువు గాదు; మఱేమనఁగా—నిషిద్ధకర్మానుష్ఠానమే పాపహేతువు; ఈసంగతి భాష్యకారులచే అనేకయుక్తిప్రమాణములచే ప్రతిపాదింపఁబడినది. ఇదిగాక జ్ఞానవంతునకు శుభకర్మత్యాగమువలనను; అశుభకర్మానుష్ఠానము వలనను సర్వథా పాపము సంభవింపదు; ఏలయన— పుణ్యపాపములును, తదాశ్రయమైన అంతఃకరణమును పరమార్థముచే

లేవు; అవిద్యచేత మిథ్యాప్రతీతమగును; ఆ యవిద్యాజన్య ప్రతీతి జ్ఞానవంతునకుఁ గలుగదు.

ఈస్థానమందీరహస్యముగలదు—బ్రహ్మజ్ఞానముదృఢము, అదృఢము [తీవ్రము మందము] అని ద్వివిధము—సంశయాది రహితమయిన జ్ఞానము దృఢము, సంశయాదిసహితమయిన జ్ఞానము అదృఢము; ఎవనికి దృఢజ్ఞానమగునో, వానికి కించిన్మాత్రమును కర్తవ్యము లేదు; ఏకవారము ఉత్పన్నమైన ఏ సంశయాదిరహితమగు అంతఃకరణవృత్తిరూపజ్ఞానము గలదో, అదియె అవిద్యను నశింపఁజేసి, తానును దనయంత నశించును; ఆ జ్ఞానము తాను దూరమైనను, జ్ఞాని మంచిప్రకారముఁగా తెలిసి కొనియుండుటచేత మరల వానికి ఆత్మయందు భ్రాంతి గానేరదు; కాఁబట్టి భ్రాంతికి కారణమైన అవిద్య, అది ఒకసారి ఉత్పన్నమైన జ్ఞానముచే నష్టమైనపిదప భ్రాంతియొక్కయు; అవిద్యయొక్కయు అభావమువలన వృత్తిజ్ఞానావృత్తియొక్క ఉపయోగము లేదు.

విద్వాంసునకు జీవన్ముక్తిసుఖముకొఱకు వృత్తియొక్క ఆవృత్తి అపేక్షితమయినట్టయిన, వాఁడు పలుమారు వేదాంతార్థముయొక్క చింతనము చేయవలయును; వేదాంతచింతనము చేతనే పలుమారు బ్రహ్మాకారవృత్తి యగును; ఆవృత్తిచేత బ్రహ్మానందము ప్రకటమగును; ఆయానందము కర్మోపాసనలచేతఁ గానేరదు; ఏలయన—కర్మోపాసనలో, అంతఃకరణశుద్ధి నిశ్చలతలద్వారమున జ్ఞానమందు ఉపయోగించుచున్నవి; అన్యవిధిచేత ఉపయోగింపలేవు; విద్వాంసుని అంతఃకరణమందు పాపచంచలతలు లేవు; రాగద్వేషద్వారమున పాపచంచలతలకు హేతువు

అవిద్యగా నున్నది; ఆయవిద్యయొక్కనాశము జ్ఞానముచేత ఆయెను.

ఈరీతిగా విద్వాంసునకు కర్మోపాసనలయుపయోగము ఏమియులేదు; కనుక వేదపాత్రబ్రహ్మచారిదృష్టాంతముకూడ సంభవింపదు.

276.జ్ఞానిప్రారబ్ధవిలక్షణత,ఉపాసనయందు అప్రవృత్తి.

ఒకానొకఁ డిట్లనును—రాగద్వేషాదులు అంతఃకరణమునకు సహజధర్మములు; ఎదివరకు అంతఃకరణము గలదో, అదివరకు రాగద్వేషములనాశము సర్వథా గానేరదు; ఆరాగద్వేషములచేత జ్ఞానవంతునియొక్కయు అంతఃకరణము చంచలమగును; ఆ చంచలత దూరముచేయుటకొఱకు జ్ఞానవంతుఁడును ఉపాసన చేయవలయును; యద్యపి జ్ఞానవంతునకు చంచలతవలన విదేహమోక్షమందు హాని లేదు; తథాపి చంచలాంతఃకరణమందు స్వరూపానందభానము గానేరదు; కాఁబట్టి జీవన్ముక్తిసుఖమునకు విరోధియైన చంచలత దూరముచేయుటకొఱకు ఉపాసన చేయతగినది?

ఆమాట సరికాదు; ఏలయన—ఎవనికి దృఢబోధయగునో, వానికి సమాధివిక్షేపములు రెండును సమానములగును; వాఁడు నిశ్చలతకొఱకు యత్నారంభమును చేయఁడు; అట్లయినను, విద్వాంసునియొక్క ప్రవృత్తి, లేక నివృత్తి ప్రారబ్ధమునకధీనము; ప్రారబ్ధకర్మము నానావిద్వాంసులకు నానావిధములుగా నున్నది; కొన్ని విద్వాంసులయొక్క ప్రారబ్ధము జనకాదులప్రారబ్ధమువలె భోగహేతువుగాను,

కొందఱి ప్రారబ్ధము శుకవామదేవాదుల ప్రారబ్ధమువలె నివృత్తికి హేతువుగాను ఉన్నది; ఎవ్వని ప్రారబ్ధము భోగహేతువో, వానికి ప్రారబ్ధముచేత భోగేచ్ఛ, మఱియు భోగసాధనములకొఱకు యత్నమగుచున్నది; ఎవ్వని ప్రారబ్ధము నివృత్తిహేతువగునో, వానికి జీవన్ముక్తిసుఖేచ్ఛయై, భోగమందు గ్లాని యగుచున్నది; ఎవనికి జీవన్ముక్తియం దిచ్ఛయగునో, వాఁడే బ్రహ్మాకారవృత్తినిమిత్తము వేదాంతచింతనము చేయును; ఉపాసన చేయఁడు; ఏలయన—అంతఃకరణనిశ్చలతామాత్రము వలన బ్రహ్మానందభానము విశేషరూపముచేతఁ గానేరదు; మఱే మనఁగా—బ్రహ్మాకారవృత్తిచేతనే యగును; ఆ బ్రహ్మాకారవృత్తి వేదాంతచింతనముచేతనే యగును; ఉపాసనచేతఁ గాదు; అంతఃకరణచాంచల్యమును విచ్ఛిన్నమునకు వేదాంతచింతనముచేతనే దూరమగును.

ఈరీతిగా దృఢబోధగలవానికి కర్మోపాసనలయందు ప్రవృత్తి గానేరదు.

277. దృఢాదృఢజ్ఞానులకును, ఉత్తమమందజిజ్ఞాసువులకును కర్మోపాసనలందధికారము లేదు.

ఎవనికి మందబోధయగునో, వాఁడును మనననిదిధ్యాసనములే చేయవలయును; కర్మోపాసనలు చేయఁగూడదు; ఏలయన—మందబోధగలవానిని ఉత్తమజిజ్ఞాసువందురు; ఆ యుత్తమజిజ్ఞాసువునకు మనననిదిధ్యాసనములుదప్ప అన్యకర్తవ్యము లేదు; ఈసంగతి భాష్యకారునిచే ప్రతిపాదింపఁబడియున్నది.

విద్వాంసునకు[1] మనననిదిధ్యాసనములును కర్తవ్యములు గావు; ఏ విద్వాంసుఁడు జీవన్ముక్తిసుఖముకొఱకు మనననిదిధ్యాసనములందు ప్రవృత్తుఁడగునో, వాఁడును స్వేచ్ఛవలన ప్రవృత్తుఁడగును; అది కర్తవ్యము గాదు; అయిన "నేను వేదాజ్ఞ అంగీకరింపనిపక్షమందు నాకు జన్మమరణసంసారమగును" అనుబుద్ధిచే చేయఁబడినది కర్తవ్యమగును; ఆ జన్మాదులబుద్ధి విద్వాంసునకుఁ గాదు; స్వేచ్ఛచేత విద్వాంసుఁడు ఏ మనననిదిధ్యాసనములు చేయునో, అది కర్తవ్య మనఁగూడదు.

ఎవనికి బోధ గాలేదో, అయినను ఆత్మ నెఱుఁగుటకు తీవ్రేచ్ఛ గలదో, భోగేచ్ఛ లేదో, వానియొక్కయు అంతఃకరణము శుద్ధమగుటవలన వాఁడును ఉత్తమజిజ్ఞాసువే, వానికిని బోధకొఱకు శ్రవణాదికము కర్తవ్యముగాని, కర్మోపాసనలు గావు; ఏలయన—కర్మోపాసనలఫలము వానికి సిద్ధముగానున్నది.

అంతఃకరణమందు భోగేచ్ఛ యుంచుకొని, సామాన్యజ్ఞానేచ్ఛవలన ఎవ్వఁడు శ్రవణమందు ప్రవృత్తుఁడగునో, వాఁడు

---

1 ఎవ్వఁడు ఆజ్ఞాతతత్త్వుఁడో, ఆతఁడు శ్రవణముచేయని, నేను తత్త్వమును ఎఱిఁగినవెనుక ఎందుకు శ్రవణము చేయుదును? ఎవ్వనికి సంశయమైనదో, ఆతఁడు మననముచేయని, నేను సంశయరహితుఁడను ఎందుకు మననము చేయుదును? ఎవ్వఁడు దేహమందాత్మజ్ఞానరూపవిపర్యయమును పొందునో, ఆతఁడు నిదిధ్యాసనముచేయని, నేను అట్టు విపర్యయమును ఎప్పుడును పొందను; నేను ఎందుకు నిదిధ్యాసనము చేయుదును? ఈరీతిగా పంచదశితృప్తిదీపమందు విద్యారణ్యస్వాములు విద్వాంసునకు కర్తవ్యాభావమును సవిస్తరముగా వ్రాసియున్నారు.

మందజిజ్ఞాసు వగును; వాఁడును శ్రవణాదికమునువిడిచి, మరల కర్మోపాసనలందు ప్రవృత్తుఁడు గాఁగూడదు; కర్మోపాసనలఫల మైన ఏ యంతఃకరణశుద్ధి నిశ్చలతలు గలవో, అవి వానికి శ్రవ ణాదికము చేతను గలుగును; శ్రవణాదికముయొక్క ఆవృత్తివలన అంతఃకరణదోషము దూరమై, ఈజన్మమందు, లేక జన్మాంతర మందు, లేక బ్రహ్మలోకమందు వానికి జ్ఞానమగును; ఇట్లుండఁగా శ్రవణాదికమునువిడిచి, ఎవ్వఁడు కర్మోపాసనలందు ప్రవృత్తుఁ డగునో, వానిని [1] ఆరూఢపతితుఁడనవలయును.

ఎవ్వనికి జ్ఞానేచ్ఛ గలిగినను, భోగమందు ఆసక్తబుద్ధి యుండుటవలన శ్రవణమందు ప్రవృత్తుఁడు గాఁడో, అట్టియే అత్యంత మందజిజ్ఞాసువు గలఁడో, వానికి నిష్కామకర్మమందు లేక ఉపాసనయందు అధికారము గలదు.

ఎవనికి భోగమునంచే ఆసక్తి గలదో, జ్ఞానేచ్ఛ లేదో, అట్టి బహిర్ముఖుఁడయినవానికి సకామకర్మమందధికారము గలదు.

ఈరీతిగా జ్ఞానమునకు విరోధియగుటవలన జ్ఞానవంతుఁడు మొదలు మందజిజ్ఞాసువువఱకు కర్మోపాసనలందు అధికారవంతులు కారు.

278. దృఢబోధమునకు కర్మోపాసనలు విరోధులుగావు, మందబోధకే విరోధులు.

కర్మోపాసనలును అంతఃకరణశుద్ధినిశ్చలతా ద్వారమున

---

1 మోక్షముయొక్క శ్రేణిలోకి, అచ్చటనుండి పడినవానికి కరం లేఖిన్యాయము [ప్రాప్తమయినభక్ష్యమును పారవై చి, చేయినాకుదృష్టాంతము] ప్రాప్తమయినది. ఈయర్థము పంచతశిధ్యానదీపవ్యాఖ్యానమందు స్పష్టముగా వ్రాయఁబడినది.

జ్ఞానమునకు హేతువుగా నున్నవి, అయిన మందజ్ఞానోత్పత్త్యనంతరము కర్మోపాసనలు చేసినయెడల, ఉత్పన్నమైన మందజ్ఞానముకూడ నష్టమగును; ఏలయన—"నేను కర్తను, యజ్ఞాదికము నాకు కర్తవ్యము, యజ్ఞాదికర్మముయొక్క స్వర్గాదిఫలము నాకు కలుగును" ఈభేదబుద్ధివలన కర్మమగును, అట్లు "నేను ఉపాసకుఁడను, దేవుఁడుపాస్యుఁడు" ఈభేదబుద్ధిచేత ఉపాసన యగుచున్నది; ఆ రెండు ప్రకారములబుద్ధి "సర్వము బ్రహ్మము" అనుబుద్ధిని దూరముచేయును; ఈరీతిగా కర్మోపాసనలు మందజ్ఞానమునకు విరోధులుగా నున్నవి.

జ్ఞానవంతుఁడు ఆత్మను అసంగుఁడని తెలిసికొనును; అప్పుడును భోజనాదివ్యవహారము, లేక జనకాదులవలె అధికమయిన రాజ్యపాలనాదివ్యవహారము చేసినను, విద్వాంసునియొక్క దృఢజ్ఞానమునకు ఆ వ్యవహారము విరోధిగాదు; మఱియు స్వవ్యవహారమునకు జ్ఞానమును విరోధిగాదు; ఏలయన—ఏ యాత్మజ్ఞానముచేత అసంగమని ఎఱుఁగఁబడునో, ఆ యాత్మయందు వ్యవహారము ప్రతీతమైనపుడు, వ్యవహారమునకువిరోధి జ్ఞానము, అట్లై జ్ఞానమునకువిరోధి వ్యవహారము.[1] అగును; విద్వాంసునకో, ఆత్మయందు వ్యవహారము ప్రతీతముగానేరదు; మఱి

---

1 ఈయర్థము విద్యారణ్యస్వాములు పంచదశియందువ్రాసినారు—

తృప్తిదీపము.

జగత్సత్యత్వమాపాద్య ప్రారబ్ధం భోజయేద్యది,
తదావిరోధివిద్యాయా భోగమాత్రాన్నసత్యతా. 177

భావార్థము—ప్రారబ్ధము ఎపుడు జగత్సత్యతను సంపాదించి, భోగమునిచ్చునో, అపుడు విద్యావిరోధి యగును; భోగమాత్రతవలన విషయము సత్యమగుటలేదు; గనుక భోగమాత్రతవలన ప్రారబ్ధము విద్యావిరోధికాదు;

మనఁగా—విద్వాంసునిచేత "సంపూర్ణవ్యవహారము దేహాదులకు ఆశ్రితము, ఆత్మయందు వ్యవహారసహితమైన దేహాదుల సంబంధము లేదు." అనునీబుద్ధిచేత సంపూర్ణవ్యవహారము చేయ

యది విద్యాపహ్నువీత జగత్ప్రారబ్ధభూతినీ,
తదాస్యాన్నతుమాయాత్వ బోధేన తదపహ్నవః 179

భావార్థము—విద్య, ఎపుడు జగత్తును విలయము చేయునో, అపుడు ప్రారబ్ధమునకు విరోధియగును; బోధవలన జగత్తుయొక్క విలయమగుట లేదు; గనుక విద్య ప్రారబ్ధమునకు విరోధి గాదు. ఇచ్చట ప్రారబ్ధశబ్దముచేత వ్యవహార రూపకార్యముయొక్కయు గ్రహణముగలదు.

ధ్యానదీపము.

అపేక్షతే వ్యవహృతిర్న ప్రపంచస్య వస్తుతాం,
నాప్యాత్మజాడ్యం కిం త్వేషా సాధనాన్యేవ కాంక్షతే. 89

భావార్థము—వ్యవహారమేది గలదో, అది ప్రపంచముయొక్క సత్యతను, ఆత్మయొక్క జడతను అపేక్షచేయదు; మఱేమనఁగా—ఆది వ్యవహార సాధనములనే అపేక్షించుచున్నది.

మనోవాక్కాయతద్బాహ్యపదార్థాస్సాధనాని తాత్,
తత్త్వవిన్నోపమృద్నాతి వ్యవహారోస్య నో కుతః. 90

భావార్థము—మనోవాణీశరీరాదులు గృహక్షేత్రాది బాహ్యపదార్థములు వ్యవహారమునకు సాధనములు, వానిని తత్త్వవేత్త మిథ్యగా ఎఱుఁగును; అయిన స్వరూపముచే నాశముచేయఁడు; అపుడు వానికి వ్యవహారము ఎందుకు గాఁగూడదు? కానేఅగును.

ఈరీతిగా జ్ఞానమునకును, ప్రారబ్ధజనితవ్యవహారమునకును విరోధము లేదు.

బడును; ఈకారణమువలన విద్వాంసునియొక్క ప్రవృత్తియు, నివృత్తియందురు.

ఎట్లు అన్యవ్యవహారము జ్ఞానమునకు విరోధిగాదో, అట్లే కర్మోపాసనలయందు అన్యబహిర్ముఖ పురుషులను ప్రవర్తింపఁ జేయుట కొఱకు "ఆత్మ అసంగుఁడు, క్రియ దేహేంద్రియాంతఃకరణముల నాశ్రయించినది" యని యెఱిఁగి, కర్మోపాసనలు చేసిన యెడ, అవియు జ్ఞానమునకు విరోధులుగావు; ఏ యాత్మ విద్వాంసులచేత అసంగుఁడని ఎఱుఁగఁబడునో, వానిని కర్తయని యెంచి, కర్మోపాసనలు చేసినట్టయిన, అవి జ్ఞానమునకు విరోధులగును; పైఁజెప్పిన ఆత్మయొక్క అసంగరూపమగు దృఢనిశ్చయము కర్మోపాసనలచేత దూరముగాదు; అందువలన ఆ కర్మోపాసనలు ఆభాసరూప[1] మగుటవలన విద్వాంసునియొక్క దృఢజ్ఞానమునకు విరోధులు గావు.

ఈ కారణమువలననే జనకాదులచేత ఆభాసరూపకర్మము చేయఁబడియె; ఆత్మను అసంగుఁడని యెంచి, ఇతరవ్యవహారమువలె దేహాదులధర్మమని ఎఱిఁగి, విద్వాంసుఁడు ఏ శుభాశుభక్రియను చేయునో, ఆక్రియను ఆభాసరూపకర్మమందురు; అట్టి ఆభాసరూపకర్మము జ్ఞానమునకు విరోధిగాదు; భాష్యకారులు కర్మోపాసనలు జ్ఞానమునకు విరోధమనిచెప్పుట ఆత్మయందు కర్తృబుద్ధిచేత చేయునట్టి కర్మోపాసనల విషయము; ఆభాసరూపకర్మోపాసనల విషయము గాదు.

---

1 ఆత్మను అసంగుఁడనియెంచి, క్రియ దేహప్రాణమనస్సులను ఆశ్రితమనిఎఱిఁగి, ఏకర్మోపాసనలు చేయునో, అవి ఆభాసరూపములు.

మందబోధమునకు ఆభాసరూపకర్మోపాసనలు విరోధులుగా నున్నవి; ఏలయన—సంశయాదిసహితమగు బోధను మందబోధ యందురు; అంతఃకరణమందు "ఆత్మ అసంగుఁడవునా? కాదా?" ఇట్లు ఒకానొకప్పుడు సంశయపడుపురుషుఁడు పలుమారు "ఆత్మ అసంగుఁడు, నాకు కించిన్మాత్రమును చేయఁదగినది లేదు" ఈయర్థమును చింతనము చేసినట్టయిన, ఆ సంశయము దూరమై, బోధ సుదృఢమగును; ఉక్తచింతనమును విడిచి, కర్మోపాసనలు చేసినట్టయిన, ఉత్పన్నమైన మందబోధగూడ దూరమై, "నేను కర్తను, నేను భోక్తను" అనునీ విపరీతనిశ్చయము దృఢమగును; కాఁబట్టి మందబోధ పుట్టుటకుమునుపే కర్మోపాసనలు చేయవలయును; అనంతరము చేయరాదు.

ఉదాహరణము—పక్షి, తనఅండములను షష్ఠోత్పత్తికిమునుపే నేవించును; షష్ఠోత్పత్తికి తరువాత నేవింపదు; తరువాతఁగూడ నేవించినపుడు అండస్థితబాలపక్షియొక్క పక్షము అండస్థితజలముచే గలితమగును; అట్లు జ్ఞానోత్పత్తికిమునుపే కర్మోపాసనలు నేవింపవలయును; జ్ఞానోత్పత్తికితరువాత నేవింపఁగూడదు; తరువాతఁగూడ నేవించినట్టయిన, మందజ్ఞానము నశించును; మఱియు వృద్ధపక్షి కెట్లు అండసంబంధముచేత హానికాదో, అట్లు దృఢబోధవంతునకు కర్మోపాసనలచేత హానికాదు.

ఈవిధముగ జ్ఞానవంతునకు మోక్షముకొఱకు కించిన్మాత్రమును కర్తవ్యము లేదు. ఇది తృతీయప్రశ్నకుత్తరము చెప్పినారము.

279. ఉక్తార్థము సర్వవేదముయొక్క సారము.

ఓశిష్యుఁడా! ఎది నేను నీకు చెప్పితినో, అది సర్వవేదములసారముగా నున్నది; అందువలన దీనియందు నీవు విశ్వా

సముచేయుము; దీనిని ఎఱుఁగుటవలన అనాయాసముగా అపార మైనసంసృతి [జననమరణరూపసంసారము]యొక్క నాశమగును.

280. ఉక్తార్థముయొక్క సంగ్రహము 280—83

"జగత్తునకు కర్త ఈశ్వరుఁడు, వాఁడు నీకన్న భిన్నుఁడు గాఁడు; సచ్చిదానందరూపుఁడైన బ్రహ్మము నీవు." అనునీసంగతి ఆచార్యులు మొదలు చెప్పియుండిరి; దానినే కృపచేసి, మఱి యొకతీరున చెప్పనారంభించెను—

ఓశిష్యుఁడా! నీవు దీనతయొక్క పరిత్యాగము చేయుము; నీస్వరూపమును చూడుము; ఓయి! నీవు శుద్ధబ్రహ్మముగా నున్నావు; ఓయి! నీవు నీయజ్ఞానముచే జగత్తుయొక్క ఉత్పత్తి స్థితిసంహారములు చేసియును, నీవు స్వయము అవినాశివిగా నున్నావు; ఇట్లుండఁగా ఈమిథ్యాప్రపంచముచూచి, యెందుకు భయపడుచున్నావు? ఓయి! నీవు సకలదేవతలకును దేవతగా నున్నావు; నీవు సుఖరాశిగా నున్నావు; జీవుఁడు, జగత్తు, మఱియు ఈశుఁడు వీరిని నీమాయాయోగముచే నీవు ప్రకాశితులఁ జేయుచున్నావు; ఎట్లనఁగా—రజ్జు సర్పమును, శుక్తి రజతమును ప్రకాశము చేయును [సత్తాస్ఫూర్తియిచ్చును].

281. జ్ఞానసాధనములు.

జ్ఞానమునకు సాధనములు చెప్పనారంభించెను— ఓయి శిష్యుఁడా! రాగమును పరిత్యజించి, [1] లోభమును ఓడించి, ద్వేషమును కొట్టి, మారుని దూరము చేయుము. రాగాదుల గ్రహణమువలన సర్వరాజసతామసవృత్తులయొక్క గ్రహణ

1 విషయములందు దోషదర్శనమువలన రాగనాశమగును; అర్థము నందు అనర్థము చూచుటవలన లోభనాశమగును; కామాభావముచేత క్రోధ

మగుచున్నది; కనుక సర్వరాజసతామసవృత్తుల నాశముచేయుము; ఇట్లు చెప్పుటవలన ఈయర్థము సిద్ధమగును— రాజసతామస వృత్తులు జ్ఞానమునకు విరోధులుగా నున్నవి; వానియొక్క నాశము లేక జ్ఞానము గానేరదు; కాఁబట్టి వానినివృత్తి జిజ్ఞాసువునకు అపేక్షితముగా నున్నది.

వివేకము, వైరాగ్యము, శమాదిషట్కము, ముముక్షుత ఈనాలుగు జ్ఞానసాధనములు గలవు; వీనిలో వివేకము ప్రథానము; ఏలయన— వివేకముచే వైరాగ్యాదులైన ఉత్తరసాధనములు ఉత్పన్నమగును, ఆచార్యులు ఆ వివేకప్రకారము పలుక నారంభించిరి—

ఓశిష్యుఁడా! పారవారమైన సంసారమును మృగజలముతోసమానమని ఎఱుఁగుము. పారవారమని సంసారమునకు పేరు; అపారవారమని ఆత్మకు పేరు; పారవారము మిథ్యయనుటచే అపారవారము నిత్యమనువార్త అర్థముచే సిద్ధమగుచున్నది; ఐంద్రజాలికుని వినోదము చూచుపుత్రునితో తండ్రి చెప్పును— ఓపుత్రుఁడా! "ఈమామిడిచెట్టు మొదలుకొని ఏయనేకపదార్థములను ఐంద్రజాలికుఁడు చేయుచున్నాఁడో,

---

రూపద్వేషోత్పత్తి గాదు; మఱియం పదార్థచింతనరూపమయిన సంకల్పముయొక్క అభావమువలన ఇచ్ఛారూపకామోత్పత్తి గానేరదు.

ఈరీతిగా రాజసతామసవృత్తులయొక్క నాశమునకు పాయమును శాస్త్రమువలన తెలియపలెను; లేక భాగవతైకాదశస్కంధము త్రయోదశాధ్యాయమునందు చెప్పఁబడిన దేశకాలాదిరూపములగు దశసాత్త్వికపదార్థములయొక్క సేవనమువలన సత్త్వపృద్ధిద్వారమున రాజసతామసవృత్తులయొక్క నాశమగును.

అవంతయు మిథ్యయే" ఇట్లు చెప్పుటవలన ఐంద్రజాలికుఁడు మిథ్యయని సిద్ధముగాదు; సత్యమని సిద్ధమగును; అట్లే జగత్తును మిథ్యయనుటచే ఆత్మ సత్యమని ఎఱుఁగవలయును; ఈయభిప్రాయమువలన ఆచార్యులు పారవారము మిథ్యయని పలికెను [ఈ వివేకోపదేశముచే వైరాగ్యము మొదలైన అన్యబహిరంగ సాధనములయొక్కయు నుపదేశగ్రహణ మగుచున్నది].

ఇప్పుడు అంతరంగసాధనములను చెప్పుచున్నారు— ఓశిష్యుఁడా! జ్ఞానరూపమైన ఏ భానువు గలఁడో, వానిని శ్రవణముచే సంపాదించి, అజ్ఞానరూపమయిన తమమును నశింపఁ జేయుము సుమా!

282. జ్ఞానముయొక్క స్వరూపము.

జ్ఞానముయొక్కస్వరూపము అన్యశాస్త్రములందు [1] నానాప్రకారములుగా అంగీకరింపఁబడినది అనుచితముగా ఎఱిఁగి, ఇచ్చట మహావాక్యానుసారముగా జ్ఞానముయొక్కస్వరూపమును పలుకనారంభించెను— ఓశిష్యుఁడా! జీవేశ్వరులందుండు అవిద్యామాయాభాగమును విడిచి, జీవేశ్వరులందు ప్రతీతమయిన భేదమును ఛేదింపుము; మఱియు జీవేశ్వరులందు ఏ చైతన్యభాగము గలదో, దానిని భేదరహితమని ఎఱుఁగుము. ఇట్లనుటచే మహావాక్యములందు భాగత్యాగలక్షణవలన జీవేశ్వరులఏకత ఎఱుఁగుమని సూచించెను.

ఓశిష్యుఁడా! చలమనఁగా వినాశియయిన ఏ దేహాది సంఘాతము గలదో, అది నీవు గావు; అచలమనఁగా అవినాశి

1 సాంఖ్య న్యాయాది శాస్త్రమందు.

యైన ఏ బ్రహ్మము గలదో, అది నీవుగా నున్నావు; చలదల మనఁగా వృక్షరూపమయిన [1] సంసారము, అది చలమనఁగా మిథ్యగా నున్నది; నభస్సనందు తలమలమనఁగా కటాహా రూపత, నీలత నిజముగా ఉండుటలేదు; మిథ్యాప్రతీతమై యున్నది; అట్లు సంసారమును ఆత్మయందు నిజముగా లేదు; మిథ్యాప్రతీతముగ నున్నది.

[వృక్షరూపముచేత సంసారస్వరూపము శ్రుతిస్మృతు లందు చెప్పఁబడినది; అందువలన ఇచ్చటను సంసారవిషయమందు వృక్షవాచకమైన చలదలశబ్దము ప్రయోగింపఁబడినది.]

283. అన్యప్రకారముగా మోక్షసాధనము జ్ఞానమనికథనము, జ్ఞాన్యజ్ఞానిచిహ్నములు.

ఓశిష్యుఁడా! అజ్ఞాని, మఱియు జ్ఞాని ఈయిద్దఱికి బంధ మోక్షరూపములగు రెండు ధామములు గలవు; వానిలో

---

1 సర్వముకన్న ఉత్కృష్టమైన మాయావిశిష్టపరబ్రహ్మము మూలము దేనికి, మహత్తత్త్వము అంకురముదేనికి, అహంకారము స్కంధముదేనికి, పంచ తన్మాత్రలు శాఖలుదేనికి [పైఁజెప్పఁబడిన మహత్తత్త్వాదికములు అవన్నియు కార్యములగుటచే నికృష్టములగుటవలన క్రిందశాఖలుగా చెప్పఁబడినవి;], మఱియు శాస్త్రాదికము ప్రరోచనవాక్యములచేత దానియొక్క అనిత్యతాది దోషములను మూసిపెట్టుచున్నది; కనుక శాస్త్రాదికము దేనికి పర్ణములు; నాలుగుపురుషార్థములు దేనికిరసము, ధర్మాధర్మములు దేనికి పుష్పములు, జన్మ మరణాదిదుఃఖములు దేనికి ఫలములు, మఱియు అజ్ఞజీవరూపపక్షి దేనికిభోక్త, వైరాగ్యముచేత తీక్ష్ణమైనజ్ఞానకుఠారము దేనికి ఛేదకము, ఇట్టిది సంసారరూప వృక్షముగ నున్నది. ఇత్యాద్యనేకప్రకారములచేత శాస్త్రములందు సంసార వృక్షవర్ణనము చేయఁబడియున్నది.

అజ్ఞానికిని బంధధామము, జ్ఞానికి మోక్షధామము. రాగవిరాగములు వీనికి రెండుధ్వజములు, ఎట్లు ధ్వజము రాజనగరమునకు చిహ్నమో, అట్లు రాగవిరాగములు వీరిధామములకు చిహ్నములు. వానిలో అజ్ఞానిధామమునకు రాగచిహ్నము, జ్ఞానిధామమునకు విరాగచిహ్నము; ఓప్రియుఁడా! విషయమందు సత్యమతి, మఱియు విషయమందు భ్రమమతి అవి వాతమువలె రాగవిరాగరూపధ్వజములను చంచలముచేయుచున్నవి [విషయమందు సత్యమతి విరాగధ్వజమునకును, విషయమందు భ్రమమతి రాగధ్వజమునకును].

అజ్ఞానికిని విరాగము గలదు; అయినను, అజ్ఞానిజ్ఞానివిరాగములందు పరస్పరభేదము గలదు; చూడుము— అజ్ఞానియొక్క విరాగమేది గలదో, అది విషయమందు మిథ్యాబుద్ధిచే జనితముగాదు; కనుక మందము; యద్యపి శాస్త్రయుక్తిచేత అజ్ఞానియును మిథ్యయని ఎఱుఁగును; తథాపి విషయము మిథ్యయను నపరోక్షమతి జ్ఞానవంతునకే గలుగును; అజ్ఞానికిఁ గాదు; అజ్ఞానికి విషయమందు ఏ పరోక్షమయిన మిథ్యాబుద్ధి గలదో, దానికన్న అపరోక్షసత్యబుద్ధి ప్రబలమగును; గనుక ఆ మిథ్యాబుద్ధిచేత ఆసత్యబుద్ధి దూరముగానేరదు; కాఁబట్టి ఆపరోక్షమిథ్యాబుద్ధి దృఢవిరాగమునకు హేతువుగాదు.

మఱియు అజ్ఞానికి విరాగము కేవలము విషయమందు మిథ్యాబుద్ధిచేతఁ గాదు; దోషదృష్టివలన నగును; జ్ఞానవంతుఁడు సర్వప్రపంచమును అపరోక్షరూపముచే మిథ్యయని ఎఱుఁగును; కాఁబట్టి రాగహేతువైన విషయమందుసత్యబుద్ధి యేది గలదో, అది జ్ఞానికిఁ గలుగదు; ఎట్లనఁగా— అపరోక్షమిథ్యాప్రతీతమయి

నట్టి రజ్జుసర్పమందు సత్యబుద్ధి మరల కానేరదు; ఈరీతిగా జ్ఞాని యొక్క విరాగము దృఢముగా నున్నది.

మఱియు అజ్ఞానికి విరాగము దోషదృష్టివలన నగును; ఆ యజ్ఞానజనితమగు ఏ విరాగము గలదో, అది స్థిరము కాఁజాలదు; ఏలయన—ఏపదార్థమునందు ఒక కాలమందు దోషదృష్టి యగునో, ఆ పదార్థమందే అన్యకాలమున సమ్యగ్దృష్టి యగును; ఎట్లనఁగా—సర్వపురుషులకు గ్రామ్యధర్మాంతకాల మందు స్త్రీవిషయమున దోషదృష్టి యగును; మఱియు కాలాం తరమున మరల సమ్యగ్దృష్టి యగును; ఎప్పుడు సమ్యగ్బుద్ధి యగునో, అప్పుడు ఆ విరాగమును దూరమగును; కనుక ఆ విరాగము [1] దృఢముగాదు;

ఈరీతిగా రాగము, విరాగము అజ్ఞానియొక్క, జ్ఞాని యొక్క చిహ్నములు ధ్వజరూపముచేత చెప్పఁబడినవి.

---

1 అజ్ఞానికి దృఢవిరాగముగాదు; ఈయభిప్రాయముచేత గీతయందు భగవంతుఁడు చెప్పియున్నాఁడు—

విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః,
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే. 1 భ. గీ.

నిరాహారుఁడు [బాహిరమైన విషయమును విడిచినవాఁడు] దేహి [దేహధారియైన ఏజిజ్ఞాసువు యున్నాఁడో] వానికి రసవర్జితముగా విషయ సంబంధముగల బాహ్యరాగము నివృత్తమయినది; అనఁగా—వానికి విషయ ములందు స్థూలరాగము ఏది గలదో, ఆది నివృత్తమైనది; అయినను రసశబ్ద మునకు వాచ్యమైన వాసనారూపసూక్ష్మరాగము ఏది గలదో, అది మనస్సునం దున్నదే యున్నది; ఆసూక్ష్మరాగమును పరబ్రహ్మదర్శనముచే నివృత్తమగు చున్నది.

మతీయును చిహ్నములను చెప్పుచున్నాము—ఓ శిష్యుఁడా! ఎట్లు థామముమీఁద సాంకేతికమైన హస్త్యాదికము యొక్క చిత్రములు వ్రాయఁబడునో, అట్లు బంధమోక్షథామ రూపములైన అజ్ఞానిజ్ఞానులయొక్క అంతఃకరణములందు సాక్ష్య సాక్షులు సాంకేతికచిత్రములుగా నున్నవి; అజ్ఞానియొక్క అంతఃకరణమందు సాక్ష్యరూపము, మతీయు జ్ఞానియొక్క అంతఃకరణమందు సాక్షిరూపము సాంకేతికచిత్రముగా నున్నది [సాక్షికి విషయమయిన దేహాదిప్రపంచమును సాక్ష్యమందురు, తత్ప్రకాశకుఁడు సాక్షియందురు]; సాక్ష్యరూపచిత్రము మలినముగాను, సాక్షిరూపచిత్రము ఉజ్వలముగాను ఉన్నది [మలిన మనఁగా జడరూపము, ఉజ్జ్వలమనఁగా ప్రకాశరూపము].

284. లక్షణాత్రయనిరూపణము.

జహతి, అజహతి, భాగత్యాగము అను భేదమువలన లక్షణ త్రివిధముగ నున్నది. [ఇట్లు గురువు చెప్పినమీఁదట] "ఎట్లు సామాన్య బ్రాహ్మణ జ్ఞానమయిన వెనుక సారస్వతకనోజాది విశేషజ్ఞానమగునో, అట్లు లక్షణాసామాన్యజ్ఞాన మయిన వెనుక జహత్యాది విశేషరూపజ్ఞానమగును" అను నభిప్రాయముచేత శిష్యుఁడు ప్రార్థించుచున్నాఁడు—

ఓ ప్రభో! లక్షణ యనఁగా నేమి? నేనేమియు నెఱుఁగను; మీరు కృపచేసి, దానిని సామాన్యవిశేషరూపసహితముగా నిరూపణము చేయుఁడు?

ఓశిష్యుఁడా! పదముయొక్క అర్థముతో సంబంధము[1]

---

1 వత్సమునకు ఆవుతో సంబంధము గలదు; కావున దానికి అనేక గోమధ్యస్థితమైన తనతల్లియందు ప్రవృత్తి యగును; సంబంధములేక ప్రవృత్తి

ఏది గలదో, దానిని వృత్తి యందురు; అది శక్తివృత్తి, లక్షణావృత్తి భేదముచే ద్వివిధము; దానియొక్క విశదనిరూపణము చేయుచున్నాము—

గాదు, దానివలన వత్సముయొక్కయు, గోవుయొక్కయు పరస్పర జన్యజనక భావసంబంధము ఎఱుఁగఁబడును; ఆ జన్యజనకభావసంబంధజ్ఞానమునకు హేతువయిన వత్సమునకు గోవునందు ప్రవృత్తి ఏది గలదో, దానినికూడ సంబంధ మందురు.

అట్లు శబ్దములకు తమతమఅర్థమందు ప్రవృత్తియు సంబంధములేక ఘటిల్లదు; కనుక శబ్దముయొక్క తమతమ వాచ్యరూపార్థముతో, లేక లక్ష్యరూపార్థముతో వాచ్యవాచకభావరూపమగు, లేక లక్ష్యలక్షకభావరూపమగు సంబంధము ఎఱుఁగవలయును; ఈద్వివిధసంబంధమును స్మార్యస్మారకభావరూప సంబంధమనియు చెప్పుదురు; స్మరణయోగ్యమగుటవలన వాచ్యరూపార్థమును, లేక లక్ష్యరూపార్థమును స్మార్యమందురు; వాచకరూపము, లేక లక్షకరూపము అర్థమును స్మరింపచేయునదగుటవలన దానిని స్మారకమందురు.

ఈసంబంధముయొక్క జ్ఞానముచేయు హేతువైన శబ్దమునకు తనఅర్థ మందు ప్రవృత్తి ఏది గలదో, అదియు శబ్దార్థములందు పరస్పరసంబంధము ఏది గలదో, తద్రూపముగా నున్నది; ఆ ప్రవృత్తిరూపసంబంధమును శబ్దము యొక్క వృత్తియందురు; ఆ వృత్తిరూపసంబంధము కొన్నిచోట్ల శక్తిరూప మగును; కొన్నిచోట్ల లక్షణారూపమగును; దీనిని ఆయా ప్రసంగానుసారముగ ఎఱుఁగవలెను.

శాస్త్రమందు వృత్తియనుపేరు అంతఃకరణముయొక్క, లేక అవిద్య యొక్క పరిణామమునకుఁ గలదు; అట్లు వర్తనముచేయుదానిపేరును వృత్తియే; ఆట్లే జీవికయొక్కపేరును వృత్తియే;అట్లు ప్రాణముల క్రియయొక్క నామమును వృత్తియే; అట్లే వ్యాకరణవిభాగముపేరును వృత్తియే; వీనిలో నేదియు వృత్తిశబ్దార్థము ఇచ్చట తెలియుటకు యోగ్యముగాదు; మఱే

285. న్యాయమతప్రకారముగ శక్తిలక్షణము—ఈశ్వరేచ్ఛ.

ఈపదమునకు ఈయర్థము కావలయునని ఈశ్వరేచ్ఛ ఏది గలదో, దానిని న్యాయమతమందు శక్తి యందురు; ఎట్లనఁగా ఘటపదమువినఁగా—కంబుగ్రీవాదిలక్షణముగల కలశము యొక్కబోధ కావలయును; ఇట్టి ఈశ్వరేచ్ఛ గలదు; అదే పదమందుశక్తి.

286. స్వమతప్రకారముగ శక్తిలక్షణము—పదమునందు అర్థజ్ఞానసామర్థ్యము.

పదమునందు అర్థబోధకసామగ్ర్యమును [1] వేదాంతమతమునందు శక్తియందురు; ఎట్లు ఘటపదమునొక్క శ్రోతకు

మనఁగా—శబ్దమునకు అర్థముతో ఏ సంబంధము గలదో, అదియే ఇచ్ఛట వృత్తిశబ్దముయొక్క అర్థముగా ఎఱుఁగవలయును. ఈశబ్దార్థవృత్తియొక్క వర్ణనము వేదస్తుతిసాన్వయార్థదీపికయందును, వృత్తిరత్నావళియందును వ్రాయఁబడినది.

1 శబ్దమునందు తనఅర్థమునొక్క జ్ఞానముచేయు సామర్థ్యము గలదు; దానిని శబ్దశక్తి యందురు; ఆ శబ్దమునొక్కశక్తికపాలద్వయమధ్యస్థితమగుకపాలసంయోగమువలె, మఱియు కార్యకారణాదికమునొక్క మధ్యమందుండు సమవాయసంబంధమువలె, లేక తాదాత్మ్యసంబంధమువలె శబ్దము, మఱియు అర్థము ఈరెండింటిమధ్యమందు గలదు; కాఁబట్టి ఆశక్తిరూపమైన వృత్తి [శక్తివృత్తి] శబ్దమునకు అర్థముతో ఏసాక్షాత్సంబంధము గలదో, తద్రూపముగా చెప్పఁబడినది; ఆశక్తివృత్తి యోగము, రూఢి, మఱియు యోగరూఢి [ఉభయరూపము] ఈభేదమువలన మూఁడువిధములుగా నున్నది. వీనిలో—

(1) ఏశబ్దములందు తమతమ అవయవములయోగము [మేళనము] వలన అర్థజ్ఞానముచేయం సామర్థ్యము గలదో, ఆశబ్దములకు తమ అర్థముతో యోగశక్తిరూపసంబంధము గలదు; దానిని శబ్దము యొక్క యోగవృత్తి యందురు; ఉదాహరణము—"పాద రక్షా" ఈసంస్కృతశబ్దమందుపాద, మఱియం రక్షా ఈరెండవ యవములు గలవు; ఇవి రెండుఅవయవములుగూడి, సిద్ధమయిన ఏ పాదరక్షాశబ్దము గలదో, దానియందు చరణముయొక్క రక్షణముచేయునది, ఇట్టి అర్థజ్ఞానముచేయం సామర్థ్యము గలదు; గనుక పాదరక్షాశబ్దమునకు తన పాదత్రాణరూపార్థముతో యోగశక్తిరూపమైన సంబంధము గలదు.

(2) ఏపదమునకు అవయవముచేత అర్థజ్ఞానము గానేరదో, మఱే మనఁగా—ఈపదమునకు ఈయర్థము గావలయును; ఇట్టిసంకేతము [పరిభాష] ఏపదమందు గలదో, ఆపదమునకు తనయర్థముతో రూఢిశక్తిరూపమైన సంబంధము గలదు; ఆది శబ్దము యొక్క రూఢివృత్తియని చెప్పఁబడినది; ఉదాహరణము—జ్యోతిశ్శాస్త్రమందు బాణశబ్దముగలదు; దానియొక్క అవయవముచేత ఏమియం అర్థజ్ఞానము గానేరదు; మఱేమనఁగా బాణశబ్దమునకు పంచసంఖ్యారూపమె అర్థము గావలయును; ఇట్లు ఏజ్యోతిశ్శాస్త్రకారునియొక్క సంకేతము గలదో, అది బాణశబ్దమునకు తనపంచసంఖ్యారూపమైన అర్థముతో రూఢిశక్తి రూపమైన సంబంధము.

(3) ఎచ్చట శబ్దముయొక్క అవయవముచేత అర్థజ్ఞానమై, దానిలో లోకసంకేతమును సిద్ధమగునో, అచ్చట ఆశబ్దము తనయర్థముతో యోగరూఢిశక్తిగలదిగా నున్నది: అది పదముయొక్క ఉభయ రూపవృత్తి చెప్పఁబడినది; ఉదాహరణము—పంకజపదము

కలశరూపార్థజ్ఞానముచేయు సామర్థ్యము వీది గలదో, అదియే ఘటపదమునందలి శక్తిగా నున్నది; మఱియు పటపదమునందు వస్త్రరూపజ్ఞానము చేయుసామర్థ్యము వీది గలదో, అదియే పట పదమునందు శక్తిగా నున్నది; ఎట్లు వహ్నియందు తనతోఁ గూడఁగానే వస్తువుల దహించునట్టి సామర్థ్యము శక్తియందురో, అట్లు శ్రోతయొక్క కర్ణములఁగూడఁగానే వస్తుజ్ఞానము చేయు నట్టిదైన పదమునందలి సామర్థ్యమును శక్తి యందురు.

అగ్నియందు దాహముచేయుట, జలమునందు ఆర్ద్రము చేయుట, తృషాశాంతిచేయుట అట్లు సర్వపదార్థములందును తమతమకార్యములను చేయుట యను వీ సామర్థ్యము గలదో, దానిని వేదాంతమున శక్తియందురు; దానినే నీవు నిశ్చయమను కొనుము; మఱియు న్యాయాదులయొక్క రీతి త్యాజ్యమని తెలిసికొనుము.

గలదు; దానియొక్క అవయవములయిన "పంక" మఱియు "జ" ఈరెంటికి యోగముచేత "బురదయందు పుట్టినది" అను కమలరూపమైన అర్థముయొక్క జ్ఞానమగును; మఱియు బురద యందు పుట్టిన వీమండూకకీటకాదులు గలవో, వానిని పంకజ మనఁగూడదు; మఱేమనఁగా—కమలమునే పంకజమనవల యును; ఇట్లు పంకజశబ్దమందు జనులసంకేతమును గలదు; కనుక పంకజశబ్దమునకు తనఅర్థముతో ఉభయశక్తిరూపమగు సంబంధము గలదు.

ఈరీతిగా చెప్పఁబడిన శబ్దముయొక్క త్రివిధమైన శక్తివృత్తి వీది గలదో, దానిని ముఖ్యవృత్తియని యందురు.

287. ప్రశ్న—పదసముదాయముకన్న భిన్నశక్తి లేదు; కనుక ఈశ్వరేచ్ఛయే శక్తిగా కనఁబడుచున్నది.

ఓభగవంతుఁడా! వహ్నియందు దానిస్వరూపముకన్న భిన్నమైనశక్తి గనఁబడదు; "దాహాసామర్థ్యము వహ్నియందలి శక్తి" యని మీరుచెప్పితిరి; అది ఘటింపదు; వీలయన— దాహముయొక్క హేతుత [జనకత] కేవలవహ్నియందే యున్నది; అప్రసిద్ధసామర్థ్యమును వహ్నియం దంగీకరించి, దాని యందు హేతుత అంగీకరించుట, మఱియు ప్రసిద్ధహేతుత విడుచుట నిష్ప్రయోజనముగఁ దోఁచుచున్నది.

అట్లె పదమునందును వర్ణసముదాయమైన పదస్వరూప ముకన్న భిన్నమైన శక్తి గనఁబడదు; మఱియు దానియొక్క ప్రయోజనమును లేదు; అందువలన ఈశ్వరేచ్ఛారూపమగు శక్తి న్యాయమతమునందు అంగీకరించుచున్నారు; అదియే నాకు సమీచీనముగాఁ దోఁచుచున్నది?

288. 287—గతప్రశ్నకు త్తరము—అగ్నిశక్తి దులందు దాహశక్తి ప్రతిపాదనము.

ఓప్రియుఁడా! ప్రతిబంధకపదార్థముండుటవలన అగ్ని చేత దాహము గానేరదు; మఱియు ఉత్తేజకపదార్థమును సమీపమందుంచిన, ప్రతిబంధకముండినను, సన్నిహితపదార్థముయొక్క దాహ మగుచున్నది; కేవలాగ్నికి దాహహేతుత యుండిన యెడల, సర్వకాలమందును [ఉత్తేజకరహితమైన ప్రతిబంధక సత్త్వకాలమందును] సన్నిహితపదార్థముయొక్క దాహము

గావలయును; ఏలయన దాహహేతువైన కేవలాగ్ని యో ఆ కాలమునందును విద్యమానముగా నున్నది.

వేదాంతమతములో ఈదోషము లేదు; ఏలయన— దానియందు అగ్నిశక్తి, లేక శక్తిసహితాగ్ని దాహమునకు హేతువుగా నున్నది; కేవలాగ్ని గాదు, యద్యపి ప్రతిబంధకముచేత అగ్నియొక్క నాశము, లేక తిరోధానము గాదు; తథాపి అగ్నిశక్తియొక్క నాశము, లేక తిరోధానము అగుచున్నది. గనుక ఆప్రసంగమునందు దాహహేతువైన శక్తియొక్క, లేక శక్తిసహితాగ్నియొక్క అభావమగుటవలన దాహము గానేరదు.

ప్రతిబంధకముయొక్క సమీపము ఉత్తేజకము వచ్చినట్టయిన; అచ్చట ప్రతిబంధకముచేతనో, అగ్నిశక్తియొక్క నాశము, లేక తిరోధానము అగుచున్నది; అయిన, ఉత్తేజకముచేత మరల శక్తియొక్క ఉత్పత్తి, లేక ప్రాదుర్భావము అగుచున్నది; కాఁబట్టి ప్రతిబంధక మున్నను, ఉత్తేజకముయొక్క ప్రభావము వలన దాహహేతువైన శక్తి, లేక శక్తిసహితాగ్ని ప్రకట మగుటవలన సన్నిహితపదార్థముయొక్క దాహ మగుచున్నది.

ఓబాలకుఁడా! ప్రతిబంధకమువలన నష్టమగునట్టిది, ఉత్తేజకమువలన ప్రకటమగునట్టిది ఏది అజ్ఞాతతత్త్వముగలదో, అదియే దాహహేతుశక్తియని తెలియుము [కార్యమునకేది విరోధియో, అది ప్రతిబంధక మనఁబడును; మఱియు ప్రతిబంధకమున్నను, ఏది కార్యమునకు సాధకమో, అది ఉత్తేజక

మనఁబడును]; అగ్నిస్థానంబునందు ప్రతిబంధకములు, ఉత్తేజక ములు[1] మణిమంత్రౌషధములుగా నున్నవి.

ఓశిష్యుఁడా! వహ్నివలె జలాదిసర్వపదార్థములందును నీవు శక్తిని తెలియుము; ఏలయన—శక్తిలేక ఏహేతువుచేతను ఏకార్యమును కానేరదు.

289. న్యాయమతశక్తి ఖండనము.

న్యాయమతమునందు ఈశ్వరేచ్ఛారూపమని పదశక్తిని ఏది చెప్పితిరో, అది ఘటిల్లదు; ఏలయన—ఈశ్వరునియొక్క ఇచ్ఛ[2] ఈశ్వరధర్మముగా నున్నది; అది ఈశ్వరునియందుఁ

---

1 దేనిచేత అగ్నిస్థితమైన దాహశక్తియొక్క నాశము, లేక తిరోధానము అగునో, అట్లు ఉత్తేజకరూపమగు మణిమంత్రౌషధములు గలవు; వానివలన అగ్నిశక్తియొక్క ఉత్పత్తి, లేక ప్రాదుర్భావము గలుగును, ఇట్టి ప్రభావము తికరనాథాది పదార్థములందు ప్రసిద్ధము.

ప్రతిబంధకపదార్థమయొక్క సద్భావకాలమందు దాహకారకశక్తి ప్రజ్వలితాగ్నియందుఁ గలుగదు; మఱియు ఉత్తేజకపదార్థమయొక్క సద్భావకాలమందు మరల శక్త్యుద్భవమగును; ఇట్టిది శక్త్యనుభవము తికర నాథాదిపదార్థములయొక్క వినోదముచూచువారైన జనులకగును. ఓయి శిష్యుఁడా! ఆ అనుభవమును నీవు లేదని ఎట్లు చెప్పఁగలవు?

2 ఈశునిఇచ్ఛ ఈశునిధర్మమగుటవలన నది ఈశాశ్రితమై, యీశసమీపమందుండును; ఉక్తప్రకారముగా ఈశసంబంధియగుటవలన నది ఈశశక్తియని సిద్ధమగును; గాని, ఈశేచ్ఛ ఘటాదిపదములధర్మముగామివలన పదసమీపము రాదు; సంబంధియును గాదు; అందువలననది పదములశక్తియని సిద్ధముగాదు. కులాలునకు ఘటముచేయం ఇచ్ఛగలదు, అది కులాలునిధర్మముగాని, ఘటధర్మము గాదు; అట్లు "ఈఘటపదమునకు ఈకలశరూపా

గలదు; ఎది ధర్మమో, అది ధర్మియం దుండును; ధర్మిని విడిచి, ఇతరస్థానమం దుండదు; ఈరీతిగా ఈశ్వరేచ్ఛ అనునది పదము యొక్కశక్తియనుట ఘటిల్లదు; కాఁబట్టి పదములందుండు సామర్థ్యమే పదములశక్తి యనఁబడును; ఈశ్వరేచ్ఛ పదములయొక్క సమీపమందును లేదు; ఆ యీశ్వరేచ్ఛ పదములయొక్కశక్తి ఎట్లగును? కాఁజాలదని యభిప్రాయము.

290 వ్యాకరణమతశక్తిలక్షణము— పదమునందు అర్థజ్ఞానయోగ్యత.

ఘటపదమునందు కలశరూపార్థజ్ఞానముయొక్క హేతుతారూపయోగ్యత ఉండునట్లు సకలపదమునందును అర్థజ్ఞానముయొక్క యోగ్యత ఏది గలదో, అదే శక్తియని వ్యాకరణాచార్యులు చెప్పుచున్నారు; [వైయాకరణభూషణ గ్రంథమందు హరికారికాప్రమాణము వ్రాసి, [1] ఈరీతిగానే శక్తిలక్షణము చెప్పఁబడియున్నది].

ర్థము గావలయును" అనుసంకల్పపూర్వకమగు ఈశ్వరేచ్ఛ ఏది గలదో, అది ఈశధర్మమగుటవలన ఈశునిశక్తిగా నున్నది; ఆది పదములధర్మముగామివలన పదములశక్తియంనుగాదు.

1 వైయాకరణభూషణగ్రంథమునందు హరికారికయనునది హరిపండితకృతగ్రంథము, దానియొక్క ప్రమాణముచూపి, శక్తిలక్షణము మూలగ్రంథమునందు వ్రాసినప్రకారముగ చెప్పఁబడినది; మఱియు మంజూషాగ్రంథమందు యోగభాష్యమురీతిగా పదమునకు అర్థముతో తాదాత్మ్యసంబంధమును శక్తియందురు; ఈశక్తియొక్క ఖండనము ముందు భట్టమతప్రసంగమందు చెప్పుచున్నాము.

291. వ్యాకరణోక్తశక్తియొక్క ఖండనము.

ఓశిష్యుఁడా! అర్థజ్ఞానమునకు హేతుతారూపమైన యోగ్యతను ఎవఁడు శక్తియనునో, వాని నిట్లడుగుము—నీ మతములో పదమునందు సామర్థ్యమున్నదా? లేదా?

సామర్థ్యమున్నదనిన పక్షమందు, మామతప్రకారము శక్తియే సిద్ధమగుచున్నది. పదమునందు సామర్థ్యము గలదని నపుడు, లోకమందు ప్రసిద్ధమైన సామర్థ్యరూపశక్తియే పదమునందు అంగీకరించుట యోగ్యము; అర్థజ్ఞానజనకతారూప యోగ్యతను శక్తియని యంగీకారము అయోగ్యము.

దీనియభిప్రాయమేమనఁగా—ఎవఁడు పదమునందు సామర్థ్యము నంగీకరించునో, వానికి సామర్థ్యముకన్న భిన్నరూపమయినశక్తిని అంగీకరించుట యోగ్యముకాదు; ఏలయన—సామర్థ్యము, బలము, పరాక్రమము, శక్తి ఈనాలుగుపేళ్లు ఏకవస్తువునకే లోకమునందు ప్రసిద్ధము; శక్తిహీనమును సామర్థ్యహీన మందురు; ఈరీతిగా సామర్థ్యముయొక్కయు, శక్తియొక్కయు, ఏకత లోకమునందు ప్రసిద్ధము; మఱియు వహ్నియందును సామర్థ్యరూపశక్తి నియతముగా నున్నది; అట్లు పదమునందును సామర్థ్యరూపశక్తిని అంగీకరించుట యోగ్యము; పదమునందు సామర్థ్య మంగీకరించి, దానికన్న భిన్నమయిన యోగ్యతను శక్తి యనుటయందు కేవలము లోకప్రసిద్ధవిరోధముదప్ప, వేఱొక్కఫలము లేదు.

అందువలన—"సామర్థ్యమునే మేము యోగ్యత యనుచున్నాము" అప్పుడు మామతమే సిద్ధమగును.

మఱియును ఇట్లనును—"మేము సామర్థ్యము నంగీకరింపము; మఱేమనఁగా—అర్థజ్ఞానజనకతారూపమయిన యోగ్యతయే శక్తిగా నంగీకరింతుము" వాని నిట్లడుగవలయును—సామర్థ్యముయొక్క అభావము కేవలము పదమునందే యంగీకరింతువా? లేక వహ్న్యాదిసకలపదార్థములందును అంగీకరింతువా?

రెండవపక్షముచెప్పిన, వహ్న్యాదిపదార్థములందు సామర్థ్యరూప శక్తియొక్క ప్రతిపాదనమందు ఉక్తమయిన యుక్తివలన ఆ సామర్థ్యాభావపక్షము ఖండింపఁబడినది.

మఱియు ప్రథమపక్షము చెప్పినట్లయిన; దానియందు ద్వితీయపక్షోక్తదోషము లేదు; అట్లయినను, పదమునందును వహ్నియందువలె సామర్థ్యముయొక్క యంగీకారము అవశ్యము; ఏలయన—పదమునందు సామర్థ్యాంగీకారము చేయనిపక్షమందు ఏది యసమర్థపదము గలదో, అది అర్థజ్ఞానమునకు జనకముగానున్నదనుట, అర్థజ్ఞానముయొక్క జనకతారూపయోగ్యత పదమునందున్నదనుట పండునకు అమోఘవీర్యమున్నదనున్యాయమున సవిరోధముగా నున్నది; ఏలాగున ననఁగా—సామర్థ్యముతోఁగూడిన దానిపేరు సమర్థమని, లేనిదానిపేరు అసమర్థమని, అసమర్థముచేత ఏకార్యమును గానేరదని లోకమునందు ప్రసిద్ధము; కాఁబట్టి అసమర్థపదమువలన అర్థజ్ఞానరూపమయిన కార్యము ఘటిల్లదు.

అందువలన పదమునందు సామర్థ్యమంగీకరించుటయే యోగ్యము; ఏరీతిగాను సామర్థ్యమువదలి, అర్థజ్ఞానజనకతా

రూపయోగ్యత [1] పదమునందలి శక్తి యనఁగూడదు; మఱే మనఁగా—సామర్థ్యరూపమే శక్తి యనఁబడును.

292. భట్టమతరీతిగా శక్తిలక్షణము—
పదమునకు అర్థముతో భేదాభేద
తాదాత్మ్యము.

పదమునకు అర్థముతో ఏ తాదాత్మ్యసంబంధము గలదో, దానిని భట్టమతమునందు శక్తియందురు; ఆ తాదాత్మ్యమును భేదాభేదరూప మందురు అభిప్రాయము— అగ్నిపదమునకు అంగారమను అర్థముతో అత్యంతభేదము లేదు; అత్యంతభేద మనిన, ఎట్లు అగ్నిపదమువలన అగ్నిపదముకన్న అత్యంతభిన్న మైన జలాదికముయొక్క ప్రతీతి గానేరదో, అట్లు అగ్నిపదము వలన అంగారరూపార్థముయొక్కయు ప్రతీతి గాఁగూడదు గదా!

ఎట్లు పదమునకు తనఅర్థముతో అత్యంతభేదము లేదో, అట్లు అత్యంతాభేదమును లేదు; అత్యంతాభేద మైనట్టయిన, ఎట్లు అగ్నిపదమునకు వాచ్యమైన అంగారము, దానిచేత దాహ మగునో, అట్లు అంగారముయొక్క వాచకమైన అగ్నిపదము నుచ్చరించుటవలన నాలుక కాలవలెను; అది కాలదు; ఈవిధముగ అత్యంతాభేదమును లేదు; మఱేమనఁగా—భేదసహితాభేదము గలదు.

---

1 భర్జితబీజన్యాయమున సామర్థ్యహీనపదములందు అర్థజ్ఞానజనకత రూప యోగ్యతయొక్క అభావము గలుగుటవలన యోగ్యత పదమునందు శక్తిగాదు; అయిన ఆ యోగ్యత ఏ సామర్థ్యముచేత అగునో, ఆ సామర్థ్యమే లోకప్రసిద్ధశక్తి.

భేదముండుటవలన దాహము గానేరదు; అభేదముండుట వలన అగ్నిపదముచే జలాదిప్రతీతి గానేరదు; అంగారప్రతీతియే యగును; ఎట్లు అగ్నిపదమునకు అంగారరూపార్థముతో భేద సహితాభేదము గలదో, అట్లె ఉదక వన జల జీవనపదములకును నీళ్లు అను అర్థముతో భేదసహితాభేదము గలదు.

ఈవిధముగా సకలస్థానమునందును తమతమవాచ్య ములతో వాచకపదములకు భేదసహితాభేదము గలదు; ఈభేద సహితాభేదమునకే భట్టమతానుసారులు తాదాత్మ్యసంబంధమని చెప్పుదురు; ఆ భేదాభేదరూపతాదాత్మ్యసంబంధమే సకలపదము లందు అర్థబోధకశక్తి యందురు; తాదాత్మ్యసంబంధముకన్న భిన్నమగు సామర్థ్యరూపశక్తి యనరు. ఆ భేదాభేదమందు ప్రమాణమును చూపుదురు—

మాండూక్యాది వేదవాక్యమునందు "ఓమ్" అక్షరము బ్రహ్మ మనఁబడును; అచ్చట వ్యాకరణరీతిగా ప్రకాశరూప మయిన సర్వరక్షకమని ఓమక్షరమునకు అర్థమగుచున్నది; ఇట్లు బ్రహ్మమున్నది; కనుక ఓంకారము బ్రహ్మమునకు వాచకము, బ్రహ్మము వాచ్యము; వాచ్యవాచకములకు పరస్పరము అత్యంత భేద మయినట్టయిన, వాచకమయిన ఓంకారమునకును, వాచ్య మైన బ్రహ్మమునకును మాండూక్యాదులందు అభేదము చెప్పఁ బడియుండదు; ఈరీతిగా వాచ్యవాచకములయొక్క అభేదము నందు వేదము ప్రమాణము.

మఱియు సకలజనులయొక్క అనుభవముచేతనో, వాచ్య వాచకముల భేదము ప్రసిద్ధముగా నున్నది; ఎట్లనఁగా— అగ్న్యాదికపదములు వాణియందున్నవి; మఱియు అంగారాద్య

ర్థములు చుల్యాదికములం దున్నవి; అట్లు ఓంకారపదము వాణియం దున్నది; తదర్థమైన బ్రహ్మము వాణికన్న బాహ్యము తన మహిమయందున్నది. యద్యపి బ్రహ్మము వ్యాపకముగా నుండుట వలన వాణియందు బ్రహ్మముయొక్క అభావమనుట ఘటిల్లదు; తథాపి బ్రహ్మమునందు వాణియున్నది; కాని, వాణియందు బ్రహ్మము [1] లేదు.

ఈరీతిగా సర్వజనులకు పదము వాణియందును, అర్థము వాణికన్న బాహ్యమునను ప్రతీతమగుటవలన పదమునకును, అర్థమునకును భేదము లోకమునందు ప్రసిద్ధముగా నున్నది.

అన్యస్థానమందును భేదాభేదరూపతాదాత్మ్యసంబంధము చూపుచున్నారు; చూడుము—

రూపరసగంధాదులు గుణములందురు; వీని కాశ్రయమయిన తేజోజలపృథివ్యాదులను గుణు లందురు; అనేకధర్ములం దుండునట్టి ఒకధర్మమును జాతియందురు; ఎట్లనఁగా—అనేక బ్రాహ్మణులందు ఒక బ్రాహ్మణత్వము, అనేకజీవులందు ఒకజీవత్వము, అనేకఘటములందు ఒకఘటత్వము; జాతియొక్క ఆశ్రయమయిన ఏ బ్రాహ్మణాదులు గలరో, వారిని వ్యక్తియందురు; గమనాగమనాదులను క్రియయందురు; క్రియకు ఆశ్రయమయిన దానిని కర్తయందురు; ఇట్లు గుణిగుణములకు, జాతివ్యక్తులకు,

---

1 ఘటము న్యూనదేశమందుండుటవలన వ్యాప్యము, ఆకాశము అధికదేశమందుండుటవలన వ్యాపకము; వ్యాప్యము ఆంతరముగాను, వ్యాపకము బాహిరముగాను ఉన్నది; అట్లు వాణి బ్రహ్మమునకన్న న్యూనదేశమందుండుటచే వ్యాప్యమగుటవలన బ్రహ్మములో నున్నది; మఱియు బ్రహ్మము వాణికన్న అధికదేశమందుండుటచే వ్యాపకమగుటవలన వాణికన్న వెలుపలగా నుండును.

క్రియాకర్తలకు, కారణకార్యములకు తాదాత్మ్యసంబంధము గలదు; నిమిత్తకారణమునకును, కార్యమునకును తాదాత్మ్యము లేదు; అత్యంతభేదమే గలదు; అయినను, ఉపాదానకారణమునకు కార్యముతో తాదాత్మ్యసంబంధము గలదు; ఎట్లనఁగా—నిమిత్తకారణములైన కులాలదండాదులకు ఘటరూపకార్యముతో అత్యంతభేదము గలదు; అయినను, ఉపాదానకారణమైన మృత్పిండమునకు ఘటముతో తాదాత్మ్యసంబంధము గలదు.

మృత్పిండముకన్న ఘటము అత్యంతభిన్నమైనట్టయిన, ఎట్లు తనకన్న అత్యంతభిన్నమైన తైలముయొక్క ఉత్పత్తి మృత్పిండముచేతఁగానేరదో, అట్లు ఘటోత్పత్తియుఁగాఁగూడదు గదా! అత్యంతాభేదపక్షమందును మృత్పిండముచేత ఘటోత్పత్తి గాఁగూడదు; వీలయన—తనచేత తనయుత్పత్తి గానేరదు.

ఈరీతిగా నుపాదానకారణకార్యములకు భేదాభేదము సిద్ధమయినది; మఱియు ప్రతీతిచేతను ఉక్తభేదాభేదము సిద్ధముగా నున్నది; చూడుము—"ఈమృత్పిండ మున్నది. ఈఘట మున్నది" ఈరీతిగా భిన్నప్రతీతివలన భేదము సిద్ధమగుచున్నది; మఱియు విచారముచేచూచినట్టయిన, ఘటముయొక్క బాహ్యాంతరములందు మృత్తికకన్న భిన్నమైన ఏవస్తువును ప్రతీతముగానేరదు; ఈప్రకారముగా అభేదము సిద్ధమగుచున్నది.

అట్లు గుణిగుణములకును తాదాత్మ్యసంబంధము గలదు; చూడుము—నీలపీతాది ఘటరూపమునకు ఘటముతో అత్యంతభేదమయినపక్షమందు, ఎట్లు పటమునకు ఘటముతో అత్యంతభేదమగుటవలన పటము ఘటాశ్రితము గానేరదో, మఱ్ఱి

మనఁగా—స్వతంత్రముగా నున్నదో, అట్లు ఘటముయొక్క-నీలపీతాదిరూపమునకు ఘటముతో అత్యంతభేద మగుటవలన ఆరూపమును ఘటాశ్రితము గాఁగూడదు; పటమువలె స్వతంత్రముగా నుండవలసివచ్చును; అత్యంతాభేద మయినపక్షమందును రూపముచేత ఘటాశ్రితము గాకుండవలసివచ్చును; ఏలయన—తనకుతాను ఆశ్రయమగుట ఘటిల్లదు; అట్లు కార్యకారణజాతి వ్యక్తికి క్రియాకర్తృప్రభృతులకును పరస్పరము భేదాభేదరూపతాదాత్మ్యసంబంధము [1] గలదు.

---

1 అభావము, సాదృశ్యము వీనికి అన్యమయి, ప్రతియోగిని అపేక్షించి జ్ఞానమునకు విషయముగానుండునది సంబంధమని చెప్పఁబడును; దేనియందు ఏదిచేరుచున్నదో, అట్టి చేరఁబడినవస్తువు సంబంధమునకు అనుయోగియనియు, చేరునట్టివస్తువు సంబంధమునకు ప్రతియోగియనియు చెప్పఁబడును; ఈసంబంధము అనేకవిధమైనను, ముఖ్యముగా 1 సంయోగము 2 సమవాయము 3 తాదాత్మ్యము అనెడు మూఁడుసంబంధములు చెప్పఁబడుచున్నవి—

(1) రెండుద్రవ్యములసంబంధము సంయోగసంబంధమగును; ఇది త్రివిధము—i. కర్మజసంయోగము ii. సంయోగజసంయోగము iii. సమాజసంయోగము—

1 దేనిఉత్పత్తియందు క్రియ అసమవాయికారణముగా నున్నదో, అది కర్మజసంయోగము; ఇది ద్వివిధము—i. అన్యతరకర్మజము ii. ఉభయకర్మజము.

1 ఒకదాని క్రియవలన ఉత్పన్నమగునది అన్యతరకర్మజము—పక్షియొగురుటవలన పక్షికి వృక్షమునకు కలిగినసంబంధము అన్యతరకర్మజము.

2 రెండుపస్తువులక్రియచేత సంబంధమగునది ఉభయకర్మజము—రెండుమేకలు తగులుటచేత కలిగినసంబంధము ఉభయకర్మజము.

2 సంయోగరూపసమవాయికారణముచే కలుగునది సంయోగజసంయోగము—హస్తమును వృక్షముపయిన ఉంచుటచే శరీరమునకు వృక్షమునకు కలుగుసంబంధము సంయోగజసంయోగము.

3 జన్మమందేయుండుసంబంధము సహజసంయోగము—సువర్ణమందు పార్థివభాగమునకు, తైజసభాగమునకు ఉండుసంబంధము సహజసంయోగము.

(2) నిత్యసంబంధమునకు సమవాయసంబంధమని పేరు; న్యాయమతమందు గుణగుణులకు, జాతివ్యక్తులకు, క్రియాకర్తలకు, కారణకార్యములకు ఉండుసంబంధము సమవాయము.

(3) న్యాయమతమందు సమవాయసంబంధమని చెప్పఁబడినదానికి పేరు తాదాత్మ్యము. పూర్వమీమాంసావార్తికకారులయిన భట్టులమతమందు భేదసహితాభేదమునకు తాదాత్మ్యమని పేరు. వేదాంతసిద్ధాంతమందు భేదాభేదవిలక్షణమయినదానిని తాదాత్మ్యసంబంధమందురు. గుణిగుణాదులయందు న్యాయమతములో సమవాయసంబంధము చెప్పియుండఁగా భట్టమతమందు, వేదాంతమతమందు తాదాత్మ్యసంబంధమని చెప్పఁబడును. ఆతాదాత్మ్యసంబంధము త్రివిధము—

1 సహజతాదాత్మ్యము—చిత్తు, అహంకారమందు ప్రతిబింబించి, ఆ ప్రతిబింబము, అహంకారము కలిసి, తప్తాయఃపిండమువలె ఏకరూపమై, అగుపడునది, ఆ చిత్ప్రతిబింబముతోడనే కలుసుకొనియుండు అహంకారమునకు సహజతాదాత్మ్యమని పేరు; పుట్టినప్పుడే రెండును కలిసిపుట్టినందున ఈరెంటియొక్క తాదాత్మ్యము, సహజతాదాత్మ్యమని చెప్పఁబడును.

293. భట్ట [1] మతశకలిఖండనము.

ఒకఘటమునందు తనఅభేదము గలదు; ఇతరులభేదము గలదు; అట్లయినను, దేనియభేదము గలదో, దానిభేదము గలుగదు; మఱియు దేనిభేదము గలదో, దానియభేదము గలుగదు; ఈయభిప్రాయముచేత ఒకేవస్తువునకు భేదము, అభేదము విరుద్ధమనిచెప్పఁబడియున్నది; ఏలయన—ఆ భేదాభేదములు తమలో తాము విరోధులుగా నున్నవి; రెండువిరోధిపదార్థములు ఏకకాలమునందు ఏకస్థానమందుండుట లేదు; కాఁబట్టి వాచ్యవాచకాదులయిన సకలస్థానములందు భేదాభేదరూపమయిన తాదాత్మ్యసంబంధమును అంగీకరించుట కేవలవిరుద్ధము.

---

2 కర్మజతాదాత్మ్యము—చిత్తు, ప్రతిబింబము ఈరెంటితో కలుసుకొని, చిత్తువలె స్వప్రకాశించెడు ఆహంకారమునకు స్థూలశరీరముతో కలిగినసంబంధము కర్మజతాదాత్మ్యమనఁబడును; జాగ్రదుద్భవహేతువయిన కర్మము పుట్టినప్పుడే ఆ కర్మజతాదాత్మ్యము పుట్టును; కర్మము నష్టమైనపుడు కర్మజతాదాత్మ్యము నష్టమగును; కర్మము ఉండువరకుమాత్రము ఉండును; జాగ్రత్సుషుప్తులను చూడుము.

3 భ్రాంతిజతాదాత్మ్యము—నేను బ్రాహ్మణుఁడు, నేను శూద్రుడు, నేను బ్రహ్మచారి, నేను సన్యాసి అనెడు చిత్తవృత్తిచే కలసిన యహంకారమునకును సాక్షికిని గలిగిన తాదాత్మ్యము భ్రాంతిజతాదాత్మ్యము; ఆత్మస్వరూపమును నేనని తెలియకయే, ఇట్లు భ్రాంతి కలిగినందున దీనికి భ్రాంతిజతాదాత్మ్యమని పేరు.

1 పూర్వమీమాంసావార్తికకారుఁడయిన కుమారిలభట్టు [భట్టపాదుఁడు, భట్టాచార్యుఁడు]

పూర్వముచూపిన వాచ్యవాచకముల అభేదప్రతిపాదన మయిన వేదవచనరూపప్రమాణముయొక్క వ్యవస్థ చెప్పుచున్నారు—

ప్రణవమునకును, బ్రహ్మమునకును వేదమందు అభేదము చెప్పఁబడియున్నది; ఆవేదవచనమునకు వాచ్యవాచకముల అభేదమందు తాత్పర్యము లేదు; దానియందు గోప్యాభిప్రాయము గలదు; అది భట్టునిచేత వ్రాయఁబడలేదు; ఆయభిప్రాయ మేమనఁగా—ఎచ్చట ఓంకారమును బ్రహ్మమందురో, అచ్చట "ఓంకారమును బ్రహ్మబుద్ధిచేత నుపాసన చేయవలయును" అను నీ యర్థమందు వేదవాక్యమునకు తాత్పర్యము గలదు.

ఉపాసనవిధి, ఉపాస్యంబునందు యద్బుద్ధి యుంచవలెనని చెప్పుచున్నదో, ఉపాస్యము తత్స్వరూపమే కావలెనను నియమము లేదు; మఱేమనఁగా—యుపాస్యముయొక్క పూర్వస్వరూపమును విడిచి, దానియందు అన్యస్వరూపబుద్ధిచేతఁగూడ ఉపాసన విధింపఁబడును; ఎట్లనఁగా—సాలగ్రామమునందు విష్ణుబుద్ధిచేతను, నర్మదేశ్వరునందు శివబుద్ధిచేతను ఉపాసన చెప్పఁబడియున్నది; అచ్చట శంఖచక్రాదిసహితమగు చతుర్భుజపీతాంబరధారి విష్ణుమూర్తి సాలగ్రామమునందు లేదు; మఱియు గంగాభూషిత త్రిశూలడమరుగజచర్మవిరాజితశివమూర్తి నర్మదేశ్వరునందు లేదు; రెండును శిలారూపములుగా నున్నవి; ఇట్లుండఁగా శాస్త్రజ్ఞవలన శిలారూపదృష్టిని విడిచి రెండింటియందు విష్ణుశివదృష్టులచేత ఉపాసన చేయవలెను.

ఈప్రకారముగా ఉపాస్యస్వరూపాధీనము ఉపాసనకాదు; మఱేమనఁగా—విధివిశ్వాసాద్యధీనముగ నున్నది; ఎట్లు

శాస్త్రవచనము విధానము చేయునో, అట్లు ఉపాసన చేయవల యును; చూడుము—

ఛాందోగ్యోపనిషత్తులో పంచాగ్ని విద్యాప్రకరణమందు స్వర్గమేఘభూమిపురుషస్త్రీలు ఈ యయిదుపదార్థములందు అగ్ని బుద్ధిచేత, శ్రద్ధాసోమవర్షాన్నవీర్యములను అయిదుపదార్థముల యొక్క ఆహుతిరూపోపాసన చెప్పబడియున్నది; అచ్చట స్వర్గ మేఘాదికము అగ్ని కాదు; శ్రద్ధాసోమాదికము ఆహుతిగాదు; అట్లయినను; వేదాజ్ఞవలన ఉక్తప్రకారములగు అగ్న్యాహు తులు అంగీకరింపవలయును. [పంచమతరంగమందలి ఉపాసనప్రక రణము స్మరింపుము].

ఈరీతిగా బ్రహ్మబుద్ధిచే ఓంకారోపాసన వేదంబునందు చెప్పబడియున్నది; అచ్చట ఓమక్షరము బ్రహ్మముగాదు; అయి నను, బ్రహ్మరూపముచేత ఉపాసన ఘటిల్లును; ఉపాసనమందు వస్తువులఅభేదముయొక్క అపేక్ష లేదు; మఱేమనఁగా—భిన్న వస్తువులయొక్కయు అభిన్నరూపముచేత ఉపాసన యగుచున్నది.

విచారముచేత చూచినట్టయిన, బ్రహ్మవాచకమయిన ఓమ క్షరమునకు తనవాచ్యమయిన బ్రహ్మమునకో అభేదముఘటిల్లును; అయిన, ఘటాదద్యన్యపదములకు తమతమ జడరూపార్థముతో అభేదముఘటిల్లదు; ఏలయన—సకలనామరూపములు బ్రహ్మంబు నందు కల్పితములు; బ్రహ్మము వానికధిష్ఠానము; ఓమక్షరమును బ్రహ్మమునకు నామమగుటవలన బ్రహ్మంబునందు కల్పితము; కల్పితవస్తువు అధిష్ఠానమునకన్న భిన్నముగాదు; అధిష్ఠానరూపమే; కాఁబట్టి ఓమక్షరము బ్రహ్మరూపము; ఘటాదిపదముల జడరూ పార్థము ఏది గలదో, అది దానియధిష్ఠానము గాదు; మఱే

మనఁగా— వాచ్యసహితమయిన ఘటాదిపదములు బ్రహ్మంబు నందు కల్పితములుగాను, బ్రహ్మము వానికి అధిష్ఠానముగాను ఉన్నది; కనుక బ్రహ్మముతో సర్వమునకు అభేదము ఘటిల్లియే యున్నది; అయిన, ఘటాదిపదములకు తమతమ జడరూపమయిన వాచ్యార్థములతో అభేదము ఏరీతిగాను ఘటిల్లదు; ఈరీతిగా భట్టమతమునందు అంగీకరించిన వాచ్యవాచకాభేదము అసంగతము.

మఱియును వాచ్యవాచకములకు కేవలభేదము నెవ్వఁడంగీకరించునో, వానిమతమునందు భాట్టులు ఈదోషమును చెప్పుచున్నారు—"ఘటపదముయొక్క వాచ్యము ఘటపదమునకన్న అత్యంతభిన్నమయినట్టయిన, ఎట్లు ఘటపదముచేత అత్యంతభిన్నమయిన పటరూపార్థముయొక్క ప్రతీతి గానేరదో, అట్లు ఘటపదముచేత అత్యంతభిన్నమైన కలశరూపార్థము యొక్కయు ప్రతీతి గాకుండవలసియుండెను; మఱియు ఘటపదమునకన్న వాచ్యమును అత్యంతభిన్నమని అంగీకరించి, ఆ ఘటపదమువలన కలశప్రతీతిని అంగీకరించినట్టయిన, అత్యంతభిన్నమయిన పటమునకును ప్రతీతి గావలసియుండును."

ఈదోషమును సామర్థ్యరూపము, లేక ఇచ్ఛారూపము అగుశక్తి నంగీకరింపనివారిమతమందుఁ గలదు; ఎవ్వరు ఉక్తశక్తి నంగీకరింతురో, వారిమతమందు లేదు; ఏలయన—ఘటపదమునకు వాచ్యమయిన కలశము, మఱియు అవాచ్యమయిన పటాదికము అవి రెండును ఘటపదమునకన్న భిన్నముగా నున్నవి; అయిన, ఘటపదమునందు కలశరూపార్థముయొక్క జ్ఞానము చేయు శక్తి గలదు; అన్యార్థజ్ఞానజనకశక్తి లేదు, కనుక ఘట

పదమువలన కలశరూపార్థముకన్న భిన్నార్థమునకు ప్రతీతి గానేరదు.

ఈరీతిగా ఏపదమునందు ఏయర్థముయొక్క జ్ఞానము చేయు శక్తిగలదో, ఆపదముచేత ఆయర్థముయొక్క ప్రతీతి యగును; అన్యార్థముయొక్క గాదు; కాఁబట్టి శక్తివాదిమతము నందు వాచ్యవాచకముల అత్యంతభేద మంగీకరించుటయందు దోషము లేదు.

అట్లు ఉపాదానకారణమునకును కార్యముతో భేద సహితాభేదము లేదు; కేవలభేదమే [1] యున్నది; కేవలభేద పక్షమందు భాట్టులు ఏదోషము చెప్పుచున్నారో, ఆదోషము నైయాయికులయొక్కయు, శక్తివాదులయొక్కయు మతము లందు లేదు; ఏలయన—కారణకార్యములయొక్క అత్యంత భేదమందు భాట్టులు ఈదోషము చూపుచున్నారు—"మృత్పిం

---

1 శక్తివాదియయిన సిద్ధాంతిమతమందు ఉపాదానకారణమునకు కార్యమునకు కేవలభేదము లేదు; మఱేమనఁగా—అనిర్వచనీయతాదాత్మ్యము గలదు; అట్లయిన, ఇచ్చట కేవలభేదమేది చెప్పఁబడినదో, అది ప్రౌఢివాదముగా నున్నది; ప్రౌఢియనఁగా తనయుత్కృష్టతచేత వాదము అనఁగా కథనము, ఇది ప్రౌఢివాదముయొక్క స్వరూపము; మఱియు దాని విశదలక్షణము ఇట్లున్నది—ప్రతివాదియొక్క యుక్తి అంగీకరించి, ఆయుక్తియందు చూపిన ఏస్వమతమందు దోషమో, ఆదోషముయొక్క స్వయుక్తిచేత పరిహారముచేయుటను ప్రౌఢివాదమందురు. ఇచ్చట కార్యకారణముల భేదపక్షమందు భట్టునిచేత దోషము చెప్పఁబడియున్నను, స్వయుక్తిచేత ఆభట్టోక్త దోషసహితపక్షమును అంగీకరించి, స్వమతమందు స్వయుక్తిచేత దోషపరిహారము చేసియున్నాఁడు; కనుక ఇది ప్రౌఢివాదము.

డమునన్న అత్యంతభిన్నఘటోత్పత్తి మృత్పిండమువలన నయినట్టయిన, మృత్పిండమువలన అత్యంతభిన్నమయిన తైలముయొక్కయు ఉత్పత్తిగావలయును; అదియో, గాదు; లేక అత్యంతభిన్నమయిన తైలముయొక్క ఉత్పత్తి గాదన్నయెడ, మృత్పిండమువలన అత్యంతభిన్నమయిన ఘటముయొక్కయు నుత్పత్తి గాఁగూడదు; అదియో, యగుచున్నది."

ఈదోషము నైయాయికమతమందు లేదు; ఏలయన—సర్వవస్తువులయొక్క ఉత్పత్తియందు నైయాయికులు ప్రాగభావమును కారణమని యెంచుచున్నారు; ఎట్లు ఘటోత్పత్తియందు కులాలదండచక్రాదులు కారణములో, అట్లు ఘటముయొక్క ప్రాగభావమును కారణముగా నున్నది; ఈరీతిగా సర్వముయొక్క ప్రాగభావము సర్వముయొక్క ఉత్పత్తియందు కారణముగా నున్నది; ఆ ఘటముయొక్క ప్రాగభావము ఘటమునకు ఉపాదానకారణమయిన మృత్పిండమందుండును; అన్యమునందు ఉండదు; తైలముయొక్క ప్రాగభావము తిలలయం దుండును; ఇతరమునందు లేదు.

అట్లు సర్వకార్యములయొక్క ప్రాగభావము తమతమ యుపాదానకారణమునం దుండును; ఏపదార్థమందు దేనియొక్క ప్రాగభావము గలదో, ఆపదార్థమువలన దానియొక్క ఉత్పత్తి యగుచున్నది; అన్యముయొక్క గాదు; కాఁబట్టి కార్యకారణముల అత్యంతభేద మంగీకరించినను, నైయాయికమతమునందు భట్టోక్తదోషము లేదు.

సామర్థ్యరూపశక్తివాదియొక్క మతమునందును ఈదోషము లేదు; ఏలయన—మృత్పిండమునందు ఘటోత్పాదన

సామర్థ్యరూపశక్తి గలదు; తైలోత్పాదనశక్తి లేదు; తిలల యందు తైలోత్పాదనశక్తి గలదు; ఘటోత్పాదనశక్తి లేదు; అందువలన మృత్పిండముచే ఘటముయొక్క, మఱియు తిలల వలన తైలముయొక్క ఉత్పత్తి యగుచున్నది; అన్యముయొక్క గాదు. కాఁబట్టి ఈమతమందును కారణకార్యముల అత్యంత భేద మంగీకరించినను, భట్టోక్తదోషము లేదు.

భేదమందు అట్లు అభేదమందు భాట్టులు ఏదోషమును చెప్పియున్నారో, ఆ రెండుపక్షముల దోషములును భట్టమతము నందు అఖండనివాసము చేయుచున్నవి; ఏలయన—భాట్టులు భేదసహితాభేదము అంగీకారము చేసియున్నారు; దానివలన ఈయర్థము సిద్ధమగుచున్నది—కారణకార్యములకు భేదమును గలదు; అభేదమును గలదు; భేద మనుటవలన భేదపక్షోక్త దోషము గలదు; అభేద మనుటవలన అభేదపక్షోక్తదోషము గలదు; ఎట్లనఁగా—చోరునియొద్దఁ జౌర్యదోషము గలదు; జారునియొద్ద జారత్వదోషము గలదు; ఈ రెండుగలపురుషుని యొద్ద రెండుదోషములు గలవు.

కార్యకారణములకువలె గుణగుణిజాతివ్యక్తిక్రియా కర్తృప్రభృతులకును భేదాభేదమనుట అయుక్తముగానున్నది; శక్తివాదియొక్కమతమందు కేవలభేదాంగీకారమువలన దోషము లేదు; ఏలయన—గుణియందు గుణధారణశక్తి, వ్యక్తియందు జాతిధారణశక్తి కర్తయందు క్రియాధారణశక్తి గలదు; ఇతర శక్తి గలుగదు; ఈమతమందు దోషము లేదు; భేదాభేదముల తాదాత్మ్యసంబంధము అసంగతము; వానిలో పూర్వోక్తద్వివిధ దోషములు గలవు; మఱియు ఒకేస్థానమునందు భేదాభేద

రూపములైన విరోధిధర్మములయొక్క అసంభవమను తృతీయ దోషమునుఁ గలదు; యద్యపి వేదాంతశాస్త్రమందును కార్య కారణగుణగుణిప్రభృతులకు అత్యంతభేద మంగీకరింపఁబడలేదు; తాదాత్మ్యసంబంధమే అంగీకరింపఁబడినది; తథాపి వేదాంత మందు భేదాభేదసహితతాదాత్మ్యసంబంధ మనరు; మఱే మనఁగా—భేదాభేదవిలక్షణమగు తాదాత్మ్యసంబంధము చెప్పు దురు; భేదముకన్న విలక్షణమగుటవలన భేదపక్షోక్తదోషము లేదు; అభేదముకన్న విలక్షణమగుటవలన అభేదపక్షోక్త దోషము లేదు.

ఈరీతిగా భేదాభేదముకన్న విలక్షణమగు అనిర్వచనీయ మయిన [1] తాదాత్మ్యసంబంధము నిర్దోషముగా నున్నది. భట్ట

---

1 ఎచ్చట భేదము గలదో, ఆచ్చట తాదాత్మ్యము సంభవింపదు; ఏలయన—అభేదప్రతీతివిషయమయొక్క నామమే తాదాత్మ్యము; కేవల భేదముండఁగా అభేదప్రతీతి సంభవింపనందున, తాదాత్మ్యసంబంధమును అభేదమయొక్క అపేక్షగలదు. మఱియు ఎచ్చట కేవలాభేదము గలదో, ఆచ్చట సంబంధము సంభవింపదు; ఏలయన—రెండుపదార్థములకు సంబం ధము సంభవించినది; తనస్వరూపముతో తనసంబంధము సంభవింపదు; అందు వలన సంబంధమందు భేదమయొక్క అపేక్ష గలదు.

ఈరీతిగా భేదము, మఱియు అభేదము ఈరెండులేనపుడు తాదాత్మ్య సంబంధము ఘటిల్లదు; మఱియు పరస్పరవిరోధిధర్మమగుటవలన రెంటికి ఏక స్థానమునందు స్థితి ఘటిల్లదు; కావున ఇచ్చట భేదాభేదవిలక్షణమయిన తాదాత్మ్యము చెప్పఁబడియున్నది; దానికిది అభిప్రాయము—

భేదముకన్న విలక్షణమని చెప్పుటవలన వాస్తవభేదరహితమని చెప్పి, వాస్తవభేదము లేకుండినను కల్పితభేదసహితమని తెలిపినారు. మఱియు అభే

మత్యుక్త భేదాభేదరూపమయిన తాదాత్మ్యసంబంధము అసంగతము.

294. శక్యముయొక్క లక్షణము.

లక్షణాజ్ఞానమందు శక్యజ్ఞానముయొక్క ఉపయోగము గలదు; ఏలయన—శక్యముయొక్క సంబంధమే లక్షణాస్వరూపము; శక్యము తెలియక, శక్యసంబంధరూపమగు లక్షణాజ్ఞానము గానేరదు; ఆ శక్యముయొక్క లక్షణము చెప్పుచున్నాము.

పదముయొక్క శక్తివృత్తివలన ఏయర్థము తెలియఁబడునో, దానిని పదముయొక్క శక్యము, శక్యార్థము లేక వాచ్యము, వాచ్యార్థము [1] అనఁబడును; ఎట్లనఁగా—అగ్ని పదమునందు అంగారరూపార్థబోధకమగు శక్తి కలదు; ఆ శక్తివలన అగ్నిపదముచే అంగారరూపార్థము ఏది తెలియఁబడినదో, అది శక్యార్థ మనఁబడును, వాచ్యార్థమనియు యనఁబడును; మఱియు వాచ్యార్థబోధకపదమును వాచకమనఁబడును.

295. లక్ష్యార్థముయొక్కయు, లక్షణయొక్కయు స్వరూపము.

పదమునకు శక్యార్థసంబంధమును లక్షణయందురు;

దమునకన్న విలక్షణమనుటవలన కల్పితాభేదమునే రహితమనిచెప్పి, వాస్తవాభేదము తెలిపినారు. ఈరీతిగా సిద్ధాంతమందు కల్పితభేదసహితమై, వాస్తవాభేదము తాదాత్మ్యసంబంధమని చెప్పినారు. దీనినే అనిర్వచనీయతాదాత్మ్యసంబంధమందురు.

1 దీనిని అభిధేయార్థమనియు, ముఖ్యార్థమనియు చెప్పుదురు.

వీయర్థముయొక్క-జ్ఞానము శక్తివృత్తిచేతఁ గానేరదో, లక్షణావృత్తిచేత నగునో, దానిని పదముయొక్క- లక్ష్యార్థమందురు. [1]

296. లక్షణాత్రయవిచారము.

జహతి, అజహతి, జహదజహతి [భాగత్యాగము] అని లక్షణాభేదములు మూఁడుగలవు; వానిలో—

---

1 ఏది శబ్దముయొక్క- శక్తివృత్తిరూపమైన సంబంధముచే తెలియ నగునో, అట్టిదై, శబ్దముయొక్క- సాక్షాత్సంబంధియయిన అర్థమును శక్యార్థ మందురు;ఆశక్యార్థముయొక్క- సంబంధియయి, వక్తయొక్క- తాత్పర్యవిషయ మయిన అన్యార్థమందు శబ్దముయొక్క- పరంపరాసంబంధము ఏది గలదో, అది శబ్దముయొక్క- లక్షణావృత్తి యందురు ; మఱియు ఆలక్షణావృత్తివలన ఎఱుఁగఁబడిన అర్థము ఏది గలదో, అది శబ్దముయొక్క- లక్ష్యార్థమందురు.

పితృశబ్దమునకు శబ్దవృత్తిరూపమగు సాక్షాత్సంబంధము జనకరూపార్థ ముతోఁ గలదు ; కావున పితృశబ్దముయొక్క- శబ్దవృత్తిరూపసంబంధమువలన ఎఱుఁగవలయునట్టి పితృశబ్దముయొక్క- సాక్షాత్సంబంధియయిన జనకరూపా ర్థము ఏది గలదో, అది పితృశబ్దముయొక్క- శక్యార్థమందురు ; మఱియు ఆ జనకరూపశక్యార్థసంబంధియయిన పితామహరూపమగు అన్యార్థము ఏది గలదో, దానియందు పితృశబ్దముయొక్క- పరంపరాసంబంధము ఏది గలదో, అది పితృశబ్దమునకు లక్షణావృత్తిగా నున్నది ; మఱియు ఆలక్షణావృత్తివలన ఎఱుఁగఁబడిన పితామహరూపార్థము ఏదిగలదో ; దానిని పితృశబ్దమునకు లక్ష్యార్థమందురు.

వీయర్థముతో ఎవనికి సాక్షాత్సంబంధము కాదు ; మఱేమనఁగా— ఒకనిద్వారమున సంబంధమగునో, ఆయర్థముతో వానికి పరంపరాసంబంధము చెప్పఁబడినది ; ఎట్లు పౌత్రరూపుఁడగు తృతీయపురుషునకు తనపితామహ రూపుఁడైన ప్రథమపురుషునితో సాక్షాత్సంబంధము లేదు ; మఱేమనఁగా—

(1) ఎచ్చట వాచ్యార్థమును సంపూర్ణముగా విడిచి, వాచ్యార్థసంబంధియొక్క గ్రహణమగునో, అచ్చట జహల్లక్షణ చెప్పఁబడినది; ఎట్లనఁగా—"గంగాయాం ఘోషఃఁ" ఈస్థానమందు గంగాపదమునకు వాచ్యార్థము దేవనదీప్రవాహము, దానియందు గొల్లపల్లె యను గ్రామము స్థితికి అసంభవము; అందువలన సకలవాచ్యార్థమును విడిచి, తీరమందు గంగాపదమునకు జహల్లక్షణ గలదు; ఈస్థానమందు గంగాపద వాచ్యమైన ప్రవాహమునకు తీరముతో సంబంధము గలదు; కనుక ఆ సంబంధము లక్షణ, మఱియు వాచ్యముయొక్క సమగ్రత్యాగము గలదు; కావున

పౌత్రరూపుడైన తృతీయపురుషునికి తనతండ్రితో సాక్షాత్సంబంధమయి, ఆతండ్రికి పితామహునితో జన్యజనకభావమగు సాక్షాత్సంబంధము గలదు; గనుక పౌత్రునికి పితామహునితో తండ్రిద్వారమున సంబంధము గలదు; ఆది పరంపరాసంబంధమనఁబడును.

ఆట్లు శబ్దమునకు తనసాక్షాత్సంబంధియై, శక్యార్థముకన్న భిన్నమైన శక్యార్థసంబంధితో సాక్షాత్సంబంధములేదు; మఱేమనఁగా—శబ్దమునకు శక్యార్థముతో మఱియు శక్యార్థమునకు తనసంబంధియయిన ఆన్యార్థముతో [లక్ష్యార్థముతో] సంబంధము గలదు; గనుక లక్ష్యార్థముతో తనశక్యార్థ ద్వారమున సంబంధమగుటవలన ఆది పరంపరాసంబంధము అగును; ఆది ఏ శబ్దముయొక్క పరంపరాసంబంధము ఏయర్థముతోఁ గలుగునో, ఆయర్థము ఆశబ్దమునకు లక్ష్యార్థము.

ఈలక్షణాపృత్తియొక్క లక్షణము ఇంకను ముందు చెప్పఁబడును.

జహతి, ఈ రెండును గూడి జహల్లక్షణ [1] యనఁబడినది.

---

1 "కూపము నడుచుచున్నది [బావిపయిన కపిలెసంబంధియైన యెద్దులు నడుచుచున్నవి.]" అచ్చట కూపశబ్దమునకు శక్యార్థము జలపూరిత గర్తము, దానియందు చలనరూపక్రియాభావముపలన పక్వతాత్పర్యము సంభవింపదు; అయిన కూపసంబంధమయిన యెద్దులయందు తాత్పర్యము గలదు; అందుపలననది జహల్లక్షణ. అట్లు "మార్గము నడుచుచున్నది [మార్గస్థ పురుషుఁడు నడుచుచున్నాఁడు.]" "పొయ్యి మండుచున్నది [పొయ్యియందు కట్టెలు కాలిపోవుచున్నవి.]" ఇత్యాది వాక్యములందును జహల్లక్షణ ఎఱుఁగ వలయును.

ఈ జహల్లక్షణకు కొందఱు గ్రంథకారులు సిద్ధాంతమందు ప్రయోగము చూపించియున్నారు; చూడుము—"సర్వంఖల్విదం బ్రహ్మ" ఇత్యాది శ్రుతివాక్యములందు సర్వజగత్తునకు బ్రహ్మరూపత చెప్పియున్నారు; అచ్చట వికారిత, జడత, దుఃఖరూపత మొదలైన విపరీతధర్మములుగలదై, నామరూపాత్మకమైన జగత్తును అవికారి చేతనానందాదిస్వరూప బ్రహ్మమనిచెప్పుట విరుద్ధము; కనుక దానియందు శ్రుతివాక్యముల తాత్పర్యము సంభవింపదు; మఱేమనఁగా—బాధసామానాధికరణ్యమురీతిగా నామరూపములబాధచేత అవశేషమైన తత్సంబంధి అధిష్ఠానచైతన్యము బ్రహ్మము, ఈయర్థమందు శ్రుతి వాక్యముల తాత్పర్యము గలదు; కాఁబట్టి ఇచ్చట సర్వశబ్దమందలి వాచ్యమయిన నామరూపాత్మకజగత్తును విడిచి, తత్సంబంధియయిన అస్తిభాతిప్రియ రూపాధిష్ఠానమగు చైతన్యమునకు గ్రహణముగలదు; ఇది జహల్లక్షణయగును. ఇచ్చట ఆరోపితమయిన నామరూపములయొక్క తమ అధిష్ఠానచైతన్యముతో ఏతాదాత్మ్యసంబంధము గలదో, అది లక్షణ, మఱియు దీనిపలన ఎఱుఁగఁబడిన ఏయధిష్ఠానచైతన్యము గలదో, అది లక్ష్యార్థము.

(2) వాచ్యార్థసహితమైన వాచ్యసంబంధియొక్క గ్రహణము ఏపదముచేత నగునో, ఆపదమునందు అజహల్లక్షణ చెప్పఁబడినది; ఎట్లనఁగా—"శోణో ధావతి" [ఆరక్తము పరుగెత్తుచున్నది] ఇచ్చట శోణపదమునకు రక్తవర్ణముగల అశ్వమునందు అజహల్లక్షణ గలదు; ఏలయన—శోణపదమునకు వాచ్యము ఆరక్తవర్ణము, ఆ కేవలార క్తవర్ణమందు ధావనము అసంభవము; అందువలన శోణపదముయొక్క వాచ్యమైన ఆరక్తవర్ణముతోఁగూడిన అశ్వమందు శోణపదమునకు అజహల్లక్షణ, గుణగుణికి తాదాత్మ్యసంబంధము గలదు; ఆరక్తమైన గుణమునకు గుణియైన అశ్వముతో తాదాత్మ్యసంబంధ మేదిగలదో, అది లక్షణ, మఱియు వాచ్యముయొక్క త్యాగము చేయక, అధికార్థముయొక్క గ్రహణమువలన అజహతి ఈరెండునుకూడి అజహల్లక్షణ [1] యనఁబడినది

ముఖ్యసిద్ధాంతమందయిననో, అధిష్ఠానమునువిడిచి, ఆరోపితముయొక్క ప్రతీతి గానేరదు; కావున అస్తిభాతిప్రియసహితనామరూపము సర్వశబ్దమునకు, లేక జగచ్ఛబ్దమునకు వాచ్యార్థము; దీనినుండి నామరూపభాగముయొక్క త్యాగముచేయగా, అవశేషమైన అస్తిభాతిప్రియరూపాధిష్ఠానభాగము బ్రహ్మముగా నున్నది; ఇట్లు ఉక్తశ్రుతివాక్యగతసర్వపదమందు భాగత్యాగలక్షణ అంగీకరించినారు.

1 అజహల్లక్షణకు ఉదాహరణము—"కాకేభ్యో దధి రక్ష్యతామ్" ఈవాక్యమందు కాకపదమునకు వాచ్యమయిన వాయసపక్షి కేవలము దీనివలన దధిరక్షణమందు వక్తృతాత్పర్యము లేదు; దధిభక్షకధర్మముచే కాకసజాతీయ

(3) ఎచ్చట పదముయొక్క వాచ్యార్థమునుండి ఏక భాగముయొక్క త్యాగము, ఏకభాగముయొక్క గ్రహణము గలదో, అచ్చట భాగత్యాగలక్షణ గలదు; ఏలయన—అతీతకాలమందు, మఱియు దూరదేశమందు ఉండువస్తువు "సః" అని చెప్పఁబడును; వర్తమానకాలమందు, సమీపదేశమందు ఉండువస్తువు "అయమ్" అని చెప్పఁబడును; కనుక "సోయం దేవదత్తః" ఇట్లనుటచేత అతీతకాలమందు, దూరదేశమందు స్థితుఁడైన ఎవ్వఁడు దేవదత్తుఁడో, వాఁడే విద్యమానకాలమందు, సమీపదేశమందున్న దేవదత్తుఁడు; ఇట్లు సోయందేవదత్తః ఈసముదాయ వాక్యముయొక్క వాచ్యార్థముచేత తెలియవచ్చును, అది సంభవింపదు; ఏలయన—అతీతకాలమునకును; విద్యమానకాలమునకును పరస్పరవిరోధము, అట్లు దూరదేశమునకును, సమీపదేశమునకును పరస్పర విరోధము; అందువలన "సః" మఱియు "అయమ్"

మయిన బిడాలాదికములనుండియుం, దధినిరక్షింపవలయునని వక్తృతాత్పర్యము; ఇచ్చట కాకపదవాచ్యమయిన వాయసము, దీనికి బిడాలాదికములతో ఏ సజాతీయసంబంధము గలదో, అది లక్షణ, మఱియు వాచ్యముయొక్క త్యాగముచేయక అధికముయొక్క గ్రహణము గలదు; కనుక ఇది అజహల్లక్షణ యనఁబడును.

ఈరీతిగా ఎచ్చట శ్రుతివాక్యములలో ఆత్మయొక్క సదానందాదిలక్షణములందు రెండు, లేక ఒకటి లక్షణము చెప్పఁబడినదో, అచ్చట వానిలో అన్యానుక్తమయిన సర్వలక్షణములగ్రహణము గలదు; అచ్చట సిద్ధాంతమందును అజహల్లక్షణోపయోగము చేయఁబడుచున్నది.

ఈ రెండుపదములయందుండు దేశకాలరూపమైన వాచ్యముయొక్క ఏకభాగము విడిచి, దేవదత్త మాత్రుని గ్రహించుటచే సంపూర్ణ వాచ్యమునందు ఏకాంశత్యాగరూపమయిన భాగత్యాగలక్షణ [1] గలదు.

---

1 "ఆది, ఇది యున్నది" ఆది మఱియుం ఇది ఈ రెండుపదములు, వీనికి పరస్పరసమానమైన [ఏకవిభక్తిబలముపలన ఏకార్థత్వరూపమైన] ఏసామానాధికరణ్యసంబంధము గలదో, దానిబలముపలన వీనివాచ్యములగు పరోక్ష పరోక్షములయిన రెండువస్తువులకు ఏకత ప్రతీతమగును; ఈ రెండువాచ్యార్థములలో, విరోధిధర్మములగుటపలన వీనికి ఏకత సంభవింపదు; అందువలన ఇచ్చట లక్షణ అంగీకరించుట యోగ్యము; ఆ లక్షణయయిననో, ఇచ్చట జహతి, లేక అజహతి సంభవింపదు; మఱేమనఁగా—భాగత్యాగలక్షణ సంభవించును; కనుక "ఆది" అను పదమునకు వాచ్యము పరోక్షతాసహితవస్తువు, "ఇది" అను పదమునకు వాచ్యము ఆపరోక్షతాసహితవస్తువు వీనినుండి పరోక్షత్వాపరోక్షత్వభాగముయొక్క త్యాగముచేసి, అవిరోధియైన వస్తుమాత్రముయొక్క గ్రహణముగలదు; ఇచ్చట పరోక్షతాపరోక్షతాభాగములను వస్తువులతో ఆశ్రయతాసంబంధము గలదు; మఱియు వస్తుభాగములకు పరస్పరముతో తాదాత్మ్యసంబంధముగలదు; ఈసంబంధము లక్షణ; మఱియఁ పరస్పర విరోధియైన ఒకభాగముయొక్కత్యాగమై, అవిరోధియైన వస్తుమాత్రముయొక్క గ్రహణమగుటపలన ఇది భాగత్యాగలక్షణ యనఁబడును.

అట్లు తత్త్వమస్యాది మహావాక్యములందుండెడు జీవేశవాచకములయిన రెండుపదములు, వీనికిని పరస్పరము సమానవిభక్తిబలముపలన వీని వాచ్యులైన జీవేశ్వరులఏకత ప్రతీతమగుచున్నది; ఈయిద్దఱును విరోధిధర్మములుగలవారగుటపలన వీరఏకత సంభవింపదు; గనుక ఇచ్చట లక్షణాంగీకారము

297. తత్త్వమసిమహావాక్యమునందు లక్షణ, తత్పదవాచ్యార్థము.

సర్వశక్తిమంతుఁడు అనఁగా అన్నిసామర్థ్యము గలిగినవాఁడు, సర్వజ్ఞుఁడు అనఁగా సర్వవస్తువులను ఎఱిఁగినవాఁడు, విభువనఁగా వ్యాపకుఁడు, ఈశుఁడనఁగా సర్వమున కంతరప్రేరకుఁడు, స్వతంత్రుఁడనఁగా కర్మమున కధీనుఁడుగానివాఁడు, పరోక్షుఁడనఁగా జీవునిప్రత్యక్షమునకు విషయముగానివాఁడు, మాయియనఁగా మాయ స్వాధీనముగఁ గలవాఁడు, మఱియు బంధమోక్షరహితుఁడు [ఎవ్వనికి బంధమగునో, వానికి మోక్షమగును; ఈశ్వరుఁడు బంధరహితుఁడు; కనుక మోక్షరహితుఁడు]; ఇన్నిధర్మములుగల ఈశ్వరచైతన్యము తత్పదమునకు వాచ్యార్థము.

యోగ్యము; ఆ లక్షణ, పూర్వముచెప్పినరీతిగా ఇచ్చటను జహదజహల్లక్షణా ద్వయము సంభవింపదు; మఱేమనఁగా—భాగత్యాగలక్షణయే సంభవించును.

ఈరీతిగా సకలమహావాక్యములందు రెండురెండుపదములకు వాచ్యులయిన జీవుఁడు, మఱియు ఈశ్వరుఁడు వీరినుండి ధర్మసహితోపాధియయిన విరోధిభాగమునొక్క త్యాగము, మఱియు ఆవిరోధియైన చైతన్యభాగమునొక్క గ్రహణము గలదు; ఇచ్చట ధర్మసహితమాయావిద్యలకు చైతన్యముతో అధిష్ఠానతాసంబంధము గలదు; మఱియు చైతన్యభాగమునకు తనతో తాదాత్మ్యసంబంధము గలదు: ఇది సకలవాచ్యములయొక్క చైతన్యభాగముతో అధిష్ఠానతాదాత్మ్యసంబంధము ఏది గలదో, అది లక్షణ, మఱియు విరోధిభాగమును త్యజించి; ఆవిరోధియైన చైతన్యభాగమునకు గ్రహణమగుటవలన ఇది భాగత్యాగలక్షణ యనఁబడును.

298. త్వంపదమునకు వాచ్యార్థము.

ఈశ్వరుని ధర్మములు ఏవి చెప్పఁబడినవో, వానికన్న విపరీతధర్మములు ఎవ్వనియందుఁ గలవో, ఆ జీవచైతన్యము త్వంపదమునకు వాచ్యార్థమని ఎఱుఁగవలయును; దానికభిప్రాయమిది—అల్పశక్తి, అల్పజ్ఞుఁడు, పరిచ్ఛిన్నుఁడు, అనీశుఁడు, కర్మాధీనుఁడు, అవిద్యామోహితుఁడు, బంధమోక్షవంతుఁడు, మఱియు ప్రత్యక్షుఁడు [తనస్వరూపము ఎవనికిని పరోక్షము గాదు, ప్రత్యక్షముగానే [1] యున్నది; ఈశ్వరునకు తనస్వరూపము ప్రత్యక్షమయినను, ఈశ్వరునిస్వరూపము జీవునకు ప్రత్యక్షము గాదు; అందువలన ఈశ్వరుని పరోక్షుఁడందురు; జీవుని స్వరూపమును జీవుఁడు, ఈశ్వరుఁడు ఇద్దఱును ఎఱుఁగుదురు; కనుక జీవుని ప్రత్యక్షుఁడందురు] ఇన్ని ధర్మములుగల జీవచైతన్యము త్వంపదమునకు వాచ్యార్థము.

299. వాచ్యార్థమందు విరోధము, మఱియును లక్షణావేశము.

సామవేదమందలి ఛాందోగ్యోపనిషత్తులో ఉద్దాలకముని తనపుత్రుఁడయిన శ్వేతకేతువునకు జగదుత్పత్తి చేయువాఁడైన

---

1 యద్యపి జీవుఁడు తననిజరూపమయి, అహంపదలక్ష్యుఁడైన కూటస్థమాత్రుని ఎఱుఁగఁడు; తథాపి అహంపదవాచ్యమై, అంతఃకరణవిశిష్టచైతన్యము, లేక స్థూలసూక్ష్మసంఘాతవిశిష్టచైతన్యము నేనని ఎఱుఁగుచున్నాఁడు; కాఁబట్టి జీవునకు వివేకజ్ఞానముకన్న మొదలుకూడ విశిష్టాత్మరూపముచే తనస్వరూపమయొక్కజ్ఞానము ప్రత్యక్షముగా నున్నది.

ఈశ్వరుని వర్ణనముచేసి, "తత్త్వమసి" [1] అని పలుకుచున్నాఁడు; ఆ తత్త్వమసివాక్యమునకు వాచ్యార్థము—తత్

1 "తత్త్వమసి" ఆనునీ సామవేదముయొక్క ఛాందోగ్యోపనిషత్తుల షష్ఠాధ్యాయమందలి మహావాక్యమును శ్వేతకేతువను పుత్రునిగూర్చి ఉద్దాలకుఁడనుపిత తొమ్మిదిమాఱులు ఉపదేశము చేసినాఁడు; అవి సర్వరీతులు పంచదశీ మహావాక్యముయొక్క హిందూస్థానిటీకయందు వ్రాయఁబడినవి.

ఈ "తత్త్వమసి" అను వాక్యము, సంబంధత్రయముచేత అఖండ బ్రహ్మార్థమును బోధించుచున్నది; ఆ సంబంధత్రయము—1 పదములసామానాధికరణ్యము 2 పదార్థములవిశేషణవిశేష్యభావము 3 లక్ష్యలక్షణాభావము వీనిలో—

(1) సామానాధికరణ్యసంబంధముయొక్క లక్షణము పూర్వము చతుర్థతరంగమందు వ్రాయఁబడినది.

(2) విశేషణవిశేష్యములయొక్కలక్షణము పూర్వము చతుర్థతరంగమందును, ఈ షష్ఠతరంగమందును వ్రాయఁబడినది, ఇప్పుడు విశేషణవిశేష్యములకు పరస్పరసంబంధమును చెప్పుచున్నాము—"వాఁడువీఁడున్నాఁడు" అను వాక్యమందు వాఁడు విశేషణుఁడు, వీఁడు విశేష్యుఁడు; మఱియు "వీఁడువాఁడున్నాఁడు" అను వాక్యమందు వీఁడు విశేషణుఁడు, మఱియు వాఁడు విశేష్యుఁడు; ఈరీతిగా రెండువాక్యములందలి పదములకు పరస్పరవిశేషణవిశేష్యభావ సంబంధము గలదు; ఆ ప్రకారముగా "తత్త్వమసి" అను వాక్యమందు తత్పదమువిశేషణము, త్వంపదమువిశేష్యము; "త్వం పదసి" అను వాక్యమందు త్వంపదమువిశేషణము,తత్పదము విశేష్యము; ఈ ప్రకారముగా రెండువాక్యములందుండిన తత్పదమునకు, త్వంపదమునకు పరస్పరవిశేషణవిశేష్యభావసంబంధము గలదు.

అనఁగా ఆ జగదుత్పత్తిచేయునట్టి, సర్వజ్ఞత్వాదిధర్మసహితుఁడైన ఈశ్వరుఁడు, త్వమ్ అనఁగా నీవు, అల్పశక్త్యల్పజ్ఞత్వాదిధర్మములుగల జీవుఁడు, అసి యనఁగా ఉన్నావు; ఇచ్చట వాఁడు నీవుగా నున్నావు; అట్లు చెప్పుటవలన ఈశ్వరజీవులఏకత వాచ్యార్థముచేత [1] ప్రతీతమగును; అది సంభవింపదు; చూడుము—

సర్వశక్తి మఱియు అల్పశక్తి, సర్వజ్ఞుఁడు మఱియు అల్పజ్ఞుఁడు, విభుఁడు మఱియు పరిచ్ఛిన్నుఁడు, స్వతంత్రుఁడు మఱియు కర్తృధీనుఁడు, పరోక్షుఁడు మఱియు ప్రత్యక్షుఁడు, మాయాపతి మఱియు అవిద్యామోహితుఁడు ఒకఁడుగా నున్నాఁడు; ఇది చెప్పుట— "అగ్ని శీతలముగ నున్నది" అని చెప్పుటతో సమానముగా, సవిరోధముగా నున్నది; అందువలన ఈస్థానమునందు నీవు లక్షణచేత అర్థగ్రహణము చేయుము; ఈస్థానమునందు లక్షణ అయ్యును, పూర్వముచెప్పిన జహాదజహత్తులవి రెండును సంభవింపవు; గనుక తృతీయమైన భాగత్యాగలక్షణచేత అర్థగ్రహణము చేయుము.

---

(3) లక్ష్యలక్షణలయొక్క స్వరూపవర్ణనము ఈ పంచతరంగమందు పూర్వము చేయఁబడినది.

ఈరీతిగా మూఁడుసంబంధములచేతను మహావాక్యములయొక్క అర్థమగుచున్నది;

1 ఇచ్చట వాచ్యార్థముతో ఏకతాభానము ఏది చెప్పఁబడినదో, అది "తత్త్వం" ఈరెండుపదముల సామానాధికరణ్యసంబంధముయొక్క బలముచేత చెప్పఁబడినదని ఎఱుఁగవలెను; దీనివిశేషప్రకారము చతుర్థతరంగమందు వ్రాయఁబడినది.

300. మహావాక్యమునందు జహత్యసంభవము.

సంపూర్ణవేదాంతమునకు జ్ఞేయమయిన బ్రహ్మచైతన్యము మఱియు సాక్షిచైతన్యము తత్పదవాచ్యంబునందు, మఱియు త్వంపదవాచ్యంబునందు ప్రవిష్టముగా నున్నవి; ఎచ్చట జహల్లక్షణ యగునో, అచ్చట వాచ్యముయొక్క సంపూర్ణత్యాగము చేసి, వాచ్యసంబంధియైన అన్యమగు జ్ఞేయపదార్థముయొక్క గ్రహణమగును; కావున మహావాక్యమునందు జహల్లక్షణను అంగీకరించినపుడు వాచ్యంబునందున్న చైతన్యమును విడిచి, దాని కన్న భిన్నమయినదానిని గ్రహింపవలసియుండెను; చైతన్యము కన్న భిన్నమైనవో, అసజ్జడదుఃఖములుగా నున్నవి; వానిని ఎఱుఁగుటవలన పురుషార్థసిద్ధి గానేరదు; కావున మహావాక్యమందు జహల్లక్షణ సంభవింపదు.

301. మహావాక్యమునందు అజహత్యసంభవము

ఓప్రియుఁడా! ఎచ్చట అజహల్లక్షణ యగునో, అచ్చట వాచ్యార్థము సమగ్రముగ్రహించి, వాచ్యార్థముకన్న అధికము గ్రహణమగును; కావున మహావాక్యంబునందు అజహల్లక్షణను అంగీకరించినట్టయిన, వాచ్యార్థము సకలము ఉండవలయును; వాచ్యార్థములో, పరస్పరవిరోధము గలదు; విరోధము దూరమగుటకొఱకే లక్షణాంగీకారము చేయవలయును; అజహతిని అంగీకరించుటచే విరోధము దూరముకాదు; ఈవిధముగా మహావాక్యమునందు అజహతి యోగ్యముకాదు.

302. మహావాక్యమునందు భాగత్యాగలక్షణాంగీకారము.

ఓశిష్యుఁడా! తత్పదమునకు వాచ్యుఁడైన ఈశ్వరునకును, జీవునకును పరస్పరవిరోధము గలదు; దానినివిడిచి, శుద్ధాసంగచైతన్యమును లక్షణవలన తెలిసికొనుము; ఇచ్చట భాగత్యాగలక్షణ ఆవశ్యకముగా నున్నది.

303. జీవేశ్వరులస్వరూపము అనేకవిధము.

ఈస్థానమం దీరహస్యముగలదు—జీవేశ్వరులస్వరూపము అనేకప్రకారములుగా అద్వైత గ్రంథములందు చెప్పఁబడియున్నది—

వివరణగ్రంథంబునందు అజ్ఞానమందుండు ప్రతిబింబము జీవుఁడు, మఱియు బింబము ఈశ్వరుఁడు అని చెప్పఁబడినది; విద్యారణ్యులమతమందు శుద్ధసత్త్వగుణసహితమాయయందుండుఆభాసము ఈశ్వరుఁడు, మఱియు మలినసత్త్వగుణసహితావిద్యాంశమందుండు ఆభాసము జీవుఁడు అని చెప్పఁబడినది.

పంచదశియందు విద్యారణ్యస్వాములు అంతఃకరణమందుండు ఆభాసమును జీవుఁడని చెప్పియున్నారు; అట్లయిన, అంతఃకరణస్థితచైతన్యాభాసమును జీవుఁడనిన; సుషుప్తియందు అంతఃకరణాభావమువలన ఆభాసము ఘటిల్లదు; ప్రాజ్ఞరూపజీవుఁడో, సుషుప్తియం దున్నాఁడు; కావున స్వాములఅభిప్రాయము ఇట్లు ఎఱుఁగవలయును.

అంతఃకరణరూపపరిణామముపొందిన అవిద్యాంశమందు ఆభాసము జీవుఁడు గలఁడు; ఆ యవిద్యాంశము సుషుప్తి

యందును గలదు; దానివలన ప్రాజ్ఞునియొక్క అభావము లేదు; మఱియు కేవలాభాసమో, జీవేశ్వరులు [1] గారు; మాయాధిష్ఠానచైతన్యమును మాయాసహితాభాసుఁడును చేరి, ఈశ్వరుఁడు, అవిద్యాంశముయొక్క అధిష్ఠానచైతన్యమును అవిద్యాంశసహితాభాసుఁడును చేరి, జీవుఁడు; ఈశ్వరోపాధియందు శుద్ధసత్త్వగుణము గలుగుటవలన ఈశ్వరునియందు సర్వజ్ఞత్వాది సర్వజ్ఞత్వాది ధర్మములు గలవు; జీవునిఉపాధియందు మలిన సత్త్వగుణము గలుగుటవలన జీవునియందు అల్పజ్ఞత్వాదిధర్మములు గలవు. దీనిని ఆభాసవాదమందురు.

వివరణమతమందు జీవేశ్వరులు ఇద్దఱియొక్క ఉపాధి ఒక్కటేయజ్ఞానమగుటవలన ఇద్దఱును సర్వజ్ఞులు గావలయును; లేక ఇద్దఱును అల్పజ్ఞులు గావలయును; అట్లయినను, ఉపాధికిది

---

1 కేవలచిదాభాసులే జీవేశ్వరులు గారు; ఏలయన—తనతాదాత్మ్యసంబంధముచే అధిష్ఠానమునకన్న అభిన్నమై, ఏది ప్రతీతమగునో, అది ఆరోపితమనఁబడును; ఆరోపితమునకు అధిష్ఠానముతో భిన్నతచే ప్రతీతిగానేరదు; రజ్జువునందు సర్పమారోపితము, దానికి రజ్జువుతోభిన్నతవలన ప్రతీతిగానేరదు; మఱేమనఁగా—రజ్జువుకన్న అభిన్నమై, రజ్జుస్వరూపమునుమూసి, సర్పప్రతీతియగును; అట్లు మాయావిద్యలందు ఆభాసులును ఎందువలన ఆరోపితములుగా, అందువలన తమఅధిష్ఠానములగు బ్రహ్మముతో, కూటస్థునితో భిన్నతచేత ప్రతీతులుగానేరరు; మఱేమనఁగా—తమతమ అధిష్ఠానచైతన్యములనాచ్ఛాదించి, అధిష్ఠానముతో అభిన్నులై, ప్రతీతులగుదురు; అందువలన అధిష్ఠానచైతన్యము, మాయోపాధిసహితచిదాభాసుఁడు ఈశ్వరుఁడును చేరి ఈశ్వరుఁడని, అధిష్ఠానచైతన్యము, అవిద్యోపాధిసహితచిదాభాసుఁడు ఈశ్వరుఁడును చేరి, జీవుఁడని చెప్పఁబడినది.

స్వభావము— ప్రతిబింబమందుపాధి తనదోషమును చూపును; బింబమందు చూపదు; దర్పణరూపోపాధియందు ముఖము యొక్క ప్రతిబింబమగును; అచ్చట దర్పణరూపోపాధియొక్క శ్యామపీతలఘుదీర్ఘాదులైన అనేకదోషములు ప్రతిబింబమందు భాసిల్లును; గ్రీవాస్థితముఖమందు భాసిల్లవు; అట్లె దర్పణరూపాజ్ఞానమందుండు ప్రతిబింబరూపజీవునియందు అజ్ఞానకృతమయిన అల్పజ్ఞత్వాదిదోషములు భాసిల్లును; బింబరూపేశ్వరునియందు భాసిల్లవు; ఈశ్వరునియందు సర్వజ్ఞత్వాదులు భాసిల్లును.

304. ఆభాసమునకును, ప్రతిబింబమునకును భేదము

ఆభాసపక్షమందు ఆభాసము మిథ్యయగును; ప్రతిబింబపక్షమందు ప్రతిబింబము మిథ్యగాదు; ఏలయన— ప్రతిబింబవాదిసిద్ధాంతమిది—దర్పణమందు ముఖముయొక్క ప్రతిబింబమేది గలదో, అది ముఖముయొక్క ఛాయగాదు; ఏలాగున ననఁగా—

ఛాయకిది స్వభావము— ఏదిశయందు ఛాయావంతుని ముఖము, మఱియు పృష్ఠములగునో, ఆదిశయందే ఛాయయొక్క ముఖపృష్ఠములగును; మఱియు ప్రతిబింబముయొక్క ముఖపృష్ఠములు విపరీతములగును; కాఁబట్టి దర్పణమందుండిన ప్రతిబింబము ఛాయారూపము కాదు; మఱేమనఁగా— దర్పణమునకు విషయము చేయుటకొఱకు నేత్రమునుండి వెడలిన అంతఃకరణవృత్తి దర్పణమును విషయముచేసి, తత్కాలమందే దర్పణమునుండి పరావృత్తమయి, గ్రీవాస్థితముఖమును విషయము చేయుచున్నది; ఎట్లు భ్రమణవేగమువలన అలాతము చక్రాకారముగా భాసిల్లునో, వాస్తవముగా అలాతము చక్రా

కారము కాదో, అట్లు దర్పణమును, ముఖమును విషయము చేయుటయందు వృత్తివేగమువలన ముఖము దర్పణమందుండు నట్లు భాసిల్లును; ముఖమో, గ్రీవయందే యున్నది; దర్పణమందు లేదు; మఱియు ఆ ప్రతిబింబము ఛాయకాదు; వృత్తివేగమువలన దర్పణమందగు ముఖప్రతీతియే ప్రతిబింబము; విచారముచే చూచినట్టయిన, బింబప్రతిబింబభావములు గలుగుటలేదు.

అట్లు అజ్ఞానరూపోపాధియొక్క సంబంధమువలన అసంగమయిన చైతన్యమే బింబస్థానమందు ఈశ్వరభావముచేత ప్రతిబింబస్థానమందు జీవభావముచేత ప్రతీతమగును; విచారదృష్టిచే చూచినట్టయిన ఈశ్వరభావము, జీవభావము లేవు; కాఁబట్టి బింబత్వప్రతిబింబత్వములు మిథ్య; మఱియు స్వరూపముచే బింబప్రతిబింబములు సత్యములుగా నున్నవి; ఏలాగుననఁగా-బింబప్రతిబింబములస్వరూపము దృష్టాంతమందు ముఖము, మఱియు దార్ష్టాంతికమందు చైతన్యము; ఆ ముఖము, మఱియు చైతన్యము సత్యము; కనుక బింబప్రతిబింబములును సత్యములు; ఆభాసునిస్వరూపము ఛాయ యగుటవలన మిథ్య; ఇది ఆభాసవాదమునకును ప్రతిబింబవాదమునకును [1] భేదము. సర్వ

---

1 ప్రతిబింబవాదమందు శుద్ధబ్రహ్మమే ఈశ్వరుఁడు, గనుక వానియందు సర్వజ్ఞత్వాదిధర్మములు సంభవింపవు; ఆయినను జీవునియొక్క అల్పజ్ఞత్వాదిధర్మముల నపేక్షించి, శుద్ధబ్రహ్మమందు బింబత్వము, ఈశ్వరత్వము, సర్వజ్ఞత్వము మొదలైనధర్మములు ఆరోపితములైనవి; వాస్తవముగా జీవేశ్వరులిద్దఱును శుద్ధబ్రహ్మరూపులే; వీరిద్దఱియందును ధర్మములసంభవము లేదు.

వేదాంతప్రక్రియలు [1] అద్వైతాత్మ ఎఱిఁగించుటకొఱకు

ఎట్లు బాహ్యాంగమును, అంతరాంగమును రెండును చూపునట్టివెల యాలు, నృత్యముచేసి, సభాజనులకు తనబాహ్యాంగమును చూపుచున్నదో, మఱియు తనజారునికి అంతరాంగమును చూపుచున్నదో, అట్లు సకలధర్మములుగల మూలావిద్యయనువెలయాలు, బింబమై తన్యము నెదుట సర్వజ్ఞత్వేశ్వరత్వాదిధర్మములను చూపుచున్నది; మఱియు ప్రతిబింబమై తన్యము నెదుట అల్పజ్ఞత్వజీవత్వాదిధర్మములను చూపుచున్నది.

1 కొన్నిగ్రంథకారులమతము ఇట్లున్నది—జలపూరితమైన అనేక ఘటములందు సూర్యునియొక్క అనేకప్రతిబింబములు అగును; వానిలో ఒక్కొక్కప్రతిబింబమును వ్యష్టియనఁబడును; మఱియు ఆన్నిగూడిన ఒక ప్రతిబింబము సమష్టియనఁబడును; వానియందు ఉపాధిరూపజలాభావమగుట వలన ఏప్రతిబింబముయొక్క అభావమగునో, వానికి సూర్యునితో అభేద మగును; అన్యమునకుఁ గాదు; ఈవిధముగా ఎప్పుడు సర్వప్రతిబింబముల యొక్క అభావమగునో, అప్పుడు సమష్టిప్రతిబింబమునకు సూర్యునితో అభేదమగును.

ఈరీతిగా ప్రతిబింబవాదియొక్క పక్షమందు అనేకబుద్ధిరూపము, లేక అవిద్యాంశరూపము అయిన జలమందు బ్రహ్మముయొక్క అనేకప్రతి బింబములు అగును; వానిలో ఒక్కొక్కప్రతిబింబమును వ్యష్టియందురు; మఱియు అన్నియుంగూడిన ఒకప్రతిబింబమును సమష్టియందురు; వానిలో అనేకవ్యష్టిప్రతిబింబములు జీవులు, మఱియు ఒకసమష్టిప్రతిబింబము ఈశ్వ రుఁడు; వానియందు ఏజీవునకు ఎప్పుడు ఉపాధ్యభావనువలన అభావ మగునో, వానికి అప్పుడు బ్రహ్మముతో అభేదమగును; ఇట్లు ఎప్పుడు సర్వ జీవులయొక్క అభావమగునో, అప్పుడు అసమష్టిప్రతిబింబరూపమయిన ఈశ్వరునికి విదేహ మోక్షమగును.

ఉన్నవి; వానిలో వీప్రక్రియచేత జిజ్ఞాసువునకు బోధయగునో, అదియే వానికి సమీచీనముగా నున్నది.

ఈపక్షమందు జగద్బ్రహ్మలయొక్క, లేక జీవబ్రహ్మలయొక్క అభేద బోధకములయిన శ్రుతివాక్యములందు భాగత్యాగలక్షణయొక్క స్వీకారము లేదు; అయిన "గంగాయాం ఘోషః" ఈవాక్యమురీతిగా సకలవాచ్యము యొక్క త్యాగము, మఱియు తత్సంబంధమయిన బ్రహ్మముయొక్క గ్రహణమువలన జహల్లక్షణయొక్క స్వీకారము గలదు; ఇది ఆధిష్ఠానకూటస్థుని విడిచి, కేవలబుద్ధిసహితమయిన, లేక అవిద్యాసహితమయిన ఆభాసము జీవునిగా అంగీకరించునట్టి కొందఱి వేదాంతైకదేశులయొక్క మతముగా నున్నది.

ఈపక్షమందు మోక్షముకొఱకు ప్రయత్నము చేయువాడైన జీవునికి మోక్షదశయందు అభావమగును; కనుక "ధనవృద్ధివాంఛవలన వ్యాపారము చేయఁగా వర్తకుని మూలధనమును నష్టమాయెను." ఈన్యాయముగా మోక్ష ప్రాప్తికొఱకు ప్రయత్నముచేయువాడైన జీవునియొక్క స్వరూపము నష్టమగును; ఈయర్థమునెఱిఁగి, అసిద్ధాంతమందు ఏమముముఖువునకు ప్రవృత్తిగానేరదు; కాఁబట్టి ఈపక్షము సమీచీనము గాదు.

పంచదశ్యాదిగ్రంథమందు భాగత్యాగలక్షణాంగీకారము గలదు; అచ్చట ఆకాశప్రతిబింబమయొక్కయు, ముఖప్రతిబింబముయొక్కయు ఆధిష్ఠానరూపోపాదానము ఘటాకాశము, దర్పణముగా నున్నవి; మఱియు పరిణామ్యుపాదానము జలము, అవిద్యగా నున్నవి; నిమిత్తకారణము ఘటాకాశబింబములతో ఉపాధులయొక్క సాన్నిధ్యముగా నున్నది; ఆప్రతిబింబములబాధచే తమతమబింబములైన ముఖాదులతో అభేదము గలదు; అట్లయిన, ఎదివఱకు దర్పణాదికముయొక్కయు, బింబముయొక్కయు సాన్నిధ్యరూపమయిన నిమిత్తమండునో, ఆదివఱకు బాధితప్రతిబింబముల యొక్క అనువృత్తి [ప్రతీతి] యగును; దీనిని బాధితానువృత్తి యందురు.

అట్లయినను వాక్యవృత్తియందును, ఉపదేశసాహస్రియందును భాష్యకారులు ఆభాసవాదమునే వ్రాసియున్నారు; అందువలన శ్రీగురువు తదనుసారముగ తత్త్వమసిమహావాక్యమును పలుకనారంభించెను—

ఆప్రకారముగా చిదాభాసరూపజీవునకు అధిష్ఠానరూపోపాదానము కూటస్థుఁడు, పరిణామ్యుపాదానము బుద్ధి, లేక అజ్ఞానాంశము; నిమిత్తకారణము ప్రారబ్ధము; వీనినుండి చిదాభాససహితబుద్ధిరూపము, లేక అజ్ఞానాంశరూపము అయిన తనఉపాధియొక్క బాధచేసి, అహమాదిజీవవాచకపదములయొక్క లక్ష్యార్థమయి, అధిష్ఠానరూపకూటస్థుడైన నిజరూపము ఏది గలదో, దానియందు అభిమానముధరించి, ఆకూటస్థునికి బింబరూపబ్రహ్మముతో పూర్వసిద్ధమయిన ఏకత ఎఱుఁగువాఁడు ముక్తుఁడు, ఇతరులు బద్ధులు.

యద్యపి ఉక్తమయిన "అహం బ్రహ్మాస్మి" ఈజ్ఞానసమయమందు అవిద్యారూపోపాదానముయొక్క బాధద్వారమున దానికార్యమయిన జగత్సహితచిదాభాసునియొక్కయు బాధయగును; తథాపి ఎదివఱకు ప్రారబ్ధరూపనిమిత్తము గలదో, అదివఱకు బాధితమయిన జగత్సహితచిదాభాసుని ప్రతీతి యగును; ఎప్పుడు ప్రారబ్ధాంతమగునో, అప్పుడు ఆప్రతీతియొక్క అభావమగును; అదియే విదేహమోక్షము. పూర్వోక్తపక్షముకన్న ఈపక్షము ఉత్తమము.

మఱియు ప్రతిబింబవాదమందు ముఖప్రతిబింబముయొక్క అధిష్ఠానరూపోపాదానము ముఖరూపబింబము, పరిణామ్యుపాదానము బింబముయొక్క అజ్ఞానము, నిమిత్తకారణము దర్పణబింబములయొక్కసాన్నిధ్యము; బింబప్రతిబింబములయొక్క ఆభేదజ్ఞానమువలన ప్రతిబింబముయొక్క ఆభాసరూపనివృత్తి యగును; అయినను, ఎదివఱకు బింబముయొక్కయు, దర్పణముయొక్కయు సాన్నిధ్యరూపోపాధినిమిత్తముగలదో, అదివఱకు మిథ్యగా తెలియఁబడిన ప్రతిబింబస్వరూపముయొక్కప్రతీతి యగును; మఱియు

మాయయు, మాయయం దాభాసమును, మాయాధిష్ఠాన చైతన్యమును గూడి, సర్వశక్తి సర్వజ్ఞత్వాది ధర్మసహితుఁడయిన ఈశ్వరుఁడు, వాఁడుతత్పదమునకు వాచ్యుఁడు; వ్యష్టయవిద్యయు, అవిద్యయం దాభాసుఁడును, అవిద్యాధిష్ఠానచైతన్యమునుగూడి,

---

ఎప్పుడు దర్పణము అపసారితమగునో, అప్పుడు ప్రతిబింబప్రతీతియొక్క అభావమగును.

ఈపక్షమందు ఏకాజ్ఞానముచే శుద్ధబ్రహ్మరూపబింబమందు జీవరూప ప్రతిబింబభావము ప్రతీతమగుచున్నది; దానికి ఉపాదానము అజ్ఞానము, మఱియు అధిష్ఠానము శుద్ధబ్రహ్మము, నిమిత్తకారణము అదృష్టము; ఎప్పుడు ఆప్రతిబింబరూపజీవునకు తనబింబరూపబ్రహ్మముతో ఏకత ప్రతీతమగునో, అప్పుడు దానిప్రతిబింబభావము [జీవభావము] నివృత్తమగును; అయిన, ఎదివఱకు ప్రారబ్ధరూపోపాధినిమిత్తము గలదో, అదివఱకు ఆజీవునకు బాధిత మయిన జగత్సహితజీవభావరూప ప్రతిబింబస్వరూపముయొక్క ప్రతీతి యగును; ఎప్పుడు ప్రారబ్ధాంతమగునో, అప్పుడు ప్రతీతియొక్క అభావమై, కేవలబ్రహ్మము అవశేషముగా నుండును; ఆదియే వానికి విదేహమోక్షము.

ఈపక్షమునందు స్వప్నమువలె ముఖ్యమయిన ఏకజీవాంగీకారము గలదు; మఱియం నానాజీవులు ప్రతీతులు, వారు జీవాభాసులు; ఈమత మందు మూఁడుసత్తల అంగీకారము గలదు; కనుక ఇదియును వ్యావహారిక పక్షమే; అయిన ఇతరమైన సకలవ్యావహారికపక్షములందు ఈపక్షము శ్రేష్ఠము.

వేదాంతమునందు కార్యకారణోపాధివాదము, అవచ్ఛిన్నావచ్ఛిన్న వాదము, దృష్టిసృష్టివాదము మొదలయిన అనేకపక్షములయొక్క గ్రహణము గలదు; వేదాంతమయొక్క అనేకపక్షములయనువాదము అప్పయ్యదీక్షితకృత సిద్ధాంతలేశమందును, వృత్తిప్రభాకరమందును చేయఁబడియున్నది.

అల్పశక్త్యల్పజ్ఞత్వాదిధర్మసహితుఁడయిన జీవుఁడు, వాఁడు త్వంపదమునకు వాచ్యుఁడు.

ఈరెంటికి "తత్త్వమసి" వాక్యముచేత ఏకత బోధింపఁబడుచున్నది; వాచ్యార్థముచేత విరోధముండుటవలన అది ఘటిల్లదు; కనుక ఆభాససహితమయిన మాయ, మాయాకృతసర్వశక్తిసర్వజ్ఞత్వాది ధర్మములు ఈవాచ్యభాగమునువిడిచి, చైతన్యభాగమందు తత్పదమునకు భాగత్యాగలక్షణ చేయవలయును; అట్లు ఆభాససహితమయిన అవిద్యాంశము, అవిద్యాకృతాల్పశక్త్యల్పజ్ఞత్వాదిధర్మములు ఈవాచ్యభాగమునువిడిచి, చైతన్యభాగమందు త్వంపదమునకు భాగత్యాగలక్షణ చేయవలయును.

ఈరీతిగా ఈశ్వరజీవులస్వరూపమందు లక్ష్యమయిన చైతన్యభాగముయొక్క ఏకతను తత్త్వమసిమహావాక్యము బోధించుచున్నది.

305. అన్యమహావాక్యములందు [1] భాగత్యాగలక్షణాప్రదర్శనము.

"అయమాత్మాబ్రహ్మ [2]" అను మహావాక్యమందు ఆత్మపదమునకు వాచ్యుఁడు జీవుఁడు, మఱియు బ్రహ్మపదమునకు వాచ్యుఁడు ఈశ్వరుఁడు ఈరెండుపదములందు లక్షణయొక్క

---

1 "తత్త్వమసి" ఇదియొక ఉపదేశవాక్యము, మఱియు దీనికన్న భిన్నమయిన అయమాత్మాబ్రహ్మేత్యాదులు మూఁడు అనుభవవాక్యములు గలవు;

2 ఇది మాండూక్యోపనిషద్గతమయిన మహావాక్యము గలదు. దీని విశేషవర్ణనము పంచదశియందు వ్రాయఁబడియున్నది.

గ్రహణముగలదు; లక్ష్యార్థము పరోక్షముగాదని తెలియఁబఱుచుటకొఱకు అయంపదము గలదు; ఈఅయంపదమువలన అందఱికి అపరోక్షమగు [1] ఆత్మ, బ్రహ్మమని తెలియఁబఱుపఁబడియున్నది.

"అహంబ్రహ్మాస్మి [2]" ఈమహావాక్యమందు అహంపదమునకు వాచ్యుఁడు జీవుఁడు, బ్రహ్మపదమునకు వాచ్యుఁడు ఈశ్వరుఁడు ఈరెండుపదములకు చైతన్యభాగమందు లక్షణ గలదు; "నేను బ్రహ్మముగా నున్నాను" అనున దీవాక్యమునకు అర్థము.

"ప్రజ్ఞానమానందం బ్రహ్మ [3]" ఈమహావాక్యమందు ప్రజ్ఞానపదమునకు వాచ్యుఁడు జీవుఁడు, బ్రహ్మపదమునకు వాచ్యుఁడు ఈశ్వరుఁడు ఈరెండుపదములకు చైతన్యభాగమందు లక్షణ గలదు; లక్ష్యమైన బ్రహ్మత్త, ఆనందగుణముగలవాఁడుగాఁడు; ఆనందరూపుఁడుగా నున్నాఁడు; ఈయర్థమును ఎఱుఁగుటకొఱకు ఆనందపదము గలదు; ఆత్మకన్న అభిన్నమయిన బ్రహ్మము ఆనందరూపముగ నున్నది; ఇది ఈవాక్యమునకు అర్థము.

---

1 అపరోక్షము ద్వివిధము—ఆత్మయొక్క—స్వరూపము స్వయంప్రకాశముగా నుండును; ఇది మొదటిది, మఱియుఁ "నేను స్వప్రకాశాత్మను" ఈరీతిగా దేనిచేత ఆవరణభంగమగునో, అట్టి బుద్ధిరూపజ్ఞానము రెండవది; వీనిలో—ప్రథమాపరోక్షము నిత్యము, మఱియుఁ రెండవ అపరోక్షము అనిత్యము.

2 ఇది యజుర్వేదముయొక్క— బృహదారణ్యకోపనిషద్గత మహావాక్యము.

3 ఇది ఋగ్వేదముయొక్క— ఐతరేయోపనిషద్గతమహావాక్యము.

ఎట్లు మహావాక్యములందు భాగత్యాగలక్షణాగ్రహణము చేయవలయునో, అట్లు సత్యజ్ఞానానందాద్యన్యములగు అవాంతరవాక్యములందును శుద్ధబ్రహ్మరూపార్థమును భాగత్యాగలక్షణచేతనే గ్రహింపవలయును; శక్తిచేత గ్రహింపఁగూడదు; ఏలయన—శుద్ధబ్రహ్మము ఏపదమునకును వాచ్యముగాదు; ఇది సిద్ధాంతము. సకలపదములు విశిష్టబ్రహ్మమునకు వాచకములుగాను, శుద్ధబ్రహ్మమునకు లక్షకములుగాను ఉన్నవి.

చూడుము—"సత్యజ్ఞానానందమ్" ఈవాక్యమునందు మాయయొక్క ఆపేక్షికసత్యత, మఱియు చైతన్యముయొక్క నిరపేక్షసత్యత ఈరెండును గూడి, సత్యపదమునకు వాచ్యము; నిరపేక్షసత్యత లక్ష్యము; బుద్ధివృత్తిరూపమయిన, లేక మాయావృత్తిరూపమయిన జ్ఞానము, స్వయంప్రకాశజ్ఞానము ఈరెండును గూడి, జ్ఞానపదమునకు వాచ్యము, స్వయంప్రకాశజ్ఞానము లక్ష్యము; విషయసంబంధజన్యసుఖాకారమయిన అంతఃకరణముయొక్క సాత్త్వికవృత్తి, మఱియు పరమప్రేమాస్పదమగు స్వరూపసుఖము ఈరెండును గూడి ఆనందపదమునకు వాచ్యము, స్వరూపసుఖము లక్ష్యము.

ఈరీతిగా బ్రహ్మవాచకమయిన సకలపదములకును శుద్ధబ్రహ్మస్వరూపమునందు లక్షణాప్రతిపాదనము సంక్షేపశారీరకమునందు చేయఁబడియున్నది.

306. ప్రశ్న—రెండుపదములందు లక్షణ యంగీకరించుట నిష్ఫలమగును?

ఒకానొకఁడు శంకించును—మహావాక్యములందుండిన విరోధము దూరముచేయుటకొఱకు రెండుపదములందు లక్ష

ణాంగీకారము నిష్ప్రయోజనము; మఱేమనఁగా—ఏకపదము నందు లక్షణాంగీకారముచేయుటవలననే విరోధము దూరమగు చున్నది; దీనికి యభిప్రాయమిది—సర్వజ్ఞత్వాది విశిష్టునకు అల్పజ్ఞత్వాది విశిష్టునితో ఏకత ఘటిల్లకున్నను, ఏకపదమునకు లక్ష్యమయిన ఏశుద్ధము గలదో, దానికి ద్వితీయవిశిష్టునితో ఏకత ఘటిల్లును. చూడుము—

"శూద్రమనుష్యుఁడు బ్రాహ్మణుఁడుగా నున్నాఁడు" ఈలాగు శూద్రత్వధర్మవిశిష్టుఁడయిన మనుష్యునకు బ్రాహ్మణత్వ ధర్మవిశిష్టునితో ఏకతచెప్పుట విరుద్ధము; అయిన, మనుష్యుఁడు బ్రాహ్మణుఁడుగా నున్నాఁడు; ఈలాగు శూద్రత్వధర్మరహితుఁ డయిన శుద్ధమనుష్యునకు బ్రాహ్మణత్వవిశిష్టత చెప్పుటయందు విరోధము లేదు; అట్లు అల్పజ్ఞత్వాదిధర్మవిశిష్టచైతన్యమునకు సర్వజ్ఞత్వాది ధర్మవిశిష్టచైతన్యముతో ఏకత విరుద్ధమయినను, జీవవాచకపదమునకు, లేక ఈశవాచకపదమునకు చైతన్యమందు లక్షణచేసి, ఆ చైతన్యమాత్రమునకు సర్వజ్ఞత్వాదిధర్మవిశిష్టు నితో లేక అల్పజ్ఞత్వాదివిశిష్టునితో ఏకత చెప్పుటయందు విరో ధము లేదు.

307. 306—గతప్రశ్నకుత్తరము—రెండు పదములందు లక్షణ సఫలము.

ఎవఁడు ఏకపదమందే లక్షణను అంగీకరింపవలయుననునో, వాని నిట్లడుగవలయును—రెండుపదములలో దేనియందు లక్షణాంగీకారము చేయవలెను?

వాఁడు ఇట్లనును—సర్వమహావాక్యములయొక్క ప్రథమ పదమందు లక్షణగలదు; ద్వితీయమునందులేదు; లేక ద్వితీయ

మందుఁ గలదు; ప్రథమమందు లేదు; ఆమాట ఘటిల్లదు; వీల యన—"అహం బ్రహ్మాస్మి, ప్రజ్ఞానమానందం బ్రహ్మ, అయమాత్మా బ్రహ్మ" ఈమూఁడువాక్యములందు జీవవాచకపదము మొదటిది గలదు; అందువలన ఈమూఁడుస్థానములందు ప్రథమపదమందు లక్షణాంగీకారము చేసినట్టయిన, ఈవాక్యములకు ఈయర్థ మగును—అల్పజ్ఞత్వాది విశిష్టమయిన జీవపదమందు వీచైతన్య భాగము గలదో, అది సర్వజ్ఞత్వాది విశిష్టేశ్వరరూపముగా నున్నది; మఱియు తత్త్వమసివాక్యమందు ఈశపదము మొద టిది, అందువలన ఈస్థానమందు ఈయర్థమగును—సర్వజ్ఞత్వాది ధర్మవిశిష్టమయిన ఈశపదమందు చైతన్యభాగము వీది గలదో, అది అల్పజ్ఞత్వాదివిశిష్టసంసారిజీవరూపముగా నున్నది; వీల యన—మూఁడువాక్యములందు ప్రథమము జీవవాచకపదము, దానికి చైతన్యభాగమందు లక్షణ, మఱియు ద్వితీయమయిన ఈశ్వరవాచకపదవాచ్యమునకు గ్రహణమగును; "తత్త్వమసి" అను ఒకవాక్యమునందు మొదటిది ఈశవాచకపదము, దానికి చైతన్యభాగమందు లక్షణ, మఱియు రెండవదయిన జీవవాచక పదవాచ్యమునకు గ్రహణమగును; దానివలన సర్వజ్ఞానందాత్మకుఁ డైన ఈశ్వరుఁడు, అల్పజ్ఞుఁడై, దుఃఖాత్మకుఁడగు జీవుఁడగును.

ఉక్తప్రకారముగా నియమము చేసినట్టయిన, సర్వవాక్య ములకు పరస్పరవిరోధ మగును; మఱియు సర్వవాక్యముల యొక్క ద్వితీయపదమునందు లక్షణాంగీకారము చేసినట్టయిన, ఉక్తప్రకారమునకు విపరీతప్రకారార్థమగును; అయిన, నాలుగు వాక్యములకు వీకపద్ధతిచే అర్థము గానేరదు. ఈరీతిగా ప్రథమ

పదమునందో, లేక ద్వితీయపదమునందో, లక్షణానియమము ఘటిల్లదు.

308. ఈశవాచకపదమునందు లక్షణాంగీకారము, మఱియు దానికి ఉత్తరము.

ఒకానొకఁడిట్లనును—ప్రథమపదమునందు లేక ద్వితీయపదమునందు లక్షణానియమము లేదు; అయిన, సర్వవాక్యములలో ఈశ్వరవాచకపదమునందు లక్షణాంగీకారము చేయవలెను; ఆ ఈశ్వరవాచకపదము పూర్వముగానీ, లేక ఉత్తరముగానీ; ఆమాటయు ఘటిల్లదు; ఏలయన—ఈప్రకారముగా శ్రుతివాక్యములో లక్షణాంగీకారమువలన ఈశపదలక్ష్యార్థమైన శుద్ధచైతన్యము ఏది గలదో, అది సర్వానర్థసహితత, అల్పజ్ఞత, పరాధీనత, జన్మమరణము మొదలయినవానికి గనియైన సంసారిజీవమగును; దానివలన పురుషార్థమునకు [మోక్షమునకు] హాని యగును.

దానికభిప్రాయము—ఈశ్వరవాచకపదమునందు లక్షణ అంగీకరించినపుడు, మహావాక్యములకు ఇది అర్థమగును—ఈశపదమునకు లక్ష్యమయిన అద్వయాసంగమాయారహితచైతన్యమేదిగలదో, అది అవిద్యాధీనత్వపుణ్యపాపసుఖదుఃఖజన్మమరణాద్యనంతానర్థములకు పాత్రముగా నున్నది; ఇట్లు మహావాక్యమునొక్క అర్థమయినప్పుడు, జిజ్ఞాసువునకు ఈయర్థమందు బుద్ధి నుంచవలసి వచ్చును; ఏయర్థమందు బుద్ధినొక్కస్థితి యగునో, ఆయర్థమే ప్రాణవిమోక్షానంతరము ప్రాప్తమగును; వేదవాక్యవిచారముచే ముముక్షువునకు అనర్థప్రాప్తియే యగును; ఆనందప్రాప్తి కాదు.

"యం యం వాఽపి స్మరన్భావం త్యజత్యంతే కళేబరం,
తం తమేవైతి కౌంతేయ సదా తద్భావభావితః." భ. గీ.

ఈరీతిగా ఈశ్వరవాచకపదమునందు లక్షణానియమము అసంగతము.

309. జీవవాచకపదమునందు లక్షణాంగీకారము, దీనికుత్తరము.

ఒకానొకఁ డిట్లనును—సర్వమహావాక్యములందు జీవవాచకపదములో లక్షణాంగీకారము చేయఁదగినది, దీనివలన పురుషార్థమునకు హానిలేదు; ఇచ్చట మహావాక్యమునకిట్టి అర్థమగును—త్వంపదమునకు లక్ష్యమయిన ఏ చైతన్యభాగము గలదో, అది సర్వశక్తి సర్వజ్ఞేశ్వరరూపముగా నున్నది; ఈయర్థమందు బుద్ధియొక్కస్థితి చేసినట్టయిన, జిజ్ఞాసువునకు అత్యుత్తమమయిన ఈశ్వరభావముయొక్క ప్రాప్తి యగును; ఈప్రకారముగా జిజ్ఞాసువునకు సద్గతిదాయకమైనట్టి జీవవాచకపదమునందు లక్షణాంగీకారము యోగ్యము?

దానికి సమాధానము—త్వంపదమునకు లక్ష్యార్థము సాక్షి, వాఁడు ఈశ్వరరూపుఁడగుట ఘటిల్లదు; అందువలన శ్రీశంకరభగవత్పాదుఁడు రెండుపదములందును లక్షణ చెప్పియున్నాఁడు; దాని కిది యభిప్రాయము—

జీవవాచకమైన త్వంపదమునకు లక్షణ వ్యాపకచైతన్యమందున్నదా? లేక జీవోపాధిస్థితమగు సాక్షిచైతన్యమందున్నదా? వ్యాపకచైతన్యమందు చెప్పినట్టయిన, ఘటిల్లదు; ఏలయన—వాచ్యార్థమందు దేనికి ప్రవేశము గలదో, దానియందే

లక్షణయగును; వాచ్యార్థమునందు వ్యాపకమయిన ఈశ్వరచైతన్యమునకు ప్రవేశములేదు; జీవోపాధిదేశస్థితమగు సాక్షిచైతన్యమునకు ప్రవేశము గలదు; ఆ సాక్షిచైతన్యమందు సర్వహృదయప్రేరకత్వము, సర్వప్రపంచవ్యాపకత్వము మొదలయిన ఈశ్వరధర్మములు సంభవింపవు; మఱియు ఆ సాక్షి, సదా అపరోక్షమగుటవలన వానియందు ఈశ్వరధర్మమయిన పరోక్షత సంభవింపదు; మఱియు మాయారహితుని మాయావిశిష్టుఁడని చెప్పుట అయుక్తము; ఎట్లనఁగా—దండరహితుని దండియని చెప్పుట, సంస్కారరహితద్విజబాలకుని సంస్కారవిశిష్టుఁడని చెప్పుట అయుక్తము; ఏరీతిగా సాక్షికి ఈశ్వరునితో అభేదము సంభవింపదు; కావున అభేదము చెప్పినపక్షమందు మహావాక్యము అసంభవార్థప్రతిపాదకమగును.

310. రెండుపదములందు లక్షణ, మఱియు ఓతప్రోతభావము.

రెండుపదములందు లక్షణనంగీకరించిన, ఏదోషము లేదు; ఏలయన—ఉపాధివలనను, ఉపాధిధర్మమువలనను చైతన్యమునందు పరస్పరభేదము గలదు; స్వరూపముచేత భేదములేదు; కనుక ఉపాధియొక్కయు, ఉపాధిధర్మములయొక్కయు త్యాగము చేయుటవలన రెండుపదములయొక్క లక్ష్యమయిన చైతన్యమునకు ఏకత సంభవించును; ఘటాకాశమందు ఘట దృష్టిని విడిచినను, మఠవిశిష్టాకాశముతో ఏకత ఘటిల్లదు; అయినను, ఘటమఠదృష్టినివిడిచిన, ఆకాశమాత్రమునకు ఏకత ఘటిల్లును; అందువలన ఓశిష్యుఁడా! తత్త్వమసి వాక్యమునందు

"తత్త్వమ్" "త్వం తత్" ఈరీతిగా ఓతప్రోతభావప్రకారముగ [1] ఎఱుఁగును; ఓతప్రోతభావముయొక్క బాహుల్యముచేత వాక్యార్థమందుండిన పరోక్షతాభ్రాంతియొక్కయు, పరిచ్ఛిన్న తాభ్రాంతియొక్కయు హానియగును.

"తత్త్వమ్"అని చెప్పుటవలన తత్పదార్థమునకు త్వంపదార్థముతో అభేదప్రతీతి యగును; ఆ త్వంపదముయొక్క యర్థమయినసాక్షి,అపరోక్షుఁడగుటవలన పరోక్షభ్రాంతికి హానియగును; మఱియు "త్వంతత్" అని చెప్పుటవలన త్వంపదార్థమునకు తత్పదార్థముతో అభేదము ప్రతీతమగును; ఆతత్పదముయొక్క యర్థమయిన శుద్ధబ్రహ్మము వ్యాపకమగుటవలన పరిచ్ఛిన్నభ్రాంతికి హానియగును

అట్లు అన్యవాక్యములందును "అహం బ్రహ్మ, ప్రజ్ఞానం బ్రహ్మ, ఆత్మా బ్రహ్మ" ఇట్లనుటచేత పరిచ్ఛిన్నతాభ్రాంతికి హానియగును; మఱియు "బ్రహ్మాహమ్, బ్రహ్మప్రజ్ఞానమ్, బ్రహ్మాత్మా" అనుటచేత పరోక్షతాభ్రాంతికి [2] హానియగును; ఓశిష్యుఁడా! వేదమందును, శాస్త్రమందును ఏయేస్థానమందు జీవబ్రహ్మముల

---

1 గమనాగమనరూపమయిన పరిచయములేక, మార్గముయొక్క సమ్యగ్ఞానము గాదు; అట్లు ఓతప్రోతభావములేక, సమ్యగభేదజ్ఞానము గాదు; కనుక మహావాక్యోపదేశానంతరము జిజ్ఞాసువునకు ఓతప్రోతభావము కర్తవ్యము. దానినే అన్వయవ్యతిరేకమనియు అందురు.

2 ఇచ్చట ఈప్రశ్న గలదు—మహావాక్యోపదేశమునకనంతరము జిజ్ఞాసువునకు బ్రహ్మంబునందు, మఱియుం ఆత్మయందు పరోక్షతయొక్కయుం, పరిచ్ఛిన్నతయొక్కయుం భ్రాంతి ప్రతీతమగును; అది కారణములేక సంభవింపదు; అచ్చట భ్రాంతికారణము అన్యమో, ఏదియుం సంభవింపదు; ఒకటి

బ్రహ్మమునందుండు మాయ, మఱియు ఆత్మయందుండు అవిద్యయే భ్రాంతికి కారణమగుట సంభవించును—

ఆ మాయావిద్యలో బ్రహ్మాశ్రితమై పూర్వకాలమందుండెను; ఎప్పుడు జిజ్ఞాసువు తత్త్వంపదార్థములశోధనముఁ జేసెనో, అప్పుడు అవిరెండును నష్ట ములగును; ఎట్లు ఘటస్వరూపముయొక్క విచారము చేసినవెనుక ఘటనిష్ఠావిద్య యుండదో, అట్లు బ్రహ్మాత్మలయొక్క విచారము చేసినవెనుక మాయావిద్యలు యుండవు,

తృతీయచైతన్యమో, లేదు; చైతన్యముగాక అన్యజడవస్తువులను ఆశ్ర యించినవైన మాయావిద్యలుండవు; మాయావిద్యలులేక ఉక్తద్వివిధభ్రాంతి సంభవింపదు; మఱియు జిజ్ఞాసువుయొక్క చిత్తమందు ప్రతీయమానమైన భ్రాంతికి మాయావిద్యలుగాక అన్యకారణము సంభవింపదు. ఈయర్థాపత్తి ప్రమాణముచేత మాయావిద్యలస్థితియొక్క కల్పన అయినది; కాఁబట్టి మహా వాక్యోపదేశానంతరము ఆవే మాయావిద్యలు ఎచ్చటనుండి ఆ ద్వివిధభ్రాంతిని పుట్టించును?

దీనికి ఉత్తరము—యద్యపి తత్త్వంపదార్థశోధనమయిన తరువాత జ్ఞాతులైన బ్రహ్మాత్మలయందు మాయావిద్యలు సంభవింపవు; తథాపి మహా వాక్యార్థరూపమైన ఏ బ్రహ్మాత్మలయొక్క ఏకత గలదో, ఆది సమ్యగ్ జ్ఞాతము గాలేదు; కావున నది యజ్ఞాతమనియే ఎఱుఁగవలయును; ఆయజ్ఞా తైకతయందు మాయావిద్యలుండి, పరోక్షతాపరిచ్ఛిన్నతాభ్రాంతిని పుట్టించి నది.

ఈభ్రాంతియొక్క నివారణముకొఱకు ఓతప్రోతభావము చేయఁదగి నదిగా నున్నది; ఓతప్రోతభావము చేయుటవలన ఏకతయొక్క సమ్యగ్ జ్ఞానమై మాయావిద్యలనివృత్తిద్వారమున పరోక్షతాపరిచ్ఛిన్నతాభ్రాంతియొక్క నివృత్తి యగుచున్నది.

వీకత చెప్పఁబడినదో, ఆయాస్థానమందు అంతటను ఉక్తప్రకారముగా భాగత్యాగలక్షణచేత అర్థగ్రహణము చేయుము.

311. ప్రశ్న—సార్థగ్రంథాధ్యయనము చేసినను, ఈవనము దుఃఖహేతువుగా కనఁబడుచున్నది.

ఈప్రకారముగ స్వప్నస్థగురూపదేశము శ్రవణముచేసికొని, అగృధదేవుఁడు ప్రార్థించెను—ఓభగవంతుఁడా! మీరు గ్రంథమును చదివించితిరి; దానియొక్క అర్థసహితాధ్యయనము నేను చేసితిని; అట్లయినను, ఈవనము నాకు దుఃఖహేతువుగా కనఁబడుచున్నది; కనుక నేను తన్నివృత్తి కోరుచున్నాను; నీవు కృపచేసి, తన్నివృత్తి ఉపాయమును నాకు చూపవలయును?

312. 311—గతప్రశ్నకు త్తరము—వననాశమునకు హేతువు మహావాక్యవిచారము, అగృధదేవుని స్వప్నసమాప్తి.

శిష్యుని ప్రార్థనవిని, స్వప్నస్థగురువు పలికెను—ఓశిష్యుఁడా! ఈయరణ్యవాసికి మఱియొకఉపాయము లేదు; వననాశనహేతువు ఒకమహావాక్యవిచారమే; ఓశిష్యుఁడా! మహావాక్యముయొక్క లక్ష్యార్థమయిన ఏయగృధదేవుఁడో, వాఁడు నీవుగా నున్నావు; కాఁబట్టి "నేను అగృధదేవుఁడు, అగృధదేవుఁడు నేను" ఈప్రకారముగా ఓతప్రోతభావముచేత నీవు గట్టిగా అఱవుము; ఇట్లు శ్రీగురువచనమువిని, శిష్యుఁడు—"నేను అగృధదేవుఁడు, అగృధదేవుఁడు నేను" ఇట్లు గట్టిగా అఱచుచున్నాఁడు; దానివలన నిద్రాదోషసహితమయిన స్వప్నముయొక్క నాశమై, కండ్లు తెఱచెను; అప్పుడేమి! వనము

లేదు, గురువులేడు, గ్రంథమును లేదు; "నేను నామంచము పయిన సుఖరూపముగా పండుకొన్నాను".

313. మిథ్యావేదగురువులచే మిథ్యాజగత్తు యొక్క పరిహారము.

వారణాసీక్షేత్రవాసియైన పూర్వగురువు, తర్కదృష్టి నామధేయుఁడగు తనశిష్యునకు చెప్పుచున్నాఁడు—ఓశిష్యుఁడా! చూడుము—స్వప్నస్థమిథ్యాగురువుచే మిథ్యాగ్రంథముయొక్క అధ్యయనముచేసికొనియు, అగృధదేవుని కల్పితమయిన మిథ్యారణ్యముయొక్క సంహారమాయెను; ఆప్రకారముగా మిథ్యావేదగురువులవలన మిథ్యాసంసారముయొక్క నాశము అవశ్యముగా కలుగును.

పూర్వము పంచమతరంగమునందు ప్రతిపాదనముచేసిన రాజుయొక్క స్వప్నస్థతనివృత్తికొఱకు సత్యమయినఔషధము, మఱియు సత్యుఁడైనవైద్యుఁడు నిరర్థకమయినప్రకారముగా సత్యవేదగురువులచే మిథ్యాసంసారముయొక్క నాశము ఘటిల్లదు; కాఁబట్టి సంసారనివృత్తికొఱకు సత్యవేదగురువుల యొక్క అపేక్షయు లేదు.

ఏస్వప్నదృష్టాంతముచే ప్రపంచము మిథ్యయనవలెనో, ఆస్వప్నము నీవు సత్యమని గట్టిపట్టుపట్టితివి; ఇదివఱకు మేము యుక్తులచే ఆ భ్రమము నిరాకరించియున్నాము; ఓతర్కదృష్టే! జన్మమరణాదులగు ప్రపంచము స్వప్నన్యాయమున మిథ్యయని ఎఱుఁగుము సుమా!

ఈవిధముగా ప్రపంచమిథ్యాత్వప్రతిపాదకమయిన ఏ విచారాధిషష్ఠతరంగము గలదో, దాని శ్రవణముచేసికొని, తర్కదృష్టి స్వతః కనిష్ఠాధికారిగా నుండినను, కృతకృత్యుడాయెను; అందువలన ఉత్తమమధ్యమాధములలో ఏయధికారియయినను, యుక్తిప్రధానమైన ఈతరంగముయొక్క శ్రవణపఠనముచేసినయెడ, వాడు సద్గురుకృపవలన మిథ్యయయిన ఈభవసింధువుం దరించుచున్నాడు.

ఇది శ్రీ ప్రపంచమిథ్యాత్వవర్ణనానామకము.

అట్లు కనిష్ఠాధికారిసంశయనికృంతనానామకము అగు షష్ఠతరంగము సంపూర్ణము.

ఓమ్

శ్రీవిచారసాగరము

సప్తమతరంగము.

జీవన్ముక్తివిదేహముక్తివర్ణనము.

314. జ్ఞానికి వ్యవహారమందు నియమము లేదు.

శ్రీగురువు, ముగ్గురన్నదమ్ములకు తోడనే యుపదేశము చేసెను; ఉపదేశమందో, ఏమియు విలక్షణత లేకుండినను, గురూపదేశమువలన ఉత్తమసాత్త్వికాకారము తత్త్వదృష్టికాయెను. తరువాత పవనయోగముచేత ఎట్లు శుష్కపత్రము భ్రమణము చేయునో అట్లు శేషప్రారబ్ధముచేత తత్త్వదృష్టియొక్క వ్యవహారక్రియ నడుచుచున్నది.

ఒకానొకప్పుడు ఉత్తమరథారూఢుడై, గజారూఢుడై, అశ్వారూఢుడై సంచరించును; ఒకప్పుడు నగ్నపాదుడై, నడుచును; ఒకప్పుడు ఉత్తమవస్త్రాలంకారములచేత అతనిశరీరము శోభిల్లును; ఒకప్పుడు దుమ్ముబురదలచేత నిండియుండును; ఒకప్పుడు ఉత్తమప్రాసాదమందు దాసదాసీసహావర్తమానుడై, నివాసము చేయును; ఉత్తమషడ్రసభోజనము చేయును; ఉత్తమ

మంచముపయిన పరుండును; ఒకప్పుడు క్షుధచేత వ్యాకులుఁడై, గిరికందరమందు తిరుగును; రాత్రిపై నిద్రపోవును.

కొందఱుభక్తజనులు వాని నవలోకించి, "మహాత్ముఁడు" భగవద్రూపుఁడు అనియెఱిఁగి, పూజచేయుదురు; కొందఱు దుష్టజనులు నిందించుచు రాళ్ళు వేయుదురు; పూజచేయువారు వాఁడుచేయుసుకృతమును పొందుదురు; నిందచేయువారు వాఁడుచేయు దుష్కృతమును [1] పొందుదురు; ఈరీతిగా తత్త్వదృష్టియొక్క ఆయువంతయు నియమరహితముగా వ్యవహారము నడుచుచున్నది.

315. జ్ఞానికి సమాధియందే ప్రవృత్తి యుండవలెనని ఆక్షేపము 315—330

కొందఱు [2] అనుచున్నారు— జ్ఞానికి వ్యవహారమందు నియమములేదు; అయినను, జ్ఞానికి వ్యవహారనివృత్తి నియమముగలదు; జ్ఞాని, సతతము సమాధియందు వర్తింపవలెను; వ్యవహారమయినను భిక్షాన్నజలపానాది శరీరనిర్వాహమంత చేయవలయును; ఆ శరీరనిర్వాహ వ్యవహారమునందును జ్ఞాని, జాగ్రప్తచేయుచు, సమాధియందే ప్రయత్నము చేయవలయును, ఎవ్వఁడు జ్ఞానవంతుఁడు సమాధిసుఖమును విడిచి, వ్యవహారమందు తిరుగుచున్నాఁడో, వాఁడు శ్వానవరాహములవలె నగును?

---

1 ఇది ఒక అర్థవాదవచనము గ్రంథాంతరమందును వ్రాయఁబడియున్నది.

2 కేవలసన్న్యాసినే జ్ఞానమునకు ముఖ్యాధికారిగా తెలియువారు శంకరానందస్వామి మొదలయినవారు.

ఈప్రకారముగా జ్ఞానికి సమాధియందు ఆదరము, వ్యవహారమునందు అనాదరము కావలెనను మాటనువిని, తత్త్వదృష్టి నవ్వుచున్నాడు; ఎందుకనఁగా— జ్ఞానికి వ్యవహారనియమము కావలెననువాక్యము మహత్తుఁడైనతత్త్వదృష్టికి పిశాచావిష్టుఁడగు పురుషునిప్రలాపమువలె అవ్యవస్థితముగా కనఁబడుచున్నది.

అభిప్రాయమేమనఁగా— జ్ఞానవంతునివ్యవహారమందు అజ్ఞానము, తత్కార్యమైనభేదభ్రాంతి, మఱియు తత్కార్యమైన రాగద్వేషములు ఉండవు; తదన్యవహారమందు ప్రారబ్ధకర్మము నిమిత్తముగా నున్నది; ఆప్రారబ్ధకర్మము, పురుషభేదమువలన నానాప్రకారముగ నగును; కనుక ఆ ప్రారబ్ధకర్మజన్య వ్యవహారమునందు నియమము సంభవింపదు; ఇది సిద్ధాంతపక్షము.

కొందఱందురు—జ్ఞానవంతునకు ప్రవృత్తిగలిగినను, దేహస్థితిహేతువయిన భిక్షాసనకౌపీనగ్రహణమందే గలుగును; అన్యప్రవృత్తి గలుగనేరదు; ఏలయన— జ్ఞానోత్పత్తికన్న మొదలు జిజ్ఞాసాకాలములో విషయమందు దోషదృష్టిచేత వైరాగ్యమగును; ఆవైరాగ్యము జ్ఞానోత్పత్తికి తరువాతను ఉండును; మఱియు జ్ఞానోత్తరకాలములో విషయమందు మిథ్యాబుద్ధిచే వైరాగ్యమగును; ఆపరోక్షరూపముచే మిథ్యయని యొఱిఁగిన పదార్థమందు సత్యత్వబుద్ధి గానేరదు; దోషదృష్టిచే రాగము గానేరదు; ప్రవృత్తియో, రాగముచేత నగును; జ్ఞానియందు రాగము సంభవింపనందున ప్రవృత్తిగానేరదు.

శరీరనిర్వాహకమయిన భోజనాదికమందు ప్రవృత్తియో, రాగములేకయు ప్రారబ్ధకర్మమువలన సంభవించెను; ఏలాగున

ననఁగా కర్మము [1] త్రివిధము—మొదటిది సంచితము, రెండవది ఆగామి, మూఁడవది ప్రారబ్ధము; వీనిలో—

(1) భూతశరీరములందు చేయఁబడినకర్మములో ఫలారంభరహిత మేది గలదో, దానిని సంచిత మందురు.

(2) భవిష్యత్కర్మమును ఆగామి యందురు [జ్ఞానము సంపాదింపనిపక్షమందు సంచితకర్మములో చేరునట్టి జ్ఞానియొక్క వర్తమానశరీరమునందు చేయఁబడిన కర్మమును ఆగామియందురు. దానినే క్రియమాణ మందురు.]

(3) భూతశరీరములందు చేయఁబడిన వర్తమానశరీరము నకు హేతువయిన కర్మమును ప్రారబ్ధ మందురు.

---

1 ఒకకాపు, ఉత్పన్నమయిన ధాన్యమును కణఁజమందు వేసుకొనుచున్నాఁడు; పునరపి ధాన్యోత్పత్తికి ప్రయత్నము పడుచున్నాఁడు; ఉత్పన్నమయిన ధాన్యమును మరల శిలుకులో చేర్చుచున్నాఁడు; ఖర్చుకొఱకు బుట్టలో నుంచుచున్నాఁడు; ఇదేప్రకారముగా జన్మాంతరమందు చేసినకర్మములు అంతఃకరణోపహితసాక్షియందుండిన అజ్ఞానసంబంధావరణశక్తిరూపమైన కణఁజమందు శిలుకులో చేరుచున్నవి; ఈకర్మములు సంచితమనఁబడును.

వీనినుండి పరిపక్వమైన [ఈశ్వరునిచేత నిర్ణీతమైన] కొన్నికర్మములు వర్తమానశరీరమును ఇచ్చునటువంటివి, సుఖదుఃఖములను ఇచ్చునటువంటివి ఉక్తాజ్ఞానముయొక్క వికేపశక్తిరూపమగు బుట్టను ఆశ్రయించుకొని యున్నవి, ఏవి గలవో, అవి ప్రారబ్ధమనఁబడును.

వర్తమానశరీరమందు [ఏజన్మమందు జ్ఞానమగునో, అజన్మమందు] చేసినకర్మములు, అప్పుడు ఆ కర్మములు జ్ఞానోత్పత్తికన్న మొదలుచేయఁబడియుండునో, లేక ముందుచేయఁబడియుండునో అవి ఆగామి, లేక క్రియమాణమని చెప్పఁబడును.

వీనిలో ఈదిగువ వ్రాసిన ప్ర కా రముగ ప్ర త్యే కకర్మము యొక్క పర్యవసానమగును—

(1) సంచితకర్మముయొక్క నాశము సాధారణ ప్రాయశ్చి త్తమువలనను, బ్రహ్మజ్ఞానమువలనను నగును.

(2) జ్ఞానమునకు పూర్వోత్తర కాలభేదముచే ఆగామి కర్మము ద్వివిధము; వానిలో జ్ఞానముకన్న పూర్వ కాలమందు చేయఁబడిన ఆగామికర్మము సంచిత కర్మమువలె జ్ఞానాగ్నియందు దగ్ధమగును; మఱియు జ్ఞానోత్తరకాలమందు చేయఁబడిన ఆగామికర్మము జ్ఞానవంతునకు ఆత్మయందు కర్తృత్వభ్రాంతి లేమి వలన నిష్ఫలమగును.

(3) ప్రారబ్ధకర్మము భోగముచేతనే నశించును.

ప్రారబ్ధకర్మనాశము భోగముదక్క గానేరదు; కావున శరీరస్థితికి హేతువయిన భిక్షాన్నజలపానాదులందు జ్ఞానికి ప్రవృత్తి గలుగును; తదితరవ్యవహారమునందు ప్రవృత్తి గానేరదు.

మఱియును కొన్ని చోట్ల[1] ఇట్లును వ్రాయఁబడియున్నది—

సంచితాగాములవలె జ్ఞానికి ప్రారబ్ధకర్మముకూడ ఉండదు; కనుక భోజనాదిప్రవృత్తియును జ్ఞానికి సంభవింపదు; దానికభి ప్రాయ మేమనఁగా—జ్ఞానియొక్క దృష్టిచేత ఆత్మయందు కర్మము యొక్క, లేక తత్ఫలముయొక్క సంబంధము లేదు; ఈలాగు ఆత్మ యందు సర్వకర్మములయొక్క నిషేధమువలన ప్రారబ్ధనిషేధమును

1 అపరోక్షానుభూతి, వివేకచూడామణి మొదలయిన గ్రంథములందు.

చెప్పఁబడియున్నది; గాని, జ్ఞానియొక్క-శరీరమునకు ప్రారబ్ధకర్మముచే భోగము గాదనునీ యభిప్రాయమువలన తన్నిషేధము చెప్పఁబడలేదు; ఏలయన—సూత్రకారులిట్లు వ్రాసియున్నారు- "జ్ఞానికి సంచితకర్మనాశము జ్ఞానమువలన నగును; ఆగామికర్మసంబంధము గానేరదు; ప్రారబ్ధముయొక్క-నాశము భోగమువలన నగును;" దానివలన కనఁబడుచున్నది; ఏమనఁగా—ప్రారబ్ధబలమువలన శరీరనిర్వాహకక్రియ జ్ఞానికగును; అధికము గాదు—

అయినను, కర్మము నానాప్రకారములు గలది, ఎచ్చట నానా [1] శరీరములకు ఆరంభకమయిన ఒకకర్మముచేత ఆరబ్ధమయిన ప్రథమశరీరమందు జ్ఞానమగునో, అచ్చట జ్ఞానవంతునకును ఉత్తరశరీరములయొక్క- ప్రాప్తి గావలయును; ఏలయనదేనిచేత ఫలారంభము చేయఁబడినదో, దానిని ప్రారబ్ధకర్మమందురు; దానియొక్క-నాశము భోగములేక గానేరదు; అనేకశరీరములకు హేతువయిన కర్మము ఒకటి; ఆకర్మముచేత ప్రథమశరీరము పుట్టినది; దానియందు జ్ఞానమయినది; ప్రారబ్ధకర్మఫలమునను; జ్ఞానమునకు తరువాతను ఇతరశరీరారంభకమయిన అవశేషము గలదు—

---

1 కొన్నికర్మములు అనేకజన్మములకు హేతువులగుచున్నవి; బ్రహ్మహత్యయనుకర్మము నరకదుఃఖానుభవానంతరము శ్వానసర్వాద్యనేకజన్మములను ఇచ్చుచున్నది; కార్తికేయస్వామిదర్శనము ధనాదిసంపదలతోకూడిన సప్తబ్రాహ్మణజన్మముల నిచ్చుచున్నది; ఈవిధముగా అనేకజన్మములకు కారణమైనఒకటేకర్మము ప్రారబ్ధరూపముగా నున్నది. ఇది పూర్వమీమాంసానుసారముగా కర్మస్వాతంత్ర్యమంగీకరించి, ప్రారబ్ధవ్యవస్థ చెప్పఁబడినది.

ఈవిధముగ ప్రారబ్ధకర్మముయొక్క ఫలమగు ఎన్ని శరీర ములు గావలయునో, అన్ని శరీరములు జ్ఞానికిని అగును; ప్రారబ్ధ భోగముకన్న అధికముమాత్రము గానేరదు; దానివలన జ్ఞాన ముసు సఫలముగ నున్నది?

ఆనూట ఘటిల్లదు; ఏలయన—నిగమరాజుయొక్క భేరి భాంకారము ఘోషించుచున్నది—"జ్ఞానవంతుని ప్రాణము అన్య లోకమందు, లేక ఈలోకముయొక్క అన్యశరీరమందు గమనము [1] చేయదు; అదేస్థానమందు లీనమగుచున్నది." ప్రాణగమనము లేక, అన్యశరీర ప్రాప్తి సంభవింపదు.

వేదాంతమతానుసారమయిననో, కర్మఫలప్రదాతయగు ఈశ్వరుడు సంచితకర్మమునుండి ఎంతకర్మమును ప్రారబ్ధమని నిర్ణయించినాడో, ఆ ప్రారబ్ధ కర్మమందు ఆనేకజన్మములుండినప్పుడు ఆ ప్రారబ్ధము ఫలమునిచ్చుటచే ప్రతి బంధమగుచున్నది; శ్రవణాదివిచారరూప జ్ఞానసాధనములందు ప్రవర్తించిన పురుషునికి ఈప్రతిబంధముండువరకు జ్ఞానోత్పత్తి కాజాలదు; గనుక ఈ ప్రారబ్ధకర్మఫలాంత్యజన్మమందె జ్ఞానముత్పన్నమగునని తెలియవలెను; ఎందు కనఁగా—ప్రారబ్ధకర్మము భోగములేక నశింపదు; జ్ఞానానంతరము ఇతరజన్మ ములుగుటలేదు; అట్లయినను, ఇతరజన్మములందు చేసిన శ్రవణాదివిచారము వ్యర్థ ముగాదు; వామదేవభరతులవలె ప్రారబ్ధాంతజన్మమందు ఉపదేశములేకయే పూర్వకృతవిచారమువలన వారికి జ్ఞానము కలుగును.

1 "న తస్య ప్రాణా ఉత్క్రామంతే హ్యత్రైవ సంవిలీయంతే" [జ్ఞాని యొక్క ప్రాణము గమనముచేయదు; అచ్చట అనఁగా మరణస్థానమందలి విద్యమానమైతన్యమందే లీనమగును] మొదలగు వేదవాక్యములఘోషము.

జ్ఞానియొక్కప్రాణము, కొందఱు—మరణస్థానమందు విద్యమానమైత న్యమందనియు, కొందఱు—విద్యమానమూలావిద్యయందనియు, కొందఱు—విద్యమానభూతములందనియు, లీనమగుచున్నదనుచున్నారు; వానిలో—అవిద్యయందు, భూతములందు లయమనువారిమతమునందు ఎక్కువవిచారణ

మఱియు ఇట్లనును—జ్ఞానికి వర్తమానశరీరానంతరము అన్యశరీరోత్పాదకమైన ప్రారబ్ధకర్మశేషము గలదు?

ఆవార్తయు ఘటిల్లదు; ఏలయన—ఎచ్చట అనేకశరీరారంభకమయిన ఏకకర్మము గలదో, అచ్చట అంత్యశరీరమందే జ్ఞానమగును; పూర్వశరీరమందుఁ గానేరదు; ఏలాగున ననఁగా—అనేకశరీరారంభకమయిన ప్రారబ్ధము జ్ఞానమునకు ప్రతిబంధకముగా [1] నున్నది; ఎట్లు విషయాసక్తి, బుద్ధిమాంద్యము, భేదవాదివచనమందు విశ్వాసము జ్ఞానమునకు ప్రతిబంధకములో, అట్లె ఉక్తప్రారబ్ధమును [2] జ్ఞానమునకు ప్రతిబంధకముగా నున్నది.

యములేదు; ఎందుకనఁగా—భూతములందును విద్యమానమగు అవిద్య ఉన్నదే యఁన్నది. మఱియు అవిద్యయందు లయమగుటను [ఏరీతిగా నుత్పత్తియో, దానికన్న విపరీతక్రమముగా లయము] భూతములద్వారమున పరంపరగానే అవిద్యయందు లయమగును; అయిననను—

చైతన్యమందు లయమనువారిమతము సర్వథా ఆసంగతముగా నున్నది; ఎందుకనఁగా—సకలపదార్థములు చైతన్యమందు కల్పితములు, కల్పితపదార్థమునకు అధిష్ఠానమందు లయము గానేరదు; మఱేమనఁగా బాధము అగును; సకలపదార్థములయొక్క ఉపాదానకారణము అవిద్యయుండుటవలన సాక్షాత్తుగాగాని, పరంపరగాగాని దానియందే లయమగుచున్నది.

1 త్రివిధమైన జ్ఞానప్రతిబంధముయొక్క నివృత్త్యుపాయపర్ణనము ధ్యానదీపమందు వ్రాయఁబడినది; దానిలో పంచమతరంగమందు కొంచెము వ్రాసినారము.

2 జన్మాంతరమునకు హేతువైన ప్రారబ్ధశేషము.

జ్ఞానమునకు ప్రతిబంధకముండఁగా, ఎచ్చట జ్ఞానసాధనములయిన శ్రవణాదులు కలుగునో, అచ్చట ప్రతిబంధకము దూరమయిన వెనుక ప్రథమజన్మమందు చేయఁబడిన శ్రవణాదికముచేతనే ఉత్తరజన్మమందు జ్ఞానము కలుగును; ఎట్లనఁగా—వామదేవుఁడు [1] పూర్వజన్మమందు శ్రవణాదికము చేసినప్పుడు, ప్రారబ్ధఫలము శరీరాంతరశేషముండుటవలన వానికి ఆ జన్మమందు జ్ఞానము గాలేదు; శ్రవణాదికము చేయఁగా చేయఁగా వర్తమానశరీరముయొక్క పాతమై, అన్యశరీరప్రాప్తి యయిన వెనుక పూర్వజన్మమందు చేయఁబడిన శ్రవణాదికమువలన గర్భమందే జ్ఞానమాయెను.

ఈప్రకారముగా జ్ఞానమునకు తరువాత అన్యశరీరముయొక్క సంబంధము గాదు; వర్తమానశరీరముయొక్క చేష్టయో, ప్రారబ్ధముచేత అయినది; అచ్చట ఎన్ని చేష్టలు శరీరనిర్వాహకములో; అవన్నియే యయినవి; రాగజన్యమయిన అధికచేష్ట గలుగదు; కాఁబట్టి నిర్వాహేతరసర్వప్రవృత్తిరహితుఁడుగా జ్ఞానియాయెను;

ఈరీతిగా జ్ఞానియొక్కవ్యవహారము నివృత్తిప్రధానముగా నున్నది; దానియందీశంక గలదు—మనస్సుయొక్కస్వభావము అతిచంచలము; మనస్సునకు నిరాలంబ [2] స్థితి గానేరదు;

---

1 ఋషభదేవుని పుత్రుఁడైన భరతరాజునకును మూఁడుజన్మములకు హేతువైన ప్రారబ్ధశేషముండెను; దానిచేత సాధనసామగ్రియుండియుఁ, జ్ఞానము గాలేదు; వెనుక మూఁడవజన్మమందు పూర్వకృతవిచారమువలన ఉపదేశములేకయుఁ జ్ఞానమయినది.

2 ఆశ్రయరహితమగు.

వేయొక ఆలంబముచేతనే [1] మనస్సు నిలుచును; కనుక మనస్సునకు ఆలంబప్రాప్తిలో ఒకైకనను జ్ఞానవంతునకు ప్రవృత్తి యగును? [ఈయాక్షేపమును, క్రింద వ్రాసినతత్సమాధానమును రెండును పూర్వపక్షాంతర్గతమని ఎఱుఁగవలెను.]

దానికి సమాధానము—యద్యపి సమాధిరహితుఁడయిన పురుషునిమనస్సు చంచలమగును; తథాపి సమాధివలన మనస్సు యొక్క విజయమగును; జ్ఞానవంతుఁడు సమాధిసిద్ధియందున్నాఁడు; కనుక జ్ఞానవంతునకు ప్రవృత్తి గానేరదు.

316. సమాధియొక్క అష్టాంగము [2]

యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సవికల్పసమాధి ఈ యష్టాంగములవలన సమాధి [నిర్వికల్పసమాధి] యగుచున్నది.

---

1 ఆశ్రయమువలన.

2 శ్రీమచ్ఛంకరాచార్యుఁడు అపరోక్షానుభూతియందు పంచదశాంగముచేత రాజయోగమును జెప్పుచున్నాఁడు.—

యమో హి నియమస్త్యాగో మానం దేశశ్చ కాలతా,
ఆసనం మూలబంధశ్చ దేహసామ్యం స్వదృక్స్థితిః 102
ప్రాణసంయమనం చైవ ప్రత్యాహారశ్చ ధారణా,
ఆత్మధ్యానం సమాధిశ్చ ప్రోక్తాన్యంగాని వై క్రమాత్.

భావార్థము—1 యమము 2 నియమము 3 త్యాగము 4 మానము 5 దేశము 6 కాలము 7 ఆసనము 8 మూలబంధము 9 దేహసామ్యము 10 దృష్టిస్థితి 11 ప్రాణాయామము 12 ప్రత్యాహారము 13 ధారణ 14 ధ్యానము 15 సమాధి ఇవి పంచదశాంగలక్షణములు క్రింద వ్రాయుచున్నాము.—

సర్వం బ్రహ్మేతి విజ్ఞానాదింద్రియగ్రామసంయమః,
యమోఽయమితిసం ప్రోక్తోఽభ్యసనీయో ముహుర్ముహుః.

భావార్థము—సర్వము బ్రహ్మముగా నున్నదనుజ్ఞానముపలన ఇంద్రియములు బ్రహ్మరూపముగా కనఁబడుచున్నవి; ఈవిధముగా ఇంద్రియములును బ్రహ్మరూపముగా కనఁబడునట్లు ఏయభ్యాసమో, ఆయభ్యాసము పలుమారు చేయుట ఇంద్రియసంయమమనఁబడును: ఉక్తప్రకారమైన ఏ ఇంద్రియసంయమముగలదో, అదియే యమము: అభిప్రాయము—యోగశాస్త్రమందు అహింసాసత్యాది ఏది యమమని చెప్పఁబడినదో, అది దీనిముందు గౌణముగా నున్నది.

సజాతీయప్రవాహాశ్చ విజాతీయతిరస్కృతిః,
నియమో హి పరానందో నియమాత్క్రియతే బుద్ధైః. 105

భావార్థము—విజాతీయమైన [బ్రహ్మభిన్నమగు] ఘటపటాదుల దృష్టిని విడుచుట, మఱియు సజాతీయమైన [బ్రహ్మభిన్నమగు] బ్రహ్మదృష్టి యొక్క ప్రవాహము గలుగుటయే నియమము, అనఁగా—జడరూపములైన అలంకారములందు చైతన్యరూపమైన హేమమునుచూచుట నియమము, అది ఆనందప్రదముగా నున్నది; అభిప్రాయము—యోగశాస్త్రోక్తమైన శౌచతప స్సులు మొదలగునియమము గౌణముగా నున్నది; జ్ఞానియయినపురుషుఁడు, చెప్పఁబడిన ఆనందప్రదనియమమును అంగీకరించుచున్నాఁడు.

త్యాగఃప్రపంచరూపస్య చిదాత్మత్వావలోకనాత్,
త్యాగో హి మహతాం పూజ్యస్తద్యో మోక్షమయోయతః.

భావార్థము— సర్వత్ర ఆత్మను చూచుటపలన ప్రపంచమందు మొదలేకనఁబడిన ఏజడతగలదో [ఏప్రపంచము జడరూపముచేత కనఁబడినదో] దానియొక్క సహజముగా త్యాగమగుచున్నది; నిద్వజ్జనులకు పూజ్యమయినట్టి త్యాగము ఇదియె; ఈత్యాగమువలన మోక్షము తత్కాలమగుచున్నది;

అభిప్రాయము—గృహపుత్రాదులత్యాగము, లేక శిఖాసూత్రాదులత్యాగము గౌణముగా నున్నది.

యస్తాద్వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ,
యన్మౌనం యోగిభిర్గమ్యమ్ తద్బ్రహ్మేత్యర్వదా బుధః. 107
వాచోయస్మాన్నివర్తంతే తద్వక్తుం కేన శక్యతే,
ప్రపంచో యది వక్తవ్యోప్సి శబ్దవివర్జితః. 108
ఇతి వా తద్బవేన్మౌనం సతాం సహజసంజ్ఞితమ్,
గిరా మౌనం తు బాలానాం ప్రయుక్తం బ్రహ్మవాదిభిః. 109

భావార్థము—ఎక్కడనుండి వాక్కు వెంటతిరుగునో [బ్రహ్మము వాణికి ఆగోచరమగుటవలన దానినుంచి వాక్కు వెనుకకు తిరుగును], ఆపర బ్రహ్మమే సకలప్రపంచరూపమయి యున్నది; గనుక వాక్కును బ్రహ్మ రూపముగా నున్నది; ఇట్లు ఎఱుఁగుట ఏప్రకారమనఁగా-ఏప్రకారమందుండగా చెప్పనప్పుడును సహజముగానే మౌనము ఘటిల్లినదో, ఇట్టిప్రకారరూపమైన ఏమౌనము గలదో, అదియే యుత్తమమౌనము, అదియే విద్వజ్జనులచేత అంగీకారార్హము; మూఢజనులమౌన మేలాగున నున్నది! నోరుమూసుకొనుట, లేక చేతితో నాలుకపట్టుకొనుట; దీనివలన ముఖమునుండి శబ్దోచ్చారణమో, గాలేదు; ఆయినను, కడుపునందు శబ్దకోలాహలము యనివార్యమై, కడుపు పగిలిపోవునట్లు ప్రసంగము వచ్చుచున్నది; లేక ఆఁ! అఁ! ఇట్లు ఉచ్చారణముచేసి, వ్రేలిచేత సంకేతమును చూపుట, లేక వ్రాసిచూపుట ఇత్యాద్యనేక విధములైన మూఢజనులమౌనము ఉపహాసాస్పదముగా నున్నది.

ఆదావంతే చ మధ్యే చ జనోయస్మిన్నవిద్యతే,
యేనేదం సతతం వ్యాప్తం స దేశో విజనస్మృతః. 110

భావార్థము—ఎచ్చట ఆద్యంతమందు జనులు లేరో, దానిని విజన మనుట, లేక నిర్జనమనుట లోకమందు ప్రసిద్ధము; జనులయాదియందును,

అంతమందును, మధ్యమందును బ్రహ్మము గలదు ; ఇట్టి అనుభవము ఎవ్వనికి గలదో, వానికి సకలజనులును నిర్జనరూపముగా నున్నారు; ఉదాహరణము—అలంకారముయొక్క— ఆద్యంతమధ్యమునందు సువర్ణ దృష్టిగలసరాఖునకు త్రికాలమందు అలంకారాభావముగా నున్నది: అభిప్రాయము—దీనియపేక్ష చేత యోగశాస్త్రమందు చెప్పఁబడిన ఏకాంతవాసము గౌణము.

కలనాత్సర్వభూతానాం బ్రహ్మాదీనాం నిమేషతః,
కాలశబ్దేన నిర్దిష్టో హ్యఖండానంద అద్వయః. 111

భావార్థము—దేనిచే ఒకనిమిషమందు బ్రహ్మదేవుఁడు మొదలయిన భూతములు పెక్కుమాఱులు ఉత్పన్నములగుచున్నవి, నశించుచున్నవి; అట్టియే అఖండానందాద్వయరూపమైన పరబ్రహ్మము గలదో, అది సకలకాలము యొక్క— కాలముగా నున్నది; కాఁబట్టి సకలకాలములో, ఎవనికి బ్రహ్మరూపము చేత అనుభవము గలదో, వానికి సర్వకాలమును శుభముగా నున్నది; అభిప్రాయము—ఏకాలమందు బ్రహ్మచింతనము కలుగదో, ఆకాలమును యమఘంటకాలమని ఎఱుఁగవలయును: అప్పుడాకాలము జ్యోతిశ్శాస్త్రమురీతిగా ఎంతయు శుభముగా నుండనీ.

సుఖేనైవ భవేద్యస్మిన్న జస్రం బ్రహ్మచింతనమ్,
ఆసనం తద్విజానీయాన్నేతరత్సుఖనాశనమ్. 112

భావార్థము—ఏ ప్రకారమున శరీరస్థితియుండినప్పుడు సుఖముగా [ఆయాసములేక] బ్రహ్మము స్ఫురద్రూపమగునో, ఆ ప్రకారముగానుండుటయే ఆసన మనఁబడును; దానిఁదప్ప ఇతరమయిన ఆసనములు సుఖనాశనముగా [సుఖనాశనమునకు హేతువుగా] నున్నవి; కాఁబట్టి దానికి ఆసనమనఁగూడదు; అభిప్రాయము—ఆశ్వమునై కూర్చుండనీ, లేక రథమునై కూర్చుండనీ, లేక ఉచ్చనీచమయినట్టి ఏయాసనముపయి కూర్చుండనీ, లేక నిలువఁబడియుండనీ, లేక మంచముపయి పరుండనీ [ఎటో ఒకట్లుండనీ], ఆ స్థితియందు బ్రహ్మము

స్ఫుర ద్రూపమయియుండినప్పుడు అదియే ఉత్తమాసనమని తెలియవలెను; బ్రహ్మము స్ఫుర ద్రూపముగానిపక్షమందు యోగశాస్త్రోక్తమయిన వీరాసనమును ఉత్తమప్రకారముగా రచింపఁబడినను, ఆవీరాసనమును గౌణమని ఎఱుఁగవలయును.

సిద్ధం యత్సర్వభూతాది విద్యాధిష్ఠానమవ్యయమ్,
యస్మిన్సిద్ధాః సమావిష్టా స్తద్వై సిద్ధాసనం భవేత్. 113

భావార్థము—సర్వాసనములందు పరిష్కారాభిప్రాయముచేత సిద్ధాసనలక్షణమును చెప్పుచున్నాఁడు—ఏది సర్వభూతములకన్న ఆదిగా నున్నది; లేక ఏది సర్వభూతములకు ఆది అనఁగా కారణముగా, లేక అధిష్ఠానముగా నున్నది; ఏది స్వతస్సిద్ధమనఁగా ఏకారణమువలనను, లేక అధిష్ఠానమువలనను ఉత్పన్నమైనది గాదు; ఏది అవ్యయమనఁగా నాశరహితము; వీరాసనమందు సిద్ధులైన జ్ఞానిజనులు ప్రవర్తించుచున్నారు; ఇటువంటిది ఆసనము ఏదిగలదో, అదియే సిద్ధాసనమనఁబడును; అదే సిద్ధాసనము సకలాసనములందు పరిశ్రమముగా నున్నది. [యోగశాస్త్రమందు గుదద్వారమువరకు మేఢ్రమును అదిమి, దానిపైన వామపాదమునొక్కఁడిమితో త్రొక్కవలయును; ఈప్రకారముగా సిద్ధాసనలక్షణమును చెప్పి, ఆ సిద్ధాసనము సకలాసనములందు పరిశ్రమమని చెప్పఁబడినది; దానియొక్కవికల్పితార్థము ఈశ్లోకమందు వ్రాయఁబడినది].

యస్మాలం సర్వభూతానాం యస్మాలం చిత్తబంధనమ్,
మూలబంధస్తదా సేవ్యో యోగిభిస్సో రాజయోగినామ్.

భావార్థము—విశ్వరూపమయిన అశ్వత్థమునొక్క మూలమయిన మాయ, ఆ మాయయొక్కయు మూలమయిన ఏ బ్రహ్మము గలదో, దానియందు చిత్తమూలమునొక్క ఏ బంధనము గలదో అదియే మూలబంధము; ఆమూలబంధమే రాజయోగులయిన జ్ఞానిజనులకు సర్వథా మాన్యముగా నున్నది; అభిప్రాయము—యోగశాస్త్రపద్ధతిచే గుదద్వారమునకు బిరడపెట్టి, కట్టువేయునదేది మూలబంధమో, అది గౌణముగా నున్నది.

అంగానాం సమతాం విద్యాత్సమే బ్రహ్మణి లీయతే,
నోచేన్నైవ సమానత్వ మృజుత్వం శుష్క కాష్ఠవత్. 115

భావార్థము—సకలాంగరూపములయిన తరంగములయొక్క లయము, సమమైన చైతన్యసాగరమునం దగుచున్నది [అంగరూపమయిన తరంగము చైతన్యసముద్రరూపముగానే యున్నది; సముద్రముకన్న తరంగము వేఱుఁ గాదు]. ఇట్టిదే జ్ఞానము గలదో, అదియే విద్వాంసులకు అంగసామ్యముగా నున్నది; అభిప్రాయము—యోగశాస్త్రమురీతిగా శుష్కకాష్ఠవత్తు అంగము ఏది గలదో, అది గౌణముగా నున్నది.

దృష్టిం జ్ఞానమయీం కృత్వా పశ్యేద్బ్రహ్మమయం జగత్,
సా దృష్టిః పరమోదారా న నాసాగ్రవిలోకినీ. 116

ద్రష్టృదర్శనదృశ్యానాం విరామో యత్ర వా భవేత్,
దృష్టిస్తత్రైవ కర్తవ్యా న నాసాగ్రవిలోకినీ. 117

భావార్థము—అధిష్ఠానరూపమయిన బ్రహ్మమునందు దృష్టియుంచిన యెడల, ఆదృష్టి, చరాచరరూపమయిన జగత్తును బ్రహ్మరూపముచే చూచుచున్నది; దానిపేరు దృష్టి; నాసాగ్రావలోకనదృష్టి దృష్టిగాదు; అభిప్రాయము—యోగశాస్త్రమందు భూచరిఖేచరీమొదలయిన ముద్రలందు ఎచ్చట నాసాగ్రమందు దృష్టియుంచుట, ఎచ్చట దృష్టి యూర్ధ్వముఖముచేయుట, ఎచ్చట దృష్టివ్యత్యస్తముగాచేయుట మొదలయిన దృష్టియొక్కస్థితి చెప్పఁబడినది కేవలము మూఢజనులకొఱకు చెప్పఁబడినది; కాఁబట్టి అది గౌణముగా నున్నది; మఱియుం ఈశ్లోకద్వయోక్తమయిన దృష్టిస్థితి సకలవిద్వాంసులకు మాన్యముగా నున్నది.

చిత్తాదిసర్వభావేషు బ్రహ్మత్వేనైవ భావనాత్,
నిరోధః సర్వవృత్తీనాం ప్రాణాయామః స ఉచ్యతే. 118

భావార్థము— చిత్తాదులయిన సర్వవృత్తులును బ్రహ్మరూపముచే చూచుటవలన వృత్తినిరోధ మేదిగలదో, అదేప్రాణాయామము సుజ్ఞజనులకు

మాన్యముగా నున్నది; అభిప్రాయము—యోగశాస్త్రోక్తమయిన ముక్కు మూసుకొనుటమొదలయిన ప్రాణాయామము గౌణముగా నున్నది.

నిషేధనం ప్రపంచస్య రేచకాఖ్యః సమీరణః,
బ్రహ్మేవాస్మీతి యా వృత్తిః పూరకో వాయురీరితః. 119
తత స్తద్వృత్తినైశ్చల్యం కుంభకః ప్రాణసంయమః,
అయం చాపి ప్రబుద్ధానామజ్ఞానాం ఘ్రాణపీడనమ్ 120

భావార్థము—పయిన మొత్తముగా ప్రాణాయామముయొక్క లక్షణము చెప్పబడినది; ఇప్పుడు వేఱువేఱుగా అవయవశః ప్రాణాయామలక్షణమును చెప్పుచున్నాఁడు—ప్రత్యగ్వృత్తి [అంతర్ముఖవృత్తి] చైతన్యరూపాత్మాకారమగుట ఆదియే పూరకము; మఱియు ఆత్మాకారవృత్తియగుటవలన ఆవృత్తియందు మొదలుండినదే ప్రపంచజడతయో [ప్రపంచజడరూపమయినట్టిజ్ఞానము] ఆది మెల్లమెల్లగా విడచుటయే రేచకము; మఱియు అద్వైతమయిన బ్రహ్మమునందు వృత్తిని స్థిరముగఁ జేయుటయే కుంభకము; ఈరీతిగా అవయవత్రయసహితము ప్రబుద్ధజనుల ప్రాణాయామము.

మూఢజనులు ఏమిచేయుదురనఁగా—యోగశాస్త్రపద్ధతిగా ముక్కును నానావిధములుగా నలిపి నలిపి, బాధించుచున్నారు; చూడుము—నాసికయొక్క ఇడానామకవామనాడిచే వాయుగ్రహణరూపపూరకము చేయుచున్నారు; పింగలానామక దక్షిణనాడిచే విడిచినరీతిగా రేచకము చేయుచున్నారు; సుషుమ్నానామకమధ్యనాడిచే వాయునిరోధరూపకుంభకము చేయుచున్నారు [ముక్కును గట్టిగాపట్టుకొనకపోయిన కుంభకమేగాదు].

విషయేష్వాత్మతాం దృష్ట్వా మనసశ్చిత్తమజ్ఞనమ్,
ప్రత్యాహారస్య విజ్ఞేయోభ్యసనీయో ముముక్షుభిః. 121

భావార్థము—అంతఃకరణవృత్తి నేత్రాదీంద్రియద్వారమున ఘటాదివిషయములఁబొందుచున్నది, ఆయావిషయములయొక్క జ్ఞానమును చేయుచుండఁగా

ఆయా ప్రసంగమందు మనస్సు చైతన్యస్వరూపమందు పడిపోవుచున్నది ; ఆదియే ఉత్తమ ప్రత్యాహారము ; ముముక్షువు, పలుమాఱు ఈ ప్రత్యాహారము యొక్క అభ్యాసము చేయవలయును ; అభిప్రాయము—విషయములనుండి ఇంద్రియములను బలాత్కారముగా లాగుటయొక్క ప్రయత్నరూప ప్రత్యాహారావశ్యకత బుద్ధిమంతుఁడయిన ముముక్షువునకు లేదు.

యత్ర యత్ర మనో యాతి బ్రహ్మణస్తత్ర దర్శనాత్,
మనసో ధారణం చైవ ధారణా సాపరామతా. 122

భావార్థము—ఎచ్చటెచ్చట మనస్సు పోయినదో, అచ్చటచ్చట ఆ మనస్సు బ్రహ్మమును పట్టుకొనుచున్నది [అచ్చటచ్చట మనస్సునకు బ్రహ్మమే ప్రతీతమగును, విషయము కనఁబడదు]; ఈరీతిగా మనస్సు బ్రహ్మమును పట్టుకొనునట్టి ధారణ ఏది గలదో, అదియే ముఖ్యముగా నున్నది ; కేవలాంతర్ముఖమయిన వృత్తిస్థితిరూపమగు ధారణ గౌణముగా నున్నది [పూర్వోక్తధారణాపేక్ష చేత ఇది గౌణమని ఎఱుఁగవలయును].

బ్రహ్మైవాస్మీతి సద్వృత్త్యా నిరాలంబతయా స్థితిః,
ధ్యానశబ్దేన విఖ్యాతా పరమానందదాయినీ. 123

భావార్థము—నేను బ్రహ్మముగా నున్నాను; ఇట్టిది ఆంతర్ముఖమయిన వృత్తి, బ్రహ్మభిన్నమయిన ఏపదార్థముయొక్కయుం ఆశ్రయములేక బ్రహ్మసన్ముఖమయి, స్థిరముగా నిలుచుచున్నది; ఆ వృత్తి ధ్యానమని చెప్పఁబడినది; ఈప్రకారమగు ఏ ధ్యానము గలదో, అది పరమానందదాయకముగా నున్నది; ఇదిగాక, ఆంతరాయరహితమయిన అద్వితీయవస్తువునందు ఆంతఃకరణప్రవాహరూపధ్యానము [అహంబ్రహ్మాస్మి అహంబ్రహ్మాస్మి యని సదైవచింతనము] ఏది చెప్పఁబడినదో, అది గౌణముగా నున్నది [పూర్వోక్తధ్యానాపేక్షచేత ఇది గౌణమని ఎఱుఁగవలయును].

వేదాంతవేత్తలసభలో శ్రీఆపరోక్షానుభూతి చదువుచుండగా ఈప్రకరణము వచ్చినపుడు ఒకడనుచున్నాడు—ఏమి ఆశ్చర్యమిది! అహంబ్రహ్మాస్మి చింతనమును గౌణమనగా ఇంకను శ్రేష్ఠధ్యానము గలదా?

ఇంకొక్కడనుచున్నాడు—సకలోపనిషత్తుల అభిప్రాయము అహంబ్రహ్మాస్మి చింతనమునన్న శ్రేష్ఠధ్యానము లేనేలేదు; ఏమిఆచార్యులు చెప్పుచున్నారు?

ఇద్దఱిమాయొక్క భాషణమువిని, శ్రద్ధావంతుడొకడనుచున్నాడు—ఆచార్యస్వామి ఎప్పటికిని అబద్ధము చెప్పఁడు; దానికన్నను శ్రేష్ఠధ్యానము ఉండవలెను. ఎట్లు? అని ప్రశ్నచేసినపుడు సమాధానముచెప్పుటకు వానికి తోఁచదు.

ఈసమారంభమునుచూచి, అత్యంతశ్రద్ధావంతుడైన శ్రోత్రియబ్రహ్మనిష్ఠపురుషుఁడొకఁడు మనస్సులో అనుచున్నాఁడు—ఆహాహా! అవిద్యమ్మయొక్కమాహాత్మ్యము అగమ్యముగా నున్నది—స్వాములవారు, అహంబ్రహ్మాస్మివృత్తియొక్క ప్రవాహాముకన్న బ్రహ్మసమ్ముఖముగా వృత్తినిలుచుట శ్రేష్ఠమనిచూపి, దానినేధ్యానమనుచున్నారు; ప్రవాహవృత్తికన్న స్థిరవృత్తి శ్రేష్ఠమని సిద్ధమే; ఈరెండువృత్తులు నిదిధ్యాసనమున కంతర్గతములుగా నుండినన్ను, బహుళముగా ప్రవాహవృత్తికి నిదిధ్యాసనమందురు, స్థిరవృత్తికి సవికల్పసమాధియందురు; సామాన్యతఃనిదిధ్యాసనమునకు ధ్యానమనిపేరు; స్వాములవారు నిదిధ్యాసనముయొక్కపరిపాకావస్థయగు సవికల్పసమాధికి ధ్యాన మనుచున్నారు; ఈప్రకారముగా ఇచ్చట స్పష్టార్థముండినను, ఈపండితజనులు ఎఱుఁగరు; అందుకు తాను విశదార్థముగ అందఱికి సమాధానము చెప్పుచున్నాఁడు.

సారాంశము—ఈవిషయము శ్రద్ధాసహితమైన సూక్ష్మతరబుద్ధికి గోచరమగునట్టిది కాని, శ్రద్ధారహితసామాన్యబుద్ధికి గోచరమగునట్టిది కాదు.

నిర్వికారతయా వృత్త్యా బ్రహ్మాకారతయా పునః,
వృత్తివిస్మరణం సమ్యగ్ సమాధిర్జ్ఞానసంజ్ఞకః. 124

భావార్థము—వేదాంతవిచారమునుండి ఉత్పన్నమయినట్టి అంతఃకరణముయొక్క "అహం బ్రహ్మాస్మి" అనునీవృత్తి సకలములయిన ఆకారపదార్థములనుండి పరావృత్తమయి, సర్వాకారములను విడిచి, ఆ వృత్తి అంతర్ముఖమయి, బ్రహ్మప్రకాశమందు లయము పొందుచున్నది [స్వయంప్రకాశబ్రహ్మమందు ఆ వృత్తియొక్క బాధమగుచున్నది]; ఆదియే సమాధిగా నున్నది; దానికన్న ఇతరమయినదానిని వృత్తివిస్మృతి యనవలెను; సమాధియనఁగూడదు.

ఉదాహరణము—ఒకానొక ఉమేదవారుఁడు చాలాదినములనుండి ఉద్యోగముకొఱకు ప్రయత్నము చేయుచుచేయుచు ఉండగా, వానికి సర్కారునుంచి ఒకసారి ఆజ్ఞవచ్చెను—"నీవు మంత్రిపనికి పొమ్ము" అప్పుడు పరమసంతోషముగా ఇంటిపనులను విడిచి, పోవుట కారంభించెను; దోవలో పోవుచుపోవుచు ఇంక మంత్రిపని చెట్లుచేయవలెనని ఆలోచించుచున్నాఁడు; అప్పుడు వానికావిచార మేమియు తోచక, స్తబ్ధుఁడై, పోయిగా దోవలో కూరుచుండెను.

ఆప్రకారముగా ముముక్షువుయొక్క అంతఃకరణవృత్తి బ్రహ్మానందానుభవము చేయుటకొఱకు ఉత్కంఠగా బ్రహ్మభిన్నమయిన సకలసాకారనిరాకారపదార్థములయొక్క పరిత్యాగముచేసి, వృత్తి అంతర్ముఖమయినవెనుక ఆ వృత్తికి ఏమియు తోచదు; కాఁబట్టి ఆ వృత్తి తటస్థమయి, ఎక్కడక్కడనే యుండెను; ఈవృత్తిని సమాధియనఁగూడదు. యోగశాస్త్రానుసారి ఈవృత్తి తాటస్థ్యమును, లేక వృత్తియొక్కమూర్ఛను సమాధియని ఎఱుఁగుచున్నాఁడు; దానినిషేధముకొఱకు శ్రీమదాచార్యస్వామి ఇచ్చట స్పష్టముగా చెప్పుచున్నాఁడు; ఏమనఁగా—అది సమాధికాదు; దానిని వృత్తివిస్మృతియన వలయును.

ఉక్తరాజయోగమును మాహాత్మ్యసహితముగా దానియందు ప్రవృత్తి కొఱకు ముందు శ్లోకద్వయముచే ముముక్షువులకు, మఱియు విద్వజ్జనులకు ఆచార్యస్వామి యుపదేశము చేయుచున్నాఁడు—

ఇమం చావృత్తిమానందే తావత్సాధు సమభ్యసేత్,
వశోయా యావత్ క్షణాత్పుంసః ప్రయుక్తస్యస్య వేత్స్వయమ్.
తతః సాధననిర్ముక్తః సిద్ధో భవతి యోగిరాట్,
తత్స్వరూపం న చైతన్య విషయో మనసో గిరామ్. 126

భావార్థము—బ్రహ్మానందేచ్ఛుఁడయిన ముముక్షువు, లేక జీవన్ముక్తుఁడయిన విద్వాంసుఁడు ఈరాజయోగమునుఁ బలుమాఱు అభ్యాసము చేయవలెను.

ఈరాజయోగమేలాగున నున్నది ? దీనియందు చిత్తమయొక్క యోజన చేసినపుడు, చిత్తము తత్కాలముగా బ్రహ్మానందమందు పడుచున్నది; ఇట్లుండఁగా ఈరాజయోగికి [ముముక్షువునకు, లేక జీవన్ముక్తవిద్వాంసునకు] వేఱేసాధనములు ఎందుకు కావలెను? ఏమివలనేవలదు [యోగశాస్త్రోక్తమైన మహాయోగరాజయోగముద్రాప్రాణాయామాదులసాధనములు ఎందుకుఁ గావలయును ? ఏమివలదని యభిప్రాయము].

ఈరాజయోగమేలాగుననున్నది ? దీనియనుష్ఠానమువలన జీవునకు పరమాత్మునితో వియోగము లేదు; ఇట్లుండఁగా అన్యయోగాదులసాధనాపేక్ష ఎందుకు ? అన్యసాధనములు వలసేవలదు. ఈరాజయోగమయొక్క అంత మాహాత్మ్యవర్ణనము చేసినను, ఆచార్యస్వామికి తృప్తి గాలేదు ; కనుక మఱి యును మాహాత్మ్యవర్ణనము సారంభించుచున్నాఁడు—

ఈరాజయోగానుష్ఠానమువలన జీవపరమాత్మలకు వియోగము లేదు ; అంతమాత్రముకాదు ; మనస్సునకును, వాక్కునకును, సకలేంద్రియములకును, సకలక్రియలకును, శరీరమునకును, జగత్తునకును పరమాత్మునితో వియోగము

లేదు [సర్వమును బ్రహ్మరూపమే ప్రతీతమగుచున్నది]; ఇట్టి ఈయోగము ఉత్తమోత్తమముగా నున్నది; దీనియందు వియోగవార్తయును ఉండదు; ఇది స్వాములయొక్క యభిప్రాయము.

ఒక శ్రీమంతుఁడగు గృహస్థుని బంధుపర్గములో నొకఁడు కుటుంబసంపన్నుఁడై, దరిద్రుఁడుగా నున్నాఁడు; వాఁడు నీచోద్యోగముచే తనజీవిక చేసి, యున్నాఁడు; వాఁడు నీచోద్యోగము చేస్తాఁడని ఆ శ్రీమంతునకు పలుమాఱు కోపము వచ్చుచున్నది; తాను కొంచెమాత్రము సాహాయము చేయుటనా! ఇదేమిఘటిల్ల నేఘటిల్లను; నాకులమందుపుట్టి నీచోద్యోగము చేస్తాఁడని వానిని నిర్భర్త్సన చేయుచున్నాఁడు; అప్పుడాదరిద్రునికి కోపమే వచ్చునుగదా!

ఆ ప్రకారముగా హఠయోగిజనులు, వారికి విచారశక్తి ఉండినపుడు వారుహఠయోగమందు ఎందుకు ప్రవృత్తులగుదురు? విచారరూపధనాపేక్ష చేదరిద్రులే, తాము విచారరహితులగుటవలన విచారశూన్యగురువును శరణుపొంది, గురువు—"ఇదే పరమసాధనము, ఇదే మోక్షమునకు హేతువని చెప్పుట" మంచిదె, ఇదె పరమసాధనమని ఎఱిఁగి, పామరులు దానియందు శ్రద్ధాపూర్వకముగా ప్రవృత్తులగుదురు. [నిజమైన పదార్థముమీఁద శ్రద్ధయుంచుటయందుకన్న అబద్ధపదార్థముమీఁద శ్రద్ధయుంచుటయందు శ్రద్ధయొక్కబలువు ఎక్కువని ఎఱుఁగవలసినది].

వారిని రాజయోగులైన జీవన్ముక్తవిద్వాంసులు ఉపహాసము చేయుచున్నారు; వారికి ఇట్లుకాదు ఆట్లు, ఆట్లుకాదు ఇట్లు అని వారిమనస్సులో మెల్లమెల్లగా కొంచెముకొంచెము విచారముచేర్చుట, ఇదేమి లేదు; కేవలము ఉపహాసము చేసినపుడు వారు కోపగించుకొనరా?

ఆచార్యస్వామియొక్కయు "హఠయోగము వేదబాహ్యము, అది సర్వథా త్యాజ్యము" అను నభిప్రాయముకాదు; అది వేదశాస్త్రానుసారమే, గ్రాహ్యమే యని యభిప్రాయము గలదు; దానియందు ఆచార్యస్వామి సార్ధశ్లోకముచే అధికారిభేదము చూపుచున్నాఁడు.—

కించిత్పక్వకషాయాణాం హఠయోగేన సంయుతః. 127

భావార్థము—ఎవరియొక్క కషాయాదిమలములు పూర్తిగా కాలఁబడలేదో, అటువంటిఅధికారులకు హఠయోగముయొక్క యుపయోగము గలదు; గాని, రాగాదికషాయములు సంపూర్ణముగా కాల్చుటవలన మనస్సు పరిపక్వమైనవెపరికిఁ, అటువంటిజనులకు ఈరాజయోగము సులభముగ, త్వరితముగ సిద్ధమగుచున్నది.

లేశమును రాగాదికషాయముచే రహితమగు అధికారిదుర్లభమని ఆక్షేపించినపక్షమందు చెప్పుచున్నాఁడు—

పరిపక్వమనో యేషాం కేవలోయం చ సిద్ధిదః,
గురుదైవతభక్తానాం సర్వేషాం సులభో జవాత్. 128

గురుభక్తులుగాని, ఈశభక్తులుగాని సర్వులకు అనఁగా—బ్రాహ్మణక్షత్రియాది వివర్ణస్థులుగాని, బ్రహ్మచర్యగార్హస్థ్యాది ఏయాశ్రమస్థులుగాని అందఱికి ఈరాజయోగము సులభముగా త్వరలోనే సిద్ధిప్రదమగుచున్నది; ఈప్రకారముగా అధికారులయొక్క బాహుళ్యము చూపుచున్నాఁడు.

ఇప్పుడు గురుభక్తాది ఏయధికారి చెప్పుచున్నాఁడో, వానియందు కషాయాదిదోషములు లేశమునులేదని సిద్ధముకాఁబైను, అధికములేదని చూపుచున్నాఁడు. [వీనినిగూర్చి హఠయోగాధికారివలె "కించిత్పక్వకషాయాణామ్" అనువాక్యము లేమివలన తెలియఁబడుచున్నది]; మఱియు పూర్వోక్తశ్లోకార్ధమందు ఎవరు హఠయోగాధికారులని చెప్పుచున్నాఁడో, వారిని "కించిత్పక్వకషాయాణామ్" అనిచెప్పి, బహుదోషములుగలవారని చూపుచున్నాఁడు; ఆబహుదోషములందు రాగాదికము, పాపము, బుద్ధిమాంద్యము శరీరజాడ్యము మొదలగు అనేకదోషములయొక్క సమావేశమగుచున్నది.

ఒకఅశ్వమునీఁద కొఱడా వైఁజేసినచాలు, యజమానుఁడు తన్ను అవమానము చేయఁచున్నాఁడని ఎఱిఁగి, కోపముచే పరుగెత్తును; మాహిష

317. యమనియమప్రకారములు.

యమముయొక్క పంచాంగము—అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము. నియమముయొక్కపంచాంగములు—శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము.[1]

318. ఆసనప్రకారములు—

ఆసనభేదములు అనేకములుగా నున్నవి; వానిలో—స్వస్తిక గోముఖ వీర కూర్మపద్మకుక్కుటోత్తాన కూర్మక ధనుస్సు మత్స్య పశ్చిమతాన మయూర శరభసింహభద్రసిద్ధములు మొదలైన యెనుబదినాలుగు ఆసనములు లక్షణసహితముగ యోగగ్రంథములందు వ్రాయఁబడియున్నవి; వేదాంతమందు అంత ఉపయుక్తముగాదు; కనుక ఇచ్చట వ్రాయలేదు; సకలఆసనము

మును ములుకోలచే పొడుచుటపొడుచుట, యజమానుఁడు శన్ను నడుపమను చున్నాఁడని ఎఱిఁగి, మెల్లమెల్లఁగా నడుచును.

ఆప్రకారముగా నేతీధౌతీఆసనముద్రాప్రాణాయామాది దుష్కర దుష్కరమైనట్టి ఒక్కొక్కసాధనము చేయఁగా చేయఁగా, నవన్ని దమించి, ప్రాణము వ్యాకులమవుటఆవుట హఠయోగాధికారులు "ఇదేయోగము, ఇదే పరమార్థసాధనము" అని తెలియపరుచుచున్నారు; వారికి సవిచారసులభమైనట్టి సాధనము చెప్పినపక్షమందు ఆది పరమార్థసాధనమని కనఁబడనేకనఁబడదు; విచారమనఁగా ఒకఆసహ్యపదార్థము, చెప్పవాఁడు శత్రువే.

1 జ్ఞానసముద్రగ్రంథమందు యమనియమములు పదిపదివిధములని చెప్పఁబడినది పురాణపద్ధతిగా చెప్పఁబడినది; వేదాంతసంప్రదాయమందో, ఐదయిదు ప్రకారములుగా వ్రాయఁబడియున్నది.

లందు సింహభద్రపద్మసిద్ధములు ఈచతురాసనములు ప్రధానములు; ఈనాలుగింటియందును సిద్ధాసనము మిక్కిలిప్రధానము.

దానిలక్షణ మేమనఁగా—వామపాదముయొక్క మడిమను గుదమేఢ్రమధ్యప్రదేశమునందు అదిమియుంచుచు, దక్షిణపాదముయొక్క మడిమను మేఢ్రమధ్యభాగమునందు అదిమియుంచవలయును; భ్రుకుటీమధ్యమందు దృష్టియుంచి, స్థాణువు [1] వలె సరళనిశ్చలముగా శరీరస్థితిని చేయవలయును; దానిని సిద్ధాసనమందురు; ఈసిద్ధాసనమే అతిప్రధానము; ఏలయన— ఎన్ని ఆసనములో, రోగనాశకములు; ఎన్ని ఆసనములో, ప్రాణాయామాదిసమాధ్యంగములకు సాధకములు ; సిద్ధాసనమో, సమాధికాలమందు గలదు; అందువలన నది అతిప్రధానము; దానినే వజ్రాసనము, ముక్తాసనము, గుప్తాసనము అని యందురు.

319. ప్రాణాయామము [2]—

ఆసనసిద్ధికి తరువాత ప్రాణాయామము చేయవలయును; ఆ ప్రాణాయామము అనేకప్రకారములుగా నున్నది; అట్లయినను, దానికి సంక్షేపముగా ఇది లక్షణము— నాసికయొక్క వామరంధ్రమునుండి ఇడానామకనాడివలన వాయువునుపూరింపవలయును; దానిని పూరకమందురు ; దక్షిణరంధ్రమునుండి పింగళానాడివలన విడువవలయును; దానిని రేచకమందురు; మధ్య

---

1 స్తంభన్యాయమున.

2 సకలహఠయోగమునకు ప్రాణాయామమందు అంతర్భావము గలదు; గనుక ప్రాణాయామరీతి హఠప్రదీపికాదిగ్రంథములందు స్పష్టముగా వ్రాయఁబడినది.

సుషుమ్ననాడివలన వాయువును నిరోధింపవలయును; దానిని కుంభకమందురు; ఈరీతిగా పూరకాదిత్రయము ప్రాణాయామమందురు.

ఆ ప్రాణాయామము, అగర్భసగర్భభేదమువలన ద్వివిధముగ నున్నది; ప్రణవోచ్చారణరహితమయినది అగర్భము; తదుచ్చారణసహితమయినది సగర్భము.

320. ప్రత్యాహారము; ధారణ, ధ్యానము.

విషయములనుండి సకలేంద్రియములను నిరోధించుటను ప్రత్యాహారమందురు; అంతరాయరహితమగు అంతఃకరణము యొక్కస్థితిని ధారణయందురు; అంతరాయరహితాద్వితీయవస్తువునందు అంతఃకరణవృత్తియొక్క ప్రవాహమును ధ్యానమందురు.

321. సమాధినిరూపణము.

వ్యుత్థానసంస్కారముయొక్క తిరస్కారము, మఱియు నిరోధసంస్కారముయొక్క ప్రకటతగల అంతఃకరణముయొక్క ఏకాగ్రతారూపపరిణామమును సమాధియందురు, ఆ సమాధి ద్వివిధము— మొదటిది సవికల్పము, రెండవది నిర్వికల్పము వానిలో—

(1) జ్ఞాతృజ్ఞానజ్ఞేయరూపత్రిపుటీభాసనసహితమయిన అద్వితీయబ్రహ్మానందలి అంతఃకరణవృత్తియొక్క స్థితిని సవికల్పమందురు; ఆసవికల్పసమాధియు శబ్దానువిద్ధ శబ్దాననువిద్ధభేదమువలన ద్వివిధము; వీనిలో— "అహంబ్రహ్మాస్మి" అనునీ శబ్దముచేత అనువిద్ధమనఁగా

మిశ్రమయినది శబ్దానువిద్ధము, శబ్దరహితమయినది శబ్దానువిద్ధము.

(2) త్రిపుటీజ్ఞానరహితమగు అఖండబ్రహ్మాకారవృత్తిని నిర్వికల్పమందురు [దీనిభేదములు ముందు 323 అంకమందు].

ఈరీతిగా సవికల్పనిర్వికల్పభేదముచేత సమాధి ద్వివిధము; వీనిలో సవికల్పసమాధి సాధనరూపముగాను, నిర్వికల్పసమాధి ఫలరూపముగాను ఉన్నది.

సాధనరూపమయిన సవికల్పసమాధియందు త్రిపుటీరూపద్వైతము ప్రతీతమయినను, ఆ ద్వైతము బ్రహ్మరూపముచేత ప్రతీతమైయున్నది; ఎట్లు మృత్తికావికారమును మృత్తికారూపమని ఎఱుఁగుటవలన వివేకికి మృత్తికావికారమయిన ఘటాదికము ప్రతీతమయినను, మృత్తికారూపముచేతనే ప్రతీతమగునో, అట్లు సవికల్పసమాధియందు త్రిపుటీద్వైతము బ్రహ్మరూపముచేతనే ప్రతీతమగుచున్నది.

నిర్వికల్పసమాధియందు సవికల్పసమాధివలె త్రిపుటీరూపద్వైతము విద్యమానమయినను దానియొక్క ప్రతీతి గలుగదు; ఎట్లు జలమందు వైచినలవణము అచ్చట విద్యమానముగానుండినను, పైన జలముండుటవలన నేత్రముచేత లవణము ప్రతీతముగానేరదో, అట్లు నిర్వికల్పసమాధియందు త్రిపుటి ప్రతీతముగానేరదు.

ఈరీతిగా సవికల్పసమాధియందు బ్రహ్మరూపముచేత త్రిపుటీద్వైతముయొక్క ప్రతీతి గలదు; మఱియు నిర్వికల్పసమాధియందు దానియొక్క ప్రతీతిలేదు; రెంటియందిట్టి విలక్షణత గలదు.

[జాలముకట్టినవానిని నగ్నుఁడనుట ఘటిల్లనట్లు, లేశమును ద్వైతప్రతీతి గలవానిని నిరావరణుఁడనుట ఘటిల్లదు.]

322. సుషుప్తికి నిర్వికల్పసమాధికి భేదము.

సుషుప్తికిని, నిర్వికల్పసమాధికిని ఇట్లు భేదము— సుషుప్తియందు అంతఃకరణోద్భవమగు బ్రహ్మాకారవృత్తి లేదు; నిర్వికల్పసమాధియందు బ్రహ్మాకారవృత్తి కలదు. ఈవిధముగా సుషుప్తియందు వృత్తిసహితాంతఃకరణము లేదు; నిర్వికల్పసమాధియందు వృత్తిసహితాంతఃకరణము [1] కలదు; అయినను, దాని యొక్క ప్రతీతి గలుగదు.

---

1 సమాధియందు అంతఃకరణాభావమగునేని, యోగియొక్కదేహము నిద్రితునిదేహమువలె పడవలయును; అట్లు పడదు; కనుక సమాధియందంతఃకరణముగలదని తెలియవలయును; అగ్నియొక్క యుపాదానకారణము వాయువగుటవలన అగ్నియొక్క ఉత్పత్తిస్థితినాశములు వాయువునకధీనముగానుండును; కాఁబట్టి వాయువు ఎక్కువయుండినయెడల, దీపము ఆఱిపోవుట ప్రసిద్ధము; వాయువధికముగా లేనిస్థలమందు, స్వల్పముగా నుండుస్థలమందు దీపముండును; ఇదేతీరున సమాధియందు అంతఃకరణము కొంచెమయినను లేని పక్షమందు శరీరము పడిపోవుచున్నది; కనుక మనోబుద్ధిచిత్తాహంకారరూప వృత్తులులేని యంతఃకరణము సూక్ష్మముగా సమాధియందుండునట్లు సిద్ధమయినది; అట్లు సమాధినుండి యుత్థానకాలమందు సమాధిస్మరణముండుటవలన, అనుభవింపఁబడని దాని స్మరణముండకుండుటవలన సమాధికాలమందు అంతఃకరణముండినట్లు అనుమితి యగును; ఈయర్థము యోగవాసిష్ఠమందు భగవంతుఁడైనవసిష్ఠముని శ్రీరామచంద్రునితో అకు పలికెను—

జీతే తస్మిన్వృత్తిశూన్యం మన స్తిష్ఠతి మూకవత్,
వీతత్వదం వసిష్ఠేన రామాయ బహుధేరితమ్. 1

నిర్వికల్పసమాధియందు ఏబ్రహ్మాకారవృత్తి గలదో, ఆ వృత్తికి హేతువు సవికల్పసమాధియొక్క అభ్యాసమగుటవలన సాధన రూపాష్టాంగములందు సవికల్పసమాధియొక్క గణన చేయఁబడినది; ఈలాగు నిర్వికల్పసమాధి, సవికల్పసమాధియొక్క ఫలరూపము.

323. నిర్వికల్పసమాధిభేదములు.

నిర్వికల్పసమాధి ద్వివిధము— మొదటిది అద్వైతభావనారూపము, రెండవది అద్వైతావస్థానరూపము; వీనిలో— అద్వైతబ్రహ్మాకారమయిన అంతఃకరణముయొక్క అజ్ఞాతవృత్తి సహితమేదిగలదో, అది అద్వైతభావనారూపమనఁబడును; ఆ యద్వైతభావనారూపసమాధియందు అభ్యాసమధికమగుటవలన బ్రహ్మాకారవృత్తియును శాంతమగుచున్నది; ఆ ప్రసంగమందు వృత్తిరహితసమాధి ఏదిగలదో, దానిని అద్వైతావస్థాన[1] రూపమందురు.

ఎట్లు తప్తలోహముమీఁద[2] జలబిందువు పడినపుడు తప్తలోహమందు లీనమగునో, అట్లు అద్వైతభావనారూప

---

1 ఇది యద్వైతావస్థానరూపమైన నిర్వికల్పసమాధి, జ్ఞానముయొక్క సప్తమభూమిక; ఇది యోగముయొక్క పరమావధిగా నున్నది.

2 ఇచ్చట ఈరహస్యము గలదు—ఉక్తసమాధియందు నిశ్శేషరజస్తమముల తిరోధానముచేత ఆవిర్భావమునుపొందిన సత్త్వగుణరూపోపాదానమందు వృత్తియొక్కలయము సంభవించుచున్నది; నిర్వికారబ్రహ్మప్రకాశమందు సంభవింపదు; తప్తలోహమందు జలబిందువు దృష్టాంతము చెప్పఁబడినది; ఆచ్చటను విచారదృష్టిచేఁచూచినట్టయిన, పార్థివలోహమందు జలబిందువులలయము గాదు; జలోపాదానమగు అగ్నిమాత్రమందు జలబిందువుల లయమగుచున్నది; దానికిలోహమందులయమని ఉపచారముగా కథనమగును; అట్లు

సమాధియొక్క దృఢాభ్యాసమువలన అత్యంతప్రకాశమాన బ్రహ్మంబునందు వృత్తియొక్క లయమగుచున్నది; దానిని అద్వైతావస్థానమందురు.

[అద్వైతావస్థానరూపనిర్వికల్పసమాధియందు బాధిత్వమైనట్టి బ్రహ్మాకారవృత్తియొక్క సద్భావము గలదనినపక్షమందు ఏ వివాదము గలుగదు.]

324. అద్వైతావస్థానసమాధికి, సుషుప్తికి భేదము.

అద్వైతావస్థానరూపసమాధికిని, సుషుప్తికిని ఈ భేదము గలదు— సుషుప్తియందు వృత్తియొక్కలయము అజ్ఞానమందగును; అద్వైతావస్థానసమాధియందు వృత్తియొక్కలయము బ్రహ్మప్రకాశమందగుచున్నది; సుషుప్తియొక్కఆనందము అజ్ఞానావృతము, ఉక్తసమాధియందు నిరావరణబ్రహ్మానందమే ప్రకటమగుచున్నది.

325. నిర్వికల్పసమాధియొక్క నాలుగు [1] విఘ్నములు

ఆయద్వైతావస్థానరూపనిర్వికల్పసమాధియందు నాలుగు

బ్రహ్మప్రకాశముయొక్క భానరూపనిమిత్తముచేత వృత్తిలయమగుచున్నది; కనుక ఉపచారముగా బ్రహ్మప్రకాశమందు లయమని చెప్పఁబడినది.

లేక ఈ సమాధివంతుఁడైన బ్రహ్మవిద్వరిష్ఠునిదృష్టిచేత గుణాదికము ప్రతీతముగాదు; శుద్ధబ్రహ్మమే ప్రతీతమగుచున్నది; అచ్చట ఆ వృత్తిరూప వివర్తముయొక్క అభావమైనది; అందువలనను, బ్రహ్మప్రకాశమందు వృత్తియొక్కలయమని చెప్పఁబడియున్నది.

[1] శ్రీశంకరాచార్యుఁడు శ్లోకద్వయముచేత సమాధియొక్క ఆష్టవిధ విఘ్నములు పలుకుచున్నాఁడు—

విఘ్నములు గలవు; వానిని తిరస్కరించుటకొఱకు ఆ విఘ్నములను లక్షణసహితముగా చెప్పుచున్నాము— మొదటిది లయము, రెండవది విక్షేపము, మూఁడవది కషాయము, నాల్గవది రసాస్వాదము.

326. లయవిఘ్ననిరూపణము.

ఆలస్యముచేత, లేక నిద్రచేత వృత్త్యభావము, లయమనఁబడును; ఆ లయముచేత సుషుప్తితో సమానమగు అవస్థయగును; నిరావరణబ్రహ్మానందమునొక్క భానము గానేరదు; అందువలన నిద్రాలస్యాదినిమిత్తమువలన వృత్తి తనయుపాదానమైన అంతఃకరణమందు లీనమైనట్లు కనఁబడినపుడు యోగి సావధానుఁడై నిద్రాదికము నిరోధించి, వృత్తిని మేలుకొల్పవలయును; ఈరీతిగా లయరూప విఘ్ని విరోధియై, వృత్తియొక్క ప్రవాహరూపమగు జాగరణ మేదిగలదో, దానిని గౌడపాదాచార్యులు [1] చిత్తసంబోధనమని చెప్పిరి.

సమాధౌ క్రియమాణేతు విఘ్నాన్యాయాంతి వై బలాత్,
అనుసంధానరాహిత్య మాలస్యం భోగలాలసా. 1
భయం తమశ్చ విక్షేప స్తేజఃస్పందశ్చ శూన్యతా,
ఏవం యద్విఘ్ను భావాల్యం త్యాజ్యం బ్రహ్మవిదా శనైః. 2

భావార్థము—1 అనుసంధానభంగము 2 ఆలస్యము 3 భోగేచ్ఛ 4 భయము 5 నిద్ర 6 కల్పన 7 చిత్తచాంచల్యము 8 శూన్యత ఇవి అష్టవిధ విఘ్నములు.

1 ఈయర్థము గౌడపాదాచార్యకృత మాండూక్యోపనిషట్టీకయందు వ్రాయఁబడినది ; దీనికి వేదాంతదీపికయను హిందుస్థానిభాషాటీకయందును వ్రాయఁబడియున్నది.

327. వికేపవిఘ్ననిరూపణము.

డేగకు, లేక పిల్లికి భయపడి, చటకము గృహమును ప్రవేశించినపుడు భయవ్యాకులమగుటవలన దానికి గృహము లోపల స్థానము గనఁబడదు; కనుక పలుమాఱు బయలువచ్చును, లోపలికి పోవును; ఈప్రకారముగ నర్తనము చేయుచుచేయుచు తుదకు వెలుపలికి వచ్చి, మరణమును పొందుచున్నది; అట్లు అనాత్మపదార్థములను దుఃఖహేతువని ఎఱిఁగి, అద్వైతానందమును విషయముచేయుటకొఱకు అంతఃకరణవృత్తి అంతర్ముఖమయినను, అచ్చట వృత్తివిషయమైన చైతన్యము అతిసూక్ష్మమగుటవలన కించిత్కాలము వృత్తికి నిలుకడలేనియెడ, తత్కాల మందే చైతన్యస్వరూపానందముయొక్క లాభము కాదు; కనుక తొందరపడి, వృత్తి బహిర్ముఖమగును; ఈరీతిగా బహిర్ముఖమగునట్టి వృత్తిని వికేపమందురు.

తద్వృత్తిస్థిరతను పొందినంగాని, స్వరూపానందముయొక్క లాభము కాదు; కాఁబట్టి అంతర్ముఖమైన వృత్తి ఎంతకాలమువఱకు బ్రహ్మాకారము కాదో, అంతకాలమువఱకు బాహ్యపదార్థములందు దోషభావనచేసి, యోగి వృత్తిని బహిర్ముఖముగానీయక; అంతర్ముఖముగా స్థాపింపవలయును; ఈరీతిగా వికేపరూప విఘ్నముయొక్క విరోధియైన యోగియొక్క ప్రయత్నము ఏది గలదో, అది గౌడపాదాచార్యులచేత శమమని చెప్పఁబడినది.

328. కషాయవిఘ్ననిరూపణము.

రాగాదిదోషమును కషాయమందురు. ఇచ్చట ఈయాశంక గలదు—రాగాదికము ద్వివిధము—మొదటిది బాహ్యము,

రెండవది ఆంతరము—పుత్రస్త్రీధనాదులగు ఎన్ని విషయములు వర్తమానములుగా నున్నవో, అవన్ని బాహ్యము, మఱియు భూతవిషయమయొక్క, లేక భవిష్యద్విషయము యొక్క చింతనరూపమైన మనోరాజ్యము ఆంతరము; ఆ రెండు ప్రకారముల రాగాదికము సమాధియందు ప్రవృత్తుడైన యోగియందు సంభవింపదు?

ఏలయన—చిత్తమునకు పంచభూమికలు గలవు—మొదటిది క్షేపభూమిక, రెండవది మూఢభూమిక, మూడవది విక్షేప భూమిక, నాల్గవది ఏకాగ్రభూమిక, ఐదవది నిరోధభూమిక.

(1) లోకవాసన [1] దేహవాసన [2] శాస్త్రవాసన [3] ఇవి మొదలుకొని రజోగుణపరిణామమైన దృఢానాత్మ వాసనను క్షేపమందురు.

(2) నిద్రాలస్యాది తమోగుణ పరిణామమును మూఢమందురు.

---

1 ఎవ్వడును నన్ను నిందింపడు; సర్వులు స్తుతియే చేయుదురు; ఈయాగ్రహముయొక్క దృఢసంస్కారము.

2 స్థూలదేహముయొక్క, లేక సూక్ష్మదేహముయొక్క రోగాది రూపము, లేక పాపరూపము అగు మలమేది గలదో, దానికి ఔషధాదికము చేత లేక తీర్థాటనముచేత నిశ్శేషనివారణము చేయవలయును; మఱియు దీనియందు పుష్ట్యాదిరూపము, లేక పుణ్యరూపము అగు గుణములు సంపాదనము చేయవలయును; ఈయాగ్రహముయొక్క దృఢసంస్కారము.

3 సర్వశాస్త్రముయొక్క పాఠమును, లేక అర్థమును లేక తదుక్తాచరణమును నేను చేయవలయును; ఈయాగ్రహముయొక్క దృఢసంస్కారము.

(3) ధ్యానమందు ప్రవృత్తమైన చిత్తముయొక్క కదాచిద్బాహ్యప్రవృత్తిని విక్షేపమందురు.

(4) అంతఃకరణముయొక్క అతీతపరిణామము, మఱియు వర్తమానపరిణామము ఈ రెండు సమానాకార మగుట ఏకాగ్రమందురు. ఈ యేకాగ్రముయొక్క లక్షణము యోగసూత్రమందు పతంజలి చెప్పి యున్నాఁడు; దానియభిప్రాయము—సమాధికాలములో యోగియొక్క యంతఃకరణమందు ఏకాగ్రత గలదు; ఆ యేకాగ్రత ప్రవృత్త్యభావ రూపము గాదు; అయినను, అంతఃకరణముయొక్క ఎన్నిపరిణామములు సమాధికాలమందగునో, అవన్నియు బ్రహ్మమునే విషయముచేయును; అందువలన అంతఃకరణముయొక్క అతీతపరిణామము, మఱియు వర్తమానపరిణామము కేవల బ్రహ్మాకార మగుటవలన సమానాకార మగును; దానిని ఏకాగ్రత యందురు.

(5) చెప్పఁబడిన ఏకాగ్రతయొక్క వృద్ధిని నిరోధమందురు.

ఈ యయిదుభూమికలు అంతఃకరణమునకుఁ గలవు [భూమికయనఁగా యవస్థ]. ఈపంచభూమికలతోఁగూడిన అంతఃకరణమునకు క్షిప్తము, మూఢము, విక్షిప్తము, ఏకాగ్రము, నిరుద్ధము అని పేళ్లు; వీనిలో క్షిప్తమూఢాంతఃకరణములకో, సమాధియందధికారము లేదు; విక్షిప్తాంతఃకరణమునకు అధికారము గలదు; ఏకాగ్రము, నిరుద్ధము ఈ రెండుఅంతఃకరణములు సమాధికాలమందుఁగలవు; ఈవిధముగా యోగగ్రంథమునందు చెప్పఁబడియున్నది.

రాగాదిదోష సహితాంతఃకరణము క్షీప్తముగానే యున్నది; దానికి యోగమం దధికారము లేదు; కనుక రాగాది దోషరూపకషాయము సమాధికి విఘ్ను [1] మనుట సంభవింపదు?

దానికి సమాధానము— బాహ్యాంతర రూపమైన [2] రాగాదికము క్షీప్తాంతఃకరణమందే గలవు; ఆ యంతఃకరణమునకు సమాధియం దధికారమే లేదు; అయినను, అనేకజన్మము

---

1 ఏపురుషునకు రాజునొద్దపోవుటకు అధికారము గలదో, వానిని ద్వారపాలకుడు అడ్డగించెను; ఇట్లుచెప్పట సంభవించును; ఎవ్వనికి అచ్చట పోవుటకు అధికారమే లేదో, వానిని ద్వారపాలకుడు అడ్డగించెనని చెప్పట సంభవింపదు; అట్లు క్షీప్తాంతఃకరణునకు సమాధియందు అధికారముండినపుడు వానికి రాగాదిరూపకషాయము సమాధివిఘ్నమని చెప్పనగును; ఎందువలన క్షీప్తాంతఃకరణునికి సమాధియందధికారములేదో, అందువలన వానికి కషాయము సమాధివిఘ్నమనిచెప్పట సంభవింపదు.

2 ఉద్యుక్తము, అళారూపము, వాసనారూపము అని భేదముచే రాగాదికము త్రివిధము—

(1) బాహ్యప్రవృత్తికి హేతువైన రాగాదికము ఏది గలదో, దానిని ఉద్యుక్తమందురు; దానినే బాహ్యమనియు అందురు.

(2) మనోరాజ్యరూపమైన రాగాదికము ఏది గలదో, దానిని అళారూపమందురు; దానినే ఆంతరమందురు.

(3) జన్మాంతరమందు అనుభూతమైన రాగాదికముయొక్క సంస్కారమేది కలదో; దానిని వాసనారూపమందురు.

వీనియందు వాసనారూపరాగాదికము ఉద్భూతానుద్భూతభేదముచే ద్వివిధముగా నున్నది; ఈయర్థము జీవన్ముక్తివివేకమను గ్రంథమందు విద్యారణ్యస్వాములు వ్రాసియున్నారు.

లందు పూర్వానుభూతములైన బాహ్యాంతరరాగద్వేషముల యొక్క సూక్ష్మసంస్కారము విక్షిప్తాద్యంతఃకరణమందును సంభవించును; రాగద్వేషములకు వేరు కషాయము గాదు; అయిన, రాగద్వేషాదులయొక్క సంస్కారమునే కషాయ[1] మందురు; ఆ సంస్కారము ఎదివఱకు అంతఃకరణముండునో, అదివఱకు దూరము గానేరదు; సమాధికాలమందును అంతఃకరణము గలదు; కాఁబట్టి సంస్కారముగూడ ఉన్నది, అయిన, ఉద్భూత సంస్కారము సమాధికి విరోధిగా నున్నది; అనుద్భూతసంస్కారము విరోధిగాదు [ప్రకటమును ఉద్భూత మందురు; అప్రకటమును అనుద్భూత మందురు].

విక్షేపమునకును, కషాయమునకును ఈభేదము గలదు– బాహ్యవిషయాకారవృత్తిని విక్షేపమందురు; యోగియొక్క ప్రయత్నమువలన వృత్తి యంతర్ముఖమైనను, రాగాదికము యొక్క ఉద్భూతసంస్కారమువలన అంతర్ముఖమైన వృత్తియును బ్రహ్మాకారముగాక, తటస్థమగును; దానిని కషాయమందురు.

విషయమందు దోషదర్శనసహితమైన యోగియొక్క ప్రయత్నమువలన కషాయవిఘ్నముయొక్క నివృత్తి యగును.

---

[1] దానిలో ఈదృష్టాంతము గలదు—రాజును చేరుటకొఱకు గృహమునుండి వెడలిన ఒకానొకధనికుని రాజద్వారమందు ద్వారపాలకుఁడు ఆడ్డగించెను; అట్లు సర్వవిషయములనుండి ఉపరమించి, నిర్వికల్పసమాధియొక్క యానందమునొఱకు అంతర్ముఖమయిన యోగియొక్కమనస్సు ఏది గలదో, దానిని మధ్యమందు ఉద్భూతరాగాదులసంస్కారరూపకషాయము ఆడ్డగించుచున్నది; కనుక అది సమాధికి విఘ్నము.

329. రసాస్వాదవిధ్వంసనిరూపణము.

రసాస్వాదమున కిది యర్థము—యోగికి బ్రహ్మానందము యొక్క అనుభవ మగుచున్నది, మఱియు విషోపరూపదుఃఖ నివృత్తియొక్కయు అనుభవమగుచున్నది; లోకమునందు దుఃఖ నివృత్తినికూడ ఆనందమందురు; దానికి దృష్టాంతము—భార వాహిపురుషుఁడు భారముదించుటవలన ఆనందానుభవము చేయుచున్నాఁడు; అచ్చట ఆనందమందు ఇంకొక హేతువులేదు; భారజన్యదుఃఖముయొక్క నివృత్తివలననే వాఁడిట్లు ఎఱుఁగు చున్నాఁడు—"నాకానందమయినది" ఈప్రకారముగా నివృత్తి యును ఆనందరూపమని కనఁబడుచున్నది; అట్లు యోగికి సమాధి యందు విషోపజన్యదుఃఖముయొక్క నివృత్తివలన ఏ యానంద మగుచున్నదో, ఆ యానందానుభవమును రసాస్వాదమందురు.

దుఃఖనివృత్తిజన్యమైన ఆనందానుభవమందే యోగి అలంబుద్ధిచేయునెడ, సకలోపాధిరహితమగు బ్రహ్మానందాకార వృత్తియొక్క అభావమువలన సమాధియందు వానికి బ్రహ్మా నందము లభ్యముగాదు; కనుక ఉక్తరసాస్వాదము సమాధికి విఘ్నమని చెప్పఁబడినది.

వాంఛితార్థప్రాప్తి లేకయు, విరోధ్యర్థనివృత్తివలన ఆనందోత్పత్తియందు అన్యదృష్టాంతము చెప్పుచున్నాము—పృథ్వియందు నిధిగలదు; ఆ నిధి విషధరసర్పముచేత రక్షిత మయి యున్నది; అచ్చట నిధిప్రాప్తికిమున్ను తద్విరోధి సర్ప నివృత్తివలన ఆనందమగుచున్నది; అపుడు సర్పనివృత్తిజన్యానంద మందు అలంబుద్ధిచేసినట్టయిన, ఉత్తరోద్యమత్యాగముచే నిధి ప్రాప్తియొక్క పరమానందము ప్రాప్తముగాదు.

అట్లు అద్వైత బ్రహ్మరూపనిధి గలదు; దానిమీఁద దేహాద్యనాత్మప్రతీతిరూపవిక్షేపము ఏది గలదో, అది సర్పముగా నున్నది; ఆ సర్పనివృత్తిజన్యమైన అవాంతరానందరూప రసముయొక్క అనుభవరూపాస్వాదము ఏది గలదో, అది నిధిరూపబ్రహ్మప్రాప్తికి ప్రతిబంధక మగుటనలన దానిని విఘ్నమందురు. లేక రసాస్వాదమునకు మఱియొక అర్థమగుచున్నది—సవికల్పసమాధి కనంతరము నిర్వికల్పసమాధి యగును; సవికల్పసమాధియందు ఏ యానందము ప్రాప్తమగునో, ఆ యానందము త్రిపుటీరూపోపాధిసహిత మగుటవలన సోపాధికమందురు; నిర్వికల్పసమాధియందు త్రిపుటీప్రతీతిగామివలన దానియందుఁగలుగు ఆనందము నిరుపాధికము; యోగియో, ఆ సోపాధికానందమును విడువక, దానియందే రమమాణుఁడై యుండును; కనుక దానిని రసాస్వాదమందురు.

పూర్వము చెప్పఁబడిన విక్షేపనివృత్తిజన్యానందానుభవము గానీ, లేక సవికల్పసమాధియొక్క ఆనందానుభవము గానీ ఈ రెండు ప్రకారములగు రసాస్వాదమును నిర్వికల్పసమాధియొక్క పరమానందానుభవమునకు విరోధియగుటవలన విఘ్నముగా నున్నది; కనుక యోగి, ఆ ద్వివిధానందమును విడువవలయును

ఈరీతిగా నిర్వికల్పసమాధియందు నాలుగువిఘ్నములు గలవు; ఈ విఘ్నములు సమాధియొక్క ఆరంభమందు అగుచున్నవి; కాఁబట్టి సావధానముగా వీనిని పరిహరింపవలయును.

330. జ్ఞానికి బాహ్యప్రవృత్తిసంభవాక్షేపము, మఱియు దానియొక్క సమాధానము.

ఏ విద్వాంసుఁడు సమాధియందు పరమానందానుభవము చేయునో, వాఁడే జీవన్ముక్తుఁడు; ప్రారబ్ధబలమువలన వాఁడెప్పుడు సమాధినుండి లేచునో, అపుడును సమాధియందనుభూతమైన పరమానందమును స్మరించును; ఈరీతిగా వ్యుత్థానకాలమందును జ్ఞానియొక్కచిత్తము నిరాలంబముగాదు; ఆ విద్వాంసునకు భోజనాదికమునందు ప్రవృత్తి ఏది యగునో, అది కేవల ప్రారబ్ధమువలన నగును; ఆ భోజనాదివ్యవహారమందును జ్ఞాని ఖేదముచేత ప్రవృత్తుఁడగును; ఏలయన—భోజనాదిప్రవృత్తియును సమాధికి విఘ్నముగా నున్నది; ఎవ్వనికి భోజనాదిశరీరకర్మమందును ప్రవృత్తి ఖేదరూపమయి ప్రతీతమగునో, వానికి అంతకన్న అధికప్రవృత్తి సంభవింపదు?

ఈరీతిగా అనేకాచార్యులు ఇదేపఱిమువ్రాసియున్నారు; జీవన్ముక్తియొక్క ఆనందమును బాహ్యప్రవృత్తివలనఁ గానేరదు; కనుక జీవన్ముక్తిసుఖార్థియైన జ్ఞానవంతునకు బాహ్యప్రవృత్తి సంభవింపదు?

331. 315—330 గతాక్షేపమునకు సమాధానము, జ్ఞాని నిరంకుశుఁడు, ప్రారబ్ధముచేత వ్యవహారము 331—384

పూర్వపక్షీవార్తయో, సంభావితముగ కనఁబడుచున్నది; అట్లయినను, జ్ఞానవంతునికి నివృత్తినియమము సంభవింపదు; ఏలయన—ప్రవృత్తియందుఁగాని, నివృత్తియందుఁగాని జ్ఞానికి వ్యవహారనియమము విధించునట్లు వేదాజ్ఞారూపవిధి లేదు; ఎందు

వలన జ్ఞానివ్యవహారమందు నియమవిధి లేదో, అందువలన జ్ఞాని నిరంకుశుఁడుగా నున్నాఁడు; వానియొక్క వ్యవహారము ప్రారబ్ధమువలననగును; ఏజ్ఞానియొక్క ప్రారబ్ధము భిక్షాభోజనమాత్రమునకు హేతువో, వానికి భిక్షాభోజనమాత్రమందే ప్రవృత్తి యగును; ఎవ్వని ప్రారబ్ధము అధికభోగమునకు హేతువో, వానికి అధికవ్యవహారమందును ప్రవృత్తియగును.

ఒకానొకఁ డిట్లనును—ఎవని ప్రారబ్ధము భిక్షాభోజన మాత్రమునకు హేతువో, వానికే జ్ఞానమగును; ఎవ్వని ప్రారబ్ధము అధికవ్యవహారమునకు హేతువో, వానికి జ్ఞానము గానే రదు; కనుక భిక్షాభోజనాది వ్యవహారముకన్న నధికవ్యవహారము జ్ఞానికి ఘటిల్లదని చెప్పఁబడినది; ఈవిధిచేతను ఎవనికి అధిక ప్రవృత్తి యగునో, వాఁడు జ్ఞానిగాఁడు?

ఆశంకయు ఘటిల్లదు; ఏలయన—యాజ్ఞవల్క్యజన కాదులను జ్ఞానులందురు; సభావిజయమువలన ధనసంగ్రహవ్యవ హారము యాజ్ఞవల్క్యునకు, అట్లె రాజ్యపాలనవ్యవహారము జనకునకు చెప్పఁబడినది; మఱియును యోగవాసిష్ఠమునందు నానాజ్ఞానిపురుషులవ్యవహారము నానాప్రకారములుగా చెప్పఁ బడినది; ఈరీతిగా జ్ఞానులకు ప్రవృత్తియందుఁగాని, నివృత్తి యందుఁగాని నియమము లేదు.

యద్యపి యాజ్ఞవల్క్యుఁడు సభావిజయము తరువాత విద్వత్సన్న్యాసమూప [1] నివృత్తిని ధరించెను; మఱియు ప్రవృత్తి

1 సన్న్యాసిశబ్దముయొక్క వాచ్యార్థము శాస్త్రపురాణలౌకికరీతు లందు అనేకప్రకారములుగా శ్రవణమందు వచ్చుచున్నది ; నిరగ్నియయి, శిఖాసూత్రముల పరిత్యాగము చేయువాఁడు సన్న్యాసియని లోకములందు

యందు గ్లాని హేతువైన నానాదోషములను చెప్పెను; తథాపి యాజ్ఞవల్క్యునకు విద్వత్సన్న్యాసముకన్న మొదలు జ్ఞానము లేదని చెప్పుట సంభవింపదు; జ్ఞానమో, మొదలే యుండెను; అయినను, విద్వత్సన్న్యాసముకన్న మొదలు జీవన్ముక్తిసుఖము దొరకదు; ఆజీవన్ముక్తిసుఖముకొఱకు సర్వసంగ్రహముయొక్క త్యాగము చేసెను

సర్వత్రప్రసిద్ధముగా నున్నది; వానిలో—1 కుటీచకుఁడు 2 బహూదకుఁడు 3 హంసుఁడు 4 పరమహంసుఁడు ఈవిధములుగా సన్న్యాసియొక్క నాలుగు భేదములు అంగీకరించియున్నారు.

కొందఱు హంసుఁడు, పరమహంసుఁడు ఈ ముఖ్యములయిన రెండు భేదముల నంగీకరించి, వానిలో—

(1) హంసునియందు కుటీచకుఁడని, బహూదకుఁడని రెండుభేదము లంగీకరించి—1 తీర్థయాత్రచేయుట కసమర్థుఁడగుటవలన మఠము కట్టుకొనియుండినవాఁడు కుటీచకుఁడు; వాఁడు తీర్థయాత్రచేయక, మొదలే మఠముకట్టనీ, లేక తీర్థయాత్రచేసి చేసి, అసమర్థుఁడగుటవలన కట్టనీ. 2 తీర్థయాత్ర చేయువాఁడు బహూదకుఁడు.

(2) పరమహంసునియందు వివిదిషుఁడని, విద్వాంసుఁడని రెండుభేదము లంగీకరించి, వానిలో— 1 దోషదృష్టిరూపవైరాగ్యాదిసాధన సంపన్నుఁడై, జ్ఞానాపేక్ష చేచేయుసన్న్యాసము వివిదిషాసన్న్యాసము 2 దోషదృష్టిరూపము, అపరోక్షమిథ్యాదృష్టిరూపము ఈ ద్వివిధవైరాగ్యాదిసాధనములతో సంపన్నుఁడై, జీవన్ముక్తిసుఖము కొఱకు జ్ఞానోత్తరము చేయుసన్న్యాసము విద్వత్సన్న్యాసము.

కొందఱు శాస్త్రానుసారియై, ఆచారసంపన్నుఁడైన సన్న్యాసిని హంసుఁడని, యథేష్టాచరణముచేయువాఁడైన సన్న్యాసిని పరమహంసుఁడని

లేక ఆరూఢుఁడని, లేక ఆవధూతుఁడని చెప్పుచున్నారు; పూర్వమందు సన్న్యసదీక్ష గ్రహింపక భ్రష్టుఁడై, యథేష్టాచరణముచేయువాఁడై యుండినను, వానియంతను ఉక్తపరమహంసాది నామత్రయముయొక్క వ్యవహారము చేయుచున్నారు [వాని జ్ఞానాజ్ఞానమును ఎవ్వరు చూడరు].

మఱియుం గిరిపురీభారతీసరస్వతీతీర్థారణ్యనామములచేత సన్న్యసి యొక్కతరగతులు ఏర్పఱుచుచున్నారు. కొందఱు యుక్తప్రకారములకంటె వేఱొప్రకారముగా సన్న్యసియొక్క వర్గములను చేయుచున్నారు.

వానికి వర్గభేదములచేత విచారశూన్యమయినట్టి అనేకవిధములుగా విలక్షణములయిన ఆచారములు గలవు; వానిలో కొన్నిఆచారములు సశాస్త్రములుగాను, కొన్నిఆచారములు అశాస్త్రములుగాను నున్నవి.

సన్న్యసికి ఎన్నితరగతులయిననుండని, మఱియు ఎన్నియాచారములయిననుండని, 1 అంతఃకరణశుద్ధికొఱకు తీసుకొనిన నిరగ్నిసన్న్యాసము 2 జ్ఞానప్రాప్తికొఱకు తీసికొనిన వివిదిషాసన్న్యాసము 3 జీవన్ముక్తిసుఖముకొఱకు తీసుకొనిన విద్వత్సన్న్యాసము ఇవి మూఁడుసన్న్యాసములలో ఒకటికంటె నొకటి ఉత్తమోత్తమముగానున్నది; ఇవిదప్ప ఇతరములయిన సన్న్యాసములు వేషధారియయిన నటునివంటివని తెలియవలయును.

ఈయర్థమును మహారాజ్ఞభాషయందు వామనస్వాములు చెప్పుచున్నారు—

అంతరీంసతతజోభగవాహే బాహ్యవేషచితయాభగవాహే,
అంతరీంభజననిష్కపటాచేం త్యాసికాయభయశోభ్రపటాచేం.

భావార్థము—భగము అనఁగా—ఇంద్రియవిశేషము, లేక స్త్రీధన పుత్రాదివిషయము, లేక శబ్దస్పర్శాదివిషయపంచకము, లేక బ్రహ్మభిన్న ఘటాది విషయము ఎవ్వఁడు సార్వకాలముగా అంతఃకరణమందు ధరించుచున్నాఁడో [చింతనము చేయుచున్నాఁడో], వాఁడు బాహ్యముగా నెఱ

మట్టివేషమును [కాషాయవస్త్రము, దండము, కమండలు ఇత్యాది చిహ్నములును] ధారణము చేయుచున్నాఁడు ; ఎవ్వఁడు అంతఃకరణమందు నిష్కపటముగా భజనము చేయుచున్నాఁడో, వాఁడు శ్వేతవస్త్రునుకు ఎందుకు భయపడుచున్నాఁడు ?

శ్రీకృష్ణభగవంతుఁడు గీతాషష్ఠాధ్యాయారంభమందు సన్న్యాసియోగుల లక్షణములను చెప్పుచున్నాఁడు—

అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః,
ససన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్న చాక్రియః. 1

భావార్థము—ఎవ్వఁడు కర్మఫలాపేక్షారహితుఁడై, చేయుటకు యోగ్యమయిన కర్మమును చేయుచున్నాఁడో, వాఁడు సన్న్యాసి, మఱియు వాఁడే యోగి [కర్మయోగి] అనఁగా—సకామనిషిద్ధకర్మములను పరిత్యజించి, విడచుటకు యోగ్యములేనట్టి నిత్యనైమిత్తికప్రాయశ్చిత్తకర్మములు గలవో, అవి నిష్కామబుద్ధిచే, కృష్ణార్పణబుద్ధిచే ఎవ్వఁడు చేయుచున్నాఁడో, వాఁడు సన్న్యాసి. వాఁడే యోగి ; ఎందుకనఁగా —పరిత్యాగముచేయంవాఁడు సన్న్యాసియనియు, అక్రియుఁడు యోగియనియు లోకమందును, శాస్త్రమందును ప్రసిద్ధముగ నున్నది ; వైదికప్పఁబడినపురుషుఁడో, సకామనిషిద్ధకర్మపరిత్యాగమువలన సన్న్యాసి, మఱియు నిష్కామకృష్ణార్పణబుద్ధిచే కర్మము చేయుటవలన యోగి [నిష్కామకృష్ణార్పణకర్మకర్తను అక్రియుఁడనవలెనని భగవంతుని యభిప్రాయము] అగ్నిహోత్రస్నానసంధ్యాదిపరిత్యాగముచేయువాఁడు సన్న్యాసికాఁడు ; మఱియు దానపరిగ్రహాగమనాగమనాదులగు క్రియలను చేయనివాఁడు అనఁగా స్థిరముగ కూర్చుండువాఁడు యోగికాఁడు; ఈయభిప్రాయము శ్లోకాంతమందు భగవంతుఁడు స్పష్టముగా చూపుచున్నాఁడు.

యాజ్ఞవల్క్యనిప్రారబ్ధము పూర్వకాలమందు అధికభోగమునకు హేతువుగాను, ఉత్తరకాలమందు న్యూనభోగమునకు హేతువుగాను ఉండెను; అందువలన వానికి ప్రథమము అధికభోగమై, తరువాత గ్లానియై, సకలభోగములయొక్క త్యాగము ఘటిల్లినది.

జనకునిప్రారబ్ధము జన్మమునుండి మరణమువఱకు రాజ్యపాలనాదిసమృద్ధభోగమునకు హేతువుగా నుండెను: అందువలన వానికి ఎప్పటికిని త్యాగమే ఘటిల్లదు.

శుకవామదేవాదులప్రారబ్ధము సర్వదా న్యూనభోగమునకు హేతువయినది; వారికి సర్వదా భోగములందు గ్లానియై, ప్రవృత్తియొక్క అభావమే చెప్పఁబడినది. యోగవాసిష్ఠమునందు ఇట్టిప్రసంగమును గలదు—శిఖరధ్వజునికి జ్ఞానానంతరము భోగమందు అధికప్రవృత్తి యయినది.

ఈరీతిగా నానాప్రకారములైన విలక్షణవ్యవహారము జ్ఞానిపురుషులకు చెప్పఁబడియున్నది; సర్వులకు జ్ఞానమో, సమానముగాను [1] తత్ఫలమైన మోక్షమును సమానముగాను ఉన్నది; అయిన, ప్రారబ్ధభేదమువలన వ్యవహారమగుచున్నది;

---

1 ఇచ్చట ఈ సాంప్రదాయికవచనము గలదు—

కృష్ణో భోగీ శుకస్త్యాగీ నృపో జనకరాఘవౌ,
వసిష్ఠః కిర్మకర్తా చ పంచైతే జ్ఞానినస్సమాః. 1

ఈరీతిగా నానాజ్ఞానులయొక్క ప్రారబ్ధభేదముచేత నానాప్రకారములుగా వ్యవహారము చెప్పఁబడినది; ఉక్తార్థప్రతిపాదకమైన చిత్రదీపవచనము—

ఆరబ్ధకర్మనానాత్వాత్ బుధానామన్యథాన్యథా,

వ్యవహారన్యూనతవలన జీవన్ముక్తిసుఖముయొక్క అధికత మఱియు వ్యవహారాధిక్యమువలన జీవన్ముక్తిసుఖముయొక్క న్యూనత కలుగుచున్నది.

332. జ్ఞానికి విదేహమోక్షత్యాగమందు, లేక పరలోకేచ్ఛయందు శంకాసమాధానము.

ఒకానొకడు ఇట్లు శంకించును—ఎవ్వడు జీవన్ముక్తిసుఖమును విడిచి, తుచ్ఛభోగములందు ప్రవృత్తుడగునో, వాడు విదేహమోక్షమునువిడిచి, వైకుంఠాదిలోకములకు పోవును?

ఆశంక [1] ఘటిల్లదు; ఏలయనఁగా—జీవన్ముక్తిసుఖత్యాగమును, భోగములందు ప్రవృత్తియు జ్ఞానికి ప్రారబ్ధబలముచే సంభవించును, విదేహమోక్షత్యాగమును, పరలోకగమనమును

వర్తనం తేన శాస్త్రార్థే భ్రమితవ్యన్న పండితైః. 1
స్వస్వకర్మానుసారేణ వర్తంతాం తే యథాతథా,
అవిశిష్టస్సర్వబోధస్సమా ముక్తిరితి స్థితిః. 2

భావార్థము—1 ప్రారబ్ధకర్మము నానాయగుటవలన వేర్వేఱు ప్రకారములుగా జ్ఞానులవర్తనము గలదు; దీనిచేత పండితజనులు దృఢబోధముద్వారమున మోక్షప్రతిపాదకశాస్త్రమందు భ్రాంతులగుట యోగ్యముకాదు. 2 ఆ జ్ఞానులు, తమతమకర్మానుసారముగా ఎట్లోనివర్తింపనీ, సర్వులకు బోధసమానము, దానిఫలమైన ముక్తియును సమానము; ఇట్లు శాస్త్రముయొక్కయు, విద్వాంసులయొక్కయు నిర్ణయము.

1 ఈశంక ద్వైతవివేకమందు విద్యారణ్యస్వాములు వ్రాసియున్నారు; ఆచ్చట స్వాములకు "ప్రారబ్ధమువలన భోగాదికములందు ప్రవృత్తుడైన జ్ఞానికి విదేహమోక్షత్యాగమునందు, లేక పరలోకగమనమునందు ఇచ్ఛయగును" అనునర్థమందు అభిప్రాయము లేదు; అయిన, ప్రయత్నరహితుడైన

ప్రారబ్ధముచేత సంభవింపదు; ఏలాగుననగా—జ్ఞానియొక్క ప్రాణము బహిర్గమనము చేయదు, కనుక పరలోకగమనము సంభవింపదు; క్రింద వ్రాసినరీతిగా విదేహమోక్ష త్యాగమును సంభవింపదు—

జ్ఞానమువలన అజ్ఞాననివృత్తియై, ప్రారబ్ధభోగమునకు తరువాత జ్ఞానకాలమందు బాధితమైనట్టి స్థూలసూక్ష్మశరీరాదులు తమతమ కారణములైన భూతములద్వారమున మూలాజ్ఞానము నందు లీనమగుచున్నవి; ఆ బాధితమైన మూలాజ్ఞానముయొక్క లయము అనావశ్యకము; ఈవిధముగా జ్ఞానికి విదేహమోక్షము అవశ్యముగా ప్రాప్తమగును; ఆ మూలాజ్ఞానముయొక్క శేషముండినపక్షమందు, లేక నష్టాజ్ఞానము పునరుత్పన్నపక్షమందు విదేహమోక్షాభావమగును; మూలాజ్ఞానమునకు విరోధి జ్ఞానమగుటవలన అజ్ఞానశేషముండదు; మఱియు ప్రమాణమువలన నష్టమైన అజ్ఞానమునకు పునరుత్పత్తి గానేరదు; కనుక విదేహమోక్షముయొక్క అభావము గానేరదు.

జ్ఞానిని, యథేష్టాచరణమునను హేతువైన భోగాదికమునందలి ఆసక్తినుండి మరలించి, జీవన్ముక్తిసుఖమునందు ఆసక్తుని చేయుటయందు అభిప్రాయము గలదు; ఎట్లనగా—

రోగజనకపదార్థమును దినుపుత్రునిఁ జూచి—"బాలకుఁడా! ఎప్పుడు నీవు ఆరోగ్యేచ్ఛ వదలి, చూచుటకుమాత్రము సుందరమైనట్టి రోగజనకపదార్థమునితినుచున్నావో, అప్పుడు నీవు జీవితేచ్ఛయు విడిచి, విషమోదకమును తిందువు" అనునిట్లు చెప్పుమాతకు పుత్రుని జీవత్యాగమందును, విషమోదకము గోరుటయందును అభిప్రాయము లేదు; రోగజనకపదార్థము విడిపించుటయందు అభిప్రాయము గలదు.

ఏ సామగ్రిలేక, భోగము సంభవింపదో, ఆ సామగ్రిని ప్రారబ్ధము రచించుచున్నది; ఎచ్చట ఇచ్ఛలేక భోగము సంభవింపదో, అచ్చట భోగేచ్ఛయును జ్ఞానికి ప్రారబ్ధఫలముగ నున్నది; ఆ భోగేచ్ఛారూపప్రారబ్ధఫలమును వర్తమానశరీరమందే ఉపభోగింపఁదగినది, కావున అన్యలోకమందు, లేక ఈలోకమందు అన్యశరీరసంబంధముకొఱకు జ్ఞానికి ప్రారబ్ధమువలన ఇచ్ఛ సంభవింపదు.

ఈరీతిగా జ్ఞానికి ప్రారబ్ధమువలన విదేహమోక్షత్యాగమునందు, లేక పరలోకగమనమునందు ఇచ్ఛ సంభవింపదు.

333 జ్ఞానికి మందప్రారబ్ధముచే జీవన్ముక్తి సుఖవిరోధియయిన ప్రవృత్తి.

జీవన్ముక్తిసుఖమునకు విరోధియైన అధికభోగేచ్ఛ భిక్షా భోజనాదికమునలె జనకాదులకు సంభవించినది; ఈస్థానమునందు ఈరహస్యము గలదు—

జ్ఞానియొక్కబాహ్యప్రవృత్తి జీవన్ముక్తికి విరోధిగాదు; అయినను, జీవన్ముక్తిసుఖమునకు విరోధిగా నున్నది; ఏలయన—ఆత్మ నిత్యముక్తుడు, అవిద్యవలన బంధప్రతీతి యైనది; ఏకాలమందు జ్ఞానమగునో, ఆకాలమందే బంధభ్రమ నష్టమగును; జ్ఞానమయినవెనుక మరల బంధభ్రాంతి గానేరదు; శరీరముండినను బంధభ్రమాభావమగుట జీవన్ముక్తియందురు; దేహాదికమయొక్కప్రవృత్తి యుండనీ, లేక నివృత్తియుండనీ జ్ఞానికి ఆత్మయందు బంధభ్రాంతి ప్రతీతము గానేరదు; కావున బాహ్యప్రవృత్తి యైనను, జీవన్ముక్తి దూరముగాదు; బాహ్యప్రవృత్తివలన జీవన్ముక్తిసుఖము మాత్రము గలుగదు; ఏలయనఁగా—ఏకాగ్రతా

రూపాంతఃకరణపరిణామమువలన జీవన్ముక్తిసుఖమగును; ఆయే కాగ్రతాపరిణామము బాహ్యప్రవృత్తివలన నశించుచున్నది.

ఈవిధముగా ప్రారబ్ధభేదము [1] వలన జ్ఞానులయొక్క వ్యవహారము నానాప్రకారములుగా నగును; వానిలో ఎవ్వని ప్రారబ్ధము అధికప్రవృత్తికి హేతువగునో, వానిది మందప్రారబ్ధ మందురు; ఏలయన అధికప్రవృత్తి ఏకాగ్రతకు విరోధియగును; ఏకాగ్రత లేక నిరుపాధికానందము ప్రతీతము గాదు [ఇది పూర్వము సమాధినిరూపణమునందు చెప్పబడియున్నది]

---

1 ప్రారబ్ధవిచారమునందు భిన్నభిన్నములగు టిప్పణములు ఆఱు—

(1)రజ్జుజ్ఞానమువలన సర్పభ్రాంతి నివారింపబడినట్లు అధిష్ఠానాత్మజ్ఞానము వలన అహంకారాది జగద్భ్రాంతి బాధింపబడినది; సర్పజ్ఞానమువలన కలిగిన భయకంపాదులు కాలాంతరమందు నివృత్తమైనట్లు సుఖదుఃఖమోహభోగములు ప్రారబ్ధసమాప్తివఱకు ఉండును; మందాంధకారమందు మరల రజ్జువు సర్పరూపముగా ప్రతీతమైనట్లు భోగకాలమందు నేను మనుష్యుఁడు మొదలైన ప్రతీతి జ్ఞానికి కలుగుచున్నది.

ఉపాదానమైన అజ్ఞానమునొక్క నివృత్త్యనంతరము కార్యమైన ప్రపంచము జ్ఞానికి ప్రతీతముకావుట అయుక్తముగా కనబడినను, ఏరీతిగా ఎద్దును వ్యాఘ్రమని తెలిసి,దానిపైన బాణము విడిచినపిదప ఎద్దని తెలుసుకొనుట వలన నితరబాణములను ప్రయోగము చేయకపోయినను, ప్రయోగించిన బాణము వెగమున్న పర్యంతము పోవునో, ఆరీతిగానే వేగమునకు కారణమగు ధనుస్థానమందుండు అజ్ఞానము, ఇతరబాణస్థలమందుండు సంచితక్రియమాణ కర్మములు, ఏవి గలవో ఆ యజ్ఞానమునొక్కయు, సంచితక్రియమాణకర్మములయొక్కయు నాశమైనను, విడిచినబాణస్థానమందుండు ప్రారబ్ధము, మఱియు జగత్తు ఉండనేయుండును.

(2) ఎట్లు తనపరాక్రమముచే శత్రుసంహారముచేయు సార్వభౌమనృప తికి రోగహేతువైన ప్రారబ్ధము భోగమునకు ప్రతిబంధకమగుటవలన మంద మందురో, అట్లు అవిద్య, మఱియు తత్కార్యరూపశత్రువులొక్క సంహారము చేసి, బ్రహ్మభావమును పొందిన జ్ఞానిరాజునకు అధికప్రవృత్తికిహేతువైన ప్రారబ్ధము ఏకాగ్రతకు విరోధియగుటవలన మందమందురు; ఉక్తరాజు శిథిల ప్రారబ్ధజన్యమైన సులభసాధ్యకష్టసాధ్యరోగములకు ఔషధాదిప్రయత్నము చేత నివృత్తి చేయును: అయిన, మందప్రారబ్ధజన్యాసాధ్యరోగములొక్క నివృత్తిచేయుట వానికి ఆశక్యము; అట్లు శిథిలప్రారబ్ధఫలరూపమైన ప్రవృత్తిని విద్వాంసుఁడు జీవన్ముక్తిసుఖముకొఱకు వాసనానాశాదిప్రయత్నములవలన దూరము చేయును;అయిన, మందప్రారబ్ధఫలరూపప్రవృత్తి వానికిని నివారణము చేయుట ఆశక్యము.

ఈరీతిగా వ్యవస్థచేసిన, ప్రారబ్ధము, మఱియు ప్రయత్నము రెండును సఫలమగును; ఈపక్షమందు అధికప్రవృత్తికి హేతువైన ప్రారబ్ధము శిథిలము గాదు; తీవ్రముగ నుండినను, ఆది నికృష్టమగుటవలన దానిని మందమందురు.

(3) ఇచ్చట ఈవివేకము గలదు—మందతీవ్రతీవ్రతరభేదములచేత ప్రారబ్ధము త్రివిధము—

(1) దేనియొక్క ఉపాదేయఫలము భిక్షాన్నములవలె నధికప్రయత్నము చేత ప్రాప్తమగునో, మఱియుం ప్రాప్తమైన హేయఫలము సులభ సాధ్యరోగములవలె అల్పప్రయత్నముచే నివృత్తమగునో, ఆ ప్రారబ్ధము మందము.

(2) దేనియొక్క ఉపాదేయఫలము నిమంత్రణాన్నములవలె అల్ప ప్రయత్నములవలన ప్రాప్తమగునో, మఱియుం ప్రాప్తమైన హేయ ఫలము కష్టసాధ్యరోగములవలె అధికప్రయత్నముచేత నివృత్త మగునో, ఆ ప్రారబ్ధము తీవ్రము.

(3) దేనియొక్క ఉపాదేయఫలము పూర్వపున్నచోటదొరకు అన్నము పలె ప్రయత్నములేక, ప్రాప్తమగునో, మఱియు ప్రాప్తమైన హేయఫలము బలీవర్దముయొక్క దామమువలె మరణాంత ప్రయత్నముచేతను నివృత్తము కాదో, ఆ ప్రారబ్ధము తీవ్రతరము.

వీనిలో మందతీవ్రప్రారబ్ధఫలమైన ప్రవృత్తి ప్రయత్నాధీనముగానున్నది; ఏలాగుననఁగా—ఆ ప్రవృత్తికి హేతువైన శుభాశుభవాసనలనివృత్తి పురుషప్రయత్నముపలన నగును; శుభవాసనానివృత్తి సత్సంగముపలన, ఆశుభవాసనానివృత్తి సత్సంగవివేకజ్ఞానాదులవలన అగును; ఎందువలన జ్ఞాని సత్సంగవివేకజ్ఞానాదిగుణములచేత సంపన్నుఁడో, అందువలన వానిచిత్తమందు ప్రవృత్తిహేతువైన ఆశుభవాసన గానేరదు; శుభవాసన యగును; సత్సంగబలముపలన ఆ శుభవాసనచేతను ప్రవృత్తి గానేరదు.

రోగికి ఆన్వయవ్యతిరేకములచేత దోషనిశ్చయమైనను, అపథ్యసేవనమందు ప్రవృత్తి ఏది యగునో, అది ప్రయత్నశీలరోగికి గానేరదు; జిహ్వాలోలుఁడైన ప్రయత్నరహితరోగికి అగుచున్నది; ప్రయత్నశీలరోగికిని అపథ్యసేవనమందు ప్రవృత్తియగుట తీవ్రతరప్రారబ్ధఫలమని తెలియవలయును. ఈరీతిగా దోషనిశ్చయమిథ్యాత్వనిశ్చయరూపమైన దృఢవివేకముతోఁగూడిన జ్ఞానికి మందతీవ్రప్రారబ్ధములయొక్క ఫలభూతమైన యథేష్టాచరణరూప నిషిద్ధప్రవృత్తి సంభవింపదు.

ఇచ్చట ప్రారబ్ధభక్తుఁడు ఇట్లనును—ప్రారబ్ధముయొక్క ఫలము సర్వథా అనివార్యము; కనుక పురుషప్రయత్నము వ్యర్థము?

ఇట్లయినప్పుడు సర్వజ్ఞరచితములగు వైద్యశాస్త్రము, మంత్రశాస్త్రము, యోగశాస్త్రము మొదలైన ఉపాయబోధకశాస్త్రములు వ్యర్థములగును; దృష్టఫలోపాయబోధకశాస్త్రములు వ్యర్థమనుట ఘటిల్లదు; ఇచ్చటచెప్పిన వ్యవస్థవలన ప్రారబ్ధము, ప్రయత్నము రెండును సఫలమగును; ఈయభిప్రాయమువల

నసే మనోనాశాదిప్రయత్నము యోగవాసిష్ఠాద్యుత్తమగ్రంథములందు చెప్పఁబడియున్నది.

(4) ఇచ్చట ఈయభిప్రాయము గలదు—స్వాధీనకార్యమందు నియమమగును; పరాధీనకార్యమందు నియమము సంభవింపదు; ఎందువలన నానాజ్ఞానులయొక్క శరీరవ్యవహారము నానాప్రారబ్ధములకధీనముగ నున్నదో, అందువలన హస్తముక్తబాణవేగాధీనమైన గోవధమువలె ప్రారబ్ధాధీనమైన జ్ఞానియొక్క దేహవ్యవహారము ఏది గలదో, దానిని నియమించుటకు జ్ఞాని స్వతంత్రుఁడు గాఁడు; గనుక నియమము సంభవింపదు.

యద్యపి రాగాదివాసనను అడ్డపెట్టి, స్వాధీనచిత్తవంతులైన కొందఱు జ్ఞానులు మందతీవ్రప్రారబ్ధఫలరూపమైన శరీరవ్యవహారమును నియమింతురు; తథాపి తీవ్రతరప్రారబ్ధఫలరూపమగు శరీరవ్యవహారముయొక్క నియమము జ్ఞానికిని ఘటిల్లదు.

(5) జ్ఞానికి స్వేచ్ఛ, అనిచ్ఛ, పరేచ్ఛ వీనిభేదమువలన ప్రారబ్ధము త్రివిధమని విద్యారణ్యస్వాములు పంచదశీతృప్తిదీపమునందు వ్రాసియున్నారు;

(6) ఒకానొకగ్రంథకారుని యభిప్రాయము—ఉత్తమము, మధ్యమము, అధమము, అధమతరము, అధమతమము ఈవిధముగ ప్రారబ్ధము పంచవిధము—

(1) జననము మొదలు మరణమువఱకు నివృత్తికి హేతువగు ప్రారబ్ధము ఉత్తమము; శుకవామదేవసనకాదుల ప్రారబ్ధమువలె.

(2) ప్రథమమందు ప్రవృత్తికిహేతువై, యనంతరము నివృత్తికి హేతువగు ప్రారబ్ధము మధ్యమము; యాజ్ఞవల్క్యాదుల ప్రారబ్ధమువలె.

(3) సర్వదా ప్రవృత్తికే హేతువగు ప్రారబ్ధము అధమము; జనకాదుల ప్రారబ్ధమువలె.

(4) ప్రథమమందు నివృత్తికిహేతువై, యనంతరము ప్రవృత్తికి

హేతువగు ప్రారబ్ధము అధమతరము; శివరధ్వజప్రియవ్రతాదుల ప్రారబ్ధముపలె.

(5) స్వేచ్ఛగా నడుచుట, వచించుట. భుజించుట మొదలగు ప్రమాదమునకు హేతువగు ప్రారబ్ధము అధమతమము.

ఈప్రకారముగా ఇచ్చట ప్రారబ్ధవిచారము షడ్విధములుగ చెప్పఁబడినది; ఇదిగాక ఈవిచారము ఇదివఱకు ఈగ్రంథమందు అనేకమాఱులు వచ్చుచున్నది; ఇవన్నియు కృపాళుసర్వజ్ఞులచేతనే చెప్పఁబడియున్నవి; అయినను, దానియొక్క అర్థసమన్వయము చేయుటయందు తనబుద్ధికి జాగ్రత్త చేయవలయును.

ఈప్రకరణమందు ఈదిగువ వ్రాయఁబడిన ఆక్షేపములు పుట్టుచున్నవి—

1 కర్మఫలప్రదాతృసర్వజ్ఞుఁడగు ఈశ్వరునిచేత నియమింపఁబడిన దుర్నివారమైనట్టి ప్రారబ్ధకర్మమందు మందతీవ్రములనియు, నివార్యానివార్యములనియు తరగతులు పుట్టునా?

2 ఏ పఱ్ఱమందు ప్రయత్నముచే, కొన్ని ప్రారబ్ధఫలములు నివారించి, కొన్ని ఉపభోగించుటయందు ప్రయత్నము, ప్రారబ్ధము రెండును సఫలమగునో, ఆపఱ్ఱమందు ప్రయత్నమునకు ప్రారబ్ధఫలము నివారించుటకన్న ఇంకొక్క ఫలమే లేదా?

3 రోగాదితాపనివారకమైనట్టి సర్వజ్ఞులచేత రచింపఁబడిన వైద్యశాస్త్రయోగశాస్త్రాదికము ప్రారబ్ధఫలనివృత్తికొఱకా?

4 ప్రయత్నాధికారి ప్రయత్నము చేయవలయునా? లేక ప్రయత్నానధికారి ప్రయత్నము చేయవలయునా?

5 యోగవాసిష్ఠాదిగ్రంథములందు మనోనాశాదిసాధనములు ఏవి చెప్పఁబడినవో, అవి జీవన్ముక్తవిద్వాంసులకొఱకా? ఇంకెవనికొఱకు?

6 పామరవిషయిజిజ్ఞాసుజనులు సంసారసముద్రమునందు మునిగి మునిగి, హాహాకారము చేయుచున్నారు; వారిని ఉద్ధరించు మార్గమును విడిచి, జీవన్ముక్తవిద్వాంసులు బ్రహ్మసాక్షాత్కారమై, విదేహముక్తియవుటకు మధ్యమందు నాలుగుదినములు బాధికమైనట్టి సంసారతాపము అనుభవించుచున్నారు; వారియొక్క తాపము నివారించి, వారికి జీవన్ముక్తిసుఖమార్గము చూపుటకు కృపాళులై, సర్వజ్ఞులైన గ్రంథకారులు యత్నించుచున్నారా?

ఈ ప్రకరణమునందు విచారముచేయఁజేయ ఇంకను ఆక్షేపములు పుట్టుచున్నవి; అన్నిఆక్షేపములు వ్రాసి, సమాధానము వ్రాయుంటయందు బహువిస్తరమగును; ఇచ్చట అంత ఆవశ్యకతయుం లేదు; ప్రారబ్ధనియామకుఁడైన పరమాత్మ కేవలప్రారబ్ధవిచారమను స్వతంత్రగ్రంథము వ్రాయఁబోవును; ఇచ్చట ఆవశ్యకముగా కనఁబడునట్టి కొంచెముసమాధానము వ్రాయుచున్నాము—

జీవన్ముక్తవిద్వాంసునకు ప్రయత్నావశ్యకతయు లేదు, ఆవకాశమును లేదు; ఏలయనఁగా—ఎవ్వఁడు నిరంకుశతృప్తిగలవాఁడై, కృతకృత్యుఁడో, వాఁడు జీవన్ముక్తుఁడు; వానికి ఏమియుం కర్తవ్యము లేదు, కర్తవ్యమున్నదనిన, వాఁడు తత్త్వవేత్త కాఁడు; ఈయర్థమునకు వాచకమైన సాంప్రదాయిక వచనము—

జ్ఞానామృతేన తృప్తస్య కృతకృత్యస్య యోగినః,
నైవాస్తి కించిత్కర్తవ్యమస్తి చేన్న స తత్త్వవిత్. 1

వాది ఇట్లనును—ఆజ్ఞానిజ్ఞానిఅందఱును సుఖముకోరినవారే, ప్రయత్నముగా జ్ఞానముసంపాదించుటకూడ సుఖముకొఱకే; లేనిపక్షమందు జ్ఞానమేమో, తినుపదార్థమా? త్రాగుపదార్థమా? అది ఎవ్వనికిని వద్దు; విద్వాంసుఁడు పరిశ్రమముచే జ్ఞానము సంపాదించినాఁడు; ఇప్పుడు జ్ఞానముకొఱకు వానికి ఏమియుం కర్తవ్యము లేదు, కాని, పాపము బ్రహ్మసుఖముయొక్క

ముఖము చూడలేదు; ఆబ్రహ్మసుఖము ఏకాగ్రాంతఃకరణముగలవానికే యగును; బాహ్యప్రవృత్తి ఏకాగ్రాంతఃకరణమునకు విరోధి; కనుక ప్రయత్నముచే మనోనాశవాసనాక్షయాదిసాధనములు విద్వాంసుడు చేయవలయును?

వాదిని ఆడుగవలయును—విద్వాంసుడు ఎప్పుడును బ్రహ్మసుఖానుభవము చేయలేదా? లేక సదా చేయుఁడా?

ఎప్పుడును చేయలేదనుట ఘటిల్లదు; ఎందుకనఁగా—బ్రహ్మసాక్షాత్కారమైనతరువాత తనకృతకృత్యతాతృప్తి వర్ణనముచేయుటయందు "బ్రహ్మానందో విభాతి మే స్వవ్రమ్" "అహో సుఖమహో సుఖమ్" విద్వాంసుడనెను.

సదాప్రాప్తములేదనిన, ఆచింత ఇప్పుడు పద్దు; శరీరపాతానంతరము, అఖండముగ ప్రాప్తమగును.

వాది యనుచున్నాఁడు—శరీరపాతానంతరమగును; కాని, శరీరపాతముపటికు ఒక్కొక్కజ్ఞాని అనేకతాపముల ననుభవించినాఁడు; చూడుము—ఒకానొకగురువు సంసారతాపానుభవముచే వ్యాకులఁడైయుండఁగా శిష్యుఁడు వచ్చి, ప్రార్థనాపూర్వకముగా ఆడుగుచున్నాఁడు—స్వామీ! బ్రహ్మసాక్షాత్కారమయినతరువాత జీవన్ముక్తవిద్వాంసులు ఏమిచేయుచున్నారు? గురువు పలుకుచున్నాఁడు—"నాద్యాపి కర్మవిచ్ఛిన్నమితి క్లిశ్యంతి సంతతమ్" ఇంతదుఃఖవిద్వాంసులు ఏకాగ్రాంతఃకరణముకొఱకు ప్రయత్నము చేయవలయును; ఆనఁగా—సంసారతాపనివృత్తమై, బ్రహ్మసుఖము ప్రకటమగును?

అయ్యా! ఆవార్త ఘటిల్లదు—ప్రారబ్ధకర్మము ప్రతిబంధకముండుటకు ఏప్రయత్నమును నడువదు; ఏకాగ్రాంతఃకరణమును కాదు; బ్రహ్మసుఖమును ప్రాప్తముకాదు; నీవుచెప్పినగురువుకూడ శ్లోకార్ధమందు ప్రారబ్ధకర్మమందే తాపహేతుత చూపుచున్నాఁడు.

విద్వాంసులకు ప్రయత్నము చేయంటకు అవకాశమును లేదు ; ఏలాగున ననఁగా—అజ్ఞానికి ప్రారబ్ధకర్మఫలోపభోగము చేయుటయందు ఒకభోగమైన తరువాత రెండవభోగమవుటకు మధ్యమందు ఏయవకాశము గలదో, దానియందు ప్రయత్నము ఘటిల్లును ; దానివలన ప్రారబ్ధప్రయత్నములు రెండును అజ్ఞానియందు సార్థమగును ; జ్ఞానియందట్లు ఘటిల్లదు ; ఏలాగుననఁగా—జ్ఞానికి ప్రారబ్ధకర్మముచే ఒకభోగమయినతరువాత ప్రయత్నముగాకయే తత్ఫలము బ్రహ్మాకారవృత్తి యగును ; అది రెండవభోగము ప్రాప్తమగు పఱకు ఉండును ; ఈప్రకారముగ జ్ఞానమైనతరువాత సకలాయుష్యమువఱకు వానికి క్షణమాత్రముకూడ ప్రయత్నముకొఱకు కాలము దొరకదు ; ప్రయత్నముచే ప్రాప్తమైనట్టి బ్రహ్మసుఖము వానికి ప్రయత్నములేక, సహజముగ ప్రాప్తమగును ; ప్రారబ్ధభేదముచే ఒకనికి రెండుభోగములందు సంధి ఎక్కువగా దొరకును ; ఒకనికిలేశమాత్రము దొరకును ; గాని, బ్రహ్మసుఖముకొఱకు వానికి ప్రయత్నాపేక్షకతయు లేదు ; చేయంటకొఱకు అవకాశమును లేదు.

వాది ఇట్లనును—విద్వాంసుఁడు అధికారిగాఁడనిన, మనోనాశాది సాధనములకు అధికారిఎవఁడు? జిజ్ఞాసువనుట ఘటిల్లదు; ఎందుకనఁగా—జీవన్ముక్తిగలవానికే జీవన్ముక్తిసుఖముకొఱకు ప్రయత్నము చెప్పవలసినది; జిజ్ఞాసువునకు జీవన్ముక్తియే ప్రాప్తముగాలేదు; వానికి ఎట్లు చెప్పవలయును? ఇంకొక్కనికిని ఎట్లు చెప్పవలయుఁను?

ఆయ్యా! ''కూతురిని కోపగించుట కోడలికి తెలియుటకొఱకు'' అనునీ అత్తయొక్కలక్షణము లోకప్రసిద్ధము; తృతీయతరంగమునందు చెప్పఁబడిన ఏబీసీడీ, వారియొక్కగురువులు, మొదలగు అజ్ఞానిపురుషులు తాము సజ్ఞానులని ఎఱుఁగుచున్నారు; అట్లే ఎన్ని అదృఢజ్ఞానులు మేము సదృఢజ్ఞానులని ఎఱుఁగుచున్నారు; వారికొఱకు మనోనాశాదిసాధనములు చెప్పఁబడియున్నవి.

వాది ఇట్లనును—గ్రంథకారులచే వారియొక్క పేళ్లు ఎందుకు చెప్పఁబడలేదు భయమా? జీవన్ముక్తులపేళ్లుమీఁద స్పష్టముగ చెప్పఁబడియున్నవి; నీవు

334. జ్ఞానికి వ్యవహారముయొక్క అనియమము.

[పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము]

జ్ఞానవంతునకు సర్వాత్మపదార్థములందు మిథ్యాబుద్ధి యగుటవలన వానియందు ప్రవృత్తి సంభవింపదు?

[ఉక్తానువాదమునకు సమాధానము]

జ్ఞానికి దేహమందు మిథ్యాబుద్ధి కలిగినను, దేహమునకు అనుకూలమైన భిక్షాదికమునందు వానికి కేవలప్రారబ్ధమువలన

యుక్తిచే ఒక్కనియొక్కవిషయము ఇంకొక్కనికి మాస్చి, అతిప్రసంగము చేయుచున్నావేమొ?

జలపూరితకుంభము శిరముపై తీసికొని నడచుటయందు చలబలశబ్దము కాదు; కుంభమందు అపూర్ణజలముండఁగా చలబలమగుచున్నది; అప్రకారముగ అపూర్ణజ్ఞానముగలవానికి గర్వముగుచున్నది; ఆ యపూర్ణజ్ఞానులు, మాకు సదృఢజ్ఞానము లేదు; అందువలన మీరు ఈసాధనములు చేయవలయుననిన, వారికి కోపము వచ్చుచున్నది; అందువలన ఆ శత్రయొక్కలక్షణము నంగీకరించి, కృపాళుసర్వజ్ఞులైన గ్రంథకారులచేత పూర్ణజ్ఞానియొక్క పేర్లుమాఁద చెప్పఁబడినవి.

లేక "మనోనాశాదిసాధనములు జిజ్ఞాసువులచే, అదృఢజ్ఞానులచే ఆదరణీయములుగా నున్నవి; వెఱ్ఱిలేల జీవన్ముక్తవిద్వాంసులచేఁగూడ ఆదరణీయములు" అనునీప్రకారముగ మనోనాశాదిసాధనములయొక్క ఆదరమందు అర్థవాదవచనముగ నున్నది; దానియందు విద్వాంసులు చేయవలయుననియభిప్రాయము లేదు.

ఏరీతిగానైనను సదృఢజ్ఞానులైన జీవన్ముక్తవిద్వాంసులకొఱకు చెప్పఁబడలేదు.

ప్రవృత్తియగును; అట్లు ఎవనికి అధికభోగహేతుప్రారబ్ధ మగునో, ఆ జ్ఞానికి అధికప్రవృత్తియు నగును.

ఎట్లు ఐంద్రజాలికుని వినోదమును మిథ్యయనియెఱిగి, సకలలోకములకు ప్రవృత్తి యగునో, అట్లు సర్వపదార్థములందు జ్ఞానికి మిథ్యాబుద్ధియయినను వెనుక వానియందు ప్రవృత్తి సంభవించును.

[పూర్వపక్షియొక్క పూర్వభాషణమునకు అనువాదము.]

ఎవనికి ఏపదార్థమందు దోషదృష్టి యగునో, రాగము గాదో, వానికి దానియందు ప్రవృత్తి గానేరదు; జ్ఞానికో, అనాత్మపదార్థమందు దోషదృష్టి యగును, రాగముగాదు; కనుక ప్రవృత్తి సంభవింపదు?

[ఉక్తానువాదమునకు సమాధానము.]

అపథ్యసేవనమందు రోగి అన్వయవ్యతిరేకముద్వారమున దోషనిశ్చయము చేసినను, అపథ్యసేవనమందు ప్రారబ్ధబలము వలన ఎట్లు రోగికి ప్రవృత్తి యగునో, అట్లు ప్రారబ్ధబలమువలన జ్ఞానికి సర్వవ్యవహారమందు దోషదృష్టి యుండినను ప్రవృత్తి సంభవించును.

ఈరీతిగా జ్ఞాని వ్యవహారమునకు నియమము లేదు. ఈ పక్షము విద్యారణ్యస్వాములు తృప్తిదీపమందు విస్తరముగా ప్రతిపాదించియున్నారు. ఆప్రకారముగా తత్త్వదృష్టియొక్క వ్యవహారము నియమరహితముగా నున్నది; అందువలన సమాధి రూపమగు నియమవిధి విని, తత్త్వదృష్టి నవ్వుచున్నాడు.

335. తత్త్వదృష్టియొక్క దేశాద్యపేక్షా రహితమయినట్టి దేహపాతము.

ప్రారబ్ధభోగమునకుతరువాత జ్ఞానియొక్క ప్రాణము ఎక్కడను గమనముచేయదు; కనుక తత్త్వదృష్టియొక్క ప్రాణము లీనమాయెనని చెప్పఁబడినది.

జ్ఞానియొక్క శరీరత్యాగమందు కాలవిశేషముయొక్కయు, దేశవిశేషముయొక్కయు అపేక్ష లేదు; దేహపాతము ఉత్తరాయణమం దగుఁగాక, దక్షిణాయనమం దగుఁగాక సర్వథా [1] ముక్తుఁడు. అట్లు కాశ్యాదిపవిత్ర దేశమం దగుఁగాక, శ్వపచగృహాద్యపవిత్ర దేశమందగుఁగాక సర్వథాముక్తుఁడు అట్లు ఆసనవిశేషముయొక్కయు అపేక్ష లేదు. వ్యవస్థితమగు సిద్ధాసనముచేనగుఁగాక, అవ్యవస్థితమగు ప్రేతాసనముచేనగుఁగాక సర్వథాముక్తుఁడు. అట్లు సావధానుఁడై, బ్రహ్మచింతనముచేనగుఁగాక, రోగవ్యాకులుఁడై, హాహాకారముచేనగుఁగాక సర్వథాముక్తుఁడు; వీలయన—ఏకాలమందు జ్ఞానమువలన అజ్ఞానము నివృత్తమగునో, ఆకాలమందే జ్ఞాని ముక్తుఁడుగా నున్నాఁడు.

---

1 ఇచ్చట యీసాంప్రదాయికవచనము గలదు—

దేహఃపతతు వా కాశ్యామ్ శ్వపచస్య గృహేథవా,
జ్ఞానసంప్రాప్తిసమయే సర్వథా ముక్త ఏవ సః. 1

భావార్థము—దేహము కాశియందు పడనీ, లేక చండాలగృహమందు పడనీ దానిపయిన తాత్పర్యము లేదు; ఏలాగుననఁగా—జ్ఞానప్రాప్తిసమయమందే బంధభ్రాంతియొక్క నివృత్తివలన జ్ఞాని సర్వప్రకారముచే ముక్తుఁడగును.

ఎట్లు జ్ఞానికి దేహపాతమందు దేశకాలాద్యపేక్ష లేదో, అట్లు జ్ఞానహేతువయిన శ్రవణాదిసాధనములకొఱకును, వివేకాదిసాధనములకొఱకును దేశకాలాద్యపేక్ష లేదు

336. ఉపాసకునకు దేశకాలాద్యపేక్ష.

ఉపాసకునకు దేశకాలాదికమయొక్క అపేక్ష గలదు; యద్యపి భీష్మాదులను జ్ఞానులని చెప్పుదురు; భీష్ముఁడు ఉత్తరాయణముగాక ప్రాణవియోగము చేయలేదు; తథాపి భీష్మాదులు అధికారిపురుషులు; గనుక ఉపాసకులకు ఉపదేశముకొఱకు వాని చేత కాలవిశేషమయొక్క అపేక్ష చేయఁబడినది.

వసిష్ఠభీష్మాదులు అధికారులుగా నున్నారు; అందువలన వారికి అనేకజన్మములయినవి; అధికారిపురుషుల ప్రారబ్ధము ఒక కల్పమువఱకు అగును; కల్పాంతము లేక, వారికి విదేహమోక్షము గాదు; కల్పమునకు లోపల ఇచ్ఛాబలమువలన నానాశరీరములగును; అట్లయినను, ఆత్మస్వరూపమందు వారికి జన్మమరణాది భ్రాంతిగాదు; కనుక వారు జీవన్ముక్తులు; ఆ యధికారిపురుషుల వ్యవహారము సంపూర్ణము జనుల ఉపదేశముకొఱకుగా నున్నది; అన్యజ్ఞానులవ్యవహారమందు నియమము లేదు; ఈయభిప్రాయమువలన తత్త్వదృష్టియొక్క దేహపాతమునందు దేశకాలాసనాద్యులు వీమియు చెప్పలేదు.

337. అదృష్టదృష్టియొక్క దేశకాలాద్యపేక్షాసహితదేహపాతము.

జ్ఞానికి దేశకాలములయపేక్ష లేదు; వానికన్న వ్యత్యస్తముగా ఉపాసకుని ఎఱుఁగవలయును; కాళ్యాది పవిత్రదేశ

మునందు, ఉత్తరాయణాది కాలమునందు శరీరత్యాగము చేసినపుడు, వానికి ఉపాసనాఫలమగును; జ్ఞానికి మరణసమయమందు సావధానముగా జ్ఞేయబ్రహ్మముయొక్క స్మృత్యపేక్ష లేదు; ఉపాసకునకు మరణసమయమునందు సావధానముగా ధ్యేయదేవతల స్మృత్యపేక్ష గలదు;

పూర్వము ఏ ధ్యేయముయొక్క ధ్యానము చేసినాఁడో, ఆ ధ్యేయముయొక్క స్మృతి మరణసమయమందయిన, ఉపాసనయొక్క ఫలమగును; అట్లు ధ్యేయబ్రహ్మప్రాప్తిమార్గము పంచమతరంగమునందు ఎట్లు చెప్పఁబడినదో, అట్లు దానియొక్క స్మృతి గావలయును; ఏలయన మార్గచింతనమును ఉపాసనకంగముగా నున్నది

జ్ఞానసాధనమగు శ్రవణాదికమునందు దేశకాలాసనముల యపేక్ష లేదు; ధ్యానముకొఱకు పవిత్రదేశము, శుభకాలము, సిద్ధాదికాసనము వీనియొక్క అపేక్ష గలదు; అందువలన అదృష్టదృష్టికి గంగాతీరమందు నివాసము, మఱియు మరణసమయమునందు యోగశాస్త్రమురీతిగా దేహపాతము చెప్పఁబడినది.

338. తర్కదృష్టియొక్క నిశ్చయము—
విద్యాప్రస్థానములైన సర్వశాస్త్రములు
బ్రహ్మజ్ఞానహేతువులు.

తర్కదృష్టియను మూఁడవశిష్యుఁడు గురువువలన ఉపదేశమునువిని, విన్నయర్థమందు అన్యశాస్త్రముల విరోధమును దూరముచేయుటకొఱకు సర్వశాస్త్రాభిప్రాయమును విచారించి, ఇదినిశ్చయము చేసెను—సకలశాస్త్రములకు పరమప్రయోజనము మోక్షము, మోక్షమునకుసాధనము జ్ఞానము; ఆ జ్ఞానము అద్వ

యనిశ్చయరూపముగాని, భేదనిశ్చయరూపము గాదు; సకల శాస్త్రములు సాక్షాత్తుగా, లేక పరంపరగా బ్రహ్మజ్ఞానమునకు హేతువుగా నున్నవి.

యద్యపి సంస్కృతవైఖరీవాణికి అష్టాదశ ప్రస్థానములు గలవు; వీనియందు కొన్ని కర్మములను ప్రతిపాదించుచున్నవి; కొన్ని విషయసుఖోపాయములను ప్రతిపాదించుచున్నవి; కొన్ని బ్రహ్మోపాసన బోధించుచున్నవి; కొన్ని బ్రహ్మభిన్నదేవతల యొక్కయుపాసన బోధించుచున్నవి; అట్లు జ్ఞాననిమిత్తమయిన న్యాయసాంఖ్యాది శాస్త్రములు ఏవి గలవో, అవియును భేద జ్ఞానమునే యథార్థజ్ఞానమని చెప్పుచున్నవి; అందువలన సర్వ ప్రస్థానములకు అద్వైతబ్రహ్మబోధకత ఘటిల్లదు; తథాపి సకల శాస్త్రములకర్తలు సర్వజ్ఞులుగా నున్నారు; కృపాళువులుగా నున్నారు; వీరిచేత చేయఁబడిన మూలసూత్రములో, వేదాను సారముగానే యున్నవి; అయిన, వానివ్యాఖ్యానకర్తలు భ్రాంతులై యున్నారు; వారు, మూలసూత్రకారుల అభి ప్రాయముకన్న విలక్షణార్థమును చేసియున్నారు. ఇట్లు తర్క దృష్టి ఉత్తమసంస్కారమువలన నిశ్చయము చేయుచున్నాఁడు.

339. విద్యయొక్క అష్టాదశ ప్రస్థానములు [1]

నాలుగువేదములు, నాలుగుపవేదములు, ఆఱువేదాంగ ములు, ఒకపురాణము, ఒకన్యాయము, ఒకమీమాంస, ఒక

---

1 విద్యాంగమును ప్రస్థానమందురు; అష్టాదశప్రస్థానములు అగ్ని పురాణారంభమందు, అట్లు మధుసూదనస్వామికృత ప్రస్థానభేదమందు వ్రాయఁ బడినవి. సకలప్రస్థానములందు శ్రేష్ఠప్రస్థానము వేదములు, వానియందలి సారము ఉపనిషత్తులు, వానియొక్కవిభాగములు చెప్పుచున్నామఁ—

ధర్మశాస్త్రము ఈరీతిగా వైఖరీవాణీరూపమైన విద్యాభేదములు పదునెనిమిది గలవు; వానిని ప్రస్థానములందురు.

ఋగ్వేదమందు ఇరువదొకటి, యజుర్వేదమందు నూటతొమ్మిది, సామవేదమందు వేయి, ఆథర్వణవేదమందు యాభై, శాఖలు కల్పింపబడినవి.

ఒకవృక్షమునందనేకశాఖలను కల్పించి, తనపుత్త్రులకు వాటిని విభాగించియిచ్చినట్లు వ్యాసభగవానులు వేదమును నాలుగుభాగములుగా కల్పించి, వానియందనేకశాఖలను ప్రతియొకశాఖకుతగిన విధులను ఏర్పఱిచిరి.

ఎన్నిశాఖలుండునో, అన్నియుపనిషత్తులుండును. ఈసంగతి ముక్తికోపనిషత్తునందు, మహావాక్యరత్నావళియందు చెప్పఁబడినది. శాఖలు 1180 అందువలన ఉపనిషత్తులను 1180 వానిలో—

840 ఉపనిషత్తులు కర్మమును బోధించి, కర్మకాండమని చెప్పఁబడుచున్నది; 232 ఉపనిషత్తులు ధ్యేయబ్రహ్మమునుబోధించి, ఉపాసనాకాండమని చెప్పఁబడుచున్నది; 108 ఉపనిషత్తులు జ్ఞేయబ్రహ్మమును బోధించుచున్నవి; ఇవి వేదముయొక్క అంత్యభాగమగుటవలనను, వేదసారార్థము బోధించుటవలనను వేదాంతమనియు, జ్ఞానకాండమనియు చెప్పఁబడుచున్నది.

ఉక్త జ్ఞానకాండములయిన నూటయెనిమిదిఉపనిషత్తులందు ఈశకేన కఠప్రశ్నముండక మాండూక్యతైత్తిరీయ ఐతరేయ ఛాందోగ్యబృహదారణ్యకములు ఈ దశోపనిషత్తులు ప్రధానములయినవి; వీనిలో—

ఐతరేయము, ప్రశ్న ఇవిరెండు ఋగ్వేదమునకు చేరినవి; ఈశావాస్యము, బృహదారణ్యకము ఇవిరెండు శుక్లయజుర్వేదమునకు చేరినవి; కఠవల్లి, తైత్తిరము ఇవిరెండు కృష్ణయజుర్వేదమునకు చేరినవి; కేనము, ఛాందోగ్యము ఇవిరెండు సామవేదమునకు చేరినవి; ముండకము, మాండూక్యము ఇవిరెండు ఆథర్వణవేదమునకు చేరినవి.

340. నాలుగు వేదములకు బ్రహ్మజ్ఞానమందు తాత్పర్యము.

ఋగ్యజుస్సామాథర్వములు ఇవి నాలుగు వేదములుగా నున్నవి; వీనిలో కొన్ని వచనములు జ్ఞేయ బ్రహ్మమును బోధించును; కొన్ని వచనములు ధ్యేయ బ్రహ్మమును బోధించును; శేషించిన సర్వవచనములు కర్మమును బోధించుచున్నవి; కర్మ బోధక వేదవచనములకును అంతఃకరణశుద్ధివలన జ్ఞానమే ప్రయోజనము; ప్రవృత్తియందు ఏ వేదవచనమునకును అభిప్రాయము లేదు; దానికిని నిషిద్ధమై స్వాభావికమైన ప్రవృత్తినుండి నిరోధమందు అభిప్రాయము గలదు.

కాబట్టి అభిచారాది కర్మప్రతిపాదకమయిన అథర్వవేదమునకును నివృత్తియందే తాత్పర్యము గలదు; ఎవ్వాడు ద్వేషముచే శత్రువును గొట్టుటకు ప్రవృత్తుడగునో, వాడు శిరశ్ఛేదాగ్ని దాహాములు మొదలైన ఉపాయములచే శత్రువును గొట్టగూడదు; ఇందుకొఱకు అభిచారకర్మమైన శ్యేనయాగాది కము అథర్వవేదమందు చెప్పబడుచున్నది [శత్రువును గొట్టు నిమిత్తమైన కర్మమును అభిచారమందురు; అట్టిది శ్యేననామక యాగము].

ఆ శ్యేనయాగబోధకవేదవచనమునకు ఇది యభిప్రాయము గాదు—"శత్రుమరణము గోరువాడు శ్యేనయాగమందు ప్రవృత్తుడు గావలయును [శ్యేనయాగద్వారమున శత్రువును గొట్టవలయును]" అయిన, శత్రువునుగొట్టుట ఎవనికి కోరికయో, వాడు శ్యేనయాగముకన్న భిన్నమైన శిరశ్ఛేదనాద్యుపాయము చేయగూడదు; ఈరీతిగా ద్వేషమువలన ప్రాప్తమైన

శిరశ్ఛేదనాదుల్యపాయములనుండి నివృత్తి, శ్యేనయాగబోధక వచనముయొక్క అభిప్రాయముగాని, తత్ప్రవృత్తియందు అభిప్రాయము గాదు; ప్రవృత్తియో, ద్వేషమువలన ప్రాప్తము గానే యున్నది; ఏది యన్యమార్గమువలన ప్రాప్తమయినదో, దానియందు వేదవచనమునకు [1] అభిప్రాయము గానేరదు.

ఈవిధముగా సకలాథర్వవేదమునకును నివృత్తియందు తాత్పర్యము గలదు; మఱియు మూఁడువేదములందు కర్మ బోధకవాక్యములకు అంతఃకరణశుద్ధిద్వారమున జ్ఞానమం దుప యోగము స్పష్టముగానే కనఁబడుచున్నది.

---

1 పరిణీతబుతుమద్భార్యాసంగము చేయవలెను; యజ్ఞశేషమైన మాంసము భక్షణము చేయవలెను; సౌత్రామణియాగమందు సురాపానము చేయవలెను; మొదలయిన వేదవిధివచనములకు స్త్రీసంగాదులందు అభిప్రాయము లేదు; మఱేమనఁగా—పరస్త్రీసంగము, లేక పరిణీతస్త్రీయొక్క సర్వదాసంగము, లేక మాంసమద్యములయొక్క సర్వదాసేవనము వానినుండి నివృత్తిచేయించుట యందు అభిప్రాయము గలదు; కనుక ఇవి వేదవాక్యములు పరిసంఖ్యావిధి రూపములుగానున్నవి; అపూర్వవిధినియమవిధిరూపములయినవి గావు.

అట్లు శ్యేనయాగబోధకమైన అథర్వవేదవచనమునకును ద్వేషమువలన ప్రాప్తమగు శత్రుసంహారప్రవృత్తినుండి నివృత్తియందు అభిప్రాయము గలదు; కనుక శ్యేనయాగబోధకవచనమును పరిసంఖ్యావిధిరూపమే.

అన్యమువలన ప్రాప్తమైన అర్థభాహుళ్యమయొక్క సంకోచనిమిత్త బోధకమైన వచనము పరిసంఖ్యారూపమనఁబడును; ధర్మాధర్మబోధకవచనము అపూర్వరూపమనఁబడును; నియమితార్థబోధకవచనము నియమరూపమనఁ బడును; ఈవిధివచనమయొక్క సవిస్తరవర్ణనము వేదాంతపదార్థమంజూషా గ్రంథమునందు చేయఁబడినది.

341 నాలుగుపవేదములకు బ్రహ్మజ్ఞానమందు తాత్పర్యము.

ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వవేదము, అర్థవేదము ఈ నాలుగుపవేదములు; వీనిలో—ఆయుర్వేదమునకు కర్తలు బ్రహ్మ, ప్రజాపతి, అశ్వినికుమారులు, ధన్వంతరి మొదలైనవారు; చరకవాగ్భటాదుల చికిత్సాశాస్త్రము ఆయుర్వేదము; మఱియు వాత్స్యాయనకృత కామశాస్త్రమును ఆయుర్వేదాంతర్భూతముగా నున్నది; ఏలయన—కామశాస్త్రవిషయమైన వాజీకరణస్తంభనాదులును చరకాదులు చెప్పియున్నారు; ఆయుర్వేదమునకును వైరాగ్యమందు అభిప్రాయము గలదు; ఎట్లనఁగా—ఆయుర్వేదమురీతిగా రోగాదులు నివృత్తములైనను, మరల ఉత్పన్నములగును; కనుక లౌకికోపాయము తుచ్ఛము [ఈ తుచ్ఛబుద్ధి వైరాగ్యరూపముగ నున్నది]; మఱియు ఔషధదానాదికమువలన పుణ్యమై, దానివలన అంతఃకరణశుద్ధిద్వారమున జ్ఞానమందును ఉపయోగము గలదు.

అట్లు విశ్వామిత్రకృత ధనుర్వేదమందు ఆయుధనిరూపణము చేయఁబడియున్నది; ఆయుధములు నాలుగువిధములు—

మొదటిది ముక్తము, రెండవది అముక్తము, మూఁడవది ముక్తాముక్తము, నాల్గవది యంత్రముక్తము వానిలో—

(1) హస్తముచే వేయఁదగిన చక్రాదికము ముక్త మనఁబడును.

(2) ఖడ్గాదికము అముక్తమనఁబడును.

(3) బల్లెము మొదలైనవి ముక్తాముక్తమనఁబడును

(4) శరముగోళకము యంత్రముక్త మనఁబడును.

వీనిలో ముక్తమును అస్త్రమందురు [కొన్నిచోట్ల మంత్రప్రయోగమును అస్త్రమందురు]; అముక్తమును శస్త్ర మందురు.

ఈ నాలుగువిధములయిన ఆయుధములకు బ్రహ్మ, విష్ణు, పశుపతి, ప్రజాపతి, అగ్ని, వరుణుఁడు మొదలగు దేవతలని చెప్పఁబడియున్న ది; వానికి వేఱువేఱుమంత్రములు చెప్పఁబడి యున్న వి; క్షత్త్రియకుమారులు, మఱియు తదనుసారులయిన బ్రాహ్మణాదులును అధికారులుగా చెప్పఁబడియున్న ది; పదాతి, రథారూఢుఁడు, అశ్వారూఢుఁడు, గజారూఢుఁడు అని అధి కారులందు నాలుగుభేదములు చెప్పఁబడియున్న వి; మఱియును యుద్ధమందు మంగళశకునములు చెప్పఁబడియున్న వి; ఇంత యర్థము ధనుర్వేదముయొక్క ప్రథమపాదమందు చెప్పఁబడినది. మఱియు ఆచార్యలక్షణము, ఆచార్యనియోద్ధనుండి శస్త్ర గ్రహణరీతి ద్వితీయపాదమునందు చెప్పఁబడియున్న ది. మఱియు గురుసంప్రదాయమువలన ప్రాప్తమయిన శస్త్రములయభ్యా సము, మంత్రసిద్ధిదేవతాసిద్ధిప్రకారము తృతీయపాదమునందు చెప్పఁబడియున్న ది. మఱియు సిద్ధమయిన మంత్రములప్రయో గము చతుర్థపాదమునందు చెప్పఁబడియున్న ది. ఇంతయర్థము ధనుర్వేదమునందు చెప్పఁబడియున్న ది.

ఆ యర్థము బ్రహ్మప్రజాపతులు మొదలగువారివలన విశ్వామిత్రునికి దొరకినది, వానిచేత ప్రకటమయినదిగాని, విశ్వా మిత్రునిచెత ధనుర్వేదముత్పన్నము గాలేదు; దుష్టచోరాదుల నుండి ప్రజలను రక్షింపవలయునను ధర్మముబోధించునది ధను

ర్వేదము; కనుక దానికిని అంతఃకరణశుద్ధిచే జ్ఞానముద్వారమున మోక్షంబునందు అభిప్రాయము.

అట్లు గాంధర్వవేదమును భరతుఁడు ప్రకటము చేసెను; దానియందు స్వరతాలమూర్ఛనాసహితమగు గీతనృత్తవాద్యముల నిరూపణము విస్తరముగా చెప్పఁబడియున్నది; దేవతారాధనముద్వారమున నిర్వికల్పసమాధిసిద్ధి గాంధర్వవేదమునకు ప్రయోజనముగా చెప్పఁబడియున్నది; కావున దానికిని అంతఃకరణైకాగ్రతవలన జ్ఞానముద్వారమున మోక్షమే ప్రయోజనము.

అట్లు అర్థవేదమును నానాప్రకారములు గలదిగానున్నది— నీతిశాస్త్రము, అశ్వశాస్త్రము, శిల్పిశాస్త్రము, సూదశాస్త్రము మొదలుకొని ధనప్రాప్త్యుపాయబోధకమయినది అర్థవేద [1] మందురు; ధనప్రాప్తియొక్క సకలోపాయములందు నిపుణుఁడైనవానికిని భాగ్యోదయము లేక, ధనప్రాప్తి గానేరదు; కనుక అర్థవేదమునకును వైరాగ్యముద్వారమున మోక్షమందే తాత్పర్యము.

342. చతుర్వేదషడంగములయొక్క ప్రయోజనము.

నాలుగువేదములకు ఆఱుఅంగములు గలవు— మొదటిది శిక్ష, రెండవది కల్పము, మూఁడవది వ్యాకరణము, నాల్గవది నిరుక్తము, ఐదవది జ్యోతిషము, ఆఱవది ఛందస్సు ఈయాఱు వేదములకుపయోగమగుటవలన వేదాంగములు; వీనిలో—

---

1 దీనిని స్థాపత్యవేదమునందురు.

శిక్షకుకర్త పాణిని, వేదశబ్దములందు అక్షరములయొక్క స్థానజ్ఞానము, మఱియు నుదాత్తానుదాత్తస్వరితములు 1|2|3 వీనియొక్క జ్ఞానము శిక్షవలన నగును; వేదములవ్యాఖ్యాన రూపమైన అనేకవిధ ప్రాతిశాఖ్యగ్రంథములు ఏవి గలవో, అవి యును శిక్షకు అంతర్భూతములుగా నున్నవి.

అట్లు వేదబోధితమయిన కర్మానుష్ఠానరీతి కల్పసూత్రము వలన ఎఱుఁగవలసినది; యజ్ఞముచేయించునట్టి బ్రాహ్మణుఁడు ఋత్విక్కునఁబడును; వీఁడు భిన్నభిన్నముగా చేయఁదగిన కర్మ ప్రకారమును బోధించునది కల్పసూత్రము; ఈ కల్పసూత్రము నకు కర్తలు కాత్యాయన నాశ్వలాయనాదులగు మునులుగా నున్నారు; వేదోపయోగి యగుటవలన కల్పసూత్రము వేదాంగము.

అట్లు వ్యాకరణమువలన వేదశబ్దముల శుద్ధతయొక్క జ్ఞానమగును; ఆ వ్యాకరణసూత్రరూపమైన అష్టాధ్యాయిని పాణిని చేసియున్నాఁడు; కాత్యాయనుఁడు, పతంజలి ఆ సూత్ర ములకు వ్యాఖ్యానరూపమైన వార్తికభాష్యములు చేసి యున్నారు; మఱియు నితరవ్యాకరణములు గలవు; వానిలో వేదశబ్దములవిచారము లేదు; కనుక వానికి పురాణాదులందు ఉపయోగము గలదు; ఐన వేదమునకు ఉపయుక్తముగాదు; పాణినివ్యాకరణముచే వేదశబ్దములశుద్ధత తెలియుచున్నది; అందువలన నది వేదాంగము.

అట్లు యాస్కముని త్రయోదశాధ్యాయ నిరుక్తము చెప్పియున్నాఁడు; వానిలో వేదమంత్రములందు అప్రసిద్ధపద

1 ఉచ్చస్వరము. 2 నీచస్వరము. 3 సమానస్వరము.

ములయొక్క ఆర్థబోధనిమిత్తము నామనిరూపణము చేసి యున్నాఁడు; కనుక నిరుక్తమును వేదాంగము. సంజ్ఞాబోధక మైన పంచాధ్యాయరూప నిఘంటువును యాస్కముని చెప్పి యున్నాఁడు; అదియు నిరుక్తమున కంతర్భూతముగ నున్నది.

అట్లు ఆదిత్యగర్గాదికృత జ్యోతిషమును వేదాంగమే; ఏలయనఁగా—వైదికకర్మారంభమందు కాలజ్ఞాన మావశ్యకము, ఆ కాలజ్ఞానము జ్యోతిషమువలన నగుచున్నది.

అట్లు పింగళముని సూత్రరూపమయిన అష్టాధ్యాయ ముల ఛందోనిరూపణము చేసియున్నాడు; దానివలన వైదిక గాయత్ర్యాది ఛందస్సులయొక్క జ్ఞానమగును; గనుక అదియు వేదాంగము.

ఈ యాఱువేదాంగములలో వేదమునందు నిరుపయోగ మయిన యర్థముగూడ ప్రసంగానుసారము నిరూపింపఁబడి యున్నది; ప్రధానతవలన నిరూపింపఁబడలేదు; అందువలన వేద మున కేదిప్రయోజనమో, అదియే షడంగములకు ప్రయో జనము, వేఱెగాదు.

343. అష్టాదశపురాణములు, ఉపపురాణములు.

బ్రాహ్మం పాద్మం వైష్ణవం చ శైవం భాగవతం తథా,
మార్కండేయం నారదీయమాగ్నేయం చ భవిష్యకమ్. 1

బ్రహ్మవైవర్తలైంగ్యే చ వారాహం స్కాందవామనే,
కౌర్మం మాత్స్యం గారుడం చ బ్రహ్మాండం చేతి నామతః.2

ఇవి పదునెనిమిది పురాణములు వ్యాసరచితములుగా నున్నవి; మఱియును కాలీపురాణాదులు అనేకములు గలవు;

అవన్నియు ఉపపురాణములు; కొన్ని చోట్ల ఉపపురాణములును పదునెనిమిదిగా చెప్పఁబడినవి; అయినను, ఆ నియమము లేదు; ఉపపురాణములు అనేకములు గలవు. భాగవతములు రెండు—మొదటిది వైష్ణవభాగవతము, రెండవది దేవీభాగవతము; రెండింటికిని సమానసంఖ్య అష్టాదశసహస్రగ్రంథము, రెంటికిని ద్వాదశస్కంధములు గలవు; అయిన, వీనిలో ఒకటి పురాణము, ఇంకొకటి ఉపపురాణము; వ్యాసకృతములగుటవలన రెండును ప్రమాణములు.

ఎట్లు పురాణములు వ్యాసుఁడు చేసియున్నాఁడో, అట్లు కొన్ని ఉపపురాణములును వ్యాసుఁడు చేసియున్నాఁడు; మఱి యును కొన్ని ఉపపురాణములు పరాశరాదులయిన సర్వజ్ఞ మునులు చేసియున్నారు; గనుక ఉపపురాణములును ప్రమాణ ములు; ఉపనిషత్తుల యభిప్రాయమేది గలదో, అదియే పురా ణోపపురాణములదిగా నున్నది; ఇది ముందు ప్రతిపాదించు చున్నాము.

344 న్యాయవైశేషికసూత్రములఫలము

పంచాధ్యాయరూపమయిన న్యాయదర్శనము గౌతమ ముని చెప్పియున్నాఁడు; వానిలో యుక్తి ప్రధానముగా నున్నది; యుక్తిచింతనమువలన పురుషునకు తీవ్రబుద్ధియయి నప్పుడు మననముచేయుటయందు సమర్థుఁడగును; కనుక యుక్తి ప్రధానమైన న్యాయసూత్రమునకును మననముద్వారమున వేదాంతజన్యజ్ఞానమే ఫలముగా నున్నది. [ఈయర్థము న్యాయ పారంగతులగు భట్టాచార్యులు వ్రాసియున్నారు]

మఱియు కణాదుఁడనుముని దశాధ్యాయరూప వైశేషిక దర్శనము చెప్పియున్నాఁడు; దీనికిని న్యాయమందంత ర్భావము గలదు.

345. మీమాంసాసంకర్షణకాండములఫలము.

మీమాంసలు రెండువిధములున్నవి—మొదటిది ధర్మ మీమాంస[1] రెండవది బ్రహ్మమీమాంస; ధర్మమీమాంస ద్వాదశాధ్యాయములు జైమిని దానికిఁ కర్త, కర్మానుష్ఠానప్రకారము దానియందు ప్రతిపాదింపఁబడినది; కాఁబట్టి విధిపూర్వకకర్మ మందు ప్రవృత్తి ధర్మమీమాంసకు ఫలము; కర్మముచే అంతఃకరణశుద్ధిద్వారమున జ్ఞానమయి, దానివలన మోక్షమగుచున్నది.

ఆ ధర్మమీమాంస ద్వాదశాధ్యాయియందు పరస్పర భేదము గలదు; అది గహనముగా నున్నది. మఱియును సంకర్షణ కాండము పంచాధ్యాయరూపమయినది జైమిని చేసినాఁడు; దానియందు ఉపాసన చెప్పఁబడినది; దానికిని ధర్మమీమాంస యందు అంతర్భావముగా నున్నది.

అట్లు బ్రహ్మమీమాంసకు నాలుగు అధ్యాయములు గలవు; దానికిఁ కర్త వ్యాసుఁడు; ప్రతిఅధ్యాయమునకు నాలుగు నాలుగు పాదములు గలవు; వానిలో—

(1) సకలోపనిషద్వాక్యములు బ్రహ్మమును ప్రతిపాదించు చున్నవి; అన్యమును గాదు; ఈయర్థము ప్రథమాధ్యాయమందు చెప్పఁబడినది.

---

1 దేనియందు ధర్మవిచారము గలదో, ఆది ధర్మమీమాంస, దేనియందు బ్రహ్మవిచారము గలదో, ఆది బ్రహ్మమీమాంస. ధర్మమీమాంసను పూర్వమీమాంసయని, బ్రహ్మమీమాంసను ఉత్తరమీమాంసయని చెప్పుదురు.

(2) ఉపనిషద్వాక్యములందు మందబుద్ధిపురుషునకు పరస్పరము విరోధము ప్రతీతమగును; తత్పరిహారసంగతి ద్వితీయాధ్యాయమందు చెప్పఁబడినది.

(3) జ్ఞానముయొక్కయు, ఉపాసనయొక్కయు సాధన విచారము తృతీయాధ్యాయమందు చెప్పఁబడినది.

(4) జ్ఞానోపాసనలయొక్కఫలము చతుర్థాధ్యాయమందు చెప్పఁబడినది.

ఈ బ్రహ్మమీమాంసరూప శారీరకశాస్త్రమే సర్వశాస్త్రములందు ప్రధానము; ముముక్షువునకు ఈశాస్త్రమే ఉపాదేయము; తద్వ్యాఖ్యానరూపములయిన గ్రంథములు [1] నానాగానున్నవి; అందు శ్రీశంకరకృత [2] భాష్యరూపమయిన వ్యాఖ్యానమే ముముక్షువునకు శ్రోతవ్యము; తద్జ్ఞానమువలన మోక్షఫలము స్పష్టముగానే యున్నది.

---

1 శంకరాచార్య రామానుజమధ్వభాస్కరాచార్య విష్ణుస్వామివిజ్ఞానేంద్రభిక్షునీలకంఠులు మొదలగువారిచే చేయఁబడిన భాష్యరూపవ్యాఖ్యానములు.

2 ఇచ్చట భాష్యశబ్దముచేత శ్రీమద్వ్యాసముసీంద్రకృత 555 బ్రహ్మసూత్రములమీఁద శ్రీశంకరాచార్యులచేత మఱియు వారిశిష్యప్రశిష్యులచేత చేయఁబడిన భాష్యవ్యాఖ్యానములయొక్క గ్రహణము గలదు; ఇవి సకలవ్యాఖ్యానములు అద్వైతప్రతిపాదకములుగా నుండుటవలన వానియొక్క నామములుమాత్రము క్రిందవ్రాసినప్రకారముగ పంచదశితృప్తిదీపమందు వ్రాయఁబడినవి.

శ్రీశంకరాచార్యుఁడు బ్రహ్మసూత్రముమీఁద శారీరకభాష్యము. గ్రంథసంఖ్య పదివేలు.

శ్రీపద్మపాదాచార్యుఁడు శారీరకభాష్యముమీఁద విజయాభిదండిని ఆగ్నేయ్యర్పణమై, విద్యమానముగ పంచపాదిక ఐదువేలుఐదునూరు.
శ్రీప్రకాశాత్మచరణుఁడు పంచపాదికమీఁద వివరణము పదినాలుగువేలు.
ఒకానొకసన్న్యాసి వివరణముమీఁద సందీపనము ఇరువదిఐదువేలు.
వాచస్పతిమిశ్రుఁడు శారీరకభాష్యముమీఁద భామతీనిబంధము పదిరెండువేలు.
గంగాధరస్వామి భామతీనిబంధముమీఁద కల్పతరువు పదినాలుగువేలు.
అప్పయ్యదీక్షితుఁడు కల్పతరువుమీఁద పరిమళము యిరువదివేలు.
ఒకానొకసన్న్యాసి శారీరకభాష్యముమీఁద బ్రహ్మవిద్యాభరణము ఇరువదియాఱువేలు.
ఆనందగిరి శారీరకభాష్యముమీఁద ఆనందగిరీయము పదునెనిమిదివేలు.
రామాశ్రముఁడు శారీరకభాష్యముమీఁద రత్నప్రభ పదకొండువేలు.
సర్వజ్ఞాత్ముని శారీరకభాష్యముమీఁద సంక్షేపశారీరకము రెండువేలు ఐదునూరు.
మధుసూదనస్వామి సంక్షేపశారీరకముమీఁద టీక పదినైదువేలు.
రామాశ్రముఁడు సంక్షేపశారీరకముమీఁద టీక పదిరెండువేలు.
మధుసూదనస్వామి సూత్రభాష్యముమీఁద కల్పలత నాలుగువేలు ఐదునూరు.
రామాశ్రముఁడు బ్రహ్మసూత్రముమీఁద రామాశ్రమి ఆఱువేలు.
నారాయణభట్టుఁడు బ్రహ్మసూత్రముమీఁద సూత్రవృత్తి నాలుగువేలు.
అప్పయ్యదీక్షితుఁడు బ్రహ్మసూత్రముమీఁద సూత్రవృత్తి రెండువేలు.
శంకరానందుఁడు బ్రహ్మసూత్రముమీఁద సూత్రవృత్తి వేయిఐదునూరు. ఇదిగాక అధికరణసూత్రము 400

346. స్మృత్యాదిగ్రంథములకు కర్తలు మఱియు ప్రయోజనము.

మన్వత్రివిష్ణుహారీతా యాజ్ఞవల్క్యోఽపి చాంగిరాః,
ధాతాతపో వసిష్ఠశ్చ కాత్యాయనబృహస్పతీ 1
గౌతమశ్శంఖలిఖితౌ వ్యాసో దేవలనారదౌ,
శుక్రాపస్తంబసంవర్తాః దక్షశ్చ స్మృతికారకాః. 2

ఇత్యాదులు సర్వజ్ఞులుగా నున్నారు; వారు వేదాను సారముగా స్మృతులను గ్రంథములను చేసియున్నారు; వానిని ధర్మశాస్త్రమందురు; వానిలో వర్ణాశ్రమములయొక్క కాయిక వాచికమానసిక ధర్మములు చెప్పఁబడియున్నవి; వానికిని అంతఃకరణశుద్ధివలన జ్ఞానమయి, మోక్షమే ప్రయోజనముగా నున్నది; అట్లు వ్యాసుఁడు మహాభారతము, మఱియు వాల్మీకి రామాయణము చేసియున్నారు; వానికిని ధర్మశాస్త్రమందు అంతర్భావము గలదు.

మఱియు దేవతారాధనముకొఱకు మంత్రశాస్త్రము గలదు; దానికిని ధర్మశాస్త్రమందంతర్భావము గలదు. అట్లు సాంఖ్యశాస్త్రము, యోగశాస్త్రము, వైష్ణవతంత్రము, శైవ తంత్రము మొదలగునవి ధర్మశాస్త్రమునకు అంతర్భూతములు;

విద్యారణ్యస్వామి అధికరణసూత్రమిూఁద అధికరణసూత్రటీక నాలుగువేలు.

రఘునాథపండితుఁడు బ్రహ్మసూత్రమిూఁద శంకరపాదభూషణము ఇరువదివేలు.

వీలయన—వీనియందును [1] మానసధర్మములయొక్క నిరూపణము గలదు.

347. సాంఖ్యశాస్త్రముయొక్క ఫలము

సాంఖ్యశాస్త్రము ఆఱుఅధ్యాయములు కపిలమునిచేసినాఁడు; దానియొక్క ప్రథమాధ్యాయమందు విషయనిరూపణము, ద్వితీయాధ్యాయమందు మహత్తత్త్వాహంకారాదులయిన ప్రధానకార్యములు, తృతీయాధ్యాయమందు వైరాగ్యము, చతుర్థాధ్యాయమందు విరక్తులఆఖ్యాయిక, పంచమాధ్యాయమందు పరపక్షఖండనము, షష్ఠాధ్యాయమందు సకలార్థసంగ్రహము చెప్పఁబడియున్నది

ప్రకృతిపురుషుని వివేకమువలన పురుషుని ఆసంగజ్ఞానము సాంఖ్యశాస్త్రమునకు ప్రయోజనము గలదు; దానికిని త్వంపదలక్ష్యార్థశోధనముద్వారమున మహావాక్యజన్య జ్ఞానమందుపయోగమగుటవలన మోక్షమే ఫలము.

348. యోగశాస్త్రముయొక్క ఫలము, మఱియు శారీరకముతో అవిరోధము.

యోగశాస్త్రము నాలుగుపాదములు గలదిగా నున్నది; పతంజలి దానికర్త, ఆ పతంజలి శేషునియవతారముగానున్నాఁడు; ఒకఋషి సంధ్యోపాసనము చేయుచుండఁగా వానియంజలియందు ప్రకటమయి, భూమిమీఁద పడెను; కనుక వానికి పతంజలియని పేరు; వానిచేత శరీరముయొక్క రోగరూపమలము దూరముచేయుటకొఱకు చికిత్సాగ్రంథము చేయఁ

1 ఉపాసనారూపధర్మము.

బడియున్నది; మఱియు అశుద్ధశబ్దోచ్చారణరూపమయిన వాఙ్మలనివృత్త్యర్థము పాణినిసూత్రములకు భాష్యము చేయఁబడియున్నది;

అట్లు విక్షేపరూపాంతఃకరణమలనివృత్త్యర్థము వాఁడు యోగసూత్రములను చేసియున్నాఁడు; అచ్చట ప్రథమపాదమందు చిత్తవృత్తినిరోధరూపమయిన సమాధి, మఱియు తత్సాధనములయిన అభ్యాసవైరాగ్యాదులు చెప్పియున్నాఁడు; అట్లు విక్షిప్తచిత్తునకు యమనియమాదిసమాధిసాధనములయిన అష్టాంగములు ద్వితీయపాదమందు చెప్పియున్నాఁడు; తృతీయపాదమందు యోగముయొక్కవిభూతి, చతుర్థపాదమందు యోగఫలమయినమోక్షము చెప్పియున్నాఁడు.

ఈరీతిగా యోగశాస్త్రమును జ్ఞానసాధననిదిధ్యాసనసంపాదనద్వారమున మోక్షమునకు హేతువుగా నున్నది.

శారీరకసూత్రమందు సాంఖ్యయోగఖండనము ఏది చేయఁబడినదో, దానికి వీనివ్యాఖ్యానములలో ఎచ్చట ఉపనిషత్తులతో విరోధము గలదో, ఆ భాగముమాత్రమే విషయము, మూలసూత్రము విషయము గాదు; "ఆత్మభేదో జగత్సత్యమిత్యాశోఽన్య ఇతి చేత్త్రయమ్, త్యజ్యతే తైస్తదా సాంఖ్యయోగవేదాంతపద్ధతిః" । పం. ద

న్యాయవైశేషికమతఖండనమును విరుద్ధవ్యాఖ్యానమాత్రవిషయకము, అనార్థవిషయకము గాదు.

349. పాంచరాత్రపాశుపతతంత్రములఫలము.

నారదుఁడు పాంచరాత్రమనుతంత్రము చేసియున్నాఁడు; దానిలో వాసుదేవునియందు అంతఃకరణస్థాపనము చెప్పు

చున్నాఁడు; దానికిని అంతఃకరణస్థిరతాద్వారమున జ్ఞానమువలన మోక్షఫలము సకలవైష్ణవగ్రంథములు పాంచరాత్రమందంత రూఢములుగాను, ఆ పాంచరాత్రము ధర్మశాస్త్రమున నంత రూఢముగాను ఉన్నది.

అట్లు పాశుపతతంత్రమందు పశుపతియొక్క ఆరాధనము చెప్పఁబడియున్నది; దానికి కర్త పశుపతి, దానికిని అంతఃకరణనిశ్చలతాద్వారమున జ్ఞానమువలన మోక్షఫలముగానున్నది; మఱియు దానికి ధర్మశాస్త్రమందు అంతర్భావముగనున్నది.

అట్లు గణేశదేవీసూర్యోపాసనబోధకమయిన గ్రంథమునకును చిత్తనిశ్చలతాద్వారమున జ్ఞానమువలన మోక్షఫలముగా నున్నది; మఱియు వానికన్నిటికిని ధర్మశాస్త్రమందంతర్భావముగా నున్నది.

350. వామమార్గము.

దేవ్యుపాసనాబోధకములయిన గ్రంథములందు రెండు సంప్రదాయములు గలవు—మొదటిది దక్షిణసంప్రదాయము, రెండవది ఉత్తరసంప్రదాయము; దానిని వామమార్గమందురు; వీనిలో దక్షిణసంప్రదాయమురీతిగా ఉపాసన ఏది చెప్పఁబడినదో, అది ధర్మశాస్త్రమున నంతరూఢముగా నున్నది; మఱియు వామమార్గము ధర్మశాస్త్రముతో విరుద్ధమగుటవలన అప్రమాణముగాను ఉన్నది.

యద్యపి వామతంత్రమును శ్రీశివుఁడు చెప్పియున్నాఁడు; తథాపి సకలవేదశాస్త్రములతో విరుద్ధమగుటవలన ప్రమాణముగాదు; ఎట్లు విష్ణువు బౌద్ధావతారమందు చెప్పిన

నాస్తికగ్రంథము వేదవిరుద్ధమగుటవలన అప్రమాణమో, అట్లే శివప్రోక్తవామతంత్రమును అత్యంతవిరుద్ధమగుటవలన అప్రమాణముగా నున్నది

ఆ మతమందు మదిరాదులయిన అత్యంతాశుద్ధపదార్థములయొక్క గ్రహణము చెప్పఁబడియున్నది; మఱియు లోకవంచనకొఱకు అత్యంతమలినపదార్థములకు ఉత్తమపదార్థముల పేళ్లు చెప్పఁబడియున్నవి—

మాంసమునకు పేరు శుద్ధము, మదిరకుపేరు తీర్థము, మదిరాపాత్రకుపేరు పద్మ, మద్యవిక్రయికిపేరు దీక్షితుఁడు, ఉల్లిగడ్డపేరు వ్యాసుఁడు, తెల్లగడ్డపేరు శుకదేవుఁడు; అట్లు వేశ్య, దాసి, చర్మకారిణి, చాండాలి వీరిపేళ్లు ప్రయాగి, కాశి అని చెప్పియున్నారు; మఱియు శైవప్రపంచక్రమందుండు చండాలాదులకుపేళ్లు బ్రాహ్మణులని, అత్యంతవ్యభిచారిణి యోగిని యని, వ్యభిచారి యోగియని చెప్పుచున్నారు; వారివ్యవహారము నిషిద్ధముగా నుండును—

పూజాసమయమందు అనేకదోషవత్ స్త్రీలను ఉత్తమస్త్రీ యని యంగీకరింతురు; జాతిచాండాలిని, అత్యంతవ్యభిచారిణిని, రజస్వలను దేవీబుద్ధిచేత పూజించుచున్నారు; దానియొక్క ఉచ్ఛిష్టమదిరను పానముచేయుదురు; అధికమదిరాపానమువలన వమనముచేసిన, దానిని నేలమీఁద పడనియ్యరు; మఱేమనఁగా— ఆచార్యసహితముగా సకలభక్తజనులు చేతులు చాఁచి, పైపైననే భక్షించివేయుదురు; వమనమును శైవరి యందురు; మఱియు నీచస్థానములో జిహ్వ తగిల్చి, మంత్రజపము చేయుదురు.

వారిమతప్రకారముగా దేవీపూజ నింద్యనింద్యమయి నట్టి అనేకవిధములుగా నున్నది; వానియందు పంచదశి, షోడశి అని రెండుపూజలు ప్రధానములుగా నున్నవి; వానిలో పంచదశీపూజయొక్క విధానము వినినచో, సామాన్యజనులకును అసహ్యమగుచున్నది; షోడశీపూజవిధానము వినిన, వామమార్గజనులుదక్క వాంతిచేయనిమనుష్యుడు ప్రపంచమందు ఎవ్వడును ఉండడు.

మదిర, మాంసము, మత్స్యము, ముద్ర, మైథునము ఈ పంచమకారములను భోగమోక్షముకొఱకు సేవించుచున్నారు; ఈమకారములను అప్రసిద్ధనామములతో వ్యవహరింతురు; ఇవి మొదలయిన వామతంత్రముయొక్క సకలవ్యవహారము ఈ లోకమునుండి, పరలోకమునుండి భ్రష్టునిచేయునదిగా నున్నది. కర్ణపిశాచిదోగిఅవధూతగోసాయి సన్నాసి బ్రాహ్మణాదులు వామతంత్రమును సేవింతురు; అయినను, లోకనిందితము, వేదనిందితము అని యెఱిగి, గుప్తముగా నుంచియున్నారు.

ఎక్కువయేమి చెప్పుదును! వామతంత్రరీతిని విని, నీచజనులకును రోమాంచము గలుగును; ఇట్లు సకలనింద్యమార్గములందు వామమార్గము ప్రధానముగానున్నది; ఇట్టి అతినీచవ్యవహారము వ్రాయుటకు యోగ్యము గాదు; దిగ్దర్శనమాత్రము చేసితిమి.

సారాంశము—వామతంత్రము అన్నివిధములను త్యాజ్యముగా నున్నది.

351. నాస్తికమతము.

అట్లు నాస్తికమతమును త్యాజ్యముగా నున్నది; నాస్తికులు ఆఱువిధములు—మాధ్యమికుడు, యోగాచారుడు,

సౌత్రాంతికుఁడు, వైభాషికుఁడు, చార్వాకుఁడు, దిగంబరుఁడు ఈ షడ్విధనాస్తికులు వేదమును ప్రమాణముగా నంగీకరింపరు; వీరలకు పరస్పరము విలక్షణములయిన సిద్ధాంతములు గలవు—

(1) మాధ్యమికుఁడు శూన్యవాది.

(2) యోగాచారమతమందు సకలపదార్థములు విజ్ఞానమునకన్న భిన్నములుగావు, విజ్ఞానమే పరమతత్త్వము, ఆ విజ్ఞానము క్షణికము.

(3) సౌత్రాంతికమతమందు విజ్ఞానముయొక్క-ఆకారము బాహ్యపదార్థజ్ఞానములేక గాదు; కాఁబట్టి విజ్ఞానమువలన బాహ్యపదార్థములయొక్క అనుమాన మగును; ఈరీతిగా బాహ్యపదార్థము అనుమాన ప్రమాణమునకు విషయము; ప్రత్యక్షము గాదు; స్థిరమును గాదు; మఱేమనఁగా—సకలపదార్థములు క్షణికములుగా నున్నవి.

(4) వైభాషికమతమందు బాహ్యపదార్థము క్షణిక మేమోయున్నది; అయిన, ప్రత్యక్ష ప్రమాణమునకు విషయము.

(5) చార్వాకమతమందు పదార్థము క్షణికముగాదు; అయిన, వానిమతమందు దేహమే ఆత్మ.

(6) దిగంబరమతమందు దేహము ఆత్మగాదు; ఆత్మ, దేహముకన్న భిన్నముగా నున్నాఁడు; అయినను, దేహముయొక్క-పరిమాణ మెంతో, అంతే ఆత్మయొక్క-పరిమాణము.

ఈరీతిగా ఈమతములలో తమలోతమకు భేదము

లున్నవి; ఈ షడ్విధమతములు సర్వథా త్యాజ్యమగుటవలన వీనియొక్క ఉపపాదనము, ఖండనము విశేషముగా వ్రాయ లేదు.

పయిఁజెప్పిన నాలుగుమతములు సుగతునివి, యద్యపి ఆ సుగతుఁడు విష్ణ్వవతారముగా నున్నాఁడు; కనుక వానిమత ములు యంగీకరించుట యోగ్యము; తథాపి ఆ యవతారము విప్రలిప్సార్థమే అయినది; అందువలన విప్రలిప్సకొఱకు రచిత మయిన వానిమతములును త్యాజ్యములుగా నున్నవి.

352. సాహిత్యాదికములయొక్క తాత్పర్య పూర్వకమైన తర్కదృష్టిసారగ్రాహి నిశ్చయము.

వామమార్గముయొక్కయు, నాస్తికమతముయొక్కయు గ్రంథములు సంస్కృతవాణీరూపముగా నుండినను, అవి వేద బాహ్యములగుటవలన వేదానుసారి విద్యాప్రస్థానములు పదు నెనిమిదని చెప్పఁబడినది.

మతీయును మమ్మటాదులచేత ఏ సాహిత్యగ్రంథములు [1]చేయఁబడియున్నవో, వానికిని కామశాస్త్రము దంతర్భావము గలదు. అట్లు సకలకావ్యములకును కొన్నిటికి [2] కామ శాస్త్రమందు కొన్నిటికి [3] ధర్మశాస్త్రమందు అంతర్భావముగా నున్నది.

---

1 అలంకారగ్రంథములు.

2 నాయికాభేదరసభేదప్రతిపాదకమైన కావ్యగ్రంథములందు.

3 భగవచ్చరిత్రము వర్ణించు కావ్యగ్రంథములందు.

ఈరీతిగా అష్టాదశ విద్యలప్రస్థానములు, సకలములును బ్రహ్మజ్ఞానమువలన మోక్షమునకు హేతువులుగా నున్నవి; కొన్ని జ్ఞానమునకు [1] సాక్షాద్ధేతువులు, కొన్ని పరంపరగా హేతువులు; ఇట్లు తర్కదృష్టి సకలశాస్త్రములయొక్క అభిప్రాయనిశ్చయము చేసినాఁడు; యద్యపి ఉత్తరమీమాంసతక్కఁదక్కినసకలశాస్త్రములు జిజ్ఞాసువునకు త్యాజ్యములుగా నున్నవి; ఈసంగతి శారీరకమందుసూత్రకారభాష్యకారులు ప్రతిపాదించి యున్నారు; కావున అన్యశాస్త్రములును మోక్షోపయోగమనుట సంభవింపదు; తథాపి సారగ్రాహి [2] దృష్టిగా తర్కదృష్టిచేత ఈ సారనిశ్చయము చేయఁబడినది.

---

1 క్షుధాక్రాంతుని క్షుధను నివర్తించి, తృప్తిచేయుటకు పక్వమగు అన్నమే సాక్షాత్సాధనము, వ్యవసాయము మొదలగునవి పరంపరాసాధనముగా నున్నట్లు అజ్ఞానము నివర్తించి, ఆత్మానుభవతృప్తినిచ్చుటకు కొన్నిగ్రంథములు నామమును, ధ్యానమును, కర్మమును బోధించెడు, అవి పరంపరాసాధనములుగానున్నవి; మఱియుం కొన్నిగ్రంథములు జ్ఞానమును బోధించెడు అవి సాక్షాత్సాధనములుగా నున్నవి.

2 ఒకానొక సారగ్రాహకపండితుని వచనము—

భక్తిర్జ్ఞానే యత్ర విష్ణోర్యత్ర వేదాః పరాప్రమా,
మతాని తాని సర్వాణి జీవోద్ధారస్య హేతవః. 1

భావార్థము—ఎవరిమతములందు వ్యాపకపరమాత్మయొక్క భక్తి, లేక జ్ఞానము గలదో, మఱియును ఎవరిమతములందు వేదము పరమప్రమాణము గలదో, అవన్నియుం సన్మతములుగా నున్నవి; అవి సాక్షాత్తుగా, లేక పరంపరగా జీవోద్ధారమునకు హేతువులుగా నున్నవి.

353. తర్క-దృష్టికి అన్యవిద్వాంసులతో మేలనము.

గురుద్వారమున విన్న యర్థమందు బుద్ధిస్థిరతకొఱకు సకలశాస్త్రముల యభిప్రాయము విచారించినను, మరల సందేహము కలుగుచున్నది; అదేమనఁగా—శాస్త్రములయభిప్రాయము నేను నిశ్చయించితిని, అదేనా? కాదా? [తర్క-దృష్టి కనిష్ఠాధికారి యగుటవలన పలుమాఱు కుతర్కముచేత సందేహము పుట్టుచున్నది] ఈ సందేహనివృత్తికొఱకు అన్యవిద్వాంసులనిశ్చయముతో తననిశ్చయమును సరిచూచుటకు పోయెను

విద్వజ్జనులదర్శనమయినప్పుడు తర్క-దృష్టిచేత సకలశాస్త్రములయొక్క ఏకవాక్యతారూపమయిన తనయభిప్రాయము నివేదింపఁబడినది; అది విని; సాధుజనులు సన్తానించి, పరమాహ్లాదయుక్తులై యనుచున్నారు—నాయనా! నీవు ఏ యభిప్రాయము ఎఱిఁగితివో, అది యథార్థముగా నున్నది; నీవు ధన్యుఁడుగా నున్నావు; నీవు సాక్షాత్పరబ్రహ్మముగా నున్నావు.

354. జ్ఞానికి ఇచ్ఛాసంభవముయొక్కయు, సంభవముయొక్కయు అభిప్రాయము.

జ్ఞానియొక్క సకలవ్యవహారము అజ్ఞానివ్యవహారమువలె ప్రారబ్ధాధీనముగా నున్నది; ప్రారబ్ధబలమువలన జ్ఞానికిని ఇచ్ఛ సంభవించును; అయిన, కొన్ని చోట్ల శాస్త్రమందు ఇట్లు వ్రాయఁబడియున్నది—"జ్ఞానికి ఇచ్ఛ కలుగదు" దానియందు జ్ఞానియొక్క-అంతఃకరణము పదార్థేచ్ఛారూపపరిణామమును పొందదను నభిప్రాయము లేదు; ఏలయన— అంతఃకరణమునకు ఇచ్ఛాదికము సహజధర్మముగా నున్నది; యద్యపి అంతఃకరణము భూతములసత్త్వగుణముయొక్క కార్యమని చెప్పఁబడియున్నది;

తథాపి రజోగుణతమోగుణ సహితమయిన సత్త్వగుణము యొక్క కార్యముగా నున్నది; కేవలసత్త్వగుణకార్యము గాదు; కేవలసత్త్వగుణకార్యమయినట్టయిన, చలస్వభావము అంతఃకరణమునకు కాఁగూడదుగదా! మనోరాజ్యకామక్రోధాదులయిన రాజసవృత్తులు, మఱియు మూఢతాది తామసవృత్తులు కాఁగూడదు గదా! అగుచునే యున్నవి; దానివలన నది కేవల సత్త్వగుణకార్యము గాదని సిద్ధమే

అప్రధానరజోగుణతమోగుణసహితమయి, ప్రధానసత్త్వ గుణవంతములయినభూతములవలన అంతఃకరణము పుట్టుచున్నది; కావున అంతఃకరణమందు మూఁడుగుణములు గలవు; ఆ మూఁడు గుణములు సర్వపురుషులయొక్క అంతఃకరణములందు సమాన ములు గావు, న్యూనాధికములుగా నున్నవి; కనుక గుణముల న్యూనాధికతవలన సర్వపురుషులకు పరస్పరము విలక్షణస్వభావ మగుచున్నది; కాఁబట్టి ఎవివఱకు అంతఃకరణము గలదో, అది వఱకు రజోగుణపరిణామ మయిన ఇచ్ఛయొక్క అభావము ఘటిల్లదు.

ఇట్లుండఁగా జ్ఞానికి ఇచ్ఛయగుట లేదని చెప్పుచున్నారు; కనుక దానియభిప్రాయము ఇట్లు ఎఱుఁగవలెను—అజ్ఞాని జ్ఞాను లిద్దఱికిని ఇచ్ఛయో, సమానము; అయిన, అజ్ఞాని ఇచ్ఛాదులను ఆత్మధర్మమని తెలియును; జ్ఞాని, ఆత్మధర్మమని తెలియఁడు; కామసంకల్పసందేహరాగద్వేషశ్రద్ధాభయలజ్జేచ్ఛాదులు అంతఃకరణపరిణామములగు అంతఃకరణమురయొక్క ధర్మములని తెలిసి కొనును.

ఈరీతిగా ఇచ్ఛాదులయినను, అవి జ్ఞాని ఆత్మధర్మములని ఎఱుఁగఁడు; కాఁబట్టి జ్ఞానియందు ఇచ్ఛాఽభావము చెప్పి

యున్నారు; అట్లు మనోవాక్కాయములచేత వీ వ్యవహారమును చేయునో, అంతయు జ్ఞానికి ఆత్మయందు ప్రతీతముగాదు; అయిన "సకలక్రియ మనోవాక్కాయములం దుండును, ఆత్మ అసంగుఁడు" అనునిది జ్ఞానియొక్క నిశ్చయము; ఈకారణము వలన శ్రుతియందు చెప్పఁబడినది—"జ్ఞానమునకనంతరము వర్తమానశరీరమందు చేసిన శుభాశుభకర్మములయొక్క, మఱియు వానిఫలమయిన పుణ్యపాపములయొక్క సంబంధము జ్ఞానికి సంభవింపదు."

ఈరీతిగా ప్రారబ్ధబలమువలన అజ్ఞానికి వలె సకలవ్యవహారమును, తదిచ్ఛయు జ్ఞానికి సంభవించుచున్నది.

355. శుభసంతతి రాజప్రసంగము.

శుభసంతతి యను రాజునువిడిచి, ముగ్గురుకొడుకులు వెడలిపోయిరి; ఆ సంగతి పూర్వము చతుర్థతరంగమునందు చెప్పితిమి; ఇప్పుడు తండ్రియొక్క ప్రసంగము చెప్పుచున్నాము—

ముగ్గురుపుత్రులు ఇంటినుండి వెడలినపిమ్మట రాజునకు తీవ్రవైరాగ్యాభావమువలన తద్వియోగజన్యదుఃఖము బహుళముగా ఆయెను; అట్లు మందవైరాగ్యమగుటవలన విషయసుఖమును గానేరదు; పుత్రులు వెడలిపోవుటవలన [అధికారియభావమువలన] శూన్యమయిన రాజ్యమును విడువశక్యముగాదు; తీవ్రవైరాగ్యముండినయెడ, శూన్యరాజ్యమునేని విడిచిపోవుచుండెను; ఈరీతిగా రాజునకు సర్వప్రకారములను దుఃఖమాయెను.

మందవైరాగ్యముయొక్క ఫలము విషయోపభోగమందనాసక్తి, మఱియు ఉపాస్యమునందు జిజ్ఞాస అందురు; అట్టియవ

స్థను రాజు పొందెను; పిదప, ఉపాస్యదేవతలు అనేకములు శ్రవణమందు వచ్చుటవలన ఏదేవతను ఉపాసన చేయవలయును? ఉత్తముఁడయిన దేవుఁడెవఁడు? ఇది రాజునకు తెలియకయుండెను; కనుక రాజు, ఒకనాఁడు పండితజనులసభచేసి, ఉపాస్యదేవతయొక్క నిర్ణయము చేయుటకొఱకు వారిని ప్రశ్న చేసెను—

356. రాజుయొక్కప్రశ్న.

ఎవఁడు నిద్రింపఁడో, ఎల్లప్పుడు మేలుకొనియుండునో, అట్టిదేవుఁ డెవ్వఁడు?

357. విష్ణూపాసకులయుత్తరము.

ఆ రాజుయొక్కప్రశ్నవిని, ఆ సభాసదులనుండి ఒకవైష్ణవుఁడు పురస్సరుఁడై, భాషణమునకు ఆరంభించెను— ఓరాజా! ఉత్తమదేవుని చెప్పుచున్నాను; వినుము.

ఎవ్వఁడు శ్యామసుందరవిగ్రహుఁడు పీతాంబరధరుఁడయి హస్తముల శంఖచక్రగదాపద్ముల ధరించియుండు ఎవ్వనికంఠంబున వైజయంతీమాలయు, వక్షంబునఁ గౌస్తుభంబును, శ్రీవత్సలాంఛనంబును వెలుంగుచుండు, ఎవ్వని చరణనఖరంబునుండి త్రైలోక్యపావనియగు గంగప్రవహించు, ఎవ్వని చరణధూళిని శివవిరించిప్రముఖులగు సురవరులు నిరంతరము గోరుచుందురు; మఱియు నెవ్వఁడు భక్తవత్సలుఁ డెవ్వఁడు దీనదయాళుఁ డెవ్వఁడనాథనాథుఁ డెవ్వఁడు సర్వజ్ఞుఁ భక్తకార్యకల్పద్రుమ వేదాంతవేద్యుఁడు, త్రిభువనవంద్యుఁడు అట్టి శ్రీవిష్ణువొక్కఁడే.

శ్రీవిష్ణువు సకలదేవతలలో శ్రేష్ఠుఁడనుటను నృసింహతాపనీయ గోపాలతాపనీయాద్యుపనిషత్తులు భారతభాగవత

రామాయణపద్మపురాణాదులు నిరూపించుచున్నవి; అద్దేవదేవుని స్తోత్రము చేయుచుచేయుచు, వేదములు నేతినేతియని చెప్పుచున్నవి; మఱియును ఈయనంతుని మాహాత్మ్యమును బొగడుచుఁబొగడుచు సహస్రముఖుండగు శేషుఁడు తననాలుకలు ద్విగుణితంబులయినను, అంతము తెలియఁజాలకున్నాఁడు; అమ్మహాత్ముని చరిత్రములు గానముచేయుచు నారదతుంబురప్రభృతులు కృతకృత్యులయిరి; ఇట్టిదేవుఁడు ఒకవిష్ణువే.

ఓరాజా! శ్రేష్ఠదేవుఁడగు విష్ణువు ఒకఁడె సకలసురవర సేవ్యుఁడు, వానితో సమానుఁ డెవ్వఁడులేఁడు, యద్యపి శివుఁడు విష్ణుభక్తుఁడుగా నున్నాఁడు; కనుక వాఁడును శ్రేష్ఠుఁడు; తథాపి సేవ్యునియోగ్యత సేవకునకు రాదు; ఇదియునుగాక శివుఁడు అమంగళరూపమును ధరించి, డమరుగజచర్మాస్థినరకపాలాద్యమంగలపదార్థములను ధరించి, ప్రేతన్యాయమున శ్మశానమందు వర్తించుచున్నాఁడు; ఎద్దుమీఁదఎక్కుచున్నాఁడు; కాఁబట్టి శివుఁడు సర్వథా త్యాజ్యుఁడుగా నున్నాఁడు.

మంచిది, వానిపుత్రుఁడు గజాననుఁడు, వాఁడయిననేమి! సాఁతోత్తు నరపశువు—వీనుగువంటిముఖము,మూషికవాహనము; దేవియయిననో యేమి! కేవలము అశుచితయొక్కఁగని, ఎవ్వనికి అత్యంతదుర్గతీచ్ఛ గలదో, వాఁడు దేవ్యుపాసన చేయవలయును; సుజ్ఞుఁడయినవాఁడు ఎప్పటికిని దానిమార్గమునకుఁ బోఁడు; సూర్యుఁడయిననో యేమి! ప్రాతఃకాలమునుండి ఇంకొక ప్రాతఃకాలమునఱకు తిరుగుచుండును; క్షణమాత్రవిశ్రాంతి లేదు; వానిభక్తుఁడైనప్పుఁడు వానివెంబడి పరుగెత్తిపోవలసివచ్చును; వానికి విశ్రాంతి ఎక్కఁడ?

మంచిది, స్మార్తజనులు అయిదుదేవతలను సమానులని యెఱిఁగి, ఉపాసన చేయుచున్నారు; వారితోసమానులయిన మూఢులెవ్వరును లేరు; వీలయన—అమంగళరూపులగు, అశుచిరూపులగు దేవతలను అత్యంతశుచి, ఉత్తమోత్తముఁడగు పరమాత్మునితో సమానులుగా నెఱుఁగుట కేవలమూర్ఖలక్షణమే: శ్రేష్ఠునకు నీచునితో సామ్యము చెప్పుటకన్న వేఱొక పాపము లేదు

358. శైవపండితుని యుత్తరము

వైష్ణవునిచేత శివుఁడు విష్ణుసేవకుఁడని చెప్పఁబడినది విని, ఆ సభలోఁ గూర్చున్న వారయిన శైవజనులకు పరమక్రోధ మాయెను; అప్పుడు ఆ శివభక్తులలో ఒకపండితుఁడు పురస్సరుఁడై, భాషణమున కారంభించెను—

ఓరాజా! వినుము—ఓరీ! భక్తుఁడు వేదేది గోరుచున్నాఁడో, శివుఁడు అదంతయు ఇచ్చుచున్నాఁడు; ఇట్లు శివసమాన దాత ఎచ్చోఁడుచెప్పు? విష్ణువునకు ఇంతవైభవము ఎక్కడనుంచి వచ్చెను? హరికి ఏయైశ్వర్యము వైష్ణవునిచేత చెప్పఁబడినదో, ఆ సకలవైభవము శివునిచేత ఇయ్యఁబడినది. శివుఁడు ఏలాగుననున్నాఁడు; చూఁడుము—హరివిరించ్యాదులకు సకలవైభవము నొసంగి, తాను భస్మచర్చితుఁడై [1] కూర్చున్నాఁడు.

---

1 మహాదేవుఁడు ఆత్మారాముఁడగుటవలన సర్వపదార్థములందు సమబుద్ధి ఆనఁగా—సకలపదార్థములు మిథ్యయను బుద్ధిగలవాఁడు, లేక సకలపదార్థములు బ్రహ్మరూపమను బుద్ధిగలవాఁడు అందువలన ఆ సర్వేశ్వరుఁడు విరక్తుఁడయి, చర్మకపాలాది నింద్యవస్తువులను ధరించుచున్నాఁడు. మహిమ్న స్తోత్రమందు పుష్పదంతాచార్యుఁడు చెప్పుచున్నాఁడు—ఓపరదుఁడా! ఇంద్రాది

ఎవ్వఁడేని ఇట్లనును—"భక్తులకు ఐశ్వర్యమిచ్చి, దరిద్రుఁడైనాఁడాయేమి! దానివలన శివునైశ్వర్యము అంతవంతమని సిద్ధమయినది" ఓరీ! అట్లుగాదు; శివునైశ్వర్యమయిననో, అనంతము; అయిన, భస్మచర్చితుఁడై యుండుట ఎందుకనఁగా—జగద్గురువైన పరమేశ్వరుఁడు జనులకు ఉపదేశించుచున్నాఁడేమనఁగా—సకలైశ్వర్యము అనిత్యము, వైరాగ్యభాగ్యము వంటిది యెభాగ్యము లేదు.

ఇప్పుడు వైష్ణవుఁ డనుచున్నాఁడు—"శివుఁడు చర్మనరకపాలాద్యమంగలపదార్థములను ధరించెను" ఓరీ! దానియభిప్రాయము ఈమూఢుఁ డెఱుఁగడు; ఓరీ! శివుఁడో, సమబుద్ధిపరబ్రహ్మము; వాఁడు ఉత్తమాధమపదార్థముల విచారము చేయఁడు; సకలము సమానమై, యొకపరబ్రహ్మరూపమే యని ఎఱుఁగుచున్నాఁడు; బ్రహ్మభిన్నమని పదార్థానుభవమే శివునికి ఘటిల్లదు; కనుఁ సకలవేదవంద్యుఁడైనవాఁడు ఒకశంకరుఁడే.

శివునియందు ఉచ్చనీచత్వానుభవము కించిన్మాత్రమును లేదు; సర్వులకు సమానుఁడై, సర్వులకు ముక్తియిచ్చుట శివుని

దేవతలు నీభ్రుకుటీరచితులు, ఈయీసమృద్ధులు ధరించుచున్నారు; నీయొద్దనో, ఈటుంబోపకరణము [సాధనము] నందికేశ్వరుఁడు [ఒకఎద్దు] ఖట్వాంగము [ఒకకాష్ఠశస్త్రము] కుఠారము, గజచర్మము, భస్మము, సర్పములు; ఈహేతువులవలన తెలియనగును—స్వాత్మారామపురుషుని విషయరూపమృగజలము భ్రమింపఁజేయదు—

మహోక్షః ఖట్వాంగం పరశురజినం భస్మఫణినః,
కపాలంచేతీయత్తవ వరద తంత్రోపకరణమ్
సురాస్తాంతామృద్ధిం దధతి తు భవద్భ్రూప్రణిహితాం
న హి స్వాత్మారామం విషయమృగతృష్ణా భ్రమయతి. 1

యొక్క ముఖ్యలక్షణము; ఓరీ! కాశీపురియందు ఏ ప్రాణులు చనిపోవుదురో, వారందఱకు అంతకాలమందు ఉపదేశముచేసి, సర్వులకు సమానముక్తి ఇచ్చుచున్నాడు; శివశివయని ఉచ్చారణము ఎవ్వనిముఖమందుఁ గలదో, వాఁడు మరల సంసారముఖమును చూడఁడు; "శివునిభజనము చేయువాఁడైన జీవుఁడు శివరూపుఁడుగా నున్నాఁడు" అనునీ యర్థవాచకము శ్రుతివాక్యము గలదు.

ఓ రాజా! విష్ణువుగాని, లేక అన్యదేవుఁడుగాని ఎవ్వఁడు తనయందు భక్తిచేయునో, వానికే వరమిచ్చును; నాశివుఁడు అట్లు గాదు; భక్తులుగాని, అభక్తులుగాని వారికందఱకు శివుఁడొకఁడే వరప్రదాత. ఓరీ! ఇతఁడనుచున్నాఁడు—"శివుఁడు విష్ణుభక్తుఁడు" రామేశ్వరునిస్థాపన ఎవనిచేత చేయఁబడినదో, ఈమూఢుఁ డెఱుఁగఁడు; ఏదేవుని శేషశాయి యనుచున్నారో, వానిని జాగరూకుఁడని ఎవ్వఁడనవలయును? విష్ణువు ఇట్టి దేవుఁడుగా నున్నాఁడు; స్కాందబ్రహ్మాండాది సకలపురాణములందు శివునియొక్క ఈశ్వరత ప్రతిపాదింపఁబడినది.

ఇతఁడనుచున్నాఁడు—"మహాభారతమందు విష్ణుశ్రేష్ఠత చెప్పఁబడినది" ఈమూఢుఁడు భారతతాత్పర్యమేమియెఱుఁగును? విబుధుఁడైన అప్పయ్యదీక్షితునిచేత భారతతాత్పర్యము వ్రాయఁబడినది చూఁడుము—

భారతమం దీప్రసంగము గలదు—అశ్వత్థామ నారాయణాస్త్రమును, ఆగ్నేయాస్త్రమును ప్రయోగించెను; అప్పుడ అనేకసైన్యసంహార మాయెను; ఐనను, పంచపాండవు లందు ఎవ్వఁడును చావలేదు; అప్పుడు అశ్వత్థామ రథమును విడిచి,

ధనుర్వేదమును, ఆచార్యులను ధిక్కరించుచు, వనమునకు పోయెను; అచ్చట మార్గమందు వ్యాసభగవానుని దర్శన మాయెను; అప్పుడు వ్యాసభగవంతుఁడు ఇట్లనెను—ఓ బ్రాహ్మణుఁడా! నీవు ఆచార్యులను వేదమును ధిక్కరింపకుము; ఈ కృష్ణార్జునులు ఇద్దఱు నరనారాయణరూపులుగా నున్నారు; వీర లిద్దఱు శివపూజనము చాలచేసినారు; కనుక వీరిభక్తికధీనుఁడైన త్రిశూలిమహాదేవుఁడు వీరిరథము ముందర నుండును; వీరిద్దఱి మీఁద చేసిన శస్త్రాస్త్రాదిసర్వప్రయోగములను వాఁడే నశింపఁ జేయును; ఈభారతప్రసంగము చూచినట్టయిన, నారాయణ రూపుఁడైన కృష్ణునివిభూతి మహాదేవునికృపవలన పుట్టినదని సిద్ధమైనది; కాఁబట్టి విష్ణుచరిత్రప్రతిపాదకములైన గ్రంథములు అన్నియు శివాధిక్యమే ప్రతిపాదించుచున్నవి; వైష్ణవగ్రంథము లందు సేవ్యుఁడని చెప్పఁబడిన యేవిష్ణువు గలఁడో; అతఁడు భారత ప్రసంగమువలన శివభక్తుఁడుగా నున్నాఁడు; అందువలన వీశివు నందు భక్తివలన విష్ణువు సేవ్యుఁడగునో, ఆశివుఁడే పరమ సేవ్యుఁడుగా నున్నాఁడు; ఈరీతిగా అప్పయ్యదీక్షితుఁడు [1] సకలవైష్ణవగ్రంథములకు ప్రతిపాద్యుఁడు శివుఁడని చెప్పి యున్నాఁడు.

మఱియును చూడుము—శంకరుని మహాదేవుఁడని, మహేశుఁడని, శివుఁడని చెప్పుదురు; ఇతరులను దేవులు, ఈశులందురు; కల్యాణమును శివమందురు; దానికన్న భిన్నమైనది అశివము; దానియర్థము ఇట్లు సిద్ధమైనది—శివునికన్న భిన్నులైన ఇతరదేవ

1 శివకాంచిలో ప్రసిద్ధపండితుఁడు, వానిచేత సిద్ధాంతలేశసంగ్రహమను గ్రంథము చేయఁబడినది.

తలు అకల్యాణరూపులు; ఈ అకల్యాణరూపదేవతలను విడిచి, కల్యాణరూపశివుని ఉపాసన చేయవలయును; వైష్ణవుని సకల మతము నారదపాంచరాత్రముమీఁద నైనది; దానికి సూత్ర భాష్యమందు ఖండనము చేయఁబడినది; తదనుసారులైన అన్ని వైష్ణవమతములు కల్పతరువయొక్క టీక యగు పరిమళ[1] గ్రంథమునందు ఖండింపఁబడియున్నవి.

సముద్రమథనప్రసంగమునందు సాగరమునుండి హాలాహలనామధేయమగు విషము వెలువడి, సర్వులను దహింపనారంభించినప్పుడు సమస్తసురాసురులు భయగ్రస్తులయిరి; ఆ కాలకూటవిషమును ఒక్కశివుఁడే ప్రాశనముచేసి, సకలసురాసురులకు అభయమొసంగెను; ఇట్లు సమర్థుఁడెవఁడున్నాఁడు; శివుని వంటి సమర్థుఁడెవ్వఁడును లేఁడు.

చూడుము—ఎవని నామసంకీర్తనమువలన విఘ్నజాలము యొక్క సమూలనాశ మగుచున్నదో, అట్టియే గజాననుఁడు గలఁడో, వాఁడు శివుని సాక్షాత్ పుత్రుఁడుగా నున్నాఁడు; కార్యమందు కారణగుణము గలదు; కాఁబట్టి గణపతియందు విఘ్ననాశనసామర్థ్యము ఏది గలదో, అదన్నియు కారణరూపుఁడయిన శివునిదై యున్నది; ఈలాగు సర్వథాసేవ్యుఁడు ఒకసదాశివుఁడుగా నున్నాఁడు; ఆ సదాశివుఁడు సమాధియందు సర్వదా జాగరూకుఁడుగా నున్నాఁడు; వాఁడు ఎప్పటికిని నిద్రపోఁడు.

359. గణపత్యుపాసకుని యుత్తరము.

గణపతి శివునిపుత్రుఁడనియు, కారణగుణము కార్య

---

1 శ్రీశంకరాచార్యకృత బ్రహ్మసూత్రభాష్యముమీఁద వాచస్పతి మిశ్రకృత భామతీనిబంధమనుటీక, దీనివ్యాఖ్యానమును పేరు కల్పతరువు.

మందు వచ్చినదనియు శైవునిభాషణము విని, ఆ సభనుండి క్రోధావిష్టుఁడయి, ఒకగణపతిభక్తుఁ డనుచున్నాఁడు—

ఔనౌను! గణపతి శివునిపుత్రుఁడు, ఎట్లు శ్రీరాముఁడు దశరథునిపుత్రుఁడో, అట్లు గణపతి శివునిపుత్రుఁడు; ఓరీ రాజా! చూడుము—ఎప్పుడు త్రిపురాసురునితో సంగ్రామము చేయుట కొఱకు శివసహితులయిన సర్వదేవతలు పోయిరో, అప్పుడు దేవతలకు పరాభవమాయెను; అప్పుడు సకలదేవతలతోఁగూడ శివుఁడు గణపతిపూజనము చేసినాఁడు; పిమ్మట త్రిపురునితో సంగ్రామముచేసి, త్రిపురవధము చేసెను; గణపతి శివునిపుత్రుఁడైనయెడల, పుత్రునిపూజ శివుఁడు చేసినాఁడాయేమి? చూడుము—ఎవని శుండాదండమునుండి హరిహరబ్రహ్మాదులగు సకలదేవతలు పుట్టిరో, వాఁడే శ్రీమద్విఘ్నరాజు మంగళమూర్తి శివుని పుత్రుఁడనుటయందు సిగ్గునులేదేమి? అజన్ముఁడైన గజాననభగవంతుఁడు శివునిపుత్రుఁ డగునా?

ఓరాజా! ఆ గజాననభగవంతుఁడు ఏలాగుననున్నాఁడు! వాఁడు సకలవిద్యలకుదాత, వానితోసమానుఁ డెవ్వఁడు? ఎవ్వఁడును లేఁడు; ఓరీ! సకలదేవతలయిననో, శుభకార్యమునకు తృప్తులుగా నున్నారు; నా వరదమూర్తిమహాగణపతి ఏలాగున నున్నాఁడు! ఓరీ! ఎవనిపూజనము చేయకుండిన, ఏదియు శుభకార్యముగాని, అశుభకార్యముగాని ఆరంభమగుటయెు లేదు; చింతనముచేయు పురుషునియొక్క విఘ్నపరిహారము చేయుట కొఱకు నావక్రతుండస్వామి మార్గప్రతీక్షచేయుచు జాగరూకుఁడై కూర్చున్నాఁడు; వానిసర్వజ్ఞత, పూజ్యత వ్యాసభగవానునిచేత గణేశపురాణమందు ప్రతిపాదింపఁబడియున్నది.

360. శక్త్యుపాసకుని యుత్తరము.

శక్తియొక్క హేతువు గణపతియని విని, ఒక దేవ్యుపాసకుడు క్రోధనిర్భరుడై, యనుచున్నాడు—ఓ రాజా! ఒకశక్తి లేనియెడ, సకలదేవతలు శక్తిహీనులయి, మృతసమానులయి యుందురని నీవెఱుఁగుము; ఓరీ! సకలదేవతలు శక్త్యుపాసకులుగా నున్నారు; కనుక వారియందు శక్తి గలదు; శక్తిహీనుడు అశక్తుడని లోకమందు ప్రసిద్ధమే; శక్తిలేకుండినపుడు దేవుని దేవుడని ఎవరందురు?

ఓరీ రాజా! శక్తిస్వరూపవర్ణనము చేయుచున్నాము; వినుము—భగవతికి రెండురూపములు గలవు—మొదటిది సామాన్యము, రెండవది విశేషము; సర్వపదార్థములందు తమ తమ కార్యముచేయు సామర్థ్యము సామాన్యరూపము, మఱియు అష్టభుజాదిసహితమూర్తి విశేషరూపము; సామాన్యరూపశక్తికి అనంతాంశములు గలవు; ఎవనియందు శక్తియొక్క న్యూనాంశము గలదో, వానిని అల్పశక్తి, అసమర్థుడందురు; ఎవని యందధికాంశము గలదో, వానిని సమర్థుడందురు.

విష్ణుశివాదులందు శక్తియొక్క అధికాంశముండుటవలన వారిని సమర్థులందురు; ఈరీతిగా భగవతియొక్క సామాన్యరూపాంశాధిక్యమువలన విష్ణుశివగణేశసూర్యులయొక్కమహిమ ప్రసిద్ధముగా నున్నది; శక్తిరహితమైనట్టయిన, ఎట్లు ప్రాణము లేక శరీరము అమంగళరూపమగునో, అట్లు సకలదేవతలు శక్తిరహితులై అమంగళరూపు లగుదురు; కాఁబట్టి ఏ శక్తియొక్క ఆధిక్యమువలన దేవతలమహిమ ప్రసిద్ధమో, ఆ మహిమ శక్తిదిగా నున్నది; దేవతలది గాదు; విష్ణుశివాదులు భగవతియొక్క

సామాన్యవిశేషరూపశక్తిని అధికముగా నుపాసన చేసియున్నారు; కనుక వీరియందు శక్త్యంశము అధికముగా నున్నది.

ఎట్లు భగవతి నిరాకారరూపశక్తికి అనంతాంశములు గలవో, అట్లు సాకారరూపశక్తికిని అనంతాంశములు గలవు; ఈ సాకారాంశములందు కాళీరూపము ప్రధానముగా నున్నది; మాహేశ్వరీ వైష్ణవీ సౌరీ గణేశ్యాదులును ప్రధానాంశములుగా నున్నవి; విష్ణువునకు భగవతియొక్క ఉపాసనవలన వైష్ణవీనామకమగు భగవత్యంశముయొక్క లాభమయినది; అట్లు అన్యదేవతలకును భగవతియొక్క యుపాసనవలన నిజనిజ మాహేశ్వర్యాదికాంశములయొక్క లాభమయినది.

ఏయే దేవునకు ఉపాసనచేత ఏయే భగవత్యంశము యొక్క లాభమయినదో, ఆయాదేవునకు తదనుసారముగ విష్ణు మహేశ్వరసూర్యగణేశాది పేళ్లు ప్రాప్తములయినవి; భగవతి యొక్క సకలభక్తులందు విష్ణుశివులిద్దఱు ప్రధానభక్తులుగా నున్నారు; ఏలయన—ధ్యాతకు ధ్యేయరూపప్రాప్తి ఉపాసన యొక్క పరమావధిగా నున్నది; విష్ణుశివులకు ఉపాసనవలన ధ్యేయరూపముయొక్క ప్రాప్తి అయినది; కావున నిద్దఱు ప్రధానోపాసకులుగా నున్నారు.

సురాసురులుకూడి, సముద్రమథనము చేసినప్రసంగము నందు అమృతము ప్రకటమైనప్పుడు సురాసురులవివాదము శాంతిచేయుటయందు విష్ణువు అసమర్థుడాయెను; అప్పుడు తన యుపాస్యరూపభగవతిని ఏకాగ్రబుద్ధిచే ధ్యానము చేసెను; ఆ ధ్యానమువలన విష్ణువు తానే ఉపాస్యరూపమును పొందెను;

తరువాత ఆ మోహినిరూపమావాత్స్యమువలన సురాసురులు వానికనుకూలురయిరి.

అట్లు శివుఁడు సమాధియందు భగవతీధ్యానము చేసెను; దానివలన శివుని అర్ధవిగ్రహము ఉపాస్యరూపమాయెను; ఏల యన—ఒకానొకపుడు విశ్లేషమువలన సమాధియొక్క అభావ మాయెను; కనుక విశ్లేషము సమాధియొక్క విఘ్నమని చెప్పఁ బడినది; విశ్లేషము శంకరునకుఁ బీడ గలిగించెను; కావున శివుని యొక్క సకలవిగ్రహము ఉపాస్యరూపము గాలేదు.

ఈరీతిగా సకలదేవతలు భగవతియొక్క ఉపాసకులుగా నున్నారు; ఆ భగవత్యుపాసన రెండువిధములుగా చెప్పఁబడినది- మొదటిది దక్షిణామ్నాయమువలన, రెండవది ఉత్తరామ్నాయమువలన; మొదలు దక్షిణామ్నాయము చెప్పఁబడినది; తరువాత ఉత్తరామ్నాయము చెప్పబడినది

హరిహరులెట్లు భగవతీభక్తులుగా నున్నారో, అట్లు మఱియెవరును లేరు; అట్లయినను, శ్రద్ధాభక్తిపూర్వకముగా ఎవఁడు మహామాయయొక్క ధ్యానము చేయునో, వాఁడు తత్ఫలముగా పురుషార్థమును పొందును; ఏసాధనమువలన భోగమును, మోక్షమును ఒకేస్థానమందు ప్రాప్తమగునో, అట్టి సాధనము భగవతీభక్తియేగాని, జగత్తునందు మఱేదియులేదు.

భగవతియొక్క భక్తియును అత్యంతసుఖకారకముగా నున్నది; దావిసమగ్రరీతి శివతంత్రమందు చెప్పఁబడినది; కనుక సుజ్ఞజనులు పంచమకారములత్యాగము ఎప్పటికిని చేయరు; కృష్ణబలదేవులయిననో, సర్వదా ప్రథమమందు నిమగ్నులయి యున్నారు; హరిహరగణేశసూర్యాదులగు సురవరులు ప్రథమ

మందే నిమగ్నులయి, భగవతీధ్యానము చేయుచున్నారు; మఱియును సకలసురనరులు పురాతనకాలమునుండి సకలమంత్రముల యొక్క సేవనము చేసియున్నారు; మంత్రానాదరము సుజ్ఞానులు ఎప్పటికిని చేయరు.

శ్రీవ్యాసాచార్యులచేతను కాళికాపురాణమందు భగవతీ మహిమ అనేకప్రకారములుగా చెప్పబడియున్నది; మఱియు పూజావిధియును అనేకవిధములుగా చెప్పబడియున్నది; కృపామూర్తి శ్రీశంకరునిచేనైననో, సకలజనోద్ధారముకొఱకు ఉత్తమోత్తమమైన యుత్తరసంప్రదాయము ఉపదేశింపబడియున్నది; దానియందు దృఢవిశ్వాసముంచి, పంచమకారములసేవనము చేయువాఁడైన పురుషుఁడంత భాగ్యవంతుఁడెవ్వఁడును లేఁడు.

361. సూర్యోపాసకుని యుత్తరము.

భగవతీభక్తుఁడు సూర్యుఁడను వచనమువిని, క్రోధమున సూర్యునివలె తపనుఁడై, ఒకసూర్యభక్తుఁడు భాషణమునారంభించెను—

ఓరీ రాజా! ఈ పాపియొక్క వచనము వినవలదు; ఓరీ! వీనిమతము అత్యంతనీచముగా నున్నది; ఎవ్వనికి సద్గతి నరకవాసమునందు గర్భవాసమునందు అపేక్ష గలదో, వాఁడు వాని భాషణము ఆదరింపవలయును; మద్యమాంసాదులయిన సకలాపవిత్రపదార్థములును వీనిమతమందు ఉత్తమబుద్ధిచే అంగీకరింపఁబడినవి; మఱియు వానికిపేళ్లు పవిత్రపదార్థవాచకము లయినట్లు ఉంచఁబడియున్నవి; ఈమతవర్ణనము చేసినప్పుడు వాణి దూషిత మగుచున్నది; ఇట్టిదే వీనియొక్క వామమార్గముగా నున్నది.

ఓరీ రాజా! నేను నిష్పక్షపాతముగా చెప్పుచున్నాను—దేవియుపాసనమందు దక్షిణసంప్రదాయము శాస్త్రసమ్మతముగానున్నది; అట్లు వైష్ణవశైవాదులమతములును శాస్త్రసమ్మతములుగా నున్నవి; అయినను, ఓరీ రాజా! చూడుము—ఒక భానువు లేనియెడ, అందఱు నంధులగుదురు.

సూర్యనారాయణునకు రెండురూపములుగలవు—మొదటిది నిరాకారప్రకాశము, రెండవది సాకారప్రకాశము; ఈరెంటియందు నిరాకారప్రకాశము సకలనామరూపములందు వ్యాపకముగా నున్నది; దీనిని వేదాంతిజనులు భాతిశబ్దముచే వ్యవహరింతురు; ఆ నిరాకారప్రకాశరూపమయిన సూర్యుని సామాన్యరూపము సకలజగత్తునకు అధిష్ఠానముగా నున్నది; తదజ్ఞానము వలన జగద్రూపమైన వివర్తము పుట్టినది; నిరాకారప్రకాశమే అంతఃకరణవృత్తియందు ప్రతిబింబమగు జ్ఞానమందురు; ఎప్పుడు "అహంభానుః" ఇట్టి అంతఃకరణవృత్తిప్రకాశప్రతిబింబమగునో, అప్పుడు అజ్ఞాననివృత్తియై, జగన్నివృత్తి యగును.

ఆ నిరాకార సాకారరూపములందు నిరాకారరూపము జ్ఞేయముగాను, సాకారరూపము ధ్యేయముగాను ఉన్నది; అవి వేదాంతమందు నిర్గుణసగుణభేదమువలన ద్వివిధబ్రహ్మమని చెప్పఁబడినది; ఆ ప్రభాకరుఁడు ఏలాగున నున్నాఁడు! వానియందు తమోలేశమును లేదు; ఆ దివాకరుఁడు త్రికాలమందు తిరుగుచున్నాఁడు; క్షణమాత్రమును విశ్రాంతి తీసికొనఁడు; వాని యొక్కధ్యానము చేయువానికి అజ్ఞానరూపతమోనివృత్తియై, వాఁడు ఈదేహమందే జీవన్ముక్తుఁడగుచున్నాఁడు. ఓరీ రాజా!

ఇట్టి సూర్యనారాయణునిదప్ప ఇతరదేవత లుపాస్యులనుట సర్వ మును శుష్క-వాదమని ఎఱుఁగుము.

362. ఉక్త పంచ మతములయొక్క- అను వాదపూర్వకమైన స్మార్తమతము.

ఎట్లు ఐదుగు రుపాసకులు పరస్పరవిరుద్ధవచనములు చెప్పిరో, అట్లు అనేకపండితులు నిజనిజబుద్ధ్యనుసారముగా విరుద్ధముగానే చెప్పుచున్నారు; ఎట్లు ఈయైదుగురియొక్క- విరుద్ధ మతములు గలవో, అట్లు ఐదుదేవతలం దభేదబుద్ధి చేయువాఁడయిన స్మార్తునిమతమును వీనిఅన్నిటికంఱె విరుద్ధముగానున్నది; ఏలయన—

వైష్ణవులదీమతము-విష్ణువుతోసమానుఁడయిన దేవుఁడు లేఁడు; సర్వులు విష్ణువునకు భక్తులు; అందువలన విష్ణువుయొక్క- రామకృష్ణనారాయణాది నామములతోసమానమని అన్యదేవతల పేళ్లను ఎవ్వఁడు ఎఱుఁగునో, వాఁడు [1] నామాపరాధి; వానికి

---

1 ఎవ్వనికి దశనామాపరాధములలో ఒకానొక అపరాధము గలుగునో, వాఁడు నామాపరాధి యనఁబడును; ఆ దశాపరాధములు—

సన్నిందాసతి నామవైభవకథా శ్రీశేశయోర్భేదధీఃి,
అశ్రద్ధా శ్రుతిశాస్త్రదేశికగిరాం నామ్న్యర్థవాదభ్రమఃి,
నామాస్తీతి నిషిద్ధవృత్తివిహితత్యాగౌ హి ధర్మాంతరైఃి
సామ్యన్నామ్ని జపే శివస్య చ హరేర్నామాపరాధా దశ.

దీనియర్థము—1 సత్పురుషనినింద 2 అసాధుపురుషులసన్నిధియందు నామమాహాత్మ్యవర్ణనము 3 విష్ణుశివులందు పరస్పర భేదబుద్ధి 4 5 6 శ్రుతి శాస్త్రగురువాక్యములందు అశ్రద్ధ 7 నామమందు అర్థవాదమయొక్క- [మహిమస్తుతియొక్క-] భ్రమ 8 అనేకపాపనాశకమయిన భగవన్నామము

రామకృష్ణాది నామోచ్చారణముయొక్క యథార్థఫలప్రాప్తి గానేరదు. అట్లు శైవమతమందు శివసమానుఁడయిన ఇతర దేవుఁడు లేఁడు; శివనామోచ్చారణఫలము విష్ణునామోచ్చారణమువలన గాదు.

ఈరీతిగా సర్వులమతమందు తమతమ ఉపాస్యదేవతతో సమానుఁడు అన్యదేవుఁడు గాఁడు; స్మార్తమతమందో, సకలదేవతలు సమానులు; అందువలన వానిమతమును అయిదుగురితోను విరుద్ధముగా నున్నది.

363. షట్శాస్త్రములయొక్క పరస్పరవిరుద్ధత

సాంఖ్యము, పాతంజలము, న్యాయము, వైశేషికము, పూర్వమీమాంస, ఉత్తరమీమాంస ఈయాఱు శాస్త్రముల మతములును పరస్పరవిరుద్ధములుగా నున్నవి; ఏలాగుననఁగా—సాంఖ్యశాస్త్రమందు ఈశ్వరుని యంగీకారము లేదు; యోగనిరపేక్షముగా [1] ప్రకృతిపురుషుల వివేకజ్ఞానమువలన మోక్షమంగీకరింపఁబడినది; పాతంజలశాస్త్రమందు ఈశ్వరుని యంగీ

నాయొద్ద నున్నదనివిశ్వాసముచేత నిషిద్ధకర్తాచరణము 9 మఱియు ఆ విశ్వాసముచేత విహితకర్మత్యాగము 10 అన్యధర్మములతో నామమునకు సామ్యముఁ దలఁచుట శివవిష్ణునామగ్రహణమందు ఈ దశవిధములగు అపరాధములు చెప్పఁబడినవి. ఈ విషయమందు ఒకఁడు మహాత్ముఁడు చెప్పుచున్నాఁడు—

రామ రామ సబ కోయి కహే దశరిత కరే న కోయ,
ఏక బార దశరితక రేతో కోటిజజ్ఞఫల హోయ- 1

1 యోగనిరపేక్షమనఁగా సమాధియోగాపేక్షారహితమైనట్టి కేవల విచారముద్వారమున.

కారము గలదు; సమాధిచేత మోక్ష మంగీకరింపఁబడినది; ఇది పరస్పరవిరోధము గలదు.

న్యాయమతమందు నాలుగుప్రమాణములు, వైశేషిక మతమందు రెండుప్రమాణములు ఇది విరుద్ధముగా నున్నది; నాయ్యవైశేషికములకు తమలోతమకు మఱియును విరోధము గలదు.

అట్లు పూర్వమీమాంసయందు ఈశ్వరుని యంగీకారము లేదు; కర్మజన్యవిషయసుఖమే పురుషార్థముగా నంగీకరింతురు; మఱియు ఉత్తరమీమాంసయందు ఈశ్వరునియొక్కయు, మోక్షముయొక్కయు నంగీకారము గలదు; విషయసుఖము పురుషార్థమని అంగీకారము లేదు; ఇదియునుగాక ఉత్తరమీమాంసామతము ఈగ్రంథమందు స్పష్టముగానే యున్నది; సర్వశాస్త్రములమతములు దీనితో విరుద్ధములు—ఇతరశాస్త్రములందు భేదవాదము గలదు; దీనిలో భేదముయొక్క ఖండనము, మఱియు అభేదముయొక్క ప్రతిపాదనము గలదు; ఇదిగాక ఇంకను అనేకవిధములుగ విలక్షణత గలదు.

ఈరీతిగా సకలశాస్త్రముల సిద్ధాంతములు పరస్పర విరుద్ధములుగా నున్నవి.

364. రాజుయొక్క సంశయాభివృద్ధి, మఱియు దీనత.

ఉక్తప్రకారముగా నానాపండితులయొక్క నానావిధ భాషణమును వినవిన, రాజునకు అధికాధికము సంశయము పుట్టుచున్నది. ఏలయన—ఎవ్వఁడెవ్వఁడు ఏయేదేవుని స్తుతి చేయుచున్నాఁడో, వాఁడువాఁడు ఆయాదేవుని స్తుతియందు యుక్తిప్రయుక్తి ప్రమాణము దప్ప వేఱుమాట చెప్పఁడు;

వానిలో ఎవ్వనిభాషణమును సత్యమని ఎఱుఁగవలయును; ఎవ్వనిది మిథ్యయని యెఱుఁగవలయును? ఈవిషయమందు రాజునకు వీమియును తోఁపదు; రాజు మొదటినుండి చింతా దుఃఖములచేత గ్రస్తుఁడయి యున్నాఁడు; అదిగాక పండితజనుల యొక్క పరస్పరవిరుద్ధమైన భాషణము సంశయద్వారమున మఱియు నధికదుఃఖమునకు హేతువయినది.

ఆ దుఃఖయోగముచేత రాజు అత్యంతదీనుఁడై, ఏకాగ్ర చిత్తముచే పరమాత్ముని ప్రార్థన చేయుచున్నాఁడు—ఓ ప్రభూ! సర్వదేవతలకు దేవుఁడయిన నీవెవఁడు? నిన్ను నేను వీమియు నెఱుఁగను; వీలయన—నేను కేవలము అజ్ఞానిని పాపిష్ఠుఁడనై, యున్నాను; నీవో, వేదశాస్త్రములకును అగమ్యుఁడవు; అట్టి నిన్ను అజ్ఞాని పాపిష్ఠుఁడైన నే నేమిఎఱుఁగుదును?

అయిన, ఓదేవాధిదేవుఁడా! నీవు కరుణాసాగరుఁడవు; నీవు పతితపావనుఁడవు; అనునీకీర్తి బుధజనులద్వారమున పలు మారు విని, నాకు నీవిషయమందు పెద్దఆశ పుట్టినది; వీలాగున ననఁగా—నేను సంసారతాపముచే తప్తుఁడనై యున్నాను; నేను ఎంత దుఃఖిని, ఆ నాదుఃఖమయొక్క వర్ణనము చేయుటయం దును నేను దుఃఖినై యున్నాను; అసమర్థుఁడ నై యున్నాను; నీవో, సర్వజ్ఞుఁడవు, సకలాంతర్యామి వని వినుచున్నాను; కాఁబట్టి నాదుఃఖమును నీవు సర్వప్రకారముల నెఱుఁగుదువు.

ఇదియునుగాక, నాదుఃఖమును నీకుచెప్పుటకు నాకు సిగ్గు ప్రాప్తమగుచున్నది; వీలయన—ఎప్పుడు సుఖపడుచుందునో, అప్పుడు నీభజనముచేసి, సర్వసుఖములను నీచరణారవిందమున అర్పణము చేసియుందునేని, ఇప్పుడు దుఃఖము నివేదించుటకును

నాకు అధికారముండును; నేను పాపిని, సుఖప్రసంగమందు నీ స్మరణము చేయలేదు; ఇపుడు ఏముఖముచేత నీకు దుఃఖము చెప్పుకొందును; ఈప్రకారముగా నామనస్సు శంకించుచున్నది;

ఇప్పుడు ఎంత చెప్పుచున్నానో, అంతయు బుధజనుల కృపచేతనే; వేలయన—సాధుజనులద్వారమున నేను ఇట్లు వినుచున్నాను—"నీవు సకలజగత్తుయొక్క తల్లివి తండ్రివిగానున్నావు" ఎందువలన నీవు తల్లివితండ్రివో, అందువలన నా సకలాపరాధములను క్షమింతువని నమ్ముచున్నాను.

ఓభగవంతుఁడా! ఈప్రసంగమందు అనేకతాపములచేత తప్తుఁడనై యున్నాను; వానియందును నేను ఏదేవుని భజనము చేయుదును? ఈవిషయమందు నాకుగల అత్యంతోత్కంఠారూపమైన ఏతాపము గలదో, దానినుండియైనను నాకు విముక్తి చేయుము; ఓ మాయమ్మా! నేను నీగర్భకుహారమందుండి పాదతాడనము చేయుచున్నాను; దానిని నీవు క్షమింపుము; నేను నీయొక్క శిశువును, నీవు కృపచేత చూచుచుండుము; నీవు తల్లివి కృపచేయనియెడల, వేఱెయేదాదియును నన్ను చూచునది లేదు.

ఓసర్వేశ్వరా! నేను నిన్ను ఎవఁడని ఎఱుఁగవలయును? ఏమి నిన్ను విష్ణువని యెఱుఁగవలయునా? శివుఁడని యెఱుఁగవలయునా? లేక గణపతి దేవి సూర్యుఁడని ఎఱుఁగవలయునా?

విష్ణువని యెఱిఁగితినో, అప్పుడేమి శేషశయనుఁడై, బ్రహ్మ నాభికమలమందు లక్ష్మీ చరణకమలమందు నుండఁగా—నారదతుంబుర్వాదులు సమ్ముఖమునందు సంగీతము చేయుచుఁగొలువఁగా చెన్నొందుచున్న నీరూపమును ధ్యానము చేయుదునా? లేక వామదక్షిణభాగములందు శ్రీదేవిభూదేవియొప్ప

శంఖచక్రాద్యాయుధవిరాజమానుఁడయి, శ్రీవత్సలాంఛనకౌస్తుభవైజయంతీమాలాసహితుఁడైన నిన్ను ధ్యానము చేయుదునా? మత్స్యకూర్మాదిరూపములచేత ధ్యానము చేయుదునా?

శివుఁడని యొఱిఁగితినో, అపుడు భస్మోద్ధూలితుఁడై, గంగాభూషితుఁడై, త్రిశూలడమరు గజచర్మవిరాజితుఁడయిన నిన్ను ధ్యానము చేయుదునా? లేక నందికేశ్వరారూఢుఁడయి, పురోభాగమందు పార్వతీ పార్శ్వదగణసమవేతుఁడయిన నిన్ను ధ్యానము చేయుదునా? లేక సింహాసనారూఢుఁడయి, వామాంకమందు గౌరి, దక్షిణాంకమందు షణ్ముఖగజాననులుసేవింప ప్రమథగణపరివేష్టితుఁడయి, బాణరావణాదిభక్తజనులు జయజయకారము చేయుచుండఁగా విష్ణువిరించ్యాద్యమరగణవందితుఁడయిన నిన్ను ధ్యానము చేయుదునా?

గణపతియని యొఱిఁగితినో, అపుడేమి సింహారూఢుఁడయిన వినాయకరూపముచే ధ్యానము చేయుదునా? లేక మయూరారూఢుఁడయిన మయూరేశ్వరురూపమును ధ్యానము చేయుదునా? మూషకారూఢుఁడయిన గజాననురూపమునే ధ్యానము చేయుదునా?

సూర్యుఁడని యొఱిఁగితినో, అపుడేమి సామాన్యప్రకాశరూపముచే ధ్యానము చేయుదునా? లేక విశేషప్రకాశరూపముచే ధ్యానము చేయుదునా? కేయూరమకరకుండలాలంకృతహిరణ్మయరూపముచే ధ్యానము చేయుదునా?

దేవియని యొఱిఁగితినో, అపుడేమి సామాన్యశక్తిరూపముచే ధ్యానము చేయుదునా? విశేషశక్తిరూపముచే ధ్యానము

చేయుదునా? విశేషరూపముచే చేసినపుడు ఏమి? అష్టభుజ మూర్తి కాళీరూపముచే ధ్యానము చేయుదునా? లేక చండీ గౌరీలక్ష్మీరూపములచేత ధ్యానము చేయుదునా? లేక శివతంత్రా లంబనము చేసికొని, వామమార్గమందు ప్రవృత్తి చేయుదునా?

ఓ దేవాధిదేవుఁడా! నేను అజ్ఞానయోగముచే అంధుఁడను, పాపయోగముచే కుంటివాఁడనయి కూర్చున్నాను; నాకు యోగ్యాయోగ్యము ఏమియు తెలియదు; నీయజనమందు ప్రవృత్తియు ఘటిల్లదు; ఓ పరమేశ్వరా! ఇపుడు నేనేమి చేయ వలెను? ఓకరుణాసాగరుఁడా! నేను నీకు మనోభావముచే శరణాగతుఁడనయితిని, నాఅపరాధములదిక్కు చూడవలదు; ఓయిదీనబంధూ! నేను దీనుఁడుగా నున్నాను; అనాథనాథుఁడా! నన్ను కృపాదృష్టిచే చూడుము.

ఈప్రకారముగా రాజు తాను దేహాభిమానరహితుఁడయి, జ్ఞానాభిమానరహితుఁడయి, కేవలదీనుఁడయి, ప్రేమ నిర్భరుఁడయి, ఉచ్చగంభీరమైన కరుణస్వరముచే పరమేశ్వరుఁ బేరొక్కని అఱచుచుండఁగా, నేత్రద్వారమున ప్రేమాశ్రుధార కాఱుచుండఁగా రాజుయొక్క మనస్సు సకలవిషయములనుండి పరావృత్తమై, దేహాత్మత గలితమగుటవలన అంతర్ముఖవృత్తియై, క్షణమాత్రముగా తటస్థమాయెను.

అప్పుడు సకలాంతర్యామి కరుణాసాగరుఁడయిన పర మాత్మ దూరముగా నున్నాఁడా యేమి? లేఁడు,[1] హృద

1 "హాకహేలఛిమా కౌ తీకహేగజరాజ" అనునీ హిందూస్థాని

యస్థుఁడుగా నున్నాఁడు; నడుముమీఁద చేతులుంచి, నిష్కపట నిరహంకృతభక్తుని మార్గము చూచుచున్నాఁడు; భక్తకామ

భాషలో ఒకసాధువుయొక్క వచనముగ నున్నది—బహుకాలమువఱకు నక్రునితోయుద్ధముచేసి, ప్రాణమత్యంతవ్యాకులమైనపుడు గజేంద్రుఁడు నిష్కపటదీర్ఘస్వరముతో పరమాత్ముని అఱచుచున్నాఁడు; విని, పరమాత్మ గజేంద్రోద్ధారముకొఱకు పోవుటవిషయమందు ఆత్యంతత్వర చేయంచున్నాఁడు; స్వామి గమనాత్యంతత్వరనుజూచి, శ్రీలక్ష్మీదేవి ఇంతత్వరచే ఎక్కడపోవుటయని యడుగుటకు హస్తసంకేతము చేసినపుడు గజేంద్రోద్ధారముకొఱకు పోవుచున్నానని శ్రీదేవికి పలుకనారంభించెను; అపుడు "హా" అక్షరముయొక్క ఉచ్చారము వైకుంఠమునందు లక్ష్మీదేవియెదుట, మఱియు "తీ" అక్షరముయొక్కఉచ్చారము గజేంద్రుఁడెదుట కలుగుచున్నది [హిందుస్థానిమాటలో ఏనుగును హాతీ యనుచున్నారు].

భక్తకామవిషయమందు పరమాత్మ ఎంతజాగరూకుఁడో, దానికి ఇది యొక ఉదాహరణముగ నున్నది; ఇట్టిఉదాహరణములు పురాణములందు మెండుగానున్నవి; పరమాత్మ భక్తకామకల్పద్రుముఁడని నారదతుంబుర్వాది దేవర్షులచే గేయుఁడుగా నున్నాఁడు; పెక్కులేల భక్తకామపూరణముదక్క ఈశ్వరునికి ఇంకొక్కపనియేలేదని కనఁబడుచున్నది.

కొందఱనుచున్నారు—అంతేసద్భక్తులు పూర్వకాలమందుండిరి; వాని విషయమందు పరమాత్ముఁడును జాగరూకుఁడుగా నుండెను; ఆ చరిత్రములు పురాణములందు వ్రాయఁబడియున్నవి; ఇపుడేమి! ఈకలికాలమందు అంతభక్తజనులును లేరు; పరమాత్మగూడ పండుకొనుచున్నాఁడు!

'ఆట్లనఁగూడదు; కలికాలమందును అంతభక్తజనులు ఉన్నారు; పరమాత్మగూడ జాగరూకుఁడుగా నున్నాఁడు—భక్తవిజయము, భక్తలీలామృతము, సంతవిజయము, సంతలీలామృతము అని ఆధునికసాధుచరిత్రముల

పూరణముదప్ప వేఱొక్కపనియే వానికి లేదు; ఆ భక్తవత్సలుఁ

యొక్క పెద్దపెద్దగ్రంథములు మహారాష్ట్రభాషలో వ్రాయఁబడియున్నవి. దానివలన ఇపుడుగూడ సద్భక్తులు ఉన్నారు; పరమాత్మగూడ జాగరూకుఁడుగా నున్నాఁడని ఎఱుఁగఁబడుచున్నది.

కొందఱనుచున్నారు—మేము, ఎన్నిసంవత్సరములనుంచి పరమాత్మునిగూర్చి నిష్కపటముగ అఱచుచున్నాము; ఒకసారికూడ పరమాత్మ మాయెదుటకురాఁడు, ఒకకామముగూడ పూర్ణముచేయలేదు?

ఇది సిగ్గులేని భాషణముగ నున్నది; ఏలాగుననఁగా—"ప్రజ్వలితాగ్ని సమీపముగ కార్పాసరాశి యుండినను కాలనపుడు, అగ్నికార్పాసమధ్యమందు అగ్నిశక్తిప్రతిబంధకమగు ఒకానొకపదార్థము గలదని సహజముగా సిద్ధమగుచున్నది; పిదప అపదార్థము వ్యక్తముగానీ, అవ్యక్తముగానీ" రెండుచెవులుగల మనుష్యప్రాణి తనసమీపముగ నుండినపుడు ఒకసారిఅఱచినచాలు, తక్షణముగ ఉత్తరము ఇచ్చుచున్నాఁడు—

"సర్వతః పాణిపాదం తత్సర్వతోఽక్షిశిరోముఖం,
సర్వతశ్శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి." 1

అంతపదార్థము సర్వేశ్వరుఁడు, ఎన్నిసంవత్సరములనుంచి నిష్కపటముగ అఱచుచున్నాననుట, సమీపమురాఁడనుట వీనియందు నేనునిష్కపటముగ అఱచుచున్నానని అర్థమందే కపటము సిద్ధమగుచున్నది.

గ్రంథకర్త ప్రతిజ్ఞాపూర్వకముగ పలుకుచున్నాఁడు—ఓ శ్రద్ధావంతుఁడా! నీవు నిష్కపటమనస్సుచే ఒకసారి పరమాత్మను అఱువుము; తక్షణముగ నీఎదుట ప్రకటుఁడగుచున్నాఁడు; ప్రకటముగానిపక్షమందు నాకు కావలసినంత శిక్షచేయుము.

డయి, కర్ణరహితుఁడైన [1] పరమాత్మయొక్క కర్ణపుటమందు ప్రేమాతిశయముచే నిరహంకృతుఁడగు రాజుయొక్క కరుణ

1 శ్రుతియందు "అపాణిపాద" అనునీ ప్రకారముగ ఈశ్వరుని యొక్క వర్ణనము ఎచ్చట చేయఁబడినదో, అచ్చట పూర్వాపరము భక్తవాత్స ల్యాది సగుణధర్మములుచెప్పి, ఆయీశ్వరుఁడు అపాణిపాదుఁడని చెప్పఁబడినది; బ్రహ్మస్తుతియందు బ్రహ్మదేవుఁడును ఈశ్వరవిషయమందు ఇదే యభిప్రాయము చూపుచున్నాఁడు; లోకవ్యవహారమందో, కర్ణములేక వినుచున్నాఁడు; నేత్రము లేక చూచుచున్నాఁడు; పాదములేక నడచుచున్నాఁడు; అనుట కలహమునకు హేతువుగాని, వేఱొకఫలము లేదు; అందువలన నిచ్చట విశేదార్థము చెప్పవలసి నదే—

దీపప్రకాశముచేత నేత్రము ఘటపటాదిపదార్థములను చూచు చున్నది; నేత్రములేక ప్రకాశరూపముగ నుండినను, దీపము ఏమియుచూడక పోరకుండును; [నేత్రములేక దీపమందు చూచుధర్మము గలుగదు]; అట్లు మాయలేనిపక్షమందు, బ్రహ్మమందు ఏధర్మము గలుగదు; "మాయినం తు మహేశ్వరమ్" ఈశ్వరస్థానమందు మాయ గలదు; ఎందుకనఁగా మాయా విశిష్టమైతత్వమునే ఈశ్వరుఁడనుచున్నారు; మాయయుండినపక్షమందు న్యూనత ఏమి? అన్నిధర్మములును, అన్నికరణములును, శరీరమును, అవయవములును కావలసినపుడు సిద్ధములై యున్నవి; కనుక వినుటయనుధర్మమును, కర్ణేంద్రియ మును చూచుటయనుధర్మమును, నేత్రేంద్రియమును సిద్ధములే; ఇట్లుండఁగా అపాణిపాదాదిశ్రుతియందు లేదనిచెప్పుటకు అభిప్రాయమేమనఁగా—

ఈశ్వరునికి అహంబ్రహ్మాస్మియను జ్ఞానము అఖండముగ నుండుటవలన బ్రహ్మభిన్నమైన ఏపదార్థమును, తద్జ్ఞానమును జీవన్ముక్తవిద్వాంసుని జగద్వ్యవ హారమువలె బాధితముగ నున్నది; అది ఈశ్వరునికి సాధకబాధకము గాదు; అందువలన శ్రుతియందు లేదని ప్రయోగమగుచున్నది.

స్వరము పడఁగానే దేవాధిదేవుఁడు తత్కాలముగానే తర్కదృష్టియొక్క బుద్ధియందు ప్రేరణ చేసెను—"నీవు పితృదర్శనమునకు పొమ్ము."

365. తర్కదృష్టికి రాజుతో మేలనము.

రాజు మరల దేహస్మృతినొంది, కనువిచ్చిచూచినపుడు కనిష్ఠపుత్రుఁడైన తర్కదృష్టి సమ్ముఖమందుఁ గనఁబడెను; తర్కదృష్టి తండ్రిచరణముమీఁద శిరమునుంచి, నమస్కారము చేసెను; తరువాత పితాపుత్రులచేత పరస్పరాలింగనము చేయఁబడినది; తర్వాత పరస్పరవియోగమైన యుపభోగించిన సుఖదుఃఖసంగతి ఒకరితోనొకరు చెప్పుకొనిరి; తరువాత స్నానభోజనాదివ్యవహారమయినవెనుక ఏకాంతస్థానమందుండఁగా తర్కదృష్టి తండ్రినడిగెను—నాయనా! నీముఖము ప్రసన్నముగాఁ గనఁబడదు; ఇంత చింతాతురుని చిహ్నము నీముఖముపయ్యి నెందుకు కనఁబడుచున్నది? కృపచేసి, నాకు చెప్పుము; అపుడు రాజు చెప్పెను—బొలుఁడా; ఏమిచెప్పవలెను! నేను మొదలే అజ్ఞానముచేత అంధుఁడగుటవలన పరమాత్మవిషయమందు అనేక సంశయములు నాహృదయమందు నివసించుచున్నవి; వాని నిరా

ఉపాసనాప్రకరణమందు ఈశ్వరధర్మముల చింతనము చెప్పఁబడినది! ఆచ్చటను ఒకానొకప్పుడు అన్నికరణములు లేనువట, ఒకానొకప్పుడు అన్నిగలవనుట దానియందు ఎచ్చటను విరోధములేదు; దూషణమును లేదు; సర్వత్ర అవిరోధముగానే యున్నది; భూషణముగానే యున్నది.

[కర్ణములేక వినుచున్నాఁడు; నేత్రములేక చూచుచున్నాఁడు; పాదములేక నడుచుచున్నాఁడు; మొదలగు ప్రయోగములు ఉపనిషత్తులందును, పురాణములందును అనేకస్థానములందు వ్రాయఁబడియున్నవి].

కరణముకొఱకు పెద్దపెద్దపండితజనుల సభచేసి, వారిని ఏ దేవుఁడు ధ్యేయుఁడని యడిగినప్పుడు అనేకపండితులు అనేక దేవతలనామములుచెప్పి, అనేకయుక్తిప్రమాణములచేత తమ తమదేవుని ప్రౌఢత వర్ణించిరి; అన్యదేవుని న్యూనతను నిరూపించిరి; దానివలన నామనస్సు పూర్వముకన్న అధికముగా [1] సంశయగ్రస్తమయి యున్నది; ఏమిచేయవలయును; ఏదేవుని భజనము చేయవలయును! నాకేమియుఁ దోఁపకున్నది.

ఆజన్మము నేను దేవుని భజనము చేయలేదు; సమస్తపాపాచరణము మాత్రము చేసితిని; ఇపుడు వార్ధక్యము ప్రాప్తమైనది; ఈనరదేహము ఉండులోపల నేను దేవుని ఆరాధనము చేయకపోవుదునేని, నాకు అనేకనరకవాసము, శ్వానసూకరమార్జారాదులజన్మములు ప్రాప్తములగును; ఇది నేను నిశ్చయముగా నెఱుఁగుదును; ఇపుడు నేను ఏమిచేయవలెను? ఎట్లుచేయవలెను? ఈచింత సార్వకాలము నాకుఁగలిగియున్నది; ఇట్లుచెప్పి, రాజు దుఃఖముచేత దీనుఁడాయెను. అపుడు తండ్రియొక్క దీనావస్థనుజూచి, తర్కదృష్టి పలుకనారంభించెను—

---

1 ఒకకూలిది, ముంగిట పిల్లి చచ్చిపడియుండఁగా ఆ పిల్లిని ఆది దేహళీద్వారము తెఱచిపెట్టి, డొరివెలుపట పారవైచెను; అప్పుడు అచ్చట ఒకరోగిష్ఠమైనఁబంటె చావఁబోవుచు మూల్గుచువచ్చి, దానియింటివాకిట ప్రాణమును విడిచెను; దీనివలన ఆ కూలిదానికి చాలచింత కలిగెను; అట్లు శుభసంతతిరాజును ఉపాస్యదేవుని ఆజ్ఞానమును దూరము చేయుటకొఱకు పండితులనుగురించి ప్రశ్నచేసెను; దీనిచే క్రొత్తసంశయము పుట్టి, తన్నివారణమునకు వానికి చాలచింత ఆయెను.

నాయనా! నీవు ఏమియు చింతచేయవలదు; ఈ పండిత జనులభాషణమును అసత్యమని యెఱుఁగవలదు; పండితజనులు ఏమేమి చెప్పుచున్నారో, ఆయాసకలభాషణములును యథార్థములుగా నున్నవి; అయిన, తద్రహస్యమును వారెఱుఁగరు; కావున పరస్పరము కలహము చేయుచున్నారు; విచారదృష్టిగా చూచినట్టయిన, విరోధమేమియు నుండదు; చూడుము—

366. పురాణమున అన్యనిందకు
తాత్పర్యము స్తుత్యస్తుతియందు.

సకలపురాణములకుకర్త ఒకవ్యాసుఁడు, అతఁడు స్కాందపురాణమందు శివునకు స్వతంత్రత్వాదులయిన ఈశ్వరధర్ములు చెప్పియున్నాఁడు; ఇతరదేవతలను శివకృపవలన సకలవిభూతిలాభముచెప్పి, జీవులవలె చూపుచున్నాఁడు; అట్లే విష్ణుపురాణమందు, పద్మపురాణమందు విష్ణువునకు ఈశ్వరత చెప్పియున్నాఁడు; అట్లు సూర్యగణేశదేవులకును కొందఱికి పురాణమందు, కొందఱికి ఉపపురాణమందు ఈశ్వరత చెప్పియున్నాఁడు; ఈరీతిగా వ్యాసవాక్యములందు పరస్పరవిరోధము ప్రతీతమగుచున్నది?

దానికి సమాధానము—సకలదేవతలు [1] ఈశ్వరరూపులుగా నున్నారు; ఏప్రకరణమందు అన్యదేవతలనింద గలదో, అచ్చట వారినిందచేయుటకు తదుపాసనాత్యాగమందు వ్యాసుల యభిప్రాయము లేదు; మఱేమనఁగా—ఆయాదేవుని ఉపాసన చేయుట యందు అభిప్రాయము గలదు; ఎట్లు విష్ణుపురాణమందు చేయఁబడిన శివాదులనింద, మఱియు విష్ణుస్తుతి విష్ణూపాసనయందు ప్రవృత్తిహేతువుగా నున్నదో, అట్లు శివపురాణ

1 విష్ణుశివాదులు ఐదుదేవతలు.

మందు చేయఁబడిన విష్ణ్వాదులనింద, మఱియు శివస్తుతి శివోపాసనయందు ప్రవృత్తిహేతువుగా నున్నది; ఆయాప్రకరణమునందు అన్యులనింద త్యాగార్థమైనట్టయిన, సర్వులయుపాసనయొక్క త్యాగమగును; సర్వోపాసనలత్యాగమందు వ్యాసులయభిప్రాయము లేదు; ఈలాగు పురాణమందు అన్యులనింద ఒకనిస్తుతికొఱకుగాని, అన్యునిత్యాగముకొఱకు గాదు.

దృష్టాంతము—వేదమందు అగ్నిహోత్రమునకు రెండు కాలములు చెప్పఁబడియున్నవి—మొదటిది అనుదయకాలము, రెండవది ఉదయకాలము; అనుదయకాలస్తుతిప్రసంగమందు ఉదయకాలముయొక్కనింద, మఱియు నుదయకాలస్తుతిప్రసంగమందు అనుదయకాలముయొక్కనింద చేయఁబడినది; అచ్చట నిందాతాత్పర్యము త్యాగమం దైనట్టయిన, రెండుకాలములందును హోమత్యాగమగును; నిత్యకర్మముయొక్క త్యాగము సంభవింపదు; కనుక ఇట్లు తెలియవలెను—అనుదయకాలస్తుతికొఱకు ఉదయకాలముయొక్కనింద, మఱియు ఉదయకాలస్తుతికొఱకు అనుదయకాలముయొక్కనింద చేయఁబడియున్నది.

అట్లు ఒకదేవతయొక్క ఉపాసనాప్రసంగమందు అన్యునినిందయొక్కతాత్పర్యము ప్రకృతస్తుతియందు గలదు; అన్యునినిందయందు లేదు; ఎట్లనఁగా—శాఖాభేదమువలన కొందఱు అనుదయకాలమందు కొందఱు ఉదయకాలమందు హోమము చేయుదురు; ఫలము ఇద్దఱికిని సమానము.

367. పంచదేవతోపాసకులకు సమానఫలప్రాప్తి.

ఇచ్ఛాభేదమువలన పంచదేవతలం దేదేవతను ఉపాసన చేసినను, వీరందఱికి బ్రహ్మలోకప్రాప్తి యగును; అచ్చట సక

లైశ్వర్యోపభోగము చేసినవెనుక జ్ఞానముద్వారమున విదేహ మోక్షమగును; యద్యపి విష్ణ్వాద్యుపాసనలవలన వైకుంఠలో కాదుల ప్రాప్తి పురాణమందు చెప్పఁబడియున్నది; బ్రహ్మలోక ప్రాప్తి చెప్పఁబడలేదు; తథాపి విదేహాముక్త్యధికారులయిన యుత్తమోపాసకు లందఱును దేవయాన మార్గముగా బ్రహ్మ లోకమునకే పోవుదురు.

ఆ బ్రహ్మలోకమే విష్ణూపాసకునకు వైకుంఠరూపముగా ప్రతీతమయి, తల్లోకవాసులయిన సకలజనులు చతుర్భుజపీతాం బరధారి రూపముతో ప్రతీతులగుదురు; తానును చతుర్భుజ పీతాంబరధారి యగును? అట్లు శివోపాసకునకు ఆ బ్రహ్మలోకమే కైలాసముగా ప్రతీతమయి, తల్లోకవాసులయిన సకలజనులు త్రిశూలడమరుగజచర్మవిరాజితులై, భస్మచర్చితులుగా ప్రతీతు లగుదురు; తానును అట్లగును; ఈరీతిగా సర్వోపాసకులకు ఆ సత్యలోకమే తమతమయుపాస్యలోకముగా ప్రతీతమగు చున్నది.

ఏలయన ఇది నియమము—దేవయానమార్గముదప్ప [1] అన్యమార్గముచే నెవఁడు పోవునో, వానికి సంసారమందు ఆగ

---

1 దేవయానపితృయానజననమరణములు ఈభేదముల చేత సంసార మార్గములు మూఁడునిధములు—

(1) సూర్యమండలము నుల్లంఘించి, బ్రహ్మలోకమునకు పోవుమార్గము దేవయానమార్గము, దానినే ఆర్చిరాదిమార్గమనియం అందురు.

(2) చంద్రమండలము నుల్లంఘించి, ఇంద్రలోకమువఱకు పోవు మార్గము పితృయానమార్గము, దానినే ధూమాదిమార్గ మందురు.

మనమవును; దేవయానమార్గమో, ఒక బ్రహ్మలోకమునకుగలదు; కనుక విదేహమోక్షమునకు యోగ్యులయిన యుపాసకులు సర్వులు బ్రహ్మలోకమునకే పోవుదురు; ఆ బ్రహ్మలోకమందు ఇట్టి యద్భుతమహిమ గలదు—ఉపాసకుని ఇచ్ఛానుసారము సకలసామగ్రీసహితముగా ఆ బ్రహ్మలోకము వానికి ప్రతీత మగును; ఈరీతిగా పంచదేవతోపాసకులకు సమానఫలమగు చున్నది.

368. ఒకపరమాత్మయందు నానానామరూపములు సంభవించును.

ఉక్తసంగతియం దీశంక యగును—పంచదేవతలనామ రూపములు భిన్నభిన్నములుగా చెప్పఁబడినవి, ఈశ్వరుఁడొకఁడు; వానికి నానానామరూపములు సంభవింపవు? దాని కిది సమాధానము—పరమార్థముగానో, ఏ నామరూపమును పరమాత్మయందు లేదు; మందబుద్ధికి ఉపాసనకొఱకు నామరూపరహితుఁడయిన పరమాత్మకు మాయాకల్పితముగా నానానామరూపములు చెప్పఁబడినవి; కాఁబట్టి ఒకపరమాత్మయందు కల్పితములయిన నానానామరూపములు సంభవించుచున్నవి; ఈరీతిగా సకలపురాణవాక్యములయొక్క విరోధము దూరమగుచున్నది.

---

(3) పలుమారు జన్మమృత్యుకారణమయిన మృత్యులోకమునకు పోయివచ్చుమార్గము, జన్మమరణమార్గము.

ఈమూఁడు సంసారముయొక్క మార్గములు; మఱియు నాలుగవదయిన బ్రహ్మజ్ఞానరూపమార్గము ఏది గలదో, అది ఒకటే మోక్షమార్గము.

369. సకలపురాణములతాత్పర్యము కారణబ్రహ్మం
దుపాదేయత; కార్యబ్రహ్మమందు హేయత.

పురాణవాక్యములందు విరోధశంకయొక్క ముఖ్యసమాధానము ఇట్లున్నది—విష్ణువు, శివుఁడు, గణేశుఁడు, దేవి, సూర్యుఁడు వీరి ఒక్కొక్కరికి ఎన్ని నామములు గలవో, అవన్నియు కారణబ్రహ్మముయొక్క నామములుగాను, కార్యబ్రహ్మముయొక్కయు నామములుగాను ఉన్నవి; ఎట్లనఁగా—మాయావిశిష్టకారణబ్రహ్మమును పరబ్రహ్మమందురు; ప్రసంగానుసారముగా మాయాకార్యవిశిష్టబ్రహ్మమును పరబ్రహ్మమందురు.

ఈరీతిగా కారణబ్రహ్మమును విష్ణుశివగణేశదేవీసూర్యపదములు బోధించుచున్నవి; కార్యబ్రహ్మమునుగూడ ఉక్తములయిన పంచపదములు బోధించుచున్నవి; ఇట్టి పంచపదములకు నారాయణ నీలకంఠ విఘ్నేశ శక్తిభాస్విత్యాదులయిన అనంత పర్యాయపదములు గలవు; అవన్నియు కారణబ్రహ్మమును, కార్యబ్రహ్మమును రెంటిని ప్రసంగానుసారముగా బోధించుచున్నవి.

భోజనప్రసంగమందు సైంధవపదము లవణార్థమును బోధించును; మఱియు గమనప్రసంగమందు సైంధవపదము అశ్వార్థమును బోధించును; ఆప్రకారముగా విష్ణుపురాణమందు విష్ణునారాయణాది పదములు కారణబ్రహ్మబోధకములుగాను, శివగణేశాదిపదములు కార్యబ్రహ్మబోధకములుగాను ఉన్నవి; అట్లు స్కాందపురాణాది శైవగ్రంథములందు శివమహేశాది పదములు కారణబ్రహ్మబోధకములుగాను, విష్ణుగణేశాదిపద

ములు కార్యబ్రహ్మబోధకములుగాను ఉన్నవి; అట్లు గణేశదేవీ సూర్య పురాణములందును గణేశదేవీసూర్యపదములు కారణ బ్రహ్మవాచకములుగాను, ఇతరదేవతాపదములు కార్యబ్రహ్మ వాచకములుగాను ఉన్నవి; మఱియు ఆయాపురాణమందు కారణబ్రహ్మముయొక్క స్తుతి, కార్యబ్రహ్మముయొక్క నింద వ్రాయఁబడియున్నది.

ఈరీతిగా సకలపురాణములకు కార్యకారణసంజ్ఞయందు భేదము గలదు, అయిన ఉపాదేయహేయరూపార్థములందు భేదము లేదు; సకలపురాణములందు కారణబ్రహ్మోపాసన ఉపాదేయమని, కార్యబ్రహ్మోపాసన హేయమని చెప్పఁబడినది; కాఁబట్టి పురాణములకు తమలో తమకు అణుమాత్రమును విరోధము లేదు.

370 మూర్తిప్రతిపాదనమున కభిప్రాయము.

యద్యపి చతుర్భుజత్రినేత్రవక్రతుండాష్టభుజాది మూర్తులు మాయయొక్క పరిణామములుగాను, చైతన్యముయొక్క వివర్తములుగాను ఉన్నవి; కనుక కార్యములుగా నున్నవి; కారణబ్రహ్మముయొక్క ఉపాసన చెప్పఁబడియున్నది; తథాపి ఆమూర్తులకు మాయావిశిష్టకారణబ్రహ్మముతో విచారదృష్టిచే భేదము లేదు; ఈ ఆకారములను బాధించి, కారణరూపముచేత ఉపాసన ఘటిల్లుచున్నది; ఏలయన— కార్యరూపమగుటవలన ఆకారము తుచ్ఛముగా నుండినను, కారణము సత్యముగా నున్నది.

ఎవ్వని మందప్రజ్ఞ ఆకారమందే యుండునో, వాఁడు అన్యాకారమందు బుద్ధియొక్కస్థితి చేయఁగూడదు; శాస్త్రోక్తాకార

మునే యుపాసింపవలెను; దానివలన ప్రజ్ఞ నిశ్చలమై, కారణ బ్రహ్మోపాసనయం దధికారము కలుగుచున్నది.

కారణబ్రహ్మోపాసన ఈరీతిగా చెప్పఁబడినది—బ్రహ్మము జగత్తునకు కారణము, సత్యకామము, సత్యసంకల్పము, సర్వజ్ఞము, స్వతంత్రము, సర్వమునకు ప్రేరకము, కృపాఘనము ఇట్లు ఈశ్వర ధర్మములను చింతనము చేయవలయును; మూర్తిచింతనమందు శాస్త్రముయొక్క తాత్పర్యము లేదు, అనేకమూర్తులు శాస్త్ర మందు ఏవి వ్రాయఁబడినవో, అవి యుపాసనానిమిత్తముగావు; మఱేమనఁగా— సకలమూర్తులు కారణబ్రహ్మోపలక్షణములని అర్థము తెలియుటకొఱకు మూర్తిప్రతిపాదనము చేయఁబడినది.

ఏవస్తువు దేనియొక్క ఏకదేశమందుండునో, కదాచిత్తుగా నుండునో, సర్వదాఉండదో, వ్యావర్తకమగునో, దానిని ఉప లక్షణమందురు; ఎట్లనఁగా— "కాకవద్దేవదత్తగృహమ్" [కాక వంతమగు దేవదత్తునియొక్క గృహము గలదు] ఈవాక్యమందు దేవదత్తునిగృహమునకు కాకము ఉపలక్షణము; ఏలయన— గృహముయొక్క ఏకదేశమందు కాకముండును, కదాచిత్తుగా నుండును, మఱియు అన్యగృహములకన్న దేవదత్తునిగృహము నకు వ్యావర్తకముగా నుండును [అన్యగృహములనుండి వేఱు చేసి, దేవదత్తునిగృహమును చూపుచుండును].

అట్లు జగత్తునకు కారణము బ్రహ్మము, వానియేకదేశ మందు మూర్తియుండును, కదాచిత్తుగా నుండును, చతుర్భుజాది మూర్తి కారణబ్రహ్మమందే యుండును, అన్యమునందు లేదు; ఈరీతిగా వ్యావర్తకమగుటవలన మూర్తి యుపలక్షణముగా నున్నది.

ఉపలక్షితవస్తువుయొక్క స్వరూపజ్ఞానమగుటయే ఉపలక్షణముయొక్క ప్రయోజనము, ఇంక ప్రయోజనము లేదు; ఎట్లు కాకమువలన దేవదత్తుని గృహజ్ఞానమగునో, కాకమునకు అన్య ప్రయోజనమేదియు లేదో, అట్లు చతుర్భుజాద్యాకారమువలన నిరాకారమైన కారణబ్రహ్మముయొక్కజ్ఞానమగుచున్నది; ఇదియే మూర్తిప్రతిపాదనముయొక్క ప్రయోజనము, ఉపాసనకొఱకు మూర్తిప్రతిపాదనమునకు ప్రయోజనము లేదు; మంద ప్రజ్ఞావంతులైనజనులు శాస్త్రాభిప్రాయము నెఱుఁగక ఆయా ఆకారములందుఆగ్రహముచేసి, స్యాలకసారమేయన్యాయమున[1] పరస్పర కలహము చేయుదురు.

చూడుము— వైష్ణవగ్రంథములందు శివాదినామములచే కార్యబ్రహ్మముయొక్కనింద చేయఁబడెను; ఈ యభిప్రాయమును ఎఱుఁగక శైవాదులు దుఃఖితులగుదురు; శైవగ్రంథము

---

1 [భార్యయొక్కబంధువును స్యాలకుఁడందురు; కుక్కను సారమేయమందురు; దృష్టాంతమును న్యాయమందురు.] ఒకానొకని స్యాలకునిపేరు ఉత్సాలకుఁడని యుండెను; వానిశత్రువుపేరు థావకుఁడని యుండెను; ఈపురుషుని ఇంటికుక్కపేరు థావకమని యుండెను; ఇంకొకని.ఇంటికుక్కపేరు ఉత్సాలకమని యుండెను; అచ్చట ఈపురుషునిభార్య గృహమునకు మొదలువచ్చినప్పుడు, రెండుకుక్కలు తమలోతాము నిరంతరము కలహించుచుండెను; అప్పుడు దాని మగఁడుమామ మొదలయినవారు ఉత్సాలకుని తిట్టుచుండిరి; తమథావకుని ఎక్కువచేయుచుండిరి; అప్పుడాస్త్రీకి ఈభ్రాంతి ఆయెను—నాతమ్ముని తిట్టుచున్నారు, మఱియు వానిశత్రువును ఎక్కువచేయుచున్నారు; దానివలన చాలనొచ్చి, భర్తతో దుఃఖము చెప్పుకొనెను; దాని యభిప్రాయము నెఱుఁగక సమానసంకేతమువలన భ్రమపడి, దుఃఖియయ్యెను.

లందు విష్ణ్వాదినామములచే కార్యబ్రహ్మముయొక్కనిందను ఎఱుఁగక వైష్ణవాదులు దుఃఖితులగుదురు; సకలపురాణములకో, ఇది యభిప్రాయముగా నున్నది— కారణబ్రహ్మము యుపాస్యము, కార్యబ్రహ్మము త్యాజ్యము; మాయావిశిష్టచైతన్యమును కారణబ్రహ్మమందురు; మాయాకార్యవిశిష్టచైతన్యమును కార్యబ్రహ్మమందురు; ఇదేయర్థము భారతటీకారంభమందు నీలకంఠుడు వ్రాసియున్నాఁడు; సకలవేదములకును ఇదేసిద్ధాంతము. [కార్యబ్రహ్మము నిందార్థపదార్థము, గనుక నది త్యాజ్యము, ఈయభిప్రాయములేదు; కార్యబ్రహ్మోపాసనకన్న కారణబ్రహ్మోపాసన శ్రేష్ఠమని యభిప్రాయము.]

371. ఉత్తరమీమాంసయొక్క ప్రమాణత,
అట్లు ఇతరములయొక్క అప్రమాణత.

సకలపురాణములందు విరోధశంకయొక్క పరిహారము వలన రాజునకు సుఖమాయెను; అయిన, షట్శాస్త్రవిరోధశంకా పరిహారము గామివలన కొంచెము అసుఖముండెను; కనుక పుత్రుని అడుగుచున్నాఁడు—షట్శాస్త్రములలో పరస్పరవిరోధముగా నగపడుచున్నది; వీనిలో నేది సత్యము? ఈప్రకారముగా తండ్రిప్రశ్నవిని, తర్కదృష్టి సమాధానము పలుక నారంభించెను—

యద్యపి షట్శాస్త్రములకు కర్తలు సర్వజ్ఞులు, కాఁబట్టి వీరివచనరూపశాస్త్రములు సమానములై, ప్రమాణములుగా నుండవలయును; తథాపి సర్వవాక్యములందు ప్రబలప్రమాణము వేదవాక్యము, ఏలయన—వేదమునకు కర్త సర్వజ్ఞుఁడైన ఈశ్వరుఁడు, వానియందు భ్రమసందేహవిప్రలిప్సాది దోషములు

సంభవింపవు; శాస్త్రకర్తలు జీవులగుటవలన వీరియందు భ్రమాది దోషములు సంభవించును.

యద్యపి శాస్త్రకారులను సర్వజ్ఞులందురు; తథాపి వీరికి సర్వజ్ఞత యోగమాహాత్మ్యమువలన అయినది; కనుక వారు యుంజానయోగులుగా నుందురు; ఈశ్వరునకు సర్వజ్ఞత స్వభావసిద్ధమగుటవలన వాఁడు యుక్తయోగిగా నున్నాఁడు; ఎవ్వనికి చింతనముచే పదార్థజ్ఞానమగునో, వానిని యుంజానయోగి యందురు; ఎవ్వనికి సర్వదా ఏకరసముగా సకలపదార్థములు అపరోక్షప్రతీతములగునో, వానిని యుక్తయోగి యందురు; అట్టి యుక్తయోగి ఈశ్వరుఁడు, కాఁబట్టి తదుక్తమైన వేదవచనము ప్రబలము; మఱియు యుంజానయోగ్యుక్తమైన శాస్త్రవచనము దుర్బలము.

అందువలన వేదానుసారమైన శాస్త్రము ప్రమాణము, వేదవిరుద్ధమైనది అప్రమాణము; పంచశాస్త్రములు వేదవిరుద్ధములు, ఇది శారీరకాదిగ్రంథములందు స్పష్టముగా వ్రాయఁబడినది; ఉత్తరమీమాంస ఏయంశమందును వేదవిరుద్ధముగాదు; అందువలన నది ప్రమాణముగా నున్నది.

ఇతరశాస్త్రములందు కొన్నియంశములు వేదానుసారముగా చూచుకొని, మందబుద్ధిజనులు వానియందు విశ్వాసము చేయుదురు; అయిన, అవి అనేకాంశములందు వేదవిరుద్ధములుగా నున్నవి; అందువలన నవి త్యాజ్యములుగా నున్నవి; కొంతయంశమందు వేదానుసారియగుటవలన ఉపాదేయమైనట్టయిన, జైనశాస్త్రమును కొంతయంశమందు వేదానుసారియే; "అహింసా పరమో ధర్మః" మొదలగునది వానిమతము, అది

యును గ్రాహ్యము గావలయును; అదియో, త్యాజ్యముగ నున్నది; వేదానుసారమైనట్టి ఉత్తరమీమాంసాశాస్త్రమే ముముక్షువునకు సర్వథా గ్రాహ్యముగ నున్నది.

యద్యపి ఉత్తరమీమాంసాసూత్రములమీద వ్యాఖ్యానములను నానాపురుషులు నానారీతులుగా చేసియున్నారు; కాబట్టి అదియును సర్వథా గ్రాహ్యము గాదనుడదు; తథాపి పూజ్యచరణశంకరకృత వ్యాఖ్యానము మాత్రము వేదానుసారిగా నున్నది; అది ఒకటిమాత్రము గ్రాహ్యముగ నున్నది; [ఇది పంచమతరంగమందు ప్రతిపాదింపబడినది] ఇదిదక్క ఇతరములైన పంచశాస్త్రములు ఎట్లు అప్రమాణములో, అట్లు ఇతరులుచేసిన బ్రహ్మసూత్రవ్యాఖ్యానములును అప్రమాణములుగా నున్నవి.

372. ఇతరశాస్త్రముల పరిత్యాగవిషయందు దృష్టాంతము, మఱియు హేతువు.

ఈతరంగమందు పూర్వము సకలశాస్త్రములు మోక్షోపయోగములని చెప్పబడినది; తర్వాత దృష్టియొక్క సారగ్రాహక వివేకమువలన చెప్పబడినది; ఎట్లు ఒకానొకనిని శత్రువు ఖడ్గముతో కొట్టెను; దానివలన వాని రోగనివృత్తి ఆయెను; అపుడు ఆసారగ్రాహిపురుషుడు గొట్టువాని ఉపకారమును స్మరించుచున్నాడు; ఏలాగుననగా— వీనిచేత నారోగపరిహారము చేయబడినది; అట్లు అన్యశాస్త్రములవలనను ఏరీతిగాను అంతఃకరణముయొక్క శుద్ధి, లేక నిశ్చలత యైనవెనుక పురుషుడు దానిచే నివృత్తుడై, వేదానుసారముగా నిశ్చయము చేసినట్టయిన మోక్షమగును; సర్వథా వానియందే ఆగ్రహముచేసి,